# telaṅgāṇa māṇḍalika navalalu: bhāṣā pariśīlana

(A Thesis submitted to the University of Hyderabad in partial fulfilment of the Degree of Doctor of Philosophy in Telugu)

**Researcher**

**MALLESH MANTHRI**

**13HTPH01**

**Supervisor**

**Dr. PAMMI PAVAN KUMAR**

**Department of Telugu**

**School of Humanities**

**University of Hyderabad**

**Hyderabad-500 046**

**TELANGANA, INDIA**

**JUNE-2018**

# తెలంగాణ మాండలిక నవలలు: భాషాపరిశీలన

(పిహెచ్. డి. పట్టాకోసం హైదరాబాదు విశ్వవిద్యాలయానికి సమర్పించిన పరిశోధన గ్రంథం)


**పరిశోధన**

**మల్లేశ్ మంత్రి**

**13HTPH01**

తెలుగు శాఖ

మానవీయ శాస్త్రాల విభాగం

హైదరాబాదు విశ్వవిద్యాలయం

హైదరాబాదు-500 046

తెలంగాణ, భారతదేశం



జూన్-2018

# DECLARATION

I, **Mallesh Manthri,** hereby declare that this Thesis entitled "*telaṅgāṇa māṇḍalika navalalu: bhāṣā pariśīlana*" Submitted by me under the guidance and supervision of **Dr. Pammi Pavan Kumar** is a bonafide research work. I also declare that it has not been submitted previously in part or in full to this University or any other University or Institution for the award of any degree or diploma. I hereby agree that my thesis can be deposited in Shodganga/ INFLIBNET

Date: MALLESH MANTHRI
Place: Hyderabad Regd. No.13HTPH01

# CERTIFICATE

This is to certify the Thesis entitled **“telaṅgāṇa māṇḍalika navalalu: bhāṣā pariśīlana”** submitted by **Mr. Mallesh Manthri,** bearing **Regd. no. 13HTPH01** in partial fulfilment of the requirements for the award of Doctor of Philosophy in the School of Humanities, Department of Telugu is a bonafide work carried out by him under my supervision and guidance.

The thesis is free from plagiarism and has not been submitted previously in part or in full to this University or any other University or Institution for the award of any degree or diploma.

**A. Published in the following publications:**

Parts of this thesis have been: (NOT EXACT PARTS. Issues discussed in the following papers have been presented elaborately in the chapter 3rd and 4th of the thesis.

1. “**telaṅgāṇa māṇḍalika navala - sandhi nirmāṇaṁ”** (ISSN 2348-3555), Pg. no: 88-105, March 2018. “bhāṣa (International Journal of Telugu Linguistics)”, edited by Prof. Rajyarama, K, Dr. Pavan kumar, Pammi and others. Published by Telugu Linguists Forum, Hyderabad.

2. “**telaṅgāṇa māṇḍalika navalalu: nūtana āviṣkaraṇalu”** (ISBN 978-93-81992-32-6), Pg.no: 202-206, February 2016. “pariśōdhana: nāḍu, nēḍu, rēpu (pariśōdhana patrāla saṅkalanaṁ)” edited by Prof. Sampathkumar, Madabhushi. Published by The Department of Telugu, Madras University, Madras.

and

**B. Presented in the following conferences:** (Issues presented in the following papers have been discussed elaborately in the chapters 1, 2, 3, & 4 of the thesis)

1. **“telaṅgāṇa māṇḍalika navala: vibhakti rūpāla nirmāṇaṁ”** (National), by The Department of Telugu, Sri Padmaavathi Vishwavidyalayam, Tirupathi. On 24th- 25th March, 2016.

2. **“telugu bōdhanalō māṇḍalikāla vāḍuka: abhivr̥d'dhi vyūhālu”** (National), by The Department of Telugu, University of Hyderabad, Hyderabad. On 20th – 21st October, 2016.

Further, the Student has passed the following courses towards fulfillment of coursework requirement for Ph.D./was exempted from doing coursework (recommended by Doctoral Committee) on the basis of the following courses passed during his M. Phil., program and the M.Phil., degree was awarded.

| **Course Code** | **Name** | **Credits** | **pass/fail** |
|---|---|---|---|
| 1. HT701 | Research Methodology | 5.00 | PASS (B+) |
| 2. HT702 | History of Telugu Research | 4.00 | PASS (B+) |
| 3. HT703 | Studies in Specialized Area | 3.00 | PASS (A) |
| 4. HT704 | Broad Field | 4.00 | PASS (B) |
| 5. HT780 | Dissertation | 16.00 | PASS |

| | | |
|---|---|---|
| Dr. PAMMI PAVAN KUMAR | Prof. G ARUNAKUMARI | Prof. PINGALI SAILAJA |
| **Research Supervisor** | **Head, Telugu** | **Dean, Humanities** |

# విషయసూచిక


కృతజ్ఞత

సంకేతాలు: వివరణ

**0. పరిచయం** (i-vi)

I. పరిశోధనాంశ వివరణ i

II. పరిశోధనాంశ పరిధి i

III. పరిశోధన గ్రంథ రచన– ప్రధాన ఆధార గ్రంథాలు ii

IV. పరిశోధన గ్రంథ రచన–అనుసరించిన ప్రణాళిక iii

V. ప్రస్తుత పరిశోధన గ్రంథ లక్ష్యం/ప్రయోజనాలు vi

**అధ్యాయం-1**

**1. తెలంగాణ మాండలిక నవలా వికాసం** (1-36)

1.0. పరిచయం 1

1.1. మాండలికం నిర్వచనాలు 1

1.2. తెలంగాణ సాహిత్యం మాండలికాల ప్రయోగం 2

1.3. తెలంగాణ మాండలిక నవలా వికాసం 6

1.4. సంభాషణాత్మక మాండలిక నవలలు 19

1.5. మాండలిక రచనలు–పరిశోధనావశ్యకత 29

1.6. ముగింపు 35

### అధ్యాయం-2


## 2. వర్ణ విజ్ఞానం (Phonology) (37-90)

2.0. వర్ణ వ్యవస్థ 37
2.1. వ్యంజనాలు 37
2.2. స్వరాలు 38
2.3. ఐ, ఔ లు 38
2.4. వర్ణాల మధ్య భేదక వ్యాప్తి 39
2.5. సవర్ణ వ్యాప్తి (allophonic distribution) 42
2.6. వర్ణ వ్యాప్తి (distribution of phonemes) 47
2.7 వర్ణాంతరత (phonemic variation) 78
2.8 ధ్వని పరిణామాలు (phonetic changes) 82
2.9 వర్ణ సమీకరణం (assimilation) 88


### అధ్యాయం-3


## 3. సంధి విజ్ఞానం (Morpho Phonemics) (91-106)

3.0 సంధి నిర్వచనం 91
3.1. అంతస్సంధి (internal sandhi) 92
3.2 బాహ్యసంధి (external sandhi) 94


### అధ్యాయం-4


## 4. నామరూప విజ్ఞానం (Noun Morphology) (107-202)

4.0 నామ ప్రాతిపదికలు (nominal stems) 107
4.1 దేశ్య నామ ప్రాతిపదికలు 107
4.2 ఆదాన నామాలు (borrowed nouns) 123
4.3 లింగం (gender) 129

4.4 వచనం (number) 134
4.5 మాన్యత (honour) 149
4.6. ఔప విభక్తిక రూపాలు (case declension) 151
4.7 విశేషణాలు (adjective) 165
4.8 సర్వనామాలు (pronouns) 171
4.9 సంఖ్యావాచకాలు (numerals) 188
4.10 సమాస నిర్మాణం (formation of compounds) 197

**అధ్యాయం-5**

**5. క్రియారూప విజ్ఞానం (Verb Morphology)** (203-212)

5.0 క్రియ– నిర్వచనం 203
5.1 క్రియా ప్రాతిపదికల వర్గీకరణ 203

**అధ్యాయం-6**

**6 పదకల్పకావ్యయాలు (అనుబంధ పదాంశాలు)** (213-223)

6.0 పదకల్పకావ్యయం–చర్చ 213
6.1 పదకల్పకావ్యయం–నిర్వచనం 213
6.2 పదకల్పకావ్యయం–రకాలు 214

**అధ్యాయం-7**

**7. వాక్య విజ్ఞానం (Syntax)** (224-247)

7.0 వాక్యం–నిర్వచనం 224
7.1 వాక్య భేదాలు 225
7.2 స్వరూప విభాగం 226
7.3 స్వభావ విభాగం 238
7.4 అనుకృతి వాక్యం 245

7.5 కర్మణి వాక్యం (passive voice) 247

**8. ముగింపు** **(248-254)**

8.1. పరిశోధనలో గమనించిన ప్రధాన అంశాలు 248

8.2. పరిశోధన ఫలితాలు 250

**9. అనుబంధాలు** **(255-499)**

9.1. అనుబంధం-1 (జాతీయాలు/సామెతలు) (255-264)

9.2 అనుబంధం-2 (రచయితలతో ముఖాముఖి) (265-286)

9.3 అనుబంధం-3 (మాండలిక పదాలు) (287-499)

**10. ఉపయుక్త గ్రంథసూచి** **(500-506)**

**11. పుస్తకాల్లో ముద్రితమైన పరిశోధన పత్రాల నకళ్ళు** **(507-535)**

11.1 తెలంగాణ మాండలిక నవల-సంధి నిర్మాణం (507-527)

11.2 తెలంగాణ మాండలిక నవలలు: నూతన ఆవిష్కరణలు (528-535)

**12. జాతీయ సదస్సుల్లో సమర్పించిన పరిశోధన పత్రాల ధ్రువపత్రాల నకళ్ళు** **(536-537)**

12.1 తెలంగాణ మాండలిక నవల-విభక్తి రూపాల నిర్మాణం (536)

12.2 తెలుగు బోధనలో మాండలికాల వాడుక (537)

*****

# కృతజ్ఞత

తెలుగు శాఖలో ఎమ్. ఏ., ఎమ్. ఫిల్., పిహెచ్. డి.లు చేసేందుకు అవకాశం కల్పించిన హైదరాబాద్ విశ్వవిద్యాలయానికీ, తెలుగుశాఖకూ...

నన్ను ఈ లోకానికి పరిచయం చేసి, జీవన సమరానికి నన్ను సన్నద్ధంచేసి, కానరాని లోకాలకు వెళ్ళిన అమ్మ, నాన్నలకు అశ్రునయనాలతో... వారి లోటును తీర్చే ప్రయత్నం చేసి, అన్ని రకాలుగా ఆదుకున్న అన్న, వదిన, అక్క, బావలకు ప్రత్యేకంగా....

నిత్య నూతనంగా భావి భాషాపరిశోధకులను తయారుచేస్తూ, అడుగడుగునా నన్ను ప్రోత్సహిస్తూ, నా పరిశోధనకు పర్యవేక్షణ వహించి, నన్ను పరిశోధకునిగా మలిచిన, భాషాపరిశోధకులు డా. పమ్మి పవన్‌కుమార్ గారికి...

నా ఈ పరిశోధనకు డాక్టరల్ కమిటీ మెంబర్స్‌గా వ్యవహరించి, అమూల్యమైన సలహాలందించిన తెలుగు శాఖ పూర్వాధ్యక్షులు ఆచార్య తుమ్మల రామకృష్ణ, ఆచార్య రేమిల్ల వేంకట రామకృష్ణశాస్త్రి గార్లకు...

తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య గడ్డ అరుణకుమారిగారికి, ఎమ్. ఏ. స్థాయిలో మాకు పాఠాలు బోధించిన అధ్యాపక బృందం తెలుగు శాఖ పూర్వాధ్యక్షులు ఆచార్య శరత్ జ్యోత్స్నారాణి గారికి, డా. పిల్లలమర్రి రాములు గారికి, ఆచార్య దార్ల వెంకటేశ్వర రావు గారికి, ఆచార్య గోనానాయక్ గారికి, డా. దేవారెడ్డి విజయలక్ష్మిగారికి, డా. బాణాల భుజంగరెడ్డి గారికి, డా. విజయకుమారి గారికి...

తెలుగు శాఖలో బోధనేతర సిబ్బంది భవానీ శంకర్, గణేశ్, రాంబాబు లకు, కొత్తగా వచ్చిన బాలాజీ, కృష్ణ, రాజశేఖర్ లకు....

నా ఈ పిహెచ్.డి. కి సరిపడే ఫెలోషిప్‌ను మంజూరు చేసిన యు.జి.సి. వారికి...

ప్రాపంచిక దృక్పథాన్ని కల్పించి, రాజకీయ నేపథ్యాన్ని అందించిన గురువుగారు డా. చింతకింది కాశీం గారికి, ఆయన సహచరి స్నేహ అక్కకు, గురువుగారు డా. సిల్మానాయక్ గారికి...

నా పరిశోధనకు సంబంధించిన మూల గ్రంథాల (నవల) రచయితలు, ప్రశ్నావళికి సమాధానాలు పంపిన అల్లం రాజయ్య గారికి, వేముల ఎల్లయ్యగారికి, ఐతా చంద్రయ్యగారికి, జాజుల గౌరిగారికి, పరవస్తు లోకేశ్వర్ గార్లకు... అదే విధంగా డా. పోరంకి దక్షిణామూర్తిగారికి, వసంతరావ్ దేశ్‌పాండేగారికి, లోకమలహరి, దాశరథి రంగాచార్యులు గార్లకు...

సమాచార సేకరణలో సహకరించిన రచయితలు డా. నందిని సిధారెడ్డిగారికి, తాటికొండాల నరసింహారావుగారికి, సీతారాంగారికి, పరమాత్మగారికి, జాతశ్రీగారికి, మాల్యశ్రీగారికి, శిరంసెట్టి కాంతారావుగారికి, జ్వలితగారికి, అమృతలతగారికి, భూతం ముత్యాలుగారికి, కన్నెగంటి వెంకటయ్యగారికి... బోడేపూడి విజ్ఞాన కేంద్రం, ఖమ్మంగారికి ప్రత్యేకంగా...

పరిశోధన గ్రంథాన్ని రాస్తున్న వివిధ సందర్భాలలో వచ్చిన శాస్త్రపరమైన సందేహాలను ఎప్పటికప్పుడు తీర్చిన హైదరాబాద్ విశ్వవిద్యాలయ అనువర్తిత భాషాశాస్త్రం మరియు అనువాద అధ్యయన శాఖ పరిశోధక విద్యార్థులు, డా. అప్పారావు, బాపూజీ, ప్రవీణ్, ప్రకాశ్, మహెందర్, ప్రియాంకగార్లకు,

ఏ విషయాన్నయినా ఎంతో విడమరిచి చెప్పే, రాసే ప్రముఖ భాషాశాస్త్రవేత్త– ఆచార్య పరిమి రామ నరసింహం గారికి వినయపూర్వకంగా...

అనేక రాజకీయ అస్తిత్వాలకు నిలయమై, నా ఆలోచనా పరిధిని పెంచిన యూనివర్సిటీలోని వివిధ విద్యార్థి సంఘాలకు, మిత్రులకూ, ఉద్యమ నేపథ్యాన్ని కలిగించిన తెలంగాణ విద్యార్థి వేదికకు...

నా ఈ పరిశోధనలో మాండలిక పదాలను అనుబంధంగా కూర్చడంలో సహకరించిన పర్యవేక్షకులు డా. పమ్మి పవన్‌కుమార్‌గారికి మరోసారి ప్రత్యేకంగా..., సహాధ్యాయులు డా. చంద్రయ్య, డా. రవిచంద్ర, చిరంజీవి'లకు...

ఉర్దూ భాషా సంబంధిత విషయాలను విడమర్చి చెప్పిన డా. అబ్బాస్ అన్నగారికి ప్రత్యేక కృతజ్ఞతలు.

నాకు అన్ని రకాలుగా సహకరించిన నా సహచరి అనితకు ప్రత్యేకంగా... నా సహాధ్యాయులు, సీనియర్, జూనియర్ మిత్రులు డా. రాంబాబు, శివన్న చంద్రయ్య, జిల్లా కళ్యాణి, మొగిలి తిరుపతయ్య, డా. ఉదయ్ భాను, డా. గంగా ప్రసాద్, జనార్దన్ డా. విట్టబోయిన వెంకటేశ్, మాలిగె శంకర్, వెంకట్ భరత, సంతోష్ కుమార్, కుర్మకోరె రవి, గరిజె రాజేశ్, కంఠం కృష్ణ, కొత్తగొల్ల కృష్ణ, రఘు, పిల్లి సురేశ్, భారతి, చిట్టెమ్మలకు... ఇమ్మిడి మహేందర్, శ్రీకాంత్‌లకు....

హైదరాబాదు విశ్వవిద్యాలయ ఇతర శాఖల పరిశోధకులు సుధీర్ కుమార్, ప్రవీణ్ కుమార్, గణేశ్, డా. సిలువేరు హరినాథ్, సిరిమోని నవీన్, భాస్కర్, ఇ. వెంకటేశ్, దేనియేలు, మేఘ శ్రేయాస్, జోషిరావు, ఝాన్సీ, స్పందన, ఉపేందర్, నంది చిన్ని, ధీరావత్ రమేశ్,... ఇతర మిత్రులకు పేరుపేరునా...

పరిశోధనకు పరోక్షంగా సహకరించిన శాగంటి రవీందర్, సదానందం, రాజు, రామకృష్ణ, జైపాల్ రెడ్డి, భాస్కర్ లకు... ఉన్నత విద్యవైపు నన్ను దృష్టి మలిచిన వెంకట్రావ్, రాజు అన్నలకు ప్రత్యేకంగా...

వివిధ జాతీయ, అంతర్జాతీయ సదస్సుల్లో పాల్గొని, పరిశోధన పత్రాలను సమర్పించటానికి అవకాశం కల్పించిన వివిధ విశ్వవిద్యాలయాల, కళాశాలల యాజమాన్యాలకూ, ఆయా సదస్సుల సంచాలకులకు...

హైదరాబాద్ విశ్వవిద్యాలయంలోని ఇందిరాగాంధీ స్మారక గ్రంథాలయానికీ, ఏదైనా పుస్తకం కనబడకపోతే వెంటనే వెతికిపెట్టిన సిబ్బందికీ...

నా పరిశోధనకు ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా...

మల్లేశ్ మంత్రి

13HTPH01

*****

# సంకేతాలు: వివరణ

| | | | |
|---|---|---|---|
| ‘[ ]’ | = ధ్వనులను వీటి మధ్య సూచించడమైంది. | ‘–’ | = ప్రత్యయాలకు ముందు/పరిసర నిర్ణయం |
| ‘/’ | = రూపాంతరం, లేక | ‘~’ | = సపదాంశాలు ముందు |
| ‘/ /’ | = వర్ణాలను వీటి మధ్య సూచించడమైంది. | ‘>’ | = ధ్వని మార్పులు ఎడమ నుంచి కుడికి |
| ‘Ø’ | = శూన్య ప్రత్యయం | ‘<’ | = ధ్వని మార్పులు కుడి నుంచి ఎడమకు |

| | | |
|---|---|---|
| అ.రా.సా.–1 | = | అల్లం రాజయ్య సాహిత్యం–1 |
| అన్య.అవ్య. | = | అన్యదేశ్య అవ్యయం |
| అన్య.క్రి. | = | అన్యదేశ్య క్రియ |
| అన్య.నా. | = | అన్యదేశ్య నామం |
| అన్య.వి. | = | అన్యదేశ్య విశేషణం |
| అన్య.సర్వ. | = | అన్యదేశ్య సర్వనామం |
| అవ్య. | = | అవ్యయం |
| ఆ.పి. | = | ఆడపిల్ల |
| ఆన్య. | = | అన్యదేశ్యం |
| కొలిమి. | = | కొలిమంటుకున్నది |
| క్రి. | = | క్రియ |
| చి.దే. | = | చిల్లర దేవుళ్ళు |
| చూ. | = | చూడండి |
| జె.యి. | = | జెగ్గని యిద్దె |
| నా. | = | నామం |
| ప్ర.మ. | = | ప్రజల మనిషి |
| బ.పో. | = | బతుకుపోరు |
| ము.ప. | = | ముత్యాలపందిరి |
| మో.పూ. | = | మోదుగుపూలు |
| వి. | = | విశేషణం |
| స.హై. | = | సలాం హైద్రాబాద్ |
| సర్వ. | = | సర్వనామం |

*****

# 0. పరిచయం

## I. పరిశోధనాంశ వివరణ

భాష మౌఖికంగా మాత్రమే వ్యవహారంలో ఉన్నప్పుడు అందులో ఉన్నదంతా మాండలికమే. లిఖిత భాష సమాజంలోకి ప్రవేశించినప్పటినుంచీ మాండలికం, శిష్టుల దృష్టిలో గ్రామ్యభాషగా, పామరుల భాషగా వ్యవహరింపబడుతూ వచ్చింది. ప్రాచీన సాహిత్యంలోనూ మాండలికం ఉంది. సంభాషణాత్మకంగా, ఆయా పాత్రల బలంవల్ల అది సాహిత్యంలో స్థానం పొందుతూ వచ్చింది.

1980వ దశకం తరువాత తెలుగు సాహిత్యంలో వివిధ అస్తిత్వ ఉద్యమాల కారణంగా స్త్రీవాదం, దళితవాదం, మైనారిటీవాదం, ప్రాంతీయవాదం, బి.సి మొదలైన వాదాలలో సాహిత్యం వెలువడింది. ప్రాంతీయ వాదంలో భాగంగానే తెలంగాణ కవులు/రచయితలు తమ ప్రాంత భాషలో సాహిత్య సృజన చేయాలనే తపనతో అందుకు ఉపక్రమిస్తున్నారు. ఈ సృజన వివిధ సాహిత్య ప్రక్రియల్లో వరుసగా కవిత్వం, కథ, నవల మొదలైన ప్రక్రియల్లో వెలువడుతోంది. నేను పరిశోధనకు ఎంచుకున్న ప్రక్రియ మాండలిక నవల. తెలంగాణలో మిగతా ప్రాంతాల్లో కంటే మాండలిక నవలలు ఎక్కువగానే వచ్చాయి. తెలంగాణ ప్రాంత మాండలికాన్ని వెలికి తీయాలని, ప్రధానంగా తెలుగు భాషాపరిపుష్టికై భాషా వైవిధ్యాన్ని విశ్లేషించటానికి 'తెలంగాణ మాండలిక నవలలు : భాషాపరిశీలన' అనే పరిశోధనాంశాన్ని ఎంచుకున్నాను. మరో ముఖ్య కారణం, 'వేముల ఎల్లయ్య కక్క నవల: భాషా వైవిధ్యం' అనే నా ఎం.ఫిల్ పరిశోధన వ్యాసంలో కేవలం నామరూప విజ్ఞానాన్ని మాత్రమే అనుశీలించాను. మిగతా భాషాంశాలను కూడా పరిశీలించాలనే ఉద్దేశంతో ఈ పరిశోధన కొనసాగించాను.

## II. పరిశోధనాంశ పరిధి

తెలంగాణలో మాండలికంలో (మాండలికం లేదా సంభాషణాత్మక మాండలికం) వచ్చిన నవలలు 30కి పైగా ఉన్నాయి. పిహెచ్.డి కాలపరిమితిని దృష్ట్యా, తెలంగాణ రాష్ట్రాన్ని ప్రధాన ప్రాంతంగా తీసుకొని ఎంపిక చేసుకున్న తొమ్మిది మాండలిక నవలలను పరిశోధన

పరిధిగా నిర్ణయించుకున్నాను. తెలంగాణ రాష్ట్రంలో పది జిల్లాలు ఉన్నాయి. వాటిలో తొమ్మిది జిల్లాలకు ప్రాతినిధ్యం వహించే తొమ్మిది నవలలను మాత్రమే పరిశోధనకు ఎంచుకున్నాను. ఖమ్మం జిల్లాకు సంబంధించిన మాండలిక నవల లభ్యం కాలేదు.

తొమ్మిది నవలలు, రచయితల పేర్లు వరుసగా 1. అడవి–వసంతరావ్ దేశ్‌పాండే (ఆదిలాబాద్), 2. ఆడపిల్ల–ఐతా చంద్రయ్య (మెదక్), 3. కక్క–వేముల ఎల్లయ్య (నల్గొండ), 4. కొలిమంటుకున్నది–అల్లం రాజయ్య (కరీంనగర్), 5. చిల్లర దేవుళ్ళు–దాశరథి రంగాచార్య (వరంగల్), 6. జెగ్గని యిద్దె–లోకమలహరి (నిజామాబాద్), 7. ముత్యాల పందిరి–పోరంకి దక్షిణామూర్తి (మహబూబ్‌నగర్), 8. వొయినం–జాజుల గౌరి(రంగారెడ్డి), 9. సలాం హైద్రాబాద్–పరవస్తు లోకేశ్వర్(హైద్రాబాద్).

ఈ పరిశోధన ప్రారంభించేనాటికి ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 31 జిల్లాలు లేవు. పది జిల్లాలే ఉన్నాయి. ఆయా జిల్లాలకు ప్రాతినిధ్యం వహించే తొమ్మిది నవలను మాత్రమే పరిశోధనకు ఎంచుకోవడమైంది. జిల్లాల విభజనకు ముందే సమాచార సేకరణ, పరిశోధన ప్రారంభమైంది.

### III. పరిశోధన గ్రంథ రచన- ప్రధాన ఆధార గ్రంథాలు

ఈ పరిశోధన గ్రంథ రచనలో ఎంపిక చేసిన తెలంగాణ మాండలిక నవలల్లోని భాషను పరిశీలించాను. ఇతర ప్రాంత మాండలికాలతో ఎటువంటి తులనాత్మక పరిశీలన చేయలేదు. ఈ సిద్ధాంత గ్రంథ రచనకు డా. పమ్మి పవన్ కుమార్‌గారి 'కట్టావరదరాజు ద్విపద రామాయణం–భాషా పరిశీలన' అనే పిహెచ్.డి. పరిశోధన గ్రంథం, డా. ఎస్ చంద్రయ్యగారి 'తిమ్మాజీపేట మండల మౌఖిక భాష–వర్ణనాత్మక వ్యాకరణం' పిహెచ్.డి. పరిశోధన గ్రంథం, డా. ఎ.కె. ప్రభాకర్‌గారి 'తెలుగులో మాండలిక కథా సాహిత్యం (తెలంగాణాపై ప్రత్యేక దృష్టితో)', పరిశోధన గ్రంథం. చేకూరి రామారావు గారి 'తెలుగు వాక్యం', ఇదే పేరుతో ఆచార్య పరిమి రామనరసింహంగారు రాసిన బృహద్వ్యాసం, తెలుగు అకాడమి వారు వివిధ జిల్లాల

మౌఖిక భాషకు తయారు చేయించిన వర్ణనాత్మక వ్యాకరణాలు మొదలైన వాటిని ప్రధాన ఆధార గ్రంథాలుగా గ్రహించాను.

**IV. పరిశోధన గ్రంథ రచన-అనుసరించిన ప్రణాళిక**

తెలంగాణ మాండలిక నవలల్లోని భాష ఆధారంగా, ఈ కింది అధ్యాయ విభజనను (ప్రణాళికను) ఈ పరిశోధన గ్రంథంలో అనుసరించాను.

1. తెలంగాణ మాండలిక నవలా వికాసం
2. వర్ణ విజ్ఞానం (phonology)
3. సంధి విజ్ఞానం (morpho - phonemics)
4. నామరూప విజ్ఞానం (noun Morphology)
5. క్రియారూప విజ్ఞానం (verb Morphology)
6. పదకల్పకావ్యయాలు (clitics)
7. వాక్య విజ్ఞానం (syntax)
8. ముగింపు
9. అనుబంధాలు

   ఉపయుక్త గ్రంథసూచి

1. ఎంచుకున్న తొమ్మిది నవలల్లోని సమాచారాన్నంత సంగణీకరించి, తద్వారా పరిశోధనకు సంబంధించిన భాషాంశాలను పర్యవేక్షకుల సూచనల మేరకు విశ్లేషించాను.

2. నా పరిశోధన నవలా ప్రక్రియలోని భాష అయినా, ఒక అధ్యాయాన్ని సాహిత్యానికి సంబంధించినదిగా చేర్చాను. ప్రస్తుతం మాండలికంలోనే సాహిత్య సృజన జరుగుతోంది. అటువంటి సాహిత్య సృజన పుట్టు పూర్వోత్తరాలను తెలియపర్చవలసిన అవసరం ఉంది.. కనుక నవలల్లో మాండలికం మొదలైన తీరు, కారణాలు, మాండలిక నిర్వచనాలు, తెలంగాణ సాహిత్యంలో మాండలికాల ప్రయోగం, తెలంగాణ మాండలిక

నవలా వికాసం (సంపూర్ణ, సంభాషణాత్మక మాండలిక నవలలు), మాండలిక రచనలు, పరిశోధనలు–ఆవశ్యకత మొదలైన అంశాలను మొదటి అధ్యాయమైన 'తెలంగాణ మాండలిక నవలా సాహిత్యం' లో పేర్కొన్నాను.

3. భాషాంశాలను వర్ణ స్థాయిలో పరిశీలించిన అధ్యాయం 'వర్ణ విజ్ఞానం' దీనిలో వర్ణ వ్యవస్థలో వ్యంజనాలు, స్వరాలను గుర్తించి వర్ణాల మధ్య భేదక వ్యాప్తి, సవర్ణవ్యాప్తి, వర్ణ వ్యాప్తిని పేర్కొన్నాను. పదాది, పద మధ్య సంయుక్త హల్లులు, రెండు హల్లుల సంయుక్తత, వర్ణాంతరత, ధ్వని పరిణామాలు, వర్ణ సమీకరణం మొదలైన అంశాలను పరిశీలించాను.

4. మూడవ అధ్యాయం 'సంధి విజ్ఞానం'. దీనిలో సంధి నిర్వచనం, సంధులలో భేదాలు పేర్కొని ఉదహరించాను.

5. నాల్గవ అధ్యాయం 'నామరూప విజ్ఞానం'లో నామ ప్రాతిపదికలు పేర్కొని, దేశ్య నామాలు, ఆదాన నామాలు, లింగం, వచనం, మాన్యత, ఔపవిభక్తిక రూపాలు, విశేషణాలు, సర్వనామాలు, సంఖ్యావాచకాలు, సమాస నిర్మాణం వంటి వాటిని పరిశీలించాను.

6. ఐదవ అధ్యాయం 'క్రియా విజ్ఞానం'లో క్రియ నిర్వచనం, క్రియా ప్రాతిపదికల వర్గీకరణ చేసాను.

7. ఆరవ అధ్యాయం 'పదకల్పకావ్యయాలు'లో పదకల్పకావ్యయాల నిర్వచనం, రకాలను చర్చించాను.

8. ఏడవ అధ్యాయం 'వాక్య విజ్ఞానం'లో నిర్వచనం, భేదాలను పరిశీలించాను.

9. పరిశోధనలో లభించిన అదనపు సమాచారాన్ని అనుబంధాలుగా కూర్చాను. అనుబంధం–1లో జాతీయాలు/సామెతలు, వాటి వివరణలు, గ్రంథ పుట సంఖ్యలతో సహా పేర్కొన్నాను.

10. అనుబంధం-2లో పరిశోధన సంబంధిత మూలాధారాలైన నవలా రచయితల ఇంటర్వ్యూలను (ప్రత్యక్ష/పరోక్ష) చేర్చాను.

11. అనుబంధం-3లో పరిశోధనకు ఎంచుకున్న తొమ్మిది మాండలిక నవలల్లోని మాండలిక పదాలను సేకరించాను. వాటిని అకారాది క్రమంలో కూర్చి వాటికి అర్థాలను ఇవ్వడమే గాకుండా, వ్యాకరణ వర్గాలు, ప్రయోగ వాక్యం, నవలల్లోని పుట సంఖ్య మొదలైనవికూడా పొందుపర్చడమైంది.

12. ఈ పరిశోధన గ్రంథంలో కొన్నిచోట్ల అన్యదేశ్య పదాలనుకూడా ఉదాహరణలుగా చూపించడానికి కారణం- అవి తెలంగాణ ప్రాంతంలో స్థానికీకరణను పొందడమే. ఉదాహరణకు- కబ్జ, దుష్మనీ, కుష్కీ మొదలైనవి.

13. ఈ పరిశోధన గ్రంథంలో పేర్కొన్న ఉదాహరణలన్నింటినీ (పరిశోధకుల/పాఠకుల అర్థావగాహనకు ఆటంకం అవుతాయని పరిశోధకుడు భావించిన చోటల్లా) విసంధులతో రాసాను. విసంధులతో రాసిన రూపాలకు ఉదాహరణలు: అక్కడ<ఆడ, పోరగా<పోర్గా, ఉరికి<ఉర్కి, మొగులు<మొగ్లు.

14. లక్ష్య వాక్యంలో ఉన్న పదాన్ని/పదబంధాన్ని వెంటనే గుర్తించేందుకు వీలుగా ఆ ఉదాహరణను క్రీగీటు (Underline)తో సూచించడమైంది. ఉదాహరణకు: కుర్వమీకెల్లి "కుర్వమీకెల్లి అడివంత కండ్లవడ్తున్నది" (ముత్యాల పందిరి:53)

15. సేకరించిన సమాచారంలో ఒక లక్షణాన్ని అనుసరించే ఉదాహరణలు చాలా ఉన్నా, అందులో కొన్నింటిని మాత్రమే ఉదాహరించడమైంది. అన్నింటినీ ఉదాహరించడం వల్ల గ్రంథం విస్తరించటమే కాకుండా అనవసరం అని భావించడమైంది.

16. ఈ పరిశోధన గ్రంథ రచనకు ఉపయోగించుకున్న గ్రంథాల వివరాల (Bibliographic information & Citations)ను కూర్చడంలో APA (American Psychological Association) వారి పద్ధతిని అనుసరించడమైంది.

## V. ప్రస్తుత పరిశోధన గ్రంథ లక్ష్యం/ప్రయోజనాలు

భాషలోని మాండలికాల సమాహారమే ప్రామాణికం. సాధారణంగా మాండలికాలు మౌఖిక వ్యవహారంలో ఎక్కువగా వినిపిస్తుంటాయి. అటువంటి మాండలికాలను వాడుకలోకి తేవాలి. వివిధ ప్రక్రియల రూపంలో రచనల్లోకి తేవాలి. పరిశోధనలు జరగాలి. అప్పుడు వివిధ మాండలిక (వ్యవహర్తలకు) ప్రజలు జీవన సంస్కృతి, భాష (మాండలికం) పరస్పరం పంచుకొని చైతన్యమౌతారు. తద్వారా భాష, సంస్కృతులు అభివృద్ధి చెందుతాయి.

1. తెలంగాణ మాండలిక నవలల్లోని భాషను పరిశీలించడం. ప్రస్తుత పరిశోధన ప్రధాన లక్ష్యం.
2. తెలంగాణ మాండలిక నవలల్లో ఉన్న భాషావిశేషాలను పరిశీలించి తెలుగు భాషలో భాగం చేసి, భాషాభివృద్ధికి తోడ్పడటం.
3. లిఖిత తెలుగు భాషలో చేరిన మాండలిక వైవిధ్యాలను పరిశీలించి, తెలుగు సమగ్ర వ్యాకరణ రచనకు, సమగ్ర నిఘంటువుకు నిఘంటువులకు సాధ్యమైనన్ని విశేషాలను అందించడం ఈ పరిశోధన లక్ష్యం.
4. తెలుగు ప్రధాన భాషావ్యవహార ప్రాంతంలోగల ఉత్తర మండలంలోని రచనల్లో (నవల) మాండలికాలను పరిశీలించి తెలుగును పరిపుష్టి చేయడం.
5. భావి పరిశోధకులు తెలంగాణ రాష్ట్రంలోని ఇతర రచనా ప్రక్రియల్లోని మాండలికం, ఇతర భాషా మండలాలలోగల రచనల్లోని మాండలిక వైవిధ్యాలను పరిశీలించడానికి ఉపకరించే గ్రంథంగా ఈ పరిశోధన వ్యాసాన్ని రచించడం, ఈ పరిశోధన ప్రయోజనాలు.

*****

# అధ్యాయం-1

# తెలంగాణ మాండలిక నవలా వికాసం

## 1.0. పరిచయం

దైనందిన జీవితంలో రచయితకు ప్రజలతో సహవాసం అనివార్యం. కనుక ప్రజల వ్యవహార భాష సాహిత్యంలోకి ప్రవేశిస్తుంది. అంతేగాక సాహిత్య భాషలో ఉన్న పదంకన్నా జనవ్యవహారంలో నలిగిన పదం శక్తిమంతం అని భావించడం వల్లగానీ, కవి స్వీయ, వర్గ, ప్రాంత భాషాభిమానంతో తన మాండలికానికి సాహిత్య గౌరవం కలిగించాలని ఆశించినపుడుగానీ మాండలిక పదజాలం సాహిత్యంలోకి ప్రవేశిస్తుంది.

"చిన్నయసూరి 'నీతిచంద్రిక'(1853), 'బాల వ్యాకరణం'(1855) పాఠ్య గ్రంథాలుగా స్వీకరించక ముందున్న వచన సాహిత్యంలో, పాఠ్యపుస్తకాల్లో, వ్యాకరణాల్లో, వ్యాఖ్యానాల్లో, పత్రికల్లో జన వ్యవహారానికి దగ్గరగా వున్న భాషే రాజ్యమేలింది." (ప్రభాకర్, ఎ. కె. 2002:50). తర్వాత కాలంలో అనేక ప్రభావాలచేత వచన రచనలు పూర్తిగా/పాక్షికంగా మాండలిక పదజాలాన్ని కలుపుకొని వెలువడుతున్నాయి. మాండలికంలో వస్తున్నాయి.

ఈ అధ్యాయంలో మాండలిక నిర్వచనాలు, తెలంగాణ సాహిత్యంలో మాండలికాల ప్రయోగం, తెలంగాణ మాండలిక నవలా వికాసం (మాండలిక, సంభాషణాత్మక మాండలిక నవలలు), అదే విధంగా మాండలిక రచనలు, పరిశోధనలు–ఆవశ్యకత మొదలైన అంశాలను చర్చించాను.

## 1.1. మాండలికం: నిర్వచనాలు

ఇంగ్లీషులో 'dialect' అన్న పదానికి సమానార్థకంగా 'మాండలికం' అన్న పదం వ్యవహారంలో స్థిరపడింది. ఈ పదం గ్రీకు నుంచి ఇంగ్లీషులోకి వచ్చింది.

"పదజాలంలోగాని, ఉచ్చారణలోగాని కొంత వైలక్ష్యణ్యంగల ఒక భాషా మండలానికి చెందిన భాషనుగాని, ఒక భాషా మండలానికి చెందిన భాషనుగాని, ఒక భాషాశాఖనుగాని లేక మూల భాషకు చెందిన పరిమిత భాషను మాండలిక భాష అనవచ్చును." (పురుషోత్తం. బొడ్డుపల్లి. 1982:195).

'జీవద్భాషకు మార్పు సహజం. మార్పువల్ల భాషలో బహురూపత, వైవిధ్యం ఏర్పడతాయి. ఈ బహురూపత మూడు విధాలు: చారిత్రకం, ప్రాంతీయం, సాంఘికం. ఒకే కాలంలో ఒక ప్రాంతంలో ఉన్న వాడుకకు మధ్య సమాన శబ్దాలల్లోనూ, వ్యాకరణ భాగాల్లోనూ, తేడాలుండవచ్చు.' (కృష్ణమూర్తి, భద్రిరాజు (సంపా.). 2014:412).

''ఒకే భాషకు ప్రజల వ్యవహారంలో పదాలలోనూ, వాటి ఉచ్చారణలోనూ ప్రత్యయాలలోనూ పదాల అర్థాలలోనూ భేదాలు ఉండి ఆ భాషలో రకాలు ఉంటాయి. ఒకే భాషకు ఉన్న ఇటువంటి రకాలని మాండలికాలు (dialects) అంటారు.'' (సుబ్రహ్మణ్యం. పి. ఎస్. 1997:174)

సామాజిక, రాజకీయ, ఆర్థిక, సాంఘిక, ప్రాంతీయ, వృత్తి, కుల, విద్య మొదలైన భేదాలను బట్టి భాషా వ్యవహారంలో వైవిధ్యం ఏర్పడుతుంది. ఈ వైవిధ్యాన్ని ఆయా మాండలికాలు ప్రతిబింబిస్తాయి.

### 1.2. తెలంగాణ సాహిత్యం: మాండలికాల ప్రయోగం

తెలంగాణ సాహిత్యం కథ, నవల, కవిత్వం మొదలైన ప్రక్రియల్లో వెలువడింది. అందులో స్థానిక మాండలికంలో కూడా (ఆయా ప్రక్రియల్లో) సాహిత్యం వెలువడింది. ఈ విభాగంలో ప్రధానంగా తెలంగాణ సాహిత్యంలోని కథ, నవల, కవిత్వాల్లో వచ్చిన మాండలికాన్ని వివరించాను. పరిశోధనకు ఎంచుకున్నది 'నవలా సాహిత్యం'లోని

మాండలికాన్ని అయినప్పటికీ, తక్కిన ప్రక్రియలలో కూడా మాండలికం ప్రయోగించబడిందనేది తెలియజెప్పటానికి ఇక్కడ ప్రయత్నించాను.

### 1.2 .1. కథ

''తెలుగు కథా సాహిత్యంలో తెలంగాణ కథకు ఒక ప్రత్యేకమైన గుర్తింపు ఉంది. ఆంధ్ర ప్రాంతాలలోని కథ కంటే తెలంగాణ కథ భిన్నంగా, విలక్షణంగా కన్పిస్తుంది. అందుకు కారణం చారిత్రకంగా వందల సంవత్సరాలుగా పరాయి పరిపాలనలో ఈ ప్రాంతంలోని ప్రజలు నిత్యం సంఘర్షణకు గురై మ్రగ్గిపోవడమే.'' (వెంకటేశ్వర్లు, పంతంగి. (సంపా). 2011:vii) ఇక్కడి పరిస్థితులు, సంస్కృతి సంప్రదాయాలు, జీవన విధానం, ఆచార వ్యవహారాలు ఇతర ప్రాంతాల కంటే భిన్నంగా ఉంటాయి. 'తెలంగాణ మాండలిక కథా సాహిత్యం'లో పేర్కొన్న సమాచారం ఈ ఉపవిభాగ రచనకు ఆధారం. ఇక్కడి ప్రజల జీవన పరిస్థితులను సహజమైన శైలిలో చిత్రించడానికి రచయితలు మాండలికంలో కథలు రాయడం ప్రారంభించారు. 1926లో 'గోల్కొండ పత్రిక' (సురవరం ప్రతాపరెడ్డి) ప్రారంభమైనప్పటి నుండి కథలు మాండలికంలో వచ్చాయి. గోల్కొండ పత్రిక ద్వారా తెలంగాణ కథలు, కవిత్వం మొదలైనవి బహిర్గతమవుతూ వచ్చాయి. తెలంగాణ తొలితరం రచయితల్లో ఒకరైన మాడపాటివారి కథల్లో సరళ గ్రాంథికమే కన్పిస్తుంది. తర్వాత సురవరం ప్రతాపరెడ్డిగారి కథల్లోనే తొలిసారిగా తెలంగాణ మాండలికం కన్పిస్తుంది. నిజాం రాష్ట్రంలో ప్రజల దుర్భర జీవితాలను, రాచరికం పట్ల తమ వ్యతిరేకతని కాళోజీగారు తన కథలో మాండలికంలో వ్యక్తం చేశారు. సంభాషణల వరకే పరిమితమైన మాండలిక కథలు కాకుండా కథనం కూడా పూర్తి మాండలికంలో ఉండటం 'కమ్మెరతెమ్మరలు' అనే కథా సంపుటిలో కన్పిస్తుంది. వెల్దుర్తి మాణిక్యరావుగారు 'దెయ్యాల పన్గడ' నాటకాన్ని అచ్చమైన పల్లెటూరు, తెలంగాణా భాషలో రచించారు. ఈ పద్ధతినే కథల్లో తీసుకువచ్చి 'కమ్మర తెమ్మరలు' సంపుటిని తెచ్చారు.

తెలంగాణ పోరాట నేపథ్యంగా కథలు రావడం 1945లోనే మొదలైంది. వాటిలోనూ మాండలికం ఉన్నది. సురవరం ప్రతాపరెడ్డిగారి 'గోల్కొండ' పత్రిక తెలంగాణ సాంస్కృతిక

రచనలకే పరిమితమైంది. అడవి బాపిరాజుగారు రాసిన 'మిజాన్' పోరాట కథలకు స్థానం కల్పించింది. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం, పోలీసు చర్య మొదలైన ఉద్యమాల సంబంధిత కథలు చాలా తక్కువగానే ఉన్నాయి. లభ్యమైన వాటిలో పొట్లపల్లి రామారావుగారు రాసిన 'జైలు', కాంచనపల్లి చిన వెంకటరామారావు 'మనవూళ్ళో కూడానా' కథా సంకలనాల్లో మాండలికం పాత్రోచితంగా కన్పిస్తుంది. 1951లో కమ్యూనిస్టు పార్టీ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం ముగించిన తర్వాత నవలలు వచ్చినంతగా కథలు రాలేదు. వచ్చిన వాటిలో ప్రధానంగా చెప్పుకోదగ్గది బి. యన్. రెడ్డిగారి 'ఆయువు పట్టు'. ఇందులో పాత్రోచితంగా తెలంగాణ మాండలికం కనబడుతుంది. ఈ కథలో భూమి సమస్య ప్రధాన ఇతివృత్తం.

పోరాటంలో న్యాయం తరపున నిలబడినందుకు సొంత అన్న దురాగతానికి బలైన బండోల్ల తిరుమలయ్య చరిత్రని జి. సురమౌళి రక్తపూజ కథగా మలిచారు.
ఈ కథ

''గొడ్డండ్లు నూరినారు గొంగట్ల బెట్టినారు
నీ పానం దీసిరి నాయనో బండల్ల తిరుమలయ్య॥నీ॥
కారిన రక్తమంత కడవల్ల నింపినారు ॥నీ॥
చిల్లీన రక్తమంతా సీసల్ల నింపినారు" ॥నీ॥'' (ప్రభాకర్, ఎ. కె. 2002:136. తెలుగులో మాండలిక కథా సాహిత్యంలో సురుమౌళి. 'రక్తపూజ') అనే పాటతో మొదలవుతుంది. అదే పాటతో ముగుస్తుంది. పాటతో సహ కథంతా మాండలికంలో ఉంది.

1970లలో శ్రీకాకుళ గిరిజన రైతాంగోద్యమ ప్రభావంతో విశాఖ విద్యార్థులు 'రచయితలారా మీరెటువైపు'? అని రచయితలకు సవాల్ విసిరారు. దాన్ని స్వీకరించిన రచయితలు 'విప్లవ రచయితల సంఘాన్ని' ఏర్పాటు చేసుకున్నారు. ఈ సంఘం తమ జీవితం నుంచి, శ్రమ నుంచి పుట్టిన జీవభాషలోనే కథలు రాయొచ్చనే భరోసానీ, సైద్ధాంతిక బలాన్ని రచయితలకు కల్పించింది. అప్పటినుండి తెలంగాణ జీవద్భాష (మాండలికం)లో ఈ ప్రాంతంలో రచనలు విస్తృతంగా రావడం ప్రారంభమైంది.

భూస్వామ్య దౌర్జన్యాలకు వ్యతిరేకంగా అల్లం రాజయ్యగారి 'బద్‌లా'. ఈ కథ ప్రజా జీవితం నుంచి ప్రజల భాషలో వచ్చింది. దీన్ని నిరక్షరాస్యులైన ప్రజలు బుర్రకథలా చదివి వినిపించుకున్నారు. మాండలిక కథ మౌఖిక రూపంలోకి మారి, శ్రవ్యయోగ్యంగా మారటానికి ఇదొక ప్రారంభం. రాజయ్య సంఘం, మార్పు, భూమి మొదలైన కథలు కూడా రాశారు.

ఇలా అయా సందర్భాల్లో, ఉద్యమాల కాలంలో మాండలిక కథలు వెలువడ్డాయి. మిగతా ప్రక్రియల కంటే కథలోనే మాండలిక సాహిత్యం ఎక్కువగా వెలువడింది.

### 1.2.2. కవిత్వం

తరతరాలుగా వలస పాలకుల దోపిడీ, దౌర్జన్యాలకు గురైన తెలంగాణ ప్రజానికం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం 1969 లో ఉద్యమం ప్రారంభించింది. ఈ ఉద్యమ ప్రభావంతో స్థానిక మాండలికంలో కవిత్వం వెలువడింది. తెలంగాణ మాండలికంలో కవిత్వం రాసిన తొలితరం కవులలో 1970లో టి. కృష్ణమూర్తి యాదవ్‌గారి 'తొక్కుడు బండ', 1973లో దేవరాజు మహారాజుగారి 'ఊళ్ళెకు గాదొచ్చింది ఉర్కిరాంద్రి ఉర్కిరాంద్రి', 1973లో పంచమరెడ్డి లక్ష్మణ్‌గారి 'ఇసిత్రం', భానుగారి 'ఊరోళ్ళు' వెలువరించారు.

1996 లో ప్రారంభమైన మలిదశ తెలంగాణ ఉద్యమకాలంలో అనేక సాహిత్య, సాంస్కృతిక, ప్రజాసంఘాలు ఏర్పడ్డాయి. 'తెలంగాణ సాంస్కృతిక వేదిక' (1999), 'తెలంగాణ రచయితల వేదిక' (2001) మొదలైనవి ఏర్పడి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం స్థానిక మాండలికంలోనే కవిత్వాన్ని వెలువరించాయి. ఈ కాలంలో గౌరీ శంకర్‌గారు రాసిన 'తెలంగాణ', శివకుమార్, రఘునాథం, సుంకిరెడ్డి నారాయణరెడ్డిగార్లు రాసిన 'నల్లవలస' (1997-99), నందిని సిధారెడ్డిగారి 'నాగేటి సాలల్ల నా తెలంగాణ' బైరెడ్డి కృష్ణారెడ్డిగారి 'దేవులాట' మొదలైన వాటిల్లో మాండలికం కన్పిస్తుంది. పొక్కిలి, మత్తడి సంకలనాలలో వందలాది మంది కవులు ప్రత్యేక తెలంగాణ నినాదంతోపాటు వివిధ రంగాల్లో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాలను ప్రజల భాషలో చిత్రించారు.

శ్రీ దాస్యం లక్ష్మయ్యగారు తెలంగాణ ప్రజల మనస్తత్వాన్ని పట్టిస్తూ మాండలికంలో కవిత్వం రాశాడు.

''మా కెవ్వల సొమ్ము అక్కరలేదు
మాయి మాకు దక్కుతే సాలు
మా ఆరాటంల అలజడి ఉన్నది
అన్నాలమై పోయిన మొత్తుకోలు ఉన్నది
బొండిగల నిండా బాధలున్నయి
నడిమిట్ల పెత్తనం దొరికిచ్చుకొని చెలాయిచ్చెటోల్లకాడ
అణికి మణిగి పడ్డది సాలు
మాకు సోయి లేదనుకోకండ్రి
గంగిగోవుల మనుకోకండ్రి
అనుభవాలు మాకు అన్నీ నేర్పినయి
లొల్లిని షురువు జేత్త
తొవ్వ జూసుకోవాలె
తోకముడుసుకోవాలె'' (నారాయణ రెడ్డి, సుంకిరెడ్డి. 2010:237)

2009 తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో మునుపెన్నడూ లేనంతగా ప్రత్యక్షంగా పాల్గొంటూ కవులు/కవయిత్రులు తెలంగాణ మాండలికంలో కవిత్వం రాశారు. ఈ తొలి, మలి దశ తెలంగాణోద్యమాల్లోనేగాక దళిత సాహిత్యంలో సైతం మాండలిక కవిత్వం వెలువడింది.

### 1.3. తెలంగాణ మాండలిక నవలా వికాసం

ఆధునిక తెలుగు సాహిత్యంలో మిగతా ప్రక్రియలలాగే నవల కూడా ప్రముఖ స్థానాన్ని ఆక్రమించింది. మొత్తం నవలా సాహిత్యంలో తెలంగాణ నవల కాస్త భిన్నంగా కన్పిస్తుంది. తెలంగాణ ప్రాంత జీవన చిత్రణను తెలిపే నవలలు స్థానిక మాండలికంలో విరివిగా వచ్చాయి. నవలను మాండలికంలో రాయడమనేది తెలుగులో విప్లవ సాహిత్యంతో ఎక్కువగా

ప్రారంభమైంది. ముఖ్యంగా అల్లం రాజయ్యగారు రాసిన 'కొలిమంటుకున్నది' నవల మాండలికంపై పెద్ద చర్చకు దారి తీసింది.

అస్తిత్వ ఉద్యమాల్లో కవి/రచయిత తమ అస్తిత్వాల్లోంచి సాహిత్యాన్ని సృష్టించారు. కొంతమంది సాహితీకారులు తమ తమ అస్తిత్వాలను ప్రకటిస్తూనే ఇతర ఉద్యమాలకు తమ గొంతును వినిపించారు. దళిత, స్త్రీవాద, ప్రాంతీయ, బి. సి., మైనారిటీ మొదలైన అస్తిత్వ ఉద్యమాల్లో అదే జరిగింది. అదే విధంగా తెలంగాణేతరులు కూడా తెలంగాణ మాండలిక నవలలను రాశారు. అందుకు ఉదాహరణగా పోరంకి దక్షణామూర్తిగారు రాసిన 'ముత్యాల పందిరి'(1969), ఇది పూర్తి మాండలిక నవల. దీనికంటే ముందు వట్టికోట ఆళ్వారు స్వామిగారు రాసిన 'ప్రజల మనిషి'(1955). ఇది 'తొలి తెలంగాణ నవల'. (చూ. ఆళ్వార్‌స్వామి, వట్టికోట. 2004:iii) దీనిలో సంభాషణాత్మక మాండలికం ఉంది. 1955లోనే 'జెగ్గని యిద్దె' నవల వచ్చింది. ఈ రెండు నవలల్లో ఏది ముందు వచ్చిందో చెప్పడం కష్టమే. జెగ్గని యిద్దె వెలుగులోకి రాకపోవడం వల్ల అది మరుగున పడిపోయింది. ఈ నవల పూర్తి మాండలిక నవల.

తర్వాత క్రమంగా చాలా నవలలు సంభాషణాత్మక మాండలికంలోనూ, తక్కువ సంఖ్యలో పూర్తి మాండలిక నవలలు వచ్చాయి. అవి; లోకమలహరిగారి 'జెగ్గని యిద్దె'(1955), పోరంకి దక్షిణామూర్తిగారి 'ముత్యాల పందిరి'(1969), దాశరథి రంగాచార్యగారి 'మోదుగుపూలు'(1971), అల్లం రాజయ్యగారి 'కొలిమంటుకున్నది', 'ఊరు', 'అగ్నికణం'(1978-82), బి. ఎస్. రాములుగారి 'బతుకు పోరు'(1982), సాహు, అల్లంరాజయ్యగార్ల 'కొమరం భీం'(1983), దాశరథి రంగాచార్యగారి 'చిల్లర దేవుళ్ళు'(1987), సాకేతపురి కస్తూరిగారి 'బతుకమ్మ మునిగింది'(1996), వసంతరావ్ దేశ్‌పాండేగారి 'అడవి'(1996), ఐతా చంద్రయ్యగారి 'ఆడపిల్ల'(1996), వేముల ఎల్లయ్యగారి 'కక్క'(2000), భూతం ముత్యాలుగారి 'సూర'(2004), వేముల ఎల్లయ్యగారి 'సిద్ధి'(2005), కాలువ మల్లయ్యగారి 'గువ్వల చెన్నా'(2005), పరవస్తు లోకేశ్వర్‌గారి 'సలాం

హైద్రాబాద్'(2005), భూతం ముత్యాలుగారి 'పురుడు'(2007), పెద్దింటి అశోక్ కుమార్‌గారి 'దాడి'(2008), కదిరె కృష్ణగారి 'పొద'(2010), మలయశ్రీగారి 'నిర్ణయం'(2010), భూతం ముత్యాలుగారు 'ఇగురం'(2012), జాజుల గౌరిగారి 'వొయినం'(2012) మొదలైనవి.

పైన పేర్కొన్న పూర్తి మాండలిక నవలలు, సంభాషణాత్మకంగా మాండలికం కలిగిన నవలల్లోంచి కొన్ని నవలల వస్తువు, కథనం, అవి ఏయే జిల్లాల నుంచి వచ్చాయో, ఆ వివరాలను తెలియజేస్తూ ఆయా నవలల్లోంచి మాండలిక పదజాలాన్ని ఉదహరిస్తూ తెలంగాణ మాండలిక నవలా వికాసాన్ని పేర్కొన్నాను.

### 1.3.1. మాండలిక నవలలు

కింది ఉపవిభాగంలో (1.3.1.1:8 నుంచి 1.3.1.7:18 ల మధ్య) మాండలికం విరివిగా ప్రయోగించిన నవలల్లోని వస్తువు, కథాకథనం, మాండలిక పదాలను రేఖామాత్రంగా పరిచయం చేయడం జరిగింది.

### 1.3.1.1. జెగ్గని యిద్దె (1955)

**వస్తువు:**

ఈ నవల లోకమలహరిగారు మాండలికంలో నిజామాబాద్ జిల్లా నుంచి ప్రచురించారు. ఈ నవలలోని వస్తువు విద్య ప్రయోజనాన్ని తెలియజెప్పడం. ప్రధానంగా పటేండ్లు, భూస్వాముల కబంధ హస్తాల్లో నలుగుతున్న దళితులకు విద్య ఆవశ్యకతను తెలుపుతుంది. అదేవిధంగా విద్యవల్ల చాలా ప్రయోజనాల్లోకెల్లా కులనిర్మూలన కూడా జరుగుతుందని జెగ్గని కులాంతర వివాహం ద్వారా తెలియజెప్పే ప్రయత్నం చేశారు రచయిత.

**కథాకథనం:**

ఈ నవలలోని కథనం సర్వసాక్షి దృష్టికోణంలోంచి సాగుతుంది. రచయిత కథనం కూడా మాండలికంలోనే సాగుతుంది.

"జెగ్గా! నెత్తిమీదికి పొద్దచ్చింది. ఇంకా అంటుకందిన లేదు యాడికి బొయినవురా? మీ అవ్వ యెదిరిసూత్తుంది యాల్లపొద్దుగాలింత దాగిపోవద్దు? సరుగ్గునబోయి మంద లేపుకొనిపో. కొంచం ఆయలపొంటి గొట్టుకపోయి బక్కల్ను కడుపునిండ మేపుకరా" (జె.యి.:5)

“ఎంత మాట దొరా! నీ గులాపోన్ని యెంత జెప్పినా యినకపోతె అసెంగాక యింట్లకేలెల్లగొడ్తె ముసలోనిదగ్గెరున్నడు. ఆడు మన పనిమీదికి రాంగ నేనొద్దన్ననా? తాతలప్పటినించి మీ శాకిరిమీద బతికినోల్లం. మీగడి సల్లగుంటె మాకింత గంజి దొర్కుతదని దీపంబెట్టి మొక్కుతున్నం మారెమ్మ దైవంసాచ్చి, మరి నేనేమన్న రొండోయిదం జేత్తనా? నా పంతగూడా మీశేనునూ, శెలుక గాత్తది దొరా? నీకు కొత్తగనా? నా గుణం” (జె.యి.:24)

**మాండలికం:**

**నామ పదాలు:**

గోజలు = పశువులు (జె.యి.:2)

యిద్దె = విద్య (జె.యి.:11)

పొత్తుకాలు = పుస్తకాలు (జె.యి.:16)

మసిబోల్లు = మసితో కూడిన వంట పాత్రలు (జె.యి.:63)

**క్రియా పదాలు:**

జొనిపి = తోలి/పంపించి (జె.యి.:10)

శాల్లేసినమని = బడిలో/పాఠశాలలో (జె.యి.:37)

తోలుకపోండ్రి = తీసుకొని/వెంటపెట్టుకొని వెళ్ళండి (జె.యి.:43)

**సామెతలు/జాతీయాలు/నుడికారాలు:**

“రెక్కాడ్తే బుక్కాడ్తది” (జె.యి.:17)

కష్టం చేస్తే తప్ప తిండి గడవదు అనే అర్థంలో వాడబడింది.

“సదువుకు ముదురు, సాముకు ల్యాతనట” (జె.యి.:17)

చదువుకోవడానికి వయసు ఎక్కువగా ఉండటం, యుద్ధానికి వయసుకు తక్కువగా ఉండటం అనేవి వాటికి ఆటంకాలు కావు అనే అర్థంలో వాడబడింది.

“మొరిగే కుక్కలు కరుత్తయా” (జె.యి.:32)

మొరిగే కుక్కలు కరవవు అనే పోలికతో మనుషులకు కూడా అన్వయించి చెప్పే సందర్భంలో వాడబడింది.

### 1.3.1.2. ముత్యాల పందిరి (1969)

**వస్తువు:**

ఈ నవలను పోరంకి దక్షిణామూర్తిగారు మహబూబ్‌నగర్ జిల్లా మాండలికంలో రాశారు. ఈయన తెలంగాణా ప్రాంతంలో స్థిరపడినవారే అయినా తొలి తెలంగాణ మాండలిక నవలను సృజించారు. వృత్తి పదకోశం నిర్మించే క్రమంలో మహబూబ్‌నగర్ జిల్లా పర్యటించి అక్కడి ప్రజలతో మమేకమై స్థానిక మాండలికంలో 'ముత్యాలపందిరి'ని నిర్మించారు.

ఇందులో వస్తువు చిన్న వృత్తి కుటుంబాల్లో బావ మరదళ్ళ మధ్య ప్రేమను చిత్రించడం. ప్రధాన పాత్రధారులు సెంద్రయ్య, అతని మరదలు ముత్తాలు. చేనేత కార్మిక కుటుంబాల్లో జన్మించిన వీరు బాల్యం నుంచి స్నేహంగా ఉంటారు. వీరి తల్లిదండ్రులు వీరు యుక్తవయస్సుకి వచ్చిన తర్వాత వీరిద్దరికి పెళ్ళి చేయాలని నిశ్చయిస్తారు. కాని సెంద్రయ్య ముత్తాలు ఉంగరం పోగొట్టడంతో పారిపోతాడు. అలా వెళ్ళిన సెంద్రయ్య ఎంతో నైపుణ్యంతో చీరలు నేయడం నేర్చుకొని చివరగా ఇంటికి తిరిగి వస్తాడు. అప్పటికే ముత్తాలుకి పెళ్ళి నిశ్చయమవుతుంది. అయినా తన మరదలుకు తాను స్వయంగా నేసిన 'ముత్యాలపందిరి' చీర అందివ్వాలనుకుంటాడు. ముత్తాలుకు పెళ్ళి జరిగి వెళ్ళిపోతున్న సందర్భంలో కలిసి అందజేస్తాడు. అది అందుకున్న ముత్తాలు తన బావను పెళ్ళి చేసుకోనందుకు బాధపడి రైలు కింద పడి చనిపోతుంది.

ఈ నవల్లో ప్రధాన వస్తువు ప్రేమే అయినా చిన్న చిన్న వృత్తి కుటుంబాల్లో ఉండే సంబంధాలు, చేనేత వృత్తిలో ఉండే ఇబ్బందులను, దళారుల మధ్య మోసపోకుండా చేనేత కార్మికులే స్వయంగా సంఘం పెట్టుకోవడం మొదలైన వాటిని రచయిత చిత్రించారు.

**కథాకథనం:**

'ముత్యాలపందిరి' నవలలో రచన సర్వసాక్షి దృష్టికోణంలో సాగింది. రచయిత రెండు పాత్రల మధ్య సమన్వయాన్ని కుదుర్చుతూ జీవం ఉట్టిపడేటట్టు చిత్రించారు. ఉదాహరణకు రెండు పాత్రల మధ్య సంభాషణను గమనించండి.

‘‘యాడబోతున్నావు కోడలా’

‘ఇంటికి’

‘ఈడ రారాదు’

‘ఏంటికి మామ’

‘కూసో బిడ్డా’

ముత్తాలు మామతాన కూసున్నది (రచయిత)

‘ఆసుపోసుడు నేర్సినవా?’

‘మరాసునా?’

‘లే లే! శెయ్యాసుమీద’

‘నేర్సిన మామ’ ’’ (ము.ప.:66) ఈ విధంగా దీనిలో కథనం సాగుతుంది.

**మాండలికం:**

‘ముత్యాల పందిరి’లో రచయిత మహబూబ్‌నగర్ జిల్లా మాండలికాన్ని ఉపయోగించారు. ఈ మాండలికంలోని నామపదాలు, క్రియాపదాలు, సామెతలు, నుడికారాలు కింద గమనించవచ్చు.

**నామపదాలు:**

కుడిశేత్త = కుడిచేతితో (ము.ప.:37)

తీరుతీర్ల = రకరకాల (ము.ప.:49)

గురువ్వు = గురువు (ము.ప.:53)

బిగ్గగ = గట్టిగ (ము.ప.:75)

**క్రియాపదాలు:**

గుంజిండు = లాగాడు (ము.ప.:37)

పోయేటి = పోయేది (ము.ప.:55)

పిల్సిండు = పిలిచాడు (ము.ప.:75)

ఇట్లియ్య = ఇటివ్వు (ము.ప.:87)

**సామెతలు/జాతీయాలు/నుడికారాలు:**

“సాలోడు సచ్చినా బతికినా గుంతలనే” (మత్యాల పందిరి: 19)

సాలికులం (చేనేత వృత్తి) వారు నేత నేసేటపుడు గుంతలో కూర్చుంటాడు. గిట్టుబాటు కాకపోతే అప్పులు ఎక్కువై సచ్చిన తరువాత గుంతలో ఖననం చెయ్యాల్సి ఉంటుంది. కనుక దీన్ని వాడారు.

“పెండ్లికాని బోయవాడు గొర్రలు కాస్తె, ఈనేడిది ఈనబోదు, కట్టేడిది కట్టబోదు” (ము.ప.:43)

పెండ్లికాని వారు గొర్రెల కాపరిగా ఉంటే గొర్లు గర్భం దాల్చవు, పిల్లల్ని కనవు అని చెప్పే సందర్భంలో దీన్ని వాడతారు.

### 1.3.1.3. కొలిమంటుకున్నది (1978)

**వస్తువు:**

ఈ నవలను అల్లం రాజయ్యగారు కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల మాండలికంలో రచించారు. ‘కొలిమంటుకున్నది’ విప్లవ నవల. జగిత్యాల రైతాంగ పోరాట నేపథ్యాన్ని ఈ నవల అందించింది. అధమ వర్గ పీడితులు, పీడించే దొరలను ఎదిరించి ముందుకు సాగుతూ సంఘాన్ని ఏర్పరచుకొంటారు. కుల, మత, భేదాలు లేకుండా సంఘటితమై దొరలను, భూస్వాములను గడీల్లో నిర్బందిస్తారు. సాయుధ పోరాట ప్రత్యక్ష చిత్రణ ఈ నవలలో కనిపిస్తుంది.

**కథాకథనం:**

ఈ నవల సర్వసాక్షి దృష్టికోణంలో కథ సాగుతుంది. దీన్ని చదివే పాఠకులకు రోమాలు నిలబడేలా కథనం ఆసక్తిగా సాగుతుంది. ఉత్తేజపూరితమైన మాటలు, సాహసాలు చదువుతూ ఉంటే పాఠకునిలో ఉత్కంఠ రేగుతుంది. ఈ నవలలోని కథనం ఇలా నడుస్తుంది.

> ‘‘ఆళ్ల కాళ్ల దుమ్ము ఆకసంల కంట పొగ తీర్గ లేత్తంది. . . ఫెఢీ ఫెఢీన కేకలు.
> దండు మూడు పానాదుల కాడి కచ్చింది. . . .
> సెంద్రయ్య మొండిగోడ మీని కెక్కిండు.
> ‘‘దొరల జులుం. . నశించాలె’’
> ‘‘దున్నె టోనికే . . . భూమి గావాలె’’

"పట్టుకున్న రైతుల . . .  విడిచి పెట్లాలి. "

"షికాలు, కారస్ కిత్తాలు. .  పరంపోగులు. . .  పంచాలె. . . "

"రైతు కూలి సంఘం. . . .  వర్ధిల్లాలె. . . "

బొత్తయ్య బొంగురు గొంతిక తోటి. . .

"రాయపోశాలు. . . " అరచిండు. . . " (అ.రా.సా.–1:178)

**మాండలికం:**

**నామపదాలు:**

ఆఖరుకు = చివరకు (అ.రా.సా.–1:65)

నెత్తురు = రక్తం (అ.రా.సా.–1:77)

సీతువ = పక్షినామం (అ.రా.సా.–1:85)

తనవ్వ = తన అవ్వ (అమ్మ, నానమ్మ) (అ.రా.సా.–1:99)

**క్రియా పదాలు:**

తొలగిచ్చుకొని = తొలగించుకొని (అ.రా.సా.–1:65)

దాగాలె = తాగాలి (అ.రా.సా.–1:87)

పిలిసిండు = పిలిచాడు (అ.రా.సా.–1:123)

**సామెతలు/జాతీయాలు/నుడికారాలు:**

"ఇంటాడిదాన్ని గొట్టంది ఇది మీసం గాదన్నడట" (అ.రా.సా.–1:62)

సంప్రదాయంగా పురుషుడు స్త్రీపై ఆధిపత్యం ప్రదర్శిస్తాడు. ఇంటాడిదాన్ని అంటే భర్త భార్య (ఇంటి ఆడది)పై ఆధిపత్యం చెలాయిస్తాడు. ఇలా ప్రదర్శించకపోతే మీసం కాదు అంటే మగాడు కాదు అనే అర్థంలో వాడబడింది.

"ఒక దెబ్బకు రెండు పిట్టలు" (అ.రా.సా.–1:81)

ఒక పని చేస్తే రెండు ఫలితాలు వస్తాయని చెప్పే సందర్భంలో దీన్ని వాడతారు.

### 1.3.1.4. కక్క (2000)

**వస్తువు:**

'కక్క' నవలను వేముల ఎల్లయ్యగారు నల్గొండ జిల్లా మాండలికంలోనే రాసారు. ఈ నవలలో దళితుల జీవితం, అందులో ప్రత్యేకంగా మాదిగ జీవితం చిత్రించబడింది. ఈ నవల

సంపూర్ణంగా మాండలికంలో రాయబడింది. పాత్రల సంభాషణలేకాక రచయిత కథనం కూడా మాండలికంలో రాయబడింది.

**కథాకథనం:**

ఈ నవలా కథనం సర్వసాక్షి దృష్టికోణంనుంచి సాగింది. కథనం పూర్తిగా మాండలికంలో సాగుతుంది. రచయిత తన జీవితంలోని అనుభవాలను, అవమానాలను క్రోడీకరిస్తూ దళిత జీవితాన్ని సజీవంగా, వాస్తవికతతో 'కక్క' నవలను చిత్రించారు. ఇందులోని కథనం పాఠకుడు గుక్క తిప్పుకోకుండా చదవవల్సి ఉంటుంది. అటువంటి కథనాన్ని మనం కింద చూడవచ్చు.

"సెప్తా ఇన్నా కక్క! ఆసాములిండ్లల్ల పెండదొక్కి పిడ్కెలు జెయ్యాలే! పొయ్యిలకు కట్టెలుతేవాలె! ఎంత మందుంటె అందర్కి సెప్పులు గుట్టియ్యాలె! పాత కొత్త సెప్పులకు గల్పి పదేను మాన్కలు (ముప్పై సేర్లు) ఇగ ఇను కక్కా! ముత్తాం ఎన్మిది కుండలు గింత సేవజేస్తే వొచ్చేది గాల్ల సేనేరబోతె నీలకుండనింద కంకులు నింపిత్తరు! ఎన్కముందు వొడి మాదిగోని వొంచె నింపుకోవచ్చు! నాగలిత్తనాన్కి రెండు పూటలుబోతె తవ్వెడు గింజలు కల్లం అల్కుపూతకు కలమడ్గు ఇత్తులు ఊకి ఎత్తుకోవాలె..." (కక్క:34).

"అమ్మటాలకు సలిబువ్వదిని వొచ్చిన సుట్టాలు లస్మక్కని మంచ్గ జూస్కో అని పకీరు తాతని బిల్సి పొల్ల గురించి జెప్పి లస్మక్క నువ్వుగూడ పైలంగుండాలే పెద్దమడిశైన దానివి నువ్వు అటిటు దిర్గొద్దు తాత జెప్పినట్టిను ఇంగ మేం బోతున్నమని నపరి పొవ్ల నేవులు లస్మక్క సేత్ల బెట్టింద్రు." (కక్క:42).

**మాండలికం:**

నవలలోని మాండలిక నామపదాలు, క్రియాపదాలు, సామెతలు/జాతీయాలు/నుడికారాలు కింద గమనించవచ్చు.

**నామ పదాలు:**

పావిరం = ఇష్టం (కక్క:8)

ఆగమాగం = గందరగోలం (కక్క:11)

ఎగుసం = వ్యవసాయం (కక్క:27)

అట్కె = వంటకు ఉపయోగించే చిన్న మట్టిపాత్ర (కక్క:41)

**క్రియా పదాలు:**

నీల్లాడు = ప్రసవించు (కక్క:52)

వొద్దు = మూల తిరగటం (కక్క:34)

గుంజి = లాగి (కక్క:67)

ఉర్కిచ్చు = పరుగెత్తించు (కక్క:83)

**సామెతలు/జాతీయాలు/నుడికారాలు:**

"కక్కొచ్చినా కల్లేనమొచ్చినా" (కక్క:52)

కక్కు అంటే వాంతులు వచ్చినా, కళ్యాణం వచ్చినా ఆగదు అనే పోలిక చెప్తూ అనేక సందర్భాల్లో దీన్ని వాడతారు.

"సెర్వుకాల్వ బారినట్టు" (కక్క:85)

చెరువు కాల్వ నిదానంగా పారుతూనే ఉన్నట్టుగా జనం ఒకరెనుక ఒకరు కదులుతూనే ఉన్నారనే అర్థంలో ఇది వాడబడింది. సందర్భాన్ని బట్టి ఆయా చోట్ల వాడతారు.

"నూరు ఆరైనా ఆరు నూరైనా" (కక్క:113)

ఏది ఏమైనా/ఎన్ని ఆటంకాలు ఎదురైనా చేసే పని చేసి తీరుతాం అని చెప్పే సందర్భంలో దీన్ని వాడతారు.

### 1.3.1.5. సూర (2004)

**వస్తువు:**

ఈ నవలను భూతం ముత్యాలుగారు నల్గొండ జిల్లానుంచి మాండలికంలో రాశారు. ఇది దళిత నవల. దళిత (మాల) చైతన్యమే ఈ నవల ప్రధాన వస్తువు. కరువు ఏర్పడి దళితులు పట్టణాలకు వలసలు వెళ్ళడం, పట్టణాల్లో వారి జీవిన విధానం, గ్రామాల్లో వారి మూఢాచారాలను, దొరల దోపిడి మొదలైన అంశాలను ఈ నవల చిత్రించింది. దీనిలో ప్రధాన పాత్రైన 'సూర' చదువుకొని గ్రామంలోని దళిత మూఢాచాలను రూపుమాపాలనే ప్రయత్నంతో దళితులను చైతన్యం చేస్తాడు.

**కథాకథనం**

సూర నవలలో కథనం సర్వసాక్షి దృష్టికోణంతో సాగుతుంది. రచయిత మధ్యలో ఉండి పాత్రలను సంభాషణలతో కథను ముందుకు నడిపిస్తాడు. దీనిలోని కథనం కిందివిధంగా ఉంది.

''ఓ ఖాసీం గిట్ల సూడు తాళ్ళవొనం కానొస్తుంది తలా ఒకార పట్టిద్దామే'' అడ్డె రాగాల మల్లడు దానికి అందరూ సైకొడ్కుంట గౌండ్లాయన్ని సూడబట్టిరి'' (సూర:5)

''అగో గీ పక్కన్న గిటే గీప్కన తాడెక్తున్న సప్పుడు ఇనపడ్తుంది.''

బొడ్డీరడు అనే (సూర:5)

**మాండలికం:**

సూర నవలలోని మాండలిక నామపదాలు, క్రియాపదాలు, జాతీయాలు, సామెతలు, నుడికారాలు కింద గమనించవచ్చు.

**నామ పదాలు:**

మోట = మోటార్ పంప్‌లు రాకపూర్వం బావి నుండి తోడటానికి ఉపయోగించే సాధన సమూహం(కపిల). (సూర:5)

బెంకు = బ్యాంకు, డబ్బు భద్రతా సంస్థ (సూర:5)

జాగ = స్థలం, భూమి (సూర:49)

**క్రియా పదాలు:**

అత్కొస్తది = అతకడం, ఏ మాటకు ఆ మాట సమాధానం చెప్తుంది. (సూర:5)

జొరవడ్డడు = చొచ్చుకుని వచ్చాడు (సూర:5)

గూకురు = కూర్చున్నారు (సూర:25)

**సామెతలు/జాతీయాలు/నుడికారాలు:**

"ఒకింట్కిస్తే సంసారం ఎల్లబెట్టింది జాలదన్నట్టు" (సూర:21)

ఒక ఇంటికి స్త్రీని ఇల్లాలిగా పంపితే సాధించింది ఏమి లేదని అర్థం.

"తడిబట్ట కులం మంచిది కాద్రా" (సూర:31)

ఆర్థికంగా బలపడిన కులం మంచిది కాదు అని అర్థం.

"గుడ్డెద్దు చేలపడ్డట్టు" (సూర:45) విషయం తెలియకుండా గుడ్డిగా ఏ పని చేయవద్దని చెప్పే సందర్భంలో వాడే నుడికారం.

### 1.3.1.6. సిద్ధి (2005)

**వస్తువు:**

వేముల ఎల్లయ్యగారు రచించిన మరో నవల సిద్ధి. సిద్ధి నవలను రచించారు. ఇది నల్గొండ జిల్లా మాండలికంలో రాయబడింది. దళిత సంస్కృతి దీనిలోని వస్తువు. దళితులపై అగ్రవర్ణాల దాడులు ఈ నవలలో మనకు కనిపిస్తాయి. దళితులు అవమానాలకు, అంటరానితనానికి తట్టుకోలేక మతం మారతారు. మతం మార్పిడిని అడ్డుకుని హిందూ భావజాలాన్ని ప్రదర్శించి అగ్రవర్ణాల వాళ్ళు దళితులపై దాడులకు దిగుతారు. గ్రామంలో గ్రామదేవతలను కొలిచి వారి సంస్కృతిని నిలబెట్టుకోవడం ఈ నవలలో కనిపిస్తుంది.

**కథాకథనం:**

ఈ నవలలో కథనం చాలా వరకు నాటకీయ పద్ధతిలో సాగుతుంది. రచయిత అక్కడక్కడ మాత్రమే కనిపిస్తాడు. పాత్రలు నాటకంలోలాగా సంభాషించుకుంటూ సాగుతాయి. ఒక సన్నివేశాన్ని కింద గమనించండి.

'ఓరక్క బువ్వ ఎట్ల ఒండుతవు? బియ్యం కడుగవా?'

'బియ్యం కడ్గ. ఎమి గడ్క'

'బియ్యంల పుర్గులు గిట్ల వుంటె ఎట్ల?'

'గవన్ని సూడ. కండ్లు మూసుకొని గప్ప గప్ప నాల్గు ముద్దలు మింగుతా'. (సిద్ధి:46)

**మాండలికం:**

**నామ పదాలు:**

కైకిలి = కూలి (సిద్ధి:2)

సన్రొమ్ములు = వక్షోజాలు, రొమ్ములు (సిద్ధి:3)

ఇజెత్తు = గౌరవం (సిద్ధి:47)

**క్రియా పదాలు:**

ఏడుత్తండు = ఏడుస్తున్నాడు (సిద్ధి:75)

జెప్పినం = చెప్పాము (సిద్ధి:84)

కట్టిండు = కట్టాడు (సిద్ధి:95)

**సామెతలు/జాతీయాలు/నుడికారాలు**

"పచ్చని చెట్టు కింద పిట్ట సంవర్తయింది" (సిద్ధి:94)

యువతి రజస్వల అయ్యిందని అర్థం.

"అడ్డికి పావుసేరమ్మినా అవుసులోడు కవుసోడు" (సిద్ధి:100)

బంగారాన్ని ఔసలి (బంగారు ఆభరణాలు చేసే) వాడికి చౌక ధరకు అమ్మినా డబ్బులు ఇంకా తక్కుగానే ఇవ్వ జూస్తాడని అర్థం.

### 1.3.1.7. పురుడు (2007)

**వస్తువు:**

'పురుడు' నవల భూతం ముత్యాలుగారు నల్గొండ జిల్లా మాండలికంలో రాశారు. దీనిలో దళిత సంస్కృతి, మానవ సంబంధాలు, భూ దళారులవల్ల ఉన్న కాస్త భూమిని దళితులు కోల్పోవడం, దళితులు అధికారంలోకి రావడం మొదలైన అంశాలు కనబడతాయి.

**కథాకథనం:**

పురుడు నవలలో సర్వసాక్షి దృష్టికోణంలో కథనం సాగుతుంది. సాధారణ ప్రజలు సంభాషించుకుంటున్నపుడు మాండలికం, శిష్టులు సంభాషణ ఉన్నప్పుడు శిష్ట వ్యవహారంలో కథనం సాగుతుంది.

**మాండలికం:**

**నామ పదాలు:**

బాజిలి = బాధ్యత (పురుడు:5)

బాజ్యత = బాధ్యత (పురుడు:5)

గాంచు నూనె = గ్యాస్ నూనె, కిరసనాయులు, కిరోసిన్ (పురుడు:41)

**క్రియా పదాలు:**

మాడ్సిన = వేయించిన (పురుడు:11)

జేర్నయ్ = చేరాయి (పురుడు:29)

ఉర్కుర్కులాడి = హడావిడి చేసి (పురుడు:42)

**సామెతలు/జాతీయాలు/నుడికారాలు:**

"మొద్దోల్గే తింటడు ఎద్దోల్గే జేస్తడు" (పురుడు:29)

చాలా ఎక్కువగా తిని, తిన్నదానికి తగ్గట్టుగా శ్రమ చేస్తాడు అని అర్థం. ఎద్దు అలసి పోకుండా శ్రమ చేస్తుంది. కనుక దాన్ని పోలికగా వాడతారు.

"సచ్చినోని పెండ్లికి వొచ్చిందే లెక్కన్కొ" (పురుడు:42)

కొన్ని సందర్భాలలో ఏదైనా ఫలితం రావడమే ఎక్కువ. దాని గురించి అతిగా ఆలోచించవద్దు అని అర్థం. వచ్చిందానితో సంతృప్తి పడాలని ఉద్దేశం.

"ఉర్కుర్కి పస్లగాస్తే పొద్దూకాదే" (పొద:48)

తొందరపడి, ఆలోచన లేకుండా ఏ పని చేసినా, ఫలితం రాదు. దేనికైనా సరే

సమయం రావాలి అని చెప్పే సందర్భంలో దీన్ని వాడతారు.

## 1.4. సంభాషణాత్మక మాండలిక నవలలు:

ఈ విభాగంలోని నవలల్లో రచయిత కథనం సాధారణ లిఖిత భాషలో కనిపిస్తుంది. పాత్రల సంభాషణ మాత్రం మాండలికంలో కన్పిస్తుంది.

### 1.4.1. ప్రజల మనిషి (1955)

**వస్తువు:**

ఈ నవలను వట్టికోట ఆళ్వారుస్వామిగారు నిజామాబాదు జైల్లో ఉన్నప్పుడు జరిగిన సంఘటనల ఆధారంగా రచించారు. ఇది తెలంగాణ తొలి నవలగా పేరొందింది. నిజాం కాలంలో భూస్వాముల ఆగడాలు, దౌర్జన్యాలు, సాధారణ ప్రజలపై దోపిడీ, కథానాయకుడు గ్రామ ప్రజల్ని చైతన్యం చేయడం ఈ నవల్లో కన్పిస్తుంది. దొరలు ప్రజల భూములు అక్రమంగా ఆక్రమించుకోవడం కథానాయకుడైన కంఠీరవం ప్రజలకోసం జైలుకు వెళ్ళివచ్చి వారిని చైతన్యం చేసి దొరలపై తిరుగుబాటు చేయిస్తారు.

**కథాకథనం**

ఈ నవలలో ఉన్న మాండలికం పూర్తిగా నిజామాబాదు జిల్లాదేనని చెప్పలేం. రచయిత నిజామాబాదు జైల్లోని సంఘటనలను దీనిలో చిత్రించారు. కింది సంభాషణ ద్వారా దీనిలోని కథనాన్ని గమనించవచ్చు.

''అయితే మేము పని చేయక బ్రతికినా ఫర్వాలేదంటావా?''

'మీకెట్లైనా రోజులు గడుస్తయి''

''బిచ్చమెత్తుకొని వెళ్ళతీసినను మంచిదంటావా?''

''అది బిచ్చమెందుకైతది?''

''అది నేను బిచ్చమంటా. గౌరవ మర్యాదలేని బ్రతుకంటా సోమరితనమంటా'' (ప్ర.మ.:26)

**మాండలికం:**

**నామ పదాలు:**

దండ కడియం = చేతికి పెట్టుకునే పెద్ద కడియం (ప్ర.మ.:26)

కలయ = పూర్తిగా, మొత్తం (ప్ర.మ.:81)

కీస = జేబు (ప్ర.మ.:86)

**క్రియా పదాలు:**

గడుస్తయి = గడుస్తాయి (ప్ర.మ.:26)

తొడుక్కున్న = వేసుకున్న (ప్ర.మ.:35)

వచ్చినట = వచ్చారట (ప్ర.మ.:127)

**సామెతలు/జాతీయాలు/నుడికారాలు:**

"దిక్కులేనోండ్లకు దేవుడే దిక్కు" (ప్ర.మ.:34)

రక్త సంబంధీకులు ఎవరూ లేనివారికి దేవుడే రక్షణ కల్పిస్తాడని అర్థం.

## 1.4.2. ఆడపిల్ల (1996)

**వస్తువు :**

ఈ నవలను ఐతా చంద్రయ్యగారు మెదక్ జిల్లా సంభాషణాత్మక మాండలికంలో రాసారు. దీనిలో సమాజంలో ఆడపిల్లలు ఎదుర్కొనే సమస్యలను వస్తువుగా తీసుకున్నారు

రచయిత. ఆడపిల్లలకు ప్రధానంగా ఎదురయ్యే సమస్య వరకట్నం. ఈ నవలలో అనుపమ ప్రధాన పాత్రగా అత్తగారు వరకట్నం గురించి పెట్టే బాధలను తట్టుకోలేక విడాకులు తీసుకొని అమ్మగారింట్లో ఉంటూ చదువుకొని టీచర్ ఉద్యోగం సంపాదిస్తుంది. ఆ తర్వాత తన అన్నగారి స్నేహితుడైన సారయ్యను వివాహం చేసుకుంటుంది. నేటి ఆడపిల్లలు చదువుకుంటే ఎన్నో సమస్యలను అధిగమించవచ్చని అనుపమ పాత్ర ద్వారా రచయిత తెలియజేసారు.

**కథాకథనం:**

ఈ నవలలో కథనం సర్వసాక్షి దృష్టికోణంలో సాగుతుంది. మాండలికం సంభాషణాత్మకంగా ఉంటుంది.

"బరువెక్కువున్నట్టుంది. ఆ పెట్టె పట్టుకోవాల్నా బిడ్డా!"

"వద్దు తాత పెద్ద బరువేం లేదు. ఐనా వయసులున్న మేము మొయ్యని బరువును వయసుడిగిన నువ్వు మోయగలవా?"

"ఆ తప్పకుండా మోస్తా. నీకంటె డబుల్ బరువు మోస్తా బిడ్డా!"

"ఈ కాలపు వైసు పిల్లలు పేరుకే. తల్లెడు తినలేరు, తట్టెడు మోయలేరు. ఇరవై కిలోల బరువు మొయ్యమంటె మూడామెడ ఎగవడ్తరు. కాని నేనిప్పుడు గూడా యాభైకిలోలు మోస్తానమ్మా" (ఆ.పి.:8)

**మాండలికం:**

**నామ పదాలు:**

ఇయ్యాల్ల = ఈరోజు (ఆ.పి.:16)

ముందుగాల = ముందు/మొదట (ఆ.పి.:25)

పుటుక్కున = అనుకోకుండా (ఆ.పి.:58)

జాడ = ఆచూకీ తెలుసుకొను (ఆ.పి.:81)

**క్రియా పదాలు:**

ఐతున్నై =అవుతున్నాయి (ఆ.పి.:31)

వోతానంటే = పోతాను అంటే (ఆ.పి.:36)

దులపరించడం = నెట్టివేయడం (ఆ.పి.:69)

**సామెతలు/జాతీయాలు/నుడికారాలు:**

“ఉట్టిగట్టుకొని ఊరేగడం” (ఆ.పి.:43). ఉన్నచోటనే అతుక్కుపోవడం అనే అర్థంలో ఈ సామెత ప్రయోగించబడింది.

## 1.4.3. మోదుగు పూలు (1971)

**వస్తువు:**

ఈ నవలను దాశరథి రంగాచార్యులుగారు వరంగల్ జిల్లా మాండలికంలో రచించారు.

నిజాం రాష్ట్రంలో రజాకార్లు, తహసిల్దార్లు, గిర్దవార్లు, అమీను మొదలైన అధికార్లు ప్రజలను సుంకాల పేర్లతో బెదిరించి ఎవరికి అందినంత వారు దోచుకునేవారు. ప్రజల్ని ఎన్నో ఇబ్బందులకు గురిచేసేవారు. అన్యాయాలు, అక్రమాలు మితిమీరి పోయాయి. ఈ నిరంకుశ పాలనలో ప్రజలు అన్నిటికి తలొగ్గి వెట్టి చేసేవారు. నిరంకుశత్వానికి వ్యతిరేకంగా, వెట్టి చాకిరివిముక్తికై పోరాడుతూ పనిచేసిన ప్రతిఫలాన్ని పొందే దిశగా, మొత్తంగా వ్యవస్థ మార్పుకై పూనుకోవడం విప్లవోద్యమం వైపు మొగ్గు చూపడం ఇందులోని వస్తువు.

**కథాకథనం:**

ఈ నవలలో కథనం సర్వసాక్షి దృష్టి కోణంలోనే సాగుతుంది. ఈ నవలలోని కథనాన్ని గమనించండి.

> ‘‘పీరయ్యకి’’ నాగేశ్ నినాదం
> ‘‘జై’’ అన్నారు జనం.
> ‘‘పీరయ్యా’’ రఘు నినాదం
> ‘‘అమర్ హో’’ నాగేశ జవాబు
> అదే ప్రజల ప్రతి నినాదం’’ (మో.పూ.పు:69)

**మాండలికం:**

**నామ పదాలు:**

| | |
|---|---|
| పావుశేరు = 250 గ్రాములు, 1/4 కిలోలు | (మో.పూ.:39) |
| గుబులు = భయం | (మో.పూ.:54) |
| అడ్డెకు = అక్కడికి | (మో.పూ.:69) |

**క్రియా పదాలు:**

పానాలు తీయి = ప్రాణాలు తీయండి (మో.పూ.:13)

పట్క పోయిన్రు = పట్టుకొని పోయారు (మో.పూ.:25)

ఉముస్తున్నది = ఉమ్మి వేస్తున్నది (మో.పూ.:65)

**సామెతలు/జాతీయాలు/నుడికారాలు**

"మంచి చేయలేనివాడు మంచి భవనాలు కడ్తాడు" (మో.పూ.:21)

అక్రమంగా, చెడు మార్గంలో సంపాదిస్తూ, అందరినీ మోసం చేస్తూ ఉన్నవారు మంచి భవనాలు, సంపద సంపాదించగల్గుతారని అర్థం.

"కలిసినప్పుడు పులులు విడిపోతే చీమలు" (మో.పూ.:123)

ఐక్యంగా ఉన్నప్పుడు పులుల్లా గంభీరంగా ఉంటారు. ఎవరికి వారు విడిపోతే బలహీనంగా అవుతారు కాబట్టి చీమలుగా బలహీనపడిపోతారని అర్థం.

### 1.4.4. బతుకుపోరు (1982)

**వస్తువు:**

ఈ నవలను బి.ఎస్. రాములుగారు కరీంనగర్ నుంచి మాండలికంలో రచించారు. ఇది స్త్రీవాద దృక్పథంతో రాయబడింది. 1980 నాటి బీడి కార్మికురాళ్ళ సామాజిక జీవన నేపథ్యం, సంస్కృతి, అలోచనా విధానం, స్త్రీల అభివ్యక్తి, ఆరాటాలు లాంటి వాస్తవికాంశాలను ప్రతిబింబించే నవల. నిత్యం గృహంలో ఉండే స్త్రీలు బీడిలు చేసి జీవనం సాగించే స్త్రీల సాధక, బాధకాలను ఈ నవల మనముందుంచుతుంది. విడివిడిగా ఎవరి ఇంట్లో వారు పని చేయడంవల్ల బీడీ ఫ్యాక్టరీల్లో ఉండే సమస్యలను తెల్సుకోలేకపోతారు. చివరగా సమస్యలను గుర్తించిన మహిళలు సమ్మె చేస్తారు. మొత్తంగా స్త్రీల చైతన్యం ఈ నవలలో ప్రధాన వస్తువు.

**కథాకథనం:**

ఈ నవల కూడా సర్వసాక్షి దృష్టికోణంలో కథనం సాగుతుంది. కింద ఈ నవల కథనం చూడవచ్చు.

''రాత్రనక, పగలనక పదిహేనుమంది జేసేపని పదిమందిమే జెయ్యపడితిమి?''

''గదా బాహర్ చల్‌కే బాత్‌కరో (బయటికి వెళ్ళి మాట్లాడు గాడిదా)'' లేచాడు.

"నేను తలుసుకుంటినంటే లేబరాఫీసరును తోల్కచ్చి నీ దొంగ లెక్కలు, ఓవర్‌టైం ముంగటేపిత్త. గప్పుడు తెలుస్తది నువ్వురోజు పన్నెండు గంటలు పనిజేపిచ్చేది" (బ.పో.:28)

**మాండలికం**

**నామ పదాలు:**

దిగ్గున = తొందరగా (బ.పో.:23)

జోకు = తూచు (బ.పో.:28)

జెల్ధి = తొందరగా (బ.పో.:49)

**క్రియా పదాలు:**

ఇయ్యాలె = ఇవ్వాలి (బ.పో.:21)

అచ్చినవు = వచ్చావు (బ.పో.:24)

అండిరది = వండారు అది (బ.పో.:32)

వోకుంట = పోకుంట, వెళ్ళకుండా (బ.పో.:41)

**సామెతలు/జాతీయాలు/నుడికారాలు:**

"సదువు సారెడు బలుపాలు దోసెడు" (బ.పో.:18)

చదవడం తక్కువ, దానికి కావాల్సిన సాధనాలు ఎక్కువ అర్థం.

"లోకంతోటి లొటలొట" (బ.పో.:60)

సమాజంతోనే అందరూ నడవాలనే అర్థం.

## 1.4.5. చిల్లర దేవుళ్ళు (1987)

**వస్తువు:**

ఈ నవల దాశరథి రంగాచార్యగారు వరంగల్‌జిల్లా మాండలికంలో రాసారు. తెలంగాణలో నిజాం రాజుల కాలంలో గ్రామాలలో ఉండే పటేళ్ళు, పట్వార్లు, దొరలు, కరణాలు సామాన్య ప్రజలను ఎలా పీడించి, శ్రమను దోచుకున్నారో ఆ విధానమే ఈ నవలలోని ప్రధాన వస్తువుగా మనకు కనిపిస్తుంది. గ్రామాల్లోని సబ్బండ కులవృత్తులవారు ఉన్నత వర్గాలకు సేవ చేస్తూ, బానిసగా ఉండాల్సిందే. పస్తులు ఉన్నాసరే వారికి పన్నులు చెల్లిస్తూ క్రూరమైన జీవితాన్ని గడపాలి. కాదని వారిని ఎదిరిస్తే మరణ శాసనమే. అటువంటి బానిస జీవితాలను నాటి తెలంగాణ ప్రజలు ఎలా అనుభవించారో రచయిత మనకు తెలియజేశారు.

**కథాకథనం:**

ఈ నవలలోని కథనం సర్వసాక్షి దృష్టికోణంలో సాగింది. ఇందులోని పాత్రలమధ్య సంభాషణలు మాండలికంలో ఉన్నాయి.

“బస్తీలొకడు కండ్లబడిండుండి. తురకోల్లను తెలుగోల్లను చేసేటోల్లున్నరట. నీ బాంచను అని కాల్పట్టుకొని ఈడికి తోలమని చెప్పిన గులాపోణ్ణి. తోల్తనన్నడు గాని దొరోరు చెప్పకుంటే తోల్తాడుండి? చీటిరాసి పంపురి కాల్మొక్త.” (చి.దే.:39)

“లగ్గమై నెన్క పెన్మిటితోని అత్తోరింటికి పోతాంది మా అవ్వ గీ ఊరునుంచి. దొరోరు గడీ ముంగల కూకొనుంటే ఆడోల్లు ముంగల్నుంచి పోగూడదు. మా అమ్మ పెన్మిటి కెరికలేక దొర ముంగల్నుంచే ఎల్లిపోయిండు. మా అవ్వ ఆడనే నిలబడ్డది. దొర సూసిండు.” (చి.దే.:79)

**మాండలికం:**

**నామపదాలు:**

మొదటి తడవ = మొదటిసారి (చి.దే.:23)

అర్చుకొని = కనుక్కొని, తెలుసుకొని (చి.దే.:35)

నాలుగు దినాలైనన్క = నాలుగు రోజులు అయిన తరువాత (చి.దే.:55)

పొద్గాల = పొద్దున, ఉదయం (చి.దే.:71)

**క్రియా పదాలు:**

పదుంట్రి అర్రలకి = పదండి గదిలోకి (చి.దే.:15)

ఎప్పుడు తోలమంట = ఎప్పుడు పంపించమంటావు (చి.దే.:35)

జర లేపురి = కొంచెం లేపండి (చి.దే.:54)

**సామెతలు/జాతీయాలు/నుడికారాలు:**

“పేదవాని మాట పెదవికి చేటు” (చి.దే.:29)

పేదవాడు ధనవంతులను, అధికారం ఉన్నవాళ్ళను తిట్టలేడని, ఎదురు తిరిగి మాట్లాడలేడని అర్థం.

### 1.4.6. వొయినం (2012)

**వస్తువు:**

ఈ నవల జాజుల గౌరిగారు రంగారెడ్డి జిల్లానుంచి రాసారు. ఈ నవలలోని వస్తువు స్త్రీలు ఎదుర్కొనే సమస్యలు, ప్రధానంగా దళిత స్త్రీలు పడే కష్టాలు. ఇందులోని ప్రధాన పాత్ర నీలమ్మ. ఆమె పెళ్ళైన తర్వాత అత్తమామలతో పడిన బాధలను ఈ నవలలో చిత్రించబడ్డాయి. నీలమ్మ భర్త చనిపోయిన తర్వాత ఎన్నో అపనిందలు ఎదుర్కొని ఒంటరిగా తన భర్త వాటాకింద వచ్చే భూమిని ఎలా దక్కించుకుంటుందో ఈ నవలలో మనం చూడవచ్చు.

**కథాకథనం:**

ఈ నవలలో కథనం సర్వసాక్షి దృష్టికోణంలో సాగింది. ఇందులో మాండలికం పాత్రల మధ్య సంభాషణాత్మకంగా మాత్రమే కనిపిస్తుంది.

బిడ్డా మనింటికి సుట్టాలొచ్చింద్రు, గాళ్ళ ముందల నువ్వు గెట్లుంటే బాగుండదు. జెల్ది జాలాట్లకుపోయి తానం జేసిరా" (వొయినం:14)

"మొగిలిగా ఓ మొగిలిగా ఎన్నిసార్లు పిల్వాలేబే గంతగనం ఏం సోంచాంచుతున్నావురా. మడ్ల నీళ్ళన్ని నిండి ఒరం దాటి పొర్లిపోతున్నయి పెయ్యిమీద ఓసి లేదేందిరా" (వొయినం:20)

"ఇగో మొగులయ్య నువ్వు గిట్ల భయపడుడేంది నువ్వే గిట్లయితే ఆ పోల్ల గతేం కానూ తండ్రివైతున్నవని ఖుషీగుండాలే గానీ నువ్వు గిట్ల రంజిగుంటే ఎట్ల జెప్పు" (వొయినం:68)

**మాండలికం:**

**నామపదాలు:**

సేండ్లనే = చేనులోనే (వొయినం:15)

ఒక్క లెక్కుండయి = ఒకే తీరుగా ఉండవు (వొయినం:27)

ఇడ్కెని = ఇక్కడనుంచి

సురువయ్యేతారకల్లా = ప్రారంభమయ్యే సమయానికి (వొయినం:101)

**క్రియా పదాలు:**

ఓన్కుంటూ = వణుకుతూ (వొయినం:13)

ఒచ్చి = వచ్చి (వొయినం:22)

సేస్క = చేసుకొని (వొయినం:67)

మల్లొస్త తియ్యి = మళ్ళీ వస్తాను (వొయినం:82)

**సామెతలు/జాతీయాలు/నుడికారాలు:**

"కల్లానమొచ్చినా కక్కొచ్చినా ఆగయి" (వొయినం:23)

కళ్యాణ సమయం వచ్చినా, వాంతులు వచ్చినా ఆగవు అని అర్థం.

'జెగ్గని యిద్దె' నవల పూర్తి మాండలికంలో ఉన్న నవల. దళితుల విద్యావశ్యకతను ఈ నవల తెలియజేస్తుంది. 'ముత్యాల పందిరి' మహబూబ్‌నగర్ మాండలికంలో రాయబడింది. అందులో ప్రేమ ప్రధాన వస్తువుగా ఉంటూ చేనేత వృత్తి కార్మికుల జీవిత చిత్రణ కనబడుతుంది. 'సూర' నవల నల్గొండ మాండలికంలో రాశారు. ఇందులో దళితుల జీవన విధానం, కరువుకు తట్టుకోలేక వలసలు వెళ్ళడం, దళితులు లైంగిక దోపిడీకి గురవడం మొదలైన అంశాలు వివరించబడ్డాయి. 'సిద్ది' నవల కూడా నల్గొండ మాండలికంలోనే రాయబడింది. దీనిలో దళితులు అవమానాలు, అంటరానితనానికి తట్టుకోలేక మత మార్పిడికి గురవుతారు. అది సహించలేని అగ్రకులస్థులు దళితులపై దాడికి దిగుతారు. మొత్తంగా దీనిలో దళిత సంస్కృతి చిత్రించబడిరది. 'పురుడు' నవల నల్గొండలోని మాండలికంలో రాయబడింది. దీనిలో దళిత సంస్కృతి, మానవ సంబంధాలు, భూదళారులవల్ల దోపిడీకి గురైన దళితుల గూర్చి వివరించబడింది. దళితులు అధికారంలోకి వచ్చిన తర్వాత సమాజ శ్రేయస్సుకు పాటుబడే విధానం చెప్పబడింది. 'కొలిమంటుకున్నది' నవల కరీంనగర్ మాండలికంలో రాయబడింది. ఇందులో జగిత్యాల సాయుధ రైతాంగ పోరాట నేపథ్యాన్ని చూడవచ్చు. ఈ నవలకు చదివి వినిపించుకునే వెసులుబాటు కల్గింది. దీన్ని చదివి/విన్న పాఠకులు చైతన్యవంతమయ్యారు. ఈ నవలలన్నీ పూర్తి మాండలికంలో రాయబడినవి.

'ప్రజల మనిషి' నల్గొండ మాండలికంలో రాయబడింది. దీనినే తెలంగాణ తొలి నవలగా గుర్తించారు. ఇందులో నిజాం కాలంలోని జాగిర్దారీ, భూస్వాముల ఆగడాలు, వారు ప్రజల్ని హింసించిన తీరు వివరించబడింది. అదే విధంగా చిల్లరదేవుళ్ళు నవల కూడా నిజాం కాలంలో

ప్రజల స్థితిగతులను చిత్రించింది. 'మోదుగుపూలు' వరంగల్ మాండలికంలో రాయబడింది. ఈ నవల విప్లవోద్యమానికి మార్గం వేసింది. 'బతుకుపోరు' నవల కరీంనగర్ మాండలికంలో రాయబడింది. ఇందులో బీడి కార్మికుల సమస్యలు, వారి జీవిత విధానం కనబడుతుంది. వొయినం నవల రంగారెడ్డిజిల్లా మాండలికంలో రాయబడింది. ఇది దళిత స్త్రీ ఎదుర్కొనే సమస్యలను చక్కగా చిత్రించింది.

'కక్క' నవల నల్గొండ జిల్లా మాండలికంలో రాయబడింది. ఇది పూర్తి ఉచ్చారణా విధేయతతో నిర్మితమైంది. పైన పేర్కొన్న మిగతా నవలలు పూర్తి మాండలికంతో రాయబడినా, 'కక్క' నవలలో ఉన్నంత ఉచ్చారణా విధేయత్వం ఎక్కడా పాటింపబడలేదు. ఈ విధంగా ఉండటం ఒక విధంగా బలం, మరో విధంగా బలహీనత. ఉచ్చారణా విధేయంగా లిఖించడం ఏ భాషలోనైనా సాధ్యం కాదు. 'కక్క' నవలలో సాధ్యమైనంతగా ఉచ్చారణా విధేయత్వంతో కూడిన కథనం కనిపిస్తుంది. దాన్ని కింద గమనించవచ్చు.

''కంచె నింద కాలు గదల్నియ్యని సంద్రతుమ్మలు రేగ్గంప మండలల్లుకొని తొవ్వంతా గప్పేస్నయ్! కట్టెదోటి బాటని బాప్కుంట బోతుంటె ముండ్లిర్గి మిట్ట మద్దానం మొద్దు సెట్టుకింద కాలికిర్గిన ముండ్లను సిమ్మట్తోని దీస్కుంట నడ్సి ఆల్సిపోయి కాసేపు గూసోని మతిల గీ పోర్గాండ్లు ఎక్కడ్దిర్గుతుండ్రో అసలే గియ్యాల పస్ల పండ్గాయె పస్ల పండ్గంటె సిన్న సన్న మాటలా! పటేలిండ్లల్ల బియ్యపిత్తులడ్కోవాల్నాయే! సున్నంరాళ్ళు గాల్సి అడ్విదేవ్త గుడ్కి సున్నమెయ్యాల్నాయే! ఎడ్ల కొమ్ములకు రంగులెయ్యాల్నాయె!'' (కక్క:3)

ఇటువంటి విభిన్నమైన వస్తువులతో, మాండలికాలతో తెలంగాణ నవల వికసించింది. ఇందులో ప్రధానమైన మాండలికాలను, నవలా రచనను మలుపు తిప్పిన నవలలను మాత్రమే ప్రస్తావించాను.

### 1.5. మాండలిక రచనలు - పరిశోధనావశ్యకత

తొలి రోజుల్లో మానవులు భావప్రసార సాధనంగా అనేక రకాలైన ఆంగిక చేష్టలను, ధ్వనులను ఉపయోగించుకొని జీవించేవారు. ఈ విధానం వారి జీవితంలోని వివిధాలైన భావోద్వేగాలను, కోరికలను పంచుకోవడానికి అసమర్థంగా తయారైంది. ఈ లోటును పూరించుకొనే క్రమంలో వారు పరస్పర ఒప్పందంతో ఒక రకమైన భావప్రసార సాధనాన్ని ధ్వనుల రూపంలో సాధించారు. ఈ ధ్వనుల సంపుటియే అర్థవంతమైన 'భాష'గా పరిణతి చెందింది. అంటే భాష శ్రామిక సంస్కృతి, ఉత్పత్తిలో భాగంగానే సామూహిక వాగ్వ్యవహార శక్తిని సంపాదించింది. కనుక మానావాభివృద్ధిలోని పరిణామగతులకు తత్ప్రభావిత భాషకు అవిభాజ్య సంబంధం ఏర్పడింది. మానవ సమాజాల ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక రంగాల్లో గుణాత్మక మార్పులు వచ్చినప్పుడల్లా భాషలో కూడా ఆ ప్రభావం ఉంటూ వచ్చింది. దీనినే స్థూలంగా సామాజిక భాషాదృక్పథం అనవచ్చు. సామాజిక భాషా దృక్పథంతో మాండలికాల అధ్యయనం నేటి ప్రపంచీకరణ యుగంలో అత్యావశ్యకం. ప్రజలకు అందుబాటులో ఉండే మాండలిక యాసలో రచనలు రావడంవల్ల సమాజంలోని సర్వవిషయాలను ప్రజలు అందుకొని తొందరగా చైతన్యమవుతారు.

తెలుగు వ్యవహార ప్రాంతంలో వివిధ మండలాల్లో వస్తున్న మాండలిక రచనల మధ్య అంతరం తగ్గి, తెలుగు భాష విస్తృతి పెరగాలంటే ఆ రచనల్లోని వైవిధ్యాన్ని, అవసరాన్ని బహిర్గతపర్చాలి. దానికోసం భాషాశాస్త్ర దృష్టితో పరిశోధనలు జరగాల్సిన అవసరం ఉంది. అలా జరిగినపుడు మాత్రమే మాండలిక పదకోశాలు, వ్యాకరణాలు కాలానుగుణంగా మార్పు చెందుతూ ఉంటేనే భాష పరిపుష్ఠి చెందటానికి ఆస్కారం ఏర్పడుతుంది. ప్రస్తుతం ప్రాంతం, కులం మొదలైన అస్తిత్వ ఉద్యమాల వల్ల మాండలికంలో రచనల పరిధి విస్తృతమవుతోంది

ఏ సాహిత్యంలోనైనా మాండలికం దాదాపుగా మూడు రకాల ప్రయోజనాలను సాధించడానికి ప్రయోగితమవుతుంది. 1. సహజత్వం కోసం, భాషా పరిరక్షణార్థం 2. సాహిత్య

ప్రయోజనార్థం 3. అస్తిత్వ ప్రయోజనార్థం. వీటికి ఈ పరిశోధనలో తెలంగాణ మాండలికం ఆధారంగా నిరూపించాను.

### 1.5.1. సహజత్వం కోసం, భాషా పరిరక్షణ

మొదట రచనా శిల్పం దృష్ట్యా కాకుండా, తమ ప్రాంతానికి చెందిన మాండలికాన్ని కాపాడాలనే లక్ష్యంతో, సహజత్వం కోసం 1969లో పూర్తిస్థాయి తెలంగాణ మాండలికంలో నవల రాసినవారు పోరంకి దక్షిణామూర్తిగారు. "మాండలికంలో ఎందుకు రాశానంటే–సహజత్వం కోసం, పాత్రోచితమైన భాష వాడాలనుకోవడం వల్ల. ఇంతవరకు తెలుగులో వెలువడ్డ నిఘంటువుల్లో ఆరోపాలు దాదాపు అన్నీ కావ్య భాషలోంచి తీసుకున్నవే. జనవ్యవహారంలోంచి తీసుకున్నవి చాలా స్వల్పం. దానికి కారణం జన వ్యవహారంలో ఉన్న పదాలన్నీ, వివిధ మాండలికాల్లో ఉన్నవన్నీ గ్రంథస్థం కాకపోవడమేననుకుంటాను. ఇప్పుడు మాండలిక రచనలద్వారా వివిధ ప్రాంతాల్లో వాడుకలో ఉన్న పదాలు గ్రంథస్థమై నిఘంటువుల్లో చేర్చుకోవడానికి అవకాశం ఏర్పడింది." (దక్షిణామూర్తి, పోరంకి. 1992:103–104) అని దక్షిణామూర్తిగారు తన మాండలిక రచనకుగల సామాజిక కోణాన్ని వెల్లడించారు.

తెలంగాణ ప్రాంతంలో ఇదే లక్ష్యంతో కథా సాహిత్య సృజన చేసినవారు ఆచార్య పి.యశోదారెడ్డిగారు. ఆమె "అమూల్యమైన పదబంధములు కాలగర్భంలో కలిసిపోకుండునట్లుగా గ్రామీణ జనవ్యవహారమందున్న పదములను కాపాడవలెననెడి తాపత్రయం" (యశోదారెడ్డి, పి. 2002:ముందుమాట). ఈ విధంగా భాషను సామాజీకరించారు.

### 1.5.2. సాహిత్య ప్రయోజనం

ఆధునిక తెలుగు సాహిత్యంలోకి వర్గ దృక్పథం ప్రవేశించాక 'సాహిత్య ప్రయోజనం' చర్చనీయాంశమైంది. 'కళ కళ కోసం' అని ఒక వర్గం భావిస్తే, 'కళ ప్రజలకోసం' అనే రెండో వర్గం ఉనికిలోకి వచ్చాయి. స్థూలంగా మొదటి వర్గంవారు సంప్రదాయవాదులుగానూ, రెండో వర్గంవారు అభ్యుదయ, విప్లవ వాదులుగానూ సాహిత్యలోకంలో గుర్తింపబడ్డారు. మొదటి వర్గంవారికి నన్నయాదులు అనుసరించిన భావజాలం ఆదర్శం కావడంతో వారి రచనా భాష

ఎలాంటి మార్పుల్లేకుండా (కొద్దిపాటి మార్పులు లేకపోలేదు) ఉంది. రెండో వర్గంవారికి గురజాడ మొదలైన వారు, వర్గ దృక్పథం ఆదర్శం కావడంతో వారి రచనా భాషలో గుణాత్మకమైన మార్పులు వచ్చాయి. 'ప్రజల భాష, ప్రజల సాహిత్యం' అనేవి వీరి ప్రధానాంశాలు. వీరిలో అభ్యుదయవాదులు వెనుకపట్టు పట్టినా, విప్లవవాదులు "సాంస్కృతిక రంగంలో పోరాటం మొత్తం విప్లవ పోరాటంలో అంతర్భాగమని ప్రజలను సమైక్యం చేయటానికి, విజ్ఞానవంతులను చేయటానికి, శత్రువును ఎదుర్కొని నాశనం చేయటానికి విప్లవ పోరాటానికి బాగా సేవ చేయటానికి సాహిత్యం, కళలనే శక్తివంతమైన ఆయుధాలుగా ఉపయోగించుకోవాలంటే పరిష్కరించుకోవాల్సిన వివిధ సమస్యలను విశదీకరించి 'మార్క్సిజం, లెనినిజం, మావో ఆలోచనా విధానం' వెలుగులో రచయితలు, కళాకారుల ప్రాపంచిక దృక్పథాన్ని" (రమణారెడ్డి, కె.వి. 1981:74) అలవర్చుకోవాలని నిర్ణయించుకున్నారు. వీరే తెలుగు సాహిత్య చరిత్రలో జూలై 4, 1970 లో 'విరసం' గా ఆవిర్భవించారు.

"నూతన ప్రజాస్వామిక సాంస్కృతిక విప్లవ ఐక్యత సంఘటనలోకి వచ్చే సామ్రాజ్యవాద, భూస్వామ్య, సోషల్ సామ్రాజ్యవాద వ్యతిరేక రచయితలకి నాయకత్వం వహించగల శక్తిని ఆచరణద్వారా, ప్రజల్లో మమేకం కావడంద్వారా సముపార్జించుకోవాలి. విప్లవ రచయితలకి సమగ్రమైన వర్గపోరాట దృక్పథం ఉండాలి. సాహిత్య ప్రక్రియల్ని–విప్లవపోరాటాల్ని చిత్రించే వాహికగా మార్చాలి. 'ప్రజలనుంచి ప్రజల దగ్గరకు' అనే ప్రజాపంథాని వస్తు శిల్పాల్లో, ఇమేజరీస్‌లో, భాషలో సాధించాలి. సాహిత్య విమర్శలో ముందు రాజకీయ ప్రమాణాలకి తర్వాత సాహిత్య ప్రమాణాలకు విలువ ఇవ్వాలి." (మధుసూధనరావు, టి. 1982:7) అన్న అవగాహన వెలుగులో నక్సల్బరీ, శ్రీకాకుళ పోరాటాల భూమికతో సాహిత్యాన్ని సృష్టించినవారు విప్లవ కవులు.

"తిరునగిరి దేవకీదేవిగారు తన పిహెచ్.డి.లో 21 విప్లవ నవలలను పేర్కొన్నారు. వరవరరావు తెలంగాణ రైతాంగ నవలల్లో ఆరు మాత్రమే తీసుకొని పిహెచ్.డి. చేశారు. కాత్యాయనీ విద్మహేగారు అనేక నవలలను చర్చకు తెచ్చారు. ఎన్. వేణుగోపాల్‌గారు ఇరవై

నవలలను విప్లవ నవలలుగా పేర్కొన్నారు." (చెన్నయ్య, జె.(సంపా.) 2013:133). అల్లంరాజయ్యగారి 'కొలిమంటుకున్నది' నవల పూర్తిస్థాయి తొలి తెలంగాణ మాండలిక విప్లవ నవల. దీని రచనా కాలం 1974-1979. ఇది ఆదిలాబాద్-కరీంనగర్ రైతాంగ పోరాటానికి ముందు పరిస్థితులను వివరించిన శ్రవ్యనవల. నక్సల్బరీ, శ్రీకాకుళ పోరాటాలు ప్రారంభం అయిన వెంటనే తెలంగాణ అడవి ప్రాంతంలో కూడ విప్లవోద్యమం మొదలయింది. అది గోదావరిలోయ ప్రాంతం, ఖమ్మం జిల్లా కొత్తగూడెం, ఇల్లెందు, పాల్వంచ, వరంగల్ జిల్లా నర్సంపేట, ములుగు, ఏటూరు నాగారం, కరీంనగర్ జిల్లా మంథని, మహదేవ్‌పూర్ మొదలైన తెలంగాణ ప్రాంతాన్ని అంధ్రప్రదేశ్ ప్రభుత్వం 'కల్లోలిత ప్రాంతాలు'గా ప్రకటించింది. ఈ క్రమాన్నంతటినీ దృశ్యమానం చేసిన నవల కొలిమంటుకున్నది. ఈ నవల మొత్తం మౌఖిక సంప్రదాయంలో నడిచింది. ప్రజలు జీవించిన జీవితం, అందులోని సంఘర్షణ, ఉత్పత్తి క్రమంలో వాళ్ళ స్పందన నుండి పుట్టిన భాషలోనే ఈ నవల పుట్టింది. "గురజాడ అప్పారావుగారి 'కన్యాశుల్కం'(రెండో కూర్పు) తర్వాత అంతటి శ్రవ్యతను, సంభాషణా దక్షతను, జనజీవన చిత్రణంలో సమగ్రతను సాధించిన అపురూప రచన కొలిమంటుకున్నది."(వరవరరావు. సంపా. 2008:191)

అల్లంరాజయ్యగారితో సమాంతరంగా విప్లవోద్యమ స్ఫూర్తితో తెలంగాణ మాండలికాన్ని తన రచనల్లో బలంగా వాడిన రచయిత – బి.ఎస్.రాములుగారు. ఈయన తన 'బతుకుపోరు' నవలలో ప్రధానంగా బీడి కార్మికుల జీవితాన్ని చిత్రించాడు. దీనిలో 1980 నాటి బీడి కార్మికుల(స్త్రీల) సామాజిక జీవిత నేపథ్యం, సంస్కృతి, ఆలోచనా విధానం, స్త్రీల అభ్యున్నతి, బీడీ కంపెనీలలో చాలీచాలని కూలీలు, ఆరోగ్య సమస్యలు మొదలైన ఇబ్బందులను ఎదుర్కొనే మహిళా కార్మికులు చైతన్యం చెంది యాజమాన్యాలపై సమ్మె చేస్తారు. "బతుకుపోరులాంటి నవలని tape చేసి బీడీ కార్మికులకు వినిపించడం జరిగింది. మంచి response వచ్చింది. మేం ఆశించిన ప్రయోజనం చాలావరకు లభించింది. అది మా భాష, మా జీవితం నుంచి పుట్టిన భాష మేం తెచ్చిపెట్టుకున్నది కాదు" (ప్రభాకర్, ఎ. కె. 2002:207)

పై విషయాలను గమనించిన తర్వాత ప్రజల సమస్యలు, పరిష్కారాలు వారి స్థానిక మాండలికంలోనే ఉంటే ఆయా స్థానిక ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుంది. తద్వారా వారు తొందరగా చైతన్యం ఆయ్యే అవకాశం ఉంటుంది. తెలుగు భాషకుకూడా కొత్త పదజాలం వచ్చి చేరుతుంది. ఈ విధంగా మాండలికం సాహిత్యంలో ప్రవేశిస్తుంది.

### 1.5.3. అస్తిత్వ ప్రయోజనం

"సాహిత్య రూపాలుగానీ, ప్రమాణాలుగానీ, ఆశయాలుగానీ కాలానుగుణంగా మారుతూ వచ్చినట్లే సాహిత్యానికి సబంధించిన సమస్యలు కూడా మారుతూ వచ్చాయి. ప్రజల భాష, ప్రజల సాహిత్యం అనేది ఈ కాలపు సమస్య" (వరవరరావు. 1980:7) ప్రపంచ వ్యాప్తంగా వర్గ దృక్పథం మీద నమ్మకం సడలడంతో, నిర్ధిష్ట ప్రజా సమూహాలు నిర్ధిష్ట ప్రయోజనాలు సాధించుకోడానికి ముందుకు వచ్చాయి. తెలుగు నేలమీద కూడా ఈ ప్రభావం 1970 తర్వాతనే ప్రసరించింది. తరతరాలుగా బహుజనుల అస్తిత్వం ప్రశ్నార్థకం కావడంతో, తమదైన భాష, సంస్కృతులను పునరుద్ధరించుకోవటంలో భాగంగా తెలుగులో అస్తిత్వ కవిత్వం, ఆ తరువాత కథ, నవల పుట్టుకొచ్చాయి. దీంతో తెలంగాణ నవలా సాహిత్యంలోకి భిన్న కులాలకు చెందిన మాండలికాలకు చోటుదక్కింది. తెలంగాణ మాండలిక నవలా భాష ఎంతో వైవిధ్యాన్ని సాధించింది.

దాశరథి రంగాచార్యులుగారు రాసిన 'చిల్లర దేవుళ్ళు' 1987 లో వెలువడింది. ఈ సమయానికి తెలుగులో ప్రాంతీయ అస్తిత్వ స్పృహ లేదు. నిజాం ప్రభుత్వ కాలంలోని తెలంగాణ ప్రజల రాజకీయ, సామాజిక, ఆర్థిక, పరిస్థితులను ఈ చిల్లర దేవుళ్లు నవల చిత్రించింది. ఇందులోని మాండలికం పాత్రోచితంగా కన్పిస్తుంది. పోలీసు చర్యకు పూర్వం అధికార రూపంలో దొరలు, పట్వార్లు, జాగీర్దార్లు మొదలైనవారు 'చిల్లర దేవుళ్లు'గా పరిణమించి ప్రజలను ఇబ్బందులకు గురిచేసిన విధానము ఇందులో కన్పిస్తుంది. అదే విధంగా నాటి ప్రజల సంస్కృతి, సంప్రదాయాలు మొదలైన వాటిని కల్పనగాగాక యధార్థంగా ఈ నవల చిత్రించింది. ఈ నవలను తెలంగాణ ప్రాంతంలో నిజాం కాలంనాటి తెలుగు వివక్షకు గురైన విధానాన్ని

వ్యతిరేకిస్తూ తెలంగాణ ప్రాంతీయ భాషలోనే చిత్రించాడు రచయిత. కనుక ఈ నవలను 'అస్తిత్వ ప్రయోజనార్థం' అన్న ఈ విభాగంలోనే చర్చించడమైంది.

"ప్రజా సంస్కృతి పునాదిగా గల రచయితలూ, కవులూ తమ సాంస్కృతిక భాష, సాహిత్య భాష-ప్రామాణిక భాషలముందు నిరాదరణకీ, నిర్లక్ష్యానికి గురవుతున్నప్పుడు సాంస్కృతిక అస్తిత్వంకోసం చేసే పోరాటంలో భాగంగా కూడా మాండలిక రచనలు చేయడం జరుగుతుంది."(ప్రభాకర్, ఎ.కె. 2002: 29). అస్తిత్వ ఉద్యమాలు అందించిన స్ఫూర్తితో దళిత కులం నుంచి వచ్చిన రచయితలు తమ రచనల్లో దళిత మాండలికాన్ని విస్తృతంగా వాడుకున్నారు. వీరు 'తమ జీవితం– తమ భాష' అనే చైతన్యంతో నవలా రచన మొదలెట్టారు. వీరిలో 'వేముల ఎల్లయ్య'గారిని ముందు చెప్పుకోవాలి. ఈయన తన 'కక్క' నవలలో తరతరాలుగా అస్పృశ్యత, అవమానాలకు, హింసకు గురవుతున్న దళిత జీవితాన్ని చిత్రించాడు. దళితులు అగ్రవర్ణాల వారికి తమ శ్రమను నిత్యం ధారపోస్తూనే ఉండటం, ఊరి చివరన గుడిసెల్లో నివాసం, వారు అభివృద్ధి చెందుతున్నట్టు, తిరుగుబాటు చేస్తున్నట్టు కనబడితే చాలు అగ్రవర్ణాల ఆగ్రహ జ్వాలలకు గురికావాల్సి రావడం మొదలైన అంశాలు ఇందులో చిత్రించబడ్డాయి. దీనిలో రచయిత తన నల్గొండ జిల్లా మాండలికాన్ని ఉచ్చారణ విధేయత్వంతో రాసాడు.

దళిత ఉద్యమ ఒరవడినందుకున్న మిగతా వెనుకబడిన తరగతులు (బి.సి.కులాలు) కూడా రచనా ప్రాంగణంలో తమ అస్తిత్వాన్ని వెతుక్కునే క్రమం మొదలెట్టాయి. వీరు కూడా తమ జీవితాల్ని ఎవరూ బాగుపర్చరని, తామే ఉద్యమించాలనే స్పష్టతతో ఉన్నవారు. ఈ క్రమంలో వచ్చిన నవలే నేరెళ్ళ శ్రీనివాస్ గౌడ్‌గారి 'బతుకుతాడు'. ఈ నవల కుల వృత్తి నేపథ్యంగా వచ్చింది. అది గౌడ వృత్తి సంబంధి. ఈ నవల కరీంనగర్ మాండలికంలో రాయబడింది. అందులోనూ వృత్తి మాండలిక పదాలు అనేకం ఉన్నాయి.

## 1.6. ముగింపు

తెలుగు వ్యవహార ప్రాంతంలో వివిధ మండలాల్లో వస్తున్న రచనలను ఆయా ప్రాంత వాసులు మాత్రమే పూర్తిగా అవగతం చేసుకోగల్గుతున్నారు. వీటిలోని మాండలిక పదజాలాన్ని, వ్యాకరణ నియమాలను కోశాలుగా, వ్యాకరణ గ్రంథాలుగా (మూడవ విభాగంలో పేర్కొన్న విధంగా) నిర్మించినప్పుడు ఆయా మండలాల వారికి మాండలిక పదజాలం సులభంగా అర్థం అవుతుంది. ప్రసార మాధ్యమాలైన ఎలక్ట్రానిక్, ముద్రణా వ్యవస్థల ద్వారా మాండలిక పదజాలాన్ని వ్యాప్తిలోకి తీసుకరావచ్చు. "కావ్యాలు లేదా రచనలు, అటు సమాచార నిధి రూపంలోనూ, వాటిని వినగలిగే సౌకర్యం ఉన్న పద్ధతులలోనూ సంగణకాలపై నమోదు చేయాలి. చదివిన పాఠాన్ని లేదా సమాచారాన్ని నమోదు చేసి అటు రాతలో చూపుతూ, ఇటు వినగలిగే వెసులుబాటును ఇచ్చే పద్ధతిలో తెలుగు సమాచార నిధులు రూపొందించాలి. సంప్రదాయ ముద్రణ పద్ధతిలో కాకుండా ఎప్పటికప్పుడు మార్పులు, చేర్పులకు అనుగుణంగా ఉండేట్టుగా చలనశీల సమాచార నిధులుగా, నిఘంటువులుగా వీటిని రూపొందించుకోవాలి." (పవన్‌కుమార్, పమ్మి – రచయిత) ఉమామహేశ్వరరావు, గారపాటి. (సంపా). 2012:195) అంతర్జాలం సహాయంతో వీటిని జనబాహుళ్యంలోకి తీసుకెళ్ళవచ్చు. తద్వారా మాండలిక పదజాలంతో కూడిన తెలుగు బృహన్నిఘంటువు, వ్యాకరణ గ్రంథాలను నిర్మించవచ్చు. అందుకొరకు మనం మాండలిక రచనలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది.

"సంస్కృతంలో రాసినా, గ్రాంథిక భాషలో రాసినా అది ప్రజాసాహిత్యం కాదు. ప్రజలకి చేరువైన భాషలో రాయడమొక్కటే గీటురాయి. అది మాత్రమే ప్రజా సాహిత్యం. ఇలాంటి సాహిత్యం రాయడం కష్టం. కాని కృషి చేసి రాస్తే మాత్రం అది ఎంతో వైవిధ్యపూరితంగా, నవ్యంగా, శక్తిమంతంగా ఉంటుంది. ఇలాంటి రచనలు చూసి, విని ప్రజలు తమ గురించి పట్టించుకునే రచయితలున్నారని సంతోషిస్తారు."(తిరుమలరావు, జయధీర్–రచయిత), ప్రభాకర్, ఎ.కె. 2012: XIV). కవి రచయిత తన స్థానిక మాండలికంలో రాయడంవల్ల అనివార్యంగా వాటిని పాఠకులుగా మనం చదువుతాం. వాటిలోని మాండలిక పదాలు అర్థంకాని సందర్భంలో పదకోశాలను చూస్తాం. అందులోకూడా కన్పించకపోతే వాటికి అర్థాలను తెలుసుకొని పదకోశాలు, నిఘంటువుల్లోకి చేర్చుతాం. తద్వారా ఆ రచనలకు

అలవాటుపడి వాటిలోని సహజత్వాన్ని తెల్సుకొంటాం. మాండలికాల మధ్య అంతరం కూడా తగ్గి అన్ని ప్రాంతాల వారికి మాండలికాలన్ని అర్థం అవుతాయి.

ప్రపంచీకరణకు వ్యతిరేకంగా స్థానిక భాషా, సంస్కృతులు తమ తమ అస్థిత్వాల్ని నిలబెట్టుకోవడానికి ప్రయత్నించడం మొదలుపెట్టి చాలా కాలమైంది. ప్రపంచీకరణ ముసుగులో ముంచెత్తుతోన్న ఆంగ్ల భాషాధిపత్యాన్ని అంతే బలంగా ఎదుర్కోవడానికి స్థానిక భాషలపై పరిశోధనలు విస్తృతంగా జరగాల్సిన అవసరముంది.

*****

# అధ్యాయం-2

# వర్ణ విజ్ఞానం (Phonology)

## 2.0 వర్ణ వ్యవస్థ

తెలంగాణ మాండలిక నవలల్లో 33 వ్యంజనాలు, 10 స్వరాలు ఉన్నాయి. ఈ అధ్యాయం ప్రధానంగా, డా. పమ్మి పవన్ కుమార్‌గారి "*కట్టా వరదరాజు ద్విపద రామాయణం: భాషా పరిశీలన*" అనే పరిశోధన గ్రంథం ఆధారంగా రాసాను.

## 2.1 వ్యంజనాలు

| ప్రయత్నం | స్థాన కరణాలు | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| | ఓష్ఠ్యం | దంత్యం | దంతమూలీయం | మూర్ధన్యం | అగ్ర తాలవ్యం | తాలవ్యం | జిహ్వామూల హనుమూలీయం |
| | శ్వా. నా. | శ్వా. నా. | శ్వా. నా. | శ్వా. నా. | శ్వా. నా. | శ్వా. నా. | శ్వా. నా. |
| స్పర్శం అ. ప్రా | ప బ | త ద | | ట డ | | | క గ |
| స్పర్శం మ. ప్రా | ఫ భ | థ ధ | | ఠ ఢ | | | ఖ ఘ |
| స్పృష్టోష్మం అ. ప్రా | | | | | | చ జ | |
| స్పృష్టోష్మం మ. ప్రా | | | | | | ఛ ఝ | |
| అనునాసికం | మ | న | | ణ | | | |
| ఊష్మం | | స | ష | శ | హ | | |
| పార్శ్వికం | | | ల | ళ | | | |
| తాడితం | | | ర | | | | |
| కంపితం | | | | ఱ | | | |
| అంతస్థం | వ | | | | య | | |

శ్వా = శ్వాసం. నా = నాదం. అ.ప్రా = అల్పప్రాణం. మ. ప్రా = మహాప్రాణం.

## 2.2 స్వరాలు

| | పూర్వాచ్చులు (front vowels) | పరాచ్చులు (back vowels) |
|---|---|---|
| సంవృతాలు | ఇ ఈ | ఉ ఊ |
| అర్ధ సంవృతాలు | ఎ ఏ | ఒ ఓ |
| అర్ధ వివృతాలు | | |
| వివృతాలు | | అ ఆ |

## 2.3 ఐ, ఔ లు

"సంప్రదాయిక వర్ణ సమామ్నాయంలో ప్రత్యేక లిపి సంకేతాలతో చూపించే ఐ, ఔలు (వక్రతమాలు) నేటి తెలుగులో 'అయ్-అవ్'లుగా అంటే రెండు వర్ణాలుగా స్వీకరిస్తున్నాం. ఉచ్చారణలో 'అయ్-ఐ' లకు, 'అవ్-ఔ'లకు తెలుగులో భేదం లేదు. ఉదా: 'అయ్న=ఐన', అవ్ను-ఔను'." (కృష్ణమూర్తి, భద్రిరాజు. 2014:28).

"తెలుగులో ఐ, ఔలు సంధ్యచ్చులు కావు. ఇవి అయ్, అవ్‌లతో తుల్యమే అయినా వీటిని సంధ్యచ్చులుగా పరిగణించరు. ఒక భాషలో ఇటువంటి సముదాయం సంధ్యచ్చా కాదా అనేది ఆ భాషా నిర్మాణంమీద ఆధారపడి ఉంటుంది." (సుబ్రహ్మణ్యం, పి.ఎస్. 1997:39).

భాషావేత్తల అభిప్రాయాలు పరిశీలించిన తర్వాత దేశ్య రచనల్లో –అయి, అవులకూ ఐ, ఔలకూ మధ్య అర్థభేదకత లేదని తెలుస్తుంది. కాబట్టి వీటిని వర్ణ అనుక్రమాలు (phonemic sequences)గా గ్రహించాలి.

కనుక ఐ, ఔలను స్వరాల్లో పేర్కొనలేదు. తెలంగాణ మాండలిక నవలల్లోని భాషలో వీటి పర్యాయత కింది విధంగా కన్పిస్తుంది.

ఐ~అయి

"అమ్మ తోడక్కా గీ సుద్ది నాకేం ఎర్క. ఐనా మీ మరిది బయట సుద్దులన్ని దీస్కొచ్చి నాకు సెప్తడా ఏంది" (వొయినం:116)

"ఊరు వూరంత కొడుకు బుట్టి తల్లి పెండ్లిసేసి నోడని తుప్ప తుప్ప ఊంచిండ్రు. అయినా తూడ్చుకపోయిన అమ్మ నన్నొదిలి ఇంకో ఇంటికాడ సుఖంగా సంసారం జేత్తుంది గద్దైతే మంచిదే" (కక్క:121)

ఔ~అవు

"ఔనుగాని కల్లంల జరిగిన సుద్ది గురించి మల్ల మీ మామేమన్నా అన్నడా" (వొయినం:170)

"అవును పటేలా? మనం మన్నాయించుకుంట బోతె యీాల్లు జుట్లల్లనే జొరవట్రి" (జె.యి.:26)

## 2.4 వర్ణాల మధ్య భేదక వ్యాప్తి (phonemic contrasts)

ఒక భాషలో ఎన్ని వర్ణాలున్నాయి అని గణించే సందర్భంలో ఈ 'వర్ణాల మధ్య భేదక వ్యాప్తిని గమనించవలసి ఉంటుంది. దీనిలో 'ఈషత్ భేదక యుగళాల'ను (minimal pairs) గుర్తించి వర్ణాన్ని స్థాపిస్తారు. తెలంగాణ మాండలిక నవలలోని ఈషత్ భేదక యుగళాలు కింది విధంగా ఉన్నాయి. వీటిని ఇక్కడ గ్రహించడానికి వీలుగా క్రీగీటుతో సూచించడమైనది.

### 2.4.1 వ్యంజనాలు

#### 2.4.1.1 స్పర్శాలు

/కగ/ కట్టు: "మంచమ్మీద వెల్లకిలా పడుకున్న సారయ్య ఎడమ భుజానికి కట్టు కట్టుంది" (ఆ.పి.:115)

గట్టు: "థానేదార్ మాటలు, దేవుబాయి సోకం, సోము అరుపు విన్న జంగులో ఆవేశం గట్టు తెగింది" (అడవి:121)

/చజ/ పంచ: "ఎవరూ చూళ్ళేదని ధ్రువపరుచుకొని పంచ దులుపుకొని కర్ర అందుకొని బుసలుకొట్టూ ఊళ్ళో ప్రవేశించారు" (చి.దే.:25)

పంజ: "అగోదిగా గడ్డిపంజ కింద ఉంది బీడికట్ట అగ్గిపెట్టె" (కక్క:27)

/టడ/ యాట: "యాట నోట్లె నాలుక లేకుంట ఇచ్చినంత పుచ్చుకొని సచ్చేదనుక పని జేత్తన్నమ్" (అ.రా.సా.–1:154)

యాడ: "గీ గొండ గుడిసెల్లగా మసాలలు గింత యాడ దొరుకుతయి జెప్పు" (ఆడవి:47)

/తట/ పాత: "బషీర్‌బాగ్ నుండి పాత ఎమ్మెల్యే క్వార్టర్స్ హైదర్‌గూడాకు వెళ్ళే రోడ్డు" (స.హై.:14)

పాట: "ఆ పాట పండితులు వ్రాసిపెట్టిందికాదు" (చి.దే.:37)

/తద/ తండ: "పొద్దంత తండ కాలిగుంటది" (ము.ప.:56)

దండ: "నీలమ్మ నిండుగా ముస్తాబై భర్త తెచ్చిన మల్లెదండను తలలో తురుముకుంది" (వొయినం:99)

/దడ/ రాదు: "పాడేవారికి సంగీతం రాదు" (చి.దే.:37)

రాడు: "మిగతా రోజులిటు వైపుకే రాడు" (ఆ.పి.:41)

/పబ/ పండ్లు: "చెప్పవేందే ముండా పండ్లుగొరికిందు" (ఆ.పి.:118)

బండ్లు: "వ్యవసాయానికి అవసరమైన ఎద్దులు, బండ్లు, నాగలి లేవాయె" (అడవి:66)

#### 2.4.1.2 ఊష్మాలు

/శస/ శారదా: "నీకేమైందే శారదా! దాన్నెందుగ్గొడుతున్నావ్" (ఆ.పి.:140)

సరదా: "దారి మధ్యలో ఆమె బెజవాడ కనకదుర్గ గుడి కొండ మీదికి సరదాగా, చిన్నపిల్లలకు కొండలెక్కడంలో ఉండే ఉత్సుకతతో రస్సెల్ చేయి పట్టుకొని ఎక్కింది" (స.హై.:192)

#### 2.4.1.3 అనునాసికాలు

/మన/ మల్ల: "బేగారోల్లకు భీ మస్తీ ఎక్కిందిరే అని, పో మల్ల పొయ్యి ఘుడాల్తేపో మాకీ అని మంచంమీద కూలబడ్డాడు అమీను" (చి.దే.:65)

నల్ల: "యింత తెల్లగాయిదం మీది నల్ల గీత తెల్తెజాలు" (జె.యి.:35)

#### 2.4.1.4 తాడిత, పార్శ్వికాలు

/రల/ బర్రె: "గిది నా బర్రె పెండకడని ఆదులాడుకుంట పెండ ఏరుకుంటండ్రు" (అ.రా.సా.-1:51)

బల్లె: "బల్లె పంతులు దగ్గర నేర్చుకోలేదు గని గప్పుడుగిప్పుడు నాత్రిల్లు పోలే" (కక్క:97)

#### 2.4.1.5 అర్ధ వ్యంజనాలు

/యవ/ యాది: "కాల్లు నిలబొద్సుకుంట నడుత్తన్నోడు ఏందో యాదికచ్చి జెప్పజెప్ప నడుత్తండు" (అ.రా.సా.-1:52)

వాది: "అసలు కోర్టుకెక్కుటకు పూర్వమే వాది ప్రతి వాదుల్ని పిలిచి సంగతి సందర్భాలు తెలిసికొని సాధ్యమైనంతవరకు అచ్చటనే పరిష్కరించి తోలిస్తాడు" (జె.యి.:62)

#### 2.4.2 స్వరాలు

/అఇ/ అప్పుడు: "అప్పుడు తిందామంటే టయిము లేదు" (వొయినం:119)

ఇప్పుడు: "ఇప్పుడు శ్రమదానంతో పుస్తకాలు రావు గదా"! (ఆ.పి.:33)

/అఎ/ అన్ని: "ఆడపిల్లలు గూడా అన్ని రంగాలల్ల ముందుంటున్నారు" (ఆ.పి.:8)

ఎన్ని: "మనకండ్లముంగట ఎన్ని జర్గుతలేవు" (అ.రా.సా.-1:68)

/ఆఊ/ ఆడ: "ఏ ఊర్కి బోయిన ఆడ ఊరు పాలుండదు" (కక్క:21)

ఊడ: "ఉయ్యాలవాడ ఊరుకు ఇవతలి దిక్కున ఊడలమర్రి" (ము.ప.:126)

/ఇఎ/ ఇట్ల: "ఇట్ల భూమి బేకారుగుంటే ఏమస్తది" (అడవి:75)

ఎట్ల: "ఎవనిసేత ఎట్ల పని సేపిచ్చుకునాల్నో అట్లనే సేపిచ్చుకుంటడు" (ము.ప.:20)

/ఇఒ/ ఇక్కడే: "ఉన్నతోద్యోగులు నైజాం ప్రభువుల ఆస్థానానికి వచ్చి ఇక్కడే వున్నారు" (స.హై.:55)

ఒక్కడే: "వారం తర్వాత ఓరోజు చంద్రయ్యకి కల్లు దుకాణంలో ఎల్లయ్య ఒక్కడే కల్లు తాగుతూ కన్పించాడు" (వొయినం:93)

/ఈఆ/ ఈమె: "నిజంగా ఈమె అబలకాదు (ఆ.పి.:148)

ఆమె: "ఆమె దుఃఖం మరింత కట్టలు తెంచుకుంది" (వొయినం:140)

/ఏఓ/ ఏడ: "గంద్కనే ఏడ ఏల్కుద్రెయ్యమంటె గాడేత్తడాడు గందకనె మీకిచ్చిన కాయితంల గాని ఏల్కుద్రుంది" (కక్క:81)

ఓడ: "మచిలీపట్నంలో ఓడ ఎక్కి కలకత్తాకు ప్రయాణమైనారు" (స.హై.:193)

/ఉఅ/ ఉప్పు: "సహాయ నిరాకరణ, విదేశ వస్తు దహనం, ఉప్పు సత్యాగ్రహం గుర్తుకు వచ్చాయి" (చి.దే.:19)

అప్పు: "ఎక్కడ అప్పు దొరికిందో ఏమో" (ఆ.పి.:70)

ఉంటె: "నా ఇంట్ల ఒక్క సిల్లిగవ్వగాని ఉంటె నాకొడుకును సంపుకుతిన్నంత ఒట్టు" (అడవి:93)

అంటె: "అద్దయ్య గ కరంటు మనదిగాదు అంటె సెవున బెట్టకపోతివి" (అ.రా.సా.-1:146)

## 2.5 సవర్ణ వ్యాప్తి (allophonic distribution)

భాషలో గుర్తించనవసరంలేని కనిష్టాంశాన్ని సవర్ణం అంటారు. దీనిని 'పోలికగల ఉచ్చారణ'లో మాత్రమే గుర్తించగలం. తెలంగాణ మాండలిక నవలల్లోని సవర్ణ వ్యాప్తిని ఈ కింది విధంగా నిరూపించడమైంది. ఈ ఉపవిభాగం "A Monograph on The Warangal Dialect" గ్రంథంలోని 'Allophonic distribution'ను ప్రమాణంగా గ్రహించి, రాయబడింది. (శివానంద శర్మ, పి. 1986:5-6 & 9-11)

### 2.5.1 స్వరాలు

తెలంగాణ మాండలిక నవలల్లో పది స్వరాలు ఉన్నాయి. అందులో ఐదు హ్రస్వాచ్చులు, మరో ఐదు దీర్ఘాచ్చులు. ఈ స్వరాలన్నీ నాదవర్ణాలు. పదాదిన /ఇ, ఈ, ఎ, ఏ/లు [యి, యీ, యె, యే]లను సవర్ణాలుగా కలిగి ఉన్నాయి. అదేవిధంగా /ఉ, ఊ, ఒ, ఓ/లు [వు, వూ, వొ, వో]లను సవర్ణాలుగా కలిగి ఉన్నాయి.

**అ) నిమ్నాచ్చులన్నీ తమకంటే నిమ్నత కలిగిన అచ్చులముందు నిమ్నతను ప్రదర్శిస్తాయి.**

**"Any vowel gets lowered a vowel lower than itself" (Shivananda sharma, p. 1986:05)**

a)

| | |
|---|---|
| తిర్గి | "నీయమ్మ గాడె ఊరిసర్పంచి లెక్క ఊర్దిర్గెనా! తిర్గి మాకులపోల్లకే నన్ను సెడ్డోడని జెప్తుండె" (కక్క:93) |
| మిద్దె | "ఉయ్యాలవాడల ఎన్మిదిలోతుల మిద్దె ఇల్లు కట్టిపిచ్చిండు" (ము.ప.:20) |
| నిన్ను | "నీ మొగనికి నౌకరి దొరుకంగనే నిన్ను దోలుకపోతడు" (ఆ.పి.:65) |
| పీకె | "గట్లుర్కినగా మాల చెంద్రయ్యాకు పీకె తుమ్మల్ల ఉర్కుతుంటె కాళ్ళు సేత్లు ముండ్లు ఒడి కత్తులు గోసినట్లు కాట్లు బడి రక్తం కార్తున్నకొద్ది రక్తం గుర్తులు పటేల్కు సూపునడ్కాయె" (కక్క:83) |
| నీవు | "భీమూ ...నీవు మా దగ్గరుండాల" (అడవి:128) |

b)

| | |
|---|---|
| సుడి | "సుడి గాలి దుమారమై మొత్తుకుంది లస్మక్క దప్పు గొద్తుంటే" (కక్క:34) |
| ముద్దెర | "నర్సింహం ఎడంసేతి బొటనవేలు ముద్దెర కాయిదంమీన పడ్డది" (అ.రా.సా.-1:145) |
| సుట్టు | "కోట్లాట కతమైంది కాని జిందగీ కతం కాలే నీ బిడ్డ నా ఒయిసు పిల్ల సుట్టు అందరం ఉండంగనే గిట్ల జర్గువట్టే రేపటికల్లా మంచాయే చెడాయే" (వొయినం:185) |
| పుట్ట | "ఇయ్యాల సెట్టు పుట్ట కొట్టస్తది" (అడవి:67) |
| పూరి | "నీకేమో ఆ రాజశ్రీ పూరిని చూడాలని ఉంది" (స.హై.:35) |
| పూరు | "ఇంతకూ ఈమెదే పూరు సార్" (ఆ.పి.:42) |
| కూసో | "గిట్లచ్చి గీ నులక మంచంమీద కూసో అంటూ మంచం వాల్చాడు శంకరి" (అడవి:25) |

c)

| | |
|---|---|
| చెడ్డ | "యేమన్న జెయ్యి నాకు చెడ్డ పేరు ద్యాకుంటె జాలు" (జె.యి.:18) |

| | |
|---|---|
| పెట్టి | "కావిడి పెట్టెమీద భోజనపు పళ్ళెం <u>పెట్టి</u> వెళ్ళిపోవడానికి ప్రయత్నిస్తూంది వనజ" (చి.దే.:23) |
| మెరుగు | "గోరీలమీద మెరుగు అద్దిన ఆకుపచ్చని జెండాలు వెదురు కర్రలతో నదుం వంచి ఊదుస్తున్నాదు" (అడవి:21) |
| మెట్టె | "యింగ పుస్తె <u>మెట్టె</u>లు నేను దెస్తా" (వొయినం:15) |
| మేడి | "<u>మేడి</u>పండు చెట్టుకిందున్న శివుడి గుడిలో శివపార్వతులు గంభీరంగా తన దిక్కు చూస్తున్నట్టు ఉండేసరికి కొడుకును చంకలోంచి దించి" (వొయినం:165) |
| వేరు | "మీకు సెప్పెటోళ్ళు <u>వేరు</u> ఇంకా మూడనమ్మకాలతొటే బత్తరు" (కక్క:119) |
| మేమే | "మంగలాయ్న సవురం జేత్తే మా బొచ్చు <u>మేమే</u> పారేసుకోవాలే" (కక్క:122) |
| యేదో | "ప్యాదముండ కొడుకు, యేదో యింత బుద్ధి బుట్టింది, నేర్సుకోని" (జె.యి.:29) |

d)

| | |
|---|---|
| నొప్పి | "ఒకని కడుపు <u>నొప్పి</u> ఇంకోనికేం దురద" (అ.రా.సా.-1:73) |
| సొప్ప | "వొస్తొస్తనే దంటు <u>సొప్ప</u>కట్టె బీకి రప్ప రప్ప రొందు అంటియ్యనే అంటించిందు పటేలు" (కక్క:11) |
| మొద్దు | "పోయినోల్లు వోంగ మోటకేసిన <u>మొద్దు</u>లోలె ఇద్దరమే మిగిలినం" (ఆ.పి.:107) |
| తోని | "అక్కడ గింతంత భూమి వడీతగ ఉంటే కట్టీతోని గెల్లగించి గిన్ని జొన్నలు, గిన్ని సామలు ఏసుకున్నాం" (అడవి:62) |
| బోరు | "నన్ను చూడంగనే వాళ్లమ్మ <u>బోరు</u>మని ఏడవసాగింది" (స.హై.:235) |

### 2.5.2 వ్యంజనాలు

స్పర్శ వర్ణాలలో శ్వాస వర్ణాలు /కచటతప/, నాదవర్ణాలు /గజడదబ/, ఊష్మ వర్ణాలు /శషసహ/, రెండు అనునాసిక వర్ణాలు /నమ/, తాడితం/ర/, పార్శ్వికం/ల/, అంతస్థాలు /యవ/లు. ఈ కింద వీటి సవర్ణవ్యాప్తిని నిరూపించడమైంది.

#### 2.5.2.1 దంతమూలీయ వర్ణాలు /తదనసలర/

దంతమూలీయ వర్ణాలు /తదనసలర/. కరణం-జిహ్వాగ్రం, స్థానం-దంతమూలం. వీటిలో /న/ మూడు సవర్ణాలను కలిగి ఉంటుంది- [ṅ ŋ ṇ]. /న/వర్ణానికి మారుగా- తాలవ్యానునాసికం [ṅ] స్పృష్టోష్మ వర్ణాల ముందూ, జిహ్వామూలీయానునాసికం [ŋ] స్వేచ్ఛాప్రవృత్తిలో జిహ్వామూలీయ స్పర్శాలముందూ, మూర్ధన్యానునాసికం [ṇ ], మూర్ధన్య వర్ణ పరిసరంలో తప్పనిసరిగానూ, కొన్నిసార్లు అచ్చుల మధ్యా వస్తుంది.

| | |
|---|---|
| మంచిగ | "ఏడ్వకు సెల్లె ఏడ్వకు పిల్లగాన్ని మంచిగ జూస్కో" (కక్క:9) |
| పంగ | "నాజూక్‌లు చేసుకొంట పంగల కింద కూసోని, చాలు తాక్కుంట, లెక్చర్ బాజీలు చేస్తుంటారు" (స.హై.:36) |
| పెట్న | "నన్ను మోసం జెయ్యాలంటె మీరు జెయ్యలేరని ఇడిశి పెట్న మాయిని పుట్టకన్నెలేసి మనిషి నీల్లాడి గిన్ని గడియలాయెనని ఈరుని పౌరుషంతోటి బండి కాడికొచ్చిందు" (కక్క:112) |
| వాన్ని | "ఒకసారి పిలువ్ వాన్ని అంటూ హుకూం జారీచేసాడు వాసన ముక్కు ఆబ్కారీ అమీన్" (అడవి:101) |

#### 2.5.2.2 మూర్ధన్య వర్ణాలు /టడ/

మూర్ధన్య వర్ణాలు /టడ/లు. వీటి కరణం-జిహ్వాగ్రం. స్థానం-మూర్ధం. వీటిలో /డ/ వర్ణానికి మూర్ధన్య వర్ణాల మధ్య /ర/ సవర్ణంగా కనిపిస్తుంది.

> "మా తమ్ముడూ, మరదలూ, నాగేంద్రుడూ నాకన్యాయం జేసి పోయింద్రు బిడ్డా" (ఆ.పి.:107)

### 2.5.2.3 తాడిత వర్ణం /ర/

తాడిత వర్ణమైన /ర/ ద్విత్వంగా ఉన్నప్పుడూ, మూర్ధన్య ధ్వనుల మధ్యా, కంపిత భేదంగా ప్రవర్తిస్తుంటుంది. అంతేకాక రకార, లకారాల సంయుక్తత వ్యత్యస్థమైనప్పుడు అంటే, లకార, రకారాలుగా తమ తమ స్థానాలను పరస్పరం మార్చుకున్నప్పుడు కూడా, ఈ కంపిత భేదం తెలంగాణ మాండలిక నవలల భాషలో ఒక లక్షణంగా కనిపిస్తుంది.

గొర్రు — "పటేలు నాగలిడిసి నేను కలుపు నాట్కు కూలొల్లను బిల్సుకొత్త గా గొర్రుగట్టి మిట్ట మిర్రలు లేకుంట ఒరాలు తీసిపెట్టమని పటేలు కక్కన్కి జెప్పి ఊర్లెకు బోయిండు" (కక్క:28)

కొట్టింర్రు — "నా తప్పేంతుందో తెల్సుకోక మీరు గూడా నన్ను కొట్టింర్రు" (వొయినం:178)

బర్రు — "ఆవులు, బర్రు చున్ని దింటున్నయి" (ము.ప.:79)

### 2.5.2.4 పార్శ్వక వర్ణం /ల/

మూర్ధన్య వర్ణాలను పరిసరంగా కలిగి ఉన్న పార్శ్విక వర్ణమైన /ల/ '[ళ]' అనే సవర్ణాన్ని కలిగి ఉంటుంది. అంతేకాక అచ్చుల మధ్యకూడా '[ళ]' అనే సవర్ణాన్ని కలిగి ఉంటుంది. ఈ రెండింటిలో మొదటి పద్ధతిలో [ల] మరియు [ళ] లు పరస్పరం సవర్ణత్వాన్ని కలిగి ఉంటాయి. రెండవ పద్ధతిలో స్వేచ్ఛాప్రవృత్తిని కలిగి ఉంటాయి.

నీల్లు — "నర్సిగా! అన్నను ఇంటికి తోల్కబో! అంట సెయ్యి సెంబుల నీల్లు నింపుకోని పోయిండు" (ము.ప.:81)

కోల — "వారీ! కోల మొకపు కొంరెల్లి...ఈడు మీదున్నప్పుడు నీ అసొంటోల్ల అయిదుగురిని జమిలిగ తన్నెటోన్ని" (అ.రా.సా.-1:127)

### 2.5.2.5 స్పృష్టోష్మ వర్ణాలు /చజ/

స్పృష్టోష్మాలైన /చజ/లు అగ్రాచ్చులముందు తాలవ్యంగానూ /ఇ ఈ ఎ ఏ/, పశ్చిమాచ్చుల ముందు /అ ఆ ఉ ఊ ఒ ఓ/ దంత్యంగాను ఉచ్చరించబడుతాయి. కొన్ని పరిసరాల్లో /చజ/ వర్ణాలు ఉచ్చారణలో [z] ధ్వనిని కలిగి ఉంటాయి. దీని ధ్వన్యోచ్చారణ ఎక్కువగా ద్విత్వ [జ]కార(జ్జ) రూపంలో కనిపిస్తుంటుంది.

| | |
|---|---|
| చిల్లర | "లగ్గమంటె వూకైతదా? పెద్దగాసము, చిల్లర ఉప్పుతోని పది. బట్టాబాతా, కల్లు నీళ్ళు, ఎంతలేదన్నా నాలుగు నూర్లైనా గావాలె" (జె.యి.:7) |
| జీవి | "ఆమె జీవి ఆల్మకున్న అడ్విల జీవరాశులెన్నో! చెట్లు చేమలుదిర్గుతూ" (కక్క:2) |
| చూడండి | "ఏమన్నా ఉంటే చూడండి, అన్నట్టుగా చూచాడు సారయ్య" (ఆ.పి.:49) |
| జూడు | "మన మాటలకేం గాని గటు జూడు– అన్నం వుడికినట్టుంది" (అడవి:27) |

#### 2.5.2.6 ఉభయోష్ఠ్య వర్ణం /మ/

| | |
|---|---|
| సామి | గింత బువ్వ పెట్టు మాయమ్మ! పున్నెముంటది తల్లి! సామి సూడగలగనీ! గొప్ప వారులు దానం సెయ్యాలె" (ము.ప.:115) |
| వస్తుంటిమి | "ఏం లేదురా శానా దినాలైపోయే నిన్ను గలువక పొద్దుగాళ్ళపోతే పొద్దుమింకి వస్తుంటిమి" (వొయినం:135) |

## 2.6 వర్ణ వ్యాప్తి (distribution of phonemes)

తెలంగాణ మాండలిక నవలల్లోని భాషలో హల్లులన్నీ పదాది, పదమధ్య హల్లులుగా ప్రవర్తిల్లుతున్నాయి.

### 2.6.1 హల్వర్ణ వ్యాప్తి (distribution of consonants)

ఈ ఉపవిభాగంలో పేర్కొన్న ఉదాహరణల కూర్పులోని వరుస ఇలా ఉంది. i) మొదట వాలుగీతల మధ్య వర్ణం, ii) తరువాత ఆ వర్ణం ఏ పరిసరాల మధ్య ప్రవర్తిల్లుతుందో ఆ రూపం/పదం, iii) ఆ పదం ప్రయోగించబడిన వాక్యం. iv) తరువాతి బ్రాకెట్లలో'( )', సంబంధిత నవల, పుట సంఖ్య పేర్కొన్నాను.

#### 2.6.1.1 శ్వాస స్పర్శాలు

#### 2.6.1.1.1 పదాది

| | |
|---|---|
| /క/ | కల్లు: "బట్టాబాతా, కల్లు నీళ్ళు, ఎంత లేదన్నా నాలుగు నూర్లైనా గావాలె. పటేలు నడిగితే యీయాసంగికైలు మీదిస్తనన్నదు" (జె.యి.:7) |

కచ్చీరు: "రచ్చబండ కచ్చీరు రక్తంతోటి రడం రడం అయ్యింది మాద్గోల్ల గమ్మతంత ఏడ్పు సోకాలైంది" (కక్క:67)

/చ/ చక్కెర: "ఖండ చక్కెరలా చప్పరించింది" (అడవి:38)

చలమ: "మంచినీటి చలమవలె తోడిన కొద్ది నిర్మలమగును" (జె.యి.:4)

/ట/ టక్కున: "గట్లసూసే నర్సింహం టక్కున ఆగిండు" (అ.రా.సా.-1:55)

టప్పటప్ప: "ఎండదెబ్బకు కొన్ని టప్పటప్ప కిందపడి సత్తన్నయ్" (అ.రా.సా.-1:140)

/త/ తల్లెడు: "ఈ కాలపువైసు పిల్లలు పేరుకే. తల్లెడు తినలేరు, తట్టెడు మోయలేరు" (ఆ.పి.:8)

తఖువాయి: "ఇందరవెల్లిల మార్వాడోలు బాటోల్లు తఖువాయి ఇతల్ సేటుదే. పెద్ద సేయి యాపారంల" (అడవి:28)

/ప/ పరికిణి: "కొత్త పరికిణీలు, కొత్త రవికెలు తొడుక్కొని, కురుల్లో పూలు తురుముకున్న బాలికలు, వెదురులేక దుసేరు తీగల్తో అల్లిన సిబ్బుల్లో బతుకమ్మలు పట్టుకొని నుంచున్నారు" (చి.దే.:87)

పచ్చులే: "ఎంత కాడికైనా కన్న తల్లిదండ్రులుండాలనే లేకపోతే దిక్కులేని పచ్చులే" (వొయినం:39)

**2.6.1.1.2 పదమధ్య**

/క/ పెంకలు: "గాజు పెంకలు పలుగ్గొట్టినట్టు అప్పుడప్పుడు కచ్చీరు ఇంట్లనుంచి ఇనచ్చే ఏడుపులు." (అ.రా.సా.-1:74)

సీరొకటి: "ఇగ్గో, సెంద్రయ్యా! మన ముత్తాలుకు మంచి సీరొకటి నివ్వనేసి కట్టిపియ్యాలి బిడ్డా అన్నది సుంకులమ్మ" (ము.ప.:137)

/చ/ బాంచలం: "గంతే నీ బాంచలం అని ఫక్రు అనగానే చౌకీదారు ఫక్రు చెంపమీద ఈడ్చి కొట్టాడు" (అడవి:62)

విమోచన: "మన మాతృభూమికి "అహింస" యను సాధనచే విమోచన మెప్పించినాడు" (జె.యి.:48)

/ట/ కొంటబోందెవ్వలు: "కాదుర బిడ్డా! అక్కెరున్నప్పుడు కొంటబోందెవ్వలు" (అ.రా.సా.-1:141)

కుంటకాడ్కి: "రోండ్లు తానాల కుంటకాడ్కి దీస్కబొయ్యి." (కక్క:84)

/త/ ఎల్లిపోతనే: "మారుమాట్లాడకుంట దొర సెప్పిన మాటల సిరసు కెత్తుకొని ఎల్లిపోతనే ఉన్నరు" (అ.రా.సా.-1:90)

మోతలు: "బిగువు నరాల మీద ఏకు నాదాల మోతలు" (స.హై.:175)

/ప/ బాపన్లను: "సరేగాని మీరేమో జంధ్యమేసి, మంత్రంచెప్పి బాపన్లను చేసి నెత్తికెక్కించుకుంటరట కద" (చి.దే.:58)

సోపతొద్దు: "వొద్దు గాల్ల సోపతొద్దు" (కక్క:94)

## 2.6.1.2 నాద స్పర్శాలు

### 2.6.1.2.1 పదాది

/గ/ గడ్డాన్ని: "వయోభారాన్ని చాటి చెబుతున్న తెల్ల గడ్డాన్ని సవరించుకున్నాడు" (ఆ.పి.:9)

గవన్ని: "జెష్టముండ గవన్ని అయిపోయినాయె" (కక్క:52)

/జ/ జర్గక: "నేను వడ్లు గంపల ఎత్తనీకి కుప్పమీది కెని లెవన్నా కానీ ఆ సంతకు జర్గక బాగా సీకటైంది" (వొయినం:177)

జరపొద్దు: "మల్ల అదేపాయెనని జరపొద్దు పొడిసినంక లేపుకత్తె ఆటలాడవడ్తివి" (అ.రా.సా.-1:43)

/డ/ డప్పు: "ఇటు సేరేదార్ మాదిగవాణ్ణి పిలిపించి డప్పు చాటింపు వేయించమన్నాడు" (అడవి:72)

డక్కలి: "గీడిదాక బోయొత్తనని డక్కలి ముత్తని కొడుకును గలిశి నాకు కొడుకు బుట్టిండు పేరుబెట్టాల్నని మాతాత పకీరయ్య పేరుమీన గవ్వలెయ్యి మంచిగుందా" (కక్క:112)

దయ్యప్పిట్ట: "ఏదైనా అది మనం జెప్పితె ఇనేదార మల్లొత్తది సెట్టుమీద దయ్యప్పిట్ట ఏడుస్తుంది" (కక్క:114)

దగ్గుత: “నెల్దినాలసంది పెయ్య మంచిగ లేదన్నా! ముందుగల దగ్గుత కష్టమయ్యుండె” (ము.ప.:117)

/బ/ బస్తాలు: “హమాలీలు బస్తాలు మోస్తున్నట్టు వీపుల మీద పుస్తకాల సంచులతో చాలామంది పిల్లలొచ్చేశారు” (ఆ.పి.:20)

బగ్గ: “పెద్ద వెరిగినంక బూములు జాగలు పొయినంక బగ్గ కల్లు దాగేరు” (అ.రా.సా.-1:130)

### 2.6.1.2.2 పదమధ్య

/గ/ రాంగనే: “సరేనమ్మా! హెడ్మాస్టర్ రాంగనే ఇవ్వొచ్చు”. (ఆ.పి.:23)

ముంగల: “ముంగల జీబురు మంట సీకట్లు” (ము.ప.:47)

/జ/ గోజలగాయ: “వున్నందర్కి సదువులే అయితె గోజలగాయ, దున్నా, దోపా యెవ్వలు రావాలె” (జె.యి.:26)

గుంజకు: “బూమిని సద్దు జేస్నట్టుతోల్కు పంట లెక్క మంచిగ జెయ్యాలె గుంజకు నిల్వెత్తు తొండం ఏలాడ గట్టి తిత్తిల మల్ల తంగెడ్జెక్క కడ్పు నింపాలె” (కక్క:47)

/డ/ సూడచ్చిండా: “గి అపనాత్రేల్ల ఊరులకు మగ్గినేల్ల దొర సూడచ్చిండా” (అ.రా.సా.-1:161)

జాడలు: “ఏవో పోలికలున్న జాడలు కనిపించాయి” (చి.దే.:89)

/ద/ ఇందనుక: “ఇందనుక నేనెవరినీ ఏదీ అడగలే” (చి.దే.:111)

ముందల: “నారుమడిని ఎప్పుడు గండ్లనే ఏస్తం గది ముందల రెడీ సెయ్యరాదూ” (వొయినం:114)

/బ/ నిలబడాలె: “దానికాళ్ల మీద అది నిలబడాలె” (ఆ.పి.:58)

తొవ్వెంబడి: “తొవ్వెంబడి నడిసిండంటే ఆని సూపు మంచిదిగాదు” (కొలిమంటుకున్నది:56)

### 2.6.1.3 ఊష్మాలు

#### 2.6.1.3.1 పదాది

/శ/ శలీరమంత: "ఆల్లపేరింటే శలీరమంత అగ్గయి మండుతంది" (అ.రా.సా.-1:57)

శలవు: "సరే శలవు తీసుకుంట అన్నాడు కరణం, పీరిగాని విషయం సంప్రదించడానిగ్గాను కూర్చొమ్మంటాడని ఆశిస్తూ" (చి.దే.:27)

/ష/ షక్కర: "ఇక షక్కరనైతె ఆకాసంల అందని చందమామనే" (స.హై.:84)

షరీక "తన డెక్కలోని కంతి' సతాయిస్తుంటె నాంపల్లి సర్కారీ దవాఖానాల షరీకైనాడు" (స.హై.:206)

/స/ సప్పుడు: "చెల్లె సప్పుడు జేయక పాయె" (ఆ.పి.:7)

సక్కగ: "ఆడికెల్లి ఇద్దరు సక్కగ బోయిన్రు" (ము.ప.:12)

/హ/ హఠాత్తుగా: "వాంకిడి ఊరు దాటగానే లారీ వేగం హఠాత్తుగా తగ్గిపోయింది" (అడవి:23)

హద్దురాయి: "నీ పొలం లాస్టుల కొలిసి దాన్ని రెండు పాళ్ళుగా జేసి హద్దురాయి ఏసిందుగా గది నీకు ఎర్కేనాయే" (వొయినం:101)

#### 2.6.1.3.2 పదమధ్య

/శ/ నాశనం: "కళ్ళముందే నాశనం అవుతున్న సంసారాన్ని మళ్ళీ చక్కదిద్దుకుందాం అంది" (వొయినం:109)

జేశటోడు: "చేత జేశటోడు లేక నాపిలగాని సదువని అప్పుడుగిన్నిప్పుడు గిన్ని పైసలిచ్చి అప్పులకింద ఆస్తంత గుంజితివా సెడ్డముండాకొడక" (కక్క:107)

/ష/ దూషణలు: "ఆఫీసులల్ల పనిచేసెటోళ్ళకు తెలంగాణా ఉద్యోగులచే అవమానాలు, దూషణలు తప్పలేదు" (స.హై.:61)

ఔషధాలు: "మహామహా ఔషధాలు కూడా బూడిదలో పోసినట్లు అవుతున్నవి" (చి.దే.:103)

/స/ నొసలు: “నోరు ఆదర్శాలు వల్లించుకుంట ఆకాశమ్మీదికి వోతానంటే నొసలు పాతాళంలకు తోసేస్తే ఎవరేం జేస్తరు” (ఆ.పి.:36)

ముసలోడ: “అరే ముసలోడ! మొల్తాడు తెగిందిగదా ఇక నేను సచ్చిన అనుకొని పోయి పాడెమీద బండేవు” (అడవి:95)

/హ/ కుతూహల: “ఆ జనగానాలు యుద్ధ గానాలాపనలు, కదన కుతూహల రాగాలు” (స.హై.:71)

మహదానంద: “ఇన్ని రోజులుగా ఎదురు చూస్తున్న అవకాశం చేజిక్కినట్లయి మహదానంద పడిపోయాడు” (వొయినం:188)

**2.6.1.4 అనునాసికాలు**

**2.6.1.4.1 పదాది**

/న/ నకుసలేటులట: “నాత్రయితె పోలీసోల్లకు బుగులు తెగిచ్చినోన్ని ఎవడేం జేత్తడు? ఆల్లేందో నకుసలేటులట” (అ.రా.సా.-1:152)

నడుమ: “అదేంది పంతులూ? ఉరుమురిమి మంగళమ్మీద వడ్డట్టు నడుమ నాదేంది” (ఆ.పి.:154)

/మ/ మల్లా: “మల్లా మీ పొలం అడ్డం ఉంటే నా పొలం ఎట్లా కొంటరు జెర సెప్పుండ్రి అన్నాడు అసలు విషయానికి వస్తూ” (వొయినం:189)

మన్ను: “మన్ను సేతుల్లకు దీస్కోని లేసిందు” (అ.రా.సా.-1:182)

**2.6.1.4.2 పదమధ్య**

/న/ చేయటానక్కి: “ఎందుకున్ననండి ఊళ్ళ, దొరల పన్లు చేయటానక్కి కాకుంటే” (చి.దే.:18)

మనలెక్కనె: “ముత్తాలుగూడ మనలెక్కన కలిదాగి బతకాల్నా? అంటన్నడు” (ము.ప.:146)

/మ/ జెయ్యమను: “నీ బిడ్డ తానీషా లెక్క ఇంట్ల కూకుందేంది వచ్చి దస్తకత్తు జెయ్యమను” (వొయినం:191)

ఆదిమర్సి: "అంత ఆదిమర్సి మతిల అనుకుంటున్న కక్కడు పెద్ద మాద్గాయన మాటల్తోని గీ లోకములకాచ్చిండు" (కక్క:22)

### 2.6.1.5 తాడితం

#### 2.6.1.5.1 పదాది

/ర/ రగిలింది: "దూరంగా గుట్టమీద అడవిలో ఓ నెగడు రగిలింది" (అడవి:2)

రచ్చించని: "దేవుడు మిమ్ము సల్లగ రచ్చించని తండ్రీ!" (జె.యి.:22)

#### 2.6.1.5.2 పదమధ్య

/ర/ ఇరగ: "ఆ ఏడే సెల్కల్ల ఆందాల పంట ఇరగ గాసింది" (కక్క:22)

దొరక్కుంటే: "కరణం దొరక్కుంటే లంబాడోల్లు ఊరిమీద పడితే పడవచ్చు" (చి.దే.:64)

### 2.6.1.6 పార్శ్వికం

#### 2.6.1.6.1 పదాది

/ల/ లచ్చిమీ: "ఏమే! లచ్చిమీ నిన్నే ధనలచ్చిమీ! గిట్ల ఈతలికిరా" (అ.రా.సా.-1:144)

లగ్గమున్నది: "ఇంటున్నారా! వచ్చే పున్నమికి ముందర మన నాయబ్ సాబ్ బిడ్డ లగ్గమున్నది" (అడవి:52)

#### 2.6.1.6.2 పదమధ్య

/ల/ ఒడిలకు: "మానవుడా, మానవుడా అంటూ అందరినీ తన చల్లని ఒడిలకు తీసుకుంది" (స.హై.:31)

పిలగండ్ల: "పిలగండ్ల అడిగిన్నని సెప్పు, పోతన్న మల్ల గలుత్తనో కలువనో అయిలయ్య ఎల్లిపోయిండు" (అ.రా.సా.-1:106)

### 2.6.1.7 అర్ధ వ్యంజనాలు

#### 2.6.1.7.1 పదాది

/య/ యవ్వను: "మీ యవ్వను రమ్మంటవా?" (జె.యి.:41)

యన్నిచింది: "ఆవిడ గొంతులో పుట్టతేనె ధారలున్నా యన్నిచింది కళావతికి" (ఆ.పి.:91)

/వ/ వచ్చేటివి: "కాళ్ల పిక్కలకు తీపులు వచ్చేటివి" (స.హై.:74)

**2.6.1.7.2 పదమధ్య**

/య/ గియల:"బావా పిల్లలు గియల పొద్దిమింకి వస్తరు" (వొయినం:166)

నాయత్తిడి: "నాయత్తిడి గుత్తివి నా పెళ్ళం కదూ" (కక్క:97)

/వ/ ఎవనీపో: "ఇగ సెయ్యెత్తిండంటే ఎవనీపో పలుగుతది" (అ.రా.సా.-1:56)

ఆవలింతలు "కొంచెంసేపు మాట్లాడి ఊర్మిళ ఆవలింతలు దీసింది" (ఆ.పి.:16)

**2.6.1.8 పదమధ్య ద్విత్వ హల్లులు**

రెక్క "అయ్యో బిడ్డా గట్ల జేసేటోడివైతే గిన్ని దినాలు గా పొలమంతా ఎందుకు దున్నితివిరా సేసిన రెక్కల కష్టం అంతా మన్నులో పోసినట్లాయే" (వొయినం:113)

బగ్గ "ఆల్లబావ సందల్బడంగ బగ్గదాగి ఇంటికొచ్చి...(కక్క:18)

బుజ్జమ్మ "ఇంగో బుజ్జమ్మ మా తమ్ముడొచ్చిండురా నీలక్కేది" (వొయినం:61)

సుట్ట "నోట్లె సుట్ట దీసి నుసి దులిపి పట్టుకున్నడు" (అ.రా.సా.-1:53)

గుడ్డ "గుడ్డ ఎట్లున్న పర్వలే" (ము.ప.:118)

గత్తర "ఓ గత్తర పోరి గిప్పుడు జెప్పొచ్చినవా? లేదా?" (కక్క:50)

సద్ది "ఆ సద్ది గొనబోయి ఆడ సీలకొయ్యకేస్తడు" (ము.ప.:41)

మొన్న "ఆ గీసూసుడు గీసుడు ఏందోగాని మొన్న పండ్గజేసినప్పుడు గూడా గెట్లనే లంగవోణి ఏసి ఇస్కించింద్రు" (వొయినం:14)

సొప్ప "నీకెందుకురా! అంతా నా జిమ్మేదారి జీతాగాల్లంత గొడ్లకుసొప్ప నర్కుతండ్రు నువ్వుగూడ నాల్గు కట్టలు అందియ్యి పో" (కక్క:33)

అయ్య "నీ కెర్క లేందేంముందే సిన్నయ్యా యీడికే అయ్య రునంల బడ్డం" (జె.యి.:43)

అ్ర "పెద్దొర అ్ర ముంగట కూకున్న జవాను కరువచ్చిండు" (అ.రా.సా.-1:107)

### 2.6.1.9 పదాది సంయుక్త హల్లులు

/కష/ క్షేమం "ఎక్కడున్నా నీ క్షేమం కోరుతుంటాను" (చి.దే.:113)

క్షమాపణలు "వెంటనే వెరీ వెరీ సారి అని ముఖం తూడుచుకుంట అందరికీ వినబడేలాగ క్షమాపణలు కోరినాడు" (స.హై.:133)

/గగ/ గ్గది "కొత్తనీల్లొచ్చి పాతనీల్లను కొట్టేస్తయంట సెప్తరు. శాన సెప్తనే ఉంటరు. గ్గది మన కెరికయెడిదంక ఒప్పంగద" (ము.ప.:24)

/కర/ క్రమక్రమంగా "ఈ పతంగుల ఆట క్రమక్రమంగ కనుమరుగవుతోంది" (స.హై.:26)

/గర/ గ్రహించిన "చూడబోతే ఈ సంగతి ఇంతటితో పోయేలా లేదని గ్రహించిన దేవుబాయి డబ్బులు పోసైనా తమ్ముణ్ణి, భర్తను విడిపించుకుందామని గుడిసెదిక్కు కదిలింది" (అడవి:114)

/జఞ/ జ్ఞాపకానికొస్తున్నాయి 'పొద్దుగూకి జెప్తవుగని' అన్న తన తండ్రి మాటలు తిరిగీ తిరిగి జ్ఞాపకానికొస్తున్నాయి." (జె.యి.:10)

/తర/ త్రవ్వించడం "వారికిగాను బావులు త్రవ్వించడం, భూములు చూపడం, విద్య చెప్పించడం వారి పనులు" (చి.దే.:21)

/దర/ ద్రవిడ "బాపు చదివే నిత్యానుసంధానంలోని పెరుమాండ్లు, పెరుమాండ్లు, పెరుమాండ్లు రత్నాలు అనే ద్రవిడ భాషా శ్లోకాలతో స్వామికి నిద్ర లేవక తప్పింది కాదు" (స.హై.:3)

/శర/ శ్రమ "నూరెకురాల మిరుపతోట మట్టెగల్సి పోతుండే సేసిన శ్రమ అట్లుంచుండ్రి పెట్టిన పెట్టుబడి నీల్లల్లేసుకున్నట్టయి పోతుండె." (అ.రా.సా.-1:110)

### 2.6.1.10 పద మధ్య సంయుక్త హల్లులు

ఈ ఉపవిభాగంలో కనిపించే పదమధ్య ద్విత్వ, సంయుక్త హల్లులు సహజంగా పదగత నిర్మాణమైనవి కావు. వీటిలో చాలావరకు అంతస్సంధి మూలంగా ఏర్పడ్డ రూపాలున్నాయి.

తెలంగాణ మాండలికంలో ఆదాన పదాలు స్థానికీకరణ పొందినవి ఉన్నాయి. అందులో ప్రధానంగా ఉర్దూ పదాలు అధికంగా కన్పిస్తాయి. అటువంటి పదాలను స్థానికీకరింపబడిన తెలుగు పదాలుగానే ఈ విభాగంలో చర్చించబడ్డాయి.

### 2.6.1.10.1 రెండు హల్లుల సంయుక్తత

### /క/ కకార సంయుక్త హల్లులు

/కక/ గిప్పుడెక్కడికెల్లి: "అట్లన మరి గిప్పుడెట్ట బోతవ్? గిప్పుడెక్కడికెల్లి ఎల్లినా తొవ్వల్నే నాతిరైతది" (ఆడవి:24)

/కచ/ డేక్చాలో: "పొయ్యిమీన పెద్ద డేక్చాలో కళపెళా అర్ధరాత్రి నుండి ఉడుకుతున్న మేక కాళ్ళ బొక్కల పాయా సూపు ఆ ఉదయపు ప్రశాంత వాతావరణంల కమ్మటి వాసనలను, సెగలను ఎగజిమ్ముతుంది" (స.హై.:110)

/కజ/ తాతక్జెప్త: "దెశ పా! అల్వాటేంది గట్లాంట్వి నాక్తెల్వదు మొన్న నువ్వు తున్కలు ఇయ్యమని కాయిశిబడి అడ్గితివిగ అయిపోయినంక నువ్వు గట్లంటె మా తాతక్జెప్త" (కక్క:50)

/కత/ కాల్మొక్త: "కాక గిన్ని దినాలు నాది తప్పయిందే ఇగ అట్ల జెయ్య నీ కాల్మొక్త కాక నాకేడన్నా పని ఇప్పించే, అంటూ బతిమాలాడు" (వొయినం:122)

/కద/ ఎన్కద్దిరిగిండు: "ఏమన్న ఎన్క ముందైతే మీరుంద్రి గాన్నైతె జర తొందర్గ తోలుంద్రని జెప్పి ఊర్బిచ్చెం ఎన్కద్దిర్గిండు" (కక్క:4)

/కన/ ఆనెవ్వకొట్టుదుక్నా: "ఆనెవ్వకొట్టుదుక్నా బారెద్దు ఏం కొట్టుదు పో" (కక్క:12)

/కప/ నాక్పెట్టకుంట: "హ ఎందుక్రానయ్యా! నాక్పెట్టకుంట మీర్దింటర" (కక్క:39)

/కబ/ అక్బర్: "అల్లాహో అక్బర్ నినాదాలు అంబరాన్ని చుంబిస్తున్నై" (స.హై.:218)

/కమ/ పస్పు కుంక్మ: "పస్పు కుంక్మ ముత్తైదులు మొకాన్కి కాల్లకు బెట్కుకుంద్రు. (కక్క:39)

/కయ/ నీక్యాడ: "నా బంగారి తల్లి! యీ మసిబోల్లు నీక్యాడ గడుగత్తయి బిడ్డ!" (జె.యి.:63)

/కర/ నక్రాలు: "ఏయ్ యువకుడొకడు లేచి అట్లంటే, గెట్లంటే నక్రాలు నడువై" (ఆ.పి.:44)

/కల/ పాటక్లనే: "గా పాటక్లనే మల్లసిన్న కతున్నది" (ము.ప.:134)

/కవ/ సిగ్గెక్వయింది: "గీ మజ్యగాన్కి సిగ్గెక్వయింది గాడు ఎటుబొయ్యిండో? దేవ్లాడ్కరాపోర్రి గానొంతు దూపకు గట్క బట్కొచ్చిన" (కక్క:46)

/కశ/ వాక్శుద్ధి: "తాము పెద్దలు, మనశ్శుద్ధి, వాక్శుద్ధి కలవారు" (చి.దే.:45)

/కష/ పక్షవాతం: "మల్లెపువ్వు లెక్క గుభాళించిన మనిషి శుచిశుభ్రతలకు దూరమై భార్య చీత్కారాలను భరిస్తూ, పక్షవాతం కమ్ముకురాగా ఆ మారుమూల గ్రామంలోనే" (స.హై.:204)

/కస/ లక్సెట్టిపేట: లక్సెట్టిపేట నుండి వచ్చే బస్సులు ఇంద్రవెల్లిలో ఆగకుండా జనం ఆ చుట్టుపక్కల ఎక్కడా దిగకుండా బందోబస్తు చేయబడింది. (అడవి:16)

**/గ/ గకార సంయుక్త హల్లులు**

/గగ/ మసిబొగ్గయి: "మనుషులే నిట్టనిలువుత సూత్తుండగ మాడి మసిబొగ్గయి పోతరు" (అ.రా.సా.–1:126)

/గడ/ పొగ్డుకుంటెల్లిపొయ్యింది: "బువ్వ దీస్కొని నెత్తిమీద బెట్టుకొని పొగ్డుకుంటెల్లిపొయ్యింది" (కక్క:59)

/గత/ కాగ్తాలు: "కాగ్తాలు సెల్లవన్నరు సర్కారోండ్లు" (కక్క:81)

/గన/ అర్ధనగ్నమైన: "నిలువెడు నిలువెడు చిత్రపటాలున్నాయి పది. వాటిలో చాలా పురాణగాథలకు సంబంధించినవే ఉన్నా అర్ధనగ్నమైన అతివల చిత్రాలూ లేకపోలేదు" (చి.దే.:45)

/గబ/ తాగ్బోతువి: "అయ్యో! నువ్గాదులే తాగ్బోతువి నేనే తియ్యి నువ్దెచ్చిన కుండల్కుండలు కల్లు దాగి తందనాలాడుతున్న" (కక్క:55)

/గమ/ రుగ్మతలను: "కవిత్వాన్ని కేవలం కవిత్వం కోసమే గాక దాన్ని పదునైన ఆయుధంగ మార్చి సమాజ రుగ్మతలను దూరం చేయాలన్న తపనతో

యువకవులందరూ తమ చర్చావేదికను ఆబిడ్స్‌ల ఒరియంట్ హోటల్‌కు మార్చినారు" (స.హై.:230)

/గయ/ దొరుసానాగ్యలుండి: "దొరా దొరుసానాగ్యలుండి సెప్పినట్టినుకుంటా గ్యానం నేర్చుకో కొడుకా" (జె.యి.:45)

/గర/ ఉంగ్రమిగ్గో: "బావ నువ్వు పోగొట్టుకున్న ఉంగ్రమిగ్గో" (ము.ప.:148)

/గల/ పగ్లగొట్కర: "కట్టెల్గొట్టాలెగా గొడ్డల్దీస్కొని నాలుగు మొద్దులు పగ్లగొట్కర" (కక్క:41)

/గస/ ఎగ్సాయం: "కూట్కెల్లక ఎగ్సాయం జెయ్యలేక జీతగాండ్లకు జీతాలియ్యలేక ఉన్న బూములన్ని పటేల్లకమ్మి సాగుగాని బూమి మనకమ్మిన కరణమోల్ల బూములన్ని కద్పుగట్టుకొని ఆకల్కి జచ్చి బూముల్గొంటె సేత జేసే మాద్గోల్లు సెప్పితినకుంటైరి" (కక్క:92)

**/చ/ చకార సంయుక్త హల్లులు**

/చక/ వట్టించ్కరాపో: "కోమటోని కాణ్ణుంచి ఇంక సామానురాలే, వంటెట్లయితదనుకున్నడో. జల్దిపొయ్యి వట్టించ్కరాపో" (చి.దే.:66)

/చన/ దీస్కచ్చిన: "నీ పాదాలకాడికి దీస్కచ్చిన కాల్మొక్త" (జె.యి.:19)

/చమ/ లచ్మయ్య: "పక్కబాట పొంటె పోతున్న లచ్మయ్య, పిలగాండ్లను సూసిందు" (ము.ప.:14)

**/జ/ జకార సంయుక్త హల్లులు**

/జక/ గుంజ్కవోయింది: "ఎన్కటిలెక్కలేదు. మనిసి గుంజ్కవోయింది. ముసలామె లెక్క కండ్ల వడింది" (ము.ప.:154)

/జజ/ సవారాజ్జమట: "గిది దొరది తప్పని ఎవడంట లేదు. సవారాజ్జమట, సావురాజ్జెం" (అ.రా.సా.-1:104)

/జత/ గుంజ్తనే: "కొంగుబట్టి గుంజ్తనే వుండు ఆగమయ్య" (కక్క:18)

/జయ/ మజ్యల: "మజ్యల నేర్సుకున్న కక్కులు కాలాడక లస్మక్క తోటి వొద్దులు దిర్గలేక బోయిండు" (కక్క:34)

/జవ/ వైభవోజ్వల: "వైభవోజ్వల కాలానికి సంబంధించిన మెరుపుల మరకలు" (స.హై.:1)

**/ట/ టకార సంయుక్త హల్లులు**

/టక/ పట్కచ్చినమ్: "రేప్పొద్దుగాల్ల లేసిపొమ్మని మేమే పట్కచ్చినమ్" (అడవి:25)

/టగ/ సీకట్గావొత్తుంది: "సీకట్గావొత్తుంది పిల్లపిల గాడోడి పోయి బిడ్డ నిత్తమని ఒప్పుకుంద్రు" (కక్క:65)

/టజ/ గసుంట్జర్గుండ్రి: "ఛల్! గాడ్దుల్ గసుంట్జర్గుండ్రి. కసిరిచ్చిండు అమీన్సాబు" (కక్క:74)

/టట/ అడుగువెట్టక: "ఇంట్ల అడుగువెట్టక ముందే ఇంటి ముంగట మా నాయిన శవం కన్పించింది" (ఆ.పి.:36)

/టత/ పెట్తరూ: "ఉండనీ తియ్యరాదూ దాన్ని తల్లిదండ్రులిద్దరు కష్టం జేసి ఎవలకు పెట్తరూ పోరడు ఆడుంటే నల్గుట్ల ఉండి బుద్ధిమంతుడైతడు" (వొయినం:169)

/టద/ మొన్నట్దాక: "నిన్న మొన్నట్దాకా ఇల్లెందులోల్లు అంటెనె ఊరెల్ల గొట్టింద్రు" (కక్క:47)

/టన/ కట్నమిచ్చింద్రటా: "గా బాలసుబ్బయ్య పదో తరగతి ఫేలైండుగదా, వానికి లక్షన్నర కట్నమిచ్చింద్రటా" (ఆ.పి.:63)

/టప/ పట్పట: "పండ్లు పట్పట గొర్కిండు పకీరు తాత" (కక్క:54)

/టబ/ ముచ్చెట్బెట్టుకుంటె: "అరే ఓ నీరటికాడి ఈరయ్యా! ఆ సింత సెట్టుకు సింత బర్గెలు ఇర్సిపెట్టు బర్గెల బజ్న జేస్తె గని అంతబైటబడ్తది గీల్లు గీల్లు ముచ్చెట్బెట్టుకుంటె అయితాది" (కక్క:20)

/టయ/ మాపిట్యాల్లదాంక: "నేను రేపు మాపిట్యాల్లదాంక అస్త" (అడవి:98)

/టర/ బంట్రాములు: "ఆరి బంట్రాములు! గట్లొత్తుండ్రు జూడు గాల్లెవ్వల్రొ? గసుంట బొయ్యి జూద్ర గద్రిచ్చిండు" (కక్క:85)

/టల/ ఎక్వమాట్లాడకుగాని: "నేనేవడినా నీకు తెల్వదా! ఎక్వమాట్లాడకుగాని సిన్మకొస్తవా పోదాం" (వొయినం:165)

/టవ/ పట్వల: "పట్వల పిడ్సె ముంచా, పడుగు అద్దా! దబ్బదబ్బ కొద్తున్నది" (ము.ప.:81)

**/డ/ దకార సంయుక్త హల్లులు**

/దక/ ఇవెద్కని: "వాటిని చూస్తూ ఇవెద్కని దెచ్చినవు, అంటూ వాటిని నీళ్ళల్లో వేసి కద్గుతుంటే యేడేంది గాడిబాయొల్ల సేంద్లకేని జీతగాడినద్గి దెచ్చినా" (వొయినం:53)

/దగ/ అద్గరాదుంద్రి: "గాల్ల కులపోంద్లను అద్గరాదుంద్రి? గాల్లందరు కచ్చీర్లనె ఉండిరి" (కక్క:80)

/దచ/ ఇడ్చిపెద్త: "ఈ భూమి సెట్లు ఇడ్చిపెద్త"(అడవి:81)

/దజ/ తంగెద్జెక్క: "గుంజకు నిల్వెత్తు తొండం ఏలాడగట్టి తిత్తిల మల్ల తంగెద్జెక్క కద్పు నింపాలె దినం తడారకుంట నీళ్ళు బొయ్యాలె" (కక్క:47)

/దద/ కన్పద్దవు: "దేవునోలె కన్పద్దవు చెన్నపట్నంలో అన్నది" (చి.దే.:122)

/దత/ ఎగవద్తరు: "ఇరవై కిలోల బరువు మొయ్యమంటె మూడమెడ ఎగవద్తరు" (ఆ.పి.:8)

/దద/ పంచాద్దెగ్గొద్దమ్: "పంటె పన్నెది? గని పాయామాలేసి పంచాద్దెగ్గొద్దమ్"! (కక్క:20)

/దన/ వీడెక్కద్నన్న: "కరువుదినంల పోరగాంద్లకి సంబోసినట్టాయెగద వీడెక్కద్నన్న గాలిపోనిగని" (జె.యి.:15)

/దప/ నద్పాలా: "ఇగోయే కనకి గట్లంటే నేనొప్ప మొగోదన్నప్పుడు కష్టపడి పన్జేయ్యాలా పెండ్లాం పిల్లల్ని నద్పాలా" (వొయినం:116)

/దబ/ గద్బుడుజెయ్యొద్దు: "టీచర్ అనండి, ఇంగ గద్బుడుజెయ్యొద్దు కూచోండి" (ఆ.పి.:25)

/దమ/ తొద్మెలు: "తొద్మెలు దీస్కుంట ఆద్గుదునా? అద్గొద్దా? అని లస్మక్క సంగతి అడ్గితే తిట్టడా ఏందీ ముసలోడు అని అద్గకుంట ఊకుందు" (కక్క:37)

/దర/ కాండ్రకిచ్చి: "కాండ్రకిచ్చి తుపుక్కున ఊంచి కరంటాయినె కెదురుగ తిరిగి వారీ ఎవనివిరా లాగులోడా? నువ్వెవనివి." (అ.రా.సా.–1:57)

/దల/ ముండ్లకు: "పాతాళగరిగె కొండ్లకు ముండ్లకు బొక్కెన చిక్కుత లేదు" (స.హై.:64)

/దవ/ నేనిద్వనమ్మా: "అమ్మ నా కొడుకులను నేనిద్వనమ్మా" (వొయినం:185)

/దశ/ గుడ్శెల:"గీ ఒక్కపూట ఓప్కె బద్తె పొద్దడ్కి కులబల్గం ముత్తైదులు ఆడోల్లంతొచ్చి గుడ్శెల: బెట్టి నువ్వులు నూకలు కుడ్క బెల్లం తీరొక్క దిన్సుల్తోటి పండ్గొలె జేత్తరు" (కక్క:37)

/దస/ తుడ్సుకున్నడు: "ఆమెకు నేన్నింకేమి ఇయ్యగల్త? అంట కండ్లు తుడ్సుకున్నడు" (ము.ప.:153)

## /త/ తకార సంయుక్త హల్లులు

/తక/ బట్టలుత్కపోయిండు: "ఏమైతదుండి? నాలుగొద్దులు నవిసిందు మల్ల బట్టలుత్కపోయిండు" (చి.దే.:38)

/తజ/ సంగత్జెప్తనని: "కక్కని సంగత్జెప్తనని పళ్ళు గొరుక్కుంట నాల్కెకొర్కాసు నిప్పె తిట్టుకుంట తిట్టుకుంట ఎల్లిబొయ్యింది పట్లమ్మ" (కక్క:7)

/తత/ పిలుత్తన్నట్టనిపిచ్చింది: "పెరడి ఆవలగెట్టు మీన్నుంచి ఎవలో పిలుత్తన్నట్టనిపిచ్చింది" (అ.రా.సా.–1:89)

/తన/ రత్నగిరి: "స్వామి తరవాత చూసిన రెండో సీన్మా రత్నగిరి రహస్యం" (స.హై.:204)

/తప/ గుత్పలందుకొని: "ఏసిన ఏషాలన్ని ఇప్పి కందిలి ముట్టిచ్చి కట్టెలు గుత్పలందుకొని బైలెల్లింద్రు పెరట్లకేయి" (కక్క:114)

/తబ/ మూత్బెట్టి: "గుండెల రాయిబడ్డ పటేలు అమీన్సావ్ సెవ్ల మూత్బెట్టి." (కక్క:80)

/తమ/ మొత్తమ్మీద: "మొత్మమ్మీద కళావతికి ప్రాణ స్నేహితురాలైపోయింది" (ఆ.పి.:146)

/తయ/ సత్యమ్మ: "సత్యమ్మ కొడుకు దగ్గర నుంచి లేచి నీలమ్మ దగ్గరకు వచ్చి "ఏమే పిల్లా అందరి పన్లు అయినయిగాని యింకా నీ పని గాకపాయె అన్నది" (వొయినం:155)

/తర/ నడుమంత్రపేశాలు: "నడుమంత్రపేశాలు బాగనే ఉన్నాయి" (జె.యి.:6)

/తల/ బత్లాడింద్రు: "ఇంకెప్పుడొత్తడు పటేలు వొత్తలేడ్గా దబ్బున బిల్వమని బత్లాడింద్రు మాద్గులు బంటురాములు్న" (కక్క:86)

/తవ/ జవసత్వాలుడిగి: "జవస్వాలుడిగి కడుపుకు కంకెడు గడ్కలేక దినదినగండంగ బతుకుడే సావుకన్న రోతగ బతుకుతున్న నా అసొంటోనికి మదమచ్చిందా" (అ.రా.సా.-1:95)

/తశ/ గొంత్సబోతవా: "నన్ను గూడ గొంత్సబోతవా?" (ము.ప.:38)

**/ద/ దకార సంయుక్త హల్లులు**

/దక/ గంద్కనే: "అ అందరం మంచిగున్నం అక్కా నీలమ్మను దీస్కబోను వచ్చిన యింట్ల ఎవళ్ళు లేనట్లుంద్రు గంద్కనే అడ్గచ్చినా" (వొయినం:60)

/దగ/ మంచిగుంద్గని: "చేసిన నిక్రం మంచిగుంద్గని ఎట్లైయితే గట్లైయింది గని కక్కన్ని పెండ్లి జేస్కో తాకటు గిట్ట బెడ్తివో? ఎద్దు తోలు ఎట్లొలుస్తనో నీకెర్కెగ అగో గదె సీకట్ల మాట సాన దూరమినొత్తది సట్న బోయి నిద్రబో" (కక్క:54)

/దజ/ బాద్జెతి: "గీ కక్కడ్ని ఎట్నన్న జేసి పొద్దుగాల జీతాన్కి దోలె బాద్జెతి నాది" (కక్క:12)

/దద/ పోవద్దని: "పెద్దొళ్ళ జోలికి పోవద్దని" (ఆ.పి.:48)

/దన/ పద్నాలుగేండ్లకే: "స్త్రీలు పదమూడు పద్నాలుగేండ్లకే సంతానవతులగుట మళ్లీ ముప్పై నలుపయేండ్లకే ముసలివారై మూలకు బడిపోవుట" (జె.యి.:53)

/దబ/ లేద్బిడ్డ: "యే లేద్ర! లేద్బిడ్డ నా దగ్గర్దాయలె సచ్చంగ జెప్పుతున్న" (కక్క:86)

/దమ/ అద్మ నాత్తిరొక్కన్నె: "అద్మ నాత్తిరొక్కన్నె బొయ్యి మాయ్యకు సద్దిచ్చుత్తుంటి"(జె.యి.:32)

/దయ/ వాద్యగాళ్ళు: "వాద్యగాళ్ళు కరణం ఇంటికి వెళ్ళారు" (చి.దే.:88)

/దర/ రుద్రాచ్చెపువ్వు: "రుద్రాచ్చెపువ్వు ఎన్ని తీర్లున్నయో ఎరికెనా" (ము.ప.:122)

/దల/ పానాద్లదన్క: "పెండ్లి పిల్ల లస్మక్క మాల్బీ మేకల్ని పానాద్లదన్క సాగదోలింద్రు" (కక్క:5)

/దవ/ సద్వొత్త్రాద్ర: "ఆరి ఓ రారి! మీదాంట్లె ఎవ్వల్కన్న సద్వొత్త్రాద్ర" (కక్క:87)

/దస/ అద్సరేగాని: "అద్సరేగాని కళావతి మనింటికొస్తుందా" (ఆ.పి.:137)

**/న/ నకార సంయుక్త హల్లులు**

/నక/ దున్కమంటే: "ఇంక నా మాట ఇనరనుకుంటాన్నారు? వాండ్లు తురకోండ్లయిన, బాపనోండ్లయిన, నేను ఎట్ల దున్కమంటే అట్లు దున్కాలే" (చి.దే.:57)

/నగ/ ఏన్గబలం: "లంబడోల్లది ఏన్గబలం సెంద్రయ్యా! తండతండంత కట్టగుంటది" (ము.ప.:61)

/నచ/ నాన్చాడు: "గిన్ని ఎందుకిస్తడంటే నేనేం జెప్త" అంటూ నాన్చాడు" (వొయినం:121)

/నజ/ నేన్జచ్చినంక: "గసుంటి తక్లీబొత్తె నేన్జచ్చినంక గిట్ల వొత్తదెమో?" (కక్క:45)

/నత/ పేన్తడు: "గుడిసేపు మాదిగిండ్లల్ల ఉంటడు, గుడిసేపు పల్లెమీన తాళ్ళుతనుగులు పేన్తడు. బాలమల్లు ఇడుగు ఇరాము లేకుంట మునుంబెట్టి సెప్పుకపోతండు" (అ.రా.సా.-1:122)

/నద/ ఆన్దాన్కెజాలది: "వాడొగాల్ల యేదన్న నౌకర్లబడ్తె ఆన్దాన్కెజాలది" (జె.యి.:51)

/నన/ బాగైపోతున్నరు: "గాయాలెంత పెద్దవోని నా గుండె కొట్టుకులాడింది. భగవంతుని దయవల్ల బాగైపోతున్నరు." (ఆ.పి.:123)

/నప/ కన్పడ్డవు: "దేవునోలే కన్పడ్డవు చెన్నపట్నంలో అన్నది" (చి.దే.:122)

/నబ/ నేన్బడ్డనో: "ఏదోలే బిడ్డా! నీ రుడాన నేన్బడ్డనో నా రుడాన నువ్వు బడ్డవో" (కక్క:30)

/నమ/ గన్మలనే: "ఏం తప్పుజేసినమని గాడ గన్మలనే నిలవడ్డరమ్మ దిక్కులేని పచ్చిలెక్క పడ్డది మొగులయ్యకి ఏం తెల్వదు రావాల్సినోళ్ళు రారు ఇంగ గిపోల్ల నెవళు జూస్తరు జెప్పండ్రి" (వొయినం:66)

/నయ/ ప్రచారకుదుపన్యసిస్కొందు: "మన జెగ్గదు గూడా ఒక మూలకు గూర్చుండి వింటొందు ప్రచారకుదుపన్యసిస్తొందు" (జె.యి.:3)

/నర/ బోతున్రట: "పక్క ఊరు టేసన్ దిక్కుకు బోతున్రట!" (ము.ప.:155)

/నల/ చేన్లల్లకు: "మా పంట చేన్లల్లకు పశువులను వదులుతున్నారు" (అడవి:138)

/నవ/ అదిర్పిత్తులోన్వని: "గింత బువ్వెస్తె తిందామని ఆశగుండి వొచ్చిన నీ మొకం జూత్తెనె తెలుత్తుంది అదిర్పిత్తులోన్వని" (కక్క:49)

/నస/ పెద్ద మన్సియి: "పెద్ద మన్సియి నువ్వుంటెనే సాలుమా కంట సెప్పవట్టిన్రు" (ము.ప.:106)

## /ప/ పకార సంయుక్త హల్లులు

/పక/ మేప్కొత్త: "తెల్లార్నించి మేకలని నేనే మేప్కొత్త నువ్వింటికాదుండి గింతొండి పెడ్తె అయిపోతది" (కక్క:44)

/పగ/ జెప్గాని: "గిన్ని జెప్గాని మావూరి పటేలు మాకు మాంమ్ల సర్కార్గట్టాలని కొత్త పద్దతొచ్చె" (కక్క:82)

/పత/ జెప్తమన్నరు: "అన్నీ జెప్పిన పిల్లం జూచినంక జెప్తమన్నరు" (ఆ.పి.:61)

/పన/ స్వప్నమందైన: "పశువుల నెన్నిటినో పూజిస్తూ, తోడి మానవులను పశువులకన్న నికృష్టంగా యెంచి సుఖమనే దాన్ని వాళ్ళకు స్వప్నమందైనా కనబడకుండా జేసి వాళ్ళను ఈశ్వరుదు ఇట్టి పాట్లననుభవించుటకే సృష్టించినట్లు నమ్మించినారు" (జె.యి.:21)

/పప/ కప్పజెప్పుత: "ఐదునూర్లు దండుగ్గట్టాలె...లేకుంటే పోలీసుల కప్పజెప్పుత" (అ.రా.సా.-1:94)

/పమ/ లేప్మని: "ఆన్ని పొద్దుగాల లేప్మని సెప్పొత్త లేకుంటె జీతం ఊకుంచమంట దబదబ పోయెత్త గట్కుడ్కిందన్నవ్‌గ తొక్కునూరు శట్న దిరిగొత్త" (కక్క:12)

/పయ/ సామీప్యపు: "అమ్మ సామీప్యపు వెచ్చదనం, పాలధారల తియ్యదనం, సంతోషం, ఆనందం, కేరింతలు" (స.హై.:16)

/పర/ మహాప్రసాదం: "నీలమ్మ దగ్గర అన్యాయంగా డబ్బులు గుంజానని నిలదీయనందుకు అదే మహాప్రసాదం అనుకున్నాడు ఎల్లయ్య" (వొయినం:177)

/పల/ విప్లవకవి: "శ్రీకాకుళం రైతాంగ సాయుధ పోరాటంల అమరుడైన విప్లవకవి సుబ్బారావు పాణిగ్రాహి వారసత్వాన్ని అనుసరించి మరో ప్రపంచం కోసం సాహిత్యాన్ని మలుపుతిప్పాలని రచయితలను హెచ్చరించినారు" (స.హై.:233)

**/బ/ బకార సంయుక్త హల్లులు**

/బజ/ కబ్జలుంది: "అసలు గా పుట్టమన్నుకి దీన్కి ఏం సంవందంర గదిప్పుడు మా కబ్జలుంది ఎల్లిపొండ్రి. కట్టె అంద్కొని మీద్మీదికి ఉర్కొచ్చిండు పటేలు" (కక్క:61)

/బత/ వొప్పచెబ్తడు: "ఎకనామిక్స్ దామోదరం సార్ వచ్చి తన లోపల తనే గొణుక్కుంటున్నట్లు శిలలాగ నిలబడి ఎటువంటి హావాభావాలు లేకుండ పాఠం వొప్పచెబ్తడు" (స.హై.:2)

/బద/ చెబ్దామన్కున్న: "గియ్యాల గీ పంచాయతీకి ఎందుకు పిల్సిననో మీకెవలకు సమజ్‌గాలే దన్కుంట వోయిన పంచాయతీలోనే గీ సుద్ది చెబ్దామన్కున్నగాని లడాయి సురువాయే గాలొల్లిల గీ సుద్ది మాట్లాడ్తే మంచిగుండదని గప్పుడు ఊకున్న" (వొయినం:184)

/బబ/ ఉబ్బరించి: "ఓ పోరలు ఏం జూస్తుండ్రురా బయటకు పోండ్రి గిట్ల దడిగట్టి నిలవడితే ఆళ్ళు ఉబ్బరించి సస్తరు బయటికి నడ్వుండ్రి" (వొయినం:39)

/బయ/ ఎడ్లబ్యారెంకు: "ఇడుంటే యింటికొచ్చినోళ్ళంతా ఏదో ఒక మాట అంటారురా నేను ఈ రాత్రికే ఎడ్లబ్యారెంకు పోతానన్నడు" (వొయినం:137)

/బర/ ఎగబ్రాకి: "రక్తం ముఖంలోకి ఎగబ్రాకి దిగిపోయింది" (చి.దే.:105)

/బస/ హబ్సిగూడ: "నగరంలోని హబ్సిగూడ వీళ్ళకు సంబంధించినదే" (స.హై.:29)

**/మ/ మకార సంయుక్త హల్లులు**

/మక/ దుమ్ముత: "బండి జోరు తగ్గుతుంటె బండిలకెల్లి ఎవలో దుమ్ముత సీకట్లకు పారిన్రు" (ము.ప.:157)

/మగ/ సమ్గతులు: "ఎప్పుడనంగనో జరిగిపోయిన ఎన్నెన్నో సమ్గతులు అద్దనుకున్నా ఇప్పుడు జరిగినట్టుగనే కన్పిత్తన్నయ్" (అ.రా.సా.-1:99)

/మచ/ మమ్చిగున్నవా: "కొంతమంది మమ్చిగున్నవా మామా అంటడిగిన్రు" (ము.ప.:105)

/మజ/ ఏమ్జర్గనేదయ్య: "పటేలు కేయి జూసిన జనం ఏమ్జర్గనేదయ్య అన్నరు" (కక్క:117)

/మట/ శెమ్టలు: "లచ్మయ్య సేటు సప్పుడినంగనే శెమ్టలు గక్కిందు నాగయ్య" (ము.ప.:14)

/మడ/ చమ్డాలూడుతై: "ఇయ్యకపోతె చమ్డాలూడుతై" (ఆ.పి.:33)

/మద/ అమ్ముకోసానికె: "అమ్ముకోసానికె ఆడికెల్లి ఇన్నేండ్లకు పారొచ్చిన" (ము.ప.:156)

/మమ/ మమ్మల్ని: "మమ్మల్ని కులంల కలుపురి" (చి.దే.:58)

/మయ/ సమ్యాన: "ఇంగ బంతులు లేద్దామన్న సమ్యాన ఆగమయ్యకు కళెమ్మకు మళ్ళా కశ్బిశి అయ్యింది" (కక్క:8)

/మర/ మారుమ్రోగిపోయింది: "పక్షుల అరుపులతో అడవి మారుమ్రోగిపోయింది" (అడవి:2)

/మల/ గుమ్మమ్లలనే: "సంచి గుమ్మమ్లలనే వెట్టిందు సెంద్రయ్య" (ము.ప.:128)

/మస/ సమ్సిపోవాలె: "ఇగో మామా నా యింట్ల సవాలక్ష జర్గుతాయి ఏవైనా నా యింట్లనే సమ్సిపోవాలె" (వొయినం:51)

**/య/ యకార సంయుక్త హల్లులు**

/యగ/ అయితె మాయ్గని: "అయితె మాయ్గని కక్కన్న ఊకేడ్తవేందె? అడ్గింద్రు ఆడ్బిల్లలు" (కక్క:65)

/యన/ నాయ్నకు: "మా నాయ్నకు నేడొక్కతెనే బిడ్డను" (చి.దే.:86)

/యయ/ మొయ్యని: "వయసులున్న మేము మొయ్యని బరువును వయసుడిగిన నువ్వు మోయగలవా" (ఆ.పి.:8)

**/ర/ రకార సంయుక్త హల్లులు**

/రక/ అర్కపట్టి: "బుద్ధి ఎరికైం దగ్గర్నుంచి అర్కపట్టి గట్టినంగాని, గివన్ని మాకు తెలువవ్" (అడవి:92)

/రగ/ తిర్గచ్చినవు: "పొద్దుందాక యెటానెండల గుట్టనక శెట్టనక తిర్గీ తిర్గచ్చినవు రా బిడ్డ! రా తల్లి అన్నది"(జె.యి.:11)

/రచ/ సవర్చినందుకు: "ఒరే మొగులయ్య ఈ పీకులాటెందుకు గానీ గిన్ని దినాలు నిన్ను సాది సవర్చినందుకు మీ పెద్దనాయిన నీ నాయిన పాళ్ళకేని సగం పాలు తీసుకొని సగం నీకిచ్చిండు" (వొయినం:101)

/రజ/ దవుర్జన్యం: "ఎంత దవుర్జన్యం! మత పిశాచం తాండవిస్తూందనుకున్నాడు పాణి" (చి.దే.:41)

/రట/ తెల్లార్టప్పటికి: "ఓర్నియమ్మ ఏందిరో తెల్లార్టప్పటికి మా ఆడకట్టు కొచ్చి కుక్క జస్తె ఈల్లకేంది" (కక్క:108)

/రణ/ కర్ణపోరింటికి: "కర్ణపోరింటికి పోయొచ్చిన్రా" (చి.దే.:61)

/రత/ నేర్తడే: "గాడ్దిగ్గాడ్ది, పదకొండేండ్లెల్లిన పన్నెండేండ్ల గూటం యే నేర్తడే" (జె.యి.:17)

/రద/ అదుర్దతోని: "మాఘమాసపు సలిగాలి ఎండపొడకు భయపడి తాటిమట్టల సందుల్ల దాక్కోని మల్ల నమ్మకం సిక్కక ఓ తాటిసెట్టు మీన్నుంచి మరో తాడిసెట్టుమీనికి అదుర్దతోని ఉరుకుతుంది" (అ.రా.సా.–1:51)

/రన/ చిర్నవ్వు: "చిన్నప్పట్నించి అవ్వతో ఆడిపాడిన తాతకీ సిగ్గెందుకయ్యిందో అర్థం అయ్యి పెదవులపై చిర్నవ్వు వెలిసింది" (వొయినం:19)

/రప/ కూర్పట్లు: "కట్టెబట్టుకోనొచ్చిన ఓ ముసలోడు నాత్రి బాగోతం ఉంది నిద్రబట్టకుంట ఉప్పురాళ్ళు కీసల బోసుకొని నీ యేసముతోనేనాయే ఆటకమ్మేది కూర్పట్లు బడి ఆటసెడగొట్టేర అన్నడు" (కక్క:113)

/రబ/ ఉర్బేట్టుకొనే: "పకీరయ్య ఉర్బేట్టుకొనే సచ్చె ఇంక కిర్కిరేముంది" (కక్క:80)

/రమ/ మర్మాన్ని: "ఫలక్‌నుమా పోయే దారిల ఇంజన్‌బౌలీ నీళ్ళలోతు తనకేదో మాయను, మర్మాన్ని బోధిస్తున్నట్లు తోచేది" (స.హై.:76)

/రయ/ మర్యాదస్తులట: "మొదటి భార్య కాన్పు కష్టమై చనిపోయిందట. పుట్టిన పిల్ల బాగానే ఉందట. మంచి మర్యాదస్తులట" (ఆ.పి.:105)

/రర/ ఎర్రసెన్న గడ్డలు: "తీగమోదు గడ్డలు, ఎర్రసెన్న గడ్డలు భూచక్రం గడ్డలు తిన్నారు" (అడవి:152)

/రల/ ఉర్లనే: "శివరాత్రప్పుడు నేనూ మా అత్తగారింటికి పోయినా నేనూ ఉర్లనే లేను యింగ నిన్న గూడా సేండ్లో ఎద్దుపడిందని కొట్టొస్తే నన్ను పట్టుకుని ఉట్టిగనే కొట్టింది నా తప్పేంతుందో తెల్సుకోక మీరు గూడా నన్ను కొట్టింద్రు, అంటూ మొసలి కన్నీరు కార్చాడు" (వొయినం:178)

/రవ/ కుర్వమీకెల్లి: "కుర్వమీకెల్లి అడివంత కండ్లవడ్తున్నది" (ము.ప.:53)

/రశ/ నేర్శినోన్ని: "మీరు పోతరా? పోరా నేను బాగోతం నేర్శినోన్ని" (కక్క:111)

/రష/ ఆకర్షణ: "నీవు పూర్వజన్మలో గంధర్వాంగనవు కాకుంటే ఇంత అందమూ, ఇంత ఆకర్షణ ఉంటాయా" (చి.దే.:121)

/రస/ నర్సవ్వా: "బిడ్డా నర్సవ్వా! ఇనుపమూతి కాకుల్ల నిన్నిడిసిపోతన్న. మీ అయ్య సావంగ కండ్లార సూసిన" (అ.రా.సా.-1:98)

/రహ/ కర్హత: "నో...నో... నా కందు కర్హత లేదు" (ఆ.పి.:32)

**/ల/ లకార సంయుక్త హల్లులు**

/లక/ పల్కవూ: "పల్కవూ అంటూ ఉరిమిండు లచ్మయ్య" (ము.ప.:15)

/లగ/ బల్గమంత: "బల్గమంత జమై ముసల్ది కావిశబడ్డ దిన్సంత తెచ్చింద్రు ఎద్దుకార్జం, ఉలువకాయ, పుటికెపచ్చలు, తున్కలు ఉడికిచ్చింద్రు" (కక్క:8)

/లచ/ పల్చపల్చగా: "ఊర్లో అప్పటికే అందరు పనులకి వెళ్ళటంతో దార్ల జనం పల్చపల్చగా ఉన్నారు" (వొయినం:60)

/లజ/ మాటల్జెప్పుడే: "ఆడ ఇచ్చేదేం లేదు. ఉట్టిగ మాటల్జెప్పుడే" (అడవి:150)

/లట/ ఉల్టపల్ట: "పోలీసులు పేల్చిన తూటా జీపు టైరుకు తగిలి అది ఉల్టపల్ట అయింది" (స.హై.:154)

/లత/ ఎల్తదా: "కోమటోడు సేతులు ముంగట బెట్టుకొని కూకుంటె ఎల్తదా" (అ.రా.సా.-1:141)

/లద/ పట్టేల్దగ్గర్కి: "పట్టేల్దగ్గర్కి వొచ్చేటోండ్లు పటేలుకు పంచాతి మీర్జెప్పుటెట్టుంద్రు గిప్పుడు గదంత నాకెందుక్క గని మీరొచ్చినట్టు జెప్పమంట్రే" (కక్క:86)

/లన/ పటేల్నడ్గు: "లేదయ్యా నేన్లే నేలేను పెద్ద పటేల్నడ్గు" (కక్క:71)

/లప/ మల్పమన్నడుండి: "దొరొచ్చి బండి మల్పమన్నడుండి" (చి.దే.:38)

/లబ/ కాల్బలం: "సంకల్పం కోసం కదులుతున్న కాల్బలం" (స.హై.:45)

/లమ/ జల్మనోల్లు: "పిరంగోల్లు, తెల్లోల్లు, జల్మనోల్లు ఆల్ల దేశాలల్ల అందర్కీ సదువత్తదట" (జె.యి.:29)

/లయ/ బాల్యాన్ని: "ఆటపాటలతో, శారీరక వ్యాయామంతోటి పువ్వులాగ వికసించవలసిన బాల్యం, హరివిల్లులాగ మెరియవలసిన బాల్యాన్ని కంప్యూటర్ గేములకు, టీవీలలోని బూతప్రేత పిశాచాల సీరియళ్ళకు అప్పగిస్తున్నరు" (స.హై.:26)

/లర/ మల్రకుంట: "పక్కలకు సుపు మల్రకుంట, పోగు మీదనే కండ్లువెట్టి కండెలు వడ్తున్నది" (ము.ప.:26)

/లల/ సల్లగున్నై: "ఏది లేకున్నా రెక్కలు సల్లగున్నై గదా! వ్యవసాయ కూలీగా పంజెయ్యచ్చు" (ఆ.పి.:39)

/లవ/ తెల్వలే: "గిట్లయితదని నేనన్కొలేదే నిన్నటిది జెరంతా సార తాగిన నిషలో ఏమి తెల్వలే గిప్పడేం జెయ్యల్నే, అందరు నన్ను గలీజుగా సూస్తుంద్రు" (వొయినం:177)

/లశ/ ఆల్శెమైతట్టుంది: "దిగుదునా ఆల్శెమైతట్టుంది. దుంకుదునా బాగోతమాడే దుండె" (కక్క:112)

/లస/ పిల్సక: "ఊర్ల పిలగాండ్ల నందర్ని ఇట్ల కొలువులకెల్లి పిల్సక పోయి పని తమాము సత్తెనాశ్ శేస్తుంటే, మల్ల వానిమీద కోపమెక్కువయినది" (ము.ప.:21)

**/వ/ వకార సంయుక్త హల్లులు**

/వక/ సావ్కొచ్చినమా: "ఏయ్ నువూకుండయ్యా పెండ్లికొచ్చినమా? సావ్కొచ్చినమా? పంచాదేంది" (కక్క:9)

/వజ/ నువ్జెప్పినంక: "అయ్యా పటేల! నువ్జెప్పినంక మేం గాదంటమా" (కక్క:91)

/వత/ దేవ్తతోడు: "గా ముత్తాలమ్మ దేవ్తతోడు! నేన్ పవానం జెత్త" కుండతో కుండెడు సల్లటి నీళ్ళు మీదగుమ్మరించుకుండు ఆగమయ్య" (కక్క:19)

/వద/ నువ్దెచ్చిన: "అయ్యో! నువ్గాదులే, తాగ్బోతువి. నేనే తియ్యి నువ్దెచ్చిన కుండల్కు కుండలు కల్లు దాగి తందనాలాడుతున్న" (కక్క:55)

/వర/ తీవ్రనష్టాన్ని: "తనకు పంటలో వచ్చిన నష్టాన్ని పక్కకుపెట్టి మొగులయ్యకు వచ్చిన తీవ్రనష్టాన్ని చూసి విరగబడి నవ్వాడు సత్తయ్య" (వొయినం:115)

/వల/ సెవ్లకు: "సెవ్లకు జుమ్కాల్లెక్కనున్నది టోప్లి" (ము.ప.:59)

/వవ/ బువ్వతినక: "నేను కూడా బువ్వతినక రాజుకి టిఫిను దీస్కపోయినా" (వొయినం:177)

**/శ/ శకార సంయుక్త హల్లులు**

/శక/ వుశ్కెబోత్తె: "వుశ్కెబోత్తె రాలకుంట మంది పొరుగూర్లల్లకెల్లి గూడా సూడొచ్చింరు" (జె.యి.:44)

/శచ/ ఆశ్చర్యపడిందామె: "గింతాలప్పుడు నీకాడి కెందుకొచ్చిందు, అని ఆశ్చర్యపడిందామె" (వొయినం:164)

/శన/ అగజూశ్నవా: "అగజూశ్నవా అమీన్సాబ్! అగో గాల్లకు ఎవ్వల్నేర్పుతుంద్రోగని నీ ముంగల్నె ఎదురు దిర్గుతుండు కక్కడు" (కక్క:78)

/శబ/ కశ్బిశి: "ఇంగ బంతులు లేద్దామన్న సమ్యాన ఆగమయ్యకు కళెమ్మకు మళ్ళా కశ్బిశి అయ్యింది" (కక్క:8)

/శయ/ ఉద్దేశ్యముండె: "నాగ్గూడా అదే ఉద్దేశ్యముండె, కాని మా నాయనగారు రైల్వే శాఖలో గొప్ప యుద్యోగిగాయున్నందున వారి అభిమతం ప్రకారం ఇందు జేరవలసి వచ్చింది అన్నాడు" (జె.యి.:57)

**/ష/ షకార సంయుక్త హల్లులు**

/షక/ కుష్కయిన: "తరైన కుష్కయిన గ రెండెకురాలనరే కాదుంద్రి" (అ.రా.సా.-1:66)

/షట/ జెష్టక్కై: "ఈ దరిద్రం ముండ మా ఇంటి జెష్టక్కై కూచుందిరా దేవుడా'! గొంతుస్థాయి పెరుగుతూనే ఉంది." (ఆ.పి.:68)

/షమ/ దుష్మనీ: "వాడు మీతోని ఎక్కువ దుష్మనీ చెయ్యడు" (అడవి131)

**/స/ సకార సంయుక్త హల్లులు**

/సక/ దీస్కపోయింద్రు: "నెత్తిమీన అడ్లముల్లెబెట్టి గ నాత్రే పెయిల నుంచి సొడసొడ నెత్తురు కారంగ బొత్తయ్యను ఊల్లెకు దీస్కపోయింద్రు" (అ.రా.సా.-1:137)

/సట/ ఎవలిస్టమచ్చి: "ఎవలిస్టమచ్చి ఆల్లు అడవిని నరికి నాశనంచేస్తే ఇక మేం ఉండెందుకురా" (అడవి:92)

/సత/ బావుల్తవిస్తమన్నరు: "బావుల్తవిస్తమన్నరు. బంతులు పెట్తమన్నరు కాదుర" (చి.దే.:39)

/సద/ ముస్దాదు: "గక్కడ ముస్దాదు గట్టుకుంటుండు జూడు" (కక్క:89)

/సన/ జేస్నొల్లమే: "నేన్దినొచ్చిన ఇప్పుడెందుగ్గని మీ యంతున్నప్పుడు పస్ల పండ్గ జేస్నొల్లమే" (కక్క:4)

/సప/ పరస్పర: "నిజాం రాష్ట్రంలోని తెలుగువారిలో పరస్పర సహానుభూతి కలిగించి, వారి అభివృద్ధి కోసం ప్రయత్నించడం, సంఘాలను స్థాపించడం దాని ముఖ్య ఉద్దేశ్యాలు" (చి.దే.:42)

/సమ/ కిస్మత్తు: "ఏమన్నా ఎందుల్ల ఏమెరుగని నా బిడ్డను మీ సేతుల్ల పెడ్తె దాని కిస్మత్తు బాగలేక నెత్తిమీద నీడపాయె మీ పాలోళ్ళు దాని జిందగీతోటి ఆడుకుంటుంటేట్ల ఊకున్నవు" (వొయినం:183)

/సయ/ ఆలిస్యమైతే: "అగ్గోమల్ల రావేమయ్యో! రా! రా! ఆలిస్యమైతే నాకు నాల్గుతిట్లు దాకుతయ్..." (అ.రా.సా.-1:89)

/సర/ దస్రనాడే: "రొండు దినాలుంచుకొని దస్రనాడే సాల్లెకు వట్టిత్త" (జె.యి.:18)

/సల/ మస్లబెడుతుంది: "బొగ్గులు రాజేసి దానిమీద 'చా' కోసం డికాషన్ మస్లబెడుతుంది" (స.హై.:21)

/సవ/ ప్రజాస్వామ్యం: "అక్కడి ప్రజలు ప్రజాస్వామ్యం కావాలని పట్టువట్టిండ్రు" (ఆ.పి.:30)

/సస/ పిస్సమొకం: "యివ్వేం పిస్సమొకం మాటల్రో" (జె.యి.:17)

**/హ/ హకార సంయుక్త హల్లులు**

/హన/ మధ్యాహ్న సమయం: "మధ్యాహ్న సమయానికి మొగులయ్య కట్టెల మోపుతో ఇంటికి వచ్చి వాటిని గోడ వారగా పెట్టి మూడు రాళ్ళు తెచ్చి పొయ్యి రాజేశాడు" (వొయినం:52)

/హహ/ హహ్హా: "హహ్హా నేను దంచా, ఉహ్హా నేను దంచా" (వొయినం:144)

**2.6.1.10.2 మూడు హల్లుల సంయుక్తత**

తెలంగాణ మాండలిక నవలల్లో మూడు హల్లుల సంయుక్తత 'ణ, న, స' కార హల్లులలో తప్ప మిగతా హల్లులలో కనిపించదు.

**/ణ/ కార సంయుక్త హల్లులు**

ణటక ఇంట్కాడ: "మేకలను అడ్వికి గొట్క బోతాన్కి తయారైంది ఇంట్కాడ దానికుండ బుద్దిగాదు" (కక్క:42)

ణటర	దెచ్చుకుంట్రి: "గాడ పుట్టమన్ను దెచ్చుకోటాన్కి గల్సుంటమని కొత్తేసంతోటి పంచాతి దెచ్చుకుంట్రి ఇంగ బోర్రి" (కక్క:62)

ణడత	పండ్తడు: "నర్సయ్యంబడె తింటడు, నర్సయ్యంబడె పండ్తడు" (ము.ప.:89)

ణడర	సంద్ర: "కంచెనిండ కాలు గదల్నియ్యని సంద్ర తుమ్మలు రేగ్గంప మండలల్లుకొని తొవ్వంతా గప్పేస్నయ్" (కక్క:3)

ణడర	కోంద్ర: "ఎవడు కోంద్రలేసి దుక్కి దున్నితే ఆనిదే బూమి" (కొలిమి.:168)

ణడల	అండ్ల: "అండ్ల నుంచి పొగత్తలేదు" (కొలిమి.:69)

**/న/ కార సంయుక్త హల్లులు**

నదక	అంద్కని: "అంద్కని గిప్పుడాయన్ని గలతందుకని ఎల్లిన" (అడవి:28)

**/స/ కార సంయుక్త హల్లులు**

సతర	తాపీమేస్త్రీ: "తాపీమేస్త్రీ దగ్గర జువారీ కూలీగా పంజెయ్యచ్చు" (ఆ.పి.:39)

## 2.6.2 అజ్వర్ణ వ్యాప్తి (distribution of vowels)

### 2.6.2.1 పదాది

/అ/ అరవీసం: "ఆడవాళ్లు మగవాళ్లకంటె అరవీసం ఎక్కువనేగాని తక్కువగాదనే రోజులివి" (ఆ.పి.:7)

అవ్వను: "గా సుద్ది పోనీ తాతా ముందుగాళ్ళ గిదిజెప్పు నువ్వు మా అవ్వను జూసే పెండ్లి చేస్కున్నావా" (వొయినం:18)

/ఆ/ ఆల్ల: "ఆల్ల కెందుకింత బుగులు! అదేమి మింగుతదని?" (జె.యి.:33)

ఆటెన్క: "గట్ల ఆటెన్క అడుగులేసుకుంట గునాయించుకుంట నదుత్తన్నతని ఈడు ముప్పయైదు ఏండ్లుండచ్చు" (అ.రా.సా.–1:52)

/ఇ/ ఇయ్యేటి: "నర్సింహం ఇయ్యేటి పంట గురించి కలలు కనుకుంట" (అ.రా.సా.–1:53)

ఇర్గవడ్తది: "మనం ఏం మాట్లాడినా ఆడి మీదనే ఇర్గవడ్తది గానీ బుడ్డోడివైనా నీ బుర్రల గిన్నిసుద్దులున్నాయిరా అంటూ పెద్దయ్య ముసిముసి నవ్వులు నవ్వాడు" (వొయినం:59)

/ఈ/ ఈ పిల్ల: "అబ్బో ఈ పిల్ల పిడుగోలెనే ఉంది అని గొణుక్కుంటూ బయటికెళ్ళిపోయాడు" (ఆ.పి.:21)

ఈనెలు: "నేను ఇంకా అప్పుడే సావనుగదా! అని నవ్వుతూ ఈనెలు తీసిన తమలపాకులను పక్కన పెట్టాడు" (అడవి:55)

/ఉ/ ఉరుకుతది: "రెక్క సాయముంటె ఉరుకుతది" (అ.రా.సా.–1:118)

ఉగ్గపడ్తాం: "అన్నా గిప్పుడైతే నాట్లు పడ్డయి సత్తెన్న పొలం ఇయ్యమని అడ్గడు. కోతలైనంకా దీన్ని ఎట్ల కెలుకుతడో సూద్దాం అంతవరకు ఉగ్గపడ్తాం" (వొయినం:97)

/ఊ/ ఊకున్నడా: "సెంద్రయ్య ఊకున్నడా? పిలగాండ్లు సదుకునీకిబోతె తప్పునా మామ అంటడిగిండు" (ము.ప.:16)

ఊకో: "శమగుణాలు కష్టసుఖాలు సిన్నపిల్లవు నీకేం సమజైతయి బిడ్డా నువ్వు ఊకో" (వొయినం:33)

/ఎ/ ఎన్కకు: "దునియా అంత ముందుకు పోతుంటే మనం దయ్యాలోలె ఎన్కకు వోదామా" (ఆ.పి.:8)

ఎన్కపోవుడు: "గవన్ని మన కులంల ఉన్నయే ఉంచుకొనుడు, ఎన్కపోవుడు, అయితుంటయి బోతుంటయ్ జీవితాలు ఆగం గాకుంట మట్కు పంచాత్జేసి పాయ మాలేసుడో ఇద్దర్కి అంటగట్టుడో జర్గుతది" (కక్క:51)

/ఏ/ ఏన్గబలం: "నా బిడ్డను పెండ్లి సేస్కుంటవా, నివ్వు సేస్కుంటె నాకు ఏన్గబలం రాములు" (ము.ప.:142)

ఏడాది: "ప్రతి ఏడాది సర్కారు చింతల్ను వేలం వెయ్యాలి" (చి.దే.:25)

/ఒ/ ఒడ్డుకేసిన: "అనుపమ కళ్లు ఒడ్డుకేసిన చేపల్లాగైనై" (ఆ.పి.:55)

ఒక్కతాన: "దార్ల ఒక్కతాన, మంచినీల్ల బాయితాన కర్ణెకాయల పెట్టునీడల కూసోని ఈదమ్మ కట్టిచ్చిన సద్ది తిన్నడు" (ము.ప.:126)

/ఓ/ ఓర్చుకోలేదు: "సాటి మనుషులు చేస్తున్న నైచ్యం చూస్తుంటే మనిషన్న వాడెవడూ ఓర్చుకోలేదు" (అడవి:129)

ఓనగాయలు: "సింతసెట్లెక్కి సింతసిగురు తెంపుకున్నం ఓనగాయలు కోసుకున్నం. (వొయినం:19)

### 2.6.2.2 పదమధ్య

/అ/ ఊకనే: "మా తమ్ముడేమి ఊకనే అలుగలే మీ సెల్లెలు ఏమన్నదో అందుకనే వాడు అలిగిండు అంటూ ముత్తమ్మ రెట్టించింది" (వొయినం:41)

కొయ్యకాల్లు: "వరిపంట కోసిన తర్వాత మిగిలిన మొదళ్ళు. ముసల్ది సవుట పొలాలల్ల వొరిగోశ్న కొయ్యకాలల్ల పర్గేరి సంకల సారెడు సారెడు వొరి గొల్సులు జోరబొంతల ముద్సుకుని" (కక్క:2)

/ఆ/ కొరాడంత: = పశువులకు గడ్డి వేసే స్థలం. "ఏంద్రో గిప్పుడు పొద్దెక్కిందా సుద్రా పసుల చూడు కొరాడంత ఇర్గదొక్కి ఎట్ల ఆగమాగం జేస్నయో!." (కక్క:11)

నీలాడింది: "మొన్న తెల్లవారుజామున నీలమ్మ నీలాడింది" (వొయినం:82)

/ఇ/ నీరటికాడు: "కట్టకింది పొలంల కాలువకు ముద్దగడ్తన్న నీరటికాడు నొసలుకు సెయ్యడ్డంబెట్టి కట్టమీనికి సూసిండు" (అ.రా.సా.-1:82)

ఆడికెల్లి: "ఆడికెల్లి నల్లమలల్ల సిర్సెయిలంకు బొయ్యారం లంగ తొవ్వున్నది" (ము.ప.:55)

/ఈ/ ఎల్లదీత్తరు: "మీకింట్ల కోప్మొచ్చిన బైటకోప్మొచ్చినా బత్కలేని మాఅసుంటి జీతగాల్లమీన ఎల్లదీత్తరు మా ఉస్రు ఎన్నాల్లకైనా తగ్లబోద్దా" (కక్క:11)

బాకీదారు: "అమ్మాబాపులు కథలు చెప్పే విషయంలో వానికి బాకీదారులైపోయినారు" (స.హై.:18)

/ఉ/ ఒచ్చుటం: = రావటం. "ఒచ్చుటం ఒచ్చుటమే రచ్చబండ ఎక్కి కూసుండ్రు అదికార్ల పక్కన పర్చయం జేసుకుండ్రు. ఏవండి గింతగనమని సెప్పంపితే రాకపోతిరి పొద్దొంగే యాలైంది" (కక్క:117)

ఆగుండ్రి: = ఆగండి. "ఒక పని జేయుండ్లి, ఇన్నేండ్లు ఆగిండ్లు. ఇంకా ఓ యాడాది రెండేండ్లు ఆగుండ్రి" (అడవి:56)

/ఊ/ గుంటూర్ల: "ఆందర దిక్కున సీరాల్ల, గుంటూర్ల, ఎంకటగిర్ల, దర్మారంల, ఔరు-వరంగల్ల, మన పట్నంల-నేతగాండ్లంత కల్సి సంగాలు వెట్టుకున్నరు" (ము.ప.:68)

టుంగుటూయల్ల: "కడుపుల సల్ల కదలకుండా టుంగుటూయల్ల కూకోని, ఆకులు నమ్ముకుంట యాపారం జేసుకోవచ్చు" (అడవి:39)

/ఎ/ అంచెగట్కొని: = నడుముకు కట్టుకొను. "పాత్చేట అంచెగట్కొని అయ్యమ్మ వొత్తున్న కొద్ది తంగెడాకుల్మీన బంగ రెక్కలు (రింగన్నపుర్గులు) గదుల్తున్నట్టుండే" (కక్క:2)

నరిగెపడి: = పొట్టి, మరుగుజ్జు. ఈ సందర్భంలో తగ్గడం, తలవంచడం అనే అర్థం. "అది జరుగనిపని. నా బొందిల పానముండంగ గట్ల నరిగెపడి సావ. (అ.రా.సా.-1:117)

/ఏ/ గింతేళ్ళ: = ఇంత సమయం. "గింతేళ్ళయ్యింది పండుకోక యింకేం జేస్తున్నవు యింట్లకు రా అని పలుకరించాడు" (వొయినం:46)

కొల్లేగ: = కోడే, లేగదూడ. "చూస్తుండగానే ఆవుకు సుఖప్రసవమయింది. కొల్లేగ పుట్టింది" (అడవి:125)

/ఒ/ యాష్టొచ్చింది: "గ్గా ఇల్లు శాన దవ్వున్నది. గల్లిలు గిట్ట నడ్సుకుంట బోయెవరకు శాన యాష్టొచ్చింది" (ము.ప.:30)

కోట్లాడొచ్చినాంరా: "అరే ఎల్లిగా నీవేందిరా బై. మనం మొగిలిగాని పంపకాలంటె వచ్చినంగానీ కోట్లాడొచ్చినాంరా అయినా వాళ్ళు యిద్దరు మనోళ్ళైనాయె" (వొయినం:57)

/ఓ/ కోడిపుంజోల్గె: = కోడిపుంజువలె. "దెహె నర్సయ్యా ఉసిల్లు బుక్కిన కోడిపుంజోల్గె ఎగుర్తన్నవ్ గీడ మామీనెగురుతేమత్తది" (అ.రా.సా.-1:58)

గొంచబోయిండు: = తీసుకపోయిండు, "నర్సయ్య సెంద్రయ్యనుగూడ గొంచబోయిండు" (ము.ప.:83)

### 2.6.2.3 పదాంత

/అ/ అగ్గెజాముల: = తెల్లవారుజామున. "అగ్గెజాముల మోటగట్ట బోయిన్నుంండ్రి" (అ.రా.సా.-1: 66)

అటెంక: = ఆ తరువాత. "అటెంక మీకాడ సెప్పద్దనుకోండ్రి" (అ.రా.సా.-1:121)

/ఆ/ అదనా: = హీనులైన. "అదనా లంబాడీవాళ్ళు పోలీసుల మీదపడి కొద్తరా దాన్ని చెరిస్తే ఎవరి తాతకు చెప్పుకుంటారో చూతాం అనుకున్నాడు" (చి.దే.:70)

కుడుకా: = ఎండు కొబ్బర. "చివరిగా కొన్ని బియ్యంతో ఒక కుడుకా కజ్జరపండు ఆకు వక్కా ఏసి కొంగు చివరన కట్టాకా నీలమ్మను తీస్కుకెళ్ళి ఎడ్లబండిల కూర్చోపెట్టారు" (వొయినం:36)

/ఇ/ ఊడబీకి: = ఊడేటట్టు పెరకడం. "సేతులున్న మట్టిముద్ద దట్టకు సరిసి కాలువల సేతులు కడుక్కొని తల రుమాలు ఊడబీకి భుజం మీనేసుకొని ఆదర బాదర కట్టమీని కురికచ్చిండు" (అ.రా.సా.-1:82)

ఒరిగి: = ఆనుకొని. "మెల్లిగా లేచి వసారాలోకి నడిచి గోడకొరిగి కూచుంది సుగుణ." (ఆ.పి.:138)

/ఈ/ అందరికీ: "అందరకీ చాయిలందిన తర్వాత గ్లాసులు ఖాళీ చేసి వరండాలోకొచ్చారు" (ఆ.పి.:32)

గుంజినాగానీ: "రమ్మని సెయ్యి వట్టి గుంజినాగానీ అది శరంతోటి ఉర్కిపోతుండే" (వొయినం:19)

గురించీ: "శ్రమ ఏముందండీ? తెలుగును గురించీ ఇంత శ్రద్ధగా తెల్సుకోవాలనుకునేవారు కరువు ఈ రాజ్యంలో" (చి.దే.:44)

/ఉ/ మూడొద్దులకు: "రక్తం బట్టల మూట దీస్కొని కుంటలకెల్ల బోయిండు పకీరుతాత మూడొద్దులకు ముసల్ది రానే వొచ్చింది." (కక్క:39)

కూడు: = తిండి, బువ్వ, అన్నం. "ఏమో... జైలు కూడు ఎన్నేండ్లు దినాలెనో" (ఆ.పి.:148)

/ఊ/ ఏరుకూ: = వాగు "ఎట్లొస్త చెల్లెలా ఏరడ్డమాయే ఏరుకూ ఎనకల్లె తోటడ్డమాయె తోటకు తొంబయి తలుపు లడ్డమాయె" (ము.ప.:62)

తుడుచుకుంటూ: "నోరెల్లబెట్టి నుదుటిమీది చెమట తుడుచుకుంటూ 'అట్లనా' అన్నాడతను" (ఆ.పి.:32)

/ఎ/ ఆమెకోసానికె: "ఎట్లన్నగాని ఈ సీర ముత్తాల్దె. ఆమెకోసానికె నేసిన" (ము.ప.:153)

పొల్లుండె = పొల్ల+ఉండె=అమ్మాయి ఉన్నది. "పకీరయ్యకు పెండ్లికెద్గిన పొల్లుండె లగ్గం బెట్కుంటాన్కి పంచాంగాన్కి గీడ్కీ వొత్తున్నట్టుందని ఎదురుంగ బోయిండు ముత్తయ్య" (కక్క:57)

/ఏ/ వెనుకే: "గేట్లోంచి బండి వచ్చేసింది. దాని వెనుకే వీణ మోసుకొని ఒక మనిషి వచ్చాడు" (చి.దే.:46)

పడాలే: "మీతోటి మేమెందుకు మాటలు పడాలే సెప్పు" (వొయినం:181)

/ఒ/ యాదికుంచుకొ: "రేప్పంచాయితి యాదికుంచుకో" (అ.రా.సా.–1:86)

ఎవడెసొంటోడొ: "మనిషిని సూస్తనే ఎవడెసొంటోడొ గుర్తువట్టగల్తడు" (ము.ప.:20)

/ఓ/ నాశ్నమైతడో: "గాడంతేలేయ్యా గాడెన్నడు తాశిల్దల్గి నాశ్నమైతడో" (కక్క:18)

నీకొరకెవలో: "అన్నా! నీకొరకెవలో వచ్చింద్రు" (ఆ.పి.:11)

## 2.7 వర్ణాంతరత (phonemic variation)

"సాధారణంగా ఒక భాషను వ్యవహరించేవారు ఆ భాషలోని వర్ణాలనుసారంగా ధ్వని భేదాలని విభజించి గ్రహిస్తూ ఉంటారు. అంటే రెండు ధ్వనుల మధ్య భేదకత్వం ఉంటే వాటి భేదాన్ని ప్రయత్న రహితంగానే గుర్తించగలుగుతారు. రెండు ధ్వనుల మధ్య భేదకత్వం లేకపోతే వాటి మధ్య భేదం చెవులకు వినబడుతున్నా గుర్తించలేరు. అటువంటి రెండు ధ్వనులనీ ఒకటిగానే పరిగణిస్తారు." (సుబ్రహ్మణ్యం,పి.యస్. 1997:49). ఇలా ప్రయత్న రహితంగా వేరువేరు ధ్వనులుగా గుర్తించబడిన వర్ణాలు అర్థభేదం లేకుండానే తెలుగులో కొన్ని పదాల్లో రావటం కనిపిస్తోంది. దీన్నే వర్ణాంతరత (phonemic variation) అంటారు. ఈ రూప భేదాలు;

అ) అచ్చుల హ్రస్వ, దీర్ఘ అంతరత వల్లగానీ,

ఆ) హల్లుల ద్విరుక్త, అద్విరుక్త అంతరతవల్లగానీ,

ఇ) సమీపోచ్చారణ గల స్వర, వ్యంజన భేదాలవల్లగానీ,

ఈ) కొన్ని వర్ణాలు అదనంగా వచ్చిచేరటంవల్లగానీ,

ఉ) కొన్ని వర్ణాలు లోపించటంవల్లగానీ ఏర్పడుతాయి.

### 2.7.1 హ్రస్వ-దీర్ఘ అంతరత (variation of short and long vowels)

మౌఖిక భాషకు ఉండే 'కాకువు', త్వరిత ఉచ్చారణాలక్షణంవల్ల వ్యవహర్తలు హ్రస్వ, దీర్ఘ అచ్చులను, అచ్చుల గుణంలో గల భేదాలను, అర్థభేదం లేకుండా విరివిరిగా, అప్రయత్నంగానే ఉచ్చరిస్తుంటారు. తెలంగాణ మాండలిక నవలల్లో కూడా ఈ లక్షణం ప్రవర్తిల్లి, హ్రస్వ, దీర్ఘాలమధ్య, అచ్చుల గుణాల మధ్య ఇటువంటి అంతరం ఏర్పడినట్లు గమనించవచ్చు. కనుక మౌఖిక భాష విషయంలో అంతగా ప్రాధాన్యంలేని ఈ లక్షణానికి కొన్ని ఉదాహరణలను ఈ కింద ఇవ్వడమైంది.

/అఆ/

అ    శాన: "గదంత శాన పెద్ద కతలే, తింటుండు, చెప్త అంది" (చి.దే.:100)

ఆ    శానా: "అక్కడ మా కులపోల్లు యాపారం జేసుకుంట శానా ఏండ్లబట్టి వుంటన్నరు" (అడవి:25)

/ఇఈ/

ఇ    గి: "అవునే అన్నా గి దినాలల్ల సత్తెన్న తోటి తిర్గవడ్తి ఇంగనాకు తీరికేడిది" (వొయినం:94)

ఈ    గీ: "గీ అడ్వికున్నంత బార్గునం ఉందె నీకు "(కక్క:46)

/ఒఓ/

ఒ    ఒ: "నాత్రినాత్రి ఒ మొగడు లేన్దానింట్కి సీకట్ల వొత్తుండంటె ఇంగ ఏం పనుంటదో" (కక్క:19)

ఓ    ఓ: "దొర సికిలేటు ముట్టిచ్చిండు, మల్ల అందరిని ఓ పారి సూసిండు" (అ.రా.సా.-1:91)

### 2.7.2 అచ్చుల గుణంలో అంతరత (variation of vowel quality)

అ-/ఎ

చీర>చీరె "నీలమ్మ ఎదురుగా సత్తయ్య ఎల్లయ్యలు నిలబడి చప్పట్లు చరుస్తూ కన్పించేసరికి సిగ్గుతో చితికిపోతూ అస్తవ్యస్థంగా ఉన్న చీరను గబుక్కున సర్దుకుంటూ రెండుచేతుల్లో ముఖం దాచుకుంది" (వొయినం:158)

"ఆ చీరె కట్టుకుంటే మబ్బుల్ల మెరుపోలె ఉన్నదనుకోరి చిందొరసాని" (చి.దే.:56)

ఇ–/ఎ

మరి>మరె

"మరి అంతా తెల్సిగూడ నీలమ్మ ఎదురుగా ఉన్నా తనకెందుకు చూడలేదు" (వొయినం:19)

"నాకు జెరం బట్టింది తున్క లొద్దంటిగ మరి ఎవ్వలికిద్దామని ఏంచుతున్నవ్? మర్రి బేరెడాకు దీసి మరెవ్వల్కో జెప్పన్నడు" (కక్క:53)

–అ–/–ఒ

వయసు>వొయిసు

"ఆదిమర్మన్న అయ్యమ్మకు,, నెత్తి నెంట్కలు గాల్కి సుట్టుకుంటుంటే వయసుడ్గుతున్న ముసల్ది పాచ్చేట.."(కక్క:2)

"కోట్లాట కతమైంది, కాని జిందగీ కతం కాలే. నీ బిడ్డ నా ఒయిసు పిల్ల సుట్టు అందరం ఉండంగనే గిట్ల జర్గువట్టే" (వొయినం:185)

## 2.7.3 హల్లుల వర్ణాంతరత (variation of consonants)

శ–/స– శాన: "ఇరల్ సౌకారి నా కెరికేనే. ఆయనది శాన పెద్ద దుకానం" (అడవి:28)

సాన: "ఎద్దు తోలు ఎట్లొలుస్తనో నీకెర్కేగ అగో గదె సీకట్ల మాట సాన దూరమినొత్తది సట్న బోయి నిద్రబో" (కక్క:54)

న–/మ– నిర్ప: "ఏందేఇది కారమా? పచ్చలుపచ్చలు నిర్పకాయలున్నట్టే వుంది నూరలేదా"? (కక్క:15)

మిర్ప: "ఉప్పు మిర్పకాయలమ్ముకునేటోడ్ని. నాతాన యాడున్నదుండి అంత సామాను" (చి.దే.:66)

డ–/ద– డప్పు: "నేను తాగుత. లెల్లెపాటలు పాడుకుంట దప్పు బుజానేసుకొని ఎగురుత. నువ్వేవనివిరా లంజకొడుక? నన్ను మందలియ్య" (అ.రా.సా.–1:136)

–య/–వ అయి: "అయి పెద్ద పెద్ద సెట్లు అవిటిని కొట్టే ఇజాజత్ నీకు లేదు" (అడవి:81)

అవి: "ఇంగో మొగడు రూపాలు దెచ్చిస్తుండంటే అవి ఆ పోరియని తెల్సిగూడా నువ్వు ఇంట్లకు ఖర్చుజేసుకోనికి గింతనన్నా సిగ్గుశరం ఉండాలే" (వొయినం:180)

-ట-/-స- ఇటువంటి: "ఇటువంటి ఇంకో విషాదగాథే పార్టీలది" (స.హై.:

ఇసొంటి: "ఇసొంటి దినం కోసానికె మీనాయన దేవులాడిండు సెంద్రయ్యా ! అన్నది సుంకులమ్మ" (ము.ప.:132)

-ర-/-ల- ముందర: "వాళ్ళ ముందర నడుస్తున్న పెద్దయ్య వెనక్కు తిరిగి ఓ పోరల్లారా ఆడి పొలం వాడు ఏమన్నా జేస్కుంటడు ఎట్లన్నా పంచుకుంటడు మనం ఏం అనొద్దు కొడ్కా" (వొయినం:59)

ముందల: "కడాయి గడ్డపార చింత బర్గులు తీస్కొచ్చి కలెమ్మ ముందల బెట్టింద్రు" (కక్క:21)

-గ-/-ద- ముంగల: "గుడిముంగల పెద్ద నెగడు లేంగనే అందరు సుట్టు కూసున్రు" (ము.ప.:53)

ముందల: "ఇగో నీ బిడ్డ ముందలనే ఉన్నదిగా అడ్గుంద్రి" (వొయినం:54)

ద-/న- మీద: "ఇంతట్లకే కరంటు బుగ్గలు మలిగిపోయినయ్. గుడ్డిఎన్నీల మీద మబ్బులు కప్పినయ్" (అ.రా.సా.-1:173)

మీన: "ఎవ్వల్ జచ్చినా బత్కినా పసులగాసే జీతం తప్పదాయె గాటి మీన ఎడ్లకు తలుగు తగిలిచ్చి" (కక్క:6)

### 2.7.4 హల్లుల ద్విరుక్త-అద్విరుక్త అంతరత (variation of geminate/non-geminate)

ద్ద/ద పెద్ద: "పెద్ద పెద్ద దొరల జీతాలు యెన్నేయిలున్న మల్లా అప్పులంగడేనట" (జె.యి.:51)

పెద: "ఆకిట్లనుంచే ఎగురుకుంటచ్చి పెదపోశమ్మ పూనినట్టు అత్తత్తెనే ఎగబడి కొడ్తండు" (అ.రా.సా.-1:63)

న్న/న పోరన్ని: "ఎట్లనన్నజేసి ఆ పోరన్ని ఇడ్సవెట్టుండ్లి" (అడవి:114)

పోరని: "నా పోరని మీదొట్టెసి సెప్తున్న నేనీ ఊరెళ్ళిబోను నన్నెట్ల ఎల్లగొడ్తరొ ఎల్ల గొట్టుండ్రి నా మొగని మాయిముంత గీ ఊల్లెలేద? పుర్దు బోసిన గడ్డ ఈడగాద నాపోరన్ది, కలెమ్మ సమ్జాయించుకొని సెప్పింది" (కక్క:21)

ప్పు/ప అప్పుడు: "ముగ్గుర్ని బాయిల మునిగి పచ్చిబట్టల తోటి ఎల్లమ్మ గుడిలకు జోగ్రమను అప్పుడు తప్పులు ఎవలదైతే ఆ అమ్మ ఆళ్ళకు శిక్ష ఏస్తది నాయమేదో అన్నాళమేదో కాలమే మన కండ్లముందుంటది" (వొయినం:180)

అపుడు: "మీ పేరు కూనపులోండ్లంట ఎట్లొచ్చింది? అంటడిగిందు సెంద్రయ్య . అపుడు కూనపులాయన సెప్పిండు" (ము.ప.:150)

ద్ర/ర అద్ర: "పదుండ్రి అద్రలకి" అని ఫిడేలు పెట్టె పట్టుకొని ముందుకు నడిచాడు ఎంకటి" (చి.దే.:15)

అర: "తలుపులు లేని అరలు. అండ్ల పుస్తకాలు. డైరీలు. పాత పేపర్లు కట్టలు కట్టలుగ వున్నై" (స.హై.:98)

ల్లు/ల నీల్లు: "గన్ని దినాల్నించి సక్కగ నోట్లె నీల్లుబొయ్యని మాదిగోళ్లు మొకాల్లగట్కుంట కండ్లనీల్లు బెడ్తున్న పెండ్లాలన్జూసిండ్రు" (కక్క:75)

నీలు: "ముత్తాలు కండ్లల నీలు దిరిగినది" (ము.ప.:138)

## 2.8 ధ్వని పరిణామాలు (phonetic changes)

### 2.8.1 పరిహార దీర్ఘత (హల్లోపకృత స్వర దీర్ఘత) (compensatory lengthening)

**అ) అనునాసికాంతాలుగా ఉన్న నామాలపై బహువచన ప్రత్యయం –లు చేరగా, నిరనునాసికాంతమై, తత్పూర్వ హ్రస్వానికి దీర్ఘం వస్తుంది. ఇది వైకల్పికం.**

లోపం వచ్చిన రూపాలు:

జనం+లు=జనాలు "జరుగుతున్న గొడవంతా చూసి నీలమ్మ నిశ్చేష్టురాలైంది. చుట్టుపక్కల జనాలు ఈ గొడవని ప్రేక్షకుల్లా చూస్తున్నారు" (వొయినం:51)

పొలం+లు=పొలాలు "మన పొలాలు మనం అమ్ముకుందాం గట్ల కాదంటవా ఇంగనీ ఇష్టం నువ్వు ఎట్లాన్నజేసుకో నీ మర్జి నేనైతే పక్కకు జర్గుతున్న, అని ఎల్లయ్య

వెళ్ళిపోయేసరికి సత్తెయ్య రెక్కలు తెగిన పక్షిలా డీలా పడ్డాడు" (వొయినం:193)

తరం+లు=తరాలు "గీ దొరలు మనా పానాలు తోడుక తింటండ్రు. మన ఏడుపులు దాకి పిల్ల పిల్లతరాలు నాశిడమై పోతరు" (అ.రా.సా.-1:101)

పానం+లు=పానాలు "పానాలుదీస్త అన్నడు రుశి. కండ్లు ఎఱ్రగయినయి" (ము.ప.:107)

లోపం రాని రూపాలు:

**ఆ) కొన్నిచోట్ల పద మధ్య, పదాంత వర్ణాలకు లోపం వచ్చి, తత్పూర్వ హ్రస్వాలు దీర్ఘాన్ని పొందడం. మరికొన్ని పదాల్లో పదమధ్య హకారం లోపించి, తత్పూర్వ హ్రస్వానికి దీర్ఘం రావడం ఈ ప్రక్రియలో కనిపిస్తుంది**

అక్కడ>ఆడ "అమ్మ అందరు నన్ను కన్నబిడ్డలెక్క జూస్తరు ఆల్లే నా అండ ఉండకుంటే గిన్ని దినాలు ఆడ టికాయిస్తున్నా" (వొయినం:145)

గ్రహచారం>గాచారం "నీకాడ అవద్దమెందుకు గిద్దెకు అయిదు రూపాలు అసలుకే లుక్సాను బెట్టుకొని మొన్న బీట్లపారబోసిన ఏల్లర ఏల్ల ఇయ్యేదు గాశారం మంచిగ లేదు" (అ.రా.సా.-1:141)

పదా>పా "అక్కా పా అక్కా యింక ఎంతసేపు గిట్లుంటవు పురుగుపుట్ర ఉంటది పా" (వొయినం:175)

రూపాయలు>రూపాలు "బెత్తారం కరకర పొద్దుపొద్వంగ పంగ్డి మైశమ్మ చెట్టుకాడ పంచాతి బెట్టి, చెరెయ్యి రూపాలు గట్టింద్రు" (కక్క:18)

సలహా>సలా "ఆడీడ సెప్పుకోంగ ఎవడో సలా సెప్పిండు పోలీసోల్ల గలువుమని" (అ.రా.సా.-1:103)

## 2.8.2 పదాది హల్లోపం (loss of the word initial consonant)

లోపించని రూపం:

వాడు "రేపు రాజుగాన్ని దుకానానికి తీస్కపోయి ఆని ఇష్టంవచ్చినంతా తాపియ్యి వాడు మంచి మూడులున్నది సూసి మనం సోంచాంచిన సుద్ది సెప్పాలా" (వొయినం:150)

లోపించని రూపం:

ఆడు "ఆడు మందబలం సూసుకొని కుక్కమొరిగినట్టు దొరబలం సూసుకొనే మీదెగబడె" (అ.రా.సా.–1:76)

### 2.8.3 పద మధ్యాక్షర లోపం (loss of medial syllable)

లోపించని రూపాలు:

పంచాయతి "పంచాయతి ఆపీసుతాన పత్రికలు, పుస్తకాలు గిట్ట సదుకునేడి గ్రంతాలయం పెట్టిపిచ్చిన్రు" (ము.ప.:134)

రూపాయలు "మా నాయిన ఏంజేసిండో ఏమో, వారం రోజులల్ల ఐదువేల రూపాయలు దెచ్చి దుర్గమ్మ చేతుల వోశిండు" (ఆ.పి.:64)

లోపించిన రూపాలు:

పంచాతి "గిప్పట్నించి పటేండ్ల సూదరోండ్ల జోల్కి పోవొద్దని కాయితం మీన రాపిచ్చి సంత్కం జేస్తనంటె పెద్ద పటేలును బిల్పిత్త అన్జెప్పిండు అన్నింట్కి వొప్పుకుంటె గీ పంచాతి తేలగొడ్తడన్నడు" (కక్క:76)

రూపాలు "బెత్తారం కరకర పొద్దుపొడ్వంగ పంగ్డి మైశమ్మ చెట్టుకాడ పంచాతి బెట్టి, చెరెయ్యి రూపాలు గట్టిండ్రు" (కక్క:18)

### 2.8.4 స్వర విశ్లేషం (anaptyxis)

విశ్లేషం పొందని రూపాలు:

కడ్పుల "కక్కా! నువ్వు మీ అమ్మ కడ్పుల బద్దప్పుడు మూడో నెలదాన్కి" (కక్క:1)

మొగ్లు "వోల పిల్లరా, మొగ్లు మబ్బులు బడ్తున్నట్టు గావురంగడ్గిండు పెద్దయ్య" (కక్క:56)

నడ్మ "అవును బిడ్డా మమ్మల్ని నడ్మ యిరికించిండని ఊకున్నం గాని లేకుంటే ఆడ్ని నర్కుదుము" (వొయినం:109)

రాత్రి "నాటి రాత్రి రాజాలు గూడా యీరనింట్లోనే వుండి అందరూ ఆ రాత్రి కొంత ఇష్టాగోష్టితో గడిపి నిద్రించిరు" (జె.యి.:46)

విశ్లేషం పొందిన రూపాలు:

| | |
|---|---|
| కడుపుల | "అన్నా సత్తెన్న మొగిలిగాని ఏ తీర్గ తిడ్తుండంటే ఆ తీర్గ తిడ్తుండు ఆనికి మస్తు పంట పండిందని కడుపుల మంటగావచ్చు" (వొయినం:87) |
| మొగులు | "నర్సింహం మొగులుకెల్లి సూసి నెత్తి గోక్కున్నడు" (అ.రా.సా.-1:72) |
| నడుమ | "యేరిపడకుంటనే ఐనవేంరో? పోయింది గుత్తా నడుమ రొండు మట్ల గనిపిత్తి వేమొ యాడికత్తివి" (జె.యి.:40) |
| రాతిరి | "ఆ రోజు రాతిరి సత్తయ్య, చంద్రయ్య సాలయ్యలు మనుమడు పుట్టిన సంతోషంతో సారాయి తాగారు" (వొయినం:82) |

## 2.8.5 అక్షరాధిక్యత (additional of syllable)

| | |
|---|---|
| సుత | ముసల్ది సుత "బజాట్ల నడిత్తె కుంటి ముసల్ది సుత కూకున్నది లేవదు" (అ.రా.సా.-1:55) |
| | జవాబు సుత "జవాబు సుత చెప్పుతౌలే గాడ్దికొడకా" (చి.దే.:24) |
| గిన | పొట్టనిండ గిన "వాల్లింట్ల సిగ్గుపడి పొట్టనిండ గిన దినక పొయ్యేవు" (జె.యి.:37) |
| | పిసగిన "నర్సిమ్మా, పిసగిన లేసినాదిరా" (అ.రా.సా.-1:56) |
| గిట్ట | సుత్తిగిట్ట "సుత్తిగిట్ట కోమటోండ్లకు కట్టుని" (చి.దే.:12) |
| | గల్లిలు గిట్ట "గా ఇల్లు శాన దవ్వున్నది. గల్లిలు గిట్ట నడ్సుకుంట బోయెవరకు శాన యాష్టొచ్చింది" (ము.ప.:30) |

## 2.8.6 పదమధ్య స్వరలోపం (syncope)

-అ-లోపం:

| | |
|---|---|
| నాయన>నాయ్న | "అమ్మను నాయ్నను సేతులు గల్పి పొలిమెర ఆమెడంత దూరముండంగనే అమ్మత్తగారి ఊరు బాటబట్టచ్చి ఎన్కకు దిర్గిండు కక్కడు" (కక్క:26) |
| నడుమ>నడ్మ | "అవును బిడ్డా మమ్మల్ని నడ్మ యిరికించిండని ఊకున్నం గాని లేకుంటే ఆడ్ని నర్కుదుము" (వొయినం:109) |

పోరగా>పోర్గా "ఓరయ్యా పోర్గా! ఆల్లరదం సాయిసీలలు ఊడిపడ్డప్పుడు ఉర్కుపాటు కింద బూమికమిలి పెచ్చరిల్లిన పిడ్గురాయ్యా" (కక్క:1)

–ఇ–లోపం:

ఉరికి>ఉర్కి "నామీద పడ్తుంటే నేనూ ఉర్కిపోనీకి సూస్తున్నప్పుడే మామోళ్ళు వచ్చింఢ్రు" (వొయినం:177)

తెలిసి>తెల్సి "దొరలంత ఒక్కటి కాకుంటె ఏరేరా? కులం కులం ఒక్కటి. దొరల సంగతి తెల్సిపాయె" (అ.రా.సా.–1:68)

పనికి>పన్కి "సివాంట మంచి పన్కి బోతుంటె గాన్నెందుక్క మందలియ్యాలని బిల్వలే" (కక్క:90)

–ఉ–లోపం:

కడుపున>కడ్పున "కలెమ్మ కడ్పున పండోకాయో పెర్గొత్తనే వుంది" (కక్క:1)

కొడుకు>కొడ్కు "ఇప్పట్నుంచి మన కొడ్కు గాడు. మనయ్య కొడుకే" (జె.యి.:18)

మొగులు>మొగ్లు "వోరి పిల్లగా మొగ్లు మబ్బులు బడ్తున్నట్టు గావురంగడ్గిందు పెద్దయ్య" (కక్క:56)

### 2.8.7 వర్ణ వ్యత్యయం (metathesis)

రద>దర సదురుకొను: "మల్లికాంబ సద్దిముల్లె సదురుకొని మంచె దిగింది" (అ.రా.సా.–1:10)

రగ>గర జాగిర్త: "మనం జూత్తున్నంగద సదువచ్చి నోల్ల జాగిర్త" (జె.యి.:12)

రల>లర మ్రలకుంట: పక్కలకు సూపు మ్రలకుంట, పోగు మీదనె కండ్లువెట్టి కండెలు వడ్తున్నది" (ము.ప.:26)

బ్రలు: "ఆవులు, బ్రలు, చున్ని దింటున్నయి" (ము.ప.:79)

గల>లగ పల్గగొట్టుకుంటరు: "గంటెడు (తెడ్డెడు) తున్కలు ఎయ్యకపోతె బంతిలకెల్లి లేసి పోతరు తున్కలకాడ తల్కాయలు పల్గగొట్టుకుంటరు దావత్ మంచి గుండాల్నాయే" (కక్క:39)

### 2.8.8 అగ్రాగమం (prothesis)

రానిరూపం

స్కూల్ల — "ఆయన ఉర్దూ మీడియం స్కూల్ల లెక్కలు చెప్పే మాష్టర్ సాబ్" (స.హై.:22)

వచ్చినరూపం

ఇస్కూల్ల — "అవ్! గోంగూరంటరు వాండ్లు. ఈడ ఇస్కూల్ల సారున్నడులే, ఆయన తల్లి సెప్పుండె" (ము.ప.:83)

### 2.8.9 పదాది సంయుక్తాక్షరంలో హల్లు లోపించటం

మొదటి హల్లు లోపించడం

ప్రాణం>పానం — "ఒరి లంజకొడుక మిలమిల సూడంగ పానం దీసిండు" (అ.రా.సా.-1:164)

ప్రమాణం>పమానం — "వాంతోనది మిండరికం జేస్తలేదంటె పమానం జెయ్యాలె కల్కల కాగే కడాయిల సేతుల్బెట్టాలె" (కక్క:19)

బ్రాహ్మణ>బాపన — "బాపనాయన లగ్గప్పోలు రాసిండు" (ము.ప.:91)

స్వామి>సామి — "సందాళసెట్టు తల్లిగా! గింత బువ్వ పెట్టు మాయమ్మ! పున్నెముంటది తల్లి! సామి సూడగలడనీ! గొప్ప వారులు దానం సెయ్యాలె! ఇంక నాలుగు మూడిండ్లు పోవాలె తల్లిగా! సీసీర బట్టుకుంట మాయమ్మ" (ము.ప.:115)

రెండవ హల్లు లోపించడం

వెంట్రుకలు>ఎంటికలు — "గింతమంది మొగోల్లల్ల నా ఇజ్జత్ దీస్తిరి నన్ను పచ్చి లంజె అంటుండ్రు నన్ను ఎంటికలు బట్టి గుంజినంక బద్నామ్ అయిన్నేను పవానం జెయ్యా" (కక్క:20)

### 2.8.10 స్వరాకర్షణ లేక అచ్చుల పరస్పరాకర్షణ

### (vowel harmony or vowel attraction)

పెర్గు>పెర్గి

పెర్గు — "కొడుకా ఇంగ గిట్లొదిలితే నువ్వు నాకన్నా పెర్గుతవు నిన్ను ఏడొంచాలో ఆడనే వొంచుతా" (వొయినం:89)

పెర్గి — "మన్సుల అన్కుంటున్న కక్కన్కి ముత్తాతలు తండ్రులు పుట్టిపెర్గిన ఊరికులమోల్లిండ్లల్ల కుల బాగస్తులమై కూరాడు ఎత్తుకొని బతికింద్రు" (కక్క:21)

అడవి>అడివి

అడవి — "అడవి పూవుకు అరమరికల్లేని హావభావాలెట్లా అబ్బినై" (ఆ.పి.:35)

అడివి — "కిందకు సెంచోల్ల గూడెమున్నది. సర్కారు అడివిల వాండ్లు కాపుంటరు" (ము.ప.:56)

నరుకు>నరికి

నరుకు — "వందల ఎకరాల్లో అడవులు నరుకుతున్నారు" (అడవి:157)

నరికి — "మరి గీ చెట్లను ఇట్ల నరికి కుప్పవెట్టిండేంది" (అడవి:78)

## 2.9 వర్ణ సమీకరణం (assimilation)

"ఒక వర్ణం దాని పక్కన ఉన్న వర్ణం ఉచ్చారణకి అనుగుణంగా మారితే దాన్ని సమీకరణం (assimilation) అంటారు" (సుబ్రహ్మణ్యం, పి.యస్. 1997:248). ఇది రెండు రకాలు. ఒకటి: పూర్వముఖ వర్ణ సమీకరణం (progressive assimilation) రెండు: పరముఖ వర్ణ సమీకరణం (regressive assimilation). మొదటి దానిలో ఒక వర్ణం దాని ముందున్న వర్ణానికి అనుగుణంగా మారుతుంది. రెండవ దానిలో ఒక వర్ణం దాని తరువాత ఉన్న వర్ణానికి అనుగుణంగా మారుతుంది. సమీకరణం అచ్చు అచ్చు మధ్యగానీ, హల్లు హల్లు మధ్యగానీ జరగవచ్చు. కేవలం పక్కనున్న వర్ణంతోనే కాకుండా ఆ పదంలోని ఇతర వర్ణాలతో కూడా సమీకరణం పొందే అవకాశం ఉంది. పూర్వముఖ వర్ణ సమీకరణంకన్నా పరముఖ వర్ణ సమీకరణమే ఎక్కువగా ఉంది. అయితే పూర్వముఖ సమీకరణం హల్సమీకరణంతో పోలిస్తే

అచ్చమీకరణంలో చాలా తక్కువగా ఉంది. ఈ కింద అచ్చమీకరణం, హల్సమీకరణం ప్రత్యేకంగా ఇవ్వబడ్డాయి.

### 2.9.1 అచ్చమీకరణం

#### 2.9.1.1 పరముఖ వర్ణ సమీకరణం

| | |
|---|---|
| అడివి | "అడివిల బొంగు పుక్కేనికి అస్తదిరా" (అడవి:79) |
| అలిసి | పొద్దుట్నించి వాగులు వంకలు, లొద్దులు లొంకలు తిరిగి తిరిగి అలిసిపోయారు ఆబ్కారీ సిబ్బంది" (అడవి:99) |
| పెరిగి | "ఏపుగా పెరిగిన మొక్కజొన్న కంకులను తెంపి సగంబస్తా నిండగానే ఎంతవేగంగా వచ్చాడో అంత వేగంగా యింటిముఖం పట్టాడు" (వొయినం:120) |
| మరిగి | "భూములుసుత లంచాలకు మరిగినట్టయ్యింది పనివరుస" (అ.రా.సా.-1:105) |
| వెలిగి | "కళావతి ముఖం పున్నమి చందమామలా వెలిగిపోతుంది" (ఆ.పి.:132) |

### 2.9.2 హల్సమీకరణం

హల్సమీకరణం ఎక్కువగా తత్సమాల్లోనే జరిగినట్టు తెలంగాణ మాండలిక నవలలను పరిశీలిస్తే అర్థమవుతుంది. కనుక, ఈ ఉప విభాగంలో వాటినే ఎక్కువగా ఉదాహరించడమైంది. తత్సమ పదాలు తెలంగాణ ప్రాంత వ్యవహారంనుంచి విడదీయరానంతగా కలిసిపోయాయి.

#### 2.9.2.1 పరముఖ వర్ణ సమీకరణం

| | |
|---|---|
| పూర్ణిమ>పున్నమి | "నీలమ్మ రాజు దగ్గరకు పోయి టిఫిను నీళ్ళు ఇచ్చి వెంటనే వెనుతిరిగి రావటం పున్నమి వెన్నెల్లో స్పష్టంగా కన్పిస్తుంటే" (వొయినం:150) |

#### 2.9.2.2 పూర్వముఖ వర్ణ సమీకరణం

| | |
|---|---|
| లగ్నం>లగ్గం | "ఇంగేందే సత్తెన్న మనకు పిల్ల నచ్చింది. ఆళ్ళకు మన పిల్లగాడు నచ్చిండు, ఇక పూలుపండ్లు పెట్టుకొని లగ్గం తారీఖు దీస్తే అయిపోయే" (వొయినం:15) |

| | |
|---|---|
| విద్య>యిద్దె | "అందరికి సదువత్తెనే దేశంల ప్యాదతనముండదట. యిద్దెతోనే బుద్ధి, గ్యానమట" (జె.యి.:11) |
| రాజ్యం>రాజ్జెం | "దునియంత తోడుదొంగలే. దొంగలదీ రాజ్జెం, దొరలది రాజ్జెం" (అ.రా.సా.-1:148) |
| భాద్యత>బాద్జెతి | "గీ కక్కడ్ని ఎట్నన్న జేసి పొద్దుగాల జీతాన్కి దోలె బాద్జెతి నాది" (కక్క:12) |

*****

# అధ్యాయం-3

# సంధి విజ్ఞానం (morpho phonemics)

## 3.0 సంధి నిర్వచనం

మౌఖిక వ్యవహారంలో అవ్యవధానంగా పదాలలో జరిగే మార్పును గుర్తించిన వ్యాకర్తల్లో పాణిని మొదటివాడు. తెలుగులో తొలి వ్యాకరణ గ్రంథంగా మనం చెప్పుకుంటున్న మూలఘటిక కేతన రాసిన 'ఆంధ్ర భాషా భూషణం' మొదలుకొని, ఆధునిక భాషాశాస్త్రవేత్తల వరకు సంధి నిర్వచనాన్ని సమగ్రం చేసే ప్రయత్నం చేసారు. భాషాశాస్త్రవేత్తలు సంధికి ఇచ్చిన నిర్వచనం: "కొన్ని అర్థకాలు కలిసి పదంగా ఏర్పడేటప్పుడూ, కొన్ని పదాలు కలిసి వాక్యంగా ఏర్పడేటప్పుడూ, వాటిలో ధ్వనులు పరస్పర ప్రభావం వల్లనో, చారిత్రక కారణాల వల్లనో మార్పు చెందుతూ ఉంటాయి. ఇటువంటి ధ్వనుల మార్పులను సంధి అంటారు" (సుబ్రహ్మణ్యం, పి.యస్.1997:76,77).

ఆధునిక భాషాశాస్త్రవేత్తలు సంధిని రెండు విధాలుగా వింగడించారు. ఒకటి: అంతస్సంధి (internal sandhi). రెండు: బాహ్యసంధి (external sandhi). రెండు పదాంశాలు కలిసి పదంగా ఏర్పడటాన్ని అంతస్సంధి అనీ, పదం ఏర్పడ్డ తరువాత అంటే– రెండు పదాలు కలిసి పదంగా ఏర్పడే సంధిని బాహ్యసంధి అని అంటారు. అంతస్సంధిలో పదంలోనే ధ్వనులు మార్పును పొందుతాయి. కనుక, దానిని పదమధ్య సంధి అని అంటారు. బాహ్యసంధిలో రెండు పదాలు అవ్యవహితంగా ఉచ్చరించినపుడు అంటే మొదటి పదాంతంలో ఉన్న వర్ణాలు మార్పును పొందటమో, మార్పును పొందించటమో జరుగుతుంది. కనుక, దీనిని పదాంత సంధి అని అంటారు. అవ్యవహితోచ్చారణలో జరిగే ధ్వనుల మార్పును సంధి అని అంటున్నాం. తెలంగాణ మాండలిక నవలల్లోని భాషలో వచ్చిన ధ్వనుల మార్పు ఈ అధ్యాయంలో చర్చించబడింది. ఈ అధ్యాయం ప్రధానంగా, డా. పమ్మి పవన్ కుమార్‌గారి *"కట్టా వరదరాజు ద్విపద రామాయణం: భాషా పరిశీలన"* అనే పరిశోధన గ్రంథం ఆధారంగా రాసాను.

## 3.1. అంతస్సంధి (Internal sandhi)

ధాతువు(root)కూ లేదా ప్రాతిపదిక (stem) కూ ప్రత్యయానికీ (affix) సంధి జరిగితే, ధాతు ప్రాతిపదికలలోని చివరి అచ్చుకు లోపం నిత్యంగా వస్తుంది. రెండవ అధ్యాయంలోని వర్ణాంతరత, ధ్వని పరిణామాలు (చూ.2.7:78 & 2.8:82) అన్న ఉపవిభాగాల్లో చర్చించబడిన అనేక విషయాలు అంస్సంధిని తెలిపేవే. ముఖ్యంగా పదమధ్య స్వరలోపం(చూ.2.8.6:85) అంతస్సంధిని వర్ణించినదే.

### 3.1.1 పదమధ్య స్వరలోపం (elision)

**సూత్రం-1 పదమధ్య స్వరలోపంలో సాధారణంగా పదంలోని రెండవ హ్రస్వాచ్చు లోపించి, సంయుక్తతను పొందుతుంది.**

గురిగి>గుర్గి "మూతి మొఖం కడుక్కోకనే గట్క సిప్ప ముంగటేసుకొని కూకుందు ఎల్లయ్య పచ్చల పచ్చల నిర్పిత్తుల కారం ముద్ద గుర్గిలనుంచి దీసి కంకెడు గట్కతో గల్పింది పెండ్లం" (కక్క:14)

పెరిగి>పెర్గి "గియ్యాల రేపట్ల ఏముంది మందులకూడు దినిసెట్టు పెర్గినట్టు పెర్గొత్తున్నరు" (కక్క:36)

కడిగి>కడ్గి "కాళ్లు కడ్గి నెత్తిల బోసుకుంటరు మాద్గులు మట్టుకు ఈల్లను అడ్గెటట్టు లేదు కళాకారుల ఆడుకోర్రయ్య అధికార్ల కాల్లమీద బడ్డరు" (కక్క:119)

అడిగి>అడ్గి "నా పానం పోయినా పొలం అమ్మను ఎవలతోటి అడ్గిపిత్తవో అడ్గిపియ్యి నీ పొలంకు నేను అడ్డం వస్తే నన్ను అడ్గు, అంటూ భీష్మించేసరికి, సత్తయ్యకు ఎటూ పాలుపోలేదు" (వొయినం:192)

కలిసి>కల్సి "రేపు అంగడయి పోయినంక కల్సి పోదాం అన్నాడు రాందాసు" (అడవి:28)

చెలుక>చెల్క "ఎట్లనా మొగిలిగాని మొత్తం పొలంలో చెల్కనే ఎక్వుండేగా" (వొయినం:95)

**సూత్రం-2 త్ర్యక్షర పదాల చివరి హ్రస్వాచ్చు హలాది ప్రత్యయాల/పదాంశాల ముందు లోపిస్తుంది.**

అందరు-కి>అందర్కి "అందర్కి సదువత్తెనే మంచిదంటనుకోవద్దూ" (జె.యి.:36)

లోపటి-కి>లోపట్కి "కొడారు పన్గడ దీసి లోపట్కి పొయ్యేటాలకల్ల గడ్డాం పక్కన ఎచ్చగ పండ్కొని ఉండు" (కక్క:26)

అప్పటి-లో>అప్పట్లో "వచ్చిన వాళ్ళు అప్పట్లో అంటే 1918కి ముందు వచ్చి ఉన్నోళ్ళు" (అడవి:132)

### 3.1.2 స్వర విభక్తి (cluster simplification)

**సూత్రం-3 భాషా వ్యవహర్తలు కొన్నిచోట్ల ఉచ్చారణ సౌలభ్యంకోసం సంయుక్తాక్షరాలను అసంయుక్తాలుగా ప్రయోగిస్తారు.**

రాత్రి>రాతిరి "ఆ రోజు రాతిరి సత్తయ్య, చంద్రయ్య, సాలయ్యలు మనుమడు పుట్టిన సంతోషంతో సారాయి తాగారు" (వొయినం:82)

వెంట్రుకలు>ఎంటికలు "పిలగాండ్ల ఎంటికలు ముండ్ల లెక్క లేసినయి" (ము.ప.:50)

పెన్మిటి>పెనిమిటి "వారికి తమ పెనిమిటి పేరు చెప్పాలంటే చాలా సిగ్గు" (అడవి:102)

బత్కు>బతుకు "ఇసుంటి బతుకు బతికితేంది" (అడవి:139)

### 3.1.3 పదమధ్యాక్షర లోపం (loss of syllables)

**సూత్రం-4 త్వరితోచ్చారణ వల్ల కొన్నిసార్లు పదమధ్యాక్షరానికి లోపం వస్తుంది.**

ఎక్కడ నుంచి>ఎక్కనుంచి>ఏన్నుంచి "దున్నంగ సాతకాక నాగలాపి ఒడ్డిమీన గేరచ్చి పన్న...ఏన్నుంచచ్చిండో మడికట్టుమీన ముల్లుగట్టిరిగె దనుక గొడ్డును గొట్టినట్టు కొట్టిండు" (అ.రా.సా.-1:153)

ఎటువంటి>ఎసొంటి "సెంద్రయ్య ఎసొంటి పిలగాడో సెప్పాల్నా" (ము.ప.:11)

### 3.1.4 సమీకరణం (assimilation)

'వర్ణ సమీకరణ' గూర్చి 'వర్ణవిజ్ఞానం' అనే రెండవ అధ్యాయంలో విపులంగా చర్చించబడింది. (చూ.2.9:88).

## 3.2 బాహ్యసంధి (external sandhi)

మౌఖిక ఉచ్చారణలో ఉండే త్వరిత లక్షణంవల్ల ఈ రెండు రకాల సంధులూ విరళంగానే కనబడుతున్నాయి. అంతస్సంధి ప్రవర్తిల్లిన తరువాతే బాహ్యసంధి ప్రవర్తిల్లుతుంది. ఒకవేళ రెండు సమాంతరంగా ప్రవర్తిల్లాల్సిన పరిసరాల్లో మొదట అంతస్సంధి జరిగి, ఆ తరువాత బాహ్యసంధి జరుగుతుంది. బాహ్యసంధి– అంతస్సంధిలా నిత్యంగా కాకుండా వైకల్పికంగా భాషలో ప్రవర్తిల్లుతుంది. బాహ్యసంధి అచ్సంధి, హల్సంధి భేదాలతో రెండు రకాలు. అజంత రూపాలపై జరిగే సంధి అచ్సంధి. హలంత రూపాలపై జరిగే సంధి హల్సంధి.

### 3.2.1. అచ్సంధి

అచ్సంధి రెండు రకాలు:

i) అచ్చుకు అచ్చు పరమైనపుడు జరిగే సంధి

ii) అచ్చుకు హల్లు పరమైనపుడు జరిగే సంధి

### 3.2.1.1. అచ్చుకు అచ్చు పరమైనపుడు జరిగే సంధి

**సూత్రం–1** –V1+V2>V2–

**అజాది పదం పరమైనప్పుడు, మొదటిపదం చివరి 'అ' లోపిస్తుంది. సంప్రదాయ వ్యాకరణాలు దీనిని 'అత్వ సంధి' అని అన్నాయి. కొన్నిచోట్ల ఈ లోపంతోపాటు రెండవ అచ్చుకు దీర్ఘం కూడా వస్తుంది.**

**అ+అ**

అమ్మ+అట్లుంటె=అమ్మట్లుంటె "మల్ల అమ్మట్లుంటె, సెంద్రయ్య ఇట్లు ఉండగల్తడా" (ము.ప.:11)

అయ్య+అమ్మ=అయ్యమ్మ "మీ అయ్యమ్మ బువ్వాలకు సచ్చిపోయిందట" (కక్క:6)

కట్టెపుల్ల+అసొంటి=కట్టెపుల్లసొంటి "తన మంచం పక్కకే కింద నిదురబొయ్యే సన్నటి కట్టెపుల్లసొంటి పిల్లగాడు దొరకు కన్పడుతండు" (అ.రా.సా.–1:81)

అయ్య+అసొంటోనికి=అయ్యసొంటోనికి "తన అయ్యసొంటోనికి గీ పాపం ఎట్ల అంటగట్టాలె" అ.రా.సా.–1:85)

**అ+ఆ**

| | |
|---|---|
| మైలాట+ఆడింది | "లంగ కాశబోసి పిల్ల మైకంల మైలాటాడింది" (కక్క:5) |
| ఇసార+ఆలు | "అక్కడ ఆంజనేయుని గద్దెకాడ మాటలు ముచ్చట్లయి పోయినయ్. ఇసారాలు, గునాయించు కోవడాలు అయిపోయినయ్" (అ.రా.సా.-1:173) |

**అ+ఇ**

| | |
|---|---|
| కాడ+ఇత్త=కాడిత్త | "ఇగో గీ సెరువు కిందనే నువ్వేరుకున్న కాడిత్త" (అ.రా.సా.-1:86) |
| ఆడ+ఇత్త=ఆడిత్త | "ముసలిపాలేరోడు మూలుక్కుంట గడ్డపార ఆడిత్తనే ఉన్నడు" (అ.రా.సా.-1:57) |

**అ+ఉ**

| | |
|---|---|
| వాడల+ఉన్న=వాడలున్న | "ఆ వాడలున్న అమ్మలక్కలకు నోటి దురదగ ఉన్నా..." (ఆ.పి.:63) |

**అ+ఊ**

| | |
|---|---|
| తల+ఊపింది=తలూపింది | "ఎటూతోసక దొర ఎర్రైకండ్లను సూసి తలూపింది." (అ.రా.సా.-1:95) |

**అ+ఎ**

| | |
|---|---|
| ఆవల+ఎల్లుండి=ఆవలెల్లుండి | "ఆవలెల్లుండి ఇంకోటవుసరమంటరు" (అ.రా.సా.-1:77) |
| అర+ఎకురం=అరెకురం | "ఇగో ఎంకీ! ఎనకముందు సెయ్యకు...కుంటకింద అరెకురం పొలమిత్త" (అ.రా.సా.-1:86) |

**అ+ఏ**

| | |
|---|---|
| కోలాటము+ఏత్తరు=కోలాటమేత్తరు | "సచ్చినట్టు పడెటోడుంటె సచ్చెదనుక కొట్టి కోలాటమేత్తరు" (అ.రా.సా.-1:95) |

| | |
|---|---|
| కేక+ఏసిందామె+కేకేసిందామె | "ఒయ్య గిదింటున్నవా మన మొగులయ్యకి కొడుకు పుట్టిండంటనే" అని లోపలున్న భర్తను కేకేసిందామె" (వొయినం:82) |
| ఇంక+ఏమన్నుందా=ఇంకేమన్నుందా | "మీ తాతకు గిట్ల దెలిస్తె ఇంకేమన్నుందా" (కక్క:42) |
| దెబ్బ+ఏసి=దెబ్బేసి | "దెబ్బ మీద దెబ్బేసి మేక పిల్లలను కూడ్వ బోయిందు పకీరు తాత." (కక్క:52) |
| దండుగ+ఏత్తరట+దండుగేత్తరట | "ఇప్పుడు సదువు సాలెల్ల మాల మాదిగోళ్ళు, గొప్పోల్లు అందరు కలిసే కూసుండాల్నట. అట్ల జెప్పనంటె పంతుల్కు సర్కారు దండుగేత్తరట" (జె.యి.:12) |

**అ+ఒ**

| | |
|---|---|
| అయ్య+ఒస్తదు=అయ్యొస్తదు | "సత్తెన్న అన్కుంటదు నేను లేకపోతే ఏం జర్గదని గానీ రాజులేకపోతే రాజీర్కం పడిపోదు ఆడులేకపోతే అని అయ్యొస్తదు గిది గట్లనే అనుకో అన్నడు." (వొయినం:87) |
| వొకల్మీద+ఒకలు=వొకల్మీదొకలు | "సీకటి బడ్తున్నకొద్ది నిసెక్కి వొకల్మీదొకలు సాన్పు గుప్పుకొని సర్సమాడింద్రు సుట్టుగాముదేశి తెల్లారేదాక ఆటలు ఆశికాల్తోటిగా దినం గడ్పింద్రు" (కక్క:42) |
| గింత+ఒండి=గింతొండి | "తెల్లార్నించి మేకలని నేనే మేప్కొత్త నువ్వింటికాడుండి గింతొండి పెడ్తె అయిపోతది" (కక్క:44) |

**సూత్రం–2 అజాది పదం పరమైనప్పుడు మొదటిపదం చివరి 'ఇ' లోపిస్తుంది. సంప్రదాయ వ్యాకరణాలు దీనిని 'ఇత్వసంధి' అని అన్నాయి.**

**ఇ+అ**

| | |
|---|---|
| బోవాలి+అంటె=బోవాలంటె | "పట్వ దీస్కొని సేద బాయి కాడ్కి నీల్లకు బోవాలంటె కక్క నిల్లుదాటి బోవాలె" (కక్క:52) |

| | |
|---|---|
| ఇంటి+అల్లుడు=ఇంటల్లుడు | "ఇంటల్లుడికి తాహత్తుకు మించిన మర్యాదలు జరిగినై" (ఆ.పి.:65) |
| నాత్రి+అంత=నాత్రంత | "నాత్రంత రొచ్చు గుంటల్ల" (అ.రా.సా.-1:51) |

**ఇ+ఎ**

| | |
|---|---|
| పది+ఎకరాలు=పదెకరాలు | "నర్సింహం మనుషుల ఎన్నటికైనా ఎన్నవతారాలెత్తయినా పదెకరాలు సంపాయించాల్నలే ఇసారం పురుగు దొల్సినట్టు తొలుత్తుంటది" (అ.రా.సా.-1:52) |

**ఇ+ఏ**

| | |
|---|---|
| ఇన్ని+ఏండ్ల=ఇన్నేండ్ల | "ఇన్నేండ్లసంది మంచిగ నడ్సిన సంగం, కిష్టయ్య సెక్కరట్టయినంక ఇట్లేంటికి కావాల్నంట మంది అడగవట్టిన్రు" (ము.ప.:105) |

**సూత్రం-3 అజాది పదం పరమైనప్పుడు మొదటిపదం చివరి 'ఉ' లోపిస్తుంది. సంప్రదాయ వ్యాకరణాలు దీనిని 'ఉత్వసంధి అని అన్నాయి. కొన్నిచోట్ల ఈ లోపంతోపాటు రెండవ అచ్చుకు దీర్ఘం వస్తుంది.**

**ఉ+అ**

| | |
|---|---|
| సీపురు+అందుకున్నది=సీపురందుకున్నది | "సేతులు కడుక్కొని మొక్కి సీపురందుకున్నది" (అ.రా.సా.-1:87) |
| సప్పుడు+అయ్యింది=సప్పుడయ్యింది | "సరిగ్గ బువ్వదినే ఏల్లకు ఎంకమ్మ ఆకిట్ల అడుగుల సప్పుడయ్యింది" (అ.రా.సా.-1:88) |
| సప్పుడు+అత్తంది=సప్పుడత్తంది | "గాలికి కట్రలూగుతంటే సప్పుడత్తంది కావచ్చు ననుకొని పారతోని మన్నుదీసి ఒడ్డుమీన పోసిండు." (అ.రా.సా.-1:89) |
| సలిపినట్లు+అయింది=సలిపినట్లయింది | "మొగులయ్యకి కాస్త ఊపిరి సలిపినట్లయింది" (వొయినం:84) |

| | |
|---|---|
| ఎందుకు+అనాలి=ఎందుకనాలి? | "అసలూ ఉద్యోగం పురుష లక్షణమనే ఎందుకనాలి?" (ఆ.పి.:6) |
| అమ్మలు+అక్కలు=అమ్మలక్కలు | "కొందరు అమ్మలక్కలు పనిగట్టుకుని నాముందు నా పట్ల సానుభూతి, మా అత్త ముందు విద్వేషం కక్కేవారు" (ఆ.పి.:66) |

**ఉ+ఆ**

| | |
|---|---|
| అవద్దము+ఆడిన=అవద్దమాడిన | "అవద్దమాడిన అతికినట్టుండాలె." (అ.రా.సా.–1:93) |
| సేపు+ఆగనంటుంది=సేపాగనంటుంది | "అదో చిన్న స్టేషన్. అక్కడ రెండు నిమిషాల కంటే ఎక్కువ సేపాగనంటుంది రైలు" (ఆ.పి.:6) |
| దినాలు+ఆగితే=దినాలాగితే | "అయ్యిందెందో అయ్యింది! పది దినాలాగితె దెల్తదింగ" (కక్క:88) |

**ఉ+ఇ**

| | |
|---|---|
| రూపాలు+ఇస్తదామ్మా=రూపాలిస్తదామ్మా | "అన్నింటికి ఏడి కాడికి తెంచుతున్నవుగాని మల్ల ఎల్లయ్యకు రూపాలెందుకు కిస్తున్నవో గది గూడా సెప్పు ఏడన్నా మామకు కోడలు రూపాలిస్తదామ్మా" (వొయినం:178) |
| నువ్వు+ఇంటికాడ+ఉండి=నువ్వింటికాదుండి | "నువ్వింటికాదుండి "తెల్లార్నించి మేకలని నేనే మేపొ్కత్త నువ్వింటికాదుండి గింతొండి పెద్దె అయిపోతది" (కక్క:44) |
| ఇల్లు+ఇల్లు=ఇల్లిల్లు | "పల్లెల ఇల్లిల్లు కండ్లు తెరిసింది. పొద్దుపొడుపును జూసి పల్లెజనం ఉరుకులు పరుగులుపెడ్తండ్రు" (అ.రా.సా.–1:51) |

| | |
|---|---|
| నాలుగు+ఇండ్లు=నాలుగిండ్లు | "యీడికి దోలియ్యి. నాలుగిండ్లు బిచ్చమెత్తైనా నాలుగచ్చెరాలు నేర్పిత్త" (జె.యి.:16) |

**ఉ+ఉ**

| | |
|---|---|
| రుమాలు+ఉన్నది=రుమాలున్నది | "అయినె నెత్తిమీన ఎలిసిపోయిన ఎఱ్రగీతల రుమాలున్నది" (అ.రా.సా.-1:52) |

**ఉ+ఊ**

| | |
|---|---|
| కఱ్ఱలు+ఊగుతుంటే=కఱ్ఱలూగుతుంటే | "గాలికి కఱ్ఱలూగుతంటే సప్పుడత్తంది కావచ్చు ననుకొని పారతోని మన్నుదీసి ఒడ్డుమీన పోసిండు" (అ.రా.సా.-1:89) |
| బట్టలు+ఊడదీసి=బట్టలూడదీసి | "ఇంగజూడు గీ కంతులు బట్టలూడదీసి సూయిస్తుండంగనె రత్తంమీదున్న పోరగాండ్లు పటేలు జేస్న గనకారాలు అద్దుడు మొదల్బెట్టిండ్రు." (కక్క:87) |

**ఉ+ఎ**

| | |
|---|---|
| రూపాలు+ఎందుకు=రూపాలెందుకు | "అన్నింటికి ఏడి కాడికి తెంచుతున్నవుగాని మల్ల ఎల్లయ్యకు రూపాలెందుకు కిస్తున్నవో గది గూడా సెప్పు ఏడన్నా మామకు కోడలు రూపాలిస్తదామ్మా" (వొయినం:178) |
| పోరడు+ఎక్కడుంటడు=పోరడెక్కడుంటడు | "మేం మాలోల్లం దొర! పోరడెక్కడుంటడు మీ యింట్ల" (జె.యి.:20) |
| నూరు+ఎకరాలు=నూరెకరాలు | "నూరెకరాలంటె మాటలారా, సుక్కల్ జలజల రాల్తయ్" (అ.రా.సా.-1:67) |

**ఉ+ఏ**

| | |
|---|---|
| నువ్వు+ఏరుకున్న=నువ్వేరుకున్న | "ఇగో గీ సెరువు కిందనే నువ్వేరుకున్న కాడిత్త" (అ.రా.సా.-1:86) |

మూడు+ఏడాదులు=మూడేడాదులు "అంత నేన్జూస్కుంట గని ఇంగ నువ్వు బోయిర మల్ల మూడేండ్లకు నీకొచ్చుద్దిగా ఒతను కండ్లుమూసి దెర్సినంత సేపట్ల మూడెడాదులు దాట్తయ్" (కక్క:44)

నాలుగు+ఏండ్లు=నాలుగేండ్లు "వాని పున్నెం మంచిదై నేనింక నాలుగేండ్లు బతికితె" (జె.యి.:16)

**సూత్రం-4 పూర్వ పదాంతాచ్చు, పరపదాది అచ్చు ఈ సంధికి పరిసరాలు. ఇటువంటి సంధి పరిసరంలో పూర్వ పదాంత అచ్చు లోపించడం లేదా లోపించకపోవడం జరుగుతుంది. లోపించనపుడు 'యడాగమం' వస్తుంది.**

మా+అన్న=మాయన్న "అగ్గో మాయన్న వచ్చిండంట నీలు తెచ్చుకోని వస్తది సూరమ్మ" (ము.ప.:41)

మా+అమ్మ=మాయమ్మ "ఉడుకుడు కన్నంమీద గింత మొసరేసి పెడ్తది మాయమ్మ" (ము.ప.:44)

మీ+అమ్మ=మీయమ్మ "ఓ మీయమ్మ గప్పుడు జెప్పిందేమోగాని మాయమ్మ నాకు అంతకంటే ముందుగాళ్లనే జెప్పింది" (వొయినం:24)

**సూత్రం-5 -V1+V2>-V1**

**కొన్నిసార్లు దీర్ఘాచ్చుకు తరువాత చేరిన హ్రస్వాచ్చు లోపిస్తుంది.**

**ఈ+ఇ**

అదీ+ఇది "అదీది లొల్లి అయితుంటెనె కోడలు నెల దెప్పింది" (కక్క:51)

### 3.2.1.2 అచ్చుకు హల్లు పరమైనపుడు జరిగే సంధి

సంప్రదాయ వ్యాకర్తలు చెప్పిన త్రిక, గసడదవాదేశ సంధులు, కొన్ని సందర్భాల్లో ప్రయోగాల్లో కనిపించే పదాంత హ్రస్వాచ్చుల లోపం ఈ విభాగంలోకి వస్తాయి. బాలవ్యాకర్త వీటిని సంధి, సమాస పరిచ్ఛేదాలలో వివరించారు. గసడదవాదేశ సంధి రూపాలు మాత్రం

విరళంగా కనిపిస్తున్నాయి. గసడదవాదేశ సంధి రూపాల నిర్మాణాన్ని ఈ ఉపవిభాగంలో పేర్కొన్న సూత్రం-8, 9 లు నిరూపిస్తున్నాయి.

**సూత్రం-6 -V+C->C-**

**హలాది పదం పరమైనపుడు తత్పూర్వ పదాంత అచ్చు లోపించి, అచ్చుల మధ్య సంయుక్తత ఏర్పడుతుంది.**

సల్లబడు+తున్న=సల్లబద్తున్న "ఎదురుజూసిన కళ్ళల సూరులు సెంద్రులు సల్లబద్తున్న ఆకాసం మీన అందీ అందని మొగ్లు" (కక్క:1)

పాత+చాట(చేట)=పాత్చేట "పాత్చేట అంచెగట్కొని అయ్యమ్మ వొత్తున్న కొద్ది తంగెడాకుల్మీన బంగ రెక్కలు (రింగన్నపుర్గులు) గదుల్తున్నట్టుండే" (కక్క:2)

తట్టు+రాల్లు=తట్రాలు "ఎవడి గెట్టురాలల్ల తట్రాలు తగ్గి తల్లడిల్లిందో" (కక్క:2)

కనపడు+తున్నయ్=కన్పద్తున్నయ్ "సెంపలు పీక్కపోయి దవుడెముకలు కన్పద్తన్నయ్" (అ.రా.సా.-1:52)

**సూత్రం-7 -V+ Cvl-> Cvd-**

**అజంత లేదా నాద హలంతం కలిగిన పూర్వపదానికి శ్వాస హల్లు ఆదిగా గల పరపదం చేరినపుడు ఆ పర పదంలోని శ్వాస హల్లు నాదంగా మారుతుంది.**

క>గ

జూత్తున్నం+కద=జూత్తున్నంగద "మనం జూత్తున్నంగద సదువచ్చి నోల్ల జాగిర్త" (జె.యి.:12)

మోట+కొద్దడు=మోటగొద్దడు "మన బుచ్చి దొర పట్నంనుంచి వచ్చినప్పుడల్లా నా సేతుల కేలి గుంజుకొని మోటగొద్దడు" (జె.యి.:27)

ప>బ

సల్ల+పద్తున్న=సల్లబద్తున్న "ఎదురుజూసిన కళ్ళల సూరులు సెంద్రులు సల్లబద్తున్న ఆకాసం మీన అందీ అందని మొగ్లు తెప్పలు తెప్పలుగ

ఉర్మతున్న కొద్దీ కన్పడని రదం ఎన్కటి సామెత అయ్యమ్మ కత" (కక్క:1)

నిల+పొద్సుకుంట=నిలబొద్సుకుంట "కాల్లు నిలబొద్సుకుంట నడుత్తన్నోడు ఏందో యాదికచ్చి జెప్పజెప్ప నడుత్తండు"(అ.రా.సా.-1:52)

త>ద

కొన+తేలుంటది=కొనదేలుంటది "గసొంటి బాలమల్లు ముక్కు కొనదేలుంటది" (అ.రా.సా.-1:56)

యీడికి+తోలేయి=యీడికిదోలేయి "వాన్ని యీడికిదోలేయి" (జె.యి.:27)

**3.2.2 హల్సంధి**

**సూత్రం-8 C1VC2>C2C2 (హ$_1$ అ హ$_2$ = హ$_2$ హ$_2$)**

**మొదటి పదంలోని చివరి హల్లుకు రెండవ పదంలోని మొదటి హల్లు కలిసినప్పుడు, చివరి హల్లులోని స్వరం లోపించి, ద్విత్వాన్ని పొందుతుంది అని సూత్రార్థం. సమీకరణ సూత్రాలను అనుసరించి ఈ ద్విత్వాక్షరాల నిర్మాణం ఉంటుంది.**

**కంఠ్యాలు**

అడుగు+కుంట>అడుక్కుంట

గ అ క = క్క "జంగమాయన అడుక్కుంట గలంలకొచ్చి నిల్సున్నడు" (ము.ప.:116)

పెరుగు+కుంట>పెరుక్కుంట

గ అ క = క్క "గిట్ల పెరుక్కుంటబోతె మా పెండ్లాల పుత్తెపోగులమ్ముకోవాల్సత్తది" (అ.రా.సా.-1:69)

నాకు+గింత>నాగ్గింత

క అ గ = గ్గ "అట్లనే నాగ్గింత భూమి సూపించు పటేల" (అడవి:48)

**దంత్యాలు**

మీది+ది> మీద్ది

ద అ ద = ద్ద "నాకే దాని మీద్దిలేదు" (జె.యి.:45)

మెట్లమీద+నుంచి>మెట్లమీన్నుంచి

ద అ ద = ద్ద "మల్లోపారి కాల్లు మొక్కుదామని ఎక్కిన మెట్లమీన్నుంచి ఎనుక కెనుకకు ఒక్కొక్క మెట్టు కిందికి దిగి" (అ.రా.సా.-1:68)

**మూర్ధం+దంత్యం**

గక్కడ+నే>గక్కన్నే

డ అ న = న్న "గక్కన్నే గుడిసేపాగిండు నర్సింహం" (అ.రా.సా.-1:73)

బుట్టిన కాడ+నుంచి>బుట్టిన కాన్నుంచి

డ అ న = న్న "బూమి బుట్టిన కాన్నుంచి, పుతివిలలేని దేశాలన్ని దిరిగిందట" (జె.యి.:44)

**మూర్ధం+పార్శ్వికం**

నీవడి+లో>నీవల్లో

డ అ ల = ల్ల "ఏమే పిల్లా నీవొద్దన తప్పుంటే నీవల్లో మన్ను వడ్తది ఆళ్ళవద్దన తప్పుంటే ఆళ్ళవల్లో పడ్తది" (వొయినం:181)

**సూత్రం-9 C1VC2>C1C3 (హ$_1$ అ హ$_2$ = హ$_1$ హ$_3$)**

**మొదటి పదంలోని చివరి హల్లుకు రెండవ పదంలోని మొదటి హల్లు కలిసినప్పుడు, రెండవ హల్లు స్థానే మూడవ హల్లు వచ్చి, మొదటి హల్లుతో సంయుక్తతను పొందుతుందని సూత్రార్థం. ఈ మూడవ హల్లుకూ రెండవ హల్లుకూ స్థాన, కరణాలు ఒకటే అయి ఉంటాయి.**

ప్రాచీన వ్యాకర్తలు చెప్పిన గసడదవాదేశ సంధి ఈ సూత్రంలోకి వస్తుంది.

పని+చేస్తుండే> పన్జేస్తుండే

న అ చ = న్జ "ఏ మాట జెప్తె ఆ మాటిని గోదోలె పన్జేస్తుండే" (వొయినం:51)

**సూత్రం-10 C1VC2>C1 (హ$_1$ అ హ$_2$ = హ$_1$)**

**మొదటి పదంలోని చివరి హల్లుకు రెండవ పదంలోని మొదటి హల్లు కలిసినప్పుడు, మొదటి పదంలోని చివరి హల్లు నిలుస్తుంది. ఇది పై సూత్రాలన్నిటికంటే భిన్నమైంది.**

బొట్టెందుకు+పెట్టుకోనిస్తుంద్రూ> బొట్టెందుకెట్టుకోనిస్తుంద్రూ

క అ ప = క "గన్ని అనుమానాలుంటే మరి అనుపమను బొట్టెందుకెట్టుకోనిస్తుంద్రూ" (ఆ.పి.:134)

**సూత్రం-11 C1VC2>C1C1/ C2C2 (హ$_1$ అ హ$_2$ = హ$_1$ హ$_1$ లేక హ$_2$ హ$_2$)**

**మొదటి పదంలోని చివరి హల్లు, రెండవ పదంలోని మొదటి హల్లు ఒకటే అయినప్పుడు, మొదటి హల్లు నిలిచిందన్నా, రెండవ హల్లు నిలిచిందన్నా సమస్యలేదు. కానీ తెలుగు సంధి సంప్రదాయం ప్రకారం రెండవ హల్లు సాధారణంగా నిలుస్తుంది.**

"పూర్వ పర హల్లులు ఒకే విధంగా ఉన్నప్పుడు హ$_1$ హ$_2$ యథాతథంగానే ఉంటాయన్నా, లేకపోతే హ$_1$ హ$_2$ గా మారుతుందన్నా చిక్కులేదు" (కృష్ణమూర్తి, భద్రిరాజు. 2014:42)

రకాలు+లేవు>రకాల్లేవు

ల అ ల = ల్ల "దుకాణంలో సరుకులు ఎక్కువ రకాల్లేవు" (అడవి:30)

**సూత్రం-12 C1VC2>C3(హ$_1$ అ హ$_2$ > హ$_3$) లేదా అజంత శబ్దాల మీద వచ్చే ఆగమాలు. హలాగమాలన్నీ ఈ సూత్రం కిందకు చేరుతాయి.**

## ఆగమ సంధులు

## 'న' ఆగమ రూపాలు

మా మామ+ఏ=మా మామనే "లచ్మయ్య మా మామనే అన్నడు సెంద్రయ్య" (ము.ప.:60)

ఆయన+ఏ=ఆయననే "ఆని నొసట్ల లగ్గం గడియ నూక్కొచ్చింది గావట్టి జెల్ది పిల్ల దొరికింది లేకపోతే ఆయననే నా పెండ్లి జేసేది" (వొయినం:39)

యాది+ఒస్త+ఏ=యాదొస్తనే "ఎన్నేండ్లకు సూసిన్నక్కా! నువ్వు వెట్టిన జొన్న గట్క ఇప్పటికి యాదొస్తనే ఉన్నది" (ము.ప.:120)

సూస్త+ఏ=సూస్తనే "పోతున్న నీలమ్మను మర్లి మర్లి సూస్తనే యింట్లకు వచ్చి" (వొయినం:53)

**'రు' ఆగమ రూపాలు**

గంగి+రెద్దు=గంగిరెద్దు "అభినవ పోతన వానమామలై వరదాచార్యులు, గంగిరెద్దు కావ్యకర్త పల్లాదుర్గయ్య" (స.హై.:4)

గుణవంతు+రాలు=గుణవంతురాలు "రాజుగారి పెద్ద భార్య గుణవంతురాలంటే చిన్న భార్య గుణ హీనురాలన్నట్లే" (ఆ.పి.:18)

బొమ్మ+ఇల్లు=బొమ్మరిల్లు "సిన్నసిన్న బొమ్మరిల్లు కట్ట నేర్సింది" (వొయినం:43)

రుగాగమం రాని రూపం

గంగి+ఎద్దు=గంగెద్దు "రమణారావు తండ్రి బస్వయ్య దుర్గమ్మ జెప్పిన ప్రతి మాటకు గంగెద్దులా తలూపడం దప్ప ఏమీ అడగలేదు" (ఆ.పి.:60)

**'ప' ఆగమ రూపాలు**

కులము+వోల్లు= కులపొల్లు "ఇటు కులపోల్లు రానీయ్యకుండ్రైను. అటు తుర్కోలు రానియ్యకుండ్రైనుండి." (చి.దే.:39)

తమల+ఆకు= తమలపాకు "తను పొద్దస్తమానం తమలపాకులు నమలడం నేర్చుకున్నాడు" (అడవి:90)

**టుగాగమ రూపాలు వచ్చే కొన్ని సందర్భాలు**

'ట్' ఆగమంగా వస్తున్న సంధి పరిసరాలు, తెలంగాణ మాండలిక నవలలలో ఈ కింది విధంగా ఉన్నాయి. ఇవి టుగాగమానికి సంబంధించి కొన్ని పరిశీలనలు మాత్రమే. వీటికి వికల్ప రూపాలు కూడా అనేకం ఉన్నాయి.

**'వాళ్లు' అనే బహ్వర్థ సర్వనామం పరపదమై, ద్విరుక్త టకారం పూర్వ పదాంతంలో ఉంటే టకారం వస్తుంది**

ముట్టె+వాళ్ళకు=ముట్టెటోల్లకు "ముట్టెకాడికి ముట్టెటోల్లకు ముట్టినంక గప్పుడు కంభాలకు ఆదరియ్యన్నట" (అ.రా.సా.-1:67)

బతికే+వాళ్ళను=బతికేటోల్లను "అయిలిగా నీ సిన్నకొడుకును ఊరుమీన జెన్నె కిడిసినావుర? పనిసేసుక బతికేటోల్లను సెడగొడ్తండు" (అ.రా.సా.-1:116)

**'వాళ్లు' అనే బహ్వర్థ సర్వనామం పరపదమై, అద్విరుక్త నకారం పూర్వ పదాంతంలో ఉంటే టకారం వస్తుంది.**

తినే+వాళ్ళం=తినేటోల్లం "ఏదో గటక పప్పు తినేటోళ్ళం" (అడవి:26)

సూసుకునే+వాళ్ళం=సూసుకునేటోల్లం "పొద్గాలలేత్తే ఒకల మొకం ఒకలం సూసుకునేటోల్లం" (అ.రా.సా.-1:144)

*****

# అధ్యాయం-4

# నామరూప విజ్ఞానం (noun morphology)

## 4.0 నామ ప్రాతిపదికలు (nominal stems)

తెలంగాణ మాండలిక నవలల్లోని నామ ప్రాతిపదికలను అధ్యయనం చేయటానికి ఆచార్య పరిమి రామనరసింహంగారు రాసిన ‘Morphology of Old Telugu’ అనే పరిశోధన వ్యాసాన్ని ఆధారంగా తీసుకోవడమైంది. ఇది ప్రాచీన తెలుగులోని నామాలను దృష్టిలో పెట్టుకొని చేసినదైనా, వర్ణనాత్మక పద్ధతిలో నేటి తెలుగు నామాల నిర్మాణాన్ని కూడా విశ్లేషించటానికి ఉపకరిస్తుంది. ప్రధానంగా ఈ అధ్యాయ అన్వయంకోసం డా. పమ్మి పవన్ కుమార్‌గారి ‘*కట్టా వరదరాజు ద్విపద రామాయణం: భాషా పరిశీలన*’ అనే పరిశోధన గ్రంథాన్ని ఆధారంగా తీసుకున్నాను.

“Old Telugu Nouns, based on stem formation patterns are classified as native and borrowed. Native nouns include those inherited from Dravidian and nativised forms that are borrowed from Indo-Aryan sources along with changes adapting them to the old Telugu Phonological system. Borrowed nouns, largely form Sanskrit and Prakrit nominals to which old Telugu suffixes are added” (Ramanarasimham, P. 1998:185)

‘నామప్రాతిపదిక నిర్మాణ పద్ధతులను బట్టి ప్రాచీన తెలుగు నామాలను దేశ్యాలు, ఆదాన రూపాలు అని వింగడించవచ్చు. ద్రావిడ భాషలనుండి వచ్చిన నామాలూ, ఇండో– ఆర్యన్ భాషలనుండి వచ్చి, ప్రాచీన తెలుగు వర్ణ పద్ధతులతో కలిసి, దేశీకృతమైన నామాలూ దేశ్యాలలో ఉన్నాయి. సంస్కృత, ప్రాకృత భాషలనుండి వచ్చిన నామాలకు ప్రాచీన తెలుగు ప్రత్యయాలు చేరి చాలా ఆదాన రూపాలు ఏర్పడ్డాయి.’

## 4.1 దేశ్య నామ ప్రాతిపదికలు

| | |
|---|---|
| NB (GM) | |
| AB | + ([FS] + SDS) |
| VB+ (PDS+ [GM]) | |

NB=Nominal Base (నామ ప్రాతిపదిక); GM= Gender Marker (లింగ బోధక ప్రత్యయం); AB= Adjectival Base (విశేషణ ప్రాతిపదిక); VB= verbal Base (క్రియా ప్రాతిపదిక); PDS= Primary Derivative suffix (ప్రాథమిక స్థాయి నిష్పాదక ప్రత్యయం); FS= Formative Suffix (నిర్మాణ ప్రత్యయం); SDS=Secondary Derivative Suffix (ద్వైస్థాయి నిష్పాదక ప్రత్యయం)

తెలుగులోని దేశ్య ప్రాతిపదికలను ప్రాథమిక (నిష్పన్న) నామాలు (Primary (Derived) Nouns (PDN)), ద్వైస్థాయి నిష్పన్న నామాలు (Secondary Derived Nouns (SDN)), తృతీయ స్థాయి నిష్పన్న నామాలు (Third level Derived Nouns (TDN), తృతీయానంతర స్థాయి నిష్పన్న నామాలుగా విభజించవచ్చు.

### 4.1.1 ప్రాథమిక (నిష్పన్న) నామాలు (primary [derived] nouns [PDN])

**అ) నామప్రాతిపదిక (nominal base [NB])**

లింగ, వచన ప్రత్యయాలు చేరని నామ ప్రాతిపదికలు ఈ విభాగంలోకి వస్తాయి.

**మహద్వాచకాలు: (Masculine)**

నాయిన — "మా పాపడేమంటడంటే నాయిన! కట్టమో గిన్నేండ్లు మన్ను దిని మన్నేర్ది భూమిని నమ్ముకొనే బతికినం" (అ.రా.సా.–1:106)

అన్న — "ఔనే తాత పెద్దనాయిన కేరల జేయ్యకుంటే అన్న పెండ్లీ కాకపోవుగానీ ఎంత కాడికైనా కన్న తల్లిదండ్రులుండాలనే లేకపోతే దిక్కులేని పచ్చులే" (వొయినం:39)

**మహతీ వాచకాలు: (feminine)**

కోడండ్లు — "అత్తా కోడండ్లను పోలీసులు అరెస్టు చేసింద్రట" (ఆ.పి.:129)

అమ్మ — "ఈల్లు నా అమ్మ నాయినలు" (వొయినం:47)

అత్త — "ఉదుకుపాలు గిలాసులవోసి అత్తతాన వెట్టింది ముత్తాలు" (ము.ప.:132)

అక్క — "అక్క ఏమి లొల్లి పెట్టదోనంట శాన బయమయ్యిండె" ము.ప.:152)

తల్లి "అన్నెన్ని ఎత్తిపొడ్పుల మాటలకి జడ్డిచ్చినట్టె మాటెల్లక తల్లికొడ్కులిద్దరు నిట్టనిల్వున తప్పునెత్తుకున్నొలై నిలబడ్డరు" (కక్క:21)

చెల్లె "చెల్లె సప్పుడు జేయక పాయె" (ఆ.పి.:7)

మరదలు "ఈమె ఆళ్లకు రకం ఇచ్చేటప్పుడు మీ మరదలు ఆడనే ఉందటనే" (వొయినం:169)

ఒదిన "అగో చూసినవా ఒదిన, నీ బిడ్డ ఎట్ల జేస్తుందో జెర సూస్తున్నవుగా గిప్పటికన్నా తప్పయిందని మా కాళ్ళ మీద పడ్తె ఇంట్లకు రావద్దంటమా జెప్పు." (వొయినం:54)

యారాలు మా యారాలు ఏ పాపమెర్గంది మొగుడు జచ్చినకాన్నించి ఏ మాట రాకుంట సంసారం జేస్తుంది" (కక్క:17)

**మహతీతర అమహద్వాచకాలు: (neuter)**

దోతి "ఓరి బాడ్కవ్ అరె కక్కా ఏంద్ర గది? లంగకు దోతికి తేడే తెల్తలేదుర" (కక్క:65)

చీరె "మర్వాన్కి అక్కరొచ్చిన దిన్సులు దెచ్చిన జూద్దువుగని రా! పోకలు, కజ్జూర పండ్లు, చీరె..." (కక్క:25)

సీకు "మనం టౌన్ల పడి సీకులు లెక్కపెట్టాల్సి వస్తది." (వొయినం:193)

గెంజి "మల్ల, మా యింట్లకు రా! గెంజి తాపిస్త" (ము.ప.:39)

గొంగడి గప్ప గప్ప నాల్గు ముద్దల్దిని చెయ్యిగడ్కోని మూతి తుడ్సుకుంట గొంగడి సింపు మీదేసుకొని బయలెల్లిండు బాయికాడ్కి" (కక్క:15)

సాలె "ఇప్పుడు సదువు సాలెల్ల మాల మాదిగోళ్ళు, గొప్పోల్లు అందరు కలిసే కూసుండాల్నట" (జె.యి.:12)

**ఆ) నామప్రాతిపదిక (nominal base [NB]) కు లింగ వచన ప్రత్యయాలు (gender number marker [GNM]) చేరి, కింది విధమైన రూపాలు ఏర్పడతాయి.**

(నామ ప్రాతిపదిక+ లింగ, వచన ప్రత్యయం) (NM + GM, NM)

**మహద్వాచకాలు: (masculine)**

మనుమడు "ఆ రోజు రాతిరి సత్తయ్య, చంద్రయ్య, సాలయ్యలు మనుమడు పుట్టిన సంతోషంతో సారాయి తాగారు" (వొయినం:82)

అల్లుడు "మా దూరం బామ్మర్ది అల్లుడు నాకు కొడ్కొర్సేనాయే" (కక్క:59)

పోరడు "మాడకు సమరు లేక పదిదినాల పసిగుడ్డు పోరడు సావు కేకలు బెడ్తుండు" (అ.రా.సా.-1:150)

లింగవచన ప్రత్యయాలు చేరే అవకాశమున్నా వాటిని గ్రహించకుండానే మహద్వాచకాలుగా ప్రవర్తిల్లుతున్నాయి. ఉదా: తమ్ముడు

తమ్ముడు>తమ్మి "అయ్యో మీ తమ్ముడి దిక్కు బాగానే సపోటు జేస్తున్నవుగానీ మీ తమ్ముడు ఉకూకనే అలిగొస్తే ఎట్ల అని పరాచికమాడింది" (వొయినం:41)

**మహతీ వాచకాలు: (feminine)**

మనుమరాలు "పండుగ కొచ్చిన కూతుర్లకీ అల్లుల్లకీ మనుమలు మనుమరాండ్లకీ కొత్త బట్టలు పెట్టింది ఎల్లమ్మ" (వొయినం:167)

కోడలు "ఏందె ముత్తాలు! ఇట్ల కూసున్నవూ, కొత్తకోడలు లెక్క? నీ కోసానికి అందరం దెవులాడుతున్నం" (ము.ప.:112)

చెల్లెలు "మీ చెల్లెలు సంగతి గూడా నేనే గుర్తుజెయ్యాల్నా" (ఆ.పి.:153)

యారాలు "యారాలు బావ పట్నం ఎల్లిపొయ్యింద్రు" (కక్క:9)

**మహతీతర అమహద్వాచకాలు: (neuter)**

పట్నం "పట్నం పోవాలంటే చార్మినార్ వచ్చి బస్సు ఎక్కాలె" (స.హై.:6)

మొగ్లు "మొగ్లు మబ్బులు బడ్తున్నట్టు గావురంగడ్గిండు పెద్దయ్య" (కక్క:56)

యెవుసం "శాత్ర ప్రకారంగా యెవుసం జేత్తె పంటలెట్ల బండాలె సూడంటడు" (జె.యి.:27)

**ఇ) తెలుగులో కొన్ని క్రియలకు ప్రత్యయాలు ఏవీ చేరనపుడు (క్రియా ధాతు ప్రాతిపదిక+శూన్యం Ø) అవి నామాలుగా వ్యవహరిస్తాయి.**

అదురు+ Ø "గొంటికలో ఏడుపు లుంగలు సుట్టుకపోంగ మాటరాక అయిందికాన్ది అదురుకుంట సత్తెమ్మెంట అచ్చిందారి బట్టిండు." (అ.రా.సా.-1:59)

ముట్టు+ Ø "ఒకసారి రెండుసార్లు ఇసికి ఏసారి ముద్దున్న ముట్టు గుడ్డ మొగులుకు గొట్టిందాట అప్పటినుంచి అది చూసిన ఆనిమీద గప్పిన చెద్దరి దీసి మొగుళ్ను జూయించింది." (కక్క:96)

పట్టు+ Ø "ఆడపిల్లకు ఉద్యోగమెందుకంటె వినకపోతివి. ఉడుంపట్టు వడ్తివి" (ఆ.పి.:7)

కుట్టు+ Ø "పాలోళ్ళు కూడా సత్తయ్య విషయం తెల్సి నోర్లుకుట్టుకున్నారే గానీ ఒక్కరు నీలమ్మకు ఈ విషయం చెప్పలే" (వొయినం:111)

మబ్బు+ Ø "గుడ్డిఎన్నీల మీద మబ్బులు కప్పినయ్" (అ.రా.సా.-1:173)

ముసురు+ Ø "ముసురుకు జబ్బలొనుకుతుంటే సారెడు కళ్ళేల్కు చేతబట్టుకుని" (కక్క:10)

ఎసరు+ Ø "అమ్మో ఈడు మా పొలాలకే ఎసరుపెడ్తుండు" (వొయినం:189)

సదువు+ Ø "ఎన్నో తరగతి దాకా సదువుకున్నవ్" (ఆ.పి.:13)

ఉరుకు+ Ø "అమ్మో చస్తిని అని వీపు తుడుచుకుంటూ లేచి ఉరుకు పుచ్చుకున్నాడు పీరిగాడు గేటుదాటి" (చి.దే.:106)

### 4.1.1.1 క్రియా ధాతువుల మీద చేరే ప్రాథమిక నిష్పాదక ప్రత్యయాలు

క్రియా ధాతువులమీద చేరి, నిష్పన్న నామాలు ఏర్పడటానికి కారణమయ్యే ప్రాథమిక నిష్పాదక ప్రత్యయాలు కింద సూచించబడ్డాయి. వ్యాకర్తలు వీటిని "కృదంతాలు" (చిన్నయసూరి, పరవస్తు. 2007:305-313) అన్నారు.

-అ

సుట్టు+అ=సుట్ట "కూసం ఇడువని నాగుంబాము సుట్ట సుట్టుకొని పన్నట్టనిపిచ్చింది" (అ.రా.సా.-1:59)

ఎండు+అ=ఎండ "నర్సింహం నడుత్తండు...కడుపుల ఆకలి మనుసుల మంట నెత్తిమీన ఎండ లగాంచి కొడుతంది" (అ.రా.సా.-1:105)

–టు

చొచ్చు+టు=చోటు "కూర్చొన్న చోటునుంచే 'సేటూ' అంటూ వి ఆకారంలో వేళ్ళు చూపించేసరికి గముండ్లయిన రెండు సీసాలు పంపించాడు" (వొయినం:94)

–అటం

పోరు+అటం=పోరాటం

"ఆయినేం జెప్పేదిలేదా ఆల్ల తండ్రి పోరాటం జేత్తనేగద భూమంతొచ్చింది" (కక్క:117)

పాడు+అటం=పాడటం "పాడుదాం తియ్యి తమ్మి వంత పాడటం మనకు రాదంటుండ్రేమో" (వొయినం:76)

–క

మొలచు+క=మొలక> మొల్క "కంది సేన్ల గుంట్క గట్టాలే గడ్డిగదరు బెరిగి మొల్క లేస్తలేదు మా పటేలు జూస్తుండేమో పో" (కక్క:15)

నడచు+క=నడక> నడ్క "ఏమ్రా కచ్చడమేమో చీమనడ్కనడుస్తదీ" (చి.దే.:38)

–ట

వొండు+ట=వొంట "ఊరిబల్గం నపరి సోలెడు బియ్యం దెచ్చి వొంటలు జేపిచ్చిండ్రు" (కక్క:8)

పండు+ట=పంట "మన కట్టంతోటే దొర గడీ కట్టుకున్నడు. మన నెత్తురు తోటే పంటలు పండిచ్చుకుంటాడు" (అ.రా.సా.-1:167)

| | |
|---|---|
| మండు+ట=మంట | "పొయ్యి కింద బగ్గ మంట బెట్టంగనె జర్రల ఉమ్మగిల్ల బడ్డది బువ్వ మసి బొంత దీస్కొని బువ్వ కుండ దింపి జాలట్ల కొచ్చిండు పకీరు తాత" (కక్క:37) |
| కొట్లాడు+ట=కొట్లాట | "కొట్లాటచ్చిన, లగ్గమచ్చినా, కట్టం సుఖం ఏదచ్చిన తమరితోని సెప్పుకోకుంటే ఎవలతోని సెప్పుకుంటం" (అ.రా.సా.-1:70) |
| పాడు+ట=పాట | "ఓ లక్కమా! బరిబత్తలైయిండు బరిగుద్ద భామ ఇండ్లల్ల సోమా! అని పాట మొదల్బెట్టింది లస్మక్క" (కక్క:66) |
| ఆడు+ట=ఆట | "కడాకు, పోసెయ్యమాటిని, లొల్లివెట్టకుంట ఆట శురుసేసిన్రు" (ము.ప.:54) |

–త

| | |
|---|---|
| మూయు+త=మూత | "బ్రాండి అల్మరు కిర్రుమన్నది. సీస మూత సురసుర తిరిగింది" (అ.రా.సా.-1:79) |
| మేయు+త=మేత | "అడవికి మేతకై బోయిన పసుల గుంపులు గ్రామాభిముఖమై వస్తున్నయి" (జె.యి.:9) |
| పూయు+త=పూత | "పుచ్చకాయ పొల్గల్పి పస్పన్నం ఎడ్ల పంతలగ్గొట్టి కుంకుమపూతల్తోటి అడ్విని ముత్తైదుని జేసినట్టు జేసింద్రు" (కక్క:4) |
| కూయు+త=కూత | "రైలు కూతవెట్టి ఆగవోతుందీ స్టేషన్ల" (ఆ.పి.:84) |
| వాయు+త=వాత | "నీలమ్మ భర్త దగ్గరకు వచ్చి వీపుమీద కములుతున్న వాతలను నిమురుతూ ఏడుస్తూ కూర్చుండి పోయింది." (వొయినం:127) |
| కాయు+త=కాత | "ఆని సేత ఏ కాతైనా పిచ్చికాత కాత్తదని మంగలి నర్సమ్మను బతిలాడిన" (కక్క:2) |

చేయు+త=సేత<చేత — "బొక్క ముదిర్నోనివైనవ్! గీ దున్నుకం నీ మీదేసుకొని సేత సెయ్య బట్కె నాటుబడె" (కక్క:30)

రాయు+త=రాత — "నా తలరాత సక్కగుంటే గిట్లెందుకైతదమ్మ ఎవరిని ఏమనుకోనీకి లేదు" (వొయినం:129)

కోయు+త=కోత — "అంగడంత కలెదిర్గి వొక బక్కెద్దును కోతకు బేరం జేసి" (కక్క:40)

–వు

నిలుచు+వు=నిల్వు <నిలువు — "ఈడనె నిల్వు మంట సెప్పి ఆయన్ను నిలవెట్టి సూరమ్మ నీలకోసం పోద్ది" (ము.ప.:42)

పూచు+వు=పూవు — "కొన్ని రోజులైతే పెళ్లయి వెళ్లిపోతుందని నీలమ్మని ఇంట్లో అందరూ పూవులెక్క చూస్తున్నారు." (వొయినం:25)

కొలుచు+వు=కొల్వు< కొలువు — "ఏందివయా నా ఒడ్లు పట్టనన్నవంట గీ గిర్నిల కొల్వు జెయ్యాలని ఉందా లేదా జెప్పు" (వొయినం:21)

–పు

పంచు+పు=పంపు — "నూర్రూపాలు పంపుతుండు తినంగ సెయ్యంగ" (అ.రా.సా.-1:115)

ఒంచు+పు=ఒంపు>ఒంపు(వంపు) — "నల్లటి పొగల గుంపుల్ని కండ్లల్ల నింపుకుని, ఒంపుకుని తనవితీరా చూసెటోళ్ళు" (స.హై.:75)

–అకం

నమ్ము+అకం=నమ్మకం — "ఈల్లే ఈ లెక్కలు జూత్తె ఎడ్డిజనం నమ్మకం తోటి తెలంగాణ పోరాటం జేసింర్రుగని గా నైజామోని సొమ్ముకు ఆశపడలె" (కక్క:123)

–ఇంపు

| | |
|---|---|
| పట్టు+ఇంపు=పట్టింపు | "అయినా నా యింట్ల లొల్లయితే మీకెందుకే గింత పట్టింపు ఆడ్ని గింతప్పట్నించి పెంచినప్పుడు ఎవళు అడ్డలేగానీ గిప్పుడు ఆని సుద్ది అందర్కి అక్కరకొచ్చిందాయె" (వొయినం:51) |

–డి

| | |
|---|---|
| తిను+డి=తిండి | "యాల్లమీన తిండిలేక కండలన్ని కరిగిపోయి తోలు ఊగులాడ్తంది" (అ.రా.సా.–1:52) |

–ఇకిడి

| | |
|---|---|
| విను+ఇకిడి=వినికిడి | "స్వామికి వినికిడి జ్ఞానం, వినాలన్న జిజ్ఞాస ఎక్కువ" (స.హై.:22) |

–బాటు

| | |
|---|---|
| అందు+బాటు=అందుబాటు | "నేడు ఈ మామూలు ఉప్పు కూడా వారికి అందుబాటులో లేదు" (అడవి:14) |
| చెల్లు+బాటు=చెల్లుబాటు | "మొగోడు ఎన్ని తప్పులు చేసినా చెల్లుబాటు అవుతాయనే ధీమాతో అందరి ముందు దర్జాగా తిరగసాగారు" (వొయినం:183) |

–బడి

| | |
|---|---|
| పెట్టు+బడి=పెట్టుబడి | "శ్రమ అట్లుంచుండ్రి పెట్టిన పెట్టుబడి నీల్లలేసుకున్నట్టయి పోతుండె" (అ.రా.సా.–1:110) |

–బడు

| | |
|---|---|
| కూరుచు+బడు=కూలబడు | "దానికేమెరుక పసిపోరి అన్నడు నర్సింహం మల్ల మంచంల కూలబడుకుంట" (అ.రా.సా.–1:113) |

–డు

నములు+డు=నములుడు "పదిగింజలొలుసుకొని నోట్లేసుకొని నములుకుంట అంచిన తల మీనికెత్తిండు" (అ.రా.సా.–1:161)

–బోతు

తాగు+బోతు=తాగుబోతు "పెండ్లం పిల్లను సాదుకోకుంట తాగుబోతును జేసి ఇకార మికారం జేసి పావుల కంటె పల్చన జేసింద్రు గౌండ్లసాయన్నను" (కక్క:122)

–వి

తెలియు+వి=తెలివి "ఉన్న పెండ్లాన్ని సక్కగ జూసుకునే తెలివిలేదు" (ఆ.పి.:76)

–వలి

కాచు+వలి=కావలి "గుడిశె సూర్లెమ్మటి కావలి గాసుడు సురువైంది" (కక్క:18)

–వు

చచ్చు+వు=సావు <చావు "ఇప్పటికన్న జెప్పుబే! లేకుంటే నిన్ను కుక్కసావు జంపుత" (అడవి:118

–ఉక

తునియు+ఉక=తున్క "అవ్వ తోడు తాత నేనోస్మం జెయ్యలె నేనబద్దమాడ్తె లస్మక్కని అడ్డు నేనా కలికి తున్కలే అడ్గిన గని లస్మక్కని ఏమన్లె" (కక్క:54)

## 4.1.2 ద్వైస్థాయి నిష్పన్న నామాలు

## (secondary derivative nouns [SDN])

ప్రాథమిక నామాలపై నిర్మాణ ప్రత్యయం (formative suffix [FS]) వికల్పంగా, ద్వైస్థాయి నిష్పాదక ప్రత్యయం (secondary detivative suffix [SDS]) నిత్యంగా చేరడంవల్ల ద్వైస్థాయి నిష్పన్న నామాలు (secondary derivative nouns [SDN]) ఏర్పడుతాయి.

**అ)  నామ ప్రాతిపదిక + ద్వైస్థాయి నిష్పాదక ప్రత్యయం**

**(nominal base [NB] + secondary derivative suffix [SDS])**

**మహద్వాచకాలు: (masculine)**

–వంతుడు

బగ+వంతుడు=బగవంతుడు "మీ అసొంటోల్లకు బగవంతుడు గని మాకెందుకు షావుకారీ" (అ.రా.సా.–1:144)

–దారు

వ్యవసాయ+దారుడు=వ్యవసాయదారుడు "ప్రతి వ్యవసాయదారుడు ఏడాదికి రెండు రూపాయల 'దుంపపట్టి' కట్టాలి." (అడవి:69)

హక్కు+దారు=హక్కుదారు "ఎవరైతే ఏందయ్య మొగులయ్య వాటాకు హక్కుదారు ఆమె పిల్లలయినప్పుడు ఆమె రావాల్సిందే" (వొయినం:191)

తాసీల్+దారు=తాసీల్దారు "ఈ ఊళ్ళో మొత్తం ఎన్నిండ్లు వుంటయి? ఎవరెవరుంటారు"? అని అడిగాడు తాసీల్దారు." (అడవి:45)

**మహతీ వాచకాలు: (feminine)**

–గత్తె

ఉంపుడు+గత్తె=ఉంపుడుగత్తె "మీరు నన్ను పెళ్ళి చేసుకోకుండా ఉంపుడుగత్తెగానే ఉంచుకుంటే ఈ బాధలన్నీ ఉండకపోవునేమో" (స.హై.:189)

అంద+గత్తె=అందగత్తె "తాను అందగత్తెని మొదటి తడవగా చెప్పిన వాడతడే" చి.దే.:23)

**మహతీతర అమహద్వాచకాలు: (neuter)**

–తానం/తనం/తనము

సాని+తనం=సాన్తనం<సానితనం "సర్కారోండ్ల మాటల్ గీ ఊరు మాద్గులదాయె మజ్జలనువ్వేందయ్య ఎంకటి రెడ్డి? నీ సాన్తనమేంది" (కక్క:80)

దొంత+తనం=దొంగతనం "ఇట్ల దొంగతనం ఎవ్వడు ఇయాల్టికి చెయ్యలేదు పంతులూ" (చి.దే.:29)

మేదరి+తనం=మేదరితనం "పెద్దమేదరితనం లేకుంట జేసింద్రు" (కక్క:48)

ముసలి+తనం=ముసలితనం "నూరేండ్ల ముసలితనం ఒక్కసారొచ్చి వడ్డట్లున్నది" (ము.ప.:146)

సుతారి+తనం=సుతారితనం ఈ సుతారితనం ఎక్కడ్నుంచి వస్తుంది" (స.హై.:99)

పసి+తనం=పసితనం "ఓ లస్మక్కా పసుల పండ్గనాడు పసితనంల పెండ్లి జేస్తిమిగా గదెర్కేనా" (కక్క:43)

పిరికి+తనం=పిరికితనం "బలవంతంగా వసూలు చెయ్యడమనేది బలహీనులు చేసేపని. దాన్ని మించిన పిరికితనం ఇంకోటిలేదు" (ఆ.పి.:33)

అవిటి+తనం=అవిటితనం "అప్పుడు అవిటితనం పోవచ్చు" (చి.దే.:31)

మొగ+తనం=మొగతనం "మొగోల్లమైతే అడివి నరికినప్పుడు ఎవలొచ్చిన మొగోన్తీరు నిలవడాల అదీ మొగతనం" (అడవి:127)

–పోతు

సోమరి+పోతు=సోమరిపోతు "ఆనికి బతుకుదెవరువు లేకనా పటేలా బడివే సోమరిపోతు లెక్క తయారైయి పెయొంచి కష్టంజెయ్యక పాయే పంటేయ్యక పాయే ఇంట్ల యన్ని తీస్కపోయి బజార్ల వెట్టిండు" (వొయినం:127)

| | |
|---|---|
| దున్న+పోతు=దున్నపోతు | "సదువు రానోల్లంటే దున్నపోతులకంటె యీనమట" (జె.యి.:11) |
| మేక+పోతు=మేకపోతు | "మేకపోతు తెగిన మెడనుంచి నెత్తురు సిమ్మింది" (అ.రా.సా.-1:111) |

–ప

| | |
|---|---|
| ఇనుము+ప =ఇనుప | గట్ల ఎటెటో సూసుకుంట ఇనుప తలుపులెనుక ఎర్రటి పట్టుగుడ్డలతోనున్న నర్సిమ్మ సామిని చూసిందు" (అ.రా.సా.-1:72) |

–ఇక

| | |
|---|---|
| స్థానం+ఇక=స్థానిక | స్థానిక హైద్రాబాదీయులకు ఉర్దూ అధికారభాష కావున వాళ్ళకు ఇంగ్లీషు భాష వచ్చేది కాదు" (స.హై.:25) |

–ఉక

| | |
|---|---|
| పుట్టు–ఉక=పుట్టుక | "పుట్టుడే జెష్ట పుట్టుక బుట్టింది" (అ.రా.సా.-1:87) |

–బడి

| | |
|---|---|
| పాత+బడి=పాతబడి | "బాగా పాతబడి రంగు వెలిసిన కాటన్ పాంట్, షర్టు వేసుకున్నడు" (స.హై.:6) |
| మడత+బడి=మడతబడి | "అనిల్‌కుమార్ నాలుక మడతబడి పోతుంది" (ఆ.పి.:144) |
| నిలుచు+బడి=నిలబడి | "పాలేరోల్లు భీరిపోయి సూసుకుంట నిలబడి పోయింద్రు" (అ.రా.సా.-1:57) |
| మీద+బడి=మీదబడి | "ఎంతసేపు మీకు తెల్సిందొక్కటే గూడాల మీదబడి కోల్లెత్తుకపోవడమే" (అడవి:134) |

ఎనుక+బడి=ఎనుకబడి "ఎవలో ఎనుకబడి తరుముతున్నట్టుగ జెప్పుజెప్పు రేకు తలుపుల కాడికచ్చి, సిన్న తలుపు తెరుసుకొని బజాట్ల కచ్చి నిలుసున్నడు" (అ.రా.సా.–1:68)

ఎండలో+బడి=ఎండలబడి నర్సింహం అడుగు లడుగేసుకుంట ఇదిలేక ఎండలబడి సపాయి దుర్గనెంట కోమటి రామలింగం ఇల్లు సేరుకున్నడు" (అ.రా.సా.–1:140)

బాయిలో+బడి=బాయిలబడి నేను సంపలేదు ఆడే బాయిలబడి సచ్చిండంటడు" (అ.రా.సా.–1:166)

కాయిశి+బడి=కాయిశిబడి "పన్జేస్తివారి మాలుబోయినా ఎయ్యి మాన్కలిచ్చి మాదిగోన్ని జీతముంచుకోవాల్నన్న కాయిశిబడి వుచుకున్నందుక్క యౌసాయం తెర్లయ్యేటట్టుంది." (కక్క:15)

–దారు

సలహా+దారు=సలహాదారు "వాళ్ళకు అతడొక వార్తా పత్రిక. ఒక సలహాదారు" (అడవి:148)

–ట

పెండ+ట=పెంట "పొలంల పెంటబండి గుమ్మరిచ్చి వొస్తున్న కక్కన్ని బిల్సి" (కక్క:43)

ఎదురు+ట=ఎదుట "తల్లిదండ్రులు తన ఇల్లుచేరేసరికి కొండంత అండ ఆమె ఎదుట నిలిచి ఉక్కిరిబిక్కిరి చేసింది" (వొయినం:187)

సవుదు+ట=సవుట< చౌట "ముసల్ది సవుట పొలాలల్ల వొరిగోశ్న కొయ్యకాలల్ల పర్గేరి సంకల సారెడు సారెడు వొరి గొల్సులు జోరబొంతల ముద్సుకుని" (కక్క:2)

**ఆ) నామప్రాతిపదిక + నిర్మాణ ప్రత్యయం + ద్వైస్థాయి నిష్పాదక ప్రత్యయం** (nominal Base [NB] + formative suffix [FS] + secondary derivative suffix [SDS]) వీటిని సంప్రదాయ వ్యాకరణాలు 'తద్ధితాలు' అన్నాయి. (చిన్నయసూరి, పరవస్తు. 2007:212–224)

**మహద్వాచకాలు: (masculine)**

| | |
|---|---|
| పొట్టె–కా–డు=పొట్టెగాడు | "ఒక దఫా ఒక వాఖయా గుజరాయించింది అయ్యోరోడ్ల పొట్టెగాడు బొట్టుగిన పెట్టుకొని పైదల్ పోతున్నాడు సీతరామ్‌బాగ్ కెల్లి" (చి.దే.:40) |
| పోర–కా–డు=పోరగాడు | "బొక్కలు ముదిరిన పోరగాడు నాకండ్ల ముంగల ఇంత బద్నామైండు" (కక్క:22) |
| బిచ్చ–కా–డు=బిచ్చగాడు | "కొత్త బిచ్చగాడు పొద్దెరుగడు గదా" (ఆ.పి.:24) |
| పిల్ల–కా–డు=పిల్లగాడు | "యేంరో యీరిగో! సిన్నపిల్లగాడు మాట్లాడినట్టు మాట్లాడుతవో" (జె.యి.:16) |
| ఎల్లి–కా–డు=ఎల్లిగాడు | "గట్ల మా మంచికోరేటోల్లయితే మల్ల గా ఎల్లిగాడు నా పొలం దిక్కెని మా పాళ్ళ దిక్కెల్లి ఎందుకయ ఆరాదీస్తుండ్రో" (వొయినం:51) |

**మహతీవాచకాలు: (feminine)**

| | |
|---|---|
| మనుమ–ర్–ఆలు= మన్మరాలు<మనుమరాలు | "నిజమేనయ్యా మా మన్మరాలు పెండ్లి నాడు ఊకూకనె పటేండ్లు సూదరోల్లు ఒకటై గొట్టిండ్రు" (కక్క:72) |
| యారాలు | "యారాలు బావ పట్నం ఎల్లిపొయ్యిండ్రు" (కక్క:9) |

**మహతీతర అమహద్వాచకాలు: (neuter)**

| | |
|---|---|
| సిన్న+తన–ము=సిన్నతనము<చిన్నతనము | "మా అయ్య సచ్చిండు నా సిన్నతనముల్ల మా అయ్యమ్మ కాల్లేలబడి లెక్కకి సాదింది నాకోసం కన్న కట్టబడి సాదింది" (కక్క:121) |

దొర+తన–ము=దొరతనము "కడుపుకోసానికి కష్టం సేస్తంల ఎంత దొరతనమున్నదో ఈడనే అర్సుకుంటినమ్మా" (ము.ప.:118)

పని+తన–ము "తాతలప్పటి సంది నేస్తున్న ఇద్దెల ఎంత పనితనమున్నదో ఇండ్ల సూపిస్త." (ము.ప.:138)

**ఇ) విశేషణ ప్రాతిపదిక+ద్వితీయ స్థాయి నిష్పాదక ప్రత్యయం**

**(adjectival base [AB] + secondary derivative suffix [SDS])**

–ది

పెద్ద–ది= పెద్దది "నేన్గాయ్నకు బుట్టలేదనొద్దు. యేమంటున్న ఇంటున్నవా కక్కా? బుద్ధి పెద్దది జేస్కో" (కక్క:56)

చిన్న–ది=చిన్నది "పెద్ద కమానులో ఉన్న గోడలో ఒక దర్వాజా ఉంది. ఆ తరువాత హాలుంది – చిన్నది" (చి.దే.:63)

–వోడు< వాడు

మా–వోడు=మావోడు "ఇగేం మాట్లాడాలే సిద్దయ్య మావోడు దొంగతనం జేసిండని ఒప్పుకుంటుండుగా అగో సాచ్చంగా వాడు దొంగిలించిన కంకులు" (వొయినం:127)

మగ–వోడు=మగోడు "దానికొక్కతే యీ తొల్సూరు బిడ్డ. దీనెనుక కానే కారనంగ మొన్నొగ మొగోడు బుట్టిండు" (జె.యి.:8)

కుంటి–వోడు=కుంటోడు "ఆధునిక వైద్యం చేయించటానికి, ఇంజక్షన్లు ఇప్పించటానికి పైసలు లేక పోలియో వచ్చి వాడు కుంటోడిగనే మిగిలిపోయినాడు" (స.హై.:91)

ముసలి–వాడు=ముసలివాడు "ఒక ముసలివాడు ఆవేశంతో చెప్పుకొచ్చాడు" (అడవి:135)

**ఈ)	విశేషణ ప్రాతిపదిక + నిర్మాణ ప్రత్యయం + ద్వైస్థాయి నిష్పాదక ప్రత్యయం**

**(adjectival base [AB] + formative suffix [FS] + secondary derivative suffix [SDS])**

–తనము–

| | |
|---|---|
| సిన్న+తన–ము=సిన్నతనము<చిన్నతనము | "మా అయ్య సచ్చిండు నా సిన్న తనముల్ల మా అయ్యమ్మ కాల్లేలబడి లెక్కకి సాదింది నాకోసం కన్న కట్టబడి సాదింది" (కక్క:121) |
| దొర+తన–ము=దొరతనము | "కదుపుకోసానికి కష్టం సేస్తంల ఎంత దొరతనమున్నదో ఈడనే అర్సుకుంటినమ్మా" (ము.ప.:118) |
| పని+తన–ము | "తాతలప్పటి సంది నేస్తున్న ఇద్దెల ఎంత పనితనమున్నదో ఇండ్ల సూపిస్త." (ము.ప.:138) |

## 4.2 ఆదాన నామాలు (borrowed nouns)

తెలంగాణ మాండలిక నవలల భాషలో ఉర్దూ, పర్షో అరబిక్ భాషా పదాలు, కన్నడ భాషా పదాలు అనేకం కలిసిపోయి స్థానికీకరణను పొందాయి. అలాగే కన్నడ పదాలు కూడా. ఉర్దూ, పర్షో అరబిక్ పదాల మూలాలను లక్ష్మణరావు పంతంగేగారు కూర్చిన 'ఉర్దూ–తెలుగు నిఘంటువు'ను ఆధారంగా చేసుకొని గుర్తించడమైంది. వీటిని వివరించడంలో ఈ కింది పద్ధతి పాటిస్తూ, అకారాది క్రమంలో కూర్చడమైంది.

1. మొదట క్రమ సంఖ్య, వెంటనే భాషాపదాన్ని ఇవ్వడమైంది.
2. తర్వాత ఆ పదానికి తెలుగు అర్థం సూచించడమైంది.
3. "<" గుర్తు తర్వాత ఉన్నది 'భాష' లేదా దాని సంక్షిప్త రూపం. తర్వాత ప్రయోగించబడిన భాషాపదం మూల రూపం ఉన్నాయి.
4. తర్వాత కుండలీకరణాల్లో ఉన్నవి 'ఆ భాషా పదం' అనటానికి తగిన గ్రంథాధారాలు.
5. తెలంగాణ మాండలిక నవలల భాషలోని ప్రయోగం, దాని తర్వాత కుండలీకరణాల్లో ఉన్నది వ్యవహర్త యొక్క ప్రాథమిక సమాచారం.

### 4.2.1 ఉర్దూ, పర్షో అరబిక్ పదాలు

1. అమీన్ భూమి కొలతలు, రికార్డులు ఆధీనంలోగల కోర్టు అధికారి, రెవెన్యూ ఉద్యోగి. <అరబీ. (ఉర్దూ-తెలుగు నిఘంటువు. 2010:21) "ఖానూన్లెక్కువైనయ్. ఎవడన్న అమీను కచ్చీర్ల ఊత్తే." (కొలిమి.:80)
2. అసలు సత్యం, ముఖ్యం, మొదట, మూలం. <అరబీ. అస్‌లీ. (ఉర్దూ-తెలుగు నిఘంటువు. 2010:25) "ఆయన సంగంల సేరి రొండేండ్లు గాలే! అసలు ఈ ఊర్ల వానికేమి సుట్టరికమో, ఏమికతనో ఎవ్వల కెరికెలేదు" (ము.ప.:108)
3. ఆకరు అంతిమ, చివరి. <అరబీ. ఆఖిర్. (ఉర్దూ-తెలుగు నిఘంటువు. 2010:27) "ఆకరున బద్దిలింగయ్యను సంగం పెబ్బె సేసుకున్నరు" (అ.రా.సా.-1:155)
4. ఆరామ్ సుఖం, శాంతి. <పారసి. ఆరామ్. (ఉర్దూ-తెలుగు నిఘంటువు. 2010:27) "పుర్‌సత్‌గ దీవాన్‌ఖానల ఆరామ్ కుర్చీల కూచుని కవర్ జాగ్రత్తగ విప్పినాడు" (స.హై.:95)
5. ఇనాం పురస్కారం, ఉపహారం, బహుమతులు. <అరబీ. ఇన్‌ఆమ్. (ఉర్దూ-తెలుగు నిఘంటువు. 2010:37) "ఈ చీరె ఇనాం అన్నది మంజరి." (చి.దే.:51)
6. ఇలాకా అధికార క్షేత్రం, హృదయపూర్వక ప్రేమ. <అరబీ. (ఉర్దూ-తెలుగు నిఘంటువు. 2010:39) "మేము జనగామ జిల్లాకు  చెందిన ధనోరా ఇలాకా గోండ్లము." (అడవి:137)
7. ఔలాద్ సంతానం, వంశపారపర్యం. <అరబీ. (ఉర్దూ-తెలుగు నిఘంటువు. 2010:47) "అబే సువ్వర్ కీ ఔలాద్..." (అడవి:134)
8. కతం సమాప్తం, చంపివేయడం, పూర్తిచేయటం. < అరబీ. ఖతమ్. (ఉర్దూ-తెలుగు నిఘంటువు. 2010:67) "కొట్లాట కతమైంది కాని జిందగీ కతం కాలే" (వొయినం:185)
9. కానూన్ చట్టం. రాజ శాసనం. <అరబీ. కానూన్. (ఉర్దూ-తెలుగు నిఘంటువు. 2010:57) "జంగ్లాతోల్లు ఇప్పపూవు లేరుడుమీద కానూన్ సక్త్ జేసిన కాడ్నించి" (అడవి:103)

10. కాయిదాలు కాగితం. <పారసీ. కాగజ్. (ఉర్దూ-తెలుగు నిఘంటువు. 2010:57) "కిట్టాయ పటేలు కొడుకున్నడంటే అయిదేండ్లప్పటి నుంచే సాల్లెకు వట్టిచ్చింరు పొత్తుకాలు గిత్తుకాలు జదివేసిండు కాయిదాలు గీకేత్తడు" (జె.యి.:17)

11. కితాబ్ గ్రంథం, పుస్తకం. <అరబీ. (ఉర్దూ-తెలుగు నిఘంటువు. 2010:60) "బల్లెకు తన కితాబులు మోసుకచ్చి తన మంచం పక్కనే కింద నిదురబొయ్యే సన్నటి కట్టెపుల్లసొంటి పిల్లగాడు దొరకు కన్పడుతండు..." (కొలిమి.:81)

12. కిరాయి అద్దె. <అరబీ. కిరాయా. (ఉర్దూ-తెలుగు నిఘంటువు. 2010:61) "చిన్నచిన్న చిల్లర ఖర్చులకు ఆ కిరాయిలు సరిపోయేవి" (స.హై.:22)

13. కుషి ఆనందం, సంతోషం. <పారసీ. ఖుశీ. (ఉర్దూ-తెలుగు నిఘంటువు. 2010:76) "అమ్మ బతికుంటె ఆమెనే కట్టిపిచ్చి కుషి అయ్యెడిది" (ము.ప.:152)

14. ఖబరు సమాచారం, పత్తా, చిరునామా. <అరబీ. ఖబర్. (ఉర్దూ-తెలుగు నిఘంటువు. 2010:68) "పంతులూ పీరిగాని ఖబరిన్నావా." (చి.దే.:28)

15. గరమ్ వేడి, ఊష్ణం, ఉడుకు. <పారసీ. గర్మీ. (ఉర్దూ-తెలుగు నిఘంటువు. 2010:81) "ఇప్పుడు నాయబ్ సాబ్ తిండికి గరమ్ మసాల కావాల్నంట" (అడవి:48)

16. గలీజు మురికి, మలినం. <అరబీ. గలీజ. (ఉర్దూ-తెలుగు నిఘంటువు. 2010:82) "నువ్వు జేసిన బడివే పనికి గలీజుగా జూడకుంటే నెత్తిమీద ఎక్కించుకుంట రన్కున్నవా జరిగింది జర్గిపాయె నువ్వు గమ్మునూర్కో కతెట్ల నడ్పలనో నాకెర్క" అంటూ ఇంటి దిక్కు నడిచాడు" (వొయినం:175)

17. గులాంగిరి బానిస, కొనబడిన సేవకుడు, మామూలు నౌకరు. <అరబీ. గులామ్. (ఉర్దూ-తెలుగు నిఘంటువు. 2010:87) "మీరు గాల్ల కాల్లొత్తి గులాంగిరి జేసి బత్కి గాల్లిక్కడ్నుంచి ఎల్లిపోయినంక గాల్ల ఆరసులు ఇద్దరు ముగ్గురుంటె తుర్కోల్లను జంపి గీ బూములన్ని ఏస్కోని గీ ఊర్కింకా పటేల్లు పట్వారీలమని పటాటోకమేల్తున్నారు." (కక్క:61)

18. జమాన కాలం, యుగం, దేశం, ప్రాచీనం. <పారసీ. జమానా. (ఉర్దూ-తెలుగు నిఘంటువు. 2010:96) "జమాన బదులాంచి పోతంది (అ.రా.సా.-1:91)

19. జాగ చోటు, స్థలం. <పారసి. జగహ్. (ఉర్దూ-తెలుగు నిఘంటువు. 2010:94) "ఆదున్న జాగ ఒక మొగ్గానికె సాల్తది" (ము.ప.:30)

20. జిమ్మేదార్ బాధ్యతను స్వీకరించేవాడు, ఒక పని విషయమై దానిలోని మంచిచెడును తన బాధ్యతగా స్వీకరించేవాడు, జవాబుదారీ. <అరబీ+ఫారసీ. జిమ్మేవార్. (ఉర్దూ-తెలుగు నిఘంటువు. 2010:105) "కాని జాగల దెబ్బతగిలితె లటుక్కున పానంబోతెగింత ఎవల్లు జిమ్మేదార్." (అడవి:62)

21. జెర్ర కొంచెం, స్వల్పం. < అరబీ. జరా. (ఉర్దూ-తెలుగు నిఘంటువు. 2010:98) "గింతదూరం ఎందుకొచ్చినట్టో జెర్ర జెప్పుంద్రి" (కక్క:9)

22. తమాషా ఆశ్చర్యం. <అరబీ. తమాశా. (ఉర్దూ-తెలుగు నిఘంటువు. 2010:98) "పాలు పొంగి, పొర్లి పొయ్యిల కట్టెల మీద వడి మొత్తం సల్లారిపోయేదాకా తమాషా చూస్తున్నావే ముండా" (ఆ.పి.:68)

23. తారీకు తేది. చరిత్ర. <అరబీ. తారీఖ్. (ఉర్దూ-తెలుగు నిఘంటువు. 2010:124) "ఈ అనిల్‌కుమార్‌సారు ప్రతినెల మొదటి తారీకు నాడు మాత్రమే వచ్చి జీతం దీసుకుని పోతడు" (ఆ.పి.:41)

24. దర్కాస్తు ఒక విషయమై మనవి. ప్రార్థన, నివేదన, అప్లికేషన్.<పారసీ. దర్‌ఖాస్త్. (ఉర్దూ-తెలుగు నిఘంటువు. 2010:131) "నన్ను తన ఇంట్ల వుంచుకొన్నందుకు కొందరోర్వక లేని పోని నిందలు మోపి పెద్ద దొరలకేమొ దర్కాస్తు బెట్టింరట" (జె.యి.:41)

25. దర్బారు రాజు కొలువు దీరే సభా ప్రాంగణం. <పారసీ. దర్‌బార్. (ఉర్దూ-తెలుగు నిఘంటువు. 2010:132) "నవాబుల దర్బారులల్ల విధేయులైన సేవకులు ఆ ఒగల్‌దాన్‌లను పట్టుకొని ప్రభువుల వెనకనే నీడలాగ తిరుగుతూ వుండెటోళ్లు" (స.హై.:42)

26. దర్వాజ ద్వారం, తలుపు, కిటికి, గడప. <పారసీ. దర్‌వాజా. (ఉర్దూ-తెలుగు నిఘంటువు. 2010:132) “దర్వాజ తెర్చుకోనున్నది” (ము.ప.:128)

27. దావత్ విందు, భోజనం. <అరాబీ. దావత్. (ఉర్దూ-తెలుగు నిఘంటువు. 2010:138) “యెద్దు అయితెనే మాదిగొల్లు మెచ్చుతారు గంటెదు (తెడ్డెడు) తున్కలు ఎయ్యకపోతె బంతికెల్లి లేసి పోతరు తున్కల కాడ తల్కాయలు పల్గగొట్టుకుంటరు దావత్ మంచి గుండాల్నాయే” (కక్క:39)

28. దుకానం సరుకులు అమ్మే కొట్టు. <పారసీ. దుకాన్. (ఉర్దూ-తెలుగు నిఘంటువు. 2010:141) “నేనే అచ్చి కలుస్తను గాని తీర్కె ఉండదు. మల్ల దుకానం ఇడిసి పెట్టి రారాయె” (అడవి:31)

29. నమాజ్ ప్రతిరోజు ఐదుసార్లు చేయబడే ముస్లింల ప్రార్థన. <పారసీ. నమాజ. (ఉర్దూ-తెలుగు నిఘంటువు. 2010:149) “ఒకే మసీదులో అలా హజ్రత్ మరియు ఫకీర్ నమాజ్ చేయవచ్చు” (చి.దే.:21)

30. పరేశాన్ వ్యాకులత, ఉద్విగ్నత, ఆందోళన. <పారసీ. పరేశాన్. (ఉర్దూ-తెలుగు నిఘంటువు. 2010:168) “అండ్ల వున్న ఆంధ్రోళ్లంతా పరేషాన్” (స.హై.:35)

31. బంద్ నిలిపివేసిన, ఆపబడిన. <పారసీ. బన్ద్. (ఉర్దూ-తెలుగు నిఘంటువు. 2010:186) “అబ్కారోల్లు కల్లుబట్టీ పెట్టుడు బంద్ అని జెప్పిన కాడ్నించి ఈల్లు ఈ గంజాయిచెట్లు పెంచుడు సురుజేసిండ్లు” (అడవి:103)

32. బద్నామ్ అపఖ్యాతి, కలంకితం. <ఫారసీ. బద్‌నామ్. (ఉర్దూ-తెలుగు నిఘంటువు. 2010:185) “ఆంధ్రోళ్ళతోని మేమంత నుక్సానయినమొ, ఎంత పరేషానయినమో, ఎంత బద్నామ్ అయినమొ, మీ పట్నపోళ్ళకు ఏమైనా ఎరికెనా?” (స.హై.:36)

33. బరాబరి సమానంగా కావడం, సాదృశ్యం, ఎదుర్కోవడం. <ఫారసీ. బరాబరీ. (ఉర్దూ-తెలుగు నిఘంటువు. 2010:188) “బొత్తోడ... బరాబరి నీల్లందు తన్నాయిరా” (కొలిమి.:82)

34. బాజార్ అంగడి, సంత. <పారసీ. బాజార్. (ఉర్దూ-తెలుగు నిఘంటువు. 2010:191) "స్వామి నడిచి నడిచి లార్డ్ బజార్ సందు మలుపుల ఉన్న ఇక్బాల్ హోటల్లకి పోయినాడు" (స.హై.:235)

35. బాపతు సంబంధం, విషయం. <ఫారసీ. బాబత్. (ఉర్దూ-తెలుగు నిఘంటువు. 2010:192) "కేశవరావు మొహమ్మీద సిగ్గుబాపతు ఛాయలు తచ్చాడుతున్నై." (ఆ.పి.:115)

36. బేకార్ ఏ పనీ లేని, నిరుద్యోగి, పనికిరాని వాడు. <పారసీ. బేకార్. (ఉర్దూ-తెలుగు నిఘంటువు. 2010:197) "పని పాటా లేని బేకార్" (స.హై.:214)

37. మస్తు మత్తు పదార్థాల్ని సేవించుటవల్ల మత్తెక్కినవాడు, పరమ సంతోషం. <ఫారసీ. మస్త్. (ఉర్దూ-తెలుగు నిఘంటువు. 2010:210) "ఈడికెల్లి మస్తు దూరమా ఇంద్రవెల్లి అడిగాడు." (అడవి:25)

38. మాలి పటేల్ రెవెన్యూ అధికారి. <అరబీ. మాలీ. (ఉర్దూ-తెలుగు నిఘంటువు. 2010:214) "సాలోండ్ల పిలగాండ్లెంబడె మాలి పటేల్ కొడుకున్నడూ పోలీస్పటేల్ బామ్మర్దున్నడూ పట్వారి పెద్దన్న కొడుకున్నడు" (ము.ప.:14)

39. రశీదు వస్తువు ముట్టినట్లు వ్రాసి ఇచ్చే కాగితం. <ఫారసీ. రసీద్. (ఉర్దూ-తెలుగు నిఘంటువు. 2010:244) "ఇగో గీ కాయిదంమీన అయిదువేలు రసీదు రాసిన, కాయిదమయె దన్కు కానిగిరి రశీదు రాసుకున్న." (కొలిమి.:145)

40. వతన్ జన్మభూమి, పుట్టిన ఊరు లేదా దేశం. <ఫారసీ. (ఉర్దూ-తెలుగు నిఘంటువు. 2010:256) "భవిష్యత్తులో కాలం కలిసొస్తే జిహాద్ చేసి ఈ రక్తాన్ని ఈ వతన్ కే ధారపోద్దాం." (స.హై.:220)

41. వాపసు తిరిగి ఇవ్వబడినది, తిరిగి వచ్చినది. <ఫారసీ. వాపస్. (ఉర్దూ-తెలుగు నిఘంటువు. 2010:259) "మంటలను ఆర్పటానికి నీళ్ళు దొరకక ఆ ఫైరింజన్లు వాపసు పోయినై." (స.హై.:62)

42. షురు ప్రారంభం. <అరబీ. శురూ. (ఉర్దూ-తెలుగు నిఘంటువు. 2010:272) "హ్యూమన్ రేస్ ఫర్ హ్యూమన్ బీయింగ్స్ షురువయ్యింది" (స.హై.:59)

43. సలాము నమస్కారం చేయడం, ప్రణామం. <అరబీ. సలామ్. (ఉర్దూ-తెలుగు నిఘంటువు. 2010:283) "బోలో సాబ్! క్యా హుకుం హై అంటూ వొంగి వొంగి సలాములు చేసే సర్వర్లు." (స.హై.:09)

44. సాఫ్ అనావశ్యకమైన పదార్థాలు తొలగించబడి శుభ్రం చేయబడినది, మెరిసేది. <అరబీ. (ఉర్దూ-తెలుగు నిఘంటువు. 2010:286) "తర్వాత సాఫ్‌గ కాలకృత్యం జరిగేది." (స.హై.:86)

45. సుస్తీ అలసత్వం, బలహీనుడు, జబ్బు. <పారసీ. సుస్తీ. (ఉర్దూ-తెలుగు నిఘంటువు. 2010:294) "పిల్లగాడి సుస్తీని నయం చేస్తనని దానికోసం పిల్లవాని పుట్టువెంట్రుకలు, చేతికాలివేళ్ళ గోళ్ళు కత్తిరించి ఇవ్వమని అడిగినాడు" (స.హై.:88)

46. హలాల్ మహమ్మదీయుల మతగ్రంథానుసారంగా దాని మాంసాన్ని తినడానికి అనుమతించబడిన పశువు. <అరబీ. (ఉర్దూ-తెలుగు నిఘంటువు. 2010:304) "కోడి గాని, మేక గాని హలాల్ కానిదే తాను ముట్టుకోనని ముందుగానే చెప్పాడు." (అడవి:47)

47. హుకూమత్ శాసనం, రాజ్యాధికారం, రాజనీతి, ఆధిపత్యం. <అరబీ. (ఉర్దూ-తెలుగు నిఘంటువు. 2010:25) "పాత హుకూమత్ పోయి కొత్త హుకూమత్‌వచ్చి ఇన్నేళ్లయినా ఆ పటేల్లు, పట్వార్లు, గిర్దావర్లు, ముందట్లాగనే ఉన్నరు." (అడవి:145)

## 4.3 లింగం (gender)

సంస్కృతంలోవలె కాకుండా తెలుగులో లింగ బోధకత, నామాల (nouns) అర్థాన్ని ఆశ్రయించి ఉంటుంది. స్థూలంగా మహద్వాచక (పుంలింగ), అమహద్వాచక (పుంలింగేతర) అని రెండు విధాలుగా తెలుగులోని లింగాన్ని వర్గీకరించవచ్చు. మహద్వాచకంలో పురుషనామాలు, అమహద్వాచకంలో స్త్రీలింగ, నపుంసక లింగ నామాలు చేరుతాయి. తెలుగు తదితర ద్రావిడ భాషల్లో ఉద్దిష్ట అర్థబోధకు ఆయా ప్రత్యయాలు ఆయా నామాలకు

ప్రయోగాలలో చేరతాయి. తెలుగులో కొన్ని నామాలు ఏ విధమైన లింగ ప్రత్యయాలనీ గ్రహించకుండా పై భేదాలను వ్యక్తంచేస్తాయి. తెలంగాణ మాండలిక నవలల భాషలో లింగ బోధకత ఈ కింద గమనించవచ్చు.

### 4.3.1 లింగ బోధక ప్రత్యయాల్ని గ్రహించని నామాలు

#### 4.3.1.1 మహద్వాచకాలు (masculine)

కాక — "ఏంది కాక గింత పొద్దునొచ్చినవేందే దాకూకో" అంటూ గొంగడి పరిచాడు" (వొయినం:100)

తాత — "ఓరి కక్క గిసుంట రావు. నీకేందిరో మీతాత ఫకీర్ గాడు కడుపుల బడ్డదు" (కక్క:102)

నాయిన — "నీలా నేను సిన్నప్పట్నించి మస్తు కష్టాలు పడ్డ. నాయిన పోయిండు, అమ్మ పోయింది" (వొయినం:47)

అయ్య — "మీ అయ్య పొయ్యేటోడు పోకుండ ఆ భూమి మీ తమ్ముడి పేర జేసి పోకపాయె" (అడవి:54)

అన్న — "ఓయ్ ఏందిరా మాటలు జెర సక్కంగా రానీ నీకు గూడా ఏమన్నా ఇస్తనన్నదా ఏంది దాని దిక్కు మాట్లాడుతున్నవు అంటూ అన్న దిక్కు కొరకొరా చూశాడు" (వొయినం:180)

మామ — "అంతల మామ రామ్మల్లిగాడు కోడల్ని కొంగు బట్టి గుంజిండు" (కక్క:51)

బావ — "లే బావ అట్లెప్పుడనకు" (ము.ప.:136)

#### 4.3.1.2 మహతీవాచకాలు (feminine)

సెల్లె — "ఏడ్వకు సెల్లె ఏడ్వకు పిల్లగాన్ని మంచిగ జూస్కో" (కక్క:9)

కోడలు — "అదెరా కోడలు రాదు..ఇగ ఏన్నన్న సూసి సేసుకోరాదు" (అ.రా.సా.-1:113)

పెండ్లం — "రేపు లగ్గమయినంక మగనికి పెండ్లం సాయం చెయ్యకుంటె నేసకమెట్లయితది" (ము.ప.:67)

అమ్మ "ఆ పుత్తడి బొమ్మ మా ఇంట్ల దిరుగుతనంటే మా అమ్మ వద్దంటుందా" (ఆ.పి.:155)

అక్క "ఇగ్గో అక్క! నివ్వేమన్న అనుకో! నామాటయితె సెప్త ఇను" (ము.ప.:34)

అవ్వ "బిడ్డ సత్తెమ్మ ఆకలి కడుపుతోని అయ్యను అవ్వను సూసుకుంట కూకున్నది" (అ.రా.సా.–1:128)

అత్త "ఓ పిల్ల గీ తలేచెంబులు ఇంట్ల పెట్టు పో మీ అత్త మామ కోపంతో ఎన్నో అంటరు గవన్నీ పట్టించుకోకుండ్రి" (వొయినం:51)

### 4.3.1.3 మహన్మహతీ వాచకాలు

సేతు "శిన్నయ్య సేతుల బెట్టి రొండు గాల్లు బట్టుకో" (జె.యి.:18)

నెత్తి "నర్సింహం గౌరయ్య నెత్తిని సూసుకుంట మొగురాని కతుక్కపోయిండు" (అ.రా.సా.–1:71)

ఎన్ను "ఊగుతున్న పెరట్లకు సూసుకుంట మల్లికాంబ ఎన్నుకింద సెయ్యేసి నర్సింహంను బలిమిటికి లేపి కూకుండ బెట్టింది" (అ.రా.సా.–1:100)

నొష్టి (నుదుట) "ఏమ్గాదులెగని మన నొష్టిన ఎట్ల రాసుంటె గట్ల అయితది పోరడేడి మంచి గుండ ఆన్నిద్దె అని మల్లసోయి దప్పే" (కక్క:115)

బిడ్డ (స్త్రీ.లి.) "మల్లికాంబ బిడ్డ సత్తెమ్మను ముంగటేసుకొని నెత్తిమీన టోంగులు పొడుసుకుంట పేండ్లు కుక్కుతుంది" (అ.రా.సా.–1:140)

బిడ్డ (పు.లి.) "ఏడ్వకు బిడ్డ ఏడ్వకు అయిందేదో ఐపాయె నీకు సక్కదనాల కొడుకు బుట్టిండ్రా" (కక్క:110)

### 4.3.2 లింగ బోధక ప్రత్యయాల్ని గ్రహించే నామాలు

#### 4.3.2.1 మహద్వాచకాలు (masculine)

–డు

| | |
|---|---|
| పోరడు | "అవునె పోరడు సూత్తె మానిక్కమనుకో" (అ.రా.సా.–1:118) |
| మొగడు | "ఇంగో మొగడు లేక ఒయిసిని సంపుకొని ఎన్ని దినాలుంటవు నేనూ ఒయిసిల ఉన్నాను నువ్వు నాకు కావాలే గంతే" (158) |
| పిలగాడు | "తమ దగ్గెర్కే వత్తి దొరా పిలగాడు సదువు నేర్సుకుంటనని కాల్సుక తింటొండు" (జె.యి.:19) |
| బాంచెగాడు | "బాంచెగాడు బద్మాషయి పోతడు" (అ.రా.సా.–1:129) |
| సెంద్రిగాడు | "గా సెంద్రిగాడు ముత్తాలు ఉంగ్రం తీస్కున్నడంట యాదున్నడు వాడంట ఎంబడె మామొస్తడు" (ము.ప.:74) |
| జీతగాడు | "ఏంది జీతగాన్ని అడ్గిదెచ్చినవా అయినా జీతగాడు ఒకటి రెండు ఇస్తడు గాని, గిన్ని ఎందుకు ఇస్తడు సెప్పు" (వొయినం:121) |
| పాలోడు | "నా యింట్లదే గిట్లజేస్తే పాలోడు పగోడైనట్లు ఎల్లిగాడు నాయెన్క తిర్గుకుంటనే నాకంట్ల పొడుస్తడనుకోలే" (వొయినం:179) |
| మావోడు | "ఇంగ మావోడు మీకు పసందైతే జెప్పుండ్రి పెట్టుపోతలు మాట్లాడుకుని పూలు పండ్లు పెట్టుకుందాం" (వొయినం:14) |

#### 4.3.2.2 మహతీవాచకాలు (feminine)

–ఆలు

| | |
|---|---|
| యారాలు (తోడి కోడలు) | "యారాలు బావ పట్నం ఎల్లిపొయ్యిండ్రు." (కక్క:9) |
| మన్మరాలు<మనుమరాలు | "నిజమేనయ్యా మా మన్మరాలు పెండ్లి నాడు ఊకూకనె పటేండ్లు సూదరోల్లు ఒకటై గొట్టిండ్రు" (కక్క:72) |

–కత్తె

| | |
|---|---|
| అందగత్తె | "అందచందాల్లో కళావతి ముందు తానెంత? శారద మాత్రం అందగత్తె కాదా" (ఆ.పి.:130) |
| ఉంపుడుగత్తె | "మీరు నన్ను పెళ్ళి చేసుకోకుండా ఉంపుడుగత్తెగానే ఉంచుకుంటే ఈ బాధలన్నీ ఉండకపోవునేమో" (స.హై.:189) |

## 4.3.2.3 మహతీతర అమహద్వాచకాలు (neuter)

–ము

| | |
|---|---|
| లోకము | "అంత ఆదిమర్సి మతిల అనుకుంటున్న కక్కదు పెద్ద మాద్గాయన మాటల్లోని గీ లోకములకాచ్చిందు" (కక్క:22) |
| అన్నము | "సరే! బడి విడువగానే తీసికరండి. చూతము" అని పలికింది సుశీల అన్నము దించుకుంటూ" (జె.యి.:23) |
| దీపము | "యెంటొగమనిషన్న, కందిని దీపమన్నుండాలె" (జె.యి.:33) |
| మలాము | "మనసుకైన గాయానికి కాలమే మలాము పట్టీలాంటిదన్న మాటలో ఎంతో నిజముంది" (ఆ.పి.:89) |
| పాపము | "పాపము వానికి పని యిరాముందా" (జె.యి.:37) |
| నాగుంబాము | "కూసం ఇదువని నాగుంబాము సుట్ట సుట్టుకొని పన్నట్టనిపిచ్చింది" (అ.రా.సా.–1:59) |
| పతినిత్తెము | "పతినిత్తెము గిసొంటి సవాలచ్చ జగడాలు, కొట్లాటలు నర్సింహం సూత్తనే ఉన్నదు" (అ.రా.సా.–1:64) |
| పెండ్లాము | "ఓరి మొగులయ్య నీ పెండ్లాము ముద్దబంతి లెక్కుందిరా మీరిద్దరు సీతారాముండ్ల లెక్కుంటరురా" (వొయినం:19) |
| వొశము<వశము | "సిన్న సిన్నగ పాపిరెడ్డి భూమంత నీ వొశము చేసుకొంటివి" (కక్క:101) |

## 4.4 వచనం (number)

తెలుగులో వచనం ఏక, బహు భేదాలతో రెండు రకాలు. ఒక వ్యక్తి/వస్తు బోధ ఏకవచనంలోనూ, ఒకటికి మించిన వ్యక్తుల/వస్తువుల బోధ బహువచనంలోనూ కలుగుతుంది. నామ, ధాతువులకు ఏకవచనంలో చేరే లింగ ప్రత్యయాల చర్చ 'లింగం' (చూ.4.3:129) లో ఉంది. ఇక్కడ బహువచన ప్రత్యయాలు చేరడంవల్ల పదనిర్మాణంలో జరిగే మార్పులు చర్చించబడ్డాయి.

### 4.4.1 బహువచన ప్రత్యయం/పదాంశం

తెలంగాణ మాండలిక నవలల్లో /-ము, -మ్మ్, -ండ్రు, -ండ్లు, -రు, -ఱు, -లు/అనే సపదాంశాలు బహువచనంలో కనిపిస్తున్నాయి.

#### 4.4.1.1 –ము

ఈ సపదాంశం సార్వనామిక రూపాలలో మాత్రమే వస్తుంది. 'మమ్మ్' లాంటి సార్వనామిక రూపాల విషయంలో –మ్మ్' బహ్వర్థక బోధకమైనా మరలా దానిమీద 'అ' అనే బహ్వర్థక ఔపవిభక్తికం చేరిన '–లు' అనే ప్రత్యయం అంటే బహు మీద బహు చేరిన రూపం కనిపిస్తుంది.

**ఉత్తమ పురుష:**

| | |
|---|---|
| మే-ము | "అట్ల ఎన్నేండ్ల కొచ్చినవు బాబు! మేము గుర్తున్నమా" (ము.ప.:117) |
| మేం | "ఆ జొన్నలు మేం మా కీసల పోసుకొని పోతమా ఏంది" (అడవి:95) |
| మన-ము | "కింద మనమున్నం...దిక్కులేనోల్లకు ముఱేసిన తిఱేసిన...ఇరుసున్న ఏంజేసిన రెక్కలే దిక్కు" (అ.రా.సా.-1:99) |
| మ-మ్మ్ | "గాల్లే మమ్ముల దిట్టబట్టిరి" (కక్క:70) |

#### 4.4.1.2 -రు

మహన్మహతీ వాచకాల్లోని అగణ్య సర్వనామాలలోనూ, సంఖ్యావాచక, పురుష వాచక సర్వనామాలలోనూ వస్తుంది.

| | |
|---|---|
| అంద-రు | "సత్తయ్య అక్కడ్నించి లేచి సాలయ్య భుజంమీద చెయ్యేసి బయటకు తీసుకొని పోతుంటే అందరు వాళ్ళవెనకే నడిచారు" (వొయినం:15) |
| కొంద-రు | "కొందరు బజాట్ల కూలబడి పోయిండ్లు" (అ.రా.సా.-1:168) |
| ముగ్గ-రు | "ముగ్గురు ముత్తైదులొచ్చి, అవసలాయన ఇంటికి బోయి పుస్తె, తంబలాయనింట్లకెల్లి బాసింగాలు బాజాల్త తెచ్చిర్ను" (ము.ప.:91) |
| వారు | "మిగతావారు కూడా సర్రున లేచి రుమాళ్ళు దులుపుకుంటూ అక్కడ్నించి కదిలారు" (వొయినం:58) |

#### 4.4.1.3 -ండ్లు

| | |
|---|---|
| –ండ్లు | "హాస్పిటల్ల రమణరావు చనిపోయిండట, అత్తా కోడండ్లను పోలీసులు అరెస్టు చేసింర్రట" (ఆ.పి.:129)<br>"పోరగండ్లు మొత్తుకున్నరు" (అ.రా.సా.-1:156)<br>"కుర్మలుగూడున్నరుగాని, వాండ్లు నేసేడియి బట్టలు గావు. గొంగండ్లు నేస్తరు" (ము.ప.:18) |

#### 4.4.1.4 –లు

మహత్, అమహత్, మహతీతర అమహద్వాచక భేదాలతో నిమిత్తం లేకుండా –లు అనే బహువచన ప్రత్యయం అన్ని నామాలపై చేరుతుంది. దీనికి ~లు అనే సపదాంశం ఉంది. –లు ప్రత్యయం చేరినప్పుడు కొన్ని సందర్భాల్లో ప్రాతిపదికాంత అక్షరానికి లోపం జరుగుతుంది. మరికొన్ని సందర్భాల్లో రెండింటిలోనూ ప్రాతిపదికల, బహువచన ప్రత్యయ రూపాల్లోనూ మార్పు జరిగే అవకాశం ఉంది. తెలంగాణ మాండలిక నవలల్లో ఈ కింద సూచించిన విధంగా మార్పులు కనిపిస్తాయి.

#### 4.4.1.4.1 ప్రాతిపదికాంత ఇత్వం ఉత్వంగా మారటం

పంది+లు=పందులు "పందులు తిన్నట్టు తిన్నరు. ఒక్క తునుక మిగులకుంట" (అ.రా.సా.-1:112)

దోతి+లు=దోతులు "ఇర్వైనెంబరు దోతులు తొమ్మిది జోడలకు పదమూడు రూపాలు కూలిచ్చిన" (ము.ప.:99)

మూతి+లు=మూతులు "బువ్వ అంట అడ్గితే పెద్దమ్మ ఏమంటదో, అని అనుకుంటూ వడ్లసంచులకు మూతులు కుట్టి ఎడ్లబండిమీద ఏస్తుంటే పోచమ్మ అన్నం తినమని చెప్పలేదు" (వొయినం:20)

గుమ్మి+లు=గుమ్ములు "గయి మనింటికి అచ్చేటియా ఏంది? ఎంత పండినా ఆ సేట్లు, సావుకార్ల గుమ్ములు గాదెలు నింపేతందుకేనాయే" (అడవి:149)

సంచి+లు=సంచులు "ఆ యేడు పొలంలో రెండు పుట్లు వడ్లు పండితే మొగులయ్యకి రెండు సంచులు ఇచ్చి మిగతా సంచులు సత్తయ్య తీసుకున్నాడు" (వొయినం:57)

మడి+లు=మడులు "ఇలా రాత్రిపగలూ కష్టపడి నాలుగు మడులు తయారు చేశారు" (వొయినం:64)

పని+లు=పనులు "పనులు బందు సెయ్యాల్నంటె మాటలుగాదని అంటండ్రు" (అ.రా.సా.-1:151)

**ప్రాతిపదికాంతాల్లోని దీర్ఘీకారానికి బహువచన ప్రత్యయం –లు పరమైనపుడు ఈకారం లోపించడం లేదు.**

దట్టీ+లు=దట్టీలు "మార్వాడీలు, అగర్వాల్లు కూడా పీర్లకు దట్టీలు కట్టి దండాలు పెట్టుకుంటున్నరు" (స.హై.:164)

గోటీ+లు=గోటీలు "రంగు రంగుల లట్టూలు, లాయిలప్పలు, సీసపుగోటీలు, గిల్లీ దండాలు, పిట్టలను కొట్టే గుల్లేరు" (స.హై.:222)

| | |
|---|---|
| గిరికీ+లు=గిరికీలు | "ఎంత బాగుండదనుకున్నా సిగ్గుతోసుకొచ్చి పెదాలమీద గిరికీలు కొట్టింది" (ఆ.పి.:121) |
| బాకీ+లు=బాకీలు | "ఒక్కేడుకే బాకీలు సాకీలు చుప్తయి ఇంజను మిగులుద్ది" (అ.రా.సా.-1:72) |
| లుంగీ+లు=లుంగీలు | "చారల లుంగీలు ధరించిన పఠాన్‌లు చాలా పొడవైనవారు" (చి.దే.:40) |
| బీడీ+లు=బీడీలు | "బీడీలు, సొట్టలు దాగితే కార్జానికి తూట్లు పడుతయట" (జె.యి.:1) |
| దివిటీ+లు=దివిటీలు | "చాకళ్ళు స్వామి వాహనాన్ని ఎత్తుకోగా, కుమ్మర్లు దివిటీలు పట్టారు" (చి.దే.:96) |
| గోరీ+లు=గోరీలు | "అరుగుపైన గోరీలు వున్నాయి" (అడవి:21) |

**వేయి, రూపాయి...లాంటి చోట్ల '–లు' పరమైనప్పుడు ఇకారం ఉకారంగా మారక దానిస్థానంలో –లు వచ్చి చేరుతుంది. అదేవిధంగా. 'పసువు, పూవు'.... లాంటిచోట్ల కూడా తుది ఉత్వ విశిష్ట వకారం స్థానంలో '–లు' చేరుతుంది.**

| | |
|---|---|
| వేయి+లు=వేలు | చీటి చేతికి రాకున్నా నానా ఆగచాట్లు పడి ఐదువేలు జమచేసి కూతురి చేతిలో పెద్తు బిడ్డా పాలోల్ల నడుమ జెర బద్రం అంది ఎల్లమ్మ" (వొయినం:145) |
| రూపాయి+లు | "నాల్రోజుల్కి పొలమంత నాటు బడ్డది, మల్ల లెక్క జూసి వొంద రూపాలు ఎగ్గొట్టింది" (కక్క:30) |
| పసువు+లు=పసులు | "అయిత మాలేకని పసులు ఆడికనంగ బొయినయ్ నే బోతని కక్కదు పానాదిల కెల్లిపోయిండు" (కక్క:15) |
| పూవు+లు=పూలు | "రేపు నీ పుట్టినదినం బిడ్డ! కొత్తలంగ కట్టుకోని, జాకీటు తొడుక్కోని, జెడ్ల పూలు వెట్టుకోని, కాల్లకు బందారు.....పెట్టుకుందువంట సెప్పిండు" (ము.ప.:64) |

#### 4.4.1.4.2 ఉపోత్తమ ఇత్వం ఉత్వంగా మారటం

బాలవ్యాకర్త చెప్పినట్టు 'రలడ' లు ఉపోత్తమ ఇత్వాలుగా ఉన్నప్పుడు ఉత్వంగా మారదు. మిగతా సందర్భాల్లో మారుతుందనటానికి తెలంగాణ మాండలిక నవలల్లోని భాష ఆధారంగా ఉంది. మూర్ధన్య నాదోష్మం 'ష' ఉపధగాగల 'మనిషి'లో దీన్ని మనం గుర్తించవచ్చు. అదే విధంగా మారని రూపమూ కనిపిస్తుంది.

మనుషి+లు=మనుషులు — "బూలచ్చిమి కాడ పెద్ద మనుషులు కుప్పకూడింఁడ్రు" (కొలిమంటుకున్నదు:137)

#### 4.4.1.4.3 ప్రాతిపదికాంత ఉత్వం లోపించటం

ఇల్లు+లు=ఇండ్లు<ఇళ్ళు — "సెక్కసేటు అవుతల సెక్కమ్ముకొని సెక్కునాల ఇండ్లు గట్టుకున్నరు" (అ.రా.సా.-1:140)

ముల్లు+లు=ముండ్లు<ముళ్ళు — "పీకె తుమ్మల్ల ఉర్కుతుంటె కాళ్ళు సేత్లు ముండ్లు ఒడి కత్తులు గోసినట్లు" (కక్క:83)

ఎద్దు+లు=ఎడ్లు — "పొలం దున్ననీకి నాకు నాగలి ఎడ్లు కావాలనే ఎట్లన్న జేసి గీ సాయం జేయుండ్రి" (వొయినం:78)

నాటు+లు=నాట్లు — "నీలమ్మ తన పొలాన్ని దున్నించి నాట్లు ఏయించింది" (వొయినం:187)

పోటు+లు=పోట్లు — "అడుగుతీసి అడుగేస్తే కాలు నొప్పి, మంటలు-పోట్లు" (అడవి:105)

#### 4.4.1.4.4 కొన్ని ప్రాతిపదికలు ఎలాంటి మార్పును పొందకపోవడం

**మార్పు రాని డకార రూపాలు:**

కుండ+లు=కుండలు — "పనైపోయిన ఆడోల్లు సెరువుల కుండలు బోర్లేసుకొని ఈదుకుంట పరాసిక లాడుకుంటుండ్రు" (అ.రా.సా.-1:82)

మండ+లు=మండలు — "గుంట్క పనైపోంగనే కంప మండలు బాతి పొద్దూకితాలకె సక్కగ కలెమ్మ ఇంట్కి బోయిండు ఎల్లయ్య" (కక్క:16)

| | |
|---|---|
| ఎండ+లు=ఎండలు | "ఆ యేదు ఎండలు నిప్పులే కురిపిచ్చినయ్" (అ.రా.సా.-1:139) |
| కొండ+లు=కొండలు | "ఆయన ఎక్కడ్నో భద్రాచలం అడవులల్ల కొండలు కోనల మధ్య కోయగూడెం సింగిల్ స్కూల్ టీచర్గ పనిచేసేటోడు" (స.హై.:201) |

**మార్పు రాని లకార రూపాలు**

| | |
|---|---|
| వల+లు=వలలు | "కొందరు గుడ్డ పీలికలు మొలకు చుట్టుకొని చీరలను వలలుగా వేసి చేపలు పడుతున్నారు" (అడవి:23) |
| కోల+లు=కోలలు | "నర్సయ్య పడిగెన కోలలుతెచ్చి అక్కడకొచ్చిండు" (ము.ప.:82) |
| సీల+లు=సీలలు | "ఓరయ్యా పోర్గా! ఆల్లరదం సాయిసీలలు ఊడిపడ్డప్పుడు ఉర్మపాటు కింద బూమికమిలి పెచ్చరిల్లిన పిడ్గురాయ్యా" (కక్క:1) |
| ఈల+లు=ఈలలు | "వాడలు దద్దరిల్లేటట్టు అరుపులు, కేకలు, మొత్తుకోల్లు...దడదడ దప్పులు, ఈలలు" (అ.రా.సా.-1:177) |

**మార్పు రాని టకార రూపాలు:**

| | |
|---|---|
| పిట్ట+లు=పిట్టలు | "పిట్టలు నిద్రలేస్నయి గోర్కోలు గూకినయ్" (కక్క:57) |
| సుట్ట+లు=సుట్టలు | "తుప్ప తుప్ప ఊంచుకుంట మొక్కి సుట్టలు తాక్కుంట గునాయించుకున్నరు" (అ.రా.సా.-1:154) |
| మట్ట+లు+మట్టలు | "తాటి మట్టల్ని పల్గ జీర్కుంట మోకల్లుకుందామని తాటిమట్టలు జీరి బండకింద అన్గ బెట్టిండు" (కక్క:93) |
| పొట్ట+లు=పొట్టలు | "మళ్ల మద్దెల మోగుతుంది. మద్దెల కాని చేతి ఏళ్ళ పొట్టలు పగిలి తప్పడ తప్పడ పడుతుంది శెబ్దము" (కక్క:105) |

| | |
|---|---|
| కట్ట+లు=కట్టలు | "నోట్ల కట్టలు ఆళ్ళ ముందు పడేసిండంతే కుక్కలెక్క సైన్లు జేసింద్రు" (వొయినం:96) |

**మార్పు రాని దకార రూపాలు:**

| | |
|---|---|
| మిద్దె+లు=మిద్దెలు | "మ్యాడలు మిద్దెలు గట్టలేదు" (జె.యి.:16) |
| చిందు+లు=చిందులు | "వారందరు చిందులు ద్రొక్కుచు, పాట బాడుచు ఎగురుదురు" (జె.యి.:2) |
| మందు+లు=మందులు | "కలుపుతీసి మందులు చల్లింది" (వొయినం:146) |
| మొద్దు+లు=మొద్దులు | "కట్టెల్గొట్టాలె గా గొడ్డల్దీస్కొని నాలుగు మొద్దులు పగ్లగొట్కర" (కక్క:41) |
| ఎద్దు+లు=ఎద్దులు | "వీరు పంట పండించడానికి ఎద్దులు, నాగలి ఏమీ ఉపయోగించరు" (అడవి:60) |

### 4.4.1.4.5 మూర్ధన్య ళకారానికి బదులుగా ద్విరుక్త లకారం ఆగమంగా రావడం

"బహువచన శ్లిష్టంబులయి యద్విరుక్తంబులయిన డకార లకారంబుల కలఘు లకారంబు నిత్యంబుగ నగు" (చిన్నయసూరి, పరవస్తు. 2007:133) అని బాలవ్యాకర్త కావ్య భాష సందర్భంలో చెప్పిన మూర్ధన్య లకారం 'ళ' తెలంగాణ మాండలిక నవలల్లో కనిపించడం లేదు. ఇక్కడి ళకార లేమి విద్యావంతుల్లోనూ, అవిద్యావంతుల్లోనూ సమానంగా ఉండటం విశేషం. మూర్ధన్య లకార స్థానే పార్శ్విక లకారమే ప్రయుక్తమవుతోంది. మూర్ధన్య ళకారానికి బదులుగా ద్విరుక్త లకారం ఆగమంగా రావడం.

**లకార పూర్వకమైన /అ, ఇ, ఉ/**

బహువచన ప్రత్యయం –లు పరమవుతున్నప్పుడు /అ, ఇ, ఉ/ లు ఘటితమైన ప్రాతిపదికాంత్య లకారం వివిధ మార్పులను పొందుతుంది. రెండక్షరాల, మూడక్షరాల లకార ఘటిత ప్రాతిపదికాంతం హ్రస్వ అకారమైనపుడు ఎలాంటి మార్పు జరగని రూపాలున్నాయి. అదేవిధంగా హ్రస్వ ఇకార, ఉకారాంతాలైనప్పుడు ~ల్లు అనే సపదాంశం –ండ్ అనే ప్రత్యయం వస్తుంది. ~ల్లు అనే సపదాంశం ఎక్కువగా రెండక్షరాల ప్రాతిపదికల్లోనూ, –ండ్ అనే

ప్రత్యయం ఎక్కువగా మూడక్షరాల ప్రాతిపదికల్లోనూ వస్తుంది. 'పెల్లి' (పెళ్ళి) వంటి ద్విరుక్త లకార నామాల్లోనూ ~ల్లు కనిపిస్తుంది. 'సైకిల్' వంటి ఆదాన నామాల్లోనూ ఈ నిర్మాణం కనిపిస్తుంది.

**మార్పు రాని లకార రూపాలు:**

తోలు+లు=తోల్లు — "దాని పక్కన్నే జింకతోల్లు కప్పుకున్న కుర్చీలు, కుర్సీల పక్క గుడ్డ కప్పుకున్న సెక్కబల్ల" (అ.రా.సా.–1:79)

పెండ్లి+లు=పెండ్లిల్లు — "మాలదాసరోల్లు మాలోల్లకు పెండ్లిల్లు సేపిస్తరు" (ము.ప.:95)

నాగలి+లు=నాగండ్లు — "పొలాలల్ల నాగండ్లు దిగినయ్" (అ.రా.సా.–1:149)

రోకలి+లు=రోకండ్లు — "నువ్వుకన్న చుక్కల్లు రాజమామిళ్ళు– నా చేతిరోకండ్లు నల్లరోకండ్లు" (చి.దే.:37)

రుమాలు+లు=రుమాండ్లు — "రుమాండ్లు, వొల్లెలు, తుమాండ్లు గిట్ట నేస్తరు" (ము.ప.:69)

మొత్తుకోలు+లు=మొత్తుకోల్లు — "ఓ గుడిసెల తిట్లు ఇంకో గుడిసెల ఏడుపులు మొత్తుకోల్లు" (అ.రా.సా.–1:62)

**నకార పూర్వకమైన /అ, ఇ, ఉ/**

బహువచన ప్రత్యయం –లు పరమవుతున్నప్పుడు /అ, ఇ, ఉ/ లు ఘటితమైన ప్రాతిపదికాంత్య ద్విరుక్త, అద్విరుక్త నకారం వివిధ మార్పులను పొందుతుంది. ద్వ్యక్షర, త్ర్యక్షర లకార ఘటిత ప్రాతిపదికాంతం హ్రస్వ అకార, ఇకార, ఉకారాంతాలైనప్పుడు –ండ్ అనే ప్రత్యయం వస్తుంది. 'బాసను', 'సెకను' వంటి ఆదాన నామాల్లోనూ ఈ నిర్మాణం కనిపిస్తుంది.

సచ్చిన+వాడు+లు=సచ్చినోండ్లు — "లేకుంటె మనం ఎప్పటికట్లనే ఉంటం. సచ్చినోండ్ల లెక్క" (ము.ప.:95)

పండు+లు=పండ్లు — "ఇయాల్రేపు మంచిగుండెటోండ్లకే మాటలు తప్పయి; పండ్లున్న సెట్టుకే రాల్ల దెబ్బలు" (ము.ప.:108)

గొడ్డలి+లు=గొడ్డండ్లు — "మాదిగిండ్లల్ల నుంచి జనం కలిసిండ్లు. దుప్పులు, సేతుల్ల కట్టెలు, గొడ్డండ్లు" (అ.రా.సా.–1:177)

సామాను+లు=సామాండ్లు — "లగ్గమయిన పదేను దినాల్దంక మొగ్గం సామాండ్లు మూలవడినయి" (ము.ప.:94)

బాసను+లు=బాసండ్లు — "కొంతమంది బాయితాన బాసండ్లు వెట్టుకోని తోమ్కుంటున్రు" (ము.ప.:79)

కన్ను+లు=కండ్లు — "ఖాలి కడుపుల నీల్లు పడేటాల్లకు కండ్లు మసక గమ్మినయి" (అ.రా.సా.–1:72)

సెకను+లు=సెకండ్లు — "రెండు సెకండ్లు అవాక్కయారంతా" (ఆ.పి.:45)

పైన ఉదాహరించిన 'బాసండ్లు, సెకండ్లు' లాంటి పదాలు స్థానికీకరణను పొందాయి

**డకార పూర్వకమైన /అ, ఇ, ఉ/**

రెండక్షరాల, ద్విరుక్త 'ఇ,' ఉకారయుక్త డకారాంత ప్రాతిపదికకు –లు పరమైతే ఆ డకారం అద్విరుక్తమై ఉత్వాన్ని కోల్పోతుంది. రెండక్షరాల, మూడక్షరాల, నాల్గక్షరాల ప్రాతిపదికాంత హ్రస్వ ఇకార పూర్వక డకారం ~ల్లు అనే సపదాంశాన్ని పొందుతుంది. అద్విరుక్త డకారయుక్త ప్రాతిపదిక –ండ్ ను పొందుతుంది.

నాగలి+లు=నాగల్లు — "ఇర్వై నాగల్లు అయిదుగురు పెద్ద మాద్గిల ఒతన్ ముడ్డిమెసలని పని" (కక్క:30)

గొంగడి+లు=గొంగండ్లు — "కుర్మలుగూడున్నరుగాని, వాండ్లు నేసేడియి బట్టలు గావు. గొంగండ్లు నేస్తరు" (ము.ప.:18)

ముడ్డి+లు=ముడ్లు — "గొడ్లు బజార్లల్ల లేగబొక్కల ఆఖరిసూపు సూసుకొని, ముడ్లునాకి, పాలిచ్చి, బుద్ధిగానెంసెప్పి, ఒర్లుకుంట, మర్రిమర్రి సూసుకుంట, దుమ్ము రేపుకుంట కంచెలకు నడుస్తున్నయ్" (అ.రా.సా.–1:51)

యేడు+లు=యేండ్లు — "నా ఈడొల్లంత ముప్పయేండ్లు నిండకుండనే సచ్చిండ్రు" (అ.రా.సా.–1:152)

తమ్ముడు+లు=తమ్ముండ్లు "తమ్ముండ్లు, చెల్లెండ్లు కండ్లల్ల కదులుతున్నరు, మెదులుతున్నరు" (స.హై.:59)

గొడ్డు+లు=గొడ్లు "గొడ్లు దుమ్ములేపుకుంట ఒర్రుకుంట ఊల్లె కచ్చినయ్" (అ.రా.సా.-1:160)

**దకార పూర్వకమైన /ఉ/**

ఉకారయుక్త దకారాంత ప్రాతిపదిక ద్విరుక్త, అద్విరుక్త అభేదంగా ప్రవర్తించి ఎలాంటి మార్పును పొందడం లేదు. 'ఎద్దు' రూపంలో మాత్రం మార్పు కనిపిస్తుంది.

ఎద్దు+లు=ఎడ్లు "దొడ్లనిండ ఎడ్లు, ఊళ్ళనిండ ముల్లుగుచ్చ సందులేకుంట భూమున్నదొర"

మిద్దె+లు=మిద్దెలు "వాల్లిండ్లల్ల దొంగతనం జెయ్యలేదు. మ్యాడలు మిద్దెలు గట్టలేదు" (జె.యి.:16)

సందు+లు=సందులు "రాజ్‌భవన్ రోడు ఎటువంటి సందులు, గొందులు లేకుండ సూటిగ రాజమార్గం మాదిరిగ ఉంది" (స.హై.:123)

**టకార పూర్వకమైన /అ, ఇ, ఈ, ఉ/**

ద్విరుక్త, అద్విరుక్తమైన, ఉకార యుక్త టకారం బహ్వర్థంలో ఉకారాన్ని కోల్పోతుంది. అద్విరుక్తమైన, ఇకారయుక్తమైన టకారం ఇత్వాన్ని కోల్పోతుంది. ఈకార యుక్త టకారం ఎలాంటి మార్పు పొందడంలేదు. ద్విరుక్తమైన అకారయుక్త టకారం ఎలాంటి మార్పుపొందడం లేదు. అదే విధంగా అద్విరుక్తమైన అకారయుక్త టకారం అత్వాన్ని కోల్పోతుంది.

ప్లాటు+లు=ప్లాట్లు "హైవేలో ఉన్న ఆ స్థలాన్ని తక్కువ ధరకు కొని ప్లాట్లుగా విభజిస్తే అధిక లాభాలకు ప్లాట్లను అమ్ముకోవచ్చని.."(వొయినం:188)

పెరడు+లు=పెరండ్లు "గడియ పుర్సతులేకుంట గయ్యే పొలాల సుట్టు, పెరండ్లసుట్టు, సేండ్లసుట్టు తట్టలు పారలు బట్టుకొని తిరిగేటోల్లు" (అ.రా.సా.-1:139)

చెట్టు+లు=చెట్లు "లోపల పూల చెట్లు వేయించిండు" (జె.యి.:62)

దట్టీ+లు=దట్టీలు "మార్వాడీలు, అగర్‌వాల్‌లు కూడా పీర్లకు దట్టీలు కట్టి దండాలు పెట్టుకుంటున్నరు" (స.హై.:164)

తట్ట+లు=తట్టలు "గడియ పుర్సతులేకుంట గయ్యే పొలాల సుట్టు, పెరండ్లసుట్టు, సేండ్లసుట్టు తట్టలు పారలు బట్టుకొని తిరిగేటోల్లు" (అ.రా.సా.-1:139)

**–ండ్ పూర్వకమైన /ఇ, ఉ/**

ఇకార, ఉకారయుక్త దకారానికి బహువచన ప్రత్యయమైన –లు పరమైతే –ండ్ ఆదేశంగా వస్తుంది. ప్రాతిపదికాంత హ్రస్వం లోపిస్తుంది.

బండి+లు=బండ్లు "సుట్టు పది ఊర్ల జనం బండ్లు గట్టుకొని తిర్నాలకొచ్చినట్టు దిగిరి" (కక్క:113)

గుండు+లు=గుండ్లు "మెడల గుండ్లు లేక చెవులకు కమ్మలులేక ముఖం బోసిపోయినట్లు కన్పించి మనస్సు చిన్నబోయింది" (వొయినం:72)

పండు+లు=పండ్లు "పండ్లున్న సెట్టుకే దెబ్బలెక్కువ కొడ్కా. బుగులు పడకు నీకు మల్లా మంచి దినాలొస్తయి" (వొయినం:135)

**దీర్ఘస్వర పూర్వకమైన, ఇకారయుక్త యకారం**

దీర్ఘస్వర పూర్వక యకారానికి లోపం వికల్పంగా వస్తుంది. అలా వచ్చినప్పుడు 'రాయి' వంటి రూపాలకు ద్విరుక్త లకారం వస్తుంది. 'పొయ్యి'లో ఎలాంటి మార్పు లేక 'పొయ్యిలు' అనే ఉంటుంది.

రూపాయి+లు=రూపాలు "ముత్తమ్మ రూపాలు ఇయ్యంగానే పెద్దలందరు బజారుకు పోయి కొత్తబట్ట తెచ్చారు" (వొయినం:140)

సేయి+లు= సేతులు< చేతులు "అయ్య సేతులు బట్కొని బల్లున ఏడ్సిండు" (కక్క:25)

పొయ్యి+లు=పొయ్యిలు "రెండు మూడు పొయ్యిలు సైతం పెట్టుకున్నారు" (చి.దే.:64)

రాయి+లు=రాల్లు "పైసలు తోస్కొని కూడా మల్ల రాల్లు పాతిరి" (అడవి:77)

**రకార పూర్వకమైన /అ, ఇ, ఉ/**

రకారానికి –లు పరమైనపుడు ద్విరుక్త లకారం –ల్లు నిష్పన్నతకంటే రకార, లకార సంయుక్తతే ఎక్కువగా ఉన్నట్టు తెలంగాణ మాండలిక నవలల్లో కనిపిస్తోంది. ఈ సంయుక్తత సమాచారంలోని వర్ణ వ్యత్యయాన్ని ఎక్కువగా పట్టి చూపుతుంది. అకారయుక్త రకారం ఉన్నప్పుడు మాత్రం ఎలాంటి మార్పు లేకపోవడం కనిపిస్తుంది.

| | |
|---|---|
| చీరె+లు=చీరెలు | "చీరెలు, ధోవతులు, చీటి గుడ్డలు, సైను గుడ్డలు తాన్లకు తాన్లె వున్నాయి" (అడవి:30) |
| చీర+లు=చీరలు | "వాళ్లు పట్టు చీరలు గట్టుకుని పసుబ్బొట్లకు తిరుగుతూంటే మా అమ్మ నా ముఖం జూచేది" (ఆ.పి.:58) |
| ఊరు+లు=ఊర్లు | "ఊర్లు దిర్గబోతి జీతాన్కి ఇన్నిదినాలాయే బోక దొరగిట్ట దెల్సిందో ఏమో" (కక్క:57) |
| జాతర+లు=జాతర్లు | "అంగళ్ళు తిరిగి, ఊరూరు తిరిగి, జాతర్లు తిరిగి పొగాకమ్ముకుంటాడు" (అడవి:147) |
| నెత్తురు+లు=నెత్తుర్లు | "పది దినాలు ఎండల్ల సవుల్లమీని నీల్లుతాగి, నడుములు నొయ్యంగ గొడ్డోలె అంగి సిలసిల నెత్తుర్లు సిమ్మంగ సేసిన కయికిలి" (అ.రా.సా.–1:159) |
| సారి+లు=సార్లు | "నీ బాంచను దరమ దొరలు అని, నేలకు చేతులానించి మొక్కాడు మూడుసార్లు" (చి.దే.:13) |

**వకార పూర్వకమైన /అ, ఇ, ఉ/**

అకార, ఇకార, ఉకారయుక్త వకారానికి –లు పరమైనపుడు ఎటువంటి మార్పు లేకపోవడం, ఉత్వాన్ని కోల్పోవడం కనిపిస్తుంది. కానీ 'పసువు, పూవు'లాంటి నామాల విషయంలో తుదివర్ణ లోపం కనిపిస్తుంది.

| | |
|---|---|
| పసువు+లు=పసులు | "పసులు ఆడికనంగ బోతని కక్కడు పానాదిల కెల్లిపోయిండు" (కక్క:15) |

గొడవ+లు=గొడవలు "ఏ గొడవలు లేకుండా హాయిగా బతుకుదాం అంది" (వొయినం:88)

పువ్వు+లు=పూలు "వన్నెవన్నెల పూలు, తీరుతీర్ల పూలు కుప్పలు వోసి, మంచిగ ఆడుత, పాడుత మొక్కుకుంటంకంటె ఇంకేమి కావాలె" (ము.ప.:112)

గొడవ+లు=గొడవలు "పాలోల్ల మధ్య గొడవలు జరిగినప్పుడల్లా నీలమ్మ ఉసురుతగిలి అందర్ని గడ్డకు పెట్టుకుంటుండని చుట్టుపక్కలవాళ్ళు గుసగుసలాడ్తుంటే అతను తలెత్తలేకపోతున్నాడు" (వొయినం:187)

వస్తువు+లు=వస్తువులు "ఆరి కక్క పొల్ల కాయిషిబడ్డ వస్తువులు తెచ్చి పెట్టు" (కక్క:102)

బావి+లు=బావులు "సర్కారోల్లు భూమి లేనోల్లకు భూమి, బావులు తవ్వుకోను పైసలు, మల్ల ఇంజన్లు, ఎడ్లు గొనుక్కోను పైసలు ఇస్తున్నరటగద" (అడవి:150)

### 4.4.1.4.6 -ండ్ ఆదేశంగా రావడం

ఇల్లు+లు=ఇండ్లు(యిండ్లు) "అందరు మొగోళ్ళు వచ్చినంకా అందరి యిండ్లు సెక్కుజేసి రమ్మని పెద్దజీతగాన్ని తోలిండు" (వొయినం:124)

నాగలి+లు=నాగండ్లు "అరిగిపోయిన నాగండ్లు గట్లనే ఉన్నయ్" (అ.రా.సా.-1:64)

ఏడు+లు=ఏండ్లు "పొక్కలు తోడేటందుకే ఏండ్లుబడ్తె..ఇగ కరంటచ్చెటాల్లకు ఎంటికల్ నరుత్తయ్" (అ.రా.సా.-1:55)

గొంగడి+లు=గొంగండ్లు "గొంగండ్లు నేసెడి కుర్మలుగూడున్నరు" (ము.ప.:841)

చేను+లు=చేండ్లు — "చుట్టుపక్కల చేండ్లు దున్నటం వలన గుల్లబారి పంట ఎయ్యటానికి సిద్దమైతుంటే తన సాగు పొలం ఎండి బీటలు పారి తన జీవితంలాగే అన్పించింది" (వొయినం:119)

గుండు+లు=గుండ్లు — "కింద మైసరంల నవలింగాల గుండ్లున్నయి" (ము.ప.:52)

బండి+లు=బండ్లు — "సుట్టు పది ఊర్ల జనం బండ్లు గట్టుకొని తిర్నాలకొచ్చినట్టు దిగిరి" (కక్క:113)

**4.4.1.4.7 ప్రాతిపదికాంత అనునాసికానికి లోపం, తత్పూర్వ స్వరానికి దీర్ఘం రావటం**

బహువచన ప్రత్యయం '–లు' పరమైనపుడు ప్రాతిపదికాంత 'మ్' లోపిస్తుంది. తత్పూర్వ స్వరానికి దీర్ఘం వికల్పంగ వస్తుంది. 'మ్' లోపించటం ఈ భాషకు సహజ లక్షణం అయినా లోపించని రూపాలు కూడా తెలంగాణ మాండలిక నవలల్లో కనిపిస్తున్నాయి.

**లోపం వచ్చిన రూపాలు:**

పగ్గం+లు=పగ్గాలు — "ఓరి నాజర్గా! కోడాట్లె గోగునార పగ్గాలు నాన్పుకోని దీస్కర" (కక్క:69)

ఏషం+లు=ఏషాలు — "మిగిల్న యేషాలోల్లు ఏషాలు ఏసుకోండ్రి" (కక్క:113)

లోకం+లు=లోకాలు — "ఆ కాలొక్కటుంటె మూడు లోకాలు ఏలేదనుకో" (చి.దే.:30)

మొగ్గం+లు=మొగ్గాలు — "నూర్ల మొగ్గాలు నేపియ్యాలె" (ము.ప.:38)

**లోపం రాని రూపాలు**

సలాం+లు=సలాములు — "అందరికీ సలాములు చేశారు" (చి.దే.:20)

కొలాం+లు=కొలాములు — "జీపులను చూసి కూడా గోండులు, కొలాములు జంకలేదు, గొడ్డళ్ళు దించలేదు" (అడవి:153)

### 4.4.2 నిత్య బహువచనాంతాలు

| | |
|---|---|
| అందరు | "అందరు షెకెదార్లల్ల బాలమల్లు దొరకు అతి దగ్గరోడు" (అ.రా.సా.–1:56) |
| కొందరు | "కొందరు రుశిని ఊకోమన్నరు. కొందరు బిగ్గగ నగిన్రు" (ము.ప.:108) |
| ఎందరు | "ఆటెనుక ఎందరు రెడ్డోరొచ్చిన్రో" (చి.దే.:80) |
| తిప్పలు | "ఆమె పచ్చిదయ్యమైందట. యెంతో మందిని దొరకిచ్చుకొని లావు తిప్పలు బెట్టిందట" (జె.యి.:32) |
| పాలు | "పాలు పొయ్యిమన్న పోస్తయ్" (అ.రా.సా.–1:110) |

#### 4.4.2.1 సంభార వాచకాలు

| | |
|---|---|
| వొడ్లు | "ఏదో సర్ది బుడ్డెడన్ని వొడ్లు, పద్సేర్ల బియ్యం తోటి ఎల్లదియ్యి, పోలు బియ్యం సంగతి సెప్పకు" (కక్క:60) |
| ఉల్వలు | "అడ్డెడన్ని ఉల్వలు ఇసుర్రాయితో ఇసిరి కంకెడు కంకెడు పిండితోటి వొల్లంత రుద్దిన" (కక్క:1) |
| జొన్నలు | "ఈ భూమిల జొన్నలు పండేకాలం లేదు" (కక్క:118) |

### 4.4.3 నిత్య ఏకవచనాంతాలు

"దేశ్యమునందక్కడాదులు నిత్యేక వచనాంతములు" (సీతారామాచార్యులు, బహుజనపల్లి. 1986:56) తెలంగాణ మాండలిక నవలల్లో అక్కడాదుల్లో కొన్నింటిని మాత్రమే ఈ కింద ఇవ్వడమైంది. ఇవి వివరంగా 'సార్వనామిక క్రియా విశేషణాల్లో' చర్చించబడ్డాయి. (చూ.4.8.3:186)

| | |
|---|---|
| అక్కడ | "బండి దగ్గరకు పోయేసరికి అక్కడ సత్తయ్య బండినానుకొని కోపంగా నిల్చున్నాడు" (వొయినం:21) |
| ఎక్కడ | "నుల్కమంచం పొక్కలకెల్ల పొద్దు గూకుతున్న శూరుడు రంధ్రాలకెల్ల ఎక్కడ సూసిన కనపడుతుండు" (కక్క:120) |

ఎక్కడ(యెక్కడ) "మీ యత్తను మాత్రం వోకంట జూస్కో. యెక్కడ దిక్కులేన్ది" (జె.యి.:46)

#### 4.4.3.1 లోహవాచకాలు

బంగారం "బంగారం తీర్గ మూరెడు మూరెడు గొలిసిడిసిన అరిపొలం కనిపించినయ్" (అ.రా.సా.-1:74)

రాగి "మల్లికాంబ నిట్టాడు కానుకొని సేతులు ముంగట బెట్టుకొని మొకం రాగిపైసంత జేసుకొని కూసున్నది" (అ.రా.సా.-1:128)

ఇనుము "వట్టి ముడి ఇనుము అనుకున్నాడు" (చి.దే.:54)

ఇత్తడి "చిన్నక్క ఇత్తడి చెంబుల భగభగలాడే బొగ్గుకణికల్ని వేసి లంగావోణీ ఇస్త్రీ ప్రారంభించింది" (స.హై.:205)

కంచు "ఓమ్మ మొగిలి గాడొచ్చిండు చాయి తీస్కరాయే అని భార్యను పిలిచేసరికి సుక్కమ్మ కంచు గ్లాసులో చాయి తెచ్చి రాములికిస్తూ..." (వొయినం:122)

## 4.5 మాన్యత (honour)

### 4.5.1 - గారు

నాయనగారు "మా నాయనగారు రైల్వే శాఖలో గొప్ప యుద్యోగిగాయున్నందున వారి అభిమతం ప్రకారం ఇందు జేరవలసి వచ్చింది అన్నాడు" (జె.యి.:57)

అయ్యగారు "అయ్యగారు చెప్పిండు బాగైతదని అని ధైర్యం చెప్పింది భర్తకు" (చి.దే.:118)

అత్తగారు "ఓ అమ్మా! నువ్వాకోవె మీ అత్తగారు సంపాదించిన బూవుండి తాళ్లవొనం బెంచినారు" (కక్క:94)

అండమ్మగారు "ఏం సర్వంజమ్మ అండమ్మగారు మీ ఆయన సంగతేంది" (కక్క:124)

పటేలుగారు "ఓ పటేలుగారు జెరసేపు ఆగుండ్రి సెప్పనియ్యి మేం విచారణ జెయ్యాలె" (కక్క:117)

రెడ్డిగారు "రెడ్డిగారు గడీకి తిరిగి వచ్చారు, గరం గరంగా" (చి.దే.:23)

**4.5.2 -అమ్మ**

| | |
|---|---|
| కాంతమ్మ | "ఇంతలకు వనమోల్ల కాంతమ్మ ఉరుక్కుంట వచ్చిందాడికి" (ము.ప.:112) |
| సీతమ్మ | "మాలిపటేల్ పెండ్లం సీతమ్మ, కోడలు కొరకు కాట్రేకుసీర నెపియాల్నంటొచ్చింది" (ము.ప.:143) |
| అత్తమ్మ | "ఏమిలే అత్తమ్మ జెరంత ఉప్పుగావాలె" (వొయినం:53) |

**4.5.3 -వారు**

| | |
|---|---|
| వారు | "మీ లాంటి వారు చెప్పడం మేం వినకపోవడమా" (అ.రా.సా.-1:110) |
| అయ్యవారు | "పాత అయ్యవారు బువ్వకు లేక ఊర్ల ఇంటింటికి పోయి అడుక్కోని బతుకుతున్నడు" (ము.ప.:134) |
| స్వాములవారు | "యిదివరకే పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాములవారు కాలజ్ఞానమనే పుస్తకం రాసిపెట్టి పోయిండు" (జె.యి.:23) |
| ప్రతాపరెడ్డివారు | "మా ఊరి పెద్దొర పతాపరెడ్డివారు" (అ.రా.సా.-1:107) |
| దొరవారు | "లింగాల దొరవారు గాలి మోటర్ల బెంగులూరు కుటుంబాన్ని దీస్కోని పోయిండు" (కక్క:85) |

**4.5.4 -ఆయన**

| | |
|---|---|
| ఆయన | "రుశి రాంగనె, నడుమ ఆయనకు సోటు ఇచ్చిన్రు" (ము.ప.:105) |
| | "గాసుద్ది ఆయనకెట్ల ఎర్కయింది" (వొయినం:164) |
| మా ఆయన | "ఇప్పుడే ఒత్తాగు మా ఆయనకు జెప్పి" (కక్క:97) |

**4.5.5 -ఈయన**

| | |
|---|---|
| ఈయన | "ఈయనకు ఇటుపక్క ఏం తెల్వదు" (అడవి:28) |
| | "పెండ్లిదాకా ఈయన కతలు సాగుతాయి" (వొయినం:27) |

## 4.6. ఔపవిభక్తిక రూపాలు (case declension)

సంప్రదాయ వ్యాకర్తలు '–ఇ, –టి, –తి, –ంటి' లను ఔపవిభక్తులుగా గుర్తించారు. ఈ ఔపవిభక్తిక ప్రత్యయాలు వచ్చే తావులను వివిధ సూత్రాల రూపంలో నిరూపించారు. అధునిక భాషావేత్తలు '–ని, –అటి, –ఇటి, –అ' లు అనే మరికొన్నింటిని ఔపవిభక్తికాలుగా గుర్తించారు. తెలంగాణ మాండలిక నవలల్లో పై వాటితోపాటు ఈ కింది '–ఆని' అనే ఔపవిభక్తికాలు కూడా ఉన్నాయి.

### 4.6.1. ఔపవిభక్తికాలు

#### 4.6.1.1 –ంటి

లకారం మీద: ఇల్లు+–ంటి= ఇంటి

"ఏందన్నా ఏందే నా యింటి ముందు గిట్ల లొల్లి జేస్తుంద్రేంది" (వొయినం:123)

"ఈరదు యింటికి బోయిందు" (జె.యి.:9)

"వాన్ని మన యింటి యందే యుంచుకొంటే నీకూ, నాకేగాక వానిగ్గూడా మేలే కలుగుతాది" (జె.యి.:22)

నకారం మీద: అన్ని+–ంటి= అన్నింటి

"తాత ముత్తాతల నుంచి కొట్లాటలైన లంజముండల పంచాయతైన అన్నింటికి ఊరి పటేల్లే పెద్దదిక్కు" (కక్క:81)

కన్ను+–ంటి=కంటి

"ఖైరున్నిసా కంటి పొంట వొలికిన ఒక కన్నీటి చుక్క ఆమె చెక్కిలి మీద ఘనీభవిస్తే అది రెసిడెన్సిగా రూపొందింది" (స.హై.:198)

మన్ను+–ంటి=మంటి

"మనూల్లె ఇంటింటికి మంటి పొయ్యేగని మాకు పొయ్యిలేదు" (అ.రా.సా.–1:146)

కకారం మీద: వొక+–ంటి= ఒంటి

"ఆ దినము బడి మధ్యాహ్నము ఒంటి గంట వరకే ఉంటాది" (జె.యి.:40)

"వొంటి పొర సీరె బిగ్గర బట్కొని కయ్య కయ్య మొత్తుకోని..." (కక్క:18)

**4.6.1.2 –అటి**

–అటి

| | |
|---|---|
| అప్పుడు | "దొర అప్పటికే అక్కన్నుంచి లేసిపోయిండు" (అ.రా.సా.–1:111) |
| ఎప్పుడు | "ఈ ఊరికి ఎప్పటికన్న పెద్దోడు గావాలనుకుంటుండు" (కక్క:27) |
| ఇప్పుడు | "పొట్ట కెట్లన్న జర్వు. ఇప్పటిదాకెట్ల జరిపినవో అట్ల" (జె.యి.:12) |
| పొద్దు | "పొద్దటి నుంచి జరిగిన సంగతులన్ని పూసగుచ్చినట్టు సెప్పుకచ్చిండు" (అ.రా.సా.–1:70) |
| మాపు | "మంచం నిండా నల్లులున్నాయని దాన్ని మంటల్లో వేస్తే మాపటికి నేలమీద పండుకోవాలె" (ఆ.పి.:38) |
| నుసుపు | "మాలిపటేలోని నున్నటి గుండుమీన బండెత్తెయ్యాలె" (అ.రా.సా.–1:71) |

**4.6.1.3 –టి**

| | |
|---|---|
| ఏరు | "మరిక నాకేందిర్రా...లచ్చాదికారిని...ఏటికి ఎడ్లు...పాటికి బర్లు" (అ.రా.సా.–1:129) |
| నీరు | "గూడెము వాళ్లంతా మంచి నీటికై అదే బావికి వస్తారు" (జె.యి.:62) |
| తెల్ల | "తెల్లటి లాగులాయినె మొఖం సిట్లిచ్చిండు తునికి కొర్రాయోల్గె" (అ.రా.సా.–1:56) |
| ఆనాడు | "ఆనాటి దినపత్రికల తెలంగాణ విముక్తి వార్తల కోసం దేవులాడుతున్నడు" (స.హై.:239) |

పండగనాడు/పండ్గనాడు "పానాదిలకెల్లి బోతుంటె పసుల పండ్గనాటి దోస్తులు గల్సింన్రు" (కక్క:43)

మొదలు "ఏమత్తమ్మ నేను గట్ల సేస్తనా సెప్పు. నీకు మొదటి నుంచి నా దిక్కెళ్ళి ఎర్క" (వొయినం:171)

నూరు "నూటికి నెలకు అయిదురూపాల సొప్పున మూడు వేలకు నెలకు నూటయాభై" (అ.రా.సా.-1:143)

**4.6.1.4 –ఇ**

–ఇ ఔపవిభక్తికం తెలంగాణ మాండలిక నవలల్లో సర్వనామాలమీద, పర ప్రత్యయాలమీద కనిపిస్తుంది.

**సర్వనామాలమీద:**

వాడు "ఆ ఎద్దులకు దొరికిన తిండి వాడికి దొరకదు" (చి.దే.:37)

ఎవడు "ఎవడికి గుంటెడు బూమున్నా తోలు ఒలిసి దోర్నాలుగడ్తా" (అ.రా.సా.-1:129)

**పర ప్రత్యయాలు (post positions) మీద:**

కింద "సీకట్ల కండ్లు సిట్లిచ్చి సూసుకుంట లొట్లున్న ఈత సెట్టు కిందికి నడిసిండు" (అ.రా.సా.-1:133)

మీద "ఆడ్ని సిన్నప్పట్నించి సాది సవరిచ్చి పెద్దగజేసినోళ్ళనే కాదని అలాగైండు యింకా పాలోళ్ళతోటి కుమ్మక్కై నా యింటి మీదికి తోస్కొచ్చింన్రు" (వొయినం:54)

తాన "వాండ్లత నివ్వాడొద్దుకద! నాతాన కూసుంటె మంచిగ" (ము.ప.:12)

కాడ "ఏడుగురు బోయిలూ గొర్లుకాడ అడివిల కాపున్రు" (ము.ప.:43)

**4.6.1.5 –తి**

నేర్పితి "సెప్పులు గుట్ట నేర్పితి దప్పుగొట్ట నేర్పితి" (కక్క:54)

సేతి "ఒదినా నీ సేతివంట శానా కమ్మగుంది" (వొయినం:154)

**4.6.1.6 –అ**

అత్తతాన — "అత్తతాన కండెలు వట్టుడు నేర్సుతున్న" (ము.ప.:31)

పిల్లలకి — "మార్కెట్టు నుంచి వస్తూ భార్యా పిల్లలకి తనకి బట్టలు కొనుక్కొని మిఠాయి పూలు తీసుకువచ్చి భార్య చేతికిచ్చి డబ్బులున్న సంచిని దాచిపెట్టాడు" (వొయినం:99)

వాల్లకు — "యిగ మొగోల్లు గాజులు దొడుక్కొని వాల్లకు వంటలు జేసి పెద్తరు" (జె.యి.:26)

**4.6.1.7 –ఆని**

**నామాల మీద:**

పున్నానికి — "పున్నానికిత్తున్నా మాట్లాడినంత ఇచ్చెయ్యండ్రీ" (కక్క:29)

పంతానికి — "పంతానికి పోలేదు" (అడవి:63)

జీతానికి — "కక్కడు దొరోరి జీతానికి బోయిండు" (కక్క:57)

## 4.6.2 ప్రథమా విభక్తి రూపాల నిర్మాణం

ప్రథమా విభక్తిని సూచించే ప్రత్యయాలు తెలుగులో వేరుగా లేవు. ఇవి ప్రత్యయాశ్రితాలు (unmarked) కావు. లింగ, వచన బోధక నామాలే ప్రథమా విభక్తినీ బోధిస్తాయి. వీటికి సంబంధించిన చర్చ లింగం (4.3:129–133), వచనం (4.4:134–149) అనే విభాగాల్లో చేయబడింది.

## 4.6.3 ద్వితీయాది విభక్తి ప్రత్యయాలు

తెలంగాణ మాండలిక నవలల్లో ఉన్న ద్వితీయాది విభక్తి ప్రత్యయాలు ఉదాహరణ పూర్వకంగా ఈ కింద ఇవ్వబడ్డాయి.

### 4.6.3.1 ద్వితీయా విభక్తి ప్రత్యయాలు

తెలంగాణ మాండలిక నవలల్లో '/–ని~–ను/' అనే ప్రత్యయాలు కనిపిస్తున్నాయి. వీటిలో '–ని' అన్ని అచ్చులమీద వస్తుంది. '–ను' ఇకారాంతాలకు భిన్నమైన అచ్చులమీద వస్తుంది.

–ని

"పంచాయితికొచ్చిన పెద్దల్తొ ఆగమయ్య చేతులు కలిపి కక్కన్ని కలెమ్మని సావట్ల నుంచి ఆమింటిదాక తర్మి ఇంటిసుట్టు ఉచ్చబోసింద్రు" (కక్క:22)

"బతకమ్మకు పాటలుపాడి సివరిపొద్దు అందరువోయి, అవిటిని బాయిలగాని, కుంటలగాని ఇడుస్తరు" (ము.ప.:113)

"ఎంకటిని పిలిచి పీరిని పిలిపించాడు" (చి.దే.:116)

"ఏహే! మీ తమ్మని కొడ్కు కక్కని జీతమూకుస్తదంట" (కక్క:17)

–ను

"నర్సింహం ఇంటెనుక కొడాట్లె పందిరికింద గడంచల కూకుండి బక్కెడ్లను సూసుకుంట తుప్పతుప్ప ఊంచుతండు" (అ.రా.సా.–1:140)

"బండెక్కి కూర్చొన్నారు తాసీల్దార్, గిర్దావర్. బండి నాలుగడుగులు నడిచాక ఏదో గుర్తొచ్చి పటేలును పిలిచి ఏమో చెప్పాడు ఉర్దూలో" (అడవి:52)

"నా బిడ్డను పెండ్లి సేస్కుంటవా, నివ్వు సేస్కుంటె నాకు ఏన్గబలం రాములు" (ము.ప.:142)

### 4.6.3.2 తృతీయా విభక్తి ప్రత్యయాలు

తెలంగాణ మాండలిక నవలల్లో తృతీయా విభక్తి ప్రత్యయాలుగా '/~తో/~తోటి ~తోన ~తోని/' అనేవి కనిపిస్తున్నాయి.

**సహార్థంలో (associative):**

–తోటి

"మజ్యల నేర్సుకున్న కక్కులు కాలాడక లస్మక్క తోటి వొద్దులు దిర్గలేక బోయిండు" (కక్క:34)

"ఇంగో ముందే జెప్తున్న నువ్వు గూడా నాతోటి పాడేటట్లయితేనే నేను పాడ్త" (వొయినం:74)

"సుట్టూర సేరిన పోరగండ్లతోటి" (అ.రా.సా.–1:130)

–తో

“వాళ్ళతోబాటు జగదీశుడు గూడా పోయిండు” (జె.యి.:46)

“గట్టయ్య నెత్తిమీన పిస్టల్‌తో పోటు పొడిసిండు” (అ.రా.సా.–1:182)

“కోపంతో సఱ్రున దున్నపోతులొచ్చినట్లొచ్చి దప్పులు పగ్లగొట్టి గప్పుడ్దాక సప్పుడ్జెయ్యకుంటున్న సూదరోల్లను వుసిగొల్పి ఆడోల్లు మొగోల్లనక సిత్క సిత్క గొట్టింఢ్రు, మాద్గులను సూదరొల్లు, పటేల్లు గల్పి” (కక్క:61)

–తోన “మొన్న జెగ్గడు గూడా తల్లితోనన్నడట మన సిద్దన్ని సాల్లెకు వట్టియ్యాల్నని” (జె.యి.:36)

**కరణార్థంలో (instrumental)**:

–తో

“అత్తత్తనే పెయ్యంత పునికి సూసింది. గీరుకపోయినకాడ, దెబ్బలు తాకినకాడ కొంగుతో నొత్తింది” (అ.రా.సా.–1:61)

“కక్కని ఏడ్పు జూస్న లస్మక్క దప్పు సిఱ్రతో గద్మని లేపింది” (కక్క:34)

మొగులయ్య ఇక తప్పదని బండిని గిర్ని దగ్గరకు తీసుకుపోయేసరికి అప్పటికే వడ్లసంచులతో గిర్ని నిండిపోయి కన్పించింది” (వొయినం:20)

“ఏందయ్య అసలు ఏం జరిగిందో సెప్పరాదూ అన్నది తడిగుడ్డతో భర్త ముఖం తుడుస్తూ” (వొయినం:108)

–తోటి

“అరిగడ్డి ఆసన, బురద ఆసనతోటి గాలి నిండిపోయి కమ్మటి పంట ఆసన అత్తంది” (అ.రా.సా.–1:120)

“పనికత్తితోటి పగల్జిరి సీయ్యెల్దండయేస్త లంజొడ్కా” (కక్క:19)

“ఎన్క బంతిలొకడు తున్కలు బడ్లేదని లొల్లి లొల్లి జేసి కూరొడ్డిచ్చేటోన్ని తెడ్డుతోటి మొకం బగ్ల గొట్టిండు” (కక్క:41)

“నలుగుట్ల సెప్పుతోటి గొట్టి మీదికెల్లి లంజెతనం మోపింఢ్రు” (అ.రా.సా.–1:95)

"రచ్చబండ కచ్చీరు రక్తంతోటి రడం రడం అయ్యింది. మాద్గోల్ల గమ్మతంత ఏడ్పు సోకాలైంది" (కక్క:67)

–తోని

"ఆయన నిదరబొతున్నంతసేపు ఎవలన్న ఒకరు ఇసనకర్రతోని గాలి ఇసరాల్నంట" (అడవి:50)

"మన రెక్కలన్ని నల్సినల్సి, నెత్తురు నీల్లుజేసి, ఆ నీల్లతోని పొలాలు బండించి, వాల్లిండ్లల్ల దొంగతనం జెయ్యలేదు" (జె.యి.:16)

"గంతటోడు పెండ్లంతోని తన్నులు తిన్నడు" (అ.రా.సా.–1:63)

"పారతోని మన్నుదీసి ఒడ్డుమీన పోసిండు" (అ.రా.సా.–1:89)

"అట్ల కావాల్నంటె దమాగుతోని పని సెయ్యాలె" (ము.ప.:96)

"అడివిల వౌనం ఆకులు అలములు పూలతోని తీరు తీరుగా మూదులోకాలోలే స్టేజీ పుదిచ్చింద్రు" (కక్క:106)

### 4.6.3.3 చతుర్థీ విభక్తి ప్రత్యయాలు

తెలంగాణ మాండలిక నవలల్లో చతుర్థీ విభక్తి ప్రత్యయాలుగా '–కొరకు, –కోసం' అనే మూడు ప్రత్యయాలు కనిపిస్తున్నాయి.

–కొరకు

"మీరు గొట్టుకోవటమేంది నా కొరకు వొత్తె రాండ్రి లేకుంటె లేదు" (కక్క:56)

"మాలిపటేల్ పెండ్లం సీతమ్మ, కోడలు కొరకు కాట్రేకుసీర నేపియాల్నంటొచ్చింది" (ము.ప.:143)

"తోస్కోదు తాతా! తోస్కోదు కట్నం కొరకు బిలువలేదు" (జె.యి.:42)

"అసలూ...ఉద్యమం ధ్యేయమేమిటి, దాని కొరకు మీరేం జేస్తున్నరో గదొక్కటి జెప్పు" (ఆ.పి.:96)

"అటు నాగోరావు డబ్బులకొరకు ఊళ్ళోకి వెళ్ళగానే నిషానీ రాళ్ళను ముందుకు జరిపి పాతించాడు" (అడవి:77)

–కోసం

"కొట్టానికీ ఇంకా ఇతర వస్తువుల కోసం కర్ర తేరాదు" (అడవి:68)

"ఆస్తికోసం గడ్డితినమంటావా" (చి.దే.:86)

"అత్తనన్న పెద్దొర కోసం ఎదురు సూత్తండు నర్సింహం" (అ.రా.సా.–1:109)

"ఆయన్ను నిలవెట్టి సూరమ్మ నీలకోసం పోద్ది" (ము.ప.:42)

"చుక్కల పర్వతం మీదికి తను పనికోసం పోయినప్పుడు అక్కడి మన్యంల ఎదురైన మెకాల గురించి, ఆ అనుభవాల గురించి, ఆ అనుభవాల గురించి కథలు చెప్పెటోడు" (స.హై.:208)

"రేపటి బువ్వకోసం వొప్పుకోక తప్పలేదు" (కక్క:30)

"ఈ భూమికోసం ఆయన ఎంత తల్లడిల్లాడో" (వొయినం:195)

### 4.6.3.4 పంచమీ విభక్తి ప్రత్యయాలు

'/~నుంచి, ~నుండి/, /–కంటె, ~కన్న/' అనే ప్రత్యయాలు తెలంగాణ మాండలిక నవలల్లో పంచమీ విభక్తి ప్రత్యయాలుగా కనిపిస్తున్నాయి.

–నుంచి

"గుట్టనుంచి యింటికి వచ్చాకా మురుమురాలు, మిఠాయిలు, కుంకుమ, మొలతాళ్ళు తీసుకుపోయి అత్తలందరికి ఇచ్చింది" (వొయినం:78)

"పంచాయితికొచ్చిన పెద్దల్తొ ఆగమయ్య చేతులు కలిపి కక్కన్ని కలెమ్మని సావట్ల నుంచి ఆమింటి దాక తర్మి ఇంటుసుట్టు ఉచ్చబోసిందు" (కక్క:22)

"ఆగుల నుంచి ఆగొడ్డు మీనికి మనుషులు ఎక్కతండ్లు" (అ.రా.సా.–1:176)

"పట్నం నుంచి ఎవరో వచ్చారని చెపుతే బయటికి వచ్చారు రామారెడ్డిగారు" (చి.దే.:56)

–నుండి

"కొంతసేపటికి పనినుండి వీరన్న గూడా ఇల్లు చేరిందు" (జె.యి.:62)

"శాలిబండ నుండి సిటీ కాలేజీ మూడు కిలోమీటర్లు దూరం" (స.హై.:6)

"మా కల్లంల గూడా గియ్యాలనే పనైంది నెల రోజులనుండి పనిసేసి పెయ్యంతా పిసికినట్లైందిరా" (వొయినం:148)

/-కంటె ~కన్న/

"పట్నం కృత్రిమ వాతావరణం కంటె పల్లెటూరి సహజ వాతావరణమే ఆహ్లాదాన్నిస్తుంది అనుపమకు" (ఆ.పి.:40)

"ఇవ్విప్పటి మాటలు గావు. నేను బుట్టించిన యసలేగావు. మన తాతలకంటె పూర్వపుయి" (జె.యి.:24)

"ఎకురాన పద్దెనిమిదినూర్ల కంటె గవ్వసుత ఎక్కువబెట్ట వశంగాదు" (అ.రా.సా.-1:144)

"కొంచెం దవ్వుల లంబడోల్ల ఇండ్లున్నయి. సెంచోల్ల గుడిసెలకంటె ఇయ్యి జెర పెద్దయి" (ము.ప.:56)

"దెబ్బలు గొట్టుడు మాకు కొత్తనారా, దానికంటె మిమ్ముల పమానం ఇమానం జేపియ్యాలె" (కక్క:83)

"గట్ల రాయిలెక్క నిలబడి సచ్చెకంటె ఏడనన్నా కూలీనాలీ జేసి పెండ్లాము పిల్లల్ని నడుపు" (వొయినం:121)

~కన్న

"ఆడ పియ్యిసుత బెల్లంకన్న పిరం" (అ.రా.సా.-1:114)

"పట్టణాలకన్న పల్లెటూళ్ళ గాలి గూడ బాగుంటాది" (జె.యి.:39)

"మిమ్మల్ని బిచ్చగాల్లకన్న అన్యాలం జేసిన ఈ కానూన్లను మే కాలవెడతాం" (అడవి:155)

### 4.6.3.5 షష్ఠీ విభక్తి ప్రత్యయాలు

తెలంగాణ మాండలిక నవలల్లో '/-కి ~కు/' అనే ప్రత్యయాలు కనిపిస్తున్నాయి. వీటిలో ద్వితీయా విభక్తి ప్రత్యయాలు '–ని, -ను' వలె, '–కి' అన్ని అచ్చులమీద వస్తుంది. '–కు' ఇకారాంతాలకు భిన్నమైన అచ్చులమీద వస్తుంది.

–కి

"వాడు మన పనిమీదికి రాంగ నేనొద్దన్ననా" (జె.యి.:24)

"ఏనుగంతోరు పెద్దొర...దొర తల్సుకోవాలెగని, నిల్సున్నకాడికి ఏది రమ్మంటె అదత్తది" (అ.రా.సా.-1:66)

"నేర్సినవు సాలుగాని, జెల్ది ఇంటికి పోయి సేతులు గిట్ట మంచిగ కడుక్కోని నాష్టదిను, పో బిడ్డా" (ము.ప.:31)

"ఎన్కకు దిర్గి రాయికి తల గుద్దుకుండు కక్కడు" (కక్క:25)

–కు

"ఎన్కకు దిర్గి రాయికి తల గుద్దుకుండు కక్కడు" (కక్క:25)

"వారం రెండు వారాల తర్వాతే నీలమ్మ సుక్కమ్మ, పోచమ్మల యిండ్లకు పోయింది" (వొయినం:130)

"సుంకులమ్మ ముత్తాల్ను రొమ్ముకు ఒత్తుకున్నది" (ము.ప.:138)

"ఎండకాల మచ్చిందంటే ఆడోల్లకు పనులుండయ్" (అ.రా.సా.-1:139)

"నీ ప్రాణం చిల్లిగవ్వకు కొరగాదు" (చి.దే.:111)

### 4.6.3.6 సప్తమీ విభక్తి ప్రత్యయాలు

సప్తమీ విభక్తి ప్రత్యయం '/–లో, (–లా)/'. ఇది '/~ల, ~ల్ల, ~లె, –న/' మొదలైన సపదాంశాలను కలిగి ఉంది.

–లో/–లా

"ఆ త్రోవ గూడ అంతేమి బాగలేదు. కారు చీకటి, రాళ్ళు, బురదా, ఆ సందిలో కుక్కలు బొయ్యిమని లేవలేదురా" (జె.యి.:32)

"ఏ పుట్టలో ఏపాముస్నదో ఎవరు సూడచ్చింద్రు" (అ.రా.సా.-1:61)

"ఆకలై కడ్పులో ఎలుకలు పరుగెడుతున్నాయి" (వొయినం:20)

"అత్తమాటలు వినేసరికి నీలమ్మ కండ్లలో గిర్రున నీళ్ళు తిరిగాయి" (వొయినం:52)

"ఇంకోసారి కండ్లనిండ నీళ్ళు కమ్మిన కక్కదు కనుగుడ్ల తొవ్వలో అమ్మని మార్వానం తోలిచ్చి..." (కక్క:26)

–ల

"ఇగెట్ల బతుకుతముండి? ఎట్లనన్న చేసి కులంల కలుపురి, మీ బాంచోల్లమై పుడ్తం" (చి.దే.:39)
"ఆ అమాయక కాలంల మనుషులు, మనుషుల మాటలే ప్రచార సాధనాలు" (స.హై.:22)
"తాతలప్పటి సంది నేస్తున్న ఇద్దెల ఎంత పనితనమున్నదో ఇండ్ల సూపిస్త" (ము.ప.:138)
"ముత్తాలు సీర కండ్ల కద్దుకోని పైన కప్పుకొన్నది. ఆమె కండ్లల నీల్లు" (ము.ప.:159)
"కలెమ్మ కడ్పుల సొద బిగబట్టలేక ఒక్కటే ఏడ్సుడ్బెట్టింది" (కక్క:9)
"నా సగంపాలుగాకా నా తమ్ముని పాలుల నుంచి గూడా నాకు సగం గావాలె" (వొయినం:89)

–ల్ల

"అందరు ఆళ్ల ఆళ్ల సేండ్లల్ల పన్జేసుకుంటుంటే నేను నా పొలం పెద్దనాయిన కెందుకిద్వాలే ఇద్వ నేనిద్వ" (వొయినం:109)
"సెల్కల్ల పంటలు సద్ద, జొన్నకంకులు మేము ఆకలి కొన్నప్పుడు దొంగ తనంగనైన దెబ్బో దెంగో తిని కడ్పునింపుకున్నమ్" (కక్క:101)
"నీ సేతుల్ల పానాలిడుస్తె సాలు" (ము.ప.:147)
"అప్పటికే మాదిగిండ్లల్ల కూడేటోల్లంత కూడింద్రు" (అ.రా.సా.–1:146)

–లె

"దౌడలు గిట్ట కరుచుకపొయ్యి నోట్లె తడారిపోయింది" (సాలాం హైద్రాబాద్:141)

"మంట్లె దిరుగద్దు దొరాంటె ఇనదు" (జె.యి.:27)

"కాట్లె బద్దెదప్ప కాలుసెయ్యి ఆడియ్యాలె" (అ.రా.సా.–1:56)

"నర్సింహం ఇంటెనుక కొడాట్లె పందిరికింద గడంచల కూకుండి బక్కెడ్లను సూసుకుంట తుప్పతుప్ప ఊంచుతండు" (అ.రా.సా.–1:140)

"దొరలకు పటేల్లకు ఎదురు దిర్గిన పోరగాల్లు ఎవ్వలన్న ఉంటె పిడాత పానం దీయించిన పాపకార్లు మన్దాంట్లె లేరా" (కక్క:48)

–లోపట, –లోపల

లోపట "లోపట గాలిపంఖ గద్దతీర్గ తిరుగుతంది" (అ.రా.సా.–1:107)

"గిదంత లొల్లి పక్కన బెట్టురి గని, ఎన్నాల్లు లోపట ఉంటర్రా" (కక్క:74)

లోపల "నా గుండెలల్ల గుండు సూదులు దిగవడినై. లోపల అల్లకల్లోలమైతుంది" (ఆ.పి.:37)

"గడిలోపల సొచ్చిండ్లు" (అ.రా.సా.–1:180)

"ఒక్కపారి ఎల్తురు పారినంక మల్ల సీకట్ల మునిగిండు సెంద్రయ్య. లోపల గుబులువడ్తనే ఉన్నడు" (ము.ప.:77)

"ఇంటిలోపల ఆడిబిడ్డల లొల్లికి తల్పుల కుసులు లేసాద్దున్నయ్" (కక్క:64)

–న

"పందిట్ల ఐరేణి కుండలు పెట్టి దాని మధ్యన కూర్చుని..." (వొయినం:37)

"సక్కదనాల పెండ్లం దొర్కింది ఇంక మిద్కుతవేందిర? మిద్కుడు నోట్లన సాదు బడ్కావ్" (కక్క:65)

"ప్రతీదాన్ని ఈజీగా తీసుకునే జెఫ్రీ కూడా సిగరెట్ అంటించడం మరిచిపోయి దానిని అట్లనే వేళ్ళ సందున ఇరికించుకుని అందరి మాటలను సీరియస్‌గ వింటున్నడు" (స.హై.:36)

"కోపానికి రాకు దొరా! తెలువకన్నగని యిండ్లున్న రాస్యం యిప్పుడిప్పుడు మనసున బడతొంది" (జె.యి.:29)

### 4.6.3.7 సంబోధన ప్రథమా విభక్తి

వో! "ఏందే వో! బిచ్చంతాత" (కక్క:4)

"పటేలా! వో! పెద్ద పటేలా" (కక్క:89)

బిడ్డా!/బిడ్డ!

"గంటకో రొండు గంటలకూ వచ్చి అయ్యో బిడ్డా అని రొమ్మంత గుద్దుకొని అన్ని జేసిందట" (జె.యి.:45)

"బిడ్డా నర్సవ్వా! ఇనుపమూతి కాకుల్ల నిన్నిడిసిపోతన్న" (అ.రా.సా.-1:98)

"బిడ్డా మనింటికి సుట్టాలొచ్చింద్రు గాళ్ళ ముందల నువ్వు గెట్లుంటే బాగుండదు" (వొయినం:14)

"ఏదో తియ్యి బిడ్డా పెద్దయ్య తాగిన పవురంత దిగిపోయిందిలే గిప్పుడు బోయి జెప్పు" (కక్క:56)

"సెడి సెల్లిచ్చుకున్నోల్లంత సెర్లకే పోతరు గోస తలిగి, ఏడ్వకు బిడ్డ ఏడ్వకు" (అ.రా.సా.-1:88)

"సరే తియ్యి బిడ్డ" (వొయినం:93)

ఏయ్!

"ఏయ్! నువూకుండయ్యా పెండ్లికొచ్చినమా? సావ్కొచ్చినమా? పంచాదేంది" (కక్క:9)

"ఏయ్ ఊకోర పిలగ" (కక్క:33)

అయ్యా!

"అయ్యా! ఈసారి పంట పోతే పోయింది తియ్యి మల్లసారి ఏసుకుందాం" (వొయినం:136)

"అయ్యా! సూసింద్ర! మీ కండ్లు సల్లబడ్డయా? గా ముసలోని పానం మింగితిరా" (కక్క:79)

"అయ్యా! వో పటేల! మేమ్ కట్టం జేస్కుంటె బత్కెటోండ్లమ్" (కక్క:90)

తల్లీ!

"తల్లీ! భూదేవర! నీకడుపున్నే పుట్టి, నీ కడుపుల్నే కలిసిపోతమ్" (అ.రా.సా.-1:60)

మాయ్య!

"అరే ఆగురో ఆగురో కూసున్న జనమంత ఇటొత్తరు ఇగ ఆగుర మాయ్యగని" (కక్క:114)

సారూ!/సారు!

"ఏమ్లే సారూ! గిన్ని రోజులు ఆన్ని పెంచి పెద్దజేసినా, రెక్కలొచ్చి పక్కకు జరిగిండు. ఆన్ని పెంచినందుకు నాకు గింతేమన్నా సెందాలేగా" (వొయినం:89)

"సారూ! ఓ అయ్యా మా వూరుది పెద్ద బాగోతంసారు" (కక్క:120)

"అయ్యాసారు మా ఇన్నపం ఇనండి" (కక్క:118)

దేవుడా!

"ఈ దరిద్రం ముండ మా ఇంటి జెష్టక్కె కూచుందిరా దేవుడా!" (ఆ.పి.:68)

"జెల్ది పొలం దున్నుడైతే బాగుండు దేవుడా!" (వొయినం:136)

"ఇగెట్ల మొత్తుకుందురా దేవుడా!" (జె.యి.:16)

"ఒక్కన్ని సూసి సంపేసింద్రురో నా దేవుడా!" (అ.రా.సా.-1:61)

నాయనా! "నాయనా! మాట్లాడు" (ఆ.పి.:61)

"శాన మంచోనోలే ఉన్నవు నాయనా!" (చి.దే.:123)

"అవ్ నాయనా! అత్తతాన కండెలు వట్టుడు నేర్సుతున్న" (ము.ప.:31)

అన్నా!

"అన్నా! నీకొరకెవలో వచ్చింద్రు" (ఆ.పి.:11)

"మంచిది ఎల్లిరా అన్నా! రేపు ఈణ్ణే అంగడి సాగుతది అచ్చి కలువు" (అడవి:31)

ఏమ్రా!

"ఏమ్రా! కచ్చడమేమో చీమనడ్కనడుస్తదీ" (చి.దే.:38)

"ఏమ్రా! నన్ను మార్వానం బొమ్మంటవా" (కక్క:24)

"ఏమ్రా! పిలగా నేనేమన్న పస్సెలియ్యన్ననా నీకే మేటేషకాని పాత్రిత్తి" (కక్క:113)

అరేయ్!

"అరేయ్! బామ్మర్దీ! నా ఇంటి ముంగట్నే నన్ను గొడ్తవా?" (ఆ.పి.:76)

"అరేయ్! మనమంత మాట్లాడే పసురాలం" (అ.రా.సా.-1:126)

"అరేయ్! సేనుసుట్టు ఎనుగుబాత్రో" (కక్క:16)

"అరేయ్! ఆడు గిట్లాటి లెక్కలు గియ్యాల జేసిండంటే మీరిద్దరు ఇచ్చిన అలుసేరా" (వొయినం:126)

## 4.7 విశేషణాలు (adjectives)

విస్తృతమైన తెలుగు పదజాలంలో విశేషణాలు ఒక ప్రత్యేక వర్గం. ఇవి నామ, క్రియ, సంఖ్యాది వాచకాల పూర్వం వాడబడి వాటి అర్థాలను విశేషించి చెప్పే క్రమంలో వాటికి గుణవాచకాలుగా (attribute నామం యొక్క ధర్మాన్ని తెలిపేవిగా) ప్రవర్తిస్తాయి. అంటే వ్యక్తుల, వస్తువుల గుణ ధర్మాలను తెలిపే పదాలే విశేషణాలు. రెండు నామాలు ఒకేచోట చేరినప్పుడు (సమాసంలో) ఒకటి విశేషణంగా, మరొకటి విశేష్యంగా, స్థాన మార్పునుబట్టి విశేషణం విశేష్యంగా, విశేష్యం విశేషణంగా మారే అవకాశం తెలుగు భాషలో ఉంది. తెలుగు విశేషణాలకు ప్రత్యేకంగా లింగ, విభక్తి, వచనాలు లేకపోవటం ఇందుకు కారణం. విశేషణాలను సిద్ధ విశేషణాలు, నిష్పన్న విశేషణాలు అని రెండు ముఖ్య తరగతులుగా విభజించవచ్చు.

### 4.7.1 సిద్ధ విశేషణాలు

ఏ విధమైన ప్రత్యయాలు చేరని రూపాలు సిద్ధ విశేషణాలు. ఇవి ఎప్పుడూ సమాస పూర్వపదంగానే కనిపిస్తాయి. అంటే విశేషణాలుగా వీటికి సమస్త ప్రయోగాలేకానీ వ్యస్త ప్రయోగాలు లేవు.

| | |
|---|---|
| బారెడు పొద్దు | "మోట గట్టెటాల్లకు బారెడు పొద్దెక్కు" (అ.రా.సా.-1:118) |
| తెల్లగాయిదం | "మకెక్కతక్కెందుగ్గని యింత తెల్లగాయిదం మీది నల్ల గీత తెల్తెజాలు" (జె.యి.:35) |
| నల్ల గీత | "మనకెక్కతక్కెందుగ్గని యింత తెల్లగాయిదం మీది నల్ల గీత తెల్తె జాలు" (జె.యి.:35) |
| తెల్లటి సికిలేటు | "పొగాకు సుట్టంతుకు నోట్లె తెల్లటి సికిలేటు" (అ.రా.సా.-1:75) |
| గబ్బు వాసన | "ఇల్లంత జువ్వన ఈగలతోటి గబ్బువాసనొచ్చింది" (కక్క:103) |
| సింపుల బట్టలు | "యింతజేసినా యేదే? సింపుల బట్టలు మాడుచెక్క లేగతాయె మనకు" (జె.యి.:6) |
| మసిబోల్లు | "నా బంగారి తల్లి! యీ మసిబోల్లు నీక్యాడ గడుగత్తయి బిడ్డ" (జె.యి.:63) |

### 4.7.2 నిష్పన్న విశేషణాలు

ఇవి ప్రాథమిక విశేషణాలనుండి నిష్పన్నమవుతాయి. నామవాచక, సర్వనామ, క్రియాధాతువులకు విశేషణకారకాలు (adjectivisers) చేరి ఇవి ఏర్పడుతాయి. వీటిని నాలుగు రకాలుగా విభజించవచ్చు. అవి:

1 నామిక విశేషణాలు (nominal adjectives)

2 సార్వనామిక విశేషణాలు (pronominal adjectives)

3 సంఖ్యావాచక విశేషణాలు (numaral adjectives)

4 ధాతుజ విశేషణాలు (verbal adjectives)

#### 4.7.2.1 నామిక విశేషణాలు (nominal adjectives)

వీటిలో నామం షష్టీవిభక్తి రూపంలో **(generative objective base)** ఉండి విశేషణంగా పనిచేస్తుంది. ఇలా పనిచేయడాన్ని సంప్రదాయ వ్యాకరణాలు 'సంబంధం' అన్నాయి.

మా అయ్యవ్వ “నిన్న మా అయ్యవ్వ మీ అవుసరం మీన్నే సెల్లిపోయింద్రు” (అ.రా.సా.-1:77)

మా రెక్కలు “ఇంకెన్నేండ్లు మా రెక్కల కట్టం దోసుకుంటవ్” (అ.రా.సా.-1:159)

నా మాట “నా మాటిను బిడ్డ. సదువులు గిదువులు మనకు బనికిరావు” (జె.యి.:13)

వాని నోరు “ముత్తాలు వాని నోరు మూసింది” (ము.ప.:133)

పస్ల మెడలు “ఎండు తుమ్మకాయలు జనుంకాయలు పస్ల మెడల్ల దండలు గల్లు గల్లు మంటుంటె...” (కక్క:4)

### 4.7.2.2 సార్వనామిక విశేషణాలు (pronominal adjectives)

‘సార్వనామిక విశేషణాల’కు సంబంధించిన చర్చ ‘సర్వనామాలు’ అనే విభాగంలో (చూ.4.8.3:186) ఉంది. సార్వనామిక విశేషణాలతోపాటు ‘నిర్దేశక’ (చూ.4.8.1.3:174), ‘ప్రశ్నార్థక’ (చూ.4.8.1.4:181), ‘అనిర్దిష్ట’ (చూ.4.8.1.5:182) సర్వనామాలు కూడా విశేషణాలుగా ప్రవర్తిల్లుతాయి.

#### 4.7.2.2.1 నిర్దేశక విశేషణాలు (demonstrative adjectives)

**దూరవర్తి**

ఆ పొక్కల “కంభాలు ఉండే జాగల పొక్కలున్నయ్... ఆ పొక్కల సుట్టూర మక్కకర్రలన్ని కస్సపిస్స తొక్కున్నయ్” (అ.రా.సా.-1:54)

ఆ సందు “ఆడికెల్లి కుడిసేతిలంగవోతె ఇంకొగ సందివస్తది. ఆ సందిల, కొనాకు ఆడ, అణ్ణే” (ము.ప.:127)

గా పాటకి (ఆ పాటకి) “గా పాటక్లనే మల్లసిన్న కంతున్నది” (ము.ప.:134)

గా నుల్క మంచం(ఆ నుల్క మంచం) “గా నుల్క మంచం ఆల్చుకొని కూసో నేన్తానం జేస్తున్నా” (కక్క:16)

**సమీపవర్తి**

ఈ రైలు “ఈ రైళ్ళ మామ రాకపోవచ్చమ్మా” (ఆ.పి.:85)

ఈ ఊరు “ఈ ఊళ్ళో మొత్తం ఎన్నిండ్లు వుంటయి” (అడవి:45)

గీ గొడ్డలి (ఈ గొడ్డలి) "ఏం జెప్పరేందిరా..మీ సేతులల్ల గీ గొడ్డల్లెందుకున్నయి" (అడవి:62)

గీ సెరువు (ఈ సెరువు)"ఇగో గీ సెరువు కిందనే నువ్వేరుకున్న కాడిత్త" (అ.రా.సా.–1:86)

గీ పోర్గాండ్లు (ఈ పోర్గాండ్లు) "గీ పోర్గాండ్లు ఎక్కడ్డిర్గుతుండ్రో అసలే గియ్యాల పస్ల పండ్గాయె పస్ల పండ్గంటె సిన్నసన్న మాటలా" (కక్క:3)

### 4.7.2.2.2. ప్రశ్నార్థక విశేషణాలు (interrogative adjectives)

ఏ, ఏయే, యా

ఏ బూమి "సూదరోల్లకు మాకు ఏ బూమిగెట్టుకాడ పంచాతొచ్చిందో" (కక్క:79)

ఏ సుక్క "నువ్వు ఏ సుక్కాల ఉన్నావో జాజుల మొగులయ్య" (వొయినం:139)

ఏయే "లైబ్రరీలో ఏయే పుస్తకాలుండి తీరాలో" (ఆ.పి.:32)

ఏయే "బాగోతంల ఎవలెవలకి ఏయే ఏషం కుదిర్చికున్నం" (కక్క:100)

### 4.7.2.2.3. అనిర్దిష్ట విశేషణాలు (indefinite adjectives)

**అనిర్దిష్ట రాశి (mass) విశేషణాలు**

కొంత మంది "రాములిమీద, రుశి ఇసొంటి మాటలంటుంటె కొంత మంది కోపమయ్రిను" (ము.ప.:108)

కొంత దూరం "గజ్జికుక్క అతనెనుక కొంత దూరమచ్చి ఎవ్వలింట్లకో ఎల్లిపోయింది" (అ.రా.సా.–1:68)

కొంత కాలం "కొంత కాలంలోనే నాగరికత నేర్చి మానవ సంఘములో జేరుతాడు" (జె.యి.:30)

కొంచెం దూరం"కొంచెం దూరంల ఆరుగురు మనుషులు తవ్విన పొక్కల కంభాన్ని నిలుసుండబెట్టి మట్టి కూడుపుతండ్రు" (అ.రా.సా.–1:55)

కొంత కోపం "ఓ సెల్లె ఆలుమగలన్న కాడ ఏ సుద్దులు దాగుతయి సెప్పు గట్ల తెల్వనట్లు మాట్లాడ్తవేమే అంది కొంత కోపంగా" (వొయినం:117)

కొంత నయం "ముసలివాడు కొంత నయమే వానికంత మూర్ఖమున్నట్లు గనిపించదు" (జె.యి.:38)

కొంత సేపు "కొంత సేపటిగ్గాని వాని నోటి వెంట మాట రాలేదు" (జె.యి.:40)

**అనిర్దిష్ట గణ్య (count) విశేషణాలు**

**మనుష్య వాచకాలు**

కొందరు "గిట్ల మనుసుల కొంత మీనికి కొంత లోపట వదరుకుంట నడుత్తన్న నర్సింహంను దారెంట కల్సినోల్లు కొందరు ఇద్దూరంగ, మరికొంత మంది అసలు సూడకుంటనే ఎల్లిపోయింద్రు" (అ.రా.సా.-1:72)

"కొందరు గుంజలు ఒకపక్క పందిళ్ళకు తాటాకు వేసి కుద్తున్నారు" (చి.దే.:17)

కొంత "బాయితాన కొంతమంది కద్వలల్ల నీల్లు నింపుకుంటున్రు" (ము.ప.:79)

గదంతిన్న కొంతమంది సూదరోండ్లు కులమోల్లు గదెట్లా గిదెట్లా అంటుంటె గద్రిచ్చి గూసోబెట్టిరి" (కక్క:92)

**అమనుష్య వాచకాలు:**

కొన్ని "పోశమ్మ ఏపసెట్టుమీన గొర్రెంకలు ఒక దగ్గెర కుప్పకూడిన కూలోల్ల తీర్గ అరుత్తన్నయ్. ఎండదెబ్బకు కొన్ని టప్పటప్ప కిందపడి సత్తన్నయ్" (అ.రా.సా.-1:140)

"ఇంగో కొన్ని రోజులైతే మా యింట్ల మానీలక్క పెండ్లి దెల్సా" (వొయినం:24)

"ఇందుమూలంగా కొన్ని కులాల్లో స్త్రీ విద్యంటే మొదటికే వ్యతిరేకిస్తున్నారు" (జె.యి.:61)

"కొన్ని కొంగలు కట్టకొమ్మ తుమ్మసెట్టు మీన కావురు మనుకుంట పొడుసుకుంటున్నయ్" (అ.రా.సా.-1:81)

### 4.7.2.3. సంఖ్యావాచక విశేషణాలు (numeral adjectives)

వీటికి సంబంధించిన విపులమైన చర్చ 'సంఖ్యావాచకాలు' (చూ.4.9:188) అన్న విభాగంలో ఉంది.

### 4.7.3 సార్వనామిక రూపాలు

విశేషణాలమీద '–వాడు ~వోడు/-ఆడు', '–వాల్లు/~వొల్లు', '-వోల్లు', '-అది/-ది', '-అవి/-వి' మొదలైన సార్వనామిక అనుబంధాలు చేరి సార్వనామిక రూపాలు ఏర్పడుతాయి. ఇవి సర్వనామాలుగానూ, నామాలుగానూ పనిచేస్తాయి. 'అది' కి పొట్టి రూపంగా '–ది', 'అవి' కి పొట్టి రూపంగా '–వి' ప్రవర్తిల్లుతాయి.

#### 4.7.3.1 సార్వనామిక అనుబంధాలు

వీటిలో మహద్వాచకాలకు '–వాడు ~వోడు/-ఆడు,' అమహద్వాచకాలకు '–అది/-ది,' బహువచనంలో మహన్మహతీవాచకాలకు '–వాల్లు/~-వోల్లు,' మహతీతర అమహత్తులకు '–అవి/-వి' అనే సార్వనామిక అనుబంధాలు చేరుతాయి. కొన్నిసార్లు వీటి ఆధ్యక్షర వకారాలకు బదులుగా 'గకారం' రావడం తెలంగాణ మాండలికంలో కనిపిస్తుంది/వినిపిస్తుంది. 'నిర్దేశక సర్వనామాల్లో' (demonstrative pronouns) (చూ.4.8.1.3:174) వీటిని ఉదాహరించాను.

–వాడు ~వోడు/-ఆడు

"మీరు కల్సి ఉంటనే బాగుంటది వాడు పసిపోరడు ఎట్ల బత్కుతాడు కొడ్కా" (వొయినం:51)

"అన్యాలంగ వొగలను కట్టపెడ్తె దేవుడనేటోడు జూడక పోతడా" (జె.యి.:41)

-అది/–ది

"అది సిన్నపిల్ల గదా తీస్కపోయి మళ్ళా పెళ్ళిజేస్తే పొలం నీకైత దస్కున్నవు గానీ అది జరిగెటట్లు లేదు" (వొయినం:144)

"తండ ఏమంత పెద్దది గాదు" (ము.ప.:56)

## 4.8 సర్వనామాలు (pronouns)

### 4.8.1 సర్వనామాలలోని రకాలు

తెలంగాణ మాండలిక నవలల్లో ఈ కింది విధాలైన సర్వనామాలు వాడుకలో ఉన్నాయి. ప్రథమ పురుష సర్వనామాల్లో మహద్వాచకాలు, మహతీ వాచకాలు, మహన్మహతీ, మహతీతరామహత్ భేదాలను చూపించవచ్చు.

1 పురుషవాచక సర్వనామాలు (personal pronouns)

2 ఆత్మార్థక సర్వనామాలు (reflexive pronouns)

3 నిర్దేశక సర్వనామాలు (demonstrative pronouns)

4 ప్రశ్నార్థక సర్వనామాలు (interrogative pronouns)

5 అనిర్దిష్ట సర్వనామాలు (indefinite pronouns)

#### 4.8.1.1 పురుషవాచక సర్వనామాలు (personal pronouns)

**ఉత్తమ పురుష**

**ప్రథమా విభక్తి**

ఏకవచనం

నేను — "నిరుడు నేను మాయ్య నోట్లెకెలి సొట్ట దీస్కోని తాగుతుంటె మా సూరయ్య పటేలు జూసి శెంప మీదికెలి అయిదేల్లంటుకపొయ్యేటట్టేసి, మల్లెప్పుడన్న గనిపిత్తె యిాబ్బలగ్గొడ్తనన్నడు" (జె.యి.:1)

బహువచనం

మేం — "మేం పెంచుకున్న గొడ్లకాన్నుంచి సేసుకున్న పెండ్లాలదనుక అన్నీ అవుసరముంటయ్" (అ.రా.సా.–1:77)

మేము — "మేము లేకుంటె కార్కాన్ల కొల్వు నడవదా ఏంది" (ము.ప.:16)

**ద్వితీయా విభక్తి**

ఏకవచనం

నన్ను "ఆ ఏడ్పుల్లనే వాడు సచ్చే కాలమొచ్చినట్టుంది నన్ను జూత్తనే ఓర్తలేదు ఆని మొల్తాడు తెగ" (కక్క:14)

బహువచనం

మమ్ముల "ఇన్నవా అగో మా యిల్లు జూడు ఇంట్కి కంప గొట్టి పాచ్చెప్పు గట్టి మమ్ములను సెడ్డోల్లన్నరు" (కక్క:49)

మమ్మల్ని "ఓన్నా మమ్మల్ని ఎందుకు పిలిచినవే ఏదన్నా సెప్తె నీకెందుకు గింత గుస్స రావట్టె గిట్లయితే ఏం మాట్లాడతం తియ్యి" (వొయినం:57)

**తృతీయాది విభక్త్యంగం**

ఏకవచనం

నా "నా శాతనైనకాడికి నెల కేమన్నిత్తగని గరిబోల్లం జెఅ మంచిగ జెప్పు గులాపోన్ని. (జె.యి.:20)

బహువచనం

మా "తమరు మా అసొంటోల్లు గసొంటి తప్పుపనులు సేత్తె కాదని బుద్ధిసెప్పే పెద్దలోకులు గదే మాటంటర" (అ.రా.సా.–1:67)

**మధ్యమ పురుష ప్రథమా విభక్తి**

ఏకవచనం

నివు "ఏందిరో, యాదగిరి! జిట్టెడు పోరగానివి, నివుకూడ సెప్తున్నావుర" (ము.ప.:17)

నీవు "అవ్ లేర! నిన్ననె నీవు జీతాన్కి రావైతివి ఎర్కే గని ఏదో అడ్గిన సరె మంచిగ బత్తె సాల్లేర" (కక్క:27)

నివ్ "నివ్ జెప్పుగుత్తకు ఎకురం ఆరుగుంటలకు నాల్గొందల యాభై అని జెప్పినమయ్య గంతేనా" (కక్క:29)

నువ్వు "గా సుద్ది పోనీ తాతా ముందుగాళ్ళ గిదిజెప్పు నువ్వు మా అవ్వను జూసే పెండ్లి చేస్కున్నవా" (వొయినం:18)

బహువచనం

మీరు "మీరు సుత ఎనుక ముందు ఇసారిచ్చిండ్లు" (అ.రా.సా.–1:167)

**ద్వితీయా విభక్తి**

ఏకవచనం

నిన్ను "లే బిడ్డా! నిన్ను కొట్టమంట మామ సెప్పలే. నివ్వింట్ల, ఒక్క తానుండి పని నేర్వకున్నవంట, మీనాయన్నె కోపమయి కొట్టిండు" (ము.ప.:37)

బహువచనం

మిమ్మల్ని "గ...గ...గదేంకాదు సత్తెన్న మిమ్మల్ని సూసి శానారోజులైందిగా గిప్పుడు సడేనుగా కన్పించేటాళ్ళకు హ్హా...హ్హా...హ్హా...అంటూ వెకిలి నవ్వు నవ్వాడు" (వొయినం:133)

మిమ్ములను "నేను సదువు నేర్చుకొని సంపాయించుకుంటా మిమ్ములను గూసుండబెట్టి నడుపుత" (జె.యి.:6)

మీరు "ఇగో ముసలోల్లు మల్ల మీరు ఎనుక తీపులు తీత్తండ్లు" (అ.రా.సా.–1:167)

**తృతీయా విభక్త్యంగం**

ఏకవచనం

నీ "మేం కొలువేంటికి సెయ్యాలె? నీ కొలువెవరిక్కావాలె? మేము సచ్చినగాని, సాలెపని చేసేడిది లేదు" (ము.ప.:21)

బహువచనం

మీ "సూత్తరేంరా! మీ కండ్లు పత్తత్తులు కాంగ సూడుండ్లి" (అ.రా.సా.-1:179)

ఉభయ సంప్రార్థకం (ఉత్తమ+మధ్యమ పురుషలు)

**తృతీయాది విభక్త్యంగం**

మన-ము "మీన దేవుడున్నడు. కింద మనమున్నం" (అ.రా.సా.-1:99)

**ప్రథమ పురుష**

ప్రథమ పురుష సర్వనామాలన్నీ నిర్దేశక సర్వనామాలు. ఇవి 'నిర్దేశక సర్వనామాలు' అన్న విభాగంలో చర్చించబడ్డాయి.(చూ.4.8.1.3:174)

### 4.8.1.2 ఆత్మార్థక సర్వనామాలు (reflexive pronouns)

**ప్రథమా విభక్తి**

ఏకవచనం

తన "తను మాలిపటేలింటికి బోంగ గీ కయిలాటం సికాకు కలిగిచ్చింది" (అ.రా.సా.-1:64)

**తృతీయాది విభక్త్యంగం**

ఏకవచనం

తన "తెలుగు వారిలో విద్యాధికుడు ఎక్కడైనా వెక్కిరించినట్లు కనిపించినా, హైదరాబాద్ తన నగరమనీ, తెలుగు తన మాతృభాషా అనీ సాధారంగా భావించడు" ( చి.దే.:42)

### 4.8.1.3 నిర్దేశక సర్వనామాలు (demonstrative pronouns)

దూర, సమీపార్థాలను సూచించటానికి సర్వనామ పదాదిలో 'ఆ, ఈ'లతో పాటు తెలంగాణ తెలుగు వ్యవహారంలో 'గ, గా, గి, గీ'లను కూడా ప్రయోగించడాన్ని గమనించవచ్చు. ఇవి రాతలోనూ, మౌఖిక వ్యవహారంలోనూ కనిపిస్తాయి, వినిపిస్తాయి.

**ఏకవచనం (మహద్వాచకాలు)**

**ప్రథమా విభక్తి**

**దూరవర్తి**

వాడు "ఈరా! నీ అదురుట్టం మంచిదైపట్కె వాడు నీ కడుపుల బుట్టిండురా" (జె.యి.:15)

ఆడు "ఆడు గుర్కాంచి సూసి 'పోరీ...నీయక్క ఆడిదాకత్తె రెండు గాల్లందుకొని బండగ్గొడుత ఏమనుకున్నవో' నని తిట్టిండు" (అ.రా.సా.-1:58)

అతను "మీది నుంచి సూత్తే మాలేతగుంటడుకని అతను కారునబడితె అమరకుంట గట్టిగనే ఉన్నడు" (అ.రా.సా.-1:56)

ఆయన "భగవంతుడా! ఆయనకేదన్నా ఉద్యోగ మిప్పుంచుమని మొక్కుకున్నా" (ఆ.పి.:65)

గాయన (ఆయన) "ఏం లేదేగా ఇల్లెందుల గాలయ్య కొడ్కు లేడా? గదే అయిదారేండ్ల కింద బుర్దల తేలు గర్చి సచ్చిండు చూడు గాయన పోరడు పాపిరెడ్డికి పసుల కాడ జీతముండు" (కక్క:12)

**సమీపవర్తి**

వీడు "రొండు నొప్పులచ్చినట్లై వీడు జెల్మానికొచ్చిండు. నాకు సోయేలేదు" (జె.యి.:45)

ఇతను "ఇతను స్కాట్లాండు జాతీయుడు" (స.హై.:173)

ఈయన "ఈయన ఎట్ల జెప్తె మొగులయ్యగాడు గట్లిన్నడు, ఎట్లాడిస్తే అట్లాడిండు" (వొయినం:27)

గీయన (ఈయన) "ఒరేయ్ గీయన కాడుంటే నీది ఎట్టిసాకిరే ఇంగనన్నా బత్కనేర్సుకో కొడ్కా" (వొయినం:50)

**ద్వితీయా విభక్తి**

**దూరవర్తి**

వాన్ని "నాయన వాన్ని ఎత్తుకోని దవఖానదిక్కుకు తీస్కపోయిండు" (ము.ప.:88)

అతన్ని "మేస్త్రి అతన్ని తేరిపార జూసి 'వచ్చేవారం నుంచి ఇంకో సైటుకాడ పని సురువైతది ఆడికి తీసుకురా చంద్రయ్య' అన్నాడు" (వొయినం:122)

**సమీపవర్తి**

ఇతన్ని "అసలు ఇతని ఉద్దేశం ఏంది అని అందరూ నివ్వెరపోయారు" (వొయినం:185)

**తృతీయాది విభక్త్యంగం**

**దూరవర్తి**

వాని "వాని మాటలిప్పుడు గొప్పోల్లోల్నే వుంటయిరా" (జె.యి.:34)

అతని "అతని మీసాలు కోసిన తుంగ పోసల తీర్గుంటయ్" (అ.రా.సా.-1:56)

**సమీపవర్తి**

వీని "వీనితాన మాలు గొంచబోతరు" (ము.ప.:67)

వీడు "వీడిప్పుడు మనకేమన్న కట్టం జేత్తడా" (జె.యి.:43)

**మహతీ వాచకాలు**

**ప్రథమా విభక్తి**

**దూరవర్తి**

ఆమె "అమ్మ దాయిగట్టిన ముడి ఎంత ముద్దుగుందొ! ఆమె కడ్పు తీపి అంతె" (కక్క:26)

గామె (ఆమె) "గామె మొఖంలకు తొంగి సూసిండు" (అ.రా.సా.-1:79)

**సమీపవర్తి**

ఈమె "తల్లి ఈమెకు పెట్టుడేమోగానీ గిప్పుడు బిడ్డ తల్లికి పెద్తుందే" (వొయినం:168)

గీమె (ఈమె) "గీమె కొత్త ఆడసారట" (ఆ.పి.:20)

**ద్వితీయా విభక్తి**

**దూరవర్తి**

ఆమెను "ఆమెను సిన్నగ నడిపించుకుంటబోయి, బయట యాపసెట్టుతాన బండమీద కూసొవెట్టి, పండ్లు తోముకోనీకి నల్లబూదె, సెంబుల నిల్లుతెచ్చి ఆడ వెట్టిండు" (ము.ప.:132)

**సమీపవర్తి**

గీమెను (ఈమెను) "గీమెను ముందుగాళ్ళ నా తల్లిలెక్క, నా అక్కలెక్క జూస్తుంటి" (వొయినం:177)

**మహతీతరామహద్వాచకాలు**

**ప్రథమా విభక్తి**

**దూరవర్తి**

అది "సూదరోళ్ళు గొల్లయానకు నీళ్ళకు తిత్తి కుట్టింది మేమే. నీల్లు బోసినంక అది ముట్టుకుంటే ముట్టైంది" (కక్క:122)

గది (అది) "గండ్ల నాయమున్న దొర తప్పన్నడుగన్క గది తప్పే" (అ.రా.సా.-1:94)

**సమీపవర్తి**

ఇది "ఆడిదాన్ని గొట్టంది ఇది మీసం గాదన్నడట ఎనకటెవడో నీ అసొంటి ఉబ్బుచ్చులోడు" (అ.రా.సా.-1:127)

గిది (ఇది) "ముత్తాల పందిరి సీరె! ఇగ్గో, గిది నీకియ్యనీకె ఆడికెల్లొచ్చిన" (ము.ప.:159)

**ద్వితీయా విభక్తి**

**దూరవర్తి**

దాన్ని "నీ పొలం లాస్టుల కొలిసి దాన్ని రెండు పాళ్ళుగా జేసి హద్దురాయి ఏసిండుగా గది నీకు ఎర్కేనాయే" (వొయినం:101)

**సమీపవర్తి**

దీన్ని "ఇగ్గో, ఈడ సూడు! దీన్ని 'టూక్రి' అంటం మాబాసల" (ము.ప.:59)

**తృతీయాది విభక్త్యంగం**

**దూరవర్తి**

దాని "దొర పొద్గాల జరిగిన దాని గురించి అడుగుతడనుకున్నడు" (అ.రా.సా.-1:76)

**సమీపవర్తి**

దీని "పొద్దు గూకుతుంది ఒక్కటంటే గిన్ని ఉన్నయేంది ఊల్లె దీనికంటె అడివే నయముంది" (కక్క:120)

**బహువచనం (మహన్మహతీ వాచకాలు)**

**ప్రథమా విభక్తి**

**దూరవర్తి**

వారు "మిగతా వారు కూడా సర్రున లేచి రుమాళ్ళు దులుపుకుంటూ అక్కడ్నించి కదిలారు" (వొయినం:58)

వాల్లు "వాల్లు గుల్లలు గంపలే గుంజుకచ్చిండ్లు" (అడవి:73)

ఆల్లు "ఆల్లు మిడికేది మిడ్కుతరు. మనం జేసేది జేత్తాం" (జె.యి.:36)

గాల్లు (వాళ్ళు)) "పీర్ల కొట్టం కాడ కూరబువ్వలు వొండిచ్చి సూదరోల్లకు బెడ్తె మేమ్ దినేది గాల్లు దినర్గా" (కక్క:39)

వోల్లు (వాళ్ళు) "నీ వోల్లు ఎవలన్నుంటె పిలుసుకొచ్చుకో" (కక్క:55)

**సమీపవర్తి**

ఈల్లు "ఆబ్కారోల్లు కల్లుబట్టీ పెట్టుడు బంద్ అని జెప్పిన కాడ్నించి ఈల్లు ఈ గంజాయిచెట్లు పెంచుడు సురుజేసిండ్లు" (అడవి:103)

గీల్లు (ఈల్లు) "గీల్లు పాశం పరమాన్నం బెట్టినా మేం దినం" (కక్క:58)

**ద్వితీయా విభక్తి**

**దూరవర్తి**

వాల్లను "ప్రజలు జైలును చుట్టుముట్టి తమ వాల్లను వెంటనే చూడాలని పట్టుపట్టినారు" (స.హై.:154)

**సమీపవర్తి**

వీళ్ళను (వీ) "దూరం నుంచి ఆ యిద్దరు వీళ్ళను గమనిస్తూనే ఉన్నారు" (వొయినం:156)

గీల్లను (వీల్లను) "పటేలేందిర ముందుగ గీల్లను దీస్కరాంటె? లంబ్డి కొడ్క నీ సోది నీదేనార" (కక్క:72)

**తృతీయాది విభక్త్యంగం**

**దూరవర్తి**

వాల్ల "ఏ తాతలనాడో ఎవడో చేసిన అన్యాయాలకు ఇయ్యాల్ల వాల్ల వారసుల్ని జంపుతుండ్రు" (ఆ.పి.:94)

గాల్ల (వాల్ల) "నేన్పోయినేడు గాల్ల పెండ్లి పిల్లను జేసిచ్చిన గాలిప్పుడు మా పిల్లకు వొంతు దీర్చుతుండ్రు" (కక్క:60)

**సమీపవర్తి**

వీల్ల "పరీక్షలు ముగిసినై, ఫలాలు కూడా వెళ్ళినై. వీల్ల విజయానికెల్లరు మిత్రులు శుభాకాంక్షలు పంపుకొన్నారు" (జె.యి.:60)

గీల్ల (వీల్ల) "పిలగాడు గాడ్డి పిల్ల గుర్రం గీల్ల వొర్గుల్గిట్ట గల్సినయ్" (కక్క:58)

**మహతీతరామహద్వాచకాలు**

**ప్రథమా విభక్తి**

**దూరవర్తి**

అవి — "ఇంగో మొగడు దెచ్చిస్తుండంటే అవి ఆ పోరియని తెల్సిగూడా నువ్వు ఇంట్లకు ఖర్చుజేసుకోనికి గింతనన్నా సిగ్గుశరం ఉండాలే" (వొయినం:180)

గవి (అవి) — "మా అమ్మ సిట్టేసి రూపాలు దెస్తన్నదత్తమ్మ గవి రాంగానే ఈ పంట నుంచే పొలం దున్నిపిద్దాం అన్కుంటున్న" (వొయినం:143)

**సమీపవర్తి**

ఇవి — "ఈ భూమి, గాలి, నీళ్ళు, ఈ ఆకాశం అడవి అందరిది. ఇవి ఒకల్ల సొమ్ముకాదు" (అడవి:139)

గివి (ఇవి) — "ఇగబట్రా లంజకొడ్కా గివి నూకిత్తులు బుక్కుకుంట ఏడుపు ఆగిచ్చి అదంతా మర్చిపో" (కక్క:10)

**ద్వితీయా విభక్తి**

**దూరవర్తి**

అవిటిని — "సేతుల కున్నయిలే, గాజుల్లెక్క, అవిటిని 'బల్యా అంటం" (ము.ప.:59)

వాటిని — "గడ్డపారతో పెద్దరాళ్ళను పెకలించి ఇద్దరు కల్సి వాటిని దొర్లించుకుంటు పక్కనేశారు" (వొయినం:64)

**సమీపవర్తి**

వీటిని — "ఆ గడియారం పాత నగరంల వున్న చార్మినార్, ముర్గీ చౌక్, క్లాక్ టవర్లలాంటిది. నైజాం కాలంల వీటిని ఇంగ్లాండు, ఫ్రెంచి దేశాల నుండి తెప్పించినారు" (స.హై.:5)

**తృతీయాది విభక్త్యంగం**

**దూరవర్తి**

వాటికి "ముక్కుకంటే కొద్దిగా పొడవుగా ఉన్న చెవులు, వాటికి ఏదురాళ్ళ దుద్దులు" (చి.దే.:54)

## 4.8.1.4 ప్రశ్నార్థక సర్వనామాలు (interrogative pronouns)

**ఏకవచనం**

**మహద్వాచకం**

**ప్రథమావిభక్తి**

ఎవ్వడు "గిది అన్నాయెమని గిది నలుగురు నడిసే తొవ్వగాదని ఎవ్వడు సెప్పుతడు" (అ.రా.సా.-1:59)

యెవ్వడు (ఎవ్వడు) "ఆరి వీని తస్సాదియ్యా! యెవ్వడు జెప్పింఁడ్రా నీకీ గ్యానం" (జె.యి.:11)

**ద్వితీయా విభక్తి**

ఎవని "వారీ! ఎవనివిరా లాగులోడా? నువ్వెవనివి? కరంటోనివా కట్టుబోతువో నాకేమెరుక" (అ.రా.సా.-1:57)

**తృతీయాది విభక్త్యంగం**

ఎవ్వని "గానికి పెండ్లైందిగాని వొంట్లున్న ఇకమతి ఎవ్వనికెర్క గానికి పటేల్గిరి పడ్పోయింది" (కక్క:51)

**మహతీ వాచకం**

ఎవతి "ఎవతివే...? దొర గద్దాయించిండు" (అ.రా.సా.-1:84)

**మహతీతరామహద్వాచకాలు**

**ప్రథమా విభక్తి**

యేది (ఏది) "యేది తక్కువగాకుంట పెండ్లి అయితెనె ఉండె పెండ్లయిన్దాక కూల్నాల్కి బోకుంట గీడ్నె ఉంటమ్" (కక్క:63)

ఏది "అరే మస్కూర్, నీళ్ళ ఘడా ఏది బే" (చి.దే.:65)

**మహన్మహతీ వాచకం**

**ప్రథమా విభక్తి**

యెవరు (ఎవరు) "అన్న యెవరు? యాడికి పోయిండు" (చి.దే.:114)

**ద్వితీయా విభక్తి**

ఎవ్వర్ని "వో పటేల! ఎవ్వర్ని గాదనకుంట అందర్కి జెప్పొచ్చిన నేన్గింతదిని వొత్తయ్యా" (కక్క:89)

**తృతీయా విభక్త్యంగం**

ఎవ్వరి "ఇండ్లకి బొయ్యి గింత దిని ఎవ్వరిపన్లకు గాల్లు బొయ్యిండ్రు సూదరోండ్లు" (కక్క:92)

**మహతీతరామహద్వాచకం**

బహువచనం

యేవి (ఏవి) "పదేను దినాలసంది జరుగుతున్నయేవి సుంకులమ్మ కెరికెలేవు" (ము.ప.:149)

ఏవి "జరిగేయి ఏవి ఆగవు తమ్మి, సత్తెన్న అన్కుంటుండు నేను లేకపోతే ఏం జర్గదని" (వొయినం:87)

## 4.8.1.5 అనిర్దిష్ట సర్వనామాలు (indefinite pronouns)

**ఏకవచనం**

**మహద్వాచకం**

ఒకడు "ఒకడు కట్టుకున్న దోతిల్నే ఉచ్చబోసుకున్నడు. కదుమోల్లు గజగజ అనికింద్రు" (అ.రా.సా.-1:156)

వొగాయిన (ఒగాయన) "అన్మాండ్లగాడనేకం మంది గుంపు గూడింద్రు. వొగాయిన నిలబడి సబ జెప్పిండు" (జె.యి.:5)

ఒక్కాయన "లచ్మయ్యసేటు వాండ్ల దిక్కుకు మంచిగ సూడలే. సూడ సూడకున్నగాని, కొనాకెల్లి కండ్లవడ్డదు ఒక్కాయన" (ము.ప.:22)

**మహతీ వాచకం**

ఒకామె "గ బొమ్మల్ల ఇరుగ బూసిన గున్నమామిడి సెట్టుతీర్గ ఒకామె నిలుసున్నది" (అ.రా.సా.-1:78)

**మహతీతరామహద్వాచకం**

వొక(ఒక) "అంగడంత కలెదిర్గి వొక బక్కెద్దును కోతకు బేరం జేసి.." (కక్క:40)

వో(ఓ) "వో మోతాదు పెండ్లి జేసినట్లు జేసింఁడ్రు కార్యం" (కక్క:41)

వొక్క(ఒక్క) "ఆ వొక్క మాటిని మల్ల సికిలేటు తాగిండు" (అ.రా.సా.-1:76)

వొక్కటి(ఒక్కటి) "ముసల్ది జెప్పిన దిన్సంత వొక్కటి దప్పకుంట దీస్కోని నాత్రి బాటనడ్సి తెల్లార్తాలకు బక్కెద్దు పకీరు తాత ఇంట్కి జేరుకుంఁడ్రు" (కక్క:40)

వొకటి(ఒకటి) "గియ్యాల అమీన్సావొచ్చి ఏదో వొకటి తశ్వ జేస్తరని నిన్న జెప్పిండు"(కక్క:76)

## 4.8.2 సార్వనామిక విశేషణాలు (pronominal adjectives)

### (i) అగణ్యాలు (mass)

**దూరవర్తి**

అంత "ఈడున్నోండ్లల ఎవలెసెంటోండ్లో అంత నాకెరికెనే" (ము.ప.:108)

ఆయింత "ఆయింత ఆరువాన్ని ఎవడన్న కట్టుకపోతే అటెంక నెత్తినోరు కొట్టుకుంటే ఏం లాభం" (అ.రా.సా.-1:124)

**సమీపవర్తి**

ఇంత "ఇంత మాద్కిర్కం తోటి బత్కేటోండ్లకు పెత్తనమిస్తె గాల్లూకుంటర" (కక్క:80)

యీంత(ఈంత) "అయ్యో! యెంతెల్లమాయెరా బదిలీ! యీంత నీ సదువయెదాకనన్నుండక పాయె" (జె.యి.:42)

**ప్రశ్నార్థకం**

యెంత(ఎంత) "ఎంత మాట దొరా! నీగులాపోన్ని యెంత జెప్పినా యినకపోతె అసెంగాక యింట్ల కేలెల్లగొడ్తె ముసలోనిదగ్గెరున్నదు" (జె.యి.:24)

**అనిర్దిష్టం**

కొంత "ఉరుకుతున్న బండెనుక బొత్తయ్య కొంతదూర మురికిండు" (అ.రా.సా.-1:83)

కొంచెం "మఱ్రిసెట్టుకు కొంచెం దవ్వల నీల్లకుంటున్నది" (ము.ప.:113)

**(ii) గణ్యాలు (count)**

**మనుష్య వాచకాలు**

**దూరవర్తి**

అందరు "ఎన్నేండ్ల బట్టో గిట్ల ఎల్లిపోతున్న ఎవారలకు అందరు కూడుతనే ఉన్నరు" (అ.రా.సా.-1:90)

**ప్రశ్నార్థకం**

ఎంతమంది "అదెంత పని సత్తయ్య మీ పొలంకి ఎంతమంది హక్కుదార్లో రాసి ఎవరెవరికి ఎంతెంత పొలం వస్తుందో లెక్కెయించుకుని..." (వొయినం:89)

**అనిర్దిష్టం**

కొందరు "పెద్ద మద్సులు కొందరు సమ్జాయించిండ్రు ఎల్లయ్యను" (కక్క:21)

**అమనుష్య వాచకాలు**

**దూరవర్తి**

అన్ని "ఆల్లందరూ అన్ని పనులూ జేత్తరట" (జె.యి.:29)

**సమీపవర్తి**

యిన్ని(ఇన్ని) "యిన్ని మెతుకుల్దినుమన్నా దినడట" (జె.యి.:34)

**ప్రశ్నార్థకం**

యెన్ని(ఎన్ని) "మమ్ముల్ని దేవుడు గిట్లే బతుకుమని మొకాన నాలుగ్గీత లేసిండు పుట్టక ముందే యెన్ని దప్పినా ఆగీత మాత్రం దప్పుతదా" (జె.యి.:25)

**అనిర్దిష్టం**

కొన్ని "నేనూ పుట్టంగనే అయ్య పోయిండు, కొన్ని దినాలైనంక నన్ను యిడ్సి అమ్మపోయింది" (వొయినం:47)

## (iii) నిర్దేశాత్మకాలు (demonstratives)

**దూరవర్తి**

ఆ "ఆ మాటిన్న మంది కుల సంఘమున్నదని దైర్యం దెచ్చుకొని సెప్పుతమన్నరు" (కక్క:117)

గా "గా ఎల్తుర్లనే రూపాలెంచుకున్నరు" (ము.ప.:78)

**సమీపవర్తి**

ఈ "సూసినవుగా ఈ కత సూసినవుగా" (వొయినం:185)

గీ "మా పాలోల్లు నా జిక్రీదె బట్టకుంటుంటుండ్రి గీ గొడ్వలకాడ దెబ్బల్దిని తిని మా వోల్లంత ఒక్కటైర" (కక్క:72)

గి "గి అపనాత్రేల్ల ఊరులకు మగ్గినేల్ల–దొర సూడచ్చిండా" (అ.రా.సా.–1:161)

**ప్రశ్నార్థకం**

యే(ఏ) "ఇగో దాన్నెంలెక్కొస్తే గిట్లుంటది ఆసామ్కి యే పంటైనా పండితె మనకు కల్లమడ్గు పెద్దమేతరి సాట కల్లంల దిప్పేశిన దిష్టికట్ట మనకొచ్చేది" (కక్క:34)

అనిర్దిష్టం (indefinite)

వొక(ఒక) "అంగడంత కలెదిర్గి వొక బక్కెద్దును కోతకు బేరం జేసి.." (కక్క:40)

వో(ఓ) "వో మోతాదు పెండ్లి జేసినట్లు జేసిండ్రు కార్యం" (కక్క:41)

వొక్క(ఒక్క) "ఆ వొక్క మాటిని మల్ల సికిలేటు తాగిండు" (అ.రా.సా.–1:76)

వొక్కటి(ఒక్కటి)"ముసల్ది జెప్పిన దిన్సంత వొక్కటి దప్పకుంట దీస్కోని నాత్రి బాటనడ్సి తెల్లార్తాలకు బక్కెద్దు పకీరు తాత ఇంట్కి జేరుకుండ్రు" (కక్క:40)

వొకటి(ఒకటి) "గియ్యాల అమీన్సావొచ్చి ఏదో వొకటి తశ్వ జేస్తరని నిన్న జెప్పిండు" (కక్క:76)

(iv) గుణాత్మకాలు (kind)

**దూరవర్తి**

అట్ల "ఏందిబే? అట్ల మొత్తుకుంటున్నవూ! అంటన్నడు నర్సయ్య" (ము.ప.:87)

గట్ల "ఆరి! అన్నెందుకు గట్ల ఇరుగబడి సూత్తండ్రు" (అ.రా.సా.-1:126)

**సమీపవర్తి**

ఇట్ల "ఏందె ముత్తాలు! కండెలు వడ్తె సనుగిట్ల తీర్వ అయితదో ఎరికెనా నీకు" (ము.ప.:25)

గిట్ల "మీకు మాకు పంచాదెందిర గీ పెండ్లి కార్రెం గిట్ల గానియ్యండ్రి" (కక్క:62)

**ప్రశ్నార్థకం**

ఎట్ల "ఇగ జూస్తుండ్రుగా గాపిల్ల కిస్మత్తుల ఎట్ల జర్గవట్టె గంద్కునే గీ పొల్ల సుద్ది ఎట్ల జేద్దాం" (వొయినం:184)

## 4.8.3 సార్వనామిక క్రియా విశేషణాలు (pronominal adverbs)

(i) కాలార్థకాలు (temporal)

**దూరవర్తి**

అప్పుడు "గల్లనే గాని పెయ్యి గూడ బాగలే గాన్కి వొద్దద్దంటె పెండ్లి జేసిండ్రు గానికి అప్పుడు పెద్ద మేతరి తనముండె పెద్దమడ్సి కొడ్కని పిల్లనిచ్చిండ్రు" (కక్క:51)

గప్పుడు "ఎండకాలమంత ఎట్లసచ్చుడో? తనండ్లతనే అనుకున్నడు. గప్పుడు తీరువాటంగ కండ్లు టపటప లాడిచ్చి ఎదురుంగ ఎండల నిలుసున్న నర్సింహంను సూసిండు" (అ.రా.సా.-1:65)

**సమీపవర్తి**

యిప్పుడు(ఇప్పుడు) "యిప్పుడు మన పొట్టల్ల కెట్ల రావాలె" (జె.యి.:13)

గిప్పుడు "మల్లగిప్పుడు నువ్వేడికి పోతవ్? ఇంటికి పోదాంరా" (అ.రా.సా.-1:61)

**ప్రశ్నార్థకం**

ఎప్పుడు "గిట్ల ఇసారిచ్చుకుంట ఎప్పుడు కన్నంటుకున్నదో" (అ.రా.సా.-1:102)

యెప్పుడు(ఎప్పుడు) "అంబలాడికే దెప్పించుకొంటున్న జెగ్గడెప్పుడత్తడో, యెప్పుడు బోతడో ఆన్ని జూడక శాన దినాలాయె" (జె.యి.:34)

**(ii) స్థలార్థకాలు (spatial)**

**దూరవర్తి**

గక్కడ "గక్కడ ముస్తాదు గట్టుకుంటుండు జూడు" (కక్క:89)

అక్కడ "అక్కడ ఆంజనేయుని గద్దెకాడ మాటలు ముచ్చట్లయి పోయినయ్" (అ.రా.సా.-1:173)

ఆడ "ముత్తాలు ఆడ కూసోని అత్త సేస్తున్న పన్లన్ని మంచిగ సూస్తుంటె, గాడ మొగ్గం నేస్తున్న ముసలాయన సిన్నగ నవుకున్నడు" (ము.ప.:28)

గాడ "ఏం తప్పుజేసినమని గాడ గన్మలనే నిలవడ్డరమ్మ" (వొయినం:66)

**సమీపవర్తి**

ఇక్కడ "అప్పుడు సెంకరుడు ఆడికొచ్చి ఇక్కడ నుసిగన్నట్టు, సూరమ్మపట్నం పొందాలె" (ము.ప.:41)

గీడ "లేడే తాత గాని సెప్పుల జత గీడ బెట్టు గియ్యాల పెంటబండ్కి బొయ్యిండు" (కక్క:42)

**ప్రశ్నార్థకం (interrogative)**

యెక్కడ(ఎక్కడ)"మీ యత్తను మాత్రం వోకంట జూస్కో. యెక్కడ దిక్కులేన్ది. సచ్చిందాకింత గంజి బొయ్యి" (జె.యి.:46)

యేడ(ఏడ) "ఒక్క కులంల్నే గిన్ని పాయదెర్లాయే గీ పుండు యేడ బుట్టిందో" (కక్క:48)

యాడ "యాడ బోతున్నవురా? అంటడిగిండు లచ్మయ్య" (ము.ప.:15)

**(iii) దిశార్థకాలు (directional)**

**దూరవర్తి**

అటు "అటు ఉట్నూరు నుండి ఇటు జనగామదాక అడవుల్ని నరుకుండ్లి. వాడే దిగి వస్తడు" (అడవి:131)

**సమీపవర్తి**

ఇటు "గప్పుడు దొర అటునుంచి ఇటు దిరిగి ఆరాముగ నిదురలకు జారుకున్నడు" (అ.రా.సా.-1:81)

**ప్రశ్నార్థకం**

ఎటు "నర్సింహం నడువనైతే నడుత్తండు గని...ఎటుకెళ్ళి పోతండో? మళ్ళెటు పోవాల్నో" (అ.రా.సా.-1:71)

**(iv) విధానార్థకాలు (manner)**

'సార్వనామిక విశేషణాలలోని' (చూ.4.8.2:183) గుణాత్మకాలకు ఇచ్చిన ఉదాహరణలే విధానార్థకాలుగా ప్రవర్తిల్లుతాయి.

**(v) కారణార్థకాలు (reason)**

**దూరవర్తి**

అందుకు "ఎల్లయ్య అందుకు ఎరగా ఉదయమే కల్లం దగ్గరకు వచ్చి పచ్చనోట్లు రాజు చేతిలో పెట్టి పని జరగాలన్నాడు" (వొయినం:156)

**సమీపవర్తి**

ఇందుకు "మనమందరమిప్పుడే ఇందుకు పునాదులు సిద్ధపర్చాలి" (జె.యి.:50)

**ప్రశ్నార్థకం**

ఎందుకు "ఎవలను ఎందుకు ఆడు తిడ్తండో ఆనికే సమఝయితలేదు" (అ.రా.సా.-1:126)

### 4.9 సంఖ్యావాచకాలు (numerals)

సంఖ్యావాచకాలను గణన లేదా ప్రాథమిక సంఖ్యావాచకాలు (cardinals), శ్రేణీ స్థాన సంఖ్యావాచకాలు (ordinals) అని రెండు ముఖ్య తరగతులుగా విభజించవచ్చు. లెక్కించడానికి ఉపయోగపడే ఒకటి, రెండు వంటివి ప్రాథమిక సంఖ్యావాచకాలు (cardinals).

వీటికి ‘-ఓ అనే ప్రత్యయం చేర్చడం ద్వారా ఒకటో, రొండో, రెండో, మూడో-----వంటి రూపాలు ఏర్పడుతాయి.

ఒకటో — “ఒకటో తరగతి నుండి హెచ్.యస్.సి వరకు కళాసిగూడా గవర్నమెంటు హైస్కూలు” (స.హై.:100)

రొండో — “జర్గిందెమో జర్గిందిక కొట్టనైతె గొడ్తిమి గిది రొండో కేసు అయ్యేటట్టుంది” (కక్క:70)

రెండో — “రెండో తూముకాడ మల్ల బండాగింది” (అ.రా.సా.-1:83)

మూడో — “మూడోరోజు పంచాతాపీసునుంచి మస్కూరొచ్చి కోర్టు కాయితం తెచ్చి, ఓ కక్కయ్య గీ కాయితం నీకొచ్చింది” (కక్క:116)

ఐదో — “మాఅన్న సదివెటప్పుడు ఐదో తరగతే ఉండేదట” (ఆ.పి.:13)

ఆరో — “ఐదోతనం ఆడదానికి ఆరో ప్రాణం తల్లీ” (ఆ.పి.:62)

ఏడో — “మా ఊర్లె ఏడో తరద్దాకనే ఉందిగదా, గంతవరకే చదివించినం” (ఆ.పి.:13)

ఎనిమిదో — “నేను ఎనిమిదో తరగతి చదువుతున్నప్పుడు అప్పటి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చనిపోయినారు” (స.హై.:101)

తొమ్మిదో — “నీలమ్మకు తొమ్మిదో నెలపడి ఒక్కరోజు అవ్వంగానే కాన్పుకు తీసుకుపోను వచ్చింది ఎల్లమ్మ” (వొయినం:79)

పదో — “ఆళ్ళపేరుమీన తాసీలు ముట్టినట్టుగ అయిదో పదో జమజేసిండు” (అ.రా.సా.-1:70)

### 4.9.1 సంఖ్యావాచకాల లింగ, వచన నిరూపణ

సంఖ్యావాచకాలలో ఏకత్వ బోధక సంఖ్య ఏకవచనం; దీనిపై ఏకత్వ లింగ బోధక ప్రత్యయం చేరి ఏకత్వ బోధక సంఖ్యావాచకం ఏర్పడుతుంది. అలాగే బహువచనంలో బహుత్వ లింగబోధక సంఖ్యావాచకాలు ఏర్పడతాయి.

**4.9.1.1 ఏకత్వ బోధక సంఖ్యావాచకం**

ఇది మహన్మహతీతరామహత్ భేదాలతో మూడు విధాలు. వీటికి '–డు, –రు, –తె, –ఆయన, –ఆమె' వంటి లింగవాచక ప్రత్యయాలు చేరుతాయి. మహన్మహతీ వాచకాలు రెండింటికీ '–రు' ప్రత్యయం చేరుతుంది.

**మహద్వాచకం**

ఒకడు "గియ్యన్ని ఒకడు సెప్పేటియిగావు" (అ.రా.సా.–1:71)

వొగాయిన(ఒకాయన) "అన్మాండ్లగాడనేకం మంది గుంపు గూడింద్రు, వొగాయిన సభ జెప్పిండు" (జె.యి.:5)

ఒకాయన "జెరసేపట్ల, దవ్వున సెట్టు నీడుకు ఒకాయన కానిచ్చిండు" (ము.ప.:60)

**మహన్మహతీ వాచకం**

ఒకరు "ఏందయ్య జరిగిన దాక్కెల్లి ఒకరు కూడా మాట్లాడరేంది" (వొయినం:127)

**మహతీ వాచకం**

ఒకామె "ఆడోళ్ళు అంతా ఆకిట్ల సుట్టు గాముదు ఆడుకుంట ఒకామె వొచ్చి ఇంటికాడకి లస్మక్క అని బిల్సి సప్పట్లు ఏస్తున్నం ఒక పాట పాడుదువు రావు" (కక్క:97)

**మహతీతర అమహద్వాచకం**

ఓ "అయ్య ఊరు గొడ్వ బడ్డది సుస్తిగుందంటే బాగోతం నేర్పినయ్య ఓ యాడాది" (కక్క:120)

వొక్క(ఒక్క) "యింకో పదియేను దినాలు జూసి, వొక్క దర్కాస్తు రాసి పారేయిస్తే, యీ పంతుల్ని దీసి సప్త సముద్రాలవల బారేస్తరు" (జె.యి.:25)

వొకటి(ఒకటి) "గియ్యాల అమీన్సావొచ్చి ఏదో వొకటి తశ్వ జేస్తరని నిన్న జెప్పిండు" (కక్క:76)

ఓటి “ఎంత మంచిగుండబోయిన ఓటిరానే అత్తది” (అ.రా.సా.-1:110)

వొంటి<ఒకటి “కొంగుబట్టి గుంజ్తనే వుండు ఆగమయ్య, వొంటి పొర సీరె బిగ్గర బట్కొని కయ్య కయ్య మొత్తుకోని అటీటు దుర్వరిచ్చి ఇంట్లకెల్లి ఇవతల్కి ఉర్కొచ్చి సెప్పుకుంటె సిగ్గుబోతది” (కక్క:18)

## 4.9.1.2 బహుత్వ బోధక సంఖ్యావాచకాలు

ఇవి మనుష్యవాచక, అమనుష్యవాచక భేదాలతో రెండు రకాలు. సంఖ్యా మనుష్యవాచకాల్లో మహన్మహతీ భేదం ఉండదు.

**బహుత్వబోధక మనుష్యవాచక సంఖ్యావాచకాలు**

ఇందులో ‘-గురు’ ప్రత్యయం వస్తుంది. ఐదుగురు, ఆరుగురు, ఏడుగురు లాంటి రూపాలు ఈ సమాచారంలో దొరకలేదు. ‘-మంది’ ప్రత్యయం ఐదు అంకె తరువాత చేరుతుంది.

ఇద్దరు “ఇద్దరు బదుర్కున్న ముచ్చటేనాయె” (కక్క:77)

ముగ్గరు “యింగ ఉన్నదంతా ముగ్గురు బిడ్డలకే పెద్దది మన లెక్కనా ఏంది” (వొయినం:168)

నల్గురు “ఒక్క ఆడామె కుండెటి బలం మనోండ్లల నల్గురు మొగోండ్లకుగూడ ఉండది” (ము.ప.:57)

ఐదుగురు “కుండలోంచి కుడుకలు రాలినట్టు రెండు బోగీల నుండి ఐదుగురు దిగారు” (ఆ.పి.:6)

ఆరుగురు “కొంచెం దూరంల ఆరుగురు మనుషులు తవ్విన పొక్కల కంభాన్ని నిలుసుండబెట్టి మట్టి కూడుపుతండ్రు” (అ.రా.సా.-1:55)

ఏడుగురు “ఏడుగురు దాసిల్ల ఒక దాసి సచ్చింది” (ము.ప.:42)

ఎనమండుగురు “ఒరేయ్ ఎల్లిగా మల్లా నువ్వేసెప్పరాదూ ఆరుగురు పోరగాండ్లు తోటి మేమిద్దరం మొత్తం ఎనమండుగురం బత్కాలే” (వొయినం:49)

తొమ్మిది మంది “అందరూ కలిసి ఎనిమిది తొమ్మిది మంది ఉన్నరు” (స.హై.:73)

| | |
|---|---|
| పది మంది | "ఒక్కలా ఇద్దర? సాలెబండ దిక్కుకెల్లి, పదిమంది పోరగాండ్లు రాట్నాలిడ్సి సదువులంట పోతున్రు" (ము.ప.:13) |
| పదకొండుగురు | "తెల్లవారి ట్రూపు బజారులో టేకుమాల రంగారావుగారి ఇంట్లో పదకొండుగురం ఆంధ్రులం సమావేశమై నిజాం రాష్ట్రాంధ్రజన సంఘం స్థాపించాం" (చి.దే.:42) |
| ఇర్వై మంది | "సుట్టు పదూర్ల పొలిమేర్లు అంటుకొని ఎయ్యిలెకరాలు బూమి ఇర్వైమంది జీతగాల్లు ఎయ్యిగొడ్ల మంద" (కక్క:30) |
| అరవై మంది | "సగటున నూటికి అరవై మంది ఈ రోగపీడితులే" (అడవి:13) |
| వంద మంది | "పోలీసులతో తరిమివేయబడ్డ వంద మంది జనం తిరిగి కోపంతో, కసితో రెచ్చిపోయి వేయి మందితో కలిసి దండులా కదిలి వస్తున్నారు" (అడవి:17) |
| వేయి మంది | "పోలీసులతో తరిమివేయబడ్డ వంద మంది జనం తిరిగి కోపంతో, కసితో రెచ్చిపోయి వేయి మందితో కలిసి దండులా కదిలి వస్తున్నారు" (అడవి:17) |

**బహుత్వ బోధక అమనుష్యవాచక సంఖ్యావాచకాలు**

ఇవి సామాన్య, గుణిత, సంకలన సంఖ్యావాచక భేదాలతో మూడు రకాలు. ఇవి ఈ కింద 4.9.2 లో చర్చించబడ్డాయి.

### 4.9.2 సంఖ్యావాచకాలు: భేదాలు

ఇవి సామాన్య, గుణిత, సంకలన భేదాలతో మూడు రకాలు.

### 4.9.2.1 సామాన్య సంఖ్యావాచకాలు

| | |
|---|---|
| ఓ | "అయ్య ఊరు గొడ్వ బడ్డది సుస్తిగుందంటే బాగోతం నేర్పినయ్య ఓ యాడాది" (కక్క:120) |
| వొక్క | "యింకో పదియేను దినాలు జూసి, వొక్క దర్కాస్తు రాసి పారేయిస్తే, యీ పంతుల్ని దీసి సప్త సముద్రాలవల బారేస్తరు" (జె.యి.:25) |

| | |
|---|---|
| వొకటి | “గియ్యాల అమీన్సావొచ్చి ఏదో వొకటి తశ్వ జేస్తరని నిన్న జెప్పిండు” (కక్క:76) |
| ఓటి | “ఎంత మంచిగుండబోయిన ఓటిరానే అత్తది” (అ.రా.సా.-1:110) |
| రెండు | “గన్నేండ్లబట్టి సేతసేత్తంటే మిగిలింది గ రెండు బక్కలు..., రెండు రెక్కలే” (అ.రా.సా.-1:53) |
| రొండు | “గంటకో రొండు గంటలకూ వచ్చి అయ్యో బిడ్డా అని రొమ్మంత గుద్దుకొని అన్ని జేసిందట” (జె.యి.:45) |
| మూడు | “కుమ్మరాములోనె కుతకుత లాడుకుంట మూడు పానాదులు సేరుకున్నరు” (అ.రా.సా.-1:62) |
| నాలుగు | “తాగేనీళ్ళు నాలుగు బిందెలు మాత్రం గల్లీ అవుతల మలుపుల సర్కారీ నల్లా నుండి తెచ్చుకుంటరు” (స.హై.:5) |
| నాల్గు | “నాల్గు దొడ్ల గొడ్లను వొక్క దగ్గర్కి గుంప్జేసి పండ్కోబెట్టిండు కక్కడు” (కక్క:4) |
| అయిదు | “అన్నా నాయి అయిదు సంచులే ఉన్నయి గిర్నికి ఏస్తవా” (వొయినం:20) |
| ఆరు | “ఆరు గీతలు ఒకటి సగం గీతున్నది” (కక్క:102) |
| ఏడు | “ఇగ ఆన్ని ఏడు నిలువులలోతు తొక్కినా మీరే” (అ.రా.సా.-1:138) |
| ఎనిమిది | “ఇంగోయే తాత నీకాడ దాచేదేముంది మాకు ఎనిమిది ఎకరాల పొలం ఒక పొత్తుల ఉంది” (వొయినం:15) |
| తొమ్మిది | “ఆరుగంటలకల్లా యింట్లుండాలని జెప్తే రాత్రి తొమ్మిదిగంట్లకా నువ్వొచ్చేది గింతేలదాకా ఏడ బాతకాని కొడ్తన్నవురా” (వొయినం:32) |
| పది | “అయ్యిందెదొ అయ్యింది! పది దినాలాగితె దెల్తదింగ” (కక్క:88) |

### 4.9.2.2 గుణిత సంఖ్యావాచకాలు

(2×10)=[ఇరు× పది] = ఇర్వై "ఇర్వైనెంబరు దోతులు తొమ్మిది జోడలకు పదమూడు రూపాలు కూలిచ్చిన" (ము.ప.:99)

(3×10)=[మూడు× పది]= ముప్పై "జనవరి ముప్పైన గజ్వేల్‌లో కాల్పులు జరిగి నర్సింహులు అనే ఏడవ తరగతి విద్యార్థి అమరుడైనాడు" (స.హై.:62)

(4×10)=[నాలుగు× పది] = నలుపయ్ "స్త్రీలు పదమూడు పద్నాలుగేండ్లకే సంతానవతులగుట మళ్ళీ ముప్పై నలుపయేండ్లకే ముసలివారై మూలకు బడిపోవుట" (జె.యి.:53)

(5×10)=[ఐదు× పది] = యాబై: "అంతెందుకు నాది యాబైగడ్డల కులం" (కక్క:82)

(6×10)=[ఆరు× పది] = అర్వై "పుంజమంటె ఏందీ, అర్వై కొలుకులదారం" (ము.ప.:27)

(7×10)=[ఏడు× పది] = డెబ్బై "ఈరని పినతండ్రి రాజాలు, తండ్రి వెనుకవాడు వయస్సు డెబ్బై యేండ్లకు మించిందే" (జె.యి.:14)

(8×10)=[ఎనిమిది× పది] = ఎనబై "ఎనబై సంవత్సరాల దుర్దానా బేగంతోపాటు తల్లి కూతుళ్ళు ప్రయాణమైనారు" (స.హై.:192)

(9×10)=[తొమ్మిది× పది] = తొంబై "తొడ తొడ గలిస్తె తొంబై యేండ్లైన సావుసం ఇడ్వకుంటుంటది" (కక్క:54)

(10×10)=[పది× పది] = వంద "ఇక ఇచ్చేదాకా వదిలేటట్టు లేదని డబ్బాలోంచి వంద రూపాయలు తీసి అతని చేతిలో పెడ్తూ" (వొయినం:163)

వొంద "సూదరోల్లయ్ వొందగడ్ప తిప్పి గొడ్తెగాల్లన్ని కులాలోళ్ళ పటేండ్లయ్ గల్సి నూటనాల్గిండ్లు" (కక్క:69)

నూరు "ఆరునూరైన నూరు ఆరైనా నీయక్క నా పెరట్ల ఇంజను నడువాలె" (అ.రా.సా.–1:72)

(2×100)=[ఇరు× నూరు] = ఇన్నూరు "ఇన్నూరు రూపాయలు వాడుకో సరేగాని, జల్దేరావాలె" (చి.దే.:35)

బహువచనం ఉపయోగించే సందర్భంలో 'నూరు' కు బదులు 'వంద' పదం వాడటం కనిపిస్తుంది. 'వంద' శబ్దానికి బహువచన ప్రత్యయమైన '–లు' చేర్చటం కనిపిస్తుంది. అదే విధంగా 'వేయి' శబ్దానికి కూడా.

మూడు వందలు "స్వామి బాపు నెలజీతం నెలకు మూడు వందలు" (స.హై.:233)

పదివెయ్యిలు "సరె...పోనీ, ఓ పదివెయ్యిలు తక్కువియ్యండ్రి" (ఆ.పి.:61)

ఇరవై వెయ్యిలు "ముష్టి ఇరవై వెయ్యిలు మా మొగానపడేసి చేతులు దులుపుకున్నరు" (ఆ.పి.:63)

నలబై వెయ్యిలు "ఔనమ్మా...లక్ష రూపాయలు దంచి వసూలు జెయ్యాలనుకుంటే నలబై వెయ్యిలే వసూలాయె" (ఆ.పి.:72)

యాబై వెయ్యిలు "వాళ్ళు యాబై వెయ్యిలిచ్చిండ్రట్రా" (ఆ.పి.:66)

(100×100)=[వంద× వంద] = వెయ్యి "ఇస్తే ఊళ్ళ వెయ్యి రూపాయలు వసూలుచేసి ఇయ్యి, లేకుంటే ఊళ్ళదాకా చేస్తం అని కూచున్నరుండి" (చి.దే.:66)

(100×1000)=[వంద× వేయి] = లక్ష "సుక్కాలాంటి సుక్కాల్లో లక్షలాది సుక్కాల్లో" (వొయినం:139)

(1000×1000)= (వేయి× వేయి) = కోటి "కో అంటే కోటి మంది ఉరికత్తరు" (అ.రా.సా.–1:76)

### 4.9.2.2 సంకలన సంఖ్యావాచకాలు

(10+1)= (పది+ఒకటి) = పదకొండు "పదకొండుద్దుల దినవారం దినం దినం దగ్గరాయెనే అయ్యింది" (కక్క:8)

(10+2)= (పది+రెండు) = పన్నెండు "మేం పొందిచ్చుకున్న పన్నెండు ఊళ్ళను గెట్లనే బూడిద చేసిండ్లు ఆ జంగ్లాతోల్లు" (అడవి:126)

(10+3)= (పది+మూడు) = పదమూడు "ఇర్వైనెంబరు దోతులు తొమ్మిది జోడలకు పదమూడు రూపాలు కూలిచ్చిన" (ము.ప.:99)

(10+4)= (పది+నాలుగు) = పద్నాలుగు "ఏంటేంటి నీలమ్మకు నిండా పద్నాలుగు పదిహేనేండ్లు లేవు అప్పుడే పెండ్లా" (వొయినం:23)

(10+5)= (పది+ఐదు) = పదిహేను "పదిహేనుపుట్ల మక్కలు గొని గాలికిబోయె కంపను ముడ్డికి తగుల బెట్టుకున్న"(అ.రా.సా.–1:141

| | |
|---|---|
| (10+6)= (పది+ఆరు) = పదహారు | "వరంగలొచ్చి <u>పదహారు</u> రోజులన్నాకాలేదు" (ఆ.పి.:116) |
| (10+7)= (పది+ఏడు) = పదిహేడు | "ఆ కాల్పులలో శంకర్ అనే <u>పదిహేడు</u> సంవత్సరాల యువకుడు మరణించాడు" (స.హై.:53) |

## 4.10 సమాస నిర్మాణం (formation of compounds)

### 4.10.1 సమాసం- అర్థం, వివరణ

సమాసం ఒకటికి మించిన అవయవాలతో నిర్మాణమవుతుంది. ఈ అవయవాలలో మొదటిది నామవాచకంగానూ, లేదా విశేషణంగానూ ఉంటూ ప్రధాన అవయవానికి గుణవాచకంగా పనిచేస్తుంది. సమాసంలోని అవయవాలు ప్రధాన అవయవం యొక్క గుణాన్ని, పరిమాణాన్ని, సంఖ్యను, సంబంధాన్ని నిర్దేశించేవిగా ఉంటాయి. ఇవి అర్థ ప్రాధాన్యాలు. కనుక వీటి గుర్తింపు 'అర్థకేంద్ర వివక్ష' ప్రకారం జరుగుతుంది. సమాసం యొక్క అర్థం సమాసంలోని అవయవాల కేంద్రంగానే నిష్పన్నంచేస్తే దాన్ని అంతఃకేంద్రక వివక్ష అని అన్నారు. అలాకాక, సమాసావయవాలు ఇచ్చే అర్థంకంటే బాహిరమైన మరో అర్థాన్ని చెప్పుకోవటం ద్వారా సాధిస్తే దాన్ని బహిఃకేంద్రక వివక్ష అన్నారు. అంతఃకేంద్రక నిర్మాణాల్లోకి సంప్రదాయ వ్యాకర్తలు కర్మధారయ, ద్విగు, తత్పురుష సమాసాలను చేర్చారు. బహిఃకేంద్రక నిర్మాణాల్లోకి బహువ్రీహి సమాసంలాంటివి చేరుతాయి. సమాసాల అర్థాలను విగ్రహ వాక్యాలనుంచి సాధించటం నియతంగా వస్తున్న వ్యాకరణ సంప్రదాయం. సమాసాల అర్థాన్ని లౌకిక విగ్రహవాక్యం బోధిస్తుంది.

### 4.10.2 సమాస విభజన

'సమాసంలో అవయవ పదాలకుండే పరస్పర సంబంధాన్నిబట్టి, ఉత్పత్తినిబట్టి సమాసాలను ప్రధానంగా (1) అంతఃకేంద్రకాలు (endocentric), (2) బహిఃకేంద్రకాలు (exocentric), (3)ద్వంద్వ సమాసం (co-coordinative). అని మూడు విభాగాలుగా విభజించవచ్చు.' (రంగనాథాచార్యులు, కె.కె. 2014:182)

ఈ ఉపవిభాగంలో చేసిన  సమాస విభజనకు, తెలుగు అకాడమివారు వివిధ జిల్లాల మౌఖిక భాషకు వేర్వేరుగా వేసిన వర్ణనాత్మక వ్యాకరణ గ్రంథాలు మూలాధారం. సమాసంలో వివిధ అవయవాల మధ్య ఉండే పారస్పర్య సంబంధానుశీలిగా ఈ అధ్యాయం రచింపబడింది. సమాసంలోని అవయవాల మధ్య సంబంధం ప్రధానంగా 1) ఒకటవ, రెండవ/ప్రధాన అవయవాలు రెండూ నామవాచకాలుగా ఉండటం. 2) సంఖ్యావాచకాలు ప్రధాన అవయవానికి గుణవాచకంగా పనిచేయడం. 3) నామవాచక నుంచి నిష్పన్నమైన విశేషణం గుణవాచకంగా పనిచేయటం. 4) గుణాత్మక విశేషణాలు గుణవాచకంగా పనిచేయటం. 5) పరిమాణాత్మక విశేషణాలు గుణవాచకంగా పనిచేయటం. 6) సంఖ్యావాచక విశేషణాలు గుణవాచకంగా పనిచేయటం. 7) సమాసంలోని అవయవాలన్నీ సమాన ప్రతిపత్తిని కలిగి ఉండటం.

**4.10.2.1 ఒకటవ, రెండవ/ప్రధాన అవయవాలు రెండూ నామవాచకాలుగా ఉండటం.**

ఈ నిర్మాణంలో పాల్గొనే రెండు అవయవాలు నామవాచకాలే అయినప్పటికీ, సమాస నిర్మాణంలో అవి చేరిన అవయవ స్థానాన్నిబట్టి అవి తరువాతి నామాలకు గుణంగా ప్రవర్తిల్లుతాయి.

| | |
|---|---|
| తెల్లబట్ట | "కల్సినోల్లనల్ల కదిలిచ్చి సూద్దామంటే కొందరు తెల్లబట్ట లేసుకున్నోల్లు నర్సింహం మొఖమే సూల్లే" (అ.రా.సా.–1:106) |
| ఎర్రగాజులు | "గడ్డిమోపుమీన ఎర్రగాజుల సెయ్యి" (అ.రా.సా.–1:84) |
| సౌదుభూములు | "మాకు సౌదు భూములు మాకు ముందటబదరులే" (కక్క:124) |
| రుమాలుపేగు | "ఎవడో నడిమందిల ఎర్ర రుమాలు పేగు కట్టెగ్గట్టుకొని ఎత్తి పట్టుకున్నడు" (అ.రా.సా.–1:177) |
| జీవిగంజి | "అయ్యో! ముసలవ్వకి జీవిగంజి బొయ్యనాన్నోల్లు ఎవల్లేకపాయిరి" (కక్క:3) |

**4.10.2.2 సంఖ్యావాచకాలు ప్రధాన అవయవానికి గుణవాచకంగా పనిచేయడం.**

సంప్రదాయ వ్యాకరణాలు ఈ నిర్మాణ విధానాన్ని ద్విగు సమాసం అన్నాయి. సంఖ్యావాచకాలు పూర్వ పదంగా ఉంటూ తరువాతి అవయవాలకు గుణవాచకంగా పనిచేయటం ఈ నిర్మాణంలోని విశేషం.

| | |
|---|---|
| వో మేకపోతు | "అప్పు యాడ్కెల్లి జెయ్యన్గాని రేపు అయితారం అంగడ్కి బోయి వో మేకపోతుంది దాన్నమ్ముకొస్త" (కక్క:39) |
| వో గంట | "నేను వో గంటాగినంకస్త" (అడవి:31) |
| రొండు కుక్కలు | "మొన్న కంప గొట్టబొయినప్పుడు గొంగట్ల రొట్టె తున్కలు బెట్టి పొద మీదేత్తె యెక్కడికేలో రొండు కుక్కలచ్చి చీర్కల్ చీర్కలు జీరేసినయి" (జె.యి.:9) |
| మూడు పానాదులు | "దండు మూడు పానాదుల కాడి కచ్చింది" (అ.రా.సా.-1:178) |
| పది ఊర్లు | "సుట్టు పది ఊర్లొల్లొచ్చి సూడబట్టిరి" (కక్క:70) |
| నూరు రూపాయలు | "లేవులేవంటే యినకుండా మొండిగ కూకుండు యింగ ఏంజెయ్యాలె అని నూరు రూపాయిలు ఇచ్చిన" (వొయినం:164) |
| లక్ష రూపాయలు | "లక్ష రూపాయల కట్నమిచ్చేటోనికి ఇరువై వెయ్యిలిచ్చి ఇంటికి దోలిచ్చింరు" (ఆ.పి.:74) |

### 4.10.2.3 నామవాచకం నుంచి నిష్పన్నమైన విశేషణం గుణవాచకంగా పనిచేయటం.

ఈ నిర్మాణంలోని మొదటి అవయవం, నామవాచకం మీద వివిధ ప్రత్యయాలు చేరటంవల్ల నిష్పన్నమైనటువంటిది. ఈ నిష్పాద్య విశేషణం తరువాతి నామవాచకానికి గుణంగా పనిచేస్తుంది. ఇవి తత్పురుష సమాస లక్షణాలను కల్గినది.

| | |
|---|---|
| పస్ల పంద్గ | "మీ యంతున్నప్పుడు పస్ల పంద్గ జేస్నోల్లమే" (కక్క:4) |
| వరకట్నం | "మాకున్న కొద్దిపాటి క్షేత్రముతోబాటు వారికి వరకట్నం క్రింద అర్పించిరు" (జె.యి.:58) |
| జుట్టుపోస | "నూనెబుడ్డసొంటి నున్నటి గుండు...గుండుమీన ఉండిలేనట్టు జుట్టుపోస" (అ.రా.సా.-1:141) |
| తాళ్ళతోపు | "తాళ్ళతోపుల సిలుకలు రెక్కలు తపతప కొట్టి పొద్దు పొడుపును పొగిడినయ్" (అ.రా.సా.-1:175) |
| చిన్నతనం | "చిన్నతనం ఎట్లెట్ల బతికిందీ యాడికెల్లి యాదుంటది" (ము.ప.:67) |

**4.10.2.4 గుణాత్మక విశేషణాలు గుణవాచకంగా పనిచేయటం.**

ఈ నిర్మాణంలోని మొదటి అవయవం భాషలో సహజసిద్ధ గుణవాచకం. ఇది ఏ రకమైన ప్రత్యయాదులు చేరకుండానే గుణంగా ప్రవర్తిల్లుతుంది. దీనిని కర్మధారయ సమాసంగా వ్యాకర్తలు వివరించారు.

చిన్న దీపం "వాండ్లిద్దరి నడమ, చిన్న దీపం లెక్క ముత్తాలు" (ము.ప.:125)

చిన్న పటేలు "చిన్న పటేలు పేరేందో ఉండే" (కక్క:27)

పెద్ద పెద్ద మొద్దులు "ఇంటెన్కకు బోయి పెద్ద పెద్ద మొద్దులను మొసదీసుకుంట పక్క పక్క పల్గగొద్దుంటె కట్టె పేడెగ్రి గుడిశెల గూసున్న లస్మన్న మీన బడ్డది" (కక్క:41)

నల్ల సెర్మము "ముడుతలువడ్డ నల్లటి సెర్మము పికిలిపోయి ఎన్నంత జేరిపోతులోలె దద్దులు" (అ.రా.సా.-1:153)

**4.10.2.5 పరిమాణాత్మక విశేషణాలు గుణవాచకంగా పనిచేయటం.**

'పరిమాణాన్ని తెలిపే విశేషణాలు కొన్ని వివిధ నామాలకు గుణవాచకాలుగా పనిచేస్తాయి. అటువంటప్పుడు 'పుట్టి, తూము, కుంచె' మొదలైన నామాలకు 'ఎడు' ప్రత్యయం చేరి పరిమాణాన్ని సూచించే విశేషణంగా మారుతుంది.

పుట్టెడు "ఏదుం (పదికుండలు) పందుం (ఇరవైకుండలు) పుట్టెడు (నలుబై కుండలు) ఇగో దాన్నెంలెక్కొస్తే గిట్లుంటది" (కక్క:34)

తవ్వెడు "నాగలిత్తనాన్కి రెండు పూటలుబోతె తవ్వెడు గింజలు కల్లం అల్కుపూతకు కల్లమద్గు ఇత్తద్గులు ఊకి ఎత్తుకోవాలె" (కక్క:34)

మానెడు "మనకు ఎనకటితీర్గ కయికిల్లు ఇత్తులే గొలువాలె. అయ్యిసుత ఆడిదానికి మానెడు, మొగోనికి ఆరుసోల్లు...ఇంటన్నారుర్ర" (అ.రా.సా.-1:151)

సోలెడు "సోలెడు బియ్యం వార్చి కలుపుల వొడిపిలి, తోడంగ గుర్తు జేస్తదా" (జె.యి.:8)

తూమెడు "నెలకు తూమెడు జీతం గింజల్ల పోరగాండ్లతోని! బత్కి, ఆన్ని జదివిత్తనా" (జె.యి.:43)

కుంచెడు "ఒక్కొక్కరు కుంచెడు నీళ్ళు త్రాగాడు" (చి.దే.:73)

కొంత "మిగిలిన డబ్బుల్లో కొంత ఖర్చుచేసి కొత్తనాగలి గొర్రు చేయించాడు" (వొయినం:88)

అంత "రెండుపుట్లు వడ్లు పండుతాయని అంచనా వేస్తే దిగుబడి అంతకంటే ఎక్కువగా ఉండేసరికి మొగులయ్య సంతోషానికి అవధుల్లేవు" (వొయినం:97)

ఇంత "ఇంత జంపాయించినం పిల్లో పిల్గాడో బుడ్తె ఇప్లరెడ్డి అని పేరు బెట్టన్నడు" (కక్క:28)

## 4.10.2.6 సంఖ్యావాచక విశేషణాలు గుణవాచకంగా పనిచేయటం

ఈ నిర్మాణంలోని మొదటి అవయవం సంఖ్యావాచకాలకు 'ఓ, అవ' ప్రత్యయాలు చేరటం వల్ల నిష్పన్నమైంది. ఈ నిష్పాద్యం సంఖ్యావిశేషణంగా ప్రవర్తిస్తూ తరువాతి నామానికి గుణంగా పనిచేస్తుంది.

ఒకటవ "దిగులు దిగులుగ దుఃఖం బరువుతోటి ఒకటవ అంకెలాగ మిగిలిపోయిన ఒంటరి స్వామి" (స.హై.:134)

మూడవ "వారి హడావుడి చూస్తుంటే మూడవ ప్రపంచ యుద్ధానికి ఇంకా రెండు నిమిషాల టైం మాత్రమే ఉన్నట్లుంది" (అడవి:9)

నాల్గవ "ఒరే జగదీశ్! మా మార్పిచ్చటినుండైందిరా ఈయేడైతె నాల్గవ తరగతి పూర్తయి మొదటిపారంలోకి వస్తూంటివి" (జె.యి.:40)

ఒకటో "ఒకటో తరగతి నుండి హెచ్.యస్.సి. వరకు కళాసిగూడా గవర్నమెంటు హైస్కూలు" (స.హై.:100)

రొండో "జర్గిందెమో జర్గిందిక కొట్టనైతె గొడ్తిమి గిది రొండో కేసు అయ్యేటట్టుంది" (కక్క:70)

మూడో "సూసిన మూడో నాటికి నాశిడం సేసి ఇడిసి పెట్టిండు" (అ.రా.సా.-1:84)

నూరోవంతు "పిల్లలమీద ఆయనకున్న మమకారంలో నూరోవంతున్నా ఆయన మీద పిల్లలకుంటే బాగుండేమొ" (ఆ.పి.:86)

### 4.10.2.7 సమాసంలోని అవయవాలన్నీ సమాన ప్రతిపత్తిని కలిగి ఉండటం.

సంప్రదాయ వ్యాకరణాలు ఈ నిర్మాణాన్నే ద్వంద్వ సమాసమన్నాయి. ఈ నిర్మాణంలో పాల్గొనే అవయవాలన్నీ సమాన ప్రతిపత్తిని కలిగి ఉంటాయి. ఈ సమాన ప్రతిపత్తిగల అవయవాలు తీసుకునే వచన భేదాన్నిబట్టి ఇది రెండు రకాలు. ఒకటి: బహువచన ప్రత్యయాంతాలు. రెండు: బహువచన ప్రత్యయాంతాలు కానివి.

#### 4.10.2.7.1 బహువచన ప్రత్యయాంతమైన ద్వంద్వ సమాసం

| | |
|---|---|
| అక్కచెల్లెండ్లు | "నీలమ్మ తల్లి గుండెల్లో తలపెట్టి తల్లిని విడవలేక విడిచి వెళ్తుంటే అక్కచెల్లెండ్లు అన్నతమ్ముల తండ్రి చుట్టాలు భారంగా ఆమె వెనుక కదిలారు" (వొయినం:36) |
| అన్నదమ్ములు | "గదేందిరా నర్సిగాడు బుడ్డపోరడుగారా అయినా అన్నదమ్ములు ఇద్దరు అయినప్పుడు పొలం మూడుపాళ్ళు ఎట్లయితదిరా" (వొయినం:96) |
| అత్తమామలు | "అత్తమామలీడ లేనందుక్క మంచిగనె దొర్కిండ్రు" (కక్క:59) |
| కాళ్లేతులు | "పోరల కాళ్లేతులు కట్టెపుల్లల లెక్క ఇరిగిపోయినయి" (స.హై.:35) |
| మంచిచెడ్డలు | "ఒకరి మంచిచెడ్డలతో ఇంకొకలకు సంబంధ మెట్లుంటదీ" (ఆ.పి.:134) |

#### 4.10.2.7.2 బహువచన ప్రత్యయాంతాలు కాని ద్వంద్వ సమాసం.

| | |
|---|---|
| రెండుమూడు | "మా మాస్టరుగారి మార్పు యిక్కడి నుంచైంది. ఈ రెండుమూడు రోజుల్లో పోతారు" (జె.యి.:42) |
| అయిదారు | "ఎకురంనర మిరుపతోటేత్తె ఒల్లకాల్లకు అయిదారు ఏలత్తయి" (అ.రా.సా.-1:72) |
| ఆరేడు | "ఆరేడు నెల్లైతే యీ పూల్లె సదువైతదట" (జె.యి.:35) |
| ఏడెనిమిది | "రాత్రి ఏడెనిమిదికల్లా మొత్తం వడ్లను మొయ్యాలని...." (వొయినం:177) |
| పదిపన్నెండు | "పదిపన్నెండు మంది ఉస్కెగంపలు మోస్తున్రు" (ము.ప.:22) |

*****

# అధ్యాయం-5

# క్రియారూప విజ్ఞానం (verb morphology)

## 5.0 క్రియ- నిర్వచనం

వ్యక్తి లేదా వస్తువులను ఉద్దేశించి ఏదో ఒక విషయాన్ని చెప్పటానికి, వ్యాపారాదులను బోధించడానికి ఉపయోగపడే పదానికి క్రియ అని పేరు. కాల, అవస్థ, ఇచ్ఛ ప్రత్యయాలను కలిగిన రూపం క్రియ. క్రియా ప్రాతిపదికలు కాల, అవస్థ, ఇచ్ఛ ప్రత్యయాలను గ్రహిస్తాయి. ఈ అధ్యాయంలో ప్రాతిపదిక అనే పదం ఆంగ్లంలోని 'Base' అన్న మాటకు సమానార్థకంగా వాడబడింది. క్రియా రూపాలు క్రియా ప్రాతిపదిక (verbal base)ల నుంచి ఏర్పడతాయి. క్రియా ప్రాతిపదిక కేవలం ధాతు (root) రూపంలోగానీ, దానిమీద ప్రత్యయం లేక అనుబంధం చేరిన రూపంలోగానీ ఉండవచ్చు.

## 5.1 క్రియా ప్రాతిపదికల వర్గీకరణ

తెలుగు క్రియా ప్రాతిపదికలపై 'Telugu Verbal Bases' పేరుతో పరిశోధన గ్రంథాన్ని రాసినవారు ఆచార్య భద్రిరాజు కృష్ణమూర్తిగారు. ఇది తెలుగు క్రియాప్రాతిపదికలమీద ఆధునిక భాషాశాస్త్ర దృక్పథంతో వెలువడిన తొలి పరిశోధన గ్రంథం. ఈ అధ్యాయ విశ్లేషణకోసం డా. పమ్మి పవన్ కుమార్‌గారి '*కట్టా వరదరాజు ద్విపద రామాయణం: భాషా పరిశీలన*' అనే పరిశోధన గ్రంథాన్ని ఆధారంగా తీసుకున్నాను.

ఆచార్య పరిమి రామనరసింహంగారు తెలుగు నామ, క్రియా ప్రాతిపదికలపై పరిశోధన వ్యాసాలు రాసారు. ఈ క్రియా ప్రాతిపదికల వర్గీకరణకు రామనరసింహంగారి 'Morphology of old Telugu' (2003:119-129) అనే పరిశోధన వ్యాసం ఆధారం. క్రియా ప్రాతిపదికను స్థూలంగా సామాన్య, సంశ్లిష్ట, సంయుక్త క్రియా ప్రాతిపదికలుగా విభజించవచ్చు. తర్వాత సామాన్య క్రియా ప్రాతిపదికలలోని సిద్ధ అకర్మకాలను, సిద్ధ సకర్మకాలను వేరుచేయాలి. సిద్ధ

అకర్మక క్రియా రూపాలలో సకర్మకాలుగా మార్చదగిన రూపాలూ, సకర్మకాలుగా మార్చలేని రూపాలూ ఉంటాయి.

సంశ్లిష్ట క్రియా ప్రాతిపదికలను సాధ్య సకర్మకాలు, ప్రేరణార్థకాలు అనే రెండు ప్రధాన విభాగాలుగా విభజించవచ్చు. సాధ్య సకర్మకాలలో సిద్ధ అకర్మక రూపాలనుంచి నిష్పన్నమైన క్రియా రూపాలను ఒక విభాగంగా, నామ ప్రాతిపదికలనుంచి నిష్పన్నమైన క్రియారూపాలను మరో విభాగంగా వేరుచేయవచ్చు. సంయుక్త క్రియా ప్రాతిపదికలలో ఇటువంటి ఉపవిభాగాల ప్రసక్తి ఉండదు. ఈ కింది పుటలోని రేఖాచిత్రం ఇంతవరకూ చర్చించిన ప్రధాన ఉప విభాగాలను సూచిస్తుంది.



### 5.1.1 సామాన్య క్రియా ప్రాతిపదిక (simple verbal bases)

ఇవి ఏక పదాంశఘటితమై ఉంటాయి. వీటిని ఇంతకన్నా చిన్న పదాంశాలుగా విభజించటానికి వీలుకాదు. కాల, లింగ, వచన, పురుష బోధక ప్రత్యయాలు కలవటానికి అవకాశమున్న ప్రాతిపదికలను సామాన్య క్రియా ప్రాతిపదికలు అంటారు.

ఎగపోయు — "జీపు దుమ్ము దులుపుకొని కండ్లు దెరిసి సూత్తే జీపుకనుమరుగై పోయింది. దానెంబడి ఎగపోసుకుంట నర్సింహం ఉరికిండు" (అ.రా.సా.-1:109)

తాగు — "మల్ల గ తీట తిమ్మిర్లు మర్చిపోను గొంతికెలకచ్చె దనుక తాగుతరు" (అ.రా.సా.-1:114)

ఊగు — "బండిలో కూర్చొన్న అందరు అటుఇటు ఊగుతంటే రాజయ్య బండితోలుతూ ఏమే మల్లి పాటపాడే...మా సెల్లెలు యింటది అని భార్యతో అన్నడు" (వొయినం:74)

చెప్పు — "మీ కష్టాలు చెప్పుకోండ్లి" (అడవి:133)

అదురు — "సుంకరోలిద్దరు తాళలేక నర్సింహులు జబ్బలు పట్టి గొరగొర గడి బయటికీడ్చేదనుక నర్సింహులు అదురుతనే ఉన్నడు" (అ.రా.సా.-1:78)

బెదురు — "కోపమ్మ అట్లనుకున్నడేగాని, లచ్మయ్యకుగూడ కొంచెం బెదురున్నది" (ము.ప.:23)

#### 5.1.1.1 సిద్ధ అకర్మక క్రియా ప్రాతిపదికలు

క్రియా ధాతువులు వాక్యాలలో కర్మ పదాన్ని ఆకాంక్షించే విధానాన్ని అనుసరించి అకర్మకాలు (intransitive), సకర్మకాలు (transitive) అని రెండు రకాలు. క్రియ బోధించే వ్యాపార ఫలాన్ని పొందే నామం కర్మ (object). కర్మను ఆకాంక్షించని క్రియ సకర్మక క్రియ. కర్మను ఆకాంక్షించే క్రియ అకర్మక క్రియ. సిద్ధ అకర్మక సామాన్య క్రియాప్రాతిపదికలు ఈ కింది విధంగా ఉంటాయి. ఇవి స్వతసిద్ధంగానే అకర్మకాలు.

ఊదు "రేకులూడబీకి నోట్లెబెట్టుకోని ఊదుతుంది" (అ.రా.సా.-1:53)

కాల్చు "సత్తెన్న సుట్టకాల్చుకుంటు ఇంగో నేనూ గట్ల దుక్నం కాడ్కిపొయ్యొస్త అంటు కల్లు దుకాణం దిక్కు కదిలాడు" (వొయినం:27)

తెల్చు "నీకంతే తెల్సుగానీ, అక్కడింకేమేం జరుగుతుందో తెల్వదు" (ఆ.పి.:30)

### 5.1.1.1.1 సకర్మకాలుగా మార్చదగినవి

సిద్ధ అకర్మక క్రియా ప్రాతిపదికలకు కొన్ని రకాల సకర్మక ప్రత్యయాలను చేర్చడంవల్ల సకర్మకాలు నిష్పన్నమవుతాయి. తెలంగాణ మాండలిక నవలల్లో సకర్మక ప్రత్యయాలుగా '—చు, ~చ్చు -పు, -ఇంచు, ~ఇయ్యి, ~ఒయ్యి' లాంటివి కనిపిస్తున్నాయి. ఇవి చేరేప్పుడు క్రియా ప్రాతిపదికలు కొన్ని రకాల మార్పులకు లోనవుతాయి. ఈ కింద పేర్కొన్న 'జరుగు, వుండు, పెరుగు' మొదలైనవి వరుసగా 'జరుపు, వుంచు, పెంచు'గా మారుతాయి.

బండించు "యీ సర్కారోల్లు గూడా రొండు మూతుల పాములోలె మమ్ముల నిక్కడ ఎక్కువ పంటలు బండించుమంటరు. అక్కడ అందరూ సదువులు నేర్సు కోవాలెనంటరు. ఆడోల్లు గూడ సదువుకోవాల్నట" (జె.యి.:26)

చీదరించు "ఛీ, నా ముందలకెలి జర్గుండ్రి అని చంద్రయ్య చీదరించుకొంటుంటే" (వొయినం:182)

ఇయ్యి "లంజకొడుకులు అదెపాయె పోనియ్యి అని సూసి సూడనట్టు ఖాతరు చెయ్యకుంట ఇడిసి పెడ్తంటె...రోజుకో ఏషమేసి ఎగురుతండ్రు" (అ.రా.సా.-1:92)

తియ్యి "ఆడికెల్లి రాట్నం తియ్యి మల్ల" (ము.ప.:29)

సూపియ్యి "భూత పిశాచ్చాలు అదిరి పడెటట్టు రౌద్రమంత సూపియ్యి నీ కండ్లతోటి" (కక్క:114)

కానియ్యి "సరే తియ్యి బిడ్డా నువ్వన్నట్లనే కానియ్యి అన్నది" (వొయినం:168)

ఏడవొయ్యి "లమ్డికొడ్క చెప్పిన పనిజెయ్యక ఏడవొయ్యి తిర్గొస్తున్నవురా" (వొయినం:22)

| | |
|---|---|
| అడ్గిపియ్యి | "నా పానం పోయినా పొలం అమ్మ ఎవలతోటి అడ్గిపిస్తవో అడ్గిపియ్యి" (వొయినం:192) |
| జూపియ్యి | "నీకు గుర్తున్న జాగలే జూపియ్యి నడు" (అడవి:104) |
| జరుగు | "చుట్టు ఈతకమ్మలచే నాటబడ్డ దడియుంది. యెవరైనవస్తే అదే పందిరికింద ఇష్టాగోష్టి జరుగుతాది" (జె.యి.:14) |
| వుండు | "కొంగుబట్టి గుంజ్తనే వుండు ఆగమయ్య" (కక్క:18) |
| పెరుగు | "నువ్వేమో చిన్నప్పట్నుంచి ఇక్కన్నే పెరుగుతుంటివి" (ఆ.పి.:80) |

### 5.1.1.1.2 సకర్మకాలుగా మార్చలేనివి

ఇవి ఏ పరిసరాల్లోనైనా అకర్మకాలుగానే ఉంటాయి. సకర్మకాలుగా మారవు.

దున్ను "పెద్దనాయినా పొలం దున్నుకోనికి నాగలి ఎడ్లను ఇయ్యే" (వొయినం:78)

తన్ను "గుడిసె పనుగడినొక తన్ను తన్నిందు" (అ.రా.సా.-1:134)

### 5.1.1.2 సిద్ధ సకర్మక క్రియా ప్రాతిపదిక

సిద్ధ సకర్మక క్రియా ప్రాతిపదికలలో చేరే సకర్మకత ధాతుగతమైంది.

| | |
|---|---|
| కుచ్చు | "కుర్సీమీన జినుకతోలు కుచ్చు కున్నట్టనిపిచ్చింది దొరకు" (అ.రా.సా.-1:79) |
| సీరు<చీరు | "పోరగండ్లు పొద్దందనుక సీరుక తింటంద్రు" (అ.రా.సా.-1:134) |
| చల్లు | "మొలకలొచ్చిన తర్వాత పొలంలో చల్లుడే తర్వాయి జెల్ది పొలం దున్నుడైతే బాగుండు దేవుడా" (వొయినం:136) |
| వొందు<వండు | "గిప్పుడు నీకేం వొశిబోయింది పోరదు గాని పిడ్కెగాడు వొందుకునెటోడైందు" (కక్క:24) |
| ముట్టు | "మాలమాదిగోల్లు కాయిదాలు ముట్టుకుంటె యెమునోల్లు బట్టకు పోతరట గదనే" (జె.యి.:17) |

### 5.1.2 సంశ్లిష్ట క్రియా ప్రాతిపదికలు (complex verbal bases)

తత్సమ, ఆచ్ఛిక, అన్యదేశ్య (ఉర్దూ, పర్షో అరబిక్ భాషా పదాలు) ధాతువులకు '-చు, -పు,-ఇంచు,-పించు, -పియ్యి, -ఇయ్యి' అనే ప్రత్యయాలు చేరి సంశ్లిష్ట క్రియా రూపాలు

ఏర్పడుతాయి. ఈ ప్రత్యయాలు సకర్మక, అకర్మక ప్రాతిపదికలు రెండింటికీ చేరుతాయి. సంశ్లిష్ట క్రియా ప్రాతిపదికలను సాధ్య సకర్మక ప్రాతిపదికలు, ప్రేరణార్థకాలు అని రెండు రకాలుగా విభజించవచ్చు.

### 5.1.2.1 సాధ్య సకర్మక క్రియా ప్రాతిపదికలు

సిద్ధ అకర్మక రూపంనుంచి నిష్పన్నమైనవి, నామ ప్రాతిపదికలనుంచి నిష్పన్నమైనవి అనే భేదాలతో ఇవి రెండు రకాలు.

#### 5.1.2.1.1 సిద్ధ అకర్మక రూపంనుంచి నిష్పన్నమైనవి

సంపు "మీకు కావాల్నంటే గింత మామూలు అని అడుగుండ్లి. అంతేగని గీ కొట్టుడు సంపుడు ఏంది దొర" (అడవి:62)

దింపు "వోరి కక్కా! సర్కు మారుబేరగాన్కి దింపురో" (కక్క:23)

ఆపు "గదిగాదు కొడ్కా సత్తిగాడు ఇంకా రాకపాయే వాడు వచ్చేదాకా ఆపుదామా" (వొయినం:140)

వొంపు "కల్పు గుండుగుత్త మాట్లాడిండుగ వొచ్చి వొంచిన నడుం లేపకుండ నాటేత్తెగని గింతైంది" (కక్క:29)

పంపు "ఇంకేమన్న గావాల్నంటె మస్కూరి నాజర్తొటి పంపుత" (కక్క:82)

#### 5.1.2.1.2 నామ ప్రాతిపదికలనుంచి నిష్పన్నమైనవి

–ఇంచు

సోచాయించు "మీఊళ్ళే మీ అమ్మ ఏంబాదొ నాక్దెల్సు మీయమ్మ సంగతి సోచాయించు పిల్గా" (కక్క:23)

నిశ్చయించు "మద్రాసులో ఎక్కడ ఉండటానికి నిశ్చయించుకొన్నారు" (చి.దే.:123)

కమాయించు "రూపాలయితె మంచిగ కమాయించుడు వానికే ఎరికె" (ము.ప.:104)

సమ్జాయించు "ఒదిన ఒక్కతే పిల్లల్ని సమ్జాయించుకుంట పనులెట్ల జెసుకుంటదిరా" (వొయినం:92)

సతాయించు "ఇంగ ఆ యల్ల నుంచి ఏడగింత సందు దొర్కినా నన్ను సతాయించవట్టిండు" (వొయినం:177)

సంరక్షించు "ఒకప్పుడు తనకు అధికారి, సన్నిహితుడు, స్నేహితుడు అయిన పాట్రిక్‌మీది గౌరవంతో ఒక నైతిక బాధ్యతగా వారిని సంరక్షిస్తున్నాడు" (స.హై.:191)

ఆలోచించు "గట్లంటే ఎట్లా? ఒక్కసారి ఆలోచించు" (ఆ.పి.:105)

దూషించు "కొందరు వెంకట్రావునూ, కొందరు మంగమ్మనూ దూషించారు" (చి.దే.:100)

### 5.1.2.2 ప్రేరణార్థక క్రియా ప్రాతిపదికలు

ప్రేరణార్థక ప్రత్యయాలు సిద్ధ, సాధ్య సకర్మక క్రియా ప్రాతిపదికలు రెండింటికీ చేరుతాయి. ఈ ప్రాతిపదికలు '–పియ్యి, –ఇయ్యి, –ఇంచు, –ఇచ్చు' అనే ప్రత్యయాలను తీసుకొని ప్రేరణార్థకతను బోధిస్తాయి.

–పియ్యి/–ఇయ్యి

జూపియ్యి "నీకు గుర్తున్న జాగలే జూపియ్యి నడు" (అడవి:104)

తాపియ్యి "రేపు రాజుగాన్ని దుకానానికి తీస్కపోయి ఆని ఇష్టంవచ్చినంతా తాపియ్యి" (వొయినం:150)

పంపియ్యి "సిన్నమ్మ నీకాల్మొక్త జెరజెప్పి పంపియ్యి లేకుంటే ఈళ్ళు నా పానం దినేటట్లుంద్రు" (వొయినం:176)

బోపియ్యి "బాలమల్లు! గీ అడ్లు ఎండబోపిచ్చి గరిసెల బోపియ్యి...లేకుంటె ముక్కి అనుకున్న ధర పడది" (అ.రా.సా.–1:122)

–ఇంచు

చదివించు "వచ్చే సంవత్సరం ఎమ్మే చదివించు నాయినా" (ఆ.పి.:36)

రాయించు "మీకద్దంటే ఈల్ల పేర్లు రాయించుకస్త" (అడవి:58)

చేయించు "అందరం నీతోటి పుక్కడికే పని చేయించుకోవడ్తిమి" (వొయినం:80)

సూయించు  "ప్రతాపరెడ్డి ఇంకోదిక్కు సూయించుకుంట ఇనవట్టే" (అ.రా.సా.-1:110)

-ఇచ్చు

సేపిచ్చు  "నెత్తురున్నంతసేపు సేపిచ్చుకున్నడు" (అ.రా.సా.-1:153)

తాపిచ్చు  "అరే కచేరి ముందు కట్టేసిన గుర్రంకు ఎవలన్న గిన్ని నీళ్ళు తాపిచ్చుకురండి" (అడవి:104)

### 5.1.3 సంయుక్త క్రియా ప్రాతిపదికలు (compound verbal bases)

ఒకటికి మించి ధాతురూపాలను కలిగి, ధాత్వంతం సహాయక క్రియలను గ్రహించి, ఒక ప్రత్యేకార్థాన్ని బోధించే ధాతురూపాలు సంయుక్త క్రియా ప్రాతిపదికలు. అంటే అసమాపక క్రియా రూపాలమీద సహాయక క్రియలుచేరి సంయుక్త క్రియా ప్రాతిపదికలు ఏర్పడుతాయని అర్థం. అంతేకాక ధాత్వంత క్రియాప్రాతిపదిక వివిధాలైన కాల, భావ బోధక ప్రత్యయాలను గ్రహించి క్రియాబంధాలను ఏర్పరుస్తుంది.

### 5.1.3.1 వర్తమాన అసమాపక క్రియ+సహాయక క్రియ

ధాతువుకు '-కుంటు/-కుంట/-తు,-అంగ' అనే శత్రర్థక ప్రత్యయాలు చేరి వర్తమాన అసమాపక క్రియా రూపాలు ఏర్పడుతాయి. వీటిలో '-కుంటు/-కుంట' ప్రత్యయాలు అత్మార్థకంలో చేరుతాయి. '–తు, -అంగ' ఇతరత్రా చేరుతాయి. వీటిపై 'ఉండు' అనే సహాయక క్రియ చేరి కింది విధమైన రూపాలు ఏర్పడుతాయి.

బతుకుతన్నమ్<బతుకుతున్నమ్

"మేమంత మీ సెప్పుల కింద సీమలోలె బతుకుతన్నమ్" (అ.రా.సా.-1:96)

వొద్దామనుకుంటున్న<వస్తానని అనుకుంటున్న (-కుంటు)

"ఏమన్నా సొమ్ములు గిరివెట్టి వొద్దామనుకుంటున్న" (వొయినం:72)

పోవాలనుకుంటున్న

తవ్వుకుంట (-కుంట)

"మొన్న మీరు జెప్పినట్టేపోయి కలిసిన మేం పోడుజేసిన తాటనే గుంటలు తవ్వుకుంట కనిపించిండు" (అడవి:87)

“గియ్యల మా అమ్మొల్ల యింటికి పోవాలనుకుంటున్న” (వొయినం:164)

తినంగ “మీరంత గటుక తినంగ లేంది నాకే మచ్చిందే” (అ.రా.సా.–1:113)

రాంగ “మేం రాంగనే మీరెటో పోయేటందుకు తయారైంగ్రన్నమాట” (ఆ.పి.:116)

“అది నేను రాంగ ఏడిసింది” (అ.రా.సా.–1:115)

పోతుంటె “లోపలకు పోతుంటె సెట్టు సెట్టుకూ మల్పు కండ్లవద్తున్నది” (ము.ప.:48)

### 5.1.3.2 క్త్వార్థక క్రియా విశేషణం+సహాయక క్రియ

క్రియా ధాతువు మీద ‘–ఇ’ అనే క్త్వార్థక ప్రత్యయం చేరి క్త్వార్థక క్రియా విశేషణం ఏర్పడుతుంది. ఇలా ఏర్పడిన క్త్వార్థక క్రియా విశేషణంమీద సహాయక క్రియలు చేరి సంయుక్త క్రియా రూపాలు ఏర్పడుతాయి.

**రెండంశాల సంయుక్త రూపాలు**

చేసిపెట్టడం

“మొగులయ్య వాళ్ళకు పనులు చేసిపెట్టడం చూసి పోచమ్మ సత్తయ్యల కడుపు రగిలింది” (వొయినం:80)

### 5.1.3.3 వ్యతిరేక అసమాపక క్రియ+సహాయక క్రియ

ధాతువుపై ‘–అక’ ప్రత్యయంతోపాటు ‘–అకుండ’ ప్రత్యయం చేరడంవల్ల వ్యతిరేక అసమాపక క్రియలు ఏర్పడుతాయి. వీటికి అనుబంధంగా సహాయక క్రియలు కలవడం వల్ల వ్యతిరేక అసమాపక సంయుక్త క్రియా రూపాలు ఏర్పడుతాయి.

చేయకపోవడం “ఆ మాటకి మొగులయ్య చప్పుడు చేయకపోవటం చూసి” (వొయినం:135)

చేయకుండ “కణకణమనే భగభగలాడే నిప్పుల గుండాలను నేలమీద పేర్చుకొని కాళ్ళు కాలుతున్న లెక్కచేయకుండ వాటిమీద నుండి ఉరుకుతున్నరు” (స.హై.:166)

తాగకుండ “ఆ చాయ్‌కు అలవాటైనవారు అక్కడ్నుండి వెళ్ళేటప్పుడు ఆ హోటల్‌లోకి దూరి చాయ్ తాగకుండ ఉండలేరు” (స.హై.:68)

**5.1.3.4 అన్నంతం+సహాయక క్రియ**

నిల–వడు=నిలవడు "కడుపులకెల్లి ఇప్పుడు బయటకస్తది...చూసుకుంట నిలవడు" (అడవి:121)

జెయ్యొద్దు<చెయ్యవద్దు "ఇంగ గడ్బడుజెయ్యొద్దు కూచోండి" (ఆ.పి.:25)

చూడొద్దు<చూడవద్దు "చింతల్ల దొంగలు పడ్తే చూడొద్దు" (చి.దే.:24)

*****

# అధ్యాయం-6

# పదకల్పకావ్యయాలు (అనుబంధ పదాంశాలు) (clitics)

## 6.0 పదకల్పకావ్యయం-చర్చ

ఏ విధమైన లింగ, వచన, విభక్తులు చేరని పదాన్ని అవ్యయంగా వ్యాకరణవేత్తలు నిర్వచించారు. ఈ అధ్యాయంలో “పదకల్పకావ్యయం’ అన్న పదబంధం ‘clitic’ అనే ఆంగ్ల పదానికి సమానార్థకంగా వాడబడింది.

తెలుగు భాషా పరిశోధనలో పదకల్పకావ్యయాలను ‘అపదాలు’ అనీ, ‘పదతుల్య ప్రత్యయాలు’ అనీ, ‘ప్రత్యయ రహిత శబ్దాలు’ అనీ వ్యవహరించడం జరిగింది. ఈ అధ్యాయం ప్రధానంగా, డా. పమ్మి పవన్ కుమార్‌గారి *“కట్టా వరదరాజు ద్విపద రామాయణం: భాషా పరిశీలన”* అనే పరిశోధన గ్రంథం ఆధారంగా రాసాను.

## 6.1 పదకల్పకావ్యయం-నిర్వచనం

పదకల్పకావ్యయాలను ప్రత్యేక విభాగంగా గుర్తించి, చర్చించి తెలుగులో అవి ప్రవర్తిల్లుతున్న తీరును ఉదాహరణపూర్వకంగా వివరించినవారు ఆచార్య భద్రిరాజు కృష్ణమూర్తి, ఆచార్య జె.పి.ఎల్. గ్విన్ (1985:280), ఆచార్య పరిమి రామనరసింహం (1985:165) గార్లు. పదకల్పకావ్యయాలను వాక్యస్థాయి సంసర్గలుగా వివరిస్తూ, వీటికీ పదస్థాయి సంసర్గలకూ(affixes) ఉన్న భేదాన్ని వీరు నిరూపించారు. అలాగే వాక్యంలో పదస్థాయి సంసర్గలకంటే పదకల్పకావ్యయాలు పరిసరానుగుణంగా కీలక భూమిక పోషిస్తున్నాయని వివరించారు. వీటిని, ‘పదకల్పకావ్యయాలు’గానూ ‘అనుబంధ పదాంశాలు’గానూ వర్ణించినవారు (కృష్ణమూర్తి, భద్రిరాజు. 2014:52)

“Clitics are a class of syntactic affixes which are added to grammatical categories within a sentence with several specialized meanings…The

following features distinguish Clitics from morphological affixes which are restricted to particular classes of stems-nouns, verbs, adjectives, adverbs etc.:

1) A sentence is complete and grammatical even without the addition of any clitic. Clitics do not contribute to the grammatically of a sentence or of any of its constituents.

2) Clitics have greater mobility and separability with a sentence than the morphological affixes.

3) The meaning of a clitic depends on which constituent of the sentences it is attached to."

(Krishnamurthy, Bh., Gwynn, J.P.L.1985:280)

పదకల్పకావ్యయాలకు (1) స్వతంత్ర ప్రయోగ ప్రతిపత్తి లేదు. కనుక, వీటిని పదాలు అని అనలేం. (2) ప్రవర్తిల్లే తీరు ఆధారంగా విభాగించవలసినపుడు నామాలు, క్రియలు మొదలైన వాటికి చేరే '–డు,–ము, –రు'ల వంటి ప్రత్యయాల వర్గంలోకి వీటిని చేర్చడం కుదరదు. కాబట్టి, వీటిని కృష్ణమూర్తి, గ్విన్‌గార్లు వివరించినట్లుగా ప్రత్యయాలూ, పదాలూకాని వర్గంగా అంటే పదకల్పకావ్యయాలుగా గ్రహించడం జరిగింది. వీటిని ఈ కింది విధంగా వింగడించవచ్చు.

## 6.2 పదకల్పకావ్యయం-రకాలు

1 ఏవార్థకం (emphatic particle)

2 ప్రశ్నార్థకం (interrogative particle)

3 సందేహార్థకం(expression of doubt or surprise)

4 కిలార్థకం(assertive particle)

5 సంబోధనార్థకం(vocative particle)

### 6.2.1 ఏవార్థకం (emphatic particle)

తెలంగాణ మాండలిక నవలల్లో ఏవార్థంలో '–ఏ, –నే' అనే పదకల్పకావ్యయాలు కనిపిస్తున్నాయి. ఇవి నామాలపైగానీ, సర్వనామాల విభక్తి రూపాలాపైగానీ, క్రియా విశేషణాలమీదగానీ రావటం కనిపిస్తోంది.

–ఏ

మేము–ఏ>మేమే “పిరికెడు పిరికెడు మీసాలు బెట్టుకొని మొగపుటుకలు బుట్టెందుకు సాతకాకుంటె పాతసీరలు గట్టుకొని ఇండ్లల్ల కూకొండ్లి... మేమే ఆనింటి మీనికి బోతం” (అ.రా.సా.–1:165)

మనము–ఏ>మనమే “ఏదో ఒకటి మనమే కాయితం రాసి పంచనామ జేస్తె సర్పాయే” (కక్క:80)

కొత్తనాట్కమే “సర్పెంచి గిరి మాద్మాకు ఇయ్యటాన్కి మల్లేదో కొత్తనాట్కమే ఇది. అయితే ఉపసర్పెంచి గౌండ్ల సాయన్నను సర్పెంచి జేస్తండ్కు పటేలు సూస్తున్నట్టుంది” (కక్క:87)

ఎల్లము–ఏ>ఎల్లమే “జెల్దిరాయ్యా నేను ఒకదాన్నే అయితి, ఉత్త మనిషి కానైయితి. ఎల్లమే ఒత్త” (కక్క:100)

పానము–ఏ>పానమే “ఆకిరికి ఇంగ నా పానమే మిగిలింది గది నిల్పుకోనికన్నా నా తల్లి కాడ్కిపోతా” (వొయినం:118)

కాయిదము–ఏ>కాయిదమే “నీ సేతులతోని నువ్వే దస్కతు పెట్టివి. మరిసిపోయినావురా? నాకైతే యాదికుంటదా? మనిద్దరిపొత్తుల గీ కాయిదమే ఉండె” (అ.రా.సా.–1:143)

వాడు–ఏ>వాడే>ఆడే “గీ ఊరు సర్పెంచి పకీరయ్య కేసుబెట్టింది. గాన్ని ఆడే మొదలాన్ని దీస్కరాపోరి” (కక్క:71)

తమరు–ఏ>తమరే “రాయపోశన్ని తమరే సంపిండ్లని ఎత్తుకొని తమరింటి మీనికి దండు గట్టుకొని అత్తండ్లు” (అ.రా.సా.–1:169)

నెత్తురు–ఏ>నెత్తురే “యాపసెట్టుకింద పారిన నెత్తురే కండ్లవడ్తున్నది” (ము.ప.:89)

మీరు–ఏ>మీరే “సూడిగ్రి సూత్తిరా? ఇంగమీరే జెప్పాలే? ఊరొల్లను గట్టుకున్నరు! ఆల్లాలు బద్రుకొని నన్ను జంపాలనుకుంద్రు” (కక్క:20)

దినము–ఏ>దినమే “ఈ దినమే పెట్టుకున్న” (ము.ప.:64)

రాంగ–నే>రాంగనే "పుట్టినింటికి రాంగనే పంజరం నుండి విడుదలైన పక్షోలైంది నా మనసు" (ఆ.పి.:65)

బాగ–నే>బాగనే "నడుమంత్రపేశాలు బాగనే వున్నయి" (జె.యి.:6)

తక్వ–నే>తక్వనే "ఆడిపైస ఆడికే పెడ్తుండు. నన్నడిగితే యింకా ఎంత పెట్టినా తక్వనే" (వొయినం:39)

మంచిగ–నే>మంచిగనే "ఆపీసు పన్లు గిట్ల మంచిగనే సూస్కోగల్తడంట వానికే సొతంత్ర మిచ్చిన" (ము.ప.:107)

నగుత–నే>నగుతనే "కమేలకు బోయినగూడ బయంలేదు. ఆడికి నువ్వు గొంచబోతె నగుతనే పోత" (ము.ప.:148)

తగ్గంగ–నే>తగ్గంగనే "గత్తర వ్యాధిని అరికట్టమని అల్లాకు మొక్కుకుని అది తగ్గంగనే ఆ జ్ఞాపకార్థం చార్మినార్‌ను నిర్మించినారని ఒక కథ ప్రచారం ఉంది" (స.హై.:7)

పొల్ల–నే>పొల్లనే "ఊరంత అర్దాసు ముండకొడ్కని తుప్ప తుప్ప ఊస్తె, దగ్గర్కి దీసినందుకు నా పొల్లనే వొలలేస్కుంటావ్రా" (కక్క:54)

అంతల–నే>అంతలనే "అంతలనే లింగాల దొరకొడుక్కు గాలిమోటరు దోలె ఉద్యోగమొచ్చింది" (కక్క:85)

పొద్దు–నే>పొద్దునే "మర్నాడు పొద్దునే బయలుదేరి ఊర్లె దిగేటప్పటికి పన్నెండయ్యింది" (వొయినం:60)

మేనత్త–నే>మేనత్తనే "బుడ్డోడి మేనత్తనే ముందుగాళ్ళ పేరు పిల్వాలన్నారు" (వొయినం:86)

చెల్క–నే>చెల్కనే "మొగిలిగాని మొత్తం పొలంలో చెల్కనే ఎక్కువుండేగా గది ఆడు కిందమిద వడి సాగు పొలంగా జేస్కుని పంట పండించుకోవట్టె" (వొయినం:95)

నిన్న–నే>నిన్ననే "నిన్ననే నీ మరిది నేను వచ్చినమక్కా, పెద్దక్కకూడా వచ్చింది" (వొయినం:166)

తరీక–నే>తరీకనే "వాండ్ల తరీకనే అంత" (ము.ప.:14)

గుండు–నే>గుండునే "గ సీసపు గుండునే గిరగిర తిప్పిండు" (అ.రా.సా.–1:107)

## 6.2.2 ప్రశ్నార్థకం (interrogative particle)

'–ఆ', 'నా' అనే వాక్యాంత పదకల్పకావ్యయాలు ప్రశ్నార్థక రూపంలో ఇక్కడ రెండు రకాలుగా ప్రవర్తిల్లుతాయి. వాక్యం చివరి అక్షరంమీద చేరి, ప్రశ్నార్థకాన్ని కల్గించడం ఒక రకం. వాక్యం చివరి ఉపధాక్షరాన్ని దీర్ఘీకరించి ప్రశ్నార్థకాన్ని కల్గించడం రెండో రకం. ఈ ఉపధాక్షర దీర్ఘీకరణం అన్ని పురుష, లింగ, వచనాలలోనూ ప్రవర్తిల్లుతుంది. అనునాసికాంతాల్లో కూడా ఈ దీర్ఘీకరణ కనిపిస్తుంది.

–ఆ

| | |
|---|---|
| పోదాము–ఆ>పోదామా? | "దునియా అంత ముందుకు పోతుంటే మనం దయ్యాలోలె ఎన్కకు పోదామా" (ఆ.పి.:8) |
| ఇన్నావ–ఆ>ఇన్నావా? | "నువ్వీ గడీల ఎన్నొద్దులున్నా అడిగేటోడు లేదు. ఇన్నావా? ఎమంటవ్" (చి.దే.:20) |
| పెండ్లి–ఆ>పెండ్లా? | "అప్పుడే అరుంధతి పెండ్లా? దాన్ని చదూకోనియ్యరా" (ఆ.పి.:104) |
| నాను–ఆ>నేనా? | "ఖతల్ చేసింది నువ్వా నేనా" (చి.దే.:70) |
| నువ్వు–ఆ>నువ్వా? | "చాతగానోడు వాడా, నువ్వా" (ఆ.పి.:68) |
| వాడు–ఆ>వాడా? | "వాడా?...వాడెవడూ?" (ఆ.పి.:48) |
| వున్నయి–ఆ>వున్నయా? | "రెండెయ్యిలు వున్నయా? పట్లమ్మా?" (కక్క:32) |
| ఇద్దర్కి–ఆ>ఇద్దర్కా? | "బువ్వ బెట్నవా ఇద్దర్కా? వొక్కల్కా? గాన్కి గూడా గింతెయ్యి" (కక్క:44) |

–నా

| | |
|---|---|
| అట్ల–నా>అట్లనా? | "ఓహో...అట్లనా?" (ఆ.పి.:23) |
| ఎట్ల–నా>ఎట్లనా? | "ఏం లేదుగని చిందొరసాని, పెద్దొరసాని తస్వీర్లు దిగుతమంటాన్రు. ఎట్లనా అని ఆలోచిస్తున్న" (చి.దే.:52) |
| మాట–నా>మాటనా? | "పరువయిన మాటనా ఇది" (ము.ప.:22) |

ఎరికె-నా>ఎరికెనా? "రుద్రాచ్చె పువ్వు ఎన్ని తీర్లున్నయో ఎరికెనా?" (ము.ప.:122)

సమ్మతమే-నా>సమ్మతమేనా? "మీకందరికి సమ్మతమేనా?" (అ.రా.సా.-1:93)

మొగనివే-నా>మొగనివేనా? "నువ్వు మొగనివేనా?" (ఆ.పి.:69)

గంత-నా>గంతనా? "ఆ గంతనా ఏం లేవ్ రెండొందలిత్త" (కక్క:29)

### 6.2.3 సందేహార్థకం (expression of doubt or surprise)

తెలుగు భాష విషయకంగా ఈ విలక్షణతను గూర్చి విపులంగా చర్చించినవారు ఆచార్య పరిమి రామనరసింహంగారు (1985:167, 191, 230, 231, 329). సందేహార్థక పదకల్పకావ్యయాలుగా '-ఒ/-ఓ' లు ప్రవర్తిస్తాయి. ఇది వాక్యంలో భాగమయ్యేప్పుడు ప్రధానంగా రెండు రకాల విలక్షణతలు కనిపిస్తాయి. ఈ కింది రేఖాచిత్రం ద్వారా ఈ విలక్షణతలను గమనించవచ్చు.

సందేహార్థకం(-ఒ/-ఓ)

(i) ఎంపికలో సందిగ్ధత

(ii) అనిర్దిష్టత

(ii a) నిర్ధారణలో సందిగ్ధత

**(i) ఎంపికలో సందిగ్ధత:**

గాలో దూలో "గాలో దూలో తోల్తది" (అ.రా.సా.-1:52)

తన్నుకుంటనో తిట్టుకుంటనో "అత్తలమీని కోపాలు దుత్తలమీన తీసినట్టుగ 'ఢీ' అంటె 'ఢీ అని తన్నుకుంటనో తిట్టుకుంటనో ఉంటరు" (అ.రా.సా.-1:140)

ఎక్కడెక్కడియో ఎప్పటెప్పటియో "ఎందుకనో ఎక్కడెక్కడియో ఎప్పటెప్పటియో సంగతులు యాది కత్తన్నయ్" (అ.రా.సా.-1:155)

ఇరవై వేలో ముప్పై వేలో "ఇగో ఇంకో ఇరవై వేలో ముప్పై వేలో ఇస్తమని గూడా అన్లేదన్న మాట" (ఆ.పి.:74)

పిల్లో పిల్లగాడో "కడుపుతోటి వున్న మనిషి వూకె పికరు జెయ్యకు పుట్టే పిల్లో పిల్లగాడో కడుపున్లె నకిరెంబడుతడు" (కక్క:104)

ఎవడో ఒకడు "ఎవడో ఒకడు లేకుంటె గిట్నే బద్నామ్ లొస్తయ్" (కక్క:24)

| | |
|---|---|
| మాడిందో ఎండిందో | "తినేందుకు లేక ఏ సగం కడుపుకు, మాడిందో, ఎండిందో, కుళ్ళిందో దినుకుంటా.." (జె.యి.:64) |
| ఎప్పుడత్తడో యెప్పుడు బోతడో | "అంబలాడికే దెప్పించుకొంటున్న జెగ్గడెప్పుడత్తడో, యెప్పుడు బోతడో ఆన్ని జూడక శాన దినాలాయె" (జె.యి.:34) |

**(ii) అనిర్దిష్టతలో:**

| | |
|---|---|
| ఎక్కడో | "నిన్న మొన్నటివరకు ఎక్కడో ఒకరిపక్కన సర్దుకుని పడుకున్న నీలమ్మకీ అత్తమాటలు వొనుకు పుట్టించాయి" (వొయినం:45) |
| వెనుకటి కెప్పుడో | "వెనుకటి కెప్పుడో తొట్టెల పిల్లలగ్గూడా పెండ్లిల్లు జేసింద్రట" (ఆ.పి.:58) |
| ఏ తాతలనాడో | "ఏ తాతలనాడో ఎవడో చేసిన అన్యాయాలకు ఇయ్యాల్ల వాల్ల వారసుల్ని జంపుతుంద్రు" (ఆ.పి.:94) |
| ఆడెవ్వడో | "ఆడెవ్వడో ఆనవ్వను సాకలోడెత్తుకపోను" (అ.రా.సా.-1:57) |
| గాడెవ్వడో | "గాడెవడో బిల్వంగనే మనింటి పేరుబోతదా ఊకో" (కక్క:109) |
| ఆడికెట్లొచ్చిండో | "సెంద్రయ్య ఆడికెట్లొచ్చిండో ఎరికయితలేదు" (ము.ప.:158) |
| యేం జెప్పిండో ఏమో | "యేం జెప్పిండో ఏమో గని! నీవైతె సెప్పరాదే సైది" (కక్క:29) |

**(ii a) నిర్ధారణలో సందిగ్ధత:**

వాక్యోచ్చారణకు ముందే, తెలిసిన విషయాన్ని నిర్ధారించి చెప్పటంలో వక్తకు సందిగ్ధం ఉంటే '-ఒ/-ఓ' అనే సందేహార్థక పదకల్పకావ్యయాలు చేరుతాయి. ఇవి 'ఏమి, ఏది' అనే ప్రశ్నార్థక పదంతో చేరి 'ఏమో, ఏదో' అనే సందిగ్ధ పదకల్పకావ్యయంగా మారి వాక్యాన్ని నిర్ధారణ సందిగ్ధ వాక్యంగా పరివర్తింపజేస్తాయి. ఒకే వాక్యంలో '—ఏ, -ఏమో' అనే పదకల్పకావ్యయాలు వెంట వెంటనే వచ్చిన సందర్భాలు కూడా ఉన్నాయి.

| | |
|---|---|
| ఏదో | "ఏదో కనపడ్డట్టు దాన్ని సూసి ఏడ్పునవ్వుగల్పిన లొల్లి ఆ నాత్రల్ల" (కక్క:125) |
| యేం జెప్పిండో ఏమో | "యేం జెప్పిండో ఏమో గని! నీవైతె సెప్పరాదే సైది" (కక్క:29) |
| ఏమంటదో | "వడ్ల సంచులని గిర్నికాడ ఏసిపోదునా తిరిగి ఇంటికి తీస్కపోదునా ఉట్టి సేతులతోటి యింటికి పోతే పెద్దమ్మ ఏమంటదో ముందు ఇంటికి పోయి అడ్గివొచ్చినంకనే ఏదన్నా జెయ్యాలే" (వొయినం:21) |
| ఏందో | "ఏందో సెప్పు పొయ్యిమీద ఎసరు కాగిపోతుంది ఎల్లెం గట్కొండాలె బుడ్డ పోరడు ఆకల్తోటి వొత్తడు" (కక్క:13) |
| యాదో | "మొబ్బుల్ల లేసిన సంది, రేయి పండుకొనెడిదన్క యాదో పని సేస్తనే ఉంటె యాష్టొస్తది" (ము.ప.:19) |
| ఎట్లుంటదో | "ఎట్లుంటదో సూత్తామన్నా నాగ్గనిపియ్యలేదు" (జె.యి.:34) |

### 6.2.4 కిలార్థకం

కిలార్థకంలో '-కద/-కదా' అనే పదకల్పకావ్యయాలు ప్రవర్తిల్లుతున్నాయి. అచ్చుల మధ్య ఇవి '-గద/-గదా' అనే రూపాంతరాలను కల్గి ఉన్నాయి.

| | |
|---|---|
| -కద | "గంతేకద చంపుండ్రి. ఎట్లనన్నా చచ్చేదే" (ఆ.పి.:118) |
| | "ఇప్పుడొచ్చినకద నర్సయ్యా! ఇప్పుడిగ యాడికిబోను" (ము.ప.:115) |
| -కదా | కడుపు నిండాలన్న కర్మ కాలాలన్న దొరలే కదా సేసేటిది" (అ.రా.సా.-1:155) |
| | "బతిమాలితే నక్రల్జేస్తరనే కదా నెల రోజుల కింద వాళ్ళు తుపాకుల్తోని బెదిరించి లక్షలు వసూలు జేసుకున్నరు" (ఆ.పి.:34) |
| -గద | "రేపు నీ వీడ అంగడి కానిచ్చుకొని ఇంద్రవెల్లి బోతవుగద" (అడవి:27) |

| | |
|---|---|
| | "తెల్లారిలేత్తే మన కాల్లకాడికి రావాలెగద ఇయ్యాల్ల కాకుంటె రేపు" (అ.రా.సా.-1:81) |
| -గదా | "మన జగదీశుని తల్లిదండ్రులు, తాతను చుస్తామనున్నదని అంటివి గదా" (జె.యి.:42) |
| | "ఎన్నేండ్లు తిప్పలుబడ్డా పారేసెటోడు ఒకడుండాలె గదా" (అ.రా.సా.-1:118) |

## 6.2.5 సంబోధనార్థకం (vocative particle)

వక్త, శ్రోతల మధ్య ఉండే పరిచయ నూతనత్వం వల్ల ప్రేమ, అతి చనువు ఉండటం వల్ల, సామాజికంగా ఎక్కువ హోదా కల్గి ఉన్నారు అని భావించడంవల్లా ఈ కింది సంబోధనలు సాధ్యమవుతున్నాయి. తెలంగాణ మాండలిక నవలల్లోని భాషలో ఇవి పదకల్పకావ్యయాలుగా ప్రయోగాల్లో ఉన్నాయి. వీటిలో కొన్ని మర్యాద సూచితాలుకాగా, మరికొన్ని అమర్యాద వాచకాలు.

**(i) మర్యాద పూర్వక సంబోధకాలు:**

| | |
|---|---|
| -అయ్య | "నాత్రి పటేలు మాట్లాడెగ నీకు జెప్పలె అయ్య" (కక్క:29) |
| | "అయ్యలు అవ్వలు మన బతుకులు మారాలంటే మనం ఒక్కటిగా గావాల్ననిరి" (అ.రా.సా.-1:150) |
| -అమ్మ | "ఓ అమ్మ గందుక్క గాదె నా కడ్పున సొదొచ్చి గట్ల జేస్న నువ్వు బోయె...బోయే" (కక్క:25) |
| | "ఓ అమ్మ లస్మక్క మేము బగ్గ ఏమి తిన్లే, నీ పున్నెమె నీ పెండ్లికొత్తె సూదరోళ్ళు పటేండ్లు కొట్టిన దెబ్బలకు నడుములొంకర బాయె ఎట్ల వొంగాలె" (కక్క:98) |
| | "అమ్మా! నాయిన గనిపిత్తలేదు" (జె.యి.:37) |
| -బాబూ | "అనుపమకు పెండ్లిజేసి తోలిచ్చిండ్రు-ఇంకా రాదా అని అడుగుతుండ్రు మా ఊరోళ్ళు. వారం రోజులుండి వస్తది, దయచేసి తోలియ్యండ్రి బాబూ" (ఆ.పి.:64) |

"జగదీశ్ బాబూ! ఎట్లాగూ నీవు వివాహ మాడువాడవేగదా" (జె.యి.:54)

–నాయినా "పెద్దనాయినా గిర్నీల శానా వడ్లున్నయి, గిర్నోడు గియ్యాల మన వడ్లు పట్టనన్నడు" (వొయినం:21)

"నేనెటు వోవాలె నాయినా?" (ఆ.పి.:86)

–సారూ "సారూ నీ కాళ్ళు మొక్కుత మాధ్గులది తప్పుగాదు, మాదే తప్పు" (కక్క:119)

"ఏమ్లే సారూ గిన్ని రోజులు ఆన్ని పెంచి పెద్దజేసినా రెక్కల్లొచ్చి పక్కకు జరిగిండు" (వొయినం:89)

–బిడ్డా "ఏదో తియ్యి బిడ్డా, పెద్దయ్య తాగిన పవురంత దిగి పోయిందిలే గిప్పుడు దగ్గర్కి బోయి జెప్పు" (కక్క:56)

"బిడ్డా నర్సవ్వా! ఇనుపమూతి కాకుల్ల నిన్నిడిసిపోతన్న...మీ అయ్యసావంగ కండ్లార సూసిన...మనసు రాయిజేసుకొని నీకోసరం ఇంత వరదనుక రాయోలె బతికిన" (అ.రా.సా.–1:98)

**(ii) అమర్యాద పూర్వక సంబోధకాలు:**

సామాజికంగా వక్త, శ్రోతకంటే ఎక్కువ హోదాలో ఉండటంవల్లా, ఇరువురి మధ్య అతి చనువు ఉండటంవల్లా ఈ కింది పదకల్పకావ్యయాలు ప్రయోగించబడుతాయి. కింది వాటిలో '–రా, అరే(య్)' అనే పదకల్పకావ్యయాలు మహదేకవచనంలోనూ, '–వె' అనేది అమహదేకవచనంలోనూ చేరుతాయి. ఇవి విధ్యర్థకంలో చేరినట్టు కింది ఉదాహరణలవల్ల తెలుస్తుంది. వీటిని వివరంగా చర్చించినవారు ఆచార్య పరిమి రామనరసింహంగారు. (1985:413.414)

–రా "నీ కండ్లకు కావుర మొచ్చిందిరా!" (ఆ.పి.:38)

"గియ్యెందుకు మాకు గీ జొన్నలెందుకురా!" (అడవి:93)

"రారా! నర్సిమ్మా!" (అ.రా.సా.–1:142)

| | |
|---|---|
| –అరేయ్ | "అరేయ్! సేనుసుట్టు ఎనుగుబాత్రో" (కక్క:14) |
| | "అరేయ్ ఆడు గిట్లాటి లెక్కలు, గియ్యాల జేసిండంటే మీరిద్దరు ఇచ్చిన అలుసేరా" (వొయినం:126) |
| | "అరేయ్ బామ్మర్ది! నా ఇంటి ముంగట్నే నన్ను గొడ్తవా" (ఆ.పి.:76) |
| –ఏయ్ | "ఏయ్...ముసల్దానా! గీ ఇల్లెవర్ది" (అడవి:101) |
| | "ఏయ్! మీరాగుండ్రి" (కక్క:20) |
| పోరీ | "పోరీ...నీయక్క ఆడిదాకత్తె రెండు గాల్లందుకొని బండగ్గొడుత ఏమనుకున్నవో" (అ.రా.సా.-1:58) |
| –వె | "ఓ అమ్మా! నువ్వాకోవె మీ అత్తగారు సంపాదించిన బూవుండి తాళ్ళవొనం బెంచినారు" (కక్క:94) |
| | "గిట్నేనాకేయ్ సక్కగజూడు, జూచినావె లస్మి" (కక్క:96) |
| –బే | "ఏంబే మాట్లాడరు. మస్తి ఎక్కిందా కండ్లకు" (చి.దే.:67) |
| | "ఈ జాగ నీదాబే ఏడుందిరా నీ జాగా. ఇది నాది బాజాప్త నా పేర్న నా కొడుకు పేర్న పట్ట జేపిచ్చి ఉంది" (వొయినం:110) |
| | "అబే సువ్వర్ కె బచ్చే! ఎవల్లతో మాట్లాడుతున్నవో ఎరికేనా!" (అడవి:73) |
| –సాలే | "చెప్పుసాలే...ఇంకెక్కడ ఉన్నయ్ ఇసుంటి తోటలు" (అడవి:108) |
| | "అభే సాలే, కమీనే. మన తోటోళ్ళేమో తెలంగాణ కోసం పోలీసోళ్లతోని తన్నులు తింటున్నరు" (స.హై.:35) |
| –బద్మాష్ | "అరే బద్మాష్ వాడు వడ్లు పట్టనంటే నువ్వు ఇంటికి పోతావు బే, నడువు ఆడు ఎట్ల నా వడ్లు పట్టన్నడో అడ్గుతా" (వొయినం:21) |
| | "జవాబ్బీ చెప్పుతవ్‌బే బద్మాష్" (చి.దే.:65) |

*****

## అధ్యాయం-7

# వాక్య విజ్ఞానం (syntax)

ఈ అధ్యాయ రచన ప్రధానంగా ఆచార్య చేకూరి రామారావుగారి 'తెలుగు వాక్యం' పుస్తకం ఆధారంగానూ, ఆచార్య పరిమి రామనరసింహంగారు ఇదే పేరుతో రాసిన బృహత్ వ్యాసం ఆధారంగానూ రచింపబడింది. విశ్లేషణకు డా. పమ్మి పవన్‌కుమార్ గారి 'కట్టా వరదరాజు ద్విపద రామాయణం: భాషాపరిశీలన' అనే పిహెచ్. డి. పరిశోధన గ్రంథాన్ని అనుసరించాను.

### 7.0 వాక్యం-నిర్వచనం

'యోగ్యత, ఆకాంక్షలు కలిగి ఉండి, ఆసత్తితో కూడిన పద సముదాయా'న్ని వాక్యం అంటారు. "వాక్యము నా యోగ్యతాకాంక్షా సహితంబగు నర్థముగల యాసత్తి యుక్త పద సముదాయంబు" (సీతారామాచార్యులు, బహుజనపల్లి. 1980:161) యోగ్యత అంటే వాక్యంలోని పదాలు వాటి అర్థాల పరస్పర సంబంధంలో బాధ కలగకుండటం. ఆకాంక్ష అంటే వాక్యంలోని ఒక పదంయొక్క అర్థాన్ని గ్రహించిన తర్వాత తక్కిన పద, అర్థాలను తెలుసుకోవాలనే కోరిక. ఆసత్తి అంటే వాక్యంలోని పదాలమధ్య ఉండే అవ్యవధానత్వం.

వాక్యానికి పాశ్చాత్య భాషావేత్తలు ఇచ్చిన నిర్చనచాలు కింది విధంగా ఉన్నాయి.

"A Sentence is a grammatical form which is not in construction with any other grammatical form; a constitute which is not a constituent"

(Hackett. 1958:199)

'స్వరూపాన్నిబట్టి వాక్యం ఇతర విభాగానికి చెందని ఒక ప్రత్యేక వ్యాకరణ వర్గానికి చెందింది. ఇది వ్యాకరణ వర్గాలకు అంగంకాని అంగి.'

"The largest linguistic unit which is held together by rigid grammatical rules is the sentence. More particularly, a sentence does not have to be something which somebody might reasonably, say, and not everything that we might reasonably say is a sentence"

(Trask, 1999:271, 74)

‘వ్యాకరణ సూత్రాలతో ఏర్పడే రూపాలు కలిసి నిర్మితమయ్యే గరిష్ఠ భాషాంశం వాక్యం. స్పష్టంగా/పూర్తిగా/ఇదమిద్ధంగా ఇది అని నిర్వచించలేని భాషాంశం వాక్యం’

## 7.1 వాక్య భేదాలు

వాక్య భేదాలమీద పరిశోధనలు చేసిన భాషావేత్తలు ఏ భాషలోనైనా ముఖ్యంగా మూడు రకాల వాక్యాలు ఉంటాయి అని నిర్ధారించారు. ‘తెలుగు వాక్య నిర్మాణంపై విశేష కృషిచేసిన, ఆచార్య చేకూరి రామారావుగారు, వాక్య స్వరూప విభజనలోని వాక్యాల కలయికనుబట్టి “వాక్యాలను ఏ భాషలోనైనా సామాన్య, సంశ్లిష్ట, సంయుక్త వాక్యాలుగా విభజించవచ్చు. ఒక వాక్యంలో నిర్దిష్ట స్థానంలో ఇంకొక వాక్యాన్ని చేరిస్తే సంశ్లిష్ట వాక్యం ఏర్పడుతుంది. ఒక వాక్యంతో ఇంకొక వాక్యాన్ని చేరిస్తే సంయుక్త వాక్యం ఏర్పడుతుంది. ఒక వాక్యంతో ఇంకొక వాక్యాన్ని చేర్చినప్పుడు కొన్ని మార్పులు జరుగుతై. ఈ మార్పుల అనంతరమే సంశ్లిష్ట, సంయుక్త వాక్యాలు ప్రయోగార్హాలు అవుతై. ఈ దృష్టితో చూసినప్పుడు సంశ్లిష్ట, సంయుక్త వాక్యాల్లో సామాన్య వాక్య లక్షణాలుండటం ఆశ్చర్యం కాదు”(రామారావు, చేకూరి. 2002:1). అదే విధంగా వాక్య స్వరూపాన్నిబట్టి వాక్యంలో క్రియ ఉండటం, క్రియ లేకపోవడం ఆధారంగా క్రియాసహిత వాక్యం, క్రియారహిత వాక్యం అనే మరొక ముఖ్య విభాగాన్ని కూడా చేయవచ్చు.

వాక్య నిర్మాణాన్ని వాక్యార్థ పరంగానూ నిరూపించవచ్చు. ఈ వాక్యార్థ పరమైన విభజనను స్వభావ విభజన అని అంటారు. ప్రాథమికంగా ఈ విభజనలో నిశ్చయార్థక వాక్యాలు/ప్రకటనార్థక వాక్యాలు (assertive sentences), ప్రశ్నార్థక వాక్యాలు (interrogative sentences), విధ్యర్థక వాక్యాలు (imperative sentences), నిర్బంధార్థక వాక్యాలు (obligatory sentences), నిషేధార్థక వాక్యాలు (prohibitive sentences), శక్యార్థక వాక్యాలు (abilitiative sentences), అనుమత్యర్థక వాక్యాలు (permissive sentences), సంభావనార్థక వాక్యాలు (probabilistic sentences), సందేహార్థక వాక్యాలు (dubitative sentences) మొదలైనవి చేరుతాయి.

ఈ అధ్యాయంలో చేసిన వాక్య భేదాలను ఈ కింది రేఖాచిత్రంలో చూడవచ్చు.




## 7.2 స్వరూప విభాగం

### 7.2.1 సామాన్య వాక్యం (simple sentence)

సామాన్య వాక్యాన్ని సరళవాక్యం అనికూడా అంటారు. సామాన్య వాక్యంలో ఒక ఆఖ్యాతం (predicate) ఉంటుంది. ఒక సమాపక క్రియ ఉంటుంది. పై రేఖాచిత్రంలో చూపిన విధంగా సామాన్య వాక్యం క్రియాసహిత, క్రియారహిత వాక్యాలుగానూ, నిశ్చయార్థకాది వాక్య

భేదాలుగానూ ఉంటుంది. "క్రియారహిత వాక్యాల్లో కొన్ని సహజంగా క్రియలేని వాక్యాలు, మరికొన్ని క్రియ లోపించిన వాక్యాలు ఉంటై. సహజంగా క్రియలేని వాక్యాల్లో రెండు నామబంధాలుంటై. అందులో ఒకటి ఉద్దేశ్యం. ఇంకోటి విధేయం. ఉద్దేశ్య విధేయ నామాలు రెండూ ఏకవస్తు బోధకాలు. ఉద్దేశ్య నామాలు ఏ నామాలైనా కావచ్చు. సర్వనామాలు కూడా కావచ్చు. విధేయ నామాలు సిద్ధనామాలు, విశేషాలనుంచి సాధించిన నామాలు ఉంటై. విధేయ నామాలు ఉద్దేశ్య నామాల్ని గురించి సాధారణంగా ఏదో ఒక విశేషాన్ని బోధిస్తై. ఉద్దేశ్య, విధేయ నామాలు రెండూ విశేషణపద పూర్వకమై ఉండవచ్చు. ఈ విశేషణాలలో వాటిల్లో భేదాల్నిబట్టి వాటిక్రమం ఉంటుంది.... ఇట్లాంటి వాటిని సమానాధికరణ వాక్యాలనిగాని (equational clauses), సమీకరణ వాక్యాలనిగాని అంటారు" (రామారావు, చేకూరి. 2002:1). అని వివరించారు.

### 7.2.1.1 క్రియా రహిత వాక్యాలు

సామాన్య వాక్యంలో ఒక క్రియ ఉండాలనేది సాధారణ నియమం. అదికూడా సమాపక క్రియ అయి ఉండాలనేది ప్రధానమైనది. మరి క్రియా రహితంగా వాక్యం ఉంటుందా? అనే ప్రశ్నకు భాషావేత్తలు 'వాక్యంలో క్రియ ఉంటుంది కానీ, అది పైకి కనిపించకపోవటమో లేక అధ్యాహారంవల్ల శ్రోత అర్థం చేసుకుంటాడనో వక్త భావించటంవల్ల వాక్యాలను క్రియా రహితంగా మాట్లాడుతుంటారు.' అని సమాధానమిచ్చారు. (రామనరసింహం, పరిమి. 2017:154, 155)

#### 7.2.1.1.1 క్రియ పైకి కనిపించని వాక్యాలు

"మేం బాంచోళ్ళం" (అయి ఉన్నాము). (చి.దే.:67)

"దున్నెటోనికే భూమి..." (దక్కాలి). (అ.రా.సా.-1:178)

పై ఉదాహరణల్లో వాక్యం తర్వాత బ్రాకెట్లలో ఇచ్చినవి ఆ వాక్యాల్లో ఉండాల్సిన క్రియా రూపాలుగా గ్రహించాలి. ఉద్దేశ్య, విధేయాలు ఏకవస్తు బోధకాలు కనుక, ఇటువంటి వాక్యాలను చేకూరి రామారావుగారు సమీకరణ వాక్యాలని అన్నారు.

#### 7.2.1.1.2 క్రియ అధ్యాహారం అయిన వాక్యాలు

"అంతల పటేల్లు పటపట పళ్ళు గొర్కుంట" (వొచ్చింద్రు). (కక్క:61)

"ఏమేమి వాయిస్తవు?;

వీణ, మృదంగం, డోలు, ఫిడేలు" (వాయిస్తాను). (చి.దే.:14)

"యాడికి?" (పోయిండు). (చి.దే.:113)

పై ఉదాహరణల్లో వాక్యం తర్వాత బ్రాకెట్లలో ఇచ్చినవి ఆ వాక్యాల్లో ఉండాల్సిన క్రియా రూపాలుగా గ్రహించాలి.

### 7.2.1.2 క్రియా సహిత వాక్యాలు

సామాన్య వాక్యం క్రియా సహితమైతే ఒక సమాపక క్రియ ఉంటుంది. ఇవి 'పని జరగటాన్ని', 'ఉండటం' అనే స్థితిని తెలుపుతాయి. వీటిలో ప్రయోగించే సమాపక క్రియ వివిధ కాలబోధక రూపాలలోనూ, నిశ్చయార్థకాది వివిధ అర్థకాలలోనూ ప్రవర్తిల్లుతుంటుంది. ఈ సమాపక క్రియ ఆధారంగా అది ఏ రకమైన వాక్యమో చేప్పే వీలు కలుగుతుంది.

"నర్సింహం కండ్లు ఎరుపెక్కినయ్" (అ.రా.సా.-1:95)

"నడినెత్తిమీన సూరీడు మండుతండు" (అ.రా.సా.-1:97)

"మన భూమి మనకే ఉంటది" (అడవి:127)

"నీ పెండ్లామే అన్నిట్ల నీ ఎంట ఉంటది" (వొయినం:68)

"ఆ గూడెంలోకి అధికారులు వచ్చినట్టు లేదు" (అడవి:133)

"సుట్టుగాముడు కాడికి వొచ్చింది లస్మక్క" (కక్క:98)

"డి.ఇ.ఓ. రానే వచ్చాడు" (ఆ.పి.:54)

"ఇంతకుముందు ఎన్నోసార్లు గుట్టకు వచ్చాడు" (వొయినం:77)

"దొర ఏరగా నర్సింహంను సూసిండు" (అ.రా.సా.-1:76)

"అటెన్క ఆటి మూలకదారు నడుత్తండు" (అ.రా.సా.-1:52)

"కూలోల్లంత కుసామతుగ నవ్విండ్రు" (అ.రా.సా.-1:120)

"గాలిసిరి కొట్టింది" (అ.రా.సా.-1:136)

### 7.2.2 సంశ్లిష్ట వాక్యం

7.1లో ఉన్న రేఖాచిత్రంలో చెప్పినట్టు వాక్యాల కలయికనుబట్టి సంయుక్త, సంశ్లిష్ట వాక్యాలు ఏర్పడుతున్నాయి. ఈ వాక్యాల నిర్మాణాన్ని పరిశీలిస్తే వీటిలో ఒకటి కంటే ఎక్కువ వాక్యాలు ఉండే అవకాశం ఉంది అనే విషయం అర్థమవుతోంది. ఈ ఉపవిభాగంలో సంశ్లిష్టవాక్యం ఎలా నిర్మాణమవుతుందో చర్చించబడుతుంది. "ఒక ప్రధాన వాక్యానికి కొన్ని ఉపవాక్యాలు చేరడంవల్ల సంశ్లిష్ట వాక్యాలు ఏర్పడుతై. సంశ్లిష్ట వాక్యాల్లో ప్రధాన వాక్యం క్రియా సహితమైతే ఒకటికన్న ఎక్కువ క్రియలను గుర్తు పట్టవచ్చు. ఉపవాక్యాల్లో క్రియ సాధారణంగా అసమాపక క్రియ అయి ఉంటుంది. మరికొన్నింటిలో క్రియ భావార్థక నామంగాగాని, క్రియాజన్య విశేషణంగాగాని ఉంటుంది. ఈ క్రియారూపాల్లో పురుషబోధ ఉండదు. అసమాపక క్రియల్లో అయినా, వ్యాపారం జరిగే తీరును గురించే ఉంటుంది. కాలబోధ ఉంటుంది. కాలబోధ ప్రధాన క్రియను అనుసరించి ఉంటుంది. క్రియాజన్య విశేషణంలో కాలబోధ ఉంటుంది. క్రియలన్నింటికీ వ్యతిరేక రూపాలు కూడా ఉంటై." (రామారావు, చేకూరి. 2002:24)

'సంశ్లిష్టవాక్యంలో ఒక సమాపక క్రియ ఉండి, అసమాపక క్రియలు ఎన్నైనా ఉండే అవకాశం ఉంది. కనుక, సంశ్లిష్టవాక్యంలో ఎన్ని అసమాపక క్రియలు ఉంటాయో అన్న లెక్కింపునుబట్టి ఆ సంశ్లిష్టవాక్యం అన్ని వాక్యాల సంపుటిగా చెప్పవచ్చు. ఈ ప్రక్రియలో అసమాపక క్రియతో కూడిన వాక్యాలు సమాపక క్రియ ఉన్న వాక్యంలో ఇముడ్చబడుతున్నయని అర్థం. అంటే ఒకటి 'ఇమిడే వాక్యం', మరొకటి తనలో 'ఇముడ్చుకునే' వాక్యంగా స్పష్టమవుతోంది. వీటిని చేకూరి రామారావుగారు 'గర్భవాక్యం' (embedded sentence), 'గర్భివాక్యం' (embedding sentence) అని అన్నారు. 'గర్భవాక్యాలన్నీ గర్భివాక్యాలకు 'ఉపవర్తులు'గా (sub-ordinate) వర్తిస్తాయి. అప్పుడు గర్భివాక్యం'తలవరి' (head)గా పనిచేస్తుంది. భాషావేత్తలు ఈ వాక్య పద్ధతిని 'ఉపవర్తనం' (subordination) అని అన్నారు. సంశ్లిష్ట వాక్య నిర్మాణంలో 'ఉపవర్తనం' (subordination) అనే ప్రక్రియ పాలుపంచుకుంటుంది. వాక్యంలో వాక్యం ఇలా ఇమిడ్చినప్పుడు కొన్ని రకాల మార్పులు

జరుగుతాయి.' (రామనరసింహం, పరిమి. 2017:198-207) ఈ మార్పులను ఆచార్య చేకూరి రామారావుగారు వివిధ నామ్నీకరణాల పేరుతో విశ్లేషించారు. (రామారావు, చేకూరి. (2003:26-86).

సంశ్లిష్ట వాక్యం ఒకటికి మించిన అసమాపక క్రియల సంపుటి అనుకున్నాం. కనుక, వాటితో నిర్మాణమయ్యే సంశ్లిష్టవాక్యం ఈ కింది విధంగా ఉంటుంది.

(i) క్త్వార్థకం
(ii) వ్యతిరేక క్త్వార్థకం
(iii) శత్రర్థకం
(iv) అన్నంతం
(iv) చేదర్థకం
(v) అప్యర్థకం

### 7.2.2.1 క్త్వార్థకం ప్రయుక్తమైన సంశ్లిష్ట వాక్యాలు

ఒకటి కంటే ఎక్కువ వ్యాపారాలను ఒకే వాక్యంలో చెప్పే సందర్భంలో మొదట జరిగిన వ్యాపారాన్ని అసమాపక క్రియగా చెప్పి, చివరి వ్యాపారాన్ని సమాపక క్రియగా చెప్పటం తెలుగు వాక్య సంప్రదాయంలో సహజంగా జరిగే ప్రక్రియ. ఈ మొదటి అసమాపక క్రియనే క్త్వార్థకం అని పిలుస్తారు. దీనినే ప్రాచీన వ్యాకర్తలు 'భూతకాలిక అసమాపక క్రియ' అని అన్నారు. ఈ "భిన్న వ్యాపార బోధకమైన వాక్యంలో క్త్వార్థక క్రియాశ్రయమైన కర్త, సమాపక క్రియాశ్రయమైన కర్త ఒకటే అయి ఉండాలి. అందులో పునరుక్తమైన కర్తృపదాలు లోపించాలి." (రామారావు, చేకూరి. 2003:88). క్త్వార్థక క్రియ ఎప్పుడూ ఇకారాంతంగానే ఉంటుంది.

పొయ్యి>వొయ్ "మా చెల్లెతో గుడికివొయ్యి పూజలు చేయించేదాన్ని" (ఆ.పి.:67)

"ఊరోండ్లు తానాల కుంటకాడ్కి దీస్కబొయ్యి లస్మక్కను తడి బట్టతానం జెయ్యించి ఇంటికి దీస్కొచ్చి గింత కల్లుతోటి

| | |
|---|---|
| | సొదబాపి గింత నిమ్మలం జేస్నా ఏడ్పు ఆగతలేదు లస్మక్కకు" (కక్క:84) |
| | "లమ్డికొడ్క చెప్పిన పనిజెయ్యక ఏడవొయ్యి, తిర్గొస్తున్నవురా" (వొయినం:22) |
| తీసి | "రొండికున్న పొవాకు ఈతలకు తీసి కూసంత నుంచుకొని నోట్లేసుకున్నడు" (అ.రా.సా.-1:128) |
| కొరుక్కొని | "నర్సింహం నాలిక కొరుక్కుని, ఎంకమ్మ కెల్లి దిరిగిందు" (అ.రా.సా.-1:95) |
| కూసొని | "ఆణ్ణె కూసొని అత్త సేస్తున్న పన్లన్ని మంచిగ సూస్తున్నది" (ము.ప.:27) |
| కలిసి>కల్చి | "అందరు కల్చి కట్టెలుదెచ్చి కుప్పవెట్టిన్రు" (ము.ప.:53) |
| వొచ్చి>వచ్చి | "మంచమ్ కాడికొచ్చి కిందికి కాళ్ళు జాపి, పొద్దుందాక కట్టం జేసిన కొడ్కు కాళ్ళొత్తుకుంట ఏందయ్యా అని పల్కరించింది" (కక్క:24) |
| తీపిచ్చి | "పాత అయ్యవార్ని తీపిచ్చి, ఇంకొగ ఊరికెల్లి కొత్తాయన్ను తీస్కచ్చి పెట్టిన్రు" (ము.ప.:133) |
| ఇడిపిచ్చి | "దొర నాగండ్లిడిపిచ్చి, జంబులు పొరుగూల్లల్లకు మనిద్దరిని పొమ్మన్నడు" (అ.రా.సా.-1:153) |
| కొట్టిచ్చి | "రేపు నీ గోజల్ని మేం గాత్తంగని వూరవుతల్కి సాగగొట్టిచ్చి మల్ల గోజలూల్లెబడక ముందే రావాలె" (జె.యి.:2) |

### 7.2.2.2 వ్యతిరేక క్త్వార్థకం ప్రయుక్తమైన సంశ్లిష్ట వాక్యాలు

| | |
|---|---|
| పట్టక | "సగం రాత్రి అయ్యేసరికి మళ్ళీ ఆకలయ్యేది. నిద్ర పట్టకపోయేది" (స.హై.:85) |

| | |
|---|---|
| | "గిన్ని దినాల వట్టి ఆడు ఎట్ల బత్కిండని ఎవళ్ళకు పట్టకపోయే గియ్యాల అందరికి ఆడి సుద్ది గావాల్సొచ్చిందిరా" (వొయినం:49) |
| పుట్టక | "కోనుట్లాయన అప్పు పుట్టకనియ్యపోయే" (చి.దే.:39) |
| ఇయ్యక | "కుమ్మరోడు కుండ లియ్యకపోయే" (చి.దే.:39) |
| తొక్కనియ్యక | "ఆన్ని సెప్పులు గూడ దొక్కనియ్యక పోతివి" (కక్క:32) |
| చేయక | "ఆ లంబాడీల పంచాయితీ తస్ఫియ చేయకపోతిరి" (చి.దే.:28) |
| చెయ్యక | "పెయొంచి కష్టంజెయ్యక పాయే, పంటేయ్యకపాయే." (వొయినం:127) |
| ఎయ్యక | "పెయొంచి కష్టంజెయ్యక పాయే, పంటేయ్యకపాయే" (వొయినం:127) |
| మాట్లాడక | "మీరు మాట్లాడక తోలించండి" (జె.యి.:43) |
| తినక | "ఏదన్న తినకపోతే పానమెల్లిపోయేటట్టు గున్నది" (అ.రా.సా.-1:160) |
| ఇనక | "నీవు పాట పాడమ్మ నీ గొంతినక ఎన్నిరోజులాయె అని బత్లాడింద్రు" (కక్క:98) |
| పండక | "శానేండ్లాయె పండక, ఇయాల్నె నిబ్బరమయినట్లున్నది అత్తకు" (ము.ప.:129) |
| పోక | "ఊర్లు దిర్గబోతి జీతాన్కి ఇన్నిదినాలాయే బోక దొరగిట్ట దెల్సిందో ఏమో" (కక్క:57) |
| రాక | "గొంతికలో ఏడుపు లుంగలు సుట్టుకపోంగ మాటరాక అయిందికాన్ది అదురుకుంట సత్తెమ్మెంట అచ్చిందారి బట్టిందు" (అ.రా.సా.-1:59) |

| | |
|---|---|
| చేయకుండ | "దళిత సంప్రదాయం ప్రకారం దహనం చేయకుండ బొంద పెట్టటానికి ఆరడుగుల నేలల ఒక బొంద తవ్వినారు" (స.హై.:130) |
| కాకుండ | "వొక్కింటోన్ని ఏమిట్కి గొరగాకుండ జేత్తిరి" (కక్క:48) |

### 7.2.2.3 శత్రర్థకం ప్రయుక్తమైన సంశ్లిష్ట వాక్యాలు

ఏకకర్తృకమై, ఒకటికన్నా ఎక్కువ వ్యాపారాలు ఏకకాలంలో జరుగుతున్నప్పుడు, మొదటిది వర్తమాన అసమాపక క్రియగానూ, చివరిది సమాపక క్రియగానూ ఉన్న వాక్యాన్ని శత్రర్థకం ప్రయుక్తమైన సంశ్లిష్టవాక్యం అని అంటారు. తెలంగాణ మాదలిక నవలల్లో శత్రర్థక ప్రత్యయాలుగా '–త, –ట, –టూ, –తూ/–తు, –తున్న, –టున్న మొదలైనవి కన్పిస్తున్నాయి.

| | |
|---|---|
| రొప్పుకుంటూ | "ఆయాసంతో రొప్పుకుంటూ వస్తున్న మొగులయ్యను చూసి బండిని ఇడ్చి ఏడ్కిపోయి వస్తున్నావురా వడ్లను గిర్నికెయ్యలేదేంది అన్నాడు" (వొయినం:21) |
| పెకిలించుకుంటూ | "బొలబొల, మట్టిని సెట్లను పెకిలించుకుంటూ పారే కొండవాగు వరద తీర్గ నడుత్తండ్లు" (అ.రా.సా.–1:166) |
| దొర్లుతూ | "అటూఇటూ దొర్లుతూ కళ్ళు మూసుకుంది" (ఆ.పి.:16) |
| తిరుగుతూ | "మల్లికార్జున్ ఇంకో దోస్తుతో కల్సి బుల్లెట్ మోటార్ సైకిల్‌పై తిరుగుతూ ఆ స్కూలు వచ్చినాడు" (స.హై.:38) |
| దున్నుతూ | "పొలం దున్నుతూ, పసివాడిలాగా ఎగిరి గంతులేశాడు" (వొయినం:79) |
| సూస్త | "ఒకసారి సిరుగుల్సాప దిక్కుకు సూస్త మొకం తిప్పుకున్నడు లచ్మయ్య" (ము.ప.:32) |

| | |
|---|---|
| పోత | "సేతులు సేతులు కల్పి బుజాలమీదేసుకోని ముందుకు పోత, ఎన్కకొస్త పాడుతున్రు" (ము.ప.:45) |
| ఉరుక్కుంట | "సెంద్రయ్య ఉరుక్కుంట ఉరుక్కుంటొొచ్చి గలంల కొచ్చిందు" (ము.ప.:35) |
| ఉరుకుతున్న | "ఉరుకుతున్న బండెనుక బొత్తయ్య కొంతదూర మురుకిందు" (అ.రా.సా.–1:83) |
| ఇంటున్న | "కత ఇంటున్న ముత్తాలు దబ్బదబ్బ కొంతదూర మురికిందు" (ము.ప.:43) |

### 7.2.2.4 అన్నంతం ప్రయుక్తమైన సంశ్లిష్ట వాక్యాలు

"అన్నంతక్రియ+బట్టి(<పట్టి) శబ్దాన్ని ప్రయోగించి హేత్వర్థంలో ఉపవాక్యంగా వాడవచ్చు. క్రియారహిత వాక్యాలకు 'అగు' ధాతువు అన్నంత రూపమైన 'కా' అనుబంధించబడుతుంది." (రామారావు, చేకూరి. 2002:41)

| | |
|---|---|
| కొంగుబట్టి | "గ నర్సిమ్మడు పొలంకాడ కొంగుబట్టి గుంజిండని రేపొద్దుగాల నలుగుట్ల సెప్పాలె" (అ.రా.సా.–1:85) |
| మొండోడ్గాబట్టి | పకీరుతాత మొండోడ్గాబట్టి గా పసంత నామీనేసిందు" (కక్క:91) |
| అంతస్తులబట్టి | సబ్బండవర్నాలు ఎవల అంతస్తులబట్టి ఆల్లు దుబ్బల కూకున్నరు" (అ.రా.సా.–1:138) |
| కాబట్టి | "అడిగినోడు తమ పైవాడు కాబట్టి అవంటే అవన్నారు" (అడవి:100) |

### 7.2.2.5 చేదర్థకం ప్రయుక్తమైన సంశ్లిష్ట వాక్యాలు

'చేదర్థక క్రియ ఒక కారణాన్ని ఆంక్ష(condition)రూపంలో తెలుపుతుంది. చేదర్థంలో కారణ–కార్యాల మధ్య అనులోమ సంబంధం ఉంటుంది. అంటే, ఒకటి ఉంటే మరొకటి ఉండటం– ఒకటి లేకపోతే మరొకటి లేకపోవటం. చేదర్థక వాక్యంలో కారణం నెరవేరితే

ఫలితం ఉంటుంది. కారణం నెరవేరకపోతే ఫలితం ఉండకపోవడం అనే స్థితి ఉంటుంది.' (రామనరసింహం, పరిమి. 2017:198–207)

| | |
|---|---|
| బయటికొస్తే | "లోపలి భయం బయటికొస్తే–అమ్మ తనను బయటికి రానీయదు" (ఆ.పి.:7) |
| అస్తే | "నువ్వు అస్తే అందరం నీమాట మీద నిలుస్తం" (అడవి:128) |
| నడిస్తే | "నడిస్తే కాల్లర్గిపోతయి, కండ గరిగిపోతది" (జె.యి.:6) |
| మారిస్తే | "ఎక్కడికి మారిస్తే అక్కడికి బోవాలె" (జె.యి.:39) |
| పనిచేస్తే | "నెల పదిహేను రోజులు జరిగిన కళ్ళాలల్ల పనిచేస్తే సంచిదు వడ్లు వచ్చాయి" (వొయినం:143) |
| కొడ్తే>గొడ్తే | "ఇవ్వార్దనుక ఆదు దెబ్బమీన దెబ్బగొడ్తే మనం దెబ్బదెబ్బకు సచ్చినమ్" (అ.రా.సా.–1:146) |
| సెలగాట్కమాడితే | "నర్సిమ్మా! నిప్పుతో సెలగాట్కమాడితే మాడి మసిబొగ్గయి పోతవురా" (అ.రా.సా.–1:123) |
| పండితే | "ఎవరికి ఏది ఎక్కువ పండితే అది ఎక్కువ ఇస్తారు" (అడవి:69) |
| కొడితే/పెడ్తే | "ఏం బాంచోళ్ళం. పెడ్తే తింటం, కొడితే పడ్తం" (చి.దే.:67) |

### 7.2.2.6 అప్యర్థకం ప్రయుక్తమైన సంశ్లిష్ట వాక్యాలు

'అప్యర్థక క్రియ ఒక కారణాన్ని ఆంక్ష(condition)రూపంలో తెలుపుతుంది. అప్యర్థకంలో కారణ–కార్యాల మధ్య విలోమ సంబంధం ఉంటుంది. అంటే, ఒకటి ఉంటే మరొకటి ఉండకపోవడం– ఒకటి ఉండకపోతే మరొకటి ఉండటం. అప్యర్థక వాక్యంలో కారణం నెరవేరితే ఫలితం ఉండకపోవడం. కారణం నెరవేరకపోతే ఫలితం ఉండటం అనే స్థితి ఉంటుంది.' (రామనరసింహం, పరిమి. 2017:198–207)

| | |
|---|---|
| దునికినా | "ఇగ నువు ఏడిసి మొత్తుకున్న బండగట్టుకొని బాయిల దునికినా ఆటిని ఎంటికమందం కదిలిచ్చలేవు" (అ.రా.సా.-1:67) |
| పండిచ్చినా | "పుట్లకొద్ది దాన్నెం పండిచ్చినా మనకు తినబోతె తిండిలేదు" (అ.రా.సా.-1:167) |
| పిల్సినా>బిల్సినా | "కూతేసి బిల్సినా పత్తకు లేదు" (కక్క:46) |
| పెట్టినా>బెట్టినా | "దొరలు పటేల్లు, సావుకార్లు సూదరోల్లు తుర్కలు గీల్లు "పాశం పరమాన్నం బెట్టినా మేం దినం" (కక్క:58) |

### 7.2.2.7 నిష్పన్న క్రియా విశేషణాలు ప్రయుక్తమైన సంశ్లిష్ట వాక్యాలు

| | |
|---|---|
| దగ్గర్కి | "నాల్గు దొడ్ల గొడ్లను వొక్క దగ్గర్కి గుంప్జేసి పండ్కోబెట్టిండు కక్కడు" (కక్క:4) |
| జర్గిన | "మా ఇజ్జతు లేకుండా పోతది, మొన్న జర్గిన అర్కతులకే శరంతో సగం సస్తున్నం" (వొయినం:185) |
| మెల్లెగ | "మెల్లెగ లేసి కంచెల దొంగల గుండ్లు దాటి తొల్లబండకాడికొచ్చి గుండ్రాయెక్కి" (కక్క:4) |
| ఉరికి | "ఉరికి ఊళ్ళళ్ళకు చెప్పిరాన్రి అయ్యగా రొచ్చిన్రని" (చి.దే.:119) |

## 7.2.3 సంయుక్త వాక్యం (compound sentence)

'వాక్యాల కలయికతో ఏర్పడేది సంయుక్త వాక్యం. సంశ్లిష్టవాక్యంలోలా మొదటిది తక్కువస్థాయి వాక్యం, రెండవది లేదా చివరిది ఎక్కువస్థాయి వాక్యం కాకుండా, ఈ సంయుక్త వాక్యంలో పాల్గొనే అన్ని వాక్యాలు సమానప్రతిపత్తిని కలిగి ఉంటాయి. సంశ్లిష్ట వాక్య నిర్మాణంలో 'ఉపవర్తనం' (subordination) అనే వాక్య నిర్మాణ ప్రక్రియ తోడ్పడితే, సంయుక్త వాక్య నిర్మాణంలో 'సహవర్తనం' (coordination) అనే వాక్య నిర్మాణ ప్రక్రియ తోడ్పడుతుంది. సమాన హోదాగల రెండు వాక్యాల కలయికనే 'సహవర్తనం'(coordination). కనుక, రెండు

సమాన హోదా కలిగిన వాక్యాలు కలిసి ఏర్పడేది సంయుక్త వాక్యం. సంయుక్త వాక్యం రెండు సమాపక క్రియలతోగానీ, ఒకటి సంశ్లిష్ట, మరొకటి సామాన్య వాక్యంతో కలిసిగానీ ఏర్పడుతుంది. అంటే ఈ రెండు రకాలుగా సంయుక్తవాక్యం నిర్మాణమవుతుంది.' (రామనరసింహం, పరిమి. 2017:182–207). "కొన్ని సమాన ప్రతిపత్తిగల వాక్యాలు కలిసి ఒక వాక్యంగా ఏర్పడితే సంయుక్త వాక్యమవుతుంది. వాక్య సంయోగాన్ని సూచించటానికి ఇంగ్లీషులో and, or, but వంటి శబ్దాలను హిందీలో ఔర్, య, మగర్ వంటి శబ్దాలను, ప్రయోగిస్తారు. ఈ శబ్దాలు వాక్య సంయోగాన్నేకాక పద, పదబంధ సంయోగాన్ని కూడా సూచిస్తాయి. తెలుగులో అన్నిచోట్లా ఇట్లాంటి శబ్ద ప్రయోగం లేదు."

"తెలుగులో రెండు వాక్యాలను ఒకదాని తరువాత ఒకటి ప్రయోగించి వాటి మధ్య సంబంధాలు అర్థాన్నిబట్టి గ్రహిస్తాం. "తెలుగులో సంయుక్త వాక్యాలకూ, అసంయుక్త వాక్యాలకూ భేదం స్వల్పం. సంకలనార్థంలో క్త్వార్థక వాక్యాలే సంయుక్త వాక్య ప్రయోజనంలో ప్రవర్తిస్తై." (రామారావు, చేకూరి. 2002:83–91).

రెండు వాక్యాలను ఒకదాని తరువాత ఒకటి ప్రయోగించేప్పుడు (సంయుక్త వాక్యంలో) ఆ వాక్యంలో కనిష్ఠంగా రెండు (గరిష్ఠంగా ఎన్నైనా) సమాపక క్రియలు ఉండాలి.

> "ముత్తాలు అన్నడు సెంద్రయ్య. అన్నడే కాని ఆమె కండ్లలకు సూస్తందుకు వానికి సిగ్గయినది" (ము.ప.:130)
>
> "అయినె నెత్తిమీన ఎలిసిపోయిన ఎర్రగీతల రుమాలున్నది. సెంపలు పీక్కపోయి దవుడెముకలు కన్పడ్తన్నయ్" (అ.రా.సా.–1:52)
>
> "వొద్దు. గాల్ల సోపతొద్దు. నువ్విట్రా నా దగ్గర్కి" (కక్క:94)
>
> "నూతి గడ్డమీన ఎటుతోసక కూకున్న నర్సింహం సీకటయ్యేదనుక దొర మిరుప తోటను, నీల్లు పోత్తన్న ఇంజనును సూసుకుంట కూకున్నడు" (అ.రా.సా.–1:112)

### 7.3 స్వభావ విభాగం

వాక్యార్థాన్నిబట్టి తెలుగులో వాక్యాలను విభజించవచ్చు. స్వభావ విభజనలో చర్చించబోయే 'నిశ్చయార్థకాది వాక్యాలను కింద చూడవచ్చు. ఇవి స్వరూపాన్నిబట్టి సామాన్య, సంశ్లిష్ట, సంయుక్త వాక్యాలలో ఏ రూపంలోనైనా ఉండవచ్చు.

### 7.3.1 నిశ్చయార్థక వాక్యాలు/ప్రకటనార్థక వాక్యాలు

## (assertive sentences/ declarative sentences)

ఒక విషయాన్ని నిర్ధారణగా, స్థిర నిర్ణయంగా చెప్పేటప్పుడు సాధారణంగా నిశ్చయార్థక వాక్యాలనే వాడుతారు.

"రాజన్న మొకం మాడ్సుకున్నడు" (అ.రా.సా.–1:120)

"ఉంగ్రం దొరికినదత్తా! గాడ కుంటల" (ము.ప.:114)

"లస్మక్క సంవర్త అయింది" (కక్క:36)

"పానాలకే తెగించినమ్" (అడవి:153)

"నేను క్లాసుకు పోతాసార్" (ఆ.పి.:24)

### 7.3.2 ప్రశ్నార్థక వాక్యాలు (interrogative sentences)

ఏ భాషలోనైనా ఎదుటి వ్యక్తిని ప్రశ్నించి కొంత సమాచారం తెలుసుకోవడం ఉంటుంది. ఇటువంటి ప్రశ్నించే వాక్యాలే ప్రశ్నార్థక వాక్యాలు.

### 7.3.2.1 విషయాపేక్షక ప్రశ్నలు

ఏ భాషలోనైనా ప్రశ్నార్థక వాక్యాలను రెండు రకాలుగా విభజించవచ్చు. 1. (నూతన) విషయాపేక్షక ప్రశ్నలు: 'ఎవరు, ఎక్కడ, ఎప్పుడు, ఎందుకు, ఎట్లా, ఏమిటి' మొదలైన ప్రశ్నార్థక శబ్దాలతో వచ్చేవి, 2. విషయ నిర్దారక ప్రశ్నలు: 'ఆ' అనే శబ్దాంతంగా వచ్చేవి విషయ నిర్దారక ప్రశ్నలు. తెలంగాణ మాండలిక నవలల్లోని భాషలో 'యెవరు, యెవ్వర్, యాడ, యేడ, యెప్పుడు, ఎట్ల, యేంది, యేం' మొదలైన ప్రశ్నార్థక శబ్దాలు ప్రయుక్తమవుతున్నాయి.

ఎవరు? "గీ తోట ఎవరు నాటిండ్లు" (అడవి:102)

ఎక్కడ? "బుడ్డ పోరగాండ్లు ఆకలాకలని గోసదియ్యబట్టిరి యేడ్దెద్దుమ్! ఎక్కడ బోదుమ్" (కక్క:75)

ఎప్పుడు? "ఓయ్యా గీ చెల్క ఎప్పుడు పంటపొలం గావాలే ఎప్పుడు పంట పండాలే" (వొయినం:64)

ఎట్లా? "ఇప్పుడు అడివై వున్నది. రెండేండ్లయినంక ఇంకా అడివైపోతది. అండ్ల బంగారం ఎట్లా పండుతది" (అడవి:57)

ఏమిటికి? "లచ్మయ్య వచ్చిపోయిండు అన్నది సుంకులమ్మ, ఏమిటికి అంటడిగిండు రుశి" (ము.ప.:73)

యెవరు? "అన్న యెవరు? యాడికి పోయిండు" (చి.దే.:114)

యేడ? "ఒక్క కులంల్నే గిన్ని పాయదెర్లాయే, గీ పుండు యేడ బుట్టిందో" (కక్క:48)

యెట్ల? "పంతులుకు జీతం, నీకు బట్టా, పొట్టా యెట్ల జరుగాలె" (జె.యి.:12)

యెప్పుడు? "అంబలాడికే దెప్పించుకొంటున్న జెగ్గడెప్పుడత్తడో, యెప్పుడు బోతడో ఆన్ని జూడక శాన దినాలాయె" (జె.యి.:34)

యేం? "పటేలు అమీన్సావ్ గోడ్సాటుకు బొయ్యి యేం మాట్లాడుకుండ్రోగని తెల్లకాయితం మీన వొక్కొక్కల్ది అంగూటొత్తిచ్చిండ్రు" (కక్క:78)

### 7.3.2.2 విషయ నిర్ధారక ప్రశ్నలు

ఈ వాక్యంలో వక్త తను చెబుతున్న విషయంపట్ల శ్రోతకుగల పూర్వజ్ఞానాన్ని నిర్ధారించుకుంటాడు. అంతేకాక తాను చెబుతున్న విషయానికి అతని సమ్మతిని కోరుతాడు. ఈ సందర్భంలో 'కదా/గదా/గద' మొదలైన నిర్ధారక శబ్దాలు వస్తాయి.

గదనే? "ఈళ్ళ నోట్ల మన్నువడ ఈళ్ళ యిండ్లల్లకు నా బంగారాన్ని ఇచ్చి నాశనం జేస్కుంటి గదనే" (వొయినం:181)

గద? "ముందల పొద్దుగత పన్లుంటయ్ గద" (కక్క:82)

| | |
|---|---|
| గదా? | "ఎన్నేండ్లు తిప్పలుబడ్డా పారేసెటోడు ఒకడుండాలె గదా" (అ.రా.సా.-1:118) |
| కదా? | "ఆని కడుపు నిండాలన్న, కర్మ కాలాలన్న దొరలే కదా సేసేటిది" (అ.రా.సా.-1:155) |
| గదా? | "ఊరుబల్గం, సుట్టపక్కాలు సాయం జేత్తనేగదా దినవారమైంది" (కక్క:9) |

### 7.3.3 విధ్యర్థక వాక్యాలు (imperative sentences)

క్రియ విధ్యర్థకంలో ఉండే వాక్యాలు విధ్యర్థక వాక్యాలు. శ్రోతకు ఒక సూచన, ఒక సలహా, ఒక ఆదేశం ఇస్తున్నట్టు ఉండే వాక్యాలన్నీ దీని కిందకు వస్తాయి. విధ్యర్థక వాక్యాల్లో కర్త మధ్యమ పురుష సర్వనామం (నువ్వు/మీరు/తమరు) అయి ఉంటుంది. సాధారణంగా ఇది వాక్యంలో కనిపించకుండా, అధ్యాహారమై ఉంటుంది.

| | |
|---|---|
| చేసుకోవాలే | "అది ఒగలు చెప్తే వొచ్చేది పోయేదిగాదు అది మీరే తప్పా చేసుకోవాలే" (కక్క:125) |
| సూసుకోవాలే>చూసుకోవాలే | "గప్పటిదాకా ఉట్టిగుండుదు ఎందుకు సెల్లె మామరిది ఉన్నప్పుడు గదీలెక్కాగాని, ఇప్పుడు అన్ని నువ్వే సూసుకోవాలాయె" (వొయినం:166) |
| పండుకో | "జెర పక్కకు జరిగి పండుకో జెల్దీ జెల్దీ వద్దు మొయ్యాలే" (వొయినం:156) |
| రా | "పొద్దుందాక యెటానెండల గుట్టనక శెట్టనక తిర్గీ తిర్గచ్చినవు రా బిడ్డ! రా" (జె.యి.:11) |
| పో | "ఇగ పో బిడ్డ! మల్ల పొద్దుగాల వత్తువులే" (ము.ప.:67) |

### 7.3.4 నిర్బంధార్థక వాక్యాలు (obligatory sentences)

ఈ వాక్యంలో చెప్పే పనికి మినహాయింపులు ఏవీ ఉండవు. ఈ వాక్యంలోని క్రియ నిర్బంధతను తెలియజేస్తుంది. నిర్బంధార్థంలో ధాతువుకు '-ఆలి/-ఆలె, -వాలి,/-వాలె' అనే

ప్రత్యయాలు చేరి తెలంగాణ మాండలిక నవలల్లోని భాషలో నిర్బంధార్థక వాక్యాలు ఏర్పడుతున్నాయి.

ధాతువు దీర్ఘాచ్చుతో అంతమైతే '–వాలి/–వాలె' చేరుతుంది. తక్కిన ధాతువులకు '–ఆలి/–ఆలె' చేరుతాయి.

| | |
|---|---|
| పాడాలె | "పాడుతగని మీరు గూడ వొంత గలిపి పాడాలె" (కక్క:98) |
| తినాలె | "మీరు మా ఇంట్లనే తినాలె" (ఆ.పి.:17)<br>"నువు మంచిగ తినాలె"(ము.ప.:38) |
| నడవాలె | "అడుగడుగుల సూస్కుంట సక్కగ నడవాలె" (ము.ప.:52) |
| ఇవ్వాలి | "వానికి మన ఇంటిలో సంపూర్ణ స్వేచ్ఛ నివ్వాలి" (జె.యి.:30) |

## 7.3.5 నిషేధార్థక వాక్యాలు (prohibitive sentences)

నిర్బంధార్థక వాక్యంలోవలె నిషేధార్థకంలో కూడా క్రియనే నిషేధార్థకంగా పనిచేస్తుంది. నిషేధార్థక రూపం క్రియ యొక్క అన్నంత రూపం మీద 'కూడదు, రాదు, వద్దు/వొద్దు' అనే ప్రత్యయాలు చేరటంవల్ల నిషేధార్థక రూపం ఏర్పడుతుంది. అన్నంతం, ధాతువు మీద '–అ' అనే ప్రత్యయం చేరి ఏర్పడుతుంది.

| | |
|---|---|
| మొక్కగూడదు | "అరరే! పెద్దవాళ్ళిట్లు మా కాళ్ళు మొక్కగూడదు" (జె.యి.:46) |
| తిరుగొద్దు>దిర్గొద్దు | "పెద్దమడిశైన దానివి నువ్వు అటిటు దిర్గొద్దు" (కక్క:42) |
| పగులగొట్టవద్దు | "పాలుపొంగు మన తెలుగుగడ్డను పగులగొట్టవద్దు" (స.హై.:61) |
| సోపతొద్దు | "వొద్దు గాల్ల సోపతొద్దు" (కక్క:94) |

| | |
|---|---|
| మాట్లాడొద్దు | "ఇగో గిట్ల పరాయోన్ని జేసి మాట్లాడొద్దు. నేను ఎవల దిక్కెల్లి ఈడున్న సెప్పు నావోళ్ళ దిక్కెల్లె ఉన్నాగా" (వొయినం:157) |
| తీస్కరాకు | "గుడిముంగలకు తీస్కరాకు" (ము.ప.:55) "ఇదెవతే! దీన్ని రేప్పనికి తీస్కరాకురి" (కక్క:29) |

### 7.3.6 శక్యార్థక వాక్యాలు (abilitative sentences)

కర్తకు క్రియ తెలిపే పనిని చేసే సామర్థ్యాన్ని గురించి చెప్పే వాక్యాలు శక్యార్థక వాక్యాలు. క్రియలోనే కర్తయొక్క సామర్థ్యం వ్యక్తమవుతుంది. శక్యార్థక క్రియా రూపాలు ధాతువు యొక్క అన్నంత రూపానికి 'గల/గల్గుత' అనే సహాయక క్రియ, పురుష ప్రత్యయాలు చేరి తెలుగులో శక్యార్థక వాక్యాలు ఏర్పడుతాయి.

| | |
|---|---|
| తీయగలను>తీయగల్గుదు | "అవునండీ ఫోటోలు తీయగల్గుదు" (చి.దే.:48) |
| ఇప్పించగలడు | "అతడు మీకు ఎట్టి శిక్ష పడకుండ చేయుటేకాక మీ భూమి మీకు ఇప్పించగలడు" (చి.దే.:74) |
| పట్టుకోగలడు>పట్టగలడు | "ఈ ఆబ్కారీ అమీన్ కుక్కలాగా ముక్కుతో వాసనలు చూసి అబ్కారీ దొంగలను పట్టగలడు" (అడవి:99) |
| ప్రేమించగలను | "తాయారూ! భార్యగా నిన్ను ప్రేమించలేను. కాని మరొక విధంగా ప్రేమించగలను" (చి.దే.:113) |

### 7.3.7 అనుమత్యర్థక వాక్యాలు (permissive sentences)

క్రియ తెలిపే పనిని చేయటానికి అనుమతించటాన్ని తెలిపే, అనుమతి ఉందని తెలిపే వాక్యాలు అనుమత్యర్థక వాక్యాలు. ఈ అనుమతి క్రియ ద్వారా వ్యక్తమవుతుంది. అనుమత్యర్థక

క్రియారూపం ధాతువు యొక్క అన్నంతం మీద 'వొచ్చు' అనే సహాయక క్రియ చేరి ఏర్పడుతుంది.

| | |
|---|---|
| చేయవచ్చు>జెయ్యొచ్చు | "పదిమందిల పని ఆడ్కుంట పాడ్కుంట జెయ్యొచ్చు" (కక్క:33) |
| బతకవచ్చు>బత్కొచ్చు | "ముసలొల్లా ముడిగోల్ల సెరోకష్టం జేసుకు బత్కొచ్చు" (వొయినం:128) |

## 7.3.8 సంభావనార్థక వాక్యాలు (probabilistic sentences)

క్రియ తెలిపే పని జరిగే అవకాశాన్ని తెలిపే వాక్యాలు సంభావనార్థక వాక్యాలు. 'వొచ్చు' అనే సహాయక క్రియ చేరి ఈ వాక్యాలు ఏర్పడుతాయి.

| | |
|---|---|
| నింపుకోవొచ్చు | "ఎన్కముందు వొడి మాదిగోని వొంచె నింపుకోవొచ్చు" (కక్క:34) |
| బత్కొచ్చు | "ముసలోల్లా ముడిగోల్ల సెరోకష్టం జేసుకు బత్కొచ్చు" (వొయినం:128) |

## 7.3.9 సందేహార్థక వాక్యాలు (dubitative sentences)

వక్త తన సందేహాన్ని వ్యక్తంచేయడానికి ఉపయోగించుకునే వాక్యాలను సందేహార్థక వాక్యాలంటారు. వక్త తను చెప్పదలుచుకున్న విషయాన్ని ఇతమిద్ధంగా/నిర్దిష్టంగా 'ఇది' అని చెప్పకుండా సందేహాన్ని వెలిబుచ్చుతున్నప్పుడు ఈ వాక్యాన్ని వ్యక్తీకరిస్తాడు. ఈ సందేహాన్ని తెలపడానికి 'వొచ్చు, ఓ, ఏమో' అనే సందేహార్థక ప్రత్యయాలు ధాతువుకు చేరుతాయి.

| | |
|---|---|
| పండోకాయో | "కలెమ్మ కడ్పున పండోకాయో పెర్గొత్తనే వుంది" (కక్క:1) |
| ఎవలయో | "ఎవలయో ఎడ్లబండ్లు బడబడ సప్పుదు సేసుకుంట ఉరుకత్తున్నయ్" (అ.రా.సా.–1:128) |

| | |
|---|---|
| మతలబులేంటియో | "గీ పోరి ఎందుకు సెప్పలేదో మనకు తెల్వకపాయె, లోపల జరిగిన మతలబులేంటియో" (వొయినం:182) |
| ఏమో | "ఏమో అదన్నది సుత నివద్దే కావచ్చు. కాకపోవచ్చు గుడుక" (అ.రా.సా.–1:62) |
| | "ఏమి సొంచాయించుడో, ఏమో నాకేమి సమజయిత లేదు" (ము.ప.:99) |
| తినచ్చు | "నేను తమరి ఉప్పు పప్పు సిన్నప్పుడెప్పుడో తినచ్చు" (అ.రా.సా.–1:96) |
| ఎవడో | "ఆడీడ సెప్పుకోంగ ఎవడో సలా సెప్పిండు...పోలీసోల్ల గలువుమని" (అ.రా.సా.–1:103) |

### 7.3.10 ఉభయప్రార్థన వాక్యాలు (hortative sentences)

వక్త తను చేసే పనిలో శ్రోతను కూడా భాగస్వామిగా మార్చాలనుకున్నప్పుడు ఇటువంటి వాక్యాలను ఉపయోగిస్తాడు. ఇక్కడ వక్త శ్రోతను 'కలిసి రమ్మని' కోరడం ఉంటుంది. కనుక ఇద్దరి భాగస్వామ్యం చేయబోయే పనిలో ఉండాలని కోరుకున్నప్పుడు ఉభయప్రార్థన వాక్యాలు ప్రయోగార్హాలవుతాయి. ఉభయ ప్రార్థనాక్రియకు 'ద్దాం' అనే ప్రత్యయం చేరుతుంది.

| | |
|---|---|
| చేద్దాం | "మరీ శుభ సందర్భాన ఏం చేద్దాం" (ఆ.పి.:67) |
| సేద్దాం | "మొగిలిగాడు పొలం ఇడిసేటట్ల ఏదో ఒక మతలబు సేద్దాం" (వొయినం:110) |
| జేద్దాం | "ఏం బావా మీ బిడ్డ సుద్ది ఏంజేద్దాం" (వొయినం:184) |
| | "ఇయ్యేడు మీ తరీకనే పోదు జేద్దాం" (అడవి:67) |

| | |
|---|---|
| సూపిద్దాం | "అబ్బో దీనికి గింత టెక్కు వచ్చిందా అరే ఎల్లిగా మన టయిము రానీ, తడాఖా సూపిద్దాం" (వొయినం:169) |
| మోద్దాం | "జెల్దీ జెల్దీ ఇద్దరం గల్సి వద్లు మోద్దాం ఒదినా" (వొయినం:178) |
| పోయెద్దాం>బోయెద్దాం | "దబ్బున బోయెద్దాం" (కక్క:37) |
| పోదాం | "ఏమేమో కతలల్లింద్రు గాడ్కి బోయ్నంకదెల్తది. పోనైతె పోదాం పాంద్రి" (కక్క:73) |
| | "రేపు ఇక్కడ అంగడయిపోయినంక కల్సి పోదాం" (అడవి:128) |
| పోదాం పా | "అయ్యో గట్లనా మల్ల గీడెందుకున్నవు కొడుకా, యింటికి పోదాం పా" (వొయినం:155) |

## 7.4 అనుకృతి వాక్యం

"ఒకసారి ప్రయోగించబడిన భాషాంశాలు మరోసారి ప్రయోగించబడటం అనుకృతి. ఒక వక్త శ్రోతతో అన్నదాన్ని ఇంకో వక్త ఇంకో శ్రోతతో నివేదించవచ్చు. మొదటి శ్రోత, రెండో వక్త ఒకటి కావచ్చు. మొదటి శ్రోతలే రెండోసారికూడా వక్తృశ్రోతలు కావచ్చు. వ్యత్యయంకూడా కావచ్చు. ఒక వక్త తాను అన్నదాన్నే తనకు తానే వక్తగాను, శ్రోతగాను వ్యవహరించి అనుకరించవచ్చు." (రామారావు, చేకూరి. 2002:64)

"అనుకృత వాక్యాలలో వాక్యంలో 'అను' ధాతురూపం ప్రయుక్తమవుతుంది. నామ్నీకృత వాక్యాలలోకూడా 'అను' ప్రయుక్తమౌతుంది. కానీ, దీనికంటే అనుకృతికి పరిధి ఎక్కువ. అనుకృతాంశం భాషాంశాలలోని వర్ణం, శబ్దం, పదం, వాక్యం మొదలైన వాటిలో ఏదైనా కావచ్చు. అనంతవాక్య సమూహంకూడా కావచ్చు. ఏ భాషకు చెందిన అంశాన్నైనా

ఇంకో భాషలో అనుకరించవచ్చు. భాషకు దేశ, కాల నిరవధికత్వాన్ని ఆపాదించేది ఈ అనుకరణం." (రామారావు, చేకూరి. 2002:64)

ఈ అనుకృతి రెండు రకాలు

1. ప్రత్యక్షానుకృతి
2. పరోక్షానుకృతి

### 7.4.1 ప్రత్యక్షానుకృతి

ఉన్నవి ఉన్నట్టుగా అనుకరించి చెబితే ప్రత్యక్షానుకృతి. ఈ అనుకృతిలో శబ్దమే ప్రధానం. (code centered) దీనికి దేశ, కాల, శబ్ద, భాషా నిరవధికత వర్తిస్తుంది.

"రచ్చించురి, కొత్త పెళ్ళం" అంటని బతిమలాడిండు" (చి.దే.:80)

"దూరం నుంచి వచ్చినవుగద బిడ్డా! జెరమొకం గడుక్కో, ప్రాణం సల్లవడ్తది," అని నాగమణెమ్మ పెరడువైపు చూపించింది" (ఆ.పి.:12)

"ఏమ్రు పుల్లిగ ఏడ్కో వచ్చినవు?" అని అడిగారు" (చి.దే.:13)

"సెడి సెల్లిచ్చుకున్నోల్లంత సెర్లకే పోతరు గోస తలిగి ఏడ్వకు బిడ్డ ఏడ్వకు"...అని బొచ్చెకానిచ్చుకొని ఊకుంచింది" (అ.రా.సా.-1:88)

"అయ్యకు బుద్దిరాదు మనకు సావురాదు పడుండ్రి," అని పోరగండ్ల కసిరి నేలమీని కొరిగింది" (అ.రా.సా.-1:135)

### 7.4.2 పరోక్షానుకృతి

అనుకృతాంశంలో విషయాన్ని మాత్రమే అనుకరించి చెప్పేది పరోక్షానుకృతి. ఇది అర్థ ప్రధానమైంది. (information centered)

"నీ రెండు కళ్ళు నిలువునా మింగేస్తా నన్నట్టు గుడ్లు దెరిచి చూచింది" (ఆ.పి.:6)

"పొద్దస్తమానాలు ఎడా, తెరపిలేకుండా పని జేస్తుంటావు. ఇంకా మీకు చేతనౌతుందా? వసంత అంది" (జె.యి.:63)

"నెత్తిమీన గడ్డిమోపు కాలువొడ్డుకు ఎత్తేసింది. ఎత్తేసి ఎనకకు తిరిగి ఉరకబోయింది" (అ.రా.సా.-1:84)

“అంపుల కాడికి నడిసి మొఖంమీన నీల్లు జల్లుకొని, నోట్లిన్ని పోసుకొని పుక్కిలించి ఊంచింది. తల్ల గోల్ల కొట్టుకొని సిగ ముడుసుకుంది” (అ.రా.సా.–1:87)

## 7.5 కర్మణి వాక్యం (passive voice)

తెలంగాణ మాండలిక నవలల్లో ‘బడు’వంటి వాటితో కర్మణి వాక్యాలు ప్రయోగంలో లేవు కానీ, కర్మను ప్రధానం చేసి చెప్పే, కొన్ని రకాల వాక్య నిర్మాణాలు కనబడుతున్నాయి. ఇవి ‘జరిగింది’ అనే క్రియారూపంలో కనిపిస్తాయి. అయితే ‘చేత’తో వచ్చిన కర్మణీ ప్రయోగం ఒకటి లభ్యమవుతోంది.

కర్మను, కర్త స్థానంలోకి తీసుకొచ్చి, వాక్యంలో ప్రధాన విషయంగా చెప్పటం:

“మాదిగాయిన పీన్గెని సూడొచ్చిన జనం మీకన్నాయం జరిగింది” (కక్క:79)

“కాళోజీ ఆధ్వర్యంల వరంగల్లుల తెలంగాణా విమోచనోద్యమ సమితి సదస్సు జరిగింది” (స.హై.:62)

“సభకు వచ్చిన వేలాది మంది ప్రజలచేత తెలంగాణా సాధించి తీరుతామని ప్రతిజ్ఞలు చేయించినారు” (స.హై.:71)

లంబాడీల చేత నేరం ఒప్పించకుంటే తనను ఒట్టి చాతకానివాడంటుంది సర్కారు” (చి.దే.:75)

“కంకణాల చేత నీళ్ళయ్యి నీలమ్మ” (వొయినం:38)

“రాజు తన ప్రజల చేతనే పూజింపబడుతాడుగాని” (జె.యి.:3)

*****

# 8. ముగింపు

## 8.1. పరిశోధనలో గమనించిన ప్రధాన అంశాలు

తెలంగాణ ప్రాంత మాండలికాన్ని వెలికితీసి, తెలుగు భాష పరిపుష్టికి సహకరించే పరిశోధన చేసి వెల్లడించడానికి భాషా వైవిధ్యాన్ని విశ్లేషించటానికి 'తెలంగాణ మాండలిక నవలలు : భాషాపరిశీలన' అనే పరిశోధనాంశాన్ని ఎంచుకున్నాను. మరో ముఖ్య కారణం, 'వేముల ఎల్లయ్య 'కక్క' నవల: భాషా వైవిధ్యం' అనే నా ఎం.ఫిల్ పరిశోధన వ్యాసంలో కేవలం నామరూప విజ్ఞానాన్ని మాత్రమే అనుశీలించాను. మిగతా భాషాంశాలను కూడా పరిశీలించాలనే ఉద్దేశంతో ఈ పరిశోధన కొనసాగించాను. తెలంగాణా రాష్ట్రాన్ని ప్రధాన యూనిట్‌గా తీసుకొని ప్రధాన మాండలిక భేదాలను ప్రతిబింబించే ఆయా మాండలిక నవలలను మాత్రమే ఈ పరిశోధనకు స్వీకరించాను. ఏడు అధ్యాయాలుగా విభజించి పరిశోధన చేసి రాసిన ఈ పరిశోధన వ్యాసంలోని అంశాలను ఇక్కడ సంక్షిప్తంగా పేర్కొన్నాను. పరిశోధన ఫలితాల్లో ప్రధానమైన విషయాలనే ఇక్కడ క్రోడీకరించాను.

**పరిచయం (Introduction)**

ఇందులో పరిశోధనాంశ వివరణ, పరిశోధన గ్రంథ రచన–ప్రధాన ఆధార గ్రంథాలు, పరిశోధన గ్రంథ రచన–అనుసరించిన ప్రణాళిక, ప్రస్తుత పరిశోధన గ్రంథ లక్ష్యం/ప్రయోజనాలు, వర్ణ విధేయ లిపి పట్టిక మొదలైన విషయాలు వివరింపబడ్డాయి.

**మొదటి అధ్యాయం-తెలంగాణ మాండలిక నవలా సాహిత్యం**

ఈ అధ్యాయంలో నవలల్లో మాండలికం మొదలైన తీరు, కారణాలు, మాండలిక నిర్వచనాలు, తెలంగాణ సాహిత్యంలో మాండలికాల ప్రయోగం, తెలంగాణ మాండలిక నవలా వికాసం (మాండలిక, సంభాషణాత్మక మాండలిక నవలలు), అదే విధంగా మాండలిక రచనలు, పరిశోధనలు–ఆవశ్యకత మొదలైన అంశాలను పేర్కొనడమైంది.

**రెండో అంధ్యాయం-వర్ణ విజ్ఞానం**

భాషాంశాలను వర్ణ స్థాయిలో పరిశీలించే అధ్యాయం 'వర్ణ విజ్ఞానం'లో వర్ణ వ్యవస్థలో వ్యంజనాలు, స్వరాలను గుర్తించి వర్ణాల మధ్య భేదక వ్యాప్తి, సవర్ణవ్యాప్తి, వర్ణ వ్యాప్తిని పేర్కొన్నాను. పదాది, పద మధ్య సంయుక్త హల్లులు, రెండు హల్లుల సంయుక్తత, మూడు

హల్లుల సంయుక్తత, వర్ణాంతరత, ధ్వని పరిణామాలు, వర్ణ సమీకరణం మొదలైన అంశాలను పరిశీలించడమైంది.

**మూడో అధ్యాయం-సంధి విజ్ఞానం**

ఇందులో 'సంధి విజ్ఞానం'లో సంధి నిర్వచనం, సంధులలో భేదాలైన అంతస్సంధి, బాహ్యసంధి, బాహ్యసంధిలోని అచ్సంధి, హల్సంధి మొదలైన అంశాలను వివరించబడ్డాయి.

**నాలుగో అధ్యాయం- నామ విజ్ఞానం**

నామ ప్రాతిపదికలు పేర్కొని, దేశ్య నామాలు, ఆదాన నామాలు, లింగం, వచనం, మాన్యత, ఔపవిభక్తిక రూపాలు, విశేషణాలు, సర్వనామాలు, సంఖ్యావాచకాలు, సమాస నిర్మాణం వంటి వాటిని ఈ అధ్యాయంలో చర్చించాను.

**అయిదో అధ్యాయం-క్రియా విజ్ఞానం**

క్రియా విజ్ఞానంలో క్రియ నిర్వచనం, క్రియా ప్రాతిపదికల వర్గీకరణ మొదలైనవి విపులీకరించబడ్డాయి.

**ఆరో అధ్యాయం-పదకల్పకావ్యయాలు**

పదకల్పకావ్యయాలు'లో పదకల్పకావ్యయాల నిర్వచనం, అందులోని రకాలైన ఏవార్థకం, ప్రశ్నార్థకం, సందేహార్థకం, కిలార్థకం, సంబోధనార్థకం మొదలైనవి చర్చించబడ్డాయి.

**ఏడో అధ్యాయం-వాక్య విజ్ఞానం**

వాక్య నిర్వచనం, వాక్యభేదాల్లోని స్వరూప విభాగం, స్వభావ విభాగం మొదలైనవి వివరించబడ్డాయి.

**అనుబంధాలు**

పరిశోధనలో లభించిన అదనపు సమాచారాన్ని అనుబంధాలుగా కూర్చాను. అనుబంధం-1లో జాతీయాలు/సామెతలు, వాటి వివరణలు, గ్రంథ పుట సంఖ్యలతో సహా పేర్కొన్నాను.

అనుబంధం-2లో పరిశోధన సంబంధిత మూలాధారాలైన నవలా రచయితల ఇంటర్వ్యూ (ప్రత్యక్ష/పరోక్ష) లను చేర్చాను.

అనుబంధం–3లో పరిశోధనకు ఎంచుకున్న తొమ్మిది మాండలిక నవలల్లోని మాండలిక పదాలను సేకరించాను. వాటిని అకారాది క్రమంలో కూర్చి వాటికి అర్థాలను ఇవ్వడమే గాకుండా, వ్యాకరణ వర్గాలు, ప్రయోగ వాక్యం, నవలల్లోని పుట సంఖ్య మొదలైన వివరాలను పొందుపర్చడమైంది.

## 8.2 పరిశోధన ఫలితాలు

తెలంగాణ మాండలిక నవలల్లోని (ఎంపిక చేసిన తొమ్మిది నవలలు) భాష ఆధారంగా చేసుకొని మాత్రమే ఈ పరిశోధన కొనసాగింది. ఇది ఈ గ్రంథ పరిమితి. పరిశోధనలో పరిశీలించిన ప్రధానమైన ఫలితాలను అధ్యాయాల వారీగా పేర్కొన్నాను.

**మొదటి అధ్యాయం-తెలంగాణ మాండలిక నవలా సాహిత్యం**

1. నవలల్లో మాండలికం మొదలైన తీరు, కారణాలు, మాండలిక నిర్వచనాలు, తెలంగాణ సాహిత్యంలో మాండలికాల ప్రయోగం మొదలైన విషయాలు పేర్కొనబడ్డాయి.
2. తెలంగాణ మాండలిక నవలా వికాసం (మాండలిక, సంభాషణాత్మక మాండలిక నవలలు), అదే విధంగా మాండలిక రచనలు, పరిశోధనలు–ఆవశ్యకత మొదలైన అంశాలను పేర్కొనడమైంది.

**రెండో అంధ్యాయం-వర్ణ విజ్ఞానం**

3. తెలంగాణ మాండలిక నవలల్లోని భాషలో 33 వ్యంజనాలు, 10 స్వరాలు కలిపి మొత్తం 43 వర్ణాలున్నాయి. (చూ.2.1:37, 2.2:38).
4. తెలుగులో ‘ఐ, ఔ’ సంధ్యచ్చులు కావు. అయ్, అవ్ లతో తుల్యమే అయినా వీటిని సంధ్యచ్చులుగా పరిగణించరు. ఇలా భాషావేత్తల అభిప్రాయాలు పరిశీలించిన మీదట దేశ్య రచనల్లో అయి, అవులకూ; ‘ఐ, ఔ’ లకూ మధ్య అర్థభేదకత లేదని తెలుస్తుంది. కనుక ‘ఐ, ఔ’ లను స్వరాల్లో పేర్కొనలేదు. వీటి పర్యాయత తెలంగాణ మాండలిక నవలల్లో గమనించడమైంది. (చూ.2.3:38)

5. తెలంగాణ మాండలిక నవలల్లోని భాషలో పదాదిన /ఇ, ఈ, ఎ, ఏ/లు [యి, యీ, యె, యే] లను సవర్ణాలుగా కలిగి ఉన్నాయి. అదే విధంగా / ఉ, ఊ, ఒ ,ఓ/లు [వు, వూ, వొ, వో]లను సవర్ణాలుగా కలిగి ఉన్నాయి. (చూ.2.5.1:42)

6. తెలంగాణ మాండలిక నవలల్లోని భాషలో పదాది సంయుక్త హల్లుల్లో క, గ, జ, త, ద, శ కార హల్లుల సంయుక్తత తప్ప మిగతా హల్లుల సంయుక్తత లేదు (చూ.2.6.1.1:47). మూడు హల్లుల సంయుక్తత 'ఇ, న, స' కార హల్లులలో తప్ప మిగతా హల్లులలో కనిపించదు. ఉదా: సంద్ర, అంద్కని, తాపీమేస్త్రీ (చూ.2.6.1.10.2:72)

7. తెలంగాణ మాండలిక నవలల్లో ధ్వన్యోచ్చారణ సందర్భంగా అర్థభేదాన్ని పాటించకుండా ఒకే వర్ణానికి వివిధ ఉచ్చారణ భేదాలు ఉన్నట్లు తెలుస్తుంది. (చూ.2.7:78)

8. తెలంగాణ మాండలిక నవలల్లో హల్లుల వర్ణాంతరత 'శ-/స-, న-/మ-, డ-/ద-, -య/-వ, -ట-/-స-, -ర-/-ల, -గ-/-ద-, ద-/న-' ల మధ్య కన్పిస్తుంది. (చూ.2.7.3:80). అదే విధంగా ద్విరుక్త, అద్విరుక్త అంతరత 'ద్ద/ద, న్న/న, ప్ప/ప, ర్ర/ర, ల్ల/'ల ల మధ్య కన్పిస్తుంది. (చూ.2.7.4:81).

9. ధ్వని పరిణామాల్లో కొన్నిచోట్ల పద మధ్య, పదాంత వర్ణాలకు లోపం వచ్చి, తత్పూర్వ హ్రస్వాలు దీర్ఘాన్ని పొందడం. మరికొన్ని పదాల్లో పదమధ్య హ కారం లోపించి, తత్పూర్వ హ్రస్వానికి దీర్ఘం రావడం కనిపిస్తుంది. (చూ.2.8:82)

10. తెలంగాణ మాండలిక నవలల్లో అగ్రాగమాలుగా 'ఇస్కూలు' లాంటి స్థానికీకరణ పొందిన అన్యదేశ్యరూపం కన్పిపిస్తుంది. (చూ.2.8.8:87)

**మూడో అధ్యాయం-సంధి విజ్ఞానం**

11. మాండలికంలో ఉండే త్వరితోచ్చారణ లక్షణంవల్ల చాలా విరళంగా ధ్వనుల మార్పులు జరగటం సహజం. ఆ విశేషాలను హల్సంధిలో చూడవచ్చు. (చూ.3.2.2:102)

**నాలుగో అధ్యాయం- నామ విజ్ఞానం**

12. ప్రాథమిక (నిష్పన్న) నామాల్లో లింగవచన ప్రత్యయాలు చేరని నామ ప్రాతిపదికలు మహతీతర అమహద్వాచకాలుగా దోతి, సీకు, గెంజి, గొంగడి, సాలె వంటివి తెలంగాణ మాండలిక నవలల్లో కన్పిస్తాయి. (చూ.4.1.1:108)
13. తెలంగాణ మాండలిక నవలల్లో ఉర్దూ, పర్షో అరబిక్ పదాలు ఎక్కువగా కన్పిస్తాయి. ఆయా భాషా పాలకులు అధికార భాషగా అమలు చేయడం వల్ల తెలంగాణ ప్రాంతంలో ఉర్దూ ప్రభావం అధికంగా కన్పిస్తుంది. అధిక శాతం ఆదాన పదాలు తెలంగాణలో స్థానికీకరణను పొందాయి. (చూ.4.2.1:124)
14. 'బిడ్డ' అనే సంబోధన వాచకాన్ని మహన్మహతీ వాచకాలకు (ఉభయ లింగాలకు) తెలంగాణ మాండలిక నవలల్లో వాడటం కన్పిస్తుంది. (చూ.4.3.1.3:131)
15. తెలంగాణ మాండలిక నవలల్లో '–ండ్లు' అనే ప్రాచీన బహువచన ప్రత్యయం 'కోడండ్లు, పోరగండ్లు, గొంగండ్లు' మొదలైన రూపాల్లో నేటికీ నిలిచి ఉంది. (చూ.4.4.1.3:135)
16. తెలంగాణ మాండలిక నవలల్లో 'చేయి' అనే మాటకు బహువచన ప్రత్యయం '–లు' చేరడం వల్ల 'తు' ఆగమంగా వచ్చి 'చేతులు/సేతులు' మారిన రూపం కనబడుతుంది. (చూ.4.4.1.4.5:140)
17. వచనంలో నిత్య బహువచనాంతాలుగా సంబార వాచకాలైన 'వొడ్లు, ఉల్వలు, జొన్నలు' మొదలైనవి కన్పిస్తాయి. (చూ.4.4.2:148)
18. భాషావేత్తలు పేర్కొన్న '–ఇ, –టి, –తి, –ంటి, –ని, అటి, –ఇటి, –అ' అనే ఔపవిభక్తులతోపాటు తెలంగాణ మాండలిక నవలల్లో '–ఆని' అనే ఔపవిభక్తికం కూడా కనబడుతుంది. (చూ.4.6.1.7:154)
19. తెలంగాణ మాండలిక నవలల్లో '–తోటి, –తోన, ~తోని' అనే తృతీయా విభక్తి ప్రత్యయాలు, '–కొరకు, –కోసం' అనే చతుర్థీ విభక్తి ప్రత్యయాలు, '–నుంచి, –నుండి, –కంటె, –కన్న' అనే పంచమీ విభక్తి ప్రత్యయాలు, '~ల, ~ల్ల, ~లె, –న, –లోపట, –లోపల' అనే సప్తమీ విభక్తి ప్రత్యయాలు ఇదే కారకార్థంలో ప్రవర్తిల్లే సంప్రదాయ ప్రత్యయాల కంటే ప్రత్యేకంగా కన్పిస్తున్నాయి. (చూ.4.6.3:154)

20. నిర్దేశక సర్వనామాల్లో పదాద్యక్షరంగా వచ్చే 'అ, ఆ, ఇ, ఈ' లు తెలంగాణ మాండలిక నవలల్లో 'గ, గా, గి, గీ' లుగా మారటం కన్పిస్తుంది. (చూ.4.8.1.3:174)

21. తెలంగాణ మాండలిక నవలల్లో ఉచ్చారణ వైవిధ్యంవల్ల ఒకే పదానికి అనేక రూపాంతరాలు కన్పిస్తాయి. 'ఒకటి' అనే ప్రాథమిక సంఖ్యావాచకానికి లింగ భేదంతో రూపాంతరాలు కన్పిస్తున్నాయి. (చూ.4.9.1.1:190)

22. తెలంగాణ మాండలిక నవలల్లో బహుత్వ బోధక మనుష్యవాచక సంఖ్యావాచకాలను తెలిపే '-గురు, -మంది' అనే ప్రత్యయాలు వరుసగా మూడు అంకెల నుంచి మొదలవుతున్నాయి. అలాగే 'ఇన్నూరు' వంటి రూపాలు కూడా కన్పిస్తున్నాయి. (చూ.4.9.1.2:191, 4.9.2.2:194)

23. 'పుట్టి, తూము, కుంచె' మొదలైన నామాలకు 'ఎడు' ప్రత్యయం చేరి పరిమాణాన్ని సూచించే విశేషణంగా మారుతుంది. ఉదా. 'పుట్టెడు, తూమెడు, కుంచెడు' వంటి రూపాలు తెలంగాణ మాండలిక నవలల్లో కన్పిస్తున్నాయి. (చూ.4.10.2.5:200)

**అయిదో అధ్యాయం-క్రియా విజ్ఞానం**

24. తెలుగులో ప్రవర్తిల్లే '-ఇంచు' ప్రత్యయంతోపాటు తెలంగాణ మాండలిక నవలల్లో -ఇయ్యి, -ఇచ్చు' అనే ప్రేరణార్థక ప్రత్యయాలు చేరి ప్రేరణార్థక క్రియారూపాలు ఏర్పడతాయి. (చూ.5.1.2.2:209). ఈ ప్రత్యయాలు సిద్ధ, సాధ్య సకర్మక క్రియా ప్రాతిపదికలకు కూడా చేరతాయి. (చూ.5.1.1.1.1:206)

25. సంయుక్త క్రియా ప్రాతిపదిక ఏర్పడే క్రమంలో వర్తమాన అసమాపక క్రియాధాతువుకు ఆత్మార్థకంలో '-తు/-తూ' ప్రత్యయాలతోపాటు '-కుంటు/~కుంట, -అంగ' అనే శత్రర్థక ప్రత్యయాలు చేరుతున్నాయి. (చూ.5.1.3.1:210)

26. ధాతువుపై '-అక' ప్రత్యయంతోపాటు '-అకుండ' ప్రత్యయం చేరడంవల్ల వ్యతిరేక అసమాపక సంయుక్తా క్రియా రూపాలు తెలంగాణ మాండలిక నవలల్లో కన్పిస్తున్నాయి. (చూ.5.1.3.3:211)

**ఆరో అధ్యాయం-పదకల్పకావ్యయాలు**

27. తెలంగాణ మాండలిక నవలల్లో ఏవార్థక పదకల్పం '–ఏ' తోపాటు '–నే' (చూ. 6.2.1:214), ప్రశ్నార్థక పదకల్పం '–ఆ' తోపాటు '–నా' (చూ.6.2.2:217) కూడా కన్పిస్తున్నాయి.

28. తెలంగాణ మాండలిక నవలల్లో సంబోధనార్థక మర్యాదపూర్వకాలలో 'నాయినా, బిడ్డా', అమర్యాదపూర్వకాలలో 'ఏయ్, పోరీ, బే' వంటి పదకల్ప రూపాలు కన్పిస్తున్నాయి. (చూ.6.2.5:221),

**ఏడో అధ్యాయం-వాక్య విజ్ఞానం**

29. నిర్బంధ వాక్యాల్లో నిర్బంధార్థకతను వ్యక్తంచేసే '–ఆలి, –వాలి' ప్రత్యయాలతోపాటు '–ఆలె, –వాలె' వంటి రూపాంతరాలు కూడా తెలంగాణ మాండలిక నవలల్లో కన్పిస్తున్నాయి. (చూ.7.3.4:240)

**అనుబంధాలు:**

1. తెలంగాణ మాండలిక నవలల్లో లభించిన 'ఇకారం దప్పినోడు దుకానం బెట్టినట్లు', 'ఒడిసెల రాయితీర్గ', 'గంతకు తగ్గ బొంతని దేవ్లాడొద్దురా', 'యీపుల పాపాయిలేప్తడు' వంటి జాతీయాలు పేర్కొనడమైంది. (చూ.అనుబంధం–1:255)

2. పరిశోధనకు ఎంచుకున్న తొమ్మిది నవలలను రాసిన రచయితల జీవిత విశేషాలు, రచనలు, మాండలిక రచనలపై వారి అభిప్రాయాలను (చూ.అనుబంధం–2:265) గమనించవచ్చు.

3. తెలంగాణ మాండలిక నవలల్లో లభించిన మాండలిక పదజాలాన్ని సేకరించడమైంది. ఇవి తెలుగు సమగ్ర నిఘంటువు తయారీకి ఉపయుక్తమౌతాయి. వీటిని అనుబంధం–3గా కూర్చడమైంది. (చూ.అనుబంధం–3:287)

*****

# అనుబంధం-1

## జాతీయాలు, సామెతలు

భాషలో సామెతలు, జాతీయాలు అర్థపరంగా విశేషంగా పనిచేస్తుంటాయి. నిర్మాణపరంగా చూస్తే సామెతలు వాక్య స్థాయిలోనూ, జాతీయాలు కేవలం పదబంధ స్థాయిలోనూ కనిపిస్తాయి. సామెతల్లో చెప్పదలుచుకున్న విషయాన్ని పోలికతో చెప్పటం ఎక్కువగా కనిపిస్తుంది. జాతీయాల్లో ఈ విధానం తక్కువ. వక్త చెప్పదలుచుకున్న విషయాన్ని అత్యంత ప్రతిభావంతంగానూ, సౌందర్యాత్మకంగానూ, చమత్కారంగానూ వ్యక్తీకరించడానికి జాతీయాలు ఉపయోగపడతాయి. "జాతీయానికి చమత్కారం, నుడికారం, నుడిగట్టు, పలుకుబడి, భాషీయం అనే పర్యాయ పదాలున్నాయి. ఆంగ్లంలో 'Idiom', హిందీలో 'ముహావర్' సమానార్థకాలు" (విజయలక్ష్మి, మూలె. 1999: అభిహారికం.i) ప్రజల అస్తిత్వాన్ని, ఆత్మ సౌందర్యాన్ని పుక్కిట పట్టినవి జాతీయాలు. ఇది ప్రజల ఆచార వ్యవహారాలను, సమాజ నిమ్నోన్నత స్థితులను, కట్టుబాట్లను ప్రతిబింబిస్తాయి. పదబంధాల స్థాయిలో ఉన్న ఈ జాతీయాలు వాచ్యార్థాన్నీ, లక్ష్యార్థాన్ని ఏకకాలంలో ప్రతిఫలిస్తాయి. తద్భాషతో అంతగా పరిచయంలేని వారు కేవలం వాచ్యార్థాన్ని మాత్రమే గ్రహించటం వల్ల అర్థావగాహన లోపించి అయోమయానికి గురవుతారు. కనుక ఒక భాష నేర్చుకోవడమనేది ఆ భాషలోని జాతీయాలను, సామెతలను నేర్చుకోవడం, వాటిని ప్రయోగించడం/వ్యవహరించడంతో పరిపుష్ఠవుతుంది. తెలంగాణ మాండలిక నవలల్లోని భాషలో ప్రయోగించబడిన జాతీయాలు, సామెతలు కొన్నింటిని ఈ కింద వివరించడమైంది.

1. అత్తలమీని కోపాలు దుత్తలమీన తీసినట్టుగ (కొలిమి.:140)

   వివరణ: అత్తలమీద కోపం వస్తే ఆమెను తిట్టలేక జంతువులమీదనో, వస్తువులమీదనో పెట్టి తిడుతుంటారు. ఈ సందర్భంలో ఈ సామెతలను వాడుతుంటారు.

2. అయ్యకు బుద్దిరాదు మనకు సావురాదు (కొలిమి.:135)

వివరణ: అయ్య తాగి సంసారం నాశనం చేస్తుండు. మనం చచ్చినా ఒక్కటే బతికినా ఒక్కటే, అని అతనికి బుద్దిరాదు మనకు సావు రాదు అని వాడతారు.

3. అవద్దమాడిన అతికినట్టుండాలె (కొలిమి.:95)

వివరణ: అబద్ధం ఆడితే ఇతరులకు తెలియకుండా ఆడాలి. లేకుంటే అబద్ధమాడినట్లుగా గుర్తిస్తారని అర్థం. (మాటల్లో అబద్ధాన్ని ఉపయోగించినా ఇతరులకు తెలియకుండా ఆడాలి. లేకుంటే అబద్ధమాడినట్లుగా గుర్తిస్తారని అర్థం.

4. అవ్వతోడు (కొలిమి.:141)

వివరణ: ఏదైనా విషయం ఇతరులకు చెప్పేటప్పుడు వారు మనల్ని నమ్మటం లేదు అనుకున్నపుడు అమ్మతోడు/అవ్వతోడు అని వాడతారు. అమ్మమీద ప్రమాణం చేసి అబద్ధమాడాల్సిన పనిలేదు అని ఇతరులను నమ్మించడానికి ప్రయత్నించేటప్పుడు వాడే నుడికారం ఇది.

5. ఆటకోయిలోడు (కక్క:10)

వివరణ: ఆటలాడే వయసు దాటని పిల్లగాడు అల్లరిగా చేసే పనులను సూచిస్తూ దీనిని వాడతారు.

6. ఇంత బతుకు బతికి ఇంటెన్క చచ్చినట్టు (ఆ.పి.:39)

వివరణ: గొప్పగా బతికి కూడా పెద్దరికం లేకపోవడం, ఎవరు పట్టించుకోని సందర్భాల్లో దీనిని వాడతారు.

7. ఇకారం దప్పినోడు దుకానం బెట్టినట్లు (వొయినం:58)

వివరణ: చేతగాని పనిని చేస్తున్నప్పుడు, సామర్థ్యానికి మించి పని మెదలుపెట్టినప్పుడు దీనిని వాడతారు.

8. ఇప్పకు తొర్రబుట్టినట్టు (ఆ.పి.:59)

వివరణ: ఏదైనా విషయం గురించి తదేకంగా ఆలోచిస్తుంటే దీనిని వాడతారు. ఇప్పచెట్టుకు తొర్ర ఎలాగైతే పుడుతుందో అదే విధంగా ఇది జరుగుతుందని అర్థం.

9. ఇల్లుగాలొకడేడిత్తే ముండకోసం ముసలోడేడిసిండట (కొలిమి.:61)

వివరణ: ఒకరు ఏదైనా బాధలో ఉంటే మరొకరు అతనికి సంబంధంలేని, సంతోషకరమైన విషయం చెప్తే అతనికి కోపం వస్తుంది. అటువంటి సందర్భంలో దీనిని వాడతారు.

10. ఉడుంపట్టు (ఆ.పి.:7)

వివరణ: ఏదైనా పని మెదలు పెట్టిన తర్వాత ఎన్ని ఆటంకాలు ఎదురైనా పట్టువిడవక చేసినపుడు 'ఉడుంపట్టు' అంటారు. దానితో పోలిక చెప్పే సందర్భంలో దీన్ని వాడతారు.

11. ఊపర్ షేర్వానీ అందర్ పరేషానీ (స.హై.:200)

వివరణ: పైకి గంభీరంగా ఉన్నా, లోపల మాత్రం ఆందోళన ఉందని అర్థం. పైన పటారం, లోన లొటారం అని కూడా అంటారు.

12. ఎంట్రుకలున్న కొప్పు ఎటు ముడిచినా బాగనే ఉంటది (ఆ.పి.:81)

వివరణ: అవకాశం, డబ్బు ఉన్నవాళ్ళు ఏ పని చేసినా మంచిగానే ఉంటుందని అర్థం.

13. ఏకు మేకై పోయింద్రు (స.హై.:35)

వివరణ: ఒకరి వద్ద ఆశ్రయం పొంది, అతను చేసే పనిలో తనను కూడా నిష్ణాతున్ని చేసిన వారికి ఎదురు తిరిగి, అతన్ని లెక్క చేయడు. అలాగే గౌరవం కూడా ఇవ్వడు. అటువంటి సందర్భాల్లో దీన్ని వాడతారు.

14. ఒడిసెల రాయితీర్గ (కొలిమి.:150)

వివరణ: వడిసెల గుండును మంచెమీది నుండి తోలు సాధనంలో పెట్టి, చేతితో రాయి తిప్పి దూరంగా విసరడం. దీన్ని విసిరినపుడు పంటలపై వాలిన పిట్టలు లేచిపోతాయి. కాని దెబ్బ తగలదు. ఇది వేగంగా వెళ్తుంది కాబట్టి దెబ్బ తగిలితే మాత్రం చావు తప్పదు. కనురెప్పపాటులో వేగంగా పరుగెత్తినవాన్ని ఒడిసెల రాయితీర్గ అంటారు.

15. కట్టమో నిట్టూరమో (వొయినం:38)

వివరణ: ఏదైనా పని చేయాలని నిశ్చయించుకున్నపుడు కష్టమైనా, నిందలు పడినా, లోకం నానా రకాలుగా వ్యాఖ్యానించిన బయపడవద్దని చెప్పే సందర్భాల్లో దీన్ని వాడతారు.

16. కల్లానమొచ్చినా కక్కొచ్చినా ఆగయి (వొయినం:23)

వివరణ: వివాహం జరగాల్సిన సమయం వచ్చినపుడు కచ్చితంగా జరుగుతుంది. ఎవరు ఆపలేరు. అదే విధంగా వాంతులు (కక్కు) వచ్చినపుడు కూడా ఎవరు ఆపలేరు. ఎదైనా పని జరిగే సమయం ఆసన్నమైనపుడే జరుతుందని చెప్పే సందర్భంలో దీన్ని వాడతారు.

17. కాకి గోలనట (స.హై.:133)

వివరణ: తెల్లవారుజామునే కాకులన్నీ మందగా కావు, కావుమని అరుస్తాయి. కాకిగోల భరించరానిదిగా ఉంటుంది. అదే విధంగా ఇంటిలో ఎవరైనా చాలా గట్టిగా వ్యవధానం లేకుండా అరిస్తే దానిని కాకిగోల అని నిందించే సందర్భంలో దీన్ని వాడతారు.

18. కుండలోంచి కుడుకలు రాలినట్టు (ఆ.పి.:6)

వివరణ: కుండలోనుంచి కుడకలు వేగంగా రాలుతాయి. కనుక రైల్లో నుంచి జనాలు ఒక్కసారిగా దిగుతున్నపుడు, ఇటువంటి అనేక సందర్భాల్లో కూడా దీన్ని వాడతారు.

19. కుక్క బతుకు బతికిన బిడ్డా (ము.ప.:155)

వివరణ: కుక్క ఎక్కడ తింటుందో, ఎక్కడ పడుకుంటుందో తెలియదు. అలాగా బతికిన విధానాన్ని తెలిపే సందర్భంలో దీన్ని వాడతారు.

20. కుక్కల తాకులాట బెట్టిచ్చినట్టు (కొలిమి:58)

వివరణ: కుక్కలకు ఏదైనా పదార్థం వేసినపుడు రెండుమూడు కుక్కలు ఉన్నపుడు అవి కొట్లాడుకుంటాయి. ఎవరి మధ్యనైనా అనవసరంగా గొడవలు జరుగుతున్న సందర్భంలో దీన్ని వాడతారు.

21. కుక్కలు సింపిన ఇత్తారోలె (కొలిమి.:71)

వివరణ: మనమీద ఎవరైనా ధనవంతులు, ఎక్కువ కులాలవాళ్ళు నానా ఇబ్బందులు పెట్టినపుడు ఏం జరుగుతుందో అర్థంకాదు. కనుక జీవితం కుక్కలు చింపిన విస్తరి ఎలాగైతే ఉంటుందో అలాగే జీవితం అయిందని చెప్పే సందర్భంలో దీన్ని వాడతారు.

22. కుక్కిన పేను (ఆ.పి.:71)

వివరణ: ఎవరైనా గర్వంతో ఉరుకులాడుతుంటే, దానిని అణచినపుడు కుక్కిన పేనువలే పడి ఉంటారు అని చెప్పే సందర్భంలో దీనిని వాడతారు.

23. కొండంత బరువు (ఆ.పి.:122)

వివరణ: మానసికంగా చాలా సమస్యలు, బాధ్యతలు ఉన్న సమయంలో పరిష్కారం దొరికే మాట విన్నపుడు కొండంత బరువు తగ్గినట్లుగా భావించే సందర్భాల్లో దీన్ని వాడతారు.

24. కొత్త బిచ్చగాడు పొద్దెరుగడు కదా (ఆ.పి.:24)

వివరణ: ఉన్నట్టుండి ఏదైనా ఊహించనిది తారసపడితే తట్టుకోలేని ఆనందం ఉంటుంది. ఆ సమయంలో దీనిని వాడతారు. కొత్తగా అడుక్కునే బిచ్చగాడు ఆనందంతో రోజంతా అడుక్కుంటూనే ఉంటాడు అని పోలిక చెప్పే సందర్భంలో దీనిని వాడతారు.

25. కోమటోడు సేతులు ముంగట బెట్టుకొని కూకుంటె ఎల్తదా" (కొలిమి.:141)

వివరణ: కోమటివారు క్రయవిక్రయాలు చేయకుండా ఉంటే వారికి ఉనికే ఉండదు. కనుక కొనటం, అమ్మటం చేస్తూనే ఉంటారు. ఇలాంటి సందర్భాలలో దీన్ని వాడతారు.

26. గంతకు తగ్గ బొంతని దేవ్లాడొద్దురా (కక్క:24)

వివరణ: వివాహాది సంబంధాలు చూసేటప్పుడు ఎవరికి దగ్గ సంబంధం వారికి చూడాలి. అంటే ఎవరికి కుదిరే సంబంధాన్ని వారికి చూసే సందర్భాల్లో దీన్ని వాడతారు.

27. గద్ద తన్నుకపోయింది (కొలిమి.:112)

వివరణ: అల్ప వర్గాలపై ఆధిపత్యం వహించే వర్గాలు దాడి చేసి ఏదైనా లాక్కున్నపుడు గద్ద తన్నుకుపోయింది అని అంటారు. ఎందుకంటే చిన్నచిన్న కోడిపిల్లలను గద్ద ఎత్తుకుపోతుంది కాబట్టి దీనిని పోలికగా చెప్పే సందర్భంలో దీన్ని వాడతారు.

28. గాలికి బోయే కంప ముడ్డికి తలుక్కుంటది (కొలిమి.:80)

వివరణ: తనకు అవసరం లేని దానిలోకి దూరితే తనమీదనే నిందపడుతుంది. కనుక అనవసర విషయాల జోలికి వెళ్ళవద్దని చెప్పే సందర్భంలో దీన్ని వాడతారు.

29. చేసిన పాపం గోశిల పెట్టుకుని కాశికి వోయినా, గయకు వోయినా లాభం లేదు (ఆ.పి.:67)

వివరణ: పాపాలు, అన్యాయాలు చేసేటివన్ని చేసి ఎన్ని పూజలు చేసినా ఫలితం లేదని చెప్పే సందర్భంలో దీన్ని వాడతారు.

30. తగువుజెప్పు మారాజాంటే తల్లీ పిల్ల నాదేనన్నడట (జె.యి.:15)

వివరణ: పరిష్కారం/సలహా ఇవ్వమని అడిగితే తాను అనుకున్నది కాకుండా, తనకు ఇబ్బంది అనిపించేది చెప్పే సందర్భంలో దీన్ని వాడతారు.

31. దానే దానే పే లిఖా హై! ఖానేవాలే కా నామ్ (స.హై.:44)

వివరణ: ఆహార గింజలమీద తినేవారిపేరు రాసి ఉంటుందని అర్థం. ఎందుకంటే ఏదైనా తినే ఆహారం అయిపోయే ముందు పోయి మనం తిన్నపుడు, వాటిమీద మనపేరు రాసి ఉంది అని చెప్పే సందర్భంలో దీన్ని వాడతారు.

32. దిక్కులేని పచ్చులే (వొయినం:39)

వివరణ: తల్లిదండ్రులు, నా అన్నవాళ్ళు ఎవరూ లేకుంటే వారిని దిక్కులేని పక్షులతో పోల్చే సందర్భంలో దీన్ని వాడతారు.

33. ఊపర్ షేర్వానీ అందర్ పరేషానీ (స.హై.:200)

వివరణ: పైకి గంభీరంగా ఉన్నా, లోపల మాత్రం ఆందోళన ఉందని అర్థం. పైన పటారం, లోన లొటారం అని కూడా అంటారు.

34. నక్కకూ నాగలోకానికున్నంత తేడా (ఆ.పి.:130)

వివరణ: గొప్ప మనిషికి, సాధారణ మనిషికి తేడాను చెప్పే సందర్భంలో దీనిని వాడతారు.

35. నక్కజిత్తులమారోల్లు (కొలిమి.:90)

వివరణ: నక్కకు చాలా తెలివి ఉంటుంది. ఎప్పుడు ఏం చేస్తుందో ఊహించలేం. అలాగే తెలివిమంతుడిని, మాటకారిని నక్కజిత్తులమారి అని చెప్పే సందర్భంలో దీన్ని వాడతారు.

36. నడుమంత్రపేశాలు (జె.యి.:6)

వివరణ: అవకాశాలు, సామర్థ్యం లేని పనులు మధ్యలో మొదలు పెట్టినపుడు ఈ జాతీయం వాడతారు.

37. నల్లికుట్ల ఏడుపులేడుత్తండు (కొలిమి.:95)

వివరణ: నల్లికుట్లు అంటే ఏమి తెలియని నంగనాసి లాగా ఉండటం. చేసే పనులన్ని చేసి అమాయకుడిలాగా నటిస్తూ ఏడ్చే సందర్భాల్లో దీన్ని వాడతారు.

38. నీ కాలుకు మన్నంటనీయకుంట నడుపుతడు (జె.యి.:15)

వివరణ: ఏ కష్టం చేయనీయకుండా మంచిగా చూసుకుంటాను, కాపాడతాను అని చెప్పే సందర్భంలో దీన్ని వాడతారు.

39. నోరు చల్లగుంటె ఊరు చల్లగుంటది (ఆ.పి.:11)

వివరణ: నోరు జారకుండా అందరితో సఖ్యంగా, మర్యాదగా మెలిగితే ఊరి జనం కూడా మనతో అలాగే ఉంటారు అని చెప్పే సందర్భంలో దీన్ని వాడతారు.

40. పిడాత సచ్చిండు (కక్క:84)

వివరణ: పిడాత అంటే పిడుగుపాటు అని అర్థం. పిడుగు పడి చనిపోయినవారిని పిడాత సచ్చిండు అంటారు. పిడుగు అనుకోకుండా హఠాత్తుగా పడుతుంది కాబట్టి ఎవరైనా అకస్మాత్తుగా, హఠాత్తుగా చనిపోయినపుడుకూడా దీన్ని ఉపయోగిస్తారు.

41. పుట్టి బుదారం గాని పోరగాండ్లు మీరు ఎన్నేండ్లు బతికినా గీఎట్టి తప్పదు (కొలిమి.:152)

వివరణ: వయస్సు తక్కువగా ఉన్న పిల్లలు వెట్టి చేయక తప్పదు అని చెప్పే సందర్భంలో దీన్ని వాడతారు.

42. పేదవాని మాట పెదవికి చేటు (చి.దే.:29)

వివరణ: పేదవాడికి కోపం ఎందుకు పనికిరాదు. అంటే పేదవాడు కోప్పడితే పెద్దవారు/ధనవంతులు భయపడరు కదా పేదవానిపైనే దాడి చేస్తారు. ధనవంతులు పేదవాన్ని ఎంత దోపిడీ చేసినా వారిని ఏమి అనలేని నిస్సహాయ స్థితి. కనుక పేదవానికి కోపం వస్తే పెదవికే చేటు, కాని ఏం లాభం ఉండదని చెప్పే సందర్భంలో దీన్ని వాడతారు.

43. పేదోన్కి కోపమత్తె పెదవిమీన గావుపడ్తది. పెద్దోనికి కోపమత్తె పేదోని ఈపు మెదుగుద్ది (కొలిమి.:59)

వివరణ: పై దానికి అనుబంధంగానే ఇది కూడా.

44. పైసకు పియ్యి తింటరన్నా (వొయినం:96)

వివరణ: డబ్బుకోసం ఏ పని చేయమన్నా చేస్తారు కొందరు. మంచిపనా, చెడుపనా ఆలోచించరు అని చెప్పే సందర్భంలో దీన్ని వాడతారు.

45. పొట్టకు బట్టకు లోటులేకుండా (వొయినం:84)

వివరణ: చేసిన కష్టంతో వచ్చే డబ్బు నామమాత్రంగా ఉంది. అదనంగా కూడబెట్టడానికి ఏమి లేదు అని చెప్పడం దీని ఉద్దేశం. తినడానికి తిండి, కట్టుకోవడానికి బట్టకు మాత్రం లేటులేకుండా సరిపోతుంది అని చెప్పే సందర్భంలో దీన్ని వాడతారు.

46. బలవంతాన లింగం గడ్తే భక్తుడైతడా (ఆ.పి.:33)

వివరణ: బలవంతంగా ఏ పని చేయించలేమని చెప్పే సందర్భంలో దీన్ని వాడతారు.

47. బియ్యే చదివినా బియ్యంలో రాళ్ళేరడం తప్పదు ఆడదానికి (ఆ.పి.:6)

వివరణ: ఎంత చదివినా ఆడవారు ఇంటిని అంటిపెట్టుకొనే ఉండాల్సి ఉంటది అని దీని అర్థం.

48. మనిషికోమాట గొడ్డుకో దెబ్బ (ఆ.పి.:64)

వివరణ: మనుషులు చెప్పిన మాట విననప్పుడు, దీనిని వాడతారు. పశువులను కొడితే వింటాయి. కాని మనుషులను కొట్టనవసరం లేదు. ఒక మాట అంటే చాలు అని చెప్పే సందర్భంలో దీన్ని వాడతారు.

49. ముల్లును ముల్లుతోనే తియ్యాలె (కొలిమి.:81)

వివరణ: ఏదైనా సమస్య వచ్చినపుడు సందర్భానుసారంగా వ్యవహరించాలి. గొడవలు జరిగినపుడు శత్రువు ఏ యెత్తు వేస్తాడో, అటువంటి సమానమైన యెత్తు వేస్తే సరిపోతుంది. అంతకంతే పెద్దది అవసరం లేదని చెప్పే సందర్భంలో దీన్ని వాడతారు.

50. మొండి మొగనికి దండి పెండ్లామన్న మాట! (ఆ.పి.:129)

వివరణ: ఎంత చెప్పినా వినని, ఇబ్బంది పెట్టే మొగుడికి, అతని కంటే మొండిగా, తెలివిగా వ్యవహరించే భార్య దొరికిందని చెప్పే సందర్భంలో దీన్ని వాడతారు.

51. మొరిగే కుక్కలు కరుత్తయా? (జె.యి.:32)

వివరణ: విజయం సాధించేవాడు పదే పదే చెప్పుకోడు. సాధించలేని వాడు ప్రచారం చేసుకుంటూ, అరుసుకుంటూ తిరుగుతాడు. మొరిగే కుక్కలు దాదాపుగా కరవవు అని పోలిక చెప్పే సందర్భంలో దీన్ని వాడతారు.

52. యీపుల పాపాయిలేప్తదు (జె.యి.:6)

వివరణ: ఎక్కువగా కొట్టడమని దీనర్థం. వీపు పగిలేటట్టు, వాతలు వచ్చేటట్టు కొట్టే సందర్భంలో దీన్ని వాడతారు.

53. రాజులేకపోతే రాజీర్కం పడిపోదు ఆడులేకపోతే అని అయ్యొస్తదు (వొయినం:87)

వివరణ: రాజు లేకపోతే రాజు అనే గౌరవానికి, హోదాకు భంగం కలగదు. ఎవరో ఒకరు రాజు అవతారం ఎత్తుతూనే ఉంటారు. అదే విధంగా ఏ పనైనా ఒకరు లేకపోతే ఆగదు. ఎవరో ఒకరు చేస్తారని చెప్పే సందర్భంలో దీన్ని వాడతారు.

54. రెక్కాడ్తే బుక్కాడ్తది (జెగ్గని యిద్దె:17)

వివరణ: కష్టపడి పనిచేస్తేనే తినడానికి తిండి దొరుకుతుంది అనే సందర్భంలో దీన్ని వాడతారు.

55. రొండు సేతులు గలిస్తేనే చప్పట్లు (వొయినం176)

వివరణ: భార్య భర్తలు అన్యోన్యంగా ఉండటం, గొడవలు పడిన సందర్భాల్లో దీన్ని వాడతారు.

56. శతకోటి ధరిద్రాలకు అనంతకోటి ఉపాయాలు (స.హై.:6)

వివరణ: బీదరికం ఉన్నప్పుడు చాలా ఉపాయాలతోటి సంసారాన్ని లాక్కురావాలి. ఉన్నవాటితో సర్దుకునే ఉపాయాలు తెలిసి ఉండాలని చెప్పే సందర్భాల్లో దీన్ని వాడతారు.

57. సదువుకు ముదురు, సాముకు ల్యాతనట. (జె.యి.:17)

వివరణ: చదువుమంటే ముదురుగా(వయస్సు ఎక్కువగా ఉండటం) ఉన్నామని, కొట్లాడమంటే ల్యాతగా (వయస్సు తక్కువగా ఉండటం) ఉన్నామని తప్పించుకునే సందర్భంలో దీనిని వాడతారు. సాధారణంగా చదువుకు, కొట్లాటకు వయసుతో సంబంధం ఉండదని దీనర్థం.

58. సాట్ల తౌడుబోసి కుక్కల తాకులాట బెట్టిచ్చినట్టు (కొలిమి.:58)

వివరణ: ఎవరైనా, ఇద్దరి మధ్య గొడవ పెట్టించినపుడు వాళ్ళు కొట్లాడుతుంటే చూస్తూ ఉండే సందర్భంలో దీన్ని వాడతారు.

59. సెడి సెల్లిచ్చుకున్నోల్లంత సెర్లకే పోతరు (కొలిమి.:88)

వివరణ: ఆధిపత్య వర్గం వాళ్ళు అల్ప వర్గాల మీద ఆధిపత్యంతో చెడు చేసైనా సరే చెల్లిచ్చుకుంటారు. అహంకారంతో ఉండేవాళ్ళు శ్మశానానికే (చనిపోతారు) వెళ్తారు అని చెప్పే సందర్భంలో దీన్ని వాడతారు.

60. సెర్వుకాల్వ బారినట్టు (కక్క:52)

వివరణ: చాలామంది గుంపులు గుంపులుగా బారుకట్టి నడిచినపుడు పోలికగా దీనిని వాడతారు.

*****

# అనుబంధం-2

# రచయితలతో ముఖాముఖి

సాహిత్యం సమాజాన్ని ప్రతిబింబిస్తుంది. సాహిత్యాన్ని కవులు, రచయితలు సృష్టిస్తారు. వీరు సమాజంలోని రుగ్మతలను, సమస్యలను ఎత్తిచూపి వాటి పరిష్కారాలకై సాహిత్య సృజన చేస్తారు. అటువంటి రచయితల జీవిత, రచనా విశేషాలను తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. వారి రచనలు సమాజాన్ని ప్రభావితం చేస్తాయి.

ఈ దృష్టితో నేను పరిశోధనకు ఎంచుకున్న తొమ్మిది మాండలిక నవలా రచయితలతో ముఖాముఖి (ఇంటర్వ్యూ) నిర్వహించేందుకు ప్రయత్నించాను. ఈ క్రమంలో నేను మొదటగా పది ప్రశ్నలతో ప్రశ్నావళిని రూపొందించుకొన్నాను. కొందరితో నేరుగా ముఖాముఖి నిర్వహించాను. మరికొందరికి ప్రశ్నావళి పంపి సమాధానాలు తెప్పించుకొన్నాను. వాటిని ఈ కింద గమనించవచ్చు.

తొమ్మిది మంది రచయితల పేర్లు వరసగా 1. అల్లం రాజయ్య–కొలిమంటుకున్నది, 2. ఐతా చంద్రయ్య, 3. జాజుల గౌరి–వొయినం, 4. దాశరథి రంగాచార్య–చిల్లర దేవుళ్ళు, 5. పరవస్తు లోకేశ్వర్–సలాం హైద్రాబాద్, 6. పోరంకి దక్షిణామూర్తి–ముత్యాల పందిరి, 7. వసంతరావ్ దేశ్‌పాండే–అడవి, 8. వేముల ఎల్లయ్య–కక్క, 9. లోకమలహరి–జెగ్గని యిద్దె.

పై తొమ్మిది మంది రచయితలలో శ్రీ లోకమలహరిగారు, శ్రీ దాశరథి రంగాచార్యగారు స్వర్గస్థులయ్యారు. అదే విధంగా డా. పోరంకి దక్షిణామూర్తిగారి ఆరోగ్యం సరిగ్గా లేనందువల్ల వారు స్పందించలేనన్నారు. అలాగే శ్రీ వసంతరావ్ దేశ్‌పాండేగారు అనివార్య కారణాల వల్ల సమయం కేటాయించలేకపోయారు. మిగతా అయిదు మంది రచయితల ఇంటర్వ్యూలు కింద చూడవచ్చు.

# శ్రీ అల్లం రాజయ్య

## 1. మీ జీవిత నేపథ్యాన్ని, సాహిత్య నేపథ్యాన్ని తెలపండి.

"కరీంనగర్ జిల్లా (ఇప్పుడు పెద్దపల్లి జిల్లా), మంథని తాలుకా గాజులపల్లి చిన్న పల్లెలో పేదరైతు కుటుంబంలో 05.06.1952 జననం. మూడవ తరగతి దాకా గాజులపల్లిలో, 4, 5 తరగతులు అమ్మమ్మ ఊరు వెన్నంపల్లిలో 6 నుండి హెచ్.యస్.సి దాకా మంథని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో B.Sc. (BZC) హన్మకొండ ఆర్ట్స్, సైన్స్ కాలేజీలో చదువు. ఎ.సి.సి సిమెంటు ఫ్యాక్టరీలో 1975 నుండి 2005 దాకా టైం ఆఫీసులో యం.సి.సి అదే ఫ్యాక్టరీలో మంచిర్యాలలో మేనేజర్ హ్యూమన్ రిసోర్సెస్ & అడ్మినిస్ట్రేటర్‌గా 2012లో పదవీవిరమణ.

పల్లెలో పుట్టడం–పల్లెల్లో భూస్వామిక ఉత్పత్తి సంబంధాలు, అమానవీయ దోపిడి, అణచివేత, కులవ్యవస్థ–వీటన్నిటిని తెలుసుకున్నాకొద్ది ఆనాటి 1969లో ప్రత్యేక తెలంగాణ ఉద్యమాల నుండి ఆదిలాబాదు, కరీంనగర్ రైతాంగ పోరాటాలతో నడవడం–మార్క్సిజం–లెనినిజం, మావోయిజం చదవడం–ఆచరించడంలో భాగంగా భారతదేశంలో అర్థవలస–అర్థభూస్వామ్య వ్యవస్థను సమూలంగా మార్చి ప్రజలు రాజ్యాధికారం చేపట్టే నూతన ప్రజాస్వామిక విప్లవం జయప్రదం చేయడం అందుకు సంబంధించిన వ్యూహాలు, ఎత్తుగడల పరంపరలోనుండి ప్రజాపోరాటాలనే నేపథ్యంలోనుండి–నేను రచయితగా ఎదిగాను.

ఉత్పత్తి రంగాలైన ఆదివాసి, రైతాంగ, కార్మిక నేపథ్యంలో వాటి ఆకలి పోరాటాలను అందుకు కారణమైన సామాజిక నేపథ్యంలో చిత్రించాను.

నవలలు: కొలిమంటుకున్నది, ఊరు, అగ్నికణం, కొమురంభీం, వసంతగీతం.

కథలు వందదాకా, నాటకాలు, వ్యాసాలు, ఉపన్యాసాలు, కవిత్వం, పాటలు"

## 2. మీపై ప్రభావం చూపిన రచనలు/రచయితలు...గురించి చెప్పండి.

“దాదాపు తెలుగులో, ఇతర భారతీయ భాషల్లో వచ్చిన చాలా రచనలు చదివాను. ప్రపంచ భాషల్లో వచ్చినవి కూడా...అన్ని రచనలు ఎంతో కొంత నా మీద ప్రభావం చూపాయి. తెలుగులో: చలం, కొడవటిగంటి కుటుంబరావు, రావిశాస్త్రి, కాళీపట్నం రామారావు, ఉన్నవ లక్ష్మినారాయణ, గోపిచంద్, వట్టికోట ఆళ్వారుస్వామి, దాశరథి రంగాచార్య, సాహు, రఘోత్తమరెడ్డి, పి. చంద్, సాధన, షహీదా, వరవరరావు, శివసాగర్, సుబ్బారావు పాణిగ్రాహి, శ్రీశ్రీ, గద్దర్, గోరటి వెంకన్న, రంగనాయకమ్మ, రుక్మిణి, పాణి, పద్మకుమారి, రవీంద్రనాథ్ ఠాగూర్, శరత్, యశపాల్, ప్రేమ్‌చంద్, కృష్ణహళ్ళి, కమలాదాస్, గోపినాథ్ మహంతి, శివరామకారంత్, నిరంజన్, అరుంధతిరాయ్, సత్నామ్, విజయ్ టెండూల్కర్, గోర్కి, లూషన్, చెహోవ్, టాల్‌స్టాయ్, తుర్గనేవ్, డాస్టోవిస్కి, గాబ్రియల్, గ్రాసియా మార్కెజ్ లాంటి ఎందరెందరో...

అమ్మ నవల నుండి మొదలుకొని పై రచయితలందరు రాసిన వందల పుస్తకాలు.”

## 3. మీరు కొలిమంటుకున్నది నవల రాయడానికి గల నేపథ్యమేమిటి?

“పల్లెలో పుట్టి పెరిగినందున పల్లె జీవితంలోని దోపిడి, దౌర్జన్యం అనుభవించడం వలన అప్పటికే తెలంగాణ ఉద్యమం లాంటి వాటిలో పాల్గొని, చూడటం వలన అనేక ప్రశ్నలు కలిగాయి. మావూరుకు పది కిలోమీటర్ల దూరంలో ఒకదొర తనకు కరంటు మోటర వ్యవసాయం కోసం కావాలనుకున్నందుకు ఒక రైతుతో మొదలైన గొడువ ఆ రైతు మీదదొర దౌర్జన్యం చేశాడు. ఆ గొడవకు సంబంధించిన కరపత్రం దొరికింది. ఆ వూరికి వెళ్ళి వివరాలు తెలుసుకొనగా నాకు చెప్పరాని అశాంతి కలిగింది. అది అందరితో చెప్పుకోవడంతో కొంత సలపరం తగ్గింది. అది 40 పేజీలయ్యింది. ఇదిట్లా ఉండగానే ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాలలో రైతుకూలి సంఘాలు ఏర్పడ్డాయి. నా లోపలి అశాంతికి రూపం దొరికింది. సృజన సాహితీ మిత్రులు ఈ నవలా రచనలో పాల్గొనడం, అలాంటి పోరాటాలలో అందరిలాగే నేను తిరగడం– 1974 లో మొదలైతే 1979 వరకు నవల పూర్తయ్యింది. నాతరం–నాకాలం– నాప్రాంతంలోని భూస్వామిక సమాజాన్ని మార్చే క్రమంలో పొందిన అనేక అనుభవాలు ఈ నవల నేపథ్యం.”

## 4. మీరు కొలిమంటుకున్నది నవల మాండలికంలో ఎందుకు రాయాలనుకున్నారు?

"నవల చెప్పే పద్ధతిలో ఆరంభమయ్యింది కనుక-అది నా భాషలో ఆరంభమయ్యింది. కాని 1977 వచ్చేసరికి రైతాంగ పోరాటాలు ఉధృతమయ్యాయి. అప్పటికే అలాంటి పోరాటాల గురించి మధ్యయుగాలలో చూడవచ్చు. కౄరమైన భూస్వాములను ఎదిరించి దున్నేవాడికి భూమి, వెట్టిచాకిరి రద్దు, ప్రజా పంచాయతులు లాంటి ప్రజా విజయాలు ఉన్నాయి. సంఘ బలాన్ని ప్రజలల్లో ప్రచారం చేయాలనే ఉద్దేశంలోని భాగంగా అనేక పాటలు ప్రజల భాషలో వచ్చి ఆదరణ పొందాయి. కనుక ప్రజా పోరాటాలు ప్రజల్లో ప్రచారం పొంది పోరాటంలో భాగం కావడానికి ప్రజల భాష తప్పనిసరైంది. నేను రచనలు చేయాలనుకున్నదే-నేను రచయిత కావడానికి కాదు. ప్రజా పోరాటాలకోసం, కనుక నవలేకాదు-కథలు, కొన్ని పాటలు కూడా ప్రజల భాషలో రాయడం జరిగింది...

ప్రజల భాషలో రాయాలనుకున్న కెన్యా ప్రముఖ రచయిత గుగివాతియాగో కన్న రెండు సంవత్సరాల ముందే ప్రజల భాషలో కొలిమంటుకున్నది నవల వచ్చింది."

## 5. మాండలికం/అన్య భాషాపదాలతో రాయడం వల్ల ఉపయోగాలు ఏమిటి?

"భాషకు వర్గ, కుల, లింగ, ప్రాంత, ఉత్పత్తితో సంబంధం ఉంటుంది. ప్రతి వృత్తికి దానిమీద ఆధారపడిన కులానికి ఒక కంఠస్వరం ఉంటుంది. భాష ఉంటుంది. ఈ నవలలో ఈ భాషాభేదాలు చూడవచ్చు.

ప్రామాణిక భాష ప్రజల భాష కాదు. పాలకులతో రుద్దబడే భాష. ప్రామాణిక భాష కూడా అన్ని ఆధిపత్యాల్లాగే ఒక సాంస్కృతిక పరమైన ఆధిపత్యం. ప్రజల సుఖ దుఃఖాలు ఆరాటపోరాటాలు, శ్రమైక సౌందర్యం మాండలికంలోనే వ్యక్తమౌతాయి. ప్రామాణిక భాష 'రాజ్య' స్వభావంతో ఉంటుంది.

ఆర్యుల కాలంనుండి చదువును సాంస్కృతీకరించడం వల్ల ప్రజలమీద దుర్మార్గమైన ఆదిపత్యం చెలాయించారు. ప్రజల సర్వసంపదలను, జ్ఞానాన్ని కొల్లగొట్టడానికి, వాటి ఫలాలు

వారికి అందకుండా చెయ్యడానికి నాటి సంస్కృతం నుండి నేటిదాకా దాడి జరుగుతూనే ఉంది. తాము పుట్టి పెరిగిన భాషలో కాకుండా పరాయి భాషలో చదవడం, ఉద్యోగాలకు పోటీపడటం వలన కోట్లాదిమంది ప్రజలు భారతదేశంలో వెనుకబడిపోయారు. అందుకే ప్రజావ్యతిరేకమైనది. మంచి రచనలు–ప్రజల భాషలోనే వస్తాయి. నిజమైన సాహిత్యం అది. ప్రజల జీవితంలోని సమస్తం మారాలంటే వాళ్ళు తమదైన జీవితాన్ని గెలుచుకోవాలంటే, సమస్త దోపిడీ పీడనలను కూలదోయాలంటే ప్రజల భాషలోనే సాహిత్యం రావాలి.”

## 6. మాండలిక రచనలు తెలుగు భాషాభివృద్ధికి దోహదపడతాయా?

“తప్పకుండా–తెలుగు భాష అమూర్తమైందికాదు. ప్రామాణిక భాషగా చెప్పుతున్న భాష రెండు జిల్లాల కృతకభాష–పైనుండి రుద్దబడిన సంస్కృతం నుండి కలగాపులగమైన భాష. అటు ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలల్లో, తెలంగాణలోని అన్ని జిల్లాలల్లో ప్రజల భాష వేరు. ప్రజల భాషలో సాహిత్యం వచ్చినప్పుడు విస్తృతమయ్యే ప్రజా పోరాటాల నుండి ప్రజల భాష అభివృద్ధి చెందుతుంది. అది ప్రామాణిక భాషలాంటిది కాదు. శ్రీకాకుళోద్యమం నుండి వచ్చిన సాహిత్యం శ్రీకాకుళ ప్రజల భాషలో వచ్చింది. తెలంగాణలో ఆదరించారు. తెలంగాణ నుండి రైతాంగ పోరాటాలనుండి వచ్చిన సాహిత్యాన్ని అంతటా ప్రజలు ఆదరిస్తున్నారు. ఇప్పుడు యాభయేండ్ల నక్సల్బరీ పోరాటంలోనుండి అన్ని ప్రాంతాల పోరాట ప్రజల భాషలో చాలా సాహిత్యం వచ్చింది.”

## 7. మాండలిక రచనలను పాఠకులందరూ అందుకోగల్గుతున్నారా?

“సాహిత్యాన్ని తమ అనుభవంలోకి తీసుకోవడానికి భాష ఒక మాధ్యమం మాత్రమే. అనుభవం ముఖ్యమైంది. ఆయా ప్రాంతాల్లోని ప్రజల గాఢమైన అనుభవాలను ప్రజలు అందిపుచ్చుకుంటారు. అవసరమనుకుంటే వాళ్ళ మాటల్లోకి తర్జుమా చేసుకుంటారు. భౌతిక శ్రమ అనుభవంలాగే భాష, భావపరమైన అనుభవాలు–కావాల్సిన వాళ్ళు వెతుక్కొని తెచ్చుకుంటారు.

'అగ్గిపెట్టె' కావాల్సిన వాళ్ళు ఎక్కడున్నా తెచ్చుకుంటారు. ప్రజల భాషలో ఉన్న రచనలు-కావాల్సిన ప్రజలకు చేరుతాయి. రష్యా, చైనా సాహిత్యం రైతాంగ పోరాటాలకు అవసరమయ్యాయి. తెలుగు భాషలోకి తెచ్చుకున్నారు."

## 8. మాండలిక రచనలు సులభంగా శిష్టులు, శిష్టేతరులకు చేరాలంటే చేయాల్సిన పనులేమిటి/రావాల్సిన మార్పులేమిటి?

"శిష్టులంటే ఎవరు? ఏ ప్రాంతంవారు? తెలంగాణ ప్రాంతంలోని ప్రజలందరికి ఇంచుమించుగా తెలంగాణ భాష అర్థమౌతుంది. చేరుతుంది. ఇప్పుడు సినిమాలు-V6 లాంటి టీవీ చానళ్ళు పూర్తిగా తెలంగాణ భాషను ఉపయోగిస్తున్నాయి. ఆంధ్ర ప్రాంతం వాళ్ళకు చేరుతున్నాయి. శ్రీకాకుళం భాషలో రాసిన 'కొండగాలి' లాంటి నవలలు తెలంగాణలో చదువుకున్నారు. ప్రామాణిక భాషగా పుస్తకాల్లో చెప్పుతున్న భాష ఏ ప్రాంతం ప్రజలది కాదు. అది అధికారభాష-ప్రజలమీద ఆధిపత్యం చెలాయించే భాష. కనుక శిష్టులు అనబడే పాలకులకు ప్రజలతో నిజమైన సంబంధ బాంధవ్యాలు కావాలంటే ప్రజల భాషకు వస్తారు. భాష సంస్కృతిలోని భాగం."

## 9. మాండలికంలో రచనలు చేయటానికి ఇబ్బందులు ఉన్నాయా? ఉంటే ఏమిటి?

"రచయితలు తాము పుట్టిపెరిగిన వాతావరణం, జీవితం గురించి రాయడమే నిజమైన రచన. కృతకమైన రచనలకు, కల్పిత గాథలకు కల్పిత భాషకు కష్టపడాలి. ఇబ్బంది పడాలి. ప్రజల దైనందిన శ్రమైక జీవితం గొప్పది. దాన్ని మాయచేయడానికే కృతక భాష, కృతక సాహిత్యం, కల్పిత సాహిత్యం...

రచయితలు తమ భాషలో రాయడం సంపూర్ణమైన వ్యక్తీకరణకు దోహదం చేస్తుంది."

## 10. మీ ఇతర రచనలు, ఇతర విశేషాలను తెలియజేయండి.

"నేను 1966 నుండి రాస్తున్నాను. సుమారు అర్థశతాబ్దం నుండి 1973లో తొలికథ శివశక్తి అచ్చయ్యింది. అప్పటినుండి ఇప్పటిదాకా సుమారు వంద కథలు రాశాను. తెలుగులో అనేక కథా సంకలనాల్లో చోటు చేసుకున్నాయి. కొన్ని కథలు ఇతర భారతీయ భాషల్లో-హిందీ, మరాఠీ, బెంగాలీ, కన్నడ, ఒరియా, తమిళ భాషల్లోకి అనువాదమయ్యాయి. కొన్ని కథలు ఇంగ్లీషులో వచ్చాయి. నా కాలంలో జరుగుతున్న నక్సల్బరీ రైతాంగ పోరాటం దేశవ్యాపితమై ఇతర భారతీయ ప్రజా రచయితలందరిలాగే నన్ను ప్రభావితం చేశాయి. నా రచనల తాత్త్విక నేపథ్యం, దృక్పథం భారతదేశంలో రైతాంగ, కార్మిక, ఆదివాసీ పోరాటాలు... భారతదేశంలోని వైరుధ్యాలు, అవి మారాల్సిన పోరాటాల అధ్యయనం-మార్క్సిజం-లెనినిజం-మావో ఆలోచన విధానం వెలుగులో అనేక మలుపులను నా సాహిత్యం చిత్రించింది.

నవలలు: కొలిమంటుకున్నది, ఊరు, అగ్నికణం (గ్రామీణ నేపథ్యం)
కొమురంభీం –సాహుతో కలిసి రాసింది (ఆదివాసి పోరాట నేపథ్యం)
వసంతగీతం (సాయుధ పోరాటానుభవం)
టైగర్ జోన్ (విస్తాపన నేపథ్యం, తాత్త్వికత)

కథలు: మనిషిలోపలి విధ్వంసం, మధ్యవర్తులు, మహాదేవునికల, కమల, ప్రత్యర్థులు, అతడు

నాటకాలు, కవిత్వం, పాటలు, చాలా వ్యాసాలు మొదలైనవి రాసాను. సృజనాత్మక సాహిత్యాన్ని ఆరు సంపుటాలుగా పర్స్పెక్టివ్ హైదరాబాదు వారు వెలువరించాలని, అందులో అయిదు సంపుటాలు అల్లం రాజయ్య సాహిత్యంగా తెచ్చారు. అందుబాటులో ఉన్నాయి."

## శ్రీ ఐతా చంద్రయ్య

## 1. మీ జీవిత నేపథ్యాన్ని, సాహిత్య నేపథ్యాన్ని తెలపండి.

"జననం: గ్రా. చింతమడక, మం. సిద్దిపేట జిల్లా, తేది 03-01-1946

తల్లిదండ్రులు: లక్ష్మి-లింగయ్య; అర్హత: బి.ఏ. (హిందీ సాహిత్యం)

చదువు: సిద్దిపేట

ఉద్యోగం: పోస్టల్ డిపార్ట్‌మెంట్‌లో 1968లో లో క్లర్క్‌గా చేరి పోస్ట్‌మాస్టర్‌గా 2006లో రిటైర్‌మెంట్ అయ్యాను.

చిన్నప్పటినుండే పుస్తక పఠనంపై ఆసక్తి. హిందీ విద్వాన్ పాసైన తర్వాత సీనియర్ గ్రేడు హిందీ పండితునిగా కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్, హైద్రాబాద్‌లో ట్రైనింగ్. ఐదో తరగతి విద్యార్థిగా ఉన్నప్పుడు శ్రీ పి.వి. బ్రహ్మయ్య టీచర్‌గారి ప్రోత్సాహంతో గేయరచన ప్రారంభం.

"మేము స్కౌట్ బాలురం బెడన్ ఏవెలో శిష్యులం" మొదటి రచన. హైస్కూల్ విద్యార్థిగా ఉన్నప్పుడే మొదటి కథ 'దేవరథము'(హిందీ నుండి అనువాదము) ప్రజామిత్ర పత్రికలో ప్రచురణ. తర్వాత కథలు, కవితలు రాయడం అలవాటైంది. మొదటి స్వతంత్ర కథా రచన 'డిగ్రీ పరమార్థం' అది గూడా ప్రజామిత్ర పత్రికలోనే అచ్చైంది."

## 2. మీపై ప్రభావం చూపిన రచనలు/రచయితలు...గురించి చెప్పండి.

"తెలుగులో రాణాప్రతాపసింహ చరిత్రము (పద్యకావ్యం), శివ పురాణము (పద్యకావ్యం). ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి, శ్రీశ్రీ, వేముగంటి నరసింహాచార్యులు మొదలైన వారి కావ్యాలు. వాకాటి పాండురంగారావు, కప్పగంతుల మల్లికార్జునరావు, సురవరం ప్రతాపరెడ్డి కథలు. హిందీలో ప్రేమ్‌చంద్ (కథలు, నవలలు), మైథిలీ శరణ్‌గుప్త, రామ్‌ధారీసింహ దినకర్, శ్రీమతి మృదుల సిన్హా (నేటి గోవా గవర్నర్), జై శంకరప్రసాద్ మొదలైన వారి పద్య, వచన కవితలు."

## 3. మీరు ఆడపిల్ల నవల రాయడానికి గల నేపథ్యమేమిటి?

"ఆనాటి నుండి నేటి వరకు భారతీయ మహిళ సమస్యలు ఎదుర్కొంటూనే ఉంది. బలవంతపు బాల్య వివాహాల ఫలితంగా బాలవితంతువులుగా మారడం, చదువు నేర్చుకొని ఉద్యోగాలు చెయ్యకపోవడం, దుర్మార్గుల నెదిరించే ధైర్యం లేకపోవడం లాంటివి స్పందింపజేసినవి. తెలంగాణ ప్రాంతంలో బాల్య వివాహాలు ఎక్కువగా జరిగాయి.

పై సమస్యలనన్నింటినీ అధిగమించే మహిళను (అనుపమ) కథానాయికగా తీసుకున్నాను. ఓ సమాజ సంస్కర్తయైన విలువకుడు (సారయ్య) పరిచయం (పల్లెటూరులో) కావడంతో ధైర్యంగా ఆమె ముందుకు సాగడంతోపాటు నక్సలైటు సాంగత్యముతో పనిజేసిన మహిళ ఎలా నష్టపోతుందో తెలపడంతోపాటు, మంచి నవల అందివ్వాలనే ఆసక్తి. ఇవన్నీ ఆడపిల్ల నవలా రచనకు నేపథ్యాలు."

## 4. మీరు ఆడపిల్ల నవల మాండలికంలో ఎందుకు రాయాలనుకున్నారు.

"మాండలిక భాష సాధారణ ప్రజల గుండెల్లోంచి వస్తుంది. ఏమాత్రం కృత్రిమత్వం లేని మనుషులు రోజువారీ దినచర్యల్లో వాడుకునే భాషా పదాలతో రాయాలనే ఆసక్తి, అందుకే ప్రముఖ కథా రచయిత (ఆనాటి ఆంధ్రప్రభ వార పత్రిక సంపాదకుడు) వాకాటి పాండురంగారావుగారి ప్రోత్సాహం.

కోస్తాంధ్ర, రాయలసీమ ప్రాంతాల తెలుగు రచయితలు, రచయిత్రులు వారివారి ప్రాంతీయ భాషా పదాలు వాడుతుంటే తెలంగాణ రచయితలు గూడా తెలంగాణ మాండలికంలో రాయాలనే పట్టుదల. రెండు తెలుగు రాష్ట్రాల్లోని అన్ని ప్రాంతాలలో పర్యటించి మాండలిక పదాల ప్రాముఖ్యత తెలుసుకున్నాను. మూఢనమ్మకాలలో మునిగిన వారికో సందేశము. సాధారణంగా వారు మాట్లాడుకునే బాస, యాసలో అందివ్వాలనే ఆరాటము."

## 5. మాండలికం/అన్య భాషాపదాలతో రాయడం వల్ల ఉపయోగాలు ఏమిటి?

"అన్యభాషా పదాలతో రాయడం వల్ల ఆ రచన సామాన్యుల దాకా వెళ్ళదు. ప్రతి మనిషికి ఆత్మాభిమానముంటుంది. తన మాండలిక భాషలో రచన చెయ్యడంతో అది బలపడుతుంది. సాధారణ జనాలదాకా వెళ్తుంది.

మాతృభాషలో మాట్లాడగలిగినవారు ఫ్యాషన్ కొరకు మాత్రమే ఇతర భాషలో మాట్లాడ్తారు. ఎదుటివాడు తెలుగువాడైనా తెలుగులో మాట్లాడకపోవడం ఘోరం. "అన్య భాషలు నేర్చి, ఆంధ్రంబు రాదంచు, సకిలించు ఆంధ్రుడా! చావవెందుకురా?" అన్నారు కాళోజీగారు. అదెప్పుడూ గుర్తుకు వస్తుంది.

ఒక ప్రాంత మాండలిక భాష, మరో ప్రాంతం వారికి తెలియడంవల్ల వారి మధ్య ఆత్మీయత పెరుగుతుంది."

## 6. మాండలిక రచనలు తెలుగు భాషాభివృద్ధికి దోహదపడతాయా?

"తప్పకుండా దోహదపడ్తాయి. మత ప్రాతిపదికన తెలంగాణను నిజాం రాజు పాలిస్తున్న కాలంలో తెలంగాణ మాండలిక భాష మన సంస్కృతిని నిలబెట్టింది. సురవరం ప్రతాపరెడ్డి, పి.వి. నరసింహరావు, నెల్లూరి కేశవస్వామి లాంటివారి రచనల్లో తెలంగాణ మాండలిక పదాలు తెలుగు భాషా సంస్కృతులను రక్షించాయి. అలాగే రాయలసీమ, కోస్తాంధ్ర, కళింగాంధ్ర రచయితలు వారి ప్రాంతీయ మాండలిక భాషా పదాలు వాడి ఆయా ప్రాంతాలలో తెలుగు వెలుగులను విరజిమ్మారు. ఇలా మాండలిక భాషాపదాలు ఆయా భాషల అభివృద్ధికి తోడ్పడుతున్నాయి."

## 7. మాండలిక రచనలను పాఠకులందరూ అందుకోగల్గుతున్నారా?

"అవును, మాండలిక రచనలను చాలామంది పాఠకులు అందుకోగలుగుతున్నారు. కాని, పచ్చి పల్లెటూరి మాండలిక భాషాపదాలను అందరూ అందుకోలేరు. కాబట్టి పట్టణాల్లో మాట్లాడే మాండలిక భాషాపదాలను అందరూ అర్థం చేసుకోగలరు. కథలు, నవలల్లోని

సంభాషణల్లో మాండలిక భాష, కథనంలో పత్రికా భాష వాడితే పాఠకులంతా సంతోషంగా ఆస్వాదిస్తారు.

ఈ రోజుల్లో మాండలిక భాషాపదాల నిఘంటువులొస్తున్నాయి. ఇది హర్షణీయం. నా రచనల్లో మాత్రం నేను పై విషయాలను దృష్టిలో ఉంచుకుంటున్నాను. 'ఆడపిల్ల' నవలలో అదే పద్ధతి అవలంభించాను."

## 8. మాండలిక రచనలు సులభంగా శిష్టులు, శిష్టేతరులకు చేరాలంటే చేయాల్సిన పనులేమిటి/రావాల్సిన మార్పులేమిటి?

"ఏ ప్రాంతం వారు ఆ ప్రాంత మాండలిక తెలుగు భాషాపదాలను (అందరికీ అర్థమయేట్టుగా ) వాడాలి. నా మాండలికం నా యిష్టం అనుకుని పచ్చి పల్లెటూరి పదాలతో రచనలను చేస్తే అందరికీ అందుబాటులో ఉండవు. ఒక ప్రాంతంవారి రచనలను, మరో ప్రాంతంవారు చదివి అర్థం చేసుకునే ప్రయత్నం చెయ్యాలి. ప్రాంతీయ భాష (మాండలిక) పదాలతో నిఘంటువులు రావడంతో ఇది మరింత తేలికవుతుంది."

## 9. మాండలిక రచనలు చేయటానికి ఇబ్బందులు ఉన్నాయా? ఉంటే ఏమిటి?

"ఉన్నాయి. పట్టణాలలో చదివి పల్లెటూరి వాతావరణాన్ని అనుభవించని రచయితలు మాండలిక భాషా పదాలను సరిగ్గా ఉపయోగించలేరు. కాబట్టి పచ్చని పల్లెల్లో తిరిగి పల్లెవాసులతో మాట్లాడాలి. అందులో ఆచరణ సాధ్యంకాని అంశాలున్నా వాటిని అధిగమించాలి.

పల్లెటూళ్ళలో పలు చేతివృత్తులవారుంటారు. వారు తమ మాటల్లో (రోజువారీ సంభాషణల్లో) ప్రయోగించే పదాలను గుర్తించి అర్థం చేసుకోవాలి. అర్థంకాని వాటిని ఇతరులను అడిగి తెలుసుకోవాలి. పాఠ్యపుస్తకాలలో మాండలిక భాషా ప్రయోగాలు ఉండవు. కాబట్టి నిజజీవితంలో, రచనల్లో వాటిని వాడడం ఇబ్బందికరంగా ఉంటుంది."

## 10. మీ ఇతర రచనలు, ఇతర విశేషాలను తెలియజేయండి.

"అనేక రచనలు ఉన్నాయి. కొన్ని మాత్రమే ఇక్కడ పేర్కొంటున్నాను.

కథా సంపుటాలు: వర విక్రయం, కథా మంజూష, స్వేచ్ఛా జీవులు, పొద్దు తిరిగింది, పల్లె నా తల్లి. కవిత్వం: జాతీయ విప్లవ జ్యోతి, త్రిశూలం, గుండె చప్పుళ్ళ నానీలు, తెలంగాణ పదాలు, గంగోత్రి. నవలలు: ఆడపిల్ల, ఇసుక గోడలు, కర్మభూమి, సంధ్యావందనం. రంగస్థల నాటికలు: రోజులు మారాయి, బుద్ధొచ్చింది, తిక్క కుదిరింది, పెద్దమ్మ పేచీ, హరిశ్చంద్రుడు. రేడియో నాటికలు: అనంత సత్యం, తేనె కుండలో ఈగ సౌందర్యలహరి, అగ్నిపూలు, అంకితం, నాకూ మనసుంది. ఏకపాత్ర సంపుటాలు: మూడు ఏకపాత్రలు, నాలుగు ఏకపాత్రలు, నాలుగు స్తంభాలు, భారవేలుతో నాలుగు. బాల సాహిత్యం: పొట్టి శ్రీరాములు, వీరేశలింగము, ప్రకాశం పంతులు, రాణి రుద్రమదేవి, తేనెచుక్కలు. అనువాదాలు: అల్లూరి సీతారామారావు, బంకించంద్ర చటర్జీ, మహాత్మాగాంధీ, హిమబిందువు, కళ్ళతో చూసింది. ఇతరాలు: తెలంగాణ మహిళామణులు, తెలంగాణ విముక్తి పోరాటం, తెలంగాణ గుహలు–జలపాతాలు మొదలైనవి.

పురస్కారాలు: పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం 2004 ధర్మనిధి పురస్కారం, శాతవాహన విశ్వవిద్యాలయ సాహితీ పురస్కారం, తెలంగాణ ఆవిర్భావోత్సవాల్లో తెలంగాణ రాష్ట్రస్థాయి సాహితీ పురస్కారం, గురజాడ ఫౌండేషన్ వారి జాతీయ విశిష్ఠ సాహితీ పురస్కారం.

బిరుదులు: కథాశిల్పి, కథాకళానిధి, కవిశేఖర"

## శ్రీ వేముల ఎల్లయ్య

### 1. మీ జీవిత నేపథ్యాన్ని, సాహిత్య నేపథ్యాన్ని తెలపండి.

'పుట్టడం, బతకడం సాహిత్య నేపథ్యం. కుల స్పృహ, దాని నిర్మూలనా దిశగా ఉండాలి. కానీ, కులాన్ని వాడుకోవడం సాహిత్య నేపథ్యమే కాదు. నేను మొదట పశువుల కాపరిని. నేను మొదట మోతబరి మాదిగలకు జీతం ఉన్నాను. ఇదంతా మౌఖిక సాహిత్యం కిందకు వస్తుంది.

తెలంగాణ సాయుధ పోరాటం జరిగిన ఇప్పటి జనగాం జిల్లా, లింగాలఘణపురం మా గ్రామం. సంప్రదాయ మాదిగ కుటుంబంలో జన్మించాను. మేము రాజులం, మహారాజులం కాదు. చెప్పులు కుట్టే మాదిగ కుంటుంబం. నేను రచయితగా మారటానికి ఆర్మ్‌డ్ స్ట్రగుల్ ఉద్యమం దోహదపడింది. తద్వారా సాహిత్యం అలవడింది.'

### 2. మీపై ప్రభావం చూపిన రచనలు/రచయితలు...గురించి చెప్పండి.

'రాహుల్ సాంకృత్యాయన్, ఆలూరి భుజంగరావు, శివసాగర్, కౌముది, శాకమూరి రవి, పున్నం చందర్ (గుండబోయిన అంజన్న), జయప్రభ, ఊర్మిళ మొదలైన రచయితలు నాపై ప్రభావం చూపారు. అంగస్పర్శ, శివసాగర్ కవిత్వం మొదలైన రచనలు ప్రభావం చూపాయి.

వైశ్యకులస్తుడై ఉండి నల్గొండ జిల్లాలో ప్రతి గ్రామానికి ప్రజల భాషను అందించడంలో తోడ్పడినవాడు బుక్క వెంకటేశ్వర్లు. ఇతడు ప్రజా రచనలు ఎలా ఉండాలో ప్రజలకు నేర్పాడు. రాచకొండ జనార్ధన్ 'ప్రజలు  అజేయులు' అనే నవల రాసి మాలాంటి వారికి స్ఫూర్తి కల్గించిన రచయిత.'

### 3. మీరు కక్క నవల రాయడానికి గల నేపథ్యమేమిటి?

'మాదిగ జీవిత నేపథ్యం చిత్రించడంకోసం, విప్లవోద్యమాల వైపల్యం, సంస్కరించే వాళ్ళే బలత్కరించడం చాలా బాధ కల్గించింది. అగ్ర కులస్తులు దళిత సాహిత్యం చదవకపోవటం

ద్వారా అంటరానితనం పాటించారు. అంబేద్కర్ రచించిన 'కులనిర్మూలన' అనే పుస్తకం మొదలైన వాటి నేపథ్యాల నుంచి 'కక్క' నవల రాయటానికి కారణం అయ్యింది.'

## 4. మీరు కక్క నవల మాండలికంలో ఎందుకు రాయాలనుకున్నారు?

'జీవద్భాష/మాతృభాష(తల్లిభాష)గా ఉన్న తన సొంత మాండలికం, తెలంగాణ భాష నా రచనలో ఉండాలని రాయడం జరిగింది.'

## 5. మాండలికం/అన్య భాషాపదాలతో రాయడం వల్ల ఉపయోగాలు ఏమిటి?

'మాండలికంలో రాయడంవల్ల ఒకరి మాండలికం మరొకరికి అర్థమవుతుంది. తద్వారా తెలుగు భాషా అభివృద్ధి చెందుతుంది.'

## 6. మాండలిక రచనలు తెలుగు భాషాభివృద్ధికి దోహదపడతాయా?

'పాతది ధ్వసం చేయనిదే, కొత్తది ఏది నిర్మించలేం' అన్న నినాదాన్ని నమ్ముకున్న వాళ్ళు కూడా అగ్రవర్ణాల భాషని అమలు చేయడం జరుగుతుంది. అది దళిత జాతికి తీరని లోటు. ప్రపంచ దేశాల్లో దళిత భాషా నిఘంటువులు ఉన్నాయి. కానీ తెలుగు దేశంలో అటువంటివి కనపడవు. మాండలికంలో రచనలు వచ్చినప్పుడు మాత్రమే నిఘంటువులు వస్తాయి. తద్వారా తెలుగు భాషాభివృద్ధి జరుతుంది.'

## 7. మాండలిక రచనలు పాఠకులందరూ అందుకోగల్గుతున్నారా?

'మాండలిక రచనలు తెలుగులో ఎక్కువగా వచ్చాయి. మాండలికం అందరికి అందకపోవటం అనేది ఉండదు. ఎందుకంటే ఎవరి తల్లిభాషలో వాళ్ళు మాట్లాడటం, రాయటం జరుగుతుంది. చాలా మంది రాస్తున్నారు. కాబట్టి, మాండలికం అందరూ అందుకోగలుగుతున్నారు.'

## 8. మాండలిక రచనలు సులభంగా శిష్టులు, శిష్టేతరులకు చేరాలంటే చేయాల్సిన పనులేమిటి/రావాల్సిన మార్పులేమిటి?

'తెలుగు పాఠ్యబోధనల్లో పాఠ్యాంశాలుగా మాండలికాన్ని శిశు నుండి పదవ తరగతి వరకు చేర్చాలి. అప్పుడే సార్వజనీనంగా ఉండి శిష్టులు, శిష్టేతరులకు అందుబాటులోకి వస్తుంది. తెలంగాణ, తెలుగు సాహిత్య అకాడమీలు, గ్రంథాలయ ఛైర్మెన్, మొదలైన వాటికి చైర్మన్/అధ్యక్షులుగా కింది స్థాయి నుండి వచ్చి మాండలిక రచయితలుగా ఉన్న వారినే నియమిస్తే వారు మార్పును తీసుకురాగల్గుతారు. అప్పుడే మాండలికం అందరికీ చేరుతుంది.'

## 9. మాండలికంలో రచనలు చేయటానికి ఇబ్బందులు ఉన్నాయా? ఉంటే ఏమిటి?

'మాండలికంలో రాయడం పెద్ద ఇబ్బందేమి లేదు. ఎందుకంటే అది మాతృభాష. కానీ అగ్రకులస్తులు మాండలిక రచనలు చదవకుండా బౌతిక దాడికంటే మానసికంగా ఎక్కువగా చేస్తూ హేళన చేస్తున్నారు. ఇది తెలుగు సాహిత్యంలో క్షమించరాని నేరం. వీరి వల్లనే ఇబ్బంది ఎక్కువగా ఉంది.'

## 10. మీ ఇతర రచనలు, ఇతర విశేషాలను తెలియజేయండి.

'సిద్ది నవల, ముల్కి కవిత్వం, బహువిధ నాటకం, ఠావు అవిటి కథలు మొదలైన సంకలనాల్లో కథలు, కవితలు ఉన్నాయి. ఆత్మ కథ రాబోతుంది.'

## శ్రీ పరవస్తు లోకేశ్వర్

### 1. మీ జీవిత నేపథ్యాన్ని, సాహిత్య నేపథ్యాన్ని తెలపండి.

'నేను పుట్టి పెరిగింది హైద్రాబాద్ పాత నగరం. నాకు 40 సంవత్సరాలు వచ్చేవరకు నేను హైద్రాబాద్‌లోనే (శాలిబండ) ఉన్నాను. ఇప్పుడు నా వయస్సు 67 సంవత్సరాలు. నా ఉద్యోగ జీవితం (డిప్యూటీ కమర్షియల్ టాక్స్ ఆఫీసర్‌గా, 2009లో రైటైర్) కూడా ఇక్కడే గడిచింది. నేను 8 సంవత్సరాలు డిగ్రీ కాలేజీ లెక్చరర్‌గా పని చేశాను. చిన్నప్పటి నుండి నాకు లైబ్రరీల్లో సాహిత్యం చదవటం అలవాటు. ఆ విధంగా రాజకీయాలు, చరిత్ర, ఇంగ్లీష్, తెలుగు సాహిత్యాల పట్ల అభిరుచి కల్గింది. దేశ విదేశాల చరిత్రలు, అనువాద సాహిత్యాలు చదవటం వలన ఆయా దేశాల చారిత్రక స్థలాలు, ప్రాంతాలు, ప్రజలను చూడాలి అనే కోణంతోటి పర్యాటకుడిగా కూడా నేను మారాను. ఇది నా జీవితం.'

### 2. మీపై ప్రభావం చూపిన రచనలు/రచయితలు...గురించి చెప్పండి.

'రాహుల్ సాంకృత్యాయన్ చారిత్రక నవలలు, తెన్నేటిసూరి చెంఘిజ్‌ఖాన్ నవల, రష్యన్-చైనీస్ అనువాద సాహిత్యం, దాశరథి రంగాచార్య, వట్టికోట ఆళ్వారుస్వామి రచనలు, ఇంగ్లీషులో కుష్వంత్ సింగ్, విక్రమ్ సేట్, విలియమ్ డార్లింపుల్‌ల చరిత్ర, పర్యాటక రచనలు; చలం, రావిశాస్త్రి, కొడవటిగంటి కుటుంబరావు, డా.కేశవరెడ్డి, గొల్లపూడి మారుతీరావు రచనలు. తెలుగు-ఇంగ్లీషు భాషలలోని అనేక ఆత్మకథలు, జీవిత చరిత్రలు.'

### 3. మీరు సలాం హైద్రాబాద్ నవల రాయడానికి గల నేపథ్యమేమిటి?

'నేను భూమి పుత్రుణ్ణి. నా 67 సంవత్సరాల జీవితం పుట్టి పెరిగి, జీవించింది హైద్రాబాద్ నగరంలోనే. అది కూడా ఎక్కువ భాగం పాత నగరం. అలా నేను పాత నగరం ప్రేమికుణ్ణి. కుష్వంత్ సింగ్ రాసిన ఢిల్లి నవల, అబ్దుల్, హలీమ్ శరత్ రాసిన ప్రాచీన లక్నో పుస్తకాలు చదివిన తర్వాత, హైద్రాబాద్ చరిత్ర ఆధారంగా ఒక నవల రాయాలని ప్రేరణ కలిగింది. అట్లా సలాం హైద్రాబాద్(2005) నవల రాసాను.'

## 4. మీరు  సలాం హైద్రాబాద్ నవల మాండలికంలో ఎందుకు రాయాలనుకున్నారు?

'హైద్రాబాద్ నగరానికి ఒక ప్రత్యేకమైన మాండలికం ఉంది. అందులో మళ్ళీ ప్రత్యేకంగా హైద్రాబాద్ పాత నగరం తెలుగు మాండలికంలో ఉర్దూ పదాలు కలిసి ఉంటాయి. వంద సంవత్సరాల క్రితం కథ చెప్పినందువలన నేను అప్పటి ప్రజల భాషలోనే, నాకు తెలిసిన నా భాషలోనే ఆ రచన చేసాను. కథ ఇతివృత్తం ఏ ప్రాంతానికి సంబంధించినదై ఉంటుందో అక్కడి ప్రాంతీయ మాండలికాన్నే రచనలో ఉండాలని నేను అనుకుంటాను.'

## 5. మాండలికం/అన్య భాషాపదాలతో రాయడం వల్ల ఉపయోగాలు ఏమిటి?

'తెలుగు భాష ఒకటే అయినా వివిధ యాసలకు, మాండలికాలకు ఒక ప్రత్యేకత, ఒక అందం, ఒక సొగసు ఉంటుంది. పాఠకులకు వివిధ భాషలలోని యాస అందాన్ని పరిచయం చేయటం చాలా అవసరం.'

## 6. మాండలిక రచనలు తెలుగు భాషాభివృద్ధికి దోహదపడతాయా?

'తప్పకుండా దోహదపడతాయి. భాష సుసంపన్నం అవుతుంది. సాహిత్య విద్యార్థులకు స్థాయి కలిగిన పాఠకులకు వివిధ మాండలికాల పదాలను, వాటి అందాలను పరిచయం చేయడం చాలా అవసరం. వ్యక్తులు, ప్రాంతాల అస్తిత్వంలో ఈ యాసలు, మాండలికాలు ఒక ప్రముఖమైన భాగం.'

## 7. మాండలిక రచనలను పాఠకులందరూ అందుకోగల్గుతున్నారా?

'సాధారణ పాఠకులు, సాహిత్యాన్ని ఒక కాలక్షేపంగా, ఒక సరదాగా భావించేవారు ప్రామాణిక యాస భాషలకు అలవాటు పడి ఉంటారు. గనుక వారికి వివిధ మాండలికాలు, యాసలు కష్టంగా ఉంటాయి. వారు అంతగా ఇష్టపడరు. కానీ సీరియస్ సాహిత్య పాఠకులు మాండలికాన్ని యాసలను ఇష్టపడతారు. అర్థం చేసుకుంటారు.'

## 8. మాండలిక రచనలు సులభంగా శిష్టులు, శిష్టేతరులకు చేరాలంటే చేయాల్సిన పనులేమిటి/రావాల్సిన మార్పులేమిటి?

'పండితులంటే నా ఉద్దేశంలో సీరియస్ సాహిత్య పాఠకులు. వీరికోసం కథలు-కవిత్వాలు, నవలలు-నాటకాలు విరివిగా మాండలిక రచనలల్లో చేయాలి. అస్తిత్వ ఉద్యమాలలో ఇదొక ముఖ్య భాగం. పైగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సిద్ధించింది కనుక ఈ అవసరం లేదా ఈ అనుకూలత ఇప్పుడు సమృద్ధిగా ఉంది కనుక కవులు, కళాకారులు, రచయితలు మాండలికాలకు ప్రాముఖ్యత ఇవ్వాలి.'

## 9. మాండలికంలో రచనలు చేయటానికి ఇబ్బందులు ఉన్నాయా? ఉంటే ఏమిటి?

'ఇబ్బందులు అంటే రచయితలు ప్రత్యేకంగా కృషి చేయవలసిన అవసరం ఉంది. గత 50 సంవత్సరాలలో పత్రికలు, సినిమాలు టీవీల ప్రభావం వలన ఆంధ్రా ప్రాంతం భాషకు మనం ప్రభావితులమై మన యాసకు, మాండలికాలకు దూరమైనాము. ఇప్పుడు మళ్ళీ పట్టుదలతో ప్రత్యేకంగా కృషి చేసి నెమ్మదిగా మన పూర్వవైభవాన్ని మనం తిరిగి సంపాదించాలి.'

## 10. మీ ఇతర రచనలు, ఇతర విశేషాలను తెలియజేయండి.

'1. షహర్ నామా 2. 1857 హైద్రాబాద్ తిరుగుబాటు గాథలు 3. హైద్రాబాద్ జనజీవితంలో ఉర్దూ సామెతలు 4. చత్తీష్ఘడ్ స్కూటర్ యాత్ర 5. సిల్క్ రూట్లో సాహస యాత్ర 6. కళల దారులలో యూరప్ యాత్ర 7. నల్లమల, ఎర్రమల దారులలో యాత్ర 8. ఎవరిదీ హైద్రాబాద్? 9. ముసాఫర్ (కవిత్వం) 10. షహీద్ సద్దాం హుస్సేన్ కీ యాద్ మే 11. ఒక హిజ్రా కథ (అనువాద కథలు) 12. 1948 పోలీస్ యాక్షన్ 13. ప్రత్యేక తెలంగాణ ఉద్యమాల చరిత్ర మొదలైనవి.'

## శ్రీమతి జాజుల గౌరి

### 1. మీ జీవిత నేపథ్యాన్ని, సాహిత్య నేపథ్యాన్ని తెలపండి.

'నేను సికింద్రాబాద్ లోతుకుంటలో 1969లో పుట్టాను. మా అమ్మ నాన్నలకు 7 మంది సంతానం. నలుగురం అమ్మాయిలం, ముగ్గురు మగవారు. మా కుటుంబంలో బడికి వెళ్ళినవాళ్ళలో నేనే మొదటిదాన్ని. అమ్మ చేను పనులకోసం వెళ్ళేటప్పుడు నన్ను కూడా తీసుకెళ్తుండేది. కొంతకాలం తర్వాత నాతోపాటు అడవిలో తిరిగితే ఆగమౌతుందని భావించి నన్ను లోతుకుంట ప్రాథమిక పాఠశాలలో చేర్పించింది. నాకు 8 వ తరగతిలో ఉండగా 14 సంవత్సరాలకే బాల్య వివాహం జరిగింది. నా భర్త సైకిల్ షాప్ నడిపేవాడు. మొదటగా మేము అల్విన్ కాలనీలో ఉండేవాళ్ళం. అమ్మతో కలిసి పొలం దగ్గరికి వెళ్ళినపుడు పొలం పనులన్నీ నేర్చుకున్నాను. సోదరులతో కలిసి ప్రకృతితో మమేకమై అల్లరి పనులు చేసేవాళ్ళం. మొదట నాకు కులం గురించి తెలిసేది కాదు. కాని దాహం వేసినప్పుడు పాఠశాల స్నేహితురాలి ఇంట్లో నీళ్ళు చెంబుతో పైనుంచి పోస్తే దోసిలి పట్టి తాగాల్సి వచ్చింది. అప్పుడు అర్థమైంది కులవివక్ష ఈ స్థాయిలో ఉంటుందని. అదే పాఠశాలలో ఉన్న అన్నమ్మ టీచర్ బ్రాహ్మణ కులానికి చెందిన స్త్రీ. అయినా ఆమె నన్ను ఎంతో ఆప్యాయంగా చూసేది. అన్నం పెట్టేది. ఆమెను ఆదర్శంగా తీసుకోవాలనిపించింది.

రేడియోలో యువవాణి కార్యక్రమంలో కవిత్వం వస్తుండేది. అప్పటినుంచే సాహిత్యంవైపు ఆసక్తి కనబర్చాను. పొలంలో పని చేస్తున్నపుడు మా అమ్మ జానపద పాటలు పాడుతుండే. పాట నన్ను సాహిత్య ప్రక్రియల వైపుకు మరల్చింది. కవిత్యం రాసేదాన్ని. నవలలు చదివేదాన్ని. జ్ఞాపకశక్తి మెండుగా ఉండేది. 8 ఎకరాల పొలం ఉండేది. ప్రతి న్యూస్ పేపర్‌లో సాహిత్య పేజీలను చదివేదాన్ని. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ చేసాను. ఆ సమయంలో రిషెప్షనిస్ట్ జాబ్ చేసేదాన్ని. 1996లో నేను అంబేద్కర్ గురించి ప్రసంగించాను. అంబేద్కర్ రాసిన కులం నిర్మూలన కోసం రాసిన పుస్తకాలను చదివాను. 1996లో నేను అంబేద్కర్ గురించి మొదటి ప్రసంగం చేసాను.'

## 2. మీపై ప్రభావం చూపిన రచనలు/రచయితలు...గురించి చెప్పండి.

'ఆలూరి బైరాగి నాకు కొంచెం నమ్మకమివ్వు రచన నన్ను ప్రభావితం చేసింది. నమ్మకాన్ని మనకు మనమే ఇచ్చుకోవాలి. ప్రభాకర్ కుమార్ యాదవ్‌గారి ఏకలవ్య పత్రిక ప్రోత్సాహం. 1997 కే.జి సత్యమూర్తిగారితో పరిచయం, నాగప్ప సుందర్రాజు గారి పోత్సాహం. అతను 'చండాల చాటింపు' కవిత్వం సంకలనం చేసాడు. మాదిగ సాహిత్య వేదిక ఉపాధ్యక్షులు. ఎదురుచూపు కవితా సంకలనం, మన్నుబువ్వ, దస్తకతు, సిడి కథలను పోరంకి దక్షిణామూర్తిగారు మెచ్చుకున్నారు. బి.ఎస్ రాములుగారి ప్రభావం, పోత్సాహం వల్ల సాహిత్యంపై పట్టు సాధించగలిగాను.'

## 3. మీరు వొయినం నవల రాయడానికి గల నేపథ్యమేమిటి?

'వొయినం' నవల మన్నుబిడ్డ అనే పేరుతో మొదటగా రాసాను. మా కుటుంబంలోని పరిస్థితులు, నా జీవిత పార్శ్వాలే నన్ను ఈ నవల రాయడానికి గల నేపథ్యమయ్యాయి. తానా సభలలో నవలల పోటీకోసం పంపిన వొయినం 2013లో ప్రింట్ అయ్యింది. బి.ఎస్ రాములుగారి పోత్సాహం వల్ల 2013 రాష్ట్ర సాహిత్య పురస్కారం వచ్చింది'

## 4. మీరు వొయినం నవల మాండలికంలో ఎందుకు రాయాలనుకున్నారు?

'మన నిత్యజీవితంలోని భాషలో రాస్తే మన చుట్టూ ఉన్న ప్రజలకు అర్థమవుతుంది. ఈ నవల జీవితంలోని కష్టనష్టాలను వివరించేది కనుక అది మాండలికంలోనే ఉంటే బాగుంటుందని రాసాను. అదే విధంగా మన భాషను మనమే రాసుకోవాలనే ఉద్దేశంతో కూడా ఈ నవల మాండలికంలో రాయడానికి కారణమయ్యింది.'

## 5. మండలికం/అన్య భాషాపదాలతో రాయడం వల్ల ఉపయోగాలు ఏమిటి?

'ప్రజల భాష దగ్గరి సంబంధాలను పెంచుతుంది. ప్రజలకు వారి ఆచార వ్యవహారాలు, సంస్కృతి వారి భాషలోనే రాయాల్సి ఉంటుంది. వారి జీవిత విధానాన్ని వారి భాషలోనే అందించడం ఉపయోగకరంగా ఉంటుంది.'

## 6. మాండలిక రచనలు తెలుగు భాషాభివృద్ధికి దోహదపడతాయా?

'ఉపయోగపడతాయి. తెలంగాణలో మాండలిక పాటలు, రచనలు ఎక్కువగా వెలువడ్డాయి. అవి తెలుగు భాషకు దోహదపడతాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మాండలిక రచనలకు అన్యాయం జరిగింది. కచ్చితంగా తెలుగు భాషకు మాండలిక రచనలు దోహదపడతాయి.'

## 7. మాండలిక రచనలను పాఠకులందరూ అందుకోగల్గుతున్నారా?

'జీవద్భాషను అందుకోలేకపోవడం ఏమిటి? అందరు అందుకుంటారు. పాఠశాల స్థాయి నుంచి పాఠ్యాంశాలు మారాలి. అందులో మాండలికం ఉండాలి. అప్పుడు ఎక్కువగా అందుకునే అవకాశం ఉంది''

## 8. మాండలిక రచనలు సులభంగా శిష్టులు, శిష్టేతరులకు చేరాలంటే చేయాల్సిన పనులేమిటి/రావాల్సిన మార్పులేమిటి?

'పాఠ్యాంశాలలో మార్పు వస్తే, పండితులు, పామరులు అందరికి మాండలిక రచనలు చేరతాయి.'

## 9. మాండలిక రచనలు చేయటానికి ఇబ్బందులు ఉన్నాయా? ఉంటే ఏమిటి?

'ఏమిలేవు. మన ఇంటి భాషలో రాయడానికి ఇబ్బందులేమీ ఉండవు. మనకు సహజంగా అలవడిన భాషలో రచనలు సులభంగా చేయవచ్చు.'

## 10. మీ ఇతర రచనలు, ఇతర విశేషాలను తెలియజేయండి.

'కథలు: భూమి బిడ్డ (సంపుటి), అబ్బో బంగారు సాయవోలలన

కవితలు: కాష్టం (కవితా సంపుటి)

నవల: నా భూమి

పాటలు: తెలంగాణ పాటలు ముద్రణ పొందాల్సి ఉంది.

అవార్డులు:	సుశీల నారాయణరెడ్డి అవార్డు (2004)

అధికార భాషా సంఘం అవార్డు (2005)

తెలుగు విశ్వవిద్యాలయం అవార్డు (2006)

చాసో అవార్డు (2007)

మన్నుబువ్వ కథలో నా జీవితం ఉంది.'

*****

# అనుబంధం-3

## మాండలిక పదాలు

భాష నిత్య ప్రవాహిని. కాల క్రమంలో భిన్నమైన కొత్త పదాలు చేరుతుంటాయి. చాల పదాలు ఆయా కాలాల్లో వాడుకలో ఉండి మరుగున పడిపోతుంటాయి. కొన్ని పదాలకు అర్థ పరిణామం జరిగి కొత్త అర్థాలతో ప్రవర్తిల్లుతుంటాయి. ఇలా భాషా ప్రవాహంలో కలిసి నడుస్తున్న పదాలను, మరుగున పడిన పదాలను, కొత్త పదాలను భాష బతికున్నంతకాలం (ఆ భాషా సమాజం బతికిన కాలం) ఒకచోట చేరుస్తూ తరతరాలు వారివారి తర్వాతి తరాలకోసం మోసుకెళ్తూ ఉండాలి. ఈ విధంగా చేసినప్పుడు మాత్రమే భాషా చారిత్రక విషయాలను తెలుసుకుంటూ, భాష ఆధారంగా ప్రశాంతమైన జీవనాన్ని కొనసాగిస్తూ భాషను అభివృద్ధి చేసుకోవచ్చు. ఈ విధంగా భాషాభివృద్ధి జరగాలంటే భాషాపదాల కూర్పునకు నిఘంటువులను తయారుచేసుకోవాలి. తెలుగు భాషలో కూడా అనేక నిఘంటువులు/పదకోశాలు ఉన్నప్పటికీ, కొత్తకొత్త పదాలు, సర్వజనామోదం పొందని మాండలిక పదాలను ఒకచోట చేరుస్తుండటం అవసరం.

నా పరిశోధన గ్రంథ రచనకు “తెలంగాణ మాండలిక నవలలు: భాషాపరిశీలన” ఎంచుకున్న తెలంగాణ మాండలిక నవలల్లోని తెలుగు భాషావ్యవహర్తలందరి ఆమోదం పొందని ‘మాండలిక పదాలను’ సేకరించి ఈ అనుబంధంగా కూర్చాను. పరిశోధకు ఎంపిక చేసిన నవలలు: వసంతరావ్ దేశ్‌పాండేగారు రాసిన ‘అడవి’, ఐతా చంద్రయ్యగారు రాసిన ‘ఆడపిల్ల’, వేముల ఎల్లయ్యగారు రాసిన ‘కక్క’, అల్లం రాజయ్యగారు రాసిన ‘కొలిమంటుకున్నది’, దాశరథి రంగాచార్యగారు రాసిన ‘చిల్లరదేవుళ్ళు’, లోకమలహరిగారు రాసిన ‘జెగ్గని యిద్దె’, పోరంకి దక్షిణామూర్తిగారు రాసిన ‘ముత్యాల పందిరి’, జాజుల గౌరిగారు రాసిన ‘వొయినం’, లోకేశ్వర్‌గారు రాసిన ‘సలాం హైద్రాబాద్’.

పరిశోధనకు ఎంపిక చేసుకున్న నవలల్లోని మాండలిక పదాలను సేకరించి, అనుబంధంగా కూర్చాలని పర్యవేక్షకులు డా. పమ్మి పవన్ కుమార్‌గారు చేసిన సూచన మేరకు ఈ అనుబంధం కూర్చడమైంది. అదేవిధంగా సేకరించే విధానం, వ్యాకరణ వర్గాలు, ప్రయోగ వాక్యాలను గుర్తించే విధానాలను సూచించారు. మాండలిక పదాల సేకరణలో నా పర్యవేక్షకులు, సహ పరిశోధక మిత్రులు సహకరించారు. వారిలో డా. పమ్మి పవన్ కుమార్‌గారు–జెగ్గని యిద్దె; డా. శివన్న చంద్రయ్య–అడవి, కొలిమంటుకున్నది; డా. మల్లిపూడి రవిచంద్ర–వొయినం, సలాం హైద్రాబాద్; జోగు చిరంజీవి–ఆడపిల్ల, చిల్లర దేవుళ్ళు నవలల్లోని పదాలను సేకరించి ఇచ్చారు. మిగతా కక్క, ముత్యాల పందిరి నవలల్లోని పదాలను నేను సేకరించాను. వీరందరి సహకారంతో ఈ అనుబంధాన్ని కూర్చడమైంది.

ఆరోపాలను కూర్చిన విధానం:– మొదటగా ప్రధాన ఆరోపం, వ్యాకరణ వర్గం, మాండలికపద ఆరోపానికి అర్థం లేదా వివరణ. ఆ పదానికి సంబంధించిన ప్రయోగ వాక్యం. ఏ నవల నుంచి

తీసుకోబడిందో ఆ నవల పేరు, పుట సంఖ్య అనే వరుస పాటింపబడింది. ఆరోపాలు అకారాది క్రమంలో కూర్చబడ్డాయి. ఈ మాండలిక పదాలు పది వ్యాకరణ వర్గాలుగా విభజించబడ్డాయి. అవి: 1. నామం, 2. సర్వనామం, 3. క్రియ, 4. విశేషణం, 5. అవ్యయం. వీటితోపాటు కేవలం మాండలిక పదాలేగాక తెలుగు మాండలికాలలో చేరి స్థానికీకరణ పొందిన అన్యదేశ్య పదాలు; 6. అన్యదేశ్యంలో వచ్చే నామం, 7. సర్వనామం, 8. క్రియ, 9. విశేషణం, 10. అవ్యయం మొదలైనవి కూడా గుర్తించబడ్డాయి. ఇందులో మొత్తం 3747 ఆరోపాలను కూర్చడమైంది. ఈ అనుబంధంలో ఉపయోగించిన సంక్షిప్త పదాల వివరణ కొరకు పరిశోధన గ్రంథ రచనలో మొదటగా పేర్కొన్న 'సంకేతాలు: వివరణ'లో చూడవచ్చు.

ఉదా: అట్కె: నా. = వంటకు ఉపయోగించే చిన్న మట్టి పాత్ర. అందరు గల్సి పంచాతి ఊకుంచి అట్కెదు తున్కల్దెచ్చి ఇస్తార్ల గుమ్మరించింద్రు పంచాది సేసినోన్కి. (కక్క:41)

అంక: నా. = తర్వాత. ఆళ్ళందరెల్లిపోయినంక పంచాతు. (కొలిమి.:98)

అంకతిరిగిన: క్రి. = వంపు తిరిగిన. గ కుర్సీమీన అదేరూపం పెదుసుగా అంకతిరిగిన మీసాలంతుకు సన్నంగా తలువారు కట్టుగట్టిన మీసం. (కొలిమి.:74)

అంకదింపి: క్రి. = వంకతిప్పి. తనతోట్లనుంచి పోయేదాన్ని అంకదింపి తన పెరట్లనంచేపిచ్చిండు. (కొలిమి.:60)

అంగ: నా. = పెద్దఅడుగు. నాలుగు అంగల్లో రెండు గదులు దాటి వసారాలో కుచ్చేసింది. (ఆ.పి.:125)

అంగంగి: క్రి. = వంగి వంగి. దొరన్న మాటింటెనే అంగంగి మొక్కుతరు. (కొలిమి.:71)

అంగడంగడయి: క్రి. = చెల్లాచెదురయ్యాయి. పెరిగిన గడ్డి అంగడంగడయి మనిషి గిలగిల తన్నుకున్నట్టుగ ఏర్పడుతుంది. (కొలిమి.:162)

అంగడి: నా. = సంత. ఇచ్చోద అంగడి జూసుకొని అస్తున్న. (అడవి:27)

అంగరకా: నా. = అంగరక్షకం అనగా చొక్కా. ఆదరాబాదరా అంగరకా వేసుకొని, పటకా చేతుల పట్టుకొని బయలుదేరాడు. (అడవి:76)

అంగరఖులు: నా. = అంగములను రక్షించు ఒక రకమైన చొక్కా. కుట్టిన బట్టలు, అంగీలు, అంగరఖులు, చెడ్డీలు, కుల్లలు, ధోతులు, దుప్పట్లు అమ్ముత. (అడవి:28)

అంగలార్చు: క్రి. = బాధపడు. పిల్లలుంటే వీడు ఇట్ల తెగిన పతంగిలా ఉండకపోయేది అని స్వామి అమ్మ అంగలార్చేది. (స.హై.:204)

అంగలేస్తూ: క్రి. = పెద్ద పెద్ద అడుగులు వేస్తూ. ఎవరో తరుముతున్నట్టు లేచి గబగబ అంగలేస్తూ చెరువు కట్ట చేరుకున్నారు. (ఆ.పి.:81)

అంగి: క్రి. = వంగి. అంగి లోపటికి మెడకాయ బెట్టి సూసిందు. (కొలిమి.:64)

అంగి: నా. = చొక్క. ఎల్లయ్య తర్పు పెద్దమడ్సి సిర్రబుర్రు ఆడిందు. వొకల్మీద వొకలు బడ్దరు ఆగమయ్యకు అంగి దోతి జిన్గింది మట్టంత నిండింది మట్టి పిడ్సోలె అయ్యిందు. (కక్క:19)

అంగుష్ఠనిషా: అన్య.నా. = వేలిముద్ర. వాడే అంగుష్ఠనిషా న్లేయించుకు పోయుంటడు. (చి.దే.:11)

అంగూటి: నా. = వేలి ముద్ర. పటేలు పకీరయ్యతోటి అంగూటొత్తిండా ఏంది అప్పుడప్పుడు అంగూటొత్తిచ్చేది అయితె నేన్జూస్తెనె ఉంటి గిదెప్పుడయ్యింది పకీరయ్యను అడ్గుదామని ఇంట్కి బోయిందు నాజరు. (కక్క:71)

అంగ్రేజీ: నా. = నిజాం. దివాన్–ఇద్దరూ అంగ్రేజీలకు వెన్నుముక లేని గులామ్‌లని నిందాపూరిత వ్యాఖ్యలు. (స.హై.:217)

అంచుకు: నా. = నంజుకు. అంచుకు చల్లమిరపకాయలు. (స.హై.:98)

అంచెగట్కొని: క్రి. = నడుముకు కట్టుకొను. పాత్చేట అంచెగట్కొని అయ్యమ్మ వొత్తున్న కొద్ది తంగెడాకుల్మీన బంగ రెక్కలు (రింగన్నపుర్గులు) గదుల్తున్నట్టుండే. (కక్క:2)

అంజాన్: అన్య.నా. = పరిచయంలేని, తెలియని. సికింద్రాబాద్ గల్లీలన్నీ అపరిచిత అంజాన్ గల్లీలే. (స.హై.:106)

అంజినమేసి: క్రి. = అంజనం వేసి, ఇది ఒక రకమైన మూఢనమ్మకం (కాటుక అని సామాన్యార్థం. దూరంగా ఉన్న వస్తువులనో, వ్యక్తులనో ఉన్నచోటనే ఉండి చూడటానికి అవకాశం కలిగించే ఒక మంత్ర/తంత్ర విద్య. మంత్ర తంత్రాలు తెలిసిన వాళ్ళు వేసే ఈ అంజనం నాలుగు విధాలు. మొదటిది– భూతాంజనం, రెండవది – ధనాంజనం, మూడవది – దేవతాంజనం, నాలుగవది – చోరాంజనం). యాల్లకు కరంటాఫీసు కగ్గితల్ల ఆడ ఇరిగి కంభం ముక్క గజం తీగముక్క సుత అంజినమేసి సూసిన కనిపించలే. (కొలిమి:67)

అంటంది: క్రి. = అంటుంది. సెల్ సెట్టు లెక్కగలనే సెంచితా అంటంది. (కొలిమి.:53)

అంటగట్టి: క్రి. = ఒక్క చోటుకి చేర్చి. గింజలు పొతం జేసి బస్తాలు నింపి బండి బీట్కు ఎడ్లను అంటగట్టి దాన్యం కాడికి గొట్కరమ్మని పటేలు సైకిలెక్కి ముందుగాల బోయిండు. (కక్క:23)

అంటగట్టు: క్రి. = ఒకటి చేయు. జీవితాలు ఆగం గాకుంట మట్కు పంచాత్జేసి పాయ మాలేసుడో ఇద్దర్కి అంటగట్టుడో జర్గుతది. (కక్క:51)

అంటడిగింది: క్రి. = అని అడిగింది. ఏమిటికి ఎవలీయాలె అంటడిగింది సుంకులమ్మ. (ము.ప.:28)

అంటరు: క్రి. = అంటారు. ఏ మతకాల్లోలాలు మా విశ్వాసాన్ని సడలించలేవు అని గర్వంగ అంటరు. (స.హై.:08)

అంటవెట్టి: క్రి. = అంటించి. ఊసెకు అంటవెట్టి, రాట్నంబొమ్మ పట్టుకోని, కుడిశేత్త తిప్పుత. ఎడంశేత్త బారతియ్యాలె. బార గుంజినంక ఊసెకు పొయ్యాలె. (ము.ప.:29)

అంటిమి: క్రి. = అన్నాం. ఏదో బుద్ధి లేక ఏదో అంటిమి. (అడవి:62)

అంటియ్యడం: క్రి. = కొట్టడం. వొస్తొస్తనే దంటు సొప్పకట్టె బీకి రప్ప రప్ప రొండు అంటియ్యనే అంటించిండు పటేలు. (కక్క:11)

అంటుకుపోయిన: క్రి. = అతుక్కపోయిన. అంటుకపోయిన కడుపు. (కొలిమి.:77)

అండ: నా. = తోడు. బీడైన భూములల్ల బోర్లేసి నీళ్ళు పండిచ్చిండు, సర్కారు సాయం ఊరు సర్పంచి పటేలమ్మ అండమ్మ అండైంది కమ్మోల్లకు. (కక్క:95)

అండా: అన్య.నా. = గుడ్డు. ఇంకో రెండు రూపాయలు ఎక్కువిస్తే అండా కూడా ఇస్తరు. (స.హై.:70)

అండ్ల: సర్వ. = అందులో. చార్మినార్ గడియారం అండ్ల ముండ్లు వాడిని అమితంగ ఆకర్షించినాయి. (స.హై.:07)

అండ్లనెదుకనం: సర్వ. = అందులోనే దుకాణం, కిరాణం. అండ్లనెదుకనం కోసానికి ఏర్పాటుగ పెద్ద అర్ర కట్టిపిచ్చిండు. (ము.ప.:20)

అంతట్లకే: సర్వ. = అంతలోనే. అంతట్లకే ఝుయ్యి ఝుయ్యిన ఈలలు ఇనచ్చినయ్. (కొలిమి:173)

అంతదంక: సర్వ. = అంతవరకు. అంతదంక పోయెడి దేంటికి పడిసోండ్ల ముచ్చట్లాడవెట్రి! పెద్దమద్సులన్న నేస్తున్రా ఏమంటె మాకు సెయ్యాడ దంటరు. (ము.ప:19)

అంతనాంక: సర్వ. = అంతవరకు. అంతనాంక ఈ ముగ్గురు లమ్డికొడుకులు నా తాటనే ఉంటరు. (అడవి:64)

అంతబాగ: సర్వ. = సరిగ్గా. గాలి రొదల సిమ్మెట్ల పలుకులు అంత బాగ ఇనరాకున్న కొద్దిల కొద్దిల ఇనత్తంది. (కొలిమి:97)

అంతలావు: వి. = అంతగా. అంతలావు బలిజెముంటె దొరింటికిబొయి దొమ్మరిజ్జె సూపెట్టు. (కొలిమి.:58)

అంతస్తు: నా. = భవనం, మేడ పై భాగం. షాపు గుమస్తా సాదరంగా ఆహ్వానించి పై అంతస్తుకు తీసుకెళ్ళాడు. (ఆ.పి.:132)

అంతెగాలం: వి. = పోయేకాలం, అంతమయ్యేకాలం. నర్సింహంకు అంతెగాలం దగ్గరికొచ్చిందోనని భయపడ్డరు. (కొలిమి.:96)

అంతెర్కేలే: క్రి. = అంత తెలుసులే. బాల్గాన్ని పీర్గాన్ని బిల్సి దగ్గర్కి దీస్కోని కక్కనోల్ల అయ్యమ్మ జచ్చిన్సంగతి సిన్నగ చెవులేసిండు. (కక్క:4)

అందకుంట: క్రి. = అందకుండా. అది గద్రు మని సూసి ఎందుకనో నర్సింహం కందకుంట ఉరికింది. (కొలిమి.:68)

అందట్ల: సర్వ. = అందులో. అందట్ల కొన్ని దొరిల్లు సేరాల్సిందే. (కొలిమి.:56)

అందరత్తండ్రు: క్రి. = అందరు వస్తున్నారు. గదాంట్ల దొరలు, పాలేరోల్లు, సిన్నరైతులు అందరత్తండ్రు. (కొలిమి.:118)

అందరాడికె వస్తరు: క్రి. = అందరు అక్కడికె వస్తారు. నూలుగిట్ట తీస్కనెటోండ్లూ, తీర్వయినంక సనుగులు గిట్టదెచ్చి ఇచ్చెటోండ్లూ అంద రాడికె వస్తరు. (ము.ప.:20)

అందరొక్కతాన్నె: సర్వ. = అందరు+ఒకతాన. అందరు ఒకేదగ్గర. అందరొక్కతాన్నె ఉంటరు. పొద్దంత అడివిల కెల్లి కట్టెలు తెస్తరు. (ము.ప.:56)

అందర్లెక్క: సర్వ. = అందరి లాగా. లచ్మయ్యసేటు అందర్లెక్క గాదు. (ము.ప.:20)

అందుకజూచు: క్రి. = అందుకొనుటకు ప్రయత్నించు. ఏం జేద్దునని ఆగి కిందికి జూశెటప్పటికి రొండుతోడేల్లు మాయి మాంస మాసనబట్టి గడ్లె ఉన్న మాయిని అందుకజూత్తున్నై. (కక్క:110)

అందుకోసానికి: సర్వ. = అందుకోసం. అందు కోసానికె, ఎన్నడన్న అక్క, బావ యాదొచ్చినగాని ఆదిక్కుకు బోదు లచ్మయ్య. (ము.ప.:30)

అందేదనుకున్న: క్రి. = అందేవరకు ఉన్న. కంటిసూపు అందేదనుకున్న మిరుపతోట గెట్టు సేరిండు. (కొలిమి.:55)

అంపిన: క్రి. = పంపాను అనేది సాధారణార్థం కాగా, చంపి పైలోకాలకు పంపాను అనేది ధ్వన్యార్థం. పుడితినే తల్లిని అంపిన. (కొలిమి.:87)

అంపు: నా. = వాగు వంపు, వాన నీరు పారటానికి ప్రకృతిసిద్ధంగానే ఏర్పడిన కాలువ. అంపుల కాడికి నడిసి మొఖంమీన నీల్లు జల్లుకొని, నోట్లిన్ని పోసుకొని పుక్కిలించి ఊంచింది. (కొలిమి.:87)

అంపులు: నా. = వంపుగా ఉన్న చోట, అతిథి కాళ్ళు కడుక్కోవడానికి నీళ్ళు పెట్టే స్థలం. కొత్తోన్న ఏంది నీల్లుగీల్లు. అంపులు జూయించవే సిన్ని. (కొలిమి.:112)

అంబగాల్లు: నా. = మోకాళ్ళపై. వొట్టి కాల్లతోటి అంబగాల్లాడుతుండ్రని షేర్దారు నిన్ననే ఇంట్కొచ్చి చెప్పిపోయిండు. (కక్క:42)

అంబటాలకు: నా. = మధ్యాహ్నం. అంబటాలకు బువ్వొండి అందరికి తినవెట్టిండు. (ము.పం:54)

అంబర్: అన్య.నా. = ఒక విధమైన సువాసనగల సముద్ర పదార్థం. సిద్ధి అంబర్ బజార్ చౌరస్తా నుండి మొజాంజాహీ మార్కెట్ వరకూ వీథులన్నీ రణరంగాలైనై. (స.హై.:121)

అంబలి నీల్లనకుంట: నా. = అన్న పానీయాలు మాని అనే అర్థంలో వాడబడింది. ఇన్నేండ్ల బట్టి అంబలి నీల్లనకుంట, కట్టం సుఖమనకుంట, అచ్చెటముచ్చెటనకుంట నాత్రిపగలు గ రెండెకరాలనర పెరట్ల పంత పాతరబెట్టుకున్న ఇత్తు మిగిలిందిలేదు కొత్తచ్చింది లేదు. (కొలిమి.:52)

అంబోజబంతీ: నా. = ఒక రకమైన బంతి పూవు. అందరం పోదాము ఆడెవ్వరున్నరే ఉయ్యాలో! అంబోజబంతీ ఉయ్యాలో. (ము.ప.:63)

అంస: నా. = ఒక రకమైన మగ్గం. అండ్ల ఒకటి పింజెర మొగ్గం. బొగిడి, లాయిరి, పువ్వు, పిందె, నమిలి ఆంస ఏ నమోనన్నగాని దానిమీద మంచిగ వత్తయి. (ము.ప.:135)

అకాడమిక్ ఇయర్: అన్య.నా. = విద్యాసంవత్సరం. అకాడమిక్ ఇయర్ వేస్టు అయిందని వాని డాడీ ఒకటే కాకి గోలనట. (స.హై.:133)

అక్కురం: నా. = అక్రమం. అన్నాయెం, అక్కురం అనకున్నా గట్ల అర్థమచ్చే మాటలు మాట్లాడ్తడా (కొలిమి.:80)

అక్సరు: అన్య.నా. = తరచు. కెంకె అక్సరు, నుజహబీ వార్తలతో జగడాలు అవుతూ ప్రాణహాని కూడా కలుగుతూ ఉన్నది. (చి.దే:44)

అగ: సర్వ. = అదిగో. అది సమర్త అయి మూలకు కూకునే తాల్లకు నాముందుగాళ్ళకు రాకపోతుంటే యిగ జూసిన అగ జూసిన ఒగపారి యింట్ల ఎవళ్ళు లేనప్పుడు ఆడుకుందాం రమ్మని సెయ్యి వట్టి గుంజినాగానీ అది శరంతోటి ఉర్కుపోతుండె. (వొయినం:19)

అగచ్చె: క్రి. = అదిగో వస్తుంది. ఇగచ్చె అగచ్చెనని కాల్లుగడుపులి మొక్కించుకుంటిరి. (కొలిమి.:57)

అగస్తాన: నా. = అకస్మాత్తుగా. లేదే పెద్దమన్సి ఆగస్తాన అమ్మజచ్చిందనంగనె బాటకర్సుకు చేబద్లు అడుక్కొచ్చిన ఒక్క నయపైసలేదు నాజేబ్ల. (కక్క:8)

అగాధంలా: నా. = లోతైన. మా అమ్మనూ, తమ్ముణ్ణి, నన్నూ, పెండ్లి గావల్సిన మా చెల్లెనూ అగాధంలా విడిచిపెట్టి పోయిండు. (ఆ.పి:37)

అగుపడ్డరు: క్రి. = కనిపించారు. గిట్ల ఎందరెందరో అగుపడ్డరు. (కొలిమి.:98)

అగుమానం: నా. = అవమానం. కులంల బుట్టింది, అగుమానం బొందింది గింత కూడుకోసమా. (కక్క:48)

అగులమాస: నా. = ఒక రకమైన పాము/విష రహిత పాము. ఏ యేమ్లేద్దని గా రామ్మల్లిగాని పెద్దకొడ్కు పాపిగాడుండు జూడు గాడు ఆగులమాసంటోడు. (కక్క:51)

అగో: సర్వ. = అదిగో. అగో గసొంటి నగిషీల కమ్రల పందిరి మంచాల దొర అటిటు బొర్లుతండు. (కొలిమి.:79)

అగ్గయి: నా. = అగ్నిలా. ఆల్ల పేరింటే శలీరమంత అగ్గయి మండుతంది. (కొలిమి.:57)

అగ్గితల్గ: క్రి. = కాలిపోను. యాల్లకు కరంటాఫీసు కగ్గితల్గ ఆడ ఇరిగి కంభం ముక్క గజం తీగముక్క సుత అంజినమేసి సూసిన కనిపించలే. (కొలిమి.:67)

అగ్గిల బడ్తండు: క్రి. = కోప్పడుతున్నాడు అని చెప్పటానికి ఎంచుకున్న పోలిక. నన్ను సూత్తెనే అగ్గిల బడ్తండు. (కొలిమి.:106)

అగ్గురమెస్తె: క్రి. = కోపం వస్తే. ముత్తాలమ్మకు పూర అగ్గురమెస్తె గూడానిగ్గాడమె తింటది. (చి.దే:39)

అగ్గువకు. నా. = చౌక ధరకు. లంబడోల్లు కట్టెల మోపులు అగ్గువకు అమ్ముకోని, పైసలు లంగజేవుల ఏస్కోని దబ్బ దబ్బ తండదిక్కుకు పోతున్రు. (ము.ప.:65)

అగ్గువసగ్గువ: నా. = తక్కువ ధర. కాని 1956ల ఆంధ్రప్రదేశ్ ఏర్పడక ముందే ఆ చట్టాన్ని బేఖాతర్ చేసి ఆంధ్రోళ్ళు తెలంగాణ భూముల్ని అగ్గువసగ్గువకు కొన్నరు. (స.హై.:36)

అగ్గిజాముల: నా. = తెల్లవారుజామున. అగ్గిజాముల మోటగట్ట బోయిన్నుంౖడి. (కొలిమి.:66)

అగ్గినగాండ్ల: నా. = కష్టకాలంలో. గీ అగ్గినగాండ్ల నీ బాంచెన్... (కొలిమి.:142)

అగ్గోమల్ల: సర్వ. = అదిగో మరలా. అగ్గోమల్ల రావేమయ్యో! రా రా! (కొలిమి.:89)

అగ్జూసినాయే: క్రి. = అదిగో చూసినవా తాత. అగ్జూసినాయే తాత నన్నే మాల్కం లేకుంట జేత్తుంది ఏదో పర్గాశ్కాన్కి అంటుంది లేరా కక్కా!. (కక్క:48)

అచార్లు: నా. = ఊరగాయ పచ్చళ్ళు. అచ్చా జావ్ ఆ అచార్లు పంపు. (చి.దే.:68)

అచ్చరాలు: నా. = అక్షరాలు. ఎక్కడిబోయిన్ననుకున్నవ్ నాకు దక్కలి గోపాలు లేదు గదే ముత్తయ్య కొడుకు వొంట్లు వొనమాలు నేర్పిండు సదువు నేర్చుకున్న నాకు అచ్చరాలొత్తయ్. (కక్క:97)

అచ్చింద్రు: క్రి. = వచ్చారు. రమ్మంటె అచ్చింద్రు. (కొలిమి.:90)

అచ్చిందాంక: క్రి. = వచ్చేవరకు. అరే గీ గంజాయి సెట్లను, గీ పోరన్ని రేపు నేను అచ్చిందాంక హిపాజత్‌గ కావలిగాయుండ్లి. (అడవి:112)

అచ్చినుండ్రి: క్రి. = వచ్చాను. జరంత పనిబడచ్చినుండ్రి. (కొలిమి.:70)

అచ్చిరాద: క్రి. = కలిసిరాదు. సెప్టెంబరు నెల హైద్రాబాదుకు అచ్చిరాదని ఏదో ఒక కీడు జరుగుతుందని పాత కాలం నాటి పెద్దమనుషులు భయపడుతున్నరు. (స.హై.:168)

అచ్చుడచ్చుడే: క్రి. = రావడంతోనే. అచ్చుడచ్చుడే తునికి కొౖరాయోలె సిట్లిండు. (కొలిమి.:103)

అచ్చెటాల్లకు: క్రి. = వచ్చే సమయానికి. ఆడ సచ్చి సచ్చి ఆచ్చెటాల్లకు గిన్నినీల్లు కాగబెట్టిందా. (కొలిమి.:63)

అచ్చే: క్రి. = వచ్చే. అచ్చే పైసలమీన ఆశలు పెంచుకుంట. (కొలిమి.:53)

అచ్చేట్నించి: నా. = వచ్చే ఏడాదినుంచి. అచ్చేట్నించి పైసలు మీరు అడగకముందే మీకు జమకడ్తం. (అడవి:79)

అచ్చేతరికే: క్రి. = వచ్చేసరికే. ఇక్కడి కచ్చేతరికే సీకటయింది. (అడవి:25)

అజమాయిషీ: అన్య.నా. = పెత్తనం/అధికారం. ఒక చింతకింద మంచం కింద కూర్చొని అజమాయిషీ చేస్తున్నారు రెడ్డిగారు. (చి.దే.:17)

అజీర్తి: నా. = అజీర్ణం. అలవాటు కాక కడుపునొప్పి, అజీర్తి, దస్తులు అయ్యేటివి. (స.హై.:84)

అటకాయించుతలేరు: క్రి. = అడ్డం పడటంలేదు. ఎవలు గ మొగన్ని అటకాయించుత లేరు. (కొలిమి.:62)

అటాక్: అన్య.నా. = దాడి. ఆంధ్రా బ్యాంకు మీద అటాక్ అయ్యింది. (స.హై.:35)

అటీటు: నా. = హెచ్చు తగ్గులు. పచ్చి కూర పోగులెయ్యాలె అల్లనె ఎక్వ తక్వ తున్కలు అటీటుబడ్డ యన్కొ తల్కాయలు పగ్లుదైద్ది (కక్క:47)

అటుకు: నా. = అటక, సజ్జ. అటుకుమీనున్న రేకు సందుగ తీసి అందుల నుంచి బట్టపేగుల ముడుపు గట్టిన అయిదు రూపాల నోటిడుసుకున్నడు. (కొలిమి.:128)

అటెంక: నా. = ఆ తరువాత. అటెంక మీకాడ సెప్పద్దనుకోంౘి. (కొలిమి.:121)

అటెండెన్సు రిజిస్టర్: అన్య.నా. = హాజరు పట్టిక. హెడ్మాస్టర్ టేబుల్ మీద అటెండెన్సు రిజిస్టరుంది. (ఆ.పి.:21)

అటెనుక: నా. = ఆ తరువాత. అటెనుక చాలాసేపు మళ్ళేం మాటినబల్లే. (కొలిమి.:65)

అటెన్క: సర్వ. = వాటి వెనుక. అటెన్క ఎంటికల తీర్గనే నిక్కబొడుసుకున్న సెవులు... (కొలిమి.:69)

అట్కె: నా. = వంటకు ఉపయోగించే చిన్న మట్టి పాత్ర. అందరు గల్సి పంచాతి ఊకుంచి అట్కెడు తున్కల్దెచ్చి ఇస్తార్ల గుమ్మరించింౘు పంచాది సేసినోన్కి. (కక్క:41)

అట్టం: నా. = అష్టమి. అట్టనయం లెదు పదకొండొద్దుల కుండల్ల గల్వుకోౘని పెద్దమద్సులతోని జెప్పిండు ముత్తయ్య. (కక్క:39)

అట్టట్టిగనే: నా. = ఊర్కెనే, ఏమీలేకుండానే. అత్తమీని కోపం దుత్తమీన తీసినట్టుగ అట్టట్టిగనే ఏడేడనో తిట్లు. (కొలిమి.:64)

అట్టి సంబురానికి: నా. = ఏదైనా పని చేయాలని ఉన్నా చేయలేని స్థితిలో ఉండి నిష్ప్రయోజనపు మాటలు మాట్లాడటం. అట్టి సంబురానికి గియన్ని మాటలెందుకు. (కొలిమి.:127)

అట్లన: సర్వ. = అలాగా. అట్లన అంటూ తాసీల్దార్ మెల్లగా మంచంపై ఒరిగాడు విశ్రాంతిగా. (అడవి:46)

అట్లనే: సర్వ. = అలాగే. కాలం శూలం దాడికి గురి కాక అట్లనే నిలుచున్న నైజాం కాలం నాటి అతిపురాతన ఇక్బాల్ హోటల్. (స.హై.:01)

అట్లస్త: క్రి. = తొందరగ వస్త. అయ్యయ్యో నేను ఇట్ల పోయ్యి అట్లస్త. (స.హై.:44)

అట్లిట్ల: సర్వ. = అలా ఇలా, మొత్తానికి. అట్లిట్ల నెత్తిమీదికి పొద్దచ్చె. (కొలిమి.:109)

అట్లుంచుండి: క్రి. = అటు పక్కకు ఉంచండి. సేసిన శ్రమ అట్లుంచుండి పెట్టిన పెట్టుబడి నీల్లల్లేసుకున్నట్టయి పోతుండె. (కొలిమి.:110)

అడగవడ్తివేమిరా: క్రి. = అడుగుతున్నావేమిటిరా. చేస్తనే ఉంటిమి. ఇంకా ఎట్ల జేస్తమని అడగవడ్తివేమిరా (అడవి:76)

అడలిపోయిన: క్రి. = వడలిపోయిన. ఎండకు అడలిపోయిన ఎఱ్రటి సెత్త. (కొలిమి.:77)

అడివాకు: నా. = ఒక రకమైన చెట్టు ఆకు. ముసురు గురిసిన సిన్కు అడివాకు సెంబులై. (కక్క:99)

అడివిపొంటె: నా. = అడవినుంచి. ఈ సీకట్ల ఊర్ల కెల్లి అడివిపొంటె వచ్చెడిది తప్పే అనుకున్నడు మల్లయ్య. (ము.ప.:48)

అడివిలకు: నా. = అడవిలోకి. గుడికాడినుంచి అడివిలకు తొవ్వ. తొవ్వ పక్కన్నే మందోట. (కొలిమి.:72)

అడీల: నా. = అడవిలో. అడీల బొంగుసెట్లు మీద చెయ్యేస్తే, అణ్ణి అక్కడే పాతేసి కొత్తసెట్టు పెట్టాల. (అడవి:79)

అడుతనికో: క్రి. = ఆడటానికి ఒక. అడుతనికో బుడుత దొరికినట్టున్నది ఎవారం. (కొలిమి.:68)

అడువకుంట: క్రి. = కారకుండా. ఆళ్ళంత ముసులోలతీర్గ కన్పిచ్చిన ఒక్కీత ఆవును సుక్క రకుతంబొట్టు అడువకుంట తిని మీసాలు తుడుసుకుంటన్న. (కొలిమి.:78)

అడ్డమొర్గు: క్రి. = పడుకొను. తిని నుల్క మంచమేస్కొని అడ్డమొర్గి సెప్పుదునా సెపొద్దా! అని మనాదిల బాదపడ్డడు కక్కడు. (కక్క:24)

అడ్డా: నా. = నిర్దిష్ట స్థలం, స్థావరం, కూలీల ఉండే స్థావరం. నీళ్ళున్న చోట, తరి భూములున్న చోట కొడుకులు అడ్డా బిఠాయించిండ్రు. (స.హై.:36)

అడ్డికి పావుసేరు: నా. = తక్కువ/చౌక ధర. పోలీస్ యాక్షన్ జరిగి నైజాం రాజ్యం అంతం కాంగనే వాళ్ళ వారసుల వద్ద అడ్డికి పావుసేరుగ వజ్రాలు, ఆభరణాలు, విలువైన పురాతన అపురూపమైన వస్తువులను కొని విదేశాలకు దొంగతనంగ ఎగుమతి చేసి ఈ వ్యాపారస్థులందరూ కోట్లకు పడగలెత్తినారు. (స.హై.:24)

అడ్డెడన్ని: నా. = రెండు కుండల పరిమాణం. అడ్డెడన్ని ఉల్వలు ఇసుర్రాయితొ ఇసిరి కంకెడు కంకెడు పిండితోటి వొల్లంత రుద్దిన అట్టైన అల్విగాకపోయె!. (కక్క:1)

అడ్డొస్తలేవు: క్రి. = అడ్డు రావడంలేదు. ఇవేవీ వారిద్దరి ముచ్చట్లకు అడ్డొస్తలేవు. (స.హై.:01)

అడ్మిషన్లు: అన్య.నా. = ప్రవేశాలు. తను సిటీ కాలేజీల చేరిన కొత్తల ఇంకా అడ్మిషన్లు నడుస్తనే వున్నవి. (స.హై.:48)

అడ్లు: నా. = వడ్లగింజలు. అంతేందో సావు కాలమే అచ్చింది. అడ్లు పెరుగు గలిపినట్టున్నది. (కొలిమి.:128)

అడ్విదేవ్త: నా. = అడవి దేవత. అడ్విదేవ్త గుడ్కి సున్నమెయ్యాల్నాయే. (కక్క:3)

అడ్వొకేటు: అన్య.నా. = న్యాయవాది. అడ్వొకేటును మాట్లాడుకున్నావా (ఆ.పి.:107)

అణా: నా. = పదహారు అణాలు కలిపితే ఒక రూపాయి. ఎడ్ల జతకు రెండు అణాలు. (అడవి:73)

అతలాకుతలం: నా. = గందరగోళం. క్రిందటి రాత్రి స్వామి ఇంటికి రాకపోయేసరికి ఇల్లంత అతలాకుతలం అయిపోయింది. (స.హై.:82)

అతిలావు:  వి. = ఎక్కువ. దొర అతిలావు పేమతోని పిలిసిండు. (కొలిమి.:84)
అత్తంది:  క్రి. = వస్తుంది. ఎవతో ఎర్రకోకది నెత్తిమీన గడ్డిమోపెత్తుకొని కాలవల నీళ్ళను తన్నుకుంట కట్టకెల్లి అత్తంది. (కొలిమి.:84)
అత్తడు గావచ్చు:  క్రి. = వస్తాడేమోలె. కొత్తిచ్చి రోగం గొనుక్కున్నట్టే గిసొంటి ఎవారాలు. అత్తడు గావచ్చు, లేవద్దు. (కొలిమి.:109)
అత్తతాన:  నా. = అత్త దగ్గర. మాముత్తా ల్లెక్క అత్తతాన కూసోని పన్నెర్చెటోండ్లేదున్నరు అంట గదువలు నిమిర్నది. (ము.ప.:26)
అత్తత్తనే:  క్రి. = వస్తూ వస్తూనే. అత్తత్తనే పెయ్యంత పునికి సూసింది. (కొలిమి.:61)
అత్తది:  క్రి. = వస్తది, వస్తుంది. ఆనో అరుపో అత్తది గాలో దూలో తోల్తది. (కొలిమి.:52)
అత్తనపా:  క్రి. = వస్తున్నాను పదా. గట్ల తొవ్వకురా, అత్తనపా. (కొలిమి.:54)
అత్తన్న:  క్రి. = వస్తున్న. నెత్తిమీన మొఖం కన్పియ్యకుంట ఎలిసిపోయిన సీరెకొంగు కప్పుకొని, కొసపండ్ల సందునిరికిచ్చుకొని... అత్తన్న ఏడుపును గుండెల్లోనే ఉగ్గపట్టుకొని, బిక్కిరి బిక్కిరి సూసుకుంట. (కొలిమి.:73)
అత్తపత్త:  అన్య.నా. = జాడ, చిరునామా. నువ్వేమో అత్తపత్త లేకపోతివి. (స.హై.:65)
అత్తపా:  క్రి. = వస్తాను పదా. నేనాడిదనుక అత్తపా అనడా. (కొలిమి.:61)
అత్తరు:  నా. = పరిమళ ద్రవ్యం. పక్కన్నే మరికొన్ని అగరు పొగరు అత్తరు సీసా దుకాణాల లీలావిలాసాలు. (స.హై.:117)
అత్తెనుకనే:  నా. = అత్త వెనుకనే, వస్తనత్తా! అన్నది ముత్తాలు. అత్తెనుకనే నడిసింది.నడుస్తనే ఎన్కకు సూసింది. బావముకం కండ్లవడింది. ఆణ్ణి నిల్సోని నగింది. (ము.ప.:12)
అదనా:  నా. = హీనులైన. అదనా లంబాడీవాళ్ళు పోలీసుల మీదపడి కొడ్తరా దాన్ని చెరిస్తే ఎవరి తాతకు చెప్పుకుంటారో చూతాం అనుకున్నాడు. (చి.దే.:70)
అదాలతా:  అన్య.నా. = న్యాయస్థానం. న్యాయస్థానమా నాయంగీయమని గిచ్చుకోను గిదేమన్న అదాలతా. (కొలిమి.:68)
అదినె:  నా. = వదిన. ఓ దినం కనుసీకటయినంక నర్సింహం అదినె కొడుకు సిన్నోడు దిగిండు. (కొలిమి.:112)
అదిపొగ్గె:  నా. = అదుపు ఆజ్ఞ. గిట్ల అదుపొగ్గె లేకుంటెట్ల బాంచెన్. (కొలిమి.:66)
అదిలించరు:  క్రి. = కదిలించరు. అవి ట్రాఫిక్‌కు ఆటంకంగ మారినా ఎవరూ అదిలించరు. (స.హై.:113)
అదిలించుకుంట:  క్రి. = వెళ్ళగొట్టడం. ముసులోళ్ళు నోట్లె మొక్కిసుట్టలు పెట్కొని, ఈడిగీలబడి నడుసుకుంట ఆటిని తిట్టుకుంట, అదిలించుకుంట ఊరావలికి తోలుతండ్రు. (కొలిమి.:51)
అదిలిపోతెట్ల:  క్రి. = భయపడితే ఎలా, వణికిపోతే ఎలా. ఇట్ల అదిలిపోతెట్ల నారాజు పడి కూడుగ్గ పడితె...అచ్చిన సెక్కర్లు తొలిగిపోతయా (కొలిమి.:99)
అదురు:  నా. = భయం. ఏంర్రా అదుర్పుట్టినాదిర! అరే ఆగు గీ సుట్టంత గాలనియ్యి. (కక్క:35)

అదురుష్టం: నా. = అదృష్టం. నా అదురుష్టంగింతే నని కూసుండి కన్నీళ్లు కార్సుడేనా (కొలిమి.:60)

అదులుకు: క్రి. = బుగులుపడటం, భయపడటం. ఆడింగ నోరు తెరిత్తే అదులుకు పానాలొదులవల్సినోడు. (కొలిమి.:80)

అదెపాయె: క్రి. = సరే అదిపోతే పోయింది. గింత మురిగిపోయిన గొడ్డుమాంసమన్నా, అదెపాయె కాలుబొక్కన్నా దొరుకలేదా. (కొలిమి.:135)

అదొగ తరీక: నా. = అదొక పద్ధతి. వీండ్ల యాసమంత అదొగ తరీక! మదిరావన్నెబట్టలు కద్తరు. (ము.ప.:61)

అద్దదుపు: నా. = హద్దు, అదుపు. అద్దదుపు లేకుంటున్నవ బంచత్. (కొలిమి.:93)

అద్దా: క్రి. = వద్దా. = లోపటికి పోవల్నా అద్దా అని గుడిసేపు ఎనక ముందాడిండు. (కొలిమి.:64)

అద్దు పిరాదులేకుంట: నా. = హద్దులేదు, ఫిర్యాదు లేదు. పొయ్యేంజేత్తం గిట్ల అద్దు పిరాదులేకుంట రాయపోశన్ని ఎందుకు సంపిండో దొరను అడుగుతం. (కొలిమి.:166)

అద్దు: క్రి. = వద్దు. అద్దు దొర. నీ కొడుకుల బిడ్డలసుంటోల్లం. (అడవి:63)

అద్దుమనాత్రి: నా. = అర్ధరాత్రి. నా పెరట్ల అద్దుమనాత్రి కలికి గాంధారేల్ల కంభాలు పీక్కపోయింద్రు. (కొలిమి.:55)

అద్రాయించిండు: క్రి. = గద్దించిండు, గదిరించాడు. అదుపులో ఉంచిండు. ఏయ్! ఏందె కాపోడ అట్ల పసురాన్ని గొట్టినట్టు గొడ్తన్నవ్ వొక్కసారే జంపరాదు నీయవ్వ కొట్టుడ్కినా బారేద్దు ఎల్లయ్య పటేల్ను అద్రాయించిండు. (కక్క:11)

అద్రు: నా. = భయం. నీకే పిర్ర అద్రుతున్నదాయె! ఇంగనన్ను ఇంటిదాక తోలొచ్చెదైర్నం ఉన్నాది. (కక్క:50)

అధాతుగ: అన్య.నా. = అకస్మాత్తుగ. ఆ సంగతిన్న దొర కుర్సిలకెల్లి అధాతుగ లేసిండు. (కొలిమి.:93)

అనాది (ఎప్పటి నుండో): నా. = మొదటి నుండి. ఆత్మ అమర్ (అమరత్వం), అజర్ (అరిగేది కాదు), అఖండ్ (ముక్కలయ్యేది కాదు), అవినాష్ (నాశనం కానిది), అనాది (ఎప్పటి నుండో) అంటూ నిర్వచిస్తూ మానవ జీవితం క్షణభంగురమని. (స.హై.:126)

అనుభగిత్తమ్: క్రి. = అనుభవిస్తాము. కట్టం సుఖం నీ ఓట్లెనే అనుభగిత్తమ్. (కొలిమి.:60)

అనుమాండ్లు గద్దె: నా. = ఆంజనేయస్వామి గుడి కట్ట. బొత్తయ్య అనుమాండ్లు గద్దెక్కిండు. (కొలిమి.:166)

అన్నందీననంటడని: క్రి . = అన్నం తినను అంటాడని. పీర్గాడు బాల్గాడు సావార్త కక్కన్కి జెప్తె ఏడ్సి అన్నందీననంటడని వొయిసు సిన్నదైనోలైనా పెద్ద బుద్దితోటి బాదంత కడ్పుల దాస్కుంద్రు. (కక్క:4)

అన్నాయెమని: నా. = అన్యాయమని. గిది అన్నాయెమని గిది నలుగురు నడిసే తొవ్వగాదని ఎవ్వడు సెప్పుతడు (కొలిమి.:59)

అన్నాలెంగ: నా. = అన్యాయంగ. ఇద్దే నాకియ్యి... అన్నాలెంగ సంపుతండు... (కొలిమి.:180)

అన్నాలెమేంది: నా. = అన్యాయమేంది. మల్ల గిందట్ల నాయమేంది అన్నాలెమేంది (కొలిమి.:67)

అన్నేమోగని: క్రి. = అయితే మాయెగాని, సరేగాని. అన్నేమోగని బాగోతం ఆడేదుంది నేను మేటేశకాన్ని అయితి. (కక్క:104)

అన్పియ్యలేదు: క్రి. = అనిపించలేదు. ఎందుకనో దొర కట్ల అన్పియ్యలేదు. (కొలిమి.:77)

అపం: నా. = అశుభం. ఏదో కులమోల్లకు దెల్వకుంట జేత్తె రేపు అపమగు సుపమగు గంధ్కని మీకెర్క జేస్న. (కక్క:55)

అపనాత్రేల్ల: నా. = అర్ధరాత్రి అనే అర్థంలోనే ప్రయోగంలో ఉంది. గి అపనేత్రేల్ల ఊరులుకు మగ్గినేల దొర సూడొచ్చిండా! (కొలిమి.:161)

అపయమియ్: క్రి. = అభయమివ్వు. ప్రమాణం చెయ్యి. లోకులు కాకులు పిల్గా! ఇన్ని కట్టాలున్నా నేనో ఇసయం జెప్తా ఇంటావ్! ఏం అనుకోవ్గా! నాసేతుల అపయమియ్!. (కక్క:23)

అప్పటికి రామల్ల: క్రి. = తర్వాత మళ్ళీ రా. ఓ జంగమయ్య! ఇప్పుడుగాదు, అప్పటికిరామల్ల. (ము.పం.:116)

అప్పాలు: నా. = పిండి పదార్థాలు. జొన్నరొట్టెలు బదులు ఆ అప్పాలనే తినెటోళ్ళు. (స.హై.:85)

అప్పుదెరికయితది: క్రి. = అప్పుడు తెలుస్తుంది. అందుకోసానికి ఏమి సెయ్యాలె అరొక్కడు, జెర్ర సొంచాయించుకోని సూడాలె. అండ్ల నిజం అప్పు దెరికయితది. (ము.ప.:24)

అపోజిషనోళ్ళు: అన్య.నా. = వ్యతిరేకులు. మన అపోజిషనోళ్ళు అదే సేఫ్ గార్డ్స్ వివేక్ వర్ధనీ కలేజీ గ్రౌండ్స్‌ల జమయితరట. (స.హై.:37)

అప్లై: అన్య.నా. = దరఖాస్తు. ఆదుకునే వాళ్ళు లేనప్పుడు ఎన్నింటికప్లై జేసినా ఏంలాభం (ఆ.పి.:38)

అమరకుంట: క్రి. = రెండు చేతుల్లోకి సరిపోనంతగా, అమరనంతగా. కారునబడితే అమరకుంట నేనెట్లున్న బాంచెన్, ఆడు ఆసకూసక నన్ను మిరుపతోట్ల బొర్లిచ్చిండు. (కొలిమి.:66)

అమర్ హై: అన్య.నా. = శంకర్ అమర్ హై. (స.హై.:56)

అమలచ్చిపడ్డదు: క్రి. = కండ్లు తిరిగి పడిపోయాడు. ఏందిర్ర ఏవున్నదీడ మనసొంటి గరీబోడే పాము పడిగె దెబ్బతిని అమలచ్చి పడ్డదు. (కొలిమి.:127)

అమాస: నా. = అమావాస్య. నిన్నటమాసకు ఏన్నెల్ల పదియేను దినాలయ్యింది. (కొలిమి.:143)

అమీను: అన్య.నా. = పోలీసు అధికారి. ఖానూన్లెక్కువైనయ్. ఎవడన్న అమీను కచ్చీర్ల ఊత్తే. (కొలిమి.:80)

అమురబట్టాలె: క్రి. = బలంగా పట్టాలి. సందుదొరుకాలె. అమురబట్టాలె. (కొలిమి.:86)

అమ్మంగ: క్రి. = అమ్మడంవల్ల, అమ్ముతూ ఉన్నప్పుడు. కానిమీన ఎడ్ల అమ్మంగ అలపోసినోల్లు. (కొలిమి.:97)

అమ్మటాల్ల: నా. = అంబలి తాగే వేళ. అమ్మటాల్లకు నాటు బెడ్తే ఎకురం ఆర్గంటలు నాటుబడ్డది. (కక్క:29)

అమ్మవారు: నా. = మశూచి వ్యాధిని అమ్మవారు అంటారు. మనోహరుడి చెవుబాధ అట్ల వుండంగనే మీది నుండి అమ్మవారు కూడ సోకింది. (స.హై.:89)

అమ్ముకచ్చుడు: క్రి. = అమ్ముకరావడం. నా పని యాడాది పొద్దు అంగల్లల దిరిగి అమ్ముకచ్చుడు అని కాలిన కట్టెలను, చితకగొట్టి కట్టెలను నెగడులోని ఎగదోస్తూ. (అడవి:28)

అయి: సర్వ. = అవి. అయి నడిసిన జాగల్ల మనుసు సెదిరిపోయి బాటతీర్గ ఏర్పడుతంది. (కొలిమి.:52)

అయింక: సర్వ. = తరువాత. అయింక గాయింత భూమికి సుత నోచుకోవు. (కొలిమి.:68)

అయిందేదో అయింది: క్రి. = జరిగిందేదో జరిగిపోయింది. అయిందేదో అయింది. ఆల్లు మన గుడిసెలు కాలవెట్టిండ్లు, కాని మన రెక్కలు ఇరిసెయ్యలేదు. (అడవి:127)

అయికుంటం: నా. = వైకుంఠం. తీగెసుట్టి అరిసేతుల అయికుంటం సూపిత్తిరి. (కొలిమి.:57)

అయితది: క్రి. = అవుతుంది. ఆదివారం సగం గడిచిపోంగనే దిగులు ప్రారంభమయితది. (స.హై.:02)

అయితారం: నా. = ఆదివారం. బువ్వ తిందువు రారాదు గియ్యల్ల అయితారమని బోటిశారు జేసిన. (వొయినం:106)

అయినె: సర్వ. = అతను. అయినె నెత్తిమీన ఎలిసిపోయిన ఎర్రగీతల రుమాలున్నది. (కొలిమి.:52)

అయిపాయె. క్రి. = అయిపోయింది. స్నానం అయిపాయె. (స.హై.:05)

అయిపోంగనే: క్రి. = అయిపోగానే. ఈ దుంపపట్టి అయిపోంగనే మనం పండించిన పంటకెల్లి ఇంత అని మామూళ్ల కింద ఇచ్చుకోవాలి. (అడవి:69)

అయున్నకాడ: సర్వ. = అవి ఉన్నదగ్గర. అయున్నకాడ కణకణలాడే నిప్పుకుప్పలు కనిపిచ్చినయ్. (కొలిమి.:125)

అయ్య: నా. = నాన్న. తన అయ్యసొంటోడు. (కొలిమి.:85)

అయ్యమ్మ: నా. = నానమ్మ. ఆకాసం మీన అందీ అందనీ మొగ్లు తెప్పలు తెప్పలుగ ఉర్మతున్న కొద్దీ కన్పడని రదం ఎన్కటి సామెత అయ్యమ్మ కత. (కక్క:1)

అయ్యి: సర్వ. = అవి. అయ్యేమింజన్లో ఒక్కటి నడుత్తలేదు. (కొలిమి.:66)

అయ్యోరు: నా. = అయ్యవారు. అయ్యోరు కులంల పుట్టి సుద్దరోళ్ళతో రాసుకపూసుక తిరుగుతవా, మాలమాదుగుల భుజాల మీద చేతులేసుకొని తిరుగుతవా అని తల్లి తన్నేది. (స.హై.:139)

అరంల: నా. = వారంలో. అరంల అయిద్దినాలు అంగట్లనే గడుస్తది. (అడవి:28)

అరజ్: అన్య.క్రి. = విన్నవించు. రేపు పగటాళ్ళ దావత్కు ఆడికే వస్తమని అరజ్ చెయ్యి అన్నాడు. (చి.దే.: 67)

అరద: నా. = వరద. ఆగుల అరదకు కొట్టుకచ్చిన కొయ్య ఏ ఒడ్డుకు తట్టుకుంటదో (కొలిమి.:88)

అరన్నం: నా. = వరి అన్నం, బియ్యపు అన్నం. అన్న తలెకెల్లి మిడిగుడ్లేసుకొని సూత్తన్న సత్తెమ్మ గిన్నెల అరన్నం పెట్టి గడుక తీసుకున్నడు. (కొలిమి.:113)

అరమరికలు: నా. = ఆటంకాలు. రోజు వెనక రోజు అరమరికలు లేకుండా గడుస్తుంది. (ఆ.పి.:40)

అరమోడ్పు: నా. = సగం మూసుకున్న. అరమోడ్పు కళ్ళతో సారయ్యను పరిశీలించింది. (ఆ.పి.:122)

అరమ్‌కోరు: అన్య.నా. = ద్రోహి. తప్పైయితె సెప్పుతోటి రొండు దెబ్బలేస్తె నాకాల్లు బట్కుంటె పంచాత్తెగ్గొట్టిన మాదిగ పోరగాండ్లు అరమ్‌కోరు ముండకొడ్కులైండ్రు. (కక్క:91)

అరలు: నా. = గదులు. దానిని తెరవంగనే అండ్ల రెండు అరలుండేవి. (స.హై.:41)

అరవీసం: నా. = వీసములో సగము, ఒకటిలో 32వ భాగము. ఆడవాళ్ళు మగవాళ్లకంటే అరవీసం ఎక్కువనేగాని తక్కువగాదనే రోజులివి. (ఆ.పి.:07)

అరి గొలుసులు: నా. = వరి కంకులు. అరిగడ్డి సప్పుడుతోని, అరిగొలుసుల రాపిడితోని. (కొలిమి.:120)

అరిగోస పద్తె: క్రి. = అష్టకష్టాలు పడటం, మిక్కిలి బాధపడటం. నూరుమంది అరిగోస పద్తె దొర కిలకిల నవ్వుతడు... (కొలిమి.:112)

అరిగోస: నా. = దుర్భరమైన బాధ, అష్టకష్టాలు. వారీ! అరిగోస పుచ్చుకున్నవ్. (కొలిమి.:145)

అరిసేతులతోని: నా. = అరచేతులతో. మొఖంమీద అరిసేతులతోని ఒత్తుకున్నడు. (కొలిమి.:54)

అరిసేయి మందం: నా. = అరచేయి పరిమాణంతో సమానమైన అని అర్థం. కాల్లకు అరిసేయి మందం దుబ్బున్నది. (కొలిమి.:113)

అరుగు: నా. = ఇంటిముందు కూర్చొనే ఎత్తైన మట్టి, సిమెంటు దిబ్బ. దొర అరుగు మీనికచ్చిండు. (కొలిమి.:90)

అరుపచ్చె: క్రి. = వాన తెరపిన పడడం అనే అర్థంలో దీన్ని వాడతారు. ఆనచ్చె అరుపచ్చె. (కొలిమి.:105)

అరుసుకుంటే: క్రి. = యోగక్షేమాలను అడిగి తెలుసుకోవడం. తిండి తిప్పలు మంచిగ జూసుకొని అరుసుకుంటే, మల్ల మనం ఏది జెప్తె అది జేస్తదు. (అడవి:48)

అరె అట్నారా: అవ్య. = అరె అలాగానా. అరె అట్నారా! ఆది బిల్లలు ఆకలైతుందేమో కక్కన్కి, బాల్గాన్కి సెప్పిండు బిలువ్‌మని. (కక్క:5)

అరెట్ట: అన్య.నా. = అరెస్టు, బందీచేయడం. సౌదరిపల్లెల బాలసంతోల్లు పోలీసోల్లను అరెట్టు చేసిండ్లట. (కొలిమి.:170)

అరే సావుదలకు పులి ఊరిమీద పడ్డట్టు: = చావటానికే ఈ పనులన్నీ చేస్తున్నారు. మీకు చనిపోయే కాలం దగ్గరపడ్డది అని చెప్పె సందర్భంలో ఈ సామెత వాడుకలో ఉంది. అరే... సావుదలకు పులి ఊరిమీద పడ్డట్టు ఇవేం బుద్ధులురా మీకు. (అడవి:153)

అరోమ్‌కోర్: అన్య.నా. = నీచుడు, కోరిక, ఇచ్ఛ. గజ్జెప్తున్నవ్ మంచిగుందని నీదేమో అరోమ్‌కోర్ బకాయాయె అయ్యలేని పోరడు ఆల్లమ్మ కల్వకొయ్యబోతనే కుండదుక్తది రాత్రికి పూటకున్నదో లేదో. (కక్క:11)

అర్క: నా. = నాగలి. ఒక్క అర్క వున్నోన్ని అరేయ్ కక్కా. (కక్క:30)

అర్కతు: నా. = సంఘటన, విషయం. దరిద్రం మొకపోడివి ఏడికిపోయినా గిట్లాంటి అర్కతులే జర్గుతయి. (వొయినం:21)

అర్కిసు: అన్య.నా. = ఎట్టి పరిస్థితుల్లోను, ఎల్లప్పుడు. ఏందయ్యా గదేదో అర్కిసు తెల్వదునాకు గాపటేలొత్తె గిదంత బైటికి వొత్తది. (కక్క:72)

అర్చుకొని: క్రి. = కనుక్కొని. దొరసాన్లను ఏం కావాలో అర్చుకొని చెప్పుతా. (చి.దే.:35)

అర్జంటుగ: అన్య.నా. = తొందరగ. కని నాకర్జంటుగ కరంటు కావల్సచ్చింది. (కొలిమి.:76)

అర్జీ: అన్య.నా. = మనవి/నివేదన. నల్లగొండ జిల్లా కోర్టులో అర్జీ దాఖలు చేయగా, ఇట్టి సభకు ప్రభువువారి. (చి.దే.: 45)

అర్జుండు: నా. = అర్జునుడు. ఓగనాటి కిష్టుడు అర్జుండు రదం ఉరికిస్తున్న సైమాన ఆల్ల అయ్యమ్మలు సెపదం జేసింద్రంటర. (కక్క:1)

అర్థాసుముండ: నా. = దరిద్రపు ముండ, మధ్య వయస్సులోనే భర్తను కోల్పోయిన స్త్రీ. లేయ్యా! కాల్మొక్త జర అడ్డుమొన్న సుత్తసుత్త ఉకూకనే ఉన్న. (కక్క:14)

అర్నెల్లనర్ధం: నా. = ఆరున్నర నెలలు. ఇప్పుడు నాకు ఆర్నెల్లనర్థం కడుపు చేతగాకుంట అయితుంది. (కక్క:102)

అర్ర: నా. = గది. అండ్లనెదుకనం కోసానికి ఏర్పాటుగ పెద్ద అర్ర కట్టిపిచ్చిండు. (ము.ప.:20)

అర్సుకొను: క్రి. = తెల్సుకొను. ఎన్ని బొంకులన్న బొంకి వొప్పించొత్త జీతాన్కి బోయిండు కక్కడు. (కక్క:40)

అలకవోయిండు: క్రి. = అలకపూను. పిలగాడు అలకవోయిండు. (ము.ప.:92)

అలగ: నా. = వేరుగా, ప్రత్యేకంగా. సాలోండ్లలనె రేషంపని శేసెటోండ్లు అలగున్నరు. (ము.ప.:18)

అలపోసినోల్లు: నా. = తలపోసిన వాళ్ళు, బాధపడినవాళ్ళు. కానిమీన ఎడ్ల అమ్మంగ అలపోసినోల్లు. (కొలిమి.:97)

అలమర: నా = గది. పుస్తకాలతోటి నిండిన ర్యాకులు, అలమరాలు, ఎటుచూస్తే అటు వేల వేల పుస్తకాల. (స.హై.:148)

అలమాకు: నా. = గడ్డి ఆకులు. అలమాకు తీగలు మెలిక తిరుగంగా. (కక్క:99)

అలర్ట్: అన్య.క్రి. = తేరుకోవడం. ఆ గెస్చర్ చూసి స్వామి ఫిజికల్‌గ, మెంటల్‌గ అలర్ట్ అయిపోయినాడు. (స.హై.:224)

అలాయి బలాయి: క్రి. = కౌగించుకోవడం. ఇద్దరు అలాయి బలాయి తీసుకున్నంత పన్జేసింద్రు. (కొలిమి.:109)

అలికిడి: నా. = శబ్దం. జర్ర అలికిడనిపించింది. (చి.దే.:28)

అలిట్టతోటి: నా. = అలసటతో. నర్సింహం అలిట్టతోటి మల్లికాంబ గుండెలమీన తలపెట్టుకొని నిర్రంధిగ నిదురబోయిండు. (కొలిమి.:124)

అలిట్టపడి: క్రి. = యాష్టపడి, కష్టపడి. గదీ సంగతి ముకుందరెడ్డి సాన ఆలిట్టపడి సెప్పిండు. (కొలిమి.:67)

అలుకగ: వి. = తేలికగ. ఎటుకెళ్ళో సూసుకుంట దొర అలుకగనే సెప్పిండు. (కొలిమి.:85)

అలుకు జల్లడం: క్రి. = ఉదయాన్నే వాకిలిని ఊడ్చి, కలాపి చల్లడం. ఎవతి లేసి అలుకు జల్లనట్టున్నది. (కొలిమి.:176)

అలుక్కుంచె: నా. = అలకడానికి ఉపయోగించె కుంచె. ఆరువదునుమీద ఇర్లుగుంచె ఏసిన్రు. ఎడమశేత్త పిడిసె తీసుకోని కుడిశేత్త అలుక్కుంచె దీసుకోని పడుగుమీద గెంజి అలుకు ఏసిన్రు. (ము.ప.:82)

అలుమారు: అన్య.నా. = సొరగులు గల ఎత్తైన కట్టె పెట్టె, గోడ బీరువ. ఆ కమురల అయ్యేకాక రెండు సెక్క అలుమారాలున్నయ్. (కొలిమి.:79)

అలుసు: నా. = అలుసు ఇస్తే. అలుసిత్తే గడి తలుపులే పీకేత్తరు. (కొలిమి.:81)

అల్క సెప్పులు: వి. = తేలికైన చెప్పులు. అల్క సెప్పులు కిర్రు చెప్పులు అన్ని రకాల మాదిగ పన్కి మొనగాడైండు. (కక్క:33)

అల్కగ: వి. = తేలికగా. ముత్తాలు పెండ్లయినంక లచ్మయ్య మనసు అల్కగయింది. అక్క ఏమి లొల్లి వెడ్తదోనంట శాన బయమయ్యిండె. (ము.పం.:153)

అల్కలల్లిన: క్రి. = అల్లడం. ఆమెడ దూరాలు అరికాళ్ళ చెప్పులు/ముచ్చాల చెప్పులకు అల్కలల్లిన మాదిగ. (కక్క:99)

అల్గుబోయ్: క్రి. = చెరువు నిండిన తర్వాత అలుగు పోస్తుంది. బూమ్లన్ని మీ సెమటింకెనాయే నీల్లన్ని అల్గుబొత్తుంది మీ కడ్పుల గట్లుంది గామట్టే దేసం మీన కరువిట్ల గొట్లాడ్తుందిరా!. (కక్క:12)

అల్టిమేటం: అన్య.నా. = గడువు విధించడం. తెలంగాణాల పనిచేస్తున్న ఆరువేల మంది నాన్ ముల్కీలను ఆంధ్రాకు వెనుకకు పంపకపోతే ప్రత్యక్ష కార్యాచరణకు దిగుతామని అల్టిమేటం ఇచ్చినాడు. (స.హై.:50)

అల్లనె: సర్వ. = అందులోనె. పచ్చి కూర పోగులెయ్యాలె అల్లనె ఎక్వ తక్వ తున్కలు అటీటుబడ్డ యన్కొ తల్కాయలు పగ్లుడైద్ది. (కక్క:47)

అల్లల్లాడింది: క్రి. = ప్రతిధ్వనించింది. ఓరారి పోర్గాల్లరేయ్ ఎట్బోతిర్రో అద్వంతా అల్లల్లాడింది. (కక్క:4)

అల్లా: అన్య.నా. = ముస్లింల దైవం. గత్తరవ్యాధిని అరికట్టమని అల్లాకు మొక్కుకుని, అది తగ్గంగనే ఆ జ్ఞాపకార్థం చార్మినార్‌ను నిర్మించారని ఒక కథ ప్రచారంల ఉంది. (స.హై.:07)

అల్లాన్ గాన్స్‌బరీ: నా. = వారిలో ఒకరైన అల్లాన్ గాన్స్‌బరీ రాసిన ది హోల్ కవిత్వం చదివి యువత ఉర్రూతలూగింది. (స.హై.:226)

అల్లికల్లి సున్నకు సున్న: నా. = అప్పులు దీర్చిన తరువాత ఇక ఏమీ మిగలలేదు మొత్తం ముట్టించబడ్డాయి అని చెప్పే అర్థంలో ఇది ప్రయోగం. (కొలిమి.:143)

అల్విదా: అన్య.క్రి. = సాగనంపుట, వీడ్కోలు. ఆ గల్లీల పుట్టి పెరిగిన పిల్లగాడికి ఆఖరిసారి అల్విదా. (స.హై.:128)

అవద్దమాడి: క్రి. = అబద్దమాడటం. అవద్దమాడిన అతికినట్టుండాలె. (కొలిమి.:93)

అవన్న: అవ్య. = అవునన్న. అవన్న పొద్దే వొయ్యింది. (అడవి:27)

అవసలాయన: నా. = బంగారు ఆభరణాలు చేసే వ్యక్తి. ముగ్గురు ముత్తైదులొచ్చి, అవసలాయన ఇంటికి బోయి పుస్తె, తంబలాయనింట్లకెల్లి బాసింగాలు బాజాల్త తెచ్చిన్రు. (ము.ప.:91)

అవస్త: నా. = బాధ. అప్పుడు అత్తముందు – పులి ముందు మోకోలె నిల్చుండే అవస్త ఉండదు. (ఆ.పి.:65)

అవిటిని: సర్వ. = వాటిని. అయి పెద్ద పెద్ద సెట్లు అవిటిని కొట్టే ఇజాజత్ నీకు లేదు. (అడవి:81)

అవినాష్: (నాశనం కానిది): నా. = నాశనం కానిది. ఆత్మ అమర్ (అమరత్వం), అజర్ (అరిగేది కాదు), అఖండ్ (ముక్కలయ్యేది కాదు), అవినాష్ (నాశనం కానిది), అనాది (ఎప్పటి నుండో) అంటూ నిర్వచిస్తూ మానవ జీవితం క్షణభంగురమని. (స.హై.:126)

అవిరెండ్లు: నా. = పెళ్ళి సందర్భంలో పూజించే పెద్ద మట్టి పాత్రలు. పిలగాని అక్క, బావ అవిరెండ్లు, గరిగెముంతలు తెచ్చి వెట్టిన్రు. (ము.ప.:91)

అవిసిపోయింది: క్రి. = కరిగిపోయింది. ఊరు కోడై కూసెటాల్లకు ముసలోని పాణం అవిసిపోయింది. (కొలిమి.:87)

అవుతది: క్రి. = అవుతుంది. మా బడికి పెద్దపులి వస్తే ఎం అవుతది. (స.హై.:20)

అవ్ మల్ల: అవ్య. = అవును మరి. అవ్ మల్ల! మీ నాయన నేపిస్తడా నాకు. (ము.ప.:65)

అవ్వ: నా. = (బంధువాచకం. ఇది తెలుగు ప్రాంతమంతటా అమ్మ లేక నాన్న తల్లిని సూచించే పదం. కానీ తెలంగాణ ప్రాంతంలో కొన్ని జిల్లాల్లో అమ్మకు పర్యాయ పదంగా వాడుకలో ఉంది. మీ అవ్వనన్న తీసకపోదామంటే పోరగండ్లతో నెగుర్తివి గని కూడండక పోతివి. (కొలిమి.:53)

అవ్వమ్మ: = అవ్వకు అమ్మ. పేటకు బోతున్నావుర గోపయ్య అంటడిగింది. అవ్వమ్మ!'. (ము.ప.:119)

అవ్వల్: అన్య.వి. = శ్రేష్ఠమైన. అక్బార్ల ఖబర్లు అన్ని అసల్ సిసల్ అవ్వల్ దర్జాగనే ఉంటవి. (స.హై.:214)

అవ్వల్దర్జ: వి. = చాలా, ఎక్కువ మొత్తంలో అని అర్థం. బాయిపొక్కల అవ్వల్దర్జ నీళ్ళుండె. (కొలిమి.:66)

అష్టాచెమ్మా: నా. = ఒక క్రీడ. పండు వెన్నల్ల పెద్దలు అష్టాచెమ్మా, పచ్చీస్, పామునిచ్చెన, వైకుంతపాళీ ఆటలు ఆడుతుంటే పిన్నలు వామన గుంటల పీటనో, చెక్కబొమ్మలతోనో ఆడుకునేటోళ్ళు. (స.హై.:208)

అసర్ నమాజు: నా. = శక్తివంతమైన నమాజు. అసర్ నమాజుల కోసం మక్కా మసీదులో అందరూ జమ అవుతున్నారు. (స.హై.:217)

అసిద్దం: నా. = అశుద్దం, మలం. నిన్నిటి నుంచి కూడుదింటె అసిద్దం తిన్నట్టు. (కొలిమి.:101)

అసినెత్తు: నా. = చిన్న మాట, పల్లెత్తుమాట. ముసలోన్ని అసినెత్తు మాటంటిరా ఈపుకు సున్నం బెద్తమ్ వొచ్చినంక! పెండ్లాలకు బయం జెప్పింద్రు. (కక్క:76)

అసిలిత్తు: క్రి. = మాట్లాడకుండుట. ఏయ్ ఊకోర పిలగ! మీయమ్మ పంచాతిల ఊరు ఊరంత ఒక్కటైన నీవేమన్న అసిలిత్తు మాటన్నోడ్నా. (కక్క:33)

అసిస్టెంట్: నా. = సహాయకుడు. అతను పాట్రిక్‌కు రెండవ అసిస్టెంట్. (స.హై.:186)

అసుంటి: సర్వ. = అటువంటి. మీకింట్ల కోపొచ్చిన బైటక్కోపమొచ్చినా బత్కలేని మాఅసుంటి జీతగాల్లమీన ఎల్లదీత్తరు మాఉస్రు ఎన్నాల్లకైనా తగ్గబోద్దా!. (కక్క:11)

అసెంబ్లీ: నా. = శాసనసభ. మార్చి 15లోగా తెలంగాణా రక్షణలు అమలు చేయకపోతే అసెంబ్లీల సహాయ నిరాకరణ చేస్తామని 52 మంది తెలంగాణా శాసనసభ్యులు ప్రభుత్వాన్ని హెచ్చరించినారు. (స.హై.:62)

అసొంటోండ్లు వాండ్లు: సర్వ. = అటువంటి వాళ్ళు, అసోంటొండ్లు వాండ్లు. వాండ్లల ఉశారు శానున్నది. అందుకోసానికె, ఇండ్లల కెల్లి పారొచ్చిన్రు. అబ్బబ్బ, వాండ్ల దెప్పటికి తరీకనే అంత, (ము.ప.:14)

అస్కి బుస్కి: క్రి. = మాయ చేసి, బతిమాలి. “పోరడేద్వబట్టె నేనేం జెద్దునల్లా!” అస్కి బుస్కిచ్చి పట్లమ్మ ముంగల దబదబ రొండేసి “ఆళ్ళు పెద్దోళ్ళు పటేలమ్మలని అంతంత మాటంటావ్రా”. (కక్క:10)

అస్తవన్న: క్రి. = వస్తావన్న. నువ్వియ్యాల్ల అస్తవన్న మాటే యాదిలేదు. (అడవి:27)

అస్పాస్లున్న: క్రి. = చుట్టుపక్కలున్న. అస్పాస్లున్న తురకోండ్లంత కూడిన్రు, జబిరిన్రు నన్ను. (చి.దే.:41)

అస్సే: సర్వ. = ఒసేయ్, (భర్త భార్యను సంభోదించడం/ఇతరులు కూడా సంభోదించవచ్చు). “అస్సే కళి గుడిసెల ఏంజేత్తున్నవే (కక్క:9)

ఆంగ్లో ఇండియన్స్: అన్య.నా. = ఇండియాలో నివసిస్తున్న ఆంగ్లేయులు. హైద్రాబాద్‌లో పార్సీలున్నా వీరి సంఖ్య కూడా చాలా స్వల్పం. అట్లనే ఆంగ్లో ఇండియన్స్. (స.హై.:25)

ఆండాళ్ళు: నా. = దేవదేవీలను పెరుమాండ్లు, ఆండాళ్ళు అని పిలుస్తరు. (స.హై.:77)

ఆందరోళ్ళెవలు: నా. = ఆంధ్రావాళ్ళు. ఆందరోళ్ళెవలు’ అంటడిగిండు సెంద్రయ్య. (ము.ప.:83)

ఆంబోతు: నా. = బలిష్టమైన కోడె, ఎద్దు. శనగపిండి రుచిమరిగిన ఆంబోతోలె తల్లీ కొడుకులు ఆమెను గూడా రాచి రంపాన వెట్టిండ్రట. (ఆ.పి.:129)

ఆకసమ్ము: నా = ఆకాశం. ఆకసమ్ము కదలు ఆ రాజు కదలు. (చి.దే.:37)

ఆకారాలను: నా. = శవాలను. నిర్జీవంగా పడున్న ఆకారాలను బయటికి దీస్తున్నారు. (ఆ.పి.:83)

ఆకుపోకలందుకున్నంక: క్రి. = ఆకులు, పోకలు అందుకున్న తర్వాత. ఆకుపోకలందుకున్నంక కజ్జూరపండ్లు తినిపిచ్చిన్రు. లగ్గమయినంక ‘ఈరంగం’ సేసిన్రు. ‘కడాలు’ సదువుత ‘దేగాట’ ఆడిన్రు. (ము.ప.:93)

ఆక్సిడెంట్లు: అన్య.నా. = ప్రమాదాలు. ప్రతి సంవత్సరం అరవయ్యైదు ఆక్సిడెంట్లు తప్పదాగినొల్ల గడ్బడుతోనే ఐతున్నై. (ఆ.పి.:31)

ఆఖరు: అన్య.నా. = చివరి. మొదటి పీరియడ్ దాకా ఉంటది. (ఆ.పి.:42)

ఆగబట్టు: క్రి. = ఆపు. ఆల్లనాగబడ్డట్టే లేదు ఊల్లె అని అన్నరు. (కక్క:106)

ఆగమయిందు: క్రి. = తప్పిపోయాడు. ఈ పొద్దు పోరగాండ్ల తరీక సూస్తనే లచ్మయ్య ఆగమయిందు. ఆ కోపంతనే నాగయ్య ఎంటికలు వట్టి గుంజిండు. (ము.ప.:21)

ఆగమాగం: నా. = గందరగోళం. ఏంద్రో గిప్పుడు పొద్దెక్కిందా సుద్రా పసుల చూడు కొరాడంత ఇర్గదొక్కి ఎట్ల ఆగమాగం జేస్నయో!. (కక్క:11)

ఆగమిడిసిపెట్టె: క్రి. = ఎక్కడపడితే అక్కడ విడిచిపెట్టె. మనిషి ఆగమాగం చేస్తున్నాడు అంటే పిచ్చి పిచ్చిగా ప్రవర్తిస్తున్నాడు, చిందర వందర చేస్తున్నాడని అని అర్థం. ఇలా ఈ పలుకుబడికి సందర్భానుసారం చాలా అర్థాలున్నాయి. అటువట్ట ఇటుబట్ట మోటగొద్దె దానికి నీల్లు గట్టరాక ఆగమిడిసిపెట్టె... (కొలిమి.:118)

ఆగస్టు: నా. = ఇంగ్లీషు నెల. తెల్లారితే పంద్రాగస్టు. (స.హై.:91)

ఆగిండ్లు: క్రి. = ఆగారు. ఒక పని జేయుండ్లి, ఇన్నేండ్లు ఆగిండ్లు. ఇంకా ఓ యాడాది రెండేండ్లు ఆగుండ్రి. (అడవి:56)

ఆగినట్ల: క్రి. = ఆగినట్లు. ఎల్తురు ఒక్కతాన ఆగినట్ల ఉన్నది. సెంద్రయ్య దబ్బదబ్బ నడిసిండు. (ము.ప.:77)

ఆగుండ్రి: క్రి. = ఆగండి. ఒక పని జేయుండ్లి, ఇన్నేండ్లు ఆగిండ్లు. ఇంకా ఓ యాడాది రెండేండ్లు ఆగుండ్రి. (అడవి:56)

ఆగుల్ల: నా. = వాగులో. ఆగుల నీల్లు గలగల పార్తన్నయ్. (కొలిమి.:51)

ఆజన్మాంతం: నా. = జీవితాంతం. (ఆ.పి.:07)

ఆజాతుగ: నా. = స్వేచ్ఛగా. ఆజాతు గిడిసి పెడితే ఇంకేమన్న ఉన్నదా! (కొలిమి.:171)

ఆట కోయిల పోరి: నా. = ఆటపాటలవైపు మొగ్గుజూపే పిల్ల. ఇంటికాడ సత్తెవ్వ ఒక్కతున్నది. ఆటకోయిల పోరి. (కొలిమి.:100)

ఆటం బాంబులు: నా. = పెద్ద బాంబులు. లక్ష్మీ బాంబులు, ఆటం బాంబులు, లడీలు. (స.హై.:129)

ఆటంగావాలె: క్రి. = ఓపిక కావాలి. ఆటం గావాలె... పొంచి సూడాలె... (కొలిమి.:171)

ఆటకోయిల: నా. = అల్లరి పిల్లోడు. ఆడు ఆటకోయిలోడు ఆన్కి శెకలు ఇంకపోలె ఆని మాటలు పట్టించుకోకురి. (కక్క:10)

ఆటి: సర్వ. = వాటి. ఆటి కండ్లల్ల ఆశకు కొదువ లేదు... (కొలిమి.:52)

ఆటెన్క: సర్వ. = వాటి వెనుక. ఆటెన్క ఆటి మాలుకదారు నడుత్తండ్రు. (కొలిమి.:52)

ఆఠానా: నా. = అర్ధరూపాయి. సింగిల్ సవారీగా వెళ్ళాలంటే ఆఠానా ఇవ్వలె. (స.హై.:07)

ఆడంగలు: నా. = ఆడవాళ్ళు. అగో... ఆడంగులు గూడా సదూజెప్తరా (ఆ.పి.:19)

ఆడకట్టు: నా. = వీధి. ఏందయ్యా! రాకరాక మా ఆడకట్టకొచ్చినవ్. (కక్క:13)

ఆడగూడ: సర్వ. = అక్కడ కూడ. ఆడగూడ సివుని మొక్కుకుంటరు. (ము.ప.:55)

ఆడతందుకు: క్రి. = ఆడటానికి. పక్కూల్లెకు ఘుసాడి ఆడెతందుకు వోయిండు. (అడవి:101)

ఆడబడీ ఈడబడీ అత్తండు: క్రి. = ఎక్కడెక్కడో తిరిగి వస్తున్నాడు. ఇదువవే పిల్లా... ఆడే ఆడబడీ ఈడబడి అత్తండు. (కొలిమి.:113)

ఆడబాప: నా. = దొరల గడీలలో ఉండే సేవికలు/చెలికత్తెలు. కాని, తాను ఆడబాప ఎక్కడున్నా పట్టితెప్పిస్తాడు దొర. (చి.దే.:16)

ఆడాడ: సర్వ. = అక్కడక్కడ. ఎండకెండి, ఆనకు తడిసి పెచ్చులూడిన గడి మట్టిగోడ ఆడాడ కూలిపోయింది. (కొలిమి.:73)

ఆడి కొచ్చిన్రు: క్రి. = అక్కడికి వచ్చారు. నాగయ్య దోస్తులంత దొబ్బున ఆడి కొచ్చిన్రు. (ము.ప.:16)

ఆడింగ: సర్వ. = వాడిక/వాడు ఇక. ఆడింగ నోరు తెరిత్తే అదులుకు పానాలొదులవల్సినోడు. (కొలిమి.:80)

ఆడికీడికెగురుతవ్: క్రి. = కాలుగాలిన పిల్లిలా తిరుగుతావని అర్థం. చిర్రుబుర్రులాడడం. మల్ల అంబటాల్లయ్యిందంటే ఆకలైతందని ఆడికీడికెగురుతవ్.(కొలిమి.:53)

ఆడికెల్లి: సర్వ. = అక్కడినుండి, అసొంటప్పుడు సెంద్రయ్య ఆడికెల్లి పొర్తదు. ఏమి తెలియనోని లెక్క, ఇంకెవల్తనన్న సేతులు గల్పుతడు. (ము.ప.:10)

ఆడికొస్త: క్రి. = అక్కడికి వస్తాను. అక్కడికొస్త, యాడికో బోతున్న సుంకులమ్మ, సక్కగ ఆడికొస్త ముత్తాల్ను పట్టుకున్నది. (ము.ప.:11)

ఆడిగొంతు: నా. = ఆడ మనిషి గొంతు లేదా ధ్వని. కట్టకింది నుంచి ఎవలదో ఆడిగొంతు తీగె తీర్గె రాగంతీసి పాడ్తుంది. (కొలిమి.:83)

ఆడిటోరియం: అన్య.నా. = రంగస్థలం, వేదిక. ఆ రోజు యూనివర్శిటీ ఆడిటోరియంల ప్రత్యేక తపాలా బిళ్ళను ఆవిష్కరించడానికి రాష్ట్ర గవర్నర్ వచ్చినారు. (స.హై.:71)

ఆడిదనుక: సర్వ. = అక్కడి వరకు. నేనాడిదనుక అత్తపా అనడా (కొలిమి.:61)

ఆడిప్పట్కి: సర్వ. = అతను ఇప్పటి వరకు. ఒక్క కొడ్కుని వొల్లె బెట్కొని సాత్తె చిన్నప్పుడె తల్లి జచ్చె ఆడిప్పట్కి జచ్చింది దెల్వకపాయె. (కక్క:39)

ఆడ్ది: సర్వ. = ఆడది, స్త్రీ. మనం మొగోల్లమా, ఆడోల్లమా మనం ఓ పంచాదిట్టనె జేత్మన్కొ ఎవతన్న ఆడ్ది ఊరుమాటింటదా (కక్క:20)

ఆణ్ణె: సర్వ.= అక్కడె. ఆణ్ణె కూసొని అత్త సేస్తున్న పన్లన్ని మంచిగ సూస్తున్నది. (ము.ప.:27)

ఆత్రపడు: క్రి. = తొందరపడు. ఏదో ఒక మతలబు సేద్దాం గానీ, ఇప్పుడే ఆత్రపడిన వనుకో బొందల పడ్తం. (వొయినం:110)

ఆదం. నా. = వాదం, తగాద. నన్ను సెడ్డ ముండాగొడకంటావ్ నాపైశబోతది పైకెల్లి మాటలంటావ్ అని ఒకల్లకొకలె ఆదానికి దిగింద్రు. (కక్క:107)

ఆదర బాదర: క్రి. = తొందర తొందరగా. తల రుమాలు ఊడబీకి భుజం మేనేసుకొని ఆదర బాదర కట్టమీని కురికచ్చిండు. (కొలిమి.:82)

ఆదరమానం: నా. = ఆధారం, ఆదెరువు. మీకున్న ఆదరమానం పాయె. (అడవి:66)

ఆదరువు: నా. = ఆధారం, బతుకుదెరువు. ఆదరువేందో. దిక్కేందో (కొలిమి.:128)

ఆదా పావు: నా. = పావులో సగం. ఒక ఆదా పావు గరం గరం జిలేబీలను తిని యాంటీ డోస్‌గ పక్కనున్న మరో గప్‌చిప్‌ల బండిల అప్పుడే తీసిన వేడి వేడి మసాలా మిరపకాయ బజ్జీలు. (స.హై.:119)

ఆదిమర్సి: క్రి. = మతిమరచి, జ్ఞాపకం లేకపోవడం. అంత ఆదిమర్సి మతిల అనుకుంటున్న కక్కడు పెద్ద మాద్గాయన మాటల్తోని గీ లోకములకాచ్చిండు. (కక్క:22)

ఆదిల: నా. = మనస్సులో. ఆదిల్నే ఒత్తుండు మా పంతులు బిచ్చం అంగజూడు ముసలోడ అన్నడు. (కక్క:113)

ఆదుర్ద: నా. = ఆతురత, తొందరపాటు. తాడిసెట్టుమీనికి అదుర్దతోని ఉరుకుతుంది. (కొలిమి.:51)

ఆనకు: నా. = వానకు. ఎండకు ఎండి ఆనకు నాని. (కొలిమి.:52)

పీన్గెల్ల: క్రి. = వాని ఇంటిలో సచ్చిపోను, చచ్చిన శవాన్ని పీనుగ అంటారు. ఆనింట్ల పీన్గెల్ల... ఆడు లావు సెల్లిచ్చుకుంటండు. (కొలిమి.:88)

ఆనికేం తీట: నా. = వానికేం అవసరం. ఆనికేం తీటని ఇసారిత్తండు. (కొలిమి.:154)

ఆనెవ్వ: నా. = ఒక బూతు. ఆనెవ్వకొట్టుదుక్కా బారెద్దు ఏం కొట్టుదు పో!. (కక్క:12)

ఆపతి: నా. = ఆపద. పటేలు కోసమానయ్యా మంచిగుంద్రని మీరట్నే అనుకుంటరు మీకేంది ఆపతా సాపతా. (కక్క:89)

ఆపస్: అన్య.నా. = తిరిగి ఇచ్చుట/తిరిగి వచ్చుట. తిరిగి ఇద్దరం ఆపస్లో అడ్డం తగలొద్దు. (చి.దే.:108)

ఆపితిరేంర: క్రి. = అపారేమిటి. మరి మమ్మల్ని సూడంగనే చెట్టు కొట్టుడు ఆపిరిరేంర (అడవి:155)

ఆపీసుతాన: అన్య.నా. = ఆఫీసు దగ్గర. పంచాయతి ఆపీసుతాన పత్రికలు, పుస్తకాలు గిట్ల సదుకునేడి గ్రంతాలయం పెట్టిపిచ్చిన్రు. (ము.ప.:134)

ఆప్షనల్ సబ్జెక్టు: అన్య.నా. = ఐచ్చిక పాఠ్యాంశం. స్వామి ట్యూషన్ సంగతి గమనించిన బాపు ఇక లెక్కలు లాభం లేదని ఆప్షనల్ సబ్జెక్టు మాన్పించి బ్రిటిష్ హిస్టరీలో చేర్పించినాడు. (స.హై.:53)

ఆముదం దియ్యి: నా. = ఆముదం దీపం. ఆముదం దియ్యి అట్లనే ఉన్నది. దాన్ని మింగిన సీకటి సుట్టునే ఉన్నది. (ము.ప.:129)

ఆమెడదూరం: నా. = 8 మైళ్ళ దూరం, నాలుగు కోసులు. ఆమెడ దూరాలు అరికాళ్ళ చెప్పులు/ముచ్చాల చెప్పులకు అల్కలల్లిన మాదిగ. (కక్క:99)

ఆమ్రా: అన్య.నా = ప్రభుత్వ ఖజానా. పేదసాదలకు పంచటానికి అవసరమైన చిల్లర నాణాలను పక్కనే ఉన్న మోతీగల్లీలోని ఖజానే ఆమ్రా నుండి తెప్పించెటోడు. (స.హై.:162)

ఆయాబాయా: అన్య.నా. = కావల్సిన వాళ్ళా. కాదయ్యా ఆ సంగతి మనకెందుకు వొద్దురా! మనదేం బోయింది మన ఆయా బాయా. (కక్క:12)

ఆయించు: క్రి. = వాయించు. ఎన్నోరకాల డప్పు ఆయించనేర్సుకుండు కక్కడు. (కక్క:33)

ఆయింత: సర్వ. = ఉన్నదంతా, ఉన్నకాస్తా. ఆయింత ఆరువాన్ని ఎవడన్న కట్టుకపోతే అటెంక నెత్తినోరు కొట్టుకుంటే ఏం లాభం (కొలిమి.:124)

ఆయిటి: నా. = తొలకరి వర్షం. ఆయిటి మొదలు ఉర్మలు కొత్తజీతగాలు సెల్కలు పొలాలు అద్దురాళ్ళ మీన అదిరిపడి, ఎదురుజూసిన కళ్ళల సూరులు సెంద్రులు సల్లబడ్తున్న ఆకాసం మీన. (కక్క:1)

ఆయిద: నా. = వాయిద. గట్లనా గీడిదాక బోయొస్త. ఆయిద దగ్గర బదుతుంది ఆటకు. (కక్క:102)

ఆయిల్ మిల్లు: అన్య.నా. = నూనె మిల్లు. ప్రస్తుతం ఇప్పుడు రాజేంద్ర అగ్రవాల్ ఆయిల్ మిల్లు అఫ్జల్‌గంజ్ ఆఫీసుల క్లర్క్‌గ పనిచేస్తున్న. (స.హై.:104)

ఆయిల్ల: సర్వ. = ఆ వేళ/ఆరోజు. గిట్లనుకొని ఆయిల్ల మంచోల్లమో సెడ్డోల్లమో కదుపుకు సాలనోల్లం కుప్పకూడి అనుకున్నం. (కొలిమి.:151)

ఆయెపాయె: క్రి. = చావుబతుకుల్లో ఉండటం. తొందర్గ బోదాం పా ఆటో ఇటో ఆయేపాయె జేత్తాంది ముసలమ్మ. (కక్క:3)

ఆరం: నా. = వారం. మంచి పొలం అంతా ఆయన దీస్కొని గా బురద మడ్గు ఆనికిస్తడంట అది వానొస్తే ఓ ఆరం అంటా నీళ్ళల్లనే మునిగి ఉంటది. (వొయినం:58)

ఆరబోసుకొని: క్రి. = మనకోసం ఉద్యోగాలారబోసుకొని ఎవ్వరూ కూచోలేదు అనుపమా!. (ఆ.పి.:66)

ఆరమివ్వటం: క్రి. = ఏదేని దేవరను కొలిచేటప్పుడు మేక, గొర్రెలాంటి జంతువులను బలి ఇవ్వడాన్ని ఆరమివ్వడం అంటారు. ఆహారం ఇవ్వవడమని అర్థం. దొరకేదుంటే మెడగొరికి పెద్దమ్మకు ఆరమిచ్చెటోన్ని. (కొలిమి.:156)

ఆరవెట్టా: క్రి. = ఆరబెట్టడం. సిట్టెలు దడపా, ఆరబెట్టా, గుమ్మికెయ్యా, పంటెకు సుట్టా, రాట్నం తిప్పా, కండెల్సుట్టా– గ్గీపనంత సూస్తుంటెనే యాష్టొస్తున్నది. (ము.ప.:17)

ఆరాం: అన్య.నా. = ప్రశాంతంగ/విశ్రాంతి. ఆ రాత్రి సాపాటు అయిన తరువాత బావి గచ్చుమీద ఆరాం కుర్చీల ఫుర్సత్‌గ పండుకుని టేబుల్ లాంపు వెలుతురుల నరేష్ ఇచ్చిన పాకెట్ విప్పినాడు. (స.హై.:211)

ఆరి తోరి గొట్టడం: క్రి. = ఒరేయ్ అని పిలవడం, మర్యాదలేకుండా పిలవడం. ఆరి తోరి గొట్టినందుకు పొట్టి పెద్దులు ఆడికీడికి సెంగ సెంగ ఎగురుతండు. (కొలిమి.:151)

ఆరిందాలా: నా. = అన్ని రకాలుగా ఆరిందాలా రాధిక చేతులు తిప్పుతూంటే నాకు నోటమ్మట మాట రాలేదు. (ఆ.పి.:59)

ఆరిద్ర పురుగు: నా. = పంట పొలాల్లో ఉండే ఒక రకమైన పురుగు. ఆరిద్ర పురుగులు ఇచ్చెంత్రపడి భూమ్మీద పగడాల తీర్గ పారినయ్. (కొలిమి.:149)

ఆరినంక: క్రి. = ఆరిన తర్వాత. ఆరినంక కట్లు వాపుకోని సుంకులమ్మ గుమ్మికేసింది. గుమ్మంటె ఎట్లుంటదీ రంగుల్రాటంలెక్క తిరిగేడిది. (ము.ప.:27)

ఆరు బై ఆరు: నా. = అది అతి చిన్న గది. ఆరు పీట్లు అని అర్థం. ఆరు బై ఆరు వుందేమో. (స.హై.:98)

ఆరుగాలం: నా. = ఏడాది పొడువునా, ఎల్లకాలం. సారెడు నెత్తురు పురిసెడు సేసుకొని ఆరుగాలం కొట్టిపోసుకున్నా... కంచంలకు బువ్వరాదు. (కొలిమి.:72)

ఆరుతోని: నా. = ఎద్దులను ముందుకు తోలడానికి లేదా అదిలించటానికి ఎద్దులను కొట్టే తోలు పట్టా. దీని మరో రూపమే ‘శర్నాకోల’. ఆరుతోని సిలసిల ఎడ్లముడ్ల మీన సరుసుకుంట. (కొలిమి.:82)

ఆరుత్తరా తీరుత్తరా: క్రి. = పరిష్కరిస్తారా అనే అర్థంలో. సూసేం సేత్తర్రా అరుత్తరా తీరుత్తరా (కొలిమి.:127)

ఆర్గ్యుమెంట్: అన్య.నా. = వాదన. ఇంతల ఆ స్కూలు హెడ్ మిస్ట్రెస్ తన దగ్గరకు వచ్చి ఆర్గ్యుమెంట్ మొదలు పెట్టింది. (స.హై.:39)

ఆర్టిసాన్స్ కమ్యూన్: అన్య.నా. = కళాకారుల సమూహం?. అదొక ఆర్టిసాన్స్ కమ్యూన్‌లాగ కనబడుతుంది. (స.హై.:97)

ఆర్టిస్టిక్: అన్య.వి. = కళాత్మకమైన. అది స్వయంగ చేసిన ఆర్టిస్టిక్ కవర్. (స.హై.:95)

ఆర్డర్: అన్య.నా. = ఆజ్ఞ. “ఎమ్డీవోను మందలించి మీ ట్రాన్స్‌ఫరార్డర్ కాన్సిల్ చేయించిన” (ఆ.పి.:47)

ఆర్త: నా. = సమాచారం. కల్వబొయ్యింది ఊర్పక్కనే గావట్టి జెప్పున ఊర్చిచ్చెమయ్య ఆర్త జెప్పనే జెప్పిండు. (కక్క:3)

ఆర్దేరు: క్రి. = ఆరితేరు. కులం ఆడబిడ్డ అయినందుకు ఆటల్ల ఆర్దేరింది లస్మక్క. (కక్క:34)

ఆర్పు: నా. = అన్నం వండినపుడు గంజి వంచడం. గొట్టొల్ల బువ్వ ఆర్పు దీసిన పటువ. (కక్క:98)

ఆలి ముండ మొయ్య: క్రి. = భర్త చనిపోవు. అసోంటోని దగ్గర్కి నేనెట్లబోను ఆనింట్ల కంపగొట్ట నేను ముండమోసినట్టు అని ఆలి ముండమొయ్య. (కక్క:14)

ఆలి: నా. = భార్య. గిట్ల అన్నమాటనకుంట ఆలి నక్కను మునుంబెట్టి తిట్టుకుంట, గొంతిక సినిగిపోయేటట్టుగ అరుసుకుంట... (కొలిమి.:55)

ఆలూ: అన్య. = బంగాళాదుంప. పైసలుంటే మదీనా హోటల్ల మటన్ బిర్యానీ, జేబు గరంగరం లేక లాచార్ కండీషన్‌ల ఉంటే ఆలూటమాటా– ఫీకాపరాట తిని పౌనా తాగి కృష్ణా టాకీసుల సీన్మా చూసేటోళ్ళు. (స.హై.:207)

ఆల్ ఇన్ ఆల్: అన్య. = అన్ని ఒకనిలో. శంకర్ మామ ఆల్ ఇన్ ఆల్. (స.హై.:64)

ఆల్కం: నా. = వాలకం/తీరు. మీపెద్దయ్య ఆల్కం జూస్తివిగ తాగి రేపో మాపో అనెటట్టుండు పానం ఈనం అయ్యిపాయె. (కక్క:56)

ఆల్మగలు: నా. = ఆలుమగలు/భార్యభర్తలు. ఎనకనుంచొచ్చి కిందపడేసి గొరగొర గుంజ్కు పోయిన్రు ఆల్మగలు. (చి.దే.:17)

ఆల్ల: సర్వ. = వాళ్ళ. ఆల్ల ఇల్లు ఊరునడుమనే ఉంది. (ఆ.పి.:09)

ఆల్లండ్లాల్లె: సర్వ. = వాళ్ళలో వాళ్ళే. గిప్పుడుసుత పంచారు అంతుబట్టక పడేపిడుగు ఎవని మీన పడ్తదోనని ఎవలకాల్లే బేజారయిపోయి ఆదుర్దగ పులితోలు కుర్సికెల్లి సూసుకుంట ఆల్లండ్లాల్లే మల్ల గుల్లాలు పడ్తంద్రు. (కొలిమి.:90)

ఆల్లిద్దర్ని: సర్వ. = వారిద్దరినీ. ఆల్లిద్దర్ని బిల్సి మనం ఏడాది కొక్కొద్దు పస్లోని పండ్గ జేత్తున్నం మీకు పెండ్లి జేత్తున్నం ఒప్పుకోవా లస్కక్క. (కక్క:5)

ఆళ్ళ దుట్టుతనం: నా. = పెద్దరికం. ఆళ్ళ దుట్టుతనం మార్నమైపోను గదరో దేవుడా! (కొలిమి.:61)

ఆళ్ళ పిట్టకుబెట్ట: క్రి. = వాళ్ళు చనిపోను అని అర్థం/శాపం. ఆళ్ళ నాము నరుక. ఆళ్ళ పిట్టకుబెట్ట. (కొలిమి.:61)

ఆళ్ళందరెన్క: సర్వ. = వాళ్ళందరి వెనుక. ఆళ్ళందరెన్క ఎర్కలి తట్టలు బట్టుకొని ఆడోల్లు. (కొలిమి.:51)

ఆవలెల్లుండి: నా. = రెండు రోజుల తరువాతి రోజు. ఆవలెల్లుండి ఇంకోటవుసర మంటరు. (కొలిమి.:77)

ఆవారా బాదల్: అన్య.నా. = పనికిమాలిన. నొసలు మీద నుండి కండ్ల మీదకి పడే వాలుజుట్టును తలతోనే మీదకి ఎగరేసుకుంట, లోకాన్నే ధిక్కరిస్తున్నట్లు ఆవారా బాదల్‌గ కనబడెటోడు. (స.హై.:140)

ఆవురావురమని: నా. = వేగంగా. పదిరోజుల నుండి పస్తులున్నట్టు ఆవురావురమని తినేసి రెండు గ్లాసు నీళ్ళు గటగటా తాగేసింది. (ఆ.పి.:49)

ఆసం: నా. = వాసం, గుడిసెకు కప్పు దూలానికి అడ్డంగా వేసే కఱ్ఱ. ఏటొక్కని గుడిసె మూల ఆసం పీకుతండు. (కొలిమి.:101)

ఆసనాలు: నా. = రంధ్రాలు. చిన్న పిల్లలకు మలబద్ధకం వస్తే నాలిగైదు రోజులు చూసి ఒక కట్టెపుల్లకు చింతపండును బాగా ముద్దలాగ అంటించి వారి ఆసనాలల్ల బలవంతంగ దూర్చెటోళ్ళు. (స.హై.:86)

ఆసాములు: నా. = పెద్ద రైతులు, భూస్వాములు. అయ్యా! మీ యసుమంటి ఉన్నోళ్లు, మా ఆసాములు మాఆకిలి తొక్కగూడదు గింతదూరం ఎందుకొచ్చినట్లో జెర్ర జెప్పుండ్రి. (కక్క:9)

ఆసుల దారమోలె: వి. = ఒకచోట ఉండకుండా నిత్యం అటూ ఇటూ తిరగేవారి గురించి చెప్పే పోలిక. ఆ లంజకొడుకు ఆసుల దారమోలె ఊళ్ళె కచ్చిండంటె ఒక్కకాడుండడు. (కొలిమి.:122)

ఆసులు: నా. = అమ్మలు, ఆడవారు. వొంకర టింకర వొంగుతున్న అమ్మలక్కలను జూసి అసేయ్ ఓ ఆసులార నడుము వొంచురాదుర్రీ పిక్కుటంగ తిని వొంగితె వొంగొత్తాదె అంటుండంగనె. (కక్క:98)

ఆసువోసుడు: క్రి. = చేనేత పనిలో ఒక భాగం. ఆసువోసుడు నేర్సినవా'. (ము.ప.:66)

ఆస్కం మాస్కం: నా. = ఆషామాషీ. నువ్వన్న మాటలన్ని సెప్తమ్ ఇంద్రా అరేయ్ మాద్గిర్కం అంటే ఆస్కం మాస్కం అనుకుంట్నావ్రా ఓరయ్యా పెద్ద సాబ్రా పనంటే. (కక్క:45)

ఆస్కిచ్చుకొను: క్రి. = బతిమాలి. ఓ పట్లా నేన్గూడ గింత గింతప్పట్నుంచి జీతమున్నోన్నె దెబ్బలు దెంగులు దిన్నోన్నే ఏదో పిల్లకాలి ఆస్కిచ్చుకొని దారికొచ్చేటట్టు చూసుకోవాలె. (కక్క:11)

ఇంకెట్లనాలె: క్రి. = ఇంకేవిధంగా అనాలి. 'నా కేమెరిక' 'అగ్గో! ఏమి తెలియనిలెక్క అట్లంటారె' 'ఇంకెట్లనాలె. (ము.ప.:65)

ఇంకెవల్తనన్న: నా. = ఇంకా ఎవరితోనైనా, అసొంటప్పుడు సెంద్రయ్య ఆడికెల్లి పార్తడు. ఏమి తెలియనోని లెక్క, ఇంకెవల్తనన్న సేతులు గల్పుతడు. (ము.ప.:10)

ఇంకోటి: నా. = వేరొకటి. గ ఎడ్లల్ల ఓ ఎద్దు పుల్లది..ఇంకోటి పయ్యది. (కొలిమి.:52)

ఇంక్విలాబ్: అన్య.నా. = విప్లవం. అక్కడ కొంత మంది హిందూ సేఠ్‌లు, షావుకార్లు ఈ ఇంక్విలాబ్‌కు మదద్ చేస్తున్నరట. (స.హై.:214)

ఇంగరావూ: క్రి. = ఇటురావూ. ఏందేందో బిచ్చెంతాత ఇంగరావూ పండ్గ జూడవా! దా...(కక్క:4)

ఇంగలాలు: నా. = నిప్పు. ఏ మాట జెప్తె ఆ మాటిని గోదోలె పన్జేస్తుండే గిన్ని దినాలు మామాట జవదాటలే నువ్వొచ్చినవ్ సంసారంల ఇంగలాలు పడ్డయి. (వొయినం:51)

ఇంగవో: క్రి. = ఇక వెళ్ళు. నీగ్గావల్సింది జీతమే కదా, తీస్కున్నావు ఇంగవో. (ఆ.పి.:43)

ఇంగోరి: సర్వ. = ఇదిగోండి. సరె పాండ్రి! మీరు కావ్రాలు బట్టింద్రు! గా పకీర్గాడు దరమాత్పుడు ఇంగోరి! ఎయ్యి రూపాలిస్తున్న గాని సావుజెయ్యుండ్రి. (కక్క:83)

ఇంజనంట దెత్తివి: క్రి. = ఇంజనని తెచ్చావు. జుట్టుపిట్టోలె ఎగురితివి. ఇంజనకగ్గితల్ల. ఇంజనంటదెత్తివి. (కొలిమి.:146)

ఇంటండ్లా: క్రి. = ఇంటున్నారా. మల్లింక తాగకుండ్లి. ఇంటండ్లా! (కొలిమి.:171)

ఇంటన్నావే: క్రి. = వింటున్నావావే. ఓ నీ బాంచెన్ తప్పయిందే, మా అవ్వవుగాదు దొర్సానివి. ఇంటాన్నావే (కొలిమి.:54)

ఇంటర్వ్యూ: అన్య.నా. = ముఖాముఖి. ఇంటర్వ్యూనాడు నా ఆశలు అడుగంటినై (ఆ.పి.:38)

ఇంటాడిది: సర్వ. = పెళ్ళాం. ఇంటాడిదాన్ని గొట్టంది ఇది మీసం గాదన్నడట. (కొలిమి.:62)

ఇంటింటికి మంటిపొయ్యే: నా. = ప్రతి ఇంటిలో పుట్టెడు బాధలున్నాయి అని చెప్పడంలో ఇది ప్రయోగం. (కొలిమి.:146)

ఇంటికచ్చిన: క్రి. = ఇంటికి వచ్చిన. మిల మిల సూడంగ పొల్లు బొరుసు పోంగ ఇంటికచ్చిన ఇత్తులకు ఎయ్యిమందురిత్తరు. (కొలిమి.:53)

ఇంటితాన: నా. = ఇంటిదగ్గర. యాదగిరి ఇంటితాన, పడుగుల బండమీద పావురాల్లను సూడాలె!. (ము.ప.:127)

ఇంట్లబాయి: నా. = ఇంట్లోని బావి / నుయ్యి. వేళ్ళతోనే నాలుకను శుభ్రం ఇంట్లబాయి దగ్గరికి ఉరికినాడు. (స.హై.:05)

ఇండ్లల్ల కెల్లి: నా. = ఇండ్లల్లో నుంచి, అసోంటొండ్లు వాండ్లు. వాండ్లల ఉశారు శానున్నది. అందుకోసానికె, ఇండ్లల కెల్లి పారొచ్చిన్రు. అబ్బబ్బ, వాండ్ల దెప్పటికి తరీకనే అంత. (ము.ప.:14)

ఇంతజాముల్ల: నా. = ఏర్పాట్లలో. సర్లేగాని ఇంతజాముల్ల మస్రూపుండి మర్సిన...నువ్వీడికేం పనిమీదొచ్చినవ్, నన్నేం చేయమంటవ్. (చి.దే.:19)

ఇంతట్ల: నా. = ఈ మధ్య కాలంలో. అందుకని ఇంతట్ల రాకడ కాలేదు. అని చెప్పాడు అన్న. (అడవి:149)

ఇంతదాంక: సర్వ. = ఇప్పటి వరకు. ఇంతదాంక ఆడు ఎన్నడన్న కట్టెగొట్టిండా (అడవి:55)

ఇంతింత మాటలు: నా. = పెద్ద మాటలు. కులందక్కువ ముండకొడ్కులకు ఇప్పుడే ఇంతింత మాటలైతే ఈ బూమ్మీద యజమాన్లుగా బత్కేదెట్లా అని గద్మాయించంగనే. (కక్క:10)

ఇంతుల: నా. = స్త్రీల. బాలభాస్కరుని నునులేత కిరణాలు ఇద్దరు ఇంతుల చెంపల్ని ముద్దడినై (ఆ.పి.:16)

ఇందరజాలం: నా. = ఇంద్రజాలం. వాండ్లుగూడ సాలోండ్ల తాని కొస్తుంటరు. 'ఇందరజాలం' గిట్ట సేస్తరు. సాలోండ్ల తాన్నె నేస్తరు. (ము.ప.:151)

ఇకమతి: అన్య.నా. = ఉపాయం. గాని వొంట్లున్న ఇకమతి ఎవ్వనికెర్క గానికి పటేల్గిరి పడ్పోయింది ఏడుండో ఏమో (కక్క:51)

ఇకారం: నా. = వికారం. ఈ ఇకారం దప్పిన ముచ్చెట్లేంది పశనాత్ జెయ్యకుంట మీర్మీరు గొట్టుకుంట్రా కొట్టుకొండ్రా. (కక్క:20)

ఇకిలించి: క్రి. = నవ్వి. జెఫ్రిగాడు పదహారు పళ్ళు ఇకిలించి 'నాకేం తెల్సు శాంతి టాకీసుల మార్నింగ్ షో తోటలో పిల్ల కోటలో రాణీ' అని అశోక్ ముఖంలకు ప్రశ్నార్థకంగా చూసినాడు. (స.హై.:34)

ఇగ నడు: క్రి. = ఇక వెళ్ళు. అందరిని లైనుగ నిలుసుండబెట్టి తుపాకినేసి సింతసెట్టుకింద పాతిపెట్టిత్త. ఇగ నడు... (కొలిమి.:123)

ఇగబటు: క్రి. = ఇదిగో తీసుకో. ఇగబట్రా లంజకొడ్కా గిన్ని నూకిత్తులు బుక్కుకుంట ఏడుపు ఆగిచ్చి అదంతా మర్చిబో. (కక్క:10)

ఇగిలిచ్చుకపోద్ది: క్రి. = పాడవుతది, చేతికిరాదు. ఎరువో సరువో ఎయ్యంది పెట్టిన పంట ఇగిలిచ్చుకపోద్ది... (కొలిమి.:105)

ఇగో పటు: క్రి. = ఇదిగో తీసుకో. ఇగోపటు... గ సాకలోదు ఊరుమీన జమసేసుకున్న ఇత్తుల కిచ్చేటియుండె. (కొలిమి.:145)

ఇగో యాప్పుల్ల: నా. = ఇదిగో వేపపుల్ల. ఇగో యాప్పుల్ల, పండ్లు తోముకుంటార్కల్ల మల్లొస్త అని వెళ్ళిపోయాడు. (చి.దే.:36)

ఇగో: సర్వ. = ఇదిగో. ఇగో ఇంకో ఇరవైవేలో ముప్పైవేలో ఇస్తమని గూడా అన్లేదన్న మాట. (ఆ.పి.:74)

ఇగ్గి: క్రి. = గుంజి, లాగి, విసిరి. దమ్ము ఇగ్గి ముక్కులనుంచి పొగూదిండు. (కొలిమి.:76)

ఇగ్గిరంముంగల: సర్వ. = ఇద్దరి ముందు. ఆడ, తల్లి ఇగ్గిరంముంగల పిల్లకు, పిలగానోండ్లకు ఆకుపోకలు అందిపిచ్చిన్రు. (ము.ప.:93)

ఇగ్గుక పోయిండు: క్రి. = లాక్కొని పోయిండు. రెట్టబట్టి ఇగ్గుక పోయిండు. (కొలిమి.:105)

ఇచిత్రం: నా. = విచిత్రం. అరె ఎంత మూర్కులు మాద్గులు తేగ మిత్తెమట్టుకు గింతగోరమా! పట్నంలున్న మాకు ఇచిత్రంగుంది. (కక్క:119)

ఇచ్చిత్రంగా: నా. = విచిత్రంగా. గసొంటి బూడ్దిరంగ సేన్లమీన సూరీని ఎలుగు బలే ఇచ్చిత్రంగా మెరుత్తంది... (కొలిమి.:51)

ఇచ్చుకపోయిండ్రు: క్రి. = విడిపోయారు. చిల్లాపల్లం అయ్యారు. మబ్బు కమ్ముకచ్చింది. తుపతుప సినుకులు పడంగనే ఎటోల్లటు ఇచ్చుక పోయిండ్రు... (కొలిమి.:155)

ఇచ్చుడు: క్రి. = ఇవ్వడం. చక్కటి ఇంగ్లీషు మాట్లాడే ఒక స్టూడెంట్ లీడర్ తనకు షేక్‌హాండ్ ఇచ్చుడు చాలా గొప్ప అనిపించింది స్వామికి. (స.హై.:49)

ఇచ్చులు కచ్చకాయలు సెప్పరాదు: వి. = వివరాలు అనే అర్థంలో వాడే జంటపదం. మారె! గయ్యన్ని ఇచ్చులు కచ్చకాయలు సెప్పరాదు... (కొలిమి.:140)

ఇచ్చెంతరపడి: క్రి. = విచిత్రంగ అనిపించడం, ఆశ్చర్యం గొల్పడం. ఇండ్లకు సేరేటోల్లు ఇచ్చెంతర పడి సూసింద్రు. (కొలిమి.:129)

ఇజాజత్: అన్య.నా. = అనుమతి. అయి పెద్ద పెద్ద సెట్లు అవిటిని కొట్టే ఇజాజత్ నీకు లేదు. (అడవి:81)

ఇజ్జతు: అన్య. = పరువు, ప్రతిష్ఠ. ఇజ్జతులు లేవు... (కొలిమి.:126)

ఇజ్జెం: నా. = యుద్ధం. ఏదో కత్తుల ఇజ్జెం జరుగుతన్నట్లుగ... (కొలిమి.:124)

ఇటంకాల: నా. = ఇటువైపు. ఎకురం ఆరుగుంటల్కు మున్నూటిరవై ఇత్తన్నది లేకుంటే మా బూముల్ల ఏ పన్కి రానియ్య ఇటంకాల అడ్డుబెట్టె కాళ్ళిర్గొడ్తంది. (కక్క:29)

ఇటు బందుకు: సర్వ. = ఇటు వైపుకు. ఇటు బందుకు మీ యాపారం బాగనే సాగుతది. (అడవి:25)

ఇటేటు: సర్వ. = ఇటువైపు. దా... దా... నర్సింహం... దా ఇటేటు రారాదుర... (కొలిమి.:141)

ఇట్లస్తిరి: క్రి. = ఇలా వచ్చారు. అందరూ కట్టగట్టుకొని ఇట్లస్తిరి అంటూ అడిగాడు. (అడవి:151)

ఇడిపియ్యలేదు: క్రి. = విడిపించలేదు. ఉరికచ్చినోల్లు సోద్దెం సూసుకుంట నిలుసున్నరేకని ఎవడు ముంగలబడి ఇడిపియ్యలేదు. (కొలిమి.:58)

ఇడిసి: క్రి. = విడిచి. "ఇంగ లాభం లేదని ఇడిసిపెట్టి వాళ్ళు కండ్లసైగలు జేసుకొని పారిపోయింద్రు." (ఆ.పి.:118)

ఇడిసిన: క్రి. = విడిచిన. ఒక్కొక్కమాట గురిపెట్టి ఇడిసిన బానంపుల్లోల్గె ఇంట్లకు సొచ్చుక పోతనే ఉన్నది. (కొలిమి.:78)

ఇడుగు ఇరాము: నా. = ఉన్నది లేనిది కల్పిస్తూ విశ్రాంతిలేకుండా. బాలమల్లు ఇడుగు ఇరాము లేకుంట మునుంబెట్టి సెప్పుకపోతండు. (కొలిమి.:122)

ఇడ్సిపెడ్త: క్రి. = విడిచి పెడతాను. ఈ భూమి సెట్లు ఇడ్సిపెడ్త అని అన్నాడు. (అడవి:81)

ఇడ్లీ: అన్య.నా. = ఆవిరికుడుము. ఆంధ్రాస్ గో బ్యాక్, ఇడ్లీ సాంబార్ గో బ్యాక్. (స.హై.:11)

ఇతిమినాన్: అన్య.నా. = తీరికగా, వివరంగా. ఇప్పుడు సంగతి, ఇతిమినాన్‌గ ఇంట. (అడవి:56)

ఇత్తలా: నా. = వర్తమానం చేయుట. ఖతల్ సంగతి పోలీస్కు ఇత్తలా చెయ్యకుండాలె. (చి.దే.:108)

ఇత్తారి: నా. = విస్తరాకు. ఆకుకు అంటకుంట పోకకు పొందకుంట కుక్కలు సింపిన ఇత్తారోలె మనబతుకు తెల్లారిపోద్ది. (కొలిమి.:71)

ఇత్తు: నా. = విత్తనం. గ రెండెకరాలనర పెరట్ల పంత పాతరబెట్టుకున్న ఇత్తు మిగిలిందిలేదు... కొత్తచ్చింది లేదు... (కొలిమి.:52)

ఇత్తునమేసిన: క్రి. = విత్తనం వేసిన. ఇత్తున మేసిన కాన్నుంచి ఏటా లెక్కలుగడ్తడు నర్సింహం... (కొలిమి.:52)

ఇత్తూదినం: నా. = విత్తనాలు వేసే రోజుల్లో. షేకెదార్లంత ఏంజెత్తరంటే...దున్నిత్తరు... కొట్టిత్తరు... గరిసెల ఇత్తూదినం పాపిత్తరు... సేతమొత్తం ఈల్లమీన్నే నడుత్తది... (కొలిమి.:55)

ఇత్తేహాద్: అన్య.నా. = ఐకమత్యం. తురకోండ్లల్ల ఇత్తేహాద్ శానుంటది. (చి.దే.:40)

ఇద్దట్ల: నా. = ఇద్దరిలో. ఇద్దట్ల ఒకడు సెంద్రయ్య... ఇంకొకడు బొగ్గు బాయిల పని పోగొట్టుకున్న ఆనందం. (కొలిమి.:131)

ఇద్దరక్క సెల్లెండ్లు: నా. = ఇద్దరు అక్క చెల్లెళ్ళు. ఇద్దరక్క సెల్లెండ్ల బతుకులు గట్టనే ఉన్నయి... (కొలిమి.:108)

ఇద్దరాలు మొగలు: నా. = భార్యాభర్తలు ఇద్దరూ. ఔ బాంచెన్! ఇద్దరాలు మొగల కొక్కటే మెతుకు... (కొలిమి.:120)

ఇద్దె: నా. = విద్య, ఉపాయం. ఏందిరా కక్క ఎవల్జెప్పిన ఇద్దెర్రా కొడ్కు బుట్టి తల్లికి పెండ్లి జేసినట్లుంటె లోకమూకుంటాదిరా ఏమ్రా నన్ను మార్వానం బొమ్మంటవా. (కక్క:24)

ఇద్దెం: నా. = యుద్ధం. గా కథ అయితే రాచ్చసులకు దేవతలకు ఇద్దెం జర్గుతది. (కక్క:100)

ఇద్దే: క్రి. = ఇక్కడివ్వండి, ఇటు ఇవ్వండి. ఇద్దే నాకియ్యి... అన్నాలెంగ సంపుతండు... (కొలిమి.:180)

ఇనకపోతివో: క్రి. = వినకపోయావో. నా మాట ఇనకపోతివో నాకు బలిమి చావే గతి. (స.హై.:83)

ఇనచ్చినా: క్రి. = వినిపించినా. దొరకు ఇనచ్చినా మాట్లాడలే. (కొలిమి.:83)

ఇనాం: అన్య.నా. = బహుమతి. ఈ చీరె ఇనాం అన్నది మంజరి. (చి.దే.:51)

ఇనాలె: క్రి. = వినాలి. ఆళ్ళేమంటరో ఇనాలెగదా. (కొలిమి.:106)

ఇనుండ్రి: క్రి = వినండి. బాసనేసి సెప్పుతన్న...ఇనుండ్రిరా! (కొలిమి.:136)

ఇనుప మూతి కాకి: వి. = దయా దాక్షిణ్యాలు లేని, ఏమాత్రం మనిషితనంలేనితనం ఉన్న లోకం. ఈ అర్థం రావడానికి ఇనుపమూతి కాకి అనే పోలిక చెబుతారు. బిడ్డా నర్సవ్వా! ఇనుపమూతి కాకుల్ల నిన్నిడిసిపోతన్న... (కొలిమి.:98)

ఇనుమంటె: క్రి. = వినండంటె. ఇనమంటె ఇంటరు. (కొలిమి.:9)

ఇనెటోండ్లెవలు: క్రి. = వినేవారు ఎవరు. 'లచ్మయ్యా! నామాట ఇనెటోండ్లెవలు. (ము.ప.:99)

ఇనొస్తున్నయి: క్రి. = వినిపిస్తున్నాయి. గువ్వల అరుపులు ఇనొస్తున్నయి. కోతుల కిసకిసలు ఇనొస్తున్నయి. అప్పులోని గుర్రం కాలిమీదకు పాకుతుంటే పామే అనుకుంట కూతవెట్టిండొకడు. (ము.ప.:48)

ఇన్నూరు: నా. = రెండు వందలు. ఇన్నూరు రూపాయలు వాడుకో సరేగాని, జల్దేరావాలె. (చి.దే.:35)

ఇన్నేండ్ల బట్టి: నా. = ఇన్ని సంవత్సరాలనుంచి. ఇన్నేండ్ల బట్టి అంబలి నీల్లనకుంట. (కొలిమి.:52)

ఇన్రాబట్టే: క్రి. = వినబడుతుంది. పట్లమ్మోల్ల బర్రెను కొట్టుకుని పీతిరాగు దాటుతుండంగనే పటేలు పిల్పులు ఇన్రాబట్టే. (కక్క:10)

ఇన్నుగద: క్రి. = వినరు గద. ఏమి సేసినా సేటుమాటింటరా పోరగాండ్లు ఇన్నుగద!. (ము.ప.:21)

ఇప్పట్కి గిన: సర్వ. = ఇప్పటికి కూడా. కక్కని మనుసున ఈ కాప్లంజకొడ్కు ఇప్పట్కి గిన సందకాడ గిట్ల పాల్జిక్తడా ఏంది. (కక్క:10)

ఇప్పపువ్వు: నా. = దీనితో సారా తయారు చేస్తారు. దానినే ఇప్పసారా అని పిలుస్తారు. నేను ఇటు రాంగ మా పోరగాండ్లు గింత ఇప్పపువ్వు కాయ వట్టిండ్లి. (అడవి:68)

ఇప్పసారా: నా. = ఇప్పపువ్వులతో తయారు చేసే మత్తు ద్రావకం. అరణ్యమార్గంల దొరికే ఇప్పసారా, కోయపడుచుల గురించి రహస్యంగా బావ చెవిల గుసగుసలాడేటోడు. (స.హై.:203)

ఇప్పించుండ్లి: క్రి. = ఇప్పించండి. అదే ఇప్పించుండ్లి. (అడవి:56)

ఇప్పు దెరికవట్టిను: క్రి. = ఇప్పుడు గుర్తు పట్టారు. అందరు ముకాలు సూస్కున్నరు. సెంద్రయ్య మనసుల ఇన్నిదినాల సంది ఉన్న బాద ఇప్పు దెరికవట్టిను. (ము.ప.:125)

ఇమానం: నా. = ప్రమాణం. నా ఇమానంకొద్దీ జెప్తున్న నాకేం తెల్వదు. (అడవి:108)

ఇయాల్టికి: నా. = ఈరోజుకు. ఇంట్ల దొంగతనం ఎవ్వడు ఇయాల్టికి చెయ్యలేదు. (చి.దే.:29)

ఇయాల్రేపు: నా. = ఈ రోజుల్లో, బువ్వ యాడి కెల్లొస్తది ఇయాల్రేపు కర్సు లెట్లున్నయి. (ము.ప.:13)

ఇయ్యం: నా. = వియ్యం. తల్లి నిద్రలేవక ముందె చీకటి మొకాన సుక్క పొద్దుకు లేశి ఇయ్యమందుకునె ఊరుబాటబట్టి బొల్గారి కొండయ్య ఇంట్కి బోయి ఇల్లు ఆకిలి జూసి...(కక్క:24)

ఇయ్యంగ: క్రి. = ఇవ్వగా, ఇచ్చేప్పుడు ఇయ్యంగ రెండు రూపాలే అంటిరిగద అడ్డి (కొలిమి.:143)

ఇయ్యగల్త: క్రి. = ఇవ్వగలను. ఆమెకు నేనింకేమి ఇయ్యగల్త అంట కండ్లు తుడ్సుకున్నడు. సీరదీసి సంచిల వెట్టుకున్నడు. (ము.ప.:153

ఇయ్యాల్రేపాగు: క్రి. = ఈరోజు, రేపు ఆగు. ఇయ్యాల్రేపాగు. (చి.దే.:18)

ఇరగ గాసింది: క్రి. = చాలా ఎక్కువగా పండింది. ఆఏడే సెల్కల్ల ఆందాల పంట ఇరగ గాసింది. (కక్క:23)
ఇరానీలు: నా. = ఇరాన్ దేశస్థులు. దాని లోపల ఇరానీలు నివసించే ఇరానీ గల్లీ. (స.హై.:09)
ఇరాములేకుంట: నా. = విశ్రాంతి లేకుండా, వ్యవధానం లేకుండా. సెంద్రయ్య నోటికి ఇరాములేకుంట పొద్దనే ఉన్నడు. (కొలిమి.:118)
ఇరికి: క్రి. = సందులో ఇరకడం. తేలుకొండ్లల్ల ఇరికి కొండ్లకెల్లి జారి ఉరుకుతున్న నల్లసీమాయె కక్కడు. (కక్క:12)
ఇరుకాటం: నా. = సందిగ్ధం. తాడిసెట్టుమీన దొరను సూసి దిగన్నా... అద్దా అని ఇరుకాటంల పడ్డ గౌండ్ల సిన్నోడు మోకు ఎన్నుకానించి కాల్లు బారజాపి నిలుసుండి పోయిండు. (కొలిమి.:85)
ఇరుక్కుంటం: క్రి. = చిక్కుకుంటాం. కాని వాటిట్ల మనం ఎట్లనో ఇరుక్కుంటం! ఈ దునియల సిత్రమిది బిడ్డా! . (ము.ప.:115)
ఇరువాల్లు దున్నడం: క్రి. = రెండు మార్లు దున్నడం. మల్లొచ్చి ఇద్దరు సెరొక్క నాగలి గట్టి పొలం ఇరువాల్లు మూడు సాల్లు దున్ని మెత్తగ మెదిగిచ్చింద్రు. (కక్క:28)
ఇరుసు: నా. = బండి చక్రాలను దీనికే అమరుస్తారు. ఇది బండిలో ప్రధానమైన భాగం. చక్రాలు, ఇరుసు తీసి బండిని లోపల పెట్టుకుంటారు. (అడవి:48)
ఇరుసుకుంట: క్రి. = విరుచుకుంటూ. పెయికంగీల్లేని పసుల పోరగండ్లు లెల్లె పాటలు పాడుకుంట, పసుల తోకమట్టలిరుసుకుంట, సెంగలిచ్చుకుంట, లాగెబొక్కులోలె ఒర్లుకుంట, నడుత్తంద్రు... (కొలిమి.:51)
ఇర్కులాట: నా. = మనస్పర్థలు. మరి గీవొర్సెక్కెడ్డె లోపల్లోదంతా పెద్ద పంగోల్లె దింటరు. గిదాంట్లనే గిన్ని ఇర్కులాటలాయె. (కక్క:48)
ఇర్తాగం: నా. = వృత్తి నాశనం. ఎవరు సేసే ఇర్తాగం ఆళ్ళు జేత్తంద్రు... (కొలిమి.:143)
ఇర్గదొక్కి: క్రి. = విరగ దొక్కి. అడ్డదడ్డ దొడ్డి ఇర్గదొక్కి చేండ్లబడ్డె ఇంగ మాగోస పస్రాల గోస ఒక్కటే! పటేడిండ్లల్ల ఒస్సి కొడ్కులుంటే కల్లు దీస్కబోయ్ను మా గౌండ్ల దాన్ని గుంజ్తరు. (కక్క:82)
ఇర్లుగుంచె: నా. = వ్యవసాయ పరికరం. ఆరువదునుమీద ఇర్లుగుంచె ఏసిన్రు. ఎడమశేత్త పిడిసె తీసుకోని కుడిశేత్త అలుక్కుంచె దీసుకోని పడుగుమీద గెంజి అలుకు ఏసిన్రు. (ము.ప.:82)
ఇర్సి: క్రి. = విరిచి. అరే ఓ నీరటికాడి ఈరయ్యా! ఆ సింత సెట్టుకు సింత బర్గెలు ఇర్సి పెట్టు. (కక్క:20)
ఇలంపలం: నా. = ప్రతిఫలం. “అమ్మో..నీ మేర్బానమేందొ పొద్దుందాకంతా పని జేత్తె పది రూపాలన్న బద్కబోతె ఇంతపన్కి ఇలంపలం ఏముంది. (కక్క:29)
ఇలవరిసెబెట్టి: వి. = ఇలువరుస, వంశక్రమం, సంప్రదాయం. ఇంటారుద్ర ఇలవరెసెబెట్టి నేను బుర్రకత సెప్పుత... (కొలిమి.:129)
ఇలాకా: అన్య.నా. = ప్రాంతము, భూభాగం. మేము జనగామ జిల్లాకు చెందిన ధనోరా ఇలాకా గోండ్లము. (అడవి:137)
ఇల్టం: నా. = ఇల్లరికం. నాకా ఎవ్వలు లేరు శాత గాకుంటైంది ఓ పోరన్ని ఇల్టం దెచ్చుకుందా మన్కుంటున్న కుల పెద్దల్నడ్గిండు పకీరు తాత. (కక్క:54)

ఇల్లటం బోయిండు: క్రి. = ఇల్లరికం పోయాడు. పోలీస్ పటేల్ కొడుకు పెండ్లి సేస్కోని ఇల్లటం బోయిండు. (ము.ప.:133)

ఇల్లాదులు: నా. = ఇంటిలోని వారంతా, కుటుంబం మొత్తం. లగ్గం పోకచెక్క సేతికిచ్చి ఇంటి ఇల్లాదులు రావాలె కక్కడు అంటుండంగనె ఇన్ని దినాల్గ లేని పెద్దయ్య గిప్పుడెక్కడ్నుంచి వొచ్చిందుర. (కక్క:55)

ఇల్లిల్లు: నా. = ప్రతి ఇల్లు. పల్లెల ఇల్లిల్లు కండ్లు తెరిసింది. (కొలిమి.:51)

ఇల్లుటం: నా. = ఇల్లరికం, ఇరిటెం, దత్తు. ఓ గరీబు పిలగాన్ని సూసి ఇల్లుటం దీస్కచ్చుకుంటె పిల్ల మనకండ్ల ముంగట్నే ఉంటది... (కొలిమి.:118)

ఇవరంగ: నా. = వివరంగ. ఇవరంగ జెప్పిండు పకీరు తాత. (కక్క:35)

ఇవ్వారకే: నా. = కాలవాచి. ఇప్పటి వరకే. ఇవ్వారకే పదిగాల కాలువలు తడిసిన యాండాలె అందరియి...(కొలిమి.:53)

ఇశాబు: అన్య.నా. = లెక్క. నా ఇశాబు జూడు నా యాదికున్నకాడ్నుంచు నీకు జీతముంచింది మాఅమ్మ. (కక్క:31)

ఇశారం: నా. = సమాచారం. మీకందరికి ముచ్చటయింది గద! అట్లనే కానీండి. నా కిశారం లేదు. ఇయాల్రేపు, మంచిగుండెటోండ్లకే మాటలు తప్పయి. (ము.ప.:108)

ఇసం: నా. = విషం. వారు ప్రభువులు, మనం ప్రజలం, ఇసం తినమన్నా తినాలే నారయ్య అన్నాడు. (చి.దే.:11)

ఇసయం: నా. = విషయం. లోకులు కాకులు పిల్గా! ఇన్ని కట్టాలున్నా నేనో ఇసయం జెప్తా ఇంటావ్! ఏం అనుకోవ్గా! నాసేతుల అపయమియ్!. (కక్క:23)

ఇసరాల్నంట: క్రి. = విసరాలంట. ఆయన నిదరబోతున్నంత సేపు ఎవలన్న ఒకరు ఇసనకర్రతోని గాలి ఇసరాల్నంట. (అడవి:50)

ఇసారం: నా. = విచారం, ఆలోచన. పదెకరాలు సంపాయించాల్ననే ఇసారం పురుగు దొల్సినట్టు తొలుత్తుంటది. (కొలిమి.:52)

ఇసికి: నా. = విసిగి. ముసలోడు ఇసికిపోయి సచ్చిండు. (కక్క:122)

ఇసిరి: క్రి. = విసిరి. మొక్కజొన్న గింజలను ఎండబెట్టి ఇసుర్రాయిల వేసి ఇసిరి ఆ రవ్వపిండితో కణియ చేసుకునేటోళ్ళు. (స.హై.:85)

ఇసిరిసిరి: క్రి = బయంకరంగా వర్షం పడటం. ఇసిరిసిరి వొర్షంల జర పైలంగుండాలే లేకుంటె పిడ్గుబడి జత్తవురా. (కక్క:2)

ఇసిరేసి: క్రి. = విసిరేసి. ఆటిని ఇసిరేసి నవ్వుతుంది. (కొలిమి.:53)

ఇసుంటివి: సర్వ. = ఇటువంటివి. ఇసుంటివి ఈ అడవి నిండా మస్తుగుంటయి. (అడవి:34)

ఇసుక్కుండు: క్రి. = విసుక్కున్నాడు. మరెట్లనె నాగతి కులం కులం వొక్కటంటర్గా మరి గిదేంది అని కక్కడు ఇసుక్కుండు. (కక్క:47)

ఇసుర్రాయి:  నా. = తిరుగలి, విసుర్రాయి. మొక్కజొన్న గింజలను ఎండబెట్టి ఇసుర్రాయిల వేసి ఇసిరి ఆ రవ్వపిండితో కణియ చేసుకునేటోళ్ళు. (స.హై.:85)

ఇసొంటి:  సర్వ. = ఇటువంటి. "ఇసొంటి పనులెన్నో ఉన్నై." (ఆ.పి.:39)

ఇస్కించింద్రు:  క్రి. = విసిగించారు. ఆ గీ సూసుడు ఏందో గాని మొన్న పండ్గ జేసినప్పుడు గూడా గెట్లనే లంగ వోణి ఏసి ఇస్కించింద్రు గది నాకేసుకోనీకి రాదొదినా: (వొయినం:14)

ఇస్తది:  క్రి. = ఇస్తుంది. మనిషికి ముక్కెట్ల అందమిస్తదో హైద్రాబాద్‌కు చార్మినార్ అట్ల అందమిస్తదది. (స.హై.:07)

ఇస్తర్లు:  నా. = విస్తర్లు, అన్నం తినడానికి వీలుగా ఆకులతో కుట్టుకున్న సాధనం. రపరప మోద్గాకులు దెంపి ఇస్తర్లు గుట్టి మాల్బీకి లస్మక్కకు బుంగతోటి నీల్లిచ్చి కాల్గడుక్కోమన్నరు. (కక్క:5)

ఇస్వాసం:  నా. = విశ్వాసం. మనమెంత కుక్క ఇస్వాసంతోటి ఆల్లకాల్లు నాక్కుంట బతికినా, మన సేతికి సివరకు సిప్పే ఇత్తరే. (కొలిమి.:145)

ఈ పట్టికే:  నా. = ఈవైపే. అందరు ఈ పట్టికే వచ్చి బతుకుతున్నరు. (అడవి:28)

ఈకుంట:  క్రి. = ఇవ్వకుంట. 'లచ్యమ్మ. బిడ్డను సవుకార్ల ఇంట్ల ఈకుంట పేదోల్ల ఇంట్ల ఇస్తడా అన్న డొకాయన. (ము.ప.:67)

ఈజీగా:  అన్య. = తేలికగా. ప్రతీదాన్ని ఈజీగా తీసుకునే జెఫ్రీ కూడా సిగరెట్ అంటించడం మరిచిపోయి దానిని అట్లనే వేళ్ళ సందున ఇరికించుకుని అందరి మాటలను సీరియస్‌గ వింటున్నడు. (స.హై.:36)

ఈటెలు:  నా. = విలువిద్యలో, ఈటెలు ఉపయోగించటంలో ఆమె ఆరితేరిన వీరవనిత. (స.హై.:177)

ఈడ:  సర్వ. = ఇక్కడ. అమ్మ తనకోసానికి సూస్తున్నది. ఈడ కండ్ల వడ్తడా సుట్టు, కోటి గయిండ్ల లెక్క దోస్తులంత నిల్సున్నరు. సెంద్రయ్య కమ్మమాట లినొచ్చినయి. (ము.ప.:12)

ఈడిగీలబడి:  నా. = నీరసంగా, నిస్సత్తువుగా. ముసలోళ్ళు నోట్లె మొక్కిసుట్టలు పెట్కొని, ఈడిగీలబడి నడుసుకుంట ఆటిని తిట్టుకుంట, అదలించుకుంట ఊరావలికి తోలుతంద్రు... (కొలిమి.:51)

ఈడు:  నా. = వయస్సు. ఈడొచ్చిన కొడ్కు కంటినీల్లు బెట్టొద్దు. రుమాలు కొంగుతోటి కక్కని కండ్లు దుడ్సి. (కక్క:33)

ఈడేరిన:  క్రి. = వయసొచ్చిన. "ఈడేరిన ఆడపిల్లల్లా మామిడి కొమ్మలు చెమ్మచెక్కా ఆడుకుంటున్నై." (ఆ.పి.:19)

ఈడ్గి:  నా. = గౌడ, కల్లు గీసే కార్మిక కులం. గా మాద్గోడు సర్పెంచంటె నాకు ఉపసర్పెంచి ఇయ్యి అంట్వి ఈడ్గె ముండాకొడ్కా ! తిట్టుడు మొదల్బెట్టిండు పటేలు. (కక్క:82)

ఈడ్సు:  క్రి. = ఈడ్చు. ఈరయ్య కలెమ్మ నెత్తి ఎంట్కలు బట్టి మందిలకు ఈడ్సకొచ్చిండు. (కక్క:20)

ఈతమొగులు:  నా. = ఈత చెట్టు తలభాగం. ఈతమొగుల్లల్ల మిరుగుడు పురుగులు ఎగురుతన్నయ్. (కొలిమి.:133)

ఈతలకెల్లి:  సర్వ. = ఇవతలనుంచి. ఈతలకెల్లి సూత్తె ఏవున్నది... సుంకరోడు నిలుసున్నడు. (కొలిమి.:88)

ఈతసాప: నా. = ఈత బరిగతో అల్లిన చాప. పట్వారి ఈతసాపల ఎనుక ఒరుగుడు మెత్తలు బెట్టుకొని కూకుండి ముంగటున్న బల్లమీన ఏందో గీకుతండు. (కొలిమి.:68)

ఈదిబడి: నా. = వీధిబడి. ఎనకుండెటి ఈదిబడి ఇప్పుడు పెద్దగ సేసిన్రు. (ము.ప.:133)

ఈనుగుంట: నా. = ఈ మార్గంగుండా, ఈ దారివెంబడి. ఈనుగుంట తొవ్వ సాపుగున్నదని అత్తన్న దొర. (కొలిమి.:84)

ఈన్కి: సర్వ. = వీనికి. ఇతనికి. ఈన్కి బువ్వలేదు బుచ్కలేదు ఈన్ని నీ ఎంట తీసుకొస్త. (కక్క:10)

ఈపు సాపు సేత్తడు: క్రి. = వీపులు పగిలేటట్టు కొడతాడు. సెప్పేదినకుంటనే ఈపు సాపుసేత్తడు. (కొలిమి.:61)

ఈపు సీరి ఇస్తార్లు కుట్టడం: క్రి. = విపరీతంగా కొట్టడం. పెయ్యంత నొస్తది పాపం! అట్లనే బాటపొంటే బోయెడి అవ్వమీద గిట్ట పడిందా అంటే, ఇగ తిట్లు తప్పెడిది లేదు. ఈపు సీరి ఇస్తార్లు కుద్తది! (ము.ప.:10)

ఈపు: నా. = వీపు, వెన్నెముక ప్రాంతం. ఆని ఈప్మీద దెబ్బల్ని కొంగుతోటి రుద్ది "పోకొడ్కా జొన్నలిస్రుకోని కలినీలల్ల పజ్జొన్నగట్క కల్పుకొని ఎల్లెమొత్తపో. (కక్క:10)

ఈపొద్దు: నా. = ఈరోజు. ముత్తాలుకే, ఎన్నడు అత్తతానికి పోయి ఏమి సెప్పలే. అట్ల సెప్పదంట వానిగ్గాడ ఎరికెనే. కాని ఈ పొద్దు అమ్మకంత కండ్లవడినదిగద! (ము.ప.:11, 12)

ఈయం: క్రి. = ఇవ్వం. ఇప్పుదు ఇక్కడ ఎవరికీ ఏ భూమీ ఈయం. (అడవి:52)

ఈయరాయె: = ఇవ్వరు. మీరు ఇజాజత్ ఈయరాయ్. (అడవి:81)

ఈరంగం: నా. = వీరంగం. ఆకుపోకలందుకున్నంక కజ్జూరపండ్లు తినిపిచ్చిన్రు. లగ్గమయినంక 'ఈరంగం' సేసిన్రు. 'కడాలు' సదువుత 'దేగాట' ఆడిన్రు. (ము.ప.:93)

ఈరునిలెక్కలేసి: నా. = వీరునివలె లేచి, కొంచెమయినంక, సెంద్రయ్య ఈరుని లెక్కలేసి నాల్కె దిప్పి ఉసికూత ఏసిందు. (ము.ప.:13)

ఈలు: నా. = వీలు. గీ పని వెట్టుకున్నంక, సనుగుదిగెదన్క ఇంకొగ సరి ఎక్కియ్యనీకి ఈలు లేదుకద. (ము.ప.:143)

ఈల్లమీన్నె: సర్వ. = వీళ్ళమీదనే. షేకెదార్లంత ఏంజెత్తరంటే...దున్నిత్తరు... కొట్టిత్తరు... గరిసెల ఇత్తూదినం పాపిత్తరు... సేతమొత్తం ఈల్లమీన్నే నదుత్తది... (కొలిమి.:55)

ఈవల: సర్వ. = ఇవతల. పెద్దగ తిట్టి ఈవల కచ్చిందు. (కొలిమి.:54)

ఈవినింగ్: అన్య.నా. = సాయంత్రం. చలాకీగా ఐ యామ్ వేణూ సికింద్రాబాద్ ఈవినింగ్ కాలేజీలో పియుసి స్టూడెంట్‌ను. (స.హై.:79)

ఉంగటం ముకువార్లు: నా. = కాటి బొటన వేలుకు సరిపడే ఉంగరం లాంటి నిర్మాణం, చెప్పులోని ఒక భాగం. అంతసేపట్ల సెప్పులకు ఉంగటం ముకువార్లు గుట్టిండు. (కక్క:32)

ఉంగలం: నా. = నిప్పు, ఇంగులం. ఒకవేళ పొరపాటున ఆరిపోయినా పక్క గుడిసెలోంచి ఉంగలం తెచ్చుకుంటారు ఏ పిడక మీదనో. (అడవి:41)

ఉంచుకుంది: క్రి. = అక్రమ సంబంధం. నా మర్దలు జూడు లంజిర్కాన్కి దెగబడి బ్రోల్ల ఎల్లిగాన్ని ఉంచుకుంది సూడే అగసూడు గడింట్లనె ఉండు. (కక్క:18)

ఉండి ఉండి: క్రి. = ఒక్కసారిగ. ఉండి ఉండి ఏదో కూనిరాగం తీత్తంది. (కొలిమి.:53)

ఉండెపటికె: క్రి. = ఉండటంవల్లనే, ఉండటం మూలంగానే. సెంద్రయ్య ఉండెపటికె ఆడే ఎద్ల కొట్టుకచ్చి మోటగట్టె. (కొలిమి.:118)

ఉగాదెల్లిన: క్రి. = ఉగాది పండగ తర్వాత. ఇంట్కి బొయి మద్యార్తి పకీరుతాతను బిల్సుకొని ఉగాదెల్లిన మూడ్రోజులకే దొరొని జీతాన్కి ఎక్కేటట్టు తాత్తోటి మాట్లాడిండు కక్కడు. (కక్క:31)

ఉచల్‌ఖూద్: అన్య.నా. = దొంగపోలీస్ ఆట. చోర్‌పోలీస్, చీనంచాని, ఉచల్‌ఖూద్, ఐమౌట్‌లాంటి ఎన్నెన్నో ఆటలు. (స.హై.:222)

ఉచ్చ: నా. = మూత్రం. కల్లు తాగి ఉచ్చబోశినంత ఇల్వగాదు పోనియ్యిరె! (కక్క:30)

ఉచ్చబడ్డది: క్రి. = భయపడ్డాడు అనే అర్థంలో ఈ ప్రయోగం వాడుకలో ఉంది. నాత్రిపొయి దొరింటిమీన దందనజేసింద్రు గరీబోల్లు... దొరకు ఉచ్చబడ్డది. (కొలిమి.:152)

ఉచ్చుబ్బులోడు: నా. = చేతకానివాడు. ఆడిదాన్ని గొట్టంది ఇది మీసం గాదన్నడట ఎనకటెవడో నీ అసొంటి ఉచ్చుబ్బులోడు. (కొలిమి.:127)

ఉట్టి: నా. = ఆహార పదార్థాలు దాచుకునే ఉట్టి, చెక్కెం. మిగిలిన గట్క గుజ్జగ బిస్కి సద్దిముంతల బోశి ఉట్టిమీది కెక్కించింది కలెమ్మ. (కక్క:25)

ఉట్టిగ: నా. = ఊర్కెనే, అనుచితంగా. ఆఁ... ఆడ ఇచ్చేదేం లేదు. ఉట్టిగ మాటల్జెప్పుడే. (అడవి:150)

ఉదుకు: నా. = వేడి. పంచాతేందో ఎవలకు అంతుసుక్కుతలేదు సలిపిడుగో, ఉదుకు పిడుగో (కొలిమి.:90)

ఉతార్: అన్య.నా. = కింద. చెడావ్‌కు ఉతార్ ఉండాలి. (అడవి:88)

ఉత్త మంకు జాతి: నా = మొండి జాతి. నాగరికం కాని జాతి. ఉత్త మంకుజాతి ఈల్లది. (అడవి:34)

ఉత్తిత్తి: నా. = అప్పనంగా, నిజం కాదు. ఆగు లస్మక్కా యే గయ్యాటిదంత ఉత్తిత్తి పెండ్లి గదు గదాన్కె గింత కోపమెందుక్కు జెప్పుతరని బయమైతుంది. (కక్క:43)

ఉదెంల: నా. = హృదయంలో. దినమంత తనను తన్నుకుంట, తను పడితే ఇరుగబడి నవ్వే పిలగాదు నర్సింహం ఉదెంల మెదిలిండు... (కొలిమి.:75)

ఉద్దార్కం: నా. = ఉద్ధరణ, అభివృద్ధి. గొట్నోడు ఊకోకుంట కాపోనింట్కి బొయ్యి జేస్న ఉద్దార్కం జెప్పుకొని గుస్స బట్టిండు. గిదే సంబురం అన్కొని ఆడోల్లను దీస్కోని గొల్ల ఇండ్లకాడ్కి బొయ్యి. (కక్క:94)

ఉద్దునూర్తంగ: నా. = ఉత్తి పుణ్యానికి. అరె నూరెకురాల మిరుపతోట ఉద్దునూర్తంగ ఎండిపోతందిరా అంటే నాయంగీయమని తీకునాలు తీత్తన్నవ్. (కొలిమి.:67)

ఉద్విగ్నంగా: నా. = ఉద్వేగంతో. వాణ్ణి చంపితే దాని శీలం తిరిగొస్తదా ఉద్విగ్నంగా అడిగింది నాగమణెమ్మ. (ఆ.పి.:142)

ఉనకపొయ్యిల: నా. = వడ్ల పొట్టుతో మండించే పొయ్యి. గాలి రాని వంటింట్ల ఉనకపొయ్యిల కాలుతున్న కట్టెల పొగల వల్ల మండుతున్నకండ్లతో, కండ్లల్ల నీళ్ళతో ఇవతలికి వచ్చింది. (స.హై.:44)

ఉన్నపని ఊడ్సుకపాయె: క్రి. = ఏమీ మిగలకుండా మొత్తం పోవడం. ఏం జెత్తడు ఉన్నపని ఊడ్సుకపాయె. (కొలిమి.:115)

ఉబికొచ్చే: క్రి. = వెంటవెంటనే, ఆపుకోలేని. ఉబికొచ్చే ఎకిళ్ళను బలవంతంగా ఆపుకుంది. (ఆ.పి.:151)

ఉబ్బరించి: క్రి. = ఉక్కపోత, వేడి. ఓ పోరలు ఏం జూస్తుండ్రురా బయటకు పోండ్రి గిట్ల దడిగట్టి నిలవడితే ఆళ్ళు ఉబ్బరించి సస్తరు. (వొయినం:39)

ఉబ్బిచ్చి: క్రి. = పొగిడి. కరంటు లంజకొడుకులు ఉబ్బిచ్చి ఆశపెడ్తె... (కొలిమి.:60)

ఉబ్బుసెంపలోడు: నా. = వెడల్పాటి చెంపలు కల్గిన వాడు. మందోట్ల ఎవడో ఉబ్బుసెంపలోడు పెండ కుప్పేత్తండు... (కొలిమి.:72)

ఉమ్మగిల్లు: క్రి. = అన్నం క్రమంగా ఉడుకు, అన్నం ఉడికే చివరి దశ. పొయ్యి కింద బగ్గ మంట బెట్టంగనె జర్రల ఉమ్మగిల్ల బడ్డది బువ్వ మసిబొంత దీస్కోని బువ్వకుండ దింపి జాలట్ల కొచ్చిండు పకీరు తాత. (కక్క:37)

ఉమ్రావ్: అన్య.నా. = రాజోద్యోగి. నిజాం దర్బారులో అత్యున్నత ఉమ్రావ్ పదవిని అలంకరించిన మేధావి మాత్రమే కాదు ఆనాటి యావత్ భారతదేశంలోనే తొలి ఉర్దూ కవయిత్రి. (స.హై.:175)

ఉరికచ్చిన: క్రి. = పరిగెత్తుకొచ్చాను. ఎంటనే నిన్ను సూడబుద్దయింది. గిట్ల ఉరికచ్చిన. (అడవి:43)

ఉరిబిశికి: క్రి. = ఉరిపడి, ఉరివేసుకునే సమయంలో మెడ చుట్టు తాడు గట్టిగా పట్టుకొను. అమీన్నావు ఇంట్లకు బోయి జూస్తాలకల్ల ఇంటి దూలాన్కి ఉరిబిశికి నిర నీల్గి నాల్కె గర్సుకొని ఏలాడ్తుంది పకీరు తాత పీన్గ. (కక్క:79)

ఉరిమిండు: క్రి. = అరిచాడు, బెదిరించాడు. చేద్దామంటే నౌకరి దొరకదు. ఇంకెట్ల చావాలె ఉరిమిండు (ఆ.పి.:39)

ఉరుక్కుంట: క్రి. = పరుగెత్తుకుంట. మల్ల ముత్తాలు ఉరుక్కుంట వోయి అత్తను కల్సింది. (ము.ప.:12)

ఉర్దూ మీడియం: అన్య.నా. = ఉర్దూ మాధ్యమం. ఆయన ఉర్దూ మీడియం స్కూల్ల లెక్కలు చెప్పే మాస్టర్ సాబ్. (స.హై.:22)

ఉర్మపాటు: నా. = పిడుగుపాటు. ఓరయ్యా పోర్గా ఆల్లరదం సాయిసీలలు ఊడిపడ్డప్పుడు ఉర్మపాటు కింద బూమికమిలి పెచ్చరిల్లిన పిడ్గురయ్యా...(కక్క:1)

ఉర్రద్గ: నా. = గట్టిగ, ఒరవడిగ. ఈసుమియ పుట్టమన్ను గడ్డకేయి ఇంక జెర ఉర్రద్గ ఇనబడుతుంది పాట. (కక్క:115)

ఉర్సులు: నా. = ఒక పండగ. ఆమె తన జీవితకాలంలో మౌలాలీ గుట్టపై ఉర్సులను ప్రతి యేటా ఘనంగా జరిపించేది. (స.హై.:178)

ఉలవకాయ: నా. = జీర్ణాశయం. ఎద్దుకార్జం, ఉలువకాయ, పుటికెపచ్చలు, తున్కలు ఉడికిచ్చిండ్రు. (కక్క:8)

ఉలుకవ్ పలుకవ్: క్రి. = ఉలుకడంలేదు, పలకడంలేదు, ఏమీ స్పందించకుండా. మూగ దయ్యమోలె ఉలుకవ్ పలకవేమే ఎంకిలంజె. (కొలిమి.:86)

ఉల్టపల్ట: అన్య.నా. = తలకిందులు, తారుమారు. పోలీసులు పేల్చిన తూటా జీపు టైరుకు తగిలి అది ఉల్టపల్ట అయింది. (స.హై.:154)

ఉల్లిగడ్డ: నా. = ఉల్లిపాయ. అట్లనే ఒక ఉల్లిగడ్డ కోసితే. (అడవి:32)

ఉశారొస్తె: నా. = ఉత్సాహం వస్తె. మేం పంపెడి దేమున్నది వాన్ని కాళ్ళు గట్టిపడేస్తమా పస్ల ఉశారొస్తె వాడె ఇంటి తానుంటడు. ఒకలు సెప్పెడిదేంది సెప్తె ఇంటడా. (ము.ప.:32)

ఉషారు: నా. = ఉత్సాహం. గియ్యాల్రేపట్ల పోర్గాండ్లు గింతుషారైంద్రు అన్కొని అయితే మాలే బిడ్డా! నేను మేకల గొట్కొత్తని మీరిద్దరు ఇంట్కి బోరి అన్నడు పకీరు తాత. (కక్క:36)

ఉసికె: నా. = ఇసుక. కాళ్ళకింద ఉసికె కదిలిపోయింది. (కొలిమి.:59)

ఉసిల్లు: నా. = రాత్రి వేళలో వర్షం కురిసినప్పుడు పుట్టల్లోని ఉక్కపోతను భరించలేక బయటకు వచ్చే ఒక రకమైన కీటకాలు. దెహె నర్సయ్యా ఉసిల్లు బుక్కిన కోడిపుంజోల్గె ఎగుర్తన్నవ్ గీడ మామీనెగురుతేమత్తది (కొలిమి.:58)

ఉసురు: నా. = ప్రాణం, అన్యాయంగా ఒకరిని కష్టపెట్టడంవల్ల కలిగే పాపం. ఇంకెంతకాలం నా ఉసురుబోసుకుంటడో (కొలిమి.:87)

ఉస్కెగంపలు: నా. = ఇసుక గంపలు. పదిపన్నెండుమంది ఉస్కెగంపలు మోస్తున్రు. ఒకలిద్దరు రౌతులు గొడ్తున్రు. ఒకదిక్కు దంగు ఆడుతున్నరు. (ము.ప.:22)

ఉస్కెదొంతులు: నా. = ఏయి కావాలన్న ఇండ్లనే ఉన్నయి సూడమ్మా! ఇగ్గో, రొయ్యలున్నయి, పర్కశేపలున్నయి. ఉస్కెదొంతులున్నయి, మాలపెంకిరిలున్నయి. మల్ల, సందమామాలు, మార్పుగాండ్లు, జెల్లలు, కొర్రమట్టలు, వాల్గశేపలు, బొమ్మిడిశేపలు, పొట్టురొయ్యలు–అన్నున్నయి. (ము.ప.:119)

ఊంచిండు: క్రి. = ఉమ్మివేసాడు. మోటబాయి కాడికచ్చి సుట్ట ఆఖరి పీల్పు పీల్చి ఊంచిండు. (కొలిమి.:54)

ఊంతడితోని: నా. = ఉమ్మి తడితో. ముక్కుల్ల నుంచి పొగ తీసుకుంట ఊంతడితోని సుట్ట మలిపి కుడి సెవుసందుల దోపుకున్నడు. (కొలిమి.:54)

ఊకనే: నా. = అనవసరం. ఓ లస్మక్కా ఎకురార్నం పావందంటరు పంచాతి బెట్టిత్తరు గిప్పట్కె నేన్నోట్ల తడిలేనోడ్ని. ఊకనె బట్ట గాల్చి మీదేత్తరు. (కక్క:49)

ఊకుంచిండు: క్రి. = ఆపాదు, ఓదార్చాడు. "ఏడ్వకు బిడ్డ ఏడ్వకు" ఊకుంచిండు ఆగమయ్య. (కక్క:7)

ఊకుండకుండ: క్రి. = ఊరికే ఉండకుండ. ఏలు బెట్టే సందైతే కాలు బెట్టేటందుకు వొచ్చినోళ్ళు వొచ్చినట్లు ఊకుండకుండ తమ చుట్టపక్కల్ని, దోస్తుల్ని, అందర్కీ దావత్ ఇచ్చినట్లు పిలుసుకున్నరు. (స.హై.:36)

ఊటచెలిమలు: నా. = చెలిమల్లోంచి నీళ్ళలాగా కన్నీళ్ళు కారాయి అని అర్థం. కళ్ళు ఊటచెలిమలైనై. (ఆ.పి.:141)

ఊటలు: నా. = చెలమలు. ఆ ప్రాంతంల నీటి ఊటలు అధికం. (స.హై.:05)

ఊడబీకి: క్రి. = ఊడేటట్టు పీకడం. సేతులున్న మట్టిముద్ద దట్టకు సరిసి కాలువల సేతులు కడుక్కొని తల రుమాలు ఊడబీకి భుజం మేనేసుకొని ఆదర బాదర కట్టమీని కురికచ్చిండు. (కొలిమి.:82)

ఊడిగం: నా. = చాకిరి. నెహ్రూ మానసపుత్రిక మిశ్రమ ఆర్థిక పారిశ్రామిక వ్యవస్థ టాటా బిర్లాలకు రాజకీయ నాయకులకు, ఉన్నతోద్యోగ బృందానికి ఊడిగం చేసింది. (స.హై.:227)

ఊడుగు: నా. = ఒక రకమైన చెట్టు. రేక్కంప ఊడుగుమండల ఎట్టం దెచ్చి ఇంటి సుట్టు గొట్టుండ్రి!. (కక్క:22)

ఊత్తే: క్రి. = ఊదితె. ఖానూన్లెక్కువైనయ్...ఎవడన్న అమీను కచ్చీర్ల ఊత్తే. (కొలిమి.:80)

ఊదు: క్రి. = ఊదు కాలందే పొగ లేస్తదా. (స.హై.:214)

ఊదుతంది: క్రి. = ఊదుతున్నది. రేకులూడబీకి నీల్లెబెట్టుకొని ఊదుతుంది. (కొలిమి.:53)

ఊదుబత్తీలు: నా. = తలాపున దీపం తల వెనుక వెలుగుతున్న ఊదుబత్తీలు. (స.హై.:125)

ఊము: నా. = నోటిలోని ఉమ్మి, లాలాజలం.మొఖంమీని ఊము తుడ్సుకోను కొంగులేక... అరిసెత్తోని తుడుసుకున్నది. (కొలిమి.:135)

ఊరబిసికలు: నా. = ఊర పిచ్చుకలు. గూళ్ళమీన కూకుండి ఊరబిసుకలు కిసకిస మంటున్నయ్... (కొలిమి.:83)

ఊరి బల్లం: నా. = ఊరి జనాలు. ఊరిబల్గం నపరి సోలెడు బియ్యం దెచ్చి వొంటలు జేపిచ్చిండ్రు. (కక్క:8)

ఊరి ముఖాన: నా. = ఊరి వైపు. గడిసేపు ఈడ ఆగిపోదమంటే, ఆయిన్ని పటేల్‌సాబ్ ఇంట్ల దింపి మేంగిట్ల ఎల్లినమ్, ఊరి ముఖాన అన్నాడు చౌకిదార్. (అడవి:90)

ఊరు మొగ మయిపోతున్రు: క్రి. = ఊరువైపు పోతున్నారు. అందరు ఊరు మొగ మయిపోతున్రు. (ము.ప.:61)

ఊరుపెట్టు: వి. = ఒక ఊరుతో సమానమైన విస్తీర్ణం కలదని అర్థం. 'పెట్టు' అనే సామర్థ్య సూచిక అనేక రకాలుగా వ్యవహారంలో ఉంది. వాడు ఒక్కడే వంద మందిపెట్టు. అంటే వందమందితో సమానమైన వాడు అని అర్థం. ఫలానా ఊరు ఫలానా ఊరిపెట్టు. ఇది దూరార్థంలో వాడబడింది. ఇలా అనేక ప్రయోగాలలో ఈ 'పెట్టు' కనిపిస్తుంది. కాల్లీడ్సుకుంట ఓ ఊరుపెట్టుబోవాలె. (కొలిమి.:114)

ఊరేగు: క్రి. = ఊరు చుట్టూ తిరుగు, ఊళ్ళో ప్రదర్శన. గదెందుకు గని గాల్లు గమ్మత్తుగ బొమ్మల పెండ్లోలె ఊరేగుతుండ్రు. (కక్క:67)

ఊళలు: నా. = కూతలు. ఈలలు, ఊళలు వేసినారు. (స.హై.:11)

డాకా: అన్య. = దొమ్మి చేస్తం/దోపిడి. లేకుంటే ఊళ్ళడాకా చేస్తం అని కూచున్నరుండి. (చి.దే.:66)

ఊసింద్రో: క్రి. = వాచ్యార్థంలో ఊడుపోయారో అని అర్థం. కానీ వ్యంగార్థంలో చనిపోయారో అని అర్థం వస్తుంది. లోపట మనుసులు ఉన్నరో ఊసింద్రో నన్నంత కాముష్ గున్నది. (కొలిమి.:64)

ఎంకయ: నా. = వెంకటేశ్వరునికి. ఎంకయకు మొక్కుకోని పనిశురుచేసిండు. (ము.ప.:134)

ఎంకిరాలాగుల: నా. = వెంకిరాల వాగుల. ఈలల్గొట్టి ఎంకిరాలాగుల పోల్‌రాసింద్రు. (కక్క:5)

ఎంకులాడు: క్రి. = వెతుకులాడు. వోరి ముత్త! నువ్వాకిలే తొక్కెటోన్వి గావైత్వి గంద్కనే నిన్ను ఎంకులాడ్కుంటనీ దగ్గర్కొత్తి. (కక్క:57, 58)

ఎంగిలిపడు: క్రి. = కాస్తంత ఏదైనా తిను. కూసంత ఎంగిలిపడు. (కొలిమి.:99)

ఎంచి కడ్గు: క్రి. = రకరకాల తిట్లు తిట్టడం. ఆడిదని సూడకుంట, సూడలేక నేను ఎద్రుబోతె నన్ను పచ్చి పగ్గాలతోటి కట్టి. మా అమ్మ లంజిర్కం ఎంచి కడ్గింద్రు. (కక్క:121)

ఎంటిక లిద్వు ముంగల: క్రి. = వెంట్రుకలు వదిలిపెట్టు ముందు. నాగయ్య ఎంటిక లిద్వు ముంగల. (ము.ప.:16)

ఎంటికమందం: వి. = వెంట్రుక వాసం అని అర్థం. ఇగ నువు ఏడిసి మొత్తుకున్న బండగట్టుకొని బాయిల దునికినా ఆటిని ఎంటికమందం కదిలిచ్చలేవు...

ఎండపొద: నా. = ఉదయపు ఎండ, దీనికి కాలవాచిగా కూడా ప్రయోగం ఉంది. మాఘమాసపు సలిగాలి ఎండపొదకు భయపడి తాటిమట్టల సందుల్ల దాక్కోని మల్ల నమ్మకం సిక్కక ఓ తాడిసెట్టు మీన్నుంచి మరో తాడిసెట్టుమీనికి అదుర్దతోని ఉరుకుతుంది. (కొలిమి.:51)

ఎండబోసి: క్రి. = ఎండలో ఆరపోయటం. సీలచ్చి నీ మైమలే భూలచ్చీ/సూడ సిత్రమాయనే మాలచ్చి/తొవ్వతో తవ్వెడూ గవ్వలెండాబోసి/మొల్కజల్లిన సౌటపొలం ఎదిగొచ్చి పండె/గొట్టొడ్ల బువ్వ ఆర్పు దీసిన పటువ. (కక్క:98)

ఎంద్రికిచ్చలు: నా. = ఎంద్రకాయలు, పీతలు, కర్కటకాలు. అన్న ఏడ దొరికినయె ఎంద్రికిచ్చలు. (కొలిమి.:134)

పద్తల్: అన్య.నా. = తగిన ఫలితం. కష్టం సేస్టోనికి ఎండ్ల పద్తల్ పడితె అండ్లనే సెయ్యాల్నంటడు. (ము.ప.:23)

ఎండ్ల: సర్వ. = ఎందులో. కవిత్వం, రచనల విషయంల ఆ సన్నపోగారు నిపుణత్వం ఎండ్ల నుండి వచ్చింది. (స.హై.:99)

ఎండల కేస్తరు: క్రి. = ఎండలో వేస్తారు. నూలు మిల్లుల కెల్లొచ్చిన కారకం గోద్మరంగులుంటది. శూరుల దాన్ని గెంజిలగాని, నీల్లల్లగాని తడ్పి ఎండల కేస్తరు. (ము.ప.:27)

ఎంతకత జరగాల: క్రి. = ఎన్ని పనులు జరగాలి అనే అర్థంలో వ్యవహరించే పలుకుబడి. కాని దానికి పట్టేదార్ మీ తమ్ముడి గావాలంటే ఎంతకత జరగాల. (అడవి:55)

ఎంతగనం: సర్వ. = ఎంతని, గింతనం తాగొద్దని నీకు ఎంతగనం చెప్పాలే. (వొయినం:107)

ఎంబడి: నా. = వెంట. బావనారుశి యాదుంటె ఆడ పుల్లుంటయి, ఎంబడి. బావనారుశి ఎవలంటవా మార్కెండేయుని కొడుకె! ఇగ బద్రావతిని పెండ్లి సేస్కొనాల్నంట ఆమె తానికి వోయిండు. ఆయనెంబడె నూర్ల పులికూనలొచ్చినయి. (ము.ప.:150)

ఎంబడె: నా. = వెంటనే. మా కార్ఖాన్ల నాగయ్యున్నడు లే-మల్లేశకొడుకు- వాన్నిగూడ ఎంబడె తోల్క వోయిండు. (ము.ప.:33)

ఎక్కడ్నో: సర్వ. = ఎక్కడో. ఎక్కడ్నో దాచిపెట్టి వారితోటి ఇల్లంతా వెతికించి లోపల్లోపల కిసకిస నవ్వుకునేటోళ్ళు. (స.హై.:42)

ఎక్కల్లేని: సర్వ. = ఎక్కడలేని. గ కండ్లల్ల ఎక్కల్లేని ఆశ. (కొలిమి.:52)

ఎక్కుతక్కువదిరితే: క్రి. = ఎక్కువ తక్కువ అరిస్తే. ఎక్కువ తక్కువదిరితే... (కొలిమి.:63)

ఎగదెంగు: క్రి. = తప్పించుకొను. వొంగి పన్మీద బడ్డడంటె ఎల్లెద్దులెక్క కట్టం జేస్తోడు ఆన్కి యేమనిపించనో మనం బగ్గగొట్టి తిట్టిన్నాడె జీతమెగదెంగలే దాడు. (కక్క:32)

ఎగపోసుకుంట: క్రి. = దమ్ము పడుతూ. దానెంటబడి ఎగపోసుకుంట నర్సింహం ఉరికిండు. (కొలిమి.:109)

ఎగవడ్తరు: క్రి. = ఎదురు తిరుగుతారు. ఇరవై కిలోల బరువు మొయ్యమంటే మూడామెడ ఎగవడ్తరు (ఆ.పి.:08)

ఎగుర్తన్న: క్రి. = ఎగురుతున్న. తాడిసెట్లమీన లొల్లి సేసుకుంట ఎగుర్తున్న రామ సిలుకలనూ... (కొలిమి.:53)

ఎగుసం: నా. = వ్యవసాయం. నేనేమో దినాం దినం ఓయిసుద్దినోనైన ఎద్దు ఎగుసం పూర్తిగ నువ్వే జూసుకోవాలె. (కక్క:27)

ఎగ్జిబిషన్: అన్య. = ప్రదర్శన. ఎగ్జిబిషన్‌కు పోయినప్పుడు స్వామికి బొమ్మ రిస్ట్‌వాచీ కొనిచ్చినారు. (స.హై.:20)

ఎగ్సాయం: నా. = వ్యవసాయం. కూట్కెల్లక ఎగ్సాయం జెయ్యలేక జీతగాండ్లకు జీతాలియ్యలేక ఉన్న బూములన్ని పటేల్లకమ్మి...(కక్క:92)

ఎచ్చిడి: నా. = గొప్పగా భావించడం, గర్వంతో చిల్లర పనులు చేయడం. ఓ లస్మక్కా పసుల పండ్గనాడు పసితనంల పెండ్లి జేస్తిమిగా గదెర్కేనా యాదికున్నాదమ్మో ఎచ్చిడిబట్టిచ్చిండు బాల్గాడు. (కక్క:43)

ఎజిటేషన్: అన్య.నా. = పోరాటం. ఖమ్మం జిల్లా పాల్వంచ థర్మల్ పవర్ స్టేషన్‌ల ఈ నెల ఐదో తారీఖున(1969 జనవరి) ఈ ఎజిటేషన్ శురువయ్యింది. (స.హై.:35)

ఎటమటం: నా. = తలకిందులు. అయితే గట్ల ఆట ఎటమటం గావొద్దు. (కక్క:113)

ఎటుగాని సైమాన: నా. = మధ్యలో, మధ్యంతరంగా. ఒద్దుబిడ్డా! తిట్టొద్దు ఎటుగాని సైమాన జీతమొద్దంటే ఎట్టరా! మనమెట్టబత్తం. (కక్క:9)

ఎటువడితటు: సర్వ. = ఎక్కడపడితె అక్కడ. రావటమటుమటుంచి సుంకరోల్ల ముంగట ఎటువడితటు అదిరిండు. (కొలిమి.:78)

ఎటోడటు: సర్వ. = ఎక్కడివైపు ఉన్నవాడు అక్కడ వైపుకు. పోరగండ్లు బయపడి ఎటోడటు ఉరికింద్రు. (కొలిమి.:130)

ఎట్టం: నా. = ముళ్ళ కంపను కుప్పగా వేయటం. రేక్కంప ఊడుగుమండల ఎట్టం దెచ్చి ఇంటి సుట్టు గొట్టుంద్రి!. (కక్క:22)

ఎట్టి: నా. = వెట్టి, వెట్టిచాకిరి. ఆ జాలిమ్‌సింగ్ గా పోరగాండ్లతోని ఎట్టి చేయించుకోవట్టె. (అడవి:87)

ఎట్దోయక: క్రి. = ఎటు తోచక, ఏమీ ఆలోచించకుండా. పటేండ్ల మాటలకు ఎట్దోయక ఊర్లెకొచ్చిన మాదిగోల్ల గుంపుమీన బడి సావ సావ గొట్టింద్రు. పెండ్లిపిల్ల పిలగాన్ని బండిమీదికెల్లి గుంజి కిందేసి తొక్కింద్రు. (కక్క:67)

ఎట్బోతిరో: క్రి. = ఎక్కడికి వెళ్ళారు అని కూత వేయటం. ఓరారి పోర్గాల్లరేయ్ ఎట్బోతిరో అద్వంతా (కక్క:4)

ఎట్ల కొద్త: క్రి. = ఎలా కనపడతాను. ఈ చీరల ఎట్ల కొద్త తలవంచుకొని అడిగింది. (చి.దే.:53)

ఎడం: నా. = ఎడమ. మాలుకదారు ఎడం భుజమ్మీద బారెడు దొత్తెలు, పగ్గాలు, ముల్లిగట్టెకు తలిగేసున్నయ్... (కొలిమి.:52)

ఎడ్డి జనం: నా. = తెలివి తక్కువ జనం. ఈల్లె ఈలెక్కలు జూత్తె ఎడ్డిజనం నమ్మకంతోటి తెలంగాణ పోరాటం జేసింద్రుగని గా నైజామోని సొమ్ముకు ఆశపడలె. (కక్క:123)

ఎడ్డిబానా: వి. = ఏమీ తెలియని దాన లేదా వాడా. వారీ! ఎడ్డిబానా! ఈదుమీదుండి, నెత్తురు మీనుండి. (కొలిమి.:59)

ఎడ్లముడ్లు: నా. = ఎద్దుల పిరుదుల భాగం. ఆరుతోని సిలసిల ఎడ్లముడ్ల మీన సరుసుకుంట... (కొలిమి.:82)

ఎడ్లల్ల: నా. = ఎద్దుల్లో. గ ఎడ్లల్ల ఓ ఎద్దు పుల్లది... (కొలిమి.:52)

ఎత్తుబడ్డ గొడ్లు: నా. = కాళ్ళు అరిగి నొప్పితో బాధపడుతున్న పశువులు. మాద్గులు ఊల్లె ఎత్తుబడ్డ గొడ్ల గోస్తుంద్రు ఊర్లె కూలిది డక్కోలైంద్రు. (కక్క:95)

ఎత్తుంగున్న: వి. = ఎత్తుగున్న. ఎత్తుంగున్న మట్టి గడి గోడ లోపల బంగుల కొసలు కన్పిత్తన్నయ్... (కొలిమి.:73)

ఎత్తుకుపోకట: క్రి. = ఎత్తుకుపోవడం. ఎంతసేపు మీకు తెల్సిందొక్కటే గూడాల మీదబడి కోళ్ళు, మేకలు ఎత్తుకుపోకట. (అడవి:134)

ఎత్కపోవు: క్రి. = తీసుకు పోవు. ఆ దేవుని గుళ్ళె మన్నుగొట్ట దాని పెన్మిట్ని ఎత్కపాయే!. (కక్క:16)

ఎత్మెనా: నా. = నమ్మకం. నువ్వంటే ఎత్మెనా నుండబట్కె చెబితాన్న అన్నారు రెడ్డిగారు. (చి.దే.:29)

ఎదటి బర్గెలు: నా. = వెదురు కట్టెలు. ఓరి నాజర్గా! కోడాటె గోగునార పగ్గాలు నాన్పుకొని దీస్కర! ఎదటి బర్గెలు అన్నరు పటేండ్లు గప్పుడు గా కతైంది. (కక్క:69)

ఎదుర్కోళ్ళు: నా. = ఆహ్వానించడం. దవాఖాన్ల నుండి ఇవతలికి వచ్చి గేట్ల దగ్గరే నిలబడి ఎదుర్కోళ్ళు పలుకుతున్నరు. (స.హై.:60)

ఎద్గిన: నా. = ఎదిగిన. గాండ్లకి తెల్వులెక్కువైనయ్! గింతగంత బూముంటె కాస్త జేస్కోని బత్కుదామంటె ఎద్గిన పోరగాండ్లు పట్నాలుబట్టి కూల్నాల్జేసి గిన్నిపైసలు సంపాయించుకొచ్చిరి. (కక్క:92)

ఎద్దు కార్జం: నా. = ఎద్దు కాలేయం. ఎద్దుకార్జం, ఉలువకాయ, పుటికెపచ్చలు, తున్కలు ఉడికిచ్చింద్రు. (కక్క:8)

ఎద్దుచ్చు: నా. = ఎద్దు మూత్రం. ఎద్దుచ్చు బోయంగ ఏరులై పారంగ లంఘించి లంఘించి దుంకినాడు. (స.హై.:81)

ఎద్దుతోక పట్టేటోడు: నా. = ఏమీ తెలియని అమాయకుడు. ఎద్దు తోక పట్టెటోడనుకున్నావా (అడవి:47)

ఎద్రుగాల్ల: నా. = ప్రసవ సమయంలో తల బదులు ముందు కాళ్ళు రావడం. మడ్తనబుట్నోల్లను మడ్సకరా! ఎద్రుగాల్ల బుట్నోల్లను ఎదుర్కరా!. (కక్క:1)

ఎనకయిపోతే: క్రి. = ఆలస్యమైపోతే. పనిమీనికి ఎనకయిపోతే ఉంచుకున్నోడు ఊకుంటడా (కొలిమి.:63)

ఎనకసిరి: నా. = తర్వాత. ‘అచ్చ! అదంత ఎనకసిరి సూస్తంగాని, ముందుగాల మనాండ్ల నందర్ని కట్టుకరావాలె! నూలుపున్నం వస్తున్నదిగద!. (ము.ప.:70)

ఎనకుండెటి: నా. = వెనకాల ఉండేటి. ఎనకుండెటి ఈదిబడి ఇప్పుడు పెద్దగ సేసిన్రు. (ము.ప.:133)

ఎనుకటి సుట్టాలు: వి. = పాత చుట్టాలు, దూరపు చుట్టాలు. ఎనుకటి సుట్టాల తీర్గనే మాట్లాడుకున్నరు... (కొలిమి.:109)

ఎనుకలాడుకొని: క్రి. = వెతుక్కొని, దేవులాడుకొని. నర్సింహం పార ఎనుకులాడుకొని పెరట్ల జొచ్చిందు. (కొలిమి.:118)

ఎనుగు: నా. = కంచె, ముళ్ళ కంప. ఎన్గులకున్న ముండ్ల మండలెత్తి మాదిగ జనం మీనేసిండ్రు. (కక్క:67)

ఎన్కకుర్కి: క్రి. = వెనకకు పరుగెత్తి. ముద్దెన్క కుంది తున్కల్గాదు మాతాత జూదు ఎన్కకుర్కి పకీరుతాత కాల్లమీన బడి నీ కాల్మొక్త తాతో నన్ను లస్మక్కని యేమనకు. (కక్క:54)

ఎన్కకెల్లి: క్రి. = వెనుక నుంచి. ఎన్కకెల్లి సప్పుడిసొస్తున్నది. (ము.ప.:76)

ఎన్కద్దిర్గిండు: క్రి. = వెనకకు తిరిగాడు. ఏమన్న ఎన్క ముందైతే మీరుండ్రు గాన్నైతె జర తొందర్గ తోలుండ్రని జెప్పి ఊర్బిచ్చెం ఎన్కద్దిర్గిండు. (కక్క:4)

ఎన్కట: నా. = గతంలో, ప్రాచీనకాలంలో. మన్జాతి కొద్తనే ఇంటది మాద్గోదు బల్సినా కష్టమే దున్నపోతు బల్సినా కష్టమేనని ఎన్కటూర్కెనే అన్నారు. (కక్క:17)

ఎన్కటికాలం: నా. = పాతకాలం, ప్రాచీన కాలం. “అవన్నీ ఎన్కటికాలంల నడువచ్చు. (ఆ.పి.:44)

ఎన్కటోండ్ల: నా. = ప్రాచీనుల వలె (అనాగరికులు). ఇయాల్రేపు మనుసులంత ఎన్కటోండ్ల లెక్కున్నరా ఇగ్గో, దునియల ఎట్లన్నగాని మారుపాట్లొస్తనే ఉంటయి. (ము.ప.:23)

ఎన్కెంబడి: నా. = వెనకనుంచి. కుట్టిన సెప్పులు కట్టెకు తగిలిచ్చుకొని బుజంమ్మీన బెట్టుకుండు పకీరు తాత ఎన్కంబడి ఎన్కంబడి బోయిండు కక్కదు. (కక్క:32)

ఎన్కెన్క: నా. = వెనుక వెనుక. కలెమ్మ ఎన్కెన్క బడ్డదు ఆగమయ్య. (కక్క:18)

ఎన్కేసుకురావడం: క్రి. = మద్దతు పల్కటం. అవ్వొ! మీయమ్మ జేసిన నిర్వాన్కి ఎన్కేసుకొస్తావుర. (కక్క:21)

ఎన్గు ఇర్గదొక్కి: క్రి. = ముళ్ళ కంచెను తొక్కి. సేను ఎన్గు ఇర్గదొక్కి సద్ద జొన్న కంకులు ఇర్సుకొని జోరబంతల మద్సుకొని... (కక్క:6)

ఎన్నిండ్లు: నా. = ఎన్ని ఇళ్ళు. ఈ ఊళ్ళో మొత్తం ఎన్నిండ్లు వుంటయి. (అడవి:45)

ఎన్నిపార్లు: సర్వ. = ఎన్నిసార్లని. గట్ల ఊకుంటే ఎంతవరదాకని దమ్ము మింగుడు ఎన్నిపార్లని ఏడుసుడు (కొలిమి.:60)

ఎన్నీల: నా. = వెన్నెల. ఎన్నీల పిండి ఆరబోసినట్టు గున్నది. (కొలిమి.:97)

ఎన్ను: నా. = వెన్నెముక. ఊగుతన్న పెరట్లకు సూసుకుంట మల్లికాంబ ఎన్నుకింద సెయ్యేసి నర్సింహంను బలిమిటికి లేపి కూకుండ బెట్టింది... (కొలిమి.:100)

ఎన్నెట్ల: నా. = వెన్నెల్లో. మల్లికాంబ ముక్కుపుల్ల ఎర్రరాయి ఎన్నెట్ల మెరుత్తంది. (కొలిమి.:99)

ఎన్మిదేండ్ల కెల్లి: నా. = ఎనిమిది సంవత్సరాల నుంచి, అందరొక్కీదుగాదు, ఏం గాదు! ఎన్మిదేండ్ల కెల్లి పదేను పదారేండ్ల దన్క ఉన్నరు. అందరొక్కతీరుగనె! కల్సి ఆడ్తరు. కల్సి సదుగుతరు. తింటరు, కల్సి పండ్తరు, (ము.ప.:14)

ఎన్మిద్గొట్టింది: నా. = ఎనిమిది గంటలైంది. బెత్తారం రానే వచ్చింది పొద్దుగాల ఎన్మిద్గొట్టింది. (కక్క:8)

ఎప్పుడనంగనో: నా. = ఎప్పుడో పూర్వ కాలంలో, కాలం నిర్ధిష్టంగా తెలియనప్పుడు. ఎన్నేండ్ల నుంచో ఎండల్ల, ఆనల్ల గట్లనే పడున్న గ గోడను సూత్తె ఎప్పుడనంగనో సచ్చిపోయిన తన మామ యాదికత్తడు నర్సింహంకు. (కొలిమి.:73)

ఎయ్యాల: నా. = ఏ సమయం. గియ్యాల రేపట్ల ఏముంది మందులకూడు దినిసెట్టు పెర్గినట్టు పెర్గొత్తున్నరు ఎయ్యాలకైందట అడ్విల. (కక్క:36)

ఎయ్యి: నా. = వేయి. జర చాయ్ పత్తి డబల్ ఎయ్యి. (అడవి:90)

ఎరికయితది: క్రి. = తెలుస్తుంది. ఏసిండా ఎన్నడన్న! ఇంట్లకు రానియి. సెప్తవాని పని. దెబ్బ తాకితె ఎట్లుంటదో వాన్కి ఎరికయితది. (ము.ప:26)

ఎరికయితలేదు: క్రి. = తెలియడంలేదు. ఏం తోసటంలేదు...ఎవలు పీకింర్రో ఎరికయితలేదు. (కొలిమి.:54)

ఎరికేనా: క్రి. = తెలుసా. ఆంధ్రోళ్ళతోని మేమెంత నుక్సానయినమొ, ఎంత పరేషానయినమో, ఎంత బద్నామ్ అయినమొ, మీ పట్నపోళ్ళకు ఏమైనా ఎరికేనా (స.హై.:36)

ఎరికైతే: క్రి. = తెలిస్తే. ఎరికైతే పెండ్లాన్ని గిట్లెందుకు గొడ్తవ్... (కొలిమి.:63)

ఎరుకల: నా. = గుర్తులో, జ్ఞాపకంలో. నా ఎరుకల శరనన్నవాన్ని సెడగొట్టిందిలేదు. దొరది ఎంతైనా దొడ్డబుద్ధిరా. (కొలిమి.:71)

ఎరుగని: క్రి. = తెలియని. గ సెంపలమీన నెల నుంచి మంగలి కత్తి ఎరుగని గడ్డం...గడ్డంల మీసాలు. (కొలిమి.:52)

ఎర్కలి: నా. = ఎరుకలి. ఆళ్ళందరెన్క ఎర్కలి తట్టలు బట్టుకొని ఆడోల్లు... (కొలిమి.:51)

ఎర్రజీర: నా. = కంటిలోని ఎర్రగీతలు. కళ్ళలో ఎర్రజీర... కాని... విధిలేదు. (ఆ.పి.:42)

ఎర్రదాలు: నా. = ఎర్రటి కాంతి. నెత్తురు కాలువలై పార్తన్నట్టుగ ఎర్రదాలు. (కొలిమి.:124)

ఎర్రమన్ను: నా. = ఎర్రమట్టి, బంకమట్టి. మట్టిపొయ్యిని ఎర్రమన్నుతోటి చక్కగ అలికి, దానికి తెల్లటి ముగ్గు పిండితోటి వంకీలు వంకీలుగ ముగ్గులేసి వాటి మధ్య చుక్కల ముగులేసింది. (స.హై.:21)

ఎర్రసెన్నగడ్డలు: నా. = భూమిలో దొరికే ఒక రకమైన వేర్లు. దీనిలో కాండభాగం అధికం. వీటిని తవ్వితీసి తింటారు. తీగమోదు గడలు, ఎర్రసెన్న గడ్డలు, భూచక్రం గడ్డలు తిన్నారు. (అడవి:152)

ఎర్రిపిలగ: నా. = వెర్రి పిలగా (అబ్బాయి). సాలోనికి సదువేందిర ఎర్రిపిలగ తాతోల్లు సేసిన పని మంచిగ నేరుస్త ఇంట్లుడరాదు బడికి పోతె ఏమొస్తది బువ్వ కొచ్చెడి సదుగులెనా ఇవ్వి. (ము.ప.:17)

ఎర్రిలేసింది: క్రి. = పిచ్చి, మతిభ్రమించటం, వివేకాన్ని కోల్పోవటం. ఆని మాటలకేంగని నర్సిమ్మనికి ఎర్రి లేసిందండ్రీ... (కొలిమి.:121)

ఎర్రెర్రగ: వి. = ఎర్రగ ఎర్రగ. పొయ్యిల ఎర్రెర్రగ మండుతున్న భగభగల భుగభుగల బొగ్గు కణికలు, ఆ ఎరుపు మంటల మధ్య నీలినీలి జ్వాలలు. (స.హై.:22)

ఎలక్కాయలు: నా. = అడవిలో పండే ఒక రకమైన పండ్లు. జంగ్లాత్‌వాళ్ల కంట పడకుండా చెట్ల చాటుగా, పొదల చాటుగా తప్పించుకుంటూ తునికిపండ్లు, ఇప్పపువ్వు, జిబిలిక పండ్లు, ఎలక్కాయలు, ఏది దొరికితే అది తిని కడుపు నింపుకున్నారు. (అడవి:152)

ఎలుక్కు: నా. = వెలుగుకు. కరంటు ఎలుక్కు ఒకడు పోయి సూసిండు. (కొలిమి.:131)

ఎల్తురు: నా. = వెలుతురు. గాసులైటు ఎల్తురు జెర తగ్గుతుంటె, ఎందోసలా లెక్కనుంటె, దాన్ని పట్టుకోని దబ్బదబ్బ ఎల్లగొట్టు: నా. = వెళ్ళమనటం. ముసల్దాన్నేమొ ఎల్లగొట్టింది మా వదిన. (చి.దే.:17)

ఎల్లదీత్తరు: క్రి. = వెళ్ళగక్కడం, గడపడం. మీకింట్ల కోప్మొచ్చిన బైటకోపమోచ్చినా బత్కలేని మాఅసుంటి జీతగాల్లమీన ఎల్లదీత్తరు మాఉస్రు ఎన్నాల్లకైనా తగ్గబోద్దా!. (కక్క:11)

ఎల్లబెట్టి: క్రి. = వెలువడే విధంగా పెట్టి, బయట పడే విధంగా పెట్టి. షావుకారి రామలింగం బొత్తకదులంగ నవ్విండు, పదారు పండ్లు ఎల్లబెట్టి. (కొలిమి.:91)

ఎల్లిన: క్రి. = బయలుదేరిన. నేనుగూడ అటే బోయి నాలుగొద్దులు కాల్జేయి గొట్టుకుంటే నాలుగు రాళ్ళు ఎనకేసుకోవచ్చని ముంత పట్టుకొని గిట్ల ఎల్లిన. (అడవి:25)

ఎల్లుండ్రి: క్రి. = వెళ్ళండి. ఏంజూత్తండ్రెహె లంజలాలా ! ఈన్నుంచి ఎల్లుండ్రి. (కొలిమి.:63)

ఎల్లుండ్లి: క్రి. = వెళ్ళండి. అంతనాంక ఈ ముగ్గురు లమ్డికొడుకులు నా తాటనే ఉంటరు. ఎల్లుండ్లి అంటూ ఆ ముగ్గుర్ని తనతోపాటు వెంటబెట్టుకొని ముందుకు కదిలాడు. (అడవి:64)

ఎల్లుకలబడి: క్రి. = వెల్లకిలబడి. బక్కగున్న గజ్జికుక్క కుయ్యి కుయ్యి మని ఎల్లుకలబడి మొత్తకోంగ కరుత్తంది. (కొలిమి.:68)

ఎల్లెద్దు: నా. = తెల్లగా ఉండే ఎద్దు. వొంగి పన్మీద బడ్డడంటె ఎల్లెద్దులెక్క కట్టం జేస్తోడు ఆన్కి యేమనిపించనో మనం బగ్గగొట్టి తిట్టిన్నాడె జీతమెగదెంగలే దాడు. (కక్క:32)

ఎల్లెమే: అవ్య. = తొందరగానే. జెల్దిరాయ్యా నేను ఒకదాన్నే అయితి ఉత్త మనిషి కానైతి. ఎల్లమే ఒత్త అని బాగోతం నేర్చుకొనేకాడికి ఎళ్ళిపోయిండు. (కక్క:102, 103)

ఎల్లెలుకలేయడం: క్రి. = వెల్లకిలా వేయడం. సేతులెల్లెలుకలేసిండు. (కొలిమి.:73)

ఎవదార్తడు: క్రి. = ఎవరు తీరుస్తారు. గీ అడ్విల జర్గింది ఎవ్వడ్కి జెప్పుకోను జెప్పుకున్న ఎవదార్తడు అన్కొని కొర్వోని గుట్ట మీదెక్కి పాడెకట్టెలు కొట్టుకొని రానేవొచ్చిండు చంద్రయ్య. (కక్క:84)

ఎవనీపో: సర్వ. = ఎవని వీపో. ఇగ సెయ్యొత్తిండంటే ఎవనీపో పలుగుతది... గందుకనే ఆ ఊళ్ళోల్లు బాలమల్లును సేబిచ్చగాడు అంటరు... (కొలిమి.:56)

ఎవలకైనా: సర్వ. = ఎవరికైనా. కాబట్టి అమ్మను తిడితే ఎవలకైనా రోషమొస్తుంది. (ఆ.పి.:25)

ఎవలతాన: సర్వ. = ఎవరి దగ్గర. ఎవలతాన వాండ్ల కులమంట సెప్తడు. ఇయాల్రేపు కులాలముచ్చట్లేంటికి గాని, రాము లేమి సెప్పిన, తనకు లాబముండెతట్టే సెప్తడు. (ము.ప.:104)

ఎవలింటికి: సర్వ. = ఎవరింటికి. ఎవలింటికి వోవాల్నో ఏమో! (ఆ.పి.:09)

ఎవలిక్కూడ: సర్వ. = ఎవరికి కూడా తెలియదు. 'బావ ఊరిడ్సి ఏండ్లయితున్నయిగద! అప్పటిసంది వాని సంగతి ఎవలిక్కూడ తెల్వలే!. (ము.ప.:111)

ఎవలీయాలె: సర్వ. = ఎవరు ఇయ్యాలి. ఏమిటికి ఎవలీయాలె అంటడిగింది సుంకులమ్మ. (ము.ప.:28)

ఎవల్లు: సర్వ. = ఎవరు. కాని జాగల దెబ్బతగిలితె లటుక్కున పానంబోతెగింత ఎవల్లు జిమ్మెదార్. (అడవి:62)

ఎవల్లేక పాయిరి: సర్వ. = ఎవరూ లేకపోయిరి. అయ్యో! ముసలవ్వకి జీవిగంజి బొయ్యనాన్నోల్లు ఎవల్లేక పాయిరి. (కక్క:3)

ఎవారం: నా. = వ్యవహారం. అడుతనికో బుదుత దొరికినట్టున్నది ఎవారం. (కొలిమి.:68)

ఎవ్వల్లన్న: సర్వ. = ఎవరినైన. రేపొద్దుగాల్లయితే ఎవల్లన్న బిగారికి మాట్లాడుకొని పోవచ్చు. (అడవి:25)

ఎసరు: నా. = ఆహారం వండటానికి నీళ్ళను వేడి చేయటం. ఆడోల్ల బంత్కి తున్కల కూర్తే మిగల్లేదు. ఎసర్రైందాల్లకు. (కక్క:42)

ఎసువంటియి: నా. = ఎటువంటివి. ఎసువంటియి తెస్తవో మెప్పించలే వాండ్లను...(చి.దే.:35)

ఎసొంటి: సర్వ. = ఎటువంటి, సెంద్రయ్య ఎసొంటి పిలగాడో సెప్పాల్నా వానికి అమ్మంటే బయంలేదు. నాయన్తానే జరుంది. (ము.ప.:11)

ఎస్కపోవు: క్రి. = లేచిపోవు, గవ్వన్ని మన కులంల ఉన్నదేనాయే ఉంచుకొనుడు, ఎస్కపోవుడు, అయితుంటయి బోతుంటయ్ జీవితాలు ఆగం గాకుంట మట్కు పంచాత్జేసి పాయ మాలేసుడో ఇద్దర్కి అంటగట్టుడో జర్గుతది. (కక్క:51)

ఏం మాంమ్దాని: నా. = ఏం ఆదాయం, లాభం. ఎందుకయ ఏం మాంమ్దాని పొద్దుపొడ్వక ముందె వొత్తివి! (కక్క:89)

ఏంచిన: క్రి. = వేపిన. బల్లమీది నూనెల ఏంచిన అడివి పందికూర, కోడికూర అడివి మనిషి తీర్గ తిన్నడు. (కొలిమి.:79)

ఏంచు: క్రి. = వేయించు. ఏంచిన తున్కలు సోలల బోస్కో ఇంగ బా కక్కనింట్కి. (కక్క:53)

ఏంటి కూకొనాలె: క్రి. = ఎందుకోసం ఊరుకోవాలె. సదుకునీకి పోతున్న మంటన్నగాని ఇనడేందిమామ ఇట్ల పిలగాని ఎంటికలు వట్టుకుంటే ఏంటి కూకొనాలె– సెంద్రయ్య మామమీద కోపమయిండు. (ము.ప.:16)

ఏంటికి: సర్వ. = ఎందుకు. ఒస్తవా ఏంటికి ఆద్దం! ఇంటికి పోవాలె!. (ము.ప.:44)

ఏండ్లబట్టి: నా. = సంవత్సరాల తరబడి. అక్కడ మా కులపోల్లు యాపారం జేసుకుంట శానా ఏండ్లబట్టి వుంటున్నరు. (అడవి:25)

ఏండ్లు: నా. = సంవత్సరాలు, ఏళ్ళు, వర్షాలు. పెద్ద తమ్ముడు జ్ఞాని పుట్టినప్పుడు వయస్సు రెండు, మూడు ఏండ్ల మధ్యనేమో! ఉస్మానియా దవాఖానాల వాడి జననం. (స.హై.:07)

ఏండ్లుండచ్చు: నా. = సంవత్సరాలుండ వచ్చు. గట్ల ఆటెన్క అడుగులేసుకుంట గునాయించుకుంట నడుత్తన్నతని ఈడు ముప్పయైదు ఏండ్లుండచ్చు... (కొలిమి.:52)

ఏండ్లుబడ్తె: క్రి. = ఏళ్ళు పడితే. వారీ! పొక్కలు తోడేటందుకే ఏండ్లుబడ్తె... (కొలిమి.:55)

ఏందీ: సర్వ. = ఏంటీ, ఏమిటి. ఏందీ గట్ల జూస్తున్నావ్ (ఆ.పి.:12)

ఏందెహె: సర్వ. = ఏమిటి అని ఎంతో చిరాకుగా, అసహనంతో అనడం. గుపిక్కున ఒడ్డుమీనికెక్కి ఏందెహె ఇప్పటి మాటేంది (కొలిమి.:58)

ఏందేందొ: సర్వ. = ఏదేదో, ఏందేందొ ఉశారుగ పాడుకుంట, ఉరుక్కుంట పోతున్ను. ఒక్కలా ఇద్దర సాలెబండ దిక్కు కెల్లి, పది మంది పోరగాండ్లు రాట్నాలిడ్సి సదువులంట పోతున్ను. (ము.ప.:13)

ఏందో: సర్వ. = ఏమిటో. కాల్లు నిలబొద్సుకుంట నడుతున్నోడు ఏందో యాదికొచ్చి జెప్ప జెప్ప నడుత్తండు. (కొలిమి.:52)

ఏకుదమ్మున: అన్య.నా. = ఒక్కసారిగ. ఏకుదమ్మున ధర పడిపోయింది... (కొలిమి.:141)

ఏకుల రాట్నం: నా. = రాట్నము, చరఖా. మనువు నిత్తెంలేదు, మా అవ్వను ఏకుల రాట్నం బంపుమన్నట్టున్నది పని వరుస... (కొలిమి.:109)

ఏక్కలం: నా. = ఒక రకమైన పతంగి పేరు. రకరకాల పేర్లతో రంగురంగుల పతంగీలు. ఏక్కలం, దోకలం, జీబా, తాగేదార్ పతంగీలు. (స.హై.:222)

ఏక్తారా: అన్య.నా. = వాయిద్యం పేరు. ఆ ప్రశాంత వాతావరణంల సుతారమైన ఏక్తారా నాదంలాగ. (స.హై.:16)

ఏగిరపడితే: క్రి. = తొందరపడితే. ఏగిరపడితే లాభంలేదు. (కొలిమి.:81)

ఏట: నా. = మేక/గొర్రె. బాద్రాయికి ఏటను నరుకుతమంటే ఊళ్ళోళ్ళు నరక నియ్యరైరి. (చి.దే.:39)

ఏటేటా: నా. = ప్రతి ఏడాది. ఏందయ్యో పటేలా ఏటేటా తాసీలు పెరిగిపోతందిగని నికురంగుంట లేదు. (కొలిమి.:69)

ఏడ: సర్వ. = ఎక్కడ. ఏడసూసిన గదే తంతు. (కొలిమి.:54)

ఏడాది కొక్కొద్దు: నా. = సంవత్సరానికి ఒకరోజు. ఆల్లిద్దర్ని బిల్సి మనం ఏడాది కొక్కొద్దు పస్లోని పండ్గ జేత్తున్నం మీకు పెండ్లి జేత్తున్నం ఒప్పుకోవా లస్కక్క. (కక్క:5)

ఏడిపియకు: క్రి. = ఏడ్పించకు, ముత్తాల్ను ఏడిపించకు సెంద్రయ్యా! అంట సుంకులమ్మ శానమాట్లు సెప్పుండె, ఇంటడా వాడు మల్ల సాటుకొచ్చి జెడవట్టుక గుంజుతడు, ముక్కుసెవులు నులుపుతడు. నోరు మూస్తడు, గదువలు గిస్తడు, ఆ పిలగాడిగ తక్కువోడా (ము.ప.:11)

ఏడియాడ: సర్వ. = ఎక్కడివి అక్కడ. ఆడ పజ్జేసెటోల్లంత ఇసిరెలు ఏడియాడ పారేసి ఉరికచ్చింంద్రు. (కొలిమి.:58)

ఏడుసుడు: క్రి. = ఏడ్వడం. గట్ల ఊకుంటే ఎంతవరదాకని దమ్ము మింగుడు ఎన్నిపార్లని ఏడుసుడు (కొలిమి.:60)

ఏడె గొట్టడం: క్రి. = చెదలు పట్టడం. ఇది పంట చేలకు ముఖ్యంగా మొక్కజొన్నలాంటి మెట్టపంటలకు వచ్చే తెగులు. సగం ఏడె గొట్టింది. (కొలిమి.:121)

ఏడ్కో: సర్వ. = ఎక్కడికో. ఏమ్రు పుల్లిగ ఏడ్కో వచ్చినవు అని అడిగారు. (చి.దే.:13)

ఏతం: నా. = నీళ్ళు తోడటానికి ఉపయోగించే వస్తు సామగ్రి. ఏటికేతం బెట్టి ఎయి పుట్లు పండించి. (స.హై.:229)

ఏతర జాతులు: నా. = దూరంగా ఉండే జాతులు. కూలికొచ్చిన మేము ఏతర జాతులం/ఒల్లె బడ్డకూలి తొండి తొండాయెనే సీలచ్చి నీ మైమలే భూలచ్చి సూడ సిత్రమాయనే మాలచ్చి. (కక్క:99)

ఏత్‌రాజ్. అన్య. = అభ్యంతరం. మీకేమైనా ఏత్‌రాజ్ ఉన్నదా. (చి.దే.:21)

ఏదుం: నా. = రెండు బస్తాల ధాన్యం. ఏదుం (పది కుండలు) పందుం (ఇరవై కుండలు) పుట్టెడు (నలుబై కుండలు) ఇగో దాన్నెంలెక్కొస్తే గిట్లుంటది ఆసామ్కి యే పంటైనా పండితే మనకు కల్లమద్గు పెద్దమేతరి సాట కల్లంల దిప్పేశిన దిష్టికట్ట మనకొచ్చేది!. (కక్క:34)

ఏనంగత్తంద్రో: క్రి. = ఎక్కడినుంచి వస్తున్నారో. ఏనంగత్తంద్రో ఏనంగపోతంద్రో లంజకొడుకులు పట్టుకత్తామంటె కనిపిచ్చినట్టె కనిపిత్తరు... (కొలిమి.:121)

ఏనుగంతోరు: వి. = ఏనుగంతటి వారు. ఏనుగంతోరు పెద్దొర... (కొలిమి.:66)

ఏన్గ: నా. = ఏనుగు. ఏన్గనెక్కి పోయేటప్పుడు పైసల్చల్లించెటోడట. (చి.దే.:18)

ఏపిచ్చుకపోయిరి: క్రి. = వేయించుకొనిపోయారు. ఓట్ల కచ్చిరి... ఓట్లు ఏపిచ్చుకపోయిరి. (కొలిమి.:99)

ఏమస్తది: క్రి. = ఏమి ఒస్తుంది. ఇట్ల భూమి బేకారుగుంటే ఏమస్తది. (అడవి:75)

ఏమాయనుర్రా: క్రి. = ఏమైందిరా, ఏమైందే అని పిలిచే సమయంలో ఇది ప్రయోగం. ఏమాయనుర్రా... ఒక్క లంజెకానన్న ఈవలికెల్తలేదు. (కొలిమి.:149)

ఏమిట్టోల్లు: సర్వ. = ఏ కులంవారు. ఏమిట్టోల్లు ఆల్లు. గోండులా, నాయకపోళ్ళా, కొలాంలా (అడవి:91)

ఏముదినట్టపు: నా. = ఏ ముదనష్టపు అనే తిట్టు. ఏముదినట్టపు మొఖం సూసిన్నో (కొలిమి.:84)

ఏరడ్డమాయె: క్రి. = వాగు అడ్డంగా ఉంది. ఎట్లొస్త చెల్లెలా ఏరడ్డమాయే ఏరుకూ ఎనకల్లె తోటడ్డమాయె తోటకు తొంబయి తలుపు లడ్డమాయె. (ము.ప.:62)

ఏరుకు ఎనకల్ల: నా. = వాగుకు వెనకాల. ఎట్లొస్త చెల్లెలా ఏరడ్డమాయే ఏరుకూ ఎనకల్లె తోటడ్డమాయె తోటకు తొంబయి తలుపు లడ్డమాయె. (ము.ప.:62)

ఏరుగబెట్టిందట: క్రి. = విరేచనాలు అయ్యాయి, దొడ్డికి పెట్టింది. మెతుకుదిన్న మూడ్రోజులు అరుగక ఏరుగబెట్టిందట... (కొలిమి.:120)

ఏరుడు: క్రి. = ఏరటం. కష్టమంటే రాళ్ళు గొట్టుడుకాదు రప్పలుఏరుడు గాదు. (అడవి:32)

ఏరుబడ్డది: క్రి. = వేర్పాటైంది. నీల్లకాడ్కి రానిస్తలేరు ఇంగులాన్కి రానిస్తలేరు మాదిగాడకట్టంత ఏరుబడ్డది. (కక్క:22)

ఏరేరా: నా. = వేర్వారా దొరలంత ఒక్కటె ఏరేరా (కొలిమి.:68)

ఏర్గడం: క్రి. = మల విసర్జన చేయడం. నాయిన కట్టమో సుఖమో గిన్నేండ్లు మన్నుదిని మన్నేర్గి భూమిని నమ్ముకొనే బతికినం. (కొలిమి.:106)

ఏలుముద్దెర: నా. = వేలి ముద్ర. ఇగ నేను నీల్లు దారిడిసి ఏలు ముద్దెరెయ్యాలె...(కొలిమి.:106)

ఏల్ గుద్దించు: క్రి. = వేలి ముద్ర వేయించు. గిదంతెందె నాజరన్న నన్ను సర్పెంచి అంటుండ్రు పిరాద్జేసిండంటుండ్రు గదంత నాకుదెల్వదు. పటేలైతె ఏల్ గుద్దిచ్చిండు. (కక్క:72)

ఏష్టచ్చింది: క్రి. = అలసిపోవడం. ఎవుసాయమవ్వ ఎవుసాయం సేసి ఏష్టచ్చింది. (కొలిమి.:105)

ఏసంగి: నా. = ఎండాకాలం, వేసవి. మల్లగిప్పుడు ఏసంగి అరికోతలు మక్క, తెల్జొన్న, మిరుప తోటలు అన్ని ఒక్కపారే పంటకత్తయిగన్క గిప్పుడో నెలరోజులు పని దొరుకుద్ది... (కొలిమి.:119)

ఏసి రూము: అన్య.నా. = చల్లని గది. పక్కన్నే బావిగచ్చు. దానిమీద మంచమేసుకుని నడుం వాలిస్తే దాని సుఖం ముందు ఏసి రూము సుఖం బలాదూర్. (స.హై.:207)

ఏసిందు: క్రి. = వేశాడు, కొంచెమయినంక, సెంద్రయ్య ఈరుని లెక్కలేసి నాల్కె దిప్పి ఉసికూత ఏసిందు. (ము.ప.:13)

ఏస్తాసు: నా. = వ్యత్యాసం. మిగిలిన సూదరోండ్లను ఎల్లగొట్టి సాయన్నను అయిలయ్యను దగ్గర్కి బిల్సుకొని ఏ సంగతైంది ఏస్తాసు గాకుంట మాట్లాడ్కొని రాండ్రని గసుంట దోలిండు పటేలు. (కక్క:92)

ఏస్నకాడ్నె: నా. = వేసిన స్థలంలోనే/దగ్గరే. బేగరి చెంద్రయ్య ముంగట పటేలు ఎన్క చెట్టు కొట్టిన కాడ్కి పొయ్యిండ్రు ఏస్నకాడ్నె గొడ్డలున్నది. (కక్క:83)

ఐమౌట్: అన్య.నా. = దొంగపోలీస్ ఆట. చోర్‌పోలీస్, చీనంచాని, ఉచల్‌ఖూద్, ఐమౌట్‌లాంటి ఎన్నెన్నో ఆటలు. (స.హై.:222)

ఒంటి నాగలి: నా. = ఒకే ఒక్క నాగలి. అంటే రెండు ఎద్దులను కల్గిన సన్నకారు రైతు అని అర్థం. ఒంటి నాగలి నర్సింహం. (కొలిమి.:57)

ఒంటికాలు: నా. = ఒక్కకాలు. ఒంటికాలు మీద లేచింది. (ఆ.పి.:67)

ఒంటికి: నా. = శరీరానికి. యుద్ధంల వీరోచితంగా పోరాడి గాయాలతో బాధపడుతున్న సైనుకుని ఒంటికి పచ్చిమిరం రుద్దినట్టనిపించింది. (ఆ.పి.:75)

ఒంటికి: నా. = శారీరానికి. అవి శాన మంచివి ఒంటికి. (చి.దే.:35)

ఒంటిగ: నా. = ఒంటిరిగ. పొలాలల్ల ఒంటిగ నిలబడిపోయిన ఏలుపమ్మ ఇప్పమీన్నుంచి ఎందుకనో కిక్కిరీ కిక్కిరికీ అనుకుంట సీతువ లేసిపోయింది. (కొలిమి.:85)

ఒంటేలుగుకు: నా. = మూత్ర విసర్జనకు. అటిటు తిరిగి ఒంటేలుగుకు గుడిసెనుక దిక్కు నడిసిందు. (కొలిమి.:155)

ఒంటొంటిగ: నా. = ఒక్కొక్కరిగ. గ సావే... ఒంటొంటిగ సావకుంట కట్టగట్టుకొని సత్తాము... (కొలిమి.:154)

ఒంట్లు: నా. = లెక్కలు. నీకు ఒంట్లు దెల్వవ్గా పటేలమ్మని బిల్వరాదురి. (కక్క:31)

ఒకదఫా: నా. = ఒకసారి. ఒకదఫా ఒక వాఖ్యయా గుజరాయించిరి. (చి.దే.:40)

ఒకపారి: నా. = ఒకసారి. ఒకపారి పట్నం బోయి–గాడ నూలుబేళ్ళమ్మేడి సేటు తానికి పోయి, నూలు తీసుకోని, గాడికెల్లి పల్లెకు బోయి, వానికి వీనికి, మందికి నూలుపెట్టెలిచ్చి సీరెలు సేపిచ్చిండు. (ము.ప.:18)

ఒకలబట్టకొకలు: క్రి. = ఒకరిని పట్టించుకోకుండా ఒకరు. గంతట్లకే పట్వారి గౌరయ్య, కోమటి రామలింగం ఒకలబట్టకొకలు ఉరికచ్చిండ్రు. (కొలిమి.:91)

ఒక్క తరీకుండది: నా. = ఒక్క తీరుగ ఉండదు, ఒకేవిధంగా ఉండదు. "కాలమెప్పటికీ ఒక్క తరీకుండది గదా!" (ఆ.పి.:14)

ఒక్కతానుంచి: నా. = ఒక దగ్గరనుంచి. గలంల కొచ్చినంక పిల్లను, పిలగాన్ని ఒక్కతా నుంచి, మిత్తిదీసి, పిల్లను పొత్తొల్లె కట్టిపిచ్చి లగ్గంమీద కూసుండవెట్టిన్రు. (ము.ప.:91)

ఒక్కపొద్దు: నా. = ఒంటిపూట భోజనం, ఉపవాసం. హనుమాన్ జయంతులు, ఒక్క పొద్దు శివరాత్రులు, గణపతి పప్పా, ఉత్సవాలన్నీ శంకర్ మామ హంగామా వల్లనే కాంతులీనుతూ వుంటై. (స.హై.:65)

ఒక్కల్లు: సర్వ. = ఒక్కరు, ఒంటరిగ. అందుకని నేటిరిపూట ఎవల్లూ ఈ దార్లపోంట ఒక్కల్లు నడిసిపోరు. (అడవి:35)

ఒక్కీత: నా. = ఒకే కాన్పు. ఆళ్ళంత ముసులోలతీర్గ కన్పిచ్చిన ఒక్కీత ఆవును సుక్క రకుతంబొట్టు అడువకుంట తిని మీసాలు తుడుసుకుంటన్న... (కొలిమి.:78)

ఒక్కోతీరు: నా. = ఒక్కో రకం. ఒక్కొక్క గుడిసె గుడిసెకు ఒక్కోతీరు మాటలినబడ్తన్నయ్... (కొలిమి.:62)

ఒగొగ: నా. = ఒక్కొక్క. ఒగొగ కట్టును మల్ల పుంజాలెక్క ఇడదీస్కుంటరు. పుంజమంటె ఏందీ, అర్వై కొకులదారం. కొలికంటె రొండు పోగులెక్క. పోగంటెగూడ సెప్పాల్నా ఏందీ పోగంటె పోగే! దారపోగు!. (ము.ప.:27)

ఒగ్గోల్లు: నా. = ఒగ్గు కథ చెప్పేవారు. గాద, కుమ్మరిగూడెంతాన ఒగ్గోల్లు కత సెప్తున్రు ముత్తాలు సూసింది. (ము.ప.:39)

ఒచ్చిండ్రు: క్రి. = వచ్చారు. చీరల కోసం కొంతమంది ఆడవాళ్ళు బట్టల దుకాణంలోకి పోంగనే కొంతమంది కొంటె కుర్రాళ్ళు అమ్మగార్లొచ్చిండ్రు, బట్టలిప్పి చూపియ్యండ్రా' అని డబుల్ మీనింగ్ జోకులు. (స.హై.:09)

ఒచ్చుటం: క్రి. = రావటం. ఒచ్చుటం ఒచ్చుటమే రచ్చబండ ఎక్కి కూసుండ్రు అదికార్ల పక్కన పర్చయం జేసుకుండ్రు. ఏవండి గింతగనమని సెప్పంపితే రాకపోతిరి పొద్దొంగే యాలైంది. (కక్క:117)

ఒట్టొర్గు: నా. = ఎండిన ఒరుగు, ఎండిన పదార్థాలు. రొండు మూడు తడ్వలు ఎండబోసి తున్కలు ఒట్టొర్గు జేసి పెంకమీన యేంచి కారం పొడి జల్లి పూటకు కాలమెల్ల దీసింది లస్మక్క. (కక్క:44)

ఒత్తి: నా. = ఉత్త, సామర్థ్యం లేని. నువ్వొత్తి చేతగానోడివి. (ఆ.పి.:67)

ఒడవడం: క్రి. = కారటం, అయిపోవడం, ముగియడం. ఎందుకిత్తదు కోమటోడెన్నడన్న సెముటొడిపిండా (కొలిమి.:148)

ఒడి: నా. = జోలె. ముగ్గురు ముత్తైదువులు మూడుసార్లు బొట్టువెట్టి పున్నమ్మ ఒడి నింపిన్రు. ఎన్కదోసిడి, తల్లిదోసిడి, ముత్తవదోసిడి, అంట మూడు దోసిండ్ల పోకలు ఇప్పిచ్చిన్రు. (ము.ప.:91)

ఒడిసెల: నా. = నాలుగు మూరల పొడవైన ఒక తాడును మధ్యలకు మలిచి, మధ్యలో ఒక వెడల్పైన అల్లికను కలిగి ఉంటుంది. ఈ వెడల్పైన అల్లికలో ఒక గులకరాయిని ఉంచి, తాడు రెండు కొనలు ఒక దగ్గరగా చేర్చి, గిరాగిరా తిప్పి చేనును నాశనం చేస్తున్న పక్షులపై రాయిని విసురుతారు. ఇది వ్యవసాయదారునికి పక్షులనుంచి చేనును కాపాడుకోడానికి మిక్కిలి ఉపయోగకరం. ఏడనుంచచ్చిండో ఒడిసెల రాయితీర్గ గూనెంకడు. (కొలిమి.:150)

ఒడ్డున పడేయడం: క్రి. = (ఏదేని సమస్యనుంచి) బయటపడేయడం, తప్పించటం. గట్లనకున్న అట్లగాదు బిడ్డ గీతొవ్వనబో మని గింతమాట సాయమన్నసేసి ఎందునెర్కలేనోన్ని ఒడ్డున పడేసే ఉపాయం సూడడా (కొలిమి.:61)

ఒత్త: క్రి. = వస్త. జెల్దిరాయ్యా నేను ఒకదాన్నే అయితి ఉత్త మనిషి కానైతి. ఎల్లమే ఒత్త అని బాగోతం నేర్చుకొనేకాడికి ఎళ్ళిపోయిండు. (కక్క:102, 103)

ఒత్తుందట: క్రి. = వస్తుందట. గప్పుడు ఎన్కట ఒక అమ్మ నీళ్ళకుండ ఎత్తుకొని ఒత్తుందట ఇన్నవ కక్కులు. (కక్క:96)

ఒత్తుకోని: క్రి. = హత్తుకొని. సుంకులమ్మకు శాన ముచ్చటయింది. కోడల్ను ఒత్తుకోని ముద్దుపెట్టుకొన్నది. (ము.ప.:27)

ఒప్పారి: నా. = ఒక రకమైన జాతి మనుషులు. రాజస్థాన్‌ల రుడాలీలకు చిత్తూరు జిల్లా ఒప్పారి వాళ్ళకు, వీళ్ళకు దగ్గరి పోలికలు ఉంటై. (స.హై.:126)

ఒయిక్, ఒయిక్: నా. = ధ్వన్యనుకరణ పదాలు. రెండు వ్రేళ్ళూ కుతిక లోపలికి తోసేసి ఒయిక్, ఒయిక్‌మంటూ సబ్దాలు చేసుకుంట. (స.హై.:05)

ఒయిసుల: నా. = వయసులో. ఇంగో మొగుడు లేక ఒయిసిని సంపుకొని ఎన్ని దినాలుంటవు. నేనూ ఒయిసుల ఉన్నాను. నువ్వు నాకు కావాలే గంతే. (వొయినం:158)

ఒరం: నా. = పొలం గట్టు/ఒడ్డు. ఒరం ఒయ్యారంగ మలుస్తూ చెప్పిండు కక్కడు. (కక్క:28)

ఒరారీ: సర్వ. = సంబోధన. ఓరారీ గాడ్డి ముండాగొడ్కా! ఇంటి ముంగల ఆసన బట్న కుక్కను బట్కొని సూత్తరేంరా! సచ్చిన గొడ్డదినే లంజగొడ్కులకి ఆసనేమొస్తది. (కక్క:108)

ఒరిగి: క్రి. = ఆనుకొని. మెల్లిగా లేచి వసారాలోకి నడిచి గోడకొరిగి కూచుంది సుగుణ. (ఆ.పి.:138)

ఒరుగుడు: క్రి. = ఒరగడానికి. పట్వారి ఈతసాపల ఎనుక ఒరుగుడు మెత్తలు బెట్టుకొని కూకుండి ముంగటున్న బల్లమీన ఏందో గీకుతండు. (కొలిమి.:68)

ఒరెక్కా: నా. = ఒక తిట్టు, ఆశ్యర్యం. ఓరెక్కా బద్నామ్కి నా బారెద్దూ...నేన్గట్ట సెడ్డ పన్లు జేత్తానె యేది...గాలస్మక్కని బిల్వు అద్గుత. (కక్క:41)

ఒర్రుకుంట: క్రి. = ఒర్లుతూ, అరుస్తూ. అంబా అని ఒర్రుకుంట, దుమ్ములేపికుంట...(కొలిమి.:86)

ఒర్లుకుంట: క్రి. = అరుచుకుంటూ. నాత్రంత రొచ్చు గుంటల్ల, దోమలు కుట్టున్న గొడ్లు బజార్లల్ల లేగబొక్కుల ఆఖరి సూపు సూసుకొని, ముద్దునాకి, పాలిచ్చి, బుద్ధిగానెం సెప్పి, ఒర్లుకుంట. (కొలిమి.:51)

ఒలసన్ని దినాల సంది: నా. = చాలా రోజుల నుంచి. నూరు ఆరైనా ఆరునూరైనా బాగోతం గంభీరంగ ఆడ్తం ఒలసన్ని దినాల సంది నేర్తిమి... (కక్క:113)

ఒలిపియ్యనుండె: క్రి. = వొలిపించాల్సి ఉండె. ఆన్ని సింతకేలాడదీసి తోలు ఒలిపియ్యనుండె...(కొలిమి.:78)

ఒల్ల: నా. = ఒడిలో. ఒల్లె బద్దకూలి తొండి తొండాయెనే సీలచ్చి నీ మైమలే భూలచ్చి సూడ సిత్రమాయనే మాలచ్చి. (కక్క:99)

ఒల్లెక్కాలకు: నా. = సులభంగా, ఉత్తుత్తిగా. ఇయ్యేడు ఎకురాన పదిహేను బత్తాలు ఒల్లెక్కాలకు రాల్తయి. (కొలిమి.:120)

ఒశపడదు: క్రి. = సాధ్యం కాదు, వశంకాదు. అదిగాక అడివి తొవ్వ సోపతి లేకుంట ఒక్కనివి పోవాల్నంటే ఒశపడదు. (అడవి:24)

ఓకెల్లి: సర్వ. = ఓ వైపునుంచి. ఓకెల్లి తన్నంగనే కండ్లు నెత్తికెక్కి ఎగురుతండ్రు...(కొలిమి.:81)

ఓటి రానే అత్తది: క్రి. = ఒకటి వస్తూనే ఉంటుంది. ఎంత మంచిగుండబోయిన ఓటిరానే అత్తది. (కొలిమి.:110)

ఓటుగాలు: నా. = ఒంటికాలు. గుడ్డి గట్టయ్య గద్దువ కింద గుతుపకట్టె ఆనిచ్చుకొని ఓటుగాలు మీద నిలుసుండి అందర్ని ఇయ్యడ మయ్యడ తిడ్తండు. (కొలిమి.:126)

ఓటోటి: నా. = ఒకటొకటి. కనకయ్య రొండిలనుంచి జేగర్తగ రూపాలుతీసి ఓటోటి లెక్కపెట్టి... అరుగుమీనికెక్కి సాపల కింద బెట్టిండు. (కొలిమి.:70)

ఓనీ నింట్ల పీన్గెల్ల: క్రి. = నీ ఇంట్లో ఎవరైన చావాలి. ఓనీ నింట్ల పీన్గెల్ల! జీతమూకుంటె ఈ సేతంత ఎవ్వల్జెయ్యాలె. (కక్క:32)

ఓపీతమాయె: క్రి. = నిలవడం అయ్యె. ఒకరి వాకిలి నూకి ఓపీతమాయె (వొయినం:44)

ఓప్క: నా. = ఓపిక. నువ్వు గింత కాయిశి బద్దంక సెప్త ఇను నీకు అంత ఓప్క ఉన్నాద్రా. (కక్క:47)

ఓమ: నా. = వాము. కడుపునొచ్చినోడె ఓమ బుక్కాలె... (కొలిమి.:73)

ఓయాల్లబద్తె: క్రి. = ఒకానొక సమయమొస్తే. నా అసొంటోనికే ఓయాల్లబద్తె ఏడికన్న సేబదులు కురుకాల్సత్తది... (కొలిమి.:141)

ఓయిసుద్గినోనైన: క్రి. = వయస్సు తగ్గుతున్న వాడిని అయ్యాను, వృద్ధ్యాప్యం సమీపిస్తుంది. నేనేమో దినాం దినం ఓయిసుద్గినోనైన ఎద్దు ఎగుసం పూర్తిగ నువ్వే జూసుకోవాలె. (కక్క:27)

ఓరారి పోర్గాల్లరేయ్: సర్వ. = ఓరారి అని సంబోధన. ఓరారి పోర్గాల్లరేయ్ ఎట్బోతిర్రో అద్వంతా అల్లల్లాడింది. (కక్క:4)
ఔరంతోంకో: అన్య.నా. = స్త్రీలను. ఔరతోంకో పకడ్‌లావ్. (చి.దే.:68)
ఔలాద్: అన్య.నా. = కొడుకు, సంతానం. అబే సువ్వర్ కీ ఔలాద్... (అడవి:134)
కంకుతయ్. క్రి. = నములుతాయి. నక్కలు లేసినయ్... ఇగ పెరండ్లు దక్కనియ్యయ్... పీసులు కంకుతయ్... (కొలిమి.:100)
కంకెడు: నా. = మొక్కజొన్న కంకి పరిమాణంలో. కడుపుకు కంకెడు గడ్కలేక దినదినగండంగ బతుకుడే సానుకున్న రోతగ బతుకుతన్న నా అసొంటోనికి మద మచ్చిందా. (కొలిమి.:95)
కంచం: నా. = గిన్నె, ప్లేటు, పాత్ర. దబదబ కొడ్కు పొద్దుందాక బొయ్యొచ్చిండని కంచమల్ల తిండేసుకొనొచ్చి కొడ్కు కడ్పునింద బెట్టింది. (కక్క:24)
కంచంపొత్తు: నా. = ఎవ్వలా అన్నది మాల మాదిగోల్లు ఒక్కటని. ఆన్పిల్లను ఈడ్జేస్కుంటడా ఈన్పిల్లను ఆడ్జేస్కుంటడా కంచం పొత్తులేదాండ్లకు! మంచం పొత్తులేదాండ్లకు!. (కక్క:90)
కంచుట్ల: నా. = చిన్న మట్టిపాత్ర. కంకంణ మిడిచి కంచుట్ల వెట్టంగనే అయిపోయిందనుకున్నరు గదూ! (ఆ.పి.:74)
కంచెకడంచున: నా. = కంచె చివరి అంచున. కంచెకడంచున మేకలు మేపున్న మదారు బిడ్డ మాల్బీని పకీరు తాత మన్మరాలు లస్మక్కను గుండెక్కి ఈలగొట్టి పిల్సిండు పీర్గాడు. (కక్క:5)
కంచెల: నా. = మెట్ట భూమి, పశువులు మేపే స్థలం. కంచెల మేస్తున్న గొడ్లను గెట్టుదాటిస్తు పొద్దులు లెక్క బెడ్తుండు కక్కడు. (కక్క:12)
కంజర్: అన్య.నా. = సంగీత వాయిద్యం. వాళ్ళు పాడుతుంటే పక్కన్నుండి తాళాలు, తంబూరా, హార్మనీ, డోలక్, కంజర్‌లు భజనకు అనువైన సంగీతాన్ని అందిస్తున్నయి. (స.హై.:125)
కంజీకటయ్యింది: క్రి. = అప్పుడప్పుడే చీకటి పడ్డది. కంజీకటయ్యింది. గుడిమెట్టుమీది నుంచి సీకటి పేరుకత్తంది. (కొలిమి.:166)
కంటిమీద రెప్పెయ్యలేదు: క్రి. = నిద్రపోలేదు. ఆ దినం నాత్రంత నర్సింహం ఎందుకనో కంటిమీన రెప్పెయ్యలేదు... (కొలిమి.:117)
కంట్రోల్: అన్య.నా. = నియంత్రణ. క్లాసునెలా కంట్రోల్ చెయ్యాలి (ఆ.పి.:25)
కండకల్ల భూమి: నా. = సారం కల్గిన భూమి. కందగల్ల బూమిని గుంటూరు కమ్మోల్లకు కౌలుకిచ్చిండు దొర. మిగిల్న బీడంత ఊర్లె పటేల్ల గొడ్లు తిర్గుతున్నయ్. (కక్క:85
కండక్టరు: అన్య.నా. = టిక్కెట్, టిక్కెట్ అని కండక్టరు దగ్గరికి వస్తే నినాదాలే సమాధానాలు. (స.హై.:12)
కండీషన్: అన్య.నా. = షరతు. ఈవినింగ్ కాలేజీ చదువు మానేసి రాత్రి ఎనిమిది వరకు పనిచేసినట్లయితే మేనేజర్ ప్రమోషన్ ఇస్తమని జీతం బాగా పెంచుతమని కండీషన్ పెట్టినారు. (స.హై.:104)
కండువా: అన్య.నా. = రుమాలు. ఖద్దరు దోతి, సిల్కు కండువా...ఆ మనిషి కారు దిగుతుంటే నాగమణెమ్మ కాళ్ళలో వణుకు పుట్టింది. (ఆ.పి.:99)

కండెలు:  నా. = దారం చుట్టబడిన కట్టెలు. ఏందె ముత్తాలు! ఇట్ల కండెలు వడ్తె సనుగెట్ల తీర్వ అయితదో ఎరికెనా నీకు అంటడిగింది సుంకులమ్మ. (ము.ప.:25)

కండ్ల గుంట:  నా. = కంటిలోంచి. ఇంగ బోయిరా తాత నాకెవలుంర్రే! గిప్పట్నుంచి నువ్వేనాకు దిక్కు కండ్లగుంట నీల్లు బెట్టిండు కక్కడు. (కక్క:33)

కండ్ల గుడ్లు:  నా. = కనుగుడ్లు. దించు ఆ కండ్ల గుడ్లు. (అడవి:135)

కండ్ల బడుతలేరు:  క్రి. = కనబడుట లేదు. అశోక్ గోపిలు కండ్ల బడుత లేరు. (స.హై.:46)

కండ్లపొన్న:  నా. = కళ్ళగుండా, కళ్ళనుంచి. ఎటూ సాతకాక పులపుల కండ్లపొన్న నీల్లు కార్సింది. (కొలిమి.:93)

కండ్లబొమ్మలు:  నా. = కనుబొమ్మలు. కండ్లబొమ్మలు రాలిపోయి ముక్కు సొట్టబోయి పెదవులు లావయ్యి. (స.హై.:142)

కండ్లవడ్డడు:  నా. = కన్పించాడు. సూడకున్నగాని, కొనాకెల్లి కండ్లవడ్డడు ఒక్కాయన. బక్కగున్నడు. కర్రెగున్నడు. నెత్తిమీద ఉస్కెంగంపున్నది. (ము.ప.:22)

కండ్లు మండినయ్:  క్రి. = కళ్ళు మండాయి అనేది సాధారణార్థం కాగా ఓర్వలేదు అనేది సందర్భార్థం. (కొలిమి.:87)

కండ్లుకప్తి:  క్రి. = కండ్లు కప్పాను. రెండేండ్లు నేను ఎట్లనో అట్ల సర్కారోల్ల కండ్లు కప్పుకప్తి. (అడవి:54)

కండ్లునెత్తికెక్కినయ్:  క్రి. = పొగరు వచ్చింది అనే అర్థంలో ప్రయోగించే పలుకుబడి. అడివంటే మీ బాప్‌కా జాగీరనుకున్నర్రా  కండ్లు నెత్తికెక్కుతున్నయా. (అడవి:74)

కండ్లుమూస్తం:  క్రి. = చనిపోతాం అని అర్థం. బతికినన్నేండ్లు ఎట్లను బతికెటోండ్లం కాము బిడ్డా! ఎవ్వరేమి పెట్టుకున్న, సెయ్యకున్న గాని మాకు సివరి దినాల్ల మీరంత ముంగలుంటె సాలు! మిమ్ములసూస్కుంట కండ్లుమూస్తం. (ము.ప.:125)

కండ్లెంబడి:  నా. = కళ్ళవెంట. ముత్తాలు కండ్లెంబడి రాలినబొట్లు సెంద్రయ్య ఈపు మీద వడ్డయి. సెంద్రయ్యను ఎన్కకు దిప్పినయి. (ము.ప.:130)

కంతలు:  నా. = కను బొమ్మల ప్రాంతం. ఏందే లస్మక్క అగస్తాన కక్కుంటివి సలారోజులకు ఒత్తిరి. కక్క మీ నాయనమ్మ ఎప్పుడు నాకు గల్సి బాదలు జెప్పుకునేది. (కక్క:101)

కంతి:  నా. = గడ్డ. ఆయనకు ఎడమ పక్క డెక్కల ఒక కంతి ఉంది. (స.హై.:04)

కంతు:  నా. = అంతస్తు. సంగ మాపీసుకొరకు పెద్ద బంగల కట్టిపిచ్చిన్రు. సుట్టు, మూడుజాగలెత్తుగోడ, నడుమ పెద్ద ‘పాటకు! గా పాటక్లనే మల్లసిన్న కంతున్నది. (ము.ప.:134)

కందిలి బుడ్డి:  నా. = కందిని దీపం. గిప్పుడిప్పుడే శీకటి బడ్తుంటే కందిలిబుడ్డి బత్తి పెద్దగ జేత్తున్నకొద్ది పిండం కలెదిర్గుతున్నట్టుంది. (కక్క:109)

కందీన:  నా. = కిరోసిన్‌తో వెలిగే దీపంబుడ్డి. దొర్సాని కందీన తీసుకచ్చి బల్ల మీన పెట్టింది. (కొలిమి.:172

కంప్లీటు:  అన్య.నా. = పూర్తి. చిన్నక్క అప్పటికే టి.టి.సి. కంప్లీటు చేసుకుని టీచర్‌గ పనిచేస్తుంది. (స.హై.:49)

కంబంకెల్లురికిందు: క్రి. = స్తంభాల వైపుగా పరిగెత్తాడు. ఎ.ఇ. నిడిసిపెట్టి మళ్ళ కంబం కెల్లురికిందు. (కొలిమి.:57)

కంబైన్డ్ స్టడీస్: అన్య.నా. = కలిసి చదవడం. లే బాపూ! నేను గోపి ఇంటికి పోయి కంబైన్డ్ స్టడీస్ చేస్తున్న. (స.హై.:43)

కంజ్జులు: నా. = ఒక రకమైన పక్షుల పేరు. చెట్లు చేమలు దిర్గుతూ..బుర్కలు కంజ్జులు కాకులు, పచ్చులు ఆకలి మంటకు ఓ గుంపు, ఓ గుంపుకు కల్వకుంట యేర్కదింటున్నట్టు...(కక్క:2)

కక్కడ్రాంగనే: క్రి. = కక్కుదు రాగానే. గిప్పుడేమొద్దుగని కక్కడ్రాంగనె అన్నంగిట్ట దిన్నంక వో ముచ్చెట్జెప్తారోయ్. (కక్క:4)

కక్కబట్టిందు: క్రి = కక్కడం, వాంతులు చేసుకున్నాదు. నోటిగుంట నుర్సుల నుర్సులు కక్కబట్టిందు. ఏం జేత్తం కొడ్కా...! ఆగమాగమైతిమి. (కక్క:1)

కచ్చడం: నా. = ఎద్దుబండి. టెసనుకు సవారి కచ్చడం ఎప్పుడు తోలమంట. (చి.దే.:35)

కచ్చా: అన్య.వి. = నీచమైన, అల్పమైన. అది కచ్చా మట్టి రోడ్డు. (స.హై.:72)

కచ్చీరు పెన్గడ: నా. = రచ్చబండ ద్వారం. బయటపడుకుంటనె కచ్చీరుపెన్గడి దాటి ఏపసెట్కింద నిలబడి మిద్దెకెల్లి జూసెటాల్లకు ఎంకట్రెడ్డి పటేలు టెక్కె మీన గూసొని కనపడ్డదు. (కక్క:93)

కచ్చులం: నా. = బండి. కచ్చులం బల్లలు ఎగిరిన సప్పుదు అంతకంతకు దూరమైపోతంది. (కొలిమి.:91)

కచ్చె: నా. = కక్ష, పగ. ఏ దాన్తోటైతె అవమానం బొందినవో గాకచ్చెకే నిన్ను ఇంటిదాన్ని జేత్తున్న. (కక్క:25)

కజమారు: నా. = తొండం చివరి భాగం (మోట కొట్టే తొండం). బొక్కిస సంకనేస్కోని బాయి బాయ్కి దిర్గి మోట బొక్కిన తొండాలు కజమార్లు గుట్టి ఊల్లె సూదరోల్లకు పటేల్లకు దొరలకు కిర్ర సెప్పులు దొర్సానులకు బొమ్మెడాకోలె సెప్పులు నడ్క నేర్సిన పిల్లలకు బొమ్మ సెప్పులు గుట్టాలె. (కక్క:47)

కటారా సైకిల్. అన్య.నా. = హమేషా చెయిన్ పడిపోతుంటే స్వామి కటారా సైకిల్ మీద డబుల్ సవారీ. (స.హై.:97)

కటోరా: అన్య.నా. = చిన్న స్టీలు పాత్ర. రోటీని చిన్నచిన్న ముక్కలుగ తుంచి కటోరాల ఉన్న వేడి వేడి పాయా శోర్వాల వేసి బాగా నానిన తర్వాత చెంచాతోటి తీసుకుని మెల్లగ జుర్రసాగినాడు. (స.హై.:111)

కట్కిల: నా. = కటిక కులం. దేవుని ముంగల నన్ను పెండ్లిసేస్కోని కట్కిల కమ్మిందు. నన్ను వాండ్లు దూరానికి గొంచబోయి ఉంచుకున్నరు, బోగందానిలెక్క. (ము.ప.:155)

కట్టం: నా. = కష్టం. ఇన్నేండ్ల బట్టి అంబలి నీల్లనకుంట, కట్టం సుఖమనకుంట, అచ్చెటముచ్చెటనకుంట నాత్రిపగలు గ రెండెకరాలనర పెరట్ల పంత పాతరబెట్టుకున్న ఇత్తు మిగిలిందిలేదు... కొత్తచ్చింది లేదు... (కొలిమి.:52)

కట్టడి: నా. = నిర్ణయం. సంగం కట్టడి తప్పేది లేదు. అన్నదు బొత్తయ్య. (కొలిమి.:151)

కట్టపొంట: వి. = కట్టపొడుగునా. కట్టపొంటి ఈతసెట్లు జడలు ఇరబోసుకొని నిలుసున్న దయ్యాల తీర్గున్నయ్... (కొలిమి.:133)

కట్టవెట్టాలె: క్రి. = కట్టిపించాలి. అక్క మనింటికొచ్చి శానేండ్లయినది గద అందుకోసానికె, ఖుద్దు నేసి అక్కకు కట్టవెట్టాలె. (ము.ప.:122)

కట్టు: నా. = సంప్రదాయం, వేషాధారణ. దేశంలో ఎన్నో తరీకలు వస్తలేవా కట్టు మార్నెది. మనిషి మార్నెది. మాట మార్నెది. మనిసు మార్నెది. (ము.ప.:23)

కట్టుకరావెలె: క్రి = ఏకం చేయాలి. 'అచ్చ! అదంత ఎనకసిరి సూస్తంగాని, ముందుగాల మనాండ్ల నందర్ని కట్టుకరావాలె! నూలుపున్నం వస్తున్నదిగద!. (ము.ప.:70)

కట్టుమీనుండాలె: క్రి. = కట్టుబడి ఉండాలి, మాటమీదుండాలి. ఇగ మనమంత గిట్లనే కట్టుమీనుండాలె. (కొలిమి.:157)

కట్టెపొగ: వి. = కట్టెలతో మంట పెట్టగ వచ్చిన పొగ. 'ఇసొంటిపని నీ కేంటికి బిడ్డా నేనింక బతికున్న గద! అంట సుంకులమ్మ లోపలకు వస్తుంటె కట్టెపొగకు కండ్లు కనిపియక సేతుల్త తడుముకున్నది. (ము.ప.:131)

కట్టెలమండి: నా. = కట్టెల కుప్ప. ఊళ్ళోకి తిరిగి వస్తూవుంటే చౌకీదార్ కన్ను దారిపక్కన పట్టభూమిలో కొట్టి కుప్పగా వేసిన కట్టెల మండీపై పడింది. (అడవి:78)

కట్టెసరుసుక పోవడం: క్రి. = కర్రలా బిగుసుకపోవడం. అధాతుగ సూత్తే అప్పుడేప్పుడో సచ్చి కట్టెసరుసుక పోయినట్టున్నడు. (కొలిమి.:134)

కట్టేపిచ్చి. క్రి. = కట్టేయించి. దొరా నన్నిరిసి కట్టేపిచ్చి నా నోరు మూపిచ్చి బండెలెత్తిచ్చి, బరిగెలతోని గొట్టి సెయ్యని నేరాలు ఒప్పిత్తరు. (కొలిమి.:96)

కతార్లు: నా. = కత్తులు/ఆయుధాలు. అరబ్బులు, పఠాన్లు విరివిగా తిరుగుతున్నారు కత్తులు, కతార్లు ధరించి. (చి.దే.:40)

కడాకు: నా. = చివరకు. కడాకు, పోసెయ్యమాటిని, లొల్లివెట్టకుంట ఆట శురుసేసిన్రు. కబడి! కబడి! కబడి! అంట కూతవెద్త వాండ్లు ఆడుతుంటె, పోసెయ్య నవ్వుకుంట సూస్తుండు. (ము.ప.:54)

కడాయి: నా. = పిండి వంటలు చేయడానికి ఉపయోగపడే సాధనం. అప్పుడే కడాయి నుంచి తీసిన రసాలూరే తియ్యని జిలేబీ అయ్యింది. (స.హై.:206)

కడిగిపోత్త: క్రి. = విపరీతంగా, ఇష్టం వచ్చినట్టు తిడతాను. పేరు పేరున కడిగిపోత్త, ఎవదడ్డమత్తడో సూత్త... (కొలిమి.:130)

కడుపులు జేయటం: క్రి. = గర్భవతులను చేయటం. ముండలకు కడుపులు జేసే మాలి పటేలోడు. (కొలిమి.:129)

కడుమ: వి. = మిగతా, తక్కిన. కడుమ కాలమంత కడుపులకు కాల్లిగ్గుకొని కాల్లు గడుపులు బట్టుకొని అప్పోసప్పోసేసి బతుకుతరు జనం. (కొలిమి.:119)

కడువ: నా. = నీల్లను నిలువచేసే బిందె లేదా మట్టి పాత్ర. పెదపోశన్ని తాల్లల్లకు దోలు, పదికడువల కల్లుదెచ్చుకోండ్రి... (కొలిమి.:122)

కడెంబద్దలు: నా. = కడాలు. వీటిని ఎక్కువగా వెండితో చేయించుకొని కాళ్ళకు వేసుకుంటారు. దురిగి కడెంబద్దలు కోమటి రామలింగం కొన్నడు... (కొలిమి.:138

కణికలు: నా. = నిప్పు కణికలు. పొయ్యిల ఎర్రెర్రగ మండుతున్న భగభగల భుగభుగల బొగ్గు కణికలు, ఆ ఎరుపు మంటల మధ్య నీలినీలి జ్వాలలు. (స.హై.:22)

కత: నా. = విషయం, సంగతి. కల్లు తాగబుద్ధయి తాల్లు పీక్కచ్చి ఇంటెనుక పెట్టుమన్నట్టుగున్నది కత. (కొలిమి.:77)

కత్తిపీర్లు: నా. = పీర్లలలో ఒక రకమైన పీర్లు. ఆశన్నా ఊషన్నా అన్నదమ్ములంటూ ఆశన్నా ఊషన్న తలకాయలను ఆ దుష్టులు నరికినారంట తలనుండి కారిన నెత్తురు కత్తిపీర్లు చిల్లీన నెత్తురు చిన్నపీర్లు పేరీన నెత్తురు పెద్దపీర్లు అంటూ హిందువులందరూ పీర్లను ఎత్తుకుని సిగం పూని చిందులేస్తరు. (స.హై.:158)

కత్తువ: నా. = మన్ను పెళ్ళగించి గట్టువేసే దారు సాధనం, గనిమ. మన్ను తవ్వే కత్తువ కాలువ దట్టమీన పారేసి. (కొలిమి.:82)

కదురువెట్టాలె: క్రి. = నూలు వడకడం. రాటంకొనాకు ఎంకయ పీటున్నదిగద, దాని సెవుల్ల కెల్లి కదురువెట్టాలె. (ము.ప.:29)

కదుల్తలేరు: క్రి. = కదలడంలేదు. ఆనల దున్నపోతోలె ఎటూ కదిల్తలేరు. (కొలిమి.:55)

కనపడ్తంది: క్రి. = కనిపిస్తోన్నది. దూరంగ దొర గడి కనపడ్తంది. (కొలిమి.:73)

కనబడేటోడు. (స.హై.:75)

కనికట్టు: నా. = మాయాజాలం. పాట్రిక్ నీలికళ్ళలోని కనికట్టు ముట్టడికి ఆమె మంత్రించిన బొమ్మలా నిలిచిపోయింది. (స.హై.:182)

కనీనం: వి. = కడుహీనం. నోటికాడికచ్చిన పంటను కాలబెట్టినోడు పసురానికంటె కనీనం. (కొలిమి.:127)

కను: క్రి. = ప్రసవించు. పొద్దుల్నిండి నీల్లాడి ఆడ్బిల్లని గన్నది. (కక్క:52)

కనుసీకటి: వి. = మసక చీకటి వేళ, చీకటి పడుతున్న వేళ. ఓ దినం కనుసీకటయినంక నర్సింహం అదినె కొడుకు సిన్నోడు దిగిండు. (కొలిమి.:112)

కన్కరం: నా. = దయ. ఆనెవ్వ అసలే కన్కరం లానోడుగా పోర్డు బయాన్కి ఆలమ్మకు దెబ్బలు సూపిత్తుండో లేడో. (కక్క:12)

కన్దాని: నా. = గర్వం. నీ కన్దాని పూ...మ...నోట్లెనోట్లె గున్గిండు కక్కడు. (కక్క:6)

కన్నంట్కొను: క్రి. = నిద్రలోకి జారుకొను. ఇంట్ల బండ్కున్న తాతకింక మెల్క రాలే సర్ర సర్ర బోయి లస్మక్క మూలకి ముద్సుకుంది ఇంక కన్నంట్కోనే లేదు లస్మక్కకు. (కక్క:50)

కన్నడిగులు: నా. = కర్నాటక ప్రాంతం వాళ్ళు. కిరాయదార్లు కన్నడిగులు, మరాఠీలు. తెలుగువారు అరుదే. (స.హై.:22)

కన్ను మెర మెర: నా. = ఓర్చలేనితనాన్ని ఉన్నవాళ్లను చెప్పేటప్పుడు ఈ పదబంధాన్ని వాడుతారు. జంగ్లాత్‌వాళ్ళకు ఎక్కడ ఇంత కర్రముక్క కనిపించినా కన్ను మెర మెర అంటుంది. (అడవి:78)

కన్పియ్యకుంట: క్రి. = కన్పించకుండా. నరమన్నది కన్పియ్యకుంట ఏడికాడ పెరిగిన కండలతోని ముకుందరెడ్డి దొరతీర్గనే ఉన్నడు కాని ఆ ఊరికి చిందొర. (కొలిమి.:65)

కన్పెట్టుకుంట: క్రి. = పరిశీలిస్తూ. పెద్ద పట్లమ్మని కన్పెట్టుకుంట బర్రెను కొట్టంల గట్టేసి కంకులు జోరబంతల మద్సుకొని (కక్క:6)

కపాలమోక్షం: నా. = తల పగులుట. బీరయ్య కపాలమోక్షం తర్వాత చెరువులో స్నానలైనై. (ఆ.పి.:86)

కప్పగాలం: నా. = వానకాలం. దొర కప్పగాలమసొంటోడు. (కొలిమి.:86)

కప్పతాళమున్నది: నా. = తాళం బుర్ర పేరు. నానోటికి కప్పతాళమున్నది. (కొలిమి.:72)

కబూతర్లు: అన్య. = పావురాలు. సిడీల మీద కబూతర్ల సమూహాలు. (స.హై.:115)

కబ్జ: అన్య.నా. = ఆక్రమణ. సూదరోల్లు గాడ్కొచ్చి గొట్టబట్టిరి గాల్లెకేమన్న గీ లొల్లి తోటి సంవందముంద పుట్టమన్ను మొల్సిన బూవి పటేండ్లు కబ్జ జేస్కుంర్రు. (కక్క:69)

కమాన్ల: అన్య. = విల్లులాంటి నిర్మాణం, ద్వారం. దూదేకులాయన్ను పిల్సి మంచిగ, కమాన్ల ఏకిపిచ్చింది. (ము.ప.:139)

కమాయించు: అన్య.క్రి. = సంపాదించు. లచ్మయ్యసేటు అందర్లెక్క గాదు, నేతగాండ్లను మంచిగ దూబుత. పొద్దంత పన్చేపిచ్చుకుంటడు. ఆ ఇద్దె వాని సొంతమే! అట్లనే ఏలు కమాయించిండు. (ము.ప.:20)

కమాయిస్తడు: అన్య. = లబ్ది పొందుతాడు. ఏల్లూపాలు కమాయిస్తడు. (ము.ప.:67)

కమిటీ: అన్య.నా. = సంఘం. కాళోజీ నారాయణరావు అధ్యక్షుడిగ ఒక కమిటీ ఏర్పడింది. (స.హై.:151)

కమిలి: క్రి = కాలిన. ఓరయ్యా పోర్గా ఆల్లరదం సాయిసీలలు ఊడిపడ్డప్పుడు ఉర్మపాటు కింద బూమికమిలి పెచ్చరిల్లిన పిడ్గురయ్యా. (కక్క:1)

కమీజులు: అన్య.నా. = బట్టలలో ఒక రకం. కమీజులు వేసుకొని, రుమాళ్ళు చుట్టుకొని ఉన్నారు. (చి.దే.:20)

కమేటు: అన్య.నా. = ఐక్యత. ఓర్నీయవ్వ! ఏం పన్మీదొత్తుంర్రే బలే కేమేటు గట్టిరేమ్రో! (కక్క:86)

కమేల: నా. = జంతువధశాల. ముత్తాలు! కమేలకు బోయెడి మేకలు గూడ నగుతనే పోతుంటయి కద, పెండ్లంటె నివ్విట్లయితవేంది. (ము.ప.:147)

కమ్చీని: అన్య.నా. = కొరడా, మెత్తని బెత్తం. బగ్గీ నడిపెటోడు తన కమ్చీని ఝుళిపించి మొగపిల్లల్ని బెదిరించెటోడు. (స.హై.:45)

కమ్జోర్: అన్య.నా. = బలహీనుడు. కరణం వెంకట్రావు నన్ను కమ్జోర్ చెయ్యాలనుకుంటున్నడు. (చి.దే.:29)

కమ్మ కమ్మ: నా. = రుచికరమైన. ఏం జెయ్యాలే తోటలాయె పంటలాయె కమ్మకమ్మ కూరల్జెయ్య. (కక్క:15)

కమ్మటి: వి. = రుచి, వాసన, రెండూను ఆస్వాదయోగ్యంగా ఉన్నాయని తెలియజేయటానికి ‘కమ్మగా’ ఉన్నాయని అంటుంటారు. అరిగడ్డి ఆసన, బురద ఆసనతోటి గాలి నిండిపోయి కమ్మటి పంట ఆసన అత్తంది. (కొలిమి.:120)

కమ్మరి కొలిమి: నా. = కమ్మరివారు ఇనుమును సాగదీయటానికి బొగ్గులను మండించి అందులో ఇనుమును ఒక క్రమ పద్ధతిలో ఎర్రగా కాలుస్తారు. దీన్ని కొలిమి పెట్టడం అంటారు. (కొలిమి.:92)

కమ్మలు: నా. = కాగితాలు, ఉత్తరాలు. లోకేశ్వర్ చార్మినార్ అంటే ఏమిటో ఈ కమ్మల్లో చెప్పే ప్రయత్నం చేసినాడు. (స.హై.:ii)

కర్రమాల: అన్య.నా. = గదిలో, అర్రలో. మొగోల్లను ఖంబాలకు కట్టురి. ఆడోల్లను కర్రమాల పారెయ్యిరి ఆదేశించాడు అమీను. (చి.దే.:66)

కయికిలి గాళ్ళు: నా. = కూలీవాళ్ళు. రెక్కలు తప్ప ఏంలేని కయికిలి గాళ్ళను... (కొలిమి.:59)

కయిలాటకం: నా. = కొట్లాట. కని అల్లుకుబోతె పిల్లిని సంకలబెట్టుక పోయినట్టుగ తను మాలిపటేలింటికి బోంగ గీ కయిలాటకం సికాకు కలిగిచ్చింది. (కొలిమి.:64)

కయ్య: నా. = చిన్నచిన్న గుంతలు, చిన్నచిన్న గుంటలు. ఆడాడ మిగిలున్న కయ్యల్ల కప్పలు బెకబెక మంటన్నయ్. (కొలిమి.:133)

కయ్యం: నా. = గొడవ, కొట్లాట. ఇయ్యానికయిన, కయ్యానికయిన సమానపోడు గావాలె. (కొలిమి.:100)

కర కర పొద్దు: నా. = మంచి ఉదయం. బెత్తారం కర కర పొద్దుపొడ్వంగ పంగ్డి మైశమ్మ చెట్టుకాడ పంచాతి బెట్టి, చెరెయ్యి రూపాలు గట్టింద్రు. (కక్క:18)

కరంటు: అన్య.నా. = విద్యుత్తు. తలుపుతీసి కరంటు మోటరను సానాసేపు సూసిండు. (కొలిమి.:54)

కరకరా: నా. = ధ్వన్యనుకరణ శబ్దం. చేతికి దొరికిన ప్రతిదాన్ని కరకరా పరపరా నమిలి మింగి జీర్ణించుకోవడమే మన పని అని హాస్యంగ అన్నడు. (స.హై.:80)

కరాబయిండు: అన్య.క్రి. = పాడైపోయిండు. మా కార్ఖాన్ల నాగయ్యన్నడు లే–మల్లేశకొడుకు– వాన్నిగూడ ఎంబడె తోల్క వోయిండు. ఇట్ల సేస్తె ఊర్ల బతగ్గల్తరా ఎవలన్న వాడు కరాబయిండు, మంది పిలగాండ్లను కరాబు సేస్తుండు. అంట కోపమయిండు. (ము.ప.:33)

కరారు: అన్య.నా. = నిర్ణయం చేస్తే. పనాండ్లంత ఎంతకూలి కరారుసేస్తె అంత గిడ్తది. కష్టంకు తగినంత దొరుకుతది. (ము.ప.:69)

కరి వడదు: క్రి. = కరి పడదు. పోగు ఊసకు మంచిగ సుట్టుకోదు. కరివడదు. లాడె కొమ్ముకు కండె సెక్కి, లట్టులట్టంటు సుంచు గుంజిన గాని పోగు మంచిగ పారదు. (ము.ప.:25)

కరినగురం: నా. = కరీంనగర్. కరినగురం దాకా ఉరికినాడు. (స.హై.:81)

కరీదు: అన్య.నా. = ధర, గీడ పల్లెల నువ్వుండిమంచిగ సీరలు సేపిచ్చి సనుగులు నాకు బంపు. పట్నం కరీదు ఈడనే ఇస్త, నీతాన సనుగులు దీస్కుంట. (ము.ప.:18)

కరుకు: వి. = కఠినమైన. కటికోనికన్న కరుకు లంజకొడుకులు. (కొలిమి.:57)

కరెన్సీ: అన్య.నా. = డబ్బు. కరెన్సీ కాయితాలు క్షణ కాలం గిలిగింతలు పెట్టే రోజు. (ఆ.పి.:41)

కర్చీఫ్: అన్య.నా. = జేబురుమాలు, చేతిరుమాలు. కర్చీఫి కల్చర్ లేదు కదా! (స.హై.:07)

కర్జెలు: నా. = పిండి వంటల్లో ఒక రకం. కర్జెలు, అరిసెలు, సకినాలు కూడ చేసేది. (స.హై.:85)

కర్ఫ్యూ: అన్య.నా. = జన సంచారాన్ని నిషేధించడం. జంటనగరాలల్ల నిరవధికంగ 16 గంటల కర్ఫ్యూ విధించబడింది. (స.హై.:32)

కర్రె: వి. = నల్ల. బగ్గ బలిసిన కర్రె కుక్క. (కొలిమి.:68)

కట్టెగేటు: నా. = చెక్క తలుపులు. ఇంటిముందు కట్టెగేటు (ఆ.పి.:10)

కలకలం: నా. = భయం. వెంకటాద్రి కడుపులో కలకలం బయలు దేరింది. (ఆ.పి.:90)

కలడ్గు నీల్లు: నా. = అన్నం లేదా గట్క వండటానికి ఉపయోగించే గంజి నీళ్ళు. తెల్లారితె బెత్తారం పజ్జొన్నలిసిరి కలడ్గు నీల్లతో ఎసరు బోశిగట్క గాశి కంచంమ్ల ఉల్లిగడ్డ బిస్కి కొడుక్కి కంచెడ్తొ కంచెడు తాగించి మిగిలిన గట్క గుజ్జుగ బిస్కి సద్దిముంతల బోశి ఉట్టిమీది కెక్కించింది కలెమ్మ. (కక్క:25)

కలాలోండ్ల: నా. = గౌండ్లవాళ్ళకు. కలాలోండ్లకు మస్తి ఎక్కింది. హడ్డీ నరమ్ చేస్తా అన్నాడు అమీను. (చి.దే.:67)

కలి: నా. = బియ్యం కడిగిన నీళ్ళు. ఒకరోజు తర్వాత ఆ నీటికి పులుపుదనం వస్తుంది. ఆ ద్రావణాన్ని 'కలి' అని అంటారు. ఆ నీటిని అన్నం వండటానికి ఎసరుగా వాడుకుంటారు. కలితో ఉన్న కుండను కలికుండ అని పిలుస్తారు. దీన్ని లక్ష్మీదేవితో సమానంగా పూజిస్తారు. కలోగంజో తాగి బతుకుతన్న... (కొలిమి.:84)

కలియ: నా. = మొత్తం. తోట మధ్యన కూచుని చుట్టూరా కలియ జూస్తున్నారు. (ఆ.పి.:80)

కలుక్కుమంది: నా. = నొప్పిపెట్టింది/గాయపడింది. రెడ్డిగారి గుండె కలుక్కుమంది అది చూసి. (చి.దే.:20)

కలెజూసిందు: క్రి. = కలియ చూసాడు. మొత్తం చూశాడు. బొత్తయ్య అందరిని కలె జూసిందు. (కొలిమి.:166)

కలెబడు: క్రి. = పోట్లాడు, కొట్లాడు. తుర్కలతోటి కలెబడి నిలబడి యేతర జాతిని ఎంటేసుకొని మా నాయన పోరాడలే. (కక్క:122)

కలెబోసుకున్న: క్రి. = అన్నీ కలిసిన. సహనం, సద్భావం, సచ్ఛీలం కలెబోసుకున్న సంస్కార వంతుడతడు. (ఆ.పి.:124)

కల్కల: క్రి. = బాగా మసిలే. వాంతోనది మిండరికం జేస్తలేదంటె పమానం జెయ్యాలె కల్కల కాగే కదాయిల సేతుల్బెట్టాలె. (కక్క:19)

కల్గెం బిల్గెం: నా. = చిందర వందర. గాడు ఎవ్వడి కొడ్కుర ఎక్కువ నీల్గుతుండు పటేలు అంటుండగనే నల్గురు నాల్గు మాట్లాడి పటేలు మన్సంత కల్గెం బిల్గం జేసింద్రు. (కక్క:87)

కల్చి: క్రి. = కలిసి. ఆడ కొండమామిడి సెట్టున్నది. కట్టెలు లెస్సగున్నయి. అందరు కల్చి కట్టెలు దెచ్చి కుప్ప వెట్టిను. గురువు పుల్లగీసి నెగడు ఏసిండు. (ము.ప.:53)

కల్‌నీల్లు: నా. = కల్లు. అందట్ల గిన్ని కల్‌నీల్లు తాగున్నడేమొ (కొలిమి.:138)

కల్పుకూలోల్లు: నా. = కలుపు వేరేయడానిటికి వచ్చిన కూలీలు. యాల్లకు కల్పుకూలోల్లు వచ్చి సీరె గోసి తొడలకు పిక్కటంగా బిగించి ఒక్కొక్కలు నారు మడిల దిగి నారు బీక సాగింద్రు. (కక్క:28)

కల్లం: నా. = వరి చేనును కోసిన తర్వాత వడ్లను రాల్చి వేరుచేసి సంచుల్లోకి నింపటానికి అనువుగా ఉండే నునుపైన భూమిని కల్లం అంటారు. సముర్తయినంక అరి కల్లంకాడికి అయ్యకు అంబలి గొంటబోతె... (కొలిమి.:84)

కల్లాస్: అన్య.క్రి. = అయిపోయాయి. ఆ తర్వాత స్నానానికి బావి గచ్చుమీద కూచుంటే బావిలోపల సగం నీళ్ళు కల్లాస్. (స.హై.:203)

కల్లు రిమ్మదిగడం: క్రి. = కల్లుమత్తు దిగడం. నర్సింహం లేసి కూకున్నడేగని నాత్రి కల్లురిమ్మ దిగినట్టులేదు. (కొలిమి.:131)

కల్లు: నా. = కల్లు. తాటి లేదా ఈత చెట్టు నుంచి తీసే తెల్లని ద్రవ పదార్థం. కల్లు తాగి ఉచ్చబోశినంత ఇల్వగాదు పోనియ్యిరె! దాని ముదనష్టపు మొఖముల్నా సాదు. (కక్క:30)

కల్లేనం: నా. = కళ్యాణం, పెళ్ళి. గట్లుంది ఊరి కులమొల్ల వొర్స కక్కొచ్చొనా కల్లేనమొచ్చినా ఇంట్ల జర్గే కార్రెం ఆగుతాది ఎట్ల అయ్యేదుంటె గట్లయితది ఇంగనే బోతరా కక్కా. (కక్క:52)

కళపెళ: నా. = ఎక్కువగా, కలివిడిగా మాట్లాడేవారిని సూచించేటప్పుడు ఈ మాట వాడతారు. గిట్లనే కళపెళ మాట్లాడేటోడు. (కొలిమి.:114)

కళపెళా: నా. = ఎక్కువగా మసలడం. పొయ్యిపైన పెద్ద దేక్చాలో కళపెళా అర్ధరాత్రి నుండి ఉడుకుతున్న మేక కాళ్ళ బొక్కల పాయా సూపు ఆ ఉదయపు ప్రశాంత వాతావరణంల కమ్మటి వాసనలను, సెగలను పొగలను ఎగజిమ్ముతుంది. (స.హై.:110)

కల్లుముంత: నా. = కళ్ళు పోయడానికి ఉపయోగించే చిన్న మట్టి కుండ. కళ్ళుముంత సుట్టపొగాకు కొత్తగుడ్డల మూటగట్టి తలగొర్వి బెట్టిన ఆగమయ్య చేతుల బెట్టింద్రు. (కక్క:8)

కవ్రం: అన్య.నా. = బలుపు. కండ్లకు కాంద్రాకుంటైది కవ్రం బుట్టీండీడు అనుకుంట. (కక్క:11)

కశ్బిశి: నా. = గొడవ. గాడ ఆగమయ్యకు మరదలు కలెమ్మకు కొద్దిగ కశ్బిశి ఆయ్యింది. సుట్టాలందరు ఊకుంచింద్రు. (కక్క:8)

కసకసా: నా. = ధ్వన్యనుకరణ పదం. ఇటుకపొడి రంగు లాంటి ఉదారంగు మంజన్‌ను ఎడమచేతిల గుప్పెడంత గుమ్మరించుకుని కుడిచేయి చూపుడు వేలితో కసకసా, పసపసా పండ్లు తోమి. (స.హై.:05)

కసపిస: నా. = ఏదైన నమిలేటప్పుడు వచ్చే ధ్వనికి అనుకరణ. కసపిస నమిలి మింగిందు... (కొలిమి.:128)

కసికొద్ది: నా. = కసితో. మూతులకున్న బుట్లను కసికొద్ది నాలెకు రాకి మరింక ఈలుగాదని ముంగిటికు నదుత్తన్నయ్... (కొలిమి.:52)

కసిరిచ్చిండు: క్రి. = బెదిరించాడు. “పుట్టినోళ్ళంతా బత్తరా! ఏందే పండుబన్నది రాలిపోయింది ఏడ్వకురి. కసిరిచ్చిండు ఆగమయ్య. (కక్క:7)

కాంగ: క్రి. = కాగా, అవగా. అన్ని తన్నులు దిని రాయోలెరపోలె తిరిగి తిరిగి ఏడికిబొయిన ఏడే మానుకలు కాంగ పుట్టునూరికే సేరుకొని...కలోగంజో తాగి బతుకుతన్న. (కొలిమి.:84)

కాంటా: అన్య.నా. = పెద్ద త్రాసు. దీనితో క్వింటాల్ల చొప్పున కొలుస్తుంటారు. పిల్లిగడ్డపు సెక్కసేటు కాంటాబెట్టి వాళ్ళ మూలుగుడుల జోక్కొని సంచులు నింపుకొని ఆల్ల సేతుల్ల సిల్లర పోత్తండ్రు. (కొలిమి.:140)

కాండ్వలు: నా. = కండువలు. సీర్లు, దోతులు, కాండ్వలు, రుమాండ్లు, వొల్లెలు, తుమాండ్లు గిట్ట నేస్తరు. (ము.ప.:68, 69)

కాందిశీకులు. నా. = వలస వచ్చినవారు. అక్కడి కరువులను, విదేశీ దండయాత్రలను తట్టుకోలేక ఇక్కడికి కాందిశీకులుగ వచ్చినారు. (స.హై.:24)

కాక: నా. = వేడి, చిన్నాన్న. అయ్యిందేదో అయ్యింది. పది దినాలాగితె దెల్తందిగ! గదంతెందుకు కాకమీదనె గావాల్గని సల్లబడ్డంక గా కిర్కిరి దేలదు. (కక్క:88)

కాకిశోకాలు: నా. = కాకివలె ఏడ్వడం. జెఫ్రీ అమ్మ, చెల్లె ఇతర బంధు స్త్రీలు కాకి శోకాలు పెట్టుకుంట ఏడుస్తున్నరు. (స.హై.:131)

కాగడా: నా. = చేతి దివిటీ. ప్రతి ఒకడూ జ్వలించే ఒక కాగడా. (స.హై.:60)

కాగబెట్టిందా: క్రి. = వేడి చేసిందా. ఆడ సచ్చి సచ్చి ఆచ్చెటాల్లకు గిన్నినీల్లు కాగబెట్టిందా కూడండిందా (కొలిమి.:63

కాగు: నా. = ధాన్యాలు దాచుకోవడానికి ఉపయోగించే పెద్ద మట్టి పాత్ర. సాకలి మడ్సిని బిల్సి కాగుతొ కాగెడు నాన్పుకొని దీస్కర! (కక్క:69)

కాచు: నా. = తమలపాకులు వేసుకొని నమిలే ఒక దినుసు. దీనివల్ల నోరు ఎర్రగా పండుతుంది. తమలపాకుల మీద కాచు చల్లుతూ నిన్ను ఏమన్నరు. (అడవి:57)

కాటికి కాల్లు జాపుకున్నోన్ని: క్రి. = చావుకు దగ్గరయినవాన్ని. తలనెరిసినోన్ని, పెద్దెద్దసొంటోన్ని, కాటికి కాల్లు జాపుకున్నోన్ని. (కొలిమి.:153)

కాట్లె: నా. = కాటిలో, శ్మశానంలో. కాట్లె బడ్తెతప్ప కాలుసెయ్యి ఆడియ్యాలె...(కొలిమి.:56)

కాద: అవ్య. = దగ్గర. మోటబాయి కాడికచ్చి... (కొలిమి.:54)

కాడి: నా. = నాగలి లాగడానికి సహకరించే ఎద్దుల మెడపై పెట్టే ఒక సాధనం. తెప్పున తెల్లారిందని ఆందెం సేల గుంట్కలు గట్టాలే షేర్దారు కన్న తిట్లు తిడ్తర్రొని ఎవ్వరి జతెడ్లు గాల్లు గొట్కొని కాడి బుజమ్మీన బెట్కొని సెల్కలకు బోయిండ్రు. (కక్క:45)

కాడికి: నా. = దగ్గరకు. అప్పటి వరకూ వున్న హుషారంత ఒక్క మినిట్ల గుట్నల కాడికి దిగిపోయింది. (స.హై.:46)

కానకపోతి: క్రి. = చూడకపోతి. కానకపోతి కంపలిరుక్కుంటి. (కొలిమి.:84)

కానకుంట: క్రి. = చూడకుండా. ఇవ్వారకు కానకుంటెంతెత్తుక పొయినవో (కొలిమి.:138)

కానరాని: క్రి. = కనబడని. ఒకన్ని కానరాని ఊల్లెకు తోలిచ్చినవ్... (కొలిమి.:116)

కానలే: క్రి. = చూడలేదు. పందిరి కింద ఎలుగుతన్న సికిలేటును కానలే. (కొలిమి.:137)

కాని: నా. = దున్నేప్పుడు, బండి గట్టేప్పుడు ఎద్దుల మెడపై మోపే లావాటి, గుండ్రటి కఱ్ఱ, కాడి. ఎద్దులపై కానిమీన ఎడ్ల అమ్మంగ అలపోసినోల్లు. (కొలిమి.:97)

కానియ్యి: క్రి. = కానివ్వండి. ఊ... కానియ్యి... కానియ్యి. (కొలిమి.:55)

కానూన్: అన్య.నా. = పద్ధతి. అట్లేంటికి రావు కానూ నున్నదిగద!' 'అయితె, మల్ల సంగం పెట్టరాదు. (ము.ప.:70)

కానొచ్చిండు: క్రి. = కన్పించాడు. జెరసేపట్ల, దవ్వున సెట్టు నీడుకు ఒకాయన కానొచ్చిండు. (ము.ప.:60)

కాన్నట: నా. = కాడనట, దగ్గరట. పొలం కాన్నట బాంచెన్ అన్నడు. (కొలిమి.:93)

కాన్పు: నా. = ప్రసవం. నాకోడలు ఆపతి పడ్తుందని జర ఎట్లన్న కాన్పు జెయ్యమని కాల్లేల్లబడ్డ. (కక్క:2)

కాన్సిల్: అన్య.నా. = రద్దు. ఎమ్మీవోను మందలించి మీ ట్రాన్స్ఫరార్డర్ కాన్సిల్ చేయించిన (ఆ.పి.:47)

కాపిరం సేత్తరు: క్రి. = సంసారం చేస్తారు. రెడ్డోండ్లున్నరు, కాపిరం సేత్తరు. (ము.ప.:95)

కాపుంటరు: క్రి. = కాపు కాస్తారు, కాపు ఉంటారు. కిందకు సెంచోల్ల గూడెమున్నది. సర్కారు అడివిల వాండ్లు కాపుంటరు. (ము.ప.:56)

కాపులు: నా. = కాపు కులంవారు. కాపులు, కావిండ్లు బుజాలమీదేసుకోని శెల్కలకు బోతున్రు. (ము.ప.:79)

కాపెట్టింది: క్రి. = కాపాడింది. గ్గా ఇసురు సూస్తనే ఉరికింది సుంకులమ్మ. పిలగాన్ని ఒత్తుకోని కాపెట్టింది. (ము.ప.:35)

కాపెట్టుకుంటండు: క్రి. = చూస్తూ ఉండు, కనిపెట్టుకుంటూ ఉండు, కాపాడుకుంటూ ఉండు. జరంత బర్రెపెయ్యను కాపెట్టుకుంటుండు... (కొలిమి.:87)

కాప్ల: నా. = కాపల. బూములు ఏరేటోడు గుంజ్కోకుంట కాప్లగాసి గీ బూమంత మేముంచుకున్నం. (కక్క:28)

కామా: నా. = కాదా. అయితె మన మాంద్రోల్లం కామా. (ము.ప.:84)

కామిండ్ల రోగం: నా. = కామెర్లు. కామిండ్ల రోగపోని తీర్గ తెల్లబడిపోతరు... (కొలిమి.:114)

కామునిపెంట: నా. = కామున్ని కాల్చినప్పుడు ఏర్పడిన బూడిద కుప్ప. దీనివల్ల ఏమీ ప్రయోజనం ఉండదు కనుక ప్రయోజన రాహిత్యమైనదాన్ని గూర్చి చెప్పేటప్పుడు కామునిపెంటతో పోల్చి చెబుతుంటారు. ఏడాది రెక్కలిరుసుకొని పండిచ్చిన పంట తనకండ్ల ముంగటనే కాలి కూలి కాముని పెంటయి పోతంటే కుప్పతీర్గ కూలిపోయిండు... (కొలిమి.:125)

కాముష్: అన్య.నా. = చడీ చప్పుడు లేకుండా. లోపట మనుసులు ఉన్నరో ఊసింద్రో నన్నంత కాముష్ గున్నది. (కొలిమి.:64)

కామెంట్: అన్య.నా. = వ్యాఖ్య. బొక్కెన బోర్ల పడిందేమో అందుకనే దొరుకుతలేదు అని ఎవరిదో కామెంట్. (స.హై.:64)

కామోషి: అన్య.నా. = నిశ్శబ్దం. చడీ చప్పుడు లేకుండా. భయపెట్టె కామోషి. (కొలిమి.:74)

కాయం: నా. = నిశ్చయం. నువ్వన్న ధరే కాయమనుకో. (కొలిమి.:143)

కాయస్థ్: నా. = కాయస్థ్ అంటే శరీరానికి లేదా భౌతిక విషయ వాంఛలకే అధిక ప్రాధాన్యత ఇచ్చే వాళ్ళని కూడా అర్థం. (స.హై.:23)

కాయి: నా. = మన్నించు, క్షమించు. మా తప్పు ఈ సారి కాయి. (అడవి:63)

కాయిశి: నా. = ఆశ, కోరిక. నాకెట్లన్న సెప్పులు గుట్ట నేర్పియ్ తాత పని నేర్చుకోవాల్నని శనా కాయిశిగుంది తాత. (కక్క:33)

కాయిష్‌బడి: అన్య.క్రి. = మోజుబడి, కోరికతో, ఇష్టంతో. దొరవారు... నేను కాయిష్‌బడి కొన్న. (కొలిమి.:147)

కాయిసైన: వి. = ఇష్టమైన. నాకోడల్కి, కాయిసైన కాయలు పండ్లు లూట్లుపోయిన తోటలన్నిదిర్గి పరిగెకాయ లేర్కొచ్చి కడ్పునిండదిని పిచ్చిన దానిపానం సల్లబడ్సిన. (కక్క:1)

కారంగ: క్రి. = కారగా. చెమటలు కారంగ, దమ్ములు పోసుకుంట శాలీబండాకు వచ్చినాడు. (స.హై.:63)

కారటు: నా. = ఉత్తరం. ఆర్నెల్ల తర్వాత ఒక కారటు ముక్క వచ్చింది. (స.హై.:140)

కారాల్మీరాలు: నా. = ఎత్తిపొడుచు, కోపంతో చూడటం. మాద్గోల్లు వొక్కటైంద్రు కారాల్మీరాలు నూర్తుంద్రు. (కక్క:91)

కారు: నా. = ఒక పంట పండే కాలం. కారుకిన్ని వడ్ల గింజల్వెడ్త కాల్మొక్త. (జె.యి.:18)

కారువాలా: అన్య.నా. = కారువాడు. ఒక కారువాలా దయతో లిఫ్ట్ ఇస్తే చార్మినార్ చేరుకున్నడు. (స.హై.:50)

కారెడ్డమాడిందు: క్రి. = వేళాకోలం, వ్యతిరేకం. అమీన్ సాబు కారెడ్డమాడిందు... (కొలిమి.:103)

కార్కాన: అన్య.నా. = కర్మాగారము. సంగందిక్కుకెల్లి కార్కానకు నష్టం రాకుంటుండాలె. (ము.ప.:104)

కార్తన్న: క్రి. = కారుతున్న. ముక్కుల్నుంచి అదేపనిగ కార్తన్న సీమిడిని సర్రున ఎగపీల్చి, కండ్లమీన కప్పుకపోతన్న ఎంటికల నెగదోసుకుంటంది. (కొలిమి.:53)

కార్యం: నా. = పని (శుభకార్యం). ఇంట్కి బోయ్ను పకీరు తాత ముసల్దాన్ని బిల్సి కార్యాన్కి గావల్సిన దిన్సులన్ని ముసల్ది జేప్తా వుంటే బూమ్మీద వొక్కొక్క కట్టెపుల్లేసి దిన్సులెన్నో లెక్క బెట్టుకుండు. (కక్క:40)

కార్వాయిజేసి: క్రి. = కేసు వేయటం. నీ మీద కానూన్ కార్వాయి జేసి, మూడు చెర్ల నీళ్ళు తాగిపిస్త బిడ్డ నీతోని. (అడవి:108)

కాలం జేయడం: క్రి. = చనిపోవడం. ఆ నడుమ మా తల్లి కాలంజేసినప్పుడు సూసిపోను మ ఇంటికి వచ్చిండె. (అడవి:28)

కాలనీ: అన్య.నా. = వాడకట్టులల్ల కనబడే ఆత్మీయ మానవ సంబంధాలు కాలనీలల్ల, అపార్ట్‌మెంటులల్ల కనీసం మనిషి చచ్చిన తర్వాతనైనా కానరావు. (స.హై.:127)

కాలిగావ్ల: నా. = ధాన్యం లేని పెద్ద పరిమాణం గల కుండ. అయ్యా! ఆగుండ్రి పోరడు మీ అద్రుకే కాలిగావ్ల దాస్కున్నాలె పిల్చుకొత్తాగు. (కక్క:10)

కాలే: క్రి. = కాలేదు. అతని కండ్లు నిప్పులు ఎందుకు కురిపిస్తున్నయో అర్థం కాలే. (స.హై.:48)

కాలేజీ: అన్య.నా. = కళాశాల. పదిహేడేళ్ల స్వామి సిటీ కాలేజీలో పి.యు.సి. చదువుతున్న విద్యార్థి. (స.హై.:02)

కాల్జేత: నా. = కాలి నడకన. ఓయ్య! నీ కాల్మొక్తగని కాల్జేత గిట్టనే బొయ్యి మాబుద్దపోరదు కక్కన్ని జెప్పిరా పోయ్యా (కక్క:3)

కాల్బలం: నా. = కాలినడక నడిచే సైన్యం. సంకల్పం కోసం కదులుతున్న కాల్బలం. (స.హై.:45)

కాల్మోకం: నా. = కాళ్ళు, ముఖం. కాల్మొకం గడ్కొని గింత బువ్వదిని నాల్గుర్ల పిర్కెలు దాటి అంగట్లకు బోయిందు పకీరు తాత. (కక్క:40)

కాల్రెక్కలు: నా. = కాల్లు చేతులు. ఆళ్ళ కాల్రెక్కలు గీ భూమిల కల్సిపోను గదరో నా తండ్రి. (కొలిమి.:61)

కాల్లేల్ల: నా. = బతిమాలిన, కాళ్ళు మొక్కిన. బోయి నాకోడలు ఆపతి పడ్తుందని జర ఎట్లన్న కాన్పు జెయ్యమని కాల్లేల్లబడ్డ. (కక్క:2)

కాల్వంచు: నా. = కాల్వ+అంచు, కాలువ అంచులో. ఎక్కిల్లు బడ్డ దుఃఖాన్ని కన్నీళ్ళుగారుస్తుంటే చిగురు పల్గి అర్గి ఆర్గని జొన్నిత్తులు కాల్వంచున పెండల కర్గని ఇత్తులాయే!. (కక్క:10)

కాల్సుక: క్రి. = కాల్చుకొని. పెరడంత ఇరుసక తిందాము... కాల్సుక, మాడ్సుక తిందాం. (కొలిమి.:165)

కాళ్ళిరగదీస్తె: క్రి. = కాళ్ళు విరగగొడితె. ముందుగల ఈ పోసిగాని కాళ్ళిరగదీస్తె ఎనకసిరి పిలగాండ్లకుగూడ బుద్దొస్తది. (ము.ప.:23)

కావట్టె: క్రి. = అవుతుంది. ఏమున్నది ఈ ఊరికచ్చి గిన్నేండ్లు కావట్టె. (అడవి:56)

కావల్ల మోపు: నా. = కావడితో మోయటం. పిడికిళ్ళ బట్టి జుత్తొంచి ముడిగట్టి కావల్ల మోపు జేసి వంతు మునుంబట్టి పీకుతున్న కల్పుకూలోల్లు సొక్కు రాకుంట పాట మొదలేసింద్రు. (కక్క:28)

కావింద్లు: నా. = కావడి కుండలు. కాపులు, కావింద్లు బుజాలమీదేసుకోని శెల్కలకు బోతున్రు. (ము.ప.:79)

కావిడి పెట్టె: నా. = గదిలో ఒక పెద్ద మంచం, కావిడిపెట్టె, రెండు కుర్చీలూ ఉన్నాయి. (చి.దే.:15)

కావిశబడ్డ: క్రి. = ఇష్టపడిన. బల్గమంత జమై ముసల్ది కావిశబడ్డ దిన్సంత తెచ్చింద్రు. (కక్క:8)

కావురం: నా. = గర్వం. నీ కండ్లకు కావుర మొచ్చిందిరా! (ఆ.పి.:38)

కావుశి కండ్లు: నా. = ఆశతో ఎదురు చూసే కళ్ళు. సూత్తగా నువ్వొచ్చెటాల్లకి నా కావుశి కండ్లు నువ్వొచ్చె బాటనిండ బరుత్త. (కక్క:53)

కాశిగడ్డి: నా. = ఒక రకమైన గడ్డి విశేషం. ఇది పొడువుగా ఉండటంవల్ల దీనిని ఎక్కువగా చీపుల్లు చేయటానికి వాడతారు. (కొలిమి.:141)

కాష్టాల గడ్డ: నా. = శ్మశానం. కాష్టాల గడ్డ సిర్నామంతా బేగరాన్కి ఎర్క. (కక్క:35)

కాసారాలు: నా. = విద్యుత్తు స్తంభాలకు ఉపయోగించే సాధనాలు. ఇంకొంచెం దూరంల పాతిన కంభం కొసలకు కాసారాలు పిటుసేత్తండు ఇంకోడు. (కొలిమి.:55)

కిందికీడ్సెడిది: క్రి. = కిందకు జారవిడిచేది. సెవులకెల్లి కిందికీడ్సేడిది 'కెన్యా'. ముక్కుకున్నది 'భూరియ' అంటం. సేతుల కున్నయిలే, గాజులైక్క, అవిటిని 'బల్యా' అంటం. (ము.ప.:59)

కితాబులు: అన్య.నా. = పుస్తకాలు. బల్లెకు తన కితాబులు మోసుకచ్చి తన మంచం పక్కనే కింద నిదురబొయ్యే సన్నటి కట్టెపుల్లసొంటి పిల్లగాడు దొరకు కన్పడుతండు...(కొలిమి.:81)

కిరసనాయిలు: అన్య.నా. = భూగర్భం నుండి తీసిన ఒకరకమైన నూనె. వారి కమండలాలల్ల పవిత్ర గంగాజలం బదులు కిరసనాయిలు, పెట్రోలు, పోసుకుని వచ్చి బస్సులను తగులబెట్టినారు. (స.హై.:113)

కిరాణా దుకాణం: అన్య.నా. = ఆహార సామగ్రి అమ్మే అంగడి, కొట్టు. అహమ్మద్ కిరాణా దుకాణం. (స.హై.:07)

కిరాయి: అన్య.నా. = అద్దె. నాకో కిరాయి ఇల్లు చూసి పెట్టుండ్రి (ఆ.పి.:15)

కిర్కిరి: నా. = గొడవ. అయ్యిందేదో అయ్యింది! పది దినాలాగితె దెల్తందిగ! గదంతెందుకు కాకమీదనె గావాల్గని సల్లబడ్డంక గా కిర్కిరి దేలదు. (కక్క:88)

కిర్రు సెప్పులు: నా. = కిర్రు శబ్దం వచ్చే చెప్పులు. తేలికైన చెప్పులు. అల్క సెప్పులు కిర్రు చెప్పులు అన్ని రకాల మాదిగ పన్కి మొనగాడైండు. (కక్క:33)

కిసకిసలు: నా. = ధ్వన్యనుకరణ పదం. గువ్వల అరుపులు ఇనొస్తున్నయి. కోతుల కిసకిసలు ఇనొస్తున్నయి. అప్పులోని గుర్రం కాలిమీదకు పాకుతుంటే పామే అనుకుంట కూతవెట్టిండొకడు. (ము.ప.:48)

కిసుక్కున: నా. = ధ్వన్యనుకరణ పదం. టపక్ సుపారీ అని కిసుక్కున నవ్వాడు జెఫ్రి. (స.హై.:81)

కిస్మతి: అన్య.నా. = అదృష్టం, భాగ్యం. కాకా నా కిస్మతి ఎట్ల జరిగేదుంటే గట్ల జర్గుతది. (వొయినం:112)

కిస్స: అన్య.నా. = సమాచారం, వృత్తాంతం. లేలే మొత్తం కిస్స చెప్తెనే బాగుంటది. మా మొగిలిగాడు నా తమ్ముని కొడుకు. (వొయినం:15)

కీకేసిండు: క్రి. = కేక వేసాడు. బజాట్ల బర్ల కొమురయ్య నిలిసుండి కీకేసిండు. (కొలిమి.:87)

కీనీడ: నా. = నీడలో రెండో ఆకారం. కీనీడల లస్మక్కని జూసి ఎదురుంగొచ్చిండు కక్కడు. (కక్క:53)

కీస: అన్య.నా. = జేబు. కట్టెబట్టుకోనొచ్చిన ఓ ముసలోడు నాత్రి బాగోతం ఉంది. నిద్రబట్టకుంట ఉప్పురాళ్ళు కీసల బోసుకొని నీ యేసముతో నేనాయే ఆటకమ్మేది కూర్పట్లుబడి ఆట సెడగొట్టేర అన్నడు. (కక్క:113)

కీసుకీసు: నా. = ధ్వన్యనుకరణ పదం. కీసుకీసుమని శబ్దం చేస్తుంది. (స.హై.:63)

కుంకింది: క్రి. = మూకింది, సూర్యాస్తమయం. అప్పటికి పొద్దు పూర్తిగా కుంకింది. (అడవి:78)

కుంజీ: అన్య.నా. = కిటుకు. నల్లటి గుండ్రటి రికార్డును ప్లేటుమీద జాగ్రత్తగ అమర్చి, ఆ గ్రామ్‌ఫోన్ డబ్బాకు గట్టిగ కుంజీ ఇచ్చి తిరుగుతున్న రికార్డు మీద నీడిల్‌ను ఆనించేసరికి పల్లెకు పోదాం ఫారును చూద్దాం చలోచలో దేవదాసు సీన్మాల పాట వచ్చింది. (స.హై.:202)

కుంట: నా. = పరిమాణంలో చెరువు కంటె చిన్న నీటి గుంట. రక్తం బట్టల మూట దీస్కొని కుంటలకెల్ల బోయిండు పకీరుతాత మూడొద్దులకు ముసల్ది రానే వొచ్చింది. (కక్క:39)

కుండుదుకు: క్రి. = అన్నం ఉడుకు / పూట గడవటం. గజ్జెప్తున్నవ్ మంచిగుందని నీదేమో అరోమ్‌కోర్ బకాయాయె అయ్యలేని పోరడు ఆల్లమ్మ కల్వకొయ్యబోతనే కుండదుక్తది రాత్రికి పూటకున్నదో లేదో. (కక్క:11)

కుట్కుటు మోటార్: అన్య.నా. = కుట్కుటు శబ్దం చేసే ద్విచక్ర వాహనం. సుట్టపక్కాలు ఏడ్సుకుంట జేరింద్రు పొద్దొంగడియకు అమీన్సాబ్ పటేలు కుట్కుటు మోటర్మీన రానేవచ్చింద్రు. (కక్క:79)

కుట్ట: క్రి. = కుట్టను. బట్టలు నేను కుట్ట. (అడవి: 28)

కుడితి: నా. = బియ్యం కడిగిన నీళ్లు, పాచిన లేదా చద్దిపట్టిన అన్నం కలిపిన నీళ్ళు. దీన్ని పశువులకు తాగిస్తారు. కుడితిలబడ్డ ఎలుక తీర్గ అయిపోయిండు. (కొలిమి.:96)

కుడిసేపు: నా. = కొంచెంసేపు. నడ్సుకుంట నడ్సుకుంటనే కుడిసేపు ఆగిపోతంది. (కొలిమి.:53)

కుడ్క: నా. = ఎండిన కొబ్బరి. ఆడోల్లంతొచ్చి గుడ్సెల గూకోబెట్టి నువ్వులు నూకలు కుడ్క బెల్లం తీరొక్క దిన్సుల్తోటి పండ్గోలె జేత్తరు తెల్లార్తాల్కే సామాన్లన్ని మూలకు సర్దమని తాతకు జెప్పుకుండలంటు జెయ్యకు. (కక్క:37)

కుతకుత: నా. =ధ్వన్యనుకరణ పదం. దుఃఖం సెగలపొగలతో కుతుకుత ఉడుకుతున్న లావా. (స.హై.:133)

కుతార: నా. = తృప్తిగా. ఒగదినం పనికి పోయి వొచ్చిన కక్కడు లస్మక్క పెళ్ళం మొగలకు ఇంటి నిండ పేమలు నిండి ఆర్నెల్ల కరువు పక్కనిండ పండుకొని సుఖం కుతార దీర్సుకుంద్రు. (కక్క:95)

కుతిక: నా. = గొంతు. రెండు వ్రేళ్ళూ కుతిక లోపలికి తోసేసి ఒయిక్, ఒయిక్మంటూ సబ్దాలు చేసుకుంట. (స.హై.:05)

కుతిదీర: నా. = బలమైన కోరిక. మోద్గాకుల దొప్ప కుట్టి దూపకు బుడ్డి దా యిప్పి వొక్కొక్క దొప్ప అందిత్తుంటె కడ్పు నింపుకొని సెల్మెల నీల్లు కుతిదీర దాగి గుడ్డతోటి మూతి దుడ్సుకొని. (కక్క:46)

కుత్కుత: నా. = కుత కుత(ధ్వన్యనుకరణ శబ్దం). కుండల ఎసరు కింద్కి మీద్కి లోపినట్లు కలెమ్మ కడ్పుల అదురు జొరపడి మన్సు కుత్కుత ఉడ్కినట్లైంది. (కక్క:13)

కుత్కెల్దాక: నా. = గొంతు వరకు, అధికంగా. కుత్కెల్దాక దిని పండుకోని జీతము జేత్తుండో లేడో గంద్కనే గొట్టిండు. (కక్క:17)

కుదురుకు: నా. = మొదలుకు. మోటబార్లకు కుదురుకు మొక్కి తొక్కుడు పట్టెల మీనికి నడిసిండు...(కొలిమి.:54)

కుదువబెట్టి: క్రి. = తాకట్టుపెట్టి. వేరే దారి లేక గొలుసు కుదువబెట్టి పిండిగిర్ని దెచ్చిన." (ఆ.పి.:39)

కుదేసిన: క్రి. = ఒక వస్తువును దగ్గరకు తగ్గించడం లేదా కుదించడం ఒక వ్యక్తిని మరలా లేవకుండా ఒక మూలకు దగ్గరగా కుదేయటం. నాకట్ల కోపమచ్చింది... తమాయించుకొని అడ్డంబొాయి ఇడిపిచ్చిన... మేదెగబడి కొట్టిండు... మంచాల కుదేసిన. (కొలిమి.:117)

కుమ్మరాములోలే: నా. = కుమ్మరి వాల్లు కుండలు కాల్చే స్థలం. కుమ్మరాములోలె కుతకుతలాడుకుంట మూడు పానాదులు సేరుకున్నరు. (కొలిమి.:62)

కుర్తా: అన్య.నా. = పైన ధరించే పొడవైన వస్త్రం. లోపల తెల్లని కుర్తా, పైజామా. (స.హై.:181)

కుర్మ: నా. = ఒక కులం. గొర్రె కాపరులు. ఓరి కుర్మ బీరప్పా! మీ వోల్ల ఇల్వర్స ఏమంట్రుంట్రో. (కక్క:67)

కుర్వమీకె: నా. = కొండమీదకి. సెంద్రయ్య పోదమనేవరకు సర్సిగానిగూడ నిద్దర గాయబయింది. పిలగాండ్లంత, కుర్వమీఖె పోవాల్నంట ఉరుకుతున్రు. (ము.ప.:52)

కుల కట్టడి: నా. = కుల ఆచారం. మన్ను చెదిరి, బక్క జిక్కి నల్లజెక్కెనట్టైంది మందలిటోళ్ళ కరువైంద్రు కులకట్టడ్కి వొవలన్న పన్కి బిలుస్తలేరైరి. (కక్క:22)

కులం తక్వోన్కి: నా. = తక్కువ కులం వానికి. గింతగింతోన్కి కాపోల్లంటె కండక్ట్ కన్పడకుంటైంది కులం తక్వోన్కి గూడ నీల్లుగిడెక్వా". (కక్క:7)

కులపోల్లు: నా. = కులంవారు. కులస్థులు. అక్కడ మా కులపోల్లు యాపారం జేసుకుంట శానా ఏండ్లబట్టి వుంటున్నరు. (అడవి:25)

కులయిద్దెకు: నా. = కుల వృత్తికి/కళ. కులయిద్దెకు సాటిలేదు, గువ్వలసెన్నా! అన్నరు కద పెద్దమనుసులు. (ము.ప.:22)

కులిర్తి: నా. = కూలి. గీ ఊళ్ళే మేం ఒక్కిల్లోల్లం కులిర్తికి దూరమైనం పని నేర్సుకొని దీర్త నువ్వు బలె మొగోన్విలేరా ఇంగ సూడమా నేర్సుకోవా. (కక్క:45)

కుల్లలు: నా. = తలను చలినుండి రక్షించుకోటానికి చుట్టుకునే ఉన్ని వస్త్రం. కుట్టిన బట్టలు, అంగీలు, అంగరఖలు, చెడ్డీలు, కుల్లలు, ధోతులు, దుప్పట్లు అమ్ముత. (అడవి:28)

కుశమత్గ: అన్య.నా. = సంతోషంతో. లంగ కాశ బోసి పిల్ల మైకంల మైలాటాడింది లస్మక్క కడ్పునిండ బువ్వదిని కుశమత్గ ముచ్చెట మీద బడ్డరు. (కక్క:5)

కుష్కి: నా. = మెట్టభూమి. తరైన కుష్కయిన గ రెండెకురాలనరే కాదుంద్రి... (కొలిమి.:66)

కుసులు: అన్య.నా. = గుమ్మానికి, తలుపుకు మధ్య ఊడిపోకుండా ఉండే సాధనాలు. పిల్ల పిల్లగాడు మేమెవ్వల్నియ్యమ్ అని పర్గాశమాడుతుంద్రు ఇంటిలోపట ఆడబిడ్డల లొల్లికి తల్పుల కుసులు కుసులు లేసాడ్తున్నయ్! (కక్క:64)

కుసోండి: క్రి. = కూర్చోండి. రండ్లి గిట్ల కుసోండి. (అడవి:57)

కూకుంటె: క్రి. = కూర్చుంటె. నీ అంతు పనెవ్వడు జేత్తర్రా నువ్వు లడాయిలు సేసుకుంట కూకుంటె...(కొలిమి.:59)

కూటికి: నా. = తినటానికి, తిండికి. కూటికి లేనోనితోని పరాసికం తగదు బాంచెన్...(కొలిమి.:76)

కూడండక పోతివి: క్రి. = అన్నం వండలేదు. మీ అవ్వనన్న తీసకపోదామంటే పోరగండ్లతో నెగుర్తివి గని కూడండక పోతివి. (కొలిమి.:53)

కూడుగ్గపడితె: క్రి. = అన్నం తినకుండా మానేయడం. నారాజు పడి కూడుగ్గ పడితె...అచ్చిన సెక్కర్లు తొలిగిపోతయా (కొలిమి.:99)

కూడుపుతంద్రు: క్రి. = పూడుస్తున్నారు. కొంచెం దూరంల ఆరుగురు మనుషులు తవ్విన పొక్కల కంభాన్ని నిలుసుండబెట్టి మట్టి కూడుపుతంద్రు...(కొలిమి.:55)

కూడేసి: క్రి. = అన్నం వేసి. బొందపక్కన పచ్చికి కూడేసి అందరు కళ్ళారబోసి ఒకొక్కరు మొక్కింద్రు. (కక్క:8)

కూద్పు: క్రి. = మేకలు లేదా గొర్రెలు, వాటి పిల్లలను కలపడం. దెబ్బమీద దెబ్బేసి మేక పిల్లలను కూద్పబోయిందు పకీరుతాత. (కక్క:52)

కూత: నా. = కేక. ఓహో వొత్తున్న వొత్తున్న ఎదురు కూత పెట్టిందు. (కక్క:11)

కూనపులాయన: నా. = పద్మశాలి వారి ఆశ్రిత కులం. కూనపులాయన జెరసేపు ముచ్చట్లుజెప్పి ఇంగొక ఇంటికి పోయిందు. పోత, తన ఇనాము అడుక్కోని పోయిందు. (ము.ప.:150)

కూరాడు: నా. = కలి నీళ్ళు, గంజి, బియ్యం మెతుకులు మిళితమైన ద్రావణం ఉంచే కుండ. కక్కన్ని ముత్తాతలు తండ్రులు పుట్టిపెర్గిన ఊరికులమోల్లిండ్లల్ల కుల బాగస్తులమై కూరాడు ఎత్తుకొని బతికింద్రు నావోళ్ళు. (కక్క:21)

కూరుకుపట్లు: నా. = నిద్రమత్తులో తూగడం. కూరుకుపట్లు పడుకుంట నడుత్తన్న బక్కెడ్లను అదిలిచ్చింది. (కొలిమి.:54)

కూర్పొదు: నా. = వేకువ జాము. గదే పోరగాన్ని గురించి సెపుదామనే వొచ్చిన అన్ని జర కూర్పొద్దుకు లేపరాదు. (కక్క:13)

కూసంత: నా. = కొంచెమంత. తెల్లబట్టలోడొకడు కూసంత దూరంగా నిలుసుండి కంభం లైనుకున్నదో లేదోనని ఒరిగి సూత్తండు. (కొలిమి.:55)

కూసుండి: క్రి. = కూర్చొని. నా అదురుష్టంగింతే నని కూసుండి కన్నీళ్లు కార్సుడేనా (కొలిమి.:60)

కేకులు: అన్య. = రొట్టెలు. అందులో బిస్కట్లు, చాక్లెట్లు, కేకులు వగైరా. (స.హై.:15)

కైకిలి: నా. = కూలి. దినాం కైకిలి దొరకదాయె. (అడవి:48)

కైలాట్కం: నా. = గొడవ. పటేలా నువ్వే కట్టె అందుకొని తర్మి తర్మి గొట్టి మాకు మాకు పంచాతిని బెట్టివ, కద్పుల పేగుల్లేనోల్లమ్! మేము కైలాట్కం ఎందుకొచ్చిందొ మాగిట్ట దెల్వదాయే! గింత జెప్పరాదు పటేల. (కక్క:76)

కొంగు బర్వాలే: క్రి. = వ్యభిచరించాలి. నువ్ నాక్కొంగు బర్వాలే!. (కక్క:18)

కొంచె మొకం: నా. = పీసినారితనం. నీయవ్వ కొంచెం మొకాల్నా సుల్లి సెప్పులు కట్టె గుంజుక్కుంటివేందే ఆని అరికాలల్ల మన సేతంత బెట్టుకొని కట్టంజేసినోడు. (కక్క:32)

కొంచెం దవ్వుల: నా. = కొంచెం దూరం. ఈడికెల్లి కొంచెందవ్వుల తలుపుల కుర్వ ఉన్నది గాడ, ఓరుగల్లు పెతాపరుద్రుని కోటున్నది. (ము.ప.:54)

కొంచెమయినంక: నా. = కొద్దిసేపటి తర్వాత, కొంచెమయినంక, సెంద్రయ్య ఈరుని లెక్కలేసి నాల్కె దిప్పి ఉసికూత ఏసిందు. (ము.ప.:13)

కొంటబోంగ: క్రి. = తీసుకుపోగా, తీసుకుపోయేప్పుడు. అంతేరా కొంటబోంగ ఉన్న మంచిమాట... తెచ్చియ్యంగ ఉండదు. (కొలిమి.:145)

కొంటబోతిరి: క్రి. = తీసుకెళ్ళారు. పెద్దొర మీనున్నడని బియ్యంబత్త కొటబోతిరి. (కొలిమి.:57)

కొంప: నా. = ఇల్లు. కొంపమీదికేదో ఆపద ముంచుక రావచ్చు. (ఆ.పి.:91)

కొంపలు ఆర్పిందు: క్రి. = మోసంచేసాడు. గట్లనే మంది కొంపలు ఆర్పిందు...(కొలిమి.:69)

కొట్టం: నా. = పశువుల పాక. సెప్పులు ముల్లుగట్టె జోరెబంత బర్రె కొట్టంల యేసి బోతున్నని సెప్పి ఇంటి కడపకు మొక్కి కదలబట్టిండు కక్కడు. (కక్క:32)

కొట్టుడ్కినా బారేద్దు: నా. = కొట్టడాన్ని తిరస్కరించడం. ఏయ్! ఏందె కాపోడ అట్ల పసురాన్ని గొట్టినట్టు గొడ్తన్నవ్ వొక్కసారే జంపరాదు నీయవ్వ కొట్టుడ్కినా బారేద్దు. ఎల్లయ్య పటేల్ను అద్రాయించిండు. (కక్క:11)

కొట్నాడ: క్రి. = కొట్టాడా. పటేలు కొట్నాడయ్యా. (కక్క:13)

కొడాట్ల: నా. = పశువులకు దానా వేసే స్థలం. పానాన్ని పయిలం దాస్కోని పటేండ్ల కండ్లల్ల బడకుంట కొడాట్ల గడ్డికింద దాసి బర్రె గడ్డి మోపు గట్టి కంకులన్గూడల్లనే దాసి పటేలింట్కొచ్చి...(కక్క:6)

కొడ్తివి: క్రి. = కొట్టావు. నువ్వు కొడ్తివి, మేము పడ్తిమి. (అడవి:62)

కొత్తేడు: నా. = కొత్త సంవత్సరం. నీ యవ్వా యేమున్నగాని గీ రాతిర్కె దొరొల్ల శేర్దారి మాలోల్ల ఎంకటినర్సుకి గల్సి గీ కొత్తేడు జీతం గుదిరిచ్చుకోవాల్నని ఆరాటపడ్డడు. (కక్క:30)

కొత్తేసం: నా. = కొత్త వ్యవసాయం. మీకిచ్చిన మన్నెంబూమేడుందో దెచ్చుకోర్రి గాబూమ్ని మాద్గోని బూమన్నరు! గాడ పుట్టమన్ను దెచ్చుకోటాన్కి గల్సుంటమని కొత్తేసంతోటి పంచాతి దెచ్చుకుంట్రి ఇంగ బొర్రి. (కక్క:62)

కొత్వాలు: అన్య.నా. = పోలీసు అధికారి. అప్పటికి రానివాళ్ల పేర్లు కనుక్కొని వాళ్లను తీసుకురమ్మని కొత్వాలును పంపుతున్నాడు పట్వారి పంతులు. (అడవి:69)

కొద్దిల: వి. = కొంచెంలో. ఎవల్తోనన్న కొద్దిల పంపియ్. (కొలిమి.:71)

కొన: నా. = చివర. అంట్లంటె ఏమన్న మాటా, సెంద్రయ్య తుపాకి కొనాకు పట్టుకున్నడేగాని, కొట్టకమయితె గురువునే. అయినగాని వాని కదే గొప్ప. (ము.ప.:51)

కొనాకెల్లి: నా. = చివరి నుండి. సూడకున్నగాని, కొనాకెల్లి కండ్లవడ్డదు ఒక్కాయన. బక్కగున్నడు. కర్రెగున్నడు. నెత్తిమీద ఉస్కెంగంపున్నది. (ము.ప.:22)

కొనూపిరి: నా. = చివరి శ్వాస. మామీన మనాదే మర్సిండాడని సెప్పుకుంట సెప్పుకుంటనే కొనూపిర్కి బొయ్యింది ముసల్ది అయ్యమ్మ. (కక్క:3)

కొప్పెర: నా. = గోనె సంచిని మడ్తతో కప్పుకోవడానికి వీలుగా తయారుచేసిన సాధనం. కొప్పెరబొంతని నోట్ల గుచ్చుకుని ఏడ్పు అదిమి పట్టుకుని తడిపి బర్రెవైపు వైకుమంటుండే వొలపోత ఏడుపు ఆ లొల్లిల గల్సి ఏడుత్తుంటే ఎవ్వర్కి ఇనపడని జీవి బతుకాయె!. (కక్క:10)

కొమ్ము రుమాలు: నా. = తలపాగ. తల రూమాలిప్పి ఝాడిచ్చి, కొసలు మడతబెట్టి కొమ్ము రుమాలు సుట్టుకున్నడు. (కొలిమి.:54)

కొయ్యకాల్లు: నా. = వరిపంట కోసిన తర్వాత మిగిలిన మొదళ్ళు. ముసల్ది సవుట పొలాలల్ల వొరిగోశ్న కొయ్యకాలల్ల పర్గేరి సంకల సారెడు సారెడు వొరి గొల్సులు జోరబొంతల ముడ్సుకుని...(కక్క:2)

కొరడు: నా. = ఒక రకమైన సంగీత వాయిద్యం పేరు. సుత్తి, డాకలి, కొరడు, రకరకాల పట్టకారుల సంగీత నాదాలు. (స.హై.:97)

కొరాడంత: నా. = పశువులకు గడ్డి వేసే స్థలం. ఏంద్రో గిప్పుడు పొద్దెక్కిందా సుద్రా పసుల చూదు కొరాడంత ఇర్గదొక్కి ఎట్ల ఆగమాగం జేస్నయో!. (కక్క:11)

కొరిజీవునంతోని: నా. = కొన ఊపిరితో. కొరిజీవునంతోని బతుకుతన్న గీ ఈదుల మడికట్ల దున్నుతానుర నేను (కొలిమి.:153)

కొరివి: నా. = మండుతున్న కట్టె. కొరివితో తలగోక్కున్నట్టుంది అనుపమకు. (ఆ.పి.:147)

కొర్తకేయు: క్రి. = కోయు, చీల్చు. కొట్టికొట్టి కొర్తకేత్తివి! ఇంకేముంది. (కక్క:88)

కొర్రబియ్యం: నా. = బియ్యంలో ఒక రకం. స్వామి తల్లిదండ్రులు ఆ కొర్రబియ్యపు అన్నం ఒక ముద్ద కూడా తినలేకపోయేటోళ్ళు. (స.హై.:84)

కొర్రమట్టలు: నా. = చేపల్లోని రకం. ఏయి కావాలన్న ఇండ్లనే ఉన్నయి సూడమ్మా! ఇగ్గో, రొయ్యలున్నయి, పర్కశేపలున్నయి. ఉస్కెదొంతులున్నయి, మాలపెంకిరిలున్నయి. మల్ల, సందమామాలు, మార్పుగాండ్లు, జెల్లలు, కొర్రమట్టలు, వాల్గశేపలు, బొమ్మిడిశేపలు, పొట్టురొయ్యలు–అన్నున్నయి. (ము.ప.:119)

కొర్రాయి: నా. = సగం కాలిన కర్ర. కాలి ఆరిపోతున్న కొర్రాయి పొగలాగ పాలపుంత స్పష్టాస్పష్టంగా కనిపిస్తోంది. (అడవి:151)

కొలాములు: నా. = గిరిజనుల్లో ఒక రకమైన తెగ. అల్లిగూడెంలో అరవై వరకు గోండు గుడిసెలు, ఇరవై నాయకపోళ్ళ, కొలాముల గుడిసెలుంటాయి. (అడవి:60)

కొలిమి: నా. = లోహాలను కరిగించడానికి ఉపయోగించే సాధన సామగ్రి. ఇంట్లనే కొలిమి పెట్టి రకరకాల వెండి, ఇత్తడి గృహోపకరణాలను తయారు చేసేటోడు. (స.హై.:99)

కొలువు: నా. = ఉద్యోగం. ఎవని మొఖానన్న గొడితే గందట్ల కొలువిత్తదు...(కొలిమి.:106)

కొల్లేగ: నా. = కోడె, లేగదూడ. చూస్తుండగానే ఆవుకు సుఖప్రసవమయింది. కొల్లేగ పుట్టింది. (అడవి:125)

కొస: నా. = కొన. నోట్లె సుట్టదీసి కొస నుసి దులిపి పట్టుకున్నడు. (కొలిమి.:53)

కొసరం: క్రి. = అడుగు, ప్రార్థించు. ముల్లెకోసం ఎక్కువ కొసరం. (ఆ.పి.:61)

కోండ్రకు: నా. = మళ్లించి దున్నిన చాలంత భూమికి. గోసిగుద్దంత కోండ్రకు పంపెందుకురా (కొలిమి.:76)

కోట్: అన్య.నా. = ప్రస్తావించు. తీగలను తెంపినారు అగ్నిలో దింపినారు అని మరికొంత మంది దాశరథిని కోట్ చేసినారు. (స.హై.:61)

కోడెకచ్చు: నా. = యువత. కోడెకచ్చు పోరగాల్లను ముందటేస్కోని రచ్చబండ కాడ్కి పొయ్యిండ్రు. (కక్క:69)

కోతుకం: నా. = క్రోధం, కోపం, పగ. ఎంత కోతుకమున్న నోటికాడికచ్చిన ఆరువాన్ని...(కొలిమి.:132)

కోత్వాలు: అన్య. = పోలీసు కమీషనర్. సాంతి భద్రతల కారణంతోటి కోత్వాలు వీరికి ప్రవేశానుమతిని ఇవ్వలేదు. (స.హై.:27)

కోదండం: నా. = తల కిందికి, కాళ్ళు పైకి తాడుతో వేలాడదీయటం, తలకిందులుగా వేలాడదీయడం. ఊరి మాదిగోల్లంత బల్పు బల్సింద్రు నిజంజెప్పుండ్రా పటేండ్లను గొట్టింద్రా లేదా సెప్తెనె మంచిది లేకుంటె అగొ దూలం జూడు కోదండ మొక్కిత్తబిడ్డ. (కక్క:74)

కోపంకొద్ది: నా. = కోపంతో. బంగల మీనింట్ల ఎవలో కోపంకొద్ది ఈణ ఆయించుతండ్రు. లోగింట్ల ఎక్కన్నో గోడలు ధనిచ్చేటట్టుగ కుక్క మొరుగుతంది...(కొలిమి.:75)

కోపు: నా. = చాయ, కాఫీ లాంటి ద్రావణ పదార్థాలు తాగే కప్పు, సాధనం. అమ్మ వాడిని దివాన్‌ఖానాల ఉన్న ఆరామ్ కుర్చీల కూచుండబెట్టి కాశీ నుండి తెచ్చిన రాగిచెంబుల నీళ్ళు, గుండ్రటి తెల్లకోపుల పొగలు గక్కే గరంగరం ఛా ఇచ్చింది. (స.హై.:63)

కోయిత్త: క్రి. = కోసి ఇస్త, కోపిస్త. ఎట్లా అయ్యా ఎప్పుడు అనంగా బయలు దేర్తిరో కల్లునీల్లు దెప్పిస్త కోడిపిల్లను కోయిత్త కూరబువ్వదిని కమ్ముగుండిర్రీ. (కక్క:104)

కోర మీసం: నా. = పెద్ద మీసం. ఏయ్ ఎవడ్రా నువ్వు ఎదురుగుంటివి అని కండ్లు కనెప్పలు పైకిగిరేసి కోరమీసం పైకెత్తే. (కక్క:105)

కోరపండ్లు: నా. = కోరలుగా ఉండే పళ్ళు, పదునుగా ఉండే పళ్ళు. నవ్వుతున్నట్టు కనబడుతున్న కోరపండ్లు. (స.హై.:17)

కోరవయసు: నా. = యుక్త వయస్సు. అందమైన యువతి. కోరవయసులో ఉంది. (ఆ.పి.:49)

కోరస్: అన్య.నా. = కలిపి పాడటం. ఇంక మరెందరో కదం తొక్కుకుంట ఆ పాట కోరస్‌గ పాడుతున్నరు. (స.హై.:238)

కోర్టు: అన్య.నా. = న్యాయస్థానం. హైకోర్టు. కోర్టు పక్షులు. నల్లకోట్లు. (స.హై.:10)

కోలకండ్లల్ల: నా. = పొడవాటి కళ్ళల్లో. కని గ కోలకండ్లల్ల సవాలు సూత్తనే రెడ్డికి మండుకచ్చింది. (కొలిమి.:77)

కోలముఖం: నా. = బట్టతల, కోలముఖం, పెద్ద కళ్ళు, పొడవైన ముక్కు, చూడ్డానికి నలభై లోపలివారుగా కనిపించినా...(చి.దే.:11)

కోలే దనులు: నా. = కోలాటం ఆడుతున్నప్పుడు వచ్చే ధ్వని. కోలే దనులు బల్కుద్ది బూమి డప్పై దని బల్కింది. (కక్క:34)

కోల్లాగెల: నా. = కోడె లేగల, వయసుమీదున్న ఎద్దులు. కోల్లాగెల మెడలల్ల గజ్జెపేరు గమ్మరిగా మోగుతంది. (కొలిమి.:82)

కోశిశ్: అన్య. = ప్రయత్నం. ఇయాల్రేపు కర్సులెట్లునయి మల్ల! అందుకోసానికి సెప్పెడి దేందిగదాంటె ఉన్న జాగలనే అన్ని మంచిగ సేయనీకి కోశిశ్ సెయ్యాలె! అట్ల!. (ము.ప.:71)

కోసులు: నా. = రెండు మైళ్ళు. రెండు కోసుల దూరంల మార్కాపురం మసాల దుకాన్ల అది లేదు. (అడవి:48)

కౌన్: అన్య.సర్వ. = ఎవరు. కౌన్ మారా. (చి.దే.:73)

కౌలు: నా. = భూమిని ఒప్పందం మేరకు వాడుకోవడం. ఓరేయి పున్నేనికి ఇచ్చినాదుర కౌలుగడితి. (కక్క:101)

కౌసాలి: నా. = బంగారు ఆభరణాలు చేసే వ్యక్తి. ఇంటిముందరి అరుగుమీద కూర్చున్న కౌసాలి బ్రహ్మయ్య దొరను చూసి బీడీ ఆర్పి జేబులో వేసుకొని...(చి.దే.:18)

కుక్కమేరం: వి. = కుక్కలా. లాక్కపోవడమేంటి, గుంజుకుపోవడమేంటి. ఇదేం అన్యాలం. పోరనికి తాడుగట్టి కుక్కమేరం ఇగ్గుకుపోకడేంది. (అడవి:106)

కుక్కిమంచం: నా. = ఒక చోట ముద్దగా మాత్రమే కూర్చోటానికి వీలుకలిగిన మంచం. ఎంకమ్మ కుక్కి మంచాల నుంచి దిగ్గున లేసింది... (కొలిమి.:87)

క్యాంపు: అన్య.నా. = శిబిరం. గ్రామాలల్ల వారి క్యాంపులపై దాడులు జరిగినై. (స.హై.:62)

క్యాతి కెక్కిన: క్రి. = ప్రసిద్ధి కెక్కిన. బూతాలంబన మహా క్యాతికెక్కిన సూర/క్యాతిని ముల్లోక రాచ్చస రాజుడరా/భగ భగ మంటలు బంతుల్లు దిర్గంగా. (కక్క:104, 105)

క్యాబోల్తారే: అన్య. = ఏం మాట్లాడుతున్నావ్. అమీను పరిగెత్తుకొచ్చి వెళ్ళి క్యాబోల్తారే అని వాణ్ణి ఈ చెంప, ఆ చెంప...(చి.దే.:67)

క్యాలి: నా. = స్పృహ. గట్ల పరధ్యాసల పడి నడుసుకుంట కొంతసేపటికి తనకుతనే క్యాలికచ్చి సుట్టూత సూసిండు. (కొలిమి.:72)

క్యూలు: అన్య.నా. = వరసలు. కరాచీ బేకరీల వాటికోసం కస్టమర్లు సాయంత్రం నాలుగు గంటలకు క్యూలు కడతరు. (స.హై.:171)

క్రిస్టియన్: అన్య.నా. = క్రైస్తవుడు. దళిత క్రిస్టియన్. (స.హై.:33)

క్లర్క్: అన్య.నా. = గుమస్తా, లేఖరి. నా అందమైన రాతను చూసి ఒక సేఠ్ దండు బాల నర్సయ్య ఇత్తడి సామాన్ల దుకాణంల క్లర్క్ ఉద్యోగం చూపించినాడు. (స.హై.:104)

క్లెవర్లు: అన్య.నా. = తెలివైన వాళ్ళు. ఒక్క సంవత్సరంలనే బాగా పికప్ అయ్యి ఆ క్లాసుల ఉన్న క్లెవర్ల నోర్లు మూయించినం. (స.హై.:101)

ఖందిళ్ళు: నా. = లాంతర్లు. అబే తెరీమాకీ...బహన్‌కీ...ఖందిళ్ళు కావాలె వద్దుబే. (చి.దే.:65)

ఖజానా: అన్య.నా. = ధనాగారం. అరబ్బుల్ని ప్రత్యేకంగా ఖజనాల వద్ద కాపలాకు నియమించేవారు. (స.హై.:29)

ఖతమ్: అన్య.నా. = సమాప్తం. రెండు సేతులు కలిపి సప్పట్లు గొడితే నర్సింహం పని ఖతమే. (కొలిమి.:77)

ఖత్రే: అన్య.నా. = అపాయం. లంబాడీల్ను రిహా చేస్తిరా, మీకూ ఖత్రే, నాకూ ఖత్రేనే. (చి.దే.:71)

ఖత్లే: అన్య.నా. = హత్య. (చి.దే.:76)

ఖదరు: అన్య.నా. = గౌరవం. ధాత ఖదరు లేకుంటపోయింది. (కొలిమి.:93)

ఖబురు: అన్య.నా. = సమాచారం. పంతులూ పీరిగాని ఖబరిన్నావా. (చి.దే.:28)

ఖయిదు: అన్య.నా. = ఖైది, నేరగాడు. బీరిపోయి నిలుసుండే తాకతు సన్నగిల్లి సంకెల్లేసిన ఖయిదు తీర్గ పడారి గోడకానుకొని కూలబడి పోయిండు. (కొలిమి.:142)

ఖరాఖండిగ: నా. = ఖచ్చితంగా నిర్మొహమాటంగ. గద్దరాయించి ఖరాఖండిగ సెప్పుతండు. (కొలిమి.:85)

ఖరాబు: అన్య.నా. = పాడు. మానభంగం చేయడం అనే మరో అర్థం కూడా ఉంది. కంటికి పసందయిన ఆడపిల్లల్ని ఖరాబు జేసుడు. (అడవి:134)

ఖరారబోలా: అన్య.క్రి. = బాగా చెప్పావు. అచ్చా ఖరారబోలా. (చి.దే.:71)

ఖరార్‌నామా: అన్య.నా. = వివాహ నిశ్చితార్థం. అందుకే చోటే నవాబుతో వివాహానికి ఖరార్‌నామా కూడా జరిపించినారు. (స.హై.:183)

ఖరీజ్: అన్య.నా. = మిగిలిన. ఆ ఖరీజ్ ఖాతా భూమి ఎక్కడుంది పటేలా. (అడవి:57)

ఖర్‌గోష్: అన్య.నా. = కుందేలు. ఖర్‌గోష్... ఖర్‌గోష్ అంటూ పొదల వెంట పరిగెత్తాడు. (అడవి:22)

ఖసం తినం: అన్య.క్రి. = ఒట్టు పెట్టుకోము. ఖసం తినం సర్కార్ అన్నారు. (చి.దే.:76)

ఖాజీసాబ్: అన్య.నా. = మహమ్మదీయ పురోహితుడు. యా అల్లా ఖయామత్ కా దిన్ ఆగయా. అని వెనక ఖాజీసాబ్ పక్కనున్న మరో వృద్ధునితో తన భయాన్ని పంచుకుంటుంది. (స.హై.:214)

ఖాతరు: అన్య.నా. = లెక్క చేయకపోవడం. ఊళ్ళో వారందరూ జ్ఞానవంతులైతే అతన్నెవ్వరూ ఖాతరు చెయ్యరని భావించి ఉంటాడనుకున్నారు. (ఆ.పి.:45)

ఖానిగీ: అన్య.నా. = ప్రైవేటు. తెలంగాణాలో ఖానిగీ వీధి బడులన్నీ ఈ సాతాని అయ్యవార్లవే. (స.హై.:77)

ఖానూన్: అన్య.నా. = చట్టం. తాసీల్ ఖానూన్ నుంచి గిరిదవార్‌సాబ్, ఇంకా నాయబ్ సాబ్ నేడు తాసీల్ వసూల్‌కు ఊల్లెకు వచ్చిన్రు. (అడవి:45)

ఖాన్: అన్య.నా. = నెత్తురు. ఖాన్ బహాయించింది. (చి.దే.:40)

ఖాన్‌దాన్: అన్య.నా. = వంశం, కులం, సమాజము. పాన్‌దాన్ – ఖాన్‌దాన్ అనే సామెత కూడా చెలామణిల ఉండేది. (స.హై.:42)

ఖాయిష్: అన్య.నా. = మమకారం, ప్రేమ. భూమ్మీద నీకెందుకే అంత ఖాయిష్. (అడవి:55)

ఖార్జం: అన్య.నా. = కాలేయం. ఖార్జమసొంటి భూమి సదుక్కిందబాయే, అప్పటికప్పుడు మెడకాయ తెగిన కోడిపుంజోలె ఎగిరెగిరి కాల్లు సల్లబడి...(కొలిమి.:60)

ఖితాబ్: అన్య.నా. = బిరుదు. శానమందిని తురకలల్ల కలిపినందుకు ఖితాబిచ్చిండట హుజూర్...(చి.దే.:11)

ఖిలాఫ్: అన్య.నా. = వ్యతిరేకంగ. మున్సబ్‌సబ్, అమీన్‌సాబ్ తాసిల్దార్ వస్తున్నరట. వాండ్లకు ఖిలాఫ్ చెప్పుతే ప్రజల్చేతులుంటారా. (చి.దే.:11)

ఖిలోనాలు: అన్య.నా. = ఆట వస్తువులు. ఖిలోనాలు, లాయిలప్పలు, లట్టూలు, చెక్క బొమ్మలు, రంగురంగుల బుగ్గల దుకాణాలు. (స.హై.:157)

ఖిల్లా: అన్య.నా. = కోట. గోల్కొండ ఖిల్లా మీద దాడి చేసి ఏడు గడియలు రాజ్యమేలిన సర్వాయి పాపడి ముద్దుబిడ్డలు వాళ్ళు. (స.హై.:59)

ఖిల్వత్ ప్యాలెస్: అన్య.నా. = ఏకాంత రాజ భవనం. ఆ లార్డ్ బజార్ వీథిలనే చౌమహల్లా ప్యాలెస్, ఖిల్వత్ ప్యాలెస్, మోతీ గల్లీ, ఖజానే ఆమ్రాలు ఉన్నయి. (స.హై.:118)

ఖీమత్: అన్య.నా. = వెల. అంత ఖీమత్ గల గాజు బిందెలు ఎహెత్యాలుగ పట్టుకోవద్దు మస్తి కండకెక్కింది గాడ్డికొడుకులకు. (చి.దే.:53)

ఖుద్దు: అన్య.నా. = స్వయంగా. అక్క మనింటికొచ్చి శానేండ్లయినది గద అందుకోసానికె, ఖుద్దు నేసి అక్కకు కట్టవెట్టాలె. (ము.ప.:122)

ఖుబూల్: అన్య.క్రి. = నేరం ఒప్పుకొనుట. తలకు కట్టురి లంబాడి దయ్యాలు ఖుబూల్ చేస్తాయి ఆసానీగ అన్నాడు అమీను. (చి.దే.:75)

ఖురాన్: అన్య.నా. = ముస్లింల పవిత్ర గ్రంథం. బిల్డింగ్ పై భాగంల పెద్ద ఆకు పచ్చగుంబజ్‌లు, వాతి కింద ఖురాన్ సూక్తులు. (స.హై.:70)

ఖుర్బానీ: అన్య.నా. = త్యాగం. నీ ఖుర్బానీకి ఫిదాయికి సలాం చేస్తా ఖాన్‌సాబ్!. (స.హై.:220)

ఖువ్వత్: అన్య.నా. = బలం. కలేజాల ఖువ్వత్ ఉండాలె. (స.హై.:63)

ఖుషీగ: అన్య.నా. = సంతోషంగ. అందరు ఖుషీగ అడ్విసంత తోర్నాల్గట్టి తీర్తీరు పూలతోటి తిర్నాల బాట్జేసింద్రు. (కక్క:4)

ఖూనీకోరు: అన్య.నా. = హత్యలు చేసే స్వభావం కలవారు. కమల చావుగ్గూడా నువ్వే కారణం. నువ్వో ఖూనీకోరువు. (ఆ.పి.:143)

ఖైంచీ: అన్య.నా. = కత్తెర. ఆ తమలపాకుల బొత్తిపై ఒక ఖైంచీ– కత్తెర కూడ ఉండేది. (స.హై.: 42)

ఖైద్‌ఖానా: అన్య.నా. = కారాగారం. వాళ్ళు గిన రిపోర్ట్ ఇస్తె పోలీస్ గిరిఫ్తార్ చేసి ఖైద్‌ఖానాల పెడ్తది. (స.హై.:43)

ఖైరాతీ: అన్య.వి = దానానికి సంబంధించిన భిక్ష. నెమలి పింఛాల వింజామరలతో భక్తుల శిరస్సులను స్పర్శిస్తూ ఖైరాతీలు అడుగుతున్నరు. (స.హై.:157)

ఖైరియత్: అన్య.నా. = క్షేమం. గామం సివార్‌పై కావల్కర్ గస్తి తిరుగగ తమామ్ ఖైరియత్. (చి.దే.:29)

ఖోల్ దేవ్: అన్య.క్రి. = విప్పడం. ఖోల్ దేవ్ ఆజ్ఞాపించాడు అమీను. (చి.దే.:76)

ఖతల్ ముకదామా: అన్య.నా. = ఖూనీ కేసు. నువ్వు–బాజాబ్తా ఖతల్ ముకదామా నడుస్తుంది. (చి.దే: 70)

గంగడోలు: నా. = ఎద్దు మెడ కింది తోలు భాగం. పయ్యదాని గంగడోలు మీన, ముఖంమీన బట్టతనమున్నది. (కొలిమి.:52)

గంగల కలిసిపోద్ది: క్రి. = వృధా అయిపోతుంది అనే అర్థంలో ఈ ప్రయోగం. దినాలు బడ్డకొద్ది రంగు పోద్ది... రంగుబోయిందా గింత కట్టం గంగల కలిసిపోద్ది. (కొలిమి.:121)

గంగాలం: నా. = నీళ్ళకోసం వాడే ఇత్తడి పాత్ర. మొగులు కడిగిన గంగాలం తీర్గున్నది. (కొలిమి.:97)

గంజి: నా. = అన్నం ఉడికిన తర్వాత వంచిన మిగిలిన నీటిని గంజి అంటారు. దీనిలో కొంత ఉప్పు వేసుకొని తాగుతారు. కలోగంజో తాగి బతుకుతన్న...(కొలిమి.:84)

గంటె: నా. = గరిటె. ఒక పద్ధతి ప్రకారం పొయ్యికట్టెలు, కారం, గంటెలు మొదలగు వంట సామానులతోటి నిరాయుధులైన సత్యాగ్రహులపై దాడి చేసి తీవ్రంగ కొట్టినారు. (స.హై.:154)

గండాన పుట్టినవ్: క్రి. = ఒకరి జన్మ వేరొకరికి ప్రమాదంగా, ఇబ్బందిపెట్టేదిగా పరిణమిస్తే ఇలా తిడుతుంటారు. సీ, సిగ్గులేని పుటుక. నా గండాన పుట్టినవ్. (కొలిమి.:135)

గండ్ల: సర్వ. = అందులో. గండ్ల పంజేస్తడు (ఆ.పి.:09)

గంతగనం: సర్వ. = చాలా. గంతగనమని గొడ్తరా" కక్కని ఈపిమీన అంతేసి దద్దు పొంగి సిట్లి నువ్గొట్టిన కట్టెకంటిన రక్తమన్నా తుడ్సుకోరాదయ్యా!. (కక్క:11)

గంతటోడు: సర్వ. = అంతటివాడు. గంతటోడు పండ్లంతోని తన్నులు తిన్నడు. (కొలిమి.:63)

గంతట్నే: సర్వ. = అంతలోనే. గంతట్నె వో పోరడుర్కి పుట్టమన్నుకాడ మనోల్లను బగ్గ గొడ్తుంద్రు కొందరి తల్కాయలు బగిల్నయ్ రక్తం రక్తమైంది పుట్టమన్ను అన్జెప్పంగనె. (కక్క:62)

గంతే: సర్వ. = అంతే. గంతే నీ బాంచలం. (అడవి:62)

గందుకనే: సర్వ. = అందుకే. గందుకనే నూర్రాపాలు పంపుతనంగ సెయ్యంగ... (కొలిమి.:115)

గంపల్త: నా. = గంపలతో. కాయ సిన్నగుంటది, గంపల్త దెచ్చిఏసిన్రు కాపులు. (ము.ప.:139)

గచ్చు: అన్య.నా. = సిమెంటు నేల. ఆ తర్వాత స్నానానికి బావి గచ్చుమీద కూచుంటే బావిలోపల సగం నీళ్ళు కల్లాస్. (స.హై.:203)

గజల్: అన్య.నా. = స్త్రీలతో సరససల్లాపాలు. అనేక ఉర్దూ గజల్స్, తన ఇంగ్లీషువ్యాసాలను ఆశువుగ వినిపించెటోడు. (స.హై.:137)

గట్క: నా. = జొన్నలతో తయారు చేసిన అంబలి. నీ యవ్వా! గంత గట్కెత్తవేమో అని వొచ్చిన ఎయ్యవా. (కక్క:13)

గట్కోను: క్రి. = కోరుకొను, మద్ధతు తీసుకొను. సార తున్కలకు పెద్ద మద్సులను గట్కోని ఒప్పుని తప్పని తప్పుని ఒప్పని పెద్దబల్గం పాపం గట్కొనుడాయె. (కక్క:48)

గట్ల: సర్వ. = ఆ విధంగా. కాలం సీకేసిన బొక్కతీర్గ గట్ల నడుత్తన్నతని పేరు నర్సింహం... (కొలిమి.:52)

గడగొయ్య: నా. = ఎడ్లబండి సంబంధిత భాగం. గడగొయ్యల్తోటి బిర్జాలు బగ్లగొట్టి మొకం గుర్తు బట్టకుంట జేసింద్రు. (కక్క:48)

గడబడ: అన్య. = గొడవ, గందరగోళం. స్కూలు లోపల గడబడ అవుతుందని తెలిసి లాఠీలు తిప్పూతూ లోపలికొచ్చినారు. (స.హై.:39)

గడి: అన్య.నా. = దొర నివాసం ఉండే ఇల్లు. ఇది చాలా విశాలమైన గదులతో నిర్మితమై ఉంటుంది. దూరంగ దొర గడి కనపడ్తంది. (కొలిమి.:73)

గడిసేపట్ల: నా. = కొంచెంసేపటిలో. గడిసేపట్ల అంతా ఆరామయితది అంటు గ్లాసు నింపి ఇచ్చాడు. (అడవి:88)

గడువు: నా. = సమయం. అయితె గది ఎక్కువరోజులు గాదు గడువు ఎన్నుకునటాన్కి ఆర్నెల్లు ఉండెగది. (కక్క:91)

గడ్డపార: నా. = భూమిని తొవ్వడానికి వినియోగించే పొడవాటి ఇనుప సాధనం. ఒకడు గడ్డపారందుకొని పోటుపోటుకు మూలుక్కుంట తవ్వుతండు. (కొలిమి.:55)

గడ్డపెరుగు: నా. = చిక్కటి పెరుగు. కొన్నేళ్ళ తర్వాత గడ్డపెరుగుతో తృప్తిగా భోంచేసింది అనుపమ (ఆ.పి.:15)

గడ్డాములు: నా. = గడ్డివాములు. వాండ్ల గుడిసెలు, వాండ్ల మంచెలు, మంచినీలకుంట, ఇప్పపూసెట్లు, గడ్డాములు–అన్ని సూస్తుంటె, ఆణ్ణే మంచిగుంట దనిపించింది, సెంద్రయ్యకు. (ము.ప.:56)

గడ్డి పంజ: నా. = పరిమిత గడ్డి కుప్ప. అగోదిగా గడ్డిపంజ కింద ఉంది బీడికట్ట అగ్గిపెట్టె. (కక్క:27)

గడ్డిగదరు: నా. = కలుపు మొక్కలు, అసలు పంట కాకుండా అనవసరపు మొక్కలు. కందిసేన్ల గుంట్క గట్టాలే గడ్డిగదురు బెరిగి మొల్క లేస్తలేదు మా పటేలు జూస్తుండేమో పో!. (కక్క:15)

గడ్ప: నా. = గడప. కక్కడు పొలిమెర దాటి ఊర్లెకొచ్చిండు. గడ్పదాటి ఇంట్లో కొచ్చిండు. (కక్క:26)

గడ్బడు: అన్య. = అల్లరి. ఇంగ గడ్బడుజెయ్యొద్దు కూచోండి. (ఆ.పి.:25)

గతి: నా. = లేమిడి, స్థితి, బీదస్థితి, గమనం, చలనం. ఇనకబోతె ఎట్లార! మనగతి గానిగతి వొక్కటేనాయె. (కక్క:41)

గత్తర: నా. = కలరా. ఓ గత్తర పోరి గిప్పుడు జెప్పొచ్చినవా లేదా. (కక్క:50)

గత్తి: అన్య.నా. = గస్తి, కాపలా. ఆకసంల గద్దోటి గత్తి తిరుగుతంది... (కొలిమి.:60)

గదాంట్ల. సర్వ. = అందులో. గదాంట్ల దొరలు, పాలేరోల్లు, సిన్నరైతులు అందరత్తంద్రు. (కొలిమి.:118)

గద్దరాంచి: క్రి. = గద్దించి/బెదిరించి. మల్ల పీక్కపోనచ్చిన నువ్వెవనివిరా అని గద్దరాంచి కరంటాయినకెల్లి ఉరికిండు. (కొలిమి.:57)

గద్దువ: నా. = గదువ. రెండు పచ్చాలుగ సీలిపోయిన గద్దువ. (కొలిమి.:75)

గద్దె: నా. = పీఠం. నెహ్రూ ప్రభుత్వం పోలీస్ యాక్షన్ జరిపించి నిజాంను గద్దె దించి జె. ఎన్. చౌదరీ మిలటరీ గవర్నర్‌గ ఒక పౌరప్రభుత్వాన్ని ఏర్పరచింది. (స.హై.:31)

గనకారాలు: నా. = ఘనకార్యాలు, మంచి పనులు(వ్యంగ్యంగా చెడు పనులు). మాదెబ్బలింక మాన్నెయ్య ఇంగజూడు గీ కంతులు బట్టలూడ దీసి సూయిస్తుండంగనె రత్తంమీదున్న పోరగాండ్లు పటేలు జేస్న గనకారాలు అద్గుడు మొదల్బెట్టింద్రు. (కక్క:87)

గన్నేండ్లబట్టి: నా. = అన్ని సంవత్సరాలనుంచి. గన్నేండ్లబట్టి సేతసెత్తంటే మిగిలింది గ రెండు బక్కలు... (కొలిమి.:53)

గన్పెడ్త: క్రి. = కనిపెడత, చూస్త. యే పదిమందిల పని ఆడ్కుంట పాడ్కుంట జెయ్యొచ్చు నువ్వు జెప్పినంకేందే నేను గన్పెడ్తలే! ఇగ బొయ్యిరా తాత. (కక్క:33)

గప గప: నా. = తొందర తొందరగా. ఆకలిగొన్న కుక్క గపగపదిని తలదెగిన కోడికంటెక్కువ కిందికి మీదికెగిరి కయ్యి కయ్యి మొత్తుకొని సచ్చింది. (కక్క:107)

గప్‌చుప్: నా. = నిశ్శబ్దం. ఏందయ్య జరిగిన దాని దిక్కెల్లి ఒకరు కూడా మాట్లాడరేంది గట్ల గప్‌చుప్‌మని ఉన్నరేంది. (వొయినం:127)

గప్పాలు:  నా. = అధిక ప్రసంగాలు. ఇష్టం లేకపోతే క్లాసులకు హాజరు కాకుండా చెట్ల కింద కూచుని దోస్తులతో గప్పాలు కొట్టొచ్చు. (స.హై.:02)

గప్పుడనంగ:  సర్వ. = చాలా సేపటినుంచి. గప్పుడనంగ మత్లబ్ జేస్తే గిప్పుడొస్తారూ..(కక్క:90)

గప్పుడెట్ల:  సర్వ. = అప్పుడెలా. మరి గప్పుడెట్ల అని తన అనుమానం వ్యక్తపరిచాడు ఫక్రు. (అడవి:67)

గబ గబ:  నా. = తొందరగా, వెంటనే. సీర సుట్టుకొని గబగబ ఇంట్లకురికింది కలెమ్మ. (కక్క:16)

గబిక్కున:  నా. = శబ్దంతో హఠాత్తుగా. ఎంతలేపిన లేస్తలేదు కుండతో కుండెడు నీల్లు గుమ్మరిచ్చిండ్రు. గబిక్కిన లేసిండు. (కక్క:45)

గమండి:  నా. = పొగరు, అహం, బలుపు, మదం. గాంధచ్చి సవరాజ్జెమన్న కాన్నుంచి గమండి పెరిగిపోయింది. (కొలిమి.:138)

గమ్మతి:  నా. = తమాష. సిందోళ్ళు ఒచ్చినప్పుడు తేగమిచ్చేది ఆల్లు బాగోతాంలాడ్దురు గమ్మతిగ పుట్టి పందుమొద్లు ఇప్పుడాడదెద్దుం (కక్క:118)

గయ్య గయ్య:  నా. = కోపంతో గయ్య గయ్య అరవటం. అరే గయ్య గయ్య వొర్లుడు గాద్రా వొక్కొక్క లందర్కి సమజ్జయ్యేటట్టు నిలబడి జెప్పురి. (కక్క:92)

గయ్యన్నిటికి:  సర్వ. = వాటన్నిటికి. గయ్యన్నిటికి ఎన్నో అయిమూలలుండచ్చు. (కొలిమి.:80)

గయ్యాళ:  సర్వ. = ఫలానా రోజు. పోయేనకేయే పోకు జెల్దిరా అపమగు సుపమగు నామాటినయ్య తాళ్ళల్ల కల్లుతాగి తాళ్ళవొనముల్నే పండుకునేవు. గయ్యాళ గట్లనే జేత్తివి. (కక్క:104)

గయ్యినేడ్సిండు:  క్రి. = బోరున ఏడ్చాడు. ముసలమ్మ పీన్గెన్జూసి గయ్యినేడ్సిండు. (కక్క:7)

గయ్యే:  సర్వ. = అవే. గయ్యే బురుద మడుగులు... (కొలిమి.:71)

గరం గరం:  నా. = వేడి వేడి/కోపంగా. రెడ్డిగారు గడీకి తిరిగి వచ్చారు. గరం గరంగా. (చి.దే.:23)

గరికపోస:  నా. = గడ్డిలో ఒకరకం గడ్డిపోచ. దరిదాపుల గరికపోస సుత లేనట్టుగ తోసింది. (కొలిమి.:125)

గరిగెముంతలు:  నా. = వివాహ సమయంలో ఉపయోగించే మట్టి ముంతలు. ముగ్గురు ముత్తైదులొచ్చి, అవసలాయన ఇంటికి బోయి పుస్తె, తంబలాయనింట్లకెల్లి బాసింగాలు బాజాల్త తెచ్చిన్రు. (ము.ప.:91)

గరిసెల:  నా. = ధాన్యాదులు నిలువచేయుటకు ఉపయోగించు గది, లేదా తీగలతో అల్లిన గుమ్మి, గాదె. ఒకానొక ధాన్యపుకొలత, ఆరువందల కుంచముల పరిమాణము. బాలమల్లా! గీ అడ్లు ఎండబోపిచ్చి గరిసెల బోపియ్యి... లేకుంటె ముక్కి అనుకున్న ధర పడది. (కొలిమి.:122)

గరీబోళ్ళం:  అన్య.నా. = పేదొళ్ళం. మేం గరీబోళ్ళం. (ఆ.పి.:80)

గర్గెడాకు:  నా. = వైద్యానికి ఉపయోగపడే ఒక రకమైన ఆకు. గుంట గర్గెడాకుతోటి గాయాన్కి కట్టుగట్టిండు ఇంటికిరాంగనె సెప్పులిడ్సి గల్మల్ల తొక్కులాడ్తుండు. (కక్క:12)

గర్ర:  నా. = గర్వం. పటేల్ని జూస్న అమీన్సాబ్ సలాం గొట్టిండు సలాం గొడ్తుంటె జూస్న పటేలుకు లోపల కొద్దిగ గర్ర బెర్గింది. (కక్క:77)

గలం: నా. = గనుమ, కడప/ద్వారం. గలంల కొచ్చినంక పిల్లను, పిలగాన్ని ఒక్కతా నుంచి, మిత్తిదీసి, పిల్లను పొత్తొల్లె కట్టిపిచ్చి లగ్గంమీద కూసుండవెట్టిన్రు. (ము.ప.:91)

గలాయించలేదు: క్రి. = కరిగించలేదు. సునార్లు సోనా గలాయించలేదు. (చి.దే.:29)

గలాయించు: అన్య.క్రి. = దొంగిలించు. ఏం బ్రహ్మయ్య! దొంగ సొమ్మేమన్న గలాయిస్తున్నవా. (చి.దే.:18)

గలీజు: అన్య.నా. = అపరిశుభ్రంగా. గిప్పుడేం జెయ్యలినే అందరు నన్ను గలీజుగా సూస్తుండ్రు. (వొయినం:175)

గలుక్కుమను: క్రి. = బాధ కలుగు. పెద్దమాద్గోన్కి సదాట్ల ఓ తాడొదిల్పెడ్తమ్ పెండ్లీలకు సావులకు ముందు గలుక్కుమనేది! (కక్క:82)

గల్మల్ల: నా. = గడపలో. గుంట గర్గెడాకుతోటి గాయాన్కి కట్టుగట్టిండు ఇంటికిరాంగనె సెప్పులిడ్సి గల్మల్ల తొక్కులాడ్తుండు. (కక్క:12)

గల్లపెట్టె: నా. = వ్యాపారంలో వచ్చిన డబ్బుల్ని దాచుకొనే పెట్టె. కోమటాయినెకంటె తెల్లారిలేత్తెనే గల్లపెట్టె సదురుడాయె. (కొలిమి.:91)

గల్లా: నా. = మెడపై ఉండే చొక్క భాగం. గల్లా పట్టి గుంజి కొట్టిండు నన్ను. (చి.దే.:41)

గల్లిలు: అన్య.నా. = వీధులు. గ్గా ఇల్లు శాన దవ్వున్నది. గల్లిలు గిట్ట నడ్సుకుంట బోయెవరకు శాన యాష్టొచ్చింది. అందు కోసానికె, ఎన్నడన్న అక్క, బావ యాదొచ్చినగాని ఆదిక్కుకు బోడు లచ్చయ్య. (ము.ప.:30)

గవరిమెంట్: అన్య.నా. = ప్రభుత్వం. గవరిమెంటు నాలంజెపియి జేత్తదని. (కొలిమి.:57)

గవా: అన్య.నా. = సాక్ష్యం. ముంగల గిరఫ్తార్ చేసి హవాలాత్ల పెడ్త. ఊళ్ళనుంచే గవా పుట్టిస్త అని వికటంగా నవ్వాడు అమీను. (చి.దే.:70)

గవిడి బర్ర: నా. = గేదెల్లో మేలురకమైన జాతి. ఇది పాలు ఎక్కువగా ఇస్తుంది. దొర గవిడి బర్రె పొడిసి సంపిన సాంబడు. (కొలిమి.:130)

గవులు గొట్టడం: నా. = దుర్వాసన వేయడం. నీయవ్వ! మాదిగిండ్లన్ని ఎన్నడో మురిగిపొయి గవులు గొడ్తన్నయ్... (కొలిమి.:136)

గసంట: నా. = కొద్ది దూరం. గసంట బోంగనే ఏడ్పు ఇనుబడుతుంది. సప్పుడు జెయ్యకుంట కందిలి సుట్టుగుడ్డ గట్టి పోయి సూసెటొర్కు. (కక్క:114)

గసొంటి: సర్వ. = అటువంటి. కనుసూపి అందేదాక పరుసుకొనున్న సేండ్లన్ని మనుసు కురిసి బూడుది రంగుల కనిపిత్తన్నయ్....గసొంటి బూడ్దిరంగు... (కొలిమి.:51)

గస్తీ: అన్య.నా. = పహరా, కాపలా. సంఘ సభ్యులిప్పుడు ఊర్లె రాత్రికి గస్తీదిరుగుతున్నరు. (ఆ.పి.:119)

గాటు: నా. = పశువులకు గడ్డి వేసే స్థలం. ఊరికి ఎడ్లబండిని దోల్కపోయి ఎడ్లను గాట్లె కట్టేసి సందల బడంగ ఇంటికి బోయిండు కక్కడు. (కక్క:23)

గాడ: సర్వ. = అక్కడ. అసలు కిటుకు గాడున్నది. (కొలిమి.:81)

గాడగింత: సర్వ. = అక్కడ కొంచెం. ఇయ్యాలొక్కాడికి గాడగింత పనుంటే బొయిన ఈ ఒక్కసారి సుత్తాయించుకొమ్మని బత్లాడిండు. (కక్క:15)

గాడికెల్లి: సర్వ. = అక్కడినుండి, అమ్మను సూస్తనే సెంద్రయ్య పారొస్త మనుకున్నడు. కాని సూస్తనే అట్ల పారొస్తే, దోస్తులంత నగుతరుగద! అందుకోసానికె, గాడికెల్లి పోకుంట దోస్తుల నడుమకు దూరి కూసున్నడు. (ము.ప.:11)

గాడిదాక: సర్వ. = అక్కడి వరకు. ఎప్పుడన్న గాడిదాకచ్చిపోర నర్సిమ్మ. (కొలిమి.:106)

గాడు: సర్వ. = వాడు. గదే లేకుంటే గాడెందుకెగురుతడు. (కొలిమి.:81)

గాడుపు: నా. = గాలి. గాడుపు అచ్చేది రాక తనతోని మబ్బుల తీసుకత్తంది. (కొలిమి.:148)

గాడ్దాక: సర్వ. = అక్కడివరకు. గాడ్దాకబోయి సప్పట్లేసి రొండుపాటలు పాడొత్తగా పెద్ద దూగుట్ల బువ్వ కూరుంది కడుపునింద తిను. (కక్క:97)

గానా బజానా: అన్య.నా. = పాట, మేళం. జర్ర గానా బజానా ఉండాలే ఊళ్ళ అన్నాడు పటేల్ నిజామొద్దీన్. (చి.దే.:26)

గానుగెద్దు: నా. = గానుగు తిప్పే ఎద్దు. గానుగ అంటే తిలలనుంచి నూనెను తీసే యంత్రం. మల్ల గానుగెద్దుకు గంతలు కట్టబడేయి. (కొలిమి.:139)

గాన్కొక: సర్వ. = అతనికి ఒక. గాన్కొక ముచ్చెట్జెప్పేదుంది. ముడ్డికింద గొంగడేస్కోని గూసుండు బిచ్చం. (కక్క:4)

గాబరా: అన్య.నా. = భయం, కలవరం. గాబరాగా నలుగురిని పిలిచినం. (ఆ.పి.:76)

గాయింత: సర్వ. = ఆ మొత్తం, అంత. గాయింత దానికే కిందమీదయి ఉబ్బిపోయి మళ్ళింకేం చెయ్యాల్నో ఎరుకలేక నిలబడ్డడు. (కొలిమి.:58)

గాయిగాయిజేసి: క్రి. = తొందర తొందర చేయడం, కిందమీద చేయడం, ఉల్టా పల్టా చేయడం. లేనిపోని నిందలేసి, గాయిగాయిజేసి... (కొలిమి.:98)

గాయినా: సర్వ. = ఆయననా. షేకెదారు అంటే ఓ గాయినా అంటరు... (కొలిమి.:55)

గారడీ: అన్య. = మాయాజాలం. మరికొంత మంది తమ చినపిల్లలతో డప్పులు కొట్టుకుంట గారడీ చేస్తున్నరు. (స.హై.:156)

గారవాల: వి. = ప్రేమ గల, గారాబం. ఎంకీ అని గరవాల పిలుపు పిలిసిండంటే ఏందో మూడిందన్న మాటే. (కొలిమి.:84)

గాలంసువ్వ: నా. = చేపలు పట్టే సాధనం. ఇది కొండి ఆకారంలో ఉండి పొడవాటి దారాన్ని కల్గి ఉంటుంది. తూమ్కీన మీసాలు మొలువని పిలగాడు గాలంసువ్వ పట్టుకొని నీల్లమీని బెండు మునుగాతేల గాభరా పడిపోతండు... (కొలిమి.:82)

గాలిచ్చు: క్రి. = ధాన్యాలలోని చిన్న రాళ్ళను వేరు చేయడానికి నీటిలో గాలించడం, ఓడ్చడం. సాట దీస్కోని బియ్యం జెర్గి గాలిచ్చింది లింగమ్మ రాజేస్నపొయి మీద బియ్యం కుండ బెట్టిండు. (కక్క:37)

గాలిపంఖ: నా. = గాలి వీచే ఫ్యాను. ఓ పోలీసు గాలిపంఖ దెచ్చి పెట్టిండు. (కొలిమి.:104)

గాల్లీలు: సర్వ. = ఇరుగు పొరుగువాళ్ళు. మిట్టమద్దెనం నట్టెండాయె! గాల్లీలు సుట్టుజేరి. (కక్క:3)

గాల్లెమ్మట: సర్వ. = వారి వెంబడి. గాల్లెమ్మటె ఉన్న పటేలు గొల్లోల్లకు నాల్గుగొర్లు ఎద్గొస్తుంటె కండ్లు కన్పడ్తలెవ్వా గాడు నా దగ్గరెంతరా గీ నాత్రె గొల్లిండ్లమీన బదుండ్రి. (కక్క:94)

గావరగావరగ: నా. = అడ్డదిడ్డంగ. వాడు కింద నుండి ఆమ్మో అమ్మో అని గావరగావరగ ఒర్లుతున్నడు. (స.హై.:46)

గావరయితడు: వి. = ఒళ్ళు తిరగటం, గాబర కావటం. గింత మందిని సూత్తే గావరయితడు... (కొలిమి.:126)

గావుపట్టడం: క్రి. = మేక, గొర్రె మొదలైన వాటి మెడకొరికి చంపడం. పంబాలోడు గొర్రెపిల్లను గావుపట్టినట్టు... (కొలిమి.:180)

గాశారం: నా. = అదృష్టం. ఇయ్యేడు గాశారం మంచిగ లేదు. (కొలిమి.:141)

గాశి/కాశి: క్రి. = వండి (కాగబెట్టడం. తెల్లారితె బెత్తారం పజ్జొన్నలిసిరి కలడ్గు నీల్లతో ఎసరు బోశిగట్క గాశి కంచమ్ల ఉల్లిగడ్డ బిస్కి కొడుక్కి కంచెడ్తొ కంచెడు తాగించి మిగిలిన గట్క గుజ్జగ బిస్కి సద్దిముంతల బోశి ఉట్టిమీది కెక్కించింది కలెమ్మ. (కక్క:25)

గాసం: నా. = ఆహారం. ఏందిరో నెల నెలకు గాసం గొల్సే ఆసామివైతిని. (కక్క:11)

గాసిప్పునింద: నా. = ఆ చిప్పునింద. ఏందె ముత్తాలు! అట్ల ముచ్చటసూస్తున్న పన్లన్ని మంచిగ సూస్తుంటె. గాసిప్పునింద కండెలువట్టి ఇయ్యరాదె అన్నడు బావనారుశి. (ము.ప.:28)

గాసులైటు: అన్య. = గ్యాసులైటు (గ్యాసు ద్వారా వెలిగే దీపం). గాసులైటు ఎల్తురు జెర తగ్గుతుంటె, ఎందోసలా లెక్కనుంటె, దాన్ని పట్టుకోని దబ్బదబ్బ కొట్టిండు. ఎల్తురు ఎన్నెలలెక్కనే అయింది. వాండ్ల ముకాలు ఎన్నముద్దలు తిన్నలెక్క అయినయి. (ము.ప.:52)

గింత పొద్దున: సర్వ. = ఇంత ఉదయమే. గింత పొద్దున మా స్కూలుకు ఆడమనిషెందు కొచ్చిందా అనుకుంటున్నా (ఆ.పి.:22)

గింత: సర్వ. = ఇంత. (ఆ.పి.:07)

గింతంత: సర్వ. = కొంచెమంత. గింతంత పోరగాండ్లె పెద్దోండ్ల మాటినకుంటె, ఇగ ఇనెటోడెవడు ఇట్ల ఇనకుంటనేపోతె, ఇగ థోడందినాల్ల సాలోడంట మిగుల్తడా, ఊర్ల. (ము.ప.:22)

గింతట్లనే: సర్వ. = ఇంతలోనే. ఈ గొండ ముండాకొడుకులు గీడేన్నో గింతట్లనే ఆ సెట్లు పెంచుతున్నరు. (అడవి:100)

గింతప్పటినుంచి: సర్వ. = చిన్నప్పటినుంచి. పుట్టినన్క గింతప్పటి సంది సాలోండ్ల మంత ఈ పన్ల సస్తేన్నే ఉన్నం. (ము.ప.:33)

గింతేళ్ళ: సర్వ. = ఇంతవేళ. గింతేళ్ళయింది పండుకోక యింకేం జేస్తున్నవు యింట్లకు రా. (వొయినం:46)

గిచ్చు: క్రి. = గిల్లు. గాయనె ఊకె నన్నె పిర్రమీన గిచ్చుతుండు ఊకె గిచ్చొద్దన్న. ఇంకెక్వ గిచ్చబట్టిండు...(కక్క:64)

గిటు గుంజ్కరార్రి: క్రి. = ఇటువైపు లాక్కొని రాండి. దాన్ని కలెమ్మనిటు గిటుగుంజ్కరార్రి. (కక్క:20)

గిటువిల్వు: క్రి. = ఇటువైపు పిలువు. కక్కన్ని ఇన్ని పైసలెక్కడ్వి ఏడాదు గిటువిల్వు. (కక్క:31)

గిటొంకల: సర్వ. = ఇటువైపు. నా పెద్ద కొడ్కు ఆగమయ్య నెత్తి నిత్తుల్బడంగనే పెండ్లాన్దీస్కోని పట్నం బోయి గిటెంకలొత్తలేడు. (కక్క:3)

గిద్దెడు: నా. = పదహారు కిలోలు. గీ బూములన్ని గుంజుకుంటరే గందుకని మీరాకల్తోటి జస్తున్న గిద్దెడు నూకల్బెట్టినా పాపమే!. (కక్క:77)

గిన్నాండ్ల రోజులా: నా. = క్రితం రోజులు కావు. గా సర్కారోండ్లు వొచ్చేదుంది గిన్నాండ్ల రోజులా! మీ లెక్కనే సర్కారోండ్లు గూడ దెల్విగండ్లోళ్ళయింఁడు. (కక్క:88)

గిప్పటి: సర్వ. = ఇప్పటి. గిప్పటి పులిపేరు ప్రతాపరెడ్డి. (కొలిమి.:75)

గిప్పటినుంచి: సర్వ. = ఇప్పటినుంచి. "ఇంగ బోయిరా తాత నాకెవలుంఁడే! గిప్పట్నుంచి నువ్వేనాకు దిక్కు" కండ్లగుంట నీల్లు బెట్టిండు కక్కడు. (కక్క:33)

గిమ్లాడ్నా: క్రి. = గింజుకొను, ఆరాటపడు, బతిమిలాడినా. గాండ్లు ఎంత గిమ్లాడ్నా గాల్లకా పద్విరాదు. (కక్క:91)

గియ్యన్ని: సర్వ. = ఇవన్నీ. గియ్యన్ని సూసుకుంట ఇగ జెప్పుదామని ఎదురు సూత్తన్న నర్సింహం... (కొలిమి.:66)

గియ్యాల: సర్వ. = ఈ రోజు. నిన్ను నమ్ముకున్న నర్సన్నుకు గియ్యాల కట్టాలచ్చినయ్. (కొలిమి.:60)

గిరఫ్తార్: అన్య.నా. = అరెస్టు. ముంగల గిరఫ్తార్ చేసి హవాలాత్ల పెడ్త. ఊళ్ళనుంచే గవా పుట్టిస్త అని వికటంగా నవ్వాడు అమీను. (చి.దే.:70)

గిరాకీ: అన్య.నా. = ఒక వస్తువుపట్ల వినియోగదారుడికి ఉన్న ఆసక్తి. గిరాకీలను పిలుస్తున్నరు. (స.హై.:118)

గిరిక: నా. = బావిలోంచి నీళ్ళు తోడటానికి ఉపయోగపడే సాధనం (చక్రం). ఇనుప బొక్కెన చప్పుడు, దాని గొలుసు, గిరిక చేసే వింతవింత చప్పుళ్ళతో గమ్మత్తుగ సంగీతాన్ని వింటూ వాడు ఛాను ఊదుకుంటూ, చప్పరిస్తూ గుటకలు మింగుతూ ఆనందిస్తున్నడు. (స.హై.:63)

గిరికీలు: నా. = పల్టీలు. ఎంత బాగుండదనుకున్నా సిగ్గు తోసుకొచ్చి పెదాల మీద గిరికీలు కొట్టింది. (ఆ.పి.:121)

గిరివి: అన్య.నా. = తాకట్టు. అమ్మ ధైర్యం చేసి తన చెవులకున్న వజ్రాల దుద్దులను గిరివి పెట్టమని బాపుకు అందజేసింది. (స.హై.:87)

గిర్దవార్: అన్య.నా. = రెవెన్యూ ఇన్స్పెక్టర్. ఒక గుర్రంపైన చౌకీదారు దారి చూపుతుంటే మూడు గుర్రాలపై అమీన్, సారేదార్, గిర్దావార్ కదలివచ్చారు. (అడవి:133)

గిర్ని: అన్య.నా. = ఏవైనా ధాన్యాలను పిండి చేసే మర. "అందులోంచి గిర్ని నడుస్తున్న చప్పుడు వినబడుతుంది" (ఆ.పి.:10)

గిర్వీపెట్టి: క్రి. = తాకట్టు పెట్టడం, కుదువ పెట్టడం. మూన్నెల్ల కింద గ సెక్క షావుకారికి గిర్వీ పెట్టి ఇంజను కూసుండబెట్టుకున్న బాంచెన్. (కొలిమి.:107)

గిల్ల: సర్వ. = ఇందులో. గిల్ల ఏం దాస్కునేది లేదు. (కక్క:19)

గిల్లిదండ: నా. = ఒకరకమైన దేశీ ఆట. చిర్రగోనె. గోలీలంటడు, గిల్లిదండంటడు, పతంగు లంటడు. (ము.ప.:86)

గివ్వారుదన్క: సర్వ. = కాలవాచి. ఇప్పటి వరకు. సూడు ఎవడన్న గివ్వారుదన్క మోట గట్టకుంటున్నడా (కొలిమి.:53)

గిసొంటి: సర్వ. = ఇటువంటి. గిసొంటి షేకెదార్లు దొరకింద సానమందున్నరు... (కొలిమి.:55)

గిస్తదు: క్రి. = గిచ్చుతాడు. నోరు మూస్తడు, గదువలు గిస్తడు, ఆ పిలగాడిగ తక్కువోడా (ము.ప.:11)

గీ భూమ్మీన: నా. = ఈ భూమ్మీద. గీబూమ్మీన గిన్ని కట్టాలొచ్చె! సెల్క సేలన్ని దిర్గి మాసెవ్వ ఇంకని జాగుందా ఏన్నన్న. (కక్క:12)

గీక్ మనకుంట: క్రి. = నిశ్శబ్దంగా ఉండటం. ముడ్డికింద గొంగల్ని దుల్పుకుంట ఊకుంట్రా లేదా అనంగనె అందరు గీక్ మనకుంట గూసుండ్రు. (కక్క:20)

గీడికొస్తిరి: క్రి. = ఇక్కడికి వచ్చారు. నాకెరుకలేదే... సెకెదారు గిన... తమరి కెరుక లేందేమున్నది... అయ్యుంటెనే గద తమరు గీడికొస్తిరి... (కొలిమి.:111)

గీనడీడుల: నా. = ఈ నడి వయసులో. గీనడీడుల పదేండ్ల బిడ్డను బెట్టుకొని పరాయి ఆడదాన్ని ఇగ్గి ఖరాబు సేసిన్నని ఖరాఖండిగ తీరుపు సెప్పిండ్రు. (కొలిమి.:95)

గీన్మీద: సర్వ. = ఇతని మీద. వోదినం ఎల్లయ్య కలెమ్మ ఇంట్కి రావడం కంటబడ్డది ఆగమయ్యకు ఇదే సంయం గీన్మీద బద్నామేశి పాపమంటగట్టి... (కక్క:18)

గీమాలడం: క్రి. = బతిమిలాడటం, వేడుకోవడం. మూన్నెల్లబట్టి కడుపుకు సాల్తలేదని గీమాలిన... (కొలిమి.:136)

గీమాలుడు: క్రి. = అడుక్కోవడం, బతిమిలాడటం. ఇంకోవేపు గీమాలుడు. (కొలిమి.:76)

గీమె: సర్వ. = ఈమె. ఇగో... గీమె కొత్త ఆడసారట... (ఆ.పి.:20)

గీయన: సర్వ. = ఈయన. గీయన మన విఠల్ సేఠ్ సుట్టం. (అడవి:36)

గీయాల్లకే: సర్వ. = ఈ సమయానికే. గట్లనా! గంటల సంగతి నాకు దెల్వదుగానీ, నేను రోజూ గీయాల్లకే వచ్చి ఊడ్చి పోతా! (ఆ.పి.:19)

గీయించుకుండ్రు: క్రి. = గీయించుకున్నారు. కుంటకాడికి బోయి బట్టలు పిండుకోని...కక్కదు ఆగమయ్య నెత్తిగుండ్లు గీయించుకుండ్రు. (కక్క:8)

గీలపస్కం: సర్వ. = వారి పక్షం, వారి బుద్ధి. గీలపస్కం ఏందో తెల్వదు గాల్ల బూమిల తాళ్ళున్నయ్. (కక్క:81)

గుంజ: నా. = పందిరికి స్తంభంగా ఉపయోగపడే పొడుగు కర్ర. గాదియ్యకుంటె మేం గుంజ్కొచ్చి గుంజకు గట్టేత్తమ్ అన్జెప్పిన ఇన్లేదు ఆడిబిడ్డలు. (కక్క:65)

గుంజాటన: క్రి. = భిన్న ఆలోచనలతో సతమతమవడం. అనుకుతన్న కాల్లతోని అడ్డకుప్పసుట్టు దిరిగిండు... మనుసుల గుంజాటన. (కొలిమి.:133)

గుంజాయిష్: అన్య. = సర్దుకుపోవడం. పకీరుతాత ఇగ వొక్కేడైతే మాద్గిర్కం వొతను వొంతు బోతది గీ మేకపిల్లలను పెద్ద జేత్తే పొల్ల పెండ్లికి ఆసరైతయ్. (కక్క:42)

గుంజి గుంజి: క్రి. = లాగి లాగి. సంసారాన్ని గుంజి గుంజి బొమ్మేడాకోలె పండుబండి నుల్క మంచమెక్కింది. (కక్క:3)

గుంట: నా. = ఎకరానికి 40 గుంటలు. నా బూమి కౌలు కింద కౌలుకిందని కమ్మరామయ్య రొండుగుంటల బూముంచి అంత గుంజుకుండు. (కక్క:124)

గుంటలు: నా. = గుంతలు. మొన్న మీరు జెప్పినట్టేపోయి కలిసిన మేం పోడుజేసిన తాటనే గుంటలు తవ్వుకుంట కనిపించిండు. (అడవి:87)

గుంట్క: నా. = కలుపు తీసే, విత్తనాలు నాటడానికి వాడే సాధనం. తెప్పున తెల్లారిందని ఆందెం సేల గుంట్కలు గట్టాలే షేర్దారు కన్న తిట్లు తిద్దర్రొని ఎవ్వరి జతెడ్లు గాల్లు గొట్కొని కాడి బుజమ్మీన బెట్కొని సెల్కలకు బోయింద్రు. (కక్క:45)

గుండిచెంబు: నా. = చిన్నమూతిగల ఇత్తడి పాత్ర, గుండ్రటి చెంబు. ఈలోగా లోపల్నుంచి ఒక దాసిది గుండిచెంబుతో నీళ్ళూ సబ్బూ తువ్వాలూ తెచ్చి అక్కడ పెట్టి వెళ్ళిపోయింది. (చి.దే.:14)

గుండెల దప్పులు గొట్టినయ్: క్రి. = భయపడ్డాడు అని చేప్పడానికి ఈ పలుకుబడి వాడుకలో ఉంది. (కొలిమి.:161)

గుండెల రాయిబడ్డది: వి. = అకస్మాత్తుగ ఏదైన వినకూడనిది వింటే, చూడకూడనికి చూస్తే మనుసులలో కలిగే భయం. (కొలిమి.:140)

గుండెల్గుద్దుకొని: క్రి. = గుండె బాదుకొని. కొడ్కు మీనబడి తల్లి గుండెల్గుద్దుకొని "మీయయ్యమ్మ ఇంగ మనకులేదు గొడ్కా..." ఏడ్పు ఉర్రగ్గెంది. (కక్క:7)

గుండ్రాయి: నా. = గుండ్రటి రాయి. ఏ ఒత్తున్నగని గీ గుండ్రాయి మీన గూసుందాం రా!. (కక్క:50)

గుండ్లు. నా. = తుపాకి గుళ్ళు. గుండ్ల దెబ్బలకు గాయపడిన ప్రజలు రోడ్డు మీదే గంటల తరబడి పడి అలమటించినారు. (స.హై.:121

గుండ్లు: నా. = గుండ్రంగా ఉండే బంగారు ఆభరణాలు. ఒకరోజు తల్లి మెడల ఉండే బంగారుగుండ్ల గొలుసు దొంగతనం చేసి ఇంట్ల నుండి మాయమైనాడు. (స.హై.:140)

గుంబజ్: అన్య.నా. = గోపురం. బిల్డింగ్ పై భాగంల పెద్ద ఆకు పచ్చగుంబజ్‌లు, వాతి కింద ఖురాన్ సూక్తులు. (స.హై.:69

గుడగుడ: నా. = ధ్వన్యనుకరణ పదం. వాటి గొంతుల గుడగుడ ధ్వనులు. (స.హై.:115)

గుడాలు: నా. = ఉడికించిన ధాన్యాలు. ఆ అన్నం ముద్ద నోట్లె పెట్టుకుంటే నోట్లె గుడాలు పోసుకున్నట్లు ఉండేది. (స.హై.:84)

గుడిసేపటికి: నా. = కొంచెంసేపటికి. గుడిసేపటికి తేరుకొని నిలబడి మొత్తుకున్నది. (కొలిమి.:54)

గుడుంబా: నా. = సారాయి. గుడుంబాను సారాయి బట్టీలల్ల రహస్యంగ తయారు చేసి విక్రయించే వృత్తిని స్వీకరించి రౌడీలుగ, మాఫియలుగ ముద్రపడి, పాలకులు, ఎక్సైజ్ శాఖ అధికారులు కోటీశ్వరులుగ, లక్షాధికారులుగ మారేందుకు నిచ్చెనమెట్లయినారు. (స.హై.:27)

గుడ్డ: నా. = బట్ట. గుడ్డ ఎట్లున్న పర్వలే! ఇల్లు ఎట్లున్న పర్వలే. కాని, బువ్వ మంచిగ లేకుంటెగిన, రెక్కల కష్టం సేస్టోడు బత్కలేడు. (ము.ప.:118)

గుడ్డేలుగు: నా. = ఎలుగుబంటి. తూరుపుదిక్కు గుడ్డేలుగులు దిన్నయ్. (కొలిమి.:121)

గుడ్చు: క్రి. = దగ్గరికి చేర్చు. తాళ్ళగీతబెట్టిన గౌండ్ల సాయన్న గొర్లదాయిప్పి గొర్రెపిల్లలను గుడ్సిన గొల్ల అయిలయ్య... (కక్క:89)

గుడ్లల్ల: నా. = కళ్ళల్లో. అప్పటికే రోగాలతో కుస్తీ పడ్తున్న నాయిన గుడ్లల్ల నీళ్ళు దిరిగినై. (ఆ.పి.:58)

గుడ్లు: నా. = గుడులు, దేవాలయాలు. 'కింద మైసరం'ల నవలింగాల గుడ్లులున్నయి. అనుమాండ్లు గుడున్నది. పంచలింగాల గుడ్లున్నయి. (ము.ప.:52)

గుడ్లురిమితే: క్రి. = కన్నెర్ర చెయ్యటం, కోప్పడటం. అక్కడేం పాతలవెట్టుకున్నవ్ అని చెల్లి గుడ్లురిమితే ఏంజెయ్యాలి (ఆ.పి.:113)

గుతుపకట్టె: నా. = బారెడు పొడవుండి చేతిలో సరిగ్గా సరిపోయేంత లావు కలిగిన గట్టికర్ర. ఇప్పటికైతె పండుకో... అనిసెప్పి గుతుపకట్టె భుజాన బెట్టుకొని ఇసారిచ్చుకుంట నర్సింహం పెరటికాడికి పండబోయిండు. (కొలిమి.:117)

గుదమ: నా. = చిన్న చెట్టు (పొద). ఇంగబా ఆ మంగగుదుమ సాటుకు దాస్కుందామని భూమికి అతుకున్నట్టు ఒంగి మంగగుదుమ సాటుకు కాపెడ్తున్నయ్. (కక్క:111)

గునాంచుకోవాలె: క్రి. = తెలుసుకోవాలి. గియ్యన్ని ఒకడు సెప్పేటివిగావు. ఎవనికాడు గునాయించుకోవాలె. (కొలిమి.:71)

గునుగు: నా. = ఒక రకమైన పూల మొక్కలు. ఈ గునుగు పూలను బతకమ్మ పండుగ సందర్భంలో బతుకమ్మను తయారుచేసేప్పుడు ఉపయోగిస్తారు. గునుగు గింజల్లు దూసి దంచుకొని అంబలి కాచుకొని తాగారు. (అడవి:152)

గునుసుకుంట: క్రి. = గునుగుతూ. తీడంగ తీడంగ గునుసుకుంట కంభాలు పాతురి. (కొలిమి.:57)

గుపిక్కున: నా. = అకస్మాత్తుగ. గుపిక్కున ఒడ్డుమీనికెక్కి ఏందెహె ఇప్పటి మాటేంది (కొలిమి.:58)

గుప్పు: క్రి. = విసురు, చల్లడం. కలెమ్మకడ్పు దద్దురం బుట్టి పెంటకుప్పకాడ్కి ఉర్కి పెంటంత మీద గుప్పుకొని నెత్తంత పీక్కొని కిందబడి బొర్లింది పిచ్చులు పిచ్చులు జేసింది. (కక్క:21)

గుబగుబ: నా. = ధ్వన్యనుకరణ పదం. నీల్లు వచ్చేప్పుడు, పొంగేప్పుడు వచ్చే ధ్వనికి అనుకరణ. ఎందుకనో సెంద్రయ్య కండ్లల్ల గుబగుబ నీల్లచ్చినయ్... (కొలిమి.:116)

గుబిక్కున: నా. = ధ్వన్యనుకరణ పదం. దూకేటప్పుడు చేసే ధ్వని లేదా అనుకరణ. నర్సింహం గుడి గోడమీన్నుంచి గుబిక్కున కింద దునికిండు. (కొలిమి.:73)

గుబులయి: నా. = బయపడి. లే, లే! అట్లంటలే! బావెన్నడు కొట్టలే! నిజమత్తా! ముత్తాల్కు గుబులయి అన్నది. (ము.ప.:26)

గుబ్బ: నా. = ఉబ్బినట్టున్నదాన్ని గుబ్బ అంటారు. ఎడమ సెంపమీద దెబ్బ తాకినట్టుగ గుబ్బ... (కొలిమి.:77)

గుమస్తా: అన్య.నా. = కింది స్థాయి ఉద్యోగి. షాపు గుమస్తా సాదరంగా ఆహ్వానించి పై అంతస్తుకు తీసుకెళ్ళాడు. (ఆ.పి.:132)

గుమిగూడారు: క్రి. = గుంపు అయ్యారు. ఊరంతా గుమిగూడా రక్కడే. (ఆ.పి.:144)

గుమ్మమ్ల: నా. = గుమ్మంలో. లచ్మయ్య గుమ్మమ్ల కాలు వెట్టిండు. బావ మొగ్గం నేస్తుండు. (ము.ప.:30)

గుమ్మి: నా. = ధాన్యాలను నిలువ ఉంచుకోవడానికి అల్లిన పెద్దగంప. దీన్ని వివిధ చెట్ల తీగలతో అల్లుతారు. తరువాత రంధ్రాలు లేకుండా మట్టితో మెత్తి లేదా పూస్తారు. అది ఎండాక పేడతో నునుపుదేలేటట్టుగ పూస్తారు. ఇవి ఒక్కొకటి దాదాపు ఆరు అడుగులు ఎత్తు ఉంటాయి. ఆల్ల గుమ్ములకు అద్దు జేరగొడ్తడు... (కొలిమి.:129)

గురుతుకచ్చి: క్రి. = గుర్తుకొచ్చి. మళ్ళేదో గురుతుకొచ్చి తాడిసెట్ల కింది కురికి తాటి పండ్ల ఏరుకొని కొంత దూరందనుక... (కొలిమి.:53)

గుర్కాంచి: వి. = కోపంగా. ఆడు గుర్కాంచి సూసి పోరీ ... (కొలిమి.:58)

గుర్గి: నా. = మట్టితో చేసిన చిన్న పాత్ర. పచ్చల పచ్చల నిర్పిత్తుల కారం ముద్ద గుర్గిలనుంచి దీసి కంకెడు గట్కతోగల్పింది పెండ్లం. (కక్క:14)

గుర్తా: నా. = తెలుసా. గంజాయి తోటలు పెంచుడు ఎంత తప్పో గుర్తా. (అడవి:106)

గుర్రంబగ్గీ: నా. = గుర్రపు జట్కా. ముస్లిం స్త్రీలకు ఘోషా, పర్దా కావున బాలికలు గుర్రంబగ్గీలల్ల, ఎద్దుల బండ్లల్ల పఠశాలకు వచ్చెటోళ్ళు. (స.హై.:45)

గుర్రు గుర్రు: నా. = ధ్వన్యనుకరణ పదం. కలుగులోని కప్ప గుర్రు గుర్రుమనంగ కటారు తీసుకుని గదిమినాడు. (స.హై.:81)

గుర్రు: నా. = గురక. గర్రున రాగం దీస్తుండు ఒకడు ఆ రాగాన్ని కనిపెట్టి పంతులు పాట ఆపి అరేయ్ ఎవడ్రా అని దగ్గరొకొచ్చి ఏందిరా నిద్రల గుర్రు గుర్రు మంటుంది. (కక్క:105)

గుల గుల: నా. = దురద. సర్పెంచంటె మాద్గొతనన్కంటుండ్రా దెల్సి మాట్లాడ్తున్నర దెల్వక మాట్లాడ్తుండ్రా నెత్తి నిండ గులగుల అన్పించింది పటేల్కు. (కక్క:87)

గుల: నా. = కోరిక. నీ గ్గుల వుంటే ఊరి మాదిగోల్లు వొక్క పంగోన్ని జెయ్యనిత్తార్రా. (కక్క:47)

గులాంగిరి: అన్య.నా. = బానిసత్వం. మీరు గాల్ల కాల్లొత్తి గులాం గిరి జేసి బత్కి గాల్లిక్కడ్నుంచి ఎల్లిపోయినంక గాల్ల ఆరసులు ఇద్దరు ముగ్గురుంటె తుర్కోల్లను జంపి గీ బూములన్ని ఏస్కోని గీ ఊర్కింకా పటేల్లు పట్వారీలమని పటాటోకమేల్తున్నారు ఎద్రిచ్చి మాట్లాడిండు. (కక్క:61)

గులాపోణ్ణి: నా. = బానిస. తాగి చచ్చినాముండి, నీ గులాపోణ్ణి. (చి.దే.:13

గుల్‌దస్తా: అన్య.నా. = పూలగుత్తి. ఆ హౌజ్ చుట్టూ గుల్‌బదన్‌లు చేతులల్ల తమ పర్వానాలు, దీవానాలు నజరానాలుగ ఇచ్చిన గుల్‌దస్తాలతోటి అభిసారికల్లాగ నిలబడి ఉండేటోళ్ళు. (స.హై.:119)

గుల్‌బదన్: అన్య.నా. = సౌందర్యవతి. ఆ హౌజ్ చుట్టూ గుల్‌బదన్‌లు చేతులల్ల తమ పర్వానాలు, దీవానాలు నజరానాలుగ ఇచ్చిన గుల్‌దస్తాలతోటి అభిసారికల్లాగ నిలబడి ఉండేటోళ్ళు. (స.హై.:119)

గుల్ల: నా. = చిన్న గంప. ముందటినుంచి గా నువ్వులే తేవడ్తిమి నడివుట్ల గిట్ల మాట్లాడతవేంది అంటూ ఉప్పు గుల్ల చంకన పెట్టుకుంది. (అడవి:40)

గువ్వ: నా. = ఒక పక్షినామం. గువ్వల అరుపులు ఇనొస్తున్నయి. కోతుల కిసకిసలు ఇనొస్తున్నయి. అప్పులోని గుర్రం కాలిమీదకు పాకుతుంటే పామే అనుకుంట కూతవెట్టిండొకడు. (ము.ప.:48)

గుస గుస: నా. = మెల్లె మెల్లగా, చిన్నగా. ఛత్! గింత జర్గి గిన్ని దెబ్బల్దిని సత్తె సద్దామ్ పిక్కె జన్మొద్దు అని గుస గుస అన్కుండ్రు ఊరి మాద్గులు. (కక్క:69)

గుసాయించడం: క్రి. = చొరబడటం. 1956లో ఆంధ్రప్రదేశ్ ఏర్పడక పూర్వమే 1948 పోలీసు యాక్షన్ నుండి ఆంధ్రోళ్ళూ తెలంగాణల గుసాయించడం మొదలు పెట్టిండ్రు. (స.హై.:36)

గుస్స: అన్య.నా. = కోపం. ఓన్నా మమ్మల్ని ఎందుకు పిలిచినవే ఏదన్నా సెప్తె నీకెందుకు గింత గుస్స రావట్టె. (వొయినం:57)

గూటం: నా. = పాతిన గుంజ, మాదిగ కులస్థులు చెప్పులకు మొలలను కొట్టటానికి వాడే పనిముట్టు అనే మరో అర్థంలో కూడా ఇది వాడుకలో ఉంది. గోడకు జంగు సొమ్మసిల్లి అలాగే గూటానికి వేలాడుతున్నాడు. (అడవి:118)

గూట్లె కోడి: నా. = గూటిలో కోడి. నీకు బయమేమోగని కోడి గూట్లెకోడి పుంజుకుయ్యబట్టె ఈనాతంత్ర ముచ్చట్లేనాయె. యింత కూడు వొండుపో. (కక్క:100)

గూడుపుఠాణీ: నా. = మోసం, కుట్ర. దాన్ని సాకుగ తీసుకొని ఖైదీలు గూడుపుఠాణీ చేసి ఒక పద్ధతి ప్రకారం పొయ్యికట్టెలు, కారం, గంటెలు మొదలగు వంట సామానులతోటి నిరాయుధులైన సత్యాగ్రహులపై దాడి చేసి తీవ్రంగ కొట్టినారు. (స.హై.:154)

గూడొచ్చు: క్రి. = కలిసి వచ్చు. గూడొచ్చిండ్రు. బండిని పట్నం తొవ్వల గొద్కపోతుండు కక్కయ్య. నొప్పులునొప్పులని లస్మక్క మూల్గుడు, ఓయ్య కక్కయ్య పోరిఆయెపాయె జేత్తుంది. బండిబోనీ జేల్ది జేల్దిగ. (కక్క:109)

గూనపెంక: నా. = ఇంటి పైకప్పుపై పరిచే ఒక రకమైన పెంకు. గూనపెంకలు బొలబొల మొత్తుకున్నయి... (కొలిమి.:179)

గూని ముసలమ్మ: నా. = నడుం వంగిన ముసలమ్మ. ఆ తొవ్వపొంటచ్చిన గూని ముసలమ్మ కుడిసేతుల ఊతకట్టె ఎడం సేతులక్కు మార్చుకొని ... (కొలిమి.:62)

గెక్కుమని: నా. = ఒక రకమైన శబ్దం. గెక్కుమని కిందబడ్డడు మాదిగోల్ల గుంపుల పడ్డోన్ని పడ్డట్టె రత్తం గక్కేటట్టు తొక్కిండ్రు. (కక్క:70)

గెటవుట్: అన్య.క్రి. = వెళ్ళిపో. గెటవుట్ ముందు అవతలికి పో అని గట్టిగ అరిచినాడు. (స.హై.:235)

గెట్టు: నా. = సరిహద్దు. కంచెల మేస్తున్న గొడ్లను గెట్టుదాటిస్తు పొద్దులు లెక్క బెడ్తుండు కక్కడు. (కక్క:12)
గెదడు వాసన: నా. = పచ్చి మాంసం వాసన. దూరంగా పులి వాసన రాసాగింది. ఒక రకమైన గెదడు వాసనను పసిగట్టాడు జంగు. (అడవి: 124)
గెదిమిండు: క్రి. = కోపంతో ఉండి వెళ్ళగొట్టడం. గక్కన్నుంచే కరంటాఫీసుకు బాలమల్లును గెదిమిండు. (కొలిమి.:67)
గేరచ్చి ఒరిగిపోవడం: క్రి = స్పృహ తప్పి ఒరిగిపోవడం, శోషలొచ్చి ఒరిగిపోవడం. సెంబెడు మంచినీల్లు గటగట తాగి నిట్టాడుకు గేరచ్చి ఒరిగిపోతే, షెకెదార్లు అంకసెండాలం తిట్టుకుంట ఎములతీర్గ ఇండ్లమీని కచ్చెటోల్లు... (కొలిమి.:139)
గైడ్: అన్య.నా. = మార్గదర్శి . అట్లనే దేవానంద్ గైడ్. (స.హై.:47)
గైర్: అన్య.నా. = పరాయి. తెల్గంల బాత్‌చీత్ చేస్తే గైర్ మనిషనుకుంటరు. (చి.దే.:40)
గొంగడి సింపు: నా. = దుప్పటి ముక్క. గప్ప గప్ప నాల్గు ముద్దల్దిని చెయ్యి గడ్కోని మూతి తుడ్సుకుంట గొంగడి సింపు మీదేసుకొని బయలెల్లిండు బాయికాడ్కి. (కక్క:15)
గొంగడి: నా. = గొర్రె ఉన్నితో తయారుచేసిన కంబలి. అన్న అక్కడే మంటపక్కన ఇంత గొంగడి పరుచుకొని ముడుచుకొని పడుకున్నాడు. (అడవి:151)
గొంచబోతరు: క్రి. = తీసుకెల్తారు. ముత్తాలు ఏంది, నివ్వుగూడ ఇట్ల యితవ్ ఇగ్గో ఈ దునియల జరిగేటియన్ని మన మంచికోసానికే అంటనుకొనాలె! నగుతనే సేతులు సాపాలె. లేకుంటే, మన సేతులు కట్టెన్న గొంచబోతరు. (ము.ప.:147)
గొంటికలో: నా. = గొంతులో. గొంటికలో ఏడుపు లుంగలు సుట్టుకపోంగ మాటరాక అయిందికాన్ది అదురుకుంట సత్తెమ్మెంట అచ్చిందారి బట్టిండు. (కొలిమి.:59)
గొంతిక: నా. = గొంతుక. గిట్ల అన్నమాటనకుంట ఆలి నక్కను మునుంబెట్టి తిట్టుకుంట, గొంతిక సినిగిపోయేటట్టుగ అరుసుకుంట... (కొలిమి.:55)
గొట గొటయితంది: క్రి. = కష్టంగా నడుస్తుంది. కూటికి గొటగొటయితంది. (కొలిమి.:83)
గొట్టు: క్రి. = నరుకు, కొట్టు. గా సిల్ల సెట్లల్ల సక్క సక్కని బద్దెలు గొట్కరా దడి గట్టాలె గొడ్డలి దీస్కోని బద్దెలకు బోయిండు కక్కడు. (కక్క:38)
గొట్టొడ్లు: నా. = ఒక రకమైన వడ్లు. సీలచ్చి నీ మైమలే భూలచ్చీ/సూద సిత్రమాయనే మాలచ్చి/తొవ్వతో తవ్వెడూ గవ్వలెండాబోసి/మొల్కజల్లిన సౌటపొలం ఎదిగొచ్చి పండె/గొట్టొడ్ల బువ్వ ఆర్పు దీసిన పటువ. (కక్క:98)
గొట్లాడు: క్రి. = కొట్లాడటం. బూమ్లన్ని మీ సెమటింకెనాయే నీల్లన్ని అల్లుబొత్తుంది మీ కడ్పుల గట్లుంది గామట్టే దేసం మీన కరువిట్ల గొట్లాడ్తుందిరా!. (కక్క:12)
గొడ్డు బోవు: నా. = సంతానలేమి. మేం కులమొల్లం గాద్ర మాకు జెప్పకుంటె ఎవ్వల్కి జెప్తవ్ మీ అమ్మ అయ్యలేరనా దున్య మొత్తం మీన ఉన్నోల్లే ఉన్నారయ్యా లేకుంటె మేం లేవ ఊర్గొడ్డు బోయింద సముదాయించింద్రు కులమాడొల్లు. (కక్క:63)

గొడ్డు: నా. = గేదె, ఆవు, ఎద్దు మొదలైన పశువులు. గొర్లు, మేకలు గొడ్లుగా పరిగణించబడవు. ఆఖరుకు గొడ్డుతీర్గ ఒర్లుకుంట బాయికాడి కురికిందు... (కొలిమి.:125)

గొడ్తున్రు: క్రి. = కొడుతున్నారు. పదిపన్నెండుమంది ఉస్కెగంపలు మోస్తున్రు. ఒకలిద్దరు రౌతులు గొడ్తున్రు. ఒకదిక్కు దంగు ఆడుతున్నరు. (ము.ప.:22)

గొడ్లను దోలి: క్రి. = పశువులను తోలి. దబ దబ దూరంగ దూరంగున్న కొట్టాలల్లగొడ్లను దోలి ఒకరి కొకరు కల్వకుంట ఇంటి బాట బట్టింద్రు. (కక్క:6)

గొత్రం: నా. = బంధుత్వాన్ని (బంధు గణాన్ని) నిర్ణయించేది. గా ఊరోని గొత్రం మొయ్యాలె ఎల్లుండి నుంచి గిద్దెడు బియ్యం పొయ్యి మీద బెట్టి వొండ్కొని దిను. నా గురించి పికరు జెయ్యక్ బిడ్డా. (కక్క:25)

గొబ్బ ముక్కు: వి. = పొడువాటి (లావు) ముక్కు. అగో మొగులుకేయి జూడు మొగులుకు కాటు పడ్డట్టు చద్రొంక కనపడ్డదాజూడు నీ గొబ్బ ముక్కు మీద ముక్కెర పోగు దిర్గినట్టు లేదె గిట్నేనాకేయ్ సక్కగ జూడు. (కక్క:96)

గొర గొర: నా. = ఈడ్చుకరావడం అనే క్రియకు ధ్వని అనుకరణం. సుంకరోల్లిద్దరు నర్సింహం జబ్బలుబట్టి గొరగొర ఈడ్సుకచ్చి దొర ముంగట పట్టుకొని నిలుసున్నరు. (కొలిమి.:93)

గొరెంకలు: నా. = గోరింకలు. సింత సెట్టుమీన దొరంటె భయం భీతిలేని గొరెంకలు కొట్లాడ్తున్నయి... (కొలిమి.:75)

గొలిసిడిసిన: క్రి. = వరి చేను కంకి విడవడాన్ని ఇలా అంటారు. బంగారం తీర్గ మూరెడు మూరెడు గొలిసిడిసిన అరిపొలం కనిపించినయ్... (కొలిమి.:74)

గొలుసు రాత: నా. = పూర్వం గ్రామాల్లో కరణాల వ్యవస్థ ఉండేది. వీరిని ఇప్పుడు పట్వారి అని పిలుస్తున్నారు. వీరు గ్రామంలో ఎవరి దగ్గర ఎంత భూమి ఉందో, ఎంత పన్ను వసూలు చేయాలో మొదలైన పనులు చేస్తుండేవారు. వీరు భూములకు సంబంధించిన వ్యవహారాలను కాగితాల మీద రాస్తున్నప్పుడు ఒక రకమైన రచనా విధానాన్ని ఏర్పరుచుకున్నారు. ఈ రాతలో అక్షరాల మధ్య స్థలం లేకుండా కలిపి రాసేవారు. ఆ రచన రాసిన వారికి మాత్రమే అర్థమయ్యేది తప్ప ఇతరులకు అర్థమయ్యేది కాదు. దీనినే గొలుసు రాత అని పిలిచేవారు. ఆదున్నోల్లందరికాడ కొసిరి కొసిరి పైసలు దీసుకొని గులుక్కుంట గొలుసు రాతలు రాసి తలోసిలుకు పారేసిండు... (కొలిమి.:70)

గొల్రుకాడ: నా. = గొర్రెల దగ్గర. బోలాయి బయ్యన్న, రెబ్బకి రేవన, ఎరకాటి సిద్దన్న, కాసిల కడవన్న, ఉంద్రాల్ల ఉబ్బుకొండ, కత్తెర బయ్యన్న–ఏడుగురు బోయీలు గొల్రుకాడ అడివిల కాపున్రు. (ము.ప.:43)

గొల్లలు, కుర్మలు: నా. = యాదవ కులస్థులు. గొల్లలు, కుర్మలు పట్నంలోపలకు వస్తున్రు, పోతున్రు. వాండ్లకు పాలు, పెరుగు మంచిగ అమ్ముబోన్నయి. (ము.ప.:41)

గొల్లి: నా. = ఒక బూతు (స్త్రీ మర్మావయం). ఓన్నియవ్వా సెడ్డగొల్లిన్దెంగ్గు ఊరూపాల్లేనోడు గాన్కి పిల్ల నిత్తావ్ గాన్కి తల్లిదండ్రులున్నర ఏం జూసిత్తున్నవ్ అడ్గిండు పెద్ద మడుసులు. (కక్క:55)

గొల్లుమంది: క్రి. = ఏడ్చింది. తమ్ముడా... బీరయ్య! శవమీ్మద పడి గొల్లుమంది నాగమణెమ్మ. (ఆ.పి.:85)

గొల్లెం: నా. = తలుపు గడియ. మొగని పిలుపు ఇనపడ్డది గొల్లెం సప్పుడై పక్కమించి లేసి తలుపు తియ్యంగనె నిద్రప్పుడె అంటున్నాదె అన్నడు కక్కయ్య. (కక్క:100)

గొల్లోండ్లు: నా. = గొల్లవారు. ఒక్క జాగలొకటి, ఇంకొ జాగలింకోటి! మల్ల, సాదయిదూడ శాన నేర్సిన. గమండోండ్లు, గొల్లోండ్లు గిట్ట కట్టెడిసీర్లు, దోతులు మస్తుగున్నయి,. ఒక్కతోరా , ఒక లోకమ అన్నడు సెంద్రయ్య. (ము.ప.:123)

గోండు: నా. = గిరిజనుల్లో ఒక రకమైన తెగ. అల్లిగూడెంలో అరవై వరకు గోండు గుడిసెలు, ఇరవై నాయకపోళ్ళ, కొలాముల గుడిసెలుంటాయి. (అడవి:60)

గోంద్రగప్పలు: నా. = దోంద్రకప్పలు. కప్పల్లో పెద్ద కప్పలు. పొలాలల్ల గోంద్రకప్పలు ఒర్లుతన్నయ్. (కొలిమి.:133)

గోగునార: నా. = జనపనార, గోంగూర కట్టె నుంచి తీసే నార. మాద్గులను జూస్న పటేండ్లు సూదరోల్లు బదుర్కొని వొచ్చటం వొచ్చటమె ఓరి నాజర్గా! కోడాట్లె గోగునార పగ్గాలు నాన్పుకొని దీస్కర! ఎదటి బర్గెలు అన్నరు పటేండ్లు గప్పుడు గా కతైంది. (కక్క:69)

గోజలు: నా. = పశువులు. గోజలు కాస్తడు. ఇయ్యాల పోలే. (అడవి:103)

గోనెతట్టు: నా. = గోతాము సంచి. ఎదురుదరువాజ గోనెతట్టు పరద అదేదో ఎద్దుతోలు ఏలాడదీసినట్టుగున్నది. (కొలిమి.:64)

గోన్ల: నా. = గోనె సంచులలో. పటేల్‌సాబ్ కొడుకు దగ్గర పాతర్లలో వందల గోన్ల జొన్నలున్నాయి. (అడవి:151)

గోరుకోళ్ళు: నా. = నక్షత్రాల విశేషం. గోరుకోళ్ళు నెత్తి కొచ్చిన పొద్దు కక్కడు లేసి పకీరు తాతను మందలిచ్చి దొరోరి బాయికాడ్కి బోయి వొక కూర్పు గడ్డిల బండుకుండు. (కక్క:45)

గోరుచుట్టు: నా. = గోరుపై పుండు. గోరుచుట్టు మీద రోకలి పోటులా మరో ఉపద్రవం. (స.హై.:194)

గోరెడు: వి. = గోరు పరిమాణమంత. మారే గ గోరెడు మాంసం లేనోనికి గ బుద్ధులా (కొలిమి.:92)

గోల్డ్‌కలర్: అన్య. = బంగారు రంగు. కొంగుమీద పూవూలారబోసినట్టు అందంగా ఉంది. (ఆ.పి.:132)

గోల్‌మాల్: అన్య. = తారుమారు. ఈ తురకల రాజ్యం మమ్మల్ని గోల్‌మాల్ చేస్తున్నది. (అడవి:128)

గోళెం: నా. = నీళ్ళ తొట్టి. గోళెం నింద నీల్లను జూస్తుంటె ఈతరాని పోరగాల్లు నీలల్లకుర్కినట్టు కొత్తగ పెండ్లి జేస్కున్న లస్మక్క కక్కడు గోళెంల దస్కుదామనుకుండ్రు. (కక్క:65)

గోశికాశెబోసి: క్రి. = చీరను కాళ్ళమధ్యలోంచి కట్టడం. సింపిరినెత్తి మీన కొప్పుముడ్సి గోశికాశెబోసి సద్దుమన్గుతున్న పొద్దుగూకిట్ల సిబ్బితీగెల వొనం కాల్లకింద వొంతెన్లు గట్టినట్టుండె. (కక్క:2)

గోస: నా. = బాధ. మాఅమ్మను ఊరెలేసి లంజిర్కం గట్టిరి లోకులు ఎన్నైన అంటరు మాగోస ఎవరైన దీర్పుతర. (కక్క:26)

గోసిగుడ్డంత: నా. = గోచిగా చుట్టుకునే గుడ్డంత మొత్తంలో. గోసిగుడ్డంత కోంద్రకు పంపెందుకురా (కొలిమి.:76)

గౌండ్లోల్లు: నా. = గౌడ, ఈడిగ కులస్థులు. సెరువు కట్టమీన గౌండ్లోల్లు తాటిసెట్టు ఎక్కుతుంటె మోకు సప్పుడయితంది. (కొలిమి.:81)

గ్యాదరింగు: అన్య.క్రి. = జమ చేయడం. ఆమె లేకుండా విందులు, గానా బజానాలు, సోషల్ గ్యాదరింగులు జరగవు. (స.హై.:179)

గ్యాపకాలు: నా. = జ్ఞాపకాలు. మెదట్ల ఎప్పటియో గ్యాపకాలు మసురుతున్నయి. (కొలిమి.:73)

గ్యారానంబర్: అన్య.నా. = పదకొండవ సంఖ్య (రెండు కాళ్ళు. కాలినడక రెండు కాళ్ళతో కాబట్టి గ్యారా నంబర్ అంటారు.) నామ్‌కే వాస్తే ఏవో రెండు నోటుబుక్కులు, ఎక్కువ చిరగకుండ కాస్త మంచిగా కనబడే టెక్స్‌ట్ బుక్ ఒకటి ఉత్తచేతులతోనే పట్టుకుని తెగిపోయిన స్లిప్పర్లను మరోసారి పిన్నీసుతో కుట్టుకుని గ్యారా నంబర్ బస్సెక్కి కాలేజిక్ బయలుదేరినాడు. (స.హై.:06)

గ్యాలరీ: అన్య. = సమావేశ మందిరం. ఆ క్లాసురూం పెద్ద గ్యాలరీ లాగ కింద నుండి పైకి ఎత్తుగ వుంటది. (స.హై.:02)

గ్యాసు: అన్య.నా. = వాయువు. గ్యాసు నూనె బుడ్డీ దీపం గుడ్డి వెలుతురుల  చదువుకునే బీదపిల్లలు స్వామి క్లాసులో ఉండెటోళ్ళు. (స.హై.:52)

గ్రాంటు: అన్య.నా. = నిధి. నిజాం ఇచ్చే గ్రాంటుకు ఆశపడి వైజాగు ఆంధ్రా యూనివర్సిటీ హైద్రాబాద్ విద్యార్థులకు అడ్మిషన్లు. (స.హై.:57)

గ్రాట్యూటీ: అన్య.నా. = పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు ఇచ్చే ఉచితార్థ పారితోషికం. తండ్రి గ్రాట్యూటీ చేతికొచ్చేసరికి... (ఆ.పి.:17)

ఘడే లావ్: అన్య.క్రి. = కుండలు తీసుకురా. కండ్లక్కనపడ్తలే, నలభై మంది జవానులున్నరని! ఔర్ చార్ ఘడే లావ్ అన్నాడు అమీను. (చి.దే.:67)

ఘుఘులోత్: అన్య. = లంబడి వాళ్ళ ఇంటిపేరు. వీండ్ల ఇంటిపేర్లు ఇంక తమాస గుంటయి. కాట్రావత్, డాక్రావత్, ఘుఘులోత్, బాండావత్, బాణోత్, జాటోత్....(ము.ప.:58)

ఘుసాడి: నా. = గోండులందరూ సామూహికంగా జరుపుకునే గొప్ప పండుగ. ఈ సందర్భంలో చేసే నృత్య విశేషమే ఘుసాడు నృత్యంగా ప్రసిద్ధి చెందింది. ఇది దసరా పండగకు ముందు వస్తుంది. గోండులకు ఇష్టమైన, గొప్ప పండగ ఘుసాడి పండగ. (అడవి:96)

ఘెరావ్: అన్య.క్రి. = నిర్బంధించడం. జమ్మికుంటల ఆంధ్రా ఉద్యోగులను విద్యార్థులు ఘెరావ్ చేసినారు. (స.హై.:61)

ఘోషా: అన్య.నా. = రాణివాసం, అంతఃపురం. ముస్లిం స్త్రీలకు ఘోషా, పర్దా కావున బాలికలు గుర్రంబగ్గీలల్ల, ఎద్దుల బండ్లల్ల పఠశాలకు వచ్చెటోళ్ళు. (స.హై.:45)

చకచకా: నా. = తొందరగా, ఉత్సాహంగా. ఆ మెట్లన్నీ చకచకా ఎక్కి మీదికి చేరుకుని ఒక పెద్ద స్తంభం వెనుక దాక్కున్నడు. (స.హై.:47)

చకిముకి రాయి: నా. = నిప్పును పుట్టించడానికి వాడే ఒక రకమైన రాయి. పెద్ద తలపాగాలోంచి సగం తాగి దాచుకున్న చుట్టను తీసి చకుముకి రాయిపై నిప్పు జేసి దూది కంటించి ఆ దూదిని తీసి చుట్టలో వేసాడు. (అడవి:36)

చకుముకి దూది: నా. = నిప్పును పుట్టించటానికి వాడుకునే దూది. ముఖ్యంగా చుట్టలను తాగేవారు వాడుతుంటారు. కుంకుమ, దాసెన, బుక్క గులాలు, చకుముకి దూది, కాటుక దుకాణాలు, కూరగాయల దుకాణాలు, వెదురుతో అల్లిన బుట్టలు, గంపలు, తడకలు వున్నాయి. (అడవి:29)

చక్కర్లు: నా. = చుట్టూ తిరగడం. ఒకళ్ళ భుజాల మీద మరొకళ్ళు చేతులేసుకుని చార్ సౌ సాల్ పురానా షహర్ ఇరుకిరుకు గలీలల్ల, మొహల్లాలల్ల చక్కర్లు కొడుతున్నరు. (స.హై.:01)

చడావ్: అన్య.నా. = ఎత్తయిన ప్రాంతం చడావ్ కావున బండ అన్న పదం వాడుకకు వచ్చినా అసలు పేరు మాత్రం షా- అలీ- బందా. (స.హై.:06)

చత్వార పద్దాలు: నా. = నలభై ఏళ్ళ పైబడిన వారు కంటి చూపుకోసం పెట్టుకునే అద్దాలు. పక్క బల్లమీనున్న చత్వారపద్దాలు కండ్లకు బెట్టుకున్నడు... (కొలిమి.:175)

చద్దర్లు: నా. = దుప్పట్లు. ఆనాటి సాయంకాలమే శుభ్రంగా ఊడ్చి, తూడ్చి, నీళ్ళు చల్లి ఆపై రంగురంగుల చద్దర్లను వేసి వాటిమీద వెన్నెలతో పోటీ పడే తెల్లటి మెత్తటి పరుపుల్ని పరిచేవారు. (స.హై.:174)

చప్టా: అన్య.నా. = చదునైన. పసి పిల్లల్లాంటి కబూతర్లను నల్లరాతి చప్టా మీద కూర్చున్నడు. (స.హై.:115)

చప్రాసీ: అన్య.నా. = భటుడు, భంటు. గేట్లను దబ్బ దబ్బ కొట్టడం మొదలు పెట్టంగనే చప్రాసీ భయపడి గేటు తెరిచినాడు. (స.హై.:39)

చబూత్రా: అన్య.నా. = అరుగు. చివరికి చార్మినార్ చబూత్రాల మీద పుకార్ల షికార్లు చేసింది. (స.హై.:183)

చమ్డ ఒలిపిస్తా: క్రి. = చర్మం ఒలిపిస్త. ఎర్కైభీ ఘుడాల్పెట్టవ్. చమ్డ ఒలిపిస్తా (చి.దే.:65)

చలో: అన్య.క్రి. = పదా. ఎర్ర పట్టీ జమేదార్ వచ్చి చలో పోలీస్ స్టేషను అన్నడు. (స.హై.:39)

చషకాలు: నా. = కల్లు తాగే గిన్నె. చషకాలను పగులగొట్టి, వైరాగ్యాన్ని ఆచరించి అశుర్ఖానాలలో వేలవేల ప్రమిదల్ని వెలిగిస్తూ మౌనంగ కూచునేటోళ్ళు. (స.హై.:160)

చా: అన్య.నా. = తేనీరు. బొగ్గులు రాజేసి దానిమీద చా కోసం డికాషన్ మస్లబెడుతుంది. (స.హై.:21)

చాంతాడు: నా. = చేదేతాడు. అక్కణ్నుంచి అమరావతి, శ్రీశైలం, మహానంది... అనుకుంట చాంతాడంత లిస్టు చదివినాడు ఆ ముసలి సాధువు. (స.హై.:144)

చాకర్లు: నా. = చాకిరీ చేసేవారు. నైజాం భవనాలల్ల పనిచేసే నౌకర్లు, చాకర్లు దొంగతనంగ ఎత్తుకొచ్చిన సామానులను కూడా వాళ్ళు అతి తక్కువకు కొని మారుబేరాలు చేసే వాళ్ళు. (స.హై.:24)

చాక్ పీసు: అన్య.నా. = సుద్దముక్క. నల్లటి డాంబరు రోడ్డు మీద తెల్లటి చాక్ పీసులతో పెద్ద పెద్ద అక్షరాలు రాస్తున్నరు. (స.హై.:129)

చాతయింది: క్రి. = చేతనయింది. ఆల్లకు గింతనే చాతయింది. (అడవి:75)

చాత్తాద: సర్వ. = తమిళంల చాత్తాద అనగ విసర్జించినవారు అని అర్థం. (స.హై.:76)

చానిపి: నా. = కళాపి/పేడతో కలిపిన నీళ్ళు. గడీముందుదప్పు ఊడ్చు చానిపి చల్లలేదు. (చి.దే.:72)
చానొద్దులు: నా. = చాలా రోజులు. అతడు చానొద్దులు దేశంకాని దేశాలు తిరిగి అచ్చినోడు. (అడవి:127)
చాన్స్: అన్య.నా. = అవకాశం. అడుగున కింద పడినవారికి లేచే చాన్స్ లేదు. (స.హై.:14)
చారానా: అన్య.నా. = 25 పైసలు, రూపాయిలో నాలుగో వంతు. ఆ చారానాతో చా తాగొచ్చు కాదా!. (స.హై.:07)
చాలానా: అన్య.నా. = మీది నుండి జుర్మానాలు, చాలానాలు విధించేటోళ్ళు. (స.హై.:84)
చింతబరిగె: నా. = చింతాకులు తొలగించిన కట్టె. వాళ్ళ నాయిన చింతబరిగెతోటి ఒళ్ళంత వాతలు తేలేలాగ కొట్టినాడు. (స.హై.:140)
చిందొర: నా. = చిన్నదొర. చిందొరా ! మెల్లంగ పిలిసిండు. (కొలిమి.:64)
చికాకు: నా. = చికాకు. చీదర. చుట్టుముట్టు జనంజాతర. (స.హై.:01)
చిక్కాలు: నా. = ఎద్దులు మేత వగైరా ఏమీ తినకుండా ఉండటానికి పశువుల మూతులకు కట్టే వలవంటి నిర్మాణం. నాగోరావు మొకాషి ఇంటి అరుగుమీద కూర్చొని ఎద్దుల మూతులకు చిక్కాలు అల్లుతున్నాడు. (అడవి:75)
చిటికెన పుల్ల: నా. = వాయిద్యాన్ని చిటికెన వేలుతో వాయించే చిన్న కర్ర. ఎడమ చేతిల చిటికెన పుల్ల. (స.హై.:128)
చిట్యాగ: నా. = ఇది ఒక కొలత సాధనం. సాంబడు తెచ్చిన సారపప్పును డాల్డా డబ్బా సైజులో ఉన్న చిట్యాగతో కొలిచాడు. (అడవి:38)
చిడియా: నా. = పిచ్చుక. రామచిలుకల కోసం, బుల్‌బుల్ పిట్టలకోసం ప్రత్యేకమైన చిడియా ఘర్ కూడా నిర్మించినాడు. (స.హై.:187)
చిన్న పుషాల: నా. = కార్తె పేరు. రోజులు నెలలుగా సంవత్సరాలుగా చిన్న పుషాల పెద్ద పుషాల కార్తులు కదుల్తానే ఉన్నాయి. (కక్క:12)
చిప్పిల్లిన: నా. = చెమ్మగిల్లిన. నీళ్ళు చిప్పిల్లిన అతని కళ్ళను చేతిగుడ్డతో అద్దింది అనుపమ. (ఆ.పి.:152)
చిలక్కొయ్య: నా. = ఏదైనా గోడకు తగిలించుకోవడానికి ఉపయోగపడే గోడకు కొట్టిన కర్ర. సరేలే అని చొక్కా విప్పి చిలక్కొయ్యకు తగిలించాడు. పాణి. (చి.దే.:15)
చిలవలు పలువలు: నా. = ఎక్కువ చేసి చెప్పడం. వినేవాళ్ళు ఎవరైనా దొరికితే తను దానికి చిలవలు, పలవలు జోడించి, వర్ణించి చెబుతడు. (స.హై.:22)
చిల్ల పల్ల: నా. = ధ్వన్యనుకరణ పదం. ఓరారి! నీరటికాడి ఈరయ్య! చిల్ల పల్లేగ్తున్న జీడిగింజలు చెప్పుల దండ గుచ్చి గాకలెమ్మ ఇంటిముంగల యాపకొమ్మకు కట్టుండ్రి. (కక్క:22)
చివరాఖరి: నా. = చిట్టచివరి. చివరాఖరి కరచాలనాలు. (స.హై.:134)
చీకటి మొకాన: నా. = వేకువ జామున. తల్లి నిద్రలేవక ముందె చీకటి మొకాన సుక్క పొద్దుకు లేశి ఇయ్యమందుకునె ఊరుబాటబట్టి బొల్గారి కొండయ్య ఇంట్కి బోయి ఇల్లు ఆకిలి జూసి... (కక్క:24)
చీదర: నా. = చికాకు. చీదర. చుట్టుముట్టు జనంజాతర. (స.హై.:01)

చుట్టుముట్టు: నా. = చుట్టుపక్కల. చికాకు. చీదర. చుట్టుముట్టు జనంజాతర. (స.హై.:01)

చుప్తయి: నా. = మొత్తం. ఒక్కేడుకే బాకీలు సాకీలు చుప్తయి ఇంజను మిగులుద్ది. (కొలిమి.:72)

చూరన్: నా. = జీర్ణం కావడానికి ఉపయోగించే చూర్ణం. హల్వాలనే కాక నల్లగ, తియ్యగ పుల్లగ ఉండే చూరన్‌లను కూడా ఇచ్చేటోళ్ళు. (స.హై.:112)

చూసినంక: క్రి. = చూశాక, చూసినాక. అంతవరకు కనబడని వాచీ లోపల స్ప్రింగుల్ని చూసినంక వాడి జిజ్ఞాస చల్లబడింది. (స.హై.:21)

చెండ్లు: నా. = బంతులు. చిన్నపిల్లల రంగురంగుల లట్టూలు, చెండ్లు, ఇంకా లాయిలప్పలు. (స.హై.:118)

చెంపలు: నా. = బుగ్గలు. చెంపలుబ్బినై (ఆ.పి.:37)

చెకిం: అన్య.నా. = తనిఖీ. టికెట్ కలెక్టర్ చెకింగ్ కోసం రైలు పెట్టెలకు రాంగనే కదులుతున్న రైలు నుండి ప్లాట్‌ఫామ్ మీదికి దుంకి కింద బొక్కబోర్ల పడి చాల సార్లు దెబ్బలు తగిలించుకున్నడు. (స.హై.:144)

చెక్: అన్య.నా. = తనిఖీ, వెదకుట. పోలీసు జవాన్లు మధ్య స్టేషన్లల్ల చెక్ చేసి ఆ కొంచెం బియ్యాన్ని కూడ గుంజుకునేటోళ్ళు. (స.హై.:84)

చెడ్డీలు: నా. = లోదుస్తువులు. కుట్టిన బట్టలు, అంగీలు, అంగరఖలు, చెడ్డీలు, కుల్లలు, ధోతులు, దుప్పట్లు అమ్ముత. (అడవి:28)

చెణుకు: నా. = ఇన్నైతో సప్నోంకా సౌదాగర్ హై అని వేణు మరో చెణుకు చెణికినాడు. (స.హై.:211)

చెప్పవట్టిండ్లు: క్రి. = చెబుతున్నారు. ఒక దుకానమన్న తెరిపించండ్లని శానా రోజుల్నుంచి శానా మంది చెప్పవట్టిండ్లు. (అడవి:36)

చెప్పుతడు: క్రి. = చెబుతాడు. ఎంత పనికిరాని చెత్త సంగతైనా కతలు కతలుగ అల్లి గొప్పగ చెప్పుతడు. (స.హై.:34)

చెప్పుతెనే: క్రి. = చెబితేనే. అన్నం తినమంటే కథ చెప్పుతెనే టింటనని కండీషన్లు. (స.హై.:18)

చెమన్: అన్య.నా. = తోట. అది పాతనగరంల శాలిబండా అయినా కావచ్చు లేదా నయాపూల్ పక్కన గౌలిగుడా చెమన్ అయినా కావచ్చు. (స.హై.:135)

చెయిన్: అన్య.నా. = గొలుసు. హమేషా చెయిన్ పడిపోతుంటే స్వామి కటారా సైకిల్ మీద డబుల్ సవారీ. (స.హై.:97

చెయ్యిరి: క్రి. = చెయ్యండి. ఎట్లనన్న చెయ్యిరి నీ బాంచను. (చి.దే.:40)

చెరుగులు: నా. = కొంగులు. ఇద్దరూ పైట చెరుగుల్తో ముఖాలు తుడుచుకున్నారు. (చి.దే.:89)

చెరెయ్యి: నా. = చెరో వెయ్యి రూపాయలు. బెత్తారం కర కర పొద్దుపొడ్వంగ పంగ్డి మైశమ్మ చెట్టుకాడ పంచాతి బెట్టి, చెరెయ్యి రూపాలు గట్టింద్రు. (కక్క:18)

చెర్కలు: నా. = గాలిపటం దారం చుట్టడానికి ఉపయోగించే కొయ్య సాధనం. ఆయన పట్నంకెల్లి గిన్ని పతంగులు, చెర్కలు తెచ్చిండు. పొద్దుమీకి నన్ను రమ్మన్నడు, ఎగరెయనీకి. నివ్వుగూడొస్తవా'. (ము.ప.:86)

చెల్క: నా. = మెట్టభూమి. పొలం దగ్గరకు నీలమ్మ చేరేసరికి మొగులయ్య చెల్కలో రాళ్ళురప్పలు తొలగిస్తూ కన్పించాడు. (వొయినం:63)

చెల్లెండ్లు: నా. = చెల్లెళ్లు. ఎగశ్వాస, దిగశ్వాసలతో తండ్లాడుతున్న తెలంగాణా తమ్ముండ్లు, చెల్లెండ్లు కండ్లల్ల కదులుతున్నరు. (స.హై.:58)

చేట: నా. = చాట. శారద కళ్ళు చేటలయినై. (ఆ.పి.:50)

చేదడం: క్రి. = తోడి, తోడటం. గబగబా నీళ్ళు చేది బకెట్టు నింపింది ఊర్మిళ. (ఆ.పి.:12)

చేదుకొని: క్రి. = తోడుకొని. బొక్కెనతో దబదబా రెండుసార్లు చేదుకొని నెత్తిమీద నీళ్ళు గుమ్మరించుకున్నడు. (స.హై.:05)

చేదుబాపింగ్రు: క్రి. = నాలుక తడి చేయటం, (అంటు పోగొట్టుకోవడానికి). ఇంటికొచ్చినంక ఆళ్ళీళ్ళు కల్లుదెచ్చి చేదుబాపింగ్రు. (కక్క:8)

చోరీ: అన్య.నా. = దొంగతనం. చోరీ నర్థా జరుగలేదు. (చి.దే.:29)

చోర్‌పోలీస్: అన్య.నా. = దొంగపోలీస్ ఆట. చోర్‌పోలీస్, చీనంచాని, ఉచల్‌ఖూద్, ఐమౌట్‌లాంటి ఎన్నెన్నో ఆటలు. (స.హై.:222)

చౌకీదారు: అన్య. = కావలివాడు. ఊరుదాటి గుట్టదారిన వెళుతుంటే దారిలోనే చౌకీదారు ఎదురయ్యాడు. (అడవి:61)

చౌరస్తా: అన్య.నా. = కూడలి. చేతిల ఆనాటి క్రానికల్, ఆంధ్రభూమి పేపర్లు పట్టుకుని గోపి తన దోస్తులను న్యూసైన్స్ కాలేజీ చౌరస్తాల వున్న ఇరానీ హోటల్‌కు తీసుకుపోయినాడు. (స.హై.:34)

చౌహాను: అన్య.నా. = రాజపుత్రులలో ఒక తెగ. వీరికి ఉనికి చరిత్రల మొదటిసారిగ పృథ్వీరాజ్ చౌహానుల కాలంల వచ్చింది. (స.హై.:23)

ఛత్: అన్య.క్రి. = నిరాకరించు. ఛత్ ఇక్కడ్నించి మేం బోయే ముచ్చటేలేద్. (కక్క:22)

ఛీయు: అన్య.నా. = కల్లు. చక్కని పాలుమీగడ యుండంగ ఛీయు గంగాహర మేలా. (చి.దే.:104)

ఛోటే నవాబు: అన్య.నా. = చిన్న రాజు. నవాబుల సంతతి ఛోటే నవాబులమన్న అహంకారంతో చదువులకూ, ఉద్యోగాలకూ దూరమైనారు. (స.హై.:69)

జంగలు: నా. = పెద్ద పెద్ద అడుగులు వేసాడు. అంతవరదన్క అడుగులడుగేసుకుంట నడిసెటోడు...పెద్దపెద్ద జంగలేసిండు. (కొలిమి.:61)

జంగల్: అన్య.నా. = అడవి. జంగల్ సివారం గదా ఈ పట్టీ అంత. (అడవి:27)

జంగ్లాత్: అన్య.నా. = అటవీ అధికారులు. అడివికి బోతే జంగ్లాతోల్లు ఎట్లబడితే అట్ల జులుం జేయపట్టిండ్లు. (అడవి:57)

జంపఖానా: అన్య.నా. = పడుకోవడానికి ఉపయోగించే చాప లాంటిది. ఇక ఆమె రెండు రోజులలో చనిపోతుందనగా తల్లి షర్ఫున్నిసా జోడెడ్ల బండిలో మెత్తటి ఎండు గడ్డిపరిచి దాని మీద జంపఖానా వేసి ఆమెను అందులో పడుకోబెట్టింది. (స.హై.:197)

జకుమాంచి: నా. = దౌర్జన్యంగా. తీసుకున్న దండుగలు జకుమాంచి అడుగుతండ్లు, పరంపోగులు, శిఖాలు, కారస్ కిత్తాలు దున్నుతండ్లు... (కొలిమి.:165)

జఖమ్: అన్య.నా. = గాయం. పోరన్కి జఖమ్ అయింది. (చి.దే.:40)

జగడం: అన్య.నా. = గొడవ. సోద్యం సూత్తన్న అమ్మలక్కల్లో సెంద్రయ్య భార్యతోని ఎనుకటెప్పుడో జగడం బెట్టుకున్నామె ఎందుకనో కిసుక్కున నవ్వింది. (కొలిమి.:63)

జడితిచ్చింది: క్రి. = భయమనిపించింది. నర్సింహంకు గడిల అడుగు పెట్టంటనే పెయ్యి జడితిచ్చింది. (కొలిమి.:90)

జతెడ్లు: నా. = రెండు ఎడ్లు. తెప్పున తెల్లారిందని ఆందెం సేల గుంట్కలు గట్టాలే షేర్దారు కన్న తిట్లు తిట్టర్రొని ఎవ్వరి జతెడ్లు గాల్లు గొట్కొని కాడి బుజమ్మీన బెట్కొని సెల్కలకు బోయిండ్రు. (కక్క:45)

జనరల్ నాలెడ్జి: అన్య.నా. = లోకజ్ఞానం. గోపికి చదువు తప్ప ప్రపంచంల వున్న జనరల్ నాలెడ్జి అంతా తెలుసన్నట్లు నిరంతరం గంటలు గంటలు నాన్‌స్టాప్‌గ మాట్లాడుతూ వుంటడు. (స.హై.:34)

జన్నెకు ఇడవడం. = క్రి. దేవునికై విడిచిన, అచ్చుపోసిన ఆంబోతు, స్వేచ్ఛగా సంచరించే. ఏదైనా దేవుడికి బలి ఇవ్వడానికి ఊళ్ళో ప్రజలందరి సమ్మతితో ఒక ఆంబోతును వదులుతారు. ఇది ఎవరి చేలలోనైనా స్వేచ్ఛగా తిరుగవచ్చు. ఎవరూ ఏమీ అనకూడదు. ఇదే విధంగా ఆడవాళ్లను కూడా దేవునికి వదులుతారు. ఆమె ఊరుమ్మడి ఆస్తిగా ఉంటుంది. వీరిని దేవదాసి, జోగిని, బసివి, మాతమ్మ మొదలైన పేర్లతో పిలుస్తారు. అయిలిగా నీ సిన్నకొడుకును ఊరుమీన జన్నె కిడిసినావుర (కొలిమి.:116)

జప్న: అన్య.నా. = తొందరగా. వోరారి రామా! జప్నతిని రా గీడ బొచ్చెడు పనుంది రాకపొయ్యేవు గట్లా. (కక్క:89)

జబరదస్తీగ: అన్య.నా. = దౌర్జన్యంగా, ఆధిపత్యంగా, విశిష్టంగా, కొత్తగా, అందంగా మొదలైన అర్థాలున్నాయి. జబరదస్తీగా కంభాలు పీకిచ్చిన దొరకు ఒంటినాగలిగాడు అడ్డమా (కొలిమి.:86)

జబిరిండు: క్రి. = కొట్టాడు. ఏం జబిరిండు ఇట్ల తోల్లూడొచ్చినయ్రని. (చి.దే.:38)

జబీ భూల్ గయారే: అన్య. = అప్పుడే మరచిపోయావురా. అరే పట్వారీ జబీ భూల్ గయారే. (చి.దే.:70)

జబ్బలు: నా. = భుజాలు. సుంకరోల్లిద్దరు నర్సింహం జబ్బలుబట్టి గొరగొర ఈడ్సుకచ్చి దొర ముంగట పట్టుకొని నిలుసున్నరు. (కొలిమి.:93)

జమ: అన్య.నా. = ఒక్కదగ్గర. అక్కడ అన్ని కాలేజీల నుండి వచ్చిన విద్యార్థులు జమ అవుతారని, పెద్ద సభ జరుగుతుందని ప్రకటించినాడు. (స.హై.:11)

జమాత్: అన్య.నా. = తరగతి. ఇమామ్ గారి జమాత్ ఇంకా ప్రారంభ కాలేదు. (స.హై.:217)

జమాన: అన్య.నా. = ప్రాచీన కాలం, చాలా కాలం క్రితం. జమాన బదులాంచిపోతంది. (కొలిమి.:91)

జమానత్: అన్య.నా. = పూచీకత్తు. ఆ తర్వాత జమానత్ మీద విడుదలైన. (ఆ.పి.:106)

జమాబంది: అన్య.నా. = శిస్తు నిర్ణయించే (భూమి). అవునుగానీ... మంచి భూమి పరంబోకు గాని, సివాయె జమాబంది భూమిగాని ఇప్పట్ల లేదురా. (అడవి:57)

జమిందారు: అన్య.నా. = నిజాం కాలంలో రాజుకు భూమి శిస్తు వసూలు చేసి ఇచ్చే అధికారి. తరువాతి కాలంలో ఈ పదానికి అర్థం భూస్వామిగా మారిపోయింది. (కొలిమి.:71)

జమిడికె: నా. = వాద్య విశేషం. పదం పాడుకుంట, నోరుతోనే జమిడికె ఆయించుకుంట పెద్దమ్మ గుడిముంగట దుబ్బల గుడిసేపు అంగంగి ఎగిరిండు... (కొలిమి.:137)

జమిలిగ: అన్య.నా. = జంటగా, గుంపుగ. ఈడు మీదున్నప్పుడు నీ అసొంటోల్ల అయిదుగురిని జమిలిగ తన్నెటోన్ని. (కొలిమి.:127)

జమీను: అన్య.నా. = భూమి, ఒడంబడికపై రైతు సేద్యము కొరకుతీసికొను వ్యవసాయభూమి. ఎందునెరుకలేనోల్లను సూసి ఎకురాలకెకురాల జమీను నాదన్నప్పుడే అఏమన్నముంఁడి. (కొలిమి.:77)

జమైనట్టు. క్రి. = కూడినట్లు, చేరినట్లు. నలుగురెందుకు జమైనట్టు (కొలిమి.:89)

జర: అన్య. = కొంచెం. పోతం, కాని ఎందుకు పోవాల్నో సభ ఎందుకు జరగద్దో జర సమజాయించి చెప్పుంఁడి. (అడవి: 18)

జరూరుగ: అన్య.నా. = వెంటనే. పెద్దొర జరూరుగ రమ్మన్నడు... (కొలిమి.:89)

జర్గిందంత: క్రి. = జరిగినది అంత. సక్కగ కలెమ్మ ఇంట్కిబోయిన ఎల్లయ్య ఆల్లబావింటికాడ జర్గిందంత జెప్పి గాడు గరంగరం గుండేందమ్మా కలెమ్మా. (కక్క:18)

జర్గుతలేవు: క్రి. = జరగటంలేదు. ఏందిర కొట్లాట... ఎన్ని జర్గుతలేవు... నర్సింహం విసుక్కున్నడు. (కొలిమి.:117)

జర్దా: అన్య.నా. = నమలడానికి ఉపయోగించే పొగాకు. పాన్ సుపారీ సుగంధపు దినుసుల దుకాణాలు, చిక్ని చాలియాలు, లవంగ్ ఇలాచీలు, జాజీ జాపత్రులతోపాటు జర్దా, కాచులు కూడ అమ్ముతరు. (స.హై.:117)

జర్నలిస్టులు: అన్య.నా. = పత్రిక విలేకరులు/విలేఖకులు. ప్రొఫెసర్లు, లెక్చరర్లే కాక లాయర్లు, జర్నలిస్టులు, డాక్టర్లు మొదలగు మేధావులెందరో పాల్గొన్నరు. (స.హై.:70)

జల్తజేసుకోంఁడి: అన్య.క్రి. = జల్సాచేసుకోండి, పండగచేసుకోండి. ఇయ్యల్ల తెచ్చుకొని జల్త జేసుకోంఁడి... (కొలిమి.:122)

జల్ది: అన్య.నా. = తొందరగ. మా ఇల్లు జల్ది దొరికిందా (ఆ.పి.:11)

జల్మము: నా. = జన్మ. సీ... గీ జల్మముండెందుకు. (కొలిమి.:125)

జల్లియ్యి: క్రి. = చల్లించడం. ఇగో రేపే మోడోనికి జెప్పుత మందు జల్లియ్యి... (కొలిమి.:82)

జవాన్లు: అన్య.నా. = సైనికులు. పోలీసు జవాన్లు మధ్య స్టేషన్లల్ల చెక్ చేసి ఆ కొంచెం బియ్యాన్ని కూడ గుంజుకునేటోళ్ళు. (స.హై.:84)

జవ్వున: నా. = వెంటనే, తొందరగా. తాటిగొలల కల్లు చిన్కులు బడి అట్లుగట్టిన వొంటిమీన ఈగెలు జవ్వున ఆల్తున్నయ్ రుమాల్దీసి ఈగెల్ని ఊపుకుంట. (కక్క:81)

జహనుమా: అన్య.నా. = స్వర్గం. ఫలక్‌నుమా పోయే తోవల జహనుమా ప్యాలెస్ ఉండేది. (స.హై.:74)

జాంటు: అన్య.నా. = పురుషాంగం (ఒక బూతు). ఓరి కక్కులు ఓ ముచ్చెట! నువ్వేద్వనంటె చెప్త నా జాంటుకు తీటబట్నాదిరా! నేనెందుకేద్త పో!. (కక్క:5)

జాగ: అన్య.నా. = స్థలం. గా బెత్తెడు జాగమ్మికాపోని బాగ్గట్టి పోరడు నే బొయ్యి మావోల్ల ఇంటికాడ బత్తమయ్యా. (కక్క:14)

జాగిట్ల: నా. = ఇంటిలోపలి ముందు భాగం, వసారా. ఇంటికెల్లబోయి గింతన్నందిని జాగిట్ల మంచమేస్కోని నిద్రబొయిండు. (కక్క:48)

జాగిరాలు: నా. = కుక్కలు. పుల్లు సిట్టపుల్లు వస్తయంట బయమయింది ఒకనికి. జాగిరాలు వట్టుకుంటయో ఎందో అనుకున్న డింకోడు. (ము.ప.:48)

జాగీరు: అన్య.నా. = రాజు బహుమానంగా ఇచ్చే భూమి. నేటి ఉస్మానియా యూనివర్సిటీ, సీఫెల్, నుండి బాగ్ లింగంపల్లి వరకూ ఈమె జాగీరులోని ఇలాఖాలు. (స.హై.:178)

జాటోత్: నా. = లంబడి వాళ్ళ ఇంటిపేరు. వీండ్ల ఇంటిపేర్లు ఇంక తమాస గుంటయి. కాట్రావత్, దాక్రావత్, ఘుఘులోత్, బాండావత్, బాణోత్, జాటోత్....(ము.ప.:58)

జాడ: నా. = గుర్తు, చిరునామా. ఉసికె దిబ్బమీన మనిషిని ఈడ్చుకపోయిన జాడలు, సెప్పుల అచ్చులున్నయ్. (కొలిమి.:162)

జాడిచ్చిన: క్రి. = వెళ్ళిపోయిన, రాలిపోయిన. పొలాల మీన్నుంచి, ఆకులు జాడిచ్చిన అడివిలనుంచి ఆగుల ఇసుకమీన్నుంచి... (కొలిమి.:139)

జాడిత్తంది: క్రి. = పోతుంది. పూతంత జాడిత్తంది. (కొలిమి.:66)

జాడీలు: నా. = అక్కడ పెద్దపెద్ద గాజు జాడీలల్ల చూడంగనే నోరూరేటట్లు తేనెలూరే హల్వాలు, అరబ్బీ మురబ్బాలు ఉండేవి. (స.హై.:112)

జాన్వర్లు: అన్య.నా. = పశువులు. బందెకు జాన్వర్లు రాలేదు. (చి.దే.:29)

జాబ్: అన్య.నా. = ఉద్యోగం. గవర్నమెంటు జాబ్ దొరికిందన్నమాటా (ఆ.పి.:14)

జామురెయ్యున్నది: నా. = సూర్యాస్తమయం అయింది. ఇంక జామురెయ్యున్నది. ఆడ కొండమామిడి సెట్టున్నది. కట్టెలు లెస్సగున్నయి. అందరు కల్చి కట్టెలు దెచ్చి కుప్ప వెట్టిను. గురువు పుల్లగీసి నెగడు ఏసిండు. (ము.ప.:53)

జారగిల: క్రి. = జారడం. బీడీ అంటించి కుర్చీ వెనక్కు జారగిలబడ్డాడు. (ఆ.పి.:21)

జాలారు: నా. = స్నానాలు చేసే స్థలం, వంట పాత్రలు కడిగే స్థలం. ఇంటెన్క జాలాట్లకు నాగవెల్లి బొయ్యిండు. (కక్క:63)

జావ్: అన్య.క్రి. = వెళ్ళు. జైలుకు పంపిస్త కబర్దార్ అని వార్నింగ్ ఇచ్చి జావ్ అని హుంకరించినాడు. (స.హై.:39)

జికిరి: అన్య.నా. = సంబంధం. మీరు మంచిగుండాలే గానీ లేకుంటే మేమెందుకు జికిరి జేస్కుంటం. (వొయినం:51)

జిగట: నా. = బంక, అతుక్కునే స్వభావం. వీపును చుట్టిన చేతికి వేడిగ, జిగటగ తాకింది. (స.హై.:124)

జిగ్రీదోస్త్: అన్య.నా. = ప్రాణస్నేహితుడు. చాయ్‌ల మీద చాయ్‌లు తాగుకుంట ఎదురంగ నిలబడ్డ జిగ్రీదోస్త్ చార్‌మీనార్‌తోటి అంతులేని ముచ్చట్లు. (స.హై.:01)

జిట్టపులోలె: నా. = చిరుతపులి. ఎనుక కాల్లమీన గూకున్న జిట్టపులోలె ముకుందరెడ్డి ముంగట కన్పిచ్చిండు. (కొలిమి.:68)

జిట్టిరేగు: నా. = చిన్నరేగు పండ్ల పొద. దంతె, పర్కి, నల్ల గొడిసె, జిట్టిరేగుపొదలతో కాలుతీసి కాలుపెట్టకుండా ఉంది. (అడవి:86)

జిన్గింది: క్రి. = చినిగింది. ఎల్లయ్య తర్పు పెద్దమడ్సి సిర్రబుర్రు ఆడిండు. వొకల్మీద వొకలు బడ్డరు ఆగమయ్యకు అంగి దోతి జిన్గింది మట్టంత నిండింది మట్టి పిడ్సోలె అయ్యిండు. (కక్క:19)

జిబిలిక పండ్లు: నా. = అడవిలో పండే ఒక రకమైన పండ్లు. జంగ్లాత్‌వాళ్ల కంట పడకుండా చెట్ల చాటుగా, పొదల చాటుగా తప్పించుకుంటూ తునికిపండ్లు, ఇప్పపువ్వు, జిబిలిక పండ్లు, ఎలక్కాయలు, ఏది దొరికితే అది తిని కడుపు నింపుకున్నారు. (అడవి:152)

జిమ్మేదార్: అన్య.నా. = జవాబుదారీ, బాధ్యుడు. కాని జాగల దెబ్బతగిలితె లటుక్కున పానంబోతెగింత ఎవల్లు జిమ్మేదార్. (అడవి:62)

జిలేబీలు: నా. = తినే తియ్యని పదార్థం. ఆ సైకిల్ వచ్చిన శుభసందర్భంల అమ్మ దానికి పూలదండ వేసి కొబ్బరికాయ కొట్టి తమ గల్లీల అందరికీ జిలేబీలు పంచింది. (స.హై.:03)

జివాలు: నా. = జంతువులు. సప్పుడుకు కదుమ జివాలు బెదురుతయ్. (కొలిమి.:171)

జిహాద్: అన్య.నా. = పవిత్రయుద్ధం. ఫిరంగీలందరు కాఫిర్‌లు వారికి వ్యతిరేకంగా జిహాద్ చేయండి. (స.హై.:213)

జీతంగొంటబోయి: క్రి. = జీతం తీసుకొనిపోయి. ఇంట్ల సారెడిత్తులు లేవు. జీతంగొంటబోయి గొండ్లిల్లల్ల కల్లుకు పారబోసచ్చే. (కొలిమి.:63)

జీబా: అన్య.నా. = రకరకాల పేర్లతో రంగురంగుల పతంగీలు. ఏక్‌కలం, దోకలం, జీబా, తాగేదార్ పతంగీలు. (స.హై.:222)

జీలుగుచెట్లు: నా. = జిల్లేడు. జీలుగు చెట్ల కల్లు, ఈతచెట్ల గబ్బాము తిని ప్రాణం నిలబెట్టుకున్నారు. (అడవి:152)

జీవిగంజి: నా. = మనిషి తుది శ్వాస విడిచేముందు ఏదైనా ద్రవం తాగించడం. అయ్యో! ముసలవ్వకి జీవిగంజి బొయ్యనాన్నోల్లు ఎవల్లేక పాయిరి. (కక్క:3)

జీవ్తం: నా. = జీవితం. అమ్మా నాపెల్లం కలిని మంచిగ జూస్కో దాని రుడాన బడిబోతున్నదాని జీవ్తం ఆగంగాకుంట జూస్కో గిప్పుడు కలివుత్త మడ్సిగాదు. (కక్క:1)

జుట్టుపిట్ట: నా. = నెమలి. జుట్టుపిట్టోలె ఎగురితివి. ఇంజనకగ్గితల్ల... ఇంజనంటదెత్తివి. (కొలిమి.:146)

జుట్టుపోసలు: నా. = తల వెంట్రుకలు. మా జుట్టుపోసలు ఇరుకబట్టి తోలుబొమ్మలాడిచ్చినట్టుగ ఆడిత్తండ్రు. (కొలిమి.:96)

జుమ్కాలు: అన్య.నా. = స్త్రీలు ధరించే ఆభరణం. ఇగ్గో ఈడ సూడు! దీన్ని 'టూక్రి' అంటం మా బాసల. సెవ్లకు జుమ్కాలెక్కనున్నది 'టోప్లి'. పక్కకు గొల్సులెక్క నుండెడిది 'ఆడ్కాట్'. టోప్లి మీ కుండెడిది 'గూగ్రి'. (ము.ప.:59)

జుర్మాన: అన్య.నా. = జరిమాన, అపరాధ రుసుము, దండుగ. ఒకొక్కడు ఇరవై అయిదురూపాయలు జుర్మాన కట్టాల. (అడవి:74)

జుర్రెటోళ్ళు: క్రి. = ధ్వన్యనుకరణ పదం. చింతకాయ తొగితోటి నంచుకుంట దానిని జుర్రెటోళ్ళు. (స.హై.:85)

జులపాలు: నా. = జుత్తు. కట్టేయుండ్లి లంజకొడుకుని. ఆ సెట్టుకు అని ఆర్డర్ వేసి కళ్లలోకి పడుతున్న జులపాలను సవరించుకొని సిగరెట్ వెలిగించి గట్టిగా ఒక దమ్ము లాగి కళ్ళు మూసుకొన్నాడు. (అడవి:83)

జులాయి: నా. = పనిపాట లేకుండా తిరిగేవారు. ఆ పండిత్ దేశదిమ్మరిగ, జులాయిగా ఉత్తర భారతదేశం నుండి హైద్రాబాద్‌కు కట్టుబట్టలతో వలస వచ్చినప్పుడు. (స.హై.:112)

జులుం జేయపట్టిండ్లు: క్రి. = దౌర్జన్యం చేస్తున్నారు. అడివికి బోతే జంగ్లాతోల్లు ఎట్లబడితే అట్ల జులుం జేయపట్టిండ్లు. (అడవి:57)

జులూస్: అన్య.నా. = ఊరేగింపు. మొన్న తొమ్మిదో తారీఖున పెద్ద జులూస్ భీ తీసినారు. (స.హై.:35)

జువ్విసెట్టు: నా. = ఒక రకమైన చెట్టు. ఇది రావి చెట్టును పోలి ఉంటుంది. జువ్విసెట్టు కింది కురుకు... (కొలిమి.:135)

జూలా. నా. = ఉయ్యాల. మైదాన్‌ల పిసల్ బండాలు. జూలాలు. తరాజులు. (స.హై.:222)

జూశ్న: క్రి. = చూసిన. దెబ్బకి కిందబడ్డ కక్కన్ని జూశ్న బర్రోల్ల ఎల్లయ్య పెద్ద జీతగాడు పాపిరెడ్డి తమ్మునికి. (కక్క:11)

జూస్టాలకల్ల: క్రి. = చూసేసరికి. అమీన్సావు ఇంట్లకు బోయి జూస్టాలకల్ల ఇంటి దూలాన్కి ఉరిబిశికి నిగ్ర నీల్గి నాల్కె గర్సుకొని ఏలాడ్తుంది పకీరు తాత పీన్గ. (కక్క:79)

జెకముక: నా. = చెకిముకు రాయి. దీన్ని రాపిడి ద్వారా వచ్చిన నిప్పుతొ చుట్ట వెలిగించుకుంటారు. జెకముక సుత తడిసింది. (కొలిమి.:101)

జెట్టలుబుట్ట: నా. = ఒక రకమైన తిట్టు. సాధారణంగా చేతి వేళ్ళకు ఒక రకమైన కాయలు కాసి అవి నొప్పిని కల్గిస్తూ ఉంటాయి. ఆని సేతులు పడిపోను. జెట్టలు బుట్ట. (కొలిమి.:63)

జెడవట్టుక: క్రి. = జెడపట్టుకొని, ముత్తాల్ను ఏడిపించకు సెంద్రయ్యా! అంట సుంకులమ్మ శానమాట్లు సెప్పుండె, ఇంటడా వాడు మల్ల సాటుకొచ్చి జెడవట్టుక గుంజుతడు, ముక్కుసెవులు నులుపుతడు. నోరు మూస్తడు, గదువలు గిస్తడు, ఆ పిలగాడిగ తక్కువోడా (ము.ప.:11)

జెడ్ల: నా. = జెడలో. రేపు నీ పుట్టినదినం బిడ్డ! కొత్త లంగ కట్టుకోని, జాకీటు తొడుక్కోని, జెడ్ల పూలు వెట్టుకోని, కాల్లకు బండారు, సున్నంత పారాని వెట్టుకోని, అప్పుడు ఉంగ్రం పెట్టుకుందువంట నాయన సెప్పిండు. (ము.ప.:64)

జెనుకకుండ్లి: క్రి. = వణుకకండి, భయపడకండి. మీరేమి జెనుకకుండ్లి... (కొలిమి.:171)

జెన్నె: నా. = దేవ కన్య, సంప్రదాయ వేశ్య, కొన్ని కులాల్లో దేవకన్యలుగా యువతులను విడిచిపెడతారు. మాఆడిబిల్లను గీళ్ళకు జెన్నెకొదులుతం అది మా ఆనవాయితి దాన్ని పూర్లె మాద్గులంత ఆడుకుంటరు తొమ్మిది దినాలు పదోరోజు ఆజెన్నికొదిలిన మాఆడిబిడ్డ ఎల్లమ్మేషంగద్దది. (కక్క:118)

జెపజెప: నా. = తొందర తొందరగా. జెర జెపజెప రాయె పొద్దెక్కుతంది... (కొలిమి.:53)

జెప్తి: క్రి. = చెప్పాను. ఆని పానం మంచిగ లేదని ముందే జెప్తి. (అడవి:106)

జెయ్యతందుకు: క్రి. = చేయటానికి. హలాల్ జెయ్యతందుకు ఎవల్లో ఎందుకు నేనే జేస్త. (అడవి:47)

జెరం: నా. = జ్వరం. ఆరం రోజులవట్టి జెరంగొడ్తంది... (కొలిమి.:153)

జెరంత: నా. = కొంచెమంత. జెరంత పనుంది, నేను మెల్లెగొస్త. (ఆ.పి.:138)

జెరయినంక: నా. = కొద్దిసేపటి తర్వాత. మల్ల పోదువులే, జెరయినంక! ఒకసారి ఆడరాదు అంట ముత్తాలు సెయ్యందుకొన్నది. (ము.ప.:45)

జెరసూడాలె: క్రి. = కొంచెం గమనించాలె. జెరసూడాలె మంచిగ గుర్తుపట్టగలది. అందుకోసానికె సెప్తున్న. ఇంద్ల తప్పున్నాది. (ము.ప.:30)

జెరసేపట్ల: నా. = కొద్ది సేపట్లో. జెరసేపట్ల ఈరేశం 'జీబాలై లంగాలంగోర్' ఎగరేసిందు. అమీదు 'అద్దా'ను కటాయించిందు. (ము.ప.:88)

జెర్రోలె: నా. = జెర్రి వలె. ఆ పాతళగరిగె వింత ఆకారంతో ఉంగరాల ఉంగరాల గొలుసులతో, మొండ్లతో, కొండ్లతో గలగల చప్పుళ్ళతో వెయ్యికాళ్ళ జెర్రోలె, వొంద చేతుల ఆక్టోపసోలె కనబడుతుంది. (స.హై.:63)

జెల్ది: అన్య. = తొందరగ. లచ్మయ్యను కలిసి్రనా అంటె, కాలన్న కింద వెట్టకుంట పన్లన్ని జెల్ది సేపిచ్చుకుంటరు. (ము.ప.:20)

జెల్లలు: నా. = ఒక రకమైన చేపలు. ఏయి కావాలన్న ఇండ్లనే ఉన్నయి సూడమ్మా! ఇగ్గో, రొయ్యలున్నయి, పర్కశేపలున్నయి. ఉస్కెదొంతులున్నయి, మాలపెంకిరిలున్నయి. మల్ల, సందమామాలు, మార్పుగాండ్లు, జెల్లలు, కొర్రమట్టలు, వాల్గశేపలు, బొమ్మిడిశేపలు, పొట్టురొయ్యలు–అన్నున్నయి. (ము.ప.:119)

జెష్ట పుట్టుక: వి. = దరిద్ర పుట్టుక. పుట్టుడే జెష్ట పుటుక బుట్టింది. (కొలిమి.:87)

జెష్టముండ: నా. = దరిద్రపు ముండ, భర్త చనిపోయిన స్త్రీ. జెష్టముండ గవన్ని అయిపోయినాయే ఎల్కలు గిట్ల దిన్నయా దొంతి మీన మూత బెట్టలె. (కక్క:52)

జేగర్తగ: నా. = జాగ్రత్తగ. నర్సింహం పెయ్యిమీని దెబ్బలు జేగర్తగ సూసిందు. (కొలిమి.:65)

జాగల్ల: అన్య.నా. = స్థలంలో. అన్ని జాగల్ల కుర్సీలు, దీవాన్లు యాడి కెల్లొస్తయి అన్నడు. (ము.ప.:32)

జేత్తర్రా: క్రి. = చేస్తారు రా. నీ అంతు పనెవ్వడు జేత్తర్రా నువ్వు లడాయిలు సేసుకుంట కూకుంటె... (కొలిమి.:59)

జేరిండ్లు: క్రి. = చేరారు. మాదుగులంత పెద్దమ్మ గుడికాడ జేరిండ్లు... (కొలిమి.:173)

జేరిపోతులోలె: నా. = జెర్రిపోతువలె. పాముల్లో ఇది ఒక రకం. ముడుతలువడ్డ నల్లటి సెర్మము పికిలిపొయి ఎన్నంత జేరిపోతులోలె దద్దులు. (కొలిమి.:153)

జేల్ల: అన్య.నా. = జైలు. జేల్లనుంచి పారొచ్చినోని తీర్గున్నడు... (కొలిమి.:122)

జేవురించింది: క్రి. = జేగురించింది, ఎర్రబడింది. ఆకసం పడుమటి దిక్కు నర్సింహం మొఖమోలె జేవురించింది. (కొలిమి.:111)

జేవులు: నా. = జేబులు. పట్లం కెల్లి, లెక్కలు గిట్ట సరిగిన్నయో లేదొ సూస్తందుకొచ్చెటోండ్లనుగూడ లచ్చమయ్య సేటు మంచిగ ఇంటికి తీస్కచ్చి ముచ్చట్లు సెప్పి, జేవులు నింపి, పుస్తకాలల్ల మంచిగ రాపిచ్చుకోని ఆడికెల్లి పంపుతడు. (ము.ప.:20)

జేసుకోరాదు: క్రి. = చేసుకోవచ్చు కదా. కలల గనిపిస్తే గిట్ల ఉరికి రాకడనేన పెండ్లి జేసుకోరాదు. (అడవి:43)

జొండ్లు: నా. = జొన్నలు. సేపొయ్యి సోడన్ని జొండ్లుదెచ్చి గిప్పడే ఇసురుకరాను పోయిన. (కొలిమి.:63)

జొనిపి: క్రి. = చేర్చి. జెగ్గడు పశువుల్ని సాలలో జొనిపి తండ్రి కంటె ముందే యిల్లు జేరిండు. (జె.యి.:10)

జొన్నలిసిరేది: క్రి. = జొన్నలను విరిరే ఆమె. జొన్నలిసిరేది బయట కుర్కొచ్చింది కలెమ్మ. (కక్క:13)

జొరిండు: క్రి. = దూరాడు, వెళ్ళాడు. మల్ల మొగ్గం జొరిండు. (ము.ప.:37)

జోకడం: క్రి. = తూచడం. పిల్లిగడ్డపు సెక్కసేటు కాంటాబెట్టి వాళ్ళ మూలుగుడుల జోక్కొని సంచులు నింపుకొని ఆల్ల సేతుల్ల సిల్లర పోత్తండ్రు. (కొలిమి.:140)

జోక్‌లు: అన్య. = ఛలోక్తులు, చతురులు. సాబ్ కా జబాన్ నికాలో, సాబ్ కా భేజా నికాలో అంటున్న సర్వర్ల ద్వంద్వార్థాల జోక్‌లు. (స.హై.:09)

జోగుతంది: క్రి. = నిద్రవల్ల తూగడం. నాత్రి సీకటి దుప్పటి కింద జోగుతంది. (కొలిమి.:133)

జోడెడ్లు: నా. = రెండు ఎడ్లు, జత ఎడ్లు. ఇక ఆమె రెండు రోజులలో చనిపోతుందనగా తల్లి షర్ఫున్నిసా జోడెడ్ల బండిలో మెత్తటి ఎండు గడ్డిపరిచి దాని మీద జంపఖానా వేసి ఆమెను అందులో పడుకోబెట్టింది. (స.హై.:197)

జోరబంత: నా. = గోనెసంచి. ముసల్ది సవుట పొలాలల్ల వొరిగోశ్న కొయ్యకాలల్ల పర్గేరి సంకల సారెడు సారెడు వొరి గొల్సులు జోరబొంతల ముద్సుకుని... (కక్క:2)

జోరుగ: అన్య.నా. = ఉత్సాహంగ, ఎక్కువగ. ప్రతాపరెడ్డి మీసాలకింద పెదవులు జోరుగ నవ్వినయ్. (కొలిమి.:110)

జోర్వాన: నా. = పెద్దవాన (కన్నీళ్ళు ఆ విధంగా కారుతున్నాయని పోల్చడం). కొడ్కున్దల్చుకొని కుమ్లికుమ్లి ఏడ్చి కొడ్కు పిల్లగాన్ని దల్చుకొని తల్లడిల్లింది. కడుపు జోర్వానైగుర్సి జాల్వారింది. (కక్క:3)

జోలి: నా. = సంగతి, విషయం. ఇంకోల్ల జోలి జట్టు పడది ఈల్లకు... (అడవి:34)

జోలె: నా. = సంకన వేలాడదీసుకునే సంచి లేదా గుడ్డ. ఒక ముసలి సాధువు దయతలచి తన జోలె నుండి ఒక పంచె తీసి ఇచ్చినాడు. (స.హై.:144)

జోళ్లు: నా. = చెప్పుల జత. ఆడపిల్లకు సంబంధం కుదరాలంటే అరడజను చెప్పుల జోళ్ళరగాలె. (ఆ.పి.:122)

ఝుగ్డా: అన్య.నా. = తగాదా. పొట్టెగాండ్లుబీ వచ్చి ఝుగ్డా పెట్టుకుంటరు. (చి.దే.:40)

ఝాడిచ్చి కొట్టినయ్: క్రి. = ఎక్కువగా కురిసాయి. జేష్ఠమాసంలనే ఆనలు ఝాడిచ్చి కొట్టినయ్. (కొలిమి.:148)

ఝాడిచ్చి: క్రి. = విదిలించడం. తల రూమాలిప్పి ఝాడిచ్చి, కొసలు మడతబెట్టి కొమ్ము రుమాలు సుట్టుకున్నడు. (కొలిమి.:54)

ఝాటా: అన్య.నా. = అబద్దం. ప్రపంచమె బహు ఝాటా. (స.హై.:125)

టకటకా: నా. = ధ్వన్యనుకరణ పదం. టకటకా కూచున్నారంతా. (ఆ.పి.:25)

టక్కరయి: క్రి. = ప్రమాదం జరిగి. బారపొదుగు లాకదెబ్బ, గాడికెల్లీడికి సరంగనె, కాల్లల్ల టక్కరయి, అమ్మా! అంటారుస్త, దబ్బుమంట కిందవడ్డడు. (ము.ప.:35)

టక్కర్: అన్య.నా. = ఏదైనా వాహనం తగిలి ప్రమాదంం జరగడం. ఏదైనా టక్కర్ అయ్యి దెబ్బలు తగిలి దవాఖాన్ల పడిందేమోనని అమ్మ ఏడుపులు. (స.హై.:82)

టక్కున: నా. = అకస్మాత్తుగ చేసే పనిని తెలిపే ధ్వనికి అనుకరణం. అయిలయ్య గొంతు పట్టేసినట్టుగ టక్కున ఆగిపోయిండు. (కొలిమి.:105)

టాం: నా. = బహిర్గతం, మార్మోగటం. అట్లనైనా ముందటి కొచ్చిబిలుత్తుండ్రు ఏంజెయ్యాలె గిప్పటికే ఊరంత టాంటాంమయ్యింది. గాపేరే పడిపోతట్టుంది. (కక్క:109)

టాంగా: అన్య.నా. = గుర్రపుబండి. బైటికివచ్చేవరకల్లా టాంగావాళ్ళు ఎగబడ్డారు. (చి.దే.:40)

టార్గెట్టు: అన్య.నా. = లక్ష్యం. గొడవలు చెలరేగంగనే పోలీసులు జోక్యం చేసుకొని మళ్ళీ సత్యాగ్రహులనే టార్గెట్టుగ చేసి కొట్టినారు. (స.హై.:154)

టి.టి.సి: అన్య.నా. = ఉపాధ్యాయుల శిక్షణ తరగతులు(టీచర్స్ ట్రైనింగ్ కోర్సు). చిన్నక్క అప్పటికే టి.టి.సి. కంప్లీటు చేసుకుని టీచర్‌గ పనిచేస్తుంది. (స.హై.:49)

టికాయించు: అన్య.క్రి. = కుదురుకొను. అమ్మ అందరు నన్ను కన్నబిడ్డలెక్క జూస్తరు. ఆల్లే నా అండ ఉండకుంటే గిన్ని దినాలు ఆడ టికాయిస్తున్న. (వొయినం:145)

టిఫిన్: అన్య.నా. = ఉపాహారం. టిఫిన్ డబ్బాల అన్నం పెట్టుకుని కాలేజీకి పోతే నమోషీ అని ఆకలితో అట్లనే నకనకలాడెటోడు కానీ టిఫిన్ డబ్బా మాత్రం పట్టుకుపోయేటోడు కాదు. (స.హై.:06)

టియర్ గ్యాస్: అన్య.నా. = బాష్పవాయువు. ఆ టియర్ గ్యాస్ గోళాలు దూసుకొచ్చి తమ గుంపులపై పడసాగినాయి. (స.హై.:13)

టీచర్: అన్య.నా. = ఉపాధ్యాయులు. మనూరి కొత్త టీచర్. (ఆ.పి.:11)

టీనేజీ: అన్య.నా. = యుక్త వయస్సు. పెరిగే పిల్లలు టీనేజీ దశల స్వేచ్ఛ కోసం, ఉనికి వ్యక్తిత్వంకోసం ఆరాటపడుతుంటరు. (స.హై.:137)

టెక్కె: నా. = మంచం, బల్ల. బయటపడుకుంటనె కచ్చీరుపెన్గడి దాటి ఏపసెట్కింద నిలబడి మిద్దెకెల్లి జూసెటాల్లకు ఎంకట్రెడ్డి పటేలు టెక్కె మీన గూసొని కనపడ్డాడు. (కక్క:93)

టేబుల్ లాంపు: అన్య.నా. = టేబుల్ పై పెట్టే దీపం. ఆ రాత్రి సాపాటు అయిన తరువాత బావి గచ్చుమీద ఆరాం కుర్చీల పుర్సత్‌గ పండుకుని టేబుల్ లాంపు వెలుతురుల నరేష్ ఇచ్చిన పాకెట్ విప్పినాడు. (స.హై.:211)

టైం: అన్య.నా. = సమయం. ఇప్పుడు టీచర్లంతా టైం ప్రకారం బడికొస్తుండ్రు. (ఆ.పి.:41)

టైంపాస్: అన్య.నా. = కాలయాపన. దినమంతా సోమరిగ గడపటం, టైంపాస్ కోసం గ్రాండ్ హోటల్ల బేకార్‌గ కూచుని చాలు తాగుకుంట... (స.హై.:69)

టైపు: అన్య.నా. = పద్ధతి. రైలు ప్రయాణాలల్ల సహితం దస్తర్‌ఖానాల టైపులనే భోజనాలు ముగిస్తరు. (స.హై.:68)

టొంగులు: నా. = మొట్టికాయ, తలమీద పిడికిలితో కొట్టడం. మల్లికాంబ బిడ్డ సత్తెమ్మను ముంగటేసుకొని నెత్తిమీన టొంగులు పొడుసుకుంట పేండ్లు కుక్కుతంది. (కొలిమి.:140)

ట్రాన్సిల్స్: అన్య.నా. = గదవలు. ట్రాన్సిల్స్ వాచి తీవ్రంగ జ్వరం వచ్చింది. (స.హై.:92)

ట్రాన్స్‌ఫర్: అన్య. = బదిలీ. ఎమ్మీవోను మందలించి మీ ట్రాన్స్‌ఫరార్డర్ కాన్సిల్ చేయించిన (ఆ.పి.:47)

ట్రే: అన్య.నా. = పళ్ళెం. చాయి కప్పుల ట్రేతో వచ్చిన ముద్దుల పట్టి కళావతి ముద్దబంతి పూవులాగుంది. (ఆ.పి.:88)

ట్రేడ్ యూనియన్: అన్య.నా. = ప్యాపార సంఘం. ఆ సభకు హైద్రాబాద్ ప్రముఖ ట్రేడ్ యూనియన్ నాయకుడు సత్యనారాయణ రెడ్డి ఆధ్యక్షత వహించినాడు. (స.హై.:105)

ట్రైనింగ్: అన్య.క్రి. = శిక్షణ. ట్రైనింగ్ కాలంల బాధలన్నీ మరుగున పడిపోయినై. (ఆ.పి.:77)

ఠకీన: అన్య.నా. = ఆకస్మత్తుగా. చారు వడ్డిస్తున్న అనుపమ చెయ్యి ఠకీన ఆగింది. (ఆ.పి.:104)

ఠపీన: అన్య.నా. = వెంటనే. మీకు వేరే ఇంట్ల కిరాయి రూం చూపిస్తే ఇక్కడ మేమున్నదెందుకూ అనేసి ఠపీన అన్న మొహంలోకి చూచింది ఊర్మిళ. (ఆ.పి.:15)

ఠానా: అన్య.నా. = పోలీస్ స్టేషన్, రక్షకభట నిలయం. అంబటాల్లకు ఠానా సేరుకున్నడు. (కొలిమి.:103)

ఠికాన: అన్య.నా. = ఆశ్రయం, గతి. ఒకవైపు నిర్మల్ల తెల్లోల్లు ఇప్పటికే ఠికాన వెట్టిండ్లు. (అడవి:131)

ఠీక: అన్య. = సరిగ్గా. ఇంతజాములు ఠీక్ ఉన్నయా. (చి.దే.:20)

ఠీవి: అన్య.నా. = ప్రకాశవంతంగ. విక్టోరియా మహారాణికి వున్నంత ఠీవితో ఆ గడియారం గర్వంగా తలెత్తుకుని ఆకాశంలకు చూస్తూ నిలబడేది. (స.హై.:05)

ఠైరో: అన్య.క్రి. = ఆగు. ఠైరో వాండ్ల బాప్ దాదా యాదికొచ్చేటట్లు చేస్త. (చి.దే.:68)

డకేటి: అన్య.నా. = దోపిడి. (చి.దే.:76)

డక్కన్: అన్య.నా. = మూత. కూల్డ్రింక్ సీసాల డక్కన్‌లను ఏరుకుని వాటిని అపురూపంగా దాచిపట్టడం. (స.హై.:222)

డక్కలి: నా. = ఒక ఉపకులం, ఎస్సీలలో ఒక ఉపకులం. కక్కడు లస్మక్క తాతగల్సి డక్కలోల్ల ఇండ్లకాడ్కని బయల్దేరిండ్రు. (కక్క:57)

దక్కోలు: నా. = సార్థకం. గిప్పట్నుంచి ఇల్లెందుల ఇంటి పేర్దీశి కుక్కల కక్కదని పేరు దక్కోలయ్యింది. (కక్క:108)

దప్పు సెంప: నా. = దప్పు మీద. బుక్క ఊప్రిబట్టి పెండ్లి దప్పు సెంప మీద పీర్గాదు బాలయ్య దరువు దంచింద్రు. (కక్క:5)

దబీర్: అన్య.నా. = దబీర్ అంటే ఉర్దూల పాత దస్తావేజులు, మిసళ్ళు భద్రపరిచే కార్యాలయమని. (స.హై.:164)

డబుల్ మీనింగ్ జోకులు: అన్య. = ద్వంద్వార్థాల ఛలోక్తులు. చీరల కోసం కొంతమంది ఆడవాళ్ళు బట్టల దుకాణంలోకి పోంగనే కొంతమంది కొంటె కుర్రాళ్ళు 'అమ్మగార్లొచ్చింద్రు, బట్టలిప్పి చూపియ్యంద్రా' అని డబుల్ మీనింగ్ జోకులు. (స.హై.:09)

డబుల్ సవారీ: అన్య.నా. = ఇద్దరు కూర్చునేది. చారానా ఇస్తే రిక్షాల శాలిబండ నుండి చార్మినార్‌కు డబుల్ సవారీ. (స.హై.:07)

డబుల్: అన్య.నా. = రెట్టింపు, రెండింతలు. నీ కంటే డబుల్ బరువు మోస్తా బిడ్డా! (ఆ.పి.:08)

డబుల్‌యాక్షన్: అన్య. = ద్విపాత్రాభినయం. సింగి మనిషి డబుల్ యాక్షన్. (స.హై.:64)

డాకలి: నా. = సుత్తి, డాకలి, కొరడు, రకరకాల పట్టకారుల సంగీత నాదాలు. (స.హై.:97)

డాక్టరు: అన్య.నా. = వైద్యుడు. ఆ డాక్టరు ఆవేశంగా ఉపన్యసించాడు. (స.హై.:58)

డాన్స్: అన్య.నా. = నృత్యం, నాట్యం. ఇంతల గాంధీశ్వర్ ఊరేగింపు ముందుభాగాన డాన్స్ చేయడం ప్రారంభించినాడు. (స.హై.:12)

డిజైర్స్: అన్య.నా. = కోరికలు. సివిక్స్‌ల మ్యాన్ ఈజ్ ఎ సోషల్ ఎనిమల్, ఎకనామిక్స్‌ల మ్యాన్ ఈజ్ ఎ బండల్ ఆఫ్ డిజైర్స్ అన్న కొటేషన్లు మాత్రం మనస్సుకు ఎక్కినై. (స.హై.:03)

డిపార్ట్‌మెంటు: అన్య.నా. = విభాగం, శాఖ. రెవెన్యూ డిపార్ట్‌మెంటులో గుమస్తా. (ఆ.పి.:14)

డుమ్మా: అన్య.నా. = హాజరు లేకపోవడం. వరుసగ పది పదిహేను రోజులు స్కూలుకు డుమ్మా. (స.హై.:143)

డేక్సా: అన్య. = పెద్ద గిన్నె. పొయ్యిపైన పెద్ద డేక్సాలో కళపెళా అర్థరాత్రి నుండి ఉడుకుతున్న మేక కాళ్ళ బుక్కల పాయా సూపు ఆ ఉదయపు ప్రశాంత వాతావరణంల కమ్మటి వాసనలను, సెగలను పొగలను ఎగజిమ్ముతుంది. (స.హై.:110)

డైరీ: అన్య.నా. = దినచర్య పుస్తకం. అండ్ల పుస్తకాలు, డైరీలు, పేపర్లు కట్టలు కట్టలుగ వున్నై. (స.హై.:98)

డొక్క: నా. = ఊపిరితిత్తుల కింది భాగం. నర్సింహం మంచెల మోకాల్లు డొక్కల కిగ్గుకొని ముడుసుకొని పన్నడు. (కొలిమి.:97)

డొక్కలమ్మ: నా. = గత్తర. ఇంట్ల ఎలుకలు చావటం మొదలు కాంగనే డొక్కలమ్మ(గత్తర) వచ్చిందని ఇండ్లు వదిలి పారిపోయేటోళ్ళు. (స.హై.:86)

డొక్కసింపి డోలుగడ్తనన్నడు: క్రి. = కాళ్లు చేతులు విరిగేలా కొడ్తడు. గిదేందంటే... డొక్కసింపి డోలుగడ్తనన్నడు. (కొలిమి.:129)

డొప్ప: నా. = ఆకులను ఉపయోగించి దోసిలివలె కుట్టడం. ఎదురెదురు గూసోని డొప్పెడు డొప్పెడు కల్లు బట్టించిండ్రు. (కక్క:5)

డొలా: అన్య.నా. = శవపేటిక. ఔర్ హమ్ డొలే మేఁ. (స.హై.:197)

డోలక్: అన్య.నా. = సంగీత వాయిద్యం. డోలక్, సారంగీలు అర్థాంతరంగా ఆగిపోయినాయి. (స.హై.:175)

డోలీ: అన్య.నా. = పెళ్ళి పల్లకి. ఆప్ డోలీ మే హై. (స.హై.:197)

డౌటు: అన్య.నా. = అనుమానం. ఔనే మొన్న ఈ పిల్ల తల్లిగారింటి నుంచి వచ్చినప్పుడే నేనూ డౌటుపడ్డనే మున్పటికంటే పొల్ల మంచి రంగుదేలి పెయ్యిపట్టలే. (వొయినం:67)

డ్యూటి: అన్య.నా. = ఉద్యోగం. తెల్లవారే డ్యూటిలో జాయినావలె (ఆ.పి.:16)

తంగెడు పూవులు: నా. = తంగేడు పూలు. తెలంగాణలో జరిగే బతుకమ్మ పండుగలో ప్రధాన ఆకర్షణ ఈ తంగేడు పువ్వులే. తంగెడు పూవులు మాసిన నెత్తిల పెట్టుకోని ముసిముసి నవ్వుతంది. (కొలిమి.:53)

తంగెడు సెక్క: నా. = తంగెడు బెరడు. గిది మంచిగిను తోలుకు తంగెడు సెక్క కర్కాయ సున్నం రాసి లందెల ఊరబెట్టి బాలెంతకు సాక్రిజెస్నట్టు జెయ్యాలె. (కక్క:47)

తంట: నా. = కష్టం, బాధ. దానితోని మాదండి తంట. (కొలిమి.:147)

తండ్లాట: నా. = మిక్కిలి బాధపడటం, గొంతుకోసిన కోడి ప్రాణం పోవడానికి పడే బాధలాంటిది. మీదొర కంభాలు పీక్కపోతె నువ్వెందుకు గట్ల తండ్లాడివ్...(కొలిమి.:117)

తంతండు: క్రి. = తన్నుతున్నాడు. అడ్డమున్నోన్ని కట్టేసి తంతండు. (కొలిమి.:101)

తంతవి: క్రి. = తన్నితివి. అట్ల నడిచినవనుకో రెండు కూడా మూతిపండ్లు రాలి కింద పడేటట్లు ఈడ్చి తంతివి. (స.హై.:43)

తంతు: నా. = విధానం. మళ్ళ కాసేపటికి మళ్ళ గదే తంతు. (కొలిమి.:52)

తంతెల: నా. = మొట్లు. గోపిని బతిమిలాడి గొలుసుకట్టును విడిపించుకొని చౌరస్తాల ఎత్తు అరుగుల మీద ఉన్న ఒబెరాయ్ స్టోర్స్ షాప్ తంతెల మీద నిలబడి గన్‌ఫౌండ్రీ దిక్కు దృష్టి సారించినాడు. (స.హై.:46)

తందనాలు: నా. = ఆటలు, నాట్యం. అయ్యో! నువ్గాదులే తాగ్సోతువి నేనే తియ్యి నువ్దెచ్చిన కుండల్కు కుండలు కల్లు దాగి తందనాలాడుతున్న...(కక్క:55)

తంబలాయన: నా. = మాదిగ ఆశ్రిత, ఉపకులం. ముగ్గురు ముత్తైదులొచ్చి, అవసలాయన ఇంటికి బోయి పుస్తె, తంబలాయనింట్లకెల్లి బాసింగాలు బాజాల్త తెచ్చిన్రు. (ము.ప.:91)

తంబాకు: నా. = పొగాకు. దీన్ని నోట్లో ఓ పక్కకు ఉంచుకొని చిన్నగా కొంచెం కొంచెం నములుతూ ఉంటారు. అంగళ్లు తిరిగి, ఊరూరు తిరిగి, జాతర్లు తిరిగి పొగాకమ్ముకుంటాడు. అందుకే అందరూ అతణ్ణి తంబాకన్నయ్య అని కూడా అంటారు. (అడవి:147)

తంబూరా: నా. = సంగీత వాయిద్యం. వాళ్ళు పాడుతుంటే పక్కన్నుండి తాళాలు, తంబూరా, హార్మనీ, డోలక్, కంజర్‌లు భజనకు అనువైన సంగీతాన్ని అందిస్తున్నయి. (స.హై.:125)

తకిబికాదు: క్రి. = వెనకడుగు వేయు. ఆకాశం మీన సూరుదు నీలల్ల మొకం దాస్కుంట తకిబికాడినట్టుండె. (కక్క:65)

తకిలీఫ్: అన్య.నా. = కష్టం. ఉన్న తకిలీఫ్ అంతా నిర్మల్ జంగ్లాత్ మోత్మీన్ దొరకు రాపిచ్చి పంపిన. (అడవి:81)

తక్కోల్లం: సర్వ.నా. = తక్కువకులం వాళ్ళం. మనమన్ని దాగుతం, తింటం ఆల్లెక్కోల్లు, మనం తక్కోల్లం గాదురా? (జె.యి.:1)

తఖల్లూస్: అన్య.నా. = కలంపేరు. చందా అన్న తఖల్లూస్‌తో ఆనాటి దక్కన్‌లోనే పేరు ప్రఖ్యాతలు సంపాదించిన తవాయఫ్ ఆమె. (స.హై.:175)

తగ్గంగనే: క్రి. = తగ్గగానే. తగ్గిన వెంటనే. గత్తరవ్యాధిని అరికట్టమని అల్లాకు మొక్కుకుని అది తగ్గంగనే ఆ జ్ఞాపకార్థం చార్మినార్‌ను నిర్మించారని ఒక కథ ప్రచారంల ఉంది. (స.హై.:07)

తచ్చాదుతున్నై: క్రి. = తారాడుతున్నై, సంచరిస్తున్నై. “కేశవరావు మొహమ్మీద సిగ్గుబాపతు ఛాయలు తచ్చాదుతున్నై.” (ఆ.పి.:115)

తటపటాయించు: క్రి. = సందేహించు. తటపటాయిస్తున్న స్వామిని గోపి ఒక్క తోపు తోసినాడు. (స.హై.:14)

తట్టి: నా. = పల్లెం. రెండుజోరబంతలు దీస్కొని పక్క బర్సి తట్టి గిలాస ఏరుజేసి బువ్వొండి రోట్లె తొక్కు రంగరిచ్చి బుక్కెడు బువ్వ బెట్టింది. (కక్క:37)

తడలు: నా. = అలలు, కెరటాలు. సెరువుల తడలు తగ్గి నీల్లు కదలకుంటయిపోయినయ్... (కొలిమి.:81)

తడి: నా. = చేనుకు ఒకసారి నీళ్ళు పారిస్తే ఒక తడి నీళ్ళు పారినట్టు అని అంటారు. అనేకమైనవి పారితే ‘తల్లు’ దిర్గడం అంటారు. కరంటు పంపు సాలయిన కాన్నుంచి నాలుగైదు తల్లుదిర్గె. (కొలిమి.:121)

తడికె: నా. = తడక. వెదురును చీల్చి అల్లుతారు. అడవిలోంచి వెదురు కొట్టి తీసుకొచ్చి బద్దలుగా చీరి తడికెలు, బుట్టలు, గుల్లలు, గంపలు, గుమ్ములు, గాదెలు, జల్లెళ్లు, చేటలు అల్లుతారు. (అడవి:61)

తడిమి: నా. = తట్టి. దుర్గమ్మ నన్ను గదిలకు నన్ను తోలుకపొయ్యి శ్రీరమంత తడిమి చూచింది. (ఆ.పి.:60)

తద్తడి: నా. = తడి తడి. గొడ్లు తద్తడి పచ్చిగడ్డి కంచెంత మేత్తుంటే ఊరు ముత్తాలమ్మకు బోనాలు బేర్సినట్టుగ పసుల హొర్స బంతులాయే. (కక్క:4)

తద్వలు: నా. = సామూహికంలో కొన్ని వరుసలు. రొండు తద్వలు లేవనే లేసింద్రు. (కక్క:41)

తతిమ్మ: నా. = మిగతా, మిగిలిన. తతిమ్మ మాటలు గుక్కతిప్పుకోంగ అదుగునబడి పోయినయ్. (కొలిమి.:76)

తత్తరపడటం: క్రి. = తొందరపడటం. అసంకల్పితంగా కదలడం, మాట్లాడటం. తత్తరపడే అడుగులతోని గుబులు నిండిన గుండెలతోని గుడిదారి పట్టింది... (కొలిమి.:86)

తత్తరబిత్తరగా: నా. = అస్తవ్యస్తంగా. చౌరస్తాల అందరూ ఈ గడబడలకు భయపడి తత్తరబిత్తరగా తీన్ తేరా నౌ అఠారాగా నాలుగు మూలలకు పరుగెత్తుతున్నరు. (స.హై.:15)

తత్తిరి బిత్తిరి: నా. = తడబాటు. గా మాటిన్న పటేలు సలిజెరం బుట్టుకొని తత్తిరి బిత్తిరి అయ్యి జెల్ది మా ఇంటికి దీస్కబోయి నాకైతె వొన్కుడుబెడ్తుంది. (కక్క:79)

తనండ్లతనే: సర్వ. = తనలో తానే. తనండ్లతనే అనుకున్నడు. (కొలిమి.:65)

తనిఖీ: నా. = సరిచూడటం, పరిశీలన. సాగర్రావు! అయిపోయినట్టేనా అనిఖీ చేసిండు. (కొలిమి.:111)

తన్కపోయింది: క్రి. = ఎత్తుకు పోయింది. నేను అమ్మ మంచిగుంటమ్ ముట్టే అయ్యమ్మని పక్కకు జరుగంగనే కాకి కార్జం తున్క మూతిన కర్సుకొని సుట్టను కాళ్ళతో తన్కపోయింది. (కక్క:8)

తన్నుండ్లి: క్రి. = తన్నండి. ఉరుకుండ్రి, తన్నుండ్లి, పట్టుకరాండ్లి... (కొలిమి.:164)

తపతప: నా. = పక్షి తన రెక్కలను, మనుషులు ఏదైన వస్తువును కొట్టేప్పుడు పుట్టే ధ్వనికి అనుకరణ. (కొలిమి.:140)

తపుకులు: నా. = మూతలు. తపుకులు దీస్కరండ్రి దీపాలు ముట్టియ్యాలే. (వొయినం:32)

తప్ప: నా. = అతిగా. తెల్లారే సుక్కపొడిసినప్పుడు తప్ప తాగినోనితీర్గ పెరడంత గస్తీ తిరిగిండు. (కొలిమి.:148)

తప్పడ తప్పడ: నా. = శబ్దంలో తేడా. మళ్ళ మద్దెల మోగుతుంది మద్దెల కాని చేతి ఏళ్ళ పొట్టలు పగిలి తప్పడ తప్పడ పడుతుంది శెబ్దము. (కక్క:105, 106)

తప్పలు: నా. = తాలు గింజలు. పుష్టిగా తయారుకాని గింజలను గూర్చి చెప్పేటప్పుడు 'తప్పకాయ' అని వాడుతారు. కాని ఇండ్ల సగం గింజలు తప్పలే సూడు. (అడవి:40)

తప్పుడొల్లు: నా. = తప్పు చేసినవాళ్ళు. ఇంటికొక్కలొచ్చి తప్పుడొల్లెవ్వలో ఆల్లకు దెల్సిన! పావందిలకు దిగిన పంచాతి పెద్దలంత మొకం చూసి తుప్ప తుప్ప ఉంచిపోతుండ్రు. (కక్క:21)

తబ్బిబ్బయి: క్రి. = మహానందం. ఆనందంతో తబ్బిబ్బయ్యి కావలించుకున్నరు. (స.హై.:97)

తమాము: అన్య.నా. = పూర్తిగా. సెంద్రయ్య మాటలకు లచ్మయ్య జెర నవుకున్నడు గాని, ఊర్ల పిలగాండ్ల నందర్ని ఇట్ల కొలువుల కెల్లి పిల్సక పోయి పని తమాము సత్తెనాశ్ శేస్తుంటే, మల్లవానిమీద కోపమెక్కువయినది. దబ్బ దబ్బ నడ్సిండు. (ము.ప.:21)

తమాయించుకొని: క్రి. = నిగ్రహించుకొని. నోటికాడి కూడని కూడా సూడకుండ మన్నుజేస్తిరి గదా!. అన్నాడు ఇస్రు ఎంతో తమాయించుకొని. (అడవి:64)

తమాస: అన్య.నా. = చమత్కారం (తమాష). వీండ్ల ఇంటిపేర్లు ఇంక తమాస గుంటయి. కాట్రావత్, డాక్రావత్, ఘుఘులోత్, బాండావత్, బాణోత్, జాటోత్....(ము.ప.:58)

తమ్మలోండ్లు: నా. = కులవృత్తి చేసేవారు. తమ్మలోండ్లున్నరు, డోలు వాయిస్తరు. (ము.ప.:95)

తయినతుగుంచు: క్రి. = తయారుగుంచు, జాగ్రత్తపరచు. బిడ్డా! రెండు రూపాలు తయినతుగుంచు... కల్లుదాగాలె. (కొలిమి.:87)

తయ్యార్: అన్య.నా. = తయారు. డాక్టరులు తయ్యార్. (స.హై.:60)

తరవాణి: నా. = గంజి. ఆ గంజిని తరవాణి అనెటోళ్ళు. (స.హై.:85)

తరి: నా. = నీటి సౌకర్యం ఉన్న భూమి. నీళ్ళున్నచోట, తరి భూములున్నచోట కొడుకులు అడ్డా బిఠాయించిండ్రు. (స.హై.:36)

తరీకనే: అన్య.నా. = రీతిగానే, వలెనే. ఇయ్యేడు మీ తరీకనే పోడు జేద్దాం. (అడవి:67)

తరుగులు: నా. = తరుగుదల. ధాన్యం మొదలైనవి తూచేటప్పుడు రావాల్సినదానికన్నా తక్కువ బరువు రావడం. తరుగుల కగ్గిదల్ల అయి సుత పోయిన యనుకుంటి... (కొలిమి.:141)

తర్కపోయని: నా. = బాధ తెలియని. అల్లుల్ల పులిమిన మైల బట్టల సూద్దు/తర్కపోయని మది మురికి కుంటాయె. (కక్క:99)

తర్పున: నా. = తరుపున. కలెమ్మ తర్పున పెద్దమడ్సి నువ్‌బెట్టిన పవానం పావంది నువ్ జెత్తానొ. (కక్క:19)

తర్మ: నా. = వెంటపడు. మేం గాల్లను అడ్గపొయ్యేది తప్పో ఒప్పో దెబ్బోదెంగో గింత పాయమాలు ఏసి రొండు చెప్పుదెబ్బలేసి పదిమందిలకెల్ల తర్మేది! (కక్క:81)

తలకొప్పుల: నా. = ఇంటి పేరు. గా తలకొప్పుల లింగమ్మను నేను బిల్సుతున్నని జ్రరసేపు రమ్మనుపో అని. (కక్క:38)

తలగొర్వి: నా. = తల కొరివి. బేగరి పని (సుంకరి) బొందలు తొవ్వుతరు పీన్గెను బొందబెట్టి నంక తలగొర్వి తిప్పుతున్న కుండకు సుట్టుకో పొక్క గొద్తడు. (కక్క:35)

తలపోతలల్ల: నా. = ఏడుపులలో. వాళ్ళిద్దరు గతించని జ్ఞాపకాలను తవ్వుకొని తవ్వుకొని ఆ తలపోతలల్ల తలమునకలై పోతున్నరు. (స.హై.:01)

తలాపున: నా. = తల దగ్గర, తల వైపు. తలాపున దీపం తల వెనుక వెలుగుతున్న ఊదుబత్తీలు. (స.హై.:125)

తలిన్ని: వి. = మనిషికి కొన్ని. కదుమయి తలిన్ని పెద్దమనుషులు పంచుకున్నరు. (కొలిమి.:139)

తలుగు: నా. = చిన్నతాడు. ఎవ్వల్ జచ్చినా బత్కినా పసులగాసే జీతం తప్పదాయె గాటిమీన ఎడ్లకు తలుగు తగిలిచ్చి...(కక్క:6)

తలువారు: అన్య.నా. = పొడువాటి కత్తి. గ కుర్సిమీన అదేరూపం పెడుసుగా అంకతిరిగిన మీసాలంతుకు సన్నంగా తలువారు కట్టుగట్టిన మీసం. (కొలిమి.:74)

తలె ముంతలు: నా. = నిత్యావసర వస్తువులు, గిన్నెలు. మోసంతో ఉన్నదంతా అమ్మించావు అని అర్థం. దొరోడా! మాటమాటకు తప్పని పంచాతులు బెట్టి తలె ముంతలమ్మిత్తివి. (కొలిమి.:178)

తలె: నా. = అన్నం తినే కంచం. నర్సింహం తలెలింత ఏసిందు. (కొలిమి.:113)

తలోమాట: నా. = మనిషికోమాట. గిట్ల తలోమాట అనుకున్నరు... (కొలిమి.:154)

తల్గవడ్డయ్: క్రి. = కాలిపోయాయి. ఏం జేద్దుమల్లాని బాడ్గె గట్టుకొని ఇంటికొత్తిమి అంతలనే పుట్టమన్ను గడ్డకాడి గుడిసెలు తల్గవడ్డయ్. (కక్క:115)

తల్లడిల్లిండు: క్రి. = అతి తీవ్రమైన బాధతో ఏడ్చాడు. “వామ్మో వాయ్యో” తల్లిడిల్లిండు పిల్లికూనోలె కక్కడు. (కక్క:11)

తల్లెడు: నా. = కంచం నిండా. ఈ కాలపు వైసు పిల్లలు పేరుకే. తల్లెడు తినలేరు. తట్టెడు మోయలేరు. (ఆ.పి.:08)

తవాయఫ్: అన్య.నా. = కలంపేరు. చందా అన్న తఖల్లూస్‌తో ఆనాటి దక్కన్‌లోనే పేరు ప్రఖ్యాతలు సంపాదించిన తవాయఫ్ ఆమె. (స.హై.:175)

తవుడు: నా. = వడ్లను మిల్లులో పోయగా వచ్చిన పొట్టు. బియ్యం బట్టించిన తవుడు గిట్ల జెర్గలేదు గా సాట్ల సోలెడన్ని బియ్యం బోసిన సెర్గి ఇయ్యమ్మ సాట ముంగల బెట్టిండు పకీరయ్య. (కక్క:37)

తవ్వ: నా. = రెండు సోలలు. సీలచ్చి నీ మైమలే భూలచ్చీ/సూడ సిత్రమాయనే మాలచ్చి/తౌవ్వతో తవ్వెడూ గవ్వలెండాబోసి/మొల్కజల్లిన సౌటపొలం ఎదిగొచ్చి పండె/గొట్టొడ్ల బువ్వ ఆర్పు దీసిన పటువ. (కక్క:98)

తవ్వెడు బియ్యం: నా. = ఒక కిలోకి తక్కువ పరిమాణం గల తవ్వ, కొలమానం. తవ్వెడు బియ్యం, బెబ్బెర బుడ్డలు. తోస్కరావే పెడకోడలా!. (ము.ప.:149)

తష్పు: అన్య.నా. = పరిష్కారం. పోయి ఇల్లు ఇల్లు దిర్గి జెప్పిన జరైనంక ఒత్తరయ్య పట్నంకెల్లి సార్లొచ్చింద్రు గౌడువ తష్పుకోసం వొచ్చొంద్రన్న. (కక్క:116)

తసబిస: నా. = గందరగోళం, తటపటాయింపు. ఔనౌను తసబిస అవుతూ అన్నాడు. (స.హై.:181)

తస్ఫీయ: అన్య.నా. = తీర్మానం. నేనింక తస్ఫీయ చెయ్యలే కానియ్యి. (చి.దే.:34)

తస్వీర్: అన్య.నా. = ఫొటో. ఆ తస్వీర్ ఇప్పటికీ సాలార్‌జంగ్ మ్యూజియంలో భద్రంగా ఉంది. (స.హై.:182)

తహెజీర్: అన్య.నా. = మర్యాద. ఎదుటి మనిషిని ఆత్మీయంగ పలకరించడం హైద్రాబాద్ సంస్కృతి. హైద్రాబాద్ తహెజీర్. (స.హై.:111)

తాంబాళం: నా. = పెద్ద పళ్ళెం. పిల్ల ఊర్ల పెద్దసెట్టి తాంబాళం సీర పెట్టిపిచ్చిన్రు. ఆకులు, పోకలు, పండ్లు, అయిదు కుడకలు, అయిదు మడుపులు తెల్లాయి, ఇచ్చిన్రు. (ము.ప.:90)

తాకడ: అన్య.నా. = పొట్లాట, తప్పించుకొను, వినకపోవడం, సతాయించడం. కూలొల్ల గుంపుల ఒకామె లేసి కష్టం చేయించుకొని గిప్పుడేందో తాకడ్ బెడ్తున్నవేంది. (కక్క:29)

తాకతు: అన్య.నా. = శక్తి సామర్థ్యాలకున్న పరిమితి, విస్తృతిని తెలియజేసే పదం. బీరిపోయి నిలుసుండే తాకతు సన్నగిల్లి సంకెల్లేసిన ఖయిదు తీర్గ పడారి గోడకానుకొని కూలబడి పోయిండు. (కొలిమి.:142)

తాకులాట: నా. = కొట్లాట. సాట్ల తౌడుబోసి కుక్కల తాకులాట బెట్టిచ్చినట్టు అనుకున్నడు. (కొలిమి.:58)

తాక్కుంట: క్రి. = తాగుతూ. పొగరాని సుట్టను తాక్కుంట... (కొలిమి.:53)

తాఖత్: అన్య.నా. = బలం. అబ్బ వానికెంత తాఖత్ ఉన్నదనుకున్నారు. (చి.దే.:77)

తాగుంద్రి: క్రి. = తాగండి. వేడివేడి చాయగ్లాసులు టేబుల్ మీదుంచి తాగుంద్రి బిడ్డా అంది నాగమణెమ్మ (ఆ.పి.:13)

తాజియాలు: అన్య.నా. = పీర్లను దాచే పెట్టెలు. అక్కడ మూసీనది దగ్గర అశుర్‌ఖానాల తాజియాలల్ల ఆ పీర్లను మూసిపెడతారు. (స.హై.:165)

తాజీరాత్: అన్య.నా. = హైద్రాబాద్ రాజ్యపు శిక్షాస్మృతి. తాజీరాత్ ముమాలిక్ మహరుసా సర్కార్ ఆలియాయొక్క దఫా. (చి.దే.:76)

తాటనే: నా. = తావునే. మొన్న మీరు జెప్పినట్టేపోయి కలిసిన మేం పోడుజేసిన తాటనే గుంటలు తవ్వుకుంట కనిపించిండు. (అడవి:87)

తాటి గొలలు: నా. = తాటి గెలలు. సాయన్న గప్పుడె ముస్తాదు ఇడ్సొచ్చిండు కాళ్ళు మొకం గూడ కడుక్కోలె. తటిగొలల కల్లు చిన్కులు బడి అట్లుగట్టిన వొంటిమీన ఈగెలు జవ్వున ఆల్తున్నయ్ రుమాల్దీసి ఈగెల్ని ఊపుకుంట. (కక్క:81)

తాటిమట్ట: నా. = తాటి కొమ్మ. మాఘమాసపు సలిగాలి ఎండపొడకు భయపడి తాటిమట్టల సందుల్ల దాక్కోని మల్ల నమ్మకం సిక్కక ఓ తాడిసెట్టు మీన్నుంచి మరో తాడిసెట్టుమీనికి అదుర్దతోని ఉరుకుతుంది. (కొలిమి.:51)

తాటిమొగుళ్ళు: నా. = తాటి చెట్లు కల్లుతీయటానికి ముందు ఉండే గెలలు. అప్పటికే తాటి మొగుళ్ళమీన సేరిన సిలుకలు బింకుల్ల కల్లుదాగి తెల్లారినందుకు సూరున్ని, ఎలుగును కలిపి తిడుతున్నయ్. (కొలిమి.:51)

తాడిసెట్టు: నా. = తాటిచెట్టు. మాఘమాసపు సలిగాలి ఎండపొడకు భయపడి తాటిమట్టల సందుల్ల దాక్కోని మల్ల నమ్మకం సిక్కక ఓ తాడిసెట్టు మీన్నుంచి మరో తాడిసెట్టుమీనికి అదుర్దతోని ఉరుకుతుంది. (కొలిమి.:51)

తాడుదుంప: నా. = తాడు ముక్క. మంచిదయ్య పారెత్తం అనిగింత తాడుదుంపదెచ్చి కుక్కకాలుగ్గట్టి ఆడకట్లకెల్లి గుంజ్కపోతుండు కక్కడు. (కక్క:108)

తాడుమొగిల: వి. = తాటిచెట్టు–ఈతచెట్టుల తలభాగము. ఎవడో గౌండ్ల పడుసోడు తాడుమొగిల లొట్లు కట్టుకుంట లెల్లెపాట పాడ్తండు. (కొలిమి.:81)

తానం: నా. = స్నానం. ముత్తైదులొచ్చి తానం జేపిచ్చింఋ్రు ముసలోడు దక్కలి ముత్తిగాని దగ్గరికి బోయి పంచాంగం దీపిచ్చి గవ్వలు యేసి మంచి దినం జూసిండు. (కక్క:39)

తాపెదారు: అన్య. = యజమాని. మీ అయ్య ఓ ఆసామ్కి తాపెదారికింద జీతముండి బుర్దపొలం నాగలి దుంతుంటె ఎఱ్రదేలు గర్సి సల్లజెమ్టలు బట్టి ఇంటికొత్తె ఏ వైద్యం మనసంటోల్ల అందుబాట్లుండె. (కక్క:1)

తాబదల్ సేసింఋ్రు: అన్య.క్రి. = సేవ చేసారు, విధేయత్వాన్ని ప్రదర్శించారు. గాడో ఆడెవడో కరంటు పెద్దోని బోల్లుబొక్కలు నెత్తిమీన పెట్టించి తాబదల్ సేసింఋ్రు. (కొలిమి.:67)

తామీల్: అన్య.నా. = అమలు. సర్కార్ హుకూమ్ తామీల్ చేసోటోళ్ళం అని కరణంవైపు చూచారు రెడ్డిగారు. (చి.దే.:21)

తాముసం: నా. = కోపం. అచ్చిన కట్టం సచ్చిన దప్పదని, కాల్లీడ్సుకుంట, గడ్డాలు పెరిగిన మొకాలల్ల ఆకలిని, తాముసాన్ని దాసుకొని పనులమీనికి నడిసెటోల్లు. (కొలిమి.:139)

తామూలు కచ్చిండు: క్రి. = కుదుటపడ్డడు. అమీనుకు సల్లగాలి తాకి కూసంత తామూలు కచ్చిండు. (కొలిమి.:104

తారీఖు: అన్య.నా. = తేది. ఖమ్మం జిల్లా పాల్వంచ థర్మల్ పవర్ స్టేషన్‌ల ఈ నెల ఐదో తారీఖున(1969 జనవరి) ఈ ఎజిటేషన్ శురువయ్యింది. (స.హై.:35)

తాలింఖానా: అన్య.నా. = వ్యాయామశాల. ఆ భవనం క్రింద భూగృహంల తాలింఖానాను ఏర్పాటు చేసి యువకులకు కత్తిసాము, ముష్టియుద్ధం, వ్యాయామం నేర్పించెటోళ్ళు. (స.హై.:147)

తాలూకు: అన్య.నా. = సంబంధంగల. అయితే పాన్ తాలుకు తయారీ కంటే ముందు అ పాన్‌దాన్ వైభోగాన్ని మనం తెలుసుకోవాలె. (స.హై.: 41)

తాల్లల్లకు: నా. = తాటిచెట్లు ఉండే ప్రదేశం. పెదపోశన్ని తాల్లల్లకు దోలు, పదికదువల కల్లుదెచ్చుకోంద్రి... (కొలిమి.:122)

తాళాలు: నా. = వాయిద్య పరికరాలు. వాళ్ళు పాడుతుంటే పక్కన్నుండి తాళాలు, తంబూరా, హార్మనీ, డోలక్, కంజర్‌లు భజనకు అనువైన సంగీతాన్ని అందిస్తున్నయి. (స.హై.:125)

తాళ్ళ బొత్తలు: నా. = చిన్న తాటి చెట్లు. నాల్గు తాళ్ళబొత్తలు కల్లు బార్తె గింతమ్ముకొని పెండ్లాం పిల్లల్ని సాదుకుంటోన్విగా కాపోండ్ల జిక్రీద్ పోవొద్దు. (కక్క:94)

తాళ్ళ వొనం: నా. = తాటి చెట్లతో నిండిన ప్రాంతం. ఓ అమ్మా! నువ్వూకోవె మీ అత్తగారు సంపాదించిన బూవుండి తాళ్ళవొనం బెంచినారు (కక్క:94)

తాళ్ళతోపు: నా. = తాటి చెట్లు గుంపులుగా ఉండే ప్రాంతం. తాళ్ళ తోపుల సిలుకలు ఒళ్ళిరిసుకొని రెక్కలు తపతపలాడిచ్చి పొద్దుపొడుపుకు సాగతం పలుకుతున్నయ్... (కొలిమి.:51)

తాళ్ళు తనుగులు: నా. = వ్యవసాయానికి ఉపయుక్తమయ్యే తాళ్ళు, పగ్గాలు, పలుపులు మొదలైనవి. గుడిసేపు పల్లెమీన తాళ్ళుతనుగులు పేన్తడు. (కొలిమి.:122)

తాశిలి: నా. = దరిద్రం. నా కొడుకేమై పోతాడే తాశిలి దయ్యం. (ఆ.పి.:68)

తాషా: నా. = గోండుల వాద్య విశేషం. దండోరాకు తాషా అనే చిన్న నగరా వాయించుతారు. (అడవి:96)

తాసీలు: అన్య. = ఫలితం అనుభవిస్తున్నందుకు కట్టే పన్ను. దానికి గాను అతడు యేటా పదమూడు రూపాయల తాసీలు కట్టేవాడు. (అడవి:44)

తాసీల్ దినాలు: అన్య.నా. = చెడు రోజులు. అచ్చేటియి తాసీల్ దినాలు. (కొలిమి.:171)

తాహతు: అన్య.నా.‘ = స్థాయి. ఇంటల్లుడికి తాహతుకు మించిన మర్యాదలు జరిగినై. (ఆ.పి.:65)

తింటాండ్లు: క్రి. = తింటున్నారు. పొలగండ్లు, ఎగబడి తింటాండ్లు. (కొలిమి.:166)

తింటోళ్ళకి: నా. = తినే వారికి. కుసోని తింటోళ్ళకి నూర్లు, ఏయిలు ఎకరాల పట్టాలుండుడేంది. (అడవి:155)

తిండి: నా. = ఆహారం. దబదబ కొడ్కు పొద్దుందాక బొయ్యొచ్చిండని కంచమల్ల తిండేసుకొనొచ్చి కొడ్కు కడ్పునిండ బెట్టింది. (కక్క:24)

తిండిమందం: నా. = తిండి వరకు. సర్కారోళ్ళు ఈ భూమిల జొన్నలు పండేకాలం లేదు ఒడ్లు తిండిమందమే దక్కేది కష్టంగుంది సావుకార్ల దుకునం మీద కొన్క తింటుంద్రు గాల్లకు గింత బూమియ్యింద్రి. (కక్క:118)

తికమక: నా. = గందరగోలం. ఎలా ప్రారంభించాలో అర్థంకాక తికమక పడ్తుండగా... (చి.దే.:17)

తిక్కలోడు: సర్వ. = మొండివాడు, చెప్పింది విననివాడు. కోడెకు కోడెకున్న ఓ తిక్కలోడు కట్టె కోసమొంగిన పటేల్ను రొమ్మున తన్నిండు. (కక్క:70)

తిత్తి: నా. = నీటి నిల్వకోసం చర్మంతో తయారు చేసిన సాధనం. మక్కినంక బూమిని సద్ను జేస్నట్టుతోల్ను పంట లెక్క మంచిగ జెయ్యాలెగుంజకు నిల్వెత్తు తొండం ఏలాడ గట్టి తిత్తిల మల్ల గంగెడ్లెక్క కడ్పు నింపాలె. (కక్క:47)

తినకుంటుంటివి: క్రి. = తినకుండ ఉంటివి. 'సెంద్రయ్యా! రెయ్యి, బువ్వగిట్ట తినకుంటుంటివి లే' అంటడిగింది పున్నమ్మ. (ము.ప.:83)

తినుండ్రి: క్రి. = తినండి. ముందు అన్నం తినుండ్రి బిడ్డా. (స.హై.: 98)

తినుకుంట తినుకుంటనే: క్రి. = తింటూ తింటూనే. తినుకుంట తినుకుంటనే సికిలేట్ల గొంతెకలు పిసికిండు. (కొలిమి.:79)

తిన్క: నా. = ఉపాయం. దెబ్బదిన్నంక గని దెల్వలే మనకు కక్కడు లంజకు బుట్నోడని. పకీరయ్య పాలోడ్గాదని మనకే తిన్క నేర్పుతుండ్రు. (కక్క:63)

తిప్పకం: నా. = తిప్పటం. రాట్నం తిప్పకం ఒనొస్తది. నాయన మొగ్గం నేస్తుంటడు. పక్కకు అమ్మ కండెలు వట్టిస్తుంటది. ఇద్దారికి నడమ ముత్తాలు. (ము.ప.:127)

తిప్పలు: నా. = కష్టాలు. నువ్వే ఎట్లనో అట్ల తిప్పలు వడు. (అడవి:26)

తిమిస్కారం: నా. = తిరస్కారం. మంగలాయ్న సవురం జేత్తే మా బొచ్చు మేమే పారేసుకోవాలే. అట్లనే అన్ని కులాలు తిమిస్కారం జేసినయ్. (కక్క:122)

తిమ్మర్లు: నా. = నొప్పులు. బాయిల బొక్కలిరుసుకునుడు. మల్ల గ తీట తిమ్మిర్లు మర్సిపోను గొంటికెలకచ్చె దనుక తాగుతరు. (కొలిమి.:114)

తిరుక్కుంట: క్రి. = తిరుగుతూ. అంగళ్ళు తిరుక్కుంటం. (అడవి:28)

తిర్నాలు: నా. = జాతరలు. పని కత్తి పిడి తొడ కింద బెట్టి తున్కలను ఆర్లు జీరి ఇంటికుందు కంప మండల్మీద తిర్నాల్నాడు దోర్నాలోలె ఆరేసింది. (కక్క:44)

తిర్రేసిన: క్రి. = తిప్పివేసిన. దిక్కులేనోల్లకు మర్రేసిన తిర్రేసిన..ఇరుసుకున్న... ఏంజేసిన రెక్కలే దిక్కు. (కొలిమి.:99)

తీకునాలుతీసి: క్రి. = లోపాలు వెతకడం. నీ మాటెవడింటడు తీకునాలుతీసి దొరేదన్న సెప్పిండంటే మీనికెల్లి ఇంకేదన్న సేత్తరు... (కొలిమి.:61)

తీగమోదు గడలు: నా. = భూమిలో దొరికే ఒక రకమైన వేర్లు. దీనిలో కాండభాగం అధికం. వీటిని తవ్వితీసి తింటారు. తీగమోదు గడలు, ఎర్రసెన్న గడ్డలు, భూచక్రం గడ్డలు తిన్నారు. (అడవి:152)

తీట: నా. = యావ, కుతి. ఓరి కక్కులు ఓ ముచ్చెట! నువ్వేద్వనంటె చెప్త" నా జాంటుకు తీటబట్నాదిరా! నేనెందుకేడ్త పో!". (కక్క:5)

తీత్తంది: క్రి. = తీస్తుంది. ఉండి ఉండి ఏదో కూనిరాగం తీత్తంది. (కొలిమి.:53)

తీపిచ్చాలె: క్రి. = తొలగించాలి. సర్కారు దిక్కుకెల్లి వచ్చిన మరమొగ్గాలు ఎట్లెట్ల పంచాలె పిమ్జెర్లు సేపిచ్చి ఎవలెవలికి ఇయ్యాలె కొత్తకొత్త వనొర్సలు ఎవలి కియ్యాలె పనోండ్లకు కూల్లు ఎట్లెట్లియ్యాలె కమిటీల కెల్లి ఎవల్ను తీపిచ్చాలె కొత్తోండ్ల నెవల్ను సేర్పియ్యాలె–అంట పతకం ఏసిన్రు. (ము.ప.:103)

తీపులు: నా. = నొప్పులు. పిక్కెలు దెగిన కాడల్ల కుట్లేసి నాల్గు పచ్చగోలీలిచ్చే తీపులు తగ్గక ఒక్కటే లొల్లి ఏడ్పులు గిండ్లుంటే సచ్చేటట్టుంది అనుకునేటోర్కు డాక్టరొచ్చి దావఖాన్ల కెల్లి ఎల్లగొట్టె. (కక్క:115)

తీరంగనే: నా. = ఆ విధంగానే. అల్ల తీరంగనే నేను బత్కుదమని వచ్చిన. (అడవి:28)

తీరిపారి: నా. = తీరికగా. కట్లె పీటమీన తీరిపారి కూసుండి... (కొలిమి.:141)

తీరుపాటంగ: నా. = తీరుబడిగా. గప్పుడు తీరుపాటంగ కండ్లు టపటపలాడిచ్చి ఎదురుంగ ఎండల నిలుసున్న నర్సింహంను సూసిండు. (కొలిమి.:65)

తీర్: అన్య.నా. = పద్ధతి. తను చలాయించిన తీర్ సరిగ్గా నిషానీ మీదనే తగిలిందని తనని తనే లోలోపల మెచ్చుకుంది. (స.హై.:180)

తీర్కె: నా. = తీరిక. నేనే అచ్చి కలుస్తను గాని తీర్కె ఉండదు. (అడవి:31)

తీర్తీరు: నా. = రకరకాల. అందరు ఖుషీగ అడ్వినంత తోర్నాల్గట్టి తీర్తీరు పూలతోటి తిర్నాల బాట్జేసింద్రు. (కక్క:4)

తీర్థం: నా. = సాపాటు, సాదం, తీర్థం, వెణ్ణె, మోరు, పుళి, కర్యాముదు, పొంగళి, ప్రమదాలు, ద్వితీయాలు, మెళుగు మొదలగు పదాలన్నీ తమిళ పదాలే. (స.హై.:77)

తీర్లు: నా. = రకాలు. వీండ్ల యాసమంత అదొగ తరీక! మదిరావన్నెబట్టలు కడ్తరు. అండ్ల ఎన్ని తీర్లుంటయో ఎరికేనా వీండ్ల బట్టలకు రంగద్దెటోండ్లను రంగ్రేజోండ్లు అంటరు మరాటోండ్లు. (ము.ప.:61)

తీసుకత్తండ్లు: క్రి. = తీసుకొస్తున్నారు. అందరిని ఉసిగొలిపి తీసుకత్తండ్లు బాంచెన్. (కొలిమి.:170)

తీస్కస్త: క్రి. = తోసుకొని వస్తాను. నేను బోయి తీస్కస్త అని ముందుకొచ్చాడు మేస్రం జంగు. (అడవి:48)

తుంగ: నా. = తుంగ అంటే ఒక రకమైన గడ్డి. ఇయ్యర మయ్యర తుంగ గొరికినవ్... (కొలిమి.:134)

తుంటి: నా. = తొడ పై భాగం. అశోక్ తుంటి బాధనుపండ్ల బిగువుతో భరిస్తూ కుంటుతనే నడుస్తున్నడు. (స.హై.:131)

తుకతుక: నా. = కుతకుత, అన్నంలాంటివి ఉడికేటప్పుడు వెలువడే ధ్వనికి అనుకరణం. పొయ్యిమీనేసి తుకతుక ఉడికిచ్చింది. (కొలిమి.:113)

తుడుం: నా. = గిరిజనుల వాద్య విశేషం. ఇది డప్పు పాత్రను పోషిస్తుంది. ఇప్పుడో అప్పుడో ఈ గుట్టెక్కుతరు అని బీముకు చెప్పగానే, బీము వెంటనే తుడుం మోగించాల్సిందిగా ఆజ్ఞాపించాడు. (అడవి:140)

తుత్తునియలు: నా. = ముక్కలు ముక్కలు. హృదయం తుత్తునియలై పోయింది. (స.హై.:237)

తునికాకు: నా. = బీడిలను తయారు చేయటానికి వాడే ఆకు. శంకరి తునికాకుతో చుట్టజేసి పొగాకు నింపుకుంటూ ఏం పనిమీద బోతున్నావ్ ఇందరవెల్లికి అని అడిగాడు. (అడవి: 25)

తునికి కొర్రాయి: నా. = ఎండిన తునికి చెట్టు కర్ర. అచ్చుడచ్చుడే తునికి కొర్రాయోలె సిట్లిండు... (కొలిమి.:103)

తునుక: నా. = విరిగిన ముక్క, భాగం అనే అర్థంతోపాటు మాంసం ముక్క అనే అర్థం కూడా వ్యవహారంలో ఉంది. లంజకొడుకులు! పందులు తిన్నట్టు తిన్నరు ఒక్క తునుక మిగులకుంట... (కొలిమి.:112)

తున్కలు: నా. = మాంసం ముక్కలు. ఎద్దుకార్జం, ఉలువకాయ, పుటికెపచ్చలు, తున్కలు ఉడికిచ్చింద్రు. (కక్క:8)

తుపుక్కున: నా. = కోపంతో ఉమ్మటం. ఈ వూళ్ళె ఎవలెవ్వలు నిన్ను సెరదీయింద్రో ఆల్లమీన తుపుక్కున ఊసినట్లుండాలె. (కక్క:25)

తుప్పలల్ల: నా. = ముళ్ళపొదలు. తుప్పలల్ల పరుగెత్తుతున్నందున రాళ్ళురప్పలు, ముండ్లు పాదాలను గాయపరుస్తున్నై. (స.హై.:14)

తుమాండ్లు: నా. = తువ్వాలలు. సీర్లు, దోతులు, కాండ్వలు, రుమాండ్లు, వొల్లెలు, తుమాండ్లు గిట్ట నేస్తరు. (ము.ప.:68, 69)

తుమ్మలు: నా. = తుమ్మచెట్లు. తుమ్మలెక్కి మేకలకు మండగొట్టి సిన్న పిల్లలకు తుమ్మిత్తులు దిన్పిస్తున్న లస్మక్కను జూసింది. (కక్క:35)

తురక: అన్య.నా. = ఉర్దూ భాషకు తురక భాష అనే పేరు ఉంది. ఇప్పుడానికి ఈ చెట్టు గొట్టె పనేముండె అని ఇంకేమేమో తురకంలో అరుచుకుంటూ ఊళ్లోకొచ్చాడు. (అడవి:78)

తురువద్యయనం: నా = తద్దినం. ఆ రోజు ఇంట్ల తాతగారి తిరువధ్యయనం జరిగింది. (స.హై.:205)

తువ్వాల: అన్య.నా. = కండువా. ఎడం భుజమ్మీన తువ్వాలతోటి ఈవల కచ్చింది ముకుందరెడ్డి దొర. (కొలిమి.:65)

తూటు: నా. = రంధ్రం. బలీ బలీ మా తాత బల్లెంబు చేబూని పుల్లాకు తూటుగా పొడిచినాడు. (స.హై.:81)

తూము: నా. = చెరువు నుంచి పంట పొలాలకు నీళ్ళు వదలడానికై ఏర్పాటు చేసిన ద్వారం. తూముకాడి సాకిరేవు దగ్గర సాకలోల్లు బట్టలు ముల్లెలు గట్టుకుంటంద్రు... (కొలిమి.:82)

తూమెడు: నా. = కొలమాన వాచకం, దాదాపు నలభై కిలోల ధాన్యం. (జె.యి.:43)

తూర్పారా: నా. = పొల్లు, చెత్త పోవడంకోసం ధాన్యాన్ని గాలికి ఎత్తి పోయడం. జాడిచ్చిన నడ్క సూరినెల్తురు సాయమాను రంధ్రాలల్ల సాగుతుంటే జోరై ఉర్కురుకు జామ్గాని ముసల్ది సుట్టు గొంగిడ్సి తూర్పార బడ్తుంటే... (కక్క:2)

తెగబడాలె: క్రి. = తెగించాలి, ధైర్యంచేయాలి. తెగబడ్డోనికి తెడ్డే లింగం. తెగబడాలె. (కొలిమి.:73)

తెగుద్దుంద్రి: క్రి. = తెగుతుందండి. దండుగ లేకుంట పంచాతెట్ల తెగుద్దుంద్రి. (కొలిమి.:93)

తెచ్చిండ్లు: క్రి. = తెచ్చారు. గీ సెట్లు ఎక్కుడ్నుంచి తెచ్చిండ్లు రా (అడవి:103)

తెచ్చియ్యంగ: క్రి. = తెచ్చి ఇచ్చేప్పుడు. అంతేరా కొంటబోంగ ఉన్న మంచిమాట... తెచ్చియ్యంగ ఉండదు. (కొలిమి.:145)

తెచ్చుడు: క్రి. = తేవటం. సముద్రం కెల్లి తీసుడు మల్ల ఆడికెల్లి ఈడికి తెచ్చుడు. (అడవి:40)

తెడ్డు: నా. = చెక్కతో చేసిన అన్నం, కూర గరిట. తెగబడ్డోనికి తెడ్డే లింగం. తెగబడాలె. (కొలిమి.:73)

తెత్తలేయే: క్రి. = తెస్తాను లేవే. ఈపొరచ్చినప్పుడు ఏదన్న తెత్తలేవే... (కొలిమి.:113)

తెమ్డ: నా. = కళ్ళె, తెమడ, ఉమ్మి. పెండ్లిలేదు గిండ్లి లేదు మాతాతకు జెప్పి ఈపి బల్గొట్టిత్త మీరైతే ఇంట్కి బారాద్రి మీద తెమ్డకు తెమ్డ ఊశి ఉర్కింది. (కక్క:43)

తెర్లవటం: క్రి. = పాడవటం. ఏంమ్రా మా నమ్మకంగ ల్లోడివని నమ్ముకుంటే జీతముంచుకోవాల్నన్న కాయిశిబడి వుంచుకున్నందుక్కు యౌసాయం తెర్లయ్యేటట్టుంది. (కక్క:15)

తెలవవ్: క్రి. = తెలియవు. బుద్ధి ఎరికైం దగ్గర్నుంచి అర్కపట్టి గట్టినం గాని, గివన్ని మాకు తెలవవ్. (అడవి:92)

తెలివిమీని కొచ్చిండ్లు: క్రి. = తెలివి పరులుగా తయారయ్యారు. సెవులిల్లు కట్టుకొని సెప్పుతండ్లు సాటోల్లు ఏవూల్లే సూసిన తెలివి మీని కచ్చిండ్లు. (కొలిమి.:168)

తెలుగుమీడియం: నా. = తెలుగుమాధ్యమం. హెచ్.యస్.సి. వరకు తెలుగు మీడియంల చదివి ఈ కాలేజీ చదువు ఇంగ్లీషు మీడియం అయ్యేసరికి తెలుగు తప్ప ఏ సబ్జెక్టూ ఒక్క ముక్క కూడా అర్థం అయితలేదు. (స.హై.:02)

తెలుగోండ్లు: నా. = తెలుగోండ్లున్నరు, శేపలు వద్తరు. బోయోండ్లున్నరు, పండ్లమ్ముతరూ. మేనాలు గిట్ట మోస్తరు. బెస్తోల్లున్నరు, శేపలు వద్తరు. ఎరికలోల్లున్నరు పందులు గాస్తరు. (ము.ప.:95)

తెలువది: క్రి. = తెలియదు. అట్ల ఎంతసేపున్నరో తెలువది. (కొలిమి.:75)

తెల్గం: నా. = తెలుగు. తెల్గంల బాత్‌చీత్ చేస్తే గైర్ మనిషనుకుంటరు. (చి.దే.:40)

తెల్జొన్న: నా. = తెల్లజొన్న. నెత్తుర్లు సిమ్మంగ, అంచిన నడుమెత్తకుంట తెల్జొన్న కోతలుగోసి, పదోనాడు గంపలు బట్టుకొని కయికిల్లకు అందరు బోంగ తనుసుత బోయిండు నర్సింహం. (కొలిమి.:158)

తెల్తలె: క్రి. = తెలియటం లేదు. నాత్రి నాత్రి సరాయించుకుంట జాలట్ల కొత్తడు ఇంటి సుట్టు తిర్గుతడు ఎందుకొత్తడో ఏమో నాకైతె తెల్తలె ఆని సంగతటుబోనియ్యిగని!. (కక్క:14)

తెల్లందాక: నా. = రాత్రంతా. తిన్నంక గంటల్ల పొలంకాడికి కావలిబో. తెల్లందాక గాద్దులు, గుజ్జాలలువాటైనయి. (జె.యి.:9)

తెల్లారగట్ల: నా. = తెల్లవారుజామున. నీళ్ళ అవసరం ఎక్కువున్నప్పుడు వాళ్ళ బాపు కూడా తెల్లారగట్ల ఎవరూ లేనప్పుడు, ఎవరూ చూడనప్పుడు నల్ల దగ్గర నుండి నీళ్ళబిందెలు ఇంట్లకి మోస్తుంటడు. (స.హై.:05)

తెల్లార్లు: నా. = తెల్లవార్లు. రాత్రనక పగలనక. తెల్లార్లు తను ఒక పీనుగ పక్కలోపడి నిద్రపోయిన సంగతి తలుచుకుంటే ఎట్లనో ఉంది. (అడవి:88)

తేగం: నా. = వృత్తి. గీలోకాన కట్టుబాట్లు సెడ్డాశారాలు గీ దునియాన ఎన్నడో దూరం జేస్నోల్లం. కన్నకట్టాల్జేసి ఎట్టి గొట్టాల్జేసి మీకొచ్చేదాంట్లెకెల్లే మాగింత తేగమిత్తుండ్రు. (కక్క:58)

తేనువోయింటిని: క్రి. = తీసుకురావడానికి. తంబాకు తేనువోయింటిని. (అడవి:149)

తేరా: అన్య. = పదమూడు. మొన్న తేరా తారీఖునాడు మనోళ్ళు"తెలంగాణా విద్యార్థుల కార్యాచరణ సమితి"ని ఏర్పాటు చేసినారు. (స.హై.:35)

తేల్తది: క్రి. = తేలుతుంది, తెలుస్తుంది. మొదుగాల బతుకేర్పడితె ఏం పనిజేసుడో తేల్తది. (కొలిమి.:116)

తేవడ్తిమి: క్రి. = తెస్తున్నాము. ముందటినుంచి గా నువ్వులే తేవడ్తిమి నడివుట్ల గిట్ల మాట్లాడతవేంది అంటూ ఉప్పు గుల్ల చంకన పెట్టుకుంది. (అడవి:40)

తైతక్కలాడు: క్రి. = ఆనందంతో గంతులు వేయుట. ముఖానికి రంగులు పూసుకుని తిరిగే ఆ బోగంవాళ్ళతోటి తైతక్కలాడే ఆ నాటకాల వాళ్ళతోటి గాలికి తిప్పకాయ వోలె తిరుగుతవా అని వాళ్ళ నాయిన చింతబరిగెతోటి ఒళ్ళంత వాతలు తేలేలాగ కొట్టినాడు. (స.హై.:140)

తైనత్: అన్య.క్రి. = తయారు. మొగముండకొడుకింటి కచ్చెటాల్లకు అన్ని తైనత్ చేసుంచాలే... (కొలిమి.:63)

**తొండి**: నా. = అబద్దం. ఒల్లె బద్దకూలి తొండి తొండాయెనే సీలచ్చి నీ మైమలే భూలచ్చి సూద సిత్రమాయనే మాలచ్చి. (కక్క:99)

**తొందర్ల:** నా. = తొందరలో, హడావిడిగా, కంగారుగా. అస్సేయ్! వో పోరి నాకుజెప్పొద్దె తొందర్ల మర్సి లంగేస్కుంటి కసిరిచ్చిండు కక్కడు. (కక్క:65)

**తొక్కు:** నా. = పచ్చడి. ఆన్ని పొద్దుగాల లేప్మని సెప్పొత్త లేకుంటె జీతం ఊకుంచమంట దబ దబ పోయొత్త గట్కుండ్కిందన్నవ్‌గ తొక్కునూరు శట్న దిరిగొత్త. (కక్క:12)

**తొక్కుడు పట్టెలు:** నా. = మోటగొట్టే సమయంలో ఎద్దుల నడిచే మార్గం. మోటబార్లకు కుదురుకు మొక్కి తొక్కుడు పట్టెల మీనికి నడిసిండు... (కొలిమి.:54)

**తొక్కునూర్న:** క్రి. = పచ్చడి నూరాను/రుబ్బాను. గింతొండి పచ్చి మిర్పకాయల తొక్కునూర్న సద్ది గట్టుకున్న గా షేర్దారు మాలెంకట్ని ఒప్పించి రావాలె. (కక్క:32)

తొక్కున్నయ్: క్రి. = తొక్కబడి ఉన్నాయి. ఆ పొక్కల సుట్టూర మక్కకర్రలన్ని కస్సపిస్స తొక్కున్నయ్... (కొలిమి.:54)

తొక్కులాడు: క్రి. = ఆవేదన వ్యక్తం చేయు. గుంట గర్గెడాకుతోటి గాయాన్కి కట్టుగట్టిండు ఇంటికిరాంగనె సెప్పులిడ్సి గల్మల్ల తొక్కులాడ్తుండు. (కక్క:12)

తొగి: నా. = పచ్చడి. పాత చింతకాయ తొగి బాగా కారం వేసిన కూర. (స.హై.:06)

తొట్టల్ల: నా. = తొట్టెలలో. కొంతమంది ధైర్యవంతులు దస్తీలతో ముఖాలు కప్పుకొని ఆ రాలిపడే టియర్ గ్యాస్ గోళాలను చేతులతోటి పట్టుకొని పక్కనే ఉన్న నీళ్ళ తొట్లల్ల వేయసాగారు. (స.హై.:14)

తొట్టెల: నా. = ఊయాల. వెనుకటొకెప్పుడో తొట్టెల పిల్లలగ్గూడా పెండ్లిల్లు జేసింద్రట. (ఆ.పి.:58)

తొడతొక్కిడి: నా. = హడావిడి. ఇసుక వేస్తే రాలనంత తొడతొక్కిడి జనం. (స.హై.:71)

తొడ్మి: నా. = తొడిమ. తొడ్మెలు దీస్కుంట ఆద్గుదునా అడ్గొద్దా అని లస్మక్క సంగతి అడ్గితే తిడ్తడా ఏందీ ముసలోడు అని అడ్గకుంట ఊకుండు. (కక్క:37)

తొర్రలల్ల: నా. = తొర్రలలో, రంధ్రాలలో. ఆ చెట్టు తొర్రలల్ల, ఆ చెట్టు వెనకనున్న చీకటి ఆకాశంల అక్కడక్కడ మనుషుల పుర్రెలు. (స.హై.:17)

తొలచిన: క్రి. = వచ్చిన. బుర్రలో తొలచిన ప్రశ్నలు గుర్తుకొచ్చి తనలోతానే నవ్వుకుంది అనుపమ. (ఆ.పి.:15)

తొలుకపొయ్యి: క్రి. = తీసుకుపోయి. తోలుకపొయ్యి చూపించి రా అన్నా! (ఆ.పి.:18)

తొలుదొల్త: నా. = మొట్టమొదట, తొట్టతొలి. సూరీని తొలుదొల్త సిర్నవ్వు ఆకాశం మీనికి ఎర్రంగ పాకింది. (కొలిమి.:51)

తొలుసూరు: నా. = మొదటి. తల్లిదండ్రి లగ్గం గాంగనె జచ్చిపోయ్యింద్రు తొలుసూరికాన్పుకె పెండ్లం బాలింతరోగం ఒచ్చి సచ్చింది. (కక్క:23)

తొల్గు మర్ధలు: నా. = తొలిగే, దూరంగా జరిగే మర్ధలు. నికల్ నికల్‌బడి నూకేసిండు తొల్గు మర్దలని జూడకుంటుండు మాబావ. (కక్క:14)

తొల్గుడు: క్రి. = పక్కకు తొలగటం, జరగటం. తాగిన మాటల్గావ్ ఇంగ దూరముండి మాట్లాడు! నీ తొల్గుడు మర్దల్ని సొయ్యుందా నీకేమన్నా మర్యాదగుండు. (కక్క:18)

తొల్త: నా. = మొదటగా, తొలి. తొల్త సచ్చిన గొడ్ల తోల్దియ్య రావాలె. (కక్క:47)

తొల్సూరు: నా. = మొదటి బిడ్డ. వానికొక్కతే ఈ తొల్సూరు బిడ్డ. (జె.యి.:8)

తొవ్వ దీసిండు: క్రి. = దారి పట్టాడు. దారి వెంట వెళ్ళాడు. ఇగ నేను నీల్లు దారిడిసి ఏలు ముద్దెరెయ్యాలె... అని తాసీలు కచ్చీరు కెల్లి తొవ్వ దీసిండు. (కొలిమి.:106)

తొవ్వపొంటి: నా. = దారి వెంబడి. ఆ తొవ్వపొంటచ్చిన గూని ముసలమ్మ కుడిసేతుల ఊతకట్టె ఎడం సేతులక్కు మార్చుకొని ... (కొలిమి.:62)

తొవ్వల్నే: నా. = దారిలోనే, మార్గంలోనే. గిప్పుడెక్కడికెల్లి ఎల్లినా తొవ్వల్నే నాతిరైతది. (అడవి:24)

తోకమట్ట: నా. = పశువుల తోక భాగం. పెయికంగిల్లేని పసుల పోరగండ్లు లెల్లె పాటలు పాడుకుంట, పసుల తోకమట్టలిరుసుకుంట, సెంగలిచ్చుకుంట, లాగెబొక్కులోలె ఒర్లుకుంట, నడుత్తండ్రు... (కొలిమి.:51)

తోటోడు: నా. = సమవయస్కుడు, సాటివాడు. అరె గాల్లంటె నువ్వుంటావురా తోటోడు తొడగోస్కుండని నువుమెడగోస్కుంటావురా కులమోడ. (కక్క:108)

తోట్లబడి: నా. = తోటలోనుంచి. సెట్లు గిట్లని సూడకుంట మిరుప సెట్లు కాల్లకడ్డంపడ్డా లెక్కసెయ్యకుంట తోట్లబడి ఉరుకుతండు. (కొలిమి.:55)

తోడుతండ్రు: క్రి. = తోడుతున్నారు. ఆడ ఇద్దరు మనుషులు ఓపొక్క తోడుతండ్రు. (కొలిమి.:55)

తోడెం తోడెం: అన్య.నా. = కొద్దికొద్దిగా. తోడెం తోడెం వస్తది. (చి.దే.:40)

తోడేటందుకే: క్రి. = తోడటానికే. వారీ! పొక్కలు తోడేటందుకే ఏండ్లుబడ్తె... (కొలిమి.:55)

తోని: అవ్య. = తో, ద్వారా. మాఘమాసపు సలిగాలి ఎండపొడకు భయపడి తాటిమట్టల సందుల్ల దాక్కోని మల్ల నమ్మకం సిక్కక ఓ తాడిసెట్టు మీన్నుంచి మరో తాడిసెట్టుమీనికి అదుర్దతోని ఉరుకుతుంది. (కొలిమి.:51)

తోలకపోవడమేంది: క్రి. = వెంటబెట్టుకపోవడమేంటి. గిప్పుడు గీ పగటిపూట గా అడీలకు గీ పోరన్ని తోలక పోవడమేంది. (అడవి:105)

తోలట్టలు: నా. = తోలుతో కూడిన అట్టలు. అట్టలాగ ఉన్న తోలు. చెప్పులు గుద్తున్న తాత సేయి ఆద్తున్న కెల్లి జూసి పనితనమంత కక్కడు కల్లార జూసిందు తాత తోలట్టలు కోసిత్తున్న గొద్ది సెప్పులు కుట్టబట్టిండు కక్కడు. (కక్క:33)

తోలమంట: క్రి. = పంపించమంట. టెసనుకు సవారి కచ్చడం ఎప్పుడు తోలమంట. (చి.దే.:35)

తోలియ్: క్రి. = పంపించు. ఇంటికి పోయి ఆన్ని తోలియ్ అని గదిరించాడు. (అడవి:110)

తోలు ఒలిపిస్తా: క్రి. = తోలు ఊడిపోయేట్టు కొట్టిస్తా అని అర్థం. ఒక్కొక్కణ్ణి సెట్టుగట్టి తోలు ఒలిపిస్తా తెల్సిందిబే. (అడవి:74)

తోలు: నా. = చర్మం. వేలకు. సమయానికి. యాల్లమీన తిండిలేక కండలన్ని కరిగిపోయి తోలు ఊగులాడ్తంది... (కొలిమి.:52)

తోలుకరమ్మన్నడు: క్రి. = వెంట పెట్టుకరమ్మన్నడు, తీసుకరమ్మన్నడు. పశు పక్ష్యాదులు, మనుషులుతో సహా ప్రాణి వాచకాలన్నింటికీ తోలుకపోవడం అనే క్రియనే వ్యవహారంలో ఉంది. దొర జెప్పన తోలుకరమ్మన్నడు. (కొలిమి.:89)

తోల్కబో: క్రి. = తీసుకుపో. అన్నను ఇంటికి తోల్కబో! అంట సెయ్యి సెంబుల నీల్లు నింపుకోని పోయిండు. (ము.ప.:81)

తోల్తొండం: నా. = తోలుతో చేసిన తొండం, నీటిని మోసేది. మంచిదె దొరోల్ల పన్కి ఎటమటం లేకుంట తోల్తండం కల్లం అల్కుడు అంతా అన్కున్నట్టు జేస్నవ్. (కక్క:44)

తోల్దియ్య: క్రి. = తోలు/చర్మం వొలచడానికి. తొల్త సచ్చిన గొడ్ల తోల్దియ్య రావాలె. (కక్క:47)

తోవల: నా. = దారిలో, మార్గంలో. హైద్రాబాద్ మూసీనదికి దక్షిణాన చార్మినార్ దాటి అలియాబాద్ వెళ్ళే తోవల శాలిబండ ఉంది. (స.హై.:06)

తోషాదాన్: అన్య.నా. = టిఫిన్ డబ్బా. బాపు బడికి రెండు జొన్నరొట్టెలు, ఇంత బెల్లంగడ్డ తోషాదాన్‌ల పెట్టుకుని పోయెటోడు. (స.హై.:85)

థర్డ్ క్లాస్: అన్య.నా. = మూడవ తరగతి. స్వామి థర్డ్ క్లాస్ లైనుల నిలుచున్నడు (స.హై.:201)

థాంక్స్: అన్య.నా. = ధన్యవాదాలు. థాంక్స్... దేశ పౌరులుగా అది మన కర్తవ్యం. (ఆ.పి.:91)

థోడం దినాల్లు: అన్య. = కొద్దిరోజులో. ‘అవ్! ఇంక థోడం దినాల్ల లగ్గమయితది అక్కకు!. (ము.ప.:85)

దంక: అవ్య. = వరకు. అసొంటి లచ్మయ్య సేటు ఇయాల్రేపు నూరుమొగ్గం నేపిస్తుండు. వాన్తాన కండెలు వట్టే పోరగాండ్లే ఉన్నరు ఇర్వయిమంది దంక. వాండ్లల నాగయ్యకూ దున్నడు. గ్గా నాగయ్యానె సెంద్రయ్యదోస్తు. (ము.ప.:21)

దంటు సొప్ప కట్టె: నా. = లావుగా ఉన్న సొప్ప కట్టె. వొస్తొస్తనే దంటు సొప్పకట్టె బీకి రప్ప రప్ప రొందు అంటియ్యనే అంటించిండు పటేలు. (కక్క:11)

దండాల్: నా. = నమస్కారాలు. సిన్నంగ దగ్గి. దండాల్ బాంచెన్...అన్నడు. (కొలిమి.:75)

దండి పని: వి. = చాలా గొప్ప పని. సేతులు దులుపుకొని ఈరాధి ఈరునోలె సాతుబ్బిచ్చి మాదండిపని సేసినోనేలె బాలమల్లుకెల్లి సూసిందు. (కొలిమి.:58)

దండుగ: నా. = జరిమాన. దండుగెయ్యిండ్రి. (కొలిమి.:93)

దంతె: నా. = ఒక రకమైన ముల్ల పొద. దంతె, పర్కి, నల్ల గొడిసె, జిట్టిరేగుపొదలతో కాలుతీసి కాలుపెట్టకుండా ఉంది. (అడవి:86)

దంద: అన్య.నా. = వ్యాపారం. అక్కడ్నే ఏదన్న దంద జేసుకొని బతకచ్చని. (అడవి:28)

దందనజేసింద్రు: క్రి. = దాడిచేసారు. నాత్రిపొయి దొరింటిమీన దందనజేసింద్రు గరీబోల్లు... దొరకు ఉచ్చబడ్డది... (కొలిమి.:152)

దక్కియ్యాలె: క్రి. = రక్షించాలి. నేను ఎట్ల బల్లితీర్గ కరుసుకొని కాపాడిన్నో... నువ్వు గట్లనే దక్కియ్యాలె... (కొలిమి.:142)

దగదగమంట: నా. = మిక్కిలి ప్రకాశవంతం. ఉంగ్రంరాయి దగదగమంట మెరుస్తున్నది. (ము.ప.:64)

దగాకోర్లు: నా. = దండుకునేవారు, దోచుకునేవాళ్ళు. "ఆ దగాకోర్లను అంతం జేసి వ్యవస్థను మార్చెయ్యడమే మన లక్ష్యం. (ఆ.పి.:95)

దడి: నా. = చేనుకు కంచెగా కట్టిన దడులు. కర్రకర్రకు జనం పెరడంతా తొక్కిండ్లు, దల్లు పీకిండ్లు... మోట సిమ్ములు పీకిండ్లు... (కొలిమి.:166)

దడి: నా. = తడకలు మొదలైన వాటితో ఆవరణ ఏర్పర్చడం. గా సిల్ల సెట్లల్ల సక్క సక్కని బద్దెలు గొట్కరా దడి గట్టాలె గొడ్డలి దీస్కోని బద్దెలకు బోయిండు కక్కడు. (కక్క:38)

దడుసుకొని: క్రి. = భయపడి. గోపి ఆ చప్పుడుకు దడుసుకొని చా కొంత కిందకి ఒలకపోసుకున్నడు. (స.హై.:63)

దద్దులు: నా. = కొట్టడంవల్ల వచ్చిన వాపులు. ముడుతలువడ్డ నల్లటి సెర్మము పికిలిపోయి ఎన్నంత జేరిపోతులోలె దద్దులు. (కొలిమి.:153)

దద్రం: నా. = బీభత్సం. బండినెడ్లను దద్రంబుట్ట దర్మతుండు రాల్లురప్పలని జూడకుంట. (కక్క:109)

దప్తర్లు: అన్య.నా. = కార్యాలయాలు. పొలాలకు మంచి ఇత్తనాలు, ఎరువులు గిట్ల ఇయ్యనీకి దప్తర్లు వెట్టిన్రు. ఎనకుండెటి ఈదిబడి ఇప్పుడు పెద్దగ సేసిన్రు. (ము.ప.:133)

దప్పు: నా. = డప్పు. దప్పు బుజానేసుకొని ఎగురుత... (కొలిమి.:136)

దఫన్: అన్య.క్రి. = పూడ్చిపెట్టు. కలాల్ను ఖతల్ చేయించి మామిడితోట్ల దఫన్ చెయ్యాలే. (చి.దే.:71)

దబడ దిబడ: నా. భయపడ్డప్పుడు గుండె చేసే ధ్వనికి అనుకరణ. ప్రతాపరెడ్డి గుండెలు దబడ దిబడ గొట్టుకున్నయి. (కొలిమి.:181)

దబదబా: నా. = తొందరగా, వేగంగా. నీళ్ళ మజ్జిగతో పీట మీద కూచుని ముక్కులు చీదుకుంటూ, కండ్లు తుడుచుకుంటూ దబదబా ఉడుకుడుకు అన్నం తిన్నడు స్వామి. (స.హై.:06)

దమాకు: అన్య.నా. = మెదడు. ఏందయ్యా ఏంది నీ దమాకు గిట్ల కరాబైందా ఏంది. (వొయినం:111)

దమ్మిడి: నా. = నయాపైస. దమ్మిడికి గొరగాని మన బతుకుల... (కొలిమి.:160)

దమ్ము సాపయితది: క్రి. = ఊపిరి స్వేచ్ఛగా తీసుకోవచ్చు. ఇగ్గో! ఇప్పుడు గిన ఒక్కబొట్టు కల్లు తాగితె దమ్ము సాపయితదిలే!'. (ము.ప.:101)

దయ్యప్పిట్ట: నా. = కీడు కలుగజేయు పిట్ట. ఏదైనా అది మనం జెప్పితె ఇనేదార మల్లొత్తది సెట్టుమీద దయ్యపిట్ట ఏడుస్తుంది. (కక్క:114)

దరఖాస్తు: అన్య.నా. = నివేదన, విన్నపం. మీకేం గావాల్నో నోటితోని జెప్పి ఒక దరఖాస్తు రాసి ఇయ్యుండ్లి. (అడవి:150)

దరువాజ: అన్య.నా. = ఇంటి గుమ్మం. మెడగోసి దరువాజగ్గడుతడా కట్టనీయ్. (కొలిమి.:60)

దరువు: నా. = దప్పు వాయించడం. బుక్క ఊప్రిబట్టి పెండ్లి దప్పు సెంప మీద పీర్గాడు బాలయ్య దరువు దంచిండ్రు. (కక్క:5)

దర్గా: అన్య.నా. = సమాధి. ఆ చెట్టు కింద ఇప్పటికీ అతని దర్గా ఉంది. (స.హై.:06)

దర్పం: నా. = గర్వం. ఆ మురెపంలో దర్పం అంతర్లీనమైంది. (ఆ.పి.:102)

దర్బారు: అన్య.నా. = అంతఃపురం. నవాబుల దర్బారులల్ల విధేయులైన సేవకులు ఆ ఒగల్‌దాన్‌లను పట్టుకొని ప్రభువుల వెనకనే నీడలాగ తిరుగుతూ వుండేవాళ్ళు. (స.హై.:42)

దవ: నా. = ఈదురగాలి. కడుపుల దవ పుట్టుకత్తంటె కంట్లె కనిపాపలు సంపుకొని పసిగుడ్డోలె ఆని పొలం సాదుకచ్చిన్నా (కొలిమి.:135)

దవాఖానా: అన్య.నా. = ఆసుపత్రి. దానిని ఆపరేషన్ చేసి తీసే వీలు లేదని ఉస్మానియా దవాఖానా డాక్టర్లు నిర్ధారించినారు. (స.హై.:04)

దవ్వు: నా. = దూరం. మర్రిసెట్టుకు కొంచెం దవ్వుల నీల్లకుంటున్నది గద! ఆ కుంటల కెల్లి శెల్కలకు నీల్లు చెడ్తరు. ఆకుంటల నీల్లె బర్రెలు గిట్ట తాగుతయి. (ము.ప.:113)

దసిలి తువ్వాల: నా. = ఒకరకమైన బట్టతో నేసిన కండువా. దసిలి తువ్వాల్ల మొలల సెప్పుబెట్టి కొట్టినట్టుగ మాట్లాడిన మాటలకు ఒల్లు మండుతుంది. (కొలిమి.:142)

దస్కం: అన్య.నా. = డబ్బు, పది. గొడ్డు, గోదా, జమీను, ఇనుప్పెట్టెనిండ డబ్బు, దస్కం. (కొలిమి.:80)

దస్కతు: అన్య.నా. = చేవ్రాలు, సంతకం. మీదస్కతుంటె ఇయ్యేదు తాసీలు గట్టినట్టులెక్క... (కొలిమి.:70)

దస్తర్‌ఖానా: అన్య.నా. = అన్నం తినే సమయంలో కింద పరుచుకునే పరుపు బట్ట. పటేల్ ఇంట్లో దస్తర్‌ఖానా వేయించాడు. (అడవి:50)

దస్తార్: అన్య.నా. = పటకా. బూట్లు తొడుక్కొని దస్తార్ నడుముకు కట్టుకొని, అత్తరు పూసుకొని ముస్తాబై...(చి.దే.:20)

దస్తి గుడ్డ: నా. = చేతి రుమాలు. వొచ్చిన సారు దస్తి గుడ్డతోటి ముక్కు మూసుకొని ఈ ఇంటాయనేడని నన్ను దగ్గరికి బిల్సి ఇల్లెందులోల్ల ఇల్లు ఇదేనా మాకు జెప్పిన అనవాలు ఈడ కనపడుతలేదు. (కక్క:103)

దస్తు: అన్య.నా. = విరేచనం. వొక్కటే వాంతులు దస్తుల్తోటి జెరంతోటి పండ్న పక్క లేత్తలేదు గింతల రామ్మల్లయ్య నాకొడ్కు దగ్గర నువ్వు పండక బోతివి కడ్పెట్లయిందని కోడల్ని తల్లిగారింట్కి ఎల్లగొట్టిండు. (కక్క:51)

దా దా: క్రి. = రా రా, వెల్దాం రా. దా దా గిన్ని 'సా' నీల్లు దాగుదాం. (కొలిమి.:105)

దాక్కుంటున్నయ్: క్రి. = దాచుకుంటున్నాయి. కొత్తొర్షం నీళ్ళల్ల తోకపురుగులు తారాడ్తుంటె కొన్నాల్కె కదిలిచ్చినా కొద్ది అవి నీటడుగున దాక్కుంటున్నయ్. (కక్క:6)

దాఖలు: అన్య.నా. = నమోదు. ప్రభుత్వ జీ. ఓ. పై హైకోర్టుల రిట్ దాఖలయ్యి వాదప్రతివాదనలు మొదలయినై. (స.హై.:60)

దాణా: అన్య.నా. = పావురాల పెంపకం, వాటికి దాణా వేయడం మతపరమైన ఆచారంగ, సంప్రదాయంగ స్థిరపడింది. (స.హై.:116)

దాన్త: సర్వ. = దానితో. దాన్త యాడి బయం ఆడికి వోయింది. ఒక్కొక్కల్లు సెంగుమంట ఉర్కుతున్నరు. (ము.ప.:48)

దాన్దిక్కుకెల్లి: సర్వ. = దానివైపు నుంచి. దాన్దిక్కుకెల్లి, ఎంత కష్టమొచ్చిన సుదరాయించుకుంటనే ఇయ్యాల్టి దంక పెసిడెంటుగుంటి. (ము.ప.:107)

దాన్ని సుత: సర్వ. = దాన్ని కూడా. పాపం ఏడాడుకునేటిదో ఎల్లువానులేక దాన్ని సుత పనికంగ బెడ్తన్న... (కొలిమి.:53)

దాపుల: నా. = దగ్గర్లోని. అందరు ఒకేదగ్గర. అందరొక్కతాన్నె ఉంటరు. పొద్దంత అడివిల కెల్లి కట్టెలు తెస్తరు. దాపుల పల్లెకు, పేటకు బోయి అమ్ముకుంటరు. ఇగ, గోనెపట్టలుగూడ నేస్తరు వాండ్లు. పొరకట్టలమ్ముతరు. (ము.ప.:56)

దాయిగట్టు: క్రి. = దాచిపెట్టు. నడింట్ల నుల్క మంచమాల్చుకోని ఎల్లెల్కల పండ్కొని దూలానికి యేలాడుతున్న ఉట్టిమీది సద్ది ముంతని జూస్కుంట అమ్మ దాయిగట్టిన ముడి ఎంత ముద్దుగుందొ. (కక్క:26)

దారమ్మట: నా. = దారివెంబడి. దారమ్మట గుర్రాల మీదనే తోలు తిత్తుల్లో తెచ్చుకొని తాగిన సారా నిషా దిగిపోయింది. (అడవి:135)

దాల్ఖానా: అన్య.నా. = పప్పన్నం. రెండు చాయ్ల ఖరీదుకే దాల్ఖానా దొరుకుతది. (స.హై.:70)

దావత్: అన్య.నా. = విందు. తున్కల కాడ తల్కాయలు పల్గగొట్టుకుంటరు దావత్ మంచి గుండాల్నాయే. (కక్క:39)

దాసీ: నా. = సేవకురాలు. ఈలోగా లోపల్నుంచి ఒక దాసిది గుండిచెంబుతో నీళ్ళూ సబ్బూ తువ్వాలూ తెచ్చి అక్కడ పెట్టి వెళ్ళిపోయింది. (చి.దే.:14)

దాస్కుండ్రు: క్రి. = దాచుకున్నారు. పీర్గాడు బాల్గాడు సావార్త కక్కన్కి జెప్తె ఏడ్సి అన్నందీననంటడని వొయిసు సిన్నదైనోలైనా పెద్ద బుద్ధితోటి బాదంత కడ్పుల దాస్కుండ్రు. (కక్క:4)

దాస్తరు: క్రి. = దాచి పెడతారు. సర్కారు రూపాల్త నూలు గిట్టకొని దాస్తరు. మనసొంటి నేతగాండ్లు ఆండ్ల మొంబర్లుంటరుగద, వాండ్లు ఆడికెల్లి నూలు తెచ్చుకుంటరు. (ము.ప.:68)

దిక్కుమల్లె ఊళ్ళె: నా. = దిక్కుమాలిన ఊళ్ళో. గీ దిక్కుమల్లె ఊళ్ళె ఇంక నల్గురెవలున్నరు (కొలిమి.:61)

దిగింద్రేమో: క్రి. = వచ్చారేమో. సీమంతం ఘనంగా చేస్తామనుకుని దిగింద్రేమో పాపం! (ఆ.పి.:73)

దిగ్గున లేసింది:  క్రి. = అకస్మాత్తుగ లేచింది. ఎంకమ్మ కుక్కి మంచాల నుంచి దిగ్గున లేసింది... (కొలిమి.:87)

దిగ్గున:  నా. = అలజడిగ. కక్కన్కి కలబడ్డది దిగ్గున లేసి పక్కబట్టలు దుల్పి మొకం మీన నీల్లు జల్లుకొని తువ్వాల నెత్తికి కట్టె సేతుల బట్కొని గొంగడి శింపు మీనేస్కొని తలుపు బెట్టి దాన్కి మాడ్కాయ తాలమేసి పటేలు బాయికాడ్కి బయల్దేరిండు. (కక్క:26)

దిటవు:  నా. = గట్టి. గుండె దిటవు చేసుకొని సంవత్సరం గడిపిన. (ఆ.పి.:77)

దిద్దుకుంటూ:  క్రి. = పెట్టుకుంటు. కళ్ళకు కాటుక దిద్దుకుంటూ (ఆ.పి.:12)

దినమంత:  నా. = రోజంతా. నీ కేందిర, సాలోనికీ గంపలుమోసుడు అంటె ఏమంటడూ, సాలె పన్ల దినమంత కష్టంజేస్తే రూపాయినె వస్తదిగాని, కూలి పన్ల రొండ్రూపాయి లొ స్తయిగద! అంటడు. (ము.ప.:23)

దినవారం:  నా. = పెద్ద కర్మ, దినాలు. పదకొండుద్దుల దినవారం దినం దినం దగ్గరాయనే ఆయ్యింది. (కక్క:8)

దినుసులు:  నా. = ధాన్యాలు. ఎండిన ద్రాక్ష కిస్‌మిస్‌లు, అరేబియా ఖర్జురాలు, కాశ్మీరం అక్రోట్, బాదాం, పిస్తాలు, మరో కుస్తీలు యాలకులు, లవంగాలు, పోకలు వంటి దినుసులు అందంగా అమర్చబడేవి. (స.హై.:174)

దిన్ క్యా రాత్ క్యా:  అన్య.నా. = పగలేమిటి, రాత్రేమిటి. సైకిలుకో లైట్ రహనా, దిన్ క్యా రాత్ క్యా– అలా అనడము లాక్కోవడమూ ఒకేసారి చేశాడు పోలీసు. (చి.దే.:46)

దియ్యో:  నా. = కుక్కను సంభోదించడం. గట్లబొయ్యె కుక్కను గిట్ల దియ్యో అని పిలువు. (కక్క:107)

దిల్:  అన్య.నా. = మనస్సు. అట్లగూడా కల్వదు, దిల్ ఆస్మాన్ ఫరకుంది. (ఆ.పి.:61)

దివసం:  నా. = రోజు, దినం. రేపు మంచి దివసం. (అడవి:37)

దివాన్‌లు:  అన్య.నా. = ప్రధానమంత్రులు. వీళ్ళు పేష్కార్లుగ, దివాన్‌లుగా పని చేసినారు. (స.హై.:24)

దీలెపడి:  క్రి. = ఢీలా పడి. తమరు మా అసొంటోల్లు గసొంటి తప్పు పనులు సేత్తె కాదని బుద్దిసెప్పే పెద్దలోకులు గదే మాటంటర నర్సింహం దీలెపడి అడిగిండు. (కొలిమి.:67)

దీవెనార్తలు:  నా. = ఆశీస్సులు. సల్లగ బతుకుండ్రి బిడ్డా అని దీవెనార్తెలు ఇచ్చింది. (స.హై.:31)

దుంకడం:  క్రి. = దూకడం. స్వామికి గోడలు ఎక్కడం, దుంకడం రానే రాదు. (స.హై.:14)

దుంతుంటె:  క్రి = దున్నుతుంటె. మీ అయ్య ఓ ఆసామ్కి తాపెదారికింద జీతముండి బుర్దపొలం నాగలి దుంతుంటె ఎర్రదేలు గర్సి సల్లజెమ్టలు బట్టి ఇంటికొత్తె ఏ వైద్యం మనసంటోల్ల అందుబాట్లుండె. (కక్క:1)

దుకనల్ల:  నా. = దుకానంలో. నూలుకు వన్నె లేసుడు, ఆసువోసుడు, పడుగులు నేసుడు, తీర్వయిన సనుగులు దుకనాల్ల అమ్ముడు అన్ని సంగందిక్కుకెల్లి జరుగుతయి.’ (ము.ప.:71)

దుట్టుతనం:  నా. = పొగరుబోతుతనం. మీ బల్జెం... దుట్టుతనం గోదాట్లె కలుత్తది. (కొలిమి.:182)

దుడ్డె:  నా. = పశువు. పసిపోరని కాన్నుంచి దుడ్డెల మేపి, గొడ్లగాశి, ముప్పయేండ్ల కొలువు గొలిసినా నాలుగు కంకులు మీన అధికారం లేదు రాయపోశాలుకు. (కొలిమి.:167)

దుత్త: నా. = మట్టితో చేసిన చిన్న కుండ. అత్తమీని కోపం దుత్తమీన తీసినట్టుగ అట్టట్టిగనే ఏడేడనో తిట్లు... (కొలిమి.:64)

దుద్దులు: నా = స్త్రీల ఆభరణాలు. పిల్లకు దుద్దులు, పట్టకడాలు, పీతాంబరాలు పెట్టెతందుకు నిశ్చయమయింది. (ము.ప.:90)

దునికె: క్రి. = దుంకింది, దూకింది. తన అవ్వ దొరల పడిగె దెబ్బతోనే బాయిలదునికె... (కొలిమి.:60)

దునియ పుట్టినసంది: క్రి. = సృష్టి ఆవిర్భవించినప్పటి నుండి. మల్ల, దునియ పుట్టినసంది ఎప్పటిలెక్కనె ఉన్నదా మన తాతాండ్లు రేల్గాడి ఎన్నడన్న సూసిన్రా. (ము.ప.:23)

దునియ: అన్య.నా. = ప్రపంచం. రోజులు. నేడు, రేపు ఇమానానికి దునియలేదు. (అడవి:41)

దున్నతందుకు: క్రి. = దున్నటానికి. నీకేంగాల, దున్నతందుకు ఇంత భూమే గద గావాల అంటూ ముందుకు కదిలాడు. (అడవి:49)

దున్నిత్తరు: క్రి. = పొలాల్ని దున్నిస్తారు. షేకెదార్లంత ఏంజెత్తరంటే...దున్నిత్తరు... కొట్టిత్తరు... గరిసెల ఇత్తూదినం పాపిత్తరు... సేతమొత్తం ఈల్లమీన్నే నడుత్తది... (కొలిమి.:55)

దున్నుకోను: క్రి. = దున్నుకోటానికి. నాకు దున్నుకోను భూమిలేదు. (అడవి:150)

దుబ్బలు: నా. = సన్నని ఇసుక పొడివంటి మట్టితో ఏర్పడిన దిబ్బలు. హెల్పర్లిద్దరు దుబ్బల సొమ్మసిలి కూరుకుపట్లు పడ్తండ్రు. (కొలిమి.:112)

దుమ్కుత: క్రి. = దూకుత. ఇద్దరు సేతులు కల్పుకోని దుమ్కుత బోతున్రు. (ము.ప.:40)

దురుగాలం: నా. = చెడుకాలం. మన్షిమాయి జంతువులకు దొర్కనిచ్చేది దురుగాలం. పల్గురాయి కొచ్చటిది చేతబట్కోని సాటుంగ కొండ్రోనివాగు తుమ్మచెట్టు మొదల్సాటుకు జేరి. (కక్క:112)

దుల్పకముందె: క్రి. = రాల్పకముందె. పెండ్లి సేసి, నెత్తిల ఇత్తులు దుల్పకముందె ఆడ అడివికి తోల్కపోతడు. (ము.ప.:40)

దుష్మనీ: అన్య.నా. = విరోధం, పగ. అందుకని ఆదు మీతోని ఎక్కువ దుష్మనీ చెయ్యడు. (అడవి:131)

దూదేకులు: నా. = ముస్లింలలో ఒక కులం/తెగ. వొచ్చేటప్పుడు దూదేకుల మదారు బిడ్డ మాల్బీగాలక్క పోతుంటే పంపించిన గప్పుడె దినొచ్చు. (కక్క:35)

దూప: నా. = దాహం. పిల్ల కాలి లస్మక్క గింత దూపకు గట్కోని మేకలను అడ్వికి గొట్క బోతాన్కి తయారైంది ఇంట్కాడ దానికుండ బుద్దిగాదు. (కక్క:42)

దూపకం: వి. = వాచార్థంలో దాహం తీర్చుకోవడం, అన్నం తినడం అని. ఉదయం అయిదు గంటలకు పనికి వెళ్ళిన రైతులు తొమ్మిది గంటల వరకు పనిచేసి ఆ తరువాత పనిని కాసేపు ఆపి అన్నం తిని నీళ్ళు తాగుతారు. దీనిని దూపకూలు తినే వేళ అని పిలుస్తారు. పనుల మీదోల్లు దూపకూలు దిని మల్ల పనులమీనికెక్కిరి... అట్లిట్ల నెత్తిమీదికి పొద్దచ్చె... (కొలిమి.:109)

దూము: నా. = అల్లరి. చిన్నప్పటి వాడి ఆటపాటలు, దూము, దుంకులాటలు, మొండితనం, ఇష్టాయిష్టాలు. (స.హై.:131)

దూరందనుక: నా. = దూరంవరకు. మళ్ళేదో గురుతుకొచ్చి తాడిసెట్ల కింది కురికి తాటి పండ్లు ఏరుకొని కొంత దూరందనుక... (కొలిమి.:53)

దూరముర్కి: క్రి. = దూరం పరుగెత్తి. నా పేరు బుడ్డెన్‌ఖానంట రయ్యాదరి అంత దూరముర్కి. (కక్క:105)

దూసి: క్రి. = దూయటం. ఒకేసారి అనేక ఆకులను చేతినిండా తీసుకొని లాగడం. ఇది ఒక్కొక్క ఆకును పట్టుకొని తెంపడం కంటె భిన్నమైంది. కొందరు దేవదారు ఆకు దూసి, ఎండబెట్టి ఉడుకబెట్టుకొని తిన్నారు. (అడవి:152)

దెంగు: క్రి. = రతి సబంధ బూతు. ఓ పాపిరెడ్డి పటేలా! దెబ్బ దిన్ననో దెంగు దిన్ననో. (కక్క:31)

దేఖో: అన్య.క్రి. = చూడు. దేఖో అని, కౌన్ హైరే వహ్. (చి.దే.:68)

దేముండ్లకు: నా. = దేవతలకు. కొడుకు మల్ల పన్లకు వస్తం సూసి సుంకులమ్మ దేముండ్లకు మొక్కింది. (ము.ప.:134)

దేవులాట: = చింత, విచారం, వెదుకులాట. దేవున్ని నమ్ముకున్నోళ్ళకు దేవులాట ఉండదత్తా! (ఆ.పి.:122)

దొంతర: నా. = పరంపర. ఒంటినిండా సిగ్గు దొంతరలు. (ఆ.పి.:137)

దొంతి: నా. = పెద్ద మట్టి కుండ. భర్త చనిపోయిన స్త్రీ. జెష్టముండ గవన్ని అయిపోయినాయే ఎల్కలు గిట్ల దిన్నయా దొంతి మీన మూత బెట్టలె. (కక్క:52)

దొడ్డబుద్ధి: నా. = పెద్ద మనసు. నా ఎరుకల శరనన్నవాన్ని సెడగొట్టిందిలేదు. దొరది ఎంతైనా దొడ్డబుద్ధిరా. (కొలిమి.:71)

దొడ్డు: నా. = లావు. మీసాల కింద దొడ్డు పెదవుల నోరు... (కొలిమి.:52)

దొత్తెలు: నా. = ఎద్దుల బండి నొగలను ఎద్దుల మెడకు కట్టడానికి ఉపయోగించే తోలు లేదా రబ్బరుతో చేసే వెడల్పాటు తాళ్ళు. మాలుకదారు ఎడం భుజమ్మీద బారెడు దొత్తెలు, పగ్గాలు, ముల్లిగట్టెకు తలిగేసున్నయ్... (కొలిమి.:52)

దొబ్బిందు: క్రి. = నెట్టాడు. దాన్ని దొబ్బిందు. (కొలిమి.:64)

దొబ్బున: నా. = తొందరగ, వేగంగ. నాగయ్య దోస్తులంత దొబ్బున ఆడి కొచ్చిను. అందరు సూస్తనే ఉన్నరు. లచ్మయ్య సేటు నాగయ్య ఈపు మీద దబ్బ దబ్బ ఏసిండు. (ము.ప.:16)

దొమ్మరిజ్జె: నా. = దొమ్మరి విద్య. అంతలావు బలిజెముంటె దొరింటికిబొయి దొమ్మరిజ్జె సూపెట్టు. (కొలిమి.:58)

దొయ్య: నా. = చెరువులో ఉండే చిన్నచిన్న గుంటలు. దొయ్యల నీల్లు సూసి అనుభవం గల ముసలెడ్లు మూతులు ముడుచుకున్నయ్. (కొలిమి.:149)

దొర బత్కులు: నా. = ప్రశాంతమైన బతుకులు. నా తల్లి జచ్చిన్నాడు గూడనాకు మరాదిత్తలేరు పట్నంల దొరబత్కులు బత్తున్నమా. (కక్క:9)

దొర్లం: నా. = దొరలం. కష్టం సేస్టోల్లతాన, గబ్బులేకుంట ఎట్లుంటది మల్ల మీలెక్క దొర్లం కాము గద!. (ము.ప.:59)

దొర్సాని: నా. = దొర భార్య, ఐశ్వర్యవంతురాలు అనే ధ్వన్యార్థం. నిదురబోతన్న దొర్సాని యమునమ్మ గుండెలు ఎగిరెగిరి పడ్తన్నయ్. (కొలిమి.:79)

దోకిత్తరు: క్రి. = చేలల్లో కలుపును దోకిస్తారు. షేకెదార్లంత ఏంజెత్తరంటే...దున్నిత్తరు... కొట్టిత్తరు... గరిసెల ఇత్తూదినం పాపిత్తరు... సేతమొత్తం ఈల్లమీన్నే నడుత్తది... (కొలిమి.:55)

దోతి: నా. = పురుషులు ధరించే వస్త్రం. ఎల్లయ్య తర్పు పెద్దమడ్సి సిర్రబుర్రు ఆడిండు. వొకల్మీద వొకలు బడ్డరు ఆగమయ్యకు అంగి దోతి జిన్గింది మట్టంత నిండింది మట్టి పిడ్సోలె అయ్యిండు. (కక్క:19)

దోర్నాలు: నా. = తోరణాలు. పని కత్తి పిడి తొడ కింద బెట్టి తున్కలను ఆర్లు జీరి ఇంటికుందు కంప మండల్మీద తిర్నాల్నాడు దోర్నాలోలె ఆరేసింది. (కక్క:44)

దోసెడు: నా. = రెండు అరచేతులను దొప్పగా చేసినప్పుడు ఏర్పడే పరిమాణ వాచకం. దమ్ముగాసిన దోసెడు దుమ్ము ఆనిమీన ఆనికుర్సిమీన బోసత్తు... (కొలిమి.:100)

దోస్తీ: అన్య. = స్నేహం. వేణూ మేరా నామ్, దోస్తీ మేరా కామ్. (స.హై.:96)

దౌడు: క్రి. = పరుగు. పాంటు పాదాలకు అడ్డం పడుతున్నందున వాటిని మోకాళ్ళ వరకు మడిచి మరికొందరు దౌడు తీస్తున్నరు. (స.హై.:60)

ధైర్నమచ్చింది: క్రి. = ధైర్యం వచ్చింది. మాలిపటేల్ గురించి గిట్ల ఇసారించెటాల్లకు నర్సింహంకు కూసంత ధైర్నమచ్చింది. (కొలిమి.:61)

నకిరెం: నా. = మొద్దుబారు. ఆ దెబ్బలకాడు నకిరెంబట్టి పోయిండు ఆడు. (కక్క:12)

నకురాలు: నా. = లంగతనం, నటనలు. వారీ తాములుగ ఇసారిచ్చుకో నాయం గీయమని నకురాలు సేత్తే దొరకంట్లెబడ్తవ్. (కొలిమి.:68)

నక్కోరడి: నా. = నక్క అరవటాన్ని ఓరడి పెట్టడమని అంటారు. గుడ్డి ముసలోడేందొ నక్కోరడి పెట్టినట్టు అదురుతండు. (కొలిమి.:127)

నగి: క్రి. = నవ్వి, సిన్నంగ నగి, మూతి వంకరదిప్పి, సెంద్రయ్యకు సేతులందిచ్చింది. (ము.ప.:9)

నచ్చలేటు: అన్య.నా. = నక్సలైట్. నివద్ది అన్నోడు నచ్చలేటు... (కొలిమి.:182)

నచ్చిత్రం: నా. = నక్షత్రం. కులాలు గూడ అట్ల జేసిరి. మనది గంగోత్రి గోత్రం అరుందతి నచ్చెత్రం అయినా మిమ్ములను అడక్క తింటోన్ని మమ్ముల మీరు జాడెటోల్లు మీరుండెబట్టిగనె బత్తున్నమ్. (కక్క:58)

నజరానా: అన్య.నా. = బహుమతి. ఆ హౌజ్ చుట్టూ గుల్‌బదన్‌లు చేతులల్ల తమ పర్వానాలు, దీవానాలు నజరానాలుగ ఇచ్చిన గుల్‌దస్తాలతోటి అభిసారికల్లాగ నిలబడి ఉండేటోళ్ళు. (స.హై.:119)

నజర్: అన్య.నా. = దృష్టి. ఒక్కసారి పోలీస్ నజర్‌ల పడ్తివో ఇక ఈ జన్మల సర్కారీ నౌఖరీ దొరకవు. (స.హై.:43)

నజాకత్: అన్య. = ఒయ్యారం, విలాసం. మీరు ఆరామ్‌గ నజాకత్‌లు చేసుకుంట, నాజూకులు చేసుకుంట పంకల కింద కూసోని, చాలు తాక్కుంట, సిగరెట్లు పీక్కుంట, లెక్చరు బాజీలు చేస్తుంటరు గని అని నిష్ఠూరాలు పోబట్టిండు అశోక్. (స.హై.:36)

నట్టెండ: నా. = సూర్యుడు సరిగా తల మీదకు వచ్చేసరికి (మిట్ట మధ్యానం). మిట్టమద్దెనం నట్టెండాయె! గాల్లీలు సుట్టుజేరి. (కక్క:3)

నడమంత్రపు: నా. = మధ్యలో, మధ్యాంతరం. పటేలు పసుల కాపరైందు నడమంత్రపు జీతగాళ్ళనుంచుకొని మాకేం పాయిద. (కక్క:9)

నడమలనే: నా.. = మధ్యలోనే. ఈ నడమలనే వచ్చిన మరాఠోల్లకు, కోమటి సవుకారికి భూమిలేదు అంటూ చిట్టా చెప్పాడు పటేలు. (అడవి:46)

నడిజాము: నా. = అర్ధరాత్రి. మనూల్లె ఉడుకునెత్తురు పోరగండ్ల, తట్టెర బుట్టెరగాల్లను కుప్పేసి నడిజాము తిరిగిపోయ్యేదనుక గుసగుసలు పెడుతండ్రు...దొరా! (కొలిమి.:121)

నడిమందిల: నా. = మంది మధ్యలో, నలుగురిలో. గందుకనే మనల నడిమందిల ఇసారిచ్చి పంచారు సెప్పుతరు. (కొలిమి.:95)

నడిమికిరువాలె: క్రి. = మధ్యలోకి విరవాలి. కట్టెపుల్ల గౌరన్ని నడిమికిరువాలె... (కొలిమి.:71)

నడిమిట్ల: నా. = మధ్యలో. నడిమిట్ల ఆ లక్ష్మణ్ రావు ఎందుకు సూటిగ నాతోని మాట్లాడు. (అడవి:134)

నడుం పూసబొక్క: నా. = వెన్నెముక. అడ్డికడ్డని నానడుం పూసబొక్క ఇరుగ్గొడుతదు. (కొలిమి.:71)

నడ్డిరిసింది: క్రి. = వీపు విరవడం. బూత అంకూసుది బుద్ధిగ నిలబడి నడ్డిరిసింది... (కొలిమి.:82)

నతికి నతికి: క్రి. = నక్కి నక్కి. పులి అమాంతం మేకను ఇరుసుక తినేదైన నతికి నతికి మీన దూకుద్ది. (కొలిమి.:86)

నన్నదిరచ్చుకోకుంట: క్రి. = కోప్పడకుండా. నీ బాంచెన్ నన్నదిరుచ్చుకోకుంట రాయే. (కొలిమి.:54)

నన్నూరైత ఇర్వయి: నా. = నాలుగు వందల ఇరవై. నూత ఇర్వయిగాదు. నన్నూరైత ఇర్వయి ఇచ్చిన ఈ సీరె ఇచ్చేడిది లేదు! అంటన్నడు సెంద్రయ్య. (ము.ప.:152)

నపరి సోలెడు: నా. = ఒక్కొక్కరు ఒక్కో సోలెడు, ఒక నిర్ణీత పరిమాణం గలది. ఊరిబల్గం నపరి సోలెడు బియ్యం దెచ్చి వొంటలు జేపిచ్చింద్రు. (కక్క:8)

నపరొక: నా. = తలొక, ఒక్కొక్కరికి ఒక్కోటి. గవ్వన్ని ఎర్కున్నోనివి గుండె దైర్నం జెడొద్దు సుట్ట పక్కాలు నపరొక సెయ్యేయ్యరా పెండ్లికి. (కక్క:52)

నమోన: నా. = మాదిరి. పిలగాండ్ల మాటలిప్పటికి లచ్మయ్య సెవులల్ల ఇనొస్తున్నయి. తాతలప్పటిసంది ఉన్న నమోన సెదిరిపోతున్నట్లు ఉన్నది. (ము.ప.:22)

నమ్మిక: నా. = నమ్మకం. కరంటు మోటర నీల్లుబోత్తే తన బతుకు బంగారమైపోద్దని ఎర్రి నమ్మిక... (కొలిమి.:103)

నయం: నా. = నవమి. అట్టనయం లెదు పదకొండొద్దుల కుండల్ల గల్పుకోర్రని పెద్దమద్సులతోని జెప్పిందు ముత్తయ్య. (కక్క:39)

నయమైతది: క్రి. = తగ్గిపోతది. వారం రోజులల్ల నయమైతది. (ఆ.పి.:119)

నరిగెపడి: నా. = సాధారణార్థం పొట్టి, మరుగుజ్జు. ఈ సందర్భంలో తగ్గడం, తలవంచడం అనే అర్థం. అది జరుగనిపని. నా బొందిల పానముండంగ గట్ల నరిగెపడి సావ. (కొలిమి.:117)

నలుగుట్ల: నా. = నలుగురిలో అనేది సాధారణార్థం కాగా పంచాయితీలో అనేది ధ్వన్యార్థం. ఎంకీ! గ నర్సిమ్మడు పొలంకాడ కొంగుబట్టి గుంజిండని రేపొద్దుగాల నలుగుట్ల సెప్పాలె. (కొలిమి.:85)

నలుసుక: క్రి. = ఒలవడం. నర్సింగరావు దొర ఇయ్యేడు ఇన్నూరెకరాల జొన్న కొయ్యకుంటనే నలుసుక పోయిండ్లు... (కొలిమి.:170)

నలుసుకొని: క్రి. = నలుపుకొని. కండ్లు నలుసుకొని ఉలికిపడి లేసి నిలుసున్నడు... (కొలిమి.:105)

నల్లగొడిసె: నా. = ఇది ఒకరకమైన ముల్ల పొద. దంతె, పర్కి, నల్ల గొడిసె, జిట్టిరేగుపొదలతో కాలుతీసి కాలుపెట్టకుండా ఉంది. (అడవి:86)

నల్లా: అన్య.నా. = కొళాయి. స్వామి ఇంట్ల నల్లా లేదు బాయి తప్ప. (స.హై.:05)

నల్లికుట్ల: నా. = తొందరగా బయటపడకుండా లోపలే అన్నీ చేసుకుపోయేతనం, నంగనాచితనం. నకురాలు సేసుకుంట నల్లికుట్ల ఏడుపులేడుత్తండు. (కొలిమి.:95)

నవిసిందు: క్రి. = జబ్బునపడ్డాడు. ఏమైతడుండి నాలుగొద్దులు నవిసిందు. మల్ల బట్టలుత్కపోయిండు. (చి.దే.:38)

నషీబు: అన్య. = యిష్టం. అది నీ నషీబు. నేనేంజెప్పాలె... (కొలిమి.:67)

నా కేమెరిక: నా. = నాకేం తెలుసు. 'నా కేమెరిక' 'అగ్గో! ఏమి తెలియనిలెక్క అట్లంటారె ఒంకెట్లనాలె. (ము.ప.:65)

నా తాటనే: సర్వ. = నా దగ్గరే. అంతనాంక ఈ ముగ్గురు లమ్డికొడుకులు నా తాటనే ఉంటరు. (అడవి:64)

నాగండ్లు: నా. = నాగళ్ళు. అరిగిపోయిన నాగండ్లు గట్లనే ఉన్నయ్. (కొలిమి.:64)

నాగులకు: నా. = బదులు. పొలంలో విత్తటానికి విత్తనాలను సాటి రైతుల దగ్గరనుండి బదులు తెచ్చుకోవడం. ఇయ్యేడు ఎవల్లకు గింజలు నాగులకు ఇచ్చుడు లేదు. (అడవి:151)

నాగ్గింత: సర్వ. = నాకు ఇంత. అట్లనే నాగ్గింత భూమి సూపించు పటేల. (అడవి:48)

నాటిండ్లు: క్రి. = నాటారు. గీ తోట ఎవరు నాటిండ్లు. (అడవి:102)

నాదాను: నా. = చులకన భావన. అవ్! నిజంగనె గాన్నుంచుకున్న! మీకెమన్న నాదాన!. (కక్క:21)

నాన్పు: క్రి. = ఏదైనా ఒక పదార్థాన్ని ద్రావణాలచే తడపడం (తడుపు). గిటియ్యిదోతి నాకేమెర్క యాడెస్నవో బుర్దల నాన్పిన లస్మక్క అబద్ధలాడ్తున్నట్టు కక్కడు గన్పెట్టిండు. (కక్క:66)

నాన్య: అన్య.నా. = లంబాడి వాళ్ళ నామం. అవిటి అర్దమేమి సెప్పగల్తం అట్లనే ఉంటయి వాండ్ల పేర్లు. సోమ్లు, నాన్య, లచ్చ, బీక్య, వాల్య–ఇటుంటయి మొగోండ పేర్లు. (ము.ప.:57)

నాన్‌స్టాప్‌గ: అన్య. = ఆగకుండా, విరామం లేకుండా. గోపికి చదువు తప్ప ప్రపంచంల వున్న జనరల్ నాలెడ్జి అంతా తెలుసన్నట్లు నిరంతరం గంటలు గంటలు నాన్‌స్టాప్‌గ మాట్లాడుతూ వుంటడు. (స.హై.:34)

నామర్ధ: నా. = నామోషీ, మొహమాటం. నిజమేనయ్య గా మాదిగోని ఇంటిపేరు మా ఇంటిపేరు ఒక్కటె అయింది. ఇంగ సూసినవ మీ అటువొంటొల్లు నామర్ధ అయితరుగా... (కక్క:103)

నామ్ కే వాస్తే: అన్య. = నామ మాత్రం . భార్య రుక్కుంబాయి ఉత్త నామ్ కే వాస్తే. (స.హై.:64)

నాయకపోళ్లు: నా. = గిరిజనుల్లో ఒక రకమైన తెగ. అల్లిగూడెంలో అరవై వరకు గోండు గుడిసెలు, ఇరవై నాయకపోళ్ళ, కొలాముల గుడిసెలుంటాయి. (అడవి:60)

నాయన్ను: నా. = నాన్నను. ముత్తాలు నాయన్ను సూసింది. రాట్నం, కండెలు ఆణ్ణే ఇడ్సి నాయనతానకు ఉరుకొచ్చింది. (ము.ప.:30)

నారపేడు: నా. = నారకర్రనుంచి నార లాగిన తరువాత మిగిలిన కర్ర. ఆమె కుడిసెయి పట్టుకొని నారపేడసొంటి బరిబాత పిల్లగాడు సీకట్ల అడుగులడుగేసుకుంట... (కొలిమి.:73)

నారాజు: అన్య.నా. = నిరాశ, అసంతృప్తి. ఇట్ల అదిలిపోతెట్ల నారాజు పడి కూడుగ్గపడితె...అచ్చిన సెక్కర్లు తొలిగిపోతయా (కొలిమి.:99)

నారుదొయ్యలు: నా. = వరిమడి, కయ్య. సెరువుల కింద, కుంటల కింద నారుదొయ్యలు నవ్వినయ్, సెలుకల్ల పునాసలు మారాకు లేసినయ్. (కొలిమి.:149)

నాలంత: నా. = నేలంత. సెట్టుకింద నాలంత అంగడంగడై ఉన్నది. (కొలిమి.:164)

నాలికెల్లబెట్టి: క్రి. = నాలుక బయటకు పెట్టి. దొర మంటెలుగుల కండ్లు తెరిసి నాలికెల్లబెట్టి కొట్టుకోకుంట పడున్న రాయపోశన్ని అంగి సూసిండు... (కొలిమి.:161)

నాలుగుమట్ల: నా. = నాలుగుసార్లు. మన మేమొ నాలుగుమట్ల సొచ్చెల్లినోల్లం గామాయె... (కొలిమి.:154)

నాలుగొద్దులు: నా. = నాలుగు రోజులు అని మాట వరసకు చెప్పినా కొన్ని రోజులు అనే అనిర్ధిష్టార్థంలో వాడుతారు. నేనుగూడ అటే బోయి నాలుగొద్దులు కాల్జేయి గొట్టుకుంటే నాలుగు రాళ్ళు ఎనకేసుకోవచ్చని ముంత పట్టుకొని గిట్ల ఎల్లిన. (అడవి:25)

నాలెముచ్చు సూపులు: నా. = కుట్రతో నేల చూపులు. గీల్ల టక్కుటమారాలు, దొంగసూపులు, కుట్రసూపులు, ఓరసూపులు, ఎదురుసూపులు నాలెముచ్చు సూపులు తెలిసున్న నర్సింహం అరుగెక్కి మొగురంకాడ కూలబడ్డడు. (కొలిమి.:70)

నాల్కెకోర్కాసు నిప్పై: నా. = నిప్పు లాంటి నాలుక, నానా బూతులు తిట్టటం. సావైతెగాని...కక్కని సంగత్జెప్తనని పళ్ళు గొరుక్కుంట నాల్కెకోర్కాసు నిప్పై తిట్టుకుంట తిట్టుకుంట ఎల్లిబొయ్యింది పట్లమ్మ. (కక్క:7)

నావోలె: సర్వ. = నా వలె, నాలాగె. (ఆ.పి.:07)

నాశ్నగాలం: నా. = నాశనం అయ్యే సమయం. నాశ్నగాల మొచ్చినట్టుంది వొత్తగని పా! అని బైలెల్లిండు. రచ్చబండకాడికి వొచ్చి ఉర్కుడు మొదల్బెట్టిండు పకీరు తాత. (కక్క:71)

నాష్ట: అన్య.నా. = అల్పాహారం. నేర్సినవు సాలుగాని, జెల్ది ఇంటికి పోయి సేతులు గిట్ట మంచిగ కడుక్కోని నాష్ట దిను! పో బిడ్డా!. (ము.ప.:31)

నికనికలు: నా. = వెక్కిల్లు. గుడ్డి గట్టయ్య వ్యానుపొంట నికనికలు పడుకుంట ఏడుత్తండు... (కొలిమి.:182)

నికాల్‌దేవ్: అన్య.క్రి. = తీసెయ్యి. అభే బేవకూఫ్ కండువెంద్కురావాన్కి, నికాల్‌దేవ్ అని ఆదేశిస్తే పోలీసు అదికాస్తా లాగేసి ఒంటిమీదనుంచే పగ్గంవేసి కట్టేశాడు. (చి.దే.:67)

నికురంగుంటలేదు: క్రి. = నిశ్చలంగ ఉండటంలేదు. ఏందయ్యో పటేలా ఏటేటా తాసీలు పెరిగిపోతందిగని నికురంగుంట లేదు. (కొలిమి.:69)

నిక్‌నేం: అన్య.నా. = మారు పేరు, ముద్దు పేరు. అందుకే విద్యార్థులు ఆయనకు షుగర్ ఇండస్ట్రీ అని నిక్‌నేం తగిలించినారు. (స.హై.:02)

నిక్రం: అన్య.క్రి. = కుదుటగా ఉండు. చేసిన నిక్రం మంచిగుంధ్గని ఎట్లైయితే గట్లైయింది గని కక్కన్కి పెండ్లి జేస్కో తాకటు గిట్ట బెడ్తివో (కక్క:54)

నిచ్చెంగనే: నా. = నిజంగానే. నర్సింహంకు నిచ్చెంగనే పిసలేసినట్టుగా నిర్నాయము సేసుకొని పకపక నవ్విండు. (కొలిమి.:56)

నిత్తె: నా. = నిత్యం, రోజూ. బట్టలుత్కే నిత్తె సాకిరోల్లు. (కక్క:99)

నిన్నటి సంది: నా. = నిన్నటి నుండి. నిన్నటి సంది ఆబిడ్స్ రెడ్డి హాస్టల్ల రెండురోజుల తెలంగాణా సదస్సు జరుగుతుంది. (స.హై.:65)

నిన్ననంగ: నా. = నిన్నటినుంచి. ఆడు కూడు కుమ్ములేకుంట నిన్ననంగ పనికి బోయినోడు మల్ల దిరిగి రాలేదన్నది. (కొలిమి.:164)

నిన్నొంట్పాడెగట్టా: క్రి. = నీవు చావాలి, (చస్తే పాడె కట్టాలి అని కోరుకోవడం). "ఏంర్రా మనాద్ల దిద్తున్నవ్ లంజకొడ్కా...నిన్నొంట్పాడెగట్టా. (కక్క:6)

నిమ్మలం: నా. = నిదానం, శాంతం. గీ అడ్వికున్నంత బార్గునం ఉందె నీకు పకీరు తా త జర నిమ్మలమైనంక. (కక్క:46)

నియతి: నా. = నిజాయితి. ఆయన సంగంల సేరి రొండేండ్లు గాలే! అసలు ఈ ఊర్త వానికేమి సుట్టరికమో, ఏమికతనో ఎవ్వల కెరికెలేదు. ఆయన ఎన్నడు మొగ్గం నెయ్యగ సూడలేదు. వాని నియతే ఎసొంటిదో మీకు తెల్వకుంటలేదు. (ము.ప.:108)

నిరుడు: నా. = పోయిన సంవత్సరం. నిరుడు గీ దెవుసంల నలుపై రూపాలే తీసుకుంటిరి. (కొలిమి.:69)

నిర్రనీల్గి: క్రి. = బిరుసుగా గడ్డకట్టుకొని ఉండటం, బిగ్గరగా. అమీన్సావు ఇంట్లకు బోయి జూస్తాలకల్ల ఇంటి దూలాన్కి ఉరిబిశికి నిర్ర నీల్గి నాల్కె గర్సుకొని ఏలాడ్తుంది పకీరు తాత పీన్గ. (కక్క:79)

నిలబొడ్సుకుంట: క్రి. = నిలదొక్కుకొంటూ. కాల్లు నిలబొడ్సుకుంట నడుతున్నోడు ఏందో యాదికొచ్చి జెప్ప జెప్ప నడుత్తండు. (కొలిమి.:52)

నిలువుత: నా. = నిట్టనిలువునా. నా ఇల్లు నిలువుత ముంచింద్రు. (కొలిమి.:55)

నివద్దం: నా. = నిజం. ఓయ్యా! పెద్ద మద్సులార! అవద్దమైతె జెప్పు! నివద్దమె జెప్త!. (కక్క:19)

నివ్వేంటికి: సర్వ. = నీవెందుకు. ఊకె అన్నలే! నివ్వేంటికి పోతవ్ నేదెస్తలే! అంట, తానే తేనుబోయిండు. (ము.ప.:51)

నిషః  అన్య. =మత్తు. ఆడెల్లి పోయిందన్క ఇటొాంకలబోలే నిషదిగిన్దాక మొత్తుకొని ఆల్లింట్కి బోయిండు ఆగమయ్య. (కక్క:18)

నిష్ఠురం: నా. = బదనాం/చెడు. లోకంలో మేలుకోరి నిష్ఠురం అయినా శ్రేయస్సు వాంఛించడం నా ధర్మం. (చి.దే.:29)

నీ దిక్కున్నకాడ: నా. = నీ ఇష్టమున్నదగ్గర. నీ దిక్కున్నకాడ సెప్పుకో నీతోని అయింది జేసుకో అంటూ కసిరాడు సేరేదార్. (అడవి:77)

నీ బాంచెన్: అన్య. = నీ బానిసను. తెలంగాణ ప్రాంతాన్ని నిజాం రాజు పాలించే రోజుల్లో గ్రామాల్లో జమీందారీ విధానం ఉండేది. ఈ విధానంలో గ్రామాల్లో పన్నులు వసూలు చేసే అధికారం భూస్వాములకు ఉండేది. వీరు ప్రజలచేత వెట్టిచాకిరి చేయించే వారు. బానిసల్లా చూసేవారు. వారు వచ్చినప్పుడు ప్రజలు 'నీ బాంచెన్ దొరా' అంటూ వంగి వంగి దండాలు పెట్టేవారు. ఓ నీ బాంచెన్ తప్పయిందే, మా అవ్వవుగాదు దొర్సానివి... (కొలిమి.:54)

నీకొచ్చిద్దిగా: క్రి. = నీకు అవకాశం వస్తుంది కదా. మల్ల మూడేండ్లకు నీకొచ్చిద్దిగా ఒతను కండ్లుమూసి దెర్సినంత సేపట్ల మూడెడాదులు దాట్తయ్ అప్పుడప్పుడొచ్చి పోతుండు పంటల కల్లాలప్పుడు తాలొడ్లు గిట్ల బెట్టిత్త. (కక్క:44)

నీడ పట్టున: నా. = నీడన. ఏమ్లేగని లస్మక్క వాంతి జేసుకుంది. రెండు మూడు రోజులసంది కూలిక్కూడ బోతలేదు. నీడపట్టున్నె వుంటది. (కక్క:102)

నీయసొంటోడ్లు: సర్వ. = నీ అటువంటి వాళ్ళు. నువుకాకుంటె నీయసొంటోండ్లు, మంది లెస్సగున్నరులే, పొమ్మంటడు, ఏమి సెయ్యాలె. (ము.ప.:69)

నీయి: సర్వ. = నీవి. ఇంకేందిరా రెండు గంటలు నీయికాదంటె పైసలే పైసలు అన్నాడు పకపకా నవ్వుతూ. (అడవి:79)

నీరెండ: నా. = పొడిఎండ. తలంటు స్నానం ముగించి నీరెండకు తలార బెట్టుకుంటున్న అనుపమ హృదయ వీణ తీగలు సవరించింది. (ఆ.పి.:125)

నీల్గాలె: క్రి. = ఉండాలె. నేంబోతున్న బండెల్లిపోతే నేనిక్కడే నీల్గాలె. (ఆ.పి.:28)

నీల్గు: క్రి. = పొగరుతో ఉండటం. గాల్లకు అంత నీల్గుడైతె నాకెంతుండాలె కుర్సీమీంచి లేసిండు పటేలు. (కక్క:78)

నీల్దాపు: క్రి. = నీళ్ళు తాపడం. పసుల్నిడ్సి ఆపీతిరి కుంటల నీల్దాప్పొ అన్నడు. పానాద్దాక సాగ్గొట్టి ఎన్కకు తిరిగిండు పటేలు. (కక్క:12)

నీల్లకాగు: నా. = ప్రత్యేకంగా స్నానంకోసమే నీళ్ళు కాగబెట్టే, మరగబెట్టే, వేడిచేసే కుండ. నీటిని కాగబెట్టేది కనుకనే కాగు అనే పేరు వచ్చింది. నువ్వుబోవే అని నీల్లకాగు మీన కుమ్మరిచ్చుకున్నడు. (కొలిమి.:113)

నీల్లత: నా. = నీల్లతో. ఒగోపంటె కాంగనే నీల్లత తడిపి పక్కకు వెడ్తున్నది సుంకులమ్మ. (ము.ప.:27, 28)

నీల్లాడు: క్రి. = ప్రసవించు. పొద్దుల్నిండి నీల్లాడి ఆడ్బిల్లని గన్నది. (కక్క:52)

నీవోల్నే: సర్వ. = నీలాగే. నా బిడ్డ గూడా నీవోల్నే ఉంటుంది బిడ్డా! (ఆ.పి.:09)

నీసుముచ్చు: నా. = నిత్యం మాంసం తినాలనే కోరిక. గవ్వీటికోసమె గిన్ని దెబ్బల్దిన్న మాతాత నీసుముచ్చోడు. (కక్క:52)

నుక: అవ్య. = కూడా. పోరడు పొద్దుగాల్ల నుంచి గింత బుక్కెడు కూడు నుక తినిలేదు. (అడవి:105)

నుజహబీ: అన్య. = మత సంబంధమైన. కెంకె అక్సరు, నుజహబీ వార్తలతో జగడాలు అవుతూ ప్రాణహాని కూడా కలుగుతూ ఉన్నది. (చి.దే.:44)

నున్నంగ: నా. = నునుపుగా, నున్నగా. గ కుర్సీమీన అదేరూపం పెడుసుగా అంకతిరిగిన మీసాలంతుకు సన్నంగా తలువారు కట్టుగట్టిన మీసం. (కొలిమి.:74)

నులక మంచం: నా. = అనేక మంచాల్లో ఇది ఒక రకం మంచం. దీన్ని నులకతో అల్లడం వల్ల దీనికి ఆ పేరు వచ్చింది. కొబ్బరి మొదలైన తాళ్ళను నులక అంటారు. సత్తెవ్వ పన్నదా అన్నదు నులక మంచంల బిడ్డను సూసుకుంటనే... (కొలిమి.:108)

నులుపుతడు: క్రి. = నలుపుతడు, ముత్తాల్ను ఏడిపించకు సెంద్రయ్యా! అంట సుంకులమ్మ శానమాట్లు సెప్పుండె, ఇంటడా వాడు మల్ల సాటుకొచ్చి జెడవట్టుక గుంజుతడు, ముక్కుసెవులు నులుపుతడు. నోరు మూస్తడు, గదువలు గిస్తడు, ఆ పిలగాడిగ తక్కువోడా (ము.ప.:11)

నూకిందు: క్రి. = నెట్టాడు. అంతలావు బలిజెముంటె దొరింటికిబొయి దొమ్మరిజ్జె సూపెట్టు. అని నర్సింహం జబ్బపట్టి బలంకొద్ది నూకిందు. (కొలిమి.:58)

నూకిత్తులు: నా. = బియ్యం ముక్కలు. ఇగబట్రా లంజకొడ్కా గిని నూకిత్తులు బుక్కుకుంట ఏడుపు ఆగిచ్చి అదంతా మర్చిబో. (కక్క:10)

నూతిపందిమాకు: నా. = బావికి అడ్డముగా వేసిన పట్ట, కట్టెదూలము. నూతిపందిమాకు మీన కూకుండి మొఖాన పంచెపెట్టుకొని ఎంతసేపేడ్సిండో ఎవల కెరుక (కొలిమి.:125)

నూనెబుడ్డి: నా. = నూనె పోసిన సీసా. నూనెబుడ్డసొంటి నున్నటి గుండు... (కొలిమి.:141)

నూర్తుంద్రు: క్రి. = పదును పెడుతున్నారు. మాద్గోల్లు వొక్కటైంద్రు కారాల్మీరాలు నూర్తుంద్రు. (కక్క:91)

నెగడు: నా. = చలికాలంలో చలి కాచుకోడానికి వేసుకునే మంట. ఇంటి ముందర నెగడంటించి మంచం తెచ్చి నెగడు పక్కవేసి రాఘవులును కూర్చోమన్నాడు. (అడవి: 25)

నెగుల్తవో: క్రి. = ఎదగడం, అభివృద్ధి చెందడం, బాగుపడటం. నా బందుకచ్చి ఎట్ల నెగుల్తవో అది కూడ సూత్తపో... (కొలిమి.:147)

నెత్తి గుండ్లు: నా. = తలపై వెంట్రుకలు లేకుండా, గుండు. కుంటకాడికి బోయి బట్టలు పిండుకోని...కక్కదు ఆగమయ్య నెత్తిగుండ్లు గీయించుకుంద్రు. (కక్క:8)

నెత్తి నిత్తుల్బడంగనే: క్రి. = పెళ్ళి కాగానే (అక్షింతలు పడగానే). నా పెద్ద కొడ్కు ఆగమయ్య నెత్తి నిత్తుల్బడంగనే పెండ్లాన్దీస్కోని పట్నం బోయి గిటెంకలొత్తలేదు. (కక్క:3)

నెత్తి మాద్చుతున్నది: క్రి. = ఎండ, నెత్తి మాడ్సుతున్నది. గాలి రివ్వుమంట సెవులల్ల గింగిర్లు వెద్తున్నది. పెదాలు నాల్కత తడుపుకుంట, సెమట్లు తుడ్సుకుంటున్నదు. (ము.ప.:126)

నెత్తురు మీనున్నోడు: సర్వ. = వయసు మీద ఉన్నోడు. యువకుడు. తాటిమొద్దసొంటి పడుసు పాలేరోడు నెత్తురు మీనున్నోడాయె. (కొలిమి.:58)

నెనరు: నా. = ప్రేమ, కృతజ్ఞత. మూగజీవాలకు ఉండే నెనరు మనుషులకు ఎందుకుండదో అని అమ్మ మళ్ళ ఏడ్చింది. (స.హై.:90)

నెయ్యి బువ్వ: వి. = నెయ్యి కలిపిన అన్నం. 'నెయ్యి–బువ్వ' అన్నరుగద!. (ము.ప.:71)

నెల పొడిసింది: క్రి. = చంద్రుడు కనిపించాడు. ఆకాశం తేటగయ్యింది. నెల పొడిసింది. (కొలిమి.:155)

నేంజెయ్యవట్టే: క్రి. = నేను చేయడంవల్లనే. నేంజెయ్యవట్టే గిన్నిదెబ్బలు దిన్నడనుకునేటాల్లకు ఎంకమ్మకు... అరదతీర్గ దుఃఖం పొంగత్తంది. (కొలిమి.:94)

నేటుకే: నా. = సక్కగ, నేరుగా, బహిరంగంగానే. ఇవ్వార్దనుక సాటుమాటుకు కుప్పకూడిన జనం ఇప్పుడు నేటుకే కుప్పకూడిండ్లు... (కొలిమి.:166)

నేతగాండ్లకు: నా. = నేత నేసే కూలీలకు. గీడ పల్లెల నువ్వుండిమంచిగ సీరలు సేపిచ్చి సనుగులు నాకు బంపు. పట్నం కరీదు ఈడనే ఇస్త, నీతాన సనుగులు దీస్కుంట. నేతగాండ్లకు కూలి పోంగ, నీకు మంచిగ లాబమిస్త ఇన్నవా అన్నడు. (ము.ప.:18)

నేతమోకు: నా. = చేనేత పనిలోని ఒక సాధనం. నిజం మాట ఏమిటంటె. నిజం మాటేందంటె, సాలోండ్ల బతుకులే కష్టం. ఇంక వాండ్లతాన పనిసేస్టోండ్లు, అదుక్కునెటోండ్లు గూదుంటె ఏరె సెప్పాల్నా పన్నెగట్టోండ్లున్నరు; పన్నెగడ్తరు. కుంచెరికలోండ్లున్నరు; కుంచెలు గడ్తరు. గోనెబర్రెలోండ్లున్నరు; ఊడ్తె పగ్గాలు, నేతమోకు గిట్ట పేనిస్తుంటరు. (ము.ప.:151)

నేరుస్త: క్రి. = నేర్చుకుంటూ. సాలోనికి సదువేందిర ఎర్రిపిలగ తాతోల్లు సేసిన పని మంచిగ నేరుస్త ఇంట్లుడరాదు బడికి పోతె ఏమొస్తది బువ్వ కొచ్చెడి సదుగులెనా ఇవ్వి. (ము.ప.:17)

నేవులు: నా. = పైసలు. పెద్దమడిశైన దానివి నువ్వు అటిటు దిర్గొద్దు తాత జెప్పినట్టిను ఇంగ మేం బోతున్నమని నపరి పావ్ల నేవులు లస్మక్క సేత్ల బెట్టిండ్రు. (కక్క:42)

నొట్ట: నా. = నొసట. మొఖంల మొగన్ని పోగొట్టుకున్న కలున్నదిగని నొట్ట రూపాయెల్పు బొట్టున్నది. (కొలిమి.:78)

నొట్టరాతని: నా. = నొసటి రాతని, బ్రహ్మరాతని. ఆళ్ళు తన్నిన గుద్దిన తిట్టినా తిమ్మినా మనకర్మ, నొట్టరాతని సదురుక పోతం. (కొలిమి.:115)

నొయ్యంగ: క్రి. = నొస్తుండగా. పది దినాలు ఎండల్ల సవుల్లమీని నీల్లుతాగి, నడుములు నొయ్యంగ గొడ్డోలె అంగి సిలసిల నెత్తుర్లు సిమ్మంగ సేసిన కయికిలి. (కొలిమి.:159)

నొష్టి: నా. = నుదురు. ఏ గదున్నదెగని గాల్లు గొట్టేదేనాయె మనం బడేదేనాయె. నీ యవ్వ ఏమన్న పాడుగానీ నొష్టిల ఉన్నట్టైద్ది. (కక్క:75)

నొస్తది: క్రి. = నొప్పిపెడుతుంది, పెయ్యంత నొస్తది పాపం! అట్లనే బాటపొంటే బోయెడి అవ్వమీద గిట్ట పడిందా అంటే, ఇగ తిట్లు తప్పెడిది లేదు. ఈపు సీరి ఇస్తార్లు కుడ్తది! (ము.ప.:10)

నోటామ్మట: నా. = నోటివెంట. ఆరిందాలా రాధిక చేతులు తిప్పుతూంటే నాకు నోటమ్మట మాట రాలేదు. (ఆ.పి.:59)

నోటికాడికచ్చిన పంట: నా. = చేతికొచ్చిన పంట, స్వాధీనంలోకి వచ్చిన పంట, కోతకచ్చిన పంట. నోటికాడికచ్చిన పంటను కాలబెట్టినోడు పసురానికంటె కనీనం. (కొలిమి.:127)

నోట్ల మన్ను కొట్టకండి: క్రి. = తినే కంచాన్ని లాక్కోకండి, నోటికాడి ముద్దను లాక్కోకండి. అని చెప్పాల్సిన సందర్భంలో ఈ పలుకుబడిని వాడుతారు. మా పిల్లల నోట్ల మన్ను గొట్టకుండ్లి మా కడుపుల మన్నుకొడితె ఏమస్తది మీకు (అడవి:76)

నోట్లు: అన్య.నా. = ద్రవ్యం. ఈ దొంగనోట్ల దంగవోట్ల రాజకీయ సంస్కృతిని మనం కవిత్వంల ఎండగట్టాలె. (స.హై.:227

నోముకున్నోడు: క్రి. = నోములు ఆచరించినవాడు. నోములను నోచేటప్పుడు బూరెలు వంటి అనేక పిండి వంటలను చేసుకొని తింటారు. నోముకున్నోని బూరె నోసుకున్నోడు తిన్నడట... (కొలిమి.:112)

నోరెల్లబెట్టి: క్రి. = నోరుతెరుచుకొని. నోరెల్లబెట్టి నుదుటిమీది చెమట తుడుచుకుంటూ 'అట్లనా' అన్నాడతను. (ఆ.పి.:32)

నౌకరి: అన్య.నా. = ఉద్యోగం. నౌకరి గూడా కొత్తదాయె. (ఆ.పి.:18)

న్యూసిటీ: అన్య.నా. = కొత్తనగరం. ఆంధ్రప్రదేశ్ ఏర్పడంగనే వీళ్ళందరు న్యూసిటీకి అంటే కోఠీ, ఆబిడ్స్, అమీర్‌పేట్‌లకు చేరుకొని షాపింగ్ కాంప్లెక్సులు, షాపింగ్ మాల్‌లు ప్రారంభించినారు. (స.హై.:24)

పంఖ: అన్య.నా. = ఫ్యాను. కమ్‌రల గద్దతీర్గ తిర్గుతన్న గాలి పంఖను సానసేపు సూసిందు దొర. (కొలిమి.:79)

పంగది: నా. = భాగం పంచుకొనేది. మాపాల్దిగాదది మా పంగది గాదది పద్దబల్సినట్టు బల్సి ముండబల్పు దాన్కెవరి బయముందోయ్. (కక్క:17)

పంచన: నా. = పక్కన. ఏదో రెండు పాఠాలు కుదిర్చిపెడ్తే మీ పంచన ఒక సంవత్సరంపాటుండి వెళ్ళిపోతానండీ!. (చి.దే.:19)

పంచనామ: నా. = ఒక సంఘటనకు సంబంధించి ఐదుగురి చేత సాక్షి సంతకాలు చేయించడాన్ని పంచనామ చేయించడం అంటారు. రేగులపల్లె కోమటోని భూమి పంచాతు పంచనామ రాసుకొచ్చినవా (కొలిమి.:103)

పంచెలోప్కపు: నా. = పంచలోహపు. ఎన్ని కట్టాలు బడైనా మన్మని కాల్కు పంచలోప్కకు కడియం జేయించి నాకక్కని పానం గాపాడుకుంట మతిల దల్చుకుంది. (కక్క:2)

పంచేసింగ్రా: క్రి. = పని చేశారా. ఇంతకుముందెక్కడన్నా పంచేసింగ్రా. (ఆ.పి.:23)

పంజగొట్టేటోల్లు: నా. = వరి లాంటి ధాన్యం రాల్చేవాళ్ళు. ఆడ, మగ, పిల్లా పీసు పొద్దందాకా బారులు తీరి పంజగొట్టెటోల్లు పంజ కొట్టంగ, కోతలు కోసేటోల్లు కొయ్యంగ... (కొలిమి.:119)

పండచ్చు: క్రి. = పడుకోవచ్చు. కలలు పడ్డప్పుడల్లా చెయ్యేసి పండచ్చు. (అడవి:43)

పండ్గ: నా. = పండుగ. ఏందేందో బిచ్చెంతాత ఇంగరావూ...పండ్గ జూడవా! దా...(కక్క:4)

పండ్గెల్లె తెల్లారి: నా. = పండగ తర్వాతి రోజు. పైసలు మాత్రం ముందుగాల ఇప్పిత్తె మద్గెల్లె తెల్లారి జీతమూకుంట. (కక్క:31)

పంతం: నా. = కక్ష. గీ గరీబోని మీన పంతంబడితెట్ల బాంచెన్ (కొలిమి.:76)

పందాం: క్రి. = పడుకుందాం. ఇంక పందాం. మల్ల పొద్దుగాల్నే లేవాల గద. (అడవి:29)

పందుం: నా. = నాలుగు బస్తాల ధాన్యం. ఏదుం (పది కుండలు) పందుం (ఇరవై కుండలు) పుట్టెడు (నలుబై కుండలు) ఇగో దాన్నెంలెక్కొస్తే గిట్లుంటది ఆసామ్కి యే పంటైనా పండితే మనకు కల్లమడ్గు పెద్దమేతరి సాట కల్లంల దిప్పేశిన దిష్టికట్ట మనకొచ్చేది!. (కక్క:34)

పంబాలోడు: నా. = మాల దాసరి వాడు. పంబాలోడు గొర్రెపిల్లను గావుపట్టినట్టు... (కొలిమి.:180)

పకడో: అన్య.క్రి. = పట్టుకో. పకడో, పకడో, మారో మారో అని పోలీసుల కేకలు.(స.హై.:15)

పక్కబాట పొంటె: నా. = పక్క దారి వెంబడి, పక్కదారి పొంటె పోతున్న లచ్మయ్య, పిలగాండ్లను సూసిందు. సూస్త, ముక్కుమీ దేలేసుకున్నడు, (ము.ప.:14)

పక్కమీకెల్లి: నా. = పక్కలోంచి లేవగానే. పొద్దుగల సుంకులమ్మ నిదరలేస్తప్పటికి అంబటాలయింది. పెయ్యంత నొస్తున్నది. రెయ్యంత నిదుర లేకుండె గద! కండ్లల్ల మంటలు. పక్కమీకెల్లి లెయ్యాల్నంటె కాల్లు, సేతులు గుంజ్కపోతున్నయి. నూరేండ్ల ముసలితనం ఒక్కసారొచ్చి వద్దట్లున్నది. (ము.ప.:146)

పక్కసాపలు: నా. = పడుకోవటానికి పరచుకొనే చాపలు. ఇంగలైట్లు బడ్డయ్ ఊర్లెజనం పక్క సాపలు ఎత్తుకొని, సుట్టు పది ఊర్ల జనం బండ్లు గట్టుకొని తిర్నాలకొచ్చినట్టు దిగిరి. (కక్క:113)

పక్కా: అన్య.నా. = కచ్చితంగా. స్వామి బాపుకు తన పాన్ తయారు చేసుకోవటానికి పక్కా ఓ అరగంట పట్టేది. (స.హై.:42)

పగటాల్ల: నా. = పగటి వేల అనగా ఉదయం తొమ్మిది లేదా పది గంటల సమయం. మాదిగిండ్లల్లనే పగటాల్ల దాటిపోతే బాలముల్లు పేరుపేరున పిలిసిందు. (కొలిమి.:149)

పగ్గాలు: నా. = ఎద్దులను కట్టేయడానికి, వ్యవసాయ పనులకు వినియోగించే తాళ్ళు. మాలుకదారు ఎడం భుజమ్మీద బారెడు దొత్తెలు, పగ్గాలు, ముల్లిగట్టెకు తలిగేసున్నయ్... (కొలిమి.:52)

పచ్చం: నా. = పక్షం. పోలీసులెవలు ఆల్లు ఎవల పచ్చం మాట్లాడ్తరు (కొలిమి.:132)

పచ్చడం: నా. = వస్త్రం. తల్లిమీద పాత పచ్చడం గప్పిరొందు సేతుల్త కండ్లు మూస్కున్నడు. (ము.ప.:149)

పచ్చలుగ: నా. ముక్కలుగ. రెండు పచ్చాలుగ సీలిపోయిన గద్దువ. (కొలిమి.:75)

పచ్చిమిరం: నా. = పచ్చికారం. యుద్ధంల విరోచితంగా పోరాడి గాయాలతో బాధపడుతున్న సైనుకుని ఒంటికి పచ్చిమిరం రుద్దినట్టనిపించింది. (ఆ.పి.:75)

పచ్చిముట్టలే: క్రి. = పక్షి ముట్టలేదు. పచ్చి ముట్టలే! ముసల్దానికి కక్కడంటే సాన పావిరముండె. (కక్క:8)

పచ్చీస్: అన్య.నా. = 25. పందు వెన్నల్ల పెద్దలు అష్టాచెమ్మా, పచ్చీస్, పాముని‌చ్చెన, వైకుంఠపాళీ ఆటలు ఆడుతుంటే పిన్నలు వామన గుంటల పీటనో, చెక్కబొమ్మలతోనో ఆడుకునేటోళ్ళు. (స.హై.:208)

పచ్చులు: నా. = పక్షులు. చెట్లు చేమలు దిర్గుతూ..బుర్కలు కంమ్జులు కాకులు, పచ్చులు ఆకలి మంటకు ఓ గుంపు, ఓ గుంపుకు కల్వకుంట యేర్కదింటున్నట్టు... (కక్క:2)

పజీతు: అన్య.నా. = అవమానం, నవ్వులపాలు. పజీతు పొయినంక బతికేం సచ్చేం (కొలిమి.:141)

పజ్జెం: నా. = పద్యం. బక్కపలుసటి పంతులొకడు దొరకొడుకులకు పజ్జెం చెప్పుతండు. (కొలిమి.:130)

పజ్జొన్నగట్క: నా. = పచ్చటి జొన్నలతో చేసిన అంబలి. ఆని ఈప్మీద దెబ్బల్ని కొంగుతోటి రుద్ది పోకొడ్కా జొన్నలిస్రుకోని కలిసీలల్ల పజ్జొన్నగట్క కల్పుకొని ఎల్లెమొత్తపో.. (కక్క:10)

పటాకులు: నా. = కాలిస్తే శబ్దం వచ్చేవి. ఏదైనా సంతోష సందర్భాలలో వీటిని పేలుస్తారు. దీపావళి పండుగ రాత్రి పటాకులు హోరెత్తే చప్పుళ్ళ మధ్య మొదటిసారి ఆమె మెరుపు నృత్యాన్ని, మరిపించి మురిపించే అందాన్ని చూసిన ఆ వృద్ధ నవాబు నిజంగానే గుండెపోటుకు గురైనాడు. (స.హై.:176)

పటాలం: నా. = సైన్యం. వీరు నైజాం సైన్యంల ఒక ప్రత్యేకమైన పటాలం. (స.హై.:25)

పటువ: నా. = కుండ. సీలచ్చి నీ మైమలే భూలచ్చీ/సూడ సిత్రమాయనే మాలచ్చి/తవ్వతో తవ్వేదూ గవ్వలెండాబోసి/మొల్కజల్లిన సౌటపొలం ఎదిగొచ్చి పండె/గొట్టొడ్ల బువ్వ ఆర్పు దీసిన పటువ. (కక్క:98)

పట్టెదారు: నా. = భూమిపై హక్కు కల్గినవాడు. పతాపరెడ్డి దొర పదిహేనూల్ల పట్టెదారు. (కొలిమి.:59)

పట్నం మొలలు: నా. = చెప్పులకు గొట్టే ఒక రకమైన మొలలు. పట్నంమొలల సెప్పు పెయ్యంత తడిమి సూసేదే... (కొలిమి.:77)

పట్వారి: అన్య.నా. = ప్రభుత్వం తరపున భూమి కొలతలు, పట్టాలు, శిస్తు రికార్డు చూసే ఉద్యోగి. పూర్వం వీరిని కరణం అని పిలిచేవారు. గ పట్వారి గౌరయ్యేమంటడో. (కొలిమి.:68)

పడ దునికిండు: క్రి. = కిందపడేటట్టు దూకాడు, పట్టుతప్పి దూకాడు. ఆగిన బండ్లె నుంచి దొర పడ దునికిండు. (కొలిమి.:82)

పడారి గోడ: నా. = ప్రహారి గోడ. అట్ల సికాకు పడుకుంటనే ముకుందరెడ్డి పడారి గోడ పొంట నడిసిండు. (కొలిమి.:64)

పడావు: నా. = బీడు. గిదంత పడావు బెడ్తడేమో అనె బయం రా నాకు. (కక్క:27)

పడిశెం: నా. = జలుబు, రొంప. మామూలుగ దగ్గు, పడిశెం చేస్తే వోమను బాగ కాలిన పెనం మీద వేయించి గుడ్డల దానిని మూటగట్టి అది వేడి మీద ఉండంగనే ముక్కుదగ్గర పెట్టి గట్టిగ లోపలికి శ్వాస పీల్చమనేటోళ్ళు. (స.హై.:86)

పడీత్: అన్య.నా. = బీడు. ఉన్న భూముల్లా సచ్చిపోయిన మొకాషి రామరావుదే పడీత్‌గ ఉన్నది. (అడవి:56)

పదుతల్: నా. = గిట్టుబాటు. పొద్దాలలేత్తే ఒకల మొకం ఒకలం సూసుకునేటోల్లం గన్క... పడతల్ పడకున్న అని కొంచెం ముంగటికి జరిగి, గీ డెబ్బై అయిదు మాట ఏడనద్దు. (కొలిమి.:143)

పడుపు వృత్తి: నా. = వేశ్యావృత్తి. ఆడిదని సూడకుంట పడుపువృత్తి సెయిత్తరు. ఆల్లేమో జెన్నెకిడిస్తే వాడుకుంటరు మల్ల దేవతని మొక్కుతరు రాక్షసులా మనుషులయ్య గిదితప్పు. (కక్క:119)

పడుసు పోరీ: నా. = పడుచు పిల్ల. పడుసుపోరీలు ఆయినె కడ్డంరారు... (కొలిమి.:56)

పద్ద: నా. = గేదె (చిన్నది). బిడ్డనిత్తవ పడ్డనిత్తవ మా కొడుక్కు అని పాటల్తోటి ఆటల్తోటి ఇల్లంత ఒక్కట్జేసింద్రు. (కక్క:64)

పద్సుపోరగాల్లు: నా. = వయస్సు మీదున్న యువకులు, పిల్లలు. ఎంతకనాల్లతోటి దెబ్బల్దినాలె మా పద్సుపోరగాల్లకు ఎంతజెప్పిన ఇన్లె. (కక్క:72)

పతంగీ: నా. = గాలిపటం. పతంగీలెగరేయడం, పత్తాలాడటంలో మాత్రం అవ్వల దర్జా. (స.హై.:183)

పతాపం: నా. = ప్రతాపం. సాలు సాలు పతాపం పసిపోరిమీనికి బోతన్నవా (కొలిమి.:59)

పత్తా: అన్య.నా. = చిరునామా. అక్కడికిపోయి పటేల్ సాబ్‌ని అడ్గితే నాయబ్ సాబ్ పత్తా జెప్తె చెప్తడు. (అడవి:65)

పత్తాయించిందు: క్రి. = మార్గాన్ని ఆలోచించాడు. తలుపు పట్టుకునే సానసేపు పత్తాయించిందు. (కొలిమి.:80)

పదం పాడుకుంట: క్రి. = పాట పాడుతూ. పదం పాడుకుంట, నోరుతోనే జమిడికె ఆయించుకుంట పెద్దమ్మ గుడిముంగట దుబ్బల గుడిసేపు అంగంగి ఎగిరిందు... (కొలిమి.:137)

పదకొండుద్దుల: నా. = పదకొండు రోజుల దినవారం. పదకొండుద్దుల దినవారం దినం దినం దగ్గరాయనే ఆయ్యింది. (కక్క:8)

పదచ్చినం: నా. = ప్రదక్షిణం. ఎవలో ఆంజనేయుని సుట్టు పదచ్చినం సేత్తంద్రు. (కొలిమి.:62)

పదముగ్గురు: నా. = పదమూడు మంది. ఒకరోజు మా క్లాస్ టీచర్ విశ్వనాథం సార్ ఇంటికి పదముగ్గరం కలిసిపోయినాం. (స.హై.:100)

పదారేండ్ల దన్క: నా. = పదహారు సంవత్సరాల వరకు, అందరొక్కీదుగాదు, ఏం గాదు! ఎన్మిదేండ్లకెల్లి పదేను పదారేండ్ల దన్క ఉన్నరు. అందరొక్కతీరుగనె! కల్సి ఆడ్తరు. కల్సి సదుగుతరు. తింటరు, కల్సి పండ్తరు, (ము.ప.:14)

పదురుకున్నట్టుగనే: క్రి. = కూడబలుక్కొని అందరూ ఒకేలా ప్రవర్తించటం. ఏడ జెప్పుకున్న పదురుకున్నట్టుగనే అంత ఒకటే మాట... (కొలిమి.:108)

పనాండ్లకు: నా. = పని వాళ్ళకు, కూలీలకు. సంగంలదిక్కుకెల్లి పనాండ్లకు సనుగు కింతంట కూలిస్తరు. అట్ల నూలు తీస్కొనుడు, నేసుకొనుడు! అన్నడు పోసెయ్య. (ము.ప.:69)

పనికంగ బెడ్తన్న: క్రి. = పని చేయిస్తున్నాను. పాపం ఏడాదుకునేటిదో ఎల్లువానులేక దాన్ని సుత పనికంగ బెడ్తన్న... (కొలిమి.:53)

పనిడ్సి: క్రి. = పని వదిలి పెట్టి, బడికి పోతున్న నంట సెప్పరాదు కార్కాన్ల పనిడ్సి పుత్తం బడ్తనంటె, బొక్క లిరగదంతడు సెంద్రయ్య! (ము.ప.:15)

పనుగడి: నా. = తలుపు, గనుమ. పనుగడి తీసుకొని గుడిసె బయటికి నడిసింది. (కొలిమి.:87)

పనొస్తువ: నా. = పని వస్తువు. ఊర్లె ఏ కులాన్కి గావల్సిన పనొస్తువ మతిల అన్కోని తోలును వొద్పుగ గొయ్యాలె. (కక్క:47)

పన్దొంగ: నా. = పని దొంగ, పనిచేయకుండా తప్పించుకు తిరిగే వాడు అని అర్థం. (కొలిమి.:56)

పన్నారుర్ర: క్రి. = పడుకున్నారా. కడుపునిండ తిని కాళ్లు బారజాపుకొని పన్నారుర్ర. (కొలిమి.:135)
పన్నెండు గొట్టినా: క్రి. = పన్నెండు గంటలవడం. గోడ గడియారం పన్నెండు గొట్టినా ప్రతాపరెడ్డికి పాడు నిదుర రాలె. (కొలిమి.:78)
పన్నెండుమూర్ల: నా. = పన్నెండు మూరలు. నీక్కుషి అయ్యేతట్టె నేస్తనమ్మా! పోగులనే మనసువెట్టి నేస్త! సాల్నా పన్నెండుమూర్ల సీర్ల కటుజెరుగుగూడ గట్టిది నేస్త. (ము.ప.:138)
పన్లకెల్లి: నా. = పనిలో నుండి. ఆయన ఎంతంటె అంతనే! ఎక్కువ కావాల్నంటె, పన్లకెల్లి తీపిస్తడు. (ము.ప.:69)
పబ్బతిబట్టి: క్రి. = రెండు చేతులు జోడించి. ఆడికచ్చి ఆగి, కాల్ల సెప్పులిడిసి పబ్బతిబట్టి మొక్కుతరు గ ఊళ్ళోల్లు. (కొలిమి.:62)
పబ్బు: నా. = చెట్టు కొమ్మలు. మరి గాలగ్గం పందిరికని గింత పొరక కొడ్తివి. పబ్బు గొడ్తివి. (అడవి:91)
పబ్లిక్ మీటింగ్: అన్య. బహిరంగ సభ. సాయంత్రం రెడ్డి హాస్టల్ మైదాన్‌ల పబ్లిక్ మీటింగ్. (స.హై.:66)
పమానం: నా. = ప్రమాణం. అయ్యాకక్కులు లస్మక్కగా తున్కను తుంచిచ్చి వొకొల్కొకల్కి పమానం జేయించి వొకలెంగిలి వొకల్కి దిన్పించి పటంల వొర్గులను జూసిందు పకీరు తాతను బిల్సి. (కక్క:58)
పయిడికంటె: నా. = గుడ్లగూబకంటె. దానిమీన పయిడికంటె ఏందోసకనే కూకున్నది. (కొలిమి.:64)
పయిలంగ: నా. = జాగ్రత్తగా. పానాన్ని పయిలం దాస్కోని పటేండ్ల కంద్లంల్ల బడకుంట కొడాట్ల గడ్డికింద దాసి బర్రె గడ్డి మోపు గట్టి కంకులన్గూడల్లనే దాసి పటేలింట్కొచ్చి.... (కక్క:6)
పర పర: నా. = ధ్వన్యనుకరణ పదం. ఎటూ సమజ్ కాక నెత్తిమీని రూమాలూడబీకి పరపర గోక్కున్నడు. (కొలిమి.:54)
పరంపోగులు: నా. = పోరంబోకు పొలాలు, సాగుకు పనికిరాని భూమి. పరంపోగులు, శిఖాలు, కారస్ కిత్తాలు దున్నుతండ్లు... (కొలిమి.:165)
పరాకతుగ: అన్య.నా. = ప్రశాంతంగా. ఊర్లల్ల యాడన్న ఒక్కలిద్దరు సెయ్యగల్తరేమోగాని, మంచిగ, పరాకతుగ సెయ్యనీకి పుర్సతు యాదున్నది బలమేదున్నది ఎట్లనో అట్ల మొగ్గంముంగల కూసుంటరు. లట్టులట్టంట సుంచు గుంజుతరు. సిగురుబద్దేసి సనుక్కోస్తరు. (ము.ప.:19)
పరార్: అన్య.క్రి. = పారిపోవడం. ఎటన్న పరార్ అయిదమంటే ఆడదాన్ని, పిల్లల్నొదిలి ఎట్లపోదును చెప్పురి. (చి.దే.:62)
పరాష్కం: నా. = సరసం. పెండ్లి గాన్దానీమ్ద పరాష్కాలేంద్ర. (కక్క:41)
పరిగ: నా. = ఒక చేనునుంచి పంటను సంపూర్ణంగా కోసిన తరువాత కూడా అక్కడక్కడ మిగిలిన ధాన్యాన్ని పరిగ అని పేరు. సాధారణంగా ఈ పరిగ ఏరుకునేది ఎస్.సి, ఎస్టీ కులస్తులు. గీ దినాలల్లనే పరిగో, కూలో దొరికి కూసంత కడుపు నిండ దింటరు కూలోల్లు. (కొలిమి.:119)
పరిచ్చబట్టి: నా. = పరీక్షగా. దొర రాగమత్తన్నకెల్లి పరిచ్చబట్టి సూసిందు. (కొలిమి.:83)

పరుపు తాళ్ళు: నా. = గౌండ్ల కులస్తులు తాటిచెట్టునుంచి కల్లు తీయటానికి వేసే రంధ్రం వేయడాన్ని తాళ్ళు గీయటం అంటారు. అందులో ఒక కాలంలో కల్లు పారే తాళ్ళ పేరు. గౌండ్లోల్లు పరుపుతాళ్ళు గీసి లొట్లు కడుతంద్రు. (కొలిమి.:119)

పర్కశేపలు: నా. = చేపలలో ఒక రకం. ఏయి కావాలన్న ఇండ్లనే ఉన్నయి సూడమ్మా! ఇగ్గో, రొయ్యలున్నయి, పర్కశేపలున్నయి. ఉస్కెదొంతులున్నయి, మాలపెంకిరిలున్నయి. మల్ల, సందమామాలు, మార్పుగాండ్లు, జెల్లలు, కొర్రమట్టలు, వాల్గశేపలు, బొమ్మిడిశేపలు, పొట్టురొయ్యలు-అన్నున్నయి. (ము.ప.:119)

పర్కి: నా. = ఇది ఒక రకమైన కంప. దంతె, పర్కి, నల్ల గొడిసె, జిట్టిరేగుపొదలతో కాలుతీసి కాలుపెట్టకుండా ఉంది. (అడవి:86)

పర్దా: అన్య.నా. = ముస్లిం స్త్రీలు ధరించే అడ్డు తెర. ముస్లిం స్త్రీలకు ఘోషా, పర్దా కావున బాలికలు గుర్రంబగ్గీలల్ల, ఎద్దుల బండ్లల్ల పఠశాలకు వచ్చెటోళ్ళు. (స.హై.:45)

పల్టీలు: అన్య. = గెంతులు. లేసినకాన్నుంచి తిరిగిన పచ్చులు పల్టీలు కొట్టుకుంట, లొల్లిసేసుకుంట సెట్ల మీనికి సేరుకుంటన్నయ్... (కొలిమి.:81)

పల్లాకిల: నా. = పల్లకిలో. పల్లాకిల కెత్తుకున్నడు పిల్లవాన్ని. పోతుండగ, కాంచాలమ్మ మర్రి ఉండదు. మర్రివూడ పట్టుకోని పిలగాడు సెట్టుమీకి పాకిండు. (ము.ప.:43)

పల్లెత్తుమాట: నా. = చిన్నమాట. పల్లెత్తుమాటసుత అనలే... (కొలిమి.:94)

పవురు: అన్య.నా. = నిష, శక్తి (పవర్). ఏదో తియ్యి బిడ్డా పెద్దయ్య తాగిన పవురంత దిగి పోయిందిలే గిప్పుడు దగ్గర్కి బోయి జెప్పు. (కక్క:56)

పశ్నాతు: అన్య.క్రి. = గుర్తు పట్టడం. గిన్ని కులాలకు పశ్నాతు జెప్తరుగా పెద్దరికం ఏందొ గీ సర్పెంచ్ ఏందొ మాకైతె తెల్వదు గిట్లనె కాలం గడుస్తుండేది. (కక్క:81)

పసందు: అన్య.నా. = ఇష్టం. దొంగతనం, లంజతనం పంచాత్కిగాల్ల కాల్లు బట్కోవాలె తప్పైందని! గా మాద్గోడు ఊర్కి పెద్దైతడుగ గప్పుడు! మీకు పసందైయిందా అందర్కి. (కక్క:91)

పసనాత్: అన్య.నా. = పరిష్కారం. లస్మక్క కక్కడు వొక్కటే ముసలోన్ని సూడబుద్దైతుందని గుండె బగుల్తున్నరు జల్దిబోయి ఎల్లెం రమ్మని ముసలోని సెవ్ల ఎయ్యంగ్రడి ఇయ్యాలదెల్తది పసనాతైంది. (కక్క:76)

పసలు: నా. = పంట, ధాన్యం. నా సంగతేరికెనాయె... షావుకారి... నోటికాడికచ్చిన పసలు అట్ల గాలిపాయె... (కొలిమి.:142)

పసుకబలం: నా. = పశువుల బలం. పసురాలు పసుకబలం సూసుకొని పుట్టగడ్డలు సిమ్ముకుంట రంకెలేసుకుంట సెంగలిచ్చినయ్. (కొలిమి.:149)

పసురం: నా. = పశువు. కరంటు మోటర బెట్టుకొని ఎకరమంత తరి సేసుకుంటె బతుకుతనని ఆశపడ్తి... (కొలిమి.:66)

పసుల కాపరు: నా. = పశువుల కాపరి. పటేలు పసుల కాపరైండు నడమంత్రపు జీతగాళ్ళనుంచుకొని మాకేం పాయిద. (కక్క:9)

పస్ల పండగ:  నా. = పశువుల పండుగ. మతిల గీ పోర్గాండ్లు ఎక్కడ్దిర్గుతుండ్రో అసలే గియ్యాల పస్ల పండ్గాయె పస్ల పండ్గంటె సిన్నసన్న మాటలా. (కక్క:3)

పహరా:  అన్య.నా. = కావలి. బస్సులన్నింటినీ ఉదయమే నయాపూల్ దగ్గర ఆపేసి, అంగుళమంగుళం పహరా కాస్తున్నరు. (స.హై.:120)

పహాని:  అన్య. = ఒక ఊరికి సంబంధించిన భూమి, యజమాని వివరాలు తెలిపే ఆధికారిక పత్రం. (అడవి:150)

పహిల్వాన్:  అన్య.నా. = వస్తాదు, కుస్తీ పట్టేవాడు. పుట్టుక రీత్యా క్షత్రియులు కావున సాముగరిడీలు, మల్లయుద్ధాలు, తాలీం ఖానాలల్ల ప్రవేశించి మరికొంత మంది పహిల్వాన్లుగ ప్రసిద్ధి గాంచినారు. (స.హై.:26)

పాండ్లి:  క్రి. = పదండి. వాని బంగులింట్ల పీన్గెల్ల... కూలగొట్టుండ్లి... పాండ్లి, శవానెత్తుకొని నడువుండ్లి... (కొలిమి.:165)

పాకెట్:  అన్య.నా. = పొట్లం. సరే అన్నాడు స్వామి ఆ పాకెట్ అందుకుని. (స.హై.:211)

పాగల్:  అన్య.నా. = పిచ్చి. ఎవన్నో పాగల్గాడ్నొకన్ని నిలబెట్టి గాని పేర్మీన పెత్తనం జెయ్యాలనుకొని పకీర్గాన్ని సర్పంచి కింద పేర్చెట్నం. (కక్క:81)

పాచ్చేట:  నా. = పాత చాట, ధాన్యాలను శుభ్రం చేయటం కోసం ఉపయోగించే సాధనం. ముసల్ది పాచ్చేట, ముర్కి సీపిర్తోటి ఇల్లిడ్సి బాటసాగుతున్న కొద్ది మనాదంతా పానాదిల పారిన పచ్చపులిసేరు తీర్గె జీవ్తం ఎన్నిమడ్తలు తిర్గిందో...! (కక్క:2)

పాట పార్కం:  క్రి. = పాట ప్రారంభం. గియ్యాల్టి సందన్న పాట పార్కం బెట్టి బాగోతానికి సిద్దంగారాదు. (కక్క:113)

పాటకి:  అన్య.నా. = గేటు, ద్వారం. వో పెద్ద పటేలా! అని బిలువంగనె గౌండ్ల సాయన్న మాటిన్న పటేలు తల్పుదీస్కొని పాటక్కాడ్కి రానే వొచ్చిండు. (కక్క:89)

పాటకైగట్టి:  నా. = పాటను సృష్టించి, వాగ్గేయం. ఇంటింటోల్ల అందరి పేర్లను దల్పి కూతతో పాటకైగట్టి పాటల కొల్వేసింది. 58, 59)

పాడుమల్లదాయె:  సర్వ. = మంచిది కాదు. ఊర్కి దొరవైతివి ఓ రాజిరెడ్డి గుణమేమో పాడుమల్లదాయే కూల్కి రాకుంటె మాకెల్లదాయె ఓ రాజిరెడ్డి మాఊరీ రాజిరెడ్డి. (కక్క:28)

పాతర:  నా. = పాతిపెట్టడం. ప్రాంతం వాడే దోపిడి చేస్తే ప్రాణంతోనే పాతర వేస్తాం. అని ఆయన అన్నరు. (స.హై.:62)

పాతాళగరిగె:  నా. = గాలం. శంకర్ మామ ఒకపెద్ద పాతాళగరిగెకు పొడుగ్గ ఉండే కొబ్బరి తాడును కట్టిండు. (స.హై.:63)

పాత్కం:  నా. = పాపం. జెప్పకుంటె ఎట్లర తొమ్మిది మాసాల్మోసి రక్తం పంచి కన్నది దానికి దెల్వకుంటెట్ల. (కక్క:56)

పానమిడ్సు: క్రి. = ప్రాణం పోవు. ఏదో బత్కిన గండం దప్పింది బాల్గాడు పానమిడ్శినోడు బత్కి ఉన్న అబద్ధమాడ్తెట్ట! గంతైతె నాకు బగ్గ గుర్తుంది. (కక్క:48)

పానాది: నా. = బాట, దారి. అయిత మాలేగని పసులు ఆడికనంగ బొయినయ్నే బోతని కక్కడు పానాదిల కెల్లిపోయిండు. (కక్క:15)

పానీ: అన్య.నా. = నీళ్ళు. వాటిన్నింటికంటే ముందు నాలుగు సీసపు గ్లాసులల్ల ఐదు వేళ్ళూ ముంచి పానీ పట్టుకొచ్చినాడు హోటల్ సర్వరు. (స.హై.:34)

పాన్‌దాన్: అన్య.నా. = తాంబూలం ఉండే పెట్టే. అలాగే పాన్‌దాన్ తెప్పించాడు. (అడవి:50)

పాన్‌బీడా: అన్య.నా. = కిళ్ళీ, తాంబూలం. అతిథికి పాన్‌బీడా చుట్టి యివ్వడం ఒక ఫ్యూడల్ మర్యాద. (స.హై.:42)

పాపంపున్నమెర్గంది: నా. = పాపం పుణ్యం తెలియనిది. గా పాపంపున్నమెర్గంది గామెకు నాకు ఏమన్నా పాపమంటగడ్తడా యేంది. (కక్క:17)

పాపుకుంట: క్రి. = విభజించుకుంటూ, మక్క మొదలైన పెరడులు నడుస్తుంటె అడ్డంవస్తుంటె పక్కకు తొలగిస్తూ. గుడిసేపటికి గాలికి బొయ్యిన రొదపెడ్తన్న మక్కకర్రల పాపుకుంట సుంకరి రాయనర్సయ్య అటుకెల్లచ్చి దట్టమీన నిలుసున్నడు. (కొలిమి.:89)

పాయ: అన్య.నా. = మేక కాళ్ళతో తయారుచేసే చోరువ. పాయా రోటీ బోటీ బిర్యానీల పరిమళాల ఆఘ్రాణింపులు. (స.హై.:66)

పాయదేర్లు: క్రి. = వేరుగా చూచు, పాయలుగా చూచు, విభజించు. ఒక్క కులంల్నే గిన్ని పాయదెర్లాయే గీ పుండు యేడ బుట్టిందో మేం ఇల్లెందులోల్లం మాదొక్కిల్లోల్లం మా పెద్దయ్య ఊడుండకనే పాయె. (కక్క:48)

పాయమాలు: నా. = జరిమాన దండగ. గిదంత లొల్లి పక్కన బెట్టుర్రి గని ఎన్నాల్లు లోపట ఉంటర్రా తప్పువొప్పుకొని పాయమాల్గట్టుండ్రీ! (కక్క:74)

పార: నా. = భూమిని గడ్డపారతో తవ్వుతున్నప్పుడు మట్టిని తోడేందుకు వాడే వ్యవసాయ పనిముట్టు. గాలికి కర్రలూగుతంటే సప్పుడత్తంది కావచ్చు ననుకొని పారతోని మన్నుదీసి ఒడ్డుమీన పోసిండు. (కొలిమి.:89)

పారినోణ్ణి: నా. = పారిపోయినవాణ్ణి. ‘నీ మనసు నాకెరికెనే ముత్తాలు! నీకండ్లు మూసి పారినోణ్ణి నేనె. (ము.ప.:136)

పారేసిండ్లు: క్రి. = పారవేయడం. సంపిండ్లు... నూతిల పారేసిండ్లు... (కొలిమి.:163)

పార్కమోలె: క్రి. = నీరు పారడం వలె. నల్లరేగడి పార్కమోలే, అన్నింట్ల మనసోంటల్లకె కట్టాలొత్తున్నయని అమ్మలక్కల్ని బిల్సి పోరడు కక్కని బత్కుబాగురించి జెప్పు. (కక్క:3)

పార్టులు: అన్య.నా. = భాగాలు. తీరిక సమయాలల్ల ఏమీ తోచనప్పుడు సైకిల్ లోని అన్ని పార్టులను పూర్తిగా విప్పేసి ప్రతీదాన్ని శుభ్రంగా తుడిచి, ఓవర్ ఆయిలింగ్ చేసి మళ్ళీ జాగ్రత్తగ వాటిని బిగిస్తడు. (స.హై.:63)

పాగ్రి: క్రి. = పదండి. చూసినార్రా కాపోల్ల తెల్వి కొట్టినా కొట్టింగ్రు, మల్ల మన్దే తప్పనుంటుంగ్రు సూదరోల్లకైగట్టి బద్నామ్ జెయ్యబట్టిరి మనం గాడికైతె బోదామ్ పాగ్రింక. (కక్క:69)

పాలకి: నా. = పల్లకి. అగో ! అయితే, కోడల్ని ఇప్పుడే పాలకిమీద కూసోబెదుతావె అన్నదు రుశి. (ము.ప.:28)

పాలిండ్లు: నా. = పాలకు ఇండ్ల వంటివి కనుక పాలిండ్లు, స్త్రీ స్తనాలు, స్త్రీ వక్షోజాలు. పంజగొట్టేకాడ పాలిండ్లు సూపింది. (కొలిమి.:121)

పాలేరుండు: నా. = జీతగానిగా ఉండు, జీతముండు. సోపతులిడిసిపెట్టి జెర పెయిల భయముంచుకొని ఎవలకన్న పాలేరుండు... (కొలిమి.:116)

పాలోడు: నా. = ఆస్తిలో పాలు పంచుకునేవాడు, దాయాది, భాగం పంచుకునేవాడు. ఎవడో పాలోడు సచ్చినట్టుగ ఆగుమదుగుల మునిగిండు. (కొలిమి.:98)

పాల్కొచ్చిన: నా. = పాలుకు, భాగానికి, వాటాకు. అని జీతముల్లా 'సాదు! గా మాద్గ బాయికాడ మా పాల్కొచ్చిన సీరిక బూమమ్మైనా ఆనప్పుకద్తయ్యా అంది కలెమ్మ. (కక్క:13)

పాల్ది: నా. = రక్త సంబంధీకురాలు. మాపాల్దిగాదది మా పంగది గాదది పద్దబల్సినట్టు బల్సి ముండబల్పు దాన్కెవరి బయముందోయ్. (కక్క:17)

పావురం: నా. = ప్రేమ. మలావు పావురం కారిపోంగ. (కొలిమి.:116)

పావ్ల: నా. = 25 పైసలు, చారాణ. పెద్దమడిశైన దానివి నువ్వు అటిటు దిర్గొద్దు తాత జెప్పినట్టిను ఇంగ మేం బోతున్నమని నపరి పావ్ల నేవులు లస్మక్క సేత్ల బెట్టింగ్రు. (కక్క:42)

పాసీ: అన్య.నా. = ఉరిశిక్ష. చాకలాణ్ని చంపినందుకు నాకు పాసీ ఏత్తరనుకో. (చి.దే.:108)

పాస్: అన్య.నా. = ఉత్తీర్ణత. ఆ స్కూలు ఎంత ప్రతిభావమ్తమైనదంటే స్కూలు ఫైనల్ హెచ్. ఎస్. సి. పరీక్షలల్ల స్కూలు మొత్తానికి ఒకరు లేదా ఇద్దరు పాస్ అయ్యేవాళ్ళు. (స.హై.:52)

పింజెర మొగ్గం: నా. = ఒకరకమైన మగ్గం. అండ్ల ఒకటి పింజెర మొగ్గం. బొగిడి, లాయిరి, పువ్వు, పిందె, నమిలి ఆంస ఏ నమోనన్నగాని దానిమీద మంచిగ వద్తయి. (ము.ప.:135)

పిండంబలి: నా. = పిండితో చేసిన అంబలి. అంబలి అంటే నీల్లు లేదా కలి మరిగిన తర్వాత దానిలో జొన్నమొదలైన ధాన్యపు పిండిని కలిపితే ఏర్పడే మిశ్రమం. దీనిని ప్రజలు ప్రధాన ఆహారంగా ఒకప్పుదు తీసుకునేవారు. పిల్లలుగలోల్లకు అరసోదు పిండంబలి ఏ పేగుకు జారుద్ది (కొలిమి.:139)

పికప్: అన్య.నా. = వృద్ధి. ఒక్క సంవత్సరంలనే బాగా పికప్ అయ్యి ఆ క్లాసుల ఉన్న క్లెవర్ల నోర్లు మూయించినం. (స.హై.:101)

పికరు: అన్య.నా. = బాధ. నా గురించి పికరు జెయ్యక్ బిడ్డా!. (కక్క:25)

పికుల: నా. = పగిలిపోయేట్టుగ, చినిగు. అతని పెండ్లాం, బిడ్డ, కొడుకులు అందరుసుత పికుల బలిసుంటరు. (కొలిమి.:69)

పిక్కటంగ: నా. = ఎక్కువగా, బిగుతుగా. యాల్లకు కల్పుకూలోల్లు వచ్చి సీరె గోసి తొడలకు పిక్కటంగా బిగించి ఒక్కొక్కలు నారు మడిల దిగి నారు బీక సాగింగ్రు. (కక్క:28)

పిక్కె జన్కొదు: నా. = బెదరవద్దు. ఛత్! గింత జర్గి గిన్ని దెబ్బల్దిని సత్తె సద్దామ్ పిక్కె జన్కొద్దు అని గుస గుస అన్కుంట్రు ఊరి మాద్గులు. (కక్క:69)

పిక్కెలు: నా. = చీల మండలానికి పైన మోకాలు వెనక భాగానికి కింద ఉన్న కాలి కండ. పుట్టగడ్డ కాడ్కి పోయె తొవ్వెంబడి ఎల్గును జూసి ముస్కుగప్పుకున్న దొంగలు పిక్కెలు జీరి కాళ్ళను తిత్తి లెక్క జేసి ఉర్కింట్రు జనాన్ని జూసి. (కక్క:115)

పిటుసేత్తండు: క్రి. = బిగిస్తున్నాడు. ఇంకొంచెం దూరంల పాతిన కంభం కొసలకు కాసారాలు పిటుసేత్తండు ఇంకోడు". (కొలిమి.:55)

పిట్టగోడ: నా. = సన్నని గోడ. వరండాలో ఉన్న పిట్టగోడనానుకొని పండ్లు తోముకుంటున్నాడు. (చి.దే.:36)

పిడక: నా. = పశువుల పేడతో చేసినది. ఒకవేళ పొరపాటున ఆరిపోయినా పక్క గుడిసెలోంచి ఉంగలం తెచ్చుకుంటారు ఏ పిడక మీదనో. (అడవి:41)

పిడాత: నా. = పిడివాత, ఉన్నపళంగా, అకస్మాత్తుగా, ఒక్కసారుగా. నర్సిమ్మడు పిడాత సచ్చిపోయిండనా (కొలిమి.:126)

పిత్తం: నా. = కొంచెం. పకీరయ్య నాజరు పిత్తమంత పెత్తెమంత దిన్నరు. తెల్లార్నంక. (కక్క:73)

పిత్తబలిసి: నా. = మిక్కిలి బలిసిన అనే అర్థం సాధారణం కాగా పొగరెక్కిన అనేసి సందర్భార్థం. కోడిపుంజు పిత్తబలిసి మునిమాపు గుడిసెక్కి కూసిందట... (కొలిమి.:97)

పిన్నీసు: నా. = కాంటా, గుండుసూది లాంటి పరికరం. తెగిపోయిన స్లిప్పర్లను మరోసారి పిన్నీసుతో కుట్టుకుని గ్యారా నంబర్ బస్సెక్కి కాలేజీకి బయలుదేరినాడు. (స.హై.:06)

పిరం: నా. = ప్రియం, ధర ఎక్కువ. ఆడ పియ్యి సుత బెల్లంకన్న పిరం... (కొలిమి.:114)

పిరాదు: అన్య.నా. = ఫిర్యాదు. గిదంతెందె నాజరన్న నన్ను సర్పెంచి అంటుండ్రు పిరాద్జేసిండంటుండ్రు గదంత నాకుదెల్వదు. (కక్క:72)

పిరికెడు: నా. = పిడికెడు. ఇగో పిరికెడిత్తులు నీ మొఖాన గొట్ట... (కొలిమి.:158)

పిర్కె: నా. = సరిహద్దు ప్రాంతం. కాల్మొకం గడ్కొని గింత బువ్వదిని నాల్గుర్ల పిర్కెలు దాటి అంగట్లకు బోయిందు పకీరు తాత. (కక్క:40)

పిర్ర: నా. = పిరుదు. మొగులుమీది చంద్రొంకని వొంగి ముడ్డి జూపిత్తివి. సవట భూమిల నెర్ర గోసినట్టు పిర్రల సుట్టు ఎంటెకలెనాయె. (కక్క:96)

పిలగాండ్లు: నా. = మగపిల్లలు, ఉయ్యాలవాడల ఊడల మర్రితాన సెయ్యి సెయ్యి కల్పి ఆడ్తున్నరు పిల్లలు, పిలగాండ్లు. (ము.ప.:9)

పిల్ల శెకలు: నా. = చిన్న పిల్లల వలె నడవడిక. ఆడు ఆటకోయిలోడు ఆన్కి శెకలు ఇంకపోలె ఆని మాటలు పట్టించుకోకురి. (కక్క:10)

పిల్లికూనోలె: నా. = అమాయకత్వపు మనిషివలె. వామ్మో వాయ్యో తల్లిడిల్లిందు పిల్లికూనోలె కక్కడు. (కక్క:11)

పిసరంత: నా. = కొద్దిగా. అసలు ఈ దొరకు ఎక్కడైన పిసరంత మనసుందా. (చి.దే.:47)

పిస్తా: నా. = ఒక రకపు కాయ. పాలు, చక్కెర, బాదాం, పిస్తా, అక్రోట్, నల్లమందు, భంగాకు బాగా నూరి షర్బత్ తాయారు చేస్తారు. (స.హై.:118)

పీకులాట: నా. = కొట్లాట. లేనిపోని పీకులాట లెందుకు. (కొలిమి.:80)

పీక్కదిను: క్రి. = తీసుకొని, లాగి తిను, లాక్కొని తిను. నక్కలు కుక్కలు బొందల పీన్గల్ని పీక్క దినకుంట జూస్కొనేది బేగరాయనే. (కక్క:35)

పీట: నా. = కూర్చోవడానికి ఉపయోగపడే ఆసనం. నీళ్ళ మజ్జిగతో పీట మీద కూచుని ముక్కులు చీదుకుంటూ, కండ్లు తుడుచుకుంటూ దబదబా ఉడుకుడుకు అన్నం తిన్నడు స్వామి. (స.హై.:06)

పీడబాసిపోవు: క్రి. = పీడ విరగడయ్యేది. నాలుగు రోత మాటలు దిట్టి తన తొవ్వ తనెల్లిపోతే...పీడబాసిపోవు. (కొలిమి.:84)

పీనుగ: నా. = శవం. అదే ఊళ్ళో ఇంకోడైతే  ఇప్పటికి వాడి పీనుగ పాడెకోసం ఎదురుచూస్తుండును. (అడవి:80)

పీరిలకట్టె: నా. = పీర్ల పండగనాడు పీరిని మోయటానికి ఉపయోగించే కర్ర. గసొంటి బక్కగ పీరిలకట్టె తీర్గున్న పట్వారి గౌరయ్య నరాలు తేలిన కుడిసేతుల కలంపుల్లున్నది. (కొలిమి.:69)

పీర్ల కొట్టం: నా. = మొహర్రం పండగకు పీరీలను నిలబెట్టే స్థలం. వో మేకపోతుంది దాన్నమ్ముకొస్త ఇంకో పొటేల్ని కార్యాన్కి పీర్ల కొట్టం కాడ కూరబువ్వలు వొండిచ్చి సూదరొల్లకు బెడ్త (కక్క:39)

పీలబడి: క్రి. = చచ్చుబడి. ఒక్క కాలు పూర్తిగ పీలబడి చచ్చుబడి పోతే పూర్తిగ కుంటుకుంట, కాలుఎగరేసుకుంట నడిచెటోడు. (స.హై.:91)

పుంగీ: నా. = నాగస్వరం. ఇంతట్ల విద్యార్థి నాయకుడు ఒక ఇనుప పుంగీ పట్టుకొని ఇక ఊరేగింపు బయలుదేరాలని. (స.హై.:44)

పుంటి కట్టెలు: నా. = ఎండిన గోంగూర మొక్క. పుంటి కట్టెలు అంటించి కాగడాల మాదిరిగా పట్టుకొని అందరూ అడవి దారిన నడిచి పోతున్నారు. (అడవి:42)

పుండకోరు: నా. = అనవసరపు. ఆడుసత్తే ఆళ్ళొంశం బోదే ఎహనీ పుండకోరి మొహముల్నా" అని గదిరిచ్చి పోతనె ఉండు. (కక్క:13)

పుకట్: అన్య.నా. = ఉచితంగా. ఆ రోజు శాంతి టాకీస్‌ల మార్నింగ్‌షో సీన్మా తోటలో పిల్ల కోటలో రాణి పుకట్‌గ చూడాలన్న ప్లానుతోటి వాడు గోపి ఇంటికి వచ్చినాడు. (స.హై.:33)

పుకారు: అన్య.నా. = వదంతు. దొరలకు పటేల్లకు ఎదురు దిర్గిన పోరగాల్లు ఎవ్వలన్న ఉంటె పిడాత పానం దీయించిన పాపకార్లు మన్దాంట్లె లేరా (కక్క:48)

పుట్టి పందుం: నా. = పన్నెండు బస్తాల ధాన్యం. సిందోళ్ళు ఒచ్చినప్పుడు తేగమిచ్చేది ఆల్లు బాగోతాంలాడ్దురు గమ్మతిగ పుట్టి పందుమొడ్లు ఇప్పుడాడదెద్దుం. (కక్క:118)

పుట్టు రేబండాలు: నా. = చాలా తిట్లు, గతాన్నంతా ఆధారాలతో చెప్తూ తిట్టడం. పుట్టురే బండమేంచి తిట్టి తిట్టి అందరు ఎల్లిపోయింద్రు. (కక్క:22)

పుట్టెడు: నా. = ఎనిమిది బస్తాల ధాన్యం. ఏదుం (పది కుండలు) పందుం (ఇరవై కుండలు) పుట్టెడు (నలుబై కుండలు) ఇగో దాన్నెంలెక్కొస్తే గిట్లుంటది ఆసామ్కి యే పంటైనా పండితే మనకు కల్లమడ్గ పెద్దమేతరి సాట కల్లంల దిప్పేశిన దిష్టికట్ట మనకొచ్చేది!. (కక్క:34)

పుణికింది: క్రి. = తట్టింది, పట్టుకుంది, తడిమింది. ఆపాదమస్తకం చిలిపిగా చూచి భుజాలు పుణికింది. (ఆ.పి.:155)

పుత్తె: నా. = తాళి, మంగళ సూత్రం. ఆడ్కి అయ్యొచ్చిండు పుత్తె దెచ్చిండు మట్టెలు గాజులు మనకు నా అన్నోల్లు ఎవ్వరు లేరు అందరు తిరిష్కారం జేసినోల్లె గీ కార్యాన్కి ఎవ్వలు రారు. (కక్క:25)

పుదిచ్చు: నా. = అలంకరిచ్చు. బాగోతగాళ్ళు పనులకు బోకుంట సావాట్ల బాగోతం స్టేజీ కట్టింది అడివిల వౌనం ఆకులు అలుములు పూలతోని తీరు తీరుగ మూడులోకాలోలే స్టేజీ పుదిచ్చిండ్రు. (కక్క:106)

పురాగ: నా. = మొత్తంగ, పూర్తిగ. పురాగ బరితెగిచ్చిపోతండ్రు... (కొలిమి.:93)

పురుగు తొలవడం: క్రి. = చెడు ఆలోచన రావడం. దొరలకు ఏ గడియల ఏ పురుగు దొలుత్తదో ఎట్ల సెప్పత్తది (కొలిమి.:155)

పురుడు: నా. = బారసాల, శిశువుకి నామకరణం చేసేరోజు. జాంబవ నామమొచ్చింది జంబయ్యని పేరుబెట్టు ఇగ ఒంకేలేదు అనంగనే ఇంటికి బోయి ఐదుగురు ముత్తైదులనుబిల్సి పురుడు జేసి జంబయ్యని పేరు పెట్టిండు. (కక్క:112)

పుర్రెల: నా. = తలలో. పుర్రెల పురుగుగిన మెసులుతుందా (కొలిమి.:77)

పుర్సతు: నా. = తీరిక, విశ్రాంతి. ఊర్లల్ల యాదన్న ఒక్కలిద్దరు సెయ్యగల్తరేమోగాని, మంచిగ, పరాకతుగ సెయ్యనీకి పుర్సతు యాదున్నది బలమేదున్నది ఎట్లనో అట్ల మొగ్గంముంగల కూసుంటరు. (ము.ప.:19)

పులికూనలు: నా. = పులిపిల్లలు. బావనారుశి యాడుంటె ఆడ పుల్లుంటయి, ఎంబడి. బావనారుశి ఎవలంటవా మార్కెండేయుని కొడుకె! ఇగ బద్రావతిని పెండ్లి సేస్కోనాల్నంట ఆమె తానికి వోయిండు. ఆయనెంబడె నూర్ల పులికూనలొచ్చినయి. (ము.ప.:150)

పులుము: క్రి. = పూయు, రాయు. అల్లుల్ల పులిమిన మైల బట్టల సూద్దు/తర్కపోయని మది మురికి కుంటాయె. (కక్క:99)

పులుసు సావలేదు: క్రి. = గర్వం అణగలేదు. ఇంక పులుసు సావలేదన్నమాట. (కొలిమి.:158)

పుల్లసిల్లు: క్రి. = అలసి పోవు. ఓ అయ్యా ఇంటివానయ్యెగాడ సుట్టుగాముడు వొంగుతుండ్రాట సావట్ల పొద్దుందాక బోయొచ్చినోళ్ళు వొల్లుపుల్లసిల్లిన్నట్టుంది. (కక్క:97)

పుల్లెందులబడి: క్రి. = అష్టకష్టాలుపడి, నానా ఇబ్బందులుపడి. ఆళ్ళు మనతోటి సకుల పుల్లెందులబడి సిలుకకు సెప్పినట్టు సెప్పినా మీరు సెవున బెడ్తలేరు... (కొలిమి.:150)

పుస్తె: నా. = మంగళ సూత్రం. ముగ్గురు ముత్తైదులొచ్చి, అవసలాయన ఇంటికి బోయి పుస్తె, తంబలాయనింట్లకెల్లి బాసింగాలు బాజాల్త తెచ్చిన్రు. (ము.ప.:91)

పూటెల్ల దీస్కోవచ్చని: క్రి. = పూట గడపవచ్చని. నాత్రికి అమ్మనేను కంకులు గాప్కోణి పూటెల్ల దీస్కోవచ్చని సేను ఎన్గు ఇర్గదొక్కి సద్ద జొన్న కంకులు ఇర్సుకొని....(కక్క:6)

పూడుకుపోతుంది: క్రి. = మూసుకుపోతుంది. గొంతు పూడుకుపోతుంది. (ఆ.పి.:90)

పూర: అన్య. = పూర్తిగా. ముత్తాలమ్మకు పూర అగ్గురమెస్తె గూడానిగ్గాడమె తింటది. (చి.దే.:39)

పెంక: నా. = మట్టి పెనం. రొండు మూడు తడ్వలు ఎండబోసి తున్కలు ఒట్టొర్గ జేసి పెంకమీన యేంచి కారం పొడి జల్లి పూటకు కాలమెల్ల దీసింది లస్మక్క. (కక్క:44)

పెంట బండి: నా. = చెత్త బండి. లేడే తాత గాని సెప్పుల జత గీడ బెట్టు గియ్యాల పెంటబండ్కి బొయ్యిండు సెర్వెన్కకు. (కక్క:42)

పెంటకుప్ప: నా. = చెత్త కుప్ప. కలెమ్మకడ్పు దద్దురంబుట్టి పెంటకుప్పకాడ్కి ఉర్కి పెంటంత మీద గుప్పుకొని నెత్తంత పీక్కొని కిందబడి బొర్లింది పిచ్చులు పిచ్చులు జేసింది. (కక్క:21)

పెండ: నా. = పేడ. మందోట్ల ఎవడో ఉబ్బుసెంపలోడు పెండ కుప్పేత్తండు... (కొలిమి.:72

పెండ: నా. = పేడ. ఇంటి పక్కామె సచ్చిపోయ్నికాడ పెండ ముద్దజేసి దీపం పెట్టింది. (కక్క:8)

పెండకడి: నా. = పేడ ముద్ద. గిది నా ఆవు పెండకడంటె... (కొలిమి.:51)

పెండ్లం: నా. = పెళ్ళం, భార్య. సాలోని బిడ్డయినంక నేర్వకుంటె ఎట్ల రేపు లగ్గమయినంక మగనికి పెండ్లం సాయంచెయ్యకుంటె నేసకమెట్లయితది ఏమి తింటది మల్ల' అన్నడు రాజయ్య. (ము.ప.:67)

పెండ్లి సాపు దర్వు: నా. = పెళ్ళికి వాయించే డప్పు దరువు. ఒక దినం పకీరు తాత డప్పు బుజానేస్కోని పెండ్లి సాపు దర్వు జర జర నేర్పిండు. (కక్క:33)

పెండ్లి: నా. = పెళ్ళి. అట్నా అతాగు మాల్బీ పీర్గాడు బాలయ్య అందరు పదుర్కొని సొంచగున్న, కాశెగడ్డి పూల్దండలల్లి పెండ్లి జెయ్యాలనుకుండ్రు లస్మక్కకు, కక్కన్కి. (కక్క:5)

పెగ్గెలు: నా. = ప్రగల్భాలు, గొప్పలు. కాల్లు గడ్డేటోడు జర పెగ్గెల్దెంగ్తడు గాని పెండ్లానికైతె సీరె దీస్కున్నవ్ గని గాన్కి దరగల్ల బట్టలు దీస్కో. (కక్క:59)

పెచ్చులు: నా. = హెచ్చులు, ఎక్కువగా. అప్పులు, అడ్డీలు, పెచ్చులు గట్టి మా నోర్లకు తియ్యరాని తాళాలేసింద్రు... (కొలిమి.:96)

పెడబొబ్బలు: నా. = పెద్దకేకలు హాహాకారాలు, పెడబొబ్బలు ఆకాశానికంటుతున్నై. (ఆ.పి.:82)

పెడుసుగా: నా. = పెడసరంగ. గ కుర్సిమీన అదేరూపం పెడుసుగా అంకతిరిగిన మీసాలంతుకు సన్నంగా తలువారు కట్టుగట్టిన మీసం. (కొలిమి.:74)

పెద్ద పుషాల: నా. = కార్తె పెరు. రోజులు నెలలుగా సంవత్సరాలుగా చిన్న పుషాల పెద్ద పుషాల కార్తులు కదుల్తానే ఉన్నాయి. (కక్క:12)

పెద్దకొత్తెల్లది: నా. = తినడానికి తిండి ఉండదు అని సందర్భార్థం, రెండు కాసులెల్లవు సాధారణార్థం. పెయ్యంత గొడ్తె పెరుక్కు పెద్దకొత్తెల్లది. (కొలిమి.:100)

పెద్దపోకిల్ల మాటలు: నా. = గప్పాల మాటలు. తన శక్తి సామర్థ్యాలకు సరిపడని మాటలు. లమ్డికొడుక్కు పెయికంగి లేదుగని పెద్దపోకిల్ల మాటలు... (కొలిమి.:122)

పెద్దమాదిగ: నా. = మాదిగల్లో పెద్ద. వీరు మాదిగ కులస్థుల పంచాయితీల్లో తీర్పు చెబుతారు. వీరి మాటనే చెల్లుబాటు అవుతుంది. ఆని పెండ్లాన్ని పెద్దమాదిగోడెత్తుకపోను... (కొలిమి.:136)

పెద్దమైసరం: నా. = పెద్దమైసమ్మ. కిందమైసరంకెల్లి పెద్దమైసరంకుర్వమీకి ఐదునూర్ల దంక సిడీలున్నయి. (ము.ప.:53)
పెద్దయినంక: క్రి. = పెద్దయ్యాక, పెద్దయినాక. తాను పెద్దయినంక పనికిమాలిన బుద్ధీ, జ్ఞానం హెచ్చి పసితనానికి పసిడితనానికి రెక్కలొచ్చి. (స.హై.:73)
పెనిమిటి: నా. = భర్త. వారికి తమ పెనిమిటి పేరు చెప్పాలంటే చాలా సిగ్గు. (అడవి:102)
పెబ్బె: నా. = పెద్ద, నాయకుడు. ఆకరున బద్దిలింగయ్యను సంగం పెబ్బె సేసుకున్నరు... (కొలిమి.:155)
పెమలు: నా. = ప్రేమలు. ఉత్తపున్యానికి ఇచ్చినాడు ఆయెదవసచ్చినోడు మిమ్ముల పటేండ్లు ఎన్ని కష్టాలు బెట్టినవాళ్ళ మీదనే పెమలు వుంటయి. (కక్క:101)
పెయి: నా. = శరీరం. లేదంటే ఈ పెయి మీద పడి ఉత్తగనే అది ఇరిగిపోతది. (అడవి:154)
పెరటి బందు: నా. = పెరటి వైపు. ఎటూ తోసనట్టు గుడిసేపు ఆగింది... (కొలిమి.:101)
పెరుమాండ్లు: అన్య.నా. = దేవుడు. బాపు చదివే నిత్యానుసంధానంలోని పెరుమాండ్లు, పెరుమాండ్లు, పెరుమాండ్లు రత్నాలు' అనే ద్రవిడభాషా శ్లోకాలతో స్వామికి నిద్ర లేవక తప్పింది కాదు. (స.హై.:03)
పేండ్లు: నా. = తలలోని పేలు. ఇవి మనుషుల తల వెంట్రుకల మధ్యన ఉంటూ మనిషి రక్తాన్ని ఆహారంగా తీసుకుంటూ జీవించే చిన్న పురుగులవంటి జీవులు. ఎటుతోసక గుడిసెల సూర్లనీడకు సింపిరి తలలు ముంగటేసుకొని పేండ్లు కుక్కుకునుడో (కొలిమి.:139)
పేజీ: అన్య.నా. = పుట. ఆ పేజీ కోసం మూగగా ఎదురు చూసేటోడు. (స.హై.:18)
పేడు: నా. = కొయ్య, చెక్క ముక్క. ఇంటెన్కకు బోయి పెద్ద పెద్ద మొద్దులను మోసదీయకుంట పక్క పక్క పల్గగొడ్తుంటె కట్టె పెడ్రేగి గుడిశెల గూసున్న లస్మక్క మీన బడ్డది లస్మక్క ఏడ్చింది. (కక్క:41)
పేదసాదలు: నా. = పేదవారు, సాధారణ మనుషులు. పిమ్మటి హుస్సేని ఆలం వద్ద ఆ బంగారు గొలుసును ముక్కలు ముక్కలుగ విడగొట్టి పేదసాదలకు పంచిపెట్టింది. (స.హై.:160)
పేదోన్కి: నా. = పేదవానికి. కని పేదోన్కి కోపమత్తె పెదవిమీన గావుపడ్తది. (కొలిమి.:59)
పేరినంగనే: క్రి. = పేరు వినగానే. నర్సింహం పేరినంగనే దొరనోట్లె సికిలేటు కిందబడ్డది. (కొలిమి.:158)
పేలిక: నా. = గుడ్డ ముక్క. కుండ కదలకుండ పైనుండి ఒక పేలిక సోము నడుంకు కట్టాడు. (అడవి:119)
పేల్కె: నా. = ముక్క. శద్దరు పేల్కెసడ్డం బట్టింద్రు. అంతల లస్మక్క కాన్పుజేశింది. (కక్క:109)
పేర్లు: నా. = పేర్లు. అవ్వేమి పేర్లు అట్లున్నయి! అన్నడు సెంద్రయ్య. (ము.ప.:57)
పేష్కార్లు: అన్య.నా. = ఆర్థికమంత్రులు. వీళ్ళు పేష్కార్లుగ, దివాన్‌లుగా పని చేసినారు. (స.హై.:24)
పైకం: నా. = డబ్బులు. నీ మాలుకు నువ్వు దొరవు... ఏడనన్న అమ్ముకొని పైకం ఆరం రోజులకు తెచ్చియ్యిపో... (కొలిమి.:143)
పైకాజీ: అన్య.నా. = బ్రాహ్మలు. అప్పటికే మహారాష్ట్ర ఇంకా చుట్టుపట్ల జిల్లాల నుండి కోమట్లు, పైకాజీలు, తురకలు వచ్చి ఇక్కడ ఉంటున్నారు. (అడవి:132)
పైజామా: అన్య.నా. = ప్యాంటు లాంటిది, పొడవుగా వదులుగా ఉండేది. ఆ రోజులలో విశ్వవిద్యాలయం విద్యార్థుల్లు నీలిషేర్వానీ, పజామా యూనిఫారంగ ధరించాలని ఒక నియమం. (స.హై.:56)

పైదల్: అన్య.నా. = కాలినడక. అయ్యోరోడ్ల పొట్టేగాడు బొట్టుగిన పెట్టుకొని పైదల్ పోతున్నాడు సీతారాంబాగ్ కెల్లి. (చి.దే.:40)

పైరవీ: అన్య.నా. = సిపారసు. ఆ ప్రాంతంల ఉండే అనేక కుగ్రామాలల్ల సింగిల్ స్కూల్ టీచర్‌గ పనిచేసి పైరవీతో హైద్రాబాద్‌కు బదిలీ చేయించుకొని పాతనగరంల స్థిరపడినారు. (స.హై.:03)

పైలం: నా. = జాగ్రత్త. ఇసిరిసిరి వొర్షంల జర పైలంగుండాలే లేకుంటె పిడ్గుబడి జత్తవురా (కక్క:2)

పొంఖనాలు: నా. = కబుర్లు. ఎంత సేపు మార్నింగ్‌షో సీన్మాలు, ఇరానీ చాయ్‌లు, పాన్ డబ్బాల కాడ సిగరెట్లు, దొరికిన దోస్తులతో పొంఖనాలు. (స.హై.:33)

పొంట: అవ్య. = నుండి. ఆ కలకంఠి కంటి పొంట వొలికిన ముత్యాలు జలజలా అతని ఎదను తడిపేస్తుండగా. (స.హై.:189)

పొందవెట్టి: నా. = కదలకుండా పెట్టి. ఈదమ్మ సరిబయల్ల, పడుగు బండమీద పొందవెట్టి తడుపుతున్నది. గుడ్డపిడ్సెశేత పట్టుకోని గెంజి వెడ్తున్నది. (ము.ప.:81)

పొందిచ్చుకున్న: నా. = పొందికగా చేసుకున్న. మేం పొందిచ్చుకున్న పన్నెండు ఊల్లను గిట్లనే బూడిద చేసిండ్లు ఆ జంగ్లాతోల్లు. (అడవి:126)

పొక్క: నా. = రంధ్రం. పక్క బట్టలల్ల, బొంతలల్ల, గోడపొక్కలల్ల నల్లులు. (స.హై.:85)

పొటమరించిన: క్రి. = పుట్టిన, ఉద్భవించిన. నుదుటి మీద పొటమరించిన చెమట బిందువులు చేతి గుడ్డ కాహుతైపోతున్నె." (ఆ.పి.:54)

పొట్టగంజోన్ని: నా. = పొట్టకు గంజితాగి బతుకుతున్నోన్ని, ఏమీ లేనోన్ని. సిన్నప్పటినుంచి మీ కండ్ల ముంగట్నే పెరిగిన పొట్ట గంజోన్ని... (కొలిమి.:95)

పొట్టెగాడు: నా. = పిల్లవాడు. అయ్యోరోడ్ల పొట్టేగాడు బొట్టుగిన పెట్టుకొని పైదల్ పోతున్నాడు సీతారాంబాగ్ కెల్లి. (చి.దే.:40)

పొడిసినంక: క్రి. = పొడిచిన తరువాత. మల్ల అదేపాయెనని జరపొద్దు పొడిసినంక లేపుకత్తె ఆటలాడ్తివి... (కొలిమి.:53)

పొతం: నా. = చదును. మంచిగ పంది పొతమైన తోలును రోకలి బండతోటి సద్ను జెయ్యాలె. (కక్క:47)

పొతం: నా. = శుభ్రం. పూర్తిచేయు. పంటలు పండించటానికి యోగ్యమైనదిగా మార్చడం, ధాన్యాదులను శుభ్రం చేయడం. ఎంతో అనుభవంతోని మన పెద్దోలు కుర్దు, ఏసులు ఈ పన్నెండూల్లు పొతం జేసిండ్లు. (అడవి:130)

పొదివి: క్రి. = అల్లుకొని, చుట్టుకొని. పొదివి పట్టుకొని వీపు నిమిరింది. (ఆ.పి.:107)

పొదుగులు: నా. = స్తనద్వయం. తృణాహారసారంతో పొదుగులు పునఃక్షీర సముద్రంగా నొనర్చుకొని చేపులు రాగా దూడలకు యావేగంతో తోడి పశుసమూహానికంటే ముమ్ముందు అంబా అని అరుస్తూ గోమాతలు బర్వులేస్తున్నాయి. (జె.యి.:10)

పొదుమూకులు: నా. = పగలంతా. పిల్లజెల్లా ఇంట్ల నలుగురు పొదుమూకులు రెక్కలిరుసుకొని పగలంతా పనిజేస్తే రాత్రికి కూటికే ఉండదాయే. (అడవి:149)

పొద్గాల: నా. = ఉదయం పూట. అగో గసొంటి పొద్గాల గడ్డిమీని మనుసును తొక్కుకుంట రెండెడ్లు నదువలేక నదుత్తన్నయ్... (కొలిమి.:52)
పొద్దంత: నా. = పగలంతా. లచ్మయ్యసేటు అందర్లెక్క గాదు, నేతగాండ్లను మంచిగ దూబుత. పొద్దంత పన్చేపిచ్చుకుంటడు. ఆ ఇద్దె వాని సొంతమే! అట్లనే ఏలు కమాయించిండు. (ము.ప.:20)
పొద్దు అంగే ఏల్లకు: నా. = సాయంత్రం అయ్యే సమయానికి. పొద్దు అంగే ఏల్లకు ఎవలో లేపిండ్రు. (కొలిమి.:105)
పొద్దు గూట్లెబడేయాల్దాక: నా. = సూర్యుడు పడమటికి చేరే సమయానికి, సూర్యాస్తమయం వరకు. ఆకులలంలు దంచి రంగులు తయార్జేసి ఓల్పండ్గాడిండ్రు పొద్దు గూట్లబడేయాల్దాక. (కక్క:5)
పొద్దు పక్కకొంగె: క్రి. = సమయం/సూర్యుడు మధ్యాహ్నం తర్వాత పక్కకు/పడమరకు వంగటం. పొద్దు పక్కకొంగె యాలైంది. (కక్క:4)
పొద్దు: నా. = సూర్యోదయం, అస్తమయ సమయం/రోజు. కంచెల మేస్తున్న గొడ్లను గెట్టుదాటిస్తు పొద్దులు లెక్క బెడ్తుండు కక్కడు. (కక్క:12
పొద్దుమీకి: నా. = రాత్రి. ఆయన పట్నంకెల్లి గిన్ని పతంగులు, చెర్కలు తెచ్చిండు. పొద్దుమీకి నన్ను రమ్మన్నడు, ఎగరెయనీకి. నివ్వుగూడొస్తవా. (ము.ప.:86)
పొద్దుయాకమయింది: నా. = సాయంత్రమయింది. ఉండనియి దేవుబాయి పైసలు మల్ల యిస్తువుగాని. ఇప్పటికే పొద్దుయాకమయింది. (అడవి:50)
పొద్దులు: నా. = రోజులు, స్త్రీ గర్భవతి సమయంలో లెక్కించే రోజులు. పొద్దుల్నిండి నీల్లాడి ఆడ్బిల్లని గన్నది. (కక్క:52
పొద్మీకస్తడు: క్రి. = రాత్రికి వస్తాడు. ఊరికి బోయిండు. రేపు పొద్మీకస్తడు. (అడవి:101)
పొయ్యి: నా. = వెళ్ళి. రోజూ పొయ్యి రావలంటే మాటలా... (ఆ.పి.:14)
పొయ్యేటార్క: క్రి. = పోయేసరికి. వొచ్చేటప్పుడు దూదేకుల మదారు బిడ్డ మాల్బీగాలక్క పోతుంటే పంపించిన గప్పుడె దినొచ్చు లస్మక్క కంచెలకెల్ల వోయి పొల్లను జూస్కుంట బోత. కంచంత దిర్గుకుంట పొయ్యేటార్క. (కక్క:35)
పొయ్యే: క్రి. = వెళ్ళే, పోయే. హైకోర్టుకు పొయ్యే రోడ్డుల ట్రాఫిక్ అటు ఇటు జామ్ అయ్యింది. (స.హై.:11)
పొరక: నా. = గడ్డిలాంటిది, చీపురు. మరి గాలగ్గం పందిరికని గింత పొరక కొడ్తివి. పబ్బు గొడ్తివి. (అడవి:91)
పొరకట్ట: నా. = చీపురు కట్ట. అందరు ఒకేదగ్గర. అందరొక్కతాన్నె ఉంటరు. పొద్దంత అడివిల కెల్లి కట్టెలు తెస్తరు. దాపుల పల్లెకు, పేటకు బోయి అమ్ముకుంటరు. ఇగ, గోనెపట్టలుగూడ నేస్తరు వాండ్లు. పొరకట్టలమ్ముతరు. (ము.ప.:56)
పొర్లిండ్రు: క్రి. = పొర్లారు. ఇద్దరు కాపుకచ్చిన మిరుపతోట నలుగుడు పడంగ ఒకల మీనొకలు పొర్లిండ్రు. (కొలిమి.:58)
పొలగండ్ల: నా. = మగపిల్లల. ఏడ్లే పొలగండ్ల ఏడుపును ఎట్లాపగలదు (కొలిమి.:161)

పొలికేక: నా. = పెద్దకేక. పొత్తికడుపులోంచి పొడుచుకొచ్చిన పొలికేక గొంతుదాటింది. (ఆ.పి.:124)

పొలిమేర: నా. = సరిహద్దు. అమ్మను నాయ్నను సేతులు గల్పి పొలిమెర ఆమెడంత దూరముండంగనే అమ్మత్తగారి ఊరు బాటబట్టిచ్చి ఎన్కకు దిర్గిండు కక్కడు. (కక్క:26)

పొల్గల్పి: క్రి. = పొలి+కలిపి, పసుపు కుంకుమ నవ ధాన్యాల మిశ్రమం. పుచ్చకాయ పొల్గల్పి పస్పన్నం ఎడ్ల పంతలగ్గొట్టి కుంక్మ పూతల్తోటి అడ్విని ముత్తైదుని జేసినట్టు జేసింద్రు. (కక్క:4)

పొల్ల: నా. = అమ్మాయి. లస్మక్క కంచెలకెల్ల వోయి పొల్లను జూస్కుంట బోత. (కక్క:35)

పొల్ల: నా. = పోరీ, అమ్మాయి. చిన్న ఝరికిచ్చిండు పొల్లను. (అడవి:91)

పొల్లు బుసి: నా. = ధాన్యాన్ని గాలికి తూర్పార పడుతుంటే ధాన్యంతో వేరుగాకుండా అలాగే మిగిలిన తాలుగింజలు, ఇంకా ఇతరమైన చెత్త. కుప్ప ముంగట కూకుండి పొల్లు బుసి దూరం జరుపుతన్నోడు సన్నగా పొలిగాని పాట పాడ్తండు. (కొలిమి.:121)

పోంగ: క్రి. = పోగ, వెళ్ళగ. పోయినోడు పోంగ ఆఖరుకు మిగిలిన ఇద్దరు దోస్తులు అంత్యక్రియలైన తర్వాత ఇండ్లల్లకు పోనేలేదు. (స.హై.:131)

పోంగనే: క్రి. = పోగానే, వెళ్ళగానే. చీరల కోసం కొంతమంది ఆడవాళ్ళు బట్టల దుకాణంలోకి పోంగనే కొంతమంది కొంటె కుర్రాళ్ళు 'అమ్మగార్లొచ్చింద్రు, బట్టలిప్పి చూపియ్యండ్రా' అని డబుల్ మీనింగ్ జోకులు. (స.హై.:09)

పోండ్లిరా: క్రి. = వెళ్ళండి రా. ఇషపురుగు నిడిసి పెడితె కల్సినోన్నల్ల కర్సి సంపుతది... పోండ్లిరా (కొలిమి.:127)

పోకడేంది: క్రి. = పోవడమేంటి. ఆ భూమి పోకడేంది. మేం గిట్ల రాకడేంది. (అడవి:67)

పోటువ: అన్య.నా. = ఛాయా చిత్రంలో. ఇంకో పోటువల కాయల బరువుతోని అంగిపోయిన మామిడి గున్నోలె ఇంకోకామె బంగారి నగల మోసుకుంట నిలుసుండి ఉన్నది. (కొలిమి.:78)

పోత పోత: క్రి. = వెళ్తూ వెళ్తూ. పోత పోత...పాపయ్య పటేల్కు గల్సి కక్కని సంగతి సెప్పి ఎన్కకు మల్లిండు. (కక్క:15

పోత. క్రి. = వెళ్తాను. నేనేపోత. (కొలిమి.:73)

పోతమనుకున్రు: క్రి. = పోదామని అనుకున్నారు. (ము.ప.:46)

పోతుండగ: క్రి. = వెళ్తుండగ. పల్లాకిల కెత్తుకున్నడు పిల్లవాన్ని. పోతుండగ, కాంచాలమ్మ మర్రి ఉండదు. మర్రివూడ పట్టుకోని పిలగాడు సెట్టుమీకి పాకిండు. (ము.ప.:43)

పోతున్రు: క్రి. = వెళ్తున్నారు, పోరగాండ్లంత కిలకిల నవుకుంట, పలకలు, బలపాలు తీసుకోని బడికి పోతున్రు. (ము.ప.:13)

పోత్తండు: క్రి. = పోస్తున్నాడు. ఇంకొకడు పొక్కల నిలుసుండి మట్టెత్తి ఒడ్డుమీన పోత్తండు. (కొలిమి.:55)

పోపిత్తే: క్రి. = పోయిస్తే. ఓసదుగంట పోపిత్తే తనతోట్లనుంచి పోయేదాన్ని అంకదింపి తన పెరట్లనంచేపిచ్చిండు. (కొలిమి.:60)

పోబడ్తది: క్రి. = పోవలసి వస్తుంది. కోసెడు మీద నాలుగు చేన్లన్న పోబడ్తది. (అడవి:104)

పోయినకాడల్ల: క్రి. = ఎక్కడికి వెళ్తే అక్కడ. పోయినకాడల్ల కలెమ్మ సంగతే ఓ పెద్ద కతైంది. (కక్క:22)
పోయిన్నుంన్రి: క్రి. = వెళ్ళాను. అగ్గెర్ఘాము పొలంకెల్లి పోయిన్నుంన్రి... (కొలిమి.:91)
పోయుంటి: క్రి. = పోయాను. గట్టి పన్లు శాన ఆణ్ణె నేర్సిన. మంచి పనాండ్లున్నరు. ఆమనగంటికి పోయుంటి. (ము.ప.:122)
పోరగండ్లు: నా. = పిల్లలు. పెయికంగీల్లేని పసుల పోరగండ్లు లెల్లె పాటలు పాడుకుంట.. (కొలిమి.:51)
పోరాదు: క్రి. = పోవచ్చుకదా!. నువ్వే పోరాదు. (అడవి:50)
పోరి: నా. = అమ్మాయి. ఊళ్ళోరు పోరి మంచిది కాదంటరు. (చి.దే.:33)
పోలీసు: అన్య.నా. = రక్షకభటుడు. ఎక్కడ్నుంచో వచ్చిన పోలీసువ్యానుల నుండి దిగిన ఇనపటోపీ పోలీసులు బిలబిలా వ్యాను దిగి ఊరేగింపుకు కుడిఎడమల నడవ సాగారు. (స.హై.:11)
పోలు: నా. = పెళ్ళికి ముందు ధాన్యం గింజలతో అల్లిన పటం. రొండు కుండలొడ్లు మైలపోల్గావాలె! (కక్క:60)
పోలే: క్రి. = పోలేదు. గోజలు కాస్తదు. ఇయ్యాల పోలే (అడవి:103)
పోవయితివి: క్రి. = పోవచ్చుకదా. గీడిదాకచ్చి పోవయితివి... (కొలిమి.:141)
పోవల్నా: క్రి. = పోవాలా లోపటికి పోవల్నా అద్దా అని గుడిసేపు ఎనక ముందాడిండు... (కొలిమి.:64)
పోవాకు: నా. = పొగాకు. బాలమల్లు మలిగిపోయిన పోవాకుసుట్ల మళ్ళ అగ్గిపెట్టె గీకి ముట్టిచ్చుకున్నడు. (కొలిమి.:58
పోశాకె: నా. = అవతారం, ప్రవర్తన. వేషాధారణ. గిప్పుడు అమీన్సావ్క్కు ఏందిన బెట్టిండో గా పోలీసాయ్న పొశాకె మారింది. (కక్క:74)
పోషా: అన్య.నా. = దుస్తులు. ఇట్లనా పోషా కేసు కాస్త అని లోనికి వెళ్ళిపోయారు రెడ్డిగారు. (చి.దే.:49)
పోసినై: క్రి. = పోశాయి. పోలీసు బలగాలను చూసేసరికి స్వామికి ముచ్చెమటలు పోసినై. (స.హై.:12)
పోస్టర్: అన్య.నా. = పత్రం. ఆ పోస్టర్‌ల వేరే ఎవరూ లేరు. (స.హై.:201)
పోస్టు: అన్య.నా. = ఉత్తరం. స్వామికి ఒక రోజు అందమైన కవర్ పోస్టుల వచ్చింది. (స.హై.:95)
పోస్టుమార్టం: అన్య.నా. = శవపరీక్ష. వర్తమాన సమాజపు పోస్టుమార్టం విశ్లేషణలు. (స.హై.:225)
ప్యాకెట్: అన్య.నా. = పొట్లం. గోపి హఠాత్తుగ తన కొత్త షర్టు లోపల బొడ్డుల చెయ్యి పెట్టి ఒక ప్యాకెట్ తీసి స్వామి చేతికి అందించినాడు. (స.హై.:134)
ప్యాసెంజర్: అన్య.నా. = ప్రయాణికుడు. సికింద్రాబాద్ స్టేషన్‌కు పోయేసరికి విజయవాడ ప్యాసెంజర్ రెడీగ ఉంది. (స.హై.:143)
ప్రమోషన్: అన్య.నా. = ఉన్నతి. ఈవినింగ్ కాలేజీ చదువు మానేసి రాత్రి ఎనిమిది వరకు పనిచేసినట్లయితే మేనేజర్ ప్రమోషన్ ఇస్తమని జీతం బాగా పెంచుతమని కండీషన్ పెట్టినారు. (స.హై.:104)
ప్రాక్టికల్: అన్య.నా. = ఆచరణ. కాని అది ప్రాక్టికల్‌గా సాధ్యమాని ఆలోచించాలి. (ఆ.పి.:47)
ప్రాబ్లెమ్: అన్య.నా. = సమస్య. ఏమైనా ప్రాబ్లెమ్ ఉంటే ఈ ఫోన్ నంబరుకు ఫోన్ చేయండి అని ఒక కాగితంపై నంబరు రాసిచ్చినాడు. (స.హై.:38)

ప్రొఫెసర్: అన్య.నా. = ఆచార్యులు. నిన్న పొద్దుగాల సదస్సు మొదటి సెషన్‌ల ఉస్మానియా ఫిజిక్స్ ప్రొఫెసర్ రావాడ్ సత్యనారాయణ ప్రారంభోపన్యాసం చేసిండు. (స.హై.:65)

ప్లాను: అన్య.నా. = ప్రణాళిక. ఎక్కువ కారం వేస్తే కూరలు తక్కువ తింటరని అమ్మ ప్లాను. (స.హై.:06)

ప్లెయిన్: అన్య.నా. = సాదా. ఆకుపచ్చరంగు ప్లెయిన్ చీర మీద గులాబి రంగు పూలు... (ఆ.పి.:132)

ప్లేగ్రౌండ్: అన్య.నా. = ఆటస్థలం. అక్కడ విశాలమైన ప్లేగ్రౌండ్. (స.హై.:13)

ఫత్వా: అన్య.నా. = మహమ్మదీయ తీర్పు. తాంబూలాలు ఇచ్చేశాను ఇక తన్నుకు చావండి అని ఆ మామా అల్లుళ్లు ఆడవాళ్ళందరికీ ఫత్వా జారీ చేశారు. (స.హై.:183)

ఫరకు: అన్య.నా. = తేడా. అట్లగూడా కల్వదు, దిల్ ఆస్మాన్ ఫరకుంది. (ఆ.పి.:61)

ఫరష్: అన్య.నా. = నేల. మూడుచోట్ల ఫరష్‌మీద పూలమొక్కల నగిషీలున్నాయి. (చి.దే.:48)

ఫర్నీచర్: అన్య.నా. = సామాను. అంద్లకు దూరి గ్లాసులూ ప్లేట్లు బద్దలుకొట్టడమే కాక ఫర్నీచర్‌ను ఇవతలికి గుంజుకొచ్చి రోడ్డు మీద కుప్పగ పోసి తగులబెట్టినారు. (స.హై.:153)

ఫర్మానా: అన్య.నా. = రాజశాసనం. 1919లో ఒక ఫర్మానా ద్వారా నిజాం నవాబు ఎగ్జిక్యూటివ్ కౌన్సిలును విస్తరింపజేస్తే అందుకు కృతజ్ఞత. (చి.దే.:42)

ఫసల్: అన్య.నా. = పంట. ఫసల్ నువ్వే తింంటున్నవ్ కద. (చి.దే.:28)

ఫసీల్: అన్య.నా. = నగర ప్రాకారం. ఆ రోజులల్ల నగరం చుట్టూ రక్షణగా ఒక ఫసీల్ 13 దర్వాజాలు, 13 కిటికీలు ఉండేవి. (స.హై.:27)

ఫాంటాస్టిక్: అన్య.నా. = అద్భుతం. ఫాంటాస్టిక్... ఆ తర్వాత! (ఆ.పి.:129)

ఫాయిదా: అన్య.నా. = లాభం, ప్రయోజనం. గీ బుద్ది ముందుండాల గిప్పుడేడ్చి ఏం ఫాయిదా. (అడవి:106)

ఫిజికల్‌గ: అన్య.నా. = భౌతికంగా. ఆ గెస్చర్ చూసి స్వామి ఫిజికల్‌గ, మెంటల్‌గ అలర్ట్ అయిపోయినాడు. (స.హై.:224)

ఫిజిక్స్: అన్య.నా. = భౌతికశాస్త్రం. నిన్న పొద్దుగాల సదస్సు మొదటి సెషన్‌ల ఉస్మానియా ఫిజిక్స్ ప్రొఫెసర్ రావాడ సత్యనారాయణ ప్రారంభోపన్యాసం చేసిండు. (స.హై.:65)

ఫిదాయి: అన్య.నా. = బలిదానం. నీ ఖుర్బానీకి ఫిదాయికి సలాం చేస్తా ఖాన్‌సాబ్!. (స.హై.:220)

ఫుల్లుగ: అన్య.నా. = నిండుగ. ఆ నలుగురు కల్లు ఫుల్లుగ తాగిన నిషాల ఉన్నరు. (స.హై.:128)

ఫైర్: అన్య.నా. = అగ్ని, మంట. పక్‌డో పక్‌డో, మారూ మారూ, ఫైర్ ఫైర్ అరుపులు. (స.హై.:106)

ఫ్యూడల్: అన్య.నా. = పెత్తందారీ. అతిథికి పాన్‌బీడా చుట్టి యివ్వడం ఒక ఫ్యూడల్ మర్యాద. (స.హై.:42)

ఫ్రీగ: అన్య.నా. = ఉచితంగ. ఏది ఏమైనా కాలేజీ ఎగ్గొట్టి ఫ్రీగ బస్సుల తిరిగే ఈ ఉద్యమం మరికొన్ని రోజులు ఇట్లనే కొనసాగాలని స్వామి లోలోపల మనస్సుల దేవుడికి మొక్కుకున్నడు. (స.హై.:13)

బంక: నా. = చెట్లకు కారే జిగురు. హస్నాపూర్ పటేలు కొడుకు రాజారాం మొర్లిపండ్లకు, సారపప్పుకు, బంకకు గుత్తేదారు. (అడవి:70)

బంగల: అన్య.నా. = మిద్దె, భవనం. సంగ మాపీసుకొరకు పెద్ద బంగల కట్టిపిచ్చిను. సుట్టు, మూడుగజాలెత్తుగోడ, నడుమ పెద్ద 'పాటకు! గా పాటక్లనే మల్లసిన్న కంతున్నది. (ము.ప.:134)

బంజర్దొడ్డి: నా. = బంజరు పాక. బంజర్దొడ్డి గూడ గాల్లదె. (కక్క:81)

బంటు: నా. = ఒక కులం, కాపలా కాసేవారు. బంట్రాము! గౌండ్ల సాయన్న! సాకలి కిస్ట! వొడ్డరిద్దా! ఇంకెవ్వలుంటె గాల్లగ్గాడ జెప్పుండ్రి. (కక్క:67)

బండల్: అన్య.నా. = కట్ట, సమూహం. సివిక్స్‌ల మ్యాన్ ఈజ్ ఎ సోషల్ ఎనిమల్, ఎకనామిక్స్‌ల మ్యాన్ ఈజ్ ఎ బండల్ ఆఫ్ డిజైర్స్ అన్న కొటేషన్లు మాత్రం మనస్సుకు ఎక్కినై. (స.హై.:03)

బండసెరికల: నా. = బండ రంధ్రంలో. తోళ్ళోని బండసెరికల సాల్సాలని ముత్కంగిని మూతికద్దం బెట్టి ఒంగి నీల్దాగిండు. (కక్క:5)

బండారు: నా. = పసుపు. చురకత్తులతో, పదునైన శూలాలతో, చెర్నాకోలాలతో ఒళ్ళంతా రక్తాలు కారేలాగ గాయాలు చేసుకొంట వాటిపై పసుపు కుంకుమల బండారు పొడులు అద్దుకుంట. (స.హై.:59)

బండిపోలు: నా. = బండికి (ఎడ్ల) వెన్నెముక లాంటి పెద్ద మొద్దు. ఆడోల్లు మీరైతేనే ఇంటరని ఎడ్ల మెడల మీద బరువు బడకుంట బండిపోలు కింద బుజం సిపాయికర్రలెక్క ఆనిచ్చి ఏడుస్తుండు కక్కడు. (కక్క:110)

బంతి: నా. = పంక్తి. మాదిగొల్లు తున్కల మెచ్చుతరు గంటెడు (తెడ్డెడు) తున్కలు ఎయ్యక పోతె బంతికెల్లి లేసి పోతరు (కక్క:39)

బందా: అన్య.నా. = భక్తుడు. బందా అంటే భక్తుడు. (స.హై.:06)

బందుకు: నా. = పక్కకు. నా బందుకచ్చి ఎట్ల నెగుల్తవో అది కూడ సూత్తపో... (కొలిమి.:147)

బందువెట్టు: అన్య.క్రి. = మూయు. దుకానం బందువెట్టయిన రమ్మని జెప్పు. (అడవి:54)

బందూకు: అన్య.నా. = తుపాకి. అడివంతా నరికారనీ, ఇదేమని అడిగితే బందూకుతో బెదిరించారని కేసులు బనాయించారు. (అడవి:136)

బందెకు: నా. = పాకలోకి. బందెకు జాన్వర్లు రాలేదు. (చి.దే.:29)

బందెలదొడ్డి: నా. = బర్లదొడ్డి. ఈమె వచ్చినప్పట్నుంచే స్కూలు బందెలదొడ్డి అవతారం చాలించి ఒక తొవ్వల నడుస్తుందట. (ఆ.పి.:101)

బకిట్ట: అన్య.నా. = బకెట్. తన చినిగిపోయిన లాగును బకిట్ట ముంచి సబ్బు పెట్టి హడావుడిగ ఉతుక్కుంటున్నడు. (స.హై.:92)

బక్కలు: నా. = పశువులు. గన్నేండ్లబట్టి సేతసెత్తంటే మిగిలింది గ రెండు బక్కలు... (కొలిమి.:53)

బగారా: అన్య. = పొలావు అన్నం, తాళింపు అన్నం. మసాలా బగారా లేంది ఆల్లు ముడతరా ఈ కూడు. (అడవి:47)

బగావత్: అన్య.నా. = తిరుగుబాటు. బగావత్ చెస్తారా. (అడవి:84)

బగ్గ: నా. = చాలా. గంతట్నె వో పోరదుర్కి పుట్టమన్నుకాడ మనోల్లను బగ్గ గొడ్తుండ్రు కొందరి తల్కాయలు బగిల్నయ్ రక్తం రక్తమైంది పుట్టమన్ను అన్జెప్పంగనె. (కక్క:62)

బచ్చెం: నా. = ఒక రకమైన తీపి వంటకం. మల్ల యాజ్జేసుకోని, అర్రలకెల్లి గింత బచ్చెం తెచ్చి ముత్తాలుకు పెట్టింది, సుంకులమ్మ. (ము.ప.:26)

బజారు: అన్య.నా. = వీధి, బజారు. ఇంగబోత అని సర్ర సర్ర బోతుంటె తూర్పు బజార్దాంటంగనె వొర్సకు పెద్దయ్య కొడ్కు జూసిండు. (కక్క:50)

బజెన్లు: నా. = భజనలు. బజెన్లు సేసిన్రు. పాటలు పాడిన్రు. అట్ల పాడుతుండగ, దండూబాయి, దండూబాయి నామరిదీ–దండెలు తెచ్చే నామరిదీ.... (ము.ప.:54)

బటువు: నా. = బంగారు ఆభరణం. పిల్లకు దుద్దులు, పట్టకడాలు, పీతాంబరాలు పెట్టెతందుకు నిశ్చయమయింది. పిల్లగానికి ఎండి మొల్తాడు, బటువు, పట్టంచు కుప్పణంజోడ, కుప్పణంకాండ్వ, జల్తా ర్రుమాలు, కాసుబంగారం పెట్టనీకి నిశ్చమయింది. (ము.ప.:90)

బట్టీ: నా. = కంఠస్థం. గుడ్డిగా కంఠస్థం చేయడం. బహుశా ఆ పాఠాన్ని అతను ఇంట్ల బట్టీ పెట్టుకొని వస్తడేమో (స.హై.:02)

బట్టురాత: నా. = చెడ్డరాత. దేవుని గుల్లె రాయివడా బట్టు రాత రాసిండు. (కొలిమి.:87)

బట్వాడా: అన్య.నా. = పంపిణీ. నిరంతరం కర్యాలతోటి ఉత్తారాల బట్వాడా బందు అయ్యింది. (స.హై.:146)

బడబడ: నా. = ఎడ్లబండ్లు మొదలైనవి వెళుతున్నప్పుడు వచ్చే ధ్వనికి అనుకరణం. ఎవలయొ ఎడ్లబండ్లు బడబడ సప్పుడు సేసుకుంట ఉరుకుతన్నయ్... (కొలిమి.:128)

బడి: నా. = పాఠశాల, బడికి పోయెతందు కేడుస్తార్ర అంటడిగిండు సెంద్రయ్య, వానితాన కొచ్చి, (ము.ప.:14)

బడిత: నా. = పెద్ద కర్ర. నీ తల్లి బడితందుక్కంటినో సగబల్కే సంగతంత బయటబడ్తది. (కక్క:11)

బతుకు పొదుగూత: నా. = జీవితమంతా. బతుకుపొదుగూత అన్నిదెబ్బలుతిని, కాలాన్ని కరువును, కోపాన్ని, దు:ఖాన్ని... (కొలిమి.:57)

బత్త: నా. = బస్తా, సంచి. పెద్దొర మీనున్నడని బియ్యంబత్త కొంటబోతిరి. (కొలిమి.:57)

బత్లాడి: క్రి. = బతిమిలాడి. మాకాల్లకు మాటల్లేవు మేము భూమి అమ్మెత్తమని ఈ ముచ్చట ఆయన్కి జెప్పు ఏమంటడో ఎల్లయ్యను బత్లాడి జెప్పింది. (కక్క:14)

బదనాము: అన్య.నా. = నింద. ఔరు–కూలెక్కువ ఇస్తున్ననంట, సంగమాపీసు మాఇంట్ల వెట్టుకోని కిరాయి తీస్కుంటున్ననంట బదనాము సేస్తున్రు. (ము.ప.:99)

బదలు: నా. = బదులు. ఎప్పుడో గంపతోని తెచ్చుకున్న బదలు నర్సిమ్మ కండ్లకు రకుతం రాంగ మొన్న బండెడు జొండ్లు గొలిసిన... (కొలిమి.:105)

బదునాం: అన్య.నా. = అపనింద. గా బదునాం నా మీద బడి కొడుతరనుకున్న గాళ్ళు చెప్పుకుంటున్న మాటలు ఇని పాటకి ఇవతలకెల్లి తిరిగొచ్చిన ఆళ్ళు ఏమిటికొచ్చిండ్రో నాకు తెలువదు. (కక్క:104)

బద్ద: నా. = వెదురును రెండుగా చీలడాన్ని బద్దలుగా చేయడం అంటారు. అడవిలోంచి వెదురు కొట్టి తీసుకొచ్చి బద్దలుగా చీరి తడికెలు, బుట్టలు, గుల్లలు, గంపలు, గుమ్ములు, గాదెలు, జల్లెళ్లు, చేటలు అల్లుతారు. (అడవి:61)

బద్మాషులు: అన్య.నా. = దుర్మార్గులు. అంతా పగిటి బద్మాషులు... (కొలిమి.:71)

బద్రుకొని: క్రి. = కుమ్మక్కయి. ఆల్లాలు బద్రుకొని నన్ను జంపాలనుకుంద్రు! ఇగ నన్ను జంపిత్తది! అది లంజాడ్ది గాదూ! పూకాశెకు మంచమ్మోసినోండ్లు లేర ఇండ్ల. (కక్క:20)

బద్లా: అన్య.క్రి. = పగ తీర్చుకోవాలి. బద్లా బద్లా బద్లా అని ప్రాణం వదిలేసింది లక్ష్మి. (చి.దే.:70)

బద్లాయించింద్రు: అన్య.క్రి. = మార్చారు. ఆగుల ఉశ్కంత తలవాలు బియ్యం బోసింద్రు, పెండ్లి పెద్దలై సిబ్బితీగలు బాసింగాలల్లి ఒకల్దొకల్కి బద్లాయించింద్రు. (కక్క:5)

బన్యాగాడు: అన్య.నా. = కోమటి. అబే బన్యాగాడింక రాలే. (చి.దే.:65)

బమ్మకట్టమున్నది: నా. = బ్రహ్మ కష్టముంది అనేది వాచికార్థం కాగా మిక్కిలి కష్టంగా ఉంది అనేది లక్ష్యార్థం. నాకు నేను బతికేదే బమ్మకట్టమున్నది. (కొలిమి.:113)

బయటకుర్కొచ్చు: క్రి. = బయటకు పరుగెత్తి వచ్చు. జొన్నలిసిరేది బయట కుర్కొచ్చింది కలెమ్మ. (కక్క:13)

బయలెల్లిన్రు: క్రి. = బయలు దేరారు. శనారం పొద్దుమీకి బువ్వలు గిట్ట తిని, అందరు బయలెల్లిన్రు. (ము.ప.:46)

బర బర: నా. = బర బర మనే శబ్దం చేస్తూ. రాయేశం మాట్లాడకుంట రెండు సేతులు తలలసొరగొట్టి నెత్తి బరబర గోక్కున్నడు పండ్లు బిగబట్టి. (కొలిమి.:65)

బరాబరి: అన్య. = అంతా సరిగ్గా, సరిపోయేంతగా, సాదృశ్యం. బొత్తోడ... బరాబరి నీల్లందు తన్నాయిరా (కొలిమి.:82)

బరికాళ్ళు: నా. = చెప్పులు మొదలైన ఆభరణాలు లేని కాళ్ళు. తెల్లటి పంచె, తెల్లటి కమీజ్ ధరించి ఒక చేతిల పుస్తకాల సంచీ పట్టుకొని బరికాళ్ళతోటి వేదికనెక్కి మైకు ముందు నిల్చుంటే తెలంగాణా ప్రజాసమూహాలు పోటెత్తిన జన సముద్రాల్లాగ మారిపోయెటోళ్ళు. (స.హై.:135)

బరిబాత: నా. = నగ్నంగా. ఆమె కుడిసెయి పట్టుకొని నారపేడసొంటి బరిబాత పిల్లగాడు సీకట్ల అడుగులడుగేసుకుంట... (కొలిమి.:73)

బరిసె: నా. = ఈటె. కావలికారు చేతిలో ఉండే కర్ర. గుబురు మీసాల సుంకరోడు బరిసె నేలమీన పొడుసుకుంట నడుత్తన్నట్టుగ... (కొలిమి.:73)

బరుకు బరుకు: నా. పశువులు వరికొయ్యలను, గడ్డిని మొదలైన వాటిని తింటుంటే పుట్టే ధ్వనికి ఇది అనుకరణం. అరిగడ్డి సప్పుడుతోని, అరిగొలుసుల రాపిడితోని, కయికిలిగాల్ల అరుపులతోని, షెకెదార్ల తిట్లతోని, పసురాలు కోసిన కొయ్యకాల్లు పీక్కతింటాంటే బరుకు బరుకు సప్పుడుతోని ఆడంత గడబిడగా గందరగోళంగ ఉంది. (కొలిమి.:120)

బరోస: అన్య.నా. = హామీ. ఈయన సేరినగూడ, లచ్మయ్యకు బరోస ఎట్లియ్యగల్తడు గ్గదెమల్ల! ఉశారంటె అట్లనే ఉండాలె!. (ము.ప.:104)

బర్తరఫ్: అన్య.నా. = అధికారం నుండి తప్పించడం. ప్రభుత్వాన్ని వెంటనే బర్తరఫ్ చేసి రాష్ట్రపతి పాలన విధించాలన్న ఏకైక డిమాండ్‌తో ఆ మహాజర్‌ను సమర్పించినారు. (స.హై.:122)

బర్మార్: అన్య.నా. = తుపాకి. కిందపడ్డ అరబ్బోడు వేటకు తెచ్చుకున్న బర్మార్‌ను పేల్చాడు. (అడవి:136)

బర్రున: నా. వాహనం చేసే ధ్వనికి అనుకరణ. పబ్బతి బట్టుకొని జీపు కెదురుంగ ఉరికిన నర్సింహం మొఖం మీన దుమ్ముపోసి బర్రున ఊళ్ళె కురికింది. (కొలిమి.:109)

బర్రె: నా. = గేదె. గిది నా ఆవు పెండకడంటె.....గిది నా బర్రె పెండకడంటే... (కొలిమి.:51)

బర్రెపెయ్య: నా. = గేదె దూడ. ఇంకా పాలుచీకె వయసు కలది. (కొలిమి.:87)

బలిజెము: నా. = శక్తి సామర్థ్యాలు, బలగం, మంద బలం. ఎవడాడు... ఎవనికిరా అంతలావు బలిజెమున్నది... (కొలిమి.:127)

బలిమి: నా. = బలవంతం. ఎట్లనన్న నాకు బలిమి చావే రాసిపెట్టినట్లుంది. (స.హై.:44)

బలిసినోడు: నా. = ధనికుడు. డబ్బుతో బలిసినోడన్నమాట... (ఆ.పి.:95)

బల్కుద్దు: నా. = బలంగా వినపడుట. కోలే దనులు బల్కుద్ది బూమి దప్పై దని బల్కింది. సుడి గాలి దుమారమై మొత్తుకుంది లస్కక్క దప్పు గొద్దుంటే. (కక్క:34)

బల్గం: నా. = బంధువులు. నువ్వు జల్ది ఎల్లిపో మీది పుట్టెడు బల్గం నువ్వు నాదగ్గర్కి వొచ్చినట్టు మీ పాలోల్లకు దెల్తే ఇంగ జూడు కత పంచాదంటరు. (కక్క:48)

బల్పు: నా. = గర్వం. ఊరి మదిగోల్లంత బల్పు బల్సింద్రు నిజంజెప్పుండ్రా పటేండ్లను గొట్టిండ్రా లేదా (కక్క:74)

బల్లపీట: నా. = ఎక్కువమంది కూర్చోవడానికి ఉపయోగించే మంచం లాంటి పెద్ద చెక్క పీట. గేట్లో అడుగు పెట్టిన సారంగపాణికి బంకుల్లో ఓ బల్లపీట మీద కూర్చున్న రామారెడ్డిగారు కనిపించారు. (చి.దే.:11)

బల్లెకు: నా. = బడిలోకి. బల్లెకు తన కితాబులు మోసుకచ్చి తన మంచం పక్కనే కింద నిదురబొయ్యే సన్నటి కట్టెపుల్లసొంటి పిల్లగాడు దొరకు కన్పడుతండు... (కొలిమి.:81)

బవంతి: నా. = బంగలా. బవంతిలకు పోవాలెగద! పోయెతప్పుడు అవిటికి బయట నిల్సో వెట్టారుగద! అందుకోసాని, పులికూనల తాన కాపుండనీకి, రొమ్ముమీది మన్ను నల్పి మనిసిని సేసిండు. (ము.ప.:150)

బస: నా. = తాత్కాలికమైన విడిది. కిరాయి గుండాలకు ఆ హోటల్ బసగ మారింది. (స.హై.:153)

బాంచను: అన్య.నా. = అయ్యా, బానిసను అనడం, చిత్తం. ఓయ్యా! గంతపని జేత్తామ్ తాకత్ లేనోల్లమ్ మీ కాల్మొక్తం బాంచనైతం! (కక్క:77)

బాకి: నా. = అప్పు. రెండెయ్యిలుబోను ఎయ్యి బాకిప్పియ్యి. (కక్క:31)

బాకీదారు: అన్య.నా. = అప్పు తీసుకున్నవాడు. అమ్మాబాపులు కథలు చెప్పే విషయంలో వానికి బాకీదారులైపోయినారు. (స.హై.:18)

బాకున్నంత: నా. = అదృష్టం ఉన్నంత వరకు. ఏదో బిడ్డా, బాకున్నంత చదివింది. (ఆ.పి.:14)

బాగేఅం: నా. = ఊరేగింపు. ఎల్.బి. స్టేడియం, బాగేఅం, రవీంద్రభారతి నుండి సెక్రటేరియట్‌కు సాగిపోతుంది. (స.హై.:38)

బాగోతం: నా. = భాగవతం. గోత్రాలోల్లు బాగోత మేసినట్టున్నది. (కొలిమి.:102)

బాజాప్తుగ: అన్య.నా. = నిర్భయంగా, నిరభ్యంతరంగా. నర్సింహం పెరట్ల కంభాలు, తీగ పీకిచ్చుకపోయి దొర బాజాప్తుగ తన తోట్ల నాటిచ్చుకొని ఆరం దినాలయిపోయింది. (కొలిమి.:102)

బాజాల్త: నా. = బాజాలతో. ముగ్గురు ముత్తైదులొచ్చి, అవసలాయన ఇంటికి బోయి పుస్తె, తంబలాయనింట్లకెల్లి బాసింగాలు బాజాల్త తెచ్చిన్రు. (ము.ప.:91)

బాడకావు: నా. = ఒక బూతు. అరే అన్నా ఆ బాడకావులు పైసకు పియ్యి తింటరన్నా. (వొయినం:96)

బాడిసె: నా. = ఇది వడ్రంగి వాడే పనిముట్టు. దీనితో చెక్కలను చెక్కుతారు. శ్యామకొలాము పన్నెండేళ్ళ బిడ్డ ఇంటిముందు కూర్చుని వెదురు కర్రని బాడిసెతో సన్నటీ బద్దలుగా చీలుస్తున్నదల్లా లేచి నిలబడి మా బాబల్ ఆటుమ్ అంటూ చెప్పింది గోండిబాషలో. (అడవి:71)

బాణామతి: నా. = చేతబడి. అయితే స్వామి అమ్మ మాత్రం ఆ కన్నడ ప్రాంతాలల్ల ఉండే బాణామతి తని బిడ్డలను మింగేసిందని గట్టిగ నమ్ముతది. (స.హై.:84)

బాతకాని: అన్య.నా. = మాటామంతీ. ఏందిరా గాడిదికొడ్కా ఆరుగంటలకల్లా యింట్లుండాలని జెప్తే రాత్రి తొమ్మిదిగంట్లకా నువ్వొచ్చేది గింతేలదాకా ఏడ బాతకాని కొడుతున్నవురా. (వొయినం:31)

బాత్‌చీత్: అన్య.క్రి. = మాట్లాడితే. తెల్గంల బాత్‌చీత్ చేస్తే గైర్ మనిషనుకుంటరు. (చి.దే.:40)

బాత్రూం: అన్య.నా. = స్నానపు గది. ఒకవైపు బావి, బాత్రూం, కొంచెం దూరంలో మొగతా వసతులున్నై. (ఆ.పి.:12)

బాద్జెత: నా. = బాధ్యత. గీ కక్కడ్ని ఎట్లన్న జేసి పొద్దుగాల జీతాన్కి దోలె బాద్జెతి నాది" వొప్పుకుండు బర్రోల్ల ఎల్లయ్య. (కక్క:12)

బానంబద్ద: నా. = విల్లు. విల్లును చేయటానికి ఉపయోగించిన సగానికి చీల్చిన కర్ర. తాడు తెగిన బానంబద్దోల్గె లేసి పదుసోని మూతిమీన గుద్దిండు. (కొలిమి.:58)

బాపతు: అన్య.నా. = సంబంధించిన. కేశవరావు మొహమ్మీద సిగ్గుబాపతు ఛాయలు తచ్చాడుతున్నై. (ఆ.పి.:115)

బాపు: నా. = నాన్న. ఏ ఊరు బాపు మనది (అడవి:24)

బామ్మనాయన: నా. = బ్రాహ్మణుడు. 'అయ్ రానులు! అందుకోసానికె అడుగుతున్న గద! బామ్మనాయన్ను పిల్సి లగ్గంపెట్టిపియల్నా'. (ము.ప.:143)

బామ్మర్ది: నా. = భార్య తమ్ముడు, మేనత్త కొడుకు. సొచాయించుకుంట మా దూరం బామ్మర్ది అల్లుడు నాకు కొడ్కొర్సేనాయే గాడు నాకు మన్మడు కక్కన్కి మామొర్స గాంతోటి కాల్లు గడ్గిద్దామి అనుకుంట గసుంటున్న కక్కడ్ని బిల్సి. (కక్క:59)

బాయి: నా. = బావి. అది బాయిల వడేదాకా చూచిండన్నమాట. (ఆ.పి.:143)

బాయిల: నా. = బావిలో. పటేల్లేన్ది జూసి బాయిల ఈతగొట్టి బోచర్ల తానం జేసిండ్రు. (కక్క:4)

బాయ్‌కాట్: అన్య.నా. = బహిష్కరణ. కాలేజీని బాయ్‌కాట్ చేయడం, టిక్కెట్టు లేకుండ బస్సుల ప్రయాణించడం, నిజాం కాలేజీని చూడటం అతనికి సాహసకార్యాలుగ తోస్తున్నై. (స.హై.:12)

బారకాసులు: అన్య.నా. = సైనిక స్థావరాలు. బారకాసులు అంటే సైనికస్థావరాలు అని అర్థం. (స.హై.:29)

బారజాపి: క్రి. = పొడుగ్గా కాళ్ళు చాపడం. తాడిసెట్టుమీన దొరను సూసి దిగన్నా... అద్దా అని ఇరుకాటంల పడ్డ గౌండ్ల సిన్నోడు మోకు ఎన్నుకానించి కాల్లు బారజాపి నిలుసుండి పోయిండు. (కొలిమి.:85)

బారెడు పొద్దుక్కటం: క్రి. = తెల్లారి చాలాసేపు అయ్యింది అని చెప్పటానికి ఈ మాట వాడుతారు. లేకపోతె ఈడ్సుకుంట ఈడ్సుకుంటబొయి పిల్లను దీస్కచ్చి మోట గట్టెటాల్లకు బారెడు పొద్దెక్కు... (కొలిమి.:118)

బారెడు: నా. = పరిమాణ వాచకం = భుజాలకు సమాంతరంగా చాచిన రెండు చేతుల మొత్తం పొడవు. మాలుకదారు ఎడం భుజమ్మీద బారెడు దొత్తెలు, పగ్గాలు, ముల్లిగట్టెకు తలిగేసున్నయ్... (కొలిమి.:52)

బార్గునం: నా. = పెద్ద గుణం, మంచి మనసు. గీ అడ్వికున్నంత బార్గునం ఉందె నీకు పకీరు తాత జర నిమ్మలమైనంక. (కక్క:46)

బార్డర్: అన్య.నా. = అంచు. అదే కలర్ తీగలతో బార్డర్. (ఆ.పి.:132)

బార్లగా: నా. = వెడల్పు మరియు పొడావుగా. కాళ్ళు బార్లగా జాపి కుర్చీలో కూచున్నాడు. (ఆ.పి.:94)

బాల్కనీ: అన్య.నా. = వరండా. కొంతమంది యువకులు ప్రాణాలకు తెగించి ఎలక్ట్రిక్ ఎక్కి హోటల్ బాల్కనీల గుండా కిటికీలల్ల దూరి లోపలికి ప్రవేశించినారు. (స.హై.:148)

బాస: నా. = భాష. మీరు మాట్లాడేది ఏం బాస (అడవి:34)

బాసండ్లు: నా. = వంట పాత్రలు. కొంతమంది బాయితాన బాసండ్లు వెట్టుకోని తోమ్కుంటుర్రు. ఆవులు, బర్రెలు, చున్ని దింటున్నయి. (ము.ప.:79)

బాసింగం: నా. = బాసికం, వివాహ సమయంలో అర్థచంద్రాకారంలో లేదా మూడు పక్కలు ఏర్పడే విధంగా వధూవరుల నొసట కట్టే ముత్యాలు, పుష్పాలు మొదలైన వాటిచే చేయబడిన లలామకం శుభిక. పెండ్లి పెద్దలై సిబ్బితీగలు బాసింగాలల్లి ఒకల్దొకల్కి బద్దాయించిండ్రు. (కక్క:5)

బింకంగ: నా. = గంభీరంగా. మీదికి మాత్రం బింకంగ కూసున్నరు. (స.హై.:35)

బిగ్గగ: నా. = బిగ్గరగా/గట్టిగా. నడుము వంగిన అవ్వలెక్కున్నది గుడ్సె. నడిమిట్ల దర్వాజుంది. గలంల కొచ్చిండు. దర్వాజ తెర్సుకోనున్నది. తోసిండు. గుర్రుమంట సప్పుడినొచ్చింది. (ము.ప.:128)

బిఠాయించు: క్రి. = కూర్చొను, అధిష్టించు. నీళ్ళున్న చోట, తరి భూములున్నచోట కొడుకులు అడ్డా బిఠాయించిండ్రు. (స.హై.:36)

బిడ్డసుంటి: నా. = బిడ్డలాంటి. నా బిడ్డసుంటి దానివి (ఆ.పి.:17)

బిరాన: నా. = బిర బిర, తొందర తొందరగా నడిచే నడకలో పుట్టే ధ్వనికి అనుకరణ. బిరాన లోపలికి పట్టుకపో... (కొలిమి.:126)

బిర్రు గుంజింది: క్రి. = గట్టిగ లాగింది. గాడ పున్నమ్మ, పడుగుబయల్ల గూటం పాతినది. ఊద్దె పన్నింది. తాడు లాక్కోని, కొంకి వెట్టి బిర్రు గుంజింది. (ము.ప.:82)

బిస: అన్య.నా. = యంత్రం, యంత్రం కీలు. కరంటు పెద్దొర బిస ఒత్తిండు. (కొలిమి.:111)

బిస్తీ: నా. = నీళ్ళు మోయటానికి ఉపయోగించు తోలు సంచి. వీసమెత్తు కష్టం కలగకుండా బోయీలు, బిస్తీలు, నౌకర్లు, మేనాలు, గుర్రపు బగ్గీలు, షామియానా గుడారాలు, ఆహార పదార్థాలు. దినుసులు, దుస్తులు, మందులతో సహా ఆ యాత్రను పకడ్బందీగా రూపొందించినాడు. (స.హై.:192)

బీటు: అన్య.నా. = మార్కెట్, సంత. గింజలు పోతం జేసి బస్తాలు నింపి బండి బీట్కు ఎడ్లను అంటగట్టి దాన్యం కాడికి గొట్కరమ్మని పటేలు సైకిలెక్కి ముందుగాల బోయిండు. (కక్క:23)

బీదలు: నా. = పేదలు. దాంతో ఎందరో బీదలకు తిండి దొరికింది. (ఆ.పి.:34)

బీర్జాలు: నా. = వృషణాలు, బీజాలు. గడగొయ్యల్తోటి బిర్జాలు బగ్లగొట్టి మొకం గుర్తు బట్టకుంట జేసింద్రు. (కక్క:48)

బుక్క ఊపిరిబట్టి: క్రి. = బలంకొద్ది, ఊపిరి బిగపట్టి. బుక్క ఊప్రిబట్టి పెండ్లి దప్పు సెంప మీద పీర్గాడు బాలయ్య దరువు దంచింద్రు. (కక్క:5)

బుక్క గులాలు: నా. = సువాసన కోసం వస్త్రములకు చల్లే గందపు పొడి. కుంకుమ, దాసెన, బుక్క గులాలు, చకుముకి దూది, కాటుక దుకాణాలు, కూరగాయల దుకాణాలు, వెదురుతో అల్లిన బుట్టలు, గంపలు, తడకలు వున్నాయి. (అడవి: 29)

బుక్కాలె: క్రి. = తినాలి, ధాన్యాలను మాత్రమే బుక్కాలి అంటారు. కడుపునొచ్చినోడె ఓమ బుక్కాలె... (కొలిమి.:73)

బుక్కెడు: నా. = నోటిలో సరిపోయేంత అన్నం, సంకటి ముద్ద. బుక్కెడంత తిని పండు. (అడవి:98)

బుగ్గి: నా. = బూడిద. కాష్టాన్కి నిప్పంటిచ్చి కాలి బుగ్గై తలపందు సిట్న జిక్కె సప్పుదు ఇనబడే దాక ఎంత సీకటైన అక్కడ్నె వుండాలె. (కక్క:35)

బుచ్క: నా. = అన్నం మెతుకులో ఒక భాగం. ఈన్కి బువ్వలేదు బుచ్కలేదు ఈన్ని నీ ఎంట తీసుకొస్త. (కక్క:10)

బుట్టి: నా. = ఆహారం తినకుండా నిరోధించటానికి ఎద్దుల మూతులకు కట్టే సాధనం. దీనిని దుసరి తీగతో తయారు చేస్తారు. మూతులకున్న బుట్లను కసికొద్ది నాలెకు రాకి మరింక ఈలుగాదని ముంగిటికు నడుత్తన్నయ్... (కొలిమి.:52)

బుడిగె: నా. = చిన్న బిందె, చిన్నకడవ. నాకోసరం బుడిగెమూతి సొదరోడు ఎదురు సూత్తాండాల... పోతన్న. (కొలిమి.:106)

బుదుగు: నా. = దిగుబాటు గుంట, ఊబి. గీ బుదుగుల బడ్డోల్లకు సెయ్యెవడందియ్యాలె... (కొలిమి.:99)

బుడుగె జంగాలు: నా. = వీరు సంచార జాతివారు. జంగమ వేషంలో ఊరూర పాటలు పాడుకుంటూ తిరుగుతారు. వీరి ప్రధాన వాయిద్యం బుడిగె. బుడుగు జంగాలకత సెప్పుత. (కొలిమి.:129)

బుడ్డ పొల్ల: నా. = చిన్న అమ్మాయి. ఎట్లెల్ల దియ్యాల్నో గీపదకొండు పొద్దుల దాంక బుడ్డపొల్లకు కడ్పునింద తిండి బెట్టాల్నాయె. (కక్క:39)

బుడ్డగోచి: నా. = దోతి లాంటి చిన్న వస్త్రంతో గోచి పెట్టుకోవడం. ఆ శారీరాన్ని పట్టుకొని వేలాడుతున్న ఒక బుడ్డగోచి, ఆ కూలీ ఆకారం, వాడు చేస్తున్న మట్టిపని స్వామిని బాగ ఆకర్షించినై. (స.హై.:138)

బుడ్డెన్‌ఖాన్: అన్య.నా. = విదూషకుడు. నా పేరు బుడ్డెన్‌ఖానంట రయ్యాదరి అంత దూరముర్కి. (కక్క:105)

బుదరకిచ్చి: క్రి. = మాయమాటలు చెప్పి. బుదరకచ్చి...నా బాంచెకొడుక ! (కొలిమి.:62)

బుద్ధి ఎరుక: నా. = తెలివి వచ్చినంక, లౌకిక జ్ఞానం తెలియటం. బుద్ధిఎరికైం దగ్గర్నుంచి అర్కపట్టి గట్టినం గాని, గివన్ని మాకు తెలవవ్. (అడవి:92)

బుర్కలు: నా. = ఒక రకమైన పక్షుల పేరు. చెట్లు చేమలు దిర్గుతూ..బుర్కలు కంజ్జులు కాకులు, పచ్చులు ఆకలి మంటకు ఓ గుంపు, ఓ గుంపుకు కల్వకుంట యేర్కదింటున్నట్టు... (కక్క:2)

బుర్ర: నా. = బూరె. తుపుక్కున మొకంమీన ఊంచిండు. గుడగుడ సప్పుడు రాంగ బుర్రల రాల్లేసి ఊపినట్టుగ సెప్పరాని తిట్టు తిట్టిండు. (కొలిమి.:135)

బుర్రకత: నా. = ఇది ఒక జానపద కళారూపం. ఈ కళారూపంలో ఒకరు ప్రధాన పాటగాడు, ఆయనకిరువైపుల ఇద్దరు వంతపాడేవారు ఉంటారు. ఇంటారుర్ర ఇలవరెసెబెట్టి నేను బుర్రకత సెప్పుత... (కొలిమి.:129)

బుర్రలో: నా. = మెదడులో. బుర్రలో తొలచిన ప్రశ్నలు గుర్తుకొచ్చి తనలోతానే నవ్వుకుంది అనుపమ (ఆ.పి.:15)

బుల్లెట్లు: అన్య.నా. = తూటలు. ఆ బాలికకు మూడు బుల్లెట్లు తగిలి మరణించింది. (స.హై.:150)

బువ్వ: నా. = అన్నం, కూడు. అడగంది అవ్వ కూడ బువ్వ వెట్టది. ఎరికే గద అందరికి. (అడవి:150)

బుషర్టు: నా. = అంగి, చొక్కా. ధోతిమీద గీతల బుషర్టు. (ఆ.పి.:20)

బూడిది: నా. = బూడిద. కనుసూపి అందేదాక పరుసుకొనున్న సేండ్లన్ని మనుసు కురిసి బూడుది రంగుల కనిపిత్తన్నయ్... (కొలిమి.:51)

బూతాలంబన: నా. = భూతాలు, దయ్యాలు ఉన్నాయనే ఆలంబన. బూతాలంబన మహా క్యాతికెక్కిన సూర/క్యాతిని ముల్లోక రాచ్చస రాజుడరా/భగ భగ మంటలు బంతుల్లు దిర్గంగా. (కక్క:104, 105)

బూరె: నా. = బెల్లంతో గానీ, చక్కెరతో గానీ చేసిన ఒక పిండి వంటకం. నోముకున్నోని బూరె నోసుకున్నోడు తిన్నడట... (కొలిమి.:112)

బూమ్కి: నా. = భూమికి. నైజామప్పుడు ఇర్వై ఎకరాల బూమ్కి ఆస్తిపరున్ని నాదె గుంజుకుంటె నేనేంబీకి పగ్గాల్బేనుకున్నగా కతంత గిప్పుడైతాదిగని రచ్చబండ కాడ్కి అందర్గల్సి రాండ్రి. (కక్క:69)

బెంచీ: అన్య.నా. = బల్ల. ఇక వెనుక బెంచీలవారి సంగతి దేవుడికే తెలుసు. (స.హై.:02)

బెండు: నా. = ఎండిన జొన్న చేనును జొన్నసొప్ప అని అంటారు. ఈ సొప్పునుంచి ఈనెలు తీయగా మిగిలిన తేలికైన భాగం. దీనిని చేపలు పట్టే గాలానికి కడ్తారు. ఈ బెండు ఎప్పుడైతే నీటిలో మునుగుతుందో అప్పుడు చేప గాలానికి చిక్కిందని నిర్ధారణకు వస్తారు. తూమ్కీన మీసాలు మొలువని పిలగాడు గాలంసువ్వ పట్టుకొని నీల్లమీని బెండు మునుగాతేల గాభరా పడిపోతండు... (కొలిమి.:82)

బెజ్వాడ: నా. = విజయవాడ. ఖమ్మం రైల్వేస్టేషన్ల బెజ్వాడకు పొయ్యే రైళ్ళన్నింటినీ ఆపేసినారు. (స.హై.:35)

బెట్టు: నా. = గట్టి పట్టు, పందెం. గిప్పుడు మనం గొట్టినమ్ మనల్ని గూడ ఎల్లగొట్టుడ్కాడ్కి అయితదొ ఏమో అయితెందేమన్నగానీ అందరు వొక్క బెట్టుమీనుండాలే. (కక్క:73)

బెడద: నా. = కష్టం. దేవుండ్లకు కూడా ప్రత్యేక రాష్ట్రం బెడద తప్పలేదు. (స.హై.:61)

బెత్తారం: నా. = గురువారం. బెత్తారం రానే వచ్చింది పొద్దుగాల ఎన్మిద్గొట్టింది. (కక్క:8)

బెత్తాలు: నా. = దండాలు, కర్రలు. సమ్మె సందర్భంగ అతను వందేమాతరం నినాదం ఇచ్చినందుకు నైజాం పోలీసులు అతడిని బెత్తాలతో కొట్టసాగినారు. (స.హై.:57)

బెత్తెడు: నా. = పరిమాణ మూకం, నాలుగు ఈంచులతో సమానం, అరచేతిలో సగం. గా బెత్తెడు జాగమ్మికాపోని బాగ్గట్టి పోరదు నే బొయ్యి మావోల్ల ఇంటికాడ బత్తమయ్యా. (కక్క:14)

బెత్రి: అన్య.నా. = బాగ, చక్కగ. ఆడ్కి బొయ్యొచ్చిన్నే! నీకు మర్వానం తోలిచ్చె ఊర్కి! కొండయ్య మడ్సి మంచోడెగదె ఇప్పడ్నించి నాకయ్యయితడు బలె బెత్రిన్నుండు. (కక్క:25)

బెదురు గొడ్డు: నా. = బెదిరిపోయిన పశువు. బాలమల్లు ఎనుకకెనుకకు సూసిండు బెదురుగొడ్డోలె... (కొలిమి.:177)

బెద్రియ్యాలె: క్రి. = భయపెట్టాలి. ఎన్నడైన మాదిగోల్లను కచ్చీర్లకు బట్టియెద్దని కండ్లతోటి బెద్రియ్యాలనేది! (కక్క:86)

బెబ్బెరబుడ్లలు: నా. = ధాన్యాలలో ఒక రకం. బెబ్బెరబుడ్లలు తిన్నంక కొంచెం తక్కవయినది. రొమ్ముల నొప్పి అట్లనే ఉంది. (ము.ప.:117)

బెర: నా. = గీత. మాయిచేతుబట్టి గదలెక్క ఊపుకుంట శిద్దమైన ఇగరండ్రి. ఇద్దం జేద్దామని బెరగీశిండు. (కక్క:111)

బెల్లపు మాటలు: నా. = తీపి మాటలు చెప్పి. బెల్లపు మాటలు సెప్పి, మల్ల మొఖమన్న సూడక పోయిరి... (కొలిమి.:99)

బెస్త: నా. = ఒక కులం, చేపలు పట్టేవారు. బెస్త దుర్గ మంగలి నర్సా! మేర రామంతులు! సాలె ముత్తా! బంట్రాము! గౌండ్ల సాయన్న! సాకలి కిస్ట! వొడ్డరిద్దా! ఇంకెవ్వలుంటె గాల్లగ్గొడ జెప్పండ్రి. (కక్క:67)

బేకార్: అన్య.నా. = ఫలరహితం, నిరుపయోగం. దినమంతా సోమరిగ గడపటం, టైంపాస్ కోసం గ్రాండ్ హోటల్ల బేకార్‌గ కూచుని చాలు తాగుకుంట, బిర్యానీలు తినుకుంట, పాన్ సిగరెట్లతోటి కాలం వెళ్ళబుచ్చే వాళ్ళే ఖాన్‌జాద్‌లు. (స.హై.:69)

బేకూఫ్: అన్య.నా. = 'బేవఖూబ్' అనేది ఉర్దూ మూలం. దీనికి మూర్ఖుడు అని అర్థం. అబే బేకూఫ్... ఈ జంగల్ నీ తాతదా. (అడవి:64)

బేఖాతరు: అన్య.నా. = లెక్కచేయనితనం. వైస్ చాన్సలర్ హెచ్చరికలను బేఖాతరు చేసినారు. (స.హై.:51)

బేఖుసూర్: అన్య.నా. = నిర్దోషి. ముల్జిమ్‌ను బేఖుసూర్‌గా భావించి రిహా చేస్తున్నం అని తీర్పు ఇచ్చాడు. (చి.దే.:77)

బేగరి: నా. = బొందలు తవ్వే వృత్తి కలవారు (కాటి కాపరి). బేగరి పని (సుంకరి) బొందలు తొవ్వుతరు పీన్గెను బొందబెట్టి నంక తలగొర్గి తిప్పుతున్న కుండకు సుట్టుకో పొక్క గొడ్తడు. (కక్క:35)

బేజారయిపోయి: క్రి. = విసిగిపోయి, నీరసించి, బెదిరిపోయి. గిప్పుడుసుత పంచారు అంతుబట్టక పడేపిడుగు ఎవని మీన పడ్తదోనని ఎవలకాల్లే బేజారయిపోయి ఆదుర్దగ పులితోలు కుర్సికెల్లి సూసుకుంట ఆల్లండ్లాల్లే మల్ల గుల్లాలు పడ్తండ్రు... (కొలిమి.:90)

బేటీ: అన్య.నా. = కూతురు, బిడ్డ. బేటీ కొన్నిరోజుల కోసం ఏదైనా దర్గాకు వెళ్ళి వద్దామా అని అమ్మా అమ్మమ్మా అడిగినారు. (స.హై.:191)

బేడ: నా. = ఒకప్పటి పైసలు.... లైసెన్సుకూలి చేతిలో బేడపెడ్తే అది పారేసినంతపని చేసి ఆడ ఆయనేదో అన్నాడు. (చి.దే.:40)

బేత్తిరి: నా. = బాగుండటం. కంచెంత ఆకిలి పెద్ద మాద్గిర్కం సంసారం బేత్తిరిగుంది. (కక్క:23)

బేపారం: నా. = వ్యాపారం. నా బేపారానికేంది! ఏదో సాగుతనే వుంది. (అడవి:31)

బేఫికరే: అన్య.నా. = చీకుచింతా లేకుండటం. పడే పిడుగు మనమీన కానంత వరకు బేఫికరే... (కొలిమి.:127)

బేరగాడు: నా. = వ్యాపారి. సెంద్రయ్య వాని దిక్కుకు సూడలే. బేరగాడు పోయిండు. (ము.ప.:152)

బేరెడాకులు: నా. = ఎడ్ల మెడ పట్టీ. రానే వచ్చింది బండి పోలు కింద సిపాయి కర్రలు దొడ్గి ఎడ్లగంగడోల్ల కింద బేరెడాకులు ఇప్పి గింతగడ్డేసి కట్టేసిండు కక్కడు. (కక్క:23)

బేలతనం: నా. = అమాయకత్వం, పిరికితనం. ఆమె కళ్ళలో దీనత్వం, తప్పుచేసి పట్టుబడిన బేలతనం, ఉబలాటం కలబోసుకున్నై. (ఆ.పి.:142)

బేవకూఫ్: అన్య.నా. = తెలివితక్కువ గాడిద. అభే బేవకూఫ్ కండువెంద్కురావాన్కి, నికాల్‌దేవ్ అని ఆదేశిస్తే పోలీసు అదికాస్తా లాగేసి ఒంటిమీదనుంచే పగ్గంవేసి కట్టేశాడు. (చి.దే.:67)

బేహారి: అన్య.నా. = వ్యాపారి. పక్కన ఫుట్‌పాత్ మీద పాత నాణాలు అమ్ముకునే బేహారి ఒకడు కూర్చున్నడు. (స.హై.:114)

బేహోష్: అన్య.క్రి. = స్పృహ తప్పడం. కండ్లు గిరగిరా తిరిగి నేలపై పడి బేహోష్ అయిపోయినాడు. (స.హై.:102)

బైండ్లోళ్ళు: నా. = హరిజనుల పురోహితులు, పంబాలవాళ్ళు. బైండ్లోళ్ళు రక్తాలు చిందేలాగ కొరడాలతో ఒళ్ళంతా కొట్టుకుంట. (స.హై.:156)

బైట: నా. = బయట/వెలుపల. బైటినుండి ఉన్న మెట్లెక్కి గదిలో ప్రవేశించాడు పాణి. (చి.దే.:15)

బైలెల్లు: క్రి. = బయలుదేరు. నాశ్నగాల మొచ్చినట్టుంది వొత్తగని పా! అని బైలెల్లిండు. రచ్చబండకాడికి వొచ్చి ఉర్కుడు మొదల్బెట్టిండు పకీరు తాత. (కక్క:71)

బొంకిచ్చి: క్రి. = బొంకియ్యడం. అబద్దపు మాటలాడి ఒప్పింపజేయడం. అది జేత్తది ఇది జేత్తదని ఊదరగొట్టి బొంకిచ్చి, బోర్లేసి...నానబడగొట్టి... (కొలిమి.:57)

బొంగు: నా. = వెదురు బొంగు. మరి తడకలల్లతందుకు బొంగు ఎక్కడిదిరా. (అడవి:73)

బొంగులు: నా. = మురమురాలు, పేలాలు అనే అర్థాలతో పాటు పైపులు అనే సందర్భార్థం కూడా ఉంది. ఔనయ్య గ ఇంజన, బొంగులు ఇంటికన్న పీక్కరారాదు... (కొలిమి.:124)

బొండిగ: నా. = గొంతు, కంఠం. దొర బొండిగ ఎవలో పిసికి మాటెల్లకుంట సేసినట్టుగ... (కొలిమి.:97)

బొందపెట్టి: క్రి. = సమాధి చేసి. ఒక మొగపిల్లాడ్ని, ఇద్దరు ఆడపిల్లలను బొందపెట్టి రావాల్సి వచ్చింది. (స.హై.:84)

బొందలగడ్డ: నా. = స్మశానం. ఇల్లు ఇల్లంతా బొందలగడ్డ తీర్గున్నది. (కొలిమి.:134)

బొక్క: నా. = ఎముక (రంధ్రం). బొక్క ముదిర్నోనివైనవ్! గీ దున్నుకం నీ మీదేసుకొని సేత సెయ్య బట్కె నాటుబడె. (కక్క:30)

బొక్కబోర్ల: నా. = రొమ్ముభాగం కిందివైపుగా ఉండేటట్లూ పడటం. టికెట్ కలెక్టర్ చెకింగ్ కోసం రైలు పెట్టెలకు రాంగనే కదులుతున్న రైలు నుండి ప్లాట్‌ఫామ్ మీదికి దుంకి కింద బొక్కబోర్ల పడి చాల సార్లు దెబ్బలు తగిలించుకున్నడు. (స.హై.:144)

బొక్కెన: నా. = మోటకొట్టే సమయంలో వాడే వస్తువు. బావిలో లేదా చెరువులో నీటిని దీనితోనే తోడి కాలువలలోకి పోస్తారు. (కొలిమి.:54)

బొగడ: నా. = ఎత్తైన ప్రదేశము. ఒక బొగడ మీద అందరూ సమావేశమయ్యారు. (అడవి:130)

బొగిడి: నా. = మగ్గం నేయటంలో రకాలు. అండ్ల ఒకటి పింజెర మొగ్గం. బొగిడి, లాయిరి, పువ్వు, పిందె, నమిలి ఆంస ఏ నమోనన్నగాని దానిమీద మంచిగ వడ్తయి. (ము.ప.:135)

బొచ్చు: నా. = వెంట్రుకలు. మంగలాయ్న సవురం జేత్తే మా బొచ్చు మేమే పారేసుకోవాలే. అట్లనే అన్ని కులాలు తిమిస్కారం జేసినయ్. (కక్క:122)

బొచ్చెడు: నా. = చాలా, పెద్ద మొత్తం. వోరారి రామా! జప్న తిని రా గీడ బొచ్చెడు పనుంది రాకపొయ్యేవు గట్లా. (కక్క:89)

బొటమెనేలు: నా. = బొటనవేలు. నర్సింహం ఎడంసేతి బొటమెనేలు ముద్దెర కాయిదం మీన పడ్డది... (కొలిమి.:145)

బొడిపెలు: నా. = శరీరంలో ఎక్కడైనా దెబ్బ తగిలినపుడు ఎత్తుగా పొంగుతుంది. ఆమె నొసటికి దెబ్బ తగిలి బొడిపెలు వచ్చినై. (స.హై.:83)

బొత్త: నా. = కడుపు. షావుకారి రామలింగం బొత్తకదులంగ నవ్విండు, పదారు పండ్లు ఎల్లబెట్టి. (కొలిమి.:91)

బొత్తి: నా. = కట్ట. ఆ తమలపాకుల బొత్తిపై ఒక ఖైంచీ– కత్తెర కూడ ఉండేది. (స.హై.: 42)

బొమ్మెడాకు: నా. = ఒక రకమైన ఆకు. బొక్కిన సంకనేస్కోని బాయి బాయ్కి దిర్గి మోట బొక్కిన తొండాలు కజమార్లు గుట్టి ఊల్లె సూదరోల్లకు పటేల్లకు దొరలకు కిర్ర సెప్పులు దొర్సాన్లకు బొమ్మెడాకోలె సెప్పులు నడ్క నేర్సిన పిల్లలకు బొమ్మ సెప్పులు గుట్టాలె. (కక్క:47)

బొయ్‌న: నా. = గాలి వీస్తున్నప్పుడు వెలువడే ధ్వనికి అనుకరణం. తాళ్ళల్ల పైరగాలి బొయ్‌న రొద సేత్తంది. (కొలిమి.:97)

బొయ్యారం: నా. = గుహ లాంటి లోయ. ఆడగూడ సివుని మొక్కుకుంటరు. ఆడికెల్లి లొద్దిలోయకు పోయి, ఆడగూడ సివునిమొక్కుకుంటరు. ఆడికెల్లి నల్లమలలల్ల సిర్సెయిలంకు బొయ్యారం లంగ తొవ్వున్నది. (ము.ప.:55)

బొర్లిస్తం: క్రి. = పొర్లిస్తాం. నిజం జెప్పకపోతే నిప్పులమీద బొర్లిస్తం. (ఆ.పి.:44)

బోచర్ల: నా. = నీటిపంపు చిమ్మే ప్రాంతం. పీర్గాడు తాళ్ళల్లకు బొయ్యి కల్లు పట్వదెచ్చిండు వంటల్గిట్లొండి పటేల్లేన్ది జూసి బాయిల ఈతగొట్టి బోచర్ల తానం జేసిండ్రు. (కక్క:4)

బోటీ: అన్య.నా. = పేగులు. పాయా రోటీ బోటీ బిర్యానీల పరిమళాల ఆఘ్రాణింపులు. (స.హై.:66)

బోడగ: నా. = ఏమీ లేకుండా. పట్టీల పేరుతోని మా ఇండ్లు బోడగజేసి, మా నెత్తురు తాగే మీరు దొంగలు గాకుంటే ఏంది మరి (అడవి:135)

బోయి: నా. = పల్లకి మోసేవాడు. వీసమెత్తు కష్టం కలగకుండా బోయీలు, బిస్తీలు, నౌకర్లు, మేనాలు, గుర్రపు బగ్గీలు, షామియానా గుడారాలు, ఆహార పదార్థాలు. దినుసులు, దుస్తులు, మందులతో సహా ఆ యాత్రను పకడ్బందీగా రూపొందించినాడు. (స.హై.:192)

బోరింగు: అన్య.నా. = చేతిపంపు. ఎవరన్నా కొట్లాటకు దిగితే సెగబట్టి గుంజి బోరింగు పైపుకు గుద్దుతదట. (ఆ.పి.:63)

బోర్లవడిన: క్రి. = మోసపోయిన. ఒకసారి నీ మాటినక బోర్లవడిన. (ఆ.పి.:75)

బోలోట్లు: అన్య.నా. = పెద్ద పెద్ద నట్లు. వీటిని ఇంజన మొదలైనవి బిగించటానికి వాడతారు. లోపట కూకుండబెట్టిన బోలోట్లు తప్ప ఏమిలేదు. (కొలిమి.:125)

బోశిడ్కె: నా. = ఒక తిట్టు విశేషం. పో బోశిడ్కె నీ దున్నపోతు మొకముల్నా... (కక్క:12)

బోసత్తు: క్రి. = పోసి వచ్చేదాన్ని. దమ్ముగాసిన దోసెడు దుమ్ము ఆనిమీన ఆనికుర్సిమీన బోసత్తు... (కొలిమి.:100)

బోసినోరు: నా. = పళ్ళు ఊడిపోయిన నోరు. తాత నవ్వుతూంటే బోసినోరు సగమే తెరుచుకుంది. (ఆ.పి.:09)

భగ భగ మంటలు: నా. = పెద్ద మంటలు. బూతాలంబన మహా క్యాతికెక్కిన సూర/క్యాతిని ముల్లోక రాచ్చస రాజుడరా/భగ భగ మంటలు బంతుల్లు దిర్గంగా. (కక్క:104, 105)

భద్రం: నా. = జాగ్రత్త. భద్రంరా బాపూ! అని వెనుక నుండి హెచ్చరిస్తున్నడు బాపు. (స.హై.:44)

భరోస: అన్య.నా. = ధీమా. అన్ని సబ్జక్టులు అర్థం కాకున్న బట్టీ పెట్టి గండం గట్టెక్కవచ్చన్న భరోసాతోటి కాలేజీ రోజుల్ని నిష్క్రియాపరంగ, నిరాసక్తంగ గడుపుతున్నడు. (స.హై.:03)

భళ్ళుభళ్ళున: నా. = ధ్వన్యనుకరణ పదం. బస్సు అద్దాలు భళ్ళుభళ్ళున బద్దలైపోతుంటే ఏదో తెలియని తృప్తి, ఆనందం. (స.హై.:15)

భూచక్రం గడ్డలు: నా. = భూమిలో దొరికే ఒక రకమైన వేర్లు. దీనిలో కాండభాగం అధికం. వీటిని తవ్వితీసి తింటారు. తీగమోదు గడ్డలు, ఎర్రసెన్న గడ్డలు, భూచక్రం గడ్డలు తిన్నారు. (అడవి:152)

భూదేవర: నా. = భూదేవత. తల్లీ ! భూదేవర ! నీకడుపున్నే పుట్టి, నీ కదుపుల్నే కలిసిపోతమ్. (కొలిమి.:60)

భృకుటి: నా. = కనుబొమ్మలు. కేశవరావు భృకుటి పీటముడేసుకుంది. (ఆ.పి.:104)
మంకు: నా. = మొండి తనం. ఆకలై ఆడు మంకు జేస్తుండొచ్చు అల్లమ్మకు నేంజెప్తలే పొద్దుగాల లేపి దోలమని" అన్ని గొడ్తుంటే ఇడిపిచ్చి. (కక్క:11)
మంగముండ్లల్ల: నా. = నాకు మంగముండ్లల్ల లేత పాదాలుంచినంత బాధైంది. (ఆ.పి.:74)
మంగళం పెంక: నా. = ఏవైనా ధాన్యాలు వేయించడానికి ఉపయోగించే పగిలిన కుండ. పండ్లు పటపట కొర్కుతుంటె మంటమీది మంగళం పెంకల కలేగిన చింత గింజపగిల్నట్టు మాట మాటకు నిప్పు మిరుగుడు కండ్లల్ల బడె. (కక్క:9)
మంగాకే దేవ్: అన్య. = తెప్పించి యివ్వు. నీతాన లేకుంటే మంగాకే దేవ్. (చి.దే.:66)
మంచె: నా. = మొక్కజొన్న, జొన్నచేను మొదలగుచోట్ల కూర్చోటానికై యెత్తుగా వేసే చప్పరం లాంటి పందిరి. నర్సింహం మంచెల మోకాల్లు దొక్కల కిగ్గుకొని ముదుసుకొని పన్నడు. (కొలిమి.:97)
మంజేరు: నా. = బోదకాలు, లావాటి. ఎంకిలంజె మన్నుదిన్న మంజేరు గున్నోలె సప్పుడు సేయవేంది (కొలిమి.:92)
మంట్ల: నా. = మంటల. ఇది మన పరువు మంట్ల గలిపిందత్తా! (ఆ.పి.:140)
మంట్లెగలిపె: క్రి. = మట్టిలో కలిపాడు అనే సాధారణ అర్థంతో పాటు చంపాడు అనే ధ్వన్యార్థం కూడా ఉంది. (కొలిమి.:84)
మండె: క్రి. = మందు, కాలు. ఏంమ్లే తాత ఉంటగని యిత్తనపొద్లు మండెగుట్టాలేపు. (కక్క:40)
మందబలం: వి. = మంది ఎక్కువగా ఉంటే ఏర్పడే శక్తి, సంఖ్యాబలం. ఆడు మందబలం సూసుకొని కుక్కమొరిగినట్టు దొరబలం సూసుకొనే మీదెగబడె. (కొలిమి.:76)
మందలించిన: క్రి. = బెదిరించిన. ఎమ్మీవోను మందలించి మీ ట్రాన్స్‌ఫరార్డర్ కాన్సిల్ చేయించిన (ఆ.పి.:47)
మందుల కూడు: నా. = రసాయనాల తిండి. గియ్యాల రేపట్ల ఏముంది మందులకూడు దినిసెట్టు పెర్గినట్టు పెర్గొత్తున్నరు ఎయ్యాలకైందట అడ్విల. (కక్క:36)
మందోట: నా. = మన తోట. గుడికాడినుంచి అడివిలకు తొవ్వ. తొవ్వ పక్కన్నే మందోట. (కొలిమి.:72)
మకరకుందనాలు: నా. = చెవులకు పెట్టుకునే ఆభరణాలు. "చెవుల మకరకుందనాలు తళుక్కుమన్నై" "గిర్నీలో పంజేసే వర్కరేమో!" (ఆ.పి.:11)
మక్కకంకికున్నెలు: వి. = మొక్కజొన్నలు ఒలిచాక మిగిలింది, పిడక. ఆడాడ మాడిన మక్కకంకి కున్నెలు ఉన్నయ్. (కొలిమి.:125)
మక్కగడ్క: నా. = ఇది ఒకరకమైన ఆహార పదార్థం. దీనిని, మక్కజొన్నల్ని రోకల్లతో దంచి, మెత్తగా ఉడుకబెట్టి తింటారు. మక్కగడ్కదిని మదమెక్కింది బంచత్. (కొలిమి.:91)
మక్కిన: క్రి. = మాగిన, పండిన. మక్కినంక బూమిని సద్ను జేస్నట్టుతోల్ను పంట లెక్క మంచిగ జెయ్యాలెగుంజకు నిల్వెత్తు తొండం ఏలాద గట్టి తిత్తిల మల్ల గంగెడ్డెక్క కద్పు నింపాలె. (కక్క:47)

మక్త గింజలు: నా. = కౌలు గింజలు. నాపాలు బూమి సుత మునాఫకు మక్త గింజలు ఇగిస్తనంటడు. (చి.దే.:17)

మగన్ని: నా. = భర్తను. నా బిడ్డ సేతులు ఇప్పటిసంది మొద్దుబార్తయి కద! అట్లెట్ల సెయ్యనిస్త అంటడిగిందామె మగన్ని. (ము.ప.:28)

మజాక్: అన్య.నా. = పరిహాసం/సరదా. శాలీబండా చడావ్ మీద సైకిల్ తొక్కడమంటే మజాక్ కాదు. (స.హై.:63

మజ్జెతుగ: నా. = మధ్దతుగ. బొత్తోనికి మజ్జెతుగ ఏందన్న సెప్పుదామనుకున్నడు. (కొలిమి.:138)

మజ్జెన: నా. = మధ్యలో. మల్ల కమురు మజ్జెన గాజు దీపాలున్నయ్. (కొలిమి.:79)

మజ్జెమజ్జె: నా. = మధ్య మధ్యలో. ఆదే మజ్జె మజ్జె అటూ యిటూ అని సైగలు సేత్తండు. (కొలిమి.:55)

మట్టెలు: నా. = కాలి వేలి రింగులు. ఆడ్కి అయ్యొచ్చిందు పుత్తె దెచ్చిందు మట్టెలు గాజ్లు మనకు నా అన్నోల్లు ఎవ్వరు లేరు అందరు తిరిష్కారం జేసినోల్లె గీ కార్యాన్కి ఎవ్వలు రారు. (కక్క:25)

మట్లెగల్సిపోవడం: క్రి. = వృధా కావడం. నూరెకురాల మిరుపతోట మట్లెగల్సి పోతుండే... (కొలిమి.:110)

మడికట: నా. = వరిపంటకు అనుకూలమైన పంటభూమి. కొరిజీవునంతోని బతుకుతన్న గీ ఈదుల మడికట్ల దున్నుతానుర నేను (కొలిమి.:153)

మడిమెలు: నా. = కాలి మెడిమ. కయిలికోడె సుంకరోని మడిమెలు దొక్కింది. (కొలిమి.:83)

మదుగూ: నా. = పిండి వంట. స్వామి అమ్మ శనగపిండితోటి డబ్బాలకొద్ది మదుగూలు చేసేది. (స.హై.:85)

మద్సకరా: క్రి =మడత పెట్టి తీసుకుని రా. మద్తనబుట్నోల్లను మద్సకరా! ఎద్రుగాల్ల బుట్నోల్లను ఎదుర్కరా! (కక్క:1)

మతి: నా. = మనసు. మతిల గీ పోర్గాండ్లు ఎక్కడ్డిర్గుతుండ్రో అసలే గియ్యాల పస్ల పండ్గాయె పస్ల పండ్గంటె సిన్నసన్న మాటలా. (కక్క:3)

మతికచ్చి: క్రి. = గుర్తుకొచ్చి. పట్వారి మతికచ్చి నర్సింహం పట్వారింటి మొఖాన నడిసిండు. (కొలిమి.:68)

మత్లబు: అన్య.నా. = సమాచారం. అయ్యో! ముసలవ్వకి జీవిగంజి బొయ్యనాన్నోల్లు ఎవల్లేక పాయిరి మత్లబన్నా జేద్దామని ఊరు బిచ్చెమయ్యను కలెమ్మకాడ్కి బంపించిండ్రు. (కక్క:3)

మదం: నా. = కొవ్వు తగ్గించకుంటె. మాట విననితనాన్ని తొలగించకుంటె. నీ మదమంచకుంటె రెడ్డోని కడుపున్నే పుట్టలేదురా. (కొలిమి.:81)

మదద్: అన్య.నా. = సహాయం, తోడు. అక్కడ కొంత మంది హిందూ సేఠ్‌లు, షావుకార్లు ఈ ఇంక్విలాబ్‌కు మదద్ చేస్తున్నరట. (స.హై.:214)

మదర: నా. = బడి, పాఠశాల. సర్కారుతో మదర్స పెట్టించినం. (చి.దే.:26)

మద్యోర్తి: నా. = మధ్యవర్తి. ఇంట్కి బొయి మద్యోర్తి పకీరుతాతను బిల్సుకొని ఉగాదెల్లిన మూడ్రోజులకే దొరొని జీతాన్కి ఎక్కేటట్టు తాత్తోటి మాట్లాడిండు కక్కదు. (కక్క:31)
మనండ్ల మనమే: సర్వ. = మనలో మనమే. మనండ్ల మనమే లంజలం. (కొలిమి.:95)
మనసంతా దేవినట్టయి పోయింది: క్రి. = అత్యంత బాధ కలిగినప్పుడు కలిగే మనోవ్యధ. ఒకానొక శరీర ధర్మ క్రియ. మనసంతా దేవినట్టయి పోయింది. (కొలిమి.:101)
మనాద: నా. = ప్రేమ, మనసు. మామీన మనాదే మర్సిండాడని సెప్పుకుంట సెప్పుకుంటనే కొనూపిర్కి బొయ్యింది ముసల్ది అయ్యమ్మ. (కక్క:3)
మనుబోతు: నా. = ఒకజాతి మగజింక. అడవికి వేటకు వెళ్ళి మనుబోతును కొట్టి తెచ్చాదు. (చి.దే.:16)
మనువు: నా. = పెళ్ళి. మనువు నిత్తెంలేదు, మా అవ్వను ఏకుల రాట్నం బంపుమన్నట్టున్నది పని వరుస... (కొలిమి.:109)
మనూర్లె: నా. = మన ఊళ్ళో. మనూర్లే దాంతోటి ఆడపిల్లలకెప్పుడో పెండ్లీలైపోయినై. (ఆ.పి.:58)
మనోండ్లల: సర్వ. = మన వాళ్ళలో. ఏన్గల లెక్క, మంచి బలంగుంటరు. వాండ్లల ఒక్క ఆడామె కూండెటి బలం మనోండ్లల నల్గురు మొగోండ్లకుగూడ ఉండది. ఆట్ల. (ము.ప.:56, 57)
మన్దేవత: నా. = మన దేవత. మన చెట్టుకింద మన్దేవత తట్టుపోశమ్మ సాచ్చంగ జర్గింది జర్గినట్టు జెప్పుంద్రి. (కక్క:19)
మన్నత్: అన్య. = ముడుపు. తొందరగ తన కొడుకు తిరిగి వస్తే 40 కిలోల బంగారంతో లంగర్ చేయించి వాటి ముక్కల్ని పేద ప్రజలకు పంచుతనని అల్లాకు మన్నత్ కట్టింది. (స.హై.:160)
మన్ను: నా. = మట్టి. నరాలుదేలిన పుల్లలసొంటి కాల్లకు మన్ను. (కొలిమి.:77)
మన్నుబుక్కి: క్రి. = మట్టి తిని. మన్నుబుక్కి మంచినీల్లు దాగకపొయినవ్. (కొలిమి.:134)
మన్నెం: నా. = ఒక కులానికి బహుమానంగా ఇచ్చే భూమి. మీకిచ్చిన మన్నెంబూమేదుందో దెచ్చుకోంరి గాబూమ్ని మాద్గోని బూమన్నరు! (కక్క:62)
మన్షిమాయి: నా. = జన్మ పేగు. మన్షిమాయి జంతువులకు దొర్కనిచ్చేది దురుగాలం. పల్గురాయి కొచ్చటిది చేతబట్కోని సాటుంగ కొంద్రోనివాగు తుమ్మచెట్టు మొదల్సాటుకు జేరి. (కక్క:112)
మబ్బు: నా. = సోమరితనం, నిద్ర మత్తు. నిద్రలేకుంట బోయింది ఇంగ మబ్బుబోయింది ఇంగ పాడుత పంతులు అని అన్నడు. (కక్క:105)
మయిల: నా. = మురికి, మైల. ఇక్కడ జూడు పక్క బట్టలు గూడ మయిల మయిల అయినయ్. (కక్క:95)
మరమరాలు: నా. = బొరుగులు, పేలాలు. సాధువులందరు మరమరాలు కొనుక్కొని, గడ్డాలు మీసాలు తమాషగ కదులుతుంటే వాటిని బుక్కుతున్నరు. (స.హై.:144)
మరాట్కి: సర్వ. = మరి వాటికి. మరాట్కి కాల్లొచ్చి నడ్సి పోయినాయే. (కక్క:52)
మరిగిండా: క్రి. = అలవాటయ్యాడా అయితే పాపన్న సుత తాగుడు మరిగిండా (కొలిమి.:115)
మరెట్ల: సర్వ. = మరి ఎలా. మరెట్లనె నాగతి కులం కులం వొక్కటంటర్గా మరి గిదేంది అని కక్కదు ఇసుక్కుండు. (కక్క:47)

మర్కోటేటికి: నా. = మరొక సంవత్సరం. గిట్ల అందుకపోయెటోడందుక పోంగ.. నర్సింహంకు మిగిలేది మర్కోటేటికి ఆశ ... (కొలిమి.:53)

మర్జి: నా. = ఇష్టం. రెడ్డి సాబె! ఆప్‌క మర్జి... (కొలిమి.:111)

మర్ది: నా. = భర్త తమ్ముడు. ఏదోలె! మామర్ది కొడ్కుగా ఎల్లయ్య పక్క పక్క ఆసామి దగ్గర జీతమున్నోళ్ళాయే పోరడు సిన్నోడు తోడై అన్కి ఆసరైతుండేమో. (కక్క:17)

మఱ్రి మఱ్రి: క్రి. = తిరిగి తిరిగి. నాత్రంత రొచ్చు గుంటల్ల, దోమలు కుట్టున్న గొడ్లు బజార్లల్ల లేగబొక్కల ఆఖరి సూపు సూసుకొని, ముడ్లునాకి, పాలిచ్చి, బుద్ధిగానెం సెప్పి, ఒర్లుకుంట, మఱ్రి మఱ్రి సూసుకుంట, దుమ్ము రేపుకుంట కంచెల్లకు నడుత్తన్నయ్... (కొలిమి.:51)

మఱ్రితాన: నా. = మఱ్రి చెట్టు దగ్గర. ఉయ్యాలవాడల ఊడల మఱ్రితాన సెయ్యి సెయ్యి కల్పి ఆడ్తున్నరు పిల్లలు, పిలగాండ్లు. (ము.ప.:9)

మఱ్రేత్తాం: క్రి. = మల్లేస్తాం, తిరుగబడతాం. కట్టంజేసి కత్తులయిపోయిన గీ రొండు రెక్కలే పబ్బతిపట్టే బదులు మఱ్రేత్తాం... (కొలిమి.:151)

మఱ్రోకు: నా. = మరుసటిరోజు. మఱ్రోజు బువ్వలు తినాలె గద! అందుకోసానికి ఏమి సేసిన్రుగదాంటె, బియ్యం, పప్పు, ఉప్పు గిట్ట అన్నిముల్లెలు గట్టుకొని పోయిన్రు. (ము.ప.:47)

మర్లబడ్డ: క్రి. = అడ్డం తిరుగు, నిరుపయోగం. ఆరేసిన బట్టలు దుబ్బసెల్కల్లు, సోయీ సొక్కా! నేలంత ఎవలిది/గబ్బుతికి మర్లబడ్డా బిడ్డ. (కక్క:99)

మర్లమర్ల: అవ్య. = మళ్ళీ మళ్ళీ. వెనకకు తిరిగి మర్లమర్ల చూసుకుంట స్వామి అమ్మాబాపులు బండి వెంబడి నడుస్తున్నరు. (స.హై.:90)

మర్సిపోను: క్రి. = మరిచిపోవటానికి. బాయిల బొక్కలిరుసుకునుడు. మల్ల గ తీట తిమ్మిర్లు మర్సిపోను గొంటికెలకచ్చె దనుక తాగుతరు. (కొలిమి.:114)

మలాము: నా. = గాయంపై పూసే లేపనం. ఆ సుస్వరాలు ఆమెకు లోపలి గాయాలకు మలామును పూస్తున్నాయి. (స.హై.:193)

మలాయీ: అన్య.నా. = మీగడ. జబర్దస్త్ మలాయీతో చార్ పౌనాలు. (స.హై.:70)

మలిగిండు: క్రి. = మల్లాడు, తిరిగాడు. మొఖంలేమి సూసిండో ఏమో మీదెయ్యబోతన్న సేతిని ఎనుక కిగ్గుకొని గిరుక్కున మలిగిండు. (కొలిమి.:80)

మలిగిపోయినయ్: క్రి. = ఆరిపోయాయి. ఇంతట్లకే కరంటు బుగ్గలు మలిగిపోయినయ్... (కొలిమి.:173)

మలుపుకొని: క్రి. = తిప్పుకొని. నర్సిమ్మసామి మీన్నుంచి సూపులు మలుపుకొని, మొఖంతిప్పి, కూలిపోయిన గుడి పడారి గోడలనుంచి సూసిండు... (కొలిమి.:73)

మల్పకరా: క్రి. = కొట్టుకురా. గిప్పుడే పసుల మల్పకరాన్పొయిండు. (కక్క:4)

మఱ్ల, మఱ్ల: అవ్య. = మళ్ళీ మళ్ళీ. 'యాదుంచుకో సిన్నదొరా!' అంట మఱ్ల మఱ్ల ముద్దువెట్టుకున్నది సెంద్రయ్యను. (ము.ప.:60)

మఱ్లకుంట: క్రి. = పక్కలకు సూపు మఱ్లకుంట, పోగు మీదనె కండ్లువెట్టి కండెలు వడ్తున్నది. (ము.ప.:26)

మర్రాలె: క్రి. = తిరుగాలె. లేలే! మేము జెల్ది ఎన్కకు మర్రాలె. మల్లెప్పుడన్న వస్తం! అన్నడు సెంద్రయ్య. (ము.ప.:60)

మల్లగిందట్ల: సర్వ. = మరలా ఇందులో. మల్ల గిందట్ల నాయమేంది అన్నాలెమేంది (కొలిమి.:67)

మల్లె బెద్దతొక్కుత: క్రి. = పొలంలో మట్టి పెద్దలను తొక్కుతూ. మల్లె బెద్దతొక్కుతూ...ఒరాన్ని ఒరం ఒయ్యారంగ మలుస్తూ చెప్పిండు కక్కడు. (కక్క:28)

మల్లెపువ్వసొంటి: నా. = మల్లెపువ్వు వంటి. సలువసేసిన మల్లెపువ్వసొంటి బట్టలు, పొగాకు సుట్టంతుకు నోట్లె తెల్లటి సికిలేటు. (కొలిమి.:75)

మల్లోరోజు: నా. = మరో రోజు. గాల్లతోటి పంచాదెందుకని మేం ఊకున్నమ్ గాల్లె మల్లోరోజు గొట్టాలని జూసింద్రు. ఎంతకనాల్లతోటి దెబ్బల్దినాలె మా పద్సుపోరగాల్లకు ఎంతజెప్పిన ఇన్లె. (కక్క:72)

మళ్ళా: అవ్య. = మళ్ళీ. ఇప్పుడు మళ్ళా చైతన్యం రావాల్సిన అవసరముంది. (ఆ.పి.:51)

మసలసాగాయి: క్రి. = గుర్తు వచ్చాయి. అతని మెదడులో ఏవేవో మసలసాగాయి. (చి.దే.:47)

మస్కూరు: అన్య.నా. = ఊరి కాపలా దారు. అమీన్సావ్ జీప్దిస్కోని రానే వొచ్చిండు రచ్చబండకాడ్కి. మస్కూరు నాజర్ని బిల్సి సర్పెంచును బిల్సకరా పో అన్జెప్పిండు. (కక్క:70)

మస్తి ఎగుర్దు: క్రి. = చాలా ఎగరడం, దుంకడం. ఊరేగింపుని జూస్న పటేల్లు సూదరోల్లను బిల్సిగాల్లకు కసి నూర్పోసి జూస్నార్ర మాద్గలంజకొడ్కల మస్తి ఎగుర్దు జూడు రచ్చబండకాడ మనం గన్క గిట్టనె ఊకుంటె ఊల్లె మనల్ని ఉండనియ్యరు. (కక్క:66)

మస్తు మాట్ల: నా. = చాలా సార్లు. అవ్... మస్తు మాట్ల అస్తయి. (అడవి:35)

మస్తు: అన్య.వి. = చాలా. ఈడికెల్లి మస్తు దూరమా ఇంద్రవెల్లి అడిగాడు. (అడవి:25)

మస్తుగుంది: క్రి. = చాలా బాగుంది. అబ్బ... ఈ చీర మస్తుగుంది (ఆ.పి.:132)

మస్తెక్కిందిరా: క్రి. = కల్లు నెత్తిమీదకు ఎక్కడం. నీయక్క నీకు మస్తెక్కిందిరా (కొలిమి.:57)

మస్నవీలు: అన్య.నా. = ప్రేమకవితలు. పర్షియన్ భాషలో అతను వినిపించే మస్నవీల్లు వాహ్వాలను అందుకునేది. (స.హై.:174)

మస్రూపుండి: అన్య.క్రి. = నిమగ్నమై ఉండండి. సర్లేగాని ఇంతజాముల్ల మస్రూపుండి మర్చిన...నువ్వీడికేం పనిమీదొచ్చినవ్, నన్నేం చేయమంటవ్. (చి.దే.:19)

మస్సి: వి. = నల్లని. అటు ఇటు కూలికి బోను కొన్ని దినాలు గడ్సినయ్. ఇంటెన్కకు బోయిన కక్కడు లస్మక్క గీ గోడకు మస్సిగీతలు గీసినవేందే. (కక్క:102)

మా కడుపుల మన్నుగొట్టకండి: క్రి. = తినే కంచాన్ని లాక్కోకండి, నోటికాడి ముద్దను లాక్కోకండి. అని చెప్పాల్సిన సందర్భంలో ఈ పలుకుబడిని వాడుతారు. మా పిల్లల నోట్ల మన్ను గొట్టకుండ్లి మా కడుపుల మన్నుకొడితె ఏమస్తది మీకు (అడవి:76)

మా తరం గాదు: క్రి. = మా వశం కాదు, మాకు సాధ్యం కాదు. అని చెప్పటానికి వాడే పలుకుబడి. మేం పదిమందిమి దాన్ని జేసుడు మా తరం గాదు. (అడవి:66)

మాంమ్లు: అన్య.నా. = పని, శిస్తు. గిన్ని జెప్గాని మావూరి పటేలు మాకు మాంమ్లు గట్కోబోయేది గంద్కనె గాల్లు అన్గిమన్గి ఉండె గిప్పుడు రా(నాను మాంమ్లు సర్కార్గట్టాలని కొత్త పద్దతొచ్చె!. (కక్క:82)

మాకు: నా. = చెట్టు, మాకు. కట్టాలు మనుషులకు కాక మాకుల కత్తయా! (కొలిమి.:99)

మాగిన: క్రి. = మగ్గిన. ఇంటరుగుమీన మాగిన తట్టుకుర్సీలు ఖాళీగ బోసిగ ఉన్నయ్. (కొలిమి.:64)

మాఘిల: నా. = చలికాలంలో, మాఘమాసంలో. గిప్పుడేం జూసినవ్, మాఘిలనైతే ఒక్కోసారి పెద్ద పులే బండికి అడ్డమైతది. (అడవి:34)

మాటత్తది: క్రి. = మాట (తిట్లు) పడాల్సి వస్తది. మీదేంబోయింది. నాకు మాటత్తది. (కొలిమి.:55)

మాటెల్లకుంట: క్రి. = మాట నోరుదాటి రాకుండా. దొర బొండిగ ఎవలో పిసికి మాటెల్లకుంట సేసినట్టుగ... (కొలిమి.:97)

మాట్లాడంగ: క్రి. = మాట్లాడుతూ ఉండగా. నర్సింహం గిట్ల మాట్లాడంగ ఎప్పుడినని పాలేరోల్లు భీరిపోయి సూసుకుంట నిలబడి పోయిండ్రు. (కొలిమి.:57)

మాద: నా. = నడినెత్తి, పుర్రె పై భాగం. చిన్న పిల్లలకు తల భాగంలో ప్రతిరోజూ నూనెతో మర్దన చేసే భాగం. మాదకు సమరులేక పదిదినాల పసిగుడ్డు పోరదు సావుకేకలుజ్ బెద్తండు. (కొలిమి.:150)

మాడ్కాయ తాలం: నా. = మామిడికాయ వంటి ఆకారం గల తాళం. కక్కన్కి కలబడ్డది దిగ్గున లేసి పక్కబట్టలు దుల్పి మొకం మీన నీల్లు జల్లుకొని తువ్వాల నెత్తికి కట్టె సేతుల బట్కొని గొంగడి శింపు మీనేస్కొని తలుపు బెట్టి దాన్కి మాడ్కాయ తాలమేసి పటేలు బాయికాడ్కి బయల్దేరిండు. (కక్క:26)

మాడ్పుమొహంతో: నా. = అలిగిన ముఖంతో. మాడ్పుమొహంతో వెనక సీట్లో కూచున్నాడు. (ఆ.పి.:46)

మాదికాడకట్టంత: నా. = మాదిగ వాడ అంతా, మాదిగ వీధి మొత్తం. నీల్లకాడ్కి రానిస్తలేరు ఇంగులాన్కి రానిస్తలేరు మాదిగాడకట్టంత ఏరుబడ్డది. (కక్క:22)

మాదెర్సోదు: అన్య.నా. = అసభ్యకరమైన తిట్టు. మాదెర్సోదు ఏదో పోనియ్యని ఊకుంటె లంజకొడుక్కు పెయిమీన ముల్లుబెరిగింది. (కొలిమి.:122)

మాద్గిర్కం తేగం: నా. = మాదిగ వృత్తి. తాతను జూసిన కక్కడు దగ్గర్కి వొచ్చి సెప్పులు గుట్ట నేర్పితివి డప్పులు గొట్ట నేర్పితివి ఇగ మాద్గిర్కం తేగం గురించి జెప్పు తాత. (కక్క:34 )

మానాలు: నా. = సిగ్గు ఎగ్గు, ఆత్మాభిమానం, ఆత్మగౌరవం. మానాలు లేవు... (కొలిమి.:126)

మానిక్కం: నా. = మాణిక్యం. లోకంలో మంచి మనస్సు గలవారిని మాణిక్యంతో పోల్చడం పరిపాటి. అవునె పోరదు సూత్తె మానిక్కమనుకో... (కొలిమి.:118)

మానెడు: నా. = పెద్దబుట్ట, గంప. అయ్యి సుత ఆడిదానికి మానెడు, మొగోనికి ఆరుసోల్లు... (కొలిమి.:151)

మాన్క: నా. = రెండు తవ్వలు, రెండు కిలోలు/సేర్లు. పాత కొత్త సెప్పులకు గల్పి పదేను మాన్కలు (ముప్పై సేర్లు). (కక్క:34)

మాపటించి: నా. = సాయంత్రం వేళ. నిన్న మాపటించి ఊర సెరువు తూముకాడ... దొర గల్సిండు. (కొలిమి.:101)

మాపట్యాల్లదాంక: నా. = రాత్రి అయ్యేసరికి. నేను రేపు మాపట్యాల్లదాంక అస్త. (అడవి:98)
మాప్‌జెయ్యి: అన్య.క్రి. = మన్నించు. ఇక మాపిజెయ్ మమ్మల్ని. (అడవి:63)
మామిడిగున్నలు: నా. = మామిడి చెట్లు. చూట్టూ మామిడి గున్నలు. (ఆ.పి.:18)
మామ్లాలు: అన్య. = వ్యాపారం, పరస్పర ఒప్పందం. వాళ్ళు కల్లు మామ్లాలు పద్తరంట. (స.హై.:49)
మాయామె: సర్వ. = మా ఆవిడ, నా భార్య. మాయామె ఒద్దన్నాగూడ కయ్యంజేసి పెట్టిన. (కక్క:28)
మాయి ముంత: నా. = పాల కుండ. ఓర్నీయవ్వ తుర్కోలైతే గాల్ల మాయి ముంతలీడ లేవ (కక్క:62)
మాయి: నా. = మావి. మూడులోకాలు మాయి అని రాచ్చసులు కాదు మాయి అని ఇంద్రాద్రి దేవ్తతలు గట్లగట్లనే కతవుంటది. (కక్క:100)
మాయి: నా. = పశువు ప్రసవించిన తర్వాత వెలువడే జిగురు లాంటి పదార్థం. దీనిని ఎవరూ తొక్కని ప్రదేశంలో పడవేస్తారు. (కొలిమి.:87)
మారాజువు: వి. = మహారాజువు. నేకేంది మారాజువు. (కొలిమి.:72)
మారుదండం: వి. = ప్రతి దండం, తిరుగు దండం. దొర మారుదండం బెట్టకుంటనే కూకున్న ఊరి పెద్దలను పారసూసిండు. (కొలిమి.:90)
మారుపాట్లు: నా. = మార్పులు. ఇయ్యాల్రేపు మనుసులంత ఎన్కటోండ్ల లెక్కున్నరా ఇగ్గో, దునియల ఎట్లన్నగాని మారుపాట్లొస్తనే ఉంటయి. (ము.ప.:23)
మారుబేరం: నా. = మరో బేరం. ద్వితీయ వ్యాపారం. సర్కు మారు బేరగాన్కి దింపురో! బేరమైపోయింది కేకేశెసర్కి వులిక్కిపడ్డడు కక్కడు. (కక్క:23)
మారుమనువు: నా. = రెండో పెళ్ళి, మళ్ళీ పెళ్ళి. మనుసులు పసురానికంటే ఆగమైపోయింద్రు ఆన్కి మారుమనువు గడ్దాం ఉవ్ ఏం అంటవ్ సెప్పు పిల్గా!. (కక్క:23)
మారువల్కింది: క్రి. = ప్రతిధ్వనించింది. గురువు తుపాకి బుజెమ్కు వెట్టి గురిసూసి కొట్టిండు. ఆ సప్పుడుకు అడివింత మారువల్కింది. (ము.ప.:49)
మారేసి సూత్తడు: క్రి. = కోపంతో, ఓరకంటితో చూడటం. నేనెపుడన్న ఆని గెట్టుమీన్నుంచి బోతె మారేసి సూత్తడు. (కొలిమి.:121)
మారో: అన్య.క్రి. = కొట్టు. పకడో, పకడో, మారో మారో అని పోలీసుల కేకలు.(స.హై.:15)
మార్కెట్: అన్య.నా. = బజారు, సంత. మీరాలం మండీ కూరగాయల మార్కెట్. (స.హై.:09)
మార్నగాలం: నా. = మరణించేకాలం, చచ్చేకాలం. మాదుగులకు మార్నగాలమచ్చిందని పల్లెమీనికి బోతె ఆడ గదే మాట... (కొలిమి.:121)
మార్నమైపోను: క్రి. = మరణమైపోను. ఆళ్ళ దుట్టుతనం మార్నమైపోను గదరో దేవుడా! (కొలిమి.:61)
మార్పుగాండ్లు: నా. = చేపలలో ఒక రకం. ఏయి కావాలన్న ఇండ్లనే ఉన్నయి సూడమ్మా! ఇగ్గో, రొయ్యలున్నయి, పర్కశేపలున్నయి. ఉస్కెదొంతులున్నయి, మాలపెంకిరిలున్నయి. మల్ల, సందమామాలు, మార్పుగాండ్లు, జెల్లలు, కొర్రమట్టలు, వాల్గశేపలు, బొమ్మిడిశేపలు, పొట్టురొయ్యలు–అన్నున్నయి. (ము.ప.:119)

మార్వానం: నా. = మరో పెళ్ళి. నువ్వు బొల్లూరి కొండయ్యను వొప్పియ్యాలె వొచ్చె బెత్తారం మావూల్లె ముత్తాలమ్మ గుళ్ళె మర్వానం గట్టిత్త. (కక్క:24)

మాలపెరికెలు: నా. = చేపల్లో ఒకరకం. 'ఏయి కావాలన్న ఇండ్లనే ఉన్నయి సూడమ్మా! ఇగ్గో, రొయ్యలున్నయి, పర్కశేపలున్నయి. ఉస్కెదొంతులున్నయి, మాలపెంకిరిలున్నయి. మల్ల, సందమామాలు, మార్పుగాండ్లు, జెల్లలు, కొర్రమట్టలు, వాల్గశేపలు, బొమ్మిడిశేపలు, పొట్టురొయ్యలు–అన్నున్నయి. (ము.ప.:119)

మాలు: అన్య.నా. = వస్తువు, సామగ్రి. ఏంర్రా మా నమ్మకంగ ల్లోడివని నమ్మకుంటే జీతముంచుకోవాల్నన్న కాయిశిబడి వుంచుకున్నందుక్కు యౌసాయం తెర్లయ్యేటట్టుంది. (కక్క:15)

మాలుకదారు: నా. = పశువుల కాపరి. ఆటెన్క ఆటి మాలుకదారు నడుత్తండు. (కొలిమి.:52)

మాలూమ్: అన్య.క్రి. = తెలియదా. సర్కారొచ్చిన ఖబర్ మాలూమ్‌కాలే. (చి.దే.:65)

మాలెక్కనుంటరా: క్రి. = మావలె ఉంటారా. సెంద్రయ్యదొర! మాలెక్కనుంటరా, మీ ఊర్ల పోరీలు అంటడిగిందామె. (ము.ప.:58)

మాలేశగ: వి. = మహా లెస్సగ. మాలేశగ బతికేటోనికానించి కూలోడు, బీదోడు, బిక్కోడు దండుల గలిసిండు. (కొలిమి.:177)

మాలోకం తీర్గ: నా. = నాశనమవుతున్న కాలంలాగా. శనారం కార్తులు... ఊడ్సుక పోయినట్టే... ఎటుసూసిన ఏందో మాలోకం తీర్గున్నది. (కొలిమి.:141)

మాసిన నెత్తిల: నా. = ఏమాత్రం సంరక్షణలేకపోవడం వల్ల బరుసు బరుసుగా తయారైన తల వెంట్రుకలు. తెంగెడుపూవులు మాసిన నెత్తిల పెట్టుకొని ముసి ముసి నవ్వుతంది. (కొలిమి.:53)

మింగుడు: క్రి. = మింగటం. గట్ల ఊకుంటే ఎంతవరదాకని దమ్ము మింగుడు ఎన్నిపార్లని ఏడుసుడు (కొలిమి.:60)

మిండెడు: నా. = వేరొకరితో అక్రమ సంబంధం పెట్టుకునే మగవాడు. ఎవ్వలు దిక్కులేనోన్వి అనిదగ్గర్కి దీస్తే నాకే మిండడ్వి అయితివి గదర! (కక్క:54)

మిటికిచ్చు: క్రి. = మరి మరి అడగటం, కళ్ళు తాడిరచడం. ఏంర్రా కక్కా పెండ్లి జేస్కుంట గీ ఏడ్వేందిర ఊకో ఎంద్కేడుస్తున్నవ్ ర కక్కా మిటికిచ్చి అడ్గినా జెప్పలేదు. (కక్క:63)

మిట్ట మద్దెనం: నా. = మిట్ట మధ్యానం. మిట్టమద్దెనం నట్టెండాయె! గాల్లీలు సుట్టుజేరి. (కక్క:3)

మిఠాయిలు: నా. = తీపి పదార్థాలు. మిఠాయిల మీద, బిర్యానీల మీద అతికించే వెండీ, బంగారు వరఖ్ కాగితాలు. (స.హై.:08)

మిత్తిదీసి: క్రి. = దిష్టితీసి. గలంల కొచ్చినంక పిల్లను, పిలగాన్ని ఒక్కతా నుంచి, మిత్తిదీసి, పిల్లను పొత్తొల్లె కట్టిపిచ్చి లగ్గంమీద కూసుండవెట్టిను. (ము.ప.:91)

మిద్దెలు: నా. = ఇళ్ళు. ప్రత్యేకంగా మట్టితో కట్టిన ఇళ్ళు. సెరసెర పగిలి ఆని మేడలు మిద్దెలు పడగొట్టు తల్లీ. (కొలిమి.:60)

మినిట్ల: అన్య.నా. = నిమిషంలో. తాయారు స్తానం చేస్తున్నది. మినిట్ల అయిపోతది. (చి.దే.:30)

మిమిక్రీ: అన్య.నా. = ధ్వన్యనుకరణ. వేణు మిమిక్రీ కళకు సంతోషం పట్టలేక నవ్వే నవ్వులు. (స.హై.:81)
మిరుప వరుగు: నా. = ఎండు మిరపకాయలు. గందుకనే మిరుప వరుగు గొన్న... (కొలిమి.:141)
మిర్పిత్తులు: నా. = మిరప ఇత్తులు. పచ్చల పచ్చల నిర్పిత్తుల కారం ముద్ద గుర్గిలనుంచి దీసి కంకెదు గట్కతోగల్పింది పెండ్లం. (కక్క:14)
మిలమిల సూడంగ: క్రి. = కండ్లప్పగించుకుని చూడటం, మిల మిల చూస్తుండగానే. మిల మిల సూడంగ పొల్లు బొరుసు పోంగ ఇంటికచ్చిన ఇత్తులకు ఎయ్యిమందురిత్తరు. (కొలిమి.:53)
మీ సేయి గలిసేటోల్లు: నా. = మీ కులంవారని లక్ష్యార్థం. ఈ ఊల్లె మీ సేయి గలిసేటోల్లెవలు లేరు. (అడవి: 26)
మీదాంట్ల: సర్వ.= మీ దానిలో. నీ బాంచెన్ దొరా! మీదాంట్ల కొయ్యలేదు దొరా! (కొలిమి.:84)
మీదుంచి: క్రి. = మీదపెట్టి. వేడివేడి చాయగ్లాసులు టేబుల్ మీదుంచి తాగుండ్రి బిడ్డా అంది నాగమణెమ్మ (ఆ.పి.:13)
మీన: నా. = మీద. ఆయిటి మొదలు ఉర్మలు కొత్తజీతగాలు సెల్కలు పొలాలు అద్దురాళ్ళ మీన అదిరిపడి, ఎదురుజూసిన కళ్ళల సూరులు సెండ్రులు సల్లబడ్తున్న ఆకాసం మీన... (కక్క:1)
మీన్నుంచి: నా. = మీద నుంచి, పైనుంచి. మాఘమాసపు సలిగాలి ఎండపొడకు భయపడి తాటిమట్టల సందుల్ల దాక్కోని మల్ల నమ్మకం సిక్కక ఓ తాడిసెట్టు మీన్నుంచి మరో తాడిసెట్టుమీనికి అదుర్దతోని ఉరుకుతుంది. (కొలిమి.:51)
మీరుత్తగనే ఇదవుతున్నరు: క్రి. = మీరు ఊర్కెనే గాబరాపడుతున్నరు, భయపడుతున్నరు అనే అర్థంలో వాడే పలుకుబడి. దాంట్ల గంత పరేషాన్ అయ్యేదేముంది. మీరుత్తగనే ఇదవుతున్నరు. గిసుంటివి మీరెన్ని జూడలేదు. (అడవి:88)
మీలు: సర్వ. = మీరు. ఎట్నించి రావట్టిండ్లు మీలు (అడవి:90)
ముంగట: నా. = ముందర. ముంగట నడుత్తన్న నర్సింహం ఆగి ఎనుకకు సూసిండు... (కొలిమి.:53)
ముంచిండ్రు: క్రి. = ముంచారు. నా ఇల్లు నిలువుత ముంచిండ్రు. (కొలిమి.:55)
ముంచుకచ్చిందే: క్రి. = ఆపద వచ్చిందే, కష్టం వచ్చిందే. మళ్ళేం ముంచుకచ్చిందే (కొలిమి.:88)
ముండ కొడ్కులు: నా. = తండ్రిని కోల్పోయిన కొడుకులు. కులందక్కువ ముండకొడ్కులకు ఇప్పుడే ఇంతింత మాటలైతే ఈ బూమ్మీద యజమాన్లుగా బత్కేదెట్లా" అని గద్మాయించంగనే. (కక్క:10)
ముండబల్పు: వి. = భర్త చనిపోయిన స్త్రీ గర్వంతో. మాపాల్దిగాదది మా పంగది గాదది పద్దబల్సినట్టు బల్సి ముండబల్పు దాన్కెవరి బయముందోయ్. (కక్క:17)
ముండమోసు: క్రి. = భర్త చనిపోయినపుడు ముండపోయు. అసోంటోని దగ్గర్కి నేనెట్లబోను ఆనింట్ల కంపగొట్ట నేను ముండమోసినట్టు అని ఆలి ముండమొయ్య. (కక్క:14)
ముండ్లమీన కూసున్నట్టుగ: క్రి. = ఎప్పుడు పూర్తవుతుందా అని అయిష్టంగా కూర్చోవడం అనే అర్థంలో ఈ పలుకుబడి వ్యవహారంలో ఉంది. కరంటు పెద్దొర ముండ్లమీన కూసున్నట్టుగ కదిలిండు. (కొలిమి.:108)

ముంత: నా. = మట్టితో చేసిన చిన్నకుండ. ఒక బట్టల మూట, వంట సామానుల గోనె సంచి, ఒక పాత రేకు పెట్టె, ఒక పెద్ద ముంత... (అడవి: 24)

ముందగాల: నా. = మొదలు. ఆ మాటకు మామా! గాడ మంచి గుంటదిలే! అంటన్నడు. (ము.ప.:52)

ముకద్దమ: అన్య.నా. = కేసు. ఇస్త ముకద్దమ గట్టిపడ్తది. (చి.దే.:71)

ముక్కి: క్రి. = ధాన్యం మొదలైన వాటివి ఎక్కువ కాలం నిల్వ ఉంచడంవల్ల చెడిపోయి వాసన వేయడం. బాలమల్లా! గీ అడ్లు ఎండబోపిచ్చి గరిసెల బోపియ్యి... లేకుంటె ముక్కి అనుకున్న ధర పడది. (కొలిమి.:122)

ముక్కు బెదిరింది: క్రి. = ఆకస్మికంగా జరిగిన కొన్ని సంఘటనలకు ముక్కులోనుంచి రక్తంకారటాన్ని ముక్కుబెదరడం అంటారు. ముక్కు బెదిరింది. ముక్కులనుంచి నోట్లెనుంచి నెత్తురు చిమ్మింది. (కొలిమి.:58)

ముక్కులు సీదింద్రు: క్రి. = ఎక్కువ ఏడ్వడం వల్ల ముక్కులో చీమిడి కారుతుంది కాబట్టి ఏడ్వడం అనే అర్థంలో ఇది ప్రయోగం. నూతిల నుంచి శవాన్ని తీసి బాయిగడ్డమీన పండబెట్టింద్రు... ఆడోల్లు ముక్కులు సీదింద్రు. (కొలిమి.:162)

ముక్కెర పోగు: నా. = ముక్కెర, ముక్కుకు పెట్టుకునే ఆభరణం. అగో మొగులుకేయి జూడు మొగులుకు కాటు పడ్డట్టు చద్రొంక కనపడ్డదాజూడు నీ గొబ్బ ముక్కు మీద ముక్కెర పోగు దిర్గినట్టు లేదె గిట్నేనాకేయ్ సక్కగ జూడు. (కక్క:96)

ముగారు: క్రి. = గుంపయ్యారు. చాలామంది ముగారు. (ఆ.పి.:143)

ముచ్చటగుంత: నా. = తలమధ్య భాగం. రాయిదీసి దెబ్బ దీస్కునెటొరకు సక్కగ మగతొడేల్కు ముచ్చటగుంతల పల్గురాయి దిగింది. (కక్క:112)

ముచ్చట్లు: నా. = సంగతులు, సంభాషణ. ఇటు ఇద్దరూ ముచ్చట్లలో వడ్డారు. (అడవి:26)

ముట్టైంది: క్రి. = ముట్టుపడింది, అంటుపడింది. సూదరోళ్ళు గొల్లయానకు నీళ్ళకు తిత్తి కుట్టింది మేమే. నీళ్ళు బోసినంక అది ముట్టుకుంటే ముట్టైంది. (కక్క:122)

ముడుపుగట్టడం: క్రి. = దేవునికి మొక్కుకొని డబ్బు మొదలైనవి ఒక పసుపుగుడ్డలో కట్టి దేవుని దగ్గర ఉంచడం. అటుకుమీనున్న రేకు సందుగ తీసి అందుల నుంచి బట్టపేగుల ముడుపు గట్టిన అయిదు రూపాల నోటిడుసుకున్నడు... (కొలిమి.:128)

ముద్దునాకి: క్రి. = ఆవులు తమ తమ లేగదూడల పిరుదుల భాగాన్ని నాలుకతో ప్రేమ పూర్వకంగా నాకడం. నాత్రంత రొచ్చు గుంటల్ల, దోమలు కుట్టున్న గొడ్లు బజార్లల్ల లేగబొక్కుల ఆఖరి సూపు సూసుకొని, ముద్దునాకి, పాలిచ్చి, బుద్ధిగానెం సెప్పి, ఒర్లుకుంట.. (కొలిమి.:51)

ముతావలీలు: నా. = ముస్లిం పురోహితులు. అంతట్లనే బీబీగా అలం పీరు బయలుదేరింది. ముతావలీల ఆధ్వర్యంల ఊరేగింపు నడుస్తుంది. (స.హై.:164)

ముత్తవదోసిడి: నా. = స్త్రీల ఆచారాలలో ఒకటి. ముగ్గురు ముత్తైదువులు మూడుసార్లు బొట్టువెట్టి పున్నమ్మ ఒడి నింపిన్రు. ఎన్కదోసిడి, తల్లిదీసిడి, ముత్తవదోసిడి, అంట మూడు దోసిండ్ల పోకలు ఇప్పిచ్చిన్రు. (ము.ప.:91)

ముత్తాత: నా. = తాత తండ్రి. కక్కన్కి ముత్తాతలు తండ్రులు పుట్టిపెర్గిన ఊరికులమోల్లిండ్లల్ల కుల బాగస్తులమై కూరాడు ఎత్తుకొని బతికిండ్రు నావోళ్ళు. (కక్క:21)

ముత్తుం: నా. = దాదాపు 60 కిలోల ధాన్యం. ఇగ ఇను కక్కా! ముత్తూం ఎన్మిది కుండలు గింత సేవజేస్తే వొచ్చేది గాల్ల సేనేర బోతె నీలకుండనిండ కంకులు నింపిత్తరు!. (కక్క:34)

ముదనష్టం: నా. = దరిద్రం. ఓమ్మో నేన్రానే ఆ ముదనష్టం కాపుది నన్ను గొడ్తది నేను జీతం జెయ్యనేన్రాను. (కక్క:10)

ముదనష్టపు: నా. = దిక్కులేని. మాకే ముదనష్టపు సంబంధం దొరికింది, దరిద్రపు మొగం... (ఆ.పి.:66)

ముద్దగడ్తన్న: క్రి. = కాలువకు అడ్డంగా మట్టిని వేయడం. కట్టకింది పొలంల కాలువకు ముద్దగడ్తన్న నీరటికాడు నొసలుకు సెయ్యడ్డంబెట్టి కట్టమీనికి సూసిండు. (కొలిమి.:82)

ముద్దెర: నా. = ముద్ర. నర్సింహం ఎడంసేతి బొటమెనేలు ముద్దెర కాయిదం మీన పడ్డది... (కొలిమి.:145)

మునాఫ: అన్య.నా. = కౌలు/అద్దె, లాభం. నాపాలు బూమి సుత మునాఫకు మక్త గింజలు ఇగిస్తనంటడు. (చి.దే.:17)

మునిమాపటేల్ల: నా. = చీకటి పడే వేళ, సాయం సధ్యా సమయం. మునిమాపటేల్ల దొరకంట్లెబడ్డ. (కొలిమి.:84)

మునుం: నా. = వరుస. పిడికిళ్ళ బట్టి జుత్తొంచి ముడిగట్టి కావల్ల మోపు జేసి వంతు మునుంబట్టి పీకుతున్న కల్లుకూలోల్లు సొక్కు రాకుంట పాట మొదలేసింద్రు. (కక్క:28)

మునుంబెట్టి: క్రి. = మొదలుకొని. గిట్ల అన్నమాటనకుంట ఆలి నక్కను మునుంబెట్టి తిట్టుకుంట, గొంతిక సినిగిపోయేటట్టుగ అరుసుకుంట... (కొలిమి.:55)

మురుస్తూ: క్రి. = సంతోష పడుతూ. మురుస్తూ చెప్పింది కళావతి. (ఆ.పి.:102)

ముర్కి సీపిరి: నా. = దుమ్ము పట్టిన చీపురు. ముసల్ది పాచ్చేట, ముర్కి సీపిర్తోటి ఇల్లిడ్సి బాటసాగుతున్న కొద్ది మనాదంతా పానాదిల పారిన పచ్చపులిసేరు తీగై జీవ్తం ఎన్నిమడ్తలు తిర్గిందో...!.(కక్క:2)

ముర్గి: అన్య.నా. = కోడి. ఇంత ఊర్లె నాల్గె ముర్గి పిల్లలున్నాయి. (చి.దే.:65)

ముర్గుడు: క్రి. = మురిగిన, కుళ్ళిపోయిన. ఏర్గబోయెటోల్లకు ముర్గుడు వాసనొస్తుంది. (కక్క:108)

ముర్వంగ: నా. = సంతోషంగా. నాకు తెల్వని సదువా నీది ఏయ్ ముర్వంగ అంటున్నంగనే ఓ లస్మక్క రావు సప్పట్లకు సుట్టుకాముడు వొంగాలె. (కక్క:98)

ములాఖత్: అన్య.క్రి. = కలుసుకొను, పరిచయం చేసుకొను. మిఠాయిలు, పండ్లు పట్టుకొని జైలుకు పోయి ములాఖత్ చేసి వాడిని పరామర్శించేటోళ్ళు. (స.హై.:151)

ముల్కీలు: అన్య.నా. = దేశీయులు. స్థానికులను ముల్కీలనేవాళ్ళు. (స.హై.:29)

ముల్జీమీన్: అన్య.నా. = నేరస్తులు. గుగ్లోత్ లాల్యా వగయిరా ముల్జీమీన్ హాజర్‌హై అని మూడుసార్లు కేకవేశాడు కోర్టు జవాను. (చి.దే.:76)

ముల్లిగట్టె: నా. = పశువులను అదిలించటానికి వాడే కఱ్ఱ, శీలతో అమర్చిన కఱ్ఱ. మాలుకదారు ఎడం భుజమ్మీద బారెడు దొత్తెలు, పగ్గాలు, ముల్లిగట్టెకు తలిగేసున్నయ్... (కొలిమి.:52

ముల్లుబెరిగింది: వి. = పొగరెక్కింది. మాదెర్‌సోదు ఏదో పోనియ్యని ఊకుంటె లంజకొడుక్కు పెయిమీన ముల్లుబెరిగింది. (కొలిమి.:122)

ముల్లె: నా. = ధనం. ఎంత ఉన్నదిరా ముల్లె మీ దగ్గర. (అడవి:62)

ముల్లెలు: నా. = మూటలు. మఱ్రోజు బువ్వలు తినాలె గద! అందుకోసానికి ఏమి సేసిన్రుగదాంటె, బియ్యం, పప్పు, ఉప్పు గిట్ట అన్నిముల్లెలు గట్టుకొని పోయిన్రు. (ము.ప.:47)

ముసలమ్మదంక: నా. = ముసలమ్మ వరకు, సిన్నపిలగాని దిక్కు కెల్లి, ముసలవ్వదంక సిన్నోండ్లు, పెద్దోండ్లు–బువ్వ తినెతోండ్లంత మంచిగ ఇంట్ల కూసోని సెస్తెనే పనయితది. (ము.ప.:13)

ముసలోని: నా. = ముసలి వాని. కని అతన్ని సూత్తే ముసలోని తీర్గున్నడు... (కొలిమి.:52)

ముసురు: నా. = ఎడతెరిపి లేని వర్షం, తుఫాను. ఇరుగ పండిన పంట ఇసిరిసిరి ముసురోలే/పిల్లపాపలు మేము కడుపు గట్టుకోని...(కక్క:99)

ముస్తాదు: నా. = గౌడు తాళ్ళు (తాడి చెట్లు) ఎక్కడానికి ఉపయోగించే సాధనం. గక్కడ ముస్తాదు గట్టుకుంటుండు జూడు (కక్క:89)

ముస్తాద్దారి: నా. = పెద్ద గౌడు. ఊర్కి పెద్ద గౌడాయె! పనుందదా గంతల కోప్పడ్తవేందమ్మా కులాన్కి పెద్ద గౌడు నీ మొగడు ఊరి ముస్తాద్దారి. (కక్క:89)

ముస్తాబై: క్రి. = అలంకరించుకుని కొతగ ముస్తాబై, సింగారించుకున్న సైకిల్ మళ్ళీ గజ్జెల గుఱ్రంలా తయారవుతది. (స.హై.:63)

ముస్మిసి: నా. = ముసి ముసి నవ్వులు. గోశి సదుర్కుంట ముస్మిసి నవ్వుకుంట ఎదురుంగొచ్చిందు కక్కడు లంగ నవ్వు నవ్తుందు జూడు. (కక్క:46)

మూ బంద్‌కర్: అన్య.క్రి. = నోరుమూయి. గీ కరణపొయ్ని అని ఏదో చెప్పబోతే మూ బంద్‌కర్ బాత్ భీ కర్తారే అని ఉరిమాడు అమీను. (చి.దే.:66)

మూకట్ల: నా. = మూతలో, మూకుడు. ఎడ్లకొట్టంల ఇసిరెల అఱ్రల లైనినిస్పెక్టరు కూరమూకుట్ల సెక్క పేడు తిప్పిందు. (కొలిమి.:112)

మూగ సేరు: నా. = చర్మానికి గంటలు అమర్చి కుట్టిన పట్టెడ. ఎడ్ల మొడలకు బెఱ్రల్లు మూగల సేర్లు కచ్చురాలకు పూల తొట్టెలు బంతిపూల్జెయ్యాలె. (కక్క:47)

మూడామెడ: నా. = ఆమెడ అంటే దూరానికి కొలమానం. ఇరవై కిలోల బరువు మొయ్యమంటే మూడామెడ ఎగవడ్తరు" (ఆ.పి.:08)

మూడెడాదులు: నా. = మూడు సంవత్సరాలు. మల్ల మూడేండ్లకు నీకొచ్చిద్దిగా ఒతను కండ్లుమూసి దెర్సినంత సేపట్ల మూడెడాదులు దాట్తయ్ (కక్క:44)

మూడ్: అన్య.నా. = ధ్యాస. ఆయన ఎప్పుడైనా మూడ్‌లో వున్నప్పుడు సైగల్ పాటలను రేడియోకు చెవ్వు ఆనించి మరీ వింటడు. (స.హై.:32)

మూపిచ్చి: క్రి. = మూయించి. దొరా నన్నిరిసి కట్టేపిచ్చి నా నోరు మూపిచ్చి బండెలెత్తిచ్చి, బరిగెలతోని గొట్టి సెయ్యని నేరాలు ఒప్పిత్తరు. (కొలిమి.:96)

మూప్రం: నా. = పశువుల మెడపై భాగం. బాటెమ్మడొత్తుంటే గంతెత్తున కచ్చీరు మూప్రం పచ్చని నిర్వ సెట్టుమీన పండు నిర్వకాయలెక్క గన్పడ్తుంది. (కక్క:73)

మూలమలుపు: నా. = రోడ్డు ఒక దగ్గర బాగా వంపుగా తిరిగి ఉన్న రోడ్డును మూలమలుపు రోడ్డు అంటారు. మూలమలుపుకాడి ఏపకింద పోరగండ్లు గోలీలాడుతంద్రు. (కొలిమి.:128)

మూలుక్కుంట: క్రి. = పనిచేసే సమయంలో అలసటను తీర్చుకోడానికి చేసే ధ్వనులు. ఒకడు గడ్డపారందుకొని పోటుపోటుకు మూలుక్కుంట తవ్వుతండు. (కొలిమి.:55)

మూసాఫిర్లు: అన్య.నా. = ప్రయాణికులు. గ్రామానికి మూసాఫిర్లు రాలేదు. (చి.దే.:29)

మెంద్రకిత్తంద్రు: క్రి. = తిప్పుతున్నరు. ఆనల దున్నపోతోలె ఎటూ కదిల్తలేరు. ఆదిదాన్నే పిర్రలు మెంద్రకిత్తంద్రు... (కొలిమి.:55)

మెజారిటీ: అన్య.నా. = ఆధిక్యం. సింగరేణి బొగ్గు, గోదావరి జలాలు ఆధారంతో నిర్మించిన ఆ విద్యుత్ కేంద్రంల ఆంధ్రోళ్ళదే మెజారిటీ. (స.హై.:35)

మెటికలిరిసింది: క్రి. = ఆడవాళ్ళు ఎవరినైనా తిట్టే సమయంలో తమ రెండు చేతివేళ్ళను కోపంగా దగ్గరగా ముడిచి టకటక మనే వేళ్ళ చప్పుడు చేస్తూ శాపనార్థాలు పెట్టడం. (కొలిమి.:63)

మెడకాయ: నా. = మెడ. ఖార్జమసొంటి భూమి సదుక్కిందబాయే, అప్పటికప్పుడు మెడకాయ తెగిన కోడిపుంజోలె ఎగిరెగిరి కాల్లు సల్లబడి... (కొలిమి.:60)

మెడికోలు: అన్య.నా. = వైద్యవిద్యార్థులు. అండ్ల నుండి తెల్లకోట్లు, మెడల స్టెతస్కోపులు వేసుకున్న మెడికోలు కిందికి దిగి దబ్బదబ్బ స్టేజీ వైపు పరుగెత్తుకొచ్చినారు. (స.హై.:58)

మెత్త: నా. = దిండు. పట్వారి ఈతసాపల ఎనుక ఒరుగుడు మెత్తలు బెట్టుకొని కూకుండి ముంగటున్న బల్లమీన ఏందో గీకుతండు. (కొలిమి.:68)

మెత్తవడక: క్రి. = ఒప్పుకోక. అన్న మెత్తవడక తప్పలేదు. (ఆ.పి.:58)

మెదట్ల: నా.= మెదడులో. జ్ఞాపకాలు. మెదట్ల ఎప్పటియో గ్యాపకాలు మసురుతున్నయి. (కొలిమి.:73)

మెదిగిచ్చు: క్రి. = మెత్తగా చేయు. మల్లొచ్చి ఇద్దరు సెరొక్క నాగలి గట్టి పొలం ఇరువాల్లు మూడు సాల్లు దున్ని మెత్తగ మెదిగిచ్చింద్రు. (కక్క:28)

మెదిలినై: క్రి. = గుర్తుకొచ్చాయి. మామయ్య చెప్పిన మాటలు బుర్రలో మెదిలినై. (ఆ.పి.:66)

మెప్పిస్తం: క్రి. = సర్దిచెప్తం. ఒప్పా మొప్పామా! ఓలమ్మ ఓలి ఒప్పకుంటే మొప్పిస్తం, ఓలమ్మ ఓలి!. (ము.ప.:45)

మెర మెర: క్రి. = బాధ కల్గటం. గడ్డి కోస్తున్న బర్రోల్ల ఎల్లయ్యకు మనసుల మెర మెర అంటుంది పోరన్ని కొట్టి కొట్టి సంపబట్టే. (కక్క:12)

మెల్తవడి: క్రి. = చిక్కు పడటం. సేను లప్టాంచంగనే రొండు పతంగులు మెల్తవడినయి. (ము.ప.:87)
మెల్లంగ: నా. = మెల్లిగా, నెమ్మదిగా. చిందొరా ! మెల్లంగ పిలిసిండు. (కొలిమి.:64)
మెల్లెగొస్త: క్రి. = చిన్నగొస్త, కాసేపు ఆగి వస్తా. "జెరంత పనుంది, నేను మెల్లెగొస్త." (ఆ.పి.:138)
మెసలి: క్రి. = కదిలి, చలించి. గిప్పుడేంది గీ కొత్త లెక్కలు ఈసుమియ పున్నెకాదుండె మాదిగోల్లు ఎట్ల బత్త్రర అని వూకే బాదపడేటోడు దర్మాత్తుడు గాయనున్నన్ని దినాలు పటేల్లు మెసిలినారు! (కక్క:62)
మెహఫిల్: అన్య.నా. = వాయిద్యకారులు. ఆమె సాజిందాలతో మెహఫిల్‌లలో, ముషాయిరాలలో ప్రవేశించగానే సభికులు ఆమె సన్మానార్థం, గౌరవార్థం లేచి నిలబడేవాళ్ళు. (స.హై.:178)
మేజోళ్ళు: నా. = కాళ్ళ చీలమండల నుండి మోకాళ్ళదాకా చుట్టబడిన మేజోళ్ళు కాళ్ళకు పాదరక్షలు. (స.హై.:210)
మేటేశం: నా. = ప్రధాన పాత్ర. గా బాగోతంల నాకు మేటేశకాని పాత్రొచ్చింది బాగోతంల మైసాసురున్ని జెర్ర బలంగ బిచ్చం నాకు మేటేశం ఇచ్చిండు. (కక్క:100)
మేతర్లు: నా. = పాకీ పనివారు. ఆ బస్తీల ఎక్కువమంది మేతర్లు, బెస్తలు ఉండెటోళ్ళు. (స.హై.:52)
మేప్కొత్త: క్రి. = మేపుకొని వస్త. తెల్లార్నించి మేకలని నేనే మేప్కొత్త నువ్వింటికాదుండి గింతొండి పెట్టె అయిపోతది. (కక్క:44)
మేర: నా. = ఒక కులం, బట్టలు కుట్టేవారు. మేర రామంతులు! సాలె ముత్తా! బంట్రాము! గౌండ్ల సాయన్న! సాకలి కిస్ట! వొడ్డరిద్దా! ఇంకెవ్వలుంటె గాల్లగ్గూడ జెప్పుండ్రి. (కక్క:67)
మేర్బానికోసం: నా. = మెహర్బానీకోసం, దయకోసం. దొర మేర్బానికోసం కొందరు తిట్టిండ్రు. (కొలిమి.:94)
మేల్క: నా. = మెలకువ. అట్నానే నాకు పొద్దుగాల్నే రావాల్నని వుండే సస్తే మేల్కొస్తలే మాయమ్మ లేపంగ లేపంగ జీతాన్కొత్త. (కక్క:15)
మేస్త్రి: అన్య.నా. = సుతారి పని, పర్యవేక్షకులు. ఏయ్! బోశ్డి ముండలాల్ల ఊకొండ్రీ! ఎవలన్న ఇనగాల" మేత్రమ్మ ఎవల బాగం ఆల్లకిచ్చి మేస్త్రి బాగం గామె కూలి తీస్కుంది. (కక్క:30)
మైకం: నా. = మత్తు, లంగ కాశ బోసి పిల్ల మైకంల మైలాటాడింది లస్మక్క కడ్పునిండ బువ్వదిని కుశమత్గ ముచ్చెట మీద బద్దరు. (కక్క:5)
మైతిమకులం: నా. = స్వంత కులం. పటేండ్లేమో ఆకిల్దొక్కనిత్తలేరు కలువకొయ్యరానిత్తలేరు కచ్చీర్లున్నోల్లను ఎవ్వలిడ్పిత్తరు మొండి మొదలార్నోల్ల మైతిమ కులంల. (కక్క:75)
మైదాన్: అన్య.నా. = ఆటస్థలం. తమ ఇంటి దగ్గరి మైదాన్‌ల ఫుట్‌బాల్ ఆడే ఒకరిద్దరు ముస్లిం యువకులు కూడ ఆ కాలేజీ విద్యార్థులేనని స్వామికి తెలుసు. (స.హై.:12)
మైమలు: నా. = మహిమలు. సీలచ్చి నీ మైమలే భూలచ్చీ/సూడ సిత్రమాయనే మాలచ్చి/తవ్వతో తవ్వెడూ గవ్వలెండాబోసి/మొల్కజల్లిన సౌటపొలం ఎదిగొచ్చి పండె/గొట్టొడ్ల బువ్వ ఆర్పు దీసిన పటువ. (కక్క:98)

మైల: నా. = మురికి. లస్మక్కకు గింతబెట్టి ఆకలైనప్పుడు దినమని పకీరు తాతను బిల్సి పోరి మైలబట్టలు మూటగట్టి ఉతక్క రమ్మని జెప్పిండు. (కక్క:39)

మైలపోలు: నా. = మలినం తీసే క్రర (హిందూ వివాహ సందర్భంలో చేసే ఒక ఆచారం). నాత్రి మైలపోల్దియ్యాలె మంగలసూత్రం దెస్తన్న అని సెప్పి అమ్మాఅత్తగారింట్కి బోయిండు కక్కడు. (కక్క:59)

మొండి మొదలారు: నా. = ఒక తిట్టు (మొండితనం ఆరిపోవాలి). పటేండ్లేమో ఆకిల్దొక్కనిత్తలేరు కవకొయ్యరానిత్తలేరు కచ్చీర్లున్నోల్లను ఎవ్వలిడ్సిత్తరు మొండి మొదలార్నోల్ల మైతిమ కులంల. (కక్క:75)

మొక్కి సుట్టలు: నా. = కాల్చగా కాల్చగా చిన్నగా మారిన చుట్టలు. గొంగడి ముసుగు లేసుకున్న ముసులోళ్ళు నోట్లె మొక్కిసుట్టలు పెట్కొని.... (కొలిమి.:51)

మొగపుటక: నా. = మగవాడిగా పుట్టడం. పిరికెడు, పిరికెడు మీసాలు బెట్టుకొని మొగపుటకలు బుట్టెందుకు... (కొలిమి.:165)

మొగబాయిగాడు: నా. = మొగవాడు. మొగవాళ్ళు మీకేంటి ఏ పట్టింపు లేకుండా ఎక్కడ పడితే అక్కడ తిరుగవచ్చు అనే అర్థంలో వ్యవహృతం. నీకేంది మొగబాయిగానివి. (కొలిమి.:134)

మొగాన: నా. = మొఖానా. ముష్టి ఇరవై వెయ్యిలు మా మొగాన పడేసిచేతులు దులుపుకున్నరు. (ఆ.పి.:63)

మొగురం: నా. = ఇంటిలోపల వాసాలకు ఆధారంగా ఉంచే చెక్క స్తంభం. మొగురాని కానుకొని బాలమల్లు నిలుసుండి ఏందో సెప్పుతండు. (కొలిమి.:169)

మొగులు: నా. = మేఘాలు, ఆకాశం. నర్సింహం మొగులుకెల్లి సూసి నెత్తి గోక్కున్నడు. (కొలిమి.:72)

మొగుల్లు: నా. = చిన్న పిల్లలకు వచ్చే ఒక జబ్బు. ఊరు చివర్దాక బాటబట్టిండు గాడ్డి పాలు బిండి సిన్న పిల్లలకు మొగుల్లు రాకుంట ఊర్లె జనం మంచిగుండాల్నని పాలసీస సేతికిచ్చి పెండ్లం ఉప్పలంచకు జెప్పి ఊర్లెకెల్ల బంపిండు. (కక్క:40)

మొగోన్నీరు: నా. = మగవాడిలా. మొగోల్లమైతే అడి నరికినప్పుడు ఎవలొచ్చిన మొగోన్నీరు నిలవడాల అదీ మొగతనం. (అడవి:127)

మొగ్గం జొర్రు మల్ల: క్రి. = మగ్గం మీద కూర్చో. 'అట్లయితె, మొగ్గం జొర్రు మల్ల!' ముత్తాలు నగింది. (ము.ప.:66)

మొగ్గాలల్ల: నా. = మగ్గాలలో. గాడ మందిల కూసుంటె, కండెలొచ్చెడిదెట్ల మొగ్గాలల్ల నాడెలాడేడి దెట్ల సిన్నపిలగాని దిక్కు కెల్లి, ముసలవ్వదంక సిన్నోండ్లు, పెద్దోండ్లు–బువ్వ తినెటోండ్లంత మంచిగ ఇంట్ల కూసోని సెస్తెనే పనయితది. (ము.ప.:13)

మొత్తి: క్రి. = కొట్టి. 'ఇట్ల!' అంట సెవికొరికి, నెత్తిమీద మొత్తి అట్లనే పారిందు సెంద్రయ్య. (ము.ప.:65)

మొత్తుకును: క్రి. = అరుచు. కోలే దనులు బల్కుద్ది బూమి డప్పై దని బల్కింది. సుడి గాలి దుమారమై మొత్తుకుంది లస్కక్క డప్పు గొడ్తుంటే!. (కక్క:34)

మొదటి తడవ: నా. = మొదటిసారి. తామరపూవు తాను అందగత్తెనని మొదటి తడవగా చెప్పిన వాడతడే. (చి.దే.:23)

మొదలేసింద్రు: క్రి. = మొదలు పెట్టారు. పిడికిళ్ళ బట్టి జుత్తొంచి ముడిగట్టి కావల్ల మోపు జేసి వంతు మునుంబట్టి పీకుతున్న కల్పుకూలోల్లు సొక్కు రాకుంట పాట మొదలేసింద్రు. (కక్క:28)

మొదుగాలు: నా. = మొదట. అందరి సూపుల సేదిచ్చుకొని, లోగింట్ల పరద తొలగిచ్చుకొని మొదుగాలు సికిలేటుపొగ అటెన్క దొర అరుగు మీనికచ్చిండు. (కొలిమి.:90)

మొద్దులు: నా. = దుంగలు. కట్టెల్గొట్టాలె గా గొడ్డల్దీస్కొని నాలుగు మొద్దులు పగ్లగొట్కర గొడ్డలి సేతికిచ్చిండు. (కక్క:41)

మొనదేలి: క్రి. = పదునెక్కి. దాని కొన సన్నగ మొనదేలి పదునుగ మెరిసిపోతున్నది. (స.హై.:17)

మొబ్బుల్ల లేసిన సంది: నా. = ఉదయం నిద్ర లేచిన దగ్గర నుంచి. మొబ్బుల్ల లేసిన సంది, రేయి పండుకొనెడిదన్క యాదో పని సేస్తనే ఉంటె యాష్టొస్తది. ఎంత సేసినగాని ఏమి లాభం. (ము.ప.:19)

మొరటు: నా. = కఠినం. చచ్చినోడి పెళ్ళికి వచ్చిందే కట్నం అన్నది ఒక మొరటు సామెతనే కాదు పరమ సత్యం, చేదు నిజం కూడా. (స.హై.:130)

మొర్కి సీపిరి: నా. = చిన్న చీపురు. ఏమ్రా నన్ను మార్వానం బొమ్మంటవా మొర్కి సీపిరికట్ట అంద్కొని ఈపిపగల గొట్టింది కలెమ్మ. (కక్క:24)

మొల్క: నా. = మొలక, చిన్న మొక్క. సీలచ్చి నీ మైమలే భూలచ్చీ/సూడ సిత్రమాయనే మాలచ్చి/తొవ్వతో తవ్వెదూ గవ్వలెండాబోసి/మొల్కజల్లిన సౌటపొలం ఎదిగొచ్చి పండె/గొట్టొడ్ల బువ్వ ఆర్పు దీసిన పటువ. (కక్క:98)

మొల్తాడు: నా. = మొలకు లేదా నడుముకు కట్టుకునే తాడు. మనిషి సస్తేనే మొల్దారం తెంపుతరు దొర... మీకెరికె లేదా! ఈ మొల్తాడు నేనియ్యను అన్నాడు. (అడవి:94)

మొల్దారం: నా. = మొలకు లేదా నడుముకు కట్టుకునే దారం. మనిషి సస్తేనే మొల్దారం తెంపుతరు దొర... (అడవి:94)

మొస: నా. = శ్వాస, ఊపిరి. ఇంటెన్కకు బోయి పెద్ద పెద్ద మొద్దులను మొసదీయకుంట పక్క పక్క పల్గగొడ్తుంటె కట్టె పెడ్రేగి గుడిశెల గూసున్న లస్మక్క మీన బడ్డది లస్మక్క ఏడ్చింది. (కక్క:41)

మొసదీసి: క్రి. = బలంగా శ్వాస పీల్చి. మొసదీసి ఆకసంకెళ్ళి మెదెత్తి సూసిందు... (కొలిమి.:60)

మోక: నా. = సమయం, సందర్భం. ఓ లస్మి మోకవొచ్చిందొ. కాబట్టి చెప్త యినూ! నామనుసుల వున్నది గూడ జెప్పాలె గద. వెనుకటి సామెత గిది మంఛిగినాలె. (కక్క:96)

మోట సిమ్ములు: నా. = నీటి పంపులు లేని కాలంలో మోటలు కొట్టి పొలాలకు నీళ్ళు పారించేవారు. దానిలోని ఒక భాగమే మోట సిమ్ములు. తలంచుకొని మోట సిమ్ముల దనుక నడిసి బాయిలకు సూసుకుంట గుడిసేపు కూకున్నడు. (కొలిమి.:125)

మోటగిరె: నా. = మోటగిరక. మోటగిరె మొత్తుకున్నది... బొక్కెన బొలబొల నీళ్ళు బోసింది. (కొలిమి.:117)

మోటబార్ల: నా. = పూర్వం బావి నీటిని ఎద్దులతో తోడేవారు. దీనిని మోటగొట్టడం అంటారు. బొక్కెనతో పైకి తోడిన నీటిని బావికి కొంత దూరంలో పోయటానికి ఏర్పర్చిన ప్రాంతం. మోటబార్లకు కుదురుకు మొక్కి తొక్కుడు పట్టెల మీనికి నడిసిండు... (కొలిమి.:54)

మోటర షెడ్డు: అన్య.నా. = మోటర్ కోసం వేసిన కప్పు. ఇది చిన్నపాటి గుడిసెను పోలి ఉంటుంది. సత్తెమ్మ కరంటు మోటర షెడ్డుకాడ నిలబడి మొత్తుకున్నది. (కొలిమి.:54)

మోటార్ గాడి: అన్య.నా. = మోటారుబండి. ఇట్ల ముల్లుగఱ్ఱ చూపిచ్చిన్నా చేతికి దొరక్కుండ ఉరికెడియండి మోటార్ గాడోలె. (చి.దే.:38)

మోడ్రన్ లైఫ్: అన్య. = ఆధునిక జీవితం. తమ తమ బిజీ బిజీ మోడ్రన్ లైఫ్‌లో కొంచెం తీరిక చేసుకొని ఒక్కసారైనా రెసిడెన్సీని సందర్శించాలె. (స.హై.:199)

మోతాదు: నా. = సరిపడ. వో మోతాదు పెండ్లి జేసినట్లు జేసింద్రు కార్యం. (కక్క:41)

మోతుకు: నా. = మోతుగ చెట్టు. దీని ఆకుతో బీడీలు చుడుతారు. విస్తరాకులు కుడతారు. గెట్టుమీని మోతుకు గుబురు ఆకు తెంపి సుట్ట సేసుకున్నడు. (కొలిమి.:100)

మోతెబరి రైతు: నా. = భూస్వామి, పెద్దరైతు, ధనవంతుడు. దొర, మోతెబరి రైతులు కోతలు కోపించుకొని కుప్పలేసుకునే పని మీద సెనంసేపు తీరిక లేకుంట సతమతమైతంద్రు. (కొలిమి.:119)

మోర: నా. = పశ్వాదుల మొఖమని వాచ్యార్థంకాగా దీనిని చెప్పిన మాట వినని, పాటించని మనుషులను నిందించే సమయంలో ప్రయోగం. ఎట్లయిన మాదిగ లంజకొడుకులకు మోర పెరిగింది. (కొలిమి.:138)

మోరెత్తు: క్రి. = తలపైకి. బీటుకొచ్చినప్పుడల్లా కుండలమ్ముకుంటున్న కుమ్మరి మంగయ్యకు సోపెత్తైండు కక్కడు మోరెత్తి చూసిన మంగయ్య. (కక్క:23)

మోస్కస్తమా: క్రి. = మోయగలమా. మల్ల కిందవడనికుంట మంచిగ బుజెంమీద వెట్టుకోని మోస్కస్తవా అంటడిగిండు. (ము.ప.:50)

మోకసూసి: నా. = సమయం/సందర్భం. మౌకసూసి నొక్కితెగాని వీండ్లు లొంగరుగద! అచ్చ, జాన్దేవ్! ఇప్పుడు నేన్జెప్పెతట్టు సేస్తవా'. (ము.ప.:100)

యజీదు: నా. = . నరకలోకపు జాగిలమ్ములు ఆంధ్రా యజీదులుగ మారి తుపాకులతో మొరుగుతున్నరు. (స.హై.:165)

యమబాధ: నా. = అధిక బాధ. ఆ యమబాధను చూడలేక బాపు ఏడ్చుకుంట బయటకు ఉరుకినాడు. (స.హై.:89)

యాకమే: నా. = ఎక్కువే. అప్పటికి ఈ నువ్వులకు మూడు చిట్యాల ఉప్పు గూడ యాకమే. ఎరికేనా (అడవి:40)

యాక్షన్: అన్య.నా. = చర్య. పోలీస్ యాక్షన్ జరిగి నైజాం రాజ్యం అంతం కాంగనే వాళ్ళ వారసుల వద్ద అడ్డికి పావుసేరుగ వజ్రాలు, ఆభరణాలు, విలువైన పురాతన అపురూపమైన వస్తువులను కొని విదేశాలకు దొంగతనంగ ఎగుమతి చేసి ఈ వ్యాపారస్థులందరూ కోట్లకు పడగలెత్తినారు. (స.హై.:24)

యాట: నా. = ప్రతి సంవత్సరం. యాట నోట్లె నాలుక లేకుంట ఇచ్చినంత పుచ్చుకొని సచ్చేదనుక పని జేత్తన్నమ్... (కొలిమి.:154)

యాట: నా. = మేక లేదా గొర్రె. తెగిన యాటల తలలతోటి, కారిన రక్తంతోటి దేవతకు అభిషేకాలు జరుగుతయి. (స.హై.:28)

యాటకేట: నా. = ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం. యాటకేట తోకలు గోత్తండు గిని... (కొలిమి.:154)

యాడన్న: సర్వ. = ఎక్కడైనా. మేం కొలువేంటికి సెయ్యాలె నీ కొలువెవరిక్కావాలె మేము సచ్చినగాని, సాలెపని చేసేడిదే లేదు. నివ్వేమన్న సేస్కో! యాడన్న సెప్పుకో! మాకేంటికి బయం అంట సెంద్రయ్యనడా. (ము.ప.:21)

యాడాది పొద్దు: నా. = సంవత్సరం పొడువునా. నా పని యాడాది పొద్దు అంగల్లల దిరిగి అమ్ముకచ్చుడు అని కాలిన కట్టెలను, చితకగొట్టి కట్టెలను నెగడులోని ఎగదోస్తూ. (అడవి:28)

యాడాది: నా. = సంవత్సరం. పెద్ద పెద్ద దొరలు యాడాది పొడుగుతా సికారికి అస్తనే ఉంటరు. (అడవి:35)

యాడి బయం ఆడికి వోయింది: క్రి. = ఎక్కడి బయం అక్కడికి పోయింది. దాన్త యాడి బయం ఆడికి వోయింది. ఒక్కొక్కల్లు సెంగుమంట ఉర్కుతున్నరు. (ము.ప.:48)

యాదమరచిన: క్రి. = మరచిపోవడం. అన్నట్లు యాదమరచిన, అవును తెప్పించాల్నట కొయ్యటాన్కి అమాంతంగా స్ఫురించినట్లనేశాడు. (చి.దే.:12)

యాది: నా. = గురుతు, జ్ఞాపకం. బాపు యాదికొచ్చినాడు. (స.హై.:46)

యాద్కం: నా. = జ్ఞాపకం. రక్తం కారుతున్న సార్లజూసుకుంట మరి కలెదిర్గుతున్న మనిసై యాద్కం ఎటుకేయే బెట్టిండు. (కక్క:125)

యాద్లనే: నా. = మనస్సులనే. ఓర్నీయవ్వ యాద్లనే వొత్తుండేందిరో!. (కక్క:15)

యాపారం: నా. = వ్యాపారం. అక్కడ మా కులపోల్లు యాపారం జేసుకుంట శానా ఏండ్లబట్టి వుంటున్నరు. (అడవి:25)

యాప్పుల్ల: నా. = వేప పుల్ల. ఇంతలకు నర్సిగాడు యాప్పుల్ల నములుకుంటొచ్చిండాడికి. (ము.ప.:80)

యారాలు: నా. = భర్త అన్న లేదా తమ్ముని భార్య. యారాల్ని దగ్గర్కి బిల్సుకొని మాకక్కడ పొట్టకెల్లం కష్టమైతుంది అక్కడ్నించి దిర్గి రొండు మూడ్నెల్లల్ల మన ఊరికొత్తం. (కక్క:9)

యాల: నా. = సమయం. పొద్దు పక్కకొంగె యాలైంది. (కక్క:4)

యాల్లమీన: నా. = వేలకు. సమయానికి. యాల్లమీన తిండిలేక కండలన్ని కరిగిపోయి తోలు ఊగులాడ్తంది. (కొలిమి.:52

యాల్లవడితే: క్రి. = సమయమొస్తె. భూమికోసం ఇక మేము ఏమైనా చేస్తం. యాలవడితే సస్తం కూడ అన్నాడు మధు ఆవేశంతో ఊగిపోతూ. (అడవి:155)

యాష్ట: నా = ఆయసం. యాష్టొస్తున్నది మామా! జెరసేపు ఈడనే కూసుంటం! అన్నదు సెంద్రయ్య. (ము.ప.:53)

యాష్టొచ్చి: క్రి. = అలసట వచ్చి, ఆమెయితే యాష్టొచ్చి గమ్మునూకుంటది. (ము.ప.:11)

యింకేంర: సర్వ. = ఇంకేమిటిరా. ఇంకేందిరా రెండు గంటలు నీయికాదంటె పైసలే పైసలు అన్నాడు పకపకా నవ్వుతూ. (అడవి:79)

యిట్టం: నా. = ఇష్టం. గ నల్గురేలేరని గద నేనబడ్తి... నీ యిట్టం. (కొలిమి.:62)

యిత్తనపొద్లు: నా. = విత్తనపు వడ్లు. ఏంమ్లే తాత ఉంటగని యిత్తనపొద్లు మండెగుట్టాల్రేపు. (కక్క:40)

యిరాము: నా. = విరామం, విశ్రాంతి. నిన్న అద్మంత రాత్తిరిదాకీన్నే వుండెరా. పాపము వానికి పని యిరాముందా. (జె.యి.:37)

యెల్లస్తం: క్రి. = వెళ్ళి వస్తాం. ఇక యెల్లస్తం. (అడవి:68)

యేంచి: క్రి. = వేయించడం. రొండు మూడు తడ్వలు ఎండబోసి తున్కలు ఒట్టొర్గ జేసి పెంకమీన యేంచి కారం పొడి జల్లి పూటకు కాలమెల్ల దీసింది లస్మక్క. (కక్క:44)

యేమక్మా: అన్య.నా. = ప్రభుత్వశాఖ. సదరు లైబ్రరీ ఖాయం చేయుటకు మీరే యేమక్మా నుండి అయినా హుకుం పొంది వున్నారా అగరు పొందకున్నట్లయితే ఫౌరన్ పొందవలసింది. (చి.దే.:44)

యేర్గ: నా. = మల విసర్జన. ఇంగ వొత్తున్న ఆగుంబ్రి యేర్గొత్తుంటె బోయినని అబద్దమాడిండు. గాల్లదాంట్లనే పెద్ద జీతగాడు ఎదురొచ్చిండు. (కక్క:46)

యౌసాయం: నా. = వ్యవసాయం. ఏంబ్రా మా నమ్మకంగ ల్లోడివని నమ్ముకుంటే జీతముంచుకోవాల్నన్న కాయిశిబడి వుంచుకున్నందుకు యౌసాయం తెర్లయ్యేటట్టుంది. (కక్క:15)

రంకె: నా. = యుద్ధానికి (పోట్లాట)కు కాలు దువ్వుట. పటేలుపట్నం కెల్లి దిగిండు తాగి మీసాలు దువ్వుకుంట రంకెలు గొడ్తుండు. (కక్క:116)

రండ బత్కు: నా. = ఏమీ చేతగాని బతుకు. రారిర్ర ఎక్కిరి మొకంల్నామడ్డ ఎందుక్క బత్తర్ర రండబత్కు సూదరోల్లను పులులొలెరెచ్చగొట్టి కొట్లాటకు దోలిచ్చింద్రు. (కక్క:67)

రండ: నా = మగతనం లేనివాడు. కొడ్కు రండాయె దీన్ని ఇంకోల్ల పాల్గావొద్దని దినాం ఇర్కాట్న బెట్ట జూసిండు. (కక్క:51)

రండ్లి: క్రి. = రండి. తీరం ఉంటే దఫ్తర్ కు రండ్లి. (అడవి:52)

రంది: నా. = బాధ. వొక్కటే రందినబడి అప్పట్కె కచ్చీర్కొచ్చి రొండు దినాలైందని కుమ్లి కూసుండు పకీరయ్య ఏంజెయ్యలేక ఇంటికి బోయిండు. (కక్క:75)

రకం: నా. = నిర్ణయించిన ధర లేదా రూపాయలు అని అర్థం. సాధారణంగా భూమి శిస్తును గూర్చి రైతులు అడిగేప్పుడు 'ఎకురానికి ఏ రకం గట్టమంటరు'. అని అడుగుతుంటారు. ఆడు అట్టిగనే ఇత్తండా రకం (కొలిమి.:114)

రచ్చించాలె: క్రి. = రక్షించాలి. దొరలు మీరే రచ్చించాలే. (చి.దే.:17)

రయికెపేగు: నా. = రవిక బట్ట. ఒంటిమీన రయికెపేగు లేనిదాన్ని నకురాలేంజేత్త బాంచెన్! (కొలిమి.:120)

రసీదు: అన్య. = చెల్లు పత్రం, డబ్బులు మొదలైనవి ముట్టినవని రాసి ఇచ్చే పత్రం. ఇగో గీ కాయిదం మీన అయిదువేలు రసీదు రాసిన, కాయిదమయె దన్కు కానిగిరి రశీదు రాసుకున్న. (కొలిమి.:145)

రస్త: అన్య. = దారి. గిప్పుడు రస్తకొచ్చిన్రు. చంబార్‌కే దేవ్ కో చప్పల్‌కీ పూజా. నర్మి తోటి ఇంటారు. (చి.దే.:76)

రాంగ: క్రి. = రాగా, వస్తుండగా. తుపుక్కున మొకంమీన ఊంచిండు. గుడగుడ సప్పుడు రాంగ బుర్రల రాల్లేసి ఊపినట్టుగ సెప్పరాని తిట్టు తిట్టిండు. (కొలిమి.:135)

రాకడేంది: క్రి. = రావడమేంటి. ఆ భూమి పోకడేంది. మేం గిట్ల రాకడేంది. (అడవి:67)

రాకపోతిరి: క్రి. = రాలేదు. పిల్ల పెద్దమనిషైందని సెప్పంపితే రాకపోతిరి. (కొలిమి.:105)

రాచిరంపాన: క్రి. = హింసించుట. శనగపిండి రుచిమరిగిన ఆంబోతోలె తల్లీ కొడుకులు ఆమెను గూడా రాచి రంపాన వెట్టింద్రట. (ఆ.పి.:129)

రాజాంతంగ: వి. = రాజులా. గట్ల కాలుమీన కాలేసుకొని రాజాతంగ కూకుంటెనే కొబ్బరికాయలు గొడ్తరు. (కొలిమి.:72)

రాజేయు: క్రి. = ముట్టించు. సాట దీస్కొని బియ్యం జెర్గి గాలిచ్చింది లింగమ్మ రాజేస్నపొయి మీద బియ్యం కుండ బెట్టిండు. (కక్క:37)

రాత్రి యాల్ల: నా. = రాత్రివేళ. ఇప్పుడు రాత్రి యాల్ల. (అడవి:25)

రానేవడ్తి: క్రి. = రానే వస్తున్నాను. అదే కాల్లతోని ఉరుకుత రానేవడ్తి. (కొలిమి.:91)

రాపోర్రి: క్రి. = రాండ్రి, రండి. గాడు ఎటుబొయ్యిండో దేవ్లాడ్కరాపోర్రి గానొంతు దూపకు గట్క బట్కొచ్చిన. (కక్క:46)

రామసక్కదనాల: వి. = రాముని అందంలాగా, రామచిలుకవలె అందమైన అని సాధారణార్థాలున్నాయి. ఏ చీకు చింతా లేకుండా, వయ్యారంగా అని ప్రయోగార్థం. ఏలుబెట్టికొన్న ఇంజన పెట్టుకొని రామసక్కదనాల నిదుర బోతన్నవ్... (కొలిమి.:124)

రాయె: క్రి. = రావె. జెర జెపజెప రాయె పొద్దెక్కుతంది... (కొలిమి.:53)

రారాదుర: క్రి. రావచ్చు కదరా. దా... దా... నర్సింహం... దా ఇటేటు రారాదుర... (కొలిమి.:141)

రికాబులు: నా. = మూత, అన్నం తినే పాత్ర. ఆంగ్లంలో ఇప్పుడు మనం పిలుచుకునే ప్లేట్. రికాబులు తెప్పించాడు. (అడవి:50)

రిట్: అన్య.నా = ఆజ్ఞాపత్రిక, లిఖితపూర్వక ఆజ్ఞ జారీ చేయుట. ప్రభుత్వ జీ. ఓ. పై హైకోర్టుల రిట్ దాఖలయ్యి వాదప్రతివాదనలు మొదలయినై. (స.హై.:60)

రిథమిక్: అన్య.నా. = లయబద్ధంగ. హర్ ఏక్ మాల్ చారానా. అని రిథమిక్‌గ అరుస్తున్నరు. (స.హై.:118)

రివాజు: అన్య.నా. = ఆనవాయితీ. ఈ దుంపపట్టి అయిపోంగనే మనం పండించిన పంటకెల్లి ఇంత అని మామూళ్ల కింద ఇచ్చుకోవాలి. అది రివాజు. (అడవి:69)

రిహా: అన్య.క్రి. = వదిలి పెడతారా. లంబాడీల్ను రిహా చేస్తిరా, మీకూ ఖత్రే, నాకూ ఖత్రేనే. (చి.దే.:71)

రునం తీరిపాయె: క్రి. = బంధం తీరిపోయింది అనే అర్థంలో వాడుతారు. ఇయ్యాలతోని అల్లిగూడెంతోని రునం తీరిపాయె. అంటూ లేచారు ఇస్రు, ఫక్రు, కొండడు. (అడవి:68)

రుమాలు: అన్య.నా. = తలపాగ. మంగలి పోశన్న మైలపోలు దీసి గవన్ని గింజల్ని రుమాల్గుడ్డల మూటగట్టుకుండు. (కక్క:63)

రుసుం: అన్య.నా. = డబ్బు, రొక్కం. అది సభ్యత్వ రుసుం అట. (స.హై.:49)

రూపాయిపావ్ల: నా. = ఒక రూపాయి ఇర్వైఐదు పైసలు. దినామ్కు రూపాయిపవ్ల వచ్చేడిది కష్టమయితున్నది. అందుకోసాకె నేతగాండ్లు శానమంది ఊర్లపొంటె కూలిపన్లకు పోతున్రు. అండ్లన్న దినామ్కు రోంద్రూపాలొస్తయిగద!. (ము.ప.:34)

రూపాయెల్పు: వి. = రూపాయి బిళ్ళంత వెడల్పు. మొఖంల మొగన్ని పోగొట్టుకున్న కలున్నది గని నొట్ట రూపామెల్పు బొట్టున్నది. (కొలిమి.:78)

రెండర్రలు: నా. = రెండు గదులు. బావనారిశి ఇల్లు మిద్దెఇల్లునెగాని ఏమంత పెద్దగ లేదు. ఉన్నయి రెండర్రలు. మొగ్గంకోసానికి ఏరె జాగున్నది. (ము.ప.:30)

రెండేండ్లబట్టి ఏసిందే ఎట్టెం దిగిందే బుడ్డు: క్రి. = వస్తే వచ్చినట్టు పోతే పోయినట్టు. రెండేండ్లబట్టి ఏసిందే ఎట్టెం దిగిందే బుడ్డు. ఇంటి కిత్తచ్చిందిలేదు. (కొలిమి.:105)

రెక్క: నా. = చేయిపట్టి. రెక్కబట్టి లేవట్టిండు. (కొలిమి.:59)

రెగ్యులర్: అన్య. = క్రమం. గన్‌ఫౌండ్రీల స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైద్రాబాద్ ముందు బాంబే హోటల్‌ను రోడ్లు వెడల్పు చేసే కార్యక్రమంల మున్సిపాలిటీ వాళ్ళు కూలగొట్టినప్పుడు రెగ్యులర్‌గా వచ్చే కస్టమర్లందరూ కండ్ల నీళ్ళు పెట్టుకున్నరు. (స. హై.:68)

రెయిబగలు: నా. = రాత్రి పగలు. నాయన కాడెయ్యలెక్క-తన కోసానికి కండ్లిప్పుకోని రెయిబగలు కాసుకోనున్నరు. (ము.ప.:125)

రెయ్యంత: నా. = పగలంత. 'వచ్చినంక, వాని సేత రెయ్యంత కండెలు వట్టిపియ్యకుంటె, నాపేరు రుశిగాదు!. (ము.ప.:72)

రెయ్యిదంక: నా. = రాత్రి వరకు. అట్లనే అని మూస్త, తెరుస్త సుంచు గుంజుత, పలగ్గొడ్త, వాయితీడ్త, శేడు జరుపుత, పలకేస్త-పొద్దంత నేస్త, రెయ్యి దంక, అట్ల సేతులు, కాల్లు, కండ్లు, కడుపు అన్ని మొగ్గంమీదనె వెట్టి పనిసేస్తె నేసకమయితది. (ము.ప.:37)

రెస్టు: అన్య. = విశ్రాంతి. నాయిన నాల్గు రోజులు శెలవు బెట్టి ఇంట్లనే రెస్టు దీసుకున్నడు. (ఆ.పి.:70)

రేగ్గంప: నా. = రేగు కంప. కంచెనిండ కాలు గదల్నియ్యని సంద్ర తుమ్మలు రేగ్గంప మండలల్లుకొని తొవ్వంతా గప్పేస్నయ్!. (కక్క:3)

రేత్తిరికి: నా. = రాత్రికి. రేత్తిరికి నీ తిండి సంగతి ఎట్లంటవు(అడవి: 26)

రేపీయేల్ల: నా. = రేపు ఈ సమయానికి. దొర తల్సుకుంటె నర్సన్న రేపీయేల్లకు మల్ల మంచి నీల్లడుగకుంట సెల్లిపోడా (కొలిమి.:86)

రేల్గాడి: అన్య. = రైలు బండి. మల్ల, దునియ పుట్టినసంది ఎప్పటిలెక్కనె ఉన్నదా మన తాతాండ్లు రేల్గాడి ఎన్నడన్న సూసిన్రా. (ము.ప.:23)

రొండి: నా. = నడుంలోని పక్కభాగం. కనకయ్య రొండిలనుంచి జేగర్తగ రూపాలుతీసి ఓటోటి లెక్కపెట్టి...అరుగుమీనికెక్కి సొపల కింద బెట్టిండు. (కొలిమి.:70)

రొండెయ్యిలు: నా. = రెండు వేలు. ఓ తాత! మాయమ్మ మార్వానం బోయేటప్పుడు పటేలు దగ్గర రొండెయ్యిల రూపాల బాకీ దీస్కున్నగ పైసలు మాత్రం ముందుగాల ఇప్పిత్తె పద్దెల్లె తెల్లారి జీతమూకుంట. (కక్క:31)

రొచ్చు గుంటల్ల: నా. = మల, మూత్రాలతో కూడుకొని ఎత్తు పల్లాలు ఉన్న పశువుల కొట్టం. నాత్రంత రొచ్చు గుంటల్ల, దోమలు కుట్టున్న గొడ్లు బజార్లల్ల లేగబొక్కుల ... (కొలిమి.:51)

రొటీన్: అన్య.నా. = యథావిధి, మామూలు. రొటీన్ జీవితాన్ని బద్దలు కొట్టిన ఈ ఉద్యమం వల్ల స్వామి హుషారుగ వున్నడు. (స.హై.:11)

రొదపెడ్తన్న: క్రి. = చప్పుడు చేస్తున్న. గుడిసేపటికి గాలికి బొయ్యిన రొదపెడ్తన్న మక్కకర్రల పొపుకుంట సుంకరి రాయనర్సయ్య అటుకెల్లచ్చి దట్టమీన నిలుసున్నడు. (కొలిమి.:89)

రొమ్ము: నా. = ఛాతి భాగం. కోడెకు కోడెకున్న ఓ తిక్కలోడు కట్టె కోసమొంగిన పటేల్ను రొమ్మున తన్నిండు. (కక్క:70)

రోక: నా. = వైపు. ఇంటికొచ్చిన మంగలామె జర్గురగాడ్డి జర్గని పక్కకు జరిపి పొల్ల కడుపు కన్నికజూశింది. పిండమొక్కరోకు లేనట్టుంది. (కక్క:109)

రోకలి బండ: నా. = రోకలి కర్ర. మంచిగ పంది పొతమైన తోలును రోకలి బండతోటి సద్ను జెయ్యాలె. (కక్క:47

రోషపడలేదు: క్రి. = కోప్పడలేదు. అయినా ఫక్రు రోషపడలేదు, పంతానికి పోలేదు. (అడవి:63)

రౌతులు: నా. = రాళ్ళు. పదిపన్నెండుమంది ఉస్కెగంపలు మోస్తున్రు. ఒకలిద్దరు రౌతులు గొడ్తున్రు. ఒకదిక్కు దంగు ఆడుతున్నరు. (ము.ప.:22)

లంగర్: అన్య.నా. = గొలుసు. తొందరగ తన కొడుకు తిరిగి వస్తే 40 కిలోల బంగారంతో లంగర్ చేయించి వాటి ముక్కల్ని పేద ప్రజలకు పంచుతనని అల్లాకు మన్నత్ కట్టింది. (స.హై.:160)

లంజ: నా. = వ్యభిచారి. సత్తి సంసారేగని ముత్తిలంజదట మీకెంద్కు ఊకోరి ఎవతెస్వంటిదో ఎక్కడెక్కడ బోయస్తదోనాకు దెల్వదానే". (కక్క:16)

లంజాడ్ది: నా. = వ్యభిచారం చేసే స్త్రీ. ఇగ నన్ను జంపిత్తది! అది లంజాడ్ది గాదూ! పూకాశెకు మంచమ్మోసినోండ్లు లేర ఇండ్ల. (కక్క:20)

లంజిర్కాన్కి: నా. = వ్యభిచారానికి. నా మర్దలు జూడు లంజిర్కాన్కి దెగబడి బర్రోల్ల ఎల్లిగాన్ని ఉంచుకుంది సూడే అగసూడు గడింట్లనె ఉండు. (కక్క:18)

లంజెకాన: నా. = లంజెదాన. ఇన్నావే ఇటురా లంజెకాన... (కొలిమి.:116)

లంజొడ్కు: నా. = అక్రమ సంతానం. పనికత్తితోటి పగల్జీరి సీయ్యెల్దండయేస్త లంజొడ్క!. (కక్క:19)

లందు: నా. = సోమరి. యింటివా కథ గందుకని గింతైంది లేకుంటె మొగులైపోయేది మాది మాకు తెల్సుకో లండోడ. (కక్క:96)

లంద: నా. మాదిగ కులస్థులు పశువుల చర్మంతో చెప్పులు కుట్టడానికి ముందు చర్మాన్ని కొన్ని రోజులవరకు నీళ్ళతో ఉన్న ఒక గుంటలో నానబెడతారు. దీన్ని లంద అని పిలుస్తారు. లందలన్న సూడకపొయినవ్... (కొలిమి.:135)

లంబుద్కం: నా. = పెద్ద కత, బాధ. ఇంటివార కక్కా ఎట్టిగొట్టాలంటె గింత లంబుద్కం వుంటది. (కక్క:35)

లకోటా: నా. = లక్ష. లకోటా ప్రశ్నలకు కోటా జవాబుల్లా నడుస్తున్న సంభాషణ కళావతికి చప్పగా తోచింది.” (ఆ.పి.:101)

లగాం: అన్య.నా. = గుర్రపు కళ్ళెం. ఊరు దాటడంతో ఎటు పోవాలో తెలియక గుర్రం లగాం గుంజి పట్టాడు అమీన్‌సాబ్. (అడవి:106)

లగ్గం: నా. = పెళ్లి. బిడ్డ లగ్గంజేసిన. (అడవి:91)

లగ్గమయినంక: క్రి. = పెళ్ళి అయిన తర్వాత. సాలోని బిడ్డయినంక నేర్వకుంటె ఎట్ల రేపు లగ్గమయినంక మగనికి పెండ్లం సాయంచెయ్యకుంటె నేసకమెట్లయితది ఏమి తింటది మల్ల’ అన్నడు రాజయ్య. (ము.ప.:67)

లడాయిలు: నా. = కొట్లాటలు. నీ అంతు పనెవ్వడు జేత్తర్రా నువ్వు లడాయిలు సేసుకుంట కూకుంటె... (కొలిమి.:59)

లపుక్కునందుకొని: క్రి. = వెంటనే అందుకొని. ఆటిని పట్వారి లపుక్కనందుకొని జేబు లేసుకున్నడు. (కొలిమి.:70)

లప్పెడంత: నా. = ఎక్కువ మోతాదు. యాక్ తూ అని కాండ్రించి వాడి ముఖం మీద పద్మనాభం లప్పెడంత ఉమ్మేసినాడు. (స.హై.:136)

లఫంగ: అన్య.నా. = దుష్టుడు, నీచుడు. లఫంగ వేషములాటా. (స.హై.:125)

లబ లబ: నా.= అరవడం, మొత్తుకోవడం అనే క్రియలకు చేసే ధ్వన్యనుకరణం. (కొలిమి.:100)

లబ్బరు: నా. = రబ్బరు. మందంగా, మెరిసె మెత్తటి సెత్తతోటి లబ్బరు బొమ్మతీర్గ... పొట్టి లాగుతోని మెడల పులిగోరు బంగారు గొలుసుతోని... (కొలిమి.:75)

లమ్డి: నా. = ఒక తిట్టు. మీ పెద్దయ్య వొత్తన్నాడ్రా గాడు సెడ్డలమ్డీకొడుకు నిజంగొత్తన్నడా సెప్పు. (కక్క:57)

లవు సలి: వి. = చాలా ఎక్కువ చలి. మీ అక్కడ లవు సలి వుండేతట్టుంది. (అడవి:26)

లష్కరీ ఉర్దూ: అన్య.నా. = . యాసలో, భాషలలో దక్కనీ ఉర్దూ ప్రత్యేకతను సాధించింది. దీనిని లష్కరీ ఉర్దూ లేదా లష్కారీ అని కూడా వ్యవహరించేటోళ్ళు. (స.హై.:54)

లష్కర్: అన్య.నా. = సైన్యం. చివరికి లష్కర్‌ల అంజలీ టాకీస్ చౌరస్తా అయినా కావచ్చు. (స.హై.:135)

లస్సీ: అన్య.నా. = నీళ్ళు, చల్ల కలిపిన పాలు. ఒక ఆదా పావు గరం గరం జిలేబీలను తిని యాంటీ డోస్‌గ పక్కనున్న మరో గప్‌చిప్‌ల బండిల అప్పుడే తీసిన వేడి వేడి మసాలా మిరపకాయ బజ్జీలు. (స.హై.:120)

లాంగ్ పోయెం: అన్య.నా. = దీర్ఘ కవిత. అంత లాంగ్ పోయెం ఎట్ల గుర్తుపెట్టుకున్నడో అని ఆశ్చర్యమేసింది. (స.హై.:80)

లాంతరు: అన్య.నా. = దీపం. బ్యాటరీలు, పెట్రోమాక్సులు, లాంతర్లు గూడా వచ్చినై. (ఆ.పి.:83)

లాగాయించు: క్రి. = తగిలించు. నేను భీ నాలుగు లగాయించిన. (చి.దే.:41)

లాగు: నా. = చెడ్డి, నిక్కరు. అట్లనే వాడు వేసుకునే అంగీలాగు కూడ ఇవ్వమని అడిగినాడు. (స.హై.:88)

లాగెబొక్కులోలె: నా. = లేగ దూడలవలె. పెయికంగీల్లేని పసుల పోరగండ్లు లెల్లె పాటలు పాడుకుంట, పసుల తోకమట్టలిరుసుకుంట, సెంగలిచ్చుకుంట, లాగెబొక్కులోలె ఒర్లుకుంట, నడుత్తండ్రు... (కొలిమి.:51)

లాఠీలు: నా. = కర్రలు. లాఠీలు ధరించిన పోలీసులు. (స.హై.:12)

లాతు: నా. = తన్నులు. ఖందిల్ తెస్తవా లాతు లింటవ్‌బే అని కేకలు వేశాడు. (చి.దే.:65)

లాపరువ: నా. = నిర్లక్ష్యం, అశ్రద్ధ. లాపరువ ఎక్కువయిపోతంది. (కొలిమి.:91)

లాష్: నా. = శవం. లాష్ లంబాడొండ్ల హవాలా చేసి పొద్దాల లంబాడోల్ను పట్కపోత. (చి.దే.:71)

లాయర్: అన్య.నా. = న్యాయవాది. సిద్ధిపేటల ఆయన ఒక యువ లాయరు. (స.హై.:62)

లాయిరి: నా. = మగ్గాలలో ఒకరకం. అండ్ల ఒకటి పింజెర మొగ్గం. బొగిడి, లాయిరి, పువ్వు, పిందె, నమిలి ఆంస ఏ నమోనన్నగాని దానిమీద మంచిగ వద్దయి. (ము.ప.:135)

లాల్చీ: నా. = ఒక రకమైన చొక్క. హిందూ సంస్కృతికి సంబంధించిన తెల్లటి లాల్చీ, పంచెలను ధరిస్తామని డిమాండ్ చేసినారు. (స.హై.:56)

లావు: నా. = మంచి, పెద్ద, మేలు. నిన్ను పంపి ఇఠల్ సేర్ లావు మంచి పనిచేసిండు. (అడవి:36)

లాసిగ: నా. = గట్టిగ. సిగ్గయితె నాదె పోతది మీకెందుక్!" లాసిగ వొర్లింది కలెమ్మ. (కక్క:21)

లాస్ట్: అన్య.నా = చివరి. లాస్ట్ వర్కింగ్‌డే కాగానే ఇంటికి రమ్మని నిన్ననే కేశవరావు నుండి ఉత్తరమొచ్చింది. (ఆ.పి.:114)

లిస్టు: అన్య.నా. = జాబితా, చిట్టా. అక్కణ్నుంచి అమరావతి, శ్రీశైలం, మహానంది... అనుకుంట చాంతాడంత లిస్టు చదివినాడు ఆ ముసలి సాధువు. (స.హై.:144)

లూట్లుపోయిన: క్రి. = ఏదైన పంట కోసిన తర్వాత ఆ భూబాగంలో మిగిలిపోయిన ధాన్యభాగాలు. నాకోడల్కి, కాయిసైన కాయలు పండ్లు లూట్లుపోయిన తోటలన్నిదిర్గి పరిగెకాయ లేర్కొచ్చి కడుపునిండదిని పిచ్చిన దానిపానం సల్లబడ్సిన. (కక్క:1)

లూటీ: అన్య.నా. = పెద్ద ఎత్తున దోపిడీ చేయడం. అరబ్బు గుండాలు వారి ఇండ్లపై దాడి చేసి సామానుల్ని లూటీ చేసి వారి భవంతులను నేలమట్టం చేసినారు. (స.హై.:221)

లెక్కకి: నా = పద్ధతితో. మా అయ్య సచ్చిండు నా సిన్నతనముల్ల మాఅయ్యమ్మ కాల్లేల్లబడి లెక్కకు సాదింది నాకోసం కన్నకట్టబడి సాసింది. (కక్క:121)

లెక్చరర్లు: అన్య.నా. = ఉపన్యాసకులు, అధ్యాపకులు. లెక్చరర్లందరూ సాలార్‌జంగ్ హాల్ ఎత్తయిన మెట్లపై నిలబడి ఊరేగింపును చూస్తూ, నవ్వుకుంటూ మాట్లాడుకుంటున్నరు. (స.హై.:12)

లెక్చర్: అన్య.నా. = ఉపన్యాసం. కాలేజి క్లాసులో లెక్చర్‌లా విన్నారంతా. (ఆ.పి.:32)
లెటర్: అన్య.నా. = లేఖ. ఇంత అందమైన లెటర్ నాకెవరు రాసినారబ్బా అని వెనుకవైపు ఫ్రం అడ్రసు చూస్తే వేణు , రంగ్రేజి బజార్, లష్కర అని ఉంది. (స.హై.:95)
లెఫ్ట్ టర్న్: అన్య.నా. = ఎడమ వైపు. లెఫ్ట్ టర్న్, రైట్ సైడ్‌ల కుతుబ్ షాహీలు కట్టించిన అషుర్‌ఖానా. (స.హై.:10)
లెల్లె పాటలు: నా. = ఒక రకమైన జానపద గేయం. పెయికంగీల్లేని పసుల పోరగండ్లు లెల్లె పాటలు పాడుకుంట.. (కొలిమి.:51)
లెస్స: వి. = చాలా. ఈ ఊర్ల సాలోండ్లు లెస్సగున్నరు. పింజెరమొగ్గాలు గూడ శానున్నయి. (ము.ప.:81)
లేంగనే: క్రి. = లేవగానే. గుడిముంగల పెద్ద నెగడు లేంగనే అందరు సుట్టుకూసున్రు. (ము.ప.:53)
లేకి: నా. = పిసినారి. ఓమ్మా సర్పంచి గీ ఊల్లె నువ్వున్నట్టా లేనట్టా గిదంత జర్గుతుంటే లేకిలంజగొడుకుల్నడుగొద్దు (కక్క:106)
లేగబొక్కుల: నా. = లేగదూడలను. నాత్రంత రొచ్చు గుంటల్ల, దోమలు కుద్తున్న గొడ్లు బజార్లల్ల లేగబొక్కుల ఆఖరి సూపు సూసుకొని... (కొలిమి.:51)
లేట్: అన్య.నా. = ఆలస్యం. బస్సులన్నీ బంద్ కావున నడుచుకుంట వచ్చేసరికి గోపి అండ్ కంపెనీ జర లేట్ అయ్యిందట. (స.హై.:120)
లేడిటీచర్: అన్య.నా. = ఉపాధ్యాయురాలు. మా ఊరికి లేడిటీచర్ రావడమిదే మొదలు. (ఆ.పి.:12)
లేపనం: నా. = పూత. తినే పదార్థాల మీదనే గాక ఆ వరఖ్ రేకుల్ని హిందూ దేవాలయాలల్ల ఆలయ గోపురంపై, విమానం, గర్భగుడి, రథాలపై లేపనం చేస్తారు. (స.హై.:08)
లేబర్ రూమ్: అన్య.నా. = ప్రసూతి గది. స్వామిని కనటానికి లేబర్ రూమ్‌ల టేబుల్ మీద పండుకుని నాకు సుభాష్ చంద్రబోస్ లాంటి కొడుకు పుట్టాలని మనస్సుల అనుకుంది. (స.హై.:138)
లేవట్టి: క్రి. = లేపి. ఇరిగిపోయిన మక్కకర్రలను లేవట్టి పిచ్చిగ సూసిండు... (కొలిమి.:54
లేసితాన్కి: క్రి. = లేవటానికి. ఆన్నిలేపుంద్రి రక్తమంత కారుతుంటె. అనంగనె లేపి మంచంల కూసోబెట్టింద్రు అంతల లేసితాన్కి ఉశారై పాటందుకుండు. (కక్క:120)
లేసిన్రు: క్రి. = లేచారు. పిలగాండ్లంత లేసిన్రు. (ము.ప.:61)
లేసుడే: క్రి. = లేవడమే. కొత్తిచ్చి రోగం గొనుక్కున్నట్టే గిసొంటి ఎవారాలు. అత్తడు గావచ్చు, లేవద్దు... లేసుడే అంబటాల్లకు లేత్తరు దొరలు. (కొలిమి.:109)
లైనుక్లియర్: అన్య.నా. = అడ్డంకులేవు. “లైనుక్లియరైందనుకుంటే కళావతి సారయ్య కోసమే కారు తెప్పించుకొని వెంటబడింది గదా!” (ఆ.పి.:150)
లైబ్రరీ: అన్య.నా. = గ్రంథాలయం. ఊర్లో లైబ్రరీ ప్రారంభించాలనే చర్చ ప్రారంభమైంది. (ఆ.పి.:32)
లొట్లు: నా. = కల్లుముంతలు. ఎవడో గౌండ్ల పదుసోదు తాడుమొగిల లొట్లు కట్టుకుంట లెల్లెపాట పాడ్తండు. (కొలిమి.:81)

లొద్దులు: నా. = లోయ లాంటి ప్రాంతం. పొద్దుట్నించి వాగులు– వంకలు, లొద్దులు–లొంకలు తిరిగి తిరిగి అలిసిపోయారు ఆబ్కారీ సిబ్బంది. (అడవి:98–99)

లొల్లి: నా. = గొడవ, కొట్లాట. మీతోని లొల్లి ఎందుకు మాకు అని అంటుండగానె. (అడవి:72)

లోకల్: అన్య.నా. = స్థానిక. లోకల్ బస్సుల పొద్దున పోతడ (ఆ.పి.:15)

లోగింట్ల: నా. = లోపటింటిలో. బంగల మీనింట్ల ఎవలో కోపంకొద్ది ఈణ ఆయించుతండ్రు. లోగింట్ల ఎక్కన్నో గోడలు ధనిచ్చేటట్టుగ కుక్క మొరుగుతంది... (కొలిమి.:75)

లోపట్లకు: నా. = లోపలికి. గింత లోపట్లకు ఎందుకొచ్చినవ్ బే. (అడవి:73)

వంకీలు: నా. = వంకరలు. గొట్టె బొచ్చులా వంకీలు తిరిగిన జుట్టు.... (ఆ.పి.:14)

వండర్‌ఫుల్: అన్య.నా. = అద్భుతం. పిల్లగాడికి ఆ దృశ్యం వండర్‌ఫుల్‌గ ఉంది. (స.హై.:64)

వకీలు: అన్య.నా. = న్యాయవాది. వృత్తిరీత్యా వకీలు. (స.హై.:135)

వగలు: నా. = మాయలు. వగలు లొలక బోస్తూ వయ్యారంగా అతనికంత దగ్గరగా కూచుంటెందుకూ. (ఆ.పి.:130)

వచ్చిండె: క్రి. = వచ్చాడు. ఆ నడుమ మా తల్లి కాలంజేసినప్పుడు సూసిపోను మ ఇంటికి వచ్చిండె. (అడవి:28)

వచ్చిండ్రు: క్రి. = వచ్చారు. అన్నా! నీకొరకెవలో వచ్చిండ్రు. (ఆ.పి.:11)

వచ్చినంక: క్రి. = వచ్చాక. ఇంటికి వచ్చినంక రాత్రి పండుకొనేటప్పుడు నిద్రల మెలకువ వస్తే దాన్నొకసారి తనివితీరా చూసుకుని మళ్ళీ నిద్రపోయినాడు. (స.హై.:20)

వడిశెల: నా. = పక్షులను కొట్టడానికి ఉపయోగపడే పనిముట్టు, జానపదులు రాళ్లు విసరడానికి మధ్యలో ఏర్పర్చిన చిన్న చిక్కము గల తాడు. వడిశెల తాకిన లెక్క ఎన్కకు దిరిగి సూసిందు, నాగయ్య. (ము.ప.:14)

వతన్: అన్య.నా. = వారసత్వంగా వచ్చిన ప్రభుత్వ భూమి. భవిష్యత్తులో కాలం కలిసొస్తే జిహాద్ చేసి ఈ రక్తాన్ని ఈ వతన్ కే ధారపోద్దాం. (స.హై.:220)

వతన్‌దార్: అన్య.నా. = భూస్వామి. మొత్తం ఊరుభూమి తనదై వతన్‌దార్ కావాలని ఆశ. (అడవి:53)

వద్దననీకి: క్రి. = వద్దు అనడానికి. దాని తరీకనే అంత. వద్దననీకి మన మెవలం వద్దంటె మాన్తాది. (ము.ప.:24)

వన్ మినిట్: అన్య.నా. = ఒక్క నిమిషం. ఒన్ మినిట్ నరేశ్. (స.హై.:224)

వరండా: నా. = ఇంటిముందున్న అరుగు, వసార. అందరకీ చాయిలందిన తర్వాత గ్లాసులు ఖాళీ చేసి వరండాలోకొచ్చారు.” (ఆ.పి.:32)

వర్కింగ్‌డే: అన్య.నా. = పనిరోజు. లాస్ట్ వర్కింగ్‌డే కాగానే ఇంటికి రమ్మని నిన్ననే కేశవరావు నుండి ఉత్తరమొచ్చింది. (ఆ.పి.:114)

వలంటీర్లు: అన్య.నా. = స్వచ్ఛంద సేవకులు. వలంటీర్లుగ పనిచేస్తున్నరు. (స.హై.:65)

వలపోత పోతది: క్రి. = తీవ్రంగా ఏడుస్తుంది. ఆమె అక్కడ వలపోత పోతది. (ము.ప.:40)

వళ్ళంతా: నా. = శరీరమంతా. ముఖమంతా, వళ్ళంతా చెమటలు. (స.హై.:44)

వశంగాదు: క్రి. = సాధ్యం కాదు. ఎకురాన పద్దెనిమిదినూర్ల కంటె గవ్వసుత ఎక్కువబెట్ట వశంగాదు. (కొలిమి.:144)

వాకింగ్ టాకింగ్ లైబ్రరీ: అన్య.నా. = నడిచే, మాట్లాడే గ్రంథాలయం. అతనొక వాకింగ్, టాకింగ్ లైబ్రరీ. (స.హై.:96)

వాఖయా: అన్య.నా. = సంగతి. ఒకదఫా ఒక వాఖయా గుజరాయించిరి. (చి.దే.:40)

వాడ: నా. = వీధి, బజారు. ఊర్దిర్గి వొచ్చినమ్ వాడదిర్గొచ్చినమ్ గీ ఊరి ఆడబిడ్డలం అడ్గుతున్నమ్. (కక్క:64)

వాదా: నా. = ఒట్టు, ప్రమాణం. త్వరగా రావాలి సుమా అని చేతిలో చేయి వేయించుకుని వాదా తీసుకుంది. (స.హై.:190)

వాని తాడుదెంప: క్రి. = వాడు చనిపోవాలని కోరుకోవడం. వాని తాడుదెంప, వాని సావు నిర్సావుగాను. (కొలిమి.:165)

వాన్త: సర్వ. = వానితో, ఆ సూపుల్ల మొలికులు తాకినంక, ముత్తాలు వాన్త అన్నది. (ము.ప.:9)

వాపసు: అన్య.నా. = తిరిగి ఇవ్వటం. మంటలను ఆర్పటానికి నీళ్ళు దొరకక ఆ ఫైరింజన్లు వాపసు పోయినై. (స.హై.:62)

వామన గుంటలు: నా. = పిల్లల ఆటలలో ఒకటి. పండు వెన్నల్ల పెద్దలు అష్టాచెమ్మా, పచ్చీస్, పామునిచ్చెన, వైకుంఠపాళీ ఆటలు ఆడుతుంటే పిన్నలు వామన గుంటల పీటనో, చెక్కబొమ్మలతోనో ఆడుకునేటోళ్ళు. (స.హై.:208)

వాయివరుసలు: నా. = వావి వరసలు. జనాలకు వాయివరుసలు లేకుంటయిపోతంది. (కొలిమి.:91)

వారీ: అవ్య. = ఆశ్చర్యాన్ని వ్యక్తంచేసే సందర్భంలో ఇలా అంటారు. వారీ! పొక్కలు తోడేటందుకే ఏండ్లుబద్తె... (కొలిమి.:55)

వార్డెన్: అన్య.నా. = సంరక్షకులు. ముస్లిం విద్యార్థులు వార్డెన్‌కు ఫిర్యాదు చేయగా ఆయన ఆ వందేమాతరం గీతాన్ని పాడటం నిషేధించినాడు. (స.హై.:56)

వాసాలు: నా. = పందిరి, గుడిసె మొదలైనవి నిర్మించటానికి పైకప్పుకు వాడే లావాటి కర్రలు. మరి లగ్గం పందిరికి గిన్ని గుంజలు, వాసాలు, పొరక గొట్టినందుకు అన్నిటికి గలిపి గింత మామూలంటదని తెల్వదురా నీకు (అడవి:92)

వాహ్వాలు: నా. = ప్రేమకవితలు. పర్షియన్ భాషలో అతను వినిపించే మస్నవీల్లు వాహ్వాలను అందుకునేది. (స.హై.:174)

విజిల్సు: అన్య.నా. = ఈలలు. జైలు లోపల పోలీసుల విజిల్సు, అరుపులు, కాల్పుల చప్పుడు, హాహాకారాలు. (స.హై.:154)

వియ్యమందడం: క్రి. = వివాహ సంబంధం కలవటం. ఐనా మీలాంటి మంచి మనుషుల్తో వియ్యమందడం ఎవలకిష్టముండదూ. (ఆ.పి.:121)

విల్లు: అన్య.నా. = వీలునామ. ఆ రాత్రే రహస్యంగా, ఖైరున్నిసాకు కూడా తెలియకుండా తన తదనంతరం తన భార్యాపిల్లలకు చెందవలసిన ఆస్తుల గురించి విల్లు రాసినాడు. (స.హై.:189)

వుడుకు: నా. = వేడి. గాడ్దాకబోయి సప్పట్లేసి రొండుపాటలు పాడొత్తగా పెద్ద దూగుట్ల బువ్వ కూరుంది కడుపునిండ తిను సల్లకాలం వుడుకు తగ్గుతది. (కక్క:97)

వుడ్కిన: క్రి. = ఉడికిన. పొయ్యి పొంగి సల్లారింది వుడ్కిన బువ్వకుండ దింపి నీవు కథ జెప్పనంటె దింపుత లేకుంటె బువ్వ మాడిపోతది (కక్క:96, 97)

వుత్తమడ్సిగాదు: వి. = గర్భిణి స్త్రీ, జబ్బుపడిన మనిషి. అమ్మా నాపెల్లం కలిని మంచిగ జూస్కో దాని రుడాన బడిబోతున్నదాని జీవ్తం ఆగంగాకుంట జూస్కో గిప్పుడు కలివుత్త మడ్సిగాదు. (కక్క:1)

వున్నదాక: క్రి. = ఉన్నంతవరకు. మంచిగ్గాసో అన్నా! ఇస్టీరింగ్ ఖాన్‌దాదా సేతుల వున్నదాక మన పానానికి ఏం ధోకా లేదనుకో. (అడవి:22)

వుమ్మగిల్లెయి: క్రి. = అన్నంలోని గంజిని బయటకు వంచిన తరువాత ఇంకా మిగిలిన గంజిని చిన్నపాటి మంటతో అవిరి చేయటాన్ని ఉమ్మగిల్లనివ్వడం అంటారు. మూతవెట్టి వుమ్మగిల్లెయి. (అడవి:27)

వేస్టు: అన్య. = వృథా. అకాడమిక్ ఇయర్ వేస్టు అయిందని వాని డాడీ ఒకటే కాకి గోలనట. (స.హై.:133)

వొంచు: క్రి. = వంచు. వొంకర టింకర వొంగుతున్న అమ్మలక్కలను జూసి అసేయ్ ఓ ఆసులార నడుము వొంచురాదుర్రీ పిక్కుటంగ తిని వొంగితె వొంగొత్తాదె అంటుండంగనె. (కక్క:98)

వొంచె: నా. = చిన్న గంప. ఎన్కముందు వొడి మాదిగోని వొంచె నింపుకోవొచ్చు. (కక్క:34)

వొంతెన్లు: నా. = వంతెనలు. సింపిరినెత్తి మీన కొప్పుముడ్సి గోశికాశెబోసి సద్దుమన్గుతున్న పొద్దుగూకిట్ల సిబ్బితీగెల వొనం కాల్లకింద వొంతెన్లు గట్టినట్టుండె. (కక్క:2)

వొంద: నా. = వంద, నూరు. ఆ పాతళగరిగె వింత ఆకారంతో ఉంగరాల గొలుసులతో, మొండ్లతో, కొండ్లతో గలగల చప్పుళ్ళతో వెయ్యికాళ్ళ జెర్రోలె, వొంద చేతుల ఆక్టోపసోలె కనబడుతుంది. (స.హై.:63)

వొగరు: నా. = వగరు. వొగరు భస్మాలు, చేదు కషాయాలు, వాంతికొచ్చే మందుల ఉండలు. (స.హై.:112)

వొచ్చింది: క్రి. = వచ్చింది. తర్వాత కాలంల ఈ చెరువులు, కుంటలు అన్నీ ఎండిపోయి, మరికొన్నింటిని బలవంతంగ పూడ్చేసి, రియల్ ఎస్టేట్ల లాభాల బేహారులు వాటిని ప్లాట్లుగా మార్చిన తర్వాత ఆ బావులల్ల నీటి ప్రమాణం తగ్గుతూ వొచ్చింది. (స.హై.:05)

వొట్టం కూతలు: నా. = అనవసరపు తిట్లు. ఓ పట్లమ్మా గంత మంచిగనే వుండ్గని నన్నుగా వొట్టం కూతల్గుయ్యకు నీ తల్లిగంట్లింకో–పాలంటివో నీజీతం గూడ జెయ్యన్” నీ కన్దాని పూ…మ…నోట్లెనోట్లె గున్గిండు కక్కడు. (కక్క:6)

వొట్టి తున్కలు: నా. = ఎండు మాంసం ముక్కలు. వొస్తేంది! గింత బువ్వేస్తే తిందామని ఆశగుండి వొచ్చిన నీ మొకంల జూత్తనె తెలుత్తుంది అదిర్పిత్తులోన్వని నువ్వు తింటనని దెచ్చిన వొట్టి తున్కలు. (కక్క:48)

వొడి: నా. = నడుముకు కొంగును సంచిలాగా కట్టుకోవడం. ఊరుకల్లాలన్ని వొడినిండని పంటలొల్లె కడ్పుగట్టుకున్న రోలమ్మని ఇంటిముంగల గూసింది. (కక్క:2)

వొడిపిత్తులు: నా. = ఒక రకమైన గడ్డి మొక్క గింజలు. కల్లం అడ్డుకింద తాలొడ్లు మట్టి పెల్లలు బాపి అటిటిగాని వొడిపిత్తులు సెర్కొని... (కక్క:2)

వొడ్డెరి: నా. = ఒక కులం. బంట్రాము! గౌండ్ల సాయన్న! సాకలి కిస్ట! వొడ్డరిద్దా! ఇంకెవ్వలుంటె గాల్లగ్గాడ జెప్పుండ్రి. (కక్క:67)

వొడ్సిపోవు: క్రి. = అయిపోవు, ముగింపు. ఓ గంత కథ సాగ దియ్యెద్దు కండ్లు మూసి తెరిసినంత సేపట్ల కథ అంత వొడ్సిపోవాలె గిసుంట దగ్గర గూసో. (కక్క:97)

వొతందారు: నా. = హక్కుదారు. అగో గట్లెట్ల అయితది తేగం నాదిగానప్పుడు అటొంకల అడ్డుబెట్టె వొతందార్కి నాకు కొట్లాటైంది. (కక్క:44)

వొద్దు: నా. = మూల తిరగటం. కొట్టే ఇద్దె ఎంత పురిటి నొప్పి! మజ్యల నేర్చుకున్న కక్కులు కాలాడక లస్మక్కతోటి వొద్దులు దిర్గలేక బోయిండు. (కక్క:34)

వొనం: నా. = వనం, అడవి. వొనముల ఎదుర్దిర్గితె తాళ్ళు గియ్యనిత్తురా గాల్ల బూవిల అడుగుబెట్టె. (కక్క:81)

వొప్పచెబ్తడు: క్రి. = అప్పచెబుతాడు, అప్పగిస్తాడు. ఎకనామిక్స్ దామోదరం సార్ వచ్చి తన లోపల తనే గొణుక్కుంటున్నట్లు శిలలాగ నిలబడి ఎటువంటి హావభావాలు లేకుండ పాఠం వొప్పచెబ్తడు. (స.హై.:02)

వొయ్యి: సర్వ. = సంబోధనాంశం. వొయ్యి వొయ్యి ఎన్కజూడెన్క. (కక్క:53)

వొర్లంజకొడ్కా: నా. = ఒక బూతు మాట. "పోర్లంజకొడ్కా! కక్కో వొత్తున్నావురో పొద్దెక్కి ఎండముద్రుతుంటే ఇంకా పాల్జీకుతున్నావురా!. (కక్క:10)

వొర్లు: క్రి. = అరుచు. సిగ్గయితె నాదె పోతది మీకెందుక్! లాసిగ వొర్లింది కలెమ్మ. (కక్క:21)

వొలపోత: క్రి. = ఏడ్వటం, తీవ్రతతో ఏడ్వటం. కొప్పెరబొంతని నోట్ల గుచ్చుకుని ఏడ్పు అదిమి పట్టుకుని తడిపి బర్రెవైపు వైకుమంటుండే వొలపోత ఏడుపు ఆ లొల్లిల గల్సి ఏడుత్తుంటే ఎవ్వర్కి ఇనపడని జీవి బతుకాయె! (కక్క:10)

వొల్సిన: క్రి. = వొలిచిన, తొలగించిన. వొల్సిన తోల్ల మూటగట్టిన తున్కలనెత్తుకొని ఇంట్కొచ్చిండు పకీరుతాత. తలెగడ్గి బువ్వ బెట్టి సెంబు సేత్కిచ్చింది లస్మక్క. (కక్క:44)

వొవలన్న: సర్వ. = ఎవరైన. మన్ను చెదిరి, బక్క జిక్కి నల్లజెక్కెనట్టైంది మందలిటోళ్ళు కరువైండ్రు కులకట్టడ్కి వొవలన్న పన్కి బిలుస్తలేరైరి. (కక్క:22)

వొసి: నా. = ఈడు, వయస్సు. పోర్కి కలలు బడె వొసొచ్చింది పెండ్లీడ్కొచ్చిందని మతిల తల్సుకొని యేమో గనొఇ పొద్దున్నే లేవాల్నాయే పండ్కో బిడ్డా. (కక్క:50)

వొస్తొస్తనే: క్రి. = వచ్చి రాగానే. వొస్తొస్తనే దంటు సొప్పకట్టె బీకి రప్ప రప్ప రొండు అంటియ్యనే అంటించిండు పటేలు. (కక్క:11)

వోంగనే: క్రి. = వెళ్ళగానే. ఇంటికి వోంగనే పరీక్షలు బాగా రాసినా క్లాసు వస్తది. (ఆ.పి.:36)

వోకరు: నా. = వాంతులు వచ్చినట్లుగా అవడం. గిన్నాల సంది మాదిగిండ్లల్ల ఎన్ని పెండ్లిండ్లు గాలె గీడ్కొచ్చి గీన్నె దోడ్కబోయినాన్ర పుట్టమన్ను గా యేర్గబొయ్యి పెరాట్ల దెచ్చుకునె పుట్టమన్ను గదిప్పుడు వోకరొచ్చినాది. (కక్క:61)

వోదామా: క్రి. = వెళ్దామా దునియా అంత ముందుకు పోతుంటే మనం దయ్యాలోలె ఎన్కకు వోదామా. (ఆ.పి.:08)

వోరకు: నా. = ఒక వైపుకు. దండాల్ బాంచెన్... దొరకు దూరంగ నాలెను తాకి మొక్కి వోరకు నిలబడ్డడు. (కొలిమి.:82)

వోలింట్కి వొకలం: సర్వ. = ఒకరి ఇంటికి ఒకరం. గంద్కనె పట్నాల్‌బట్టొచ్చినావ్ మనం మన్సులంగాదా పసురాలమా వోలింట్కి వొకలం బోకుంటె ఎట్లైతది. (కక్క:19)

శట్న: అన్య.నా. = వెంటనే, తొందరగ. ఆన్ని పొద్దుగాల లేప్మని సెప్పొత్త లేకుంటె జీతం ఊకుంచమంట దబ దబ పోయొత్త గట్కుండ్కిందన్నవ్‌గ తొక్కునూరు శట్న దిరిగొత్త. (కక్క:12)

శనారం పొద్దుమీకి: నా. = శనివారం రాత్రి. శనారం పొద్దుమీకి బువ్వలు గిట్ట తిని, అందరు బయలెల్లిన్రు. (ము.ప.:46)

శరం: నా. = సిగ్గు ఎగ్గు. శరంలేని నిదుర. (కొలిమి.:124)

శాత్రం: నా. = శాస్త్రం, సామెత. ఏదో శాత్రం జెప్పినట్లు పేదోడికి పేదోడే దిక్కు. (అడవి:67)

శాత్రపురండాలు: నా. = శాస్త్రాలు, పురాణాలు. నీ తీర్గ కట్టెపొదుసుకుంట ఆదలుతిర్గే తీరికుంటే నేనుసుత సెప్పుత శాత్రపురండాలు. (కొలిమి.:63)

శాన దవ్వున్నది: నా. = చాలా దూరం. గ్గా ఇల్లు శాన దవ్వున్నది. గల్లిలు గిట్ట నడ్సుకుంట బోయెవరకు శాన యాష్టొచ్చింది. అందు కోసానికె, ఎన్నడన్న అక్క, బావ యాదొచ్చినగాని ఆదిక్కుకు బోదు లచ్మయ్య. (ము.ప.:30)

శాన: వి. = చాలా. సుంకులమ్మకు శాన ముచ్చటయింది. కోడల్ను ఒత్తుకోని ముద్దుపెట్టుకొన్నది. (ము.ప.:27)

శానమాట్లు: నా. = చాలసార్లు, ముత్తాల్ను ఏడిపించకు సెంద్రయ్యా! అంట సుంకులమ్మ శానమాట్లు సెప్పుండె, ఇంటడా వాదు మల్ల సాటుకొచ్చి జెడవట్టుక గుంజుతడు, ముక్కుసెవులు నులుపుతడు. నోరు మూస్తడు, గదువలు గిస్తడు, ఆ పిలగాడిగ తక్కువోడా (ము.ప.:11)

శానొద్దుల్లు: నా. = చాలారోజులు. ఏందో అటు దిక్కు అచ్చి శానొద్దులయింది. (అడవి: 31)

శావకీ: అన్య.నా. = ఊరేగింపు. ఊరి మాద్గొల్లంత ఒక్కటై పెండ్లిపిల్ల పిలగాన్ని శావక్కీసింద్రు కణకణ దప్పులతోటి కొమ్ముబుర్రల సప్పుడు కర్ర సాదన్తోటి పెద్దపులి అర్పుల్తోటి బయిల్దేరింద్రు. (కక్క:66)

శికారి: అన్య.నా. = వేట. పచ్చుల జీవుతం ఎచ్చుతున్న కొద్ది యేదో ఓ దినం ఏ శికారి వుచ్చుల్నో శిక్కుడేనాయే. (కక్క:2)

శిటారు కొమ్మ: నా. = చివరి కొమ్మ. చెట్టు పాక్కుంట గీపాంను కట్టెతోటి గొడితే నడుం కట్టె పుల్లిరిగినట్టు ఇరుగుద్దని శిటారు కొమ్మకు బాకి... (కక్క:111)

శిత్తుకుంటు: క్రి. = చిత్తుకుంటు, చిమ్ముకుంటూ, చల్లుతూ. ఆమ్మోపాదుగానని చేతులున్న రాయని ఇసురబోయ్యేటొరకు తొడేల్లు పండ్లకిలిచ్చ బూమికి పిత్తెమంతున్నయి ఇంతెత్తు ఎన్నిరుసుకొని ఉచ్చంత పండ్లమీద శిత్తుకుంటున్నయ్. (కక్క:111)

శివంతూలితివి: క్రి. = పూనకం వచ్చినట్టు ఊగడం. సీకట్ల లేపుతెనేమొ శివంతూలితివి... (కొలిమి.:53)

శివసత్తి: నా. = పూనకం వచ్చే స్త్రీ. ఇతర వస్తువులు సదురుకొని మంచి వయస్సుల ఉన్న శివసత్తిని వెంటబెట్టికొని పెంజీకట్లుండంగనే శ్మశానానికి చేరుకుంటడు. (స.హై.:88)

శివాంట: నా. = తొలిసారి. సర్వొద్దులున్న నాకోడల్కి నిండుతోదున్న. ఆపతి పడుతున్న శివాంట నొప్పులకే జప్పున మంగలినర్సమ్మ ఆకిట్లకి బోయి నాకోడలు ఆపతి పడ్తుందని జర ఎట్లన్న కాన్పు జెయ్యమని కాల్లేల్లబడ్డ. (కక్క:2)

శురు: అన్య.నా. = ప్రారంభం. సబ శురు అయింది. మెంబర్లంత వచ్చిన్రు. (ము.ప.:105)

శెక్రం: నా. = చక్రం. రాజయ్య వయిసు పెసిడెంటన్నరుగద, ఆయనిది రాజ్జెం! మీ బావపేరు మీద శెక్రం తిప్పుతున్నడు. (ము.ప.:99)

శెపాల పెంట: నా. = శవాల పెంట. ఊరును శెపాల పెంటజేసి పోతండ్లు! (కొలిమి.:182)

శెరతు: అన్య.నా. = శరతు, నిబంధన. పొద్దుగూకినంకనే ఇంటికి బోవాలె... అనే శెరతు బెట్టిండు. (కొలిమి.:156)

శెరదీస్నమ్: క్రి = కష్టాలు పడ్డాం. ఏపాకంత నమ్మించినమ్ నిమ్మకాయ్లు తిప్పేశినమ్ అట్లెయిన సుత్తాయించుకోలె! ఆరమ్మకోరి సెరదీశ్నమ్! సిట్లగర్సిన తేలిసం వొల్లంత నిండింది. (కక్క:1)

శెల్కల: నా. = మెట్టభూమి. సుంకులమ్మ ఆయాల్నె శెల్కల దిరిగి, మంచి పత్తి అర్సుకోని తెచ్చుకున్నది. (ము.ప.:139)

శేమొగ్గాలు: నా. = చేతి మగ్గాలు. =.....అట్లనే సట్టరు మొగ్గాలొచ్చొనయి. సాలోండ్లు శాన మంది శేమొగ్గాలిడిసి, లట్టులట్టంట గ్గీ మొగ్గాలు వట్టిన్రు. ఏంటికి వట్టాలె గ్గామొగ్గాలె ఏంటికి నెయరంటె ఇంటరా. (ము.ప.24)

శేర్దారి: నా. = పెద్ద జీతగాడు. నీ యవ్వా యేమున్నగాని గీ రాతిర్కె దొరొల్ల శేర్దారి మాలోల్ల ఎంకటినర్సుకి గల్సి గీ కొత్తేడు జీతం గుదిరిచ్చుకోవాల్నని ఆరాటపడ్డడు. (కక్క:30)

శేసెటోండ్లు: సర్వ. = చేసేవాళ్ళు. అరొక్కపని అరొక్క తరీ కుంటది, మల్ల, సాలోండ్లలనె రేషంపని శేసెటోండ్లు అలగున్నరు. (ము.ప.:18)

షరబత్: అన్య.నా. = నిమ్మరసంతో కలిపిన చల్లటి తియ్యని పానీయం. నిమ్మరసాన్ని, చక్కెరను నీటితో కలిపి తయారుచేసిన చల్లని పానీయం. అప్పటికే ఆబ్కారీ అమీన్‌సాబ్ సావిట్లో కూర్చొని షరబత్ తాగుతున్నాడు. (అడవి:109)

షరీక్: అన్య.క్రి. = చేరటం. గడ్‌బడ్‌లల్ల షరీక్ కావొద్దు. (స.హై.:43)

షర్టు: అన్య.నా. = చొక్కా. షర్టు సర్దుకుంటూ ఓ యువకుడు బయటుకు వచ్చాడు (ఆ.పి.:11)

షహదత్: అన్య.నా. = మత విషయకమైన చావు. వారంతా క్షతగాత్రులుగ మారి రక్తసిక్త గాయాలతో పానీ పానీ అని దాహార్తితోటి అలమటించి ప్రాణాలు వదిలినారు. ఆ వీర మరణాన్ని షహదత్ అన్నరు. (స.హై.:157)

షహరు: అన్య.నా. = పట్టణం. ఆ వార్త కూడా షహరులోని బజారులలో హుషారుగా షికారు చేసింది. (స.హై.:184)

షాదీఖానాలు: అన్య.నా. = పెళ్ళి మంటపాలు. ఆ భవనాలన్నీ ఇప్పుడు షాదీఖానాలుగ మారిపోయినై. (స.హై.:08)

షావుకారి: అన్య.నా. = వ్యాపారం చేసే కోమటి కులస్తులను షావుకారి అని పిలుస్తారు. మూన్నెల్ల కింద గ సెక్క షావుకారికి గిర్వీ పెట్టి ఇంజను కూసుండబెట్టుకున్న బాంచెన్. (కొలిమి.:107)

షికాయతులు: అన్య.నా. = పిర్యాదులు. ఎవరి మీద షికాయతులు చేసేటోడు కాదు. (స.హై.:91)

షుక్రియా: అన్య.నా. = కృతజ్ఞత. రెడ్డిగారి చేతుల్తో చేతులు కలిపి షుక్రియా చెప్పి బండ్లెక్కారంతా. (చి.దే.:23)

షుగర్ ఇండస్ట్రీ: అన్య.నా. = పంచదార పరిశ్రమ, చక్కెర పరిశ్రమ. ఆయనెప్పుడూ షుగర్ ఇండస్ట్రీ, షుగర్ ఇండస్ట్రీ అని పదే పదే ఒకే ఉదాహరణ ఇస్తాడు. (స.హై.:02)

షురువు: అన్య.క్రి. = మొదలుపెట్టు. మైల పోల్దియ్యంగనే గుడిశెనుకకు ఉర్కి రుమాల్గుడ్డ కండ్లకడ్డం బెట్కొని ఏడ్సుడు షురుజేసిండు. (కక్క:63)

షెహనాయి: అన్య.నా. = సంగీతవాద్యం. కాశీ విశ్వనాథుని ఆలయంలో ప్రతిరోజూ బిస్మిల్లా ఖాన్ షెహనాయితో పూజలు ప్రారంభమవుతై. (స.హై.:09)

షేక్ హ్యాండ్: క్రి. = కరచాలనం. తన దగ్గిరకి వచ్చి తనకు షేక్ హ్యాండ్ ఇస్తున్నడు. (స.హై.:213)

సంకనాకు: క్రి. = ఒక తిట్టు. వో అమ్మ యవ్వారం ముదిరినట్టుందె సంబరం సంకనాక్తున్నట్టేవుంది. (కక్క:16)

సంగతంత: నా. = విషయమంతా. సంగతంత ఇది వరకే సెప్పిపంపవచ్చు. (కొలిమి.:61)

సంగెం: నా. = సంఘం. అప్పుడు నీ సంగెమడ్డమత్తదా (కొలిమి.:151)

సంజాయించు: క్రి. = సముదాయించు. తప్పులు సేస్తె, మందిత సెప్పుకోని సంజాయింజాలె! అన్నడు మల్ల. (ము.ప.:106)

సంద్రతుమ్మలు: నా. = ఒక రకమైన తుమ్మచెట్లు. కంచెనిండ కాలు గదల్నియ్యని సంద్ర తుమ్మలు రేగ్గంప మండలల్లుకొని తొవ్వంతా గప్పేస్నయ్. (కక్క:3)

సంద: నా. = సాయంత్రం. ఈ కిర్కిరి ఎట్లనో వున్నట్టుందని ఎల్లయ్య ఇంట్కిబోయిండు ఆల్లబావ సందల్బడంగ బగ్గదాగి ఇంటికొచ్చి. (కక్క:18)

సందుగ: నా. = చిన్నపెట్టె, ఇనుపపెట్టె. అటుకుమీనున్న రేకు సందుగ తీసి అందుల నుంచి బట్టపేగుల ముడుపు గట్టిన అయిదు రూపాల నోటిడుసుకున్నడు... (కొలిమి.:128)

సంపకుండ్రి: క్రి. = చంపకండి. నన్ను సంపకుండ్రి. (కొలిమి.:153)

సంపాంచిన: క్రి. = సంపాదించిన. సంపాంచిన యనుకున్నారా గీ కంభాలు... (కొలిమి.:56)

సంపాయించి: క్రి. = సంపాదించి. అయ్యవ్వ సంపాయించి ఇచ్చిన సెక్కమ్మిన. (కొలిమి.:106)

సంపిత్త: క్రి. = చంపిస్త. ఏందది మరి ఎట్లా కొట్లాటలు అయితయ్ రాచ్చసుల రాజులను ఇంద్రుడు సంపిత్తడాట. (కక్క:100)

సంబాలించుకొని: క్రి. = నియంత్రించుకొని. జర సంబాలించుకొని పో. (అడవి:24)

సంబుడం: నా. = సంబరం, సంభ్రమం. సాల్లే సంబుడం. ఆనితోనేందో తెగెదాక బలిత్తన్నవ్... (కొలిమి.:116)

సంవందం: నా. = సంబంధం. గియ్యాల్దా బూంబుట్న కాన్నించుంది! మన సంవందం. (కక్క:40)

సంవర్త: నా. = రజస్వల. లస్మక్క సంవర్త అయింది. (కక్క:36)

సంసారి: నా. = పతివ్రత. సత్తి సంసారేగని ముత్తిలంజదట మీకెందుక్క ఊకోరి ఎవతెస్వంటిదో ఎక్కడెక్కడ బోయస్తదోనాకు దెల్వదానే. (కక్క:16)

సకినాలు: నా. = ఒక రకమైన పిండి వంట. కర్జెలు, అరిసెలు, సకినాలు కూడ చేసేది. (స.హై.:85)

సకులం: నా. = సర్వం, అందరు. యీల్లు ఆల్లనక సకులం జదువుకోవాల్నట. (జె.యి.:5)

సక్కగ: నా. = నేరుగా, సూటిగా, యాడికో బోతున్న సుంకులమ్మ, సక్కగ ఆడికొస్త ముత్తాల్ను పట్టుకున్నది. (ము.ప.:11)

సక్త్ జేయడం: క్రి. = నిర్బంధం చేయడం. గీ నడుమ గీ అడి ముండకొడుకుల్ని జంగ్లాతోల్లు ఇప్పపూవులేరుడుమీద కానూన్ సక్త్ జేసిన కాడ్నించి, ఆబ్కారోల్లు కల్లుబట్టీ పెట్టుడు బంద్ అని చెప్పిన... (అడవి:103)

సక్రంగ: నా. = సక్రమంగా. రేపట్నుంచి జీతాన్కి పొద్దుగాల్లేసిరారో! వుగాద్దాకనన్న జీతము సక్రంగ జేయి ఈ ఏడాది జీతం వూకుస్తదంట మీయమ్మ జెప్పింద్రొ. (కక్క:15)

సగబల్కే: క్రి. = వత్తాసు పలికే. నీ తల్లి బడితందుక్కంటినో సగబల్కే సంగతంత బయటబడ్డది. (కక్క:11)

సచ్చం: నా. = నిజం. యే లేద్ర! లేద్బిడ్డ నా దగ్గర్దాయలె సచ్చంగ జెప్పుతున్న. (కక్క:86)

సజా: అన్య.నా. = శిక్ష. ఇదే మీకు నా సజా. (అడవి:62)

సటసట: నా. = తొందరగా. గిదాంతోటి ఎంద్కని సటసట లంగిడ్సిచ్చిండు బరిబత్తెలైండు కక్కడు. (కక్క:66)

సట్న: నా. = తొందరగా. మట్టి కట్టమీదికి సట్న జరిగి గాడ్దికొడ్కు!. (కక్క:9)

సడకు: అన్య.నా. = రోడ్డు. ఇప్పుడీ సడకు దిగి, లోపలికి పోతే అంతా అడివే. (అడివి:32)

సడితాసు: నా. = ధైర్యం. గా తుర్క ముసలోడు కాలంజేస్నంక గాయన కొడ్కులు సడితాసనొల్లు గాల్నాకనే బెదిరిత్తరు పటేల్లు తుర్కోల్లు తుర్కోల్లని గాల్లు ఇక్కడోల్లు గాదని ఏరే దేసమాయె. (కక్క:62)

సడ్డకుడు: నా. = తోటి అల్లుడు, భార్య చెల్లెలు మొగుడు. నువ్వొక్కనివే గాదుర సడ్డకునివి (కొలిమి.:105)

సత్త వడత: క్రి. = చస్తూ బతుకుతూ. నీ కట్టం కిట్టపరమాత్మునికి ముట్టి గ కరంటు మోటర నీల్లు బోసిందంటె సత్త వడత నేనే నీల్లు గట్టుకుంట... (కొలిమి.:53)

సత్తెం: నా. = సత్యం. సత్తెం జెప్తున్న దొర... నాకు దెల్వదు. (అడవి:116)

సత్తెనాశ్: నా. = నాశనం. సెంద్రయ్య మాటలకు లచ్చయ్య జెర నవుకున్నడు గాని, ఊర్ల పిలగాండ్ల నందర్ని ఇట్ల కొలువుల కెల్లి పిల్సక పోయి పని తమామ సత్తెనాశ్ శేస్తుంటే, మల్లవానిమీద కోపమెక్కువయినది. దబ్బ దబ్బ నడ్సిండు. (ము.ప.:21)

సదాట్ల: నా. = బహిరంగం. పెద్దమాద్గోన్కి సదాట్ల ఓ తాడొదిల్పెడ్తమ్. (కక్క:82)

సదుకునీకి: క్రి = చదువుకోవడానికి. సదుకునీకి పోతున్న మంటన్నగాని ఇనదేందిమామ ఇట్ల పిలగాని ఎంటికలు వట్టుకుంటే ఏంటి కూకొనాలె– సెంద్రయ్య మామమీద కోపమయిండు. (ము.ప.:16)

సదుగుతం: క్రి. = చదువుతాము. బయమయితె, అనుమాండ్ల దండకం సదుగుతం! అన్నడు మల్లయ్య. (ము.ప.:47)

సదురు: క్రి. = సర్దు. గోశి సదుర్కుంట ముస్మిసి నవ్వుకుంట ఎదురుంగొచ్చిండు కక్కడు లంగ నవ్వు నవ్తుండు జూడు. (కక్క:46)

సద్ది: నా. = తినటానికి అన్నాన్ని వెంటతీసుకెళ్ళడాన్ని సద్ది తీసుకెళ్లడం అంటారు. సద్ది కట్టిచ్చి పంపిండు. (అడవి:37)

సద్దిముంత: నా. = చద్దన్నం మట్టిపాత్ర. తెల్లారితె బెత్తారం పజ్జొన్నలిసిరి కలద్గు నీల్లతో ఎసరు బోశిగట్క గాశి కంచంమ్ల ఉల్లిగడ్డ బిస్కి కొడుక్కి కంచెడ్తొ కంచెడు తాగించి మిగిలిన గట్క గుజ్జుగ బిస్కి సద్దిముంతల బోశి ఉట్టిమీది కెక్కించింది కలెమ్మ. (కక్క:25)

సద్దిముల్లె: నా. = సద్దిమూట. మల్లికాంబ మాట్లాడకుంట సద్దిముల్లె ఇప్పింది. (కొలిమి.:100)

సద్ను: నా. = చదును. మంచిగ పంది పొతమైన తోలును రోకలి బండతోటి సద్ను జెయ్యాలె. (కక్క:47)

సద్వుతుండు: క్రి. = చదువుతున్నాడు. కాలమెట్లుంటదో గని గాని మాట ఇనకు బిడ్డా! సిన్నపటేలు పట్నంల సద్వుతుండు. (కక్క:27)

సనుగడం: క్రి. = చికాకుపడుతూ అడిగిందే అడిగి, తిట్టిందే తిట్టి గులగడం. పోరగండ్లు, నేను సచ్చి మురిగిపోయిన ఆర్నెల్లకు ఇటు తొంగిసూత్తవ్... ఆడిది సనుగుతంది. (కొలిమి.:134)

సన్నీల్లతానం: నా. = చల్లటి నీల్లతో స్నానం. సన్నీల్ల తానం జేసి పచ్చగడ్డి మీదేస్కోని పిడ్కెడు మట్టి బట్కోని అడ్డిదేవ్తగుల్లె పమానం జేసి కాళ్ళమీన బడంగనె. (కక్క:83)

సప్పుడు జెయ్యలే: క్రి. = సమాధానం ఇవ్వలేదు. అవి గింతున్న కాడికెల్లి చౌకీదార్‌కు చెప్తనే ఉన్న సెట్లు కొడ్తా సెట్లు కొడ్తా అని. సప్పుడు జెయ్యలే. (అడవి:81)

సబ్బండ వర్నాలు: నా. = సర్వ వర్ణాలు, అన్ని కులాలు. గట్ల సబ్బండ వర్నాలు కొలువుదీరి కూకున్న సింత మొదట్లకు తనుసుత నడిసిండు. (కొలిమి.:90)

సమందం: నా. = సంబంధం. చేయి ఇడిపించుకొనుటకు మా భూమికి ఏ సమందం. (అడవి:54)

సమచ్చరం: నా. = సంవత్సరం. సమచ్చరం లెక్కల్ల జమలు, కర్సులు సెప్పిండు. లాబమేమి సూపియలేదు. (ము.ప.:105)

సమజలపడ్తలేదు: క్రి. = అర్థమవడంలేదు. అదే సమజలపడ్తలేదు. (అడవి:67)

సమజాయించి: క్రి. = అర్థమయ్యేట్టుగా. పోతం, కాని ఎందుకు పోవాల్నో సభ ఎందుకు జరగద్దో జర సమజాయించి చెప్పండ్రి. (అడవి:18)

సమ్మతి: నా. = అంగీకారం. వాడు కమ్మగ దిని సమ్మతైండు. (కక్క:42)

సమ్మెట: నా. = పెద్ద సుత్తి. టాంగ్ టంగ్, టాంగ్ టంగ్ – చిట్కుం చిట్కుం రకరకాల సమ్మెట పోట్లు. (స.హై.:97)

సయంగచ్చి: క్రి. = సహాయం చేయటానికి వచ్చి. మల్ల గ కరంటుదొరే సయంగచ్చి కంభాలు పీకిచ్చిండు లమ్డికొడుక ఎరికయ్యిందా (కొలిమి.:56)

సయి: నా. = సరిగ్గ. ఇచ్చిందే సయి చూసెటోడు ఉండడు. (అడవి:32)

సయించిండు: క్రి. = సహించాడు. అందరి మాటలను దొర సెప్పుదెబ్బల తీర్గనే సయించిండు. (కొలిమి.:94)

సయిసు: క్రి. = ఓపిక పట్టడం, ఓర్చడం. సయిసు ఇనరాదు. (కొలిమి.:92)

సరాంచి: నా. = సర్రున ఉమ్మడానికి ధ్వని అనుకరణ. (కొలిమి.:91)

సరాయి: అన్య.నా = విశ్రాంతి గృహం, అతిథిగృహం. మార్గమధ్యం సరాయిలలో ఆగినప్పుడు నిశ్శబ్దం రాజ్యమేలే ప్రకృతిలో ఆ సంగీతాన్ని వినిపించేవాడు. (స.హై.:192)

సరికిసరి: నా. = వస్తు మార్పిడి పద్ధతిలో ఈ మాటను వాడుతారు. తీసుకునే వస్తువు పరిమాణాన్ని బట్టి ఇచ్చే వస్తువు పరిమాణం ఉంటుంది. పరిమాణంలో ఈ రెండు సమానంగా ఉంటాయి. కొన్ని సామానులు డబ్బులకు. కొన్నేమో సరికి సరి, మరి కొన్నేమో ఎట్లా వీలయితే అట్ల ఏది లాభం అనుకుంటే అలా అమ్మాలని ముందే చెప్పాడు విఠల్ సేట్. (అడవి:37)

సరుకున్నోడు: నా. = ఆర్థికంగా కుదురుకున్నోడు. మల్లెన్నడు గుంతల కూసోలే! జెర సరుకున్నోడు. మందిని మంచి సేసుకోని ఒఅన్లు సేపిచ్చుకుంటం మంచిగ ఎరికెనె వానికి. (ము.ప.:18)

సరుగ్గునబోయి: క్రి. = తొందరగా వెళ్ళి, వేగంగా. సరుగ్గునబోయి మంద లేపుకొనిపో. కొంచం ఆయలపొంటి గొట్టుకపొయి బక్కల్ని కడుపునింద మేపుకరా. (జె.యి.:5)

సర్కారీ నల్లా: అన్య.నా. = ప్రభుత్వపు కొళాయి. తాగేనీళ్ళు మాత్రం గల్లీ అవుతల్ మలుపుల సర్కారీ నల్లా నుండి తెచ్చుకుంటరు. (స.హై.:05)

సర్కారీ నౌఖరీ: నా = ప్రభుత్వ ఉద్యోగం. ఒక్కసారి పోలీస్ నజర్‌ల పడ్తివో ఇక ఈ జన్మల సర్కారీ నౌఖరీ దొరకవు. (స.హై.:43)

సర్కారు దిక్కుకెల్లి: నా. = ప్రభుత్వం నుంచి. సర్కారు దిక్కుకెల్లి శాన రూపాలొస్తున్నయిగద! ఆందర దిక్కున సీరాల్ల, గుంటూర్ల, ఎంకటగిర్ల, దర్మారంల, ఔరు–వరంగల్ల, మన పట్నంల–నేతగాండ్లంత కల్సి సంగాలు వెట్టుకున్నరు. (ము.ప.:68)

సర్కారు: అన్య.నా. = ప్రభుత్వం. గది నిజాం సర్కార్ది గాదంట్లె మేం దోడ్తమ్ ఈసుమియకు సంవదించినోల్లు వొద్దంటె ఊకుంటమ్ దప్పులు గొట్టుకుంట రానె వొత్తుండ్రు. (కక్క:61)

సర్ఖా: అన్య.నా. = దోపిడి, దొంగతనం. చోరీ, సర్ఖా జరగలేదు. (చి.దే.:76)

సర్ది: నా. = జలుబు, పడిశెం, రొంప. వానల తడిసి సర్ది చేస్తే మల్ల డాక్టర్ దగ్గరకు ఉరకాలని ఆమె భయం. (స.హై.:92)

సర్పొద్దులు: నా. = నిండు రోజులు, ప్రసవ సమయం దగ్గర పడటం. సర్పొద్దులున్న నాకోడల్కి నిండుతోడున్న. (కక్క:2)

సర్ఫేఖాస్: అన్య.నా. = రాజు భూమి. వారి పోషణ భారమంతా నిజాం నవాబు ఖజానా అయిన సర్ఫేఖాస్ భరించేది. (స.హై.:69)

సర్ర సర్ర: నా. = తొందర తొందరగా, వేగంగా. కక్కడు సర్రసర్ర బోయి ఆసామి నడ్గి సెరొక్క తాటి కమ్మల మోపు గట్కొని జప్పున రానే వొచ్చిండ్రు ఇంట్కి. (కక్క:38)

సర్రున: నా. = ధ్వన్యనుకరణ పదం, వేగంగా. ముక్కుల్నుంచి అదేపనిగ కార్తన్న సీమిడిని సర్రున ఎగపీల్చి, కండ్లమీన కప్పుకపోతన్న ఎంటికల నెగదోసుకుంటంది. (కొలిమి.:53)

సర్వ: నా. = చిన్న బిందె. కర్వాయిలకు సర్వలను, చెంబులను దూర్చి సుత్తెతోటి మట్నగొట్టే చప్పుళ్ళు. (స.హై.:97)

సర్వర్లు: అన్య. = సేవకులు. బోలో సాబ్! క్యా హుకుం హై అంటూ వొంగి వొంగి సలాములు చేసే సర్వర్లు. (స.హై.:09)

సల సల: నా. = నీళ్ళు మరిగేటప్పుడు వచ్చే ధ్వనికి అనుకరణ. సిడెంల సల సల నీళ్ళు కాగబెట్ట. (కొలిమి.:113)

సలా: నా. = సలహా. కట్టెపుల్లసొంటి గౌరడు సలా సెప్పుతండు. (కొలిమి.:71)

సలాకలు: నా. = పెనంమీది రొట్టె, చపాతి మొదలైనవి తిప్పివేయడానికి ఉపయోగించే వంట పరికరం. ఆ కమ్రకు నాలుగు కిటికీలు, కిటికీలకు బలంగున్న ఇనుప సలాకులు, మాంచి ఖరీదైన అద్దాల తలుపులు, ఆకుపచ్చ పరదాలు సుత ఉన్నయ్... (కొలిమి.:79)

సలాతిన్: అన్య.అవ్య. = ఆడవారిని సంబోధించడం. మగవారిని ఖానాజాద్‌లని, ఆడవాళ్ళని సలాతిన్‌లని పిలిచేవారు. (స.హై.:69)

సలాము: అన్య.నా. = నమస్కారం, దండం. బోలో సాబ్! క్యా హుకుం హై అంటూ వొంగి వొంగి సలాములు చేసే సర్వర్లు. (స.హై.:09)

సలిగాలి: నా. = చలిగాలి. మాఘమాసపు సలిగాలి ఎండపొడకు భయపడి తాటిమట్టల సందుల్ల దాక్కోని మల్ల నమ్మకం సిక్కక ఓ తాడిసెట్టు మీన్నుంచి మరో తాడిసెట్టుమీనికి అదుర్దతోని ఉరుకుతుంది. (కొలిమి.:51)

సలిజెరం: నా. = చలితో కూడిన జ్వరం. గా మాటిన్న పటేలు సలిజెరం బట్టుకొని తత్తిరి బిత్తిరి అయ్యి జెల్ది మా ఇంటికి దీస్కబోయి నాకైతె వొన్కుడుబెట్టుంది. (కక్క:79)

సలుపుతున్నై: క్రి. = నొప్పులు పెడుతున్నై. పాతగాయాలు మళ్ళీ కొత్తగ సలుపుతున్నై. (స.హై.:237)

సలువరాళ్ళు: నా. = చలువరాళ్ళు. సలువరాళ్ళ అరుగు బంకులు... (కొలిమి.:74)

సల్కి: నా. = చలికి. ఓ పట్లమ్మా నేన్పోతున్నా" "ఆగురా గాడ్డి సల్కి సొరెదు నూకల్బెదుతాగు. (కక్క:6)

సల్ల బూట: నా. = చల్లటి సమయం. తాగినోల్లు దడ్పినోల్లు పంచాతులు జేస్తరు సల్ల బూటనె పెండ్లి అయిపోవాలె ఇంగ బోయిరాంౘ్రయ్యా. (కక్క:58)

సల్లంగ: నా. = చల్లగ. సప్పుడు సెయ్యకుంట ఊకుంటె సల్లంగ నెత్తిదాక పాకుతదు... (కొలిమి.:99)

సల్లకాలం: నా. = చలిగా ఉండే కాలం. గాడ్దాకబోయి సప్పట్లేసి రొండుపాటలు పాడొత్తగా పెద్ద దూగుట్ల బువ్వ కూరుంది కడుపునిండ తిను సల్లకాలం వుడుకు తగ్గుతది. (కక్క:97)

సల్లనీల్ల మిషిని: అన్య.నా. = ఫ్రిజ్. దాని పక్కనే సల్లనీల్ల మిషిని, దాని పక్కన్నే జింక తోల్లు కప్పుకున్న కుర్సీలు, కుర్సీల పక్క గుడ్డ కప్పుకున్న సెక్కబల్ల... (కొలిమి.:79)

సల్లబడ్సిన: క్రి = చల్లబరిచాను. నాకోడల్కి, కాయిసైన కాయలు పండ్లు లూట్లుపోయిన తోటలన్నిదిర్గి పరిగెకాయ లేర్కొచ్చి కద్పునిండదినిపిచ్చిన దానిపానం సల్లబడ్సిన. (కక్క:1)

సల్లవడ్తది: క్రి. = కుదటపడుతుంది. జెరక మొకం గడుక్కో, ప్రాణం సల్లవడ్తది. (ఆ.పి.:12)

సవరచ్చెన జేసి: క్రి. = సంరక్షణ చేసి, పోషించి. గివ్వార్దనుక సాది సవరచ్చెన జేసి ఇంకో అయ్య సేతుల బెడ్తన్న. (కొలిమి.:87)

సవరు: నా. = నూనె, ఆముదం నూనె. పెండ ముద్దను దీపంతోలె దేసి గింత సవరు బోసి దీపం ఎల్గిచ్చింౘ్రు. తలాప్న సూదరోల్లంత పీన్గెను సూడొచ్చింౘ్రు. (కక్క:79)

సవారి బండి: వి. = రాజులు, దొరలు మొదలైన వారు తమ ఆధీనంలోని భూభాగాన్నంతటిని కలియ తిరగడానికి ఉపయోగించే గుర్రాల లేదా ఎద్దుల బండి. సెరువు కట్టమీన సవారి బండి గురగుర సప్పుడు సేసుకుంట ఉరుకుతంది. (కొలిమి.:82)

సవాలచ్చ: నా. = అనేకం. నాకు జీతగాల్లు దొర్కకరా పైసబెడ్తె సవాలచ్చ మంది దొర్కతౘ్ర. (కక్క:31)

సవాలు: అన్య.నా. = ప్రశ్న. బీట్లరాసులన్ని కలెదిర్గి సర్కుకు సర్కారు సవాలు కనుక్కుంట బండొస్తున్న దారి ఎదురు జూస్తుండు పటేలు. (కక్క:23)

సవుకార్లు: నా. = గొప్పవాళ్ళు, డబ్బున్నవాళ్ళు. 'లచ్చమ్మ. బిడ్డను సవుకార్ల ఇంట్ల ఈకుంట పేదోల్ల ఇంట్ల ఇస్తదా అన్న దొకాయన. (ము.ప.:67)

సవుట పొలాలు: నా. = తెల్లటి మట్టి కల్గిన పొలాలు, సారంలేని భూములు. ముసల్ది సవుట పొలాలల్ల వొరిగోశ్న కొయ్యకాలల్ల పర్గేరి సంకల సారెడు సారెడు వొరి గొల్సులు జోరబొంతల ముద్సుకుని... (కక్క:2)

సవురం: నా. = క్షవరం. మంగలాయ్న సవురం జేత్తే మా బొచ్చు మేమే పారేసుకోవాలే. అట్లనే అన్ని కులాలు తిమిస్కారం జేసినయ్. (కక్క:122)

సవుల్లమీన: నా. = చవుటి భూమి మీద. సవుల్లమీన దుమ్ములేసినట్టనిపిచ్చింది... (కొలిమి.:109)

ససరాదే: క్రి. = ఊర్కోరాదే. ససరాదే, సచ్చినోని కేడ్లినట్టు ఏడుత్తన్నవ్... (కొలిమి.:61)

ససుండ్లి: క్రి. = సహించండి. "ససుండ్లి... ససుండ్లి" బద్దిలింగయ్య సేతులార్చుకుంట చెప్పి "మల్లన్న సెప్పే" అన్నడు. (కొలిమి.:163)

సస్తే మేల్కొస్తలే: క్రి. = అసలే మెలకువ వస్తలేదు. అట్నానే నాకు పొద్దుగాల్నే రావాల్నని వుండే సస్తే మేల్కొస్తలే. (కక్క:15)

సొంచగున్గు: నా. = ఒకరకమైన పువ్వు. అట్నా ఐతాగు మాల్బి పీర్గాడు బాలయ్య అందరు పదుర్కొని సొంచగున్గు, కాశెగడ్డి పూల్దండలల్లి పెండ్లి జెయ్యాలనుకుండ్రు లస్మక్కకు, కక్కన్కి. (కక్క:5)

సొంచాల: నా. = నమూన, మూస. లోహము కరిగినప్పుడే ఇష్టమొచ్చిన సొంచాల పొయ్యొచ్చు. (ఆ.పి.:120)

సొంతం: వి. = ఆసొంతం, మొత్తం. నీకు గోందు బాస సొంతం అస్తదా (అడవి:34)

సొంబపువ్వు: నా. = ఒక రకమైన వరి పువ్వు. ఇగ రెండు జీతాలైతే ఉగాదొస్తది సొంబపువ్వోలె మొకం తేటగైంది కక్కన్ది. (కక్క:12)

సాకబోయడం: క్రి. = గ్రామ దేవతలకు కల్లు మొదలైన వాటిని సమర్పించడం. తెలంగాణా ప్రజలు తమ రక్తాన్ని సాకబోయడం మొదలయ్యింది. (స.హై.:62)

సాకలోడెత్తుకపోను: క్రి. = చాకలి వారితో స్త్రీ సంభోగం అని తిట్టు, సమాజంలో చాకలి కులస్థులను తక్కువగా చూడటం ఉంది. ఇతరులను తిట్టే సమయంలో ఇలా తిడుతుంటారు. ఆడెవ్వడో ఆనవ్వను సాకలోడెత్తుకపోను. (కొలిమి.:57)

సాకల్ది ఊరిదిరిగిపోయింది: క్రి. = ఊళ్ళో చాకలి కులస్తులు రాత్రి తాము బట్టలు ఉతికే ఇల్లూ ఇల్లూ తిరిగి అన్నం, కూర అడుక్కొని వెళ్తుంటారు. ఈ పనిని వాళ్ళు ఒక నిర్దిష్ట సమయంలో మాత్రమే చేస్తారు. ఈ పని కేంద్రంగా ఈ పలుకుబడి పుట్టింది. నర్సింహం ఇంటికొచ్చేటాల్లకు నాత్రి సాకల్ది ఊరుదిరిగి పోయింది. (కొలిమి.:108)

సాకిరి: నా. = చాకిరి. ఎట్టి గొట్టాలు జెయ్యాలె ఊరి సాకిరి జెయ్యాలె మంచి గింటివా. (కక్క:47)

సాకిరేవు: నా. = చాకిరేవు. చాకలి కులస్థులు ఊరి ప్రజల బట్టలను ఉతకే చెరువు, కుంట, మొదలైన స్థలం. తూముకాడి సాకిరేవు దగ్గర సాకలోల్లు బట్టలు ముల్లెలు గట్టుకుంటండ్రు...(కొలిమి.:82)

సాకు: నా. = కారణం. దాన్ని సాకుగ తీసుకొని ఖైదీలు గూదుపుతాణీ చేసి ఒక పద్ధతి ప్రకారం పొయ్యికట్టెలు, కారం, గంటెలు మొదలగు వంట సామానులతోటి నిరాయుధులైన సత్యాగ్రహులపై దాడి చేసి తీవ్రంగ కొట్టినారు. (స.హై.:154)

సాగతం: నా. = స్వాగతం. తాళ్ళ తోపుల సిలుకలు ఒళ్ళిరిసుకొని రెక్కలు తపతపలాడిచ్చి పొద్దుపొడుపుకు సాగతం పలుకుతున్నయ్... (కొలిమి.:51)

సాగదోలిండ్రు: క్రి. = సాగనంపారు, పంపించారు. పెండ్లి పిల్ల లస్మక్క మాల్బి మేకల్ని పానాద్లదన్క సాగదోలిండ్రు. (కక్క:5)

సాగ్గొట్టు: క్రి. = సాగదీయు. ఆపీతిరి కుంటల నీల్దాప్పొ అన్నడు. పానాద్దాక సాగ్గొట్టి ఎన్కకు తిరిగిండు పటేలు. (కక్క:12)

సాచ్చం: నా. = సాక్షం. మన చెట్టుకింద మన్దేవత తట్టుపోశమ్మ సాచ్చంగ జర్గింది జర్గినట్టు జెప్పుండ్రి. (కక్క:19)

సాచ్చెంగ: నా. = సాక్ష్యంగ. అందుకు సాచ్చెంగ తలుపు కతుక్కపోయిన ఎంకమ్మ అందరికి కన్పిత్తనే ఉన్నది. (కొలిమి.:92)

సాజిందాలు: నా. = వాయిద్యకారులు. ఆమె సాజిందాలతో మెహఫిల్‌లలో, ముషాయిరాలలో ప్రవేశించగానే సభికులు ఆమె సన్మానార్థం, గౌరవార్థం లేచి నిలబడేవాళ్ళు. (స.హై.:178)

సాటింపు: నా. = చాటింపు, ప్రచారం. కులంల కెల్లం ఎలేసింద్రని సుట్టూర్లకు డప్పు సాటింపు చెయ్యుండ్రి!. (కక్క:22)

సాట్ల: నా. = చాటలో. సాట్ల తౌడుబోసి కుక్కల తాకులాట బెట్టిచ్చినట్టు అనుకున్నడు తనండ్లతనే. (కొలిమి.:58)

సాదు: నా. = రుతుస్రావం. కల్లు తాగి ఉచ్చబోశినంత ఇల్వగాదు పోనియ్యిరె! దాని ముదనష్టపు మొఖముల్నా సాదు. (కక్క:30)

సాతానిగ: నా. = ఈ చాత్తాద అన్న పదం తెలంగాణా సాతానిగ, అయ్యవార్లుగ మారి ఒక కులానికి సంకేతంగ నిలిచింది. (స.హై.:76)

సాత్ సౌ: అన్య.నా. = ఏడు వందలు. హాజారు కావాలె. హజారు ఎట్ల హుజూర్ సాత్ సౌ ఇస్త. (చి.దే.:71)

సాత్రం: నా. = శాస్త్రం, పొడుపు కథ. సాత్రాన్కి గట్లన్నలే గీ ఊరు నాద్గాదా! (కక్క:60)

సాదనా సూరులు: నా. = చేనేతవారి ఆశ్రిత కులం. ఏటేట సాలోండ్లతాన అడుక్కోనీకొస్తుంటరు. మొగ్గానికి రూపాయిలెక్క ఇనాము గిట్ట తీస్కుంటరు. కతలు సెప్తరు. ‘సాదనాసూరు’ లంట గూడున్నరు. వాండ్లుగూడ సాలోండ్ల తాని కొస్తుంటరు. ‘ఇందరజాలం’ గిట్ట సేస్తరు. సాలోండ్ల తాన్నె నేస్తరు. (ము.ప.:151)

సాది: క్రి. = సాకిన, పెంచిన. గివ్వార్దనుక సాది సవరచ్చెన జేసి ఇంకో అయ్య సేతుల బెడ్తన్న. (కొలిమి.:87)

సాదుకపు: క్రి. = పెంచి పోషించిన, సాకిన. సాదుకపు కుక్క కరిసినట్టుగ, తన మందలున్న అంబోతు పొడిసినట్టుగ దొర కన్పిచ్చింది. (కొలిమి.:78)

సాదుకరావాలె: క్రి. = పెంచి పోషించాలి. ఈళ్ళ పొలాలు పసిగుడ్డోలె సాదుకరావాలె... (కొలిమి.:83)

సాన పావిరం: నా. = చాలా ఇష్టం, గారాబం. పచ్చి ముట్టలే! ముసల్దానికి కక్కడంటే సాన పావిరముండె. (కక్క:8)

సాన: నా. = . పదును. కత్తులకు, కాటార్లకు, కత్తెరలకు సానబట్టి మెరిపించే మెషిన్ల చప్పుడు. (స.హై.:09)

సానమందున్నరు: సర్వ. = చాలామంది ఉన్నారు. గిసొంటి షేకెదార్లు దొరకింద సానమందున్నరు... (కొలిమి.:55)

సానీల్లు: నా. = చాయి. దా దా గిన్ని ‘సా’ నీల్లు దాగుదాం. (కొలిమి.:105)

సాన్తాని: నా. = ఏతులు, సోకులు. నాకు లేకుంట నువ్వు లంగేస్కోని బోతె ఏమ్లేగని ఇంక గద్రిత్తున్నావ్ సాన్తాన్కినా బారెద్దు. (కక్క:65, 66)

సాన్పు: నా. = కలాపి, పేడతో కలిపిన నీరు. సీకటి బడ్తున్న కొద్ది నిసెక్కి వొకల్మీదొకలు సాన్పు గుప్పుకొని సర్సమాడింద్రు. (కక్క:42)

సాపాటు: అన్య.నా. = భోజనం. సాపాటు, సాదం, తీర్థం, వెణ్ణె, మోరు, పుళి, కర్యాముదు, పొంగళి, ప్రమదాలు, ద్వితీయాలు, మెళుగు మొదలగు పదాలన్నీ తమిళ పదాలే. (స.హై.:77)

సాపాలె: క్రి. = చాపాలి. ముత్తాలు ఏంది, నివ్వుగూడ ఇట్ల యితవ్ ఇగ్గో ఈ దునియల జరిగేటియన్ని మన మంచికోసానికే అంటనుకొనాలె! నగుతనే సేతులు సాపాలె. లేకుంటే, మన సేతులు కట్టెన్న గొంచబోతరు. బలమున్నోండ్లు ఎదురు దిరిగిన నిలవడగల్తరు. మనసంటోండ్లెట్ల నిలవద్తరు. (ము.ప.:147)

సాపిచ్చు: క్రి. = శాపనార్థం పెట్టు. కాదయ్య మీరుకచ్చీర్ల బద్దరని కడ్పుల సొదాపుకొలేక సాపిచ్చి దిట్టినమ్. (కక్క:76)

సాపుసీద: వి. = సరాసరి. గదానికంటె గి లంజకొడుకు సాపుసీద గడీలకే అచ్చి అడుగుతండని ఎర్రికోపం. (కొలిమి.:77

సాఫయితది: అన్య.క్రి. = తేలికవుతది, కుదుటపడుతుంది. ఎల్లగక్కు. మనసు సాఫయితది. (అడవి:55)

సాఫీగా: అన్య.నా. = ఆటంకం లేకుండా. జీవించేందుకిచ్చిన జీవితాన్ని సాఫీగా సాగేటట్లు ఎందుకు చెయ్యడో భగవంతుడు!" (ఆ.పి.:53)

సాఫ్: అన్య.నా. = ప్రశాంతంగ, శుభ్రంగ. తర్వాత సాఫ్‌గ కాలకృత్యం జరిగేది. (స.హై.:86)

సామ నలుపు: నా. = చామనచాయ. సామ నలుపుతో చిన్నగా, దళసరి అద్దాలతో, పైకి ఎగదువ్వి బొంగురం లెక్క బుగ్గ తీసిన జుట్టుతో. (స.హై.:79)

సామనులు: నా. = వస్తువులు, సామాగ్రి. సామానులు సర్దుతుంటే ఇదిక్కడుంటే బాగుంటుంది,... (ఆ.పి.:15)

సాయగుంట: నా. = పైపు నుంచి, దారి నుంచి. మా అమ్మ గీ సాయగుంట అత్తగారింటికి బోయింది. (కక్క:110)

సాయపసుపు: నా. = పచ్చి పాలలో సాయపసుపు రంగరించిన దేహఛ్ఛాయ...(ఆ.పి.:91)

సాయమాను: నా. = వంటగది. జాడిచ్చిన నద్క సూరినెల్తురు సాయమాను రంధ్రాలల్ల సాగుతుంటే జోరై ఉర్కురుకు జామ్గాని ముసల్ది సుట్టు గొంగిడ్సి తూర్పార బద్తుంటే... (కక్క:2)

సాయిసీలలు: నా. = బండి చక్రం ఊడిపోకుండా అడ్డంగా ఇరుసుకు ఉండే సిలలు. ఓరయ్యా పోర్గా ఆల్లరదం సాయిసీలలు ఊడిపడ్డప్పుడు ఉర్కుపాటు కింద బూమికమిలి పెచ్చరిల్లిన పిడ్గురయ్యా...(కక్క:1)

సార: నా. = సారాయి. పచ్చిమిరపకాయ కొరుక్కుంట సార తాగిండు. (కొలిమి.:112)

సారీ: అన్య.నా. = క్షమాపణ. సారి దానిగురించి నాకు ఐడియానే లేదు. (స.హై.:224)

సారెడు: నా. = చారెడు. అరచేతిని దొప్ప ఆకారంలో చాచగా ఏర్పడిన పరిమాణం. బాంచెన్ దొర! ఇంట్ల సారెడిత్తులులేవు... (కొలిమి.:83)

సాలయిన: క్రి. = ప్రారంభమైన. కరంటు పంపు సాలయిన కాన్నుంచి నాలుగైదు తల్లుదిర్గె. (కొలిమి.:121)

సాలా: అన్య.నా. = బావమరిది. చల్ భే సాలా అని అశోక్ కొట్టబోయినాడు. (స.హై.:70)

సాలు: నా. = వరుస. ఆడపిల్లలు లేనిదనీ, సాలు దెలువదనీ నన్నందరు ఆడిపోసుకుంటరని తోలిస్తున్న. (ఆ.పి.:65)

సాలె పని: నా. = చేనేత పని. మేం కొలువేంటికి సెయ్యాలె నీ కొలువెవరిక్కావాలె మేము సచ్చినగాని, సాలెపని చేసేడిదే లేదు. నివ్వేమన్న సేస్కో! యాడన్న సెప్పుకో! మాకేంటికి బయం అంట సెంద్రయ్యన్నడా. (ము.ప.:21)

సాలె: నా. = ఒక కులం, బట్టలు నేసేవారు. సాలె ముత్తా! బంట్రాము! గౌండ్ల సాయన్న! సాకలి కిస్ట! వొడ్డరిద్దా! ఇంకెవ్వలుంటె గాల్లగ్గాడ జెప్పండ్రి. (కక్క:67)

సాలోండ్లమంత: నా. = చేనేతవాళ్ళమంత. పుట్టినన్క గింతప్పటి సంది సాలోండ్ల మంత ఈ పన్ల సస్తనే ఉన్నం. (ము.ప.:33)

సాల్తలేదు: క్రి. = చాలడంలేదు. మానాలులేవు సెత్తలకు మట్లె మన్నయిపోతెనె కడుపుకు సాల్తలేదు. (కొలిమి.:63)

సాల్లు: నా. = వరుసలు. రెండంటే రెండే సాల్లు ఒలిసిన సగం కాలిన మక్క కంకి బూడిద పక్కకు పడున్నది. (కొలిమి.:162)

సాలె: నా = బడి, పాఠశాల. నన్నింకో సాల్లెకు దోలియి. (జె.యి.:18)

సావంగ: క్రి. = చస్తుంటే. మీ అయ్య సావంగ కండ్లార సూసిన... (కొలిమి.:98)

సావడి: నా. = రచ్చ, చావడి. ఎల్లిపోయిండు దూదేకుల నాజరు మాదిగాడకట్టు సావట్ల కొచ్చి. (కక్క:69)

సావార్త: నా. = చావువార్త. పీర్గాడు బాల్గాడు సావార్త కక్కన్కి జెప్తె ఏడ్సి అన్నందీననంటడని వొయిసు సిన్నదైనోలైనా పెద్ద బుద్దితోటి బాదంత కడ్పుల దాస్కుండ్రు. (కక్క:4)

సావుదలకు: క్రి. = చావటానికి, చావటం కొరకు. అరే... సావుదలకు పులి ఊరిమీద పడ్డట్టు ఇవేం బుద్దులురా మీకు. (అడవి: 153)

సావుసం: నా. = సహవాసం. అవ్రా మాపొల్ల నడ్గుమంటున్నవ్గా గది నీ మైకంలనే ఉండె. తొడ తొడ గలిస్తే తొంబై యేండ్లైనా సావుసం ఇడ్వకుంటుంటది. (కక్క:54)

సింగిల్ సవారీ: అన్య.నా. = ఒక్కరే ప్రయాణించడం. సింగిల్ సవారీగా వెళ్ళాలంటే ఆఠానా ఇవ్వలె. (స.హై.:07

సిందోళ్ళు: నా. = చిందోళ్ళు, ఒక రకమైన పగటి వేషగాళ్ళు. ఎక్కడి బాగోమయ్య మీ ఎరుకు సిందోళ్ళు లేరా! ఆడింతకు బాగోతం. (కక్క:118)

సింపతి: అన్య.నా. = సానుభూతి. అయినా వాళ్ళు అతి శ్రద్దగ గోపి మాటల్ని, సింపతితో వింటున్నరు. (స.హై.:35)

సింపిరినెత్తి: నా. = రింగురింగులుగా ఉండే వెంట్రుకలు. సింపిరినెత్తి మీన కొప్పుముడ్సి గోశికాశెబోసి సద్దుమన్గుతున్న పొద్దుగూకిట్ల సిబ్బితీగెల వొనం కాల్లకింద వొంతెన్లు గట్టినట్టుండె. (కక్క:2)

సింబాలిక్: అన్య.నా. = ప్రతీకాత్మకం. అండ్ల ఒక పోస్టర్ భావగర్భితంగ, గొప్ప సింబాలిక్‌గ ఉంది. (స.హై.:201)

సికారికి: అన్య.నా. = షికారుకు, వేటకు. పెద్ద పెద్ద దొరలు యాడాది పొడుగుతా సికారికి అస్తనే ఉంటరు. (అడవి:35)

సికిలిచ్చి: క్రి. = చిట్లించి. కండ్లు సికిలిచ్చి పెదువులు కొరుక్కున్నడు... (కొలిమి.:73)

సికిలేటు: అన్య.నా. = సిగరెట్టు. సలువసేసిన మల్లెపువ్వసొంటి బట్టలు, పొగాకు సుట్టంతుకు నోట్లె తెల్లటి సికిలేటు. (కొలిమి.:75)

సిక్కక: క్రి. = చిక్కకుండా. మాఘమాసపు సలిగాలి ఎండపొడకు భయపడి తాటిమట్టల సందుల్ల దాక్కోని మల్ల నమ్మకం సిక్కక ఓ తాడిసెట్టు మీన్నుంచి మరో తాడిసెట్టుమీనికి అదుర్దతోని ఉరుకుతుంది. (కొలిమి.:51)

సిగం: నా. = దేవతావేశం, పూనకం. ఆశన్నా ఊషన్నా అన్నదమ్ములంటూ ఆశన్నా ఊషన్న తలకాయలను ఆ దుష్టులు నరికినారంట తలనుండి కారిన నెత్తురు కత్తిపీర్లు చిల్లీన నెత్తురు చిన్నపీర్లు పేరీన నెత్తురు పెద్దపీర్లు అంటూ హిందువులందరూ పీర్లను ఎత్తుకుని సిగం పూని చిందులేస్తరు. (స.హై.:158)

సిట్ను జిత్కు: క్రి. = శబ్దంతో చితకడం, పగలడం. కాష్టాన్కి నిప్పంటిచ్చి కాలి బుగ్గై తలపండు సిట్ను జిత్కె సప్పుదు ఇనబడే దాక ఎంత సీకటైన అక్కడ్నె వుండాలె. (కక్క:35)

సిడం సిడం: నా. = ఎక్కువగా కొట్టుకోవడం. ముసలోడు సావకముందు సిడం సిడం గొట్టుకొని పంచాతి జెప్పని పటేల్దగ్గర్కి వొచ్చేటోండ్లు పటేలుకు పంచాతి మీర్జెప్పుటెట్టుండ్రి. (కక్క:86)

సిడంసేపు: క్రి. = క్షణంపాటు. ఎందరెందరో కండ్ల ముంగట సిడంసేపు కన్పిచ్చి మాయమై పోతండ్రు. (కొలిమి.:97)

సిడిమెల: నా. = చెలిమెలో. అద్దుమనాత్రి పీక్కపోయి ఆడు సిడిమెల నీల్లు పోసిచ్చుకున్నడు... (కొలిమి.:129)

సిడీ: అన్య. = మెట్టు. సిడీల మీద కబూతర్ల సమూహాలు. (స.హై.:115)

సిత్క సిత్క: నా. = చితక బాదారు. కోపంతో సర్రున దున్నపోతులొచ్చి నట్లొచ్చి దప్పులుగొట్టి గప్పడ్దాకా సప్పుడ్జెయ్యకుంటున్న సూదరోల్లను వుసిగొల్పి ఆడోల్లు మొగోల్లనక సిత్కసిత్క గొట్టిండ్రు మాద్గులను సూదరొల్లు పటేల్లు గల్సి. (కక్క:61)

సిత్తారి: నా = చిత్తరువు, చిత్రం, ఆశ్చర్యం. చిక్కుడూ ఆకుల్లా ఉయ్యాలో! సద్దులూ గట్టీ ఉయ్యాలో! పోదామె సిత్తారి ఉయ్యాలో! అందరం పోదాము ఆడెవ్వరున్నరే ఉయ్యాలో! అంబోజబంతీ ఉయ్యాలో. (ము.ప.:63)

సిన్నతనం: నా. = చిన్నతనం, బాల్యం, చిన్న వయస్సు. ఏదో నిన్ను సిన్నతనంల గొట్టినందుకు బాదపడకురా. (కక్క:27)

సిన్నమెత్తు: వి. = చిన్నపాటి. గందుకనే గ జగడానికి నర్సింహం సిన్నమెత్తు ఇలువియ్యలేదు. (కొలిమి.:64)

సిన్నసన్న: నా. = అసాధారణం. మతిల గీ పోర్గాండ్లు ఎక్కడ్దిర్గుతుండ్రో అసలే గియ్యాల పస్ల పండ్గాయె పస్ల పండ్గంటె సిన్నసన్న మాటలా. (కక్క:3)

సిన్నసేపలు: నా. = చిన్న చేపలు. మడుగుల్ల సిన్నసేపలు ఎగురుకుంట సూరీన్ని సూత్తన్నయ్. (కొలిమి.:51)

సిన్నాయిన: నా. = చిన్నాన్న, బాబాయి, అమ్మ చెల్లెలి మొగుడు, నాన్న తమ్ముడు. అదో నరుకం సిన్నాయిన నరుకం. (కొలిమి.:114)

సిన్ని: నా. = చిన్నమ్మ, అమ్మ చెల్లెలు, నాన్న తమ్ముని పెళ్ళాం, పిన్ని. పరాయి మనిషి తీర్గ సేత్తన్నవ్ సిన్ని. (కొలిమి.:113)

సిన్నోండ్లు: నా. = చిన్నవాళ్ళు. గురువు వీండ్ల బయం గుర్తు వట్టిండు. ఎట్లయిన సిన్నోండ్లు కద!. (ము.ప.:47)

సిపాయి కర్రలు: నా. = సహాయ కర్రలు, మూడు కాళ్ళ దుంగ/బండి నిలపడానికి వాడే కర్రలు. రానే వచ్చింది బండి పోలు కింద సిపాయి కర్రలు దొడ్గి ఎడ్లగంగడోల్ల కింద బేరెడాకులు ఇప్పి గింతగడ్డేసి కట్టేసిండు కక్కడు. (కక్క:23)

సిబ్బి: నా. = అన్నం వండుతున్నపుడు గంజివంచే సమయంలో అన్నం పడిపోకుండా ఉపయోగించే సాధనం ఒక రకమైన గడ్డి తీగలతో తయారైనది. సీకటి బద్దంక ఉప్పలంచ డక్కలి పాట పాడుకుంట గింత బువ్వ బెట్టమని ఇంటింటోల్ల అందరి పేర్లను దల్సి కూతతో పాటకైగట్టి పాటల కొల్వేసింది. సిబ్బితో సిబ్బెడు బువ్వదెచ్చి లస్మక్క ఉప్పలంచని బిల్సింది. (కక్క:58, 59)

సిమాంట: నా. = తొలిసారిగా. సిమాంట పెండ్లి జేస్కుంట కిరికిరి బెట్టకు (కక్క:60)

సిమ్మం: నా. = సింహం. కోపంతోని పంజా ఎత్తిన సిమ్మం బొమ్మ ఉన్నయ్. (కొలిమి.:79)

సిమ్మంజీకట్ల: నా. = చిమ్మచీకటి, ఎక్కువ చీకటి. గ సిమ్మం జీకట్ల ఊరంత నిదురబోతన్న ఏల్లల ఒకడు ఆకలితోని నిదుర రాక అటిటు పొర్లుతండు... (కొలిమి.:133)

సిమ్మట్తోని: నా. = కాలి ముళ్ళు తీసే సాధనం. మోద్గుసెట్టుకింద కాలికిర్గిన ముండ్లను సిమ్మట్తోని దీస్కుంట నడ్సి ఆల్సిపోయి కాసేపు గూసోని....(కక్క:3)

సిమ్మెట్లు: నా. = ఒక రకమైన కీటకాలు. గాలి రొదల సిమ్మెట్ల పలుకులు అంత బాగ ఇనరాకున్న కొద్దిల కొద్దిల ఇనత్తంది. (కొలిమి.:97

సిరుగుల్సాప: వి. = చిరిగిన చాప. ఒకసారి సిరుగుల్సాప దిక్కుకు సూస్త మొకం తిప్పుకున్నడు లచ్మయ్య. సక్కగ బావతానకు బోయిండు. (ము.ప.:32)

సిరుసు: నా. = శిరస్సు. సిరుసుగోసి సింతకింద బొందబెడ్తడా (కొలిమి.:73)

సిర్నాం: నా. = జాడ, సమాచారం. కాష్టాల గడ్డ సిర్నామంతా బేగరాన్కి ఎర్క. (కక్క:35)

సిర్ర: నా. = దప్పును వాయించటానికి వాడే కర్రపుల్ల. సేతుల సిర్ర ఇరిగి పోయేటట్టు కొట్టుకుంట... (కొలిమి.:177)

సిర్రగోనె: నా. = ఇది చిన్నపిల్లలు ఆడుకునే ఒక ఆట, నేటి క్రికెట్ ఆటకు దగ్గర పోలిక. సత్తెమ్మ ఏడ్సుకుంట తల్లిని తిడ్తంది... దానికి మర్రిసెట్టు... కట్టకొమ్ము... గోలీలు... సిర్రగోనె కండ్లల్ల కన్పడ్తన్నయ్. (కొలిమి.:140)

సిర్రుబుర్రు: నా. = చిర్రుబుర్రు, ఎక్కువగా గొడవ చేయటం. ఎల్లయ్య తర్పు పెద్దమడ్సి సిర్రబుర్రు ఆడిండు. (కక్క:19)

సిలబస్: అన్య. = పాఠ్య ప్రణాళికా సంగ్రహం. ఉద్యమం ప్రారంభం అయ్యేనాటికి, ఇంకా మూడు నెలల సిలబస్ పూర్తి కావాల్సి ఉండేది. (స.హై.:169)

సిలుకాయ: నా. = ఇంట్లో ఏదైనా వస్తువు తగిలించుకోవడానికి గోడకు కొట్టిన చెక్కమేకు. ఇగో అంగి సిలుకాయకు తగిలించి గోళెం పెట్టోస్తా. (వొయినం:107)

సిలుకుమీన: నా. = మిగిలిన పైసలు, నిలువ ఉన్న డబ్బులు. సిలుకుమీన తీసుకున్నకాడికి రాయించ్రి పంతులూ... (కొలిమి.:70)

సిలుము: నా. = తుప్పు. కరంటు మోటర సిలుము బట్టిపోద్ది. (కొలిమి.:71)

సిల్కు: అన్య.నా. = పట్టు. సిల్కుచీరెలు. (స.హై.:09)

సిల్లగంతం: క్రి. = చీలిపోవు. సూదరోల్లంత వొక్కకట్టు మీదుండాలె సిల్లగంతం గావొద్దు. (కక్క:91)

సివంగు: నా. = పులులాగ అరవడం, కొట్లాడటం. కొట్లాటలు వస్తే పురుషుల కన్నా స్త్రీలే సివంగులుగ మారతరు. (స.హై.:28)

సివాంట: నా. = మొదట, తొలి. సివాంట మంచి పన్కి బోతుంటె గాన్నెందుక్కు మందలియ్యాలని బిల్వలే. (కక్క:90)

సివారం: అన్య.నా. = శివారు ప్రాంతం. జంగల్ సివారం గదా ఈ పట్టీ అంత. (అడవి:27)

సివార్: అన్య.నా. = సరిహద్దు. గామం సివార్‌పై కావల్కర్ గస్తి తిరుగగ తమామ్ ఖైరియత్. (చి.దే.:29)

సీకట్ల: నా. = చీకటిలో. యాటకు బోయేడిదంటె పిలగాండ్లకు శానిష్టం సీకట్ల అడివి సూడాలె, పోవాల్నంట ఉరికొస్తరు. (ము.ప.:46)

సీకు: నా. = ఇనుప మేకు. ఆ దవాఖానాల డాక్టర్లు పొడుగైన సీకుతోటి చెవ్వు శుభ్రం చేస్తుంటే ఆ నొప్పికి తట్టుకోలేక వాడు ఏడ్చెటోడు. (స.హై.:87)

సీతువ: నా. = తీతువ పిట్ట. పొలాలల్ల ఒంటిగ నిలబడిపోయిన ఏలుపమ్మ ఇప్పమీన్నుంచి ఎందుకనో కిక్కిరీ కిక్కిరికీ అనుకుంట సీతువ లేసిపోయింది. (కొలిమి.:85)

సీదర: నా. = చిరాకు. గందికనే మాద్గొల్ల పెండ్లీలంటే నాకు సీదర్దెంగుతది. (కక్క:60)

సీదా: అన్య.నా. = సరియైన. అన్ని ఉల్టా సీదా పనులు. (అడవి:78)

సీన్మా: అన్య.నా. = చలనచిత్రం. రేడియో వివిధ భారతీల మహమ్మద్ రఫీ 'ఏక్ ముసాఫిర్, ఏక్ హసీనా' సీన్మాల జాయ్ ముఖర్జీ కోసం పాడుతున్నడు. (స.హై.:03)

సీపురు: నా. = చీపురు. కొందరు చీపురును లక్ష్మీదేవతగా పూజుస్తారు. సేతులు కడుక్కొని మొక్కి సీపురందుకున్నది. (కొలిమి.:87)

సీమంతం: నా. = శ్రీమంతం. సీమంతం ఘనంగా చేస్తామనుకుని దిగింగ్రేమో పాపం! (ఆ.పి.:73)

సీరిక: నా. = ఒక మూల. అని జీతముల్లా సాదు! గా మాద్గ బాయికాడ మా పాల్కొచ్చిన సీరిక బూమమ్మైనా ఆనపుకద్దయ్యా అంది కలెమ్మ. (కక్క:13)

సీరియల్: అన్య.నా. = ధారావాహికం, నాటిక. రాచకొండ విశ్వనాథశాస్త్రి రాజు – మహిషి నవల మొన్నే కంప్లీట్ చేసిన. (స.హై.:80)

సీరియస్: అన్య.నా. = గంభీరమైన. మీ అమ్మ అభిప్రాయమడిగి సీరియస్‌గా మాట్లాడు కేశవా! (ఆ.పి.:126)

సీరియస్‌రీడర్: అన్య. = శ్రద్ధైన చదువరి. అతను సీరియస్ రీడర్ అన్న సంగతి తెలిసిపోయింది. (స.హై.:80)

సీర్లు, దోతులు: నా. = చీరలు, దోవతులు. సీర్లు, దోతులు, కాండ్వలు, రుమాండ్లు, వొల్లెలు, తుమాండ్లు గిట్ల నేస్తరు. (ము.ప.:68, 69)

సుంకం: నా. = పన్ను. ఊళ్ళో గుడిసె లేసుకొని ఉంటున్నందుకు అల్లిగూడెం పట్వారి పంతులుకు సుంకం కట్టుకోవాల. (అడవి:61)

సుంకరోడు: నా. = కావలివాడు, గ్రామ కాపరి. గా కొట్టం కొంచెం సాపుజేసి ఉంచురా అంటూ సుకరోడ్ని పిలిచి చెప్పాడు. (అడవి:36)

సుక్కోలుంది: నా. = అందంగా ఉంది. పిల్ల సుక్కోలుంది. (ఆ.పి.:09)

సుట్టం: నా. = బంధువు. నా కొడ్కు బిడ్డ అయితేంది నా బిడ్డ అయితేంది నారకతం కదా! నేనే బిందు కొత్త ఎంకిరాల కాడ మాసుట్టం ముసల్ది సుట్టంరాలుండె గామెను బిల్సుకొత్త. (కక్క:39)

సుట్టకుతి లేసింది: క్రి. = అలవాటున్న పనిమీదికి దృష్టి మల్లడాన్ని కుతి అంటారు. ఇదొక రకమైన వ్యసనం. చుట్ట తాగాలనే కోరిక బలంగా పుట్టడం. మంటను సూసేటాల్లకు నర్సింహంకు సుట్ట కుతి లేసింది. (కొలిమి.:100)

సుట్టపక్కాలు: నా. = బంధువులు. ఇల్లెందులోల్లు వొక్కింటోళ్ళు తానాల్జేసి ఆగమయ్య కక్కడు తడి బట్టల్తోటి ముందట నడుస్తుంటె సుట్టపక్కాలంత ఎన్కొస్తుండ్రు. (కక్క:8)

సుట్టూర: నా. = చుట్టుముట్టు. ఆ పొక్కల సుట్టూర మక్కకర్రలన్ని కస్సపిస్స తొక్కున్నయ్... (కొలిమి.:54)

సుదుతండు: క్రి. = చుదుతున్నాడు. ఎవడో పోల్‌మీన కూకుండి కాసారానికి తీగ సుదుతండు. (కొలిమి.:60)

సుడ్దర్గి: క్రి. = కళ్ళు తిరగటం. ఓ కలెమ్మా ఏడ్వకమ్మా! ఎండకు సొడొచ్చి సుడ్దర్గి బడ్డవ్ ఊకో తొందర్గ బోదాం. (కక్క:3)

సుతారం: నా. = నెమ్మది, నాణ్యం, మృదువు అనే అర్థాలున్నప్పటికీ 'అంతపెద్దకష్టం, అదెంత సులువైనది' అనే సందర్భార్థాలున్నాయి. ఈతలికొచ్చి మాట్లాడురా గాడ్దికొడుకా... నన్ను తన్నేది సుతారమారా! (కొలిమి.:127)

సుత్లాయించుకోలె: క్రి = తగ్గలేదు, కుదురుకోలేదు. ఏపాకంత నమ్మించినమ్ నిమ్మకాయలు తిప్పేశినమ్ అట్లెయిన సుత్లాయించుకోలె! ఆరమ్మకోరి సెరదీశ్నమ్! సిట్లగర్సిన తేలిసం వొల్లంత నిండింది. (కక్క:1)

సుద్దరోళ్ళు: నా. = శూద్రులు. అయ్యోరు కులంల పుట్టి సుద్దరోళ్ళతో రాసుకపూసుక తిరుగుతవా, మాలమాదుగుల భుజాల మీద చేతులేసుకొని తిరుగుతవా అని తల్లి తన్నేది. (స.హై.:139)

సుద్ది: నా. = ముచ్చట. ఆ పోయిన్నోని సుద్ది ఎందుకులె. (కక్క:32)

సునార్లు: నా. = కంసాలీలు. సునార్లు సోనా గలాయించలేదు. (చి.దే.:29)

సుపం: నా. = శుభం. ఏదో కులమోల్లకు దెల్వకుంట జేత్తె రేపు అపమగు సుపమగు గంధ్కని మీకెర్క జేస్న. (కక్క:55)

సులుకు సులుకున: నా. = దెబ్బలు కొట్టినప్పుడు పుట్టే ధ్వనికి అనుకరణ. (కొలిమి.:153)

సులోచనాలు: నా. = కళ్ళద్దాలు. రామలింగం సులోచనాలు పెట్టుకొని కాయితాలు ముంగటేసుకొని లెక్కలు గడ్తండు. (కొలిమి.:143)

సువ్వర్: అన్య.నా. = పంది. ఒక తిట్టు. అబే సువ్వర్ కీ ఔలాద్... (అడవి:134)

సుస్తి: నా. = అనారోగ్యం. అయ్య ఊరు గొడ్వ బడ్డది సుస్తిగుందంటే బాగోతం నేర్పినయ్య ఓ యాడాది ఆట పేరు మైసాసురుని వదగది కత బాగోతం బెత్తిరిగుంటది. (కక్క:120)

సూడంగ: క్రి. = చూస్తుండగా. తీసి నలుగురు సూడంగ నర్సిమ్మని మొఖంమీద తుడువ్... (కొలిమి.:92)

సూడబుద్దయింది: క్రి. = చూడాలనిపించింది. ఎంటనే నిన్ను సూడబుద్దయింది. గిట్ల ఉరికచ్చిన. (అడవి:43)

సూడమనుండ్లి: క్రి. = చూడమనండి. లేకుంటే ఆ పటేల్‌సాబ్‌నే ఆ చౌకీదార్‌కు ఒక మాట జెప్పి సూడమనుండ్లి. (అడవి:65)

సూడలే: క్రి. = చూడలేదు. ఉరుక్కుంట ఉరుక్కుంట దోస్తులందరు పోయిన్రు. మల్ల ఎన్కకుగూడ సూడలే!. (ము.ప.:21)

సూడుపోండ్లి: క్రి. = వెళ్ళి చూడండి. గ సెప్పులచ్చులు సూడుపోండ్లి... (కొలిమి.:164)

సూత్తన్నయ్: క్రి. = చూస్తున్నాయి. మడుగుల్ల సిన్నసేపలు ఎగురుకుంట సూరీన్ని సూత్తన్నయ్. (కొలిమి.:51)

సూత్తెమటుకు: క్రి. = చూస్తే మాత్రం. గ తేజ్‌కండ్లను సూత్తెమటుకు అయినె సానమందిని సంపనిదే సచ్చెటోనితీర్గలేదు. (కొలిమి.:69)

సూరన్న: నా. = సూర్యుడు. చుక్కలు పిక్కటిల్లు సూరన్న కదలు. (చి.దే.:37)

సూరు: నా. = గుడిసె. రేపొద్దుగాల్ల లేసిపొమ్మని మేమే పట్కచ్చినమ్. అని చెప్పి సూరు కింద సామాన్లు పెట్టించాము. (అడవి:25)

సూర్మార్ ఖాన్: అన్య.నా. = పెద్ద మొనగాడు. సుట్టకుతి సుల్లికుతి ఎంత సూర్మార్‌ఖాన్దో పటేల్కి దెల్సినట్టుందని ఇగ ఇద్దే తాగుత అన్నడు. (కక్క:27)

సూర్లనీడకు: నా. = గుడిసె చూరుల నీడకు. ఎటుతోసక గుడిసెల సూర్లనీడకు సింపిరి తలలు ముంగటేసుకొని పేండ్లు కుక్కుకునుడో (కొలిమి.:139)

సూసిపోను: క్రి. = చూసిపోవడానికి. ఆ నడుమ మా తల్లి కాలంజేసినప్పుడు సూసిపోను మ ఇంటికి వచ్చిండె. (అడవి:28)

సెంగలిచ్చినయ్: క్రి. = గెంతులేసినవి, ఉత్సాహంతో పరుగులు పెట్టాయి. పసురాలు పసుకబలం సూసుకొని పుట్టగడ్డలు సిమ్ముకుంట రంకెలేసుకుంట సెంగలిచ్చినయ్. (కొలిమి.:149)

సెండాఫ్: అన్య.నా. = వీడ్కోలు. మళ్ళీ హైద్రాబాద్ ఎప్పుడొస్తడో తనకే తెలియదు కావున సెండాఫ్ చేయడానికి తప్పకుండ రావాలని చేతిల చేయివేయించుకొని మాట తీసుకున్నడు. (స.హై.:133)

సెందు: నా. = బంతి. నీ యవ్వా రండ బన్కినా బారెద్దు మాతుర్కిండ్లు మీయ్యన్నుంటె గీ ఊరే మాదందుమ్. సెందు సెండాట ఆడ్కోబోయినామ్. (కక్క:69)

సెంద్రకోల: నా. = కొరడా, తాడు కట్టిన కర్ర. ఇంట్లెకి బొయ్యి సెంద్రకోల దీస్కొచ్చి కూసున్న పటేలు పక్కన బెట్టిండు. (కక్క:86)

సెండ్లలో: నా. = చేలలో. సెండ్లలో పంట కోతలు మొదలైనాయి. (హొయినం:57)

సెక్కర్లు: నా. = కష్టాలు. నారాజు పడి కూడుగ్గ పడితె...అచ్చిన సెక్కర్లు తొలిగిపోతయా (కొలిమి.:99)

సెక్కునాల సెప్పులు: నా. = చక్కదనాల చెప్పులు. సచ్చిన బగ్గొడ్లను తిని ఆటి తోలు జేగర్తగ సాపుసేసి సెక్కునాల సెప్పులు సేసియ్యాలె తిన్నపాపానికి. (కొలిమి.:136)

సెక్రటేరియట్: అన్య.నా. = సచివాలయం. ఊరేగింపు ఎల్.బి. స్టేడియం, రవీంద్రభారతి నుండి సెక్రటేరియట్‌కు సాగిపోతుంది. (స.హై.:38)

సెట్టుమీకి పాకిండు: క్రి. = చెట్టుమీదికి ఎక్కాడు. పల్లాకిల కెత్తుకున్నడు పిల్లవాన్ని. పోతుండగ, కాంచాలమ్మ మర్రి ఉండదు. మర్రివూడ పట్టుకోని పిలగాడు సెట్టుమీకి పాకిండు. (ము.ప.:43)

సెడ్డిర్కం: నా. = చెడ్డతనం. అంగడ్కి బోయి మాంచి బక్కెద్దును దే మాదిగోల్లకు అది జాంబవుని కాడ్నెంచె ఆకలెక్వ గప్పుడే మంచి గప్పుడే సెడ్డిర్కం. (కక్క:58)

సెత్రి: అన్య.నా. = గొడుగు. సెత్రి ఆ సేతుల నుంచి ఈ సేతులకు, ఈ సేతులనుంచి ఆ సేతులకు మార్చుకుంట. (కొలిమి.:55)

సెనంసేపు: నా. = క్షణంసేపు. దొర, మోతెబరి రైతులు కోతలు కోపించుకొని కుప్పలేసుకునే పని మీద సెనంసేపు తీరిక లేకుంట సతమతమైతండ్రు. (కొలిమి.:119)

సెపదం: నా. = ప్రమాణం. ఓగనాటి కిష్టుడు అర్జుండు రదం ఉరికిస్తున్న సైమాన ఆల్ల అయ్యమ్మలు సెపదం జేసింద్రంటర! (కక్క:1)

సెప్పంపితే: క్రి. = చెప్పి పంపితే. పిల్ల పెద్దమనిషైందని సెప్పంపితే రాకపోతిరి. (కొలిమి.:105)

సెప్పగల్తం: క్రి. = చెప్పగల్గుతాం. అవిటి అర్దమేమి సెప్పగల్తం అట్లనే ఉంటయి వాండ్ల పేర్లు. సోమ్లు, నాన్య, లచ్చ, బీక్య, వాల్య–ఇటుంటయి మొగోండ్ల పేర్లు. (ము.ప.:57)

సెప్పచ్చిండు: క్రి. = చెప్పటానికి తెలుసు. ఏ ఘడియ ఎట్లత్తదో ఎవడు సెప్పచ్చిండు. (కొలిమి.:92)

సెప్పత్త: క్రి. = చెప్పి వస్తా. గిట్లయిందని నలుగురికి సెప్పత్త... (కొలిమి.:61)

సెప్పవశంగాదు: క్రి. = చెప్పనలవి కాదు. ఇగ సెప్పవశంగాదు... (కొలిమి.:55)

సెప్పెతాన్కి: క్రి. = చెప్పటానికి. రేపట్నించి జీతాన్కి రానని సెప్పెతాన్కి హొచ్చిన. (కక్క:31)

సెమట్లు: నా. = చెమటలు. ఎండ, నెత్తి మాడ్సుతున్నది. గాలి రివ్వుమంట సెవులల్ల గింగిర్లు వెడ్తున్నది. పెదాలు నాల్కత తడుపుకుంట, సెమట్లు తుడ్సుకుంటున్నడు. (ము.ప.:126)

సెముటకాంగ: క్రి. = చెమట కాగా. ఒక చేతిలో సరిపోయేంత. కండ్లల్లకు రకుతం దెచ్చుకొని సారెడునెత్తురు పురిసెడు సెముటకాంగ కొట్టిపోసుకుంటన్నమ్. (కొలిమి.:60)

సెమ్టొడ్సెటోల్లకు: క్రి. = చెమట కారేవాళ్ళకు/కష్టం చేసేవాళ్లకు. అచ్చ మనమంత మనుసలమేగద! గబ్బయితే ఏమున్నది ఆసనైతే ఏమున్నది సెమ్టొడ్సెటోల్లకు గబ్బు యాడికెల్లిపోతది అన్నది నగుత. (ము.ప.:59)

సెయ్యబన్లేదు: క్రి. = చెయ్యనక్కరలేదు. ముత్తాలూ! నాపెయ్యిల పానముండగ నివ్వేమి సెయ్యబన్లేదు బిడ్డ! ఈడ, నా పక్కకు నివ్వు కూసుంటెనే సాలు, రూపాలు కురుస్తయి. (ము.ప.:27)

సెయ్యిరికామ్: క్రి. = తీరికలేకుండా ఉండడం. ఒక సావుకారి మాత్రం సెయ్యిరికామ్ లేదు. (అడవి:54)

సెరింత: నా. = చెరికొంత, తలాకొంత. పకీరు తాత కక్కడు తాటికమ్మల దడి సెరింత బువ్వదిన్నరు. (కక్క:39)

సెరివెడు: నా. = చెరువు పరిమాణమంత అని అర్థం. తన బతుకు కుక్కలు సింపిన ఇత్తారయిన కడుపుల సెరివెడు దుఃఖం దాసుకున్నది. (కొలిమి.:85)

సెరొక్క: నా. = చెరొక. కక్కడు సర్రసర్ర బోయి ఆసామి నడ్గి సెరొక్క తాటి కమ్మల మోపు గట్కొని జప్పున రానే వొచ్చింర్రు ఇంట్కి. (కక్క:38)

సెలుగాట్కం: నా. = చెలగాటం. పిల్లికి సెలుగాట్కం ఎలుకకు పానసంకటం. (కొలిమి.:85)

సెల్లిపోయింర్రు: క్రి. = చనిపోయారు. అయినా సుత మాలోపట కొందరికి భూమ్మీన నూకలు సెల్లిపొయినయ్... (కొలిమి.:77)

సెల్లె: నా. = చెల్లెలు. ఏడ్వకు సెల్లె ఏడ్వకు పిల్లగాన్ని మంచిగ జూస్కో. (కక్క:9)

సెవు సందుల: నా. = చెవి సందులో. ముక్కుల్ల నుంచి పొగ తీసుకుంట ఊంతడితోని సుట్ట మలిపి కుడి సెవుసందుల దోపుకున్నడు... (కొలిమి.:54)

సెవునబెడ్తలేరు: క్రి. = పట్టించుకోవడంలేదు. ఆళ్ళు మనతోటి సకుల పుల్లెందులబడి సిలుకకు సెప్పినట్టు సెప్పినా మీరు సెవున బెడ్తలేరు... (కొలిమి.:150)

సెవులిల్లిగట్టుకొని సెప్పడం: క్రి. = చెవిలో నోరుపెట్టి గుసగుసగా చెప్పడం అనే అర్థంలో ఈ పలుకుబడి ప్రయోగంలో ఉంది. గిసొంటి మాటలు గుడ్డి గట్టయ్య సెవులిల్లుగట్టుకొని సెప్పుతనే ఉంటడు. (కొలిమి.:127)

సెవుల్ల కెల్లి: నా. = చెవుల్లో నుంచి. రాటంకొనాకు ఎంకయ పీటున్నదిగద, దాని సెవుల్ల కెల్లి కదురువెట్టాలె. కదురుమీద దిండున్నది కద! రాట్నం మొల్తాడు మీకెల్లి పురిగుంజుకొని దిండుకు తొడగాలె! రాట్నప్పురి బిర్రు గుంజినంక, కదురుకొనాకెల్లి ఊసెసెక్కాలె. (ము.ప.:29)

సెవుల్ల సెట్లు మొలిసినయా: క్రి. = ఏమీ వినబడటంలేదా అనే అర్థంలో ప్రయోగం. మీ సెవుల్ల సెట్లు మొలిసినయా (కొలిమి.:165)

సేండ్లయి: నా. = చేనులోవి. నీ సేండ్లయి దొర మనుషులే పీక్కపోయింండ్రని నమ్మకమేంది (కొలిమి.:108)
సేగా: అన్య.నా. = శాఖ/డిపార్టుమెంటు. ఆలా హజ్రత్ దయతల్చి ఇస్లామ్ ముసల్మీన్ అనే సేగా ప్రారంభించారు. (చి.దే.:21)
సేత: నా. = పని. ఆని అరికాలల్ల మన సేతంత బెట్టుకొని కట్టంజేసినోడు. (కక్క:32)
సేదిచ్చుకొని: క్రి. = ఛేదించుకొని. అందరి సూపుల సేదిచ్చుకొని, లోగింట్ల పరద తొలగిచ్చుకొని మొదుగాలు సికిలేటుపొగ అటెన్క దొర అరుగు మీనికచ్చిండు. (కొలిమి.:90)
సేన్లబందుకు: నా. = చేన్లపక్కక, సేన్లబందుకు దూరంగ కన్పించే గుట్టబోరుమీని పొగమనుసు కొద్ది కొద్దిగ కరిగిపోతుంది. (కొలిమి.:51)
సేన్లమీన: నా. = చేనులమీద. గసొంటి బూడ్దిరంగు సేన్లమీన సూరీని ఎలుగు బలే ఇచ్చిత్రంగా మెరుత్తంది... (కొలిమి.:51)
సేపిచ్చాలె: క్రి. = చేపించాలి. సిపార్సులు సేపిచ్చాలె, లంఛమియ్యాలె! అన్ని సెయ్యాలె. సేస్తమనుకో! కొలువుదొరికినంక గూడ పట్నంల గిట్ట బతగ్గల్తరా. (ము.ప.:71)
సేపొయ్యి: క్రి. = చేయించు. సేపొయ్యి సోదన్ని జొండ్లుదెచ్చి గిప్పుడే ఇసురుకరాను పోయిన. (కొలిమి.:63)
సేరేదార్: అన్య.నా. = పెద్ద జీతగాడు. వచ్చిన వాళ్లలో ఒక సేరేదార్, ఇద్దరు చౌకీదార్లు, నలుగురు జంగ్లాత్ జవానులు, ఇద్దరు పోలీసు జమేదార్లు ఉన్నారు. (అడవి:68)
సేర్పియ్యాలె: క్రి. = చేర్పించాలి/చేర్చుకోవాలి. సర్కారు దిక్కుకెల్లి వచ్చిన మరమొగ్గాలు ఎట్లెట్ల పంచాలె పిమ్జెర్లు సేపిచ్చి ఎవలెవలికి ఇయ్యాలె కొత్తకొత్త వనొర్సలు ఎవలి కియ్యాలె పనోండ్లకు కూల్లు ఎట్లెట్లియ్యాలె కమిటీల కెల్లి ఎవల్ను తీపిచ్చాలె కొత్తోండ్ల నెవల్ను సేర్పియ్యాలె–అంట పతకం ఏసిన్రు. (ము.ప.:103)
సేర్లు: నా. = కిలోలు (ధాన్యం కొలవడానికి ఉపయోగించే సాధనం). పాత కొత్త సెప్పులకు గల్పి పదేను మాన్కలు (ముప్పై సేర్లు). (కక్క:34)
సైకిలుకో లైట్ కహా హై: అన్య. = సైకిలుకు లైటు ఏది. సైకిలుకో లైట్ కహా హై అని. (చి.దే.:46)
సైమాన: నా. = సమయాన. ఓగనాటి కిష్టుడు అర్జుండు రదం ఉరికిస్తున్న సైమాన ఆల్ల అయ్యమ్మలు సెపదం జేసింండ్రంటర! (కక్క:1)
సైసుర్ర: క్రి. = ఓపికతో ఉండండి రా, సహనంతో ఉండండి రా. సేతులు సాపి సైసుర్ర సైసుండ్రి. (కొలిమి.:151)
సొక్కంగ: నా. = సక్రమంగ, సరిగ్గ. ఇస్తే ఏదన్న సొక్కంగ ఇయ్యాల. (అడవి:56)
సొక్కంజేసుడు: క్రి. = సాగుచేయటమం. ఇప్పుడున్న మా పది మంది గలిసి గీ నూటా అరవై ఎకరాల జంగలసుంటి ఈ పడీత్ భూమిని సొక్కం జేసుడు అయ్యే పనేనా. (అడవి:66)
సొక్కు: నా. = అలసట. పిడికిళ్ళ బట్టి జుత్తొంచి ముడిగట్టి కావల్ల మోపు జేసి వంతు మునుంబట్టి పీకుతున్న కల్పుకూలోల్లు సొక్కు రాకుంట పాట మొదలేసింండ్రు. (కక్క:28)
సొడొచ్చి: క్రి. = స్పృహతప్పి. ఓ కలెమ్మా ఏడ్వకమ్మా! ఎండకు సొడొచ్చి సుద్దిర్గి బద్దవ్ ఊకో తొందర్గ బోదాం. (కక్క:3)

సొద: నా. = బాధ. ఏదో కడ్పుల సొద, కక్కడు బడ్తున్న బాద కండ్లల్ల దిర్గి గిదంతజెప్పిన పటేలా!. (కక్క:12)

సొన్నాయి: నా. = సన్నాయి. కడుపుల పేగులు సొన్నాయిలు పొద్తన్నయ్. (కొలిమి.:161)

సొప్ప: నా. = జొన్న సొప్ప. గా కొట్టంల మూలకు సొప్పున్నది. (అడవి:27)

సొమ్మరోగం: నా. = మూర్ఛరోగం. తెల్లసెన్న గడ్డలు తవ్వి తీసి, తరిగి నీళ్లలో పూరబెట్టి మళ్ళీ ఎండబెట్టి, ఉడికించుకొని తిన్నారు. అట్లా చేసి తినకపోతే ఆ గడ్డలు తిన్నోళ్ళకు సొమ్మరోగం వస్తుందని భయం. (అడవి:152)

సొమ్ములు: నా. = ఆభరణాలు, నగలు. ఎవనింట్లనో సొమ్ములు పోతయి. (కొలిమి.:103)

సొరగిగ్గిండు: క్రి. = సొరగు లాగాడు. బల్ల మొదలైన వాటి అర. అంగి బల్ల సొరుగిగ్గిండు. (కొలిమి.:107)

సొలుక్కుంట: క్రి. = సొరుగుతూ, తాగి స్పృహలేకుండా అటూ ఇటూ ఊగుతూ. నర్సింహం సొలుక్కుంట సొలుక్కుంటచ్చి ఏపసెట్టు గద్దెమీని కెక్కిండు. (కొలిమి.:129)

సోంచ్: అన్య.క్రి. = ఆలోచించు. ఏ పని జేసిన సోంచ్ సమజ్‌తోని జెయ్యాల. (అడవి:126)

సోకు: నా. = అధిక అలంకరణ, స్టైల్. పూకే నీ మొగని సోకంత లోకమేనాయె ఓ పొంటెల కొద్ది పొద్దుంటదిగని రా.(కక్క:98)

సోచాయించు: క్రి. = ఆలోచించు. మీ యమ్మ గురించి బాగ సొచాయించు. (కక్క:23)

సోటు: నా. = స్థలం. మరి మేమేడ దొవ్వాల్నో జెప్పుండ్రి గా యేర్గబోయె పేరడు నిన్న మొన్ననె దున్నుకుంట్రి మేమ్మన్సులం గాదా బత్కెటాన్కి గూడ సోట్లేదాయె గీ ఊల్లె మీరె జెప్పుండ్రి పట్ల. (కక్క:62)

సోదు: నా. = సోలె, రెండు సోలెలు ఒక తవ్వతో సమానం. గడిసేపటికి కొంగుసాతుకు సోదన్ని బియ్యం సేబదులు తెచ్చింది. (కొలిమి.:113)

సోది: నా. = అధిక ప్రసంగం. ఈ సోది అంతా ఎందుకు రాస్తున్ననంటే ఏప్రిల్ ఐదున సాయంత్రం ఆరు గంటలకు ఇక్కడ అంజలీ టాకీస్ చౌరస్తా వద్ద ఉన్న బూర్గు మహాదేవ్ హాలుల కమ్యూనిస్టు వారి మీటింగ్ తెలంగాణా అంశంపై జరగనుంది. (స.హై.:96)

సోద్దెం: నా. = చోద్యం. ఉరికచ్చినోల్లు సోద్దెం సూసుకుంట నిలుసున్నరేకని ఎవడు ముంగలబడి ఇడిపియ్యలేదు. (కొలిమి.:58)

సోన: అన్య.నా. = నిద్ర. సునార్లు సోనా గలాయించలేదు. (చి.దే.:29)

సోపతి: నా. = తోడు, స్నేహం. అదిగాక అడివి తొవ్వ సోపతి లేకుంట ఒక్కనివి పోవాల్నంటే ఒశపడదు. (అడవి:24)

సోఫా: అన్య.నా. = ఆసనవిశేషం. వాటికింద మెత్తని సోఫాలు, టీపాయ్ బోసిగా చూస్తున్నై. (ఆ.పి.:88)

సోయి: నా. = స్పృహ. పక్కనే అరుగు మీద ఒక వేశ్య ఒంటి మీద సోయి లేకుండ కాళ్ళూ చేతులను విసిరేసుకుని నిర్లక్ష్యంగ నిద్రపోతుంది. (స.హై.:114)

సోరోడు: నా. = యుక్త వయస్కుడు. ఆఖరుకు ఓ సోరోడు డివిజనల్ ఇంజెనీరు కమ్‌ర సూపెట్టి చెప్పవలసిన వేమైన ఉంటే పెద్దొరకు జెప్పుపో మని దారి సూపెట్టిండు. (కొలిమి.:107)

సోషల్: అన్య. = సంఘ, సాంఘిక. సివిక్స్‌ల మ్యాన్ ఈజ్ ఎ సోషల్ ఎనిమల్, ఎకనామిక్స్‌ల మ్యాన్ ఈజ్ ఎ బండల్ ఆఫ్ డిజైర్స్ అన్న కొటేషన్లు మాత్రం మనస్సుకు ఎక్కినై. (స.హై.:03)

సోసచ్చి: క్రి. = స్పృహ కోల్పోవడం. సోసచ్చి మంచెల ఒరిగి పోయిండు. (కొలిమి.:98)

సౌధాలు: నా. = మేడలు. విశాలమైన రోడ్డు, ఉన్నతమైన సౌధాలు, అందంగా ఉంది నగరం. (చి.దే.:40)

సౌలతు: అన్య.నా. = సౌకర్యం, సేతులు కాళ్ళు పట్టు తప్పెడిదంకతిప్పి ఎగ జోరు జోరైనంక. సౌలతు సూసి ఏళ్ళిదిలిచ్చుకుంటడు. వయ్యారి భామ కుప్పల గూల్తది. (ము.ప.:10)

స్టూడెంట్: అన్య.నా. = విద్యార్థి. రవీంద్రనాథ్ అనే స్టూడెంట్ లీడర్ 'భూక్ హర్తాల్'కు కూచున్నడు. (స.హై.:35)

స్టేజీ: అన్య.నా. = రంగస్థలం. అండ్ల నుండి తెల్లకోట్లు, మెడల స్టెతస్కోపులు వేసుకున్న మెడికోలు కిందికి దిగి దబ్బదబ్బ స్టేజీ వైపు పరుగెత్తుకొచ్చినారు. (స.హై.:58)

స్టేట్ లీడర్: అన్య.నా. = రాష్ట్ర నాయకుడు. స్టూడెంట్ ఫెడరేషన్ స్టేట్ లీడర్. (స.హై.:48)

స్టేషన్: అన్య.నా. = నిలయం. ఉస్మానియా హాస్పిటల్ గేట్, అఫ్జల్‌గంజ్ పోలీసు స్టేషన్ దాటి గౌలిగూడా దిక్కు ఊరేగింపు ప్రవాహంలాగ కదిలిపోతున్నది. (స.హై.:11)

స్టోరీ టెల్లర్: అన్య.నా. = కథావ్యాఖ్యాత. వాడొక గొప్ప స్టోరీ టెల్లర్. (స.హై.:34)

స్మగ్లింగ్. అన్య.నా. = సుంకాలు చెల్లించకుండా దొంగతనంగా విదేశీ వస్తువులు అమ్మే రహస్య వ్యాపారం. ఆ పని స్మగ్లింగ్ వస్తది కావున ఇజ్జత్ కా సవాల్ అని ఆయన భయం. (స.హై.:84)

హంసద్లు: నా. = బియ్యంలో ఒక రకమైనవి. ఇవి చూడ్డానికి లావుగా ఉంటాయి. తినేది హంసద్ల మెతుకులాయె. రాజన్న ఆడోల్లను కసిరిండు. (కొలిమి.:120)

హజారు: అన్య.నా. = వేయి. హాజారు కావాలె. హజారు ఎట్ల హుజూర్ సాత్ సౌ ఇస్త. (చి.దే.:71)

హడలిపోవటం: క్రి. = భయపడటం. హడలిపోయిందామె. దానిమీద చెయ్యేస్తే అట్లే అంటుకుంటదేమో. (ఆ.పి.:29)

హమాలీ: అన్య.నా. = బరువు మోసే కూలి. పట్నాలల్ల హమాలీలయ్యింద్రు. (స.హై.:36)

హమేషా: అన్య.నా. = ఎల్లప్పుడు. ఏమన్న హమేషా వచ్చేటోళ్ళమా ఏం. (చి.దే.:66)

హలాల్: అన్య.నా. = పవిత్రత. కోడి గాని, మేక గాని హలాల్ కానిదే తాను ముట్టుకోనని ముందుగానే చెప్పాడు. (అడవి:47)

హవాలాత్ల: అన్య.నా. = కస్టడీలో, బందీగా. ముంగల గిరఫ్తార్ చేసి హవాలాత్ల పెడ్త. ఊళ్ళనుంచే గవా పుట్టిస్త అని వికటంగా నవ్వాడు అమీను. (చి.దే.:70)

హవుమల్ల: అవ్య. = అవును మరి. హవుమల్ల! దొరల్లెక్కనె. సిన్నప్పుడు అందరట్లనే ఉంటరు. ఊర్లకెల్లి పదిపన్నెండుమంది పిలగాండ్లున్నరు. అందరు కల్సి యాటకు బోతున్రు. (ము.ప.:46)

హహలా: అన్య.క్రి. = అప్పగించి. లాప్ లంబాడొండ్ల హవాలా చేసి పొద్గాల లంబాడోల్ను పట్కపోత. (చి.దే.:71)

హాండ్‌బాగ్: అన్య.నా. = చేతిసంచి. అన్నట్టూ... 'హాండ్‌బాగ్ తెరచి' ఈ వెయ్యి రూపాయలు మనూరి లైబ్రరీకి మా చందా. (ఆ.పి.:92)

హాబీ: అన్య.నా. = అలవాటు. గోపిగాడి మరో హాబీ సైకిల్ రిపేరింగ్. (స.హై.:63)

హాలత్: అన్య.నా. = పరిస్థితి, దశ. పనేమున్నదిర! పంటల హాలత్ మీరు సూడనే జూస్తిరిగద. (అడవి:151)

హిఫాజత్: అన్య.నా. = రక్షణ. గ్రామం హిఫాజత్ కొరకు పోలీసు వచ్చింది. (చి.దే.:71)

హుకుం: అన్య.నా. = ఆజ్ఞ. అరే ... గీ గంపగుల్లలు, చెటపద్రెలు పట్కోనిపోయి పీర్లసావిట్ల పెట్టించు అని హుకుం వేసారు. (అడవి:72)

హుకూమత్: అన్య.నా. = అధికారం, పాలన. ప్రభుత్వం. పాత హుకూమత్ పోయి కొత్త హుకూమత్‌వచ్చి ఇన్నేళ్లయినా ఆ పటేల్లు, పట్వార్లు, గిర్దావర్లు, ముందట్లాగనే ఉన్నరు. (అడవి:145)

హుషారుగ: అన్య.నా. = సంతోషంగ. రొటీన్ జీవితాన్ని బద్దలు కొట్టిన ఈ ఉద్యమం వల్ల స్వామి హుషారుగ వున్నడు. (స.హై.:11)

హెడ్ మాస్టర్: అన్య.నా. = ప్రధానోపాధ్యాయులు. తెల్లారి స్కూలు పోయి హెడ్ మాస్టర్ ఫిలిప్స్ గారిని కలిసినం. (స.హై.:101)

హెడ్ మిస్ట్రెస్: అన్య.నా. = ప్రధానోపాధ్యాయురాలు. ఇంతల ఆ స్కూలు హెడ్ మిస్ట్రెస్ తన దగ్గరకు వచ్చి ఆర్గ్యుమెంట్ మొదలు పెట్టింది. (స.హై.:39)

హెడ్‌లైన్స్: అన్య.నా. = ముఖ్యాంశాలు. కోఠీ చౌరస్తా చేరుకొని ఫుట్‌పాత్ ఎడమ వైపు ఉన్న దినపత్రికలు, మ్యాగజైన్ల దుకాణం ముందు నిలబడి వైర్లకు వేలాడే ఆనాటి దినపత్రికల హెడ్‌లైన్స్‌ను చూస్తున్నడు. (స.హై.:171)

హైకోర్టు: అన్య.నా. = రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం. హైకోర్టు. కోర్టు పక్షులు. నల్లకోట్లు. (స.హై.:10)

*****

# 10. ఉపయుక్త గ్రంథసూచి

## తెలుగు

### ముద్రిత గ్రంథాలు


1. ఆళ్వారుస్వామి, వట్టికోట. 2004. *ప్రజల మనిషి*. హైదరాబాదు: విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్. ఐదవ ముద్రణ.
2. ఉమామహేశ్వరరావు, గారపాటి. (సంపా) 2012. *అంతర్జాలంలో తెలుగు*. హైదరాబాదు: సమాచార సాంకేతిక శాఖ (ఆం. ప్ర), సిలికానాంధ్ర విశ్వ తెలుగు అంతర్జాల వేదిక.
3. ఎల్లయ్య, వేముల. 2000. *కక్క*. నల్గొండ: నీలి సాహితి.
4. ఎల్లారెడ్డి, కర్ర. 2010. *తెలంగాణ సామెతలు-జాతీయాలు*. హన్మకొండ: తెలంగాణ సాహితి పబ్లికేషన్స్. రెండవ ముద్రణ.
5. కృష్ణమూర్తి, భద్రిరాజు(సంపా.). 2014. *తెలుగు భాషా చరిత్ర*. హైదరాబాదు: తెలుగు విశ్వవిద్యాలయం. తొమ్మిదవ ముద్రణ.
6. కృష్ణమూర్తి, భద్రిరాజు. 2014. *భాష–సమాజం–సంస్కృతి*. హైదరాబాద్: నీల్‌కమల్ పబ్లికేషన్స్. ఆరవ ముద్రణ.
7. గౌరి, జాజుల. 2012. *వొయినం*. హైదరాబాదు: విశాల సాహిత్య అకాడమి.
8. చంద్రయ్య, ఐతా. 1996. *ఆడపిల్ల*. సిద్ధిపేట: జాతీయ సాహిత్య పరిషత్తు.
9. చిన్నయసూరి, పరవస్తు (వ్యాకర్త), రామకృష్ణారావు, వంతరాం(వ్యాఖ్యాత). 2007. *బాలవ్యాకరణ ఘంటాపథము*. హైదరాబాదు: విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్. ఏడవ ముద్రణ.
10. చెన్నయ్య, జె. 2013. *తెలంగాణలో తెలుగు సాహిత్య వికాసం*. హైదరాబాదు: ఆంధ్ర సారస్వత పరిషత్తు.
11. దక్షిణామూర్తి, పోరంకి. 1969. *ముత్యాల పందిరి*. మద్రాసు: ఎం. శేషాచలం & కం.
12. దక్షిణామూర్తి, పోరంకి. 1992. *భాష ఆధునిక దృక్పథం*. హైదరాబాదు: పి. వరలక్ష్మి పబ్లిషర్స్.

13. దేశపాండే, వసంతరావు. 1996. *అడవి.* హైదరాబాదు: విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్.

14. నారాయణరెడ్డి, సుంకిరెడ్డి. 2010. *గనుమ (దళిత బహుజన ముస్లిం, తెలంగాణ అస్తిత్వ సాహిత్య వ్యాసాలు).* హైద్రాబాద్-వరంగల్: సాహితీ పబ్లికేషన్స్.

15. పురుషోత్తం, బొడ్డుపల్లి. 1982. *భాషాశాస్త్ర పరిచయం.* నరసారావుపేట: నాగలక్ష్మి గ్రంథమాల.

16. పెరుమాళ్ళు, వేముల. 1998. *తెలంగాణ జాతీయాలు.* సికింద్రాబాదు: విరాట్ పబ్లికేషన్స్.

17. ప్రతాప రెడ్డి, జె (సంపా). *తెలుగు మాండలికాలు నల్గొండ జిల్లా.* హైదరాబాదు: తెలుగు అకాడమి.

18. ప్రభాకర్, ఎ.కె. 2002. *తెలుగులో మాండలిక కథా సాహిత్యం.* హైదరాబాదు: సాహితీ సర్కిల్

19. ముత్యాలు, భూతం. 2007. *పురుడు.* నల్లగొండ: గుంపు సాహితీ సంస్థ.

20. మోహనరావు, ఎస్.ఎస్. 2007. *తెలుగు మాండలికాలు నల్గొండ జిల్లా (స్థూల వర్ణనాత్మక వ్యాకరణం).* హైదరాబాదు: తెలుగు అకాడమి.

21. యశోదారెడ్డి, పి. 2002. *మావూరి ముచ్చట్లు*: స్వీయ ప్రచురణ.

22. రంగనాథాచార్యులు, కె. కె. 2014. 'శాసన భాషాపరిణామం (క్రీ.శ.1600-1899)'. *తెలుగు భాషాచరిత్ర.* కృష్ణమూర్తి, భద్రిరాజు(సంపా.). 2014లో. హైదరాబాదు: పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం. తొమ్మిదవ ముద్రణ.

23. రంగాచార్య, దాశరథి. 2006. *చిల్లరదేవుళ్ళు.* హైదరాబాదు: విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్.

24. రంగాచార్య, దాశరథి. 2010. *మోదుగుపూలు.* హైదరాబాద్: విశాలాంధ్ర పబ్లికేషన్స్. ఐదవ ముద్రణ.

25. రమణయ్య, వి., తోమాసయ్య, కర్నాటి (సంపా). 2005. *తెలుగు భాష సిద్ధాంతం-అనువర్తనం.* హైదరాబాదు: భాషాశాస్త్ర శాఖ, భాషాభివృద్ధి పీఠం. శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం.

26. రాజేశ్వరి, శివుని. 2012. *ఆధునిక తెలుగు భాషా నిర్మాణం*. తిరుపతి: తెలుగు అధ్యయన శాఖ. శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం.

27. రాధాకృష్ణ, బూదరాజు (సంపా). 1983. *తెలుగు మాండలికాలు చిత్తూరు జిల్లా*. హైదరాబాదు: తెలుగు అకాదమి.

28. ---------. (సంపా). 1984. *తెలుగు మాండలికాలు అనంతపూర్ జిల్లా*. హైదరాబాదు: తెలుగు అకాదమి.

29. ---------. (సంపా). 1985. *తెలుగు మాండలికాలు ఆదిలాబాద్ జిల్లా*. హైదరాబాదు: తెలుగు అకాదమి.

30. ---------. (సంపా). 1985. *తెలుగు మాండలికాలు నిజామాబాద్ జిల్లా*. హైదరాబాదు: తెలుగు అకాదమి.

31. ---------. (సంపా). 2012. *తెలుగు మాండలికాలు వరంగల్ జిల్లా*. హైదరాబాదు: తెలుగు అకాదమి. పునర్ముద్రణ.

32. ---------. 2012. *తెలుగు మాండలికాలు ఖమ్మం జిల్లా*. హైదరాబాద్: తెలుగు అకాదమి. పునర్ముద్రణ.

33. రామనరసింహం, పరిమి. 2017. *'తెలుగు వాక్య నిర్మాణ విధానం'*. సంపత్కుమారాచార్య(సంపా.)2017లో. (పుటలు:151-181).

34. రామనరసింహం, పరిమి. 2017. *'సంయుక్త, సంశ్లిష్ట వాక్య నిర్మాణం'*. సంపత్కుమారాచార్య(సంపా.)2017లో. (పుటలు:181-207).

35. రామారావు, చేకూరి. 2002. *తెలుగు వాక్యం*. హైదరాబాద్: స్వీయ ప్రచురణ. తృతీయ ముద్రణ.

36. రామారావు, చేకూరి. 2003. *తెలుగులో వెలుగులు*. హైదరాబాదు: స్వీయ ప్రచురణ. ద్వితీయ ముద్రణ.

37. రాములు, బి. ఎస్. 1991. *బతుకుపోరు*. కరీంనగర్: కరీంనగర్ బుక్ ట్రస్ట్.

38. రెడ్డిశ్యామల, వై. 2014. *నిఘంటు నిర్మాణం-భాషాబోధన.* హైదరాబాదు: బార్గవ్ పబ్లికేషన్స్

39. లక్ష్మీనారాయణ శర్మ, కె. 2012. *తెలుగు మాండలికాలు మహబూబ్‌నగర్ జిల్లా*. హైదరాబాద్: తెలుగు అకాడమి. రెండవ ముద్రణ.
40. లోక మలహరి. 1955. *జెగ్గని యిద్దె*. నిజామాబాదు: శ్రీ జగదీశ్వర భజన మండలి, వన్నెల.
41. లోకేశ్వర్. 2012. *సలాం హైద్రాబాద్*. హైదరాబాద్: గాంధి ప్రచురణలు. నాల్గవ ముద్రణ.
42. వరవరరావు (సంపా). *అల్లం రాజయ్య సాహిత్యం-1*. 2008. హైదరాబాదు: పర్‌స్పెక్టివ్స్.
43. వెంకటేశ్వర్లు, పతంగి (సంపా). 2011. *తెలంగాణ తెలుగు కథ*. వరంగల్: కాకతీయ విశ్వవిద్యాలయం.
44. శ్రీహరి, రవ్వా. 1988. *తెలంగాణ మాండలికాలు కావ్య ప్రయోగాలు*. హైదరాబాదు: పతంజలి పబ్లికేషన్స్.
45. శ్రీహరి, రవ్వా. 1993. *నల్గొండ జిల్లా ప్రజల భాష*. హైదరాబాదు: పతంజలి పబ్లికేషన్స్.
46. సంపత్కుమారాచార్య, కోవెల(సంపా.). 2017. *తెలుగు వ్యాకరణ పరిణామం-ఛందోలంకార పరిచయం*. హైదరాబాదు: డా. బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం. తొమ్మిదవ ముద్రణ.
47. సీతారామాచార్యులు, బహుజనపల్లి (వ్యాకర్త), వెంకటేశ్వర్లు వారణాసి (వ్యాఖ్యాత). 1986. *ప్రౌఢ వ్యాకరణం*. గుంటూరు: టెక్నికల్ పబ్లిషర్స్. ద్వితీయ ముద్రణ.
48. సుబ్రహ్మణ్యం, పి.యస్. 1997. *ఆధునిక భాషాశాస్త్ర సిద్ధాంతాలు*. హైదరాబాదు: తెలుగు విశ్వవిద్యాలయం. తృతీయ ముద్రణ.

**పరిశోధన గ్రంథాలు**

49. చంద్రయ్య, ఎస్. 2017. *తిమ్మాజిపేట మౌఖిక భాష-వర్ణనాత్మక వ్యాకరణం*. హైదరాబాదు: హైదరాబాదు విశ్వవిద్యాలయానికి సమర్పించిన పిహెచ్.డి. పరిశోధన గ్రంథం.

50. పవన్‌కుమార్, పమ్మి. 2003. *కట్టా వరదరాజు ద్విపద రామాయణం: భాషా పరిశీలన.* హైదరాబాదు: హైదరాబాదు విశ్వవిద్యాలయానికి సమర్పించిన పిహెచ్. డి. పరిశోధన గ్రంథం.

51. మల్లేశ్, మంత్రి. 2012. *వేముల ఎల్లయ్య 'కక్క' నవల: భాషా వైవిధ్యం.* హైదరాబాదు: హైదరాబాదు విశ్వవిద్యాలయానికి సమర్పించిన ఎం.ఫిల్ పరిశోధన వ్యాసం.

52. వెంకటేశ్వర రావు, నడపన. 1992. *నిర్వచనోత్తర రామాయణం–వర్ణనాత్మక వ్యాకరణం.* హైదరాబాదు: హైదరాబాదు విశ్వవిద్యాలయానికి సమర్పించిన పిహెచ్. డి. పరిశోధన గ్రంథం.

**జర్నల్స్/పత్రికలు**

53. ఎల్లారెడ్డి, కర్ర. (సంపా). 2007. *మన తెలంగాణ* (నల్గొండ జిల్లా ప్రత్యేక సంచిక). వరంగల్: తెలంగాణ సాహితి.

54. మధుసూధనరావు, టి. 1982. *అరుణతార* (ఆగస్టు–అక్టోబర్). తిరుపతి: విప్లవ రచయితల సంఘం.

55. రమణారెడ్డి, కె.వి. 1981. *అరుణతార* (ఫిబ్రవరి). కావలి: విప్లవ రచయితల సంఘం.

56. వరవరరావు. 1979. *సృజన* (జూన్). వరంగల్: సాహితీ మిత్రులు.

57. వరవరరావు. 1979. *సృజన* (జూలై). వరంగల్: సాహితీ మిత్రులు

58. వరవరరావు. 1979. *సృజన* (ఆగస్టు). వరంగల్: సాహితీ మిత్రులు

59. వరవరరావు. 1979. *సృజన* (సెప్టెంబర్). వరంగల్: సాహితీ మిత్రులు.

60. వరవరరావు. 1980. *సృజన.* (అక్టోబర్). హైదరాబాదు: సాహితీ మిత్రులు.

61. Thirumalai, M. S. 2015, July. *Language in India*. (international online monthly research journal). USA: *Bubhutsa* - An Anthology of Essays on Telugu Language. By Dr. Pammi Pavan Kumar

**నిఘంటువులు**

62. కోట మల్లేశ్వరరావు, లక్కింశెట్టి. 2016. *భాషాశాస్త్ర నిఘంటువు.* కుప్పం: ద్రావిడ విశ్వవిద్యాలయం.

63. చక్రధర రావు, లకంసాని. 1981. *తెలుగు వ్యుత్పత్తి పదకోశం (క-ఘ)*. రెండో సంపుటం. విశాఖపట్నం: ఆంధ్రా యూనివర్సిటీ ప్రెస్.

64. భాస్కర్, నలిమెల. 2010. *తెలంగాణ పదకోశం*. హైదరాబాదు: తెలంగాణ రచయితల వేదిక.

65. ముత్యాలు, భూతం. 2013. *మాండలీకం కులవృత్తి పదకోశం*. నల్లగొండ: గుంపు సాహితీ సంస్థ.

66. లక్షణ్‌రావు, పతంగే. 2010. *ఉర్దూ – తెలుగు నిఘంటువు*. హైదరాబాదు: ఎమెస్కో పబ్లికేషన్స్.

67. శ్రీహరి, రవ్వా. 1988. *నల్గొండ జిల్లా మాండలిక పదకోశం*. హైదరాబాదు: పతంజలి పబ్లికేషన్స్.

**English**

68. Hockett, Chalrles F. 1958. *A Course in Modern Linguistics*. New York: The Macmillian Company.

69. Krishnamurti, Bh, and Gwynn, J.P.L. 1985. *A Grammar of modern Telugu*. Delhi: Oxford university press.

70. Krishnamurti, Bhadriraju. 1972. *Telugu verbal bases*. Delhi: Motilal Banarsidass Publishers. Reprint.

71. Ramanarasimham, P. 1998. ‘Old Telugu’. In *The Dravidian Languages*. Sanford B, Steever (ed.). London and New Yark: Routledge.

72. Ramanarasimham, P. 2003. ‘Morphology of Old Telugu’. In *Word Structure in Dravidian*. Ramakrishna reddy, B (ed.). Kuppam: Dravidian University.

73. Ramanarasimham, P.1985. *An Intensive course in Telugu*. Mysore: Central Institute of Indian Languages.

74. Sivananda sarma, P. Radhakrishna, B. (ed.). 1986. *A Monograph on the Warangal dialect*. Hyderabad: Telugu academy.

75. Trask, R. L. 1999. *Key Concepts. In Language and Linguistics*. NewYark: Routledge.

76. http://www.*andhrabharati.com*/dictionary/index.php

*****

# భాష

# BHAASHA

## అంతర్జాతీయ తెలుగు భాషాశాస్త్ర పత్రిక

**INTERNATIONAL JOURNAL OF TELUGU LINGUISTICS**

**ISSN 2348-3555**

## తెలుగు భాషాశాస్త్రజ్ఞుల వేదిక

**TELUGU LINGUISTS FORUM**

హైదరాబాదు

**HYDERABAD**

**మార్చి, ౨౦౧౮.**

**MARCH, 2018.**

**VOLUME-10** ౨౦౧౪–౨౦౧౫

**సంపుటి-౧౦** **2014 - 2015**

సంపాదక వర్గం/Editorial Team

ఆచార్య కె. రాజ్యరమ/Prof. K. Rajyarama

డా. పమ్మి పవన్ కుమార్/Dr. Pammi Pavan Kumar

డా. వై. సుభాషిణి/Dr. Y. Subhashini

డా. కె. శివరామకృష్ణ/Dr. K. Sivaramakrishna


© TELUGU LINGUISTS FORUM (Regd. No. 385/2005)


March, 2018.

(VOLUME-10 - 2014-2015)



ఇతర వివరాలకు సంప్రదించండి/for further details, contact:

ప్రధాన కార్యదర్శి/The General Secretory

తెలుగు భాషాశాస్త్రజ్ఞుల వేదిక/Telugu Linguists Forum

అనువర్తిత భాషాశాస్త్ర, అనువాద అధ్యయనాల కేంద్రం

Central for Applied Linguistics and Translation Studies

హైదరాబాదు విశ్వవిద్యాలయం, హైదరాబాదు – 500 046

University of Hyderabad, Hyderabad – 500046.

ఫోన్ (Ph:) – 040 – 2313 3650

e–mail: secretarytelf@gmail.com


**ISSN 2348-3555**

ధర/price

విద్యార్థులకు రూ.20/– ఇతరులకు రూ. 100/–

For students Rs.20/- For others Rs.100/-

6. కూచిమంచి తిమ్మకవి శివలీలావిలాసము: సమాసనిర్మాణం 77

–డా. మల్లిపూడి రవిచంద్ర

7. తెలంగాణ మాండలిక నవల – సంధి నిర్మాణం 88

– శ్రీ మల్లేశ్, మంత్రి.

8. Learning & Teaching Telugu: A Perspective from aFrench Scholar

International Prospect for Telugu: Pragmatics & Programmatics Language, Culture & Literature 106

-Dr. Daniel Negers

★★★★★

# 7. తెలంగాణ మాండలిక నవల – సంధి నిర్మాణం

శ్రీ మల్లేశ్, మంత్రి.,
పిహెచ్.డి. పరిశోధక విద్యార్థి,
తెలుగు శాఖ, హైదరాబాదు విశ్వవిద్యాలయం,
<manthrimallesh@gmail.com>

## 1. నేపథ్యం:

తెలుగు వ్యవహార ప్రాంతాన్ని భద్రిరాజు కృష్ణమూర్తిగారు మాండలిక భేదాలను అనుసరించి నాలుగు మండలాలుగా విభజించారు. అందులో ఒకటైన ఉత్తర మండల (తెలంగాణ) భాషలోని సంధి నిర్మాణాన్ని ఈ వ్యాసంలో చర్చించాను. ప్రత్యేకంగా తెలంగాణ మాండలిక నవలల్లోని భాషను ఈ వ్యాసానికి ఎంచుకున్నాను. వాటిని తెలంగాణ రాష్ట్ర యూనిట్‌గా ప్రధాన మాండలిక భేదాలు కలిగిన తొమ్మిది నవలలను ఎంపిక చేశాను. అవి: అడవి, ఆడపిల్ల, కక్క, కొలిమంటుకున్నది, చిల్లర దేవుళ్ళు, ముత్యాల పందిరి, వొయినం, సలాం హైదరాబాద్. ఇదే నా పత్ర పరిధి. అదేవిధంగా ఈ నవలలను మూలాధారాలుగా ఎంచుకొని, 'తెలంగాణ మాండలిక నవలలు: భాషా పరిశీలన' అనే అంశంపై పరిశోధన కొనసాగిస్తున్నాను. ఈ వ్యాసానికి నా పరిశోధన ఉపయుక్తమైంది.

## 2. సంధి నిర్వచనం:

మౌఖిక వ్యవహారంలో అవ్యవధానంగా జరిగే పదాల మార్పును గుర్తించిన వ్యాకర్తల్లో పాణిని మొదటివాడు. తెలుగులో తొలి వ్యాకరణం మూలఘటిక కేతన రాసిన 'ఆంధ్ర భాషా భూషణం' మొదలుకొని ఆధునిక కాలంలో పరవస్తు చిన్నయసూరిగారి బాలవ్యాకరణం వరకు సంధిని నిర్వచించే ప్రయత్నం జరిగింది. పూర్వ వ్యాకర్తలు సంధికి ఇచ్చిన నిర్వచనంలో గల అవ్యాప్తిని తొలగించి, సంధి నిర్వచనాన్ని సమగ్రం చేసే క్రమంలో భాషాశాస్త్రవేత్తలు సంధికి ఒక నిర్వచనాన్ని ఇచ్చారు. "కొన్ని అర్థకాలు కలిసి పదంగా ఏర్పడేటప్పుడూ, కొన్ని పదాలు కలిసి వాక్యంగా ఏర్పడేటప్పుడూ, వాటిలో ధ్వనులు పరస్పర ప్రభావం వల్లనో, చారిత్రక కారణాల

వల్లనో మార్పు చెందుతూ ఉంటాయి. ఇటువంటి ధ్వనుల మార్పులను సంధి అంటారు” (సుబ్రహ్మణ్యం, పి.యస్.1997:76,77).

ఆధునిక భాషాశాస్త్రవేత్తలు సంధిని రెండు విధాలుగా వింగడించారు. ఒకటి: అంతఃసంధి (Internal sandhi). రెండు: బాహ్యసంధి (External sandhi). రెండు పదాంశాలు కలిసి పదంగా ఏర్పడటాన్ని అంతఃసంధి అనీ, పదం ఏర్పడ్డ తరువాత అంటే– రెండు పదాలు కలిసి పదంగా ఏర్పడే సంధిని బాహ్యసంధి అని అంటారు. అంతఃసంధిలో పదంలోనే ధ్వనులు మార్పును పొందుతాయి. కనుక, దానిని పదమధ్య సంధి అని అంటారు. బాహ్యసంధిలో రెండు పదాలు అవ్యవహితంగా ఉచ్చరించినపుడు అంటే మొదటి పదాంతంలో ఉన్న వర్ణాలు మార్పును పొందటమో, మార్పును పొందించటమో జరుగుతుంది. కనుక, దీనిని పదాంత సంధి అని అంటారు. అవ్యవహితోచ్చారణలో జరిగే ధ్వనుల మార్పును సంధి అని అంటున్నాం. తెలంగాణ మాండలిక నవలల్లోని భాషలో వచ్చిన ధ్వనుల మార్పును ఈ పత్రంలో పేర్కొంటున్నాను.

## 2.1. అంతఃసంధి (Internal sandhi)

ధాతువు (root)కూ లేదా ప్రాతిపదిక (stem)కూ ప్రత్యయానికీ (affix) సంధి జరిగితే, ధాతు ప్రాతిపదికలలోని చివరి అచ్చుకు లోపం నిత్యంగా వస్తుంది.

### 2.1.1. పదమధ్య స్వరలోపం (Elision)

సూత్రం–1 పదమధ్య స్వరలోపంలో సాధారణంగా పదంలోని రెండవ హ్రస్వాచ్చు లోపించి, సంయుక్తతను పొందుతుంది.

గురిగి>గుర్గి

“నిర్పిత్తుల కారం ముద్ద గుర్గిలనుంచి దీసి కంకెడు గట్కతో గల్పింది పెండ్లం” (కక్క:14)

పెరిగి>పెర్గి

“గియ్యాల రేపట్ల ఏముంది మందులకూడు దినిసెట్టు పెర్గినట్టు పెర్గొత్తున్నరు” (కక్క:36)

కడిగి>కడ్గి

“కాళ్లు కడ్గి నెత్తిల బోసుకుంటరు మాద్గులు” (కక్క:119)

కలిసి>కల్సి

"రేపు అంగడయి పోయినంక కల్సి పోదాం అన్నాడు రాందాసు" (అడవి:28)

చెలుక>చెల్క

"ఎట్లైనా మొగిలిగాని మొత్తం పొలంలో చెల్కనే ఎక్వుండేగా" (వొయినం:95)

సూత్రం-2 త్ర్యక్షర పదాల చివరి హ్రస్వాచ్చు హలాది ప్రత్యయాలు/పదాంశాల ముందు లోపిస్తుంది.

అందరు-కి>అందర్కి

"అందర్కి సదువత్తెనే మంచిదంటనుకోవద్దూ" (జెగ్గని యిద్దె:36)

లోపటి-కి>లోపట్కి

"కొడారు పన్గడ దీసి లోపట్కి పొయ్యేటాలకల్ల గడ్డాం పక్కన ఎచ్చగ పండ్కొని ఉండు" (కక్క:26)

అప్పటి-లో>అప్పట్లో

"వచ్చిన వాళ్ళు అప్పట్లో అంటే 1918కి ముందు వచ్చి ఉన్నోల్లు అడివి నరుక్కుని వ్యవసాయం చేసుకుంటే ఏ పరేషానీ ఉండేది కాదు" (అడవి:132)

2.1.2. స్వర విభక్తి (Cluster simplification)

సూత్రం-3 భాషా వ్యవహర్తలు కొన్నిచోట్ల ఉచ్చారణ సౌలభ్యార్థం సంయుక్తాక్షరాలను అసంయుక్తాలుగా ప్రయోగిస్తారు.

రాత్రి>రాతిరి

"ఆ రోజు రాతిరి సత్తయ్య, చంద్రయ్య, సాలయ్యలు మనుమడు పుట్టిన సంతోషంతో సారాయి తాగారు" (వొయినం:82)

వెంట్రుకలు>ఎంటికలు

"పిలగాండ్ల ఎంటికలు ముండ్ల లెక్క లేసినయి" (ముత్యాల పందిరి:50)

పెన్మిటి>పెనిమిటి

"వారికి తమ పెనిమిటి పేరు చెప్పాలంటే చాలా సిగ్గు" (అడవి:102)

బత్కు>బతుకు

"ఇసుంటి బతుకు బతికితేంది" (అడవి:139)

## 2.1.3. పద మధ్యాక్షర లోపం (Loss of Syllables)

సూత్రం-4 త్వరితోచ్చారణ వల్ల కొన్నిసార్లు పదమధ్యాక్షరానికి లోపం వస్తుంది.

ఎక్కడ నుంచి>ఎక్కనుంచి>ఏన్నుంచి

"ఏన్నుంచచ్చిండో మడికట్టుమీన ముల్లుగట్టిరిగె దనుక గొద్దును గొట్టినట్టు కొట్టిందు" (కొలిమంటుకున్నది:153)

ఎటువంటి>ఎసొంటి

"సెంద్రయ్య ఎసొంటి పిలగాడో సెప్పాల్నా" (ముత్యాల పందిరి:11)

## 2.1.4. సమీకరణం (Assimilation)

అచ్చసమీకరణం

అడివి

"అడివిల బొంగు పుక్కేనికి అస్తదిరా" (అడవి:79)

అలిసి

పొద్దుట్నించి వాగులు వంకలు, లొద్దులు లొంకలు తిరిగి తిరిగి అలిసిపోయారు ఆబ్కారీ సిబ్బంది" (అడవి:99)

## 2.2. బాహ్యసంధి (External sandhi)

మౌఖిక ఉచ్చారణలో ఉండే త్వరిత లక్షణంవల్ల ఈ రెండు రకాల సంధులూ విరళంగానే కనబడుతున్నాయి. అంతఃసంధి ప్రవర్తిల్లిన తరువాతే బాహ్యసంధి ప్రవర్తిల్లుతుంది. ఒకవేళ రెండు సమాంతరంగా ప్రవర్తిల్లాల్సిన పరిసరాల్లో మొదట అంతఃసంధి జరిగి, ఆ తరువాత బాహ్యసంధి జరుగుతుంది. బాహ్యసంధి-అంతఃసంధిలా నిత్యంగా కాకుండా వైకల్పికంగా భాషలో ప్రవర్తిల్లుతుంది.

2.2.1. అచ్సంధి

రెండు రకాలు: i) అచ్చుకు అచ్చు పరమైనపుడు జరిగే సంధి. ii) అచ్చుకు హల్లు పరమైనపుడు జరిగే సంధి

2.2.1.1. అచ్చుకు అచ్చు పరమైనపుడు జరిగే సంధి

సూత్రం-1 –V1+V2>V2– అజాది పదం పరమైనప్పుడు, మొదటిపదం చివరి 'అ' లోపిస్తుంది. సంప్రదాయ వ్యాకరణాలు దీనిని 'అత్వ సంధి' అని అన్నాయి. కొన్నిచోట్ల ఈ లోపంతోపాటు రెండవ అచ్చుకు దీర్ఘం కూడా వస్తుంది.

అ+అ

అయ్య+అమ్మ=అయ్యమ్మ

"రకతం కర్గిన అయ్యమ్మ" (కక్క:2)

కట్టెపుల్ల+అసొంటి=కట్టెపుల్లసొంటి

"తన మంచం పక్కకే కింద నిదురబొయ్యే సన్నటి కట్టెపుల్లసొంటి పిల్లగాడు దొరకు కన్పదుతందు" (కొలిమంటుకున్నది:81)

అయ్య+అసొంటోనికి=అయ్యసొంటోనికి

"తన అయ్యసొంటోనికి గీ పాపం ఎట్ల అంటగట్టాలె" కొలిమంటుకున్నది:85)

అ+ఆ

మైలాట+ఆడింది

"లంగ కాశ బోసి పిల్ల మైకంల మైలాటాడింది" (కక్క:5)

ఇసార+ఆలు

"ఇసారాలు, గునాయించు కోవడాలు అయిపోయినయ్" (కొలిమంటుకున్నది:173)

అ+ఇ

కాడ+ఇత్త=కాడిత్త

"ఇగో గీ సెరువు కిందనే నువ్వేరుకున్న కాడిత్త" (కొలిమంటుకున్నది:86)

ఆడ+ఇత్త=ఆడిత్త

"ముసలిపాలేరోడు మూలుక్కుంట గడ్డపార ఆడిత్తనే ఉన్నడు" (కొలిమంటుకున్నది:57)

అ+ఉ

వాడల+ఉన్న=వాడలున్న

"ఆ వాడలున్న అమ్మలక్కలకు నోటి దురదగ ఉన్నా..." (ఆడపిల్ల:63)

అ+ఊ

తల+ఊపింది=తలూపింది

"దొర ఎర్జెకండ్లను సూసి తలూపింది."(కొలిమంటుకున్నది:95)

అ+ఎ

ఆవల+ఎల్లుండి=ఆవలెల్లుండి

"ఆవలెల్లుండి ఇంకోటవుసరమంటరు" (కొలిమంటుకున్నది:77)

అర+ఎకురం=అరెకురం

"కుంటకింద అరెకురం పొలమిత్త" (కొలిమంటుకున్నది:86)

అ+ఏ

కోలాటము+ఏత్తరు=కోలాటమేత్తరు

"సచ్చినట్టు పడెటోడుంటె సచ్చేదనుక కొట్టి కోలాటమేత్తరు" (కొలిమంటుకున్నది:95)

ఇంక+ఏమన్నుందా=ఇంకేమన్నుందా

"మీ తాతకు గిట్ల దెలిస్తె ఇంకేమన్నుందా" (కక్క:42)

దెబ్బ+ఏసి=దెబ్బేసి

"దెబ్బ మీద దెబ్బేసి మేక పిల్లలను కూడ్ప బోయిందు పకీరు తాత." (కక్క:52)

దండుగ+ఏత్తరట+దండుగేత్తరట

"పంతుల్కు సర్కారు దండుగేత్తరట" (జెగ్గని యిద్దె:12)

అ+ఒ

అయ్య+ఒస్తదు=అయ్యొస్తదు

"ఆదులేకపోతే అని అయ్యొస్తదు." (వొయినం:87)

వొకల్మీద+ఒకలు=వొకల్మీదొకలు

"సీకటి బడ్తున్న కొద్ది నిసెక్కి వొకల్మీదొకలు సాన్పు గుప్పుకొని సర్సమాడింద్రు" (కక్క:42)

గింత+ఒండి=గింతొండి

"నువ్వింటికాదుండి గింతొండి పెద్దె అయిపోతది" (కక్క:44)

సూత్రం–2 అజాది పదం పరమైనప్పుడు మొదటిపదం చివరి 'ఇ' లోపిస్తుంది. సంప్రదాయ వ్యాకరణాలు దీనిని 'ఇత్వ సంధి' అని అన్నాయి.

ఇ+అ

బోవాలి+అంటె=బోవాలంటె

"పట్వ దీస్కోని సేద బాయి కాడ్కి నీల్లకు బోవాలంటె కక్కనిల్లు దాటి బోవాలె" (కక్క:52)

ఇంటి+అల్లుడు=ఇంటల్లుడు

"ఇంటల్లుడికి తాహత్తుకు మించిన మర్యాదలు జరిగినై" (ఆడపిల్ల:65)

నాత్రి+అంత=నాత్రంత

"నాత్రంత ఏడ్పేడ్సి సెంపల నిండా కారిన కన్నీల్లను కొంగుతోని తుడుసుకున్నది" (కొలిమంటుకున్నది:87)

ఇ+ఎ

పది+ఎకరాలు=పదెకరాలు

"ఎన్నవతారాలెత్తైనా పదెకరాలు సంపాయించాల్ననే పురుగు దొల్సినట్టు తొలుత్తుంటది" (కొలిమంటుకున్నది:52)

ఇ+ఏ

ఇన్ని+ఏండ్ల=ఇన్నేండ్ల

"ఇన్నేండ్లయినంక, ఇప్పటికి తనకోసానికి నాయన సూస్తున్నట్లున్నది" (ముత్యాల పందిరి:124)

సూత్రం–3 అజాది పదం పరమైనప్పుడు మొదటిపదం చివరి ‘ఉ’ లోపిస్తుంది. సంప్రదాయ వ్యాకరణాలు దీనిని ‘ఉత్వసంధి అని అన్నాయి. కొన్నిచోట్ల ఈ లోపంతోపాటు రెండవ అచ్చుకు దీర్ఘం వస్తుంది.

ఉ+అ

సీపురు+అందుకున్నది=సీపురందుకున్నది

“సేతులు కడుక్కొని మొక్కి సీపురందుకున్నది” (కొలిమంటుకున్నది:87)

సప్పుడు+అయ్యింది=సప్పుడయ్యింది

“అడుగుల సప్పుడయ్యింది” (కొలిమంటుకున్నది:88)

సప్పుడు+అత్తంది=సప్పుడత్తంది

“గాలికి కర్రలూగుతంటే సప్పుడత్తంది కావచ్చు.” (కొలిమంటుకున్నది:89)

సలిపినట్లు+అయింది=సలిపినట్లయింది

“మొగులయ్యకి కాస్త ఊపిరి సలిపినట్లయింది” (వొయినం:84)

ఎందుకు+అనాలి=ఎందుకనాలి

“అసలూ ఉద్యోగం పురుష లక్షణమనే ఎందుకనాలి” (ఆడపిల్ల:6)

ఉ+ఆ

అవద్దము+ఆడిన=అవద్దమాడిన

“అవద్దమాడిన అతికినట్టుండాలె.”(కొలిమంటుకున్నది:93)

సేపు+ఆగనంటుంది=సేపాగనంటుంది

“ఎక్కువ సేపాగనంటుంది రైలు” (ఆడపిల్ల:6)

దినాలు+ఆగితే=దినాలాగితే

“అయ్యిందెందొ అయ్యింది! పది దినాలాగితె దెల్తదింగ” (కక్క:88)

ఉ+ఇ

రూపాలు+ఇస్తదామ్మా=రూపాలిస్తదామ్మా

“ఏడన్నా మామకు కోడలు రూపాలిస్తదామ్మా” (వొయినం:178)

ఇల్లు+ఇల్లు=ఇల్లిల్లు

"పల్లెల ఇల్లిల్లు కండ్లు తెరిసింది." (కొలిమంటుకున్నది:51)

ఉ+ఉ

రుమాలు+ఉన్నది=రుమాలున్నది

"అయినె నెత్తిమీన ఎలిసిపోయిన ఎర్రగీతల రుమాలున్నది" (కొలిమంటుకున్నది:52)

ఉ+ఊ

కర్రలు+ఊగుతంటే=కర్రలూగుతుంటే

"గాలికి కర్రలూగుతంటే సప్పుడత్తంది కావచ్చు." (కొలిమంటుకున్నది:89)

బట్టలు+ఊడదీసి=బట్టలూడదీసి

"గీ కంతులు బట్టలూడదీసి సూయిస్తుండంగనె." (కక్క:87)

ఉ+ఎ

పోరడు+ఎక్కడుంటడు=పోరడెక్కడుంటడు "పోరడెక్కడుంటడు మీ యింట్ల" (జెగ్గని యిద్దె:20)

నూరు+ఎకరాలు=నూరెకరాలు

"నూరెకరాలంటె మాటలారా, సుక్కల్ జలజల రాల్తయ్" (కొలిమంటుకున్నది:67)

ఉ+ఏ

నువ్వు+ఏరుకున్న=నువ్వేరుకున్న

"ఇగో గీ సెరువు కిందనే నువ్వేరుకున్న కాడిత్త" (కొలిమంటుకున్నది:86)

మూడు+ఏడాదులు=మూడేడాదులు

"మల్ల మూడేండ్లకు నీకొచ్చుద్దిగా ఒతను, కండ్లుమూసి దెర్సినంత సేపట్ల మూడెడాదులు దాట్తయ్" (కక్క:44)

సూత్రం-4 పూర్వ పదాంతాచ్చు, పరపదాది అచ్చు ఈ సంధికి పరిసరాలు. ఇటువంటి సంధి పరిసరంలో పూర్వ పదాంత అచ్చు లోపించడం లేదా లోపించక పోవడం జరుగుతుంది. లోపించనపుడు 'యడాగమం' వస్తుంది.

మా+అన్న=మాయన్న

"అగ్గో! మాయన్న వచ్చిండంట" (ముత్యాల పందిరి:41)

మా+అమ్మ=మాయమ్మ

"ఉడుకుడు కన్నంమీద గింత మొసరేసి పెడ్తది మాయమ్మ" (ముత్యాల పందిరి:44)

సూత్రం-5 -V1+V2>-V1 కొన్నిసార్లు దీర్ఘాచ్చుకు తరువాత చేరిన హ్రస్వాచ్చు లోపిస్తుంది.

ఈ+ఇ

అది+ఇది=అదీది

"అదీది లొల్లి అయితుంటెనె కోడలు నెల దెప్పింది" (కక్క:51)

## 2.2.1.2 అచ్చుకు హల్లు పరమైనపుడు జరిగే సంధి

సంప్రదాయ వ్యాకర్తలు చెప్పిన త్రిక, గసడదవాదేశ సంధులు, కొన్ని సందర్భాల్లో ప్రయోగాల్లో కనిపించే పదాంత హ్రస్వాచ్చుల లోపం ఈ విభాగంలోకి వస్తాయి. బాలవ్యాకర్త వీటిని సంధి, సమాస పరిచ్ఛేదాలలో వివరించారు. గసడదవాదేశ సంధి రూపాలు ఈ ఉపవిభాగంలో పేర్కొన్న సూత్రం-8, 9 లు నిరూపిస్తున్నాయి.

సూత్రం-6 -V+C->C- హలాది పదం పరమైనపుడు తత్పూర్వ పదాంత అచ్చు లోపించి, అచ్చుల మధ్య సంయుక్తత ఏర్పడుతుంది.

సలబడు+తున్న=సల్లబడ్తున్న

"ఎదురుజూసిన కళ్ళల సూరులు సెంద్రులు సల్లబడ్తున్న ఆకాసం" (కక్క:1)

పాత+చాట(చేట)=పాత్చేట

"పాత్చేట అంచెగట్కొని అయ్యమ్మ వొత్తున్న కొద్ది..." (కక్క:2)

తట్టు+రాల్లు=తట్రాలు

"ఎవడి గెట్టురాలల్ల తట్రాలు తగ్గి తల్లడిల్లిందో" (కక్క:2)

సూత్రం–7 –V+ Cvl–> Cvd– అజంత లేదా నాద హలంతం కలిగిన పూర్వపదానికి శ్వాస హల్లు ఆదిగా గల పరపదం చేరినపుడు ఆ పర పదంలోని శ్వాస హల్లు నాదంగా మారుతుంది.

క>గ

జూత్తున్నం+కద=జూత్తున్నంగద

"మనం జూత్తున్నంగద సదువచ్చి నోల్ల జాగిర్త" (జెగ్గని యిద్దె:12)

మోట+కొడ్తడు=మోటగొడ్తడు

"నా సేతుల కేలి గుంజుకొని మోట గొడ్తడు" (జెగ్గని యిద్దె:27)

ప>బ

సల్ల+పడ్తున్న=సల్లబడ్తున్న

"సల్లబడ్తున్న ఆకాసం మీన అందీ అందని మొగ్లు" (కక్క:1)

నిల+పొడ్సుకుంట=నిలబొడ్సుకుంట

"కాల్లు నిలబొడ్సుకుంట నడుత్తన్నోడు ఏందో యాదికచ్చి జెప్పజెప్ప నడుత్తండు"(కొలిమంటుకున్నది:52)

త>ద

కొన+తేలుంటది=కొనదేలుంటది

"బాలమల్లు ముక్కు కొనదేలుంటది" (కొలిమంటుకున్నది:56)

### 2.2.2 హల్సంధి

సూత్రం–8 C1VC2>C2C2 (హ$_1$ అ హ$_2$ = హ$_2$ హ$_2$) మొదటి పదంలోని చివరి హల్లుకు రెండవ పదంలోని మొదటి హల్లు కలిసినప్పుడు, చివరి హల్లులోని స్వరం లోపించి, ద్విత్వాన్ని పొందుతుంది అని సూత్రార్థం. సమీకరణ సూత్రాలను అనుసరించి ఈ ద్విత్వాక్షరాల నిర్మాణం ఉంటుంది.

కంఠ్యాలు

అడుగు+కుంట>అడుక్కుంట

గ అ క = క్క

"జంగమాయన అడుక్కుంట గలంలకొచ్చి నిల్సున్నడు" (ముత్యాల పందిరి:116)

పెరుగు+కుంట>పెరుక్కుంట

గ అ క = క్క

"నిరుటి కియ్యేటికి పదిరూపాలు పెరిగినట్టే పెరుక్కుంటబోతె మా పెండ్లాల పుత్తెపోగులమ్ముకోవాల్సత్తది"
(కొలిమంటుకున్నది:69)

నాకు+గింత>నాగ్గింత

క అ గ = గ్గ

"అట్లనే నాగ్గింత భూమి సూపించు పటేల" (అడవి:48)

**దంత్యాలు**

మీది+ది> మీద్ది

ద అ ద = ద్ద

"నాకే దాని మీద్దిలేదు" (జెగ్గని యిద్దె:45)

మెట్లమీద+నుంచి>మెట్లమీన్నుంచి

ద అ ద = ద్ద

"మల్లోపారి కాల్లు మొక్కుదామని ఎక్కిన మెట్లమీన్నుంచి ఎనుక కెనుకకు ఒక్కొక్క మెట్టు కిందికి దిగి" (కొలిమంటుకున్నది:68)

మూర్ధం+దంత్యం

గక్కడ+నే>గక్కన్నే

డ అ న = న్న

"గక్కన్నే గుడిసేపాగిండు నర్సింహం" (కొలిమంటుకున్నది:73)

బుట్టిన కాడ+నుంచి>బుట్టిన కాన్నుంచి

డ అ న = న్న

"బూమి బుట్టిన కాన్నుంచి, పుతివిలలేని దేశాలన్ని దిరిగిందట" (జెగ్గని యిద్దె:44)
మూర్ధం+పార్శ్వికం
నీవడి+లో>నీవల్లో
డ అ ల = ల్ల
"ఏమే పిల్లా నీవొద్దన తప్పుంటే నీవల్లో మన్ను వడ్తది ఆళ్ళవద్దన తప్పుంటే ఆళ్ళవల్లో పడ్తది" (వొయినం:181)

సూత్రం-9 C1VC2>C1C3 (హ$_1$ అ హ$_2$ = హ$_1$ హ$_3$) మొదటి పదంలోని చివరి హల్లుకు రెండవ పదంలోని మొదటి హల్లు కలిసినప్పుడు, రెండవ హల్లు స్థానే మూడవ హల్లు వచ్చి, మొదటి హల్లుతో సంయుక్తతను పొందుతుందని సూత్రార్థం. ఈ మూడవ హల్లుకూ రెండవ హల్లుకూ స్థాన, కరణాలు ఒకటే అయి ఉంటాయి.
ప్రాచీన వ్యాకర్తలు చెప్పిన గసడదవాదేశ సంధి ఈ సూత్రంలోకి వస్తుంది.
పని+చేస్తుండే> పన్జేస్తుండే
న అ చ = న్జ
"ఏ మాట జెప్తె ఆ మాటిని గోదోలె పన్జేస్తుండే" (వొయినం:51)

సూత్రం-10 C1VC2>C2C2 (హ$_1$ అ హ$_2$ = హ$_2$ హ$_2$) మొదటి పదంలోని చివరి హల్లుకు రెండవ పదంలోని మొదటి హల్లు కలిసినప్పుడు, చివరి హల్లులోని స్వరం లోపించి, ద్విత్వాన్ని పొందుతుంది అని సూత్రార్థం. సమీకరణ సూత్రాలను అనుసరించి ఈ ద్విత్వాక్షరాల నిర్మాణం ఉంటుంది.
కంఠ్యాలు
అదుగు+కుంట=అదుక్కుంట
గ అ క = క్క
"జంగమాయన అదుక్కుంట గలంలకొచ్చి నిల్సున్నదు" (ముత్యాల పందిరి:116)
పెరుగు+కుంట>పెరుక్కుంట

గ అ క = క్క

"గిట్ల పెరుక్కుంటబోతె మా పెండ్లాల పుత్తెపోగులమ్ముకోవాల్సత్తది" (కొలిమంటుకున్నది:67)

నాకు+గింత>నాగ్గింత

క అ గ = గ్గ

"అట్లనే నాగ్గింత భూమి సూపించు పటేల" (అడవి:48)

దంత్యాలు

మీది+ది> మీద్ది

ద అ ద = ద్ద

"నాకే దాని మీద్దిలేదు" (జెగ్గని యిద్దె:45)

మెట్లమీద+నుంచి>మెట్లమీన్నుంచి

ద అ ద = ద్ద

"ఎక్కిన మెట్లమీన్నుంచి ఎనుక కెనుకకు ఒక్కొక్క మెట్టు కిందికి దిగి మారు మాట్లాడకుండ..."

(కొలిమంటుకున్నది:68)

మూర్ధం+దంత్యం

గక్కడ+నే>గక్కడనే

డ అ న = న్న

"గక్కన్నే గుడిసేపాగిందు నర్సింహం" (కొలిమంటుకున్నది:73)

బుట్టిన కాడ+నుంచి>బుట్టిన కాన్నుంచి

డ అ న = న్న

"బూమి బుట్టిన కాన్నుంచి, పుతివిలలేని దేశాలన్ని దిరిగిందట" (జెగ్గని యిద్దె:44)

మూర్ధం+పార్శ్వికం

నీవడి+లో>నీవల్లో

డ అ ల = ల్ల

"ఏమే పిల్లా నీ వొద్దన తప్పుంటే నీవల్లో మన్ను వద్దది. ఆళ్ళవద్దన తప్పుంటే ఆళ్ళవల్లో పద్దది" (వొయినం:181)

సూత్రం-12 C1VC2>C1C3 (హ$_1$ అ హ$_2$ = హ$_1$ హ$_3$) మొదటి పదంలోని చివరి హల్లుకు రెండవ పదంలోని మొదటి హల్లు కలిసినప్పుడు, రెండవ హల్లు స్థానే మూడవ హల్లు వచ్చి, మొదటి హల్లుతో సంయుక్తతను పొందుతుందని సూత్రార్థం. ఈ మూడవ హల్లుకూ రెండవ హల్లుకూ స్థాన, కరణాలు ఒకటే అయి ఉంటాయి.

ప్రాచీన వ్యాకర్తలు చెప్పిన గసడదవాదేశ సంధి ఈ సూత్రంలోకి వస్తుంది.

పని+చేస్తుండే> పన్జేస్తుండే

న అ చ = న్జ

"ఏ మాట జెప్తె ఆ మాటిని గోదోలె <u>పన్జేస్తుండే</u>" (వొయినం:51)

సూత్రం-13 C1VC2>C1 (హ$_1$ అ హ$_2$ = హ$_1$) మొదటి పదంలోని చివరి హల్లుకు రెండవ పదంలోని మొదటి హల్లు కలిసినప్పుడు, మొదటి పదంలోని చివరి హల్లు నిలుస్తుంది. ఇది పై సూత్రాలన్నిటికంటే భిన్నమైంది.

బొట్టెందుకు+పెట్టుకోనిస్తుంద్రూ>బొట్టెందుకెట్టుకోనిస్తుంద్రూ

క అ ప = క

"గన్ని అనుమానాలుంటే మరి అనుపమను <u>బొట్టెందుకెట్టుకోనిస్తుంద్రూ</u>" (ఆడపిల్ల:134)

సూత్రం-14 C1VC2>C1C1/ C2C2 (హ$_1$ అ హ$_2$ = హ$_1$ హ$_1$ లేక హ$_2$ హ$_2$) మొదటి పదంలోని చివరి హల్లు, రెండవ పదంలోని మొదటి హల్లు ఒకటే అయినప్పుడు, మొదటి హల్లు నిలిచిందన్నా, రెండవ హల్లు నిలిచిందన్నా సమస్యలేదు. కానీ తెలుగు సంధి సంప్రదాయం ప్రకారం రెండవ హల్లు సాధారణంగా నిలుస్తుంది.

"పూర్వ పర హల్లులు ఒకే విధంగా ఉన్నప్పుడు హ1 హ2 యథాతథంగానే ఉంటాయన్నా, లేకపోతే హ1 హ2 గా మారుతుందన్నా చిక్కులేదు" (కృష్ణమూర్తి, భద్రిరాజు. 2012:42)

రకాలు+లేవు>రకాల్లేవు

ల అ ల = ల్ల

"దుకాణంలో సరుకులు ఎక్కువ రకాల్లేవు" (అడవి:30)

3. ఆగమ సంధులు:

సూత్రం-16 C1VC2>C3(హ$_1$ అ హ$_2$ > హ$_3$) లేదా అజంత శబ్దాల మీద వచ్చే ఆగమాలు. హలాగమాలన్నీ ఈ సూత్రం కిందకు చేరుతాయి.

'న' ఆగమ రూపాలు

ఆయన+ఏ=ఆయననే

"ఆయననే నా పెండ్లి జేసేది" (వొయినం:39)

సూస్త+ఏ=సూస్తనే

"పోతున్న నీలమ్మను మర్లి మర్లి సూస్తనే యింట్లకు వచ్చి"(వొయినం:53)

'రు' ఆగమ రూపాలు

గంగి+రెద్దు=గంగిరెద్దు

"గంగిరెద్దు కావ్యకర్త పల్లాదుర్గయ్య" (సలాం హైద్రాబాద్:4)

గుణవంతు+రాలు=గుణవంతురాలు

"రాజుగారి పెద్ద భార్య గుణవంతురాలంటే చిన్న భార్య గుణ హీనురాలన్నట్లే" (ఆడపిల్ల:18)

బొమ్మ+ఇల్లు=బొమ్మరిల్లు

"సిన్నసిన్న బొమ్మరిల్లు కట్ట నేర్సింది" (వొయినం:43)

రుగాగమం రాని రూపం

గంగి+ఎద్దు=గంగెద్దు

"గంగెద్దులా తలూపడం దప్ప ఏమీ అడగలేదు" (ఆడపిల్ల:60)

'ప' ఆగమ రూపాలు

కులము+వోల్లు= కులపోల్లు

"ఇటు కులపోల్లు రానియ్యకుండ్రైను." (చిల్లర దేవుళ్ళు:39)

తమల+ఆకు= తమలపాకు

“పొద్దస్తమానం తమలపాకులు నమలడం నేర్చుకున్నాడు” (అడవి:90)

టుగాగమ రూపాలు

‘వాళ్లు’ అనే బహ్వర్థ సర్వనామం పరపదమై, ద్విరుక్త టకారం పూర్వ పదాంతంలో ఉంటే టకారం వస్తుంది

ముట్టె+వాళ్ళకు=ముట్టెటోల్లకు

“ముట్టెకాడికి ముట్టెటోల్లకు ముట్టినంక గప్పుడు కంభాలకు తీగకు ఆదరియ్యన్నట” (కొలిమంటుకున్నది:67)

బతికే+వాళ్ళను=బతికేటోల్లను

“అయిలిగా నీ  సిన్నకొడుకును ఊరుమీన జెన్నె కిడిసినావుర? పనిసేసుక బతికేటోల్లను సెడగొడ్తండు” (కొలిమంటుకున్నది:116)

‘వాళ్లు’ అనే బహ్వర్థ సర్వనామం పరపదమై, అద్విరుక్త నకారం పూర్వ పదాంతంలో ఉంటే టకారం వస్తుంది.

తినే+వాళ్ళం=తినేటోల్లం

“ఏదో గటక పప్పు తినేటోళ్ళం” (అడవి:26)

సూసుకునే+వాళ్ళం=సూసుకునేటోల్లం

“పొద్దాలలేత్తే ఒకల మొకం ఒకలం సూసుకునేటోల్లం” (కొలిమంటుకున్నది:144)

## 4. ముగింపు:

తెలంగాణ మాండలిక నవలల్లో (పైన పేర్కొన్న తొమ్మిది నవలలు) రచయితలు ఉపయోగించిన భాష ఆధారంగా ఈ పరిశోధన వ్యాసాన్ని రాసాను. పరిశోధన పత్ర పరిమితి దృష్ట్యా ఉదాహరణలు తక్కువగా ఇచ్చాను. కొన్నింటికి ఎక్కువ ఉదాహరణలు లేవు. తెలుగు వ్యాకరణ తీరు తెన్నులు తెలుసుకోవడానికి ఈ పరిశోధన వ్యాసం ఉపయుక్తమౌతుంది.

5. ఉపయుక్త గ్రంథాలు:


1. ఎల్లయ్య, వేముల. 2000. *కక్క*. నల్గొండ: నీలి సాహితి.
2. కృష్ణమూర్తి, భద్రిరాజు. 2010. *తెలుగు భాషా చరిత్ర*. హైదరాబాద్: తెలుగు భాషా చరిత్ర. హైదరాబాదదు: తెలుగు విశ్వవిద్యాలయం. ఎనిమిదవ ముద్రణ.
3. గౌరి, జాజుల. 2012. *వొయినం*. హైదరాబాదు: విశాల సాహిత్య అకాడమి.
4. చంద్రయ్య, ఎస్. 2017. *తిమ్మాజిపేట మండల మౌఖిక భాష–వర్ణనాత్మక వ్యాకరణం*. హైదరాబాదు: తెలుగు శాఖ, హైదరాబాదు విశ్వవిద్యాలయం. పిహెచ్.డి. సిద్ధాంత గ్రంథం.
5. చంద్రయ్య, ఐతా. 1996. *ఆడపిల్ల*. సిద్ధిపేట: జాతీయ సాహిత్య పరిషత్తు.
6. చిన్నయసూరి, పరవస్తు. *బాలవ్యాకరణం*. గుంటూరు: టెక్నికల్ పబ్లికేషన్స్.
7. దక్షిణామూర్తి, పోరంకి. 1969. *ముత్యాల పందిరి*. మద్రాసు. ఎం. శేషాచలం & కం.
8. పవన్‌కుమార్, పమ్మి. 2003. *కట్టా వరదరాజు ద్విపద రామాయణం: భాషా పరిశీలన*. హైదరాబాదు: తెలుగు శాఖ, హైదరాబాదు విశ్వవిద్యాలయం. పిహెచ్.డి. సిద్ధాంత గ్రంథం.
9. రంగాచార్య, దాశరథి. 2006. *చిల్లరదేవుళ్ళు*. హైదరాబాదు: విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్
10. లోక మలహరి. 1955. *జెగ్గని యిద్దె*. ఆర్మూరు: శ్రీ జగదీశ్వర భజన మండలి వన్నెల
11. లోకేశ్వర్, పరవస్తు. 2012. *సలాం హైద్రాబాద్*: గాంధి ప్రచురణలు. చతుర్థి ముద్రణ.
12. వరవరరావు. 2008. *అల్లం రాజయ్య సాహిత్యం–1*. హైదరాబాద్: పర్‌స్పెక్టివ్స్.
13. వసంతరావు దేశపాండే. 1996. *అడవి*. హైద్రాబాద్: విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్.
14. సుబ్రహ్మణ్యం, పి.ఎస్. 1997. *ఆధునిక భాషాశాస్త్ర సిద్ధాంతాలు*. హైదరాబాద్: తెలుగు విశ్వవిద్యాలయం.


★★★★★

# పరిశోధన:
# నాడు, నేడు, రేపు

(అంతర్జాతీయ సదస్సు పత్రాలు)

సంపాదకులు

**ఆచార్య మాడభూషి సంపత్ కుమార్,** డి.లిట్.

తెలుగు శాఖాధ్యక్షులు, మద్రాసు విశ్వవిద్యాలయం, చెన్నై-600005

సహసంపాదకులు

**డాక్టర్ కోదండ లక్ష్మణ**

# PARISOODHANA: NINNA, NEEDU, REEPU

(Research Papers Presented in the International Seminar
"Research : Yesterday, Today and Tomorrow")

**Editor: Dr. M. Sampath Kumar**
Prof. & Head, Department of Telugu
University of Madras
Chennai-600 005
Mobile:09444075128
email: madabhushisk@gmail.com

First Edition: February 2016

(c) Editor

Cover Design: Thy Designers, Chennai

**ISBN No. : 978-93-81992-32-6**

# పరిశోధన: నిన్న, నేడు, రేపు

(అంతర్జాతీయ సదస్సు పత్రాలు)

**సంపాదకులు:**

**ఆచార్య మాడభూషి సంపత్ కుమార్,** డి.లిట్.

తెలుగు శాఖాధ్యక్షులు, మద్రాసు విశ్వవిద్యాలయం, చెన్నై-600 005

హక్కులు : సంపాదకులు
మొదటి ప్రచురణ : ఫిబ్రవరి 2016
ముఖపత్ర అలంకరణ: థై డిజైనర్స్
వెల: రూ. 400/-

ప్రతులకు:

**పాలపిట్ట బుక్స్**

16-11-20/6/1/1, 403, విజయసాయి రెసిడెన్సీ
సలీంనగర్, మలక్‌పేట, హైదరాబాదు-500 036
ఫోను: 040-27678430

| | | | |
|---|---|---|---|
| 037. | నమిలికొండ సునీత | వరంగల్ జిల్లా పత్రికలు – సాహిత్య సేవ . . . . . . . . . . . | 123 |
| 038. | నారాయణ.బి | మూలమత నిర్ణయంలో–మునీశ్వరుని పూజ . . . . . . . . . . | 127 |
| 039. | నీలం వెంకటేశ్వర్లు | భగ్వాన్ కవిత్వం – మానవ సంబంధాలు . . . . . . . . | 130 |
| 040. | పవన్ కుమార్ రెడ్డి.పి | ప్రపంచీకరణ కవిత్వం – సాంస్కృతిక మార్పులు . . . . . . . | 134 |
| 041. | పిల్లి వాసు | 'ఆది ఆంధ్రుడు' – అస్థిత్వపు జాడలు . . . . . . . . . . . . | 138 |
| 042. | పిల్లి సురేశ్ | నిజామాబాద్ జిల్లా కథా సాహిత్యం – ఆవిర్భావ వికాసాలు . . | 141 |
| 043. | పులి రామకృష్ణ | డాక్టర్ చక్రపాణి జీవితం–రచనలు . . . . . . . . . . . . . . | 145 |
| 044. | పెనుమాక రాజశేఖర్ | విశాఖ ఏజన్సీ కోదు గిరిజనుల పండుగలు – ప్రాముఖ్యత . . . | 147 |
| 045. | పెరుగుపల్లిబలరామ్ | పాండురంగ మాహాత్మ్యం–ప్రముఖపేరులేనిపాత్రలు . . . . . . . | 150 |
| 046. | ప్రవళిత.ఎస్ | ఒక విజేత–కలాం జీవనయానం . . . . . . . . . . . . . . | 153 |
| 047. | ప్రసాద్.యం | తెలుగు భాష – జగన్నాథరాజు సేవ . . . . . . . . . . . . | 157 |
| 048. | బడిగె ఉమేశ్ | కవి జీవితాల పరిశోధనలు: రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ . . . . . | 160 |
| 049. | బదుగుల వనిత | వైకృత చంద్రికపై చింతామణి<br>సంస్కృత ప్రాకృత వ్యాకరణాల ప్రభావం . . . . . . . . . . | 164 |
| 050. | బత్తుల వి నరసయ్య | అజీజ్ కథలు – ప్రేమ తత్త్వం . . . . . . . . . . . . . . . | 167 |
| 051. | బలరామ్ కచ్చళ్ళ | ఉన్నత పాఠశాల విద్యార్థులు – తెలుగు భాషా వికాసం . . . | 170 |
| 052. | బాలసుబ్రమణ్యం ఆర్. | 'మొండివాడు'– విశ్లేషణ . . . . . . . . . . . . . . . . . | 173 |
| 053. | బాలిరెడ్డి.ఆర్ | రాయలసీమ నవలలు–దళితజీవిత చిత్రణ . . . . . . . . . . . | 175 |
| 054. | బిక్కి వెంకటరమణయ్య | తెలుగు కథానికల్లో అమెరికా జీవిత చిత్రణ . . . . . . . . . | 178 |
| 055. | బిరుసు సురేష్ బాబు | దళితవాద కవిత్వం – శీర్షికాశిల్పం . . . . . . . . . . . . | 181 |
| 056. | బెల్లకొండ అశోక్ | ఆంధ్ర మహాభారతం – మానవీయ విలువలు . . . . . . . . . | 185 |
| 057. | బొర్రా అరుణ | రంగనాయకమ్మ రచనలలో స్త్రీ పాత్రలు–చైతన్య పరిణామం . . | 189 |
| 058. | భారతి | తెలంగాణ కథలు– మాండలిక పరిశీలన . . . . . . . . . . . | 192 |
| 059. | మంద వెంకటరత్నం | గోరుసు జగదీశ్వర రెడ్డి కథల్లో భాషావిశేషాలు . . . . . . . | 195 |
| 060. | మల్లిపూడి రవిచంద్ర | కూచిమంచి తిమ్మకవి దండక సాహిత్యం – పరిశీలన . . . . . | 198 |
| 061. | మల్లేష్ మంత్రి | తెలంగాణ మాండలిక నవలలు : నూతన ఆవిష్కరణలు . . . | 202 |
| 062. | మణి ఎస్. | మొరసునాడు కతలు– భాషా విశేషాలు . . . . . . . . . . . | 207 |
| 063. | మూడే నాగేంద్రనాయక్ | అనురాగవనం–పరిశీలన . . . . . . . . . . . . . . . . . | 213 |
| 064. | మృదుల.ఎన్ | తిక్కన సీసపద్యం – ఛందో ప్రియత్వం . . . . . . . . . . . | 216 |
| 065. | మొరంగపల్లి శ్రీకాంత్‌కుమార్ | తెలంగాణ పద సాహిత్యం . . . . . . . . . . . . . . . . . | 222 |
| 066. | యామర్తి బాలకృష్ణ | జి.మేరీకృపాబాయి కథల్లో ప్రతిబింబించిన జీవితం . . . . . . . | 226 |
| 067. | రమాదేవి.యం | తెలంగాణ నవల – వస్తు వివేచన . . . . . . . . . . . . . . | 229 |
| 068. | రవీంద్ర.జి | చిత్తూరు జిల్లా యానాదుల జీవన స్థితిగతులు . . . . . . . . | 232 |
| 069. | రవీంద్రబాబు.ఎ | కవిత్రయ మహాభారతం – వ్యక్తిత్వవికాసం . . . . . . . . . . | 235 |
| 070. | రాజన్న.యం | బసివిని' ఆచారానికి అక్షర రూపం 'అక్షింతలు . . . . . . . . | 238 |
| 071. | రాజేందర్.ఎస్ | రేడియో నాటకాలుగా మారిన తెలుగు నవలలు . . . . . . . . | 240 |
| 072. | రాజేష్‌బాబు.ఎమ్ | కేశవరెడ్డి నవలల్లోని పాత్రలు– దళిత చైతన్యం . . . . . . . . | 243 |
| 073. | రామలక్ష్మి .కె | భువనచంద్ర సినీగేయ సాహిత్యం . . . . . . . . . . . . . | 246 |

# తెలంగాణ మాండలిక నవలలు : నూతన ఆవిష్కరణలు

మల్లేష్ మంత్రి, హైదరాబాదు విశ్వవిద్యాలయం

తెలుగు సాహిత్యంలోకి ప్రాంతీయ మాండలికాలు ప్రవేశించడానికి కారణాలను పేర్కొన్నాను. తెలంగాణ మాండలిక నవలా సాహిత్యానికి చిరునామాగా నిలిచిన కక్క నవలలో ప్రయోగితమైన తెలంగాణ మాండలికాన్ని చర్చించడమైంది. తెలంగాణలోని మాండలిక నిర్మాణం, నామ పదాల వైవిధ్యత, సామెతల స్వరూపాన్ని పేర్కొనడమైంది. తెలుగు మాండలిక నవలల పరిచయాన్ని పేర్కొంటూ, మాండలిక రచనలను ప్రోత్సహించడం వల్ల తెలుగు సమగ్రీకరణవైపు మనం ప్రయాణించాల్సిన అవసరాన్ని ఈ వ్యాసంలో పేర్కొనడమైంది. "తెలంగాణ మాండలిక నవలలు : భాషా పరిశీలన" అనే అంశంపై నా పరిశోధన కొనసాగుతోంది. ప్రధానంగా తెలంగాణ మాండలిక నవలల్లోని భాషావైవిధ్యతను ఈ పత్రంలో విశ్లేషిస్తాను.

**1. నేపథ్యం**

బహురూపతా లక్షణం భాషకు సహజమైనది. ఈ బహురూపత వైయక్తిక స్థాయి మొదలుకొని కుల, వృత్తి, ప్రాంతీయాలుగా వివిధ స్థాయిల్లో ప్రవర్తిల్లుతుంటుంది. ఈ రకమైన భాషా భేదాలనే స్థూలంగా మాండలికాలు అంటారు.

"ఒకే భాషకు ప్రజల వ్యవహారంలో పదాలలోనూ, వాటి ఉచ్చారణలోనూ, ప్రత్యయాలలోనూ, పదాల అర్థాలలోనూ భేదాలు ఉండి ఆ భాషలో రకాలు ఉంటాయి. ఒకే భాషకు ఉన్న ఇటువంటి రకాలని మాండలికాలు అంటారు." (సుబ్రహ్మణ్యం, పి.ఎస్. 1997: 174).

1980వ దశకం తర్వాత ప్రాంతీయ అస్తిత్వ ఉద్యమాల ప్రభావంతో 'స్థానీయతా చిత్రణ' ప్రధానాంశంగా ముందుకొచ్చింది. ఇది సాహిత్యంలోనూ ప్రతిఫలించి, ప్రాంతీయ భాష/మాండలికాల ప్రయోగాలకు ప్రాధాన్యత హెచ్చింది. ప్రాంతీయ వాదంలో భాగంగానే తెలంగాణ కవులు/రచయితలు తమ ప్రాంత భాషలో సాహిత్య సృజన చేయాలనే తపనతో అందుకు ఉపక్రమిస్తున్నారు. ఈ సృజన వివిధ సాహిత్య వచన రచన ప్రక్రియల్లో వరుసగా కవిత్వం, కథ, నవలల్లో వెలువడుతోంది.

**2. తెలుగు మాండలిక నవలలు**

నిరంతరం మార్పువల్ల భాషలో బహురూపతతోపాటు వైవిధ్యాలు ఏర్పడుతాయి. భద్రిరాజు కృష్ణమూర్తిగారు తెలుగు భాషా వ్యవహార ప్రాంతాన్ని నాలుగు మండలాలుగా (మాండలిక భేదాల ఆధారంగా) గుర్తించారు.' (కృష్ణమూర్తి, భద్రిరాజు. 2000: 397). ఆయా మండలాలలో వచ్చిన కొన్ని మాండలిక నవలలను కింద పేర్కొన్నాను. వీటిలో కొన్ని నవలలు సంభాషణలు మాత్రమే మాండలికంలో ఉండగా, మరికొన్ని పూర్తి మాండలికంలో ఉన్నాయి.

**తెలంగాణ**

1. ప్రజల మనిషి (వట్టికోట ఆళ్వారు స్వామి, 1955)
2. ముత్యాల పందిరి (పోరంకి దక్షిణామూర్తి, 1969)
3. మోదుగు పూలు (దాశరథి రంగాచార్యులు, 1971)
4. కొలిమంటుకున్నది (అల్లం రాజయ్య, 1978)
5. ఊరు (అల్లం రాజయ్య, 1979)
6. అగ్నికణం (అల్లం రాజయ్య, 1981)
7. బతుకుపోరు (బి.ఎస్.రాములు, 1982)
8. తెలంగాణ పల్లె (కౌముది, 1996)
9. కక్క (వేముల ఎల్లయ్య, 2000)
10. సూర (భూతం ముత్యాలు, 2004)
11. సిద్ధి (వేముల ఎల్లయ్య, 2005)
12. పురుడు (భూతం ముత్యాలు, 2007)
13. పొద (కదిరె కృష?, 2010)
14. ఇగురం (భూతం ముత్యాలు, 2012)

తెలుగు ప్రాంతంలోని మిగతా మండలాలలోని రాయలసీమలో రంగవల్లి, ఎదురగ్గి, గుమ్మెట మోతబీ ఆంధ్రలో వెలుగు వెన్నెల గోదారి, వెన్నెల నవ్వు, సారాజ్జెం మాండలిక నవలలు మొదలైనవి.

**3. తెలంగాణ మాండలిక నవలలు: నూతన ఆవిష్కరణలు**

భాష సామాజిక, ఆర్థిక, సాంస్కృతికాది కారణాల వల్ల వైవిధ్యతను సంతరించుకుంటుంది. ఈ వైవిధ్యం ఉచ్చారణ భేదమేగాక శబ్ద స్వరూపం, ప్రత్యయ విభజన, సామెతలు, జాతీయాలు మొదలైన తావుల్లో ప్రవర్తిల్లుతుంది. ఈ వ్యాసంలో ప్రధానంగా తెలంగాణ (ఉత్తర మండల) నవల 'కక్క' ఆధారంగా మాండలికం ఆవిష్కృతమైన తీరును విశ్లేషించాను.

**3.1. వ్యాకరణ విభాగం**

ఎ) '-ండ్రు' అనే సంయోజక ప్రత్యయం తెలంగాణ మాండలికంలో బహ్వర్థ బోధను తెలిపే '-రు' కు మారుగా క్రియాంతాల్లో ప్రయోగింపబడుతుంది

ఉదా: ఎలేసిండ్రు ("కులంల కెల్లి ఎలేసిండ్రని సుట్టాల్లకు డప్పు సాటింపు చెయ్యిండ్రి." కక్క: 22)

ఉదా: గలుసుకుండ్రు ("గయ్యాల్టి పండ్గనాడే గల్సిన గల్సుడు గియ్యాల మల్ల గల్సుకుండ్రు పానాదిల." కక్క: 43)

బి) బహువచన ప్రత్యయాలు పరమైనపుడు ప్రాతిపదికాంత ట, డల మీది ఉత్వం వికల్పంగా వస్తుంది

ఉదా: వొడ్డు+లు = వొడ్లు ("ఏదో సర్ది బుడ్డెడన్ని వొడ్లు, పద్యేర్ల బియ్యంతోటి ఎల్లదియ్యి." కక్క: 60)

సి) బహువచన అద్విరుక్త -ల, -డ, లకు అలఘు 'ల'కారం నిత్యంగా రాని రూపాలు కూడా కన్పిస్తున్నాయి.

ఉదా: గుంటూరోడు+లు, గుంటూరోలు+లు = గుంటూరోళ్ళు ("గుంటూరోళ్ళు భూములల్ల నిర్పతోటలు పత్తి పంటలు పండిత్తుండ్రు." కక్క: 95)

బాగోతగాడు+లు, బాగోతగాలు+లు = బాగోతగాళ్ళు ("బాగోతగాళ్ళు పనులకు బోకుండ సావాట్ల బాగోతం స్టేజీ కట్టింది అడివిల వానం ఆకులు అలములు పూలతోని తీరు తీరుగా మూడు లోకాలోలే స్టేజీ పుదిచ్చిండ్రు." కక్క: 106)

**3.1.1.విభక్తులు**

తెలంగాణ మాండలికంలో సంప్రదాయ వ్యాకరణాలు గుర్తించిన విభక్తులతోపాటు ఆయా విభక్తుల్లో నూతన ప్రాతిపదికలకు, నూతన ప్రత్యయాలు కన్పిస్తాయి.

**ఎ) ప్రథమా విభక్తి రూపాల నిర్మాణం**

ఉదా: కక్కడు (" ఇల్లెందులోల్లు వొక్కింటోళ్ళు తానాల్జేసి ఆగమయ్య కక్కడు తడి బట్టల్తోటి ముందట నడుస్తుంటే సుట్టపక్కాలంతా ఎన్కొస్తుండ్రు." కక్క: 8)

పోరడు ("అయ్యా! ఆగుండ్రి పోరడు మీ అద్రుకే కాలిగావ్ల దాస్కున్నాలె పిల్సుకొత్తాగు గడ్ప దాట్తుండగనే అమ్మ అడ్డులసప్పుడిని." కక్క: 10)

**బి)తృతీయ విభక్తి ప్రత్యయాలు**

తెలంగాణ మాండలికంలో/-తోటి-తోని-/ అనే ప్రత్యయాలు కనిపిస్తాయి.

ఉదా: ముర్పెం'తోటి' ("ముర్పెంతోటి తాతకు జెప్పిండు కక్కడు." కక్క: 41)

రోకలిబండ'తోటి' ("మంచిగ పండి పాతమైన తోలును రోకలిబండతోటి సద్నుజెయ్యాలె." కక్క: 47)

పెద్దమడ్సుల'తోని' ("అట్టనయం లేదు పదకొండొద్దుల కుండల్ల గల్సుకోర్రని పెద్దమడ్సులతోని జెప్పిండు ముత్తయ్య." కక్క:39)

సేత్తోని ("సేత్తోని' అందుకొని పిశ్కి సంపుదనా ఏం లాభం రొండు పిట్టపిల్లలను దిని కదలకుంటెంది." కక్క: 112)

**సి) పంచమి విభక్తి ప్రత్యయాలు**

నుండి అనే అర్థంలో /-కెల్లి/ అనే ప్రత్యయం పంచమి విభక్త్యర్థంలో ప్రయోగించబడింది.

ఉదా: పానాదిలకెల్లి ("పసుల పానాదిల కెల్లి గొట్కొస్తున్న కక్కని జూసి." కక్క: 15)

కంచెలకెల్లి (నెత్తి పొద్దు యాలకైందట! గా దొరజీతగాల్లకు దూపకు నీల్లిచ్చి గా కంచెలకెల్లి బోయి పొల్లను జూసిపోదాం....."

కక్క: 36)

డి) షష్టీ విభక్తి ప్రత్యయాలు

లోపల అనే అర్థంలో '-లె' అనే ప్రత్యయం ప్రయోగించబడింది.

ఉదా: నాకెర్మెలే ("నాకెర్మెలే నీకెవ్వలు దిక్కులేరని గందుకని నాకు గల్గిన దాంట్లనె గింత దెచ్చిన.")

ఇ) సిద్ధ విశేషణాలు

వీటిలో విశేషణాలు సమాస పూర్వపదంగానే కన్పిస్తాయి.

ఉదా: కలినీళ్ళు (-లో) ("పోకొడ్యా జొన్నల్ని ఇసురుకొని కలినీలల్ల పజ్జొన్నగట్క కల్పుకొని ఎల్లమొత్తపో అని అయ్యా పట్లమ్మా!....".కక్క 10)

ఎఫ్) నామిక విశేషణాలు

వీటిలో నామం విభక్తి రూపంలో ఉండి విశేషణంగా పని చేస్తుంది. ఇలా పనిచేయడాన్ని సంప్రదాయ వ్యాకరణాలు 'సంబంధం' అన్నాయి.

ఉదా:నా పెద్దకొడ్కు ("నా పెద్దకొడ్కు ఆగమయ్య నెత్తి నిత్తుల్బడంగనే పెండ్లాన్దిస్కొని పట్నంబోయి గిటాంకలొత్తలేదు." కక్క: 3)

దొరబత్కులు ("నా తల్లి జచ్చిన్నాడు గూడ నాకు మరాదిత్తలేరు పట్నంల దొరబత్కులు బత్తున్నమా?." కక్క: 9)

హెచ్) నిర్దేశక సర్వనామాలు

మహద్వాచకాలు: ప్రథమావిభక్తి

ఏకవచనం:

| సమీపం | దూరం |
|---|---|
| గీడు (కక్క: 50) | గాడు (కక్క: 41) |
| ఈడు (కక్క: 18) | ఆడు (కక్క: 18) |

ద్వితీయా విభక్తి

| | |
|---|---|
| అన్ని (కక్క: 9) | దాన్ని (కక్క: 20) |

ఐ) సార్వనామిక క్రియా విశేషణాలు

కాలార్థకాలు

| సమీపం | దూరం |
|---|---|
| గిప్పుడు (కక్క: 55) | గప్పుడు (కక్క: 55) |

జె) విధానార్థకాలు

| | | |
|---|---|---|
| గిట్ల (కక్క: 62) | గట్ల (కక్క: 55) | ఎట్ల (కక్క: 83) |

### 3.2 నైఘంటుక విభాగం

తెలుగు వ్యవహార ప్రాంతాన్ని నాలుగు మండలాలుగా భద్రిరాజుగారు విభజించడానికి ప్రధాన కారణం ఆయా మండలాల నామపదాల వైవిధ్యత. కనుక వీటిని నైఘంటుక విభాగంలో ప్రత్యేకంగా పేర్కొంటున్నాను.

తెలంగాణ ప్రాంత మాండలికంలో అన్యదేశ్యాలు మిళితమై ఈ భాషకు వైవిధ్యాన్ని, ప్రత్యేకతను సంతరించిపెట్టాయి. విటిని ఏ భాషా పదాలో స్పష్టంగా మూలంలోకి వెళ్తే తప్ప వింగడించలేని పరిస్థితి నెలకొన్నది. వాటి మూలాలను ముఖ్యంగా ఉర్దూ, అరబ్బీ, పారశీ భాషల్లో గుర్తించవచ్చు.

ఉదా: అంగుటి: వేలు, మూలపదం. అంగుష్ట్ (పారసీ). (ఉర్దూ-తెలుగు నిఘంటువు. 2010: 15) ("పటేలు పకీరయ్య తోటి అంగుటొత్తిండా ఏంది?: కక్క: 71)

గులాంగిరి: నా.పు.బానిస, కొనబడిన సేవకుడు అర. గులామ్ (ఉ.తె.ని: 76) ("గాల్ల కాల్లొత్తి గులాంగిరి జేసి బత్కి గాల్లిక్కడ్నుంచి ఎల్లిపోయినంక గాల్ల ఆరసులు ఇద్దరు ముగ్గురుంటె తుర్కోల్లను జంపి" (కక్క: 61)

ఇతర మండలాల ప్రజలకు అర్థంకాని మాండలిక పదజాలం తెలంగాణ మాండలిక నవలల్లోని కొన్ని మాండలిక పదాలను కింద ఇచ్చాను.

**1) మోదుగు పూలు (దాశరథి రంగాచార్యులు)**

పున్నానికి = ఉచితంగా/పుక్కిటికి "జవాబ్బీ చెప్పుతవ్ బే. కోమటీని సొమ్ము పున్నానికొచ్చిందనుకున్నవ్? భూమి రాసియ్యి బాకీ కింద అని బాదసాగినాడు." (పు: 30)

చింతబరికలు = చింతాకులు తొలగించిన చింతకొమ్మ.

"గుర్రాలకు చింతబరికెలు బాగా తగిలాయి." (పు: 55)

**2) కొలిమంటుకున్నది (అల్లం రాజయ్య)**

నెత్తురు = రక్తం "ఇంకొకడింకోడైతే ఇవ్వారకే పెయ్యంత నెత్తురు సిమ్మేదే...పట్నం మొలల సెప్పెపెయ్యంత తడిమి సూసేదే... ఆపని సూత సెయలేదు దొర." (పు: 77)

మాడ సమరు = తల వెంట్రుకల నూనె (ఆముదం, కొబ్బరి నూనె)

("ఎండకు పెయ్యి మాగిన, గడుకెసలయిపోయినా, మెదనరాలుబ్బంగ మోతలు మోసినా, మన సిన్నపొరగాండ్లకు మాడసమరు లేకుంటపోయింది." పు: 150)

**3) కక్క (వేముల ఎల్లయ్య)**

మెల్లగ = నెమ్మదిగా ("మెల్లెగా లేసి కంచెల దొంగలగుండ్లు దాటి తొల్లబండకాడికొచ్చి గుండ్రాయెక్కి ఓరారి పోర్గాల్లరేయ్! ఎట్పోతిర్రో? అడ్వంతా అల్లల్లాడింది." పు: 4)

సంవర్త = రజస్వల ("అసేయ్! గిట్రా నీకెమెర్కనే? సిన్న పిల్లవైతివి సంవర్త సంగతి?" పు: 36)

**4) సూర (భూతం ముత్యాలు)**

బండారు = గ్రామ దేవతలను పూజించే సందర్భంలో నుదిటిన పెట్టే పసుపు బొట్టు, స్వస్థత చేకూరడానికి మంత్రించి ఇచ్చే పసుపు. ("ఈ బండారు రోజుమాపు పండ్కొబోయే ముందు బొట్టుపెట్కో." పు: 58)

ఆలటోల = ప్రాణం పోయేంతపని ("దవకానకు పొయ్యేసర్కి పోరడు ఆలటోల చేయవట్టిండు." పు: 93)

**5) తెలంగాణ పల్లె (కౌముది)**

పలంగి = పెద్దబల్ల "వీళ్ళ గురించే ఎదురు చూస్తున్న లచ్చయ్య, పలంగి మీద పడుకున్నోడు, తలుపు తెరుచుకున్న చప్పుడుకు చట్టున లేసి 'రాండ్లి రాండ్లి' అన్నాడు." (పు: 141)

గోదె = పశుగణం

("గోదెలకు గడ్డేస్తే కదనే పాలిచ్చేది...పాలు తక్కువాయె తాగేటోళ్ళు ఎక్కువాయే..." పు: 145)

**3.2 సామెతలు**

తెలంగాణ ప్రాంతానికే ప్రత్యేకమైన సామెతలను కింద రెండింటిని పేర్కొన్నాను.

1. "ఇంటాడిదాన్ని గొట్టంది ఇది మీసంగాదన్నడు." (కొలిమంటుకున్నది: 62)

పురుషుడు సంప్రదాయంగా స్త్రీపై ఆధిపత్యం ప్రదర్శించి హింసిస్తూ ఉన్నాడు. కనుక స్త్రీని కొట్టలేని నేను మగాడినే కాదు అని అర్థం.

2. "మొద్దోల్లే తింటడు ఎద్దోల్లే జేస్తడు" (పురుడు: 29)చాలా ఎక్కువగా తిని, తిన్నదానికి తగ్గట్టుగా శ్రమ చేస్తాడు అని అర్థం. ఎద్దు అలసిపోకుండా శ్రమ చేస్తుంది. కనుక దాన్ని పోలికగా వాడుతారు.

### 4.మాండలిక రచనలు-ఆవశ్యకత

తెలుగు వ్యవహార ప్రాంతంలో వివిధ మండలాల్లో వస్తున్న రచనలను ఆయా ప్రాంత వాసులు మాత్రమే పూర్తిగా అవగతం చేసుకోగల్గుతున్నారు. వీటిలోని మాండలిక పదజాలాన్ని, వ్యాకరణ నియమాలను కోశాలుగా, వ్యాకరణ గ్రంథాలుగా (మూడవ విభాగంలో పేర్కొన్న విధంగా) నిర్మించినప్పుడు ఆయా మండలాల వారికి మాండలిక పదజాలం సులభంగా అర్థం అవుతుంది. ప్రసార మాధ్యమాలైన ఎలక్ట్రానిక్, ముద్రణా వ్యవస్థల ద్వారా మాండలిక పదజాలాన్ని వ్యాప్తిలోకి తీసుకరావచ్చు. "కావ్యాలు లేదా రచనలు, అటు సమాచార నిధి రూపంలోనూ, వాటిని వినగలిగే సౌకర్యం ఉన్న పద్ధతులలోనూ సంగణకాలపై నమోదు చేయాలి. చదివిన పాఠాన్ని లేదా సమాచారాన్ని నమోదు చేసి అటు రాతలో చూపుతూ, ఇటు వినగలిగే వెసులుబాటును ఇచ్చే పద్ధతిలో తెలుగు సమాచార నిధులు రూపొందించాలి. సంప్రదాయ ముద్రణ పద్ధతిలో కాకుండా ఎప్పటికప్పుడు మార్పులు, చేర్పులకు అనుగుణంగా ఉండేట్టుగా చలనశీల సమాచార నిధులుగా, నిఘంటువులుగా వీటిని రూపొందించుకోవాలి." (పవన్ కుమార్, పమ్మి (రచయిత) ఉమామహేశ్వరరావు, గారపాటి. (సంపా). 2012: 195) అంతర్జాలం సహాయంతో వీటిని జనబాహుళ్యంలోకి తీసుకెళ్ళవచ్చు. తద్వారా మాండలిక పదజాలంతో కూడిన తెలుగు బృహత్ నిఘంటువు, వ్యాకరణ గ్రంథాలను నిర్మించవచ్చు. అందుకొరకు మనం మాండలిక రచనలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. కవి రచయిత తన స్థానిక మాండలికంలో రాయడం వల్ల అనివార్యంగా వాటిని పాఠకులుగా మనం చదువుతాము. వాటిలోని మాండలిక పదాలు అర్థం కాని సందర్భంలో పదకోశాలను చూస్తాము. అందులో కూడా కన్పించకపోతే వాటికి అర్థాలను తెలుసుకొని పదకోశాలు, నిఘంటువుల్లోకి చేర్చుతాము. తద్వారా ఆ రచనలకు అలవాటుపడి వాటిలోని సహజత్వాన్ని తెల్సుకొంటాము. మాండలికాల మధ్య అంతరం కూడా తగ్గి అన్ని ప్రాంతాల వారికి మాండలికాలన్ని అర్థం అవుతాయి.

### ఉపయుక్త గ్రంథసూచి


1. ఉమామహేశ్వరరావు, గారపాటి (సంపా). 2012. అంతర్జాలంలో తెలుగు. హైదరాబాదు: సమాచార సాంకేతిక శాఖ (ఆం.ప్ర), సిలికానాంధ్ర విశ్వ తెలుగు అంతర్జాల వేదిక.
2. ఎల్లయ్య, వేముల. 2000. కక్క. నల్గొండ: గోసంగి నీలి సాహితి.
3. కృష్ణమూర్తి, భద్రిరాజు (సంపా). 2000. తెలుగు భాషా చరిత్ర. హైదరాబాదు: తెలుగు విశ్వవిద్యాలయం. చ.ము.
4. చంద్రయ్య, శివన్న. 2012. తెలంగాణ ఉద్యమ కవిత్వం : భాషా వైవిధ్యం. హైదరాబాదు: హైదరాబాదు విశ్వవిద్యాలయానికి సమర్పించిన ఎం.ఫిల్ పరిశోధన వ్యాసం
5. దక్షిణామూర్తి, పోరంకి. 1992. భాష ఆధునిక దృక్పథం. హైదరాబాదు: వరలక్ష్మి పబ్లిషర్స్.
6. పవన్‌కుమార్, పమ్మి. 2003. కట్టావరదరాజు ద్విపద రామాయణం: భాషా పరిశీలనం. హైదరాబాదు: తెలుగుశాఖ, హైదరాబాద్ విశ్వవిద్యాలయానికి సమర్పించిన సిద్ధాంత గ్రంథం.
7. ప్రతాపరెడ్డి, జె. (సంపా). 2007. తెలుగు మాండలికాలు నల్గొండ జిల్లా. హైదరాబాదు: తెలుగు అకాడమి.
8. ప్రభాకర్, ఎ.కె. 2002. తెలుగులో మాండలిక కథా సాహిత్యం. హైదరాబాదు: సాహితీ సర్కిల్.
9. మల్లేశ్, మంత్రి. 2012. వేముల ఎల్లయ్య 'కక్క' నవల: భాషా వైవిధ్యం. హైదరాబాదు: హైదరాబాదు విశ్వవిద్యాలయానికి సమర్పించిన ఎం.ఫిల్ పరిశోధన వ్యాసం.
10. ముత్యాలు, భూతం. 2004. సూర. నల్గొండ: గుంపు సాహితీ సంస్థ.
11. రంగాచార్యులు, దాశరథి. 2010. మోదుగుపూలు. హైదరాబాదు: విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్. పం.ము.
12. వరవరరావు (సంపా). 2008. అల్లం రాజయ్య సాహిత్యం-1. హైదరాబాదు: పర్‌స్పెక్టివ్స్.
13. సుబ్రహ్మణ్యం, పి.ఎస్. 2007. ఆధునిక భాషాశాస్త్ర సిద్ధాంతాలు. హైదరాబాదు: పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం.
14. భాస్కర్, నలిమెల. 2010. తెలంగాణ పదకోశం. హైదరాబాదు: తెలంగాణ రచయితల వేదిక.
15. ముత్యాలు, భూతం. 2013. మాండలీకం. నల్గొండ: గుంపు సాహితీ సంస్థ.
16. లక్ష్మణరావు, పతంగే. 2010. ఉర్దూ-తెలుగు నిఘంటువు. హైదరాబాదు: ఎమెస్కో బుక్స్.

# శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం,
# తిరుపతి

## ధ్రువీకరణ పత్రం

శ్రీ పద్మావతి మహిళావిశ్వవిద్యాలయం, తెలుగుఅధ్యయనశాఖ 24,25 మార్చి 2014 లో నిర్వహించిన **తెలుగుమాండలికాలు** జాతీయసదస్సులో పాల్గొని డా॥/ ఆచార్య / శ్రీ......మల్లేశ్ మంత్రి......

......తెలంగాణా మాండలిక నవల – విభక్తి రూపాల నిర్మాణం......

అనే పరిశోధనా పత్రాన్ని సమర్పించారు.

**ఆచార్య పి.విజయలక్ష్మి**
రిజిస్ట్రార్
శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం
తిరుపతి.

**ఆచార్య మూలె విజయలక్ష్మి**
సదస్సు సంచాలకులు & డీన్,
స్కూల్ ఆఫ్ సోషియల్ సైన్సెస్‌హ్యూమానిటీస్ & మేనేజ్‌మెంట్.
శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం–తిరుపతి

Department of Telugu

School of Humanities

The University of Hyderabad

**UPE-II sponsored National seminar**

# Language Development Strategies in the era of Globalization: Telugu

20-21 October 2016

## Certificate

This is to certify that Mr. Mallesh Manthri participated and presented a paper on "Telugu bodhanalo Mandalikala vaduka: Abhivrudhi vyuhalu" in the UPE-II sponsored National seminar, Language Development Strategies in the era of Globalization: Telugu, organized by the Department of Telugu, The University of Hyderabad during 20-21 October 2016.

Department of Telugu • University of Hyderabad •

Dr. Pammi Pavan Kumar
Coordinator

Prof. Tummala Ramakrishna
Head, Telugu.

Head
Department of Telugu
University of Hyderabad
Hyderabad-500 046.

Ph.D. Synopsis

# telaṅgāṇa māṇḍalika navalalu: bhāṣā pariśīlana

**(A Synopsis submitted to the University of Hyderabad in partial fulfilment of the Degree of Doctor of Philosophy in Telugu)**


**Researcher**

**MALLESH MANTHRI**

**13HTPH01**

**Supervisor**

**Dr. PAMMI PAVAN KUMAR**

**Department of Telugu**

**School of Humanities**

**University of Hyderabad**

**Hyderabad-500046**

**TELANGANA, INDIA**


**JUNE-2018**

పిహెచ్. డి. పరిశోధన నివేదిక

# తెలంగాణ మాండలిక నవలలు: భాషాపరిశీలన

(పిహెచ్. డి. పట్టాకోసం హైదరాబాదు విశ్వవిద్యాలయానికి సమర్పించిన పరిశోధన నివేదిక)


పరిశోధన

**మల్లేశ్ మంత్రి**

**13HTPH01**

తెలుగు శాఖ

మానవీయ శాస్త్రాల విభాగం

హైదరాబాదు విశ్వవిద్యాలయం

హైదరాబాదు–500046

తెలంగాణ, భారతదేశం


జూన్–2018

**విషయ సూచిక** (1-12)


| | |
|---|---|
| 1. పరిశోధన శీర్షిక వివరణ | 1 |
| 2. పూర్వ పరిశోధనల సమీక్ష | 1 |
| 3. పరిశోధనాంశ సైద్ధాంతిక నేపథ్యం | 2 |
| 4. పరిశోధన సమస్య | 2 |
| 5. ఊహా ప్రతిపాదన | 2 |
| 6. అధ్యయన పరిధి | 3 |
| 7. పరిశోధన లక్ష్యం | 3 |
| 8. సమాచార సేకరణ సాధనాలు, పద్ధతి | 4 |
| 9. పరిశోధన గ్రంథ ప్రణాళిక | 4 |
| 10. పరిశోధనలో గమనించిన ప్రధాన అంశాలు | 5 |
| 11. పరిశోధన ఫలితాలు | 6 |
| 12. ఉపయుక్త గ్రంథసూచి | 10 |


*****

## 1. పరిశోధన శీర్షిక వివరణ

తెలంగాణ మాండలికంలో వచ్చిన తొమ్మిది నవలల ఆధారంగా ఈ పరిశోధన చేయబడింది. వాటిలోని భాషను పరిశీలించి, వైవిధ్యాలను వెల్లడించాలనే ఉద్దేశంతో పర్యవేక్షకులతో చర్చించి '*తెలంగాణ మాండలిక నవలలు: భాషాపరిశీలన*' అనే అంశాన్ని పిహెచ్.డి. పరిశోధనకు ఎంచుకున్నాను.

తెలుగు భాషలో సాహిత్యంపై జరిగినన్ని పరిశోధనలు భాషాశాస్త్ర దృష్టితో జరగలేదు. ముఖ్యంగా మాండలిక రచనలపై చాలా తక్కువగా పరిశోధనలు జరిగాయి. కనుక తెలుగు భాషలోని వైవిధ్యాలను పరిశీలించి, తెలుగు భాషాభివృద్ధికి తోడ్పాటునందించే ప్రయత్నంలో భాగంగా ఈ పరిశోధనాంశాన్ని ఎంపిక చేసుకున్నాను.

## 2. పూర్వ పరిశోధనల సమీక్ష

పరిశోధనలో భాగంగా తెలుగులో భాషాశాస్త్ర దృష్టితో పరిశోధించబడిన ముద్రిత గ్రంథాలను అధ్యయనం చేయడం జరిగింది. వాటిలో ముఖ్యమైన వాటిని ఇక్కడ పేర్కొంటున్నాను. డా. పమ్మిపవన్ కుమార్‌గారి 'కట్టావరదరాజు ద్విపద రామాయణం–భాషా పరిశీలన' అనే పిహెచ్. డి. పరిశోధన గ్రంథంలో వర్ణనాత్మక వ్యాకరణం, ఆచార్య బి. కృష్ణమూర్తిగారి 'Telugu Verbal Bases' అనే పరిశోధన గ్రంథంలో క్రియా విజ్ఞానం, ఆచార్య రవ్వా శ్రీహరిగారి సంపాదకత్వంలో వచ్చిన 'Word Structure in Dravidian' గ్రంథంలోని ఆచార్య పరిమి రామనరసింహంగారు రాసిన 'Morphology of old Telugu' అనే బృహద్వ్యాసంలో నామరూప విజ్ఞానం, చేకూరి రామారావుగారి 'తెలుగు వాక్యం'లో వాక్య విజ్ఞానం, ఇదే పేరుతో ఆచార్య పరిమి రామనరసింహంగారు రాసిన బృహద్వ్యాసంలో వాక్య నిర్మాణం, డా. ఎ.కె. ప్రభాకర్‌గారి 'తెలుగులో మాండలిక కథా సాహిత్యం (తెలంగాణాపై ప్రత్యేక దృష్టితో)' పరిశోధన గ్రంథంలో సామాజిక భాషాశాస్త్రం, తెలుగు అకాడమి వారు వివిధ జిల్లాల మౌఖిక భాషకు వేర్వేరుగా తయారు చేయించిన వర్ణనాత్మక వ్యాకరణాలు మొదలైన గ్రంథాలను అధ్యయనం చేశాను. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు పరిశోధన గ్రంథంలో వివిధ అధ్యాయాలలో కనిపిస్తాయి.

## 3. పరిశోధనాంశ సైద్ధాంతిక నేపథ్యం

'తెలుగులో మాండలిక కథా సాహిత్యం (తెలంగాణాపై ప్రత్యేక దృష్టితో)' పరిశోధన గ్రంథాన్ని డా. ఎ.కె. ప్రభాకర్‌గారు సామాజిక భాషాశాస్త్ర దృష్టితో పరిశీలించారు. ఈ గ్రంథాన్ని గమనించిన మీదట, ఇటువంటి పరిశోధనలు తెలుగులో పరిశీలించదలచి ఈ పరిశోధనాంశాన్ని ఎంచుకున్నాను. అదేవిధంగా డా. పమ్మి పవన్ కుమార్‌గారి 'కట్టా వరదరాజు ద్విపద రామాయణం-భాషాపరిశీలన' పరిశోధన గ్రంథం ప్రాచీన సాహిత్యంలోని భాషను విశ్లేషించింది. నేను ఆధునిక సాహిత్య ప్రక్రియలో ఒకటైన నవల, వాటిలోని భాషను పరిశీలించాలని పరిశోధన ప్రారంభించాను. ఆధునిక భాషాశాస్త్ర దృష్టితో తెలంగాణ మాండలిక నవలల్లోని భాషను పరిశీలించడం ఈ పరిశోధనకుగల శాస్త్రీయ భూమిక.

## 4. పరిశోధన సమస్య

తెలంగాణ మాండలిక నవలల్లోని భాషను పరిశీలించడం ప్రస్తుత పరిశోధన సమస్య. తెలంగాణలోని జిల్లాల మాండలికాలలో భేదాలుగానీ, తెలుగులో వచ్చిన ఇతర ప్రాంత మాండలికాలతోగానీ తులనాత్మకంగ పరిశోధన జరగలేదు. ఈ పరిశోధన గ్రంథ రచన తెలంగాణ మాండలిక నవలల్లోని భాషను దృష్టిలో పెట్టుకొని సాగింది. తెలంగాణలోని ఎంపికచేసుకొన్న తొమ్మిది మాండలిక నవలల్లోని భాషను ఈ పరిశోధనలో పరిశీలించడమైంది. తెలుగు మాండలికాలను అధ్యయనం చేయడం, తద్వారా తెలుగు భాషాభివృద్ధికి తోడ్పాటుకోసం, మాండలిక నవలల్లోని భాషను పరిశీలించడంకోసం ఈ పరిశోధన గ్రంథం రూపొందించడమైంది.

## 5. ఊహా ప్రతిపాదన

ప్రధానంగా ఈ కింది అంశాలను ఊహా ప్రతిపాదనలుగా నిర్దేశించుకొని ఈ పరిశోధనకు ఉపక్రమించడమైంది.

1. తెలంగాణలో మాండలిక నవలా వికాసంలో గుర్తించదగిన అంశాలు?
2. ప్రధాన స్రవంతి తెలుగు భాష యొక్క వ్యాకరణ నిర్మాణమే కొన్ని భేదాలతో తెలంగాణ మాండలిక నవలల్లోని భాషలో కనిపిస్తుంది?

3. తెలంగాణ మాండలిక నవలల్లోని నామ పదజాలం ప్రామాణిక తెలుగు భాషతో పోలిస్తే కొంత భిన్నంగా ఉంది? వివిధ కారక సంబంధాలలో నామ ప్రాతిపదికలకు చేరే నామ ప్రత్యయాలు కూడా ప్రామాణిక తెలుగు భాషతో పోలిస్తే కొంత భిన్నంగా ఉన్నాయి?
4. లిఖిత సాహిత్యంలో నవలా ప్రక్రియలో మాండలికం కొనసాగుతున్న తీరు?

## 6. అధ్యయన పరిధి

ఈ పరిశోధనకు తెలుగు మాండలిక మండలాలలో ఉత్తర మండలమైన తెలంగాణ రాష్ట్రాన్ని ప్రధాన ప్రాంతంగా తీసుకొని, తెలంగాణ రాష్ట్రంలోని ఎంపిక చేసుకొన్న తొమ్మిది మాండలిక నవలల్లోని భాషను పరిధిగా నిర్ణయించుకోవడమైంది. ఎంపిక చేసుకొన్న మాండలిక నవలలు తెలంగాణ మాండలికంలో ఉన్నా, ఇతర ప్రాంత రచయితలు రాసినా, పరిశోధనకు ఎంచుకోవడమైంది. ఉదా: డా. పోరంకి దక్షిణామూర్తిగారు రాసిన ముత్యాల పందిరి నవల.

ఈ పరిశోధన ప్రారంభించేనాటికి ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 31 జిల్లాలు లేవు. పది జిల్లాలే ఉన్నాయి. ఆయా జిల్లాలకు ప్రాతినిథ్యం వహించే తొమ్మిది నవలను మాత్రమే పరిశోధనకు ఎంచుకోవడమైంది. ఖమ్మం జిల్లా మాండలిక నవల లభ్యం కాలేదు. జిల్లాల విభజనకు ముందే సమాచార సేకరణ, పరిశోధన ప్రారంభమైంది. పూర్తి వివరాలు పరిశోధన గ్రంథంలో ఉన్నాయి.

## 7. పరిశోధన లక్ష్యం

తెలుగు భాషా పరిపుష్టికి పూర్వ పరిశోధకులు చేసిన కృషికి ప్రస్తుత పరిశోధన కొనసాగింపు. తెలంగాణలో ఇతర సాహిత్య ప్రక్రియలలో వచ్చిన మాండలిక రచనలపై భాషాపరిశీలన చేయడానికి ఈ పరిశోధన ఆకరంగా దోహదపడుతుంది. తెలుగులో ఇతర మాండలికాలలో వచ్చిన రచనలపై భాషాశాస్త్ర దృష్టితో పరిశోధనలు చేసి, సారూప్యతలను, వైవిధ్యాలను తెలుసుకోవచ్చు. తద్వారా తెలుగు భాష మాండలిక వైవిధ్యాలను తనలో కలుపుకుని పరిపుష్టమవుతుంది. అనుబంధం-3లో కూర్చిన మాండలిక పదాలు తెలుగు బృహన్నిఘంటువు తయారవడానికి దోహదపడతాయి. మొత్తంగా ఈ పరిశోధన తెలుగు భాషాభివృద్ధికి దోహదం చేయడానికి, తరువాతి పరిశోధకులకు ఒక ఆకరంగా ఉపయోగపడుతుంది.

## 8. సమాచార సేకరణ సాధనాలు, పద్ధతి

పరిశోధన ప్రారంభ దశలో తెలంగాణలో 30కి పైగా మాండలిక నవలలను వివిధ లైబ్రరీలు, రచయితల నుండి సేకరించాను. అవి మాండలిక, సంభాషణాత్మక మాండలిక నవలలుగా ఉన్నాయి. పర్యవేక్షకుల సలహామేరకు తెలంగాణ రాష్ట్రాన్ని ప్రధాన ప్రాంతంగా తీసుకొని తొమ్మిది మాండలిక నవలలను పరిశోధన పరిధిగా నిర్ణయించుకున్నాను. వారి సూచనతో పరిశోధన సౌలభ్యంకోసం సేకరించిన మాండలిక నవలల సమాచారాన్ని సంగణీకరించాను. సంగణీకరించిన సమాచారం ఆధారంగా, మాండలికాల గుర్తింపు, భాషాశాస్త్ర సూత్రాల అన్వయం సులభమైంది. ఆ విశేషాలను వివిధ అధ్యాయాలలో వివరించాను.

## 9. పరిశోధన గ్రంథ ప్రణాళిక

పూర్వ పరిశోధకులు చేసిన భాషాపరిశోధన గ్రంథాల ఆధారంగా ఈ పరిశోధనకు ప్రణాళిక ఏర్పరచుకున్నాను. ప్రధానంగా డా. పమ్మి పవన్ కుమార్‌గారి 'కట్టా వరదరాజు ద్విపద రామాయణం–భాషాపరిశీలన' పరిశోధన గ్రంథ ఆధారంగా ఈ కింది అధ్యాయ విభజనను పరిశోధన గ్రంథంలో అనుసరించాను.

1. తెలంగాణ మాండలిక నవలా వికాసం
2. వర్ణ విజ్ఞానం (phonology)
3. సంధి విజ్ఞానం (morpho - phonemics)
4. నామరూప విజ్ఞానం (noun Morphology)
5. క్రియారూప విజ్ఞానం (verb Morphology)
6. పదకల్పకావ్యయాలు (clitics)
7. వాక్య విజ్ఞానం (syntax)
8. ముగింపు
9. అనుబంధాలు

ఉపయుక్త గ్రంథసూచి

## 10. పరిశోధనలో గమనించిన ప్రధాన అంశాలు

పరిశోధన గ్రంథ ప్రణాళికలోని ఆయా అధ్యాయాలలో చర్చించిన అంశాలను ఈ విభాగంలో సంక్షిప్తంగా ఇవ్వడమైంది. పరిశోధన ఫలితాల్లో ప్రధానమైన అంశాలనే పేర్కొనడమైంది.

**పరిచయం (Introduction)**

ఇందులో పరిశోధనాంశ వివరణ, పరిశోధన పరిధి, పరిశోధన గ్రంథ రచన–ప్రధాన ఆధార గ్రంథాలు, పరిశోధన గ్రంథ రచన–అనుసరించిన ప్రణాళిక, ప్రస్తుత పరిశోధన గ్రంథ లక్ష్యం/ప్రయోజనాలు, మొదలైన విషయాలు వివరింపబడ్డాయి.

**మొదటి అధ్యాయం-తెలంగాణ మాండలిక నవలా సాహిత్యం**

ఈ అధ్యాయంలో నవలల్లో మాండలికం మొదలైన తీరు, కారణాలు, మాండలిక నిర్వచనాలు, తెలంగాణ సాహిత్యంలో మాండలికాల ప్రయోగం, తెలంగాణ మాండలిక నవలా వికాసం (మాండలిక, సంభాషణాత్మక మాండలిక నవలలు), అదే విధంగా మాండలిక రచనలు, పరిశోధనలు–ఆవశ్యకత మొదలైన అంశాలను పేర్కొనడమైంది.

**రెండో అధ్యాయం-వర్ణ విజ్ఞానం**

భాషాంశాలను వర్ణ స్థాయిలో పరిశీలించే అధ్యాయం 'వర్ణ విజ్ఞానం'. ఇందులో వర్ణ వ్యవస్థలో వ్యంజనాలు, స్వరాలను గుర్తించి వర్ణాల మధ్య భేదకవ్యాప్తి, సవర్ణవ్యాప్తి, వర్ణవ్యాప్తిని పేర్కొన్నాను. పదాది, పద మధ్య సంయుక్త హల్లులు, రెండు హల్లుల సంయుక్తత, మూడు హల్లుల సంయుక్తత, వర్ణాంతరత, ధ్వని పరిణామాలు, వర్ణ సమీకరణం మొదలైన అంశాలను పరిశీలిండమైంది.

**మూడో అధ్యాయం-సంధి విజ్ఞానం**

'సంధి విజ్ఞానం'లో సంధి నిర్వచనం, సంధులలో భేదాలైన అంతస్సంధి, బాహ్యసంధి, బాహ్యసంధిలోని అచ్సంధి, హల్సంధి మొదలైన అంశాలు వివరించబడ్డాయి.

**నాలుగో అధ్యాయం- నామరూప విజ్ఞానం**

నామ ప్రాతిపదికలు పేర్కొని, దేశ్య నామాలు, ఆదాన నామాలు, లింగం, వచనం, మాన్యత, ఔపవిభక్తిక రూపాలు, విశేషణాలు, సర్వనామాలు, సంఖ్యావాచకాలు, సమాస నిర్మాణం వంటి వాటిని ఈ అధ్యాయంలో చర్చించాను.

**అయిదో అధ్యాయం-క్రియా విజ్ఞానం**

క్రియా విజ్ఞానంలో క్రియ నిర్వచనం, క్రియా ప్రాతిపదికల వర్గీకరణ మొదలైనవి విపులీకరించబడ్డాయి.

**ఆరో అధ్యాయం-పదకల్పకావ్యయాలు**

పదకల్పకావ్యయాలు'లో పదకల్పకావ్యయాల నిర్వచనం, అందులోని రకాలైన ఏవార్థకం, ప్రశ్నార్థకం, సందేహార్థకం, కిలార్థకం, సంబోధనార్థకం మొదలైనవి చర్చించబడ్డాయి.

**ఏడో అధ్యాయం-వాక్య విజ్ఞానం**

వాక్య నిర్వచనం, వాక్యభేదాల్లోని స్వరూప విభాగం, స్వభావ విభాగం మొదలైనవి వివరించబడ్డాయి.

**అనుబంధాలు**

పరిశోధనలో లభించిన అదనపు సమాచారాన్ని అనుబంధాలుగా కూర్చాను. అనుబంధం–1లో జాతీయాలు/సామెతలు, వాటి వివరణలు, గ్రంథ పుట సంఖ్యలతో సహా పేర్కొన్నాను.

అనుబంధం–2లో పరిశోధనకు ఎంచుకున్న నవలలను రాసిన రచయితల ఇంటర్వ్యూ (ప్రత్యక్ష/పరోక్ష) లను చేర్చాను.

అనుబంధం–3లో పరిశోధనకు ఎంచుకున్న తొమ్మిది మాండలిక నవలల్లోని మాండలిక పదాలను సేకరించాను. వాటిని అకారాది క్రమంలో కూర్చి వాటికి అర్థాలను ఇవ్వడమే గాకుండా, వ్యాకరణ వర్గాలు, ప్రయోగ వాక్యం, నవలల్లోని పుట సంఖ్య మొదలైన వివరాలను పొందుపర్చడమైంది.

## 11. పరిశోధన ఫలితాలు

తెలంగాణ మాండలిక నవలల్లోని (ఎంపిక చేసిన తొమ్మిది నవలలు) భాష ఆధారంగా చేసుకొని మాత్రమే ఈ పరిశోధన కొనసాగింది. ఇది ఈ గ్రంథ పరిమితి. పరిశోధనలో పరిశీలించిన ప్రధానమైన ఫలితాలను అధ్యాయాల వారీగా పేర్కొన్నాను.

**మొదటి అధ్యాయం-తెలంగాణ మాండలిక నవలా సాహిత్యం**

1. నవలల్లో మాండలికం మొదలైన తీరు, కారణాలు, మాండలిక నిర్వచనాలు, తెలంగాణ సాహిత్యంలో మాండలికాల ప్రయోగం మొదలైన విషయాలు పేర్కొనబడ్డాయి.
2. తెలంగాణ మాండలిక నవలా వికాసం, అదే విధంగా మాండలిక రచనలు, పరిశోధనలు–ఆవశ్యకత మొదలైన అంశాలను పేర్కొనడమైంది.

## రెండో అంధ్యాయం-వర్ణ విజ్ఞానం

3. తెలంగాణ మాండలిక నవలల్లోని భాషలో 33 వ్యంజనాలు, 10 స్వరాలు కలిపి మొత్తం 43 వర్ణాలున్నాయి. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు పరిశోధన గ్రంథంలోని రెండో అధ్యాయంలో చూడవచ్చు. (చూ. పరిశోధన గ్రంథం-2.1:37, 2.2:38)

4. తెలుగులో 'ఐ, ఔ' సంధ్యచ్చులు కావు. 'అయ్, అవ్' లతో తుల్యమే అయినా వీటిని సంధ్యచ్చులుగా పరిగణించరు. ఇలా భాషావేత్తల అభిప్రాయాలు పరిశీలించిన మీదట దేశ్య రచనల్లో అయి, అవులకూ; 'ఐ, ఔ' లకూ మధ్య అర్థభేదకత లేదని తెలుస్తుంది. కనుక 'ఐ, ఔ' లను స్వరాల్లో పేర్కొనలేదు. వీటి పర్యాయత తెలంగాణ మాండలిక నవలల్లో గమనించడమైంది. (చూ. పరిశోధన గ్రంథం-2.3:38)

5. తెలంగాణ మాండలిక నవలల్లోని భాషలో పదాదిన /ఇ, ఈ, ఎ, ఏ/లు [యి, యీ, యె, యే] లను సవర్ణాలుగా కలిగి ఉన్నాయి. అదే విధంగా / ఉ, ఊ, ఒ ,ఓ/లు [వు, వూ, వొ, వో]లను సవర్ణాలుగా కలిగి ఉన్నాయి. (చూ. పరిశోధన గ్రంథం-2.5.1:42)

6. తెలంగాణ మాండలిక నవలల్లోని భాషలో పదాది సంయుక్త హల్లుల్లో క, గ, జ, త, ద, శ కార హల్లుల సంయుక్తత తప్ప మిగతా హల్లుల సంయుక్తత లేదు. మూడు హల్లుల సంయుక్తత 'ణ, న, స' కార హల్లులలో తప్ప మిగతా హల్లులలో కనిపించదు. ఉదా: సంద్ర, అంద్కని, తాపీమేస్త్రీ (చూ. పరిశోధన గ్రంథం-2.6.1.10.2:72)

7. తెలంగాణ మాండలిక నవలల్లో ధ్వన్యోచ్చారణ సందర్భంగా అర్థభేదాన్ని పాటించకుండా ఒకే వర్ణానికి వివిధ ఉచ్చారణ భేదాలు ఉన్నట్లు తెలుస్తుంది. (చూ. పరిశోధన గ్రంథం-2.7:78)

8. తెలంగాణ మాండలిక నవలల్లో హల్లుల వర్ణాంతరత 'శ-/స-, న-/మ-, డ-/ద-, -య/ -వ, -ట-/-స-, -ర-/-ల, -గ-/-ద-, ద-/న-' ల మధ్య కన్పిస్తుంది.(చూ. పరిశోధన గ్రంథం-2.7.3:80) అదే విధంగా ద్విరుక్త, అద్విరుక్త అంతరత 'ద్ద/ద, న్న/న, ప్ప/ప, ర్ర/ర, ల్ల/'ల ల మధ్య కన్పిస్తుంది. (చూ. పరిశోధన గ్రంథం-2.7.4:81)

9. ధ్వని పరిణామాల్లో కొన్నిచోట్ల పద మధ్య, పదాంత వర్ణాలకు లోపం వచ్చి, తత్పూర్వ హ్రస్వాలు దీర్ఘాన్ని పొందడం. మరికొన్ని పదాల్లో పదమధ్య హ కారం లోపించి, తత్పూర్వ హ్రస్వానికి దీర్ఘం రావడం కనిపిస్తుంది. (చూ. పరిశోధన గ్రంథం-2.8:82)

10. తెలంగాణ మాండలిక నవలల్లో అగ్రాగమాలుగా 'ఇస్కూలు' లాంటి స్థానికీకరణ పొందిన అన్యదేశ్యరూపం కన్పిపిస్తుంది. (చూ. పరిశోధన గ్రంథం-2.8.8:87)

**మూడో అధ్యాయం-సంధి విజ్ఞానం**

11. మాండలికంలో ఉండే త్వరితోచ్చారణ లక్షణంవల్ల చాలా విరళంగా ధ్వనుల మార్పులు జరగటం సహజం. ఆ విశేషాలను హల్సంధిలో చూడవచ్చు. (చూ. పరిశోధన గ్రంథం-3.2.2:102)

**నాలుగో అధ్యాయం- నామరూప విజ్ఞానం**

12. ప్రాథమిక (నిష్పన్న) నామాల్లో లింగవచన ప్రత్యయాలు చేరని నామ ప్రాతిపదికలు మహతీతర అమహద్వాచకాలుగా దోతి, సీకు, గెంజి, గొంగడి, సాలె వంటివి తెలంగాణ మాండలిక నవలల్లో కన్పిస్తాయి. (చూ. పరిశోధన గ్రంథం-4.1.1:108)

13. తెలంగాణ మాండలిక నవలల్లో ఉర్దూ, పర్షో అరబిక్ పదాలు ఎక్కువగా కన్పిస్తాయి. ఆయా భాషా పాలకులు అధికార భాషగా అమలు చేయడం వల్ల తెలంగాణ ప్రాంతంలో ఉర్దూ ప్రభావం అధికంగా కన్పిస్తుంది. అధిక శాతం ఆదాన పదాలు తెలంగాణలో స్థానికీకరణను పొందాయి. (చూ. పరిశోధన గ్రంథం-4.2.1:124)

14. 'బిడ్డ' అనే సంబోధన వాచకాన్ని మహన్మహతీ వాచకాలకు (ఉభయ లింగాలకు) తెలంగాణ మాండలిక నవలల్లో వాడటం కన్పిస్తుంది. (చూ. పరిశోధన గ్రంథం-4.3.1.3:131)

15. తెలంగాణ మాండలిక నవలల్లో '–oడ్లు' అనే ప్రాచీన బహువచన ప్రత్యయం 'కోడండ్లు, పోరగండ్లు, గొంగండ్లు' మొదలైన రూపాల్లో నేటికీ నిలిచి ఉంది. (చూ. పరిశోధన గ్రంథం-4.4.1.3:135)

16. తెలంగాణ మాండలిక నవలల్లో 'చేయి' అనే మాటకు బహువచన ప్రత్యయం '-లు' చేరడం వల్ల 'తు' ఆగమంగా వచ్చి 'చేతులు/సేతులు' మారిన రూపం కనబడుతుంది. (చూ. పరిశోధన గ్రంథం-4.4.1.4.5:140)

17. వచనంలో నిత్య బహువచనాంతాలుగా సంబార వాచకాలైన 'వొడ్లు, ఉల్వలు, జొన్నలు' మొదలైనవి కన్పిస్తాయి. (చూ. పరిశోధన గ్రంథం-4.4.2:148)

18. భాషావేత్తలు పేర్కొన్న '-ఇ, -టి, -తి, -ంటి, -ని, అటి, -ఇటి, -అ' అనే ఔపవిభక్తులతోపాటు తెలంగాణ మాండలిక నవలల్లో '–ఆని' అనే ఔపవిభక్తికం కూడా కనబడుతుంది. (చూ. పరిశోధన గ్రంథం-4.6.1.7:154)

19. తెలంగాణ మాండలిక నవలల్లో '-తోటి, -తోన, ~తోని' అనే తృతీయా విభక్తి ప్రత్యయాలు, '-కొరకు, -కోసం' అనే చతుర్థీ విభక్తి ప్రత్యయాలు, '-నుంచి, -నుండి, -కంటె, -కన్న' అనే

పంచమీ విభక్తి ప్రత్యయాలు, '~ల, ~ల్ల, ~లె, –న, –లోపట, –లోపల' అనే సప్తమీ విభక్తి ప్రత్యయాలు ఇదే కారకార్థంలో ప్రవర్తిల్లే సంప్రదాయ ప్రత్యయాల కంటే ప్రత్యేకంగా కన్పిస్తున్నాయి. (చూ. పరిశోధన గ్రంథం–4.6.3:154)

20. నిర్దేశక సర్వనామాల్లో పదాద్యక్షరంగా వచ్చే 'అ, ఆ, ఇ, ఈ' లు తెలంగాణ మాండలిక నవలల్లో 'గ, గా, గి, గీ' లుగా మారటం కన్పిస్తుంది. (చూ. పరిశోధన గ్రంథం–4.8.1.3:174)

21. తెలంగాణ మాండలిక నవలల్లో ఉచ్చారణ వైవిధ్యంవల్ల ఒకే పదానికి అనేక రూపాంతరాలు కన్పిస్తాయి. 'ఒకటి' అనే ప్రాథమిక సంఖ్యావాచకానికి లింగ భేదంతో రూపాంతరాలు కన్పిస్తున్నాయి. (చూ. పరిశోధన గ్రంథం–4.9.1.1:190)

22. తెలంగాణ మాండలిక నవలల్లో బహుత్వ బోధక మనుష్యవాచక సంఖ్యావాచకాలను తెలిపే '–గురు, –మంది' అనే ప్రత్యయాలు వరుసగా మూడు అంకెల నుంచి మొదలవుతున్నాయి. అలాగే 'ఇన్నూరు' వంటి రూపాలు కూడా కన్పిస్తున్నాయి. (చూ. పరిశోధన గ్రంథం–4.9.1.2:191, 4.9.2.2:194)

23. 'పుట్టి, తూము, కుంచె' మొదలైన నామాలకు 'ఎడు' ప్రత్యయం చేరి పరిమాణాన్ని సూచించే విశేషణంగా మారుతుంది. ఉదా. 'పుట్టెడు, తూమెడు, కుంచెడు' వంటి రూపాలు తెలంగాణ మాండలిక నవలల్లో కన్పిస్తున్నాయి. (చూ. పరిశోధన గ్రంథం–4.10.2.5:200)

**అయిదో అధ్యాయం-క్రియా విజ్ఞానం**

24. తెలుగులో ప్రవర్తిల్లే '–ఇంచు' ప్రత్యయంతోపాటు తెలంగాణ మాండలిక నవలల్లో –ఇయ్యి, –ఇచ్చు' అనే ప్రేరణార్థక ప్రత్యయాలు చేరి ప్రేరణార్థక క్రియారూపాలు ఏర్పడతాయి. (చూ. పరిశోధన గ్రంథం–5.1.2.2:209). ఈ ప్రత్యయాలు సిద్ధ, సాధ్య సకర్మక క్రియా ప్రాతిపదికలకు కూడా చేరతాయి. (చూ. పరిశోధన గ్రంథం–5.1.1.1.1:206)

25. సంయుక్త క్రియా ప్రాతిపదిక ఏర్పడే క్రమంలో వర్తమాన అసమాపక క్రియాధాతువుకు ఆత్మార్థకంలో '–తు/–తూ' ప్రత్యయాలతోపాటు '–కుంటు/~కుంట, –అంగ' అనే శత్రర్థక ప్రత్యయాలు చేరుతున్నాయి. (చూ. పరిశోధన గ్రంథం–5.1.3.1210)

26. ధాతువుపై '–అక' ప్రత్యయంతోపాటు '–అకుండ' ప్రత్యయం చేరడంవల్ల వ్యతిరేక అసమాపక సంయుక్తా క్రియా రూపాలు తెలంగాణ మాండలిక నవలల్లో కన్పిస్తున్నాయి. (చూ. పరిశోధన గ్రంథం–5.1.3.3:211)

**ఆరో అధ్యాయం-పదకల్పకావ్యయాలు**

27. తెలంగాణ మాండలిక నవలల్లో ఏవార్థక పదకల్పం '-ఏ' తోపాటు '-నే'(చూ. పరిశోధన గ్రంథం-6.2.1:214), ప్రశ్నార్థక పదకల్పం '-ఆ' తోపాటు '-నా' (చూ. పరిశోధన గ్రంథం-6.2.2:217) కూడా కన్పిస్తున్నాయి.
28. తెలంగాణ మాండలిక నవలల్లో సంబోధనార్థక మర్యాదపూర్వకాలలో 'నాయినా, బిడ్డా', అమర్యాదపూర్వకాలలో 'ఏయ్, పోరీ, బే'(చూ. పరిశోధన గ్రంథం-6.2.5:221) వంటి పదకల్ప రూపాలు కన్పిస్తున్నాయి.

**ఏడో అధ్యాయం-వాక్య విజ్ఞానం**

29. నిర్బంధ వాక్యాల్లో నిర్బంధార్థకతను వ్యక్తంచేసే '-ఆలి, -వాలి' ప్రత్యయాలతోపాటు '-ఆలె, -వాలె' వంటి రూపాంతరాలు కూడా తెలంగాణ మాండలిక నవలల్లో కన్పిస్తున్నాయి. (చూ. పరిశోధన గ్రంథం-7.3.4:240)

**అనుబంధాలు:**

1. తెలంగాణ మాండలిక నవలల్లో లభించిన 'ఇకారం దప్పినోడు దుకానం బెట్టినట్లు', 'ఒడిసెల రాయితీర్గ', 'గంతకు తగ్గ బొంతని దేవ్లాడొద్దురా', 'యీపుల పాపాయిలేప్తదు' వంటి జాతీయాలను అనుబంధం-1గా కూర్చడమైంది.
2. పరిశోధనకు ఎంచుకున్న తొమ్మిది నవలలను రాసిన రచయితల జీవిత విశేషాలు, రచనలు, మాండలిక రచనలపై వారి అభిప్రాయాలను అనుబంధం-2లో గమనించవచ్చు.
3. తెలంగాణ మాండలిక నవలల్లో లభించిన మాండలిక పదజాలాన్ని సేకరించడమైంది. ఇవి తెలుగు సమగ్ర నిఘంటువు కూర్చడానికి దోహదపడతాయి. వీటిని అనుబంధం-3గా కూర్చడమైంది.

## 12. ఉపయుక్త గ్రంథసూచి

పరిశోధన గ్రంథ రచనకు సహకరించిన ఉపయుక్త గ్రంథాలను 'ఉపయుక్త గ్రంథసూచి' అన్న విభాగం కింద కూర్చడమైంది. ఇక్కడ సంక్షిప్తంగా పేర్కొన్నాను.

**తెలుగు:**

1. ఎల్లయ్య, వేముల. 2000. *కక్క.* నల్గొండ: నీలి సాహితి.
2. కృష్ణమూర్తి, భద్రిరాజు. 2000. *భాష– సమాజం – సంస్కృతి.* హైదరాబాద్: నీల్‌కమల్ పబ్లికేషన్స్.

3. గౌరి, జాజుల. 2012. *వొయినం.* హైదరాబాదు: విశాల సాహిత్య అకాడమి.
4. కృష్ణమూర్తి, భద్రిరాజు. 2014. *తెలుగు భాషా చరిత్ర.* హైదరాబాదు: తెలుగు విశ్వవిద్యాలయం. తొమ్మిదవ ముద్రణ.
5. చంద్రయ్య, ఐతా. 1996. *ఆడపిల్ల.* సిద్ధిపేట: జాతీయ సాహిత్య పరిషత్తు.
6. చెన్నయ్య, జె. 2013. *తెలంగాణలో తెలుగు సాహిత్య వికాసం.* హైదరాబాదు: ఆంధ్ర సారస్వత పరిషత్తు.
7. దక్షిణామూర్తి, పోరంకి. 1969. *ముత్యాల పందిరి.* మద్రాసు: ఎం. శేషాచలం & కం.
8. దక్షిణామూర్తి, పోరంకి. 1992. *భాష ఆధునిక దృక్పథం.* హైదరాబాదు: పి. వరలక్ష్మి పబ్లిషర్స్.
9. దేశపాండే, వసంతరావు. 1996. *అడవి.* హైదరాబాదు: విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్.
10. ప్రభాకర్, ఎ.కె. 2002. *తెలుగులో మాండలిక కథా సాహిత్యం.* హైదరాబాదు: సాహితీ సర్కిల్
11. ముత్యాలు, భూతం. 2007. *పురుడు.* నల్లగొండ: గుంపు సాహితీ సంస్థ.
12. రంగాచార్య, దాశరథి. 2006. *చిల్లరదేవుళ్ళు.* హైదరాబాదు: విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్.
13. లోక మలహరి. 1955. *జెగ్గని యిద్దె.* నిజామాబాదు: శ్రీ జగదీశ్వర భజన మండలి, వన్నెల.
14. లోకేశ్వర్. 2012. *సలాం హైద్రాబాద్.* హైదరాబాద్: గాంధి ప్రచురణలు. నాల్గవ ముద్రణ.
15. వరవరరావు (సంపా). *అల్లం రాజయ్య సాహిత్యం-1.* 2008. హైదరాబాదు: పర్‌స్పెక్టివ్స్.
16. సుబ్రహ్మణ్యం, పి.యస్. 1997. *ఆధునిక భాషాశాస్త్ర సిద్ధాంతాలు.* హైదరాబాదు: తెలుగు విశ్వవిద్యాలయం. తృతీయ ముద్రణ.

**పరిశోధన గ్రంథాలు:**

17. చంద్రయ్య, ఎస్. 2017. *తిమ్మాజిపేట మౌఖిక భాష-వర్ణనాత్మక వ్యాకరణం.* హైదరాబాదు: హైదరాబాదు విశ్వవిద్యాలయానికి సమర్పించిన పిహెచ్.డి. పరిశోధన గ్రంథం.
18. పవన్‌కుమార్, పమ్మి. 2003. *కట్టా వరదరాజు ద్విపద రామాయణం: భాషా పరిశీలన.* హైదరాబాదు: హైదరాబాదు విశ్వవిద్యాలయానికి సమర్పించిన పిహెచ్. డి. పరిశోధన గ్రంథం.
19. మల్లేశ్, మంత్రి. 2012. *వేముల ఎల్లయ్య 'కక్క' నవల: భాషా వైవిధ్యం.* హైదరాబాదు: హైదరాబాదు విశ్వవిద్యాలయానికి సమర్పించిన ఎం.ఫిల్ పరిశోధన వ్యాసం.
20. వెంకటేశ్వరరావు, నడపన. 1992. *నిర్వచనోత్తర రామాయణం-వర్ణనాత్మక వ్యాకరణం.* హైదరాబాదు: హైదరాబాదు విశ్వవిద్యాలయానికి సమర్పించిన పిహెచ్. డి. పరిశోధన గ్రంథం.

**జర్నల్స్/పత్రికలు:**


21. మధుసూధనరావు, టి. 1982. *అరుణతార* (ఆగస్టు–అక్టోబర్). తిరుపతి: విప్లవ రచయితల సంఘం.

22. రమణారెడ్డి, కె.వి. 1981. *అరుణతార* (ఫిబ్రవరి). కావలి: విప్లవ రచయితల సంఘం.

23. వరవరరావు. 1979. *సృజన* (జూన్). వరంగల్: సాహితీ మిత్రులు.

24. వరవరరావు. 1979. *సృజన* (జూలై). వరంగల్: సాహితీ మిత్రులు

25. Thirumalai, M. S. 2015, July. *Language in India*. (international online monthly research journal). USA: *Bubhutsa* - An Anthology of Essays on Telugu Language. By Dr. Pammi Pavan Kumar


**నిఘంటువులు:**


26. కోట మల్లేశ్వరరావు, లక్కింశెట్టి. 2016. *భాషాశాస్త్ర నిఘంటువు*. కుప్పం: ద్రావిడ విశ్వవిద్యాలయం.

27. భాస్కర్, నలిమెల. 2010. *తెలంగాణ పదకోశం*. హైదరాబాదు: తెలంగాణ రచయితల వేదిక.

28. లక్షణ్‌రావు, పతంగే. 2010. *ఉర్దూ – తెలుగు నిఘంటువు*. హైదరాబాదు: ఎమెస్కో పబ్లికేషన్స్.

29. శ్రీహరి, రవ్వా. 1988. *నల్గొండ జిల్లా మాండలిక పదకోశం*. హైదరాబాదు: పతంజలి పబ్లికేషన్స్.


**English:**


30. Hockett, Chalrles F. 1958. *A Course in Modern Linguistics*. New York: The Macmillian Company.

31. Krishnamurti, Bh, and Gwynn, J.P.L. 1985. *A Grammar of modern Telugu*. Delhi: Oxford university press.

32. Krishnamurti, Bhadriraju. 1972. *Telugu verbal bases*. Delhi: Motilal Banarsidass Publishers. Reprint.

33. Ramanarasimham, P. 1998. 'Old Telugu'. In *The Dravidian Languages*. Sanford B, Steever (ed.). London and New Yark: Routledge.

34. http://www.andhrabharati.com/dictionary/index.php


*****